# శతక కవుల చరిత్రము

(రివైజ్డ్ ఎడిషన్)


గ్రంథకర్త

పండిత పంగూరి సుబ్బారావు పంతులు

★

పీఠిక కర్త

వేగోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

★

రివైజ్డ్ ఎడిషన్ : పీఠిక, అనుబంధము

శ్రీ నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ.,

ఆంధ్రశాఖాధ్యక్షులు, మదరాసు విశ్వవిద్యాలయము






954.8403
KUB



ప్రకాశకులు

కవుల కుటీర

ప్రైవేట్ లిమిటెడ్ పబ్లికేషన్స్

వరంగల్లు

1957

[రు. 13-0-0

954.8403
Dr. B.R. AMBEDKAR
OPEN UNIVERSITY
CALL NO: ACC. NO: 11269
AUTHOR:
TITLE:
Borrower's Name
Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

AOVA 1053 102

# శతక కవుల చరిత్రము

(రివైజ్డ్ ఎడిషన్)

A

గ్రంథకర్త

## కీ. శే. పండిత వంగూరి సుబ్బారావు పంతులు

★

పీఠికకర్త

## దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

★

రివైజ్డ్ ఎడిషన్ : పీఠిక, అనుబంధము

## శ్రీ నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ.,

ఆంధ్రశాఖాధ్యక్షులు, మదరాసు విశ్వవిద్యాలయము.


శ్రీ
శ్రీ
శ్రీ

ద్వితీయ ముద్రణము

రివైజ్డ్ ఎడిషన్

1957 నవంబరు

954.8403
HAN

సర్వస్వామ్యములును
ప్రకాశకులవే !

ముద్రణము

కమలకుటీర్ (పవర్) ప్రెస్

నరసాపురము



కె. వి. పండిత వంగూరి సుబ్బారావు పంతులు

గ్రంథకర్త

52

# ప్రకాశకుల విజ్ఞప్తి

సుప్రసిద్ధపరిశోధకులును, ప్రఖ్యాతగ్రంథకర్తలు నగు కీ. శే.పండిత వంగూరి సుబ్బారావు పంతులుగారి 'శతకకవుల చరిత్రము' యొక్క సవరింపఁబడిన నూతన ముద్రణము (రివైజ్డ్ ఎడిషన్)ను ఆంధ్రవిద్వల్లోకమునకు సమర్పింపగలిగి నందులకు మా యిలవేలుపగు శ్రీప్రత్యక్షరామచంద్రమూర్తికి వందనము లర్పించుచున్నాము.

ఆంధ్రవిద్వల్లోకమున నఖండ ఖ్యాతి నార్జించిన కీ. శే. శ్రీ సుబ్బారావుగారి గ్రంథముల నెఱుంగని వారుండబోరు. వారు రచించిన గ్రంథములలో అప్పుడు వారు ప్రకటించిన ఊహలు కొన్ని నేఁడు సిద్ధాంతము లగుటయే పరిశోధనలో వారికిఁగల దీర్ఘదర్శిత్వమును వెల్లడిచేయుచున్నవి. ఇంతేగాక వారి గ్రంథములలో అనేక విషయములను అనేక గ్రంథ కర్తలు తరువాత వెలువడిన తమ గ్రంథములలో పేర్కొనుట వలనకూడ శ్రీ సుబ్బారావుగారి గ్రంథముల ప్రాముఖ్యత స్పష్టపడుచున్నది.

మేమీ సంవత్సరమున ప్రకటించిన కీ. శే. పండిత వంగూరి సుబ్బారావుపంతులుగారి 1. ఆంధ్రవాఙ్మయ చరిత్రము. 2.శతకకవులచరిత్రము, అను రెండు గ్రంథములకును, ఏతద్గ్రంథముల యెడలను, గ్రంథకర్త అమూల్య పరిశోధనల

యెడలను గౌరవాభిమానములతో, భాషసేవయే పరమార్థముగ నెంచుకొని, అనుబంధములను, పీఠికాదులను వ్రాసియొసంగియు, ఏతద్గ్రంథముల ప్రకటనకై మమ్ము ప్రోత్సహించియు, అనేక అమూల్య సలహాల నొసంగియు, సహాయపడిన ప్రఖ్యాత పరిశోధకులును, బహు గ్రంథకర్తలును, విశాల హృదయులును, మ ద రా సు విశ్వవిద్యాలయాంధ్ర శాఖాధ్యక్షులును, మా శ్రేయోభిలాషులు నగు విద్వాన్ శ్రీనిడుదవోలు వేంకటరావు, ఎం.ఏ., గారికి మా కృతజ్ఞతానేకవందనము లర్పించుచున్నాము.

ఈ గ్రంథ ముద్రణ ప్రారంభోత్సవ సందర్భమున (తే 26-5-57 ది) మా కమలకుటీర్ (పవర్) ప్రెస్ యొక్క విద్యుద్యంత్ర ప్రారంభోత్సవము జరిపిన పరిస్తుతాంధ్రప్రదేశ్ న్యాయ, దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులగు గౌ॥ శ్రీ గ్రంథి వెంకటరెడ్డినాయుడు, బి. ఏ; బి. ఎల్., గారి సమక్షమున జరిగిన మహాసభలో, ఏతత్సభాధ్యక్షులైన శ్రీయుగ్రమిల్లి నారాయణమూర్తి పంతులు, బి.ఏ.,బి.ఎల్., గారు, ఈ గ్రంథ ముద్రణకై వేయినూటపదారు రూప్యములే గాక ఇంకను తమకు వీలైనంత అధికముగ విరాళము నొసంగెదమని వాగ్దాన మొనర్చి మాకు ప్రోత్సాహ మొసంగినందులకు వారికి మా నమోవాకములు! ఉదార హృదయులును, వదాన్యశేఖరులును, భాషాపోషకులు నగు శ్రీనారా-

యణమూర్తిపంతులుగారికి పరమేశ్వరుఁడు సర్వశుభముల
నొసంగుగాక!

ఈ మహాగ్రంథములో నిదివఱకున్న ౨౦౦ కవుల చరిత్రములును గాక - అనుబంధములో ౧౪౩ గ్రురు కవుల చరిత్రములు చేర్చఁబడినవి. మూల గ్రంథములోఁగల కొందరు కవుల చరిత్రలలో కొత్త పరిశోధనలవలన తేలిన విషయము లీ యనుబంధమునఁ జేర్చఁబడినవి. అనేక శతక ములనుండి మచ్చుపద్యము లుదాహరింపఁబడినవి.

ఈ గ్రంథము మొత్తము 1000 పుటలు దాటిపోయి నను, యింకను అనేకమంది శతకకవులు మిగిలిపోవుట తట స్థించినది. వారిలో ప్రఖ్యాతకవులగు శ్రీఆదిభట్ల నారాయణ దాసు, శ్రీభోగరాజు నారాయణమూర్తి, శ్రీతిరుపతి వేంక టేశ్వరకవులు, శ్రీవేంకటరామకృష్ణకవులు, శ్రీదువ్వూరి రామిరెడ్డి, శ్రీకూచి నరసింహము, శ్రీచిలకమర్తి లక్ష్మీనర సింహము, శ్రీరెంటాల వేంకటసుబ్బారావు, శ్రీఆదిపూడి సోమనాథరావు, శ్రీసెట్టి లక్ష్మీనరసింహము, శ్రీదాసు శ్రీరాములు, శ్రీపురాణం సూర్యనారాయణతీర్థులు మొద లగువా రెందరో కలరు. అంతేగాక సంస్కృతశతకములను తెలుగుభాషలోని కనువదించిన కవులును - సంస్కృతభాషలో శతకములు రచించిన తెలుగుకవులును కొందరు కలరు.

అందువలన ఈ గ్రంథములో నున్న నాలుగుభాగము లును - అనుబంధములో నాలుగుభాగములును గాక, ప్రత్యే

కముగ ఐదవభాగమును ముద్రించుచున్నాము. ముద్రణ సాగుచున్నది.

ఈ గ్రంథము చివర శతకకవుల యొక్క అకారాద్యనుక్రమణికయును – వారి నామముల కెదురుగా వారు రచించిన శతకముల పేరులును ప్రకటింపఁబడినవి. ఇదియొక నూతన పద్ధతి. ఈ అనుక్రమణికలో మొత్తము రమారమిగ 900 శతకకవులు చేర్చబడినారు. వారు రచించిన రమారమి 1200 శతకములపేర్లు కూడ చేర్చబడినవి. ఈ శతకములలో ముద్రితములు – అముద్రితములు – అలభ్యములు కూడ కలిసి ఉన్నవి. అట్లే పైన వివరించిన రమారమి 900 కవులలో, ఈ గ్రంథములో 300 కు పైగా కవులచరిత్రలు మాత్రమే ప్రకటింపఁబడినవి. ఐదవభాగములో ఎందరు కవులు చేర్చబడుదురో ప్రస్తుతము చెప్పజాలము. వివరములు తెలియని కవులు చాలమంది ఉందురు. కొందఱు కవులు కొన్ని శతకములు రచించినట్లు తెలియుచున్నది కాని అవి లభ్యమగుట లేదు. అందువలన వాటి నామములుకూడ తెలియుట కవకాశములేదు. ఉదాహరణకు – ఏకామ్రనాథకవి, పెద్దయకవి, వెలిచేటి వేంకటరామప్రధాని, పోచిరాజు వీరకవి – మొదలగు కవుల శతకములు లభ్యమగుటలేదు.

ఈ గ్రంథము సమగ్రముగను – సప్రమాణముగను ఉండుటకై వలయు ప్రయత్నములను మా శక్త్యవంచన

లేకుండ చేసితిమి. ఆ ప్రయత్నమున మే మెంతవఱకు కృత కృత్యులమైతిమో విజ్ఞులు నిర్ణయింతురుగాక!

మేము ప్రకటించుటకు తలపెట్టిన "స్వర్గీయ పండిత వంగూరి సుబ్బారావు పంతులుగారి సంపూర్ణగ్రంథావళి"లో నీగ్రంథము రెండవది. ఇంకను 5,6 సంపుటములు ప్రకటింప వలసియున్నది. వాటినికూడ త్వరలోనే ఒకటి వెనుక నింకొ కటిగ ప్రకటింపగలము.

మా యీ సదుద్యమము యొక్క ప్రాముఖ్యతను గుర్తించి పాఠకలోకమును - ప్రభుత్వమును - విద్యాపీఠము లును - గ్రంథాలయములును - భాషాభిమానులును - విశేష ప్రోత్సాహమొసంగుదురని విశ్వసించుచున్నాము.

నరసాపురము
హేమలంబి, కార్తీక పూర్ణిమ
7—11—1957

వంగూరి నరసింహారావు
వ్యవస్థాపకుఁడు
కమలకుటీర్ (పవర్) ప్రెస్
అండ్ పబ్లికేషన్స్

# నియమసూచిక

శతకకవులచరిత్రము — అనుబంధము — చతుర్థభాగము

1. ఇందు "R. 573" అని యీ విధముగా నిచ్చిన సంఖ్యలు మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమువారి గ్రంథసూచికలనుండి యీయఁబడినవి.

2. కవుల కాలనిర్ణయముల నిచ్చునపుడు. "క్రీ.శ. 1880 ప్రాంతము" అని ఒక సంవత్సరమే యిచ్చినపుడు అది కవి జీవిత మధ్యకాల మనియు "1827 - 1905"అని యీ విధముగ రెండు సంవత్సరములును నిచ్చినపుడు అవి జనన మరణముల వర్షము లనియు గ్రహింపవలెను.


3. శతకములనుండి పద్యము లుదాహృతము కానప్పుడు కవిపేరు, శతకముపేరు, కొన్ని చోట్ల వారి పుట్టుక వత్సరము తెలిసినంతవఱకు నీయబడినది. ఆ శతకములు, లభ్యములు కాకపోవుటచే "అలభ్యము" అని వ్రాయబడినది.

4. కాలక్రమమున నవి లభ్యమైనచో పునర్మద్రణమున వానిని గూర్చి వివరములను తెలుపుదుము.

5. సాధ్యమగునంతవఱకు గ్రంథ విషయము ప్రామాణికముగ నుండునట్లు పరిశ్రమచేసి దీనిని ప్రకాశింపజేసినాము.

— ప్ర కా శ కు లు

BA



విద్యారత్న

శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు ఎం., ఏ.,

ఆంధ్ర శాఖాధ్యక్షులు

మదరాసు విశ్వవిద్యాలయము

# విన్నపము

ఆంధ్రవాఙ్మయచరిత్ర రచనకుఁ గీర్తిశేషులు శ్రీవంగూరి సుబ్బారావుగా రెట్లు శ్రీకారముచుట్టికో అట్లే, వాఙ్మయమునగల ప్రత్యేక శాఖాచరిత్రములకును వారే ప్రారంభకులు. వారి శతకకవులచరిత్ర – శతకశాఖాపరిణామమునుగూర్చి వివరించు గ్రంథములలో మొదటిది! అనాఁటికి అనగా క్రీ.శ. 1923 లో అప్పటికి లభించిన శతక వాఙ్మయ సంబంధ గ్రంథము లన్నింటిని నామూలాగ్రముగఁ బరిశోధించి, సప్రమాణముగ, శతకకవుల చరిత్ర ప్రాసిరి. ఈనాఁడు, నూతనశతకములు – ముద్రితములు అముద్రితములు – అనేకములు లభ్యమగుచున్నవి. శతక వాఙ్మయ పరిశీలనముపైని, శతకములను గూర్చి సమ్యక్పరిశోధన, సమీక్ష జరుగుచున్నది. "శతకవాఙ్మయసర్వస్వము" అను గ్రంథము కూడ వెలువడినది.

కాబట్టి యిట్టి తరుణమున శ్రీ సుబ్బారావుగారి గ్రంథమును సమీచీనముగ తిరిగి ముద్రించి, ఆంధ్రవిద్వల్లోకమున కందించిన శ్రీ వంగూరి నరసింహారావుగారిని, నేను మనఃపూర్వకముగ సంభావించుచున్నాను.

ఈ గ్రంథపరిష్కరణభార మంతయు నాపైని పైచినారు నరసింహారావుగారు. వారి కోర్కె ననుసరించి నేనీ వఱకున్న చరిత్రములకుఁ గొత్త విషయములు చేర్చుట –

కొత్త శతకకవులగూర్చి వ్రాయుట - అను ప్రణాళిక నేర్ప
ఉచుకొని పని పూర్తి కావించితిని. ఇదివఱలో దీనినిఁ గూర్చి
వ్రాసిన వ్యాసములు - గ్రంథములు అన్నియు నామూలా
గ్రముగ జదివితిని. శతకకవుల చరిత్రకు సంబంధించిన విష
యములను వానినుండి గ్రహించి, వానిని యుట్టంకించితిని.
ఆ యా గ్రంథకర్తలకు వ్యాసకర్తలకు నే నెంతయేని కృత
జ్ఞుఁడను.

ఇట్లు నూతనవిషయములు వ్రాయుటయేగాక కవులను
గూర్చి తెలిసికొనుట కనుకూలపడునట్లుగా "అకారాద్యను
క్రమణిక" చేర్చితిని. దీని నీవఱ కెవ్వరు చేయలేదు. ఈ
గ్రంథమును, సాధ్యమైనంతవఱకును, సమగ్రముగ, సప్రమా
ణముగ నుండునట్లు చేసియున్నాఁడను. ఇంకను క్రొత్తవిష
యములు, కొత్తకవులు బయలుపడిన వానిని తప్పక మఱి
యొకముద్రణమున చేర్చెదను. ప్రస్తుతము, తెలుఁగుసాహి
త్యక్షేత్రమున ప్రాథమికశాఖాచరిత్రమగు నీ శతకకవుల
చరిత్ర ఆంధ్రదేశమం దెల్లెడల, పఠనప్రచారములతో నల్లు
కొనుగాత! ఆంధ్రదేశమున, ప్రతి ఉన్నతపాఠశాలలోను
కళాశాలలోను, గ్రంథాలయములలోను, నీగ్రంథ మాభాం
డాగారముల నలంకరించుగావుత! శ్రీ సుబ్బారావుగారి కీర్తి
చంద్రిక లాంధ్రసాహితీజగదాహ్లాదకరములగుగాత!

ఇట్లు,
నిడుదవోలు వేంకటరావు.

# పీఠిక

ఆంధ్రవాఙ్మయమున ప్రత్యేకవిశిష్టతగల శాఖలలో శతకశాఖ యొకటి. ఇది పండితులను, పామరులను, నొకేరీతి రంజింపఁజేయఁగల లక్షణములు గలది. శతకములు, పురా ణములవలె కథాపరిధానములు గావు. ప్రబంధములవలె వర్ణన ప్రధానములు గావు. గేయకృతులవలె సంగీతపరిధాన ములు గావు. ద్విపదవలె దీర్ఘపరిమితిగలవి కావు. ఇవి ముక్త కము లయ్యును, నేక సూత్రిత గలిగి, సులభగ్రాహ్యములై, కవి యాత్మానుభవమును ప్రకటించుచుండును. కావుననే హృదయమున కత్యంత సన్నిహితములు,

శతకములు తెలుఁగున క్రీ.శ. 12 వ శతాబ్దినుండి నేఁటిదనుక వర్ధిల్లుచునే యున్నవి. నవీనకాలమున నీ రచన యంతగా లేకపోయినను, పూర్తిగా విస్మృతమైన దనుటకు వీలులేదు. ఆధ్యతనులలో కూడ చాలమంది శతకరచనకుఁ గడంగుటయే, దీనికి నిదర్శనము. ఇక కేవలము సంఖ్యయే పరిధానముగ దీసికొనిన-చో నీ శాఖలో నున్న రచనలు, పరిబంధాది శాఖలలో లేవని నిరాఘాటముగా చెప్పవచ్చును. ఒక్క తెలుఁగులోనే కాని, సంస్కృతభాష యందును నిన్ని శతకములు లేవు. అందలి శతకములు శతసంఖ్యను మించవు. సజాతీయములైన ద్రవిడ కన్నడ మళయాళ భాషలలో, నా యా వాఙ్మయచరిత్రలు పరిశీలించగా, నిన్ని శతకములు

లేనేలేవు. ఇది యొక్కటియే తెలుగుసాహిత్యము యొక్క ప్రత్యేకతను, ప్రదర్శించును.

గతానుగతిక మగు ననువాదరచన గాక శతకము స్వతంత్రరచన. ప్రాయికముగా తెలుగు కవితారచన సంస్కృత ప్రాకృత ద్రవిడ కర్ణాట రచనల వెనుక వెలసినది. ఆ యా భాషల యందలి, విశేషములను గ్రహించి, స్వతస్సిద్ధమైన లక్షణములతో సమ్మేళనము చేసికొని, ప్రతిభా సంపన్నమైన ప్రశస్త రీతిని విస్తరింపఁజేసినది.

శతకమునందలి ముఖ్యలక్షణములు సంఖ్యానియమము, మకుట నియమము. సంఖ్యానియమము సంస్కృతస్తోత్రముల నుండి గ్రహింపఁబడినది. మకుట నియమము, కొన్ని శంకరాచార్యరచిత స్తోత్రములలో కన్పట్టుచున్నది. కాని సంస్కృతశతకములకు మకుటనియమము లేదు. కన్నడభాషలో నన్నయకు మున్నగా "త్రైలోక్యచూడామణి" శతకము వెలసినది. అందు రెండు నియమములును గలవు. ఆ కాలమున తెనుగు కన్నడములకు గల సన్నిహితసంబంధమునుబట్టి కన్నడ శతకరచనలే తెనుగు శతక రచనలకు మార్గదర్శకము కావచ్చును. ఇట్లే తక్కిన శాఖలలోను కన్నడమునకు తెనుగునకును దగ్గఱచుట్టరిక మున్నది. * కాని కన్నడపద్యము

---

* తెలుఁగు కన్నడ సాహిత్యముల పరస్పర సంబంధమును గూర్చి, నా తెలుగు కవుల చరిత్ర, "నన్నయ యుగము" అను శీర్షికను చూడుఁడు. అది మద్రాసు విశ్వవిద్యాలయము వారిచే ప్రకటితము.

లలో యతి నియమము లేదు. ప్రాస మాత్రమే యున్నది. ఆంధ్రభాషా స్వభావ సిద్ధములగు యతిప్రాసలు రెండింటిని నియతముగా పాటించి, తెలుగువారు శతకమున కొక ప్రత్యే కలక్షణత్వము నాపాదించిరి. మకుటము సాధారణముగ శతకము యొక్క వృత్తమును దెలుపుచుండును. కొన్ని పట్టుల యతిస్థానవర్ణమును నిర్ణయించును. మల్లికార్జున పండితుని శ్రీగిరి మల్లికార్జున శతకము, సోమనాథుని వృషాధిపశతకము (బసవా! బసవా! బసవా! వృషాధిపా అను మకుటము) చంపకోత్పలమాలికావృత్తములచే రచితము లని మకుటమును బట్టి చెప్పవచ్చును. వృషాధిపశతకమకుటమున 'వా' యతిస్థానమగుటచే నావర్ణమునకు సజాతీయములైన వర్ణములతో తప్ప తక్కిన వానితో యతివేయుటకు వీలులేదు. లీలానంద సర్వేశ్వరశతకము, కృష్ణాదేవకీనందనా శతకము, ఒంటిమిట్ట రఘువీరా జానకీనాయకాశతకము, మత్తేభశార్దూలములతో రచితములైనవని మకుటమును బట్టి నిర్ణయింపఁగలము. మతియు, యతిస్థానము లా వృత్తముల కెచ్చట యుండునో నా స్థానమును నిర్ణయింపగలము.

పూజాసమయములలో పుష్పములు ప్రధానములు కాబట్టి మల్లికార్జునపండితుఁడు చంపకోత్పలమాలికలతో శివుని సంబోధించుచు శతకము రచించెను. సోమనాథుఁడు నాతని ననుకరించెను. ప్రాయికముగా తెలుఁగు వాఙ్మయమున వెలసిన తొలిశతకములు శైవమతప్రతిపాదకములు.

శైవసంప్రదాయికములు. దీని ననుసరించియే, యథావాక్కుల అన్నమయ్య గజాజిన, వ్యాఘ్రాంబరధారియగు శివుని, మత్తేభశార్దూలవృత్తములతో స్తుతించినాఁడు. శివదేవయ్య, శివదేవధీమణీశతకము, త్రిపురాంతకుని అంబికాశతకము చంపకోత్పలసహితములు.

శైవమునకు వెనుక వచ్చిన వైష్ణవమున తొలిశతక మగు వేంకటేశ్వరశతకము కూడ చంపకోత్పలములతో రచి తమైనది. ఇదియును పైనిచెప్పినరీతి పూజాసంబంధమైనదే. ఆపైని కృష్ణాదేవకీనందనా మొదలగు శతకములు మత్తేభ శార్దూలములతో రచితము లైనవి. తరువాతి శతకములు చాలవఱకు చంపకోత్పలములే

ఈ సందర్భమున, ఒక్క శార్దూలవృత్తమే సంస్కృత వృత్తము. అనగా సంస్కృతచ్ఛందోగ్రంథములలో చెప్పబ డినది కాని తక్కిన, మత్తేభచంపకోత్పలములు దాక్షిణా త్యులు సృష్టించినవి.

ఇట్లుక్త గణ నిబద్ధము లగు వృత్తములే కాక మాత్రా గణ నిబద్ధములగు, సీసములు, ఆటవెలఁదులు, గీత ములు, కందములు మొదలగువానితో శతకములు రచితము లైనవి. సీసము శీర్షక శబ్దభవము. ఈ ఛందస్సుతో శతకము రచించిన, నది శీర్షమును, శిరమును నలంకరించిన ట్లగును. సీసము సాధారణముగ నేదేని విషయమును గాని, కథా సం

దర్భములను గాని పివరించు పట్టున ప్రయుక్తమగును. సీసము లతో మొదట శతకము రచించినవాఁడు పాల్కురికి సోమనా థుఁడే యని చెప్పనొప్పును. సోమనాథుఁడు రచించిన చతు ర్వేదసారమునకు బసవలింగశతకము అని నామాంతరము. ఇందలి సీసములకు ఆట వెలదులే చాలవఱకు ననుసంధింపఁబడి నవి. "బసవలింగ" అను మకుటము ప్రతి పద్యమునకు గలదు. ఇందు నాలుఁగు శతకములు అనగా నాలుగువం దల పద్యము లున్నవి. ఇదిగాక ప్రబంధరత్నాకరమున "పాలపర్తి సోమేశ్వరుఁడు" అను పేరిట నుదాహృత మైన యీ క్రింది సీసపద్యములు రెండును, పాలకురికి సోమనా థుని వని నా యభిప్రాయము. తాళపత్రప్రతిలో నీ పేరు స్పష్టముగా "పాలకుర్తిసోమేశ్వరుఁడు" అని కలదు. పాల కుర్తి - పాలకుర్కి- రూపాంతరములే కదా!

"సీ॥ తలకమ్మి కొండయు, విలుకమ్మి కొండయు
గడయును నడుముగాఁ గలుగు తేరు
సరసిజముకుళంబు సద్వాక్యసకలంబు
మాతయు నాలగు మాతలియును
మిన్నులఁ జనువాఁడు కన్నుల వినువాఁడు
నంకపర్యంకము లైనశరము
చల్లని పవనంబు నెల్లైన భువనంబు
మేపును మోపుగా మెలఁగు నారి

ఆ. వె. కాక కోర్చు విల్లు గతిగల గుఱ్ఱాలు
పగలు రేయుఁ దిరుగు బండికండ్లుఁ
గలుగఁ బురజయంబుఁ గైకొన్న నినుఁ గొల్తు
చిరశుభాంక! సోమశేఖరాంక!"

సీ॥ వింటి కిందికి కొమ్మ వికలించి పెటికిన
భూకాంతమును నాభి పాలుపు మిగిలె
నమ్మ పుచ్చుకొనంగ నమితతరంగముల్
పాలసంద్రంబునఁ బిజ్వరిల్లె
బండికండులు రెండు పండ్లిగిలించిన
కలువలుఁ దామరల్ చెలిమిచేసె
వాజులఁ గొనివచ్చి వరరథంబునఁ బూన్పఁ
జిచ్చుకు నాకలి చిచ్చువుట్టె

గీ. నారి సంధింపఁ గశ్యపు నారి వడకెఁ
గోల సంధింప లచ్చికి గోలపుట్టె
విల్లుఁ దెగఁ బాపి పురములఁ దిర్గ్గినేసి
తడిది విలుకాఁడ వౌదువో! శరభలింగ.

పై రెండును త్రిపురాసురసంహారమును గూర్చినవి. అందును రెండవ పద్యమునందలి వ్యంగ్యచమత్కృతి యసమానమైనది. ఇవి రెండును రెండు శతకములలోని వని యాంధ్రకవితరంగిణీకారు లూహించి యున్నారు. (పదియవ సంపుటము పుట 88) ఇది యెంతయు సమంజసము.

కందము నీతులను దెల్పుటకు నుపయుక్తమైనను నది తొలుత శివసంబంధమైనదియే. కందము స్కందశబ్దభవము. స్కందుఁడనఁగా కుమారస్వామి. కావున తొలుత శివకవులే, కందపద్యశతక రచనకు మూలపురుషులైరి. మల్లికార్జునపండితుఁడు శివతత్త్వసారము కందములతోనేగదా రచియించినాఁడు. మఱియు చక్రపాణి రంగనాథుఁడు చంద్రాభరణ శతకమును కందములతో రచించినాఁడు. ఇందుండి లభ్యము

లైన పద్యము లాతని చరిత్రలో నుదాహరించి యున్నాను. ననెచోడడు కుమారసంభవమున వృత్తములలో కందపద్యములే హెచ్చుగా వాడియున్నాఁడు. మరియు స్కందుఁడు కుమారస్వామి స్తుతితో తన గ్రంథమున కందపద్యము ప్రారంభించి యున్నాఁడు.

ఆటవెలఁది ఛందస్సుతో సహస్రాధికములగు పద్యములు రచించిన మహాకవి వేమన! ఇందు "విశ్వదాభిరామ వినరవేమ" అను మకుటనియమ ముండుటచేత శతకవాఙ్మయమున నివి చేరినవి. ఆఁటవెలఁది పేరు సార్థకమగునట్లు రెండుపాదములుగల వృత్తము. ఈ నాఁడు మనము నాలుగు పాదములుగా వ్రాయుచున్నను, రెండు పాదములుగా వ్రాయుటయే ప్రాచీన సంప్రదాయము. అప్పుడది నియతముగా సీసపద్యమునకు చేర్చబడుచుండెడిది. ఆ వెనుక గీత పద్యము చేర్చుట సంభవించినది. కాబట్టియే దానికి "ఎత్తుగీతి" అను పేరు వచ్చినది. కాగా నన్నయ, నన్నిచోడాదుల గ్రంథములలో సీసపద్యములకు నాటవెలదియే విశేషముగా కానవచ్చును. ఇది సీసమునకు చేర్చబడినను, ప్రత్యేకవృత్తముగా పరిగణితమైనది. కావునను, నన్నయాదులు దీనిని తమ కావ్యములలో వాడిరి. కాని తొలుత ఆటవెలఁదిలోనే శతకములను రచించి యాఛందస్సును లోకోత్తరముగ నాచంద్రార్కముగా నాంధ్రవాఙ్మయవీథిని వెలుఁగజేసిన యశస్సు వేమనది.

నవీనకాలమున వేమన ననుసరించుచు నాటవెలది ఛందస్సును పునరుద్ధరించి, నవ్యసాహితీప్రపంచమున దానిని నిల్పునఁజేసిన కీర్తి నార్లవారిది. ఆంధ్రప్రభ సంపాదకులగు నార్లవారి (నార్ల వేంకటేశ్వరరావుగారిని) యెఱుఁగని యాంధ్రు లుండరు. వారు రచించిన "వాస్తవమ్ము నార్ల వారి మాట" అను పద్యములు వేమనపద్యముల స్థాయి నందుకొనినవి. వానివలెనే చిరముగ నిల్చినవి. అవి యింకను సహస్రాధికము కావలసియున్నవి. ఆంధ్రవచనశాఖయందే గాక, శతకశాఖయందు నార్లవారి కొక ఎఱుకస్థానమున్నది.

తమిళమున తిరువళ్ళువరు (తిరుక్కురళ్ ప్రబంధకర్త, తెలుఁగున వేమన, కన్నడమున సర్వజ్ఞుఁడు దాక్షిణాత్యభాషాసాహిత్యమున నొకే స్థాన మలంకరించువారు.

ప్రథమమునుండియు మనలాక్షణికులు శతకములను చాల నాదరించిరి. మహాకావ్యములతో సమానముగా వానిని ప్రామాణికములుగా గ్రహించి, వానినుండి పద్యము లుదాహరించిరి. ప్రాచీనలాక్షణికు లుదాహరించిన పద్యములు కొన్నిపట్టుల కొన్ని శతకము లున్నవని గుర్తించుటకును లభ్యములైన శతకములలోని లోపించిన పద్యములు తెలుసుకొనుటకును నెంతయో తోడ్పడి వాఙ్మయచరిత్రికారుల కమూల్యములుగా నున్నవి. సులక్షణసారకర్త యుదాహరించిన శరభాంకలింగశతకమునందలి పద్యము (చాపముగా నహో

ర్యమును.....ఇత్యాది) ముద్రితగ్రంథములో లేదు. గణప వరపు వేంకటకవి యుదాహరించిన శివతత్త్వసారమునందలి పద్యము ముద్రిత ప్రతిలో లేదు. ఇట్లు లోపించిన పద్యములు చూపుటయేకాక శతకములు కొన్ని యున్నట్లు లక్షణ గ్రంథములవలన తెలియనగును.

వైగ్గడపల్లి పోతయ్యగారి గోదావరీశతకము లక్షణ గ్రంథములనుండి యెత్తిగినదే. నే నుదాహరించిన పద్యము గాక మఱియొకటి సంకలనలక్షణగ్రంథమున లభించినది.

మ॥ ద్విరదాకారతఁ బేర్చి, సంతమస కీతిం బొల్చి, మేఘాకృతిం
బరపై శైలధృతిం దనర్చిన మహాపాపౌఘముం గిట్టి కే
సరిమాడ్కిం రవిభాతి గాడ్పుగతి, వజ్రిస్ఫూర్తి దారించు, వే
హరియించున్ విరియించుఁ ద్రుంచు భవమద్యద్వారి గోదావరీ!

అప్పకవి యుదాహరించిన మరున్నందనశతకమునుండి మఱియొకపద్యము లక్షణగ్రంథములందే లభించినది.

శా॥ నీ బంటెవ్వఁడు వాని బంటను సుమీ నిర్ణిద్ర శౌరాఢ్యక
ప్రాబల్యోజ్జ్వలకింకిణీకరణసౌభాగ్యంబు లెవ్వానికా
శాబా సక్షకుమారసంహరణ ముష్టాముష్టి సంగ్రామ బా
హాబాహిక్రియ రామదాస తవదాసోహ మ్మరున్నందనా!

ఇంకను మన లక్షణగ్రంథములను బరిశీలించినయెడల మనకు ప్రాచీనశతకములలోని పద్యములు లభింపఁగలవు. దీనినిఁబట్టి లాక్షణికులకు శతకము లన్న యాదరణ మున్న దను మాట వాస్తవము గదా!

శతకములు తొలుత భక్తిపరములే యైనను తరువాత నవి శృంగారరసప్రధానములై నీతివేదాంత బోధకములై విలసిల్లినవి. శతకశాఖను శృంగారపరముగా ద్రిప్పినవాఁడు రావిపాటి త్రిపురాంతకుఁడు. ఆతని యంబికాశతకము ననుసరించి అన్నమయ్య వేంకటేశ్వరశతకము రచించియున్నాఁడు. ఇవి గాక సంస్కృతశతకాంధ్రీకరణములును గలవు. కాని యివి పదునేనవశతాబ్ది కేవలివగుటచే, శతకరచన స్వతంత్రమని చెప్పనొప్పును. ఇంకను రాజకీయ సాంఘిక దురాచారముల నవహేళనముచేయు శతకములును గలవు. ఆ నా డేడవశతాబ్దిని సంస్కృతవాఙ్మయమున మయూరుడు సూర్యశతకమును రచించి తన కుష్ఠురోగమును నిర్మూలించుకొనినట్లుగా, పదునెనిమిదవ శతాబ్ది మధ్యమున, గోగులపాటి కూర్మనాథకవి సింహాద్రినారసింహా శతకముచే, శత్రువులను పాఱఁదోలి, క్షేత్రమునకు స్తోమతయు, కవిత్వమునకు ఘనతయు గల్పించినాఁడు. ఇది శతకవాఙ్మయచరిత్రలో నొక సువర్ణఘట్టము.

శతకములయందలి భాషావిశేషములు. పలుకుబడులు నానుళ్ళు పరిశీలించిన మన కెన్నియో విశేషములు గోచరించును. అది ప్రత్యేకముగా జరుగవలసిన కృషి. ముఖ్యము శతకవాఙ్మయ మంతయుఁ దీసికొనుటకంటె, భక్తి, శృంగారాది శాఖలను దీసికొని ప్రత్యేక పరిశ్రమ చేసిన నింతకంటె నీ వాఙ్మయవిశిష్టత తేటతెల్లమగును.

వివరింపఁబోయిన ని ష్లైన్నియేని విశేషము లున్నవి. శ్రీ సుబ్బారావుగారు నాజ్ఞాయ పరిశోధనలో సిద్ధహస్తులు. వారు క్రీ.శ. 1923 లో నీ గ్రంథమున నూహించిన కొన్ని సంగతులు నేఁడు సిద్ధాంతము లగుటయే వారి దీర్ఘదర్శిత్వ మున కుదాహరణము. శ్రీసుబ్బారావుగారి గ్రంథము పరిష్కరించు భాగ్యము నాకు కల్గించిన కమలాకుటీరాధ్యక్షులగు శ్రీ నరసింహారావుగారికి నా కృతజ్ఞతను దెలుపుకొనుచు నీ పీఠిక ముగించుచున్నాను.

ప్రమాదములు మానవసహజములు. నా యీ శతక సాహితీ పరిశ్రమలోని గుణదోషములను విచారణసేయు కర్తవ్యము ప్రాజ్ఞులది. ఈ గ్రంథ మిత్తోఁధిక వ్యాప్తిఁ బడసిన నా యీ సేవ ఫలవంతమగును.

ఇట్లు
విద్యార్థియుఁడు,
ని. వేంకటరావు.

చెన్నపురి
20-9-57

---

కృతజ్ఞత —

ఈ గ్రంథముయొక్క అనుబంధములోని చతుర్థభాగమున నుదాహృతములైన యారాధ్యవంశీయులగు శతకకవుల చరిత్రములు, ఆయుర్వేదాచార్య, డాక్టరు ముదిగొండ మల్లికార్జునరావు H. P. I. M. గారి సంపాదకత్వమున వెలువడుచున్న "శైవమత పరిశోధిక" అను మాసపత్రిక నుండి గ్రహింపఁబడినవి. అందులకు నేను వారి కెంతయు కృతజ్ఞుఁడను.

ని. వేంకటరావు.

★

---

ది 26-5-57 తేదీని ఈ శతకకవులచరిత్ర (రివైజ్డ్ ఎడిషన్) యొక్క ముద్రణమునకు ప్రారంభోత్సవము జరిగినది. ఆ సమముననే ఈ గ్రంథము ముద్రణ మగుచున్న మా 'కమలకుటీర్ (పవరు) ప్రెస్' యొక్క విద్యుద్యంత్రమునకు కూడ ప్రారంభోత్సవము జరిగినది. ఏతత్సభకు అధ్యక్షులు శ్రీ యర్రమిల్లి నారాయణమూర్తి పంతులుగారు, బి. ఏ., బి. ఎల్. ప్రారంభోత్సవము జరిపినవారు పర్యస్తు తాంధ్రపరిదేశ్ న్యాయ, దేవాదాయ శాఖామాత్యులగు గౌ॥ శ్రీ గర్రంధి వేంకటరెడ్డినాయుడుగారు, బి.ఏ.,బి.ఎల్. ఏతత్సభలో కవిభూషణ, కవిశేఖర, శ్రీ శిష్టా వేంకట సుబ్బయ్యగారు ఆశువుగా చెప్పి సభ్యుల నానందపరచిన పద్యరత్నములు ప్రకటనలో ముద్రించబడినవి.

---

★

కవిభూషణ, కవిశేఖర,

# శిష్టా వేంకట సుబ్బయ్యగారు

## ఆశువుగా చెప్పిన పద్యములు (26-5-57)

ఇరవుగ నీ ప్రపంచ పరి
వృద్ధికి నెట్టులో సూర్యచంద్రిముల్
నరసపురప్రపంచకము
నకు వెలుగొందెడు సూర్యచంద్రు లి
య్యిరువురు గ్రంథివంశజుఁడు
ని య్యెరమిల్లికులుండు వీరలక్
హరిహరుఁ డోముఁగావుత చి
రాయు రభీష్టము లిచ్చి నిచ్చలున్

సీ. గ్రంథకర్త యటన్న ఘనయశస్సందిన
సుకృతుఁడు వంగూరి సుబ్బరావు
అల ప్రకాశకుఁడన్న నాంధ్రభాషాంగనా
సేవారతుఁడు నరసింహారావు
ప్రారంభకుండన్న నాంధ్రప్రదేశ మం
త్రివిధుఁడు వేంకటరెడ్డివరుఁడు
ఉద్ధారకుండన్న నుత్సన్నబహుళ సం
స్థావలంబకుఁడు నారాయణుండు

గీ. యత్నమన్న సమస్తజనాభయప్ర
దానవైద్యుతయంత్రసంధానసంవి

ధానవిజ్ఞానసంసిద్ధి గాన వాణి
దయ నిది దినదినోన్నతిఁ దనరుఁగాక!

చ. శతకము సంఖ్య సత్కవుల
చారుకవిత్వము దోహదించె నే
స్తుతమతి యెర్రమిల్లి కుల
తోయధిచంద్రముఁ డాత డిప్పు డీ
శతకముల రచించిన ప్ర
శస్తకవీంద్రవిచిత్రగాథ లు
న్నతిని సముద్ధరించు టని
న నుతిపాత్రపుఁ జొచితిం గనెఁ


కం. సుమనోమనోజ్ఞకావ్యా
ధ్యములను బ్రికటించి లోకకల్యాణార్థం
బమృతత్వము గూర్చుత మీ
"కమలకుటీ ర్వవరు ప్రెస్సు" కలకాలంబున్

కం. విద్యావ్యాప్తికిఁ బాత్రం
బుద్యద్గ్రంథాభిముద్రణోపకరణ మీ
విద్యుద్యంత్రము విద్యా
హృద్యుల కీ యుభయుల దయ నింపెసలారున్.

24A

24B

# మహారాజపోషకులు



శ్రీ యర్రమిల్లి నారాయణమూర్తి పంతులుగారు

బి. ఏ., బి. ఎల్.

అడ్వొకేట్, నరసాపురము

# గ్రంథోద్ధారక ప్రశంస

శ్రీ నింపొండెడు నెల్లుమిల్లి కులమ్ముక్
జెల్వొందఁగాఁజేయు మా
శ్రీనారాయణమూర్తి మాన్యచరితుఁ
శ్రీమంతునిఁ జేసి, బ్ర
హ్మానందామృతవార్ధివీచికల నో
లాడించి, పూర్ణానుకం
పానిష్ఠోత్సవపాత్రగా మనుపుమా
మాతల్లి కామేశ్వరీ! 1

శా. శ్రీసూర్యాన్వయు, నాంజనేయవరదున్
శ్రీరామరాజేంద్రునిన్,
శ్రీసీతారమణీమనోరమణునిఁ
జిన్మాత్రు సేవించుచున్
దాసోఽహ మన్నిఁ బ్రొయ్యి, సోఽహ మనుచున్
దత్త్వజ్ఞుఁడై, సత్కళా
న్యాసం బొందిన ధన్యు నెన్నవలదే
నారాయణామాత్యునిఁ? 2

సీ. పండితాగ్రసభుండు వంగూరి సుబ్బరా
వింపుతో నద్దాని నేర్చి కూర్చెఁ

దత్పుత్త్రికత్న మెఱ్ఱాని సొరభవిశే
షమ్మ్మొ బునఃప్రకాశతకుఁ దెచ్చె
వందలాది కవీంద్ర పరమజీవిత సుమ
నికర మెఱ్ఱానిలో నివ్వటిల్లు,
నెఱ్ఱాని వికసనం బేపొంది యాంధ్ర భా
రతికి సంతసము సంతత మొసంగు

గీ. నట్టి శతక కవి చరిత్ర మనెడు ప్రసూన
వనము నారాయణాహ్వయావనము నొందె;
గంధవహునిచే నెత్తావికరణిఁ గావ్య
గౌరవ మిమ్మొక నాశలఁ గడలుకొనదె? 3

సీ. వాల్మీకిచేఁ గాదె ప్రఖ్యాతపురుషుఁడై
శ్రీరామమూర్తి రాజిల్లినాఁడు?
వ్యాసునిచేఁ గాదె వన్నెవాసియుఁ గాంచి
శ్రీకృష్ణమూర్తి వర్ధిల్లినాఁడు?
కాళిదాసునిచేతఁ గాదె సద్యశ మొంది
భోజమహారాజు పొదలినాఁడు?
పెద్దన్నచేఁ గాదె పేరుపెంపు గడించి
శ్రీకృష్ణరాయలు చెలఁగినాఁడు?

గీ. సంస్కృ తాంధ్ర కవీంద్రుల చల్లఁదనమె
యెసఁగె నా యా మహాత్ముల కసమదీప్తి;
శతక కవుల చరిత్రి ముద్ధృత మొనర్చి
పుణ్యమూర్తి యదృష్టమ్మొఁ బొగడ వశమె? 4

చ. ఒక కవి యొక్క కావ్య మెది
యో కృతియిచ్చినఁ దత్కృతీంద్రు ఁ
ర్తికిఁ బ్రచురత్వ మత్యధిక
రీతి ఘటిల్లుచునుండఁ దా శ తా
ధికకృతుల్ రచించిన సు
ధీకుల దివ్యచరిత్ర కిట్లు సో
పకుఁడుగ నొప్పు రమ్యగుణ
సాంద్రుని పుణ్య మగణ్యమే కదా? 5

సీ. తేనె సోనలు గాఁగ తీపారు తొనలతో
వలపు గుబాళించు పనసపండ్లు,
పద్మరాగమ్ముల బరణి చందమ్మున
నీటుగా నెగడు దానిమ్మపండ్లు,
రసనోత్సవముఁ గూర్చి రమణీయమై యొప్పు
రసగుళుచ్ఛములైన ద్రాక్షపండ్లు,
గమ గమ కమ్మని కప్పురంపుఁ దావులఁ
బరఁగించు పస నించు నరటిపండ్లు,

ఆ. వె. మదికి నింపు నించు మంచి మామిడిపండ్లు
శతకవనమునందు నతిశయించు;
నని కవీంద్రులంబ కర్పింతు; రా ప్రసా
దము భుజింపఁ జాలు ధన్యజీవి. 6

ఉ. నీ యతిమాత్రిభాగ్యము గ
ణింపఁగ శక్యమె? యెట్టిమిల్లి నా

రాయణమూర్తి! సత్కృతుల
నాదృతి నేలి ప్రసన్నచారదా
నాయకమూర్తివై తివి; క
నదభవదీయయశఃప్రశంసలన్.
హాయిగఁ జేయుచుండి రదె
యా శతకగ్రథనాఢ్య సత్కవుల్. 7

శా. సేవింపన్ గడుభక్తితోడఁ దనయుల్
శ్రీకృష్ణముఖ్యుల్, భవ
త్సావీణ్యప్రతిభాప్రభాఢ్యులు, క
వీంద్ర శ్రీవినమాత్మకుల్
శ్రీవాల్లభ్యముతో విరాజిలనె! సం
ప్రీతాత్మ! నారాయణా!
నివంశోన్నతి సత్కవీంద్రిగణనన్
నిత్యమ్మ వర్ధిల్లఁగన్. 8

శా. విద్యాసంస్థల వృద్ధికోసమె సదా
విత్తమ్మ వెచ్చించి, శ్రీ
విద్యాసుందరిపూజలన్ జలిపి, త
ద్విస్ఫార కారుణ్య దృ
క్సదోద్యోగంబున నుల్లసిల్లెదవు నీ
జన్మమ్మ ధన్యమ్మ; నిన్
బదోపాయన మిచ్చి సత్కవులు స
మ్మానించి హర్షింపరే? 9

సీ. దాత వీ వన్న యుద్ధతికి నీసేవలక్
రాజిల్లు నగరి కాలేజి సాక్షి
ప్రేమమూర్తి పటన్న వినుతికిక విద్యార్థి
కోటితో వెలయు హైస్కూలు సాక్షి
శ్రితపోషకుఁడ వన్న నుతికి మున్నంకితం
బందిన వివిధ కావ్యములె సాక్షి
కవిమిత్రుఁడ వటన్న ఖ్యాతికిక నేటి యీ
శతక కవీంద్ర సచ్చరిత సాక్షి

గీ. కలరు సాక్షులు నీ గుణగణము నెన్న
నిరువురే చాలు, నెందఱో యేల? జగము
నిను వసంతోత్సవప్రీతి దెలియ దొక్కొ
న్యాయవాదిగ? నారాయణప్రధాని! 10

ఉ. మానిత మైన దొక్క కృతి
మాత్రమె; శాశ్వత మద్ది సప్తసం
తానములందు నెందుఁ; గవి
తామృత మాను నదృష్ట మబ్బు నె
వ్వానికొ; యెట్టిమిల్లి కుల
వర్ధన! నీదె యఖండభాగ్యఁ; మాం
ధ్రానను దాన వీర బిరు
దప్రభ నొప్పె కావ్యనేతనై? 11

సీ. విప్లవమ్ములను గల్పింపఁ, బుట్టినవి వి
కల్పింప శక్తుండు కవివరుండె,

పరధర్మ భయమును బాప, స్వధర్మ సౌ
ఖ్యముఁ జూప శక్తుండు కవివరుండె,
జడత నిర్మూలింపఁ, జైతన్య మూన్యత
ఘటియింప శక్తుండు కవివరుండె,
యీర్ష్యని విదళింప, నానందమును బెంపు
గావింప శక్తుండు కవివరుండె

గీ. యొక్క కవిచరిత్ర యె యిట్లు లుజ్జ్వలింప
శతక కవుల చరిత్ర ప్రశస్తి యసదె?
పసదనం బట్టి కృతికిఁ బెంపెసఁగ నొసఁగి
యహహా! ధన్యుఁడవైతి వో యనఘచరిత! 12

మణిగణనికరము

వలయమునను మణి, వలయము మణిచే
నిలసనమును గను విధమునఁ గృతిచే
వెలయవె? కృతియును వెలసెనుగద నీ
చెలిమినిఁ దెలుఁగున సిరి కిర వగుచుఁ. 13

కుసుమితలతావేష్టిత.

వాణీపాణిన్ గింకిణులు మృదునిక్వాణముల్ గొల్పుచుండఁ
వీణఁ బలికింపన్ మధురరసముల్ వెల్లువల్ గాఁగ నెంతో
రాణఁ వాగీశుల్ శతకరచనారంభులై మించరే? యీ
వాణీకోద్యజ్జీవితచరితముల్ భద్రముల్ నీకుఁ గూర్చుఁ. 14

శ్మ్మ హా ర ము

శ్రీనారాయణ! సుగుణ శ్రీసంపన్న బుషినిభా! సంపూ
ర్ణానందమ్మ్మ నొసఁగి ప్రఖ్యాతిఁ నింపి యవిరళాంధ్రోర్వీ
నానాభీష్టము లమరన్ గాచుంగాత నయముతో నిన్నుఁ
శ్రీనారాయణుఁడు కృపాదృష్టిఁ నించి ప్రియ మెలర్పంగఁ

మం జు భా షి ణి

నరసింహాకాట్కృత సనాతనోపదన్
బరమాదరమ్మ్మ దయి నాఱఁ గొన్న నీ
సరసత్వ మాంధ్రిమున సౌరభించెడుఁ
విరజాజిదండ సిరి వెల్లి గొల్పుచుఁ. 16

భూ తి ల క ము

ఆయత సంపదలఁ బ్రవర్ధిలి యచ్చోఁ ర్తి వెలుంగవే
హాయిమెయిన్ గవులఁ శతమ్మ్మల నాదరించుచు, హృష్టులఁ
జేయుచు శ్రీనరసాపురిఁ బ్రజ జేయుటంచును మ్రొక్క నా
రాయణమూర్తి! వదాన్యశేఖర! రంజితాంధ్రవసుంధరా! 17

కాం తి

ధారాళముగాఁ గవితాలహరుల్
గారామునఁ బొంగిన కావ్యసుధా
వారాశిఁ జెలంగు శుభం బొదవెఁ
నారాయణమూర్తి మనశ్శిశికిఁ. 18

ఉ ద్ఘా హ

సాయ మిచ్చి శతక కవుల చరిత్రముఁ బునఃప్రకా
శాయతిఁ రహింపఁజేసి నట్టి పుణ్యశాలి నా
రాయణప్రధాని వితరణాతిశయము సత్కవి
శ్రేయదంబుగా జగానఁ జెంగలించుఁ గావుతన్ 19

ఉ. నీ యనవద్యభాగ్య మతి
నిర్భర మో నరసాపురంబ! నా
రాయణమూర్తి, శ్రీనిధి
యుదారచరితుఁడు, విశ్వదాత సా
ఖ్యాయతిఁ దావకాంకమున
యం దనయంబుఁ జెలంగుచుండె భ
ద్రాయితమూర్తియై కృతి ప
రంపర నిత్యము నాదరించుచున్. 20

శ్రీ శ్రీ శ్రీ

ర చ న :
స్వరాజ్యకవి, ఉభయభాషాప్రవీణ, అష్టావధాని
శ్రీ వడ్డాది సీతారామాంజనేయకవి, కసిమికోట.

# పీఠిక

శ్రీయుత వంగూరి సుబ్బారావుగారు ఆంధ్రవాఙ్మయమునకు జేసిన సేవకు గృతజ్ఞతను దెలుపుట కీ గ్రంథ పీఠికను వ్రాయ బూనితిని. గతసంవత్సరమునం దాంధ్రవాఙ్మయ సేవాపరాయణులైన శ్రీయుతులు కొమర్రాజు లక్ష్మణరావు గారు, లచ్చారావుగారు, సుబ్బారావుగారు పరమపదించుట యాంధ్రలోకమునకు గలిగిన దురదృష్టము. సుబ్బారావు గారు ముప్పదియేడవయేటనే పరమపదము నొందిరి. ఈ స్వల్ప కాలమునందే సుబ్బారావుగారు "ప్రభాతము, వేమన, ఆంధ్రకృతియులు, వసంతలేఖలు, ఆంధ్రవాఙ్మయచరిత్రము, శతకకవులచరిత్రము, మొదలగు గ్రంథములను వ్రాసి యాంధ్రభాషకు విశేషమైన సేవనుజేసి యాంధ్రవాఙ్మయము నందు స్థిర ప్రతిష్ఠను బడసిరి. సుబ్బారావుగారి మిత్రులకును ఆంధ్రభాషాభిమానులకును వారి యకాలమరణము విచార మును గలుగజేసినది. ఆంధ్రభాష నిజసేవాపరాయణులు లేకను తన ప్రతిభను గోల్పోవుచున్నసమయమునందు సేవా పరాయణుల నిర్యాణము భాషాభిమానులకు విచారకారణం బగుచున్నది. సుబ్బారావుగారి గుణములందు మాతృభాషాభి మానమును ఆత్మగౌరవాభిమానమును గణనీయములు. ఆంధ్ర నామస్మరణము సుబ్బారావుగారి కావేశమును గలుగజేయు చుండెడిది. ఏ ప్రాంతములకు బోయినను సుబ్బారావుగా

రాంభ్రీలప్రతిష్ఠను సమర్థించుట కధికోత్సాహమును గను పరచుచుండిరి. పునహా, కలకత్తానగరములందు జరిగిన పరిశోధక మహాసభలయం దాంధ్రీల వ్యక్తిత్వమును ప్రతిపాదించుటకు జేసిన ప్రయత్నములు వారి యాంధ్రత్వాభిమానమును విశదము చేయుచున్నవి. అధికారపాక్షికములగల ద్రవిడ పక్షముల పన్నుగడలను ప్రతిఘటించి యాంధ్రశిబిరములను స్థాపించి యాంధ్రవ్యక్తిత్వమును వ్యక్తముచేసిరి. ఈ యాంధ్రత్వాభిమానము వారి గ్రంథములందును జీవితవిధానమునందును ప్రత్యక్షమగుచున్నది. ఈ యభిమానము వలన సుబ్బారావుగారికి పక్షికూలానుకూలపక్షము లేర్పడినవి. సుబ్బారావుగారి యాత్మగౌరవాభిమానము వారి జీవితము నందలి వ్యత్యస్తములకు గారణంబైనది.

ఆంధ్రదేశమునందు సారస్వతజీవనము దురారాధ్యముగ నున్నది. సరస్వతీపక్షమున్నులకు లక్ష్మీప్రసన్న మపురూపమ్ముగ నున్నది. సరస్వతీదేవి నుపాసించుటకు గంకణమును గట్టుకొనినవారలకు లక్ష్మీకటాక్షము దుర్లభముగ నున్నది. శ్రీమంతులను, రాజులను, మహారాజులను నాశ్రయింపకను సరస్వతీదేవి నుపాసించుట కవకాశములు లేవు. పూర్వాయుగములం దట్టి సేవ కవకాశము లుండినను భౌతికాడంబరమయమైన కలియుగమునందు బొత్తిగా నవకాశములు లేవు. ఈ కారణమువలననే సుబ్బారావుగారివంటి

భాషాసేవకులకు సారస్వతజీవనము దుర్లభమై అకాల మృత్యువు సంప్రాప్తమైనది. సుబ్బారావుగారు పిఠాపురము నందును జెన్నపురియందును జీవయాత్రను గడుపుచున్నపుడు వారికి గలిగిన యసంతృప్తి వారి యకాలమరణమునకు మూలము. పిఠాపురమునందు బ్రతిభావంతులైన శ్రీయుత పానుగంటి లక్ష్మీనరసింహారావుపంతులుగారికి బ్రియ శిష్యులై* రచనాకౌశలమును బడసిరి. శ్రీయుత చెలికాని లచ్చారావుగారి యాదరణపోషణముల క్రింద నాంధ్రపరి శోధక మహామండలిని స్థాపించి దాని నిర్వహణమునం దపారమైనశక్తిని గనుపరచిరి. ఆంధ్రపరిశోధకమండలి యందు లభించిన యనుభవము వేమన, యాంధ్రవాఙ్మయ చరిత్రము, శతకకవులచరిత్రము మొదలగు రచనలకు దోడ్పడినది.

సుబ్బారావుగారి మేధాశక్తులందు సంభావనాశక్తి విశేషము. పరిశోధనలం దొకవిశేషము గనుపడినపుడు పర మోత్సాహభరితులై కావ్యసిద్ధాంతనిర్మాణముల కుపక్రమించుచుండిరి. ఈ యూహాశక్తియే సుబ్బారావుగారి వ్యక్తిత్వమును స్థాపించి ఖండనమండనములకును దూషణభూషణ

---

*ప్రియశిష్యులు కాదు, ప్రియమిత్రులు. అంతకు పూర్వమే సుబ్బారావుగారు రచేక గ్రంథములు ప్రాసియున్నారు.

మూలకును గారణంబైనది. ఆంధ్రక్షత్రియులు, వేమన, ఆంధ్రవాఙ్మయచరిత్రము, శతకకవులచరిత్రము, వసంత లేఖలు మొదలగు గ్రంథములు సుబ్బారావుగారి యూహా శక్తిని విశదముచేయుచున్నవి. వీరు సామాన్యవిషయాధార మున మహానిర్ణయములను జేసి పండితుల ఖండనమండనము లకు బాలగుచుండిరి. ఆంధ్రవాఙ్మయచరిత్ర పీఠిక యందు శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు వ్రాసిన భావము లీ విషయమును స్పష్టముచేయుచున్నవి.

"వాఙ్మయచరిత్ర సంఘశాస్త్రిసంబంధిగా వ్రాయఁ బడియుండుట శ్లాఘనీయమైన విశేషము. అనేకస్థలములు సుబ్బారావుగారు నూతనయోజనముల ప్రయోగించి క్లిష్టార్థ ములకు నన్వయము నద్భుతభంగి కల్పించియున్నారు. ఇవి మొత్తముమీఁద వెట్టియూహాలకుఁ జేరినవిగాక విమర్శనా పద్ధతి ననుసరించిన దృఢసత్త్వములుగానున్నవి." రామలిం గారెడ్డిగారు వాఙ్మయచరిత్రపీఠికయందు వ్రాసిన భావములు శతకకవులచరిత్రమునకును నన్వయించుచున్నవిధము శతక కవులచరిత్ర పఠనము విశదముచేయుచున్నది.

బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారి గ్రంథ మునకు బీఠికను వ్రాయుట కనుగ్రహించిరి; కాని, కారణాం తరములవలన నాపని సంభవముగాలేదు. గ్రంథము ముద్రి తమై పదిమాసములైనను బీఠికకై ప్రచురణము నిలిచినది.

సుబ్బారావుగారు ముద్రితమైన కాగితములను నాతావున కంపి పీఠికను వ్రాసి ప్రచురింపుమని కోరుచుండిరి. కాని, నే నట్టి సాహసమునకు బూనుకొనలేదు. సుబ్బారావుగారి ప్రోద్బలముననే నేను శతకములను ప్రత్యేకముగ కవులచరిత్రములుగల పీఠికలతో ప్రచురించుటకు బూనుకొంటిని. వృషాధిప, సర్వేశ్వర, నారాయణ, రఘువీర, కాళహస్తీశ్వర, దాశరథీ శతకములు మొదలగు పదిశతకములను బీఠికలతో ప్రచురించితిని. సుబ్బారావుగారు జీవించియున్నపుడు నేను బీఠికను వ్రాయుటకు నిరాకరించియును వారి మరణానంతరము గ్రంథపరిచయమునకు బీఠికవ్రాయుట యవసరంబై పూనుకొనినందులకు బండితులు మన్నింతురుగాక!

సుబ్బారావుగారి ప్రయత్నఫలమును, నాకృతజ్ఞతను వెల్లడిచేయుట కీ పీఠికను వ్రాయుటకు బూనితిని. సుబ్బారావుగారు గ్రంథమునకు 44 పుటల ప్రవేశవ్యాసమును వ్రాసి శతకవాఙ్మయచరిత్రము నాంధ్రలోకమునకు బరిచయము చేసిరి. గ్రంథము 540 పుటలను గలిగి భావగర్భితముగ నున్నది.

ఆంధ్రవాఙ్మయమునందు బురాణములు, కావ్యములు, ప్రబంధములు, శతకములు, నవలలు, నాటకములు మొదలగు వ్యక్తిత్వముగల విభాగములు గలవు. ఆ విభాగము లన్నియును బ్రత్యేకచరిత్రము నపేక్షించుచున్నవి. ఆ

విభాగములందు శతకవాఙ్మయ మొకఘట్టముగ నున్నది. ఆంధ్రశతకములు ప్రాకృతసంస్కృత గ్రంథముల పరిణామము లైనను ప్రత్యేకవ్యక్తిత్వమును గలిగి యాంధ్రలోకాదరణ మును బడసినవి. శతకవాఙ్మయము పండితపామరులకు ప్రియ తరమైనను, లాక్షణికుల యాదరణమునకు విశేషముగ పాత్రము గాలేదు. లక్షణగ్రంథములను వ్రాసిన యప్పకవి యనంతామాత్యాదులును, గవులచరిత్రను వ్రాసిన విశేష లింగము పంతులుగారును శతకవాఙ్మయము నాదరించియుం డలేదు. ఆ లోపమును దీర్చుటకు సుబ్బారావుగా రీ గ్రంథ మును రచించినటులు వారి పీఠిక విశదము చేయుచున్నది.

శతకవాఙ్మయ మాంధ్రభాషయం దపారముగ నున్నది. సుబ్బారావుగారు 600 శతకములను జూచినటులు వ్రాసియున్నారు. ఇంకను బరిశోధన చేయవలసిన శతకము లనేకములు గలవు. ప్రస్తుతము గనుపడుచున్న శతకములందు పాల్కురికి సోమనాథవిరచితమైన వృషాధిపశతకము ప్రాచీన శతకము. ఇది పండ్రెండవశతాబ్దికి జెందినది. అప్పటినుండి నేటివరకును శతకరచన లవిచ్ఛిన్నముగ గనుపడుచున్నవి. ఆంధ్రభారతకాలమునుండియు నవిచ్ఛిన్నజీవితముగల శతక వాఙ్మయ మాంధ్రవాఙ్మయపరిశోధకులకును భాషాభిమానుల కును నాదరణీయముగ నున్నది. ఆంధ్రవాఙ్మయమునందు శతకవాఙ్మయస్థానమును ప్రయోజనమును నిర్ణయించుటయె

శతకకవులచరిత్రమునకు బ్రయోజనము. కావ్యప్రయోజనము నిర్ణయించుటయందు పండిత ప్రయోజనములను గ్రంథబాహుళ్యమును రసాత్మకమునుబట్టి నిర్ణయించుట యాచారమైనను కేవలము రసపోషణమూలముననే యాదరణమును బడసిన కావ్యములు గలవు. మేఘసందేశము చిన్నదైనను కావ్యముగ బరిగణింపబడుచున్నది. "రసాత్మకమైనవాక్యము" కావ్యమనియును, "రమణీయార్థప్రతిపాదకమైన శబ్దము" కావ్యమనియును,

"శ్లో. నిర్దోషలక్షణవతీ సరీతి ర్గుణభూషితా,
సాలంకార రసానేక వృత్తి ర్వా క్కావ్యనామభాక్."

కావ్య మనియును, లాక్షణికులు వ్రాసియున్నారు. ఆంధ్ర లాక్షణికగ్రంథకర్తలు శతకములను జాట్యప్రబంధములందు జేర్చిరి. విన్నకోటపెద్దన్నగారు శతకములను క్షుద్రకావ్యము లందు జేర్చిరి. శతకముల కావ్యవిభాగమును నిర్ణయించుటకు గావ్యప్రయోజనమును నిర్ణయించుట సమంజసము. మమ్మటాచార్యుడు నిర్ణయించిన కావ్యప్రయోజన మాదరణమును బడసినది :—

శ్లో. కావ్యం యశశే ఒర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే,
సద్యః పరనిర్వృతయే కాంతాసమ్మిత తయోపదేశయుజే.

కావ్యప్రయోజనము రసౌచిత్యమూలమున స్థాయీ భావమును గలుగజేయుట యైనను నయ్యది పురుషార్థసిద్ధికి

సాధనము గావలయును. పద్యభేదమును సంఖ్యనుబట్టి కావ్య స్వరూపమును నిర్ణయించుట ప్రయోజనకరముగాదు. భావానుసంధానము లేని పద్యముల సముదాయము కావ్యముగ బరిగణింపబడదు. భావానుసంధానముగల మేఘదూతము చిన్నదైనను కావ్యముగ బరిగణింపబడుచున్నది. రసౌచిత్యముగల భావగీతములును గావ్యవిభాగములుగ బరిగణింపబడుచున్నవి.

సుబ్బారావుగారు శతకములు భావగీతములను బోలియా వాఙ్మయశాఖకు జెందినవని నిర్ణయించిరి. ఆంగ్లవాఙ్మయరీతుల లక్ష్యముతో శతకవాఙ్మయరీతిని బరిశీలించినపు డీ నిర్ణయము యుక్తముగ దోచినను నీ పోలికయును నిర్ణయమును నసంగతములు. భావగీతములకును శతకములకును బోలికయుండదు. భావగీతములందు గవి ప్రకృతిస్వరూపముల గుణసౌందర్యములనుగాని మనోభావములనుగాని మనోహరముగ వర్ణించుచు భావవికాసమును గలుగజేయును. భావగీతములు గలుగజేయు భావవికాసము మానసికానందమును గలుగజేసినను నాత్మానందమును గలుగజేసి పురుషార్థమునకు ప్రయోజనకరముగాదు. శతకములు భావగీతముల కతీతమైన యాత్మానందమును గలుగజేయుచు పురుషార్థమును బడయుటకు సాధనములుగ నున్నవి. శతకములు సామాన్యముగను భక్తిశతకములుగ నున్నవి. పురుషార్థమునకు బరమావధియైన

మోక్షప్రాప్తి శతకమునకు ప్రయోజనము. కవులు ధన కనక వస్తు వాహనముల నర్థించుచు ప్రబంధాదులను ప్రాసి నను మోక్షకాములై శతకములను వ్రాయుచుండిరి. కవులు చిన్నతనమునందు శతకములను, పెద్దతనమునందు కావ్యాదు లను రచియించి రనుట యనుభవమునకు విరుద్ధముగ నున్నది. భూర్జటి ధనార్థియై శ్రీ కాళహస్తిమాహాత్మ్యమును, మోక్షా ర్థియై శ్రీకాళహస్తీశ్వరశతకమును రచియించిన విధమును గ్రంథములే తెలుపుచున్నవి. శతకముల రచనావిభాగములును నీయర్థమును బరిస్ఫుటము చేయుచున్నవి. నారాయణశతక మునందుగల శతకవిభాగము శతకప్రయోజనమును దెలుపు చున్నది.

"రమణీయంబుగ నాదిమంబు నవతారమ్మున్ భవద్దివ్యరూ
పము నామామృతమున్ దలంప దశకప్రాప్తయ్యె కృష్ణావత
రము సుజ్ఞానము మోక్షమున్ ద్వివిధసంప్రాప్తిన్ శతాంధ్రాఖ్య కా
వ్యము నర్పించితి మీ పదాబ్జములకున్ వైకుంఠ నారాయణా!

(నారాయణశతకము ప. 101) శతకకవులచరిత్ర 125 వ పేజీ.

శతకము ౧. ఆదిదశకము ౨. అవతారదశకము 3. దివ్యరూపదశకము ౪. నామదశకము ౫. కృష్ణావతార దశకము ౬. జ్ఞానవింశతి ౭. మోక్షవింశతి యని ఏడు భాగ ములుగను విభజింపబడినది. శతకము భగవదవతారవర్ణనము లతో నారంభమై మోక్షోపేక్షతో నంతము నొందుచున్నది. శతకములందు గాథాసూత్రాత్మకమైన కథలు వర్ణనాదులు లేకపోయినను భాగవతాత్మకమైన కథలు వర్ణనలు గలవు. భాగవతపరములైన పద్యములందుగల పరమేశ్వర లీలా విలా

సములవర్ణనలు భావగీతభావవర్ణనముల కతీతమై వ్యక్తిత్వ
మును భక్తిరసావేశమును గలుగజేయుచున్నవి. భావగీత
ములు భౌతికానందమును, శతకము లాధ్యాత్మికానందమును
గలుగజేయుచున్నవి, ప్రాచ్యసంస్కారపరములైన శతకము
కును, పాశ్చాత్యసంస్కారపరములైన భావగీతములకును
సామ్యత్వము దుర్లభము. భక్తి జ్ఞాన వైరాగ్య బోధకము
లైన శతకము లాంధ్రభాషాభూషణములై పండితపామరజను
లకును బాలబాలికలకును బఠనాహ్లాములుగ నున్నవి.

రసానుభవము కావ్యమునకు ప్రయోజనము. నవరస
ములందును శృంగారకరుణరసములు ప్రధానములు. శృంగార
కరుణరసములు కామపరములైనపుడు బంధనమునకును, దైవ
పరములైనపుడు మోక్షమునకును మూలము లగుచున్నవి.
శృంగారకరుణామూర్తియైన భగవంతుని శృంగారకరుణాలీలా
విలాసము లనంతములు. అనంతమైన శృంగారకరుణావిలాస
ముల యానందానుభవమున కనన్యమైనభక్తి సాధనముగ
నున్నది. అనన్యమైన భక్తిపారవశ్యానందమును వర్ణించుటకు
శతకములు యోగ్యముగ నున్నవి. కవు లిష్టదేవతాప్రార్థన
మును బలువిధములను జేసి తరించుటకు శతకము లుత్కృష్ట
సాధనములు. సర్వేశ్వర శతకము, కృష్ణశతకము, నారాయణ
శతకము, రామతారకశతకము, దాశరథీశతకము, కాళహస్తీ
శ్వరశతకము మొదలగు శతకములందలి ఈశ్వరస్తవములు
భక్తిరసానందమునుగలుగజేయుచు ముక్తిమార్గమును గఱపు

చున్నవి. కవులు తమతమగ్రామములందు వెలసిన పరమేశ్వరావతారములను శతకరూపమున ప్రార్థనచేయుచు గవిత్వమును సార్థకము చేయుచున్నారు. భక్తహృదయావేశమును దెలిపెడి శతకము లనేకము లాంధ్ర భాషయందు గలవు. శతకముల పరిశీలన మాంధ్రహృదయ వికాసమును భాషా వికాసమును విశదముచేయగల విధమును సుబ్బారావుగారు గ్రంథమునందు విశదముచేసిరి. గ్రంథము శతకవాఙ్మయము వృద్ధి నొందిన విధమును జక్కగ వివరించినది. శతకములందు భక్తిశతకములే కాకను నీతి హాస్య శృంగారశతకములును గలవు. పండ్రెండవశతాబ్దియందు భక్తిభావముతో నారంభమైన శతకవాఙ్మయము పదునేడవశతాబ్దియందు శృంగార రూపమును చాల్చినది. శతకకవులచరిత్రము మతసిద్ధాంతములందును సాంప్రదాయములందును సాంఘికవ్యవస్థలందును గలిగిన మార్పులను విశదముచేయుచు నాంధ్రహృదయ పరిణామమును నిరూపించుచున్నది.

గ్రంథము నాలుగుభాగములుగలిగి ౨౦౦ శతకకవుల చరిత్రను గలిగియున్నది. ప్రథమభాగమునందు 1150-1500, ద్వితీయ భాగమునందు 1500-1700, తృతీయ భాగమునందు 1700-1800, చతుర్థభాగమునందు1800-1900 వరకును జీవించిన శతకకవుల చరిత్రములు గలవు. శతకకవుల జీవితము లందలి సుబ్బారావుగారినూతనాన్వేషణములు వారి పరిశోధనసామర్థ్య

మును విశదముచేయుచున్నను గ్రంథబాహుళ్య మనవసరముగ గలిగినది. సుబ్బారావుగారి గ్రంథరచనాసక్తివలన బునరుక్తి దోషమును నిర్మిమిత్తమైన బాహుళ్యమును గలుగుచున్నవి.

శతకకవులచరిత్రమును ఆంధ్రవాఙ్మయచరిత్రమువలె నాంధ్రవాఙ్మయమునకు సుబ్బారావుగారు సమర్పించిన నూతనాలంకారము. గ్రంథము సుబ్బారావుగారి రచనాసామర్థ్యమును బరిశీలనాకౌశలమును విశదముచేయుచునవవిధానమును సూచించుచున్నది. అయిదారు వందల శతకములను నితర గ్రంథములను బరిశీలించి విషయమును సమన్వయముచేసి వ్రాయుటయందు గల పరిశ్రమను బండితులు గ్రహింప నోపుదురు. నూతన రచనలయందును గల్పనలందును లోపములు సహజముగ గనుపడుచుండును. భావికాలమునందు శతకకావ్యాభిమాను లీ లోపములను సవరింపనోపుదురు. ఆంధ్రవిద్యావంతులకు జిరపరిచితమైన సుబ్బారావుగారి శైలి, రచనాసామర్థ్యము, నితరగుణములును జర్చించి వర్ణించుట యనవసరము. ఆంధ్రవాఙ్మయసేవకై జీవితమును సమర్పించిన శ్రీయుత వంగూరి సుబ్బారావుగారి కృతికి చిరంజీవిత్వమును వారి యాత్మ కానందమును విశ్వకళ్యాణమూర్తి విశ్వేశ్వరు డనుగ్రహించుగాత!

రక్తాక్షి వైశాఖ శుద్ధ ౧౪ శనివారము

కా. నాగేశ్వరరావు.

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1 | శతకకవుల చరిత్రము—ప్రథమభాగము క్రీ॥ శ॥ 1150–1500 | | 1–153 |
| 2 | ,, ద్వితీయభాగము క్రీ॥ శ॥ 1500–1700 | | 155–308 |
| 3 | ,, తృతీయభాగము క్రీ॥ శ॥ 1700–1800 | | 309–510 |
| 4 | ,, చతుర్థభాగము క్రీ॥ శ॥ 1800–1900 | | 511–715 |


## ప్రథమ భాగము

## 1150—1500

కవులు


| | | | | |
|---|---|---|---|---|
| 1 | పండితారాధ్యులు | క్రీ॥శ॥ 1170 | ... | 1 |
| 2 | పాలుకురికి సోమనాథుఁడు | 1180 | ... | 22 |
| 3 | బద్దెన | 1200 | ... | 44 |
| 4 | యథావాక్కుల అన్నమయ్య | 1241 | ... | 65 |
| 5 | శివదేవమంత్రి | 1290 | ... | 72 |
| 6 | రావిపాటి త్రిపురాంతకుఁడు | 1380 | ... | 83 |
| 7 | పెన్నెలకంటి జన్నయ | 1450 | ... | 91 |
| 8 | వేమన్న | 1412 | ... | 101 |
| 9 | బమ్మెర పోతనామాత్యుఁడు | 1480 | ... | 114 |
| 10 | అయ్యలరాజు త్రిపురాంతకుఁడు | 1460 | ... | 141 |

# ద్వితీయ భాగము
## 1500—1700


| | | | | |
|---|---|---|---|---|
| 11 | ధూర్జటికవి | క్రీ.శ. 1530 | .... | 157 |
| 12 | తాళ్ళపాక చిన్నన్న | ,, | .... | 168 |
| 13 | తిరువేంగళప్ప | ,, | .... | 177 |
| 14 | తాళ్ళపాక అన్నమయ్య | ,, | .... | 179 |
| 15 | ,, అన్నమాచార్యుఁడు | ,, | .... | 180 |
| 16 | ,, శ్రీనివాసుఁడు | ,, | .... | 181 |
| 17 | ,, తిమ్మనార్యుఁడు | ,, | .... | 186 |
| 18 | వెలగపూడి వెంగనార్యుఁడు | ,, | .... | 198 |
| 19 | కంసాలి రుద్రకవి | ,, | .... | 200 |
| 20 | కవి చౌడప్ప | 1565 | .... | 206 |
| 21 | పరమానందయతి | 1590 | .... | 224 |
| 22 | మారవికవి | 1600 | .... | 231 |
| 23 | బొడ్డపాటి వేరయ | 1600 | .... | 248 |
| 24 | బొడ్డపాటి కొండయ | 1600 | .... | 250 |
| 25 | ఎలకుర్తి రామరాజు | ,, | .... | 252 |
| 26 | తేళ్ళపూడి కసవరాజు | ,, | .... | 253 |
| 27 | పట్టాభిరామకవి | ,, | .... | 255 |
| 28 | గణపవరపు వేంకటకవి | ,, | .... | 263 |


## 1600—1700


| | | | | |
|---|---|---|---|---|
| 29 | ఎలకూచి బాలసరస్వతి | 1620 | .... | 265 |
| 30 | పైడిపాటి వేంకట నృసింహకవి | 1660 | .... | 269 |
| 31 | అయ్యలరాజు నారాయణకవి | 1660 | .... | 276 |
| 32 | కంచర్ల గోపన్న | 1670 | .... | 279 |
| 33 | గద్దె రామలింగకవి | | .... | 299 |
| 34 | శ్రీగిరి విరూపాక్షుఁడు | | .... | 303 |
| 35 | కాకునూరి అప్పకవి | 1660 | .... | 308 |

# తృతీయ భాగము
## 1700—1800


| | | | | |
|---|---|---|---|---|
| 36 | కూచిమంచి తిమ్మకవి | క్రీ.శ. 1715 | .... | 311 |
| 37 | ఏనుఁగు లక్ష్మణకవి | 1725 | .... | 326 |
| 38 | వైదర్సు అప్పయకవి | 1710 | .... | 335 |
| 39 | గోగులపాటి కూర్మనాథకవి | 1724 | .... | 340 |
| 40 | వెలగపూడి కృష్ణయ | 1720 | .... | 362 |
| 41 | అడిదము సూరకవి | 1750 | .... | 364 |
| 42 | రావూరి సంజీవకవి | 1730 | .... | 373 |
| 43 | పుసులూరి సోమరాజకవి | 1700 | .... | 384 |
| 44 | మతింగంటి సింగరాచారి | 1750 | .... | 393 |
| 45 | పతిరి రమణప్ప | 1750 | .... | 395 |
| 46 | శంకర శంకరకవి | 1750 | .... | 398 |
| 47 | మదిన సుభద్రయ్యమ్మ | 1781 | .... | 399 |
| 48 | పుష్పగిరి తిమ్మకవి | 1750 | .... | 400 |
| 49 | పోచిరాజు వీరన్న | 1790 | .... | 402 |
| 50 | దేవగుప్తాపు రామభద్రకవి | 1790 | .... | 403 |
| 51 | పరశురామపంతుల రామమూర్తి | 1800 | .... | 405 |
| 52 | చటార్తి లక్ష్మినరసు | 1750 | .... | 409 |
| 53 | గంగాధరకవి | 1750 | .... | 416 |
| 54 | సిద్ధరామకవి (చెన్నయ) | 1750 | .... | 419 |
| 55 | సోమేశ్వరారాధ్యులు | 1750 | ... | 423 |
| 56 | నిమ్మల లక్ష్మణార్యుఁడు | 1600 | ... | 426 |
| 57 | చెన్నాప్రగడ నాగరాజు | 1750 | ... | 429 |
| 58 | శ్రీపతి భాస్కరకవి | 1700 | ... | 431 |
| 59 | ఆణివెళ్ళ సీతారాముఁడు | 1750 | ... | 433 |
| 60 | శేషప్పకవి | 1800 | ... | 437 |
| 61 | మల్లనయోగి | .... | .... | 442 |

| | | | | |
|---|---|---|---|---|
| 62 రాచవేటికవి | క్రీ.శ. | 1800 | ... | 443 |
| 63 పావులూరి మల్లన | | 1750 | ... | 447 |
| 64 రాయభట్టు వీరరాఘవకవి (వాడ్రేవు కామరాజు) | | 1800 | ... | 450 |
| 65 బాణాల వీరశరభేంద్రుడు | | 1790 | ... | 455 |
| 66 తాడేపల్లి పానకాలరాయుడు | | 1790 | ... | 458 |
| 67 రామభద్రకవి | | 1800 | ... | 464 |
| 68 వరహాగిరి కొండార్జు | | 1790 | .... | 471 |
| 69 నృసింహకవి | | 1760 | ... | 473 |
| 70 కొమరగిరి సంజీవకవి | | 1790 | ... | 475 |
| 71 ఊన్నవ యోగానందుడు | | 1750 | .... | 476 |
| 72 కర్లపాలెము సింగరామాత్యుడు | | 1760 | .... | 478 |
| 73 తిరుక్కడయూరి కృష్ణదాసు | | 1800 | ... | 482 |
| 74 కాండూరి వేంకటదాసు | | 1800 | ... | 486 |
| 75 కాసుల పురుషోత్తమకవి | | 1800 | .... | 487 |


## చతుర్థ భాగము

## 1800--1900


| | | | |
|---|---|---|---|
| 76 సదానంద వరదరాజయోగి | ... | .... | 513 |
| 77 వంగూరి నరసకవి | ... | ... | 516 |
| 78 ఎట్టమిల్లి సూర్యప్రకాశకవి | ... | ... | 518 |
| 79 వంకాయలపాటి వేంకటకవి | ... | ... | 521 |
| 80 జూలూరి అప్పయ | ... | .... | 524 |
| 81 తరిగొండ వెంకమ్మ | .... | .... | 527 |
| 82 మాత్తూరి అప్పావు మొదలి | ... | ... | 529 |
| 83 పారనంది సర్వేశ్వరశాస్త్రి | ... | ... | 536 |
| 84 బహుజనపల్లి సీతారామాచారి | ... | ... | 538 |
| 85 శాంతానందయోగి | .... | ... | 540 |
| 86 ఫక్కి వేంకటనరసయ్య | ... | ... | 541 |

87 మంత్రిప్రెగడ సూర్యప్రకాశకవి ... ... 545
88 శ్రీనివాసకవి ... ... 547
89 ఝంఝూమారుతము వేంకటసుబ్బకవి .... ... 550
90 సాహేబురాణ రామన్న ... .... 552
91 బండి బాపనమ్మ ... .... 555
92 పెండిగంటము గురునాథము .... ... 556
93 ఊదుమూడి సూరపరాజు .... ... 558
94 చేకూరి సిద్ధయ .... ... 560
95 చీదెళ్ళ రామకవి ... ... 562
96 పాటూరి లక్ష్మీనృసింహకవి ... ... 563
97 మోదుకూరి శంకరకవి ... ... 565
98 అమలాపురపు సన్యాసికవి .... ... 566
99 కూచిమంచి సోమసుందరుడు ... ... 572
100 బాలకృష్ణకవి .... ... 574
101 అడిదము బుచ్చివేంకట్రాయుడు ... ... 575
102 బుద్ధిరాజు కనకరాజు .... ... 577
103 తోట విజయగాఘవకవి .... ... 578
104 కొమట్రాజు రామలింగకవి ... ... 581
105 అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి .... ... 584
106 పరిమి వేంకటాచలకవి ... .... 592
107 వేల్పూరి వేంకటకవి ... .... 593
108 మంచెళ్ల కృష్ణకవి .... ... 598
109 తిరువాయిపాటి రామానుజయ్య ... ... 599
110 శిష్టు సర్వశాస్త్రి ... .... 601
111 దూపాటి తిరుమలాచారి .... ... 602
112 మేకా బాపన్న ... ... 604
113 మిక్కిలి మల్లికార్జునకవి ... ... 606
114 పూసపాటి వీరపరాజు ... ... 608
115 కోటీశ్వర దీక్షితుడు .... ... 609

| | | | |
|---|---|---|---|
| 116 | ఘటికాద్రికవి | ... ... | 610 |
| 117 | చిలకమర్తి నారాయణాచార్యులు | ... .... | 612 |
| 118 | ఇంద్రకంటి వేంకటకవి | .... ... | 614 |
| 119 | పల్లి పార్వతీశము | ... ... | 614 |
| 120 | చామర్తి శేషగిరిరాయకవి | ... .... | 616 |
| 121 | విజయనగరపు చెంగల్వరాయకవి | ... ... | 621 |
| 122 | మద్దాలి సుబ్బయ్య | ... ... | 624 |
| 123 | కొల్లసు సీతారామకవి | ... .... | 625 |
| 124 | గుట్టుంకొండ భక్తవత్సలుఁడు | .... ... | 627 |
| 125 | పాలెపు వేంకటసూర్యగోపాలకవి | ... ... | 628 |
| 126 | పేకేటి కాశిరాజు | ... .... | 629 |
| 127 | వంగిపురము నృసింహాచారి | ... .... | 631 |
| 128 | రఘుపతుల రామమూర్తి | ... .... | 632 |
| 129 | పిట్టల రామయ | .... .... | 633 |
| 130 | కావూరి వేంకటరామకవి | ... ... | 634 |
| 131 | మందపాటి రామకృష్ణకవి | ... ... | 635 |
| 132 | బొడ్డు లక్ష్మీనారాయణకవి | .... ... | 636 |
| 133 | ఘక్కి అప్పలనరసు | .... .... | 637 |
| 134 | ఎల్లయ | ... ... | 638 |
| 135 | కింకరు కన్నయ | ... ... | 640 |
| 136 | కానుకొలను నాయనప్ప | ... ... | 641 |
| 137 | నారాయణయ్య | ... ... | 641 |
| 138 | మండ రామస్వామికవి | ... ... | 642 |
| 139 | పిళ్లారిశెట్టి కోదండరామకవి | ... .... | 643 |
| 140 | బృందావనము లక్ష్మణదేశికుఁడు | .... ... | 644 |
| 141 | రత్నమాంబ | ... .. | 645 |
| 142 | గంగనపల్లి హుసేన్‌దాసు | ... ... | 647 |
| 143 | మండవేముల వేంకయ | .... ... | 649 |
| 144 | చిలాపఱుల సూర్యప్రకాశకవి | ... ... | 650 |

| | | | |
|---|---|---|---|
| 145 | మండపాక పార్వతీశ్వరకవి | ... .... | 651 |
| 146 | బండరుపల్లి రామకృష్ణకవి | ... ... | 653 |
| 147 | దామరాజు లక్ష్మణదాసు | ... ... | 655 |
| 148 | శృంగారకవి వేంకటార్యుఁడు | ... ... | 656 |
| 149 | మున్నంగి వేంకటదాసుకవి | ... ... | 657 |
| 150 | తోలేటి లింగయ్య | ... .... | 658 |
| 151 | ముగ్గిశెట్టి పులియప్పరేడు | ... ... | 659 |
| 152 | రంగయ | ... .... | 660 |
| 153 | దేనరింటి సోమిరెడ్డి | ... .... | 661 |
| 154 | మద్దాల గురుస్వామి | ... .... | 663 |
| 155 | తిమ్మరాజు పేరకవి | ... ... | 663 |
| 156 | పసుపులేటి వేంకటదాసు | ... ... | 665 |
| 157 | గురురాజకవి | ... .... | 666 |
| 158 | తటవర్తి వేంకటమంత్రి | ... ... | 667 |
| 159 | ,, కొండయ | ... .... | 668 |
| 160 | కామేశ్వరకవి | ... .... | 669 |
| 161 | తోట వేంకటనృసింహకవి | ... ... | 670 |
| 162 | ,, రాజేంద్రికవి | ... ... | 670 |
| 163 | కొర్లానపురి బుచ్చిరామయ్య | ... .... | 671 |
| 164 | కదర్రికవి | ... ... | 672 |
| 165 | ఆళ్వానుకవి | ... ... | 673 |
| 166 | విస్సాప్రగడ సూరకవి | ... ... | 674 |
| 167 | వక్కలంక పంతయమంత్రి | ... ... | 674 |
| 168 | పోలిపెద్ది వేంకటార్యకవి | .... .... | 675 |
| 169 | టంగుటూరి సుబ్బకవి | ... .... | 677 |
| 170 | తాండవకృష్ణదాసు | .... .... | 678 |
| 171 | ముడుంబై వేంకట్రామనృసింహాచారి | ... .... | 679 |
| 172 | పరశురామ నృసింహదాసు | ... ... | 680 |

| | | | |
|---|---|---|---|
| 173 | సందడి నాగదాసు | ... ... | 682 |
| 174 | రేమల రామదాసు | ... ... | 683 |
| 175 | తాతరాజు వేంకటసుబ్బదాసు | ... ... | 684 |
| 176 | కైవరపు నారాయణకవి | .... ... | 685 |
| 177 | మండవేముల వెంకయ (649 పుట చూడుడు.) | ... .... | 686 |
| 178 | శౌనక కృష్ణయార్య్యుడు | .... .... | 687 |
| 179 | జయంతి కామేశ్వరకవి | ... .... | 687 |
| 180 | ఆదూరి కృష్ణయ | ... ... | 688 |
| 181 | పోతుల వేంకటరామకవి | ... ... | 689 |
| 182 | నిమిషకవి వేంకటేశకవి | ... ... | 690 |
| 183 | కొమట్లాజు వేంకటశివుడు | .... ... | 691 |
| 184 | విజయరాఘవాచారి | ... ... | 692 |
| 185 | భృంగిరిట బసవయలింగకవి | ... ... | 693 |
| 186 | మాసరగండ మునిస్వామి | ... ... | 694 |
| 187 | ముదిగొండ శంకరారాధ్యులు | ... ... | 695 |
| 188 | నూతులపాటి సుబ్బకవి | .... .... | 696 |
| 189 | చెలికాని చెల్లయ్యమ్మ | ... ... | 697 |
| 190 | దేవాదుల పెద్దన్న | ... ... | 699 |
| 191 | సన్నిధిరాజు జగ్గకవి | ... ... | 700 |
| 192 | తూములూరి వేంకటరంగకవి | ... ... | 702 |
| 193 | అద్దంకి వేంకటాచార్య్యుడు | ... .... | 702 |
| 194 | మేడుకొండూరి కృష్ణదాసు | ... ... | 704 |
| 195 | వెచ్చ కస్తూరిరంగకవి | ... ... | 704 |
| 196 | సత్యవోలు భగవత్కవి | ... ... | 706 |
| 197 | రాచూరి లక్ష్మీరామదాసు | ... ... | 709 |
| 198 | వెలిచేటి వేంకటరామప్రధాని | .... .... | 712 |
| 199 | డబ్బీరు నరసకవి | .... .... | 713 |
| 200 | రామాజెట్టి | ... .... | 715 |

# అనుబంధము — విషయసూచిక

## ప్రథమభాగము

( క్రీ.శ. 1150 - 1500 )


| | | |
|---|---|---|
| 1. | పండితారాధ్యులు | 719 |
| 2. | పాల్కురికి సోమనాథుఁడు | 723 |
| 3. | యథావాక్కుల అన్నమయ్య | 724 |
| 4. | శివదేవయ్య | 727 |
| 5. | చక్రపాణి రంగనాథుఁడు | 729 |
| 6. | శరభాంకుఁడు | 730 |
| 7. | ఎట్టాపెర్గ్గడ | 731 |
| 8. | శ్రీగిరి కవి | 731 |
| 9. | ఏకామ్రినాథకవి | 732 |
| 10. | రావిపాటి త్రిపురాంతకుఁడు | 733 |
| 11. | పెద్దయకవి | 734 |
| 12. | వటమూలుఁడు | 735 |
| 13. | తాళ్ళపాక అన్నమయ్య - తాళ్ళపాక అన్నమాచార్యుఁడు | 735 |
| 14. | కానుకొలను అన్నమయ్య లేక అన్నమరాజు | 737 |
| 15. | గంగాధరకవి | 737 |
| 16. | పెర్గ్గడపల్లి పోతయ్య | 738 |
| 17. | విరూపాక్షకవి | 739 |
| 18. | సదానందయోగి | 739 |
| 19. | తెనాలి శ్రీగిరికవి | 740 |
| 20. | తాళ్ళపాక పెదతిరుమలయ్య | 741 |

## ద్వితీయ భాగము
## ( క్రీ.శ. 1500 - 1600 )


21. చిత్రకవి పెద్దన 742
22. సిద్ధరామకవి 742
23. వేగినాటి కొండయ 743
24. ముమ్మడి మల్లనార్యుఁడు 744


## తృతీయ భాగము
## ( క్రీ.శ. 1700 - 1800 )


25. మంచెళ్ళ కృష్ణకవి 746
26. అమలాపురపు సన్యాసి 749
27. పోచిరాజు వీరకవి 753
28. వేల్పూరి విస్సన్న - సాంబశివ కవి 754
29. కొమట్రాజువారి వంశము 756
30. కొటగి బాలకవి 757
31. పరియూగ కామేశ్వరకవి 759
32. భల్లా వేరయకవి 760
33. కూచిమంచి తిమ్మకవి 763
34. కూచిమంచి జగ్గకవి 764
35. శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి 764
36. నిమ్మల లక్ష్మణార్యుఁడు 765
37. గోగులపాటి కూర్మనాథకవి 766
38. బృహత్తటాకము నాగశాస్త్రి 767
39. కర్ణాట తేరపకవి 768
40. శేషప్పకవి 769
41. రామకృష్ణమూర్తి కవి 770
42. చాటరాతి లక్ష్మీనరసకవి 771

43. తుమ్మలపల్లి శివరామకవి 772
44. ఎఱగుడి కన్నయ 773
45. నిష్టల ఉపమాక వేంకటేశ్వరుఁడు 774

## చతుర్థ భాగము

( క్రీ.శ. 1800 - 1940 ప్రాంతము ) *

46. పరశురామపంతుల లింగమూర్తి 776
47. కొండవీటి కోటయ 776
48. మల్లంపల్లి మల్లికార్జునపండితారాధ్యుఁడు 777
49. ముడుంబై వేంకటకృష్ణమాచార్యులు 778
50. తాడికొండ మల్లనారాధ్యులు 778
51. చాదరి పురుషోత్తము 779
52. కొటికెలపూడి కోదండరామకవి 780
53. పంతుల బ్రహ్మదేవకవి లేక బ్రహ్మన్నకవి 786
54. మండపాక కామకవి 787
55. గోపీనాథము వేంకటకవి 788
56. కొర్రిలేటి జోగయ 789
57. ఆకొండి వేంకటకవి 790
58. అనంతరాజు సుబ్బారాయకవి 790
59. శ్రీ రాజా మృత్యుంజయ నిశ్శంక బహద్దరు 791
60. నరసింహదేవర వేంకటశాస్త్రి 793
61. ముడుంబ నృసింహాచార్యస్వామి 793

* ఈ గ్రంథములో అనుబంధము - చతుర్థభాగము క్రింద క్రీ.శ. 1800 - 1950 అని ముద్రింపఁబడినది. అప్పటికి 1950 వరకును గల శతక కవుల నందరను చతుర్థభాగములోనే చేర్చఁదలచి అట్లు ముద్రించితిమి. కాని గ్రంథము 1000 పుటలు దాటిపోవుటచే మిగిలిన కవులను ఐదవ భాగములో చేర్చదలచుటచే యీ గ్రంథము ముగించబడినది.

62. భుజిమెళ్ళ భగవచ్ఛాస్త్రి 794
63. వెల్లాల నరసింగకవి 795
64. గాదె ఆదిశేషకవి 795
65. అభినవపండితరాయ మాడభూషి వేంకటాచార్యకవి 796
66. తరిగొండ వెంగమాంబ 798
67. కట్టమూరి కామేశ్వరకవి 799
68. మంగళపల్లి సుబ్రహ్మణ్యకవి 800
69. అల్లూరి పుండరీకాక్షుఁడు 800
70. పూండ్ల చెంగయకవి 801
71. కొల్లూరి కామశాస్త్రి 801
72. శిష్టు సర్వశాస్త్రి 802
73. యామునచర్ల కోదండరామకవి 803
74. గానుగపాటి కోటయ్య 805
75. వద్దిపర్తి కోనమరాజకవి 806
76. వద్దిపర్తి అప్పయకవి 807
77. శ్రీపతి పండితారాధ్యుల పండితస్వామి 808
78. వెమురువాడ కణ్వలింగము 811
79. వెలివెల శంభుమూర్తి 812
80. మల్లంపల్లి బుచ్చికవి 813
81. వడ్డాది కృష్ణమరాజు 813
82. మేడూరి అనంతదాసు 814
83. విశ్వనాథ కామయ్య 815
84. మేడూరి కృష్ణదాసు 815
85. బసవన్న 816
86. దెందులూరి పద్మనాభకవి 817
87. కొకొ్కండ వేంకటరత్నము 817
88. విక్కిరాల రంగాచార్యులు 818
89. తిప్పాభట్ల వెంకటశివకవి 819

90. వేంకేప లక్ష్మణార్యుఁడు 820
91. సుభద్రార్యుఁడు 822
92. రాజా జనార్దనరంగారావు 823
93. రేగులగడ్డ సాంబశివకవి 824
94. గొడవర్తి అప్పలాచార్యుఁడు 825
95. శాంతలూరి తిరుమలాచార్యుఁడు 826
96. పచ్చమెట్ట పాపయకవి 826
97. అయ్యనకోట పార్థసారథి 827
98. వడ్డాది తిమ్మరాజకవి 827
99. దేవులపల్లి సుబ్బరాయశాస్త్రి 828
100. వడ్డాది సుబ్బారాయుఁడు 829
101. కాకర్ల సుబ్బయ్యపంతులు 833
102. దేవులపల్లి తమ్మన్నశాస్త్రి 833
103. కల్లూరి వేంకటరామశాస్త్రి 834
104. దేవగుప్త సన్యాసిరాజకవి 835
105. నాగేంద్రికవి 836
106. దిట్టకవి రామచంద్రికవి 838
107. వరహగిరి వరాహవేంకటనృసింహకవి 842
108. కర్నూలు నరహరిరాజామణిశెట్టి 843
109. కొండ రామకవి 845
110. అడిదము సన్యాసికవి 846
111. తిరువాయిపాటి వెంకటకవి 847
112. దిట్టకవి రామయోగి 848
113. కందుకూరి వీరేశలింగము పంతులు 850
114. సత్యవోలు సోమసుందరకవి 851
115. గంగాధరుఁడు 853
116. తూములూరి వేంకటరంగకవి 854
117. ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రి 855

118. అల్లమరాజు రంగశాయికవి 856
119. కొత్తపల్లి లచ్చయ్య 857
120. దశరథరామకవి 859
121. మోదుకూరి అప్పకవి 860
122. హరి అచ్యుతరామశర్మ 860
123. నతగాని మాధవకవి 860
124. మా. శేషాచలనాయఁడు 861
125. పెట్ల జగన్నాథాచార్యుఁడు 863
126. జూలూరి లక్ష్మణకవి 864
127. నె. చెంగల్వరాయకవి. 865
128. కేశవదాసు 866
129. సారెపాక వేంకటకవి 867
130. మతుకుమల్లి కృష్ణశాస్త్రులు 868
131. పున్నోజు రామయ్యకవి 869
132. నిష్టల కామకవి 871
133. కస్తూరి శివరాజయ్య 871
134. శ్రీపతి పండితారాధ్యుల శరభసాళ్వం అయ్యవారు 872
135. అన్నావధూత స్వామి 873
136. పరవస్తు మునినాథకవి 874
137. ముదిగొండి చినమల్లనారాధ్యులు 875
138. పండితారాధ్యుల వీరేశలింగము 876
139. ఇవటూరి సానందారాధ్యులవారు 877
140. పిన్నమరాజు బలరామకవి 878
141. కంతేటి వీరయ్య 880
142. నాగపూఁడి కుప్పస్వామయ్య 881
143. నిడుదవోలు సుందరము 882

# సూచన

అనుబంధము - చతుర్థభాగములో చేర్చబడిన కవులలో కొన్ని చోట్ల కొందరు, ముందుచేర్చవలసినవారు వెనుకను, వెనుక చేర్చవలసినవారు ముందుగను పొరపాటున చేర్చబడిరి. అయితే వీరందరును కొలది సంవత్సరములు తేడాలోనివారే! ఈ పొరపాటు పునర్ముద్రణమున సవరింపఁబడును.

— ప్రకాశకులు.

16

# 1

# గ్రంథప్రవేశము

## ప్రాచీన ప్రాకృత శతకములు

శతకరచనము ప్రాకృతమునందేకాక వేదపురాణముల యందుఁ గూడ నారంభమైనట్లు పెక్కు నిదర్శనములు కనఁ బడుచున్నవి. కేవల స్తుతిమాత్రము లైన భాగములయం దనేకపరిచ్ఛేదములలో పరమేశ్వరుని గుణవర్ణనమునకు సహస్ర నామములఁ జెప్పుట, పలుమార్లు గుణవర్ణన మొనర్చుట మన కగపడును. ఒకసారి చేసినపని పలుసార్లు చేసిన ఫలిత మధిక మని జపతపములు వృద్ధి యైనవి. ఆ జపమొనర్చుటకు విధిం చిన నియమములయందు భగవద్గుణవర్ణనము నియమిత సం ఖ్యగా నొనర్చుచుండిరి. స్తోత్రము లష్టోత్తరశత మని యుండుట పలువు రెఱిఁగినదే! కాని వేదపురాణములయందు గ్రంథమునడుమ సందర్భానుసారముగ మంత్రిపుష్పము, ఏకాదశరుద్రములవంటివి - శతకముల బోలికలు నియమిత సంఖ్య గల ప్రార్థనాదికము - లున్నను, అవి వేఱుగ గ్రాసిన శతకములు కాని, చాటుప్రబంధములుకాని కావు. అందు వలన వానినిఁగూర్చి వివరింపక, వేఱుగ శతకము లారంభ మెట్లయినవి మనకుఁ దెలిసినంతలోఁ బరీక్షించి చూతము.

ప్రాకృతములో నిట్టి వేఱుశతకము లారంభమైనట్లు

దెలియుచున్నది.* అం దవదానశతక మను ప్రాక్కృతశత కమునందు పదివిభాగము లున్నవి. పదిపదిపద్యములచొప్పున

---

* "A particular species of avadanas are those in which the Buddha instead of a story of the past relates a prognastication of the future. These prophetic anecdotes serve like the stories of the past to explain the present Karma** All the species of avadanas occur sporadically also in the Vinaya and the Sutra pitakas. They, however are grouped in large collections with the object of edification or for more ambitious literary motives. A work of the first variety is "Avadana Shataka" which is most probably the most ancient of its kind. It is a collection of a hundred avadana legends. Since it was already rendered into Chinese in the first half of the 3rd century and since it makes mention of the Dinara we may with certainty assign it to the Christian century. That it belongs to the Hinayana (హీనయాన) is indicated already by the character of the anecdotes; but this is likewise corroborated by the circumstances that in the stories relating to the present there are fragments embodied from the Sanskrit canon of the Sarvastivadas relating to the Parinivana and other Sutras. In these legends the worship of the Buddha, plays a Great Part.

(P. 46 Literary History of SANSKRIT BUDDHISM.)

నూఱుపద్యములు కలవు. వీనికి దశకము లని పేరు. ఒక్కొక్క దశక మొక్కవిషయమును గూర్చి చెప్పుచుండును.

ఈ సంప్రదాయ మిన్నివందలయేండ్లకుఁ బిమ్మట బయలు దేరిన మనశతకములయందుఁగూడ నిలిచియున్నది. పోతన్న దని నే ననుకొని ప్రకటించిన నారాయణశతకమునం దీదశకముల విభాగ మున్నది. నామదశకము: ఇంపుఁ గేవలము నారాయణుని నామభేదములే యుండును.

మ. జగదాధారక భక్తవత్సలకృపా జన్మాలయాపాంగ! భూ
గగనార్కేందు జలాత్మ పావక మహద్ధాత్రి! పరిదీపపరి
యోగి గణస్తుత్యమహోగ్రనాశన! లసద్వీర్యాణ సంసేవితా!
త్రిగుణాకార! ముకుంద! నాదుమదిలో దీపింపు నారాయణా!

దాశరథీశతకమునందలి నామదశకములో "నాదు మదిలో దీపింపు" మను వాక్యముకూడ నుండదు. కేవల నామములే యున్నవి. ఇట్లే ఆదిదశకము, జ్ఞానవింశతి, అనంతారదశకము మొదలగు విభాగములు మన తెలుఁగు శతకములలోఁ గనఁబడుచున్నవి. ఈ విభాగములు లేఖకులు కొన్నిఁటి నాశ్రయించి మానిరి. కొన్నిశతకములలోఁ గనఁబడుచునే యున్నవి. 17 వ శతాబ్దమునందలి మనాన్నారుకృష్ణ శతకములో దాససంగదశకము, జారదశకము, గోపాలనటన కము, దుష్టనిగ్రహదశకము, చోరదశకము నిత్యాదిగ విభాగించియున్నాఁడు. పైడిపాటి వేంకటనృసింహకవి తన రామచంద్రశతకమునందు స్తుతిదశకము, వాక్యోన్నతిదశకము,

దాససంగతిదశకము, మనోవృత్తిదశకము, సంసారదశకము, మాయాదశకము, తత్త్వదశకము, అభేద, దీనతారిణ, అవతార, నీతి, దశకము లని విభాగించియున్నాఁడు. కొందఱు వింశతులనికూడ విభాగించియున్నారు. ఈ సంప్రదాయము ప్రాకృతశతకములనుండి పరంపరఁగా వచ్చుచున్నది. ఈ విభాగము మన ప్రాచీనశతకములయంచుఁ గనఁబడుచునే యున్నది. నామ, అవతారదశకములు ప్రతి ప్రాచీనశతకమునందును సాధారణముగాఁ గనఁబడుచున్నవి. ఒంటిమెట్ల రఘువీరశతకమం దీ నియమ మున్నది.

పైని చూపిన యవదానశతకమునందలి మొదటినాల్గు దశకములును కర్మస్వభావమును వ్యక్తీకరించుకథలను జెప్పును. అనఁగా నేకర్మమొనర్చిన ప్రత్యేకబుద్ధుఁడగుటకు వీలగునో యట్టికర్మల వివరించును. ప్రాకృతమునందు "వర్గము" లని పాలిభాషలో "వగ్గము" లని పది పది విషయముల విభాగించుట యిట్టిగ్రంథములలో నాచారము. ప్రాచీనబౌద్ధయుగమునుండియు నీయాచారము కనఁబడుచున్నది. ప్రథమదశకము నందలికథ లన్నియు, మూఁడవదశకము నందలి కథలు చాలభాగమును భవిష్యద్విషయఫలసూచకములు. రెండవ నాలవ దశకములయందు జాతకకథలున్నవి. ఐదవదశకమునందు "ప్రేతవస్తువు"ను గూర్చి వివరణముకలదు. ఒకబుషి సాధారణముగా పూర్వాహ్ణమునఁదు ప్రేతలోకమునకుఁ బోయి, తల్లోక వాసులదుఃఖ

ములఁ జూచి యొక పేఁతము నెందుల కీజన్మమునకు వచ్చిన దని ప్రశ్నించును. ఆపేఁతము బుద్ధునిఁ జూపును. బుద్ధుఁ డాపేఁతము పూర్వజన్మమున నొనర్చినపాపమునుఁగూర్చి చెప్పును. ఆపాపము దానమీాయమియో, యోగితిరస్కా రమో యైయుండును. ఆఱవదశకము మృగమానవులు మంచికార్యములు చేసి స్వర్గలోకవాసు లైనవారలకథల వివరించును. అర్హత (Arhat) నొందుట కనువగు కథలను గడ పటినాల్గుదశకములును వినరించును. శాక్యవంశార్హతుల నేడ వదశకము, స్త్రీల నెనిమిదవదశకము, అనిందితచరితులవర్తన మునుగూర్చి తొమ్మిదవదశకమును, ముందు పాపులై నరక మొంది, మంచియొనర్చి సుఖు లైననారిఁగూర్చి పదవ దశక మును వివరించును. (48 పుట)

ఇట్లే కర్మశతకముకూడ "అవదానశతకము" వంటి ప్రాచీనశతకము. అవదానశతకము సంస్కృతమునం దున్నదే కొంచము శీర్షికల భేదముతో నపదానశతక మని "పాలిభా షలో" నున్నది. కర్మశతకమునందు నూఱుకర్మలనుగూర్చి కథ లున్నవి. దీనికి టిబెటుభాషాంతరీకరణముమాత్ర మున్నది. మూలము లేదు. చీనాభాషలోనికిఁ బరివర్తించిన ప్రాచీనగ్రంథ మున్నది. దివ్యావదానశతక మని మఱియొ కటి కలదు. ఈ మూఁడవశతకము పైగ్రంథములతరువాతనే పుట్టినది.మూలము సంస్కృతములో నున్నది. (52,53 పుటలు)

ఇవి యన్నియు వినయపిటకము నుండి పుట్టియుండ వచ్చు నని తజ్జ్ఞులనుచున్నారు. ఇందశ్వఘోషునిసూత్రా లంకారమునుండికూడ గాథలు తీసికొని చేర్చిరి. దివ్యా వదానమునందు వచనము, గాథలు కూడ నున్నవి. దీర్ఘసమా సభూయిష్టములగు సత్యమైన కావ్యశైలి గల శ్లోకము లున్నవి. సులభమైన వచనములలో సంస్కృతభాగము లున్నవి. దివ్యావదానమున విషయవిభాగము లేదు. భాష శైలియు సక్రమముగ లేవు. కావున వివిధగ్రంథములనుండి యిది సంపాదితమైయుండును. ఏకకర్తృకము కానేరదు. కావున నీగ్రంథము వేర్వేరుకాలములనుఁజెందిన కావ్యభాగ ములకూర్పనవచ్చును. ఇది మూడవఁశతాబ్దమునాఁటికే చీనా భాషలోనికిఁ బరివర్తన మొందెనని చెప్పుదురు. ఇం డశో కుఁడు, పుష్యమిత్రుఁడు, శుంగవంశమునుగూడఁ బేర్కొని యుంట దీనికాలనిర్ణయము విచార్యము. ఇందు "దీనార" శబ్దము పలుమార్లు ప్రయోగించుటచే నిది రెండవశతాబ్దము నకుఁ బిమ్మటఁ బుట్టిన దనియే నిర్ణయింపవలెను. అశ్వఘో షుని సూత్రాలంకారమునుండి యిందుదాహరణములుంట నిది యాతనికిఁ బిమ్మటిది కావలెను. ఇందలి "శార్దూల కర్ణుని" కథ క్రీ.శ.265 నాఁటికే చీనాభాషలోనికిఁ బరివ ర్తించినట్లు ప్రబల నిదర్శనము లున్నవి. (54, 55 పుటలు)

"కల్పద్రుమావదానమాల" యనునది యవదానశత కమునుండి కథలు తీసి కూర్చిన మఱియొకగ్రంథము. ఇట్టివే

యశోకావదనమాల, రత్నావదనమాలయు ననికూడనున్నవి. ఇవి పురాణసంప్రదాయము చొప్పున నున్నవి. ఇందలి శ్లోకములు నట్టివ!

ఇవి యన్నియు లిఖితగ్రంథములు. అచ్చు కాలేదు. కొన్నిటికి టిబెట్టు, చీనా భాషాంతరీకరణములు మాత్రము ముద్రితములై యున్నని.

శైవ వైష్ణవ మహాత్మ్యములు, స్తోత్రములును దెల్పు కొన్ని భాగములు పురాణములయం దున్నట్లే బుద్ధదేవుని స్తోత్రములు కొన్ని కలవు.*

ఇవి వేఱు వేఱు కావ్యములే. కొన్ని గ్రంథములలోని కెక్కినవి. కళ్యాణపంచవింశతిక, లోకేశ్వరశతకము, సుప్రభాతస్తవము, పరమార్థనామసంగీతి, మొదలగున వీమాదిరివి. ఇందు కళ్యాణపంచవింశతిక అమృతానందుఁడు 2౨ ప్రస్థరలలో వ్రాసెను. లోకేశ్వరశతకము వజ్రదత్తుఁ డనుకవి నూఱుశ్లోకములలో లోకనాథుని స్తుతించుచు వ్రాసెను. శాక్యముని, బుద్ధులు, బోధిసత్త్వులస్తుతి నలువదితొమ్మిది శ్లోకములలో నున్నదానినే సుప్రభాతస్తవమందురు. భగవద్గుణ విశేషస్తవముకలది పరమార్థనామసంగీతి.

అవలోకితేశ్వరునిభార్యయగు తారాదేవిని గురించిన వనేకస్తుతులున్నవి.ఇవి మిక్కిలి పవిత్రమైనవి.సర్వజ్ఞ మిత్రుఁ

---

* మనకిట్టి పురాణస్థస్తోత్రములు శతకములుగా నున్నట్లు కీర్తిశేషులైన దాసు శ్రీరాములుగారి దేవీభాగవతమునందుఁ జూడనగును.

డను కాశ్మీరదేశపుంగవి తారాదేవినింగూర్చి ప్రస్థరాస్తోత్రము ప్రాసెను. (Panegyric). దీనికే "ఆర్యతారాసప్తశ్లోక స్తోత్ర" మని మారుపేరు. "సప్తశ్లోక" యనగా హారధారిణి. ఈపేరు తారాదేవికిని, శ్లోకనామమునకుంగూడ జెందును. కవి యెనిమిదవశతాబ్దమువాఁడు. కాశ్మీరరాజున కల్లుఁడే కవి యని తారానాథుఁ డనుచున్నాఁడు. ఒకప్పుడీతడు దాతయై యొకనరమేధ మొనరింపఁ బూనుకొనినరాజున కమ్మ్నాఁడు వోయి విప్రుని విడిపించి సంతోషపెట్టి, తాను "ఆర్యతారా నామాష్టోత్తరశతస్తోత్రము" వ్రాసి తాను ప్రాణభయము నుండి తప్పించుకొని నూరుమంది రాజకుమారుల ప్రాణ ముల రక్షించెను. ఈ 108 శ్లోకములును తారాదేవి నామగు ణవర్ణనమే. ఆమెస్తుతియే!

ఏకవింశతిస్తోత్ర మనునది మఱియొక గ్రంథము.

ఇవి యన్నియుఁ బాశ్చాత్యులు భాషాంతరీకరించు కొనిరి. శాలివాహనసప్తశతి మన శ్రీనాథుడు భాషాంతరీక రించినను మనకుఁ జిక్కలేదు*. ఈనడుమ శ్రీరాళ్ళపల్లి

---

ఈ క్రిందిపద్య మొక్కటి మాత్రము శ్రీనాథుని దని శ్రీమా. రామకృష్ణకవిగా రనుచున్నారు.

ఊ. వారణసేయదావగొనవా నవవారిజమందుఁ దేఁటి కొ
వ్వారుచునుంట నీవెఱుఁగవా పిల్లియ హా తెఱగంటి గంటి కె
వ్వారికిఁ గెంపురాదె తగవా మగవారలదూఱి నీవిభుం
డారసి నీనిజం బెఱుఁగు నంతకు నంతకు నోర్వ నెచ్చలీ.

యనంతకృష్ణశర్మగా రాంధ్రపత్రిక సారస్వతానుబంధమున రుచిఁ జూపిన యా గ్రంథము మనకు లేకపోవుట యెంతన ష్టమో తెలిసినది. పాలి, ప్రాకృతముల మనవా రభ్యసించి యందలిగ్రంథము లెన్నియో భాషాంతరీకరించుకొనవలసి యున్న దని వేఱుగఁ జెప్ప నగత్యములేదు.

చంద్రగోమి యనుమఱియొకకవి తారాసాధనశతక మొకటి వ్రాసెను. ఇట్లే తారాదేవిపై శతాధికస్తోత్రకావ్యములు పుట్టినవి. ఇట్టివి 96 గ్రంథములం గూర్చి సతీశచంద్ర విద్యాభూషణుఁ డొకగ్రంథపీఠికలో సుదాహరించియున్నాఁడు (ఆతని గ్రన్థరాస్తోత్రము. పీఠిక చూడుఁడు). ఈస్తోత్రములలో 62 టిబెటుభాషాంతరీకరణము లగపడుచున్నవి. (G. K Narayan in his Literary History of Sanskrit Buddhism.)

[వింటర్నిజు, సిల్వ్యాయిను లెవి, హ్యూంబరు, మొదలగు పండితులవ్రాతలనుండి తీసినసారాంశసంగ్రహము.]

ప్రాకృతములనుండి తెనుఁగులోనికి భాషాంతరీకరిం చిన గ్రంథములు తక్కువ. శృంగారసప్తశతినుండి శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ గారివి యొండు రెండు భాషాంతరీకరణపద్యములను జూపెదను. శృంగార సప్తశతి యనేక కావ్యములకూర్పు.

కుందపుత్రీఁడు

ఆ. లోభివానిచేతిలోఁ సిరి పెరిగిన, ఫల మొకింతయైనఁ గలుగఁబోదు
తెరువునడుచు వేళ గరుకు వేసవియెండ, మాఁడువానికిఁ దన నీడవోలె.

హాలుఁడు.

క. చెలులు కడుజాణ లాతఁడు, వలపుల దాఁచుకొనలేనివాఁడిఁక నే సి
గ్గులదాను నాపాదం, బుల లత్తుక వన్నె లేల పూసెదు పోవే!

మన శతకవాఙ్మయమును పై విషయములతోఁ బోల్చి చూచుకొనినచో నసేక వందల సంవత్సరములక్రితము బహు శః ఆంధ్రభాషకుఁ దొలిరూపమైన ప్రాకృతవాఙ్మయ చ్ఛాయ లిప్పటికిని మనశతకవాఙ్మయమునఁ జిహ్నిత మైయున్నవి. ఁగాఁబట్టి మనశతకములు చిరకాల సంప్రదా యము (Tradition) ననుసరించియే పెరుగుచున్నవి. ప్రాకృతమే యాంధ్రభాష తొలిరూపము ఁగాదనువా రున్నచో వారు జైనులను, వారిదేవాలయములను, వారి వాఙ్మయస్వరూపములను నాశనమొనర్చి జైనులు తమవా నిగాఁ జేసికొని రట్టిసమయమున జైనుల ప్రాకృతవాఙ్మయ మునుండి శతక స్వరూపమును దీసికొని రని యంగీకరింపకపోరు. ఏది యెట్లున్నను క్రీస్తుపూర్వము ప్రాకృతములో నున్న సం ప్రదాయము లిప్పటికి మనశతకములలో నుండుట యాశ్చర్య జనకమైనవిషయము.

---

## సంస్కృతశతకములు

ఆర్యులజీవితము వేదమంత్రములతో నారంభమైనట్లు మనకుఁ దెలియును. అందువలననే మనకు వేదము లనాదియై

నవి. అవి యపౌరషేయములుగా మనవారు పరిగణించిరి. ఆర్యులమతము, దినచర్య యివి వేదానుసారములు. వేదవిరుద్ధమైనమతముల కార్యావర్తము చోటీయలేదు. వేదములు భక్త్యుపతిపాదకములైన మంత్రములు, స్తుతులు, ప్రార్థనలతో నిండియున్నవి. వీనికిఁ బిమ్మటఁ బుట్టిన వేదాంతములగునుపనిషత్తులు నానిసారములయినను వేదమునందు భక్తి ప్రధానముగఁ గనఁబడును. భగవత్ప్రీతికై స్తోత్రములు, తదనుగుణ్యములగు జపతపములు, మంత్రములు, కర్మలు, కనఁబడుచున్నవి. మంత్రములు, శాస్త్రములుగాను, ప్రార్థనలు క్రియముగా నుపనిషత్తులుగాను మారుటకుఁ గొంతకాలను పట్టినదని విమర్శకు లంగీకరించినవిషయమే కాని వేదకర్మలుమాత్రము నేఁటికిని జరుగుచునేయున్నవి. యథారూపముగ నిప్పటికి నానియధికారము సాగుచున్నది. ఈ వేద స్తుతులయందే భక్తిభావముల కనుగుణముగఁ బుట్టినశాంతులు. స్తుతులు, జప తప రూపము నొంది, మంత్ర తంత్రములు క్రియలుగాఁ బరిణమించినవి. ఈ కర్మలలోఁ గొన్ని నియమములు నేర్పడినవి. "ఒక మంత్ర మిన్నిసారులు జపింపవలెను." అని సంఖ్యాబద్ధములైనవి. తాంత్రిక వాఙ్మయముకూడ శతకవాఙ్మయమునకుఁ బోషకమైనది. వానికారణములతో మనకిచ్చటఁ బ్రసక్తిలేదు. అష్టోత్తరశత మనునది మనకు మిక్కిలి పరిచయమగు మాట. ఒక మంత్రముకాని. ఒక నామము కాని, స్తుతికాని, 108 మాఱులు జపించుటవలన లాభ మున్న

దని మనస్సూగ్వాలగు తాంత్రికులును దలంచిరి. 108 ప్రదక్షిణ ములు, 108 సూర్యనమస్కారములు, ఘనశ్చరణలు నియ మించిరి. జపమాలయందుఁగూడ 108 పూసలే నిర్ణయించిరి. ఈ శతసంఖ్యాన్విత మగు నిర్ణయము భక్త్యావేశముచేతఁ జేసి నస్తోత్రము లయిన భక్తిశతకములయందుఁ గూడ వ్యాపించి నది. కావుననే ప్రాకృతశతకములు, ఆంధ్రశతకములు కూడ 100 లేదా 108 పద్యములతో రచియింపసాగిరి.

వేదములో "శతయాతుఁ" డను ఋషికలఁడు. నూఱుమంత్రశక్తులు-కలఋషినామ మని విజ్ఞులు వక్కాణిం చియున్నారు. ఈ శతశక్తులనిర్ణయ మధిక సంఖ్యాసూచ కమో సత్యముగ నాఋషి కట్టిశక్తి కలదో- మన కవసరము కాదు. ఆ సంఖ్యయందు మనవారికి గౌరవమున్నట్లు మనకుఁ దెలియుచున్న దదిచాలును. శతఋచీయ, శతరుద్రీయ యమను పదములు వేదమునం దున్నవి. దీనికర్థము నూఱ్ఱుఋ క్కులను గూర్చిన స్తోత్రము అని వ్యాఖ్యాతలు చెప్పుచు న్నారు. ఈ శతరుద్రీయము యజుర్వేదము నందలి భాగము. దీని కీశతకనామము నిచ్చిరి. [తైత్తిరీయసంహిత 4. 5-1-11; కఠకసంహిత 17-11-16; మైత్రాయణీసంహిత 2-9-1, వాజ సనేయసంహిత. 16.1] ఇందు రుద్రుని నూఱుగుణముల వర్ణన ముండును. గుణభేదము ననుసరించి నూర్గురు రుద్రుఁ లని యందురు. శతబాలాఖిల్యఋద్ధల్యుఁ డను ఋషి ముద్గలఋషి

సంతతి నా ఁొకఁడు కలఁడు. ఇతడు వ్యాకర్తయఁట. గాలవమై
ప్రతేయునితో వాదించినట్లు గోపద బ్రాహ్మణమునంఁ జెప్పి
యున్నది.

మనపూర్వులకు "శత" శబ్దమునం దాదరణ మున్నది.
అట్లే"సహస్ర" శబ్దమునందు నున్నట్లు గాన నగును. దేవతా
పూజలయందు సహస్రనామావళి చదువుట మనకుఁ గొత్త
కాదు. పురాణము లన్నిఁటియందు నిర్దిష్టదైవమునుఁగూర్చి
సహస్రనామావళియు, స్తుతిసమయములయందు స్తుతిమా
లలు, స్తవరాజములు, దండకములు, శతకములు, సహస్రనా
మములును ప్రాయుట వాడుకగాఁ గనబడుచున్నది. పురాణ
వాఙ్మయమునం దిట్టినిదర్శనము లనేకము లున్నవి. ప్రసిద్ధ
ములగుట నుదహరింపనైతిని. కావున శతకస్వరూపము భక్తి
కొఁఅకు పుట్టె ననవచ్చును.

తెలుగువాఙ్మయము చాలవఱకు సంస్కృతానుసర
ణమే. మనపురాణములు కేవలభాషాంతరీకరణములు కాక
పోయినను, సంగ్రహములుగా ననుసరణములు. మూలము
కంటె భాగవతమునం దభివృద్ధికూడ నున్నది. అయినను
స్వరూపస్వభావము లనుసరణములే యనవచ్చును. ప్రబంధ
ములుకూడఁ గేవలభాషాంతరీకరణములు కాకపోయినను సం
స్కృతలక్షణానుసారము వ్రాసినవి. కథ, పాత్రలు, రీతి, యివి
యన్నియు సంస్కృతము నందలివే! స్వకల్పనము మిక్కిలి
తక్కువ. కాని శతకము లట్లు కాదు. శతకస్వరూపము,పద్య

సంఖ్య, దశకవిభాగము, మొదలగునవి పాశ్చాత్యజనితము లయ్యె, శతకములలో సంస్కృత భాషాంతరీకరణములు మిక్కిలి తక్కువ. ఈ పరిమితి యెంతవఱకో, సంస్కృతశతకముల స్వరూప, స్వభావ, ప్రచారములెట్టివో కనుగొందము. అనఁగా "చాటుప్రబంధములు"గా సంస్కృతమున నీఖండకావ్యము లేన్ని, యెట్లు, యెప్పుడు పుట్టినవి, యెట్లభివృద్ధి నొందినవి, అవి తెలుఁగు వాఙ్మయమున నేమిమార్పు లొనరించినవి, మొదలగు విషయములఁ చూచాయఁగఁ గనుఁగొనఁ బ్రయత్నించెదముగాక!

## భావగీతములు - వానిలక్షణములు

భక్త్యాదిశతకములు మొదలగు చాటుప్రబంధముల రచనకుఁ మూలకారణ మని తెలిసికొనియుంటిమి. భావగీతము లని మనవారిప్పు డనుచున్న లిరిక్కులు (Lyrics) శృంగార, భక్తిభరితములు. వేఱొకచోటఁ గాళిదాసుని మేఘదూత శతకస్వభావము కల దని చెప్పియుంటిని. అది భావగీత మనియే నాయభిప్రాయము. సంస్కృత భావగీతములలో నెల్ల మిన్నయై మనదేశమునందేగాక జర్మనీదేశము నందలి "గెటి" వంటిపండితుని మెప్పునొందిన దీ మేఘదూతయే! దీనియందుఁ గొంచముకథ, కావ్యలక్షణములు నున్నవి. ఎడ తెగకుండ గద్య పద్యములపైఁ బోకును. ఇది శతకము లలో సాధారణముగా నుండదు. ఏపద్యమున కాపద్యమే

యొకసంపూర్ణస్తుతి. ఆభావమంతతో ముగియును. అయినను దెలుఁగులోఁగూడ మేఘదూత వంటికథ గల శతకములు లేక పోలేదు. (1) ప్రసన్నరాఘవశతకము వంగూరినరసకవిప్రణీతము. రెండునూర్లపద్యము లున్నవి. శతకమునఁలె మకుటము న్నది. రామాయణకథ యితివృత్తము. ఉదాహరణమున కొక పద్యము చూపెదను.

"తల్లడ మందదేవతలు దానవులున్ రఘురాముఁ డప్పుడున్
విల్లవలీలఁగాఁ దునిమె వేడుక మెచ్చి నృపాలుఁ డాత్మలో
నల్లుఁడు రామభద్రుఁ డన నాదిసురేశ్వరుఁ డంచు సీతయున్
బల్లవపాణి యాత్మఁ దనభాగ్యము మెచ్చెఁ బ్రసన్నరాఘవా॥"

ప్రసన్న రాఘవశతకము, 53 పద్యము

(2) ఇట్టిదే రంగేశకృష్ణశతకము రెండవది. ముదుంబై వేంకటరామనృసింహాచార్యకృతము. ఇందు రుక్మిణీకళ్యా ణాది భాగవతకథ లున్నవి.

(3) "ఇందూ నందుని మందనుండికద నీ వేతెంచుటల్ రాకలఁ" అనుమకుటముతో పుసులూరి సోమకవి "చంద్ర దూత" యను మనోహరకావ్యము కృష్ణవిరహముచే నొక గోపిక యడిగినట్లు తానేగోపికనని వర్ణించియున్నాఁడు. ఇది మిక్కిలి మనోహర మైనది.

ఇఁక ననేకము లిట్టికథలు వర్ణించుశతకము లున్నవి. కాని శతకమునం దితివృత్తముండక పోవుటయేతరచుగాఁ గాన వచ్చుచున్నది.

సంస్కృతమున భావగీతములు శృంగారరసోద్దీపకములు. తెలుఁగున భక్తిభరితములు. కొందఱు భక్తిశృంగారము లొక్కటియే యని నిరూపించెదరు.

సంస్కృతమునందు ఋతుసంహారము, ఘటికర్పరము, చౌరపంచాశత్తు ననున వన్నియు శతకస్వభావము కలవే.

ఈ చౌరపంచశతకమునే చళ్ళపిళ్ళ నరసకవి యామినీపూర్ణతిలకావిలాస మనియు, చెన్నూరి శోభనాద్రికవి శృంగారసుధాసముద్రిపూర్ణచంద్రోదయ మనియు వ్రాసిరి.

సంస్కృతమునందు శతకత్రయ మని వాడుకలో నున్న భర్తృహరిసుభాషితరత్నావళి ప్రసిద్ధమైనది.

సంస్కృతమునందలి శృంగారశతకము, శృంగారతిలకమునుగూడ మనోహరకావ్యము లనుటకు సందియము లేదు. ఇట్టి మంచిశతకములు తెలుఁగులో నెక్కువ లేవు. భావకావ్యములలో నమరుశతకము సుప్రసిద్ధమైనది. దీనిగుణము ప్రౌఢత కలవికానిది. ఇందుఁ గాముకీకాముకులు వేర్వేరన స్థలయం దెట్టియెట్టిపాట్లు పడుదురో ప్రకృతిననుసరించి కవి చిత్రింపఁగలిగెను. ప్రణయకోపము, వియోగము, పునఃసమాగమమును అమరుశతకమున మనోహరముగఁ జూపెను. దంపతులసమాగమసుఖము, ఆనందము, వియోగము, నిస్తాహము, భక్తి, ప్రేమము వీనిదశ లన్నియు నతిచిత్రముగ స్ఫురింపఁజేయును. అన్నిటికంటెఁ జిత్రమేమనగా

నందఱు నెఱిఁగినవిషయమునే కొత్తరూపమునఁ గవి చెప్పును. అది మన మెఱిఁగినవిషయమైనను నందు నవ్యత ప్రదర్శన మొంది క్రొత్తభావములఁ బుట్టించి యానందమొద వించును. ఇది కవితాధర్మములో నుత్కృష్టమైనది. విచిత్రమైన సృష్టినైపుణ్య మని చెప్పవచ్చును. ఇందు వర్ణించిన ప్రేమ మాదర్శప్రాయమైనది కాక మోహమై కనఁబడుచున్నది. మనవాఙ్మయమునందుఁ బవిత్రప్రేమము లేదనియు, పూర్తిగా మోహపూరిత మనియుఁ గొందఱందురు. ఇది సత్యముకాదు. మనవాఙ్మయమునందు మనమిప్పుడు రసమును గూర్చి మాటలాడుచున్నాము. ఏరస మెట్లున్నదని మనప్రశ్నము. అంతేకాని యది నీతిమంతమా కాదా యని కాదు. కావ్యగుణపరీక్షయందు ధర్మశాస్త్రప్రయోజనము స్వల్పము. అమరుశతకము నందలి శృంగారము నిషిద్ధమైనదికాదు.

సత్యమైనమాట భావపూరితమైన శతకములు, ఖండ కావ్యములే గాక తారావళులు, ఉదాహరణములు, తుదకు చాటుపద్యములు, ఒక వాక్యముకూడఁ గావ్యమే యనవలెను. ఉద్రిక్తహృదయముతోఁ గవి వ్రాసినది భావగీతము. అనఁగా శిల్పి నేర్పుతో మనయందు రసోదయ మొదవింపఁ గలఁడు. తాను చేయుపని నిర్ణయించుకొనును. ఇక్కడ నీరూప మీవిధముగ ప్రదర్శించినఁ జూపరులయం దీరస ముప్పొంగునని చిత్రించును.అది చిత్రించునపు డతని కారస ముదయింపనలె నని శాసనము లేదు. చూపరుల కొదవించు

నేర్పున్నదా? లేదా? యనియే విచారించెదము. కావ్యమట్లే కవి యొకపంథ వేసుకొని, కావ్యాంతము తానెఱిగి, లోకము కొఱకుద్దేశపూర్వకముగ నిర్మించును. తత్తదుచితస్థలముల నుచితరసము లుద్భవిల్లునట్లు ప్రయత్నించును. భావగీతము నందఁ గవి యది ప్రాయునప్పటికి రససముద్రములో మునిఁగి యుండవలెను. పులకాంకురములతోడనో, కన్నీళ్ళతోడనో, తానువ్రాయునది తానెఱుఁగకుండ లక్ష్యలక్షణసమన్వయ మెనర్పలేనంత యొడలు తెలియనిస్థితిలో వ్రాయవలెను. లేనియెడల నాయభిప్రాయముచేఁ గావ్యమునందువలె "సాగు మకథ" లేకుండుటతప్ప, కావ్యమునకు భావగీతమునకు భేదమే నిరూపింప వీలులేదు. ఆంగ్లేయమున "లైరు" (Lyre) శ్రుతి సహాయమునఁ బాడువానికి లిరిక్కు లందురు. అట్టివి మన కీర్తనలు, పాటలు మున్నగునవి. ఐనఁ బెద్దలు చర్చించెదరు గాక!

సంస్కృతమునందున్నట్లే మనకుఁగూడ భక్తిపూరిత పద్యములు, పాటలు, కృతులు, శతకములు ననేకములున్నవి. తెలుఁగులో లిరిక్కులకుఁ బ్రత్యక్షనిదర్శనములఁ గొన్నిఁటినిఁ జెప్పెదను.

(1) చిన్నతనమునందే వైధవ్యము నొందిన బుద్ధి రాజువారి చిన్నది చెప్పినపద్యము లనునవి కొన్ని చదువు దురు. ఇవి కరుణరసపూరితములై శ్రోతలకుఁ గన్నీళ్లొడ వించును. ఇం దాబాలికకన్నీళ్ళ పద్యముతో మన మనోరం

గముల రాలుచున్నట్లు తోఁచును. ఈమెదని చెప్పఁబడ్డము "అయ్యలరాజు రామభద్రుని సకలనీతికథాసారమునందు నలరాజుకథలో దమయంతివిరహమునఁ" గలదు.

(2) శ్రీనాథుఁడు సర్వజ్ఞసింగభూపతి కొలువున సరస్వతీ కనకవిగ్రహమును జూచుటతోడనే చేతులుజోడించి, కన్నులుమూసికొని, చెప్పిన "దీనారటంకాల" పద్యమునందు రాజస్తుతి, ఆత్మస్తుతియుఁగూడ నున్నవి. రాజును స్తుతింపవలెఁగాని యది స్తోత్రముగాఁ గనఁబడరాదు. తనశక్తి వెల్లడి కావలెఁగాని యాత్మస్తుతి చేసికొనరాదు. భక్తిచేనుప్పొంగినశరీరము గల శ్రీనాథునిపారవశ్యము దైవానుగ్రహమున నతని కారెండుకార్యముల సమకూర్చినది.

(3) అడిదము రామకవి "కదలుమిటమూని దివిజగంగా భవాని"యని మొలలోతునీళ్ళలో నిలువఁబడి చేతులు జోడించి తడిబట్టలతోఁ - గుంచిత భ్రూయుగ్మముతో - నొనర్చిన ప్రార్థనాపూర్వకమగు నాజ్ఞవలెనున్నపద్యము లాతని యుదేశికస్వరూపమునే కనఁబరచుటలేదా?

ఇవి యన్నియుఁ గావ్యములేలకావు? ఇవియే లిరికుక్ లని నా తాత్పర్యము. భావగీతములని మనవారు వీనికే పేరు పెట్టియున్నారు. సంస్కృతభావగీతములకును నాటకములకును నడుమ జయదేవుని గీతగోవిందము పుట్టి యీరెండుస్వరూపములకావ్యములకును నతుకువలె నున్నది. ఇది నాటకము నన వచ్చును. భావగీతము ననవచ్చును.

మనలో భావమేష మని యాడుచుండు వీధినాటకము భావాకలాప మంపరు. ఇంను సత్యభావ విరహవేదన మితి వృత్తము. ఇది యక్షగానరూపమున నున్నను, దీనినిఁ బెద్ద భావగీత మనవచ్చును. ఇందలి భావోద్రేకము "పదపద్మ ములు తడఁబడ సాగె నోయమ్మా!" అనుదరువు వినినప్పుడు విశదము కాఁగలదు. అనఁగా భావగీతములుకాని పెద్దకావ్య మఁలనడుమకూడ, వ్రాయుకవి విశ్వరూపము నొందినప్పుడు కాని, తానాపాత్ర మైనప్పుడుకాని– అనఁగా నాపాత్రస్థితికి దిగి పోయినప్పుడు కాని– కవియుద్రేకము నొంది తన్ను తా నెఱుఁగకుండఁ గొన్ని భాగములు వ్రాయవచ్చును.అట్టిభాగము లలో "లిరిక్కు–" ఉప్పవించిన దని చెప్పవచ్చును. భావాక లాపమునందు స్వభావసిద్ధమైన పత్రిలేఖనాదు లున్నను, వీధి నాటకప్రదర్శనమునందుఁ బ్రకృతికాంత గుగ్గిలపుపొడుల పొగ లలో కన్నులుమూసికొని, హరిదళపుఁగంపులకు ముక్కు బిగిం చుకొని, దరువులచప్పుడులో చెవిటిదియై, గంతులచిందుల లోఁగలిసి బెదరి యదృశ్య మగుచున్నను, వాఙ్మయచరిత్ర కారున కీ మన యక్షగాననిర్మాణము, ఖేలనము, నాట్యకళ, మున్నగువాని పూర్వచరిత్రము, వానిరహస్యములు నూహిం చుట కత్యంతోపయోగముగ నున్నవి.

సంస్కృతనాఙ్మయము నందలి శతకములు మన తెలుఁగుశతకములుగాఁ గొన్ని భాషాంతరీకరింపఁబడినను, మనశతకవాఙ్మయము స్వతంత్రమైనదిగానే కనఁబడుచున్నది.

వేణుగోపాల చంద్రశేఖరశతకములు పూర్ణముగ స్వతంత్ర రచనములు. ధూర్జటికాళహస్తి శతకమునందుఁ గొన్నిశివానందలహరిపోలికలు, సుమతిశతకమునందు సంస్కృతనీతిపద్యచ్ఛాయలు, కనఁబడినను మనశతకములు మూఁడుపాళ్ళు స్వతంత్రరచనము లనవచ్చును. కొందఱుశతకకర్తలు సంస్కృతశ్లోకములభావము లనుకరించినట్లుకూడఁ గనఁబడుచుండును.

ప్రస్తావికపద్యావళినుండియేమి నీతిమంజరి, హితోపదేశ, పంచతంత్ర, భారతము మొదలయినవానియందలి శ్లోకాభిప్రాయములనేమి, కొందఱు శతకకవులు సాంగముగఁ దీసికొని భాషాంతరీకరించిరి. తాంబూలనిర్ణయము, భార్యాధర్మములు మొదలగునవి భాషాంతరీకరించిరి. మనవారు పూర్వుల ననుసరించుట గౌరవ మని యభిప్రాయము కలవారు. మంచివస్తువు కనఁబడినప్పుడది తెలిఁగించుచు వచ్చిరి. ఇట్లయ్యు మన శతకవాఙ్మయ ముపజ్ఞాసహిత మనియే చెప్పవీళ్ళు కలవు.

భాషాంతరీకరణములు.

నడుమ సందర్భానుసారముగఁ జూపినవికాక సంస్కృతము నందలి నృసింహ, రామ, కృష్ణ కర్ణామృతములు, ముకుందమాల, మహిషశతకము, సూర్యశతకము మున్నగు శతకములను మూలానుసారము భాషాంతరీకరించుకొని యున్నాము. భర్తృహరి శతకములను నలుగురైదుగురు తెలిఁ

గించియున్నారు. (1) ఏనుఁగు లక్ష్మణకవి, (2) పుష్పగిరి తిమ్మన్న, (3) ఎలకూచి బాలసరస్వతి, (4) గురురాజకవి, (5) పోచిరాజు వీరన్న యీ యైదుగురును సంపూర్ణముగఁ దెలిఁగించిరి. సూర్యశతకము నాధునికులేగాక పూర్వకవి యొకఁడు తెలిఁగించినట్లు ప్రబంధరత్నావళివలనఁ దెలియుచున్నది. ఇందు సంస్కృత పంచకావ్యములఁ దెలిఁగించి యనేకకృతు లొనర్చిన పోచిరాజు వీరన్న యిట్లు తనభళ్ళాణచరిత్రాదిని నుడువుచునున్నాఁడు.

"సంస్కృతంబైన శంకరాచార్య విరచి
తంబు లానందలహరి సౌందర్యలహరి
భర్తృహరికృతమైన సుభాషితమును,
శతకములుగాఁగ మత్ప్రకల్పితములయ్యె."

భక్తిపుంజమగు ముకుందమాలకూడఁ (కులశేఖరాళ్వారుకావ్యమునుఁ) దెలిఁగించియున్నారు.

(1) ఇట్లే పలువురు తెలుఁగుకవులు సంస్కృతమునఁ గూడ శతకములు వ్రాయుచువచ్చిరి.

"నిర్మించినాఁడవు నిర్జరభాషచే శతకంబు, భాస్కరస్వామి కెలమి"
(రామవిలాసమున ఏనుఁగులక్ష్మణకవి)

(2) చిత్రాడ వేంకటేశ్వరశతకము.

(3) కుమారశతకము ననునవి తెలుఁగువారు వ్రాసిన సంస్కృత శతకములు. ఇంకను బెక్కులుండవచ్చును.

అమరుశతకమును తాళ్ళపాక వేంకటేశ్వరదీక్షిత పుత్రుఁడగు తిరువేంగళప్ప శృంగారామరుశతక మని తెలిఁగిం చెను. శిష్టు సర్వశాస్త్రికవికూడ దీనినే తెలిఁగించి కాళహస్తి సంస్థానాధిపతులకుఁ గృతి యిచ్చెను. మండపాక పార్వతీశ్వర శాస్త్రికూడఁ దెలిఁగించెను.

ఇంకను శృంగారతిలకాదులుకూడఁ దెలుఁగులోనికి వచ్చినవి. ఈ భాషాంతరీకరణములకుఁ బూర్వమునుండియు మన తెలుఁగుశతకము లున్నట్లు కనఁబడుచున్నది. ఆ శతక ములజన్మము, నభివృద్ధియుఁ బరీక్షించుకొందముగాక!

## ఇతర భాషలు.

ఆర్యావర్తమునందలి ప్రతిదేశభాషయందు నీశతకము లున్నవి. అందు ముఖ్యముగ నజవము, కర్ణాటకము, మళ యాళము నందేగాక వంగభాషయందుఁ గూడ నీశతకములు కనఁబడుచున్నవి. "శచినందన శతక" మని సంస్కృతమున రఘునాథుడను వంగకవి యనేకచాటుకృతులతోపాటు వ్రాసెను. శచినందనశతకము చైతన్యస్వామిస్తుతి యై యుండును. ఇదిగాక బంగాళీభాషలోఁ గూడ భక్తిశతకము లున్నవి. ఇట్టివి గ్రీకు, ఆంగ్లేయ, వాఙ్మయములయందును "సెంచె రీసు, గాల్లెండ్సు" అను నామములతో నున్నట్లు పాశ్చాత్య వాఙ్మయచరిత్రములు నుడువుచున్నవి. కాని మకుటమే పరిధాన మగుట తెలుఁగుశతకముల కొకపరిధానలక్షణము.

ఇతర భాషాశతకములకును నీ నియమ ముండియుండవచ్చును గాని యీ పై వివరము లింతకంటెఁ బెంచుట కవసరము లేదు. ఏమనఁగా? వానివలనఁ దెలుఁగుశతకములయం దేమార్పులును గలిగియుండకపోవచ్చును.

---

## శతకవాఙ్మయాభివృద్ధి

మనశతకములు క్రీ॥శ॥ 12 వ శతాబ్దమునకుఁ బూర్వమున్నట్లు కానరాదు. పండ్రెండవశతాబ్దమునం దున్నట్లు స్పష్టముగఁ జెప్పఁదగినది వృషాధిపశతక మొక్కటే! ఇంతకుఁ బూర్వము పండితారాధ్యులవారి శివతత్త్వసార మొకటి శివమతప్రతిపాదకమైన గ్రంథము శతక స్వభావముకలది కనఁబడుచున్నది. శివతత్త్వసారము "శివా"యను మకుటముగలది. ప్రాయికముగనే మకుటము వచ్చును గాని కొన్నిచోట్ల మారును. కొన్నిచోట్ల పద్యమధ్యమున కేగును. కేవలశతక రూపమున నున్నది వృషాధిపశతకమే!

13 వ శతాబ్దము నడుమ మఱియొక ప్రసిద్ధశతక మున్నది. ఇదియే యథావాక్కుల అన్నమయ్య వ్రాసిన సర్వేశ్వరశతకము. వృషాధిపశతకము సర్వేశ్వరశతకమును రమ్యమయినవి. వృషాధిపశతకము జానుతెనుఁగు మొదలగు భాషావిశేషములఁ జర్చించుకొనుట కనువైనది. సర్వేశ్వర

శతకమున భావములు భక్తిప్రధానము లైయున్నవి. కొన్ని కవిత్రయప్రయోగములకు విరుద్ధముగ భాషావిశేషములు కనఁబడుచున్నవి. పాక్కృతములో బౌద్ధ, జైనవాఙ్మయముల యందలి శతకములు శైవులవలనఁ దెలుఁగులోనికిఁ బ్రాకినట్లు తోఁచుచున్నది. జైనదేవాలయము లనేకములు శైవు లాక్రమించినట్లే, వారిపాక్కృతవాఙ్మయము వ్యాప్తినిఁ గని శైవులు "జాను తెనుంగు"లో శైవమతవ్యాప్తి నొనరించుకొని రనుటకు పాలకురికి సోమనాథుని ద్విపదవాఙ్మయమే ప్రబలనిదర్శనమని చెప్పనచ్చునని తోఁచుచున్నది.

ఇందువలన మనకుఁ జిక్కిన మొదటి శతకములు రెండు 12వ శతాబ్దమునాఁటి కున్నవి శైవమత ప్రతిపాదకములు. 13వ శతాబ్దమునందున్న తిక్కన కృష్ణశతక మొండు రచించెనని "పూర్వకవిచరిత్ర"కారుఁ డనినమాట త్యాజ్యము. ఏపద్యము తిక్కన్నదని యిదివఱకుఁ జెప్పిరో యా పద్యము దేవకీనందనశతకములో నున్నది. దేవకీనందనశతకము తిక్కనకృతము కానేరదు. అది జక్కన విక్రమార్కచరిత్ర కృత్యాదివాక్యానుసారము వెన్నెలకంటి జన్నయ్యది కావచ్చును. "పరమహృద్యం బయిన పద్యశతంబుచే దేవకీతనయు విధేయుఁజేసె"నని యున్నది. అప్పకవినాఁటి కీ దేవకీనందనశతకము లక్ష్యగ్రంథముగాఁ బ్రసిద్ధి నొందియున్నది. దేవకీనందనశతకము నాఁటి కనేక వేల శతకములు నుహాకవీ

శ్వరులు ప్రాసియుండి రని యీశతకమే సాక్ష్యమిచ్చు చున్నది వినుఁడు.

శా॥ కొండలవంటికవీశ్వరుల్ శతకముల్ గూర్వంగఁ గోటానఁగో
ట్లుండన్ నీవును జెప్పఁబూనితి వదేనో యంటివా వింటివా
వండేనేర్పులఁ బెక్కుకీతుల రుచు ల్వ్యర్థింపవే శాకముల్
చండా నామన వాలకింపు మదిఁ గృష్ణా దేవకీనందనా॥

లేదా కొన్నిప్రతుల యందలిగద్యముల ననుసరించి కవిరాక్షసుఁడే శతకకర్త కావలెను. సర్వేశ్వర, వృషాధిపశత కములయం దంతఁగా గవిత్రయవైయుధ్యము లగు ప్రయోగ ములు కనఁబడవు కాని యీ దేవకీనందనశతకము (15వ శ తాబ్దము) మొదలు "వండేనేర్పులు, అంత్రామిథ్య, కూడీకూ డని," మొదలగు ప్రయోగములు జన్నయ, పోతన్న, భూర్జటి మొదలగువారు ప్రయోగించినట్లు కనఁబడుచున్నది. ఇట్టివి పోషకవి ప్రయోగములుగ లాక్షణికు లంగీకరించిరి. ప్రబంధముల యందును బెక్కులు చూపట్టెడిని. ఇవి ప్రస్తుత రచయితలకు ప్రయోగార్హములుగ నొనర్చుటయే లెస్సగాఁ దోఁచుచున్నది. పండిత కుంజరులు నిర్ణయించెదరుగాక!

పావులూరి మల్లన భద్రాద్రిరామశతక మొండు కనఁ బడుచున్నది. కాని యిది గణితశాస్త్రకర్త రచించినది కాదని గోత్రభేదము వలనఁ దెలియుచున్నది. ఈ శతకకర్త ఒంగోలు తాలూకా పావులూరి వాఁడట. క్రీ॥శ॥ 1350లో నున్న రావి పాటి త్రిపురాంతకుఁ డంబికాశతక మొండు రచించెనుగాని

యది చిక్కుటలేదు. ఒకటి రెండుపద్యములు మాత్రము శ్రీమానవల్లి రామకృష్ణకవిగారివలన మనకు లభించినవి.

ఈ కవియే వ్రాసిన త్రిపురాంతకోదాహరణము, "చంద్రా గోహిణీవల్లభా" యనుమకుటముగల చంద్రికాతారావళి, యను గ్రంథములును జాటుప్రబంధములలోఁ జేరదగినవే. పాలుకురికి సోమన్న వ్రాసిన చెన్నమల్లుసీసములు, చతుర్వేదసారసూక్తులు మొదలగు చాటు కావ్యములుగూడఁ గొన్ని కలవు.

ఇంక సుమతిశతకము తగ నొక్కటి ప్రబలమైనది కనఁబడుచున్నది. దీనికర్తృత్వముకాని, కాలముకాని తెలియదు.

ఇట్లే భాస్కరశతకము మొదలగు కొన్ని శతకములకాలము నిర్ణయ మొనరించుటకు వీలులేక యున్నది. ఇవికూడఁ గృష్ణరాయనికిఁ బూర్వపువే యైయుండవచ్చును. 12-15 శతాబ్దములనడుమ 10-16 చాటుకావ్యములుమాత్ర మగపడుచున్నవి.

ఇంక 16వ శతాబ్దారంభమునకు వచ్చుచూతము. ఇది పోతన్నకుఁ జేరువకాలము. కృష్ణరాయభానూదయకాలము. శైవమునగ్గి వైష్ణవము హెచ్చుసూచన లున్నవి. దక్షిణహిం దూస్థానమున తురకల బాధలు కథలుగాఁ బ్రాకుచున్నవి. రాయలవా రార్తజనరక్షకుఁడై విజయనగరసామ్రాజ్య మభి వృద్ధిఁ చుచున్నాఁడు. కర్ణాటకరాజ్యము ప్రబలమయ్యె నోరుఁ గల్లుపతనము భీతి కలిగించినది. ఆంధ్రరాష్ట్రమునుండి యనే

కులు దక్షిణదేశమునకు వలసపోయిరి. వేఁగిదేశమును రెడ్లు పాలించుచుండిరి. గజపతులు దండెత్తుచుండిరి. రాజ్యములు స్థాపించియుండినవి చెడినవి. కృష్ణరాయలుకు రెడ్లు శత్రువులు. ఈ కాలమునందుఁ గృష్ణా గోదావరులనడుమకాని, పలనాడు నందుఁగాని, బయలుదేరిన గ్రంథములు తరచుగాఁ గనఁబడవు.ఆంధ్రకర్ణాటకరాజ్యసమ్మేళన మొందినది. వేఁగి, కళింగదేశములు బలహీనములై రాయల కెజిగా మున్నని. వేఁగి కళింగము లనేకప్రభువులపాలై యున్నవి. మహమ్మదీయుల ప్రచార మధికముగ లేక పోయినను, ఒత్తిడి రాజుల కైనఁ గలదు.

15వ శతాబ్దాంతమున 16వ శతాబ్దాదినిఁ గల యీస్థితిలో కడపమండలము నందలి యొంటిమెట్ట రామచంద్రమూర్తిని గుఱించి రచించిన యొకశతకము ప్రసిద్ధమై కనఁబడుచున్నది. దీని సంపూర్ణపఠితయున్న ట్లాంధ్రపత్రికలో నేను ప్రకటించియుంటిని. దీనికే జానకీవరశతక మనియు, రఘువీర శతకమనియుఁ బేళ్ళు గలవు. అయ్యలరాజు రామభద్రుఁడు తన రామాభ్యుదయగద్యయందు"ఇదిశ్రీమదొంటిమెట్టరఘువీరశతకనిర్మాణకర్మము" డగుతిప్పయపౌత్రకృత మని వాసికొనినాఁడు. శతకమునకే యింత బడబడ లేల యని విచారింపఁ గొన్నిపద్యములే చేకురుచుండినవి. ఈ శతక మిటీవల నియోగిపత్రికలో రామభద్రకృత మని పొరపాటునఁగా బోలు ప్రకటించుచున్నారు. ఇందుఁ గవిత్రయప్రయోగము

లకు నైపుణ్యము లధికములు. కాని యీతఁని కావ్యములు బ్రౌఢసినండుల కే యధికగౌరవ మందిన ట్లీక్రిందిపద్యము సాక్ష్య మిచ్చుచున్నది.

శా. "ఆకర్ణాటకమండలాధిపతిచే నాస్థానమధ్యంబునన్
నాకావ్యంబులు మెచ్చఁజేసితివి నానారాజులుం జూడఁగా
నీకుం బద్యము లిచ్చుచో నిపుడు వాణీదేవి నాజిహ్వకున్
రాకుండన్ వసియించు టెట్లు రఘువీరా! జానకీనాయకా॥"

స్వతంత్రప్రయోగము లధికములు. భావము లింతకుఁ బూర్వపు శతకములలో నున్న వానికం టె మిన్న కావు. కొన్ని మిరియములవంటి పద్యము లున్నమాట సత్యము. కర్ణాటక రాజుల కావ్యపోషణము ప్రసిద్ధము. ఇతఁడు రామభద్రుని తాత యగుట వీరనరసింహునికాలమునఁగాని, కృష్ణరాయని తండ్రికాలమునఁగాని, జీవించియుండవలెను. ఈతని గౌరవించిన కర్ణాటకమండలాధిపతి నరసింహరాయఁడో వీరనరసింహరాయఁడో తెలియదు. వీరనరసింహునికాలమున రాధామాధవుఁ డుండెను. బహుశః తొప్పయయు నీతఁడును సమకాలికులు కావచ్చును. పోతనామాత్యుఁడుకూడ నాలెక్కప్రకారము వీరికి సమకాలికుఁడై యుండవలెను. లేదా కొంచెము పూర్వుఁడై యుండవలెను. ఇప్పటి భాగవతము, నారాయణశతకము, జానకీవరశతకము, రాధామాధవవిలాసము, తారకబ్రహ్మరాజీయమునుగూడఁ గర్ణాటకరాజ్యపరిసరప్రదేశములనేగాక దేశము నల్లడల వైష్ణవప్రాబల్యమును సూచించుచున్నవి. ఈ కాలమునందేయున్న ప్రబోధచంద్రోదయ

కర్తలు శైవులు. వారికిఁ గొంచెము తరువాతవాఁడగు భూర్జటి శైవుఁడు. పినవీరన్న శైవుఁడు. కావున శైవులు లేక పోలేదు. వైష్ణవము ప్రబలముగ నున్నదని మాత్రమే చెప్ప వీలగుచున్నది. శతకములును వైష్ణవమత ప్రతిపాదకముగ బయలు దేరినవి. శ్రీనాథుఁ డింతకుఁబూర్వము రచియించిన శాలివాహనసప్తశతి చిక్కుటలేదు. ఇతఁడును శైవుఁడే కాని శాలివాహనసప్తశతి భాషాంతరీకరణ మగుట నందు శైవమతప్రమేయ ముండకపోవచ్చును.

ఇఁక గృష్ణరాయని కాలమునుండియు వచ్చిన శతక ములఁ బరిశీలింపదొరకొనిన భూర్జటి కాళహస్తీశ్వరశతకమే ముందుగఁ గనఁబడుచున్నది. ఇందు శివానందలహరి, సర్వే శ్వరశతకముల ఛాయలు కనఁబడుచున్నవి. కాని దానినడక, భావములపరివాహము, భక్త్యుద్రేకము నీశతక మాశువుగఁ జెప్పినట్లు కనఁబఱచుచున్నవి. ఇది కవి సౌష్ఠవయస్సున ప్రవాసినట్లు గ్రంథస్థవిషయములవలనఁ దెలియుచున్నది. శతక మీతనిచేతిలో సంపూర్ణస్థితికి వచ్చిన దని చెప్పవచ్చును.

సర్వేశ్వర దాశరథీశతకముల విషయమయి యతివినూ తనములగు కథలు చెప్పుచున్నాను. అవి సత్యమైనదియుఁ గానిదియుఁ జెప్పుటకు వీలులేదు కాని, దేవకీనందనశతకవిష యమై యొకపద్యము గ్రంథస్థమై రెండుప్రతులలోఁ గాన వచ్చుచున్నది. కొందఱు శతకకర్తలు భక్తితోఁ బద్యములు ప్రవాసి గోదావరిలో వేసిరనియు, నీటి కెదు రీఁదినవి మాత్రమే

తీసికొని శతకముగఁ గూర్చిరనియుఁ జెప్పుదురు. భక్తిభరి తములగు పద్యము లన్నియుఁ జక్కనివనుట కీకథ చెప్పుదు రని తోఁచుచున్నది. ఎట్లయిన నున్నకథ కేవల మసత్యమను టకుఁ గగినకారణములు లేనప్పుడు, అట్లు సిద్ధాంతములు చేయుటకు మన కధికారము లేదుకదా! దేవకీనందనశతకము పరిషత్ప్రతి నె 2347 కులోఁ గొన్ని పద్యము లధికమున్నవి. కొన్ని నారాయణశతకపద్యములతోఁ దుల్యములు. అందలి 110 పద్యములకుఁ బిమ్మట నున్న తుదిపద్య మిది:—

"సదయస్ఫూర్తిగశేల్ ఘటించి కవిరక్షాక్షేమ్యుఁ డామోదియై
పదివేల్ పద్యము లంచు నూటపది సత్పద్యంబు లర్పించె మీ
పదనీ రేజములందు దివ్యతటినీపాథఃపరిపూర్ణాభిము
ఖ్యదయన్ (థునిన్?) గాంచినదౌట మీకరుణ కృష్ణా! దేవకీనందనా!"

ఇఁక గృష్ణరాయనికాలమునఁగూడ జాటువులు పెక్కులు కనఁబడవు. ముక్కు తిమ్మన్న త్రిస్థలీదండకము, తెనాలి రామలింగని దశావతారపద్యముల పిడుగుతాళ్ళు, రామ రాజభూషణుని వని చెప్పు రామతారావళియు ననేకములు చాటుపద్యములు నున్నవి. శతకములు మఱి కనఁబడుట లేదు.

కృష్ణరాయనికి నప్పకవికి నడుమ గొన్నిశతకములు కనఁబడుచున్నవి. వ్రజపంజరశతకము, మరున్నందనశతకము, గువ్వల చెన్నశతకము, బాలగోపాలశతకము, చంద్రదూత మొదలగున వీకాలము లోనివి.

వేణుగోపాల, చంద్రశేఖర, కుక్కుటేశ్వర, రామలింగ, కవి చౌడప్పశతకములు 16, 17 వ శతాబ్దప్రాంతములఁ బుట్టిన వనితోఁచుచున్నది. ఇవి యన్నియుఁ దిట్టు, హాస్యశతకము లని చెప్పవచ్చును. వేణుగోపాలశతకము లావణ్యశతకకర్త యొనర్చె నని కొంద ఱందురు కాని సత్యము తెలియదు. కూచిమంచి తిమ్మన్న, కవిచౌడప్ప, అడిదము సూరకవులచరిత్రములు మనకుఁ దెలియును.

17 వ శతాబ్దమునందు శతకవాఙ్మయము మిక్కిలియభివృద్ధిఁ గాంచినట్లు పెక్కునిదర్శనములు కనఁబడుచున్నవి. వేనవేలుశతకములు పుట్టిన వనఁదగిన ట్లున్న యీక్రిందినిదర్శనములఁ జూడుఁడు. పెద్దాపురసంస్థానాధిపతులగు బలభద్ర జగపతిరాజుగారు రామశతకమును, రాయజగపతిరాజుగారు భద్రాదిరామశతకమును వ్రాసిరి.

(1) చింతలపల్లి వీరరాఘవకవి తాను వ్రాసిన మధుర వాణీ విలాసమునందుఁ దాను

"జాములో శతకంబు సంధించి కంకణా
దులు గొంటి వల రాయదుర్గమునను"

అని తన్నుఁగూర్చి చెప్పుకొనినాఁడు. కవి తాత మట్ల యనంతుఁడు. పూలరంగపతిరాజులకాలమునాఁడఁట! అనఁగా కవిచౌడప్పకు సమకాలికుఁడు. వీరరాఘవకవి పెదతండ్రి

యగుగోపాలకవి యార్యాశతకమును వ్రాసినట్లు చెప్పుచు న్నాఁడు.

“ విలసత్పాండితిఁ గల్పనాగతి జగద్విఖ్యాతుఁడై జాములో
పల నార్యాశతకంబు వజ్రగిరిగోపాలాంకితం బూహచే
సి లలిన్ దివ్యసుమాంబరాభరణముల్ శ్రీమించఁ జేకొన్న యో
గ్యులమేటిన్ గవిరాజు నెన్నఁదరమే గోపాలవిద్వన్మణిన్ ॥

ఆకాలమునందు శతకము లాశువుగఁ జెప్పి బహుమా నము లందువాడుక యున్నట్లు పెక్కునిదర్శనములఁ జూపవ చ్చును.

(2) గణపవరపు వేంకటకవి కఠినప్రాసశతకము, యము కశతకమును, కస్తూరిరంగని సాంబనిఘంటువు సీసశతకమునఁ జెప్పుటయు శతకవాఙ్మయవ్యాప్తినే సూచించును. హంసవిం శతికర్త అయ్యలరాజు నారాయణకవి “నఖగర్త పురాంజ నేయ నతజనగేయా” అని కందశతకము వ్రాసెను.

వైష్ణవభక్తులలోఁ దాళ్ళపాకవారి శతకములు 15,16, 17 శతాబ్దములలో ననేకములుపుట్టినవి. తాళ్ళపాకనారి వేఁడ నిమిది శతకములు దొరికినవి.శతకము లాది నకారాదిగ నియ మమేర్పరచుకొని వ్రాసినట్లు సుమతి భాస్కర వేణుగోపాల శతకములు సాక్ష్యమిచ్చుచున్నవి. ఇందువలనఁ గవి వ్రాసిన పద్యములవరుస తప్పకుండఁ దెలియనగును. సుమతిశతకకర్త బాలురకొఱ కీ నియమము పాటించెనని తోఁచుచున్నది. అందలి మొదటిపద్యము “అక్కఱకురాని చుట్టము.” పిమ్మట

"ఆ" "ఇ" "క" "గ" ఈవిధముగ వ్రాయుటకుఁ గవి నియమ మేర్పఱచుకొనెను. వివరములు గ్రంథమున సూచించితిని.

17వ శతాబ్దమునకుఁ బిమ్మట శతకములు మితిమీరి పోయినవి. అందఱును శతకములే వ్రాసిరి. వృత్తసాధనము నకుఁ బ్రారంభమున నీశ్వర ప్రార్థనమునకుఁ గూడఁ బనికి వచ్చి, యుభయతారకముగనుండు నని యొక్కొక్కవృత్త ముతో నొక్కొక్క శతకముఁజొప్పున ప్రతికవియు పదులు వం దలు శతకములు వ్రాసినట్లు కనఁబడుచున్నది.

(1) పంచడబ్బులలో నొకటగు కృష్ణార్జునసంవాదము వ్రాసిన నెలిచేటి జగ్గయ్య పుత్రుఁడగు వేంకటరామప్రధాని తనగ్రంథమున నిట్లు వ్రాసెను.

సీ. మృదువుగా విజయలక్ష్మీ నృసింహావిలాస ♦ మంచితగతిని రచించినావు
పరగ వియన్నదీ పరిణయంబను కావ్య ♦ మొప్పుగా విలసిల్లఁ జెప్పినావు
వినయంబుతోఁ బంచవింశతిశతకముల్ ♦ విరచించి హరికి నర్పించినావు
భాసురమతిని బాణాసురయుద్ధాది ♦ వెసనాటకములఁ గావించినావు
గీ. సరసుఁడవు నీవె రచియించు సవ్యసాచి ♦ కృష్ణసంవాద మను మహో
త్కృష్టకావ్య
మొసరమాపేరఁ గృతియించి ఘనతవహింప ♦ విస్తరింపుము లోక ప్రశస్తిఁగాను.

(2) శ్రీరాజా గొడే నారాయణగజపతిరాయనింగారి మేనత్తయగు మదిన సుభద్రయ్యమ్మగారు 1781లో జన్మ మొందెను. ఈమె 5,6 శతకముల రచియించెను.

(3) మండపాక పార్వతీశ్వరశాస్త్రి రమారమి 60, 70 చిన్నగ్రంథములు శతకములవంటివి రచియించెను.

(4) విశాఖపురిమండలమునందలి పాల తేరులో నమలాపురపు సన్యాసి యను నొక కుమ్మరి నూఱుశతకముల వ్రాసెను.

(5) ఏనుఁగు లక్ష్మణకవి మున్నగువారితో సమకాలికుఁడని చెప్పుచున్న సత్యవోలు జనార్దనామాత్యపుత్రుఁడగు భగవత్కవి

క. ధీరత శతశతకంబులు, దారావళులున్, దశావతారావళులున్
జారూదాహరణంబులు, శ్రీరాజితదండకములు చెప్పినవాఁడన్.

అని చెప్పుకొనినాఁడు. ఈతని రుక్మిణీపరిణయమునందలి పద్యములే "రక్షణపరాయణుండ! నారాయణుండ!" అను మకుటములకలవి భోజన సమయమున మనవారు చదువుచుందురు.

(6) అంతకంతకు చీపురుపుల్ల శతకములు, సోడాబుడ్డి శతకములు కూడ వాడుకలోనికి వచ్చినవి.

ప్రతిగ్రామమునందును లక్షణ మెఱిఁగినవా రందఱు నేదోయొక శతకమునయిన వ్రాసి యీ యూరనున్న దేవుని కంకితముచేయుచు వచ్చిరి. కావున మనదేశమునందు దేవాలయము లెన్నికలవో శతకము లన్నిఁటికి ద్విగుణముగ నైనఁ గలవనుట తప్పుకాదు.

19వ శతాబ్దమునందును శతకములు విరివిగనే పెరిగినవి .ఇందువలన 17, 18, 19 శతాబ్దములయందుఁ బుట్టినశతక

ములు కొన్ని లక్షలుండునని తోఁచుచున్నది. వేదాంతశత కములు, ఉత్సాహవృత్తశతకములు, పద్యలక్షణములులేని శతకములును గొన్ని వేలు పెరిగినట్లు కనఁబడుచున్నది. ఇం దువలన మనకున్న శతకములకంటెఁ బోయినవే యధికముగఁ గన్పట్టుచున్నవి. తాళపత్రగ్రంథములలోఁ బ్రతిదినమును ప్రాతశతకములు నూతనముగఁ గనబడుచునే యున్నవి. పరిష త్తు, ప్రాచ్యలిఖితపుస్తకాగారము, అడయారుపుస్తకాలయము లలో రమారమి 300 శతకములు వ్రాఁతశతకము లున్నవి. నాకడ నచ్చుపడినవి 300 కుఁబైఁగా నున్నవి. నాకుదొరకని నెన్నియున్నవో! మన కీవఱకు 600 శతకములకంటె నధిక ముగఁ గనఁబడుచున్నవి.

---

## శతకముల యాదరణము

పూర్వము మనప్రభువులును, ప్రజలును, లాక్షణికులు నుగూడ మనప్రాచీనశతకముల నాదరణబుద్ధితోఁ జూచినట్లు పెక్కునిదర్శనము లున్నవి. శతకము లాశువునఁ జెప్పించి బహుమానము లిచ్చిన ప్రభువు లున్నారు. తమపై శతక ములఁ జెప్పించుకొన్న ప్రభువులు మంత్రులకూడఁ గనఁబ డుచున్నారు. ఒంటిమెట్టరఘువీరశతకము, ఆర్యాశతకము,

పాపయ్యమంత్రిశతకము, పొణుగుపాటి వేంకటమంత్రి శతకము, బుట్టా వెంకనమంత్రి శతకము, ఎరగుడికన్న శతకము, గువ్వలచెన్న శతకము, కృష్ణభూపతిలలామశతకము మొదలగున నిందులకు నిదర్శనములు. అప్పకవీయము, రంగరాట్ఛందము మున్నగు లక్షణగ్రంథములయందు భాస్కర, నారాయణ, వ్రజపంజర, మరున్నందన సుమతిశతకాదుల నుండి యుదాహరణము లున్నవి. వేలకొలఁదికూర్పులచ్చుపడిన దాశరథీ, సుమతీ, కుమారీ, వేణుగోపాల, చెంగల్వరాయ, నాయకీనాయక, కాళహస్తీశ్వర, భాస్కర, వేమన, మానసబోధ, తాడిమళ్ళ రాజగోపాల శతకములు ప్రజల యాదరణమును, వ్యాప్తిని సూచించుచున్నవి. ఐనను మనలాక్షణికులును, చరిత్రకారులు నీశతకవాఙ్మయము నెట్టియాదరణబుద్ధితోఁ జూచి రని విచారించిన మన యిప్పటిపండితులలోఁ గొందఱు కించుక గౌరవము తక్కువయున్నట్లు కనఁబడును.

లాక్షణికులలో నగ్రగణ్యుఁడని యింతవఱకు మనవారెంచిన యప్పకవి చాటుప్రబంధలక్షణము నిట్లు చెప్పియున్నాఁడు. మనకథలలోఁ జాటుకవిత్వమైనఁ జెప్పుకొనలేక పోవునా? యని యీసడించినట్లు విందుము. అప్పకవిలక్షణము – కావ్యభేదములు.

సీ. ఉచ్చారణక్రియ నొప్పారువర్ణంబు ♦ వర్ణసంచయమున వరలుఁబదము
పదవితానంబున భాసిల్లు వాక్యంబు ♦ వాక్యభేదమున నివ్వటిలు నర్థ

మర్థవశంబున నమరును భావంబు ♦ భావసంగతిఁ గనుపట్టు రసము
రససంపర్శక్తిచేఁ బొసఁగును పద్యంబు ♦ పద్యరాశినిగూర్పఁ బడును గావ్య

తే. మట్టికావ్యంబు ద్వివిధమై యతిశయిల్లు,
బరువడిఁ బ్రబంధచాటుప్రబంధములన
సర్గముల సంస్కృతమున నాశ్వాసములను,
దెనుగునఁ బ్రబంధమనునది తనరుఁ గృష్ణ. ౧-౧౩౦

అని "ప్రిప్పలో" నడుగువైచినాఁడు. "పద్యరాశిని" గూర్పబఁడును గావ్యమని వేసినాఁడు.

ఇఁక నర్నభూపాలీయకర్త యేమనుచున్నాఁడో చూడుడు. "విగతదోషంబులును, గుణాన్వితము లధిక లసద లంకార భావోపలక్షితములు నైన శబ్దార్థములు కావ్యమనఁ జెలంగు"* అని శబ్దార్థసంఘటితమైన వాక్యమైనచో గావ్య త్వము పట్టవచ్చునని సంస్కృతలాక్షణికులలో మమ్మటుని యభిప్రాయమును బ్రతిధ్వనించి యున్నాఁడుకదా!

విన్నకోట పెద్దన్నగారు శాక్యము చేయుచున్నారు వినుఁడు. ఆయనకూడ నప్పకవిగారి మార్గమునే యనుసరించి శతకాదులు క్షుద్రికావ్యములని నిర్ణయించినాఁడు. క్షుద్రికా వ్యము లనఁగా, నల్పకావ్యములు, ఖండకావ్యములు నను టకుఁ బర్యాయపదముగా వాడిరనిన నా కాక్షేపము లేదు. అవి నీచకావ్యము లను భావముండిన నది తప్పని చెప్పవ

---

*"తదదోషౌ శబ్దార్థౌ శగుణావనలంకృతీ పునఃక్వాపి" కావ్యప్రకాశిక.

చ్చును. పెద్దన్నగారు "ఒకపాటి గంతచాటు చాటుకృతులకు మెచ్చునే విశ్వేశచక్రవర్తి" అని చక్కివాళ, దండక, మంజరి, రగడ, గుచ్ఛము లాదిగాఁగల కావ్యములు హెచ్చు గుణము గలవిగ నుండవలె ననెను. గుణములేని దెవ్వారును మెచ్చరు. ప్రబంధాదులుమాత్రము గుణ ముండనివి మెచ్చు చునాన్నమా? శతకములన్నియు మంచివని యనుచునాన్నమా? కాదు. మన లాక్షణికులు కావ్యతత్త్వము బాగుగ వివరింప లేదని మనవిచేయుచునాన్నను. అప్పకవి పై పద్యమునకు వ్యతిరేకముగఁ మఱిలఁ జెప్పుచునాన్నాడు.

క. కనుగొన సంఖ్యాబద్ధంబు నసంఖ్యాకంబు నాఁగ భువి నిరుదెఱఁగై
తనరారుఁ బూర్వకవిమత మన నా చాటుప్రబంధములు జలజాక్షా! ౦-౦౩౭

తే. నాల్గుదెగల యుదాహరణముల ముక్త
కాది పంచాదశమును సంఖ్యాన్వితములు
గద్య రగడ ద్విపద దండకములు మంజరులును,
సంఖ్యారహితచాటువులు నృసింహా. ౦-౦౩౩

## వ. ముక్తకాది పంచాదశ త్తెట్టి ననిన,

సీ. ఒనరు ముక్తకమన నొక్కపద్యము ద్వికం
బగు రెండు త్రికము మూడైనఁ బంచ
రత్నంబు లైదు వారణమాల యెనిమిది
నవరత్నములు పద్యనవక మైన
భాస్కరమాలిక పండ్రెండు శశికళ
పదియాఱు నక్షత్రపంక్తి యిరువ
దియు నేడు త్రింశద్వాహాయము ముప్పది
రాగసంఖ్య వెండియు రెండుసాగనేని

తే. వరుస పంచాదశాఖ్య మవ్వల శతకము
నట్టసమధిక శతకంబు ననఁగ వెలయు
నేబఁదియునూరు నూటిపై నెనిమిదియును
సప్తశతి సప్తశతమై శార్జపాణి. ౧-౦౩౪

ఈతనికిఁ బూర్వుఁడగు ననంతామాత్యుఁడు తన ఛందములో జాటు ప్రబంధలక్షణ మిట్లు చెప్పినాఁడు.

సీ. ఒకపద్యమైన ముక్తకము రెండును మూఁడు
ద్వికమును దికమునై విస్తరిల్లు
బంచరత్నము లైదు, పరగ నెన్మిది గజా
వళికి నామావళి ద్వాదశంబు
నెన్నంగ నిరువదియేడు తారావళి
యెనయ ముప్పదిరెండు నేఁబదియును
నూఱు నూఁ బెనుబది నుతికెక్కఁ ద్యాత్రింశ
దభిధాన పంచాదశాఖ్య నాఁగ

గీ. వెలయు శతకమున వెండి యష్టోత్తర
శతకమనఁగ నిట్లు సకలసుకవి
సమ్మతముగ నెగడుఁ జాటుప్రబంధము
లభిమతాగ్గరచన నబ్జనాభ! ౩-౬౮

ఇతఁ డప్పకవికంటెఁ దక్కవభేదములఁ జెప్పెను. ఎట్లయినను వీనికిఁ గావ్యసిద్ధి కలిగినట్లు వారు చెప్పినను సవతితల్లి ప్రేమమునే కనఁబఱచిరి.

కవిజీవితకారు లీ శతకములవిషయము వ్రాయలేదు. కవి చరిత్రకారు లగు శ్రీవీరేశలింగముపంతులుగారు వీని

యందు నిరసనభావముకూడఁ గనఁబఱచినారు. శబ్దరత్నాకరకర్త పేరు కొఱ కొకటి రెండు శతకములనుండి ప్రియోగముల నిచ్చెనుగాని, తాను గ్రంథాదిని సూచించిన గ్రంథ ములపట్టికలో శతకముల నాల్గవతరగతిలో నైన నుదాహరింప లేదు. స్త్రీలు కవిత్వము చెప్పిరనిన సంతోషపూర్వకముగ నట్టి స్త్రీలచరిత్రమును గనుఁగొని ప్రకటింపవలసిన కవిచరిత్రకారులగు శ్రీ వీరేశలింగంపంతులుగారు శ్రీ మదిన సుభద్రమ్మగారు శతకములు వ్రాసినారని తరికొండ వేంకమాంబచరిత్రము తుదను చెప్పివిడిచినారు. శతకములు వ్రాసిన స్త్రీ లనేకు లున్నా రనిరేకాని వారి పేళ్ళయిన నుడువలేదు. బహుజనపల్లి సీతారామాచార్యులు గారు "జాలమ్యాల రారకృష్ణ" యని తాళరాగముల నడుమ నిరిగిముక్క లైన మువ్వగోపాలపదములపాటిదైన గౌరవము శతకములలో ముఖ్యమైనవానికైన నిచ్చినారు కారు. శ్రీరామమూర్తి పంతులుగారు వ్రాసినో లేదో సందేహము. ఇదియంతయు శతకముల నాదరణబుద్ధితోఁ జూచి రనుట కనువుగా నున్నదా?

క్షేత్రియపదములు నిఘంటుకర్తలకు క్షేమలాభములిచ్చి భూజటి కాళహస్తీశ్వరశతకము, పానకాలరాయని మానసబోధశతకము, కాసుల పురుషోత్తముని యాంధ్రనాయకశతకము, కవిచౌడప్పశతకము, వేమనశతకము, నీయఁజాలవనఁగలమా? తెలుఁగుపలుకుబడులకు శతకములకంటె మంచి

పద్యగ్రంథములు లేవనియే నా మతము. ఇవి పాటలంత వివరపదసంకలితములు కావు. శబ్దశాస్త్రసిద్ధ లేనివికావు. శతకకవులు లాక్షణికులు కారందుమా? పాలుకురికి సోమన్న బసవపురాణము లాక్షణికమై దానికిఁ బిమ్మట వ్రాసిన వృషాధిపశతకము వికృతమైన దనవచ్చునా? కవిసంశయవిచ్ఛేదము వ్రాసిన లాక్షణికుఁడగు సూరకవి రామలింగేశశతకము గడ్డితుక్కయి, కవిజనరంజనము ఘనమైన దయినదా? ఆంధ్రనామశేష మాదరణపాత్రమై శతకము, హితవుకాకపోయినదా? అప్పకవి వ్రజపంజరశతకాదుల లాక్షణికముగ నెంచలేదా? రావిపాటి తిప్పన్న చాటుధారలు, మేధావిభట్టు పద్యములు లాక్షణికములు కాఁగా, కావ్యగౌరవముగల శతకములు పనికి రాకపోవుట న్యాయమా? భూర్జటి కాళహస్తిమాహాత్మ్యము పనికివచ్చి, తరువాత పౌఢవయస్సున వ్రాసిన కాళహస్తీశ్వరశతకము గౌరవార్హత లేనిదైనదా? శతకములవంటి చిన్న గ్రంథములు వ్రాసిన గట్టుప్రభువు గట్టివాఁడైనాఁడు? లాక్షణికుఁడైన కూచిమంచి తిమ్మకవి, [సర్వలక్షణ సారసంగ్రహకర్త] వ్రాసిన కుక్కుటేశ్వరశతకము, కుకవిత్వమా? ప్రబంధమార్గములు ప్రాఁతవి సమకూర్చిన రుక్మిణీపరిణయాదులు పౌఢగ్రంథములా? ఇది వింతగా లేదా?

మీకొక్క యుదాహరణము చూపెదను. శ్రీ వడ్డాది సుబ్బరాయుఁడుగారు మంచిపండితులు, కవులు నని లోకమెఱుఁగును. వా రనేక పెద్దగ్రంథములు వ్రాసినారు.

భాషాంతరీతరించినారు. కాని వానియం దెల్లయెడల వారి పాండిత్య, భాషాంతరీకరణ నైపుణ్యాము వెల్లడియైయుండవ చ్చును. కాని వారి భక్తచింతామణి పండితపామరప్రియ మైనది. ఇది యుపజ్ఞాసహితమగు స్వకల్పితాకావ్యముకదా! ఇది శతక స్వభావము కలది. అది పెక్కుమార్లు పునర్ము ద్రిత మైనది; వేనవేలు ప్రతులు చెల్లిపోవుచున్నవి. తక్కిన-వారివే-- యితరగ్రంథములు రెండుమూడు ముద్రణములు దాటియుండవు. కారణమేమి? గ్రంథము సుబోధ మయిన చో భావము లైనను రసమును గ్రహింపఁగలరు. కనుక దాని నాదరింపక మానరు. కావ్యగుణము సులభలభ్యముగ నున్నచో వా రది యాదరించి తీరెదరు. వ్యాప్తినిఁబట్టి గ్రం థగుణము సర్వదా నిర్ణయముకాదు. కాని శతకకవిత్వము నందు కావ్యగుణము సులభముగ లభ్యమగు నని నాయాశ యము.

లక్షణవిరుద్ధముగ వ్రాసి రని నింద లొందుచున్న పోతన్న భాగవతము, కృష్ణరాయని యాముక్తమాల్యద, వేంకటకవి విజయవిలాసమును నైఘంటికు లంగీకరించిరి. పచ్చిబూతులు వ్రాసె ననుచున్న ముద్దుపళని రాధికాస్వాం తనము, కుచకచాదుల వర్ణించిన సారంగు తమ్మయ్య నైజ యంతీవిలాసము, బిల్వణీయమును బనికివచ్చినవి. ఈ గ్రంథ ముల పేరుల వినిన నేవగించు కొందు మని వ్రాయనేర్చిన శ్రీ వీరేశలింగము పంతులుగారికి భక్తి, నైరాగ్యములు,

సీతి, మతము, శరంపరలుగఁ బామరులకు బోధచేయుట కుపయోగించిన శతకరాజము లుప్పుగల్లునకైనఁ బనికిరాక పోవుట శోచనీయము. దుష్టగ్రంథములని వారు చెప్పినవాని కర్తలగు వేశ్యలు, వేశ్యాపుత్రుల చరిత్రములు బాగుగఁ బరిశీలించి వ్రాసిరికాని యాంధ్రదేశ మంతట సనునిమిషము పండితపామరుల నోడలు పులకరింపఁజేయు "దాశరథీ కరుణా పయోనిధీ" యనువాక్యము వ్రాసిన కర్తచరిత్రమును వారు వెదకుటకుఁ బ్రయత్నింపరైరి.

శివభక్తులు, విష్ణుభక్తులు, వేదాంతశిఖామణులును వ్రాసిన తేట తెలుఁగు కావ్యరాజము లనఁదగిన శతకకవుల చరిత్ర మీవఱకే వ్రాయక, భక్తిజ్ఞాన వైరాగ్యమూర్తులగు వారి పేళ్ళే దలఁపెట్టక, వారిపై గ్రీఁగంటిచూపులైనఁ బంపక మనచరిత్రకారు లాలసించియున్నా రను దుఃఖముచేఁ బెద్దల నిట్లు పై వాక్యములలో నడిగినందులకు మహాజనులు మన్నించెదరుగాక!

పర్యవసానమున నామనవి యేమనగా మనపూర్వులగు కొందఱు లాక్షణికులు, చరిత్రకారులవలె మన మీవాఙ్మయ ముపేక్షించి రామబాణము లను గ్రిములకు నప్పగింపఁదగినదో, మనమే పుస్తకగ్రిములపై వానిదుమ్ము దులిపి యందలి గుణమును గొనియాడఁదగినదో విచారించెదరుగాక! శతకము లలోఁ గవిత్రియ ప్రయోగవైరుధ్యములు కొన్ని యున్నను,

తేట తెలుఁగుసాంస్కృతులు కొన్ని యట్టిచోటులనే రసనమండ
సముల్లై నాఁటుక భాషానాదములనాదమునకు బలమును గలుగఁ
జేసి, శబ్దసిద్ధి లోకమునలనఁ దెలియవలె నను సిద్ధాంతము
నందలి న్యాయమును వెల్లడింపుచున్నవి. ప్రయోగమూలము
వ్యాకరణమగుట నట్టిప్రౌఢప్రయోగముల తారతమ్యము
చూపిన మన వ్యాకరణము కొంతవఱకు సవరించుకొనుట
న్యాయ మని నేనుఁ దలంచుచున్నాఁను.

ఇదివఱకుఁబారు శతకములఁగూర్చి వ్రాయలేదనియు,
నేనిప్పుడు వ్రాయుచున్నాఁననియు, నందువలన నేను వారి
కంటె ఘనుఁడ ననియు నే నీవాక్యములు వ్రాయుటలేదు.
అట్టి దుష్టాభిప్రాయము నాకుండినను లోకమును మోసగించి
నేనట్టి సాహసమున కొడిగట్టినను లోక మూరుకొనదు. పైన
నేనుచూపిన భావములు పెద్ద లనేకు లంగీకరించుచున్నారు.
వ్యాకరణసంస్కరణము, శతకములయాదరణము నవసరమను
చున్నారు. కాని యెవ్వరు నాపనుల కింతవఱకు నాకుఁ దెలి
సినంతలోఁ బూనుకొనలేదు. ఒక శతకము మంచిదని మనకు
సత్యముగఁ దోఁచినప్పుడు ఒక ప్రయోగము బహుళమై కవి
త్రయప్రయోగములకు విరుద్ధమయ్యు రసప్రకటనమున కను
వైయున్నట్లు మన కగపడినప్పుడు మన మది లోకమునకుఁ
జూపి చెప్పవలెను. ఆవిధముగఁ బ్రయోగించి భావప్రకటన
మునకు, రసస్ఫూర్తికి, భాషాసౌలభ్యమునకుఁ దోడ్పడవలెను.
ఇది భాషాభివృద్ధి చేయుటకాని, భాషాభివృద్ధికావలె నని

యెవరి తెన్నున వా రూరకుండిన నగునా? విద్యాధికులైన వారు తమకు సత్యము లని తోఁచిన విషయములు మాబోఁట్లకు వెల్లడించుచుండవలదా?

ఇదివఱకు మన పెద్దలు శతకకవులను విస్మరించిన మాట సత్యము. అది వారుద్దేశపూర్వకముగ విస్మరించిరి. చేతఁగాక యీ స్వల్పకార్యమును వారు మానియుండరు. అనేకప్రబంధముల నామూలాగ్రముగఁ జదివిన సీతారామా చార్యులుగారుకాని, ఎన్నో గ్రంథపీఠికలును, గద్యాలను చదివి, బౌద్ధులుగారి గ్రంథచరిత్రములఁ బరిశీలించి, కవిచరిత్రము వ్రాసిన శ్రీవీరేశలింగముపంతులుగారుకాని ప్రయో గముల నీయలేరా? శతకకవులనుఁగూర్చి వ్రాయలేకపోవు దురా? వా రిది యనవసర మని తలంచిరి. తప్పు లధిక మని విడిచిరి. ప్రౌఢప్రబంధములే సత్యమైన వాఙ్మయ మనుకొ నిరి. అందు లేని ప్రయోగములకుఁ బదములకే నిఘంటు వులో స్వల్పముగ గేయశతకవాఙ్మయసాయము నందిరి.

శతకములపై శ్రీవీరేశలింగము పంతులుగారి కంతగా గౌరవములేదనుట కాధారముగా వారినాక్యములే చూపన గును. కాని యదియిచ్చట నవసరములేదు. అయినను సంది యమున్నవారు వారి కవుల చరిత్రమునందలి 393, 396, 397, 400 పుటలుఁ జూడవచ్చును. కూచిమంచి తిమ్మకవి "మతియుఁ బెక్కు శతక దండక సత్కృతుల్ ప్రతిభఁ

గూర్చి'' యని చెప్పుకొని చుండఁగా శ్రీవిరేశలింగము పంతులుగా రవియన్నియు బాల్యకృతములగు చిన్నకృతు లని యాతని సారంగధరచరిత్రముతో పాటుగా త్రోసివేసిరి. తిమ్మకవి కుక్కు టేశ్వరశతకము ముందఱ నాతని యితరగ్రంథ ములు పేర్కొనుటకైన నర్హతలేని వని విజ్ఞులకుఁ దెలియని విషయముకాదు. "సత్కవితామహాసామ్రాజ్య భారధౌరే యుండ బుధజనప్రియసచివుండ'' నను తిమ్మకవి శతకము నందలి వాక్య మాత్రఁ డాశతకము బాల్యమున వ్రాసెననియే తోఁచిన శ్రీవిరేశలింగముపంతులుగారి నేమనఁగలము! ఇట్లే సూరకవి రామలింగేశ్వరశతకము, భూకట్టి కాళహస్తీశ్వర శతకమును గూడఁ బ్రౌఢవయస్సునన్నే వ్రాసినట్లు "రోసిందే మిటి రోత'' "అంతా సంశయమే శరీరఘటనం బంతా విచా రంబె'' "కాయల్గాచె వధూనఖాగ్రములచేఁ గాయంబు'' "రాజుల్మత్తులు వారి సేవ నరకప్రాయంబు'' "ఎన్నాళ్ళుం డితి నేమిగంటి నిఁక నే నెవ్వారి రక్షించెదన్'' మొదలగు వాక్యములచేఁ దెలియుచున్నది. నజిసిన పెండ్లికలప్రక్క వెండితీఁగెల రుద్రాక్ష లల్లాడుచుండ భూకట్టి యాపద్యములు చదువుచున్నట్లు నాకుఁ గనఁబడుచున్నది. అది బాల్యకృత మని యెట్లనఁ గలుగుదును?

శతకము లన్నియుఁ గవులు బాల్యమునందు వ్రాసిన వగుట నాదరణపాత్రములు కావని మొఱికలవంటి ప్రౌఢశతక ములఁగూడ విడుచుట న్యాయముగాఁ గనఁబడదు. అందు

వలనఁ జేతనై సంతవఱకు మన శతకముల పరిశీలన మొనరించి యందుండి గుణములఁ గొంచెము చవిచూపింపఁ బ్రయత్నించెదను. నేను మంచివే యనుకొనిన శతకము లన్నియుఁ జూపలేను సరికదా, ప్రసిద్ధశతకము లన్నిఁటిని గూర్చియైనఁ జెప్పుట సులభముకాదు. కావున స్థాలీపులాకన్యాయమునఁ గొంచెముభాగమే పరిశీలించుకొందముగాక!

---

## శతకపరిశీలనము

ఆంధ్రభాషలో రమారమి 600 శతకములు కనఁబడినవి. (1) ఇందు భక్తిశతకము లధికము. శైవము, వైష్ణవము, కూడ నున్నవి. రామశతకములు, ఆంజనేయశతకములును వైష్ణవములని యంగీకరించినచో శైవశతకములకంటె వైష్ణవ శతకము లధికముగఁ గనఁబడుచున్నవి. (2) వేదాంతశతకములు కొన్నియున్నవి. ఇవి వేమన, ఆత్మలింగ, అప్పాల యోగి మొదలగువారి శతకములు. బైరాగులు చదువుచుందురు. వేదాంతబోధకులు తెలుఁగులో నిర్వచించునట్టి యద్వైతమతబోధకములుగా నుండు పద్యము లుండును. తత్త్వములలోఁ బ్రతిపాదింపఁబడునట్టి విషయములే యీ శతకములయందు నుండును. శృంగారము భక్తిలో నొకభాగమనినచో మనశతకవాఙ్మయములో మూఁడువంతులు భక్తి

శృంగారములపా లగును. శృంగార శతకములు వేఱుచేసిన యెడల నివి రమారమి యిరువదిశతకముల కొకటి-చొప్పున రావచ్చును. చాలనఱకు శృంగారశతకములు కృష్ణునిపై నుండుటనే నవి భక్త్యుత్పాదకము లన వీలున్నది. కేవల శృంగారశతకములు మిక్కిలి తక్కువ. కావున భక్తిశృంగారముల రెంటిని నేనొక్కటిగాఁ బరిగణించుటకే యంగీకరించెదను. భక్తిశృంగారములును, జ్ఞానవైరాగ్యములును గలుపుకొని భక్తి జ్ఞానశతకము లని రెండువిధములుగా శతకముల విభజించుకొనవచ్చును. ఇవి పోఁగా మిగిలినవానిలో నీతిశతకములు, హాస్యశతకములును మిగిలియుండును. ఇన్ని విభాగములొనర్చుకొనినను వివిధవిషయములుండు సంకలితములు కూడఁగలవు. భక్తిలోను, శృంగారములోను శాఖలు విభజించుకొన వీల్పున్నవి. ఆ భేదము లన్నియు వేఱొకచో వివరించెదను.

మనశతకములు సాధారణముగా స్వతంత్రరచనములే కాని కొన్ని కేవలభాషాంతరీకరణములు—సూర్యశతకము, భర్తృహరివంటివి; కొన్ని యనుసరణములు—సుమతి, కాళహస్తీశ్వరశతకముల వంటివి; కొన్ని సంకలితాభిప్రాయసూచకములు— భాస్కర, దాశరథీశతకముల వంటివి; స్వతంత్రరచనము లున్నవి—వేమన, కవిచౌడప్ప, వేణుగోపాలశతకములవంటివియుఁ గలవు. రాజనీతి, సేవకనీతి, లోకనీతి, బాలబాలికనీతినిఁ బ్రకటించినవి కొన్ని యున్నవి. ఇవికూడఁ గొంత

వఱకు సంస్కృతానుసరణము లనవచ్చును. నీతిశతకములు ధర్మశాస్త్రములవంటివి, పరిభుసమ్మితములగు వేదముల వంటివి. కావున వీనికిఁ గావ్యత్వముఁ సిద్ధింపదు.

భక్తిశతకములయందు వారి వారి యాత్మసంక్షోభ మును భక్తులు వెల్లడించుకొనిరి. శృంగారశతకములయందుఁ గాంతాలలామ, లావణ్య, చంద్రవదన శతకములు కేవల కాముకజనార్హములుగఁ గన్పట్టును. తాడిమళ్ళ రాజగోపాల, మల్లికార్జున, కలువాయి శతకములు భగవంతుని గుఱించి చెప్పిన శృంగారశతకములు. ఇవిగాక నీతిశాస్త్రము, జ్యోతిషము, శబ్దశాస్త్రసంబంధ మగు నిఘంటువులును గూడ శతకరూపమున నున్నవి. బద్దినీతులు, నీతిమంజరి, శిఖినర సింహశతకము, సాంబనిఘంటువు మొదలగున వీ తరగతిలోఁ జేరును. ఇవికూడఁ గావ్యములుకావు. పాఠ్యికముగా భక్తి శతకములే యెక్కువ. రెండవస్థానము వైరాగ్యశతకములకే వచ్చును. ఈ రెంటికి నడుమ శృంగారశతకము లుండును.

శతకములయందు సాధారణముగాఁ గవి తన యిష్టదై వమును గాని, పోషకుఁడగు ప్రభువును గాని, సంబోధించి చెప్పుచున్నట్లు పద్యముచివర నిర్దిష్టనామమును జేర్చును. "వేణుగోపాలబాల" యనికాని "దాశరథీకరుణాపయోనిధీ" యనికాని; "కృష్ణభూపతిలలామ!" "వేంకటమంత్రీ" అని కాని చేర్చుచుండును. నూఱుపద్యములకును చివర నీవిధముగనే

చేర్చెను. దీనినే మకుట మనుచున్నాము. ఈ మకుటము చేర్చు పద్ధతి సంస్కృతమునందును ఇంగ్లీషు పాటలయందును క్వాచిత్కముగ గనఁబడుచున్నది.

(1) ఆంగ్లేయమునను సంస్కృతమునను మకుట మున్నవి చూపెదను. థామ్సన్ వ్రాసిన 'Rule Britannia'; బరన్సు వ్రాసిన 'My heart's in the High lands'; రెజినాల్డు హీబరు వ్రాసిన 'God Provideth for the marrow'; మూరు వ్రాసిన 'Oft in the chilly night'; క్యాంబెల్ వ్రాసిన "The Irish Harper & the Dog" నందును మకుటము లున్నవి.

THE HOUR OF PRAYER.

"Child, amidst the flowers at play
While the red light fades away
Mother, with thine earnest eye
Ever followingly silently
Father by the breeze of eye
Called thy harvest work to leave
Pray, ere yet the dark hours be,
Lift the heart and bend the knee!"

ఇట్లే కడపటిపాదము ప్రతిపాదమును చివర వచ్చుచుండును. సంస్కృతమునందు నిట్టివి కనఁబడుచున్నవి. మచ్చు చూపెదను.

LIBRARY ACC. No.

చతుష్పాదయుక్తం సరోజంచచిత్తం
షడానందసారం స్ఫురద్ద్వాదశారం
స్వరద్వంద్వయుక్తం సరోజం స్మరేయం
చిదానందరూప శ్శివోహం శివోహం॥ 1

అనాకాశ మాకాశ మాకాశరూపం
నిరాకార సాకార మోంకారగమ్యం
సహస్రార మధ్యస్థ బిందుస్వరూపం
చిదానందరూప శ్శివోహం శివోహం॥ 2

(చిదానందద్వాదశస్తోత్రము)

సంస్కృతమునందును భక్తుల స్తుతులు, స్తవములు మకుట సహితములు.

(2) ఇట్లే ఋగ్వేదము. 1-17 లో పదిఋక్కులు "మమద్బిరన్న ఆగహి" అని కొట్టుకొనను మకుటము గలవి యున్నవి.

(3) ఇట్లే పాళీభాషలో నున్నవి.

కాని మనశతకముల కీ మకుటము తప్పనిసరిగఁ గనఁ బడుచుండును. లేనివి లెక్క కొకటి రెండుమాత్ర మున్న ట్లున్నది. ఈ మకుటమును బట్టియే శతకనామ మేర్పడును. శతకనామమే కాదు, శతకము వ్రాయవలసినవృత్తమును ఒకప్పుడు యతిప్రాసలునుగూడ నీమకుటముపై నాధారపడి యుండును. "ఇంచూ నందుని మందనుండికద నీవే తెంచుటల్ రాకల్ల" అని మకుట మేర్పఱచుకొని చంద్రదూత వ్రాసిన

పుసులూరి సోమరాజకవి శతక మంతయు బిందుపూర్వక దకార ప్రాసముతో వ్రాయవలసివచ్చెను. వేమన నాల్గవపాద మంతయు మకుటముతోనే నింపుటచే నాతఁ డాటవెలదుల తోనే రచింపవలసివచ్చెను. "సుమతీ" యనుమకుట మున్న కవి కందములే వ్రాయవలసివచ్చెను. "శ్రీకాళహస్తీశ్వరా" యన్నమకుట మేర్పఱచిన ధూర్జటి నాల్గవపాదము మొదటి యక్షరముపై నొక కన్నుంచి ప్రతిపద్యము వ్రాయవలసి వచ్చెను. కవిచౌడప్పయు నిట్లే కదా! చూపుచుఁ బోయిన ననేక వైచిత్र्యము లున్నవి.

కాబట్టి శతకమునందు మకుటనిర్ణయము ప్రధాన కార్యము. ఇది మన తెలుఁగు శతకములయందు వైలక్షణము దాల్చుటకుఁ గారణము మన యతిప్రాసనియమములయందలి రహస్యముపై నాధారపడి యున్నది. మకుట మొకటి పద్య ముల కన్నిఁటికి స్థిరముగ నుండవలసివచ్చుటచే నొక శతక మునందలి పద్యము లన్నియు సంస్కృతకావ్యముల యందలి సర్గలవలె నొకేతీరు పద్యములతో ప్రవాయవలసియుండెను. ఉత్పల చంపకమాలల వంటి యన్యోన్య సంబంధముగల పద్యములు మాత్రము మారుచుండుట గలదు. కాళహస్తీ శ్వరశతకమునందు మత్తేభ శార్దూలములు, భాస్కరశతకము నం దుత్పల చంపకమాలలు దాశరథీశతకమునందు నట్లే యొకటి రెండు వృత్తములలోఁ జెప్పవలసివచ్చినది. సూక్ష్మ మగు నీతులు సులభమైన శైలిలోఁ దేట తెలుఁగుపదము

లతో వ్రాసిన కొందఱు శతకకర్తలు నీతి, వేదాంతముల కాటవెలఁది కందపద్యముల వంటి జాతుల నాశ్రయించిరి. కందపద్యము నీతిశతక కవులకుఁ బ్రీతికర మని తోఁచుచున్నది.సులభముగ బాలురు బాలికలు చదువుటకు, నందఱకు ఇష్టియం దుంచుకొనుటకును. వీ రీ కందము నాశ్రయించి రనుకొందును. నీతిపద్యముల కీ కందము లందముగ నున్నవి. కందము చెప్పినఁగాని కవి కాఁడనుటవలననే తెలుఁగుభాష కీ జాతిపద్యము ప్రాముఖ్యమని పరిసరము కాఁగలదు. తిక్కన భారతము శాంతిపర్వములో నీ కందమును జక్కగ వాడియున్నాఁడు. అందువలననే కవిచౌడప్ప యిట్లుపలికెను.

"ముందుగ చనుదినములలో ♦ కందమునకు సోమయాజి ఘనుఁడందురు నే
డందఱు ననుఘనుఁడందురు ♦ కందమునకుఁ గుందవరపు కవిచౌడప్ప!"

చౌడప్పకూడఁ గందమునకు ఘనుఁడనుట సత్యోత్తరము కాదు. కాని మకుటముకొఱకు నాల్గవపాదము మొదటికి 'క' కారమును దెచ్చి కవి పై పద్యమునందలి వాక్యక్రమము నెట్లుమార్పవలసివచ్చెనో చూచెదరుగాక! కావున మకుటము శతకస్వరూపమును నిర్ణయించుటకు ముఖ్యకారణమైనది.

భక్తిశతకములు వృత్తమయములు రాగాలాపనము చేసి భక్తులు పాడుకొనుట కిది రమ్య మని యట్లొనరించి యుండవచ్చును. శృంగారశతకములు ప్రాయికముగా సీసపద్యములతో నున్నవి. వేణుగోపాలశతకము వంటి హాస్యశతక

ములు నిట్లే యున్నవి. చంద్రశేఖరశతకము వంటి యచ్చ తెలుఁగు పామరభాషమాత్రము వృత్తములలో నున్నది. భాషాంతరీకరణము లగు శతకములు వివిధవృత్తములతో నున్నవి. ఇందుఁ దెలిగించిన కవికి స్వాతంత్ర్యము తక్కువ. అందువలన నివి చంపువులవలె వివిధవృత్తసమన్వితములు కావలసివచ్చినవి. ఈ చర్చపై నాయభిప్రాయములు తెలియఁగోరువారు నా వాఙ్మయచరిత్రమును జూడుఁడు. భాషాంతరముచేయు కవికి భావములపై స్వాతంత్ర్యము లేదు. కావుననే మకుటము నేనుఁగు లక్ష్మణకవి భర్తృహరి తెలిఁగింపులో మానుకొనెను. తెలుఁగుసంప్రదాయానుసారము కృతి భర్తృనామము పద్యము చివరను జేర్చిన బాలసరస్వతి మల్లభూపాలీయ మను భర్తృహరి తెలిఁగింపులో మకుటమును జేర్చి మూలముకంటె భిన్నముగను, కొన్నిచోట్లఁ గ్లిష్టముగను, వ్రాసి పాట్లుపడవలసివచ్చినది. చిన్నశ్లోకమును మకుటమునకై పెద్దపద్యముగా వ్రాయవలసిన యాతఁడు మూలానుసార మెట్లు వ్రాయగలఁడు? ఈ నడుమ నొకకవి సీసపద్యములో గీతము తీసివేసినట్లు, త్రిపాదులు ద్విపాదులు వృత్తములు వ్రాసి యుండవలసివచ్చి యుండెడిది.

శతకస్వభావము గల మేఘసందేశము వంటి కావ్యములు మందాక్రాంతము మొదలగు సమజాతివృత్తములు వ్రాసియుండిరి. ఇచ్చట శతకస్వభావ మనఁగా "లిరిక్-"ని నా యభిప్రాయము. మేఘసందేశమునందు శృంగారము

ప్రధానము. తనకోర్కె తీరుటకు సంక్షోభితమనస్కుఁడైన యక్షుఁడు రక్షింపు నని తాను తలంచుకొను మేఘు నుద్దేశించి పలుకుచున్నాఁడు. మన భక్తిప్రతిపాదక శతకముల యందు భక్తుడు ఘోరసంసారజలధిలో బంధింపఁబడి, సంక్షోభితమనస్కుఁడై రక్షకుఁ డని యాతఁడు తలంచుకొను భగవంతుని యిష్టావతారమును, సాకారముగ సంబోధించి తన యావేదనము నెల్లడించుకొని మోక్షమును గోరుచున్నాఁడు. ఈ రెంటియందును గామపరిత్యాగం ప్రధానము. తాను రక్షింపఁబడుట లేదా తన కోరిక తీరుట ప్రధానము. ''ధూమజ్యోతిస్సలిలమరుతా'' సన్నివేశ మగు మేఘము తన వియోగదుఃఖమును బాపఁగల్గునా లేదా యను విచారము యక్షునకు లేనట్లె కామముచే నజ్ఞానుఁడైనట్లె యిచ్చట శతకముల యందు భక్తుఁడును, సాకారులగు రామకృష్ణాద్యవతారములు కాని యిష్టదైవ మగు విగ్రహము కాని తన్ను సంసారజలధినుండి యుత్తరించి పరమాత్మనుండి తన కైన వియోగదుఃఖమును బాపఁగల్గునా? లేదా? యనువిచారము చేయక యక్షుని వలెనే భక్తుడు భక్తిచే నున్మాదుఁడై (మోక్షకామియై) భగవదంశము గల విగ్రహమునుగూర్చి మొఱపెట్టుకొనును. మేఘము ప్రియురాలిని సందర్శింప వచ్చును. కాని మాటలాడలేదు. అట్లే విగ్రహము జ్ఞానము కుదుర్చుటకు సాధనము కావచ్చును. కాని మోక్షము నీయ లేదు. మోక్షసాధన మగు భక్తిజ్ఞానముల నీయవచ్చును.

కాని మోక్ష విూాయఁజాలదు. ఇచ్చట నేను వేదాంత ముప
న్యసింపఁ దలంపలేదు. నేను చెప్పిన యుపమానము నందలి
సాధర్మ్యమును వెల్లడింపఁబూనితిని. ఇందువలన మనశేతక
ముల యందలి భావోద్రేకమునఁ బుట్టి యావేదనము వలనఁ
గలిగిన స్తుతియందు "లిరిక్కు" గుణ మున్నదని చెప్పఁగలి
గితి నని తలంచెదను. అయితే మేఘసందేశమునందుఁ గర్త
యగు కాళిదాసుకంటె వేఱుగ యక్షుఁడను పాత్ర కలదు.
యక్షుఁడే కవి యని నాయాశయము. కాని యది యస్ప్లుం
చుఁడు. శతకములలో రచయిత యగు కవియే పాత్ర. శత
కము నందలి భక్తుఁడును, శతకము గ్రాసిన కవియు వేఱని
చెప్పవచ్చును. పరమాత్మ కవి, జీవాత్మ భక్తుడు. భక్తుఁడే
శతకము నందలిపాత్ర. యక్షుని వంటి పాత్ర! అని సమర్థింప
వచ్చు ననుకొందును.

ఇట్లు సమర్థించుటకుఁ దనకుఁ దానే సంబోధించు
కొనిన శతకములుదాహరణముగఁ జూపవచ్చును.కవివౌడప్ప
ప్రసిద్ధికొఱకును, బద్ధిభూపతి కీర్తికొఱకును తమ్మునితామే సం
బోధించుకొని శతకములు వ్రాసి రంద మనినను, వేమన
వంటి విరాగపూర్తి "వినురావేమా" అని సంబోధించు
కొనుటకుఁ గారణము లన్వయవలయును. ఈ సంబోధనములఁ
జూచినకొంద ఱవి, వేఱుకవులు వారిపై గ్రాసిన వనియు
వేమన తనకుఁ దాను సంబోధించుకొనఁ డనియు వాదించుచు
న్నారు. వేమన్న యను పేరు కూడ నశ్వర మగు శరీరము

వంటి మానవకల్పిత మగు బాహ్యాశరీర సంబంధమైన సాంకే తిక మనియు, జ్ఞాని యగు వేమన్న, అజ్ఞాని యగు తన మన స్సుతో ననఁగాఁ బరమాత్మ యగు తాను జీవాత్మ యగు నజ్ఞాని వేమన్నతో నీ వేదాంతము బోధించినట్లును, మనకుఁ దట్టుచున్నది. లేదా వేమన్నకే కలిగిన సందేహములను, తట్టిన యూహాలను, "చెప్పరవేమా!" "చాటరవేమా!" అని తాను బ్రహ్మజ్ఞానానందమున నోలలాడుసమయమున వినిపించిన వనవచ్చును. వేమన్నకవి వేమన్న రాజగు సోద రునిఁ గూర్చి చెప్పె ననుమాట నిలువఁజాలదు. తనయందే యున్న "సుబుద్ధి" కీ వేదాంతమును సంబోధించి చెప్పినట్లు మనము తలంప వీలగుచున్నది. ఇందువలన శతకమునందలి కవి జీవాత్మ పరమాత్మలఁ గూడ విడఁదీసి మేఘసందేశము నందలి యక్షుని వంటిదే జీవాత్మ యనవచ్చు ననుకొందును. అదిగాక శివ కేశవ భేదము లేని వేమన - "అహమ్బ్ర హ్మాస్మి" యనిన యద్వైతి యగు వేమన - జీవాత్మపరమా త్మలకు భేద మంగీకరింపని వేమన - సర్వసృష్టియు దానొ కఁడే యనుకొనిన వేమన - తన్ను తాను గాక మఱియెవ్వరి నుద్దేశించి పలుకుట కంగీకరించును? అట్టివేదాంతి కీ కవిత్వ మేల యనవచ్చును. కాని వేమన సహజకవిత్వము కలిగి పట్టువలెఁ బాడినే కాని వ్రాయలేదు. అందువలననే యాతని శతకమునం దిన్ని భేదములు.

సులభమైన తేట తెలుఁగులో నున్న యీజాతి

వేదాంతశతకములయం దనేక వైచిత్ర్యములు గన్పట్టు చున్నవి. కొందఱు వేమన స్వర్ణకారవిద్యతన శతకమునందు బోధించె నని దానికై పాట్లుపడుచున్న వారున్నారు. శతక ములలో గూఢార్థప్రతిపాదకములు, (Mythical) యంతరార్థ సంఘటితములు (allegorical) కొన్ని శృంగారరసప్రకటిత ములయ్యు గీతాంజలి, గీతాగోవిందములవలె నంతరార్థబోధ కములుగ సాధింప దగిన శతకము లున్నవి.

కావున శతకములు ప్రచురముగాఁ గవుల స్వీయాభి ప్రాయములు ప్రకటించినవి. వీనియందుఁ బాత్రలకు తెఱుల యడ్డములేదు. కవి భగవంతునితో ముఖాముఖి మాటలా డును. అందువలన శతకములయందు "గవిహృదయము" సుల భముగ గ్రహింపఁగల మని నాతలంపు. శతకములు కవి భా వోద్రేకమునఁ బుట్టిన "లిరిక్స్" అగుటచే భక్తి, శృంగా రము, క్రోధము, భయము, అద్భుతము మొదలగు భావో ద్రేకములు కలిగినప్పుడే శతకములు పెక్కుమంది రచించి యున్నారు. మహాపండితుల బంధ చిత్రకవిత్వ శతకముల కంటెఁ దప్పులకుప్పలగు భావోద్రేక జనితములగు తేట తెలుఁగు శతక రాజములే మణులవలెఁ ప్రకాశవంతము లగు చున్నవి. వానికి మరణము లేదు. మంచి యభిప్రాయముల నెల్లడించినవి.

ధూర్జటి కాళహస్తిమాహాత్మ్యము కంటెఁ గాళహస్తీ శ్వరశతకము, తిమ్మకవి ప్రబంధము కంటెఁ గుక్కు టేశ్వర

శతకమును, మనకు గొప్పనిధులు, వారి ప్రబంధము లాంధ్ర వాఙ్మయమున లేకపోయినను నేను విచారింపను. దానికి లోటులేదు. కాని వారిశతకములు మనవాఙ్మయమునుండి తీసివేయుటవలన మనకుఁ గొంతయాస్తి తరిగినట్లగును.

శతకములు భావోద్రేకజనితము లనుటకు ప్రబల నిదర్శనముగ నొక్కశతకము చూపెదను. తురుకలు సింహాచల ముపద్రవ్వఁగ దోపిడిచేయుచు వచ్చి దేవాలయమును జుట్టు ముట్టినప్పుడు కోపముతో—భయముతో— భక్తుఁడైన గోగుల పాటి కూర్మకవి యాదేవుని నిందాగర్భముగ "వైరిహార రంహా! సింహాద్రినారసింహా!" అని చెప్పిన నారసింహశతక మునందలి వాక్యముల వినుఁడు.

"పాంచియుంటివి యవనులఁ ద్రుంచుమింక
దోలు పారసీకాధిపుల పటాపంచలుగను
ప్రజలఁరక్షించు యవనేశు బలముగూర్చి
ఘనతురుష్కులఁ బడఁగొట్టి మనముఁ బెట్టు"

అని యుద్రేకముతో సంబోధించుచున్నాఁడు. ప్రోత్సహించు చున్నాఁడు. నిందాగర్భముగఁ బలుకుచున్నాఁడు. తెగఁబడి తిట్టుచున్నాఁడు. దేవుని భయపెట్టుచున్నాఁడు. ప్రతిమాలుచున్నాఁడు. "అదె! తురకబలము వచ్చె" నని చూపుచున్నాఁడు. "సేన నిర్జించి యీయాంధ్రసృష్టి నిల్పు" మని ప్రతినలూనుచున్నాఁడు. ఇచ్చటి భావావేగము వర్ణనాతీతము. చదువరులకే తెలియవలయును. ఆ భయము దర్శ

నీయము. ఆ భక్తుఁడు మనోరంగమునఁ దిలకింపఁదగినవాఁడు. కరుణరసప్లావితమగు హృదయముతో నాశతకమును ముగిం పవలసినదే! ఇట్టివి వెక్కుశతకము లున్నవి.

మన గ్రంథములలో భావము లుండ వనియుఁ బ్రకృతిపరిశీలన ముండ దనియుఁ బలువురి తలంపు. అట్టివారి కీ శ్లోకిందిపద్యము పఠనార్హమైనది. చూడుఁడు. కృష్ణానది నలుపు, అదిసంగమ మగుచోట సముద్రము నలుపు, పై యాకాశము నలుపు, ఆ మహారంగమును మనస్సులో ధ్యానించుకొనుఁడు. నది సాగరగతియైన సంగమస్థలియం దుల్లోలకల్లోలితములగు గభీరజలములలోతు, అందుఁ బ్రబర్శిత మగుచున్న నీలవుటాకసపు లోతును ధ్యానించుకొనుఁడు. గట్టుదరి నేర్పడిన దీవినిఁ బరికింపుఁడు. దీవి చుట్టును లేచి కరగిపోవు తెల్లనుఱుగులఁ దిలకింపుఁడు. ఆ హంసలదీవి పరిసరముల విహరించిన నల్లదొంగపై నల్లిన కాసుల పురుషోత్తముని పద్యమును వినుఁడు.

సీ. భువనత్రయైక సంపూర్ణుఁడవగు నీకు
నందకుటీరమా? మందిరంబు?
పాలమున్నీటిలో నోలలాడెడు నీకు
మహి యశోదాస్తన్యమా? బలంబు?
పదపద్మమునగంగ యుదయమందిన నీకు
జలకమా? గోపికాంజలిజలంబు
అహిరాజు భోగపర్యంకంబుగల నీకు
తల్పమా? రాధికాతరుణియంక?

గీ. మహాహా! వారలభాగ్య మెంతనఁగవచ్చు
భావజవిలాస! హంసలదీవి వాస!
లలితకృష్ణాబ్ధి సంగమ స్థలవిహార!
పరమకరుణాస్వభావ! గోపాలదేవ!!

మహానీలరంగమున నీలమేఘశ్యాముఁడగు గోపాలదేవుని యాలయముతో నున్న హంసలదీవిని నిలువఁబడి యానల్లనిసంధ్రిము, నాకాశమును, అందుఁ గలియుచున్న కృష్ణయగు కృష్ణనుఁ జూచి భక్తుఁడు తన కొఱమాలిన జీవితమును దలంచుకొని పరమేశ్వరుఁడు పరమకరుణాస్వభావుఁడనుచున్నాఁ డందలి స్వభావపరిశీలనము పాశ్చాత్యకవులలో మహాకవులనైనఁ జూపు మనుఁడు!

"రవిసూనున్ బరిమార్చి యిందిసుతునిన్ రక్షించినాఁడందునా?
రవిసూనున్ గృపనేలి యిందిసుతుఁ బోరం ద్రుంచినాఁడందునా?
యివి నీయందును రెండునుం గలవు నీకెద్దిష్టమో వెంటనే
రవివంశాగ్రణి తెల్పవయ్య రఘువీరా జానకీనాయకా!"

(అయ్యలరాజు త్రిపురాంతకుఁడు.)

( ఏలూరు సాహిత్యపరిషత్సభలోఁ జదివిన వ్యాసభాగము లిందుఁ గలవు.)

---

# శతక కవుల చరిత్రము

V.R. NARLA MEMORIAL LIBRARY ★ V.R.NARLA D.P.R.I. Acc. No.

1

శ్రీ ర స్తు

శ్రీరామచంద్రిపరబ్రిహ్మ ణేనమః!

# శతక కవుల చరిత్రము

## పండితారాధ్యులు

సర్వమతములకు ఖండనము లున్నవి. కాని మతమును సంపూర్ణముగ ఖండించువారు వేఱు - అభిప్రాయములలోఁ గొంచెము భేదము లున్నవారు వేఱు. రెండవతరగతినారున్న మతమునందలి లోపములనే సంస్కరించెదరు. బసవన్న వేదాదరణము లేకుండ, జాతిభేదములులేని వీరశైవమతమును స్థాపించినప్పుడు ద్విజేతరుల కామతము నచ్చినప్పటికిని, బ్రాహ్మణులలోఁ జాలమంది శైవమతప్రియులు కూడ జాతిని విడనాడి కర్మబాహ్యులై జంగములలోఁ గలసిపోవుట కిష్టపడలేదు. ఆ యభిప్రాయమును వెల్లడించి వీరశైవమతమును సంస్కరించుటకుఁ బ్రయత్నించినవాఁడు పండితారాధ్యులు. ఇతఁడు బసవన్న స్థాపించిన వీరశైవమతము నందలి లోపములు – అనఁగా బ్రాహ్మణ లామతములోఁ జేరకుండుట కడ్డముగానున్న రెండుప్రధాన విషయములను సంస్క-

రించె నని చెప్పవచ్చును. బసవన్న చెప్పినట్లు జాతిని, వేద ములను (కర్మలను) నిరాకరింపకుండ నితఁడు వీరశైవము సాంగముగ నంగీకరించె నని చెప్పవచ్చును. ఇతఁడు తన మత వ్యాప్తి కనేకగ్రంథములు రచియించెను. మనకుఁ బ్రస్తుత మిచ్చట ప్రసక్తి గల గ్రంథము "శివతత్త్వసారము." * శివతత్త్వసారము కందపద్యములలోఁ బండితారాధ్యులవారు ప్రాసియున్నారు. దొరకినంతవఱకు 489 పద్యము లున్నవి. ప్రతిపద్యము చివరను శివుని సంబోధించియున్నాఁడు. కాని వెక్కు-పద్యములలో శివునికిఁ బర్యాయపదములగు (1) సర్వా నందా (2) మహేశా (3) రుద్రా (4) అజా (5) సురమునీం ద్రవంద్యా (6) సమస్త కామాతీతా (7) హరా (8) నిరుపమ మహిమా (9) అతిలోకా (10) దురితారాతీ మొదలగుపద ముల వాడినాఁడు. ఐనను "శివా" యను సంబోధనమే హెచ్చుగా వాడినందున నిది శివసహస్రముగ వ్రాసియుం డిన నుండవచ్చును. ప్రాక్కృతశతకములు వ్రాసిన జైనుల వాఙ్మయానుసార మిది వ్రాసియుండిన ప్రారంభశతకములలో మన కదృష్టవశమున మిగిలియుండిన "సహస్రము" లేక మగు టచే నింతఁ గొన్ని విషయములు శతకవాఙ్మయారంభస్థితి నూహింప నవకాశమిచ్చుచున్నవి. ఆంధ్రశతకములలోఁ

---

* ఈ గ్రంథమును గవర్న మెంటు ఓరియంటలు లైబ్రరీవారు సంపా దింప దానిని శ్రీ కే.వి. లక్ష్మణరావుపంతులుగారు విపులమగుపీఠికతోఁ బరి షత్పత్రికలోఁ బ్రకటించిరి. అందలివిషయము లిందుదాహృతమైనవి.

బ్రిథానప్రత్యేకలక్షణముగఁ బరిణమించిన యేకమకుటము దీనిలోఁ బ్రారంభమైనది. ఇప్పటికి మకుటము గ్రంథమంతట నొకటే యుండక సంబోధనము పర్యాయపదసూచితమయ్యు దోషము లేనట్లుండుటఁ జూడ నీగ్రంథము శతకారంభస్థితినిఁ దెలుపుచున్నది. ఇందలి మకుటము పర్యాయపదసంశోభిత మగుటవలననే గాక కొన్నిఁటికిఁ బద్యమునడుమనే సంబుద్ధి నచ్చుటచేతను, కొన్నిపద్యములలో సంబుద్ధి లేకపోవుటచే తను గూడ శతక మకుట మిప్పటికి స్థిరపడలేదని యూహాల మునందలి యితరశతకము లట్టివి దొరకువఱకును నిర్ణయింప వీలగుచున్నది. ఆ కాలమునందును దరువాతను గూడ నూఱు కాని నూటయెనిమిదికాని పద్యము లుండక, యధికముగ నున్నను దీనిని శతక మనియే పండితులును ప్రజలును గూడ వాడుచుండిరి. కావున శతాధిక పద్యము లున్నను, తక్కువ యున్నను చాటుకృతులను శతక వాఙ్మయ మని సర్వసాధా రణముగ వాడవచ్చు నని ద్యోతక మగుచున్నది. చాటుకృ తులలోఁ జేరిన ముక్తకాదికావ్యములు మొదలు సహస్రము లవఱకు శతకవాఙ్మయమని సాధారణసాంకేతికముతో నీగ్రం థమునఁ గొన్నిచోట్ల వాడుట కిదియే కారణము. పండితా రాధ్యచరిత్ర మని పాల్కురికి సోమనాథుఁడు ద్విపదలో రచి యించియున్నట్లు మన మెఱుఁగుదుము. అదిగాక పిడుపర్తి సోమనాథుఁడు బసవపురాణమునందిట్లు చెప్పియున్నాఁడు.

"సీ॥ విరచించె జైమిని వేదపాదస్తవం
బొకపాదమున వేదయుక్తి నిలిపి
హరభక్తి వైదికం బని శ్రుతు లిడి చెప్పెఁ
బ్రతిభ సోమేశుఁ డారాధ్యచరిత
సరవి శ్రీనాథుఁ డాచరిత పద్యపీఠం
థము చేసె ద్వీపదలు తఱచు నిలిపి"

కావున శ్రీనాథాదులు కూడ సీపండితారాధ్యచరిత్రము వ్రాసినట్లు కనఁబడుచున్నది. ఈ గ్రంథము లన్నియు మన శివతత్త్వసారపరిణీతయగు మహాకవిపండితారాధ్యుల చరిత్రములే! ఇట్టి చరిత్రములలో మొట్టమొదటిదైన పాలుకురికి సోమన్న గ్రంథమునం దీ శివతత్త్వసారము శతక మనియే యుండెను.

"ద్వి॥ శతకంబు శివతత్త్వసారము దీప
కళికమహానాటకము నుదాహరణ॥"

—పర్వతపరికరణము (369).

ఈ పాదములకు "శతకమును శివతత్త్వసారమును గూడఁ జేసియుండవచ్చుననియు, శివతత్త్వసార మందువలన శతకము కానక్కఱలే" దనియు, గొంద అందురుకాని యదియే సిద్ధాంత మనుట కట్టివా రీ కవి వ్రాసిన శతకమును జూపవలసియుందురు. ఈ శతకము మనకిప్పటి వఱకుఁ దెలియకయున్నను పూర్వులాక్షణికు లీగ్రంథము నెఱిఁగియున్నట్లు (1)గణపవరపు వేంకటకవి ప్రయోగరత్నాకరము (2) ఆనం

దరంగ రాట్ఛందము నిందలి పద్యముల నుదాహరించియుండు టచే సాక్ష్య మిచ్చుచున్నవి. అం దుదాహృతమైన యీ క్రింది పద్యము ప్రస్తుతము శ్రీలక్ష్మణరావుగారు ప్రకటించిన శివ తత్త్వసారమునందు లేనందున నిందలిపద్యము లింకను నుండి యుండవలె నని నా రూహించుచున్నారు.

"కం॥ ఆయతి త్రిపురాంతక దే
వా యని పిలుచుటయుఁ గటక మంతయు వినఁగాఁ
బాయక కిన్నర బమ్మయ
కోయని యెలుగీవె తొల్లి యురగాభరణా॥"

ఈ యూహ కవి శివతత్త్వసారమును సహాస్రముగా వ్రాసియుండునను నాయూహకు బలమిచ్చుచున్నది.

ఈ కవిని "పండితారాధ్య"లని "ఆరాధ్యదేవర" యని "మల్లికార్జునుఁ"డని "పండితయ్య"యని పలువిధములఁ బిలిచెదరు. పాలుకురికి సోమన్న పలుమారు పండితారాధ్య లీగ్రంథము వ్రాసెనని చెప్పుటచేఁ బ్రసిద్ధు లగు పండితులవారే యీగ్రంథమును వ్రాసి రని నిర్ధారణ మగుచున్నది.

(1) "శివతత్త్వసారసంచిత మహామహిమ
శివతత్త్వసారమ న్నివక్కృతిఁ బొగడు
—దీక్షా ప్ర. పుట 62.

(2) శతకంబు శివతత్త్వసార మాదిగను
గద్యపద్యంబు లాకాంక్షఁ జదువుచును
—వాద ప్ర. పుట 173.

(3) గీ॥ ఎట్టు లనుచు సంశయింపక శివతత్త్వ
సారగద్యపద్య సమితి శివుని
మహిమ తెల్పునట్టి మల్లికార్జునపండి
తయ్యగారిఁ దలఁతు ననుదినంబు"

—అనుభవసారము.

ఇట్లు పాలుకురికి సోమన్న పండితులవా రీ గ్రంథములు వ్రాసినట్లు చెప్పుటయేగాక యితని కందపద్యము లనేకము లాతఁ డనుకరించి యున్నాఁడు. ఒక్క సోమనాథుఁడే యన నేల? ఆ కాలమునందలి శైవకవు లందఱు నట్లొనర్చినవా రే! ఇందలి 338 పద్యముతో నన్యవాదకోలాహలమునందలి 73 వ పద్య మొకటి పోల్చి చూచిన సత్యము నెల్లడియగును. వేమనచరిత్రమునం దీతనిగ్రంథము వేమన చదివియుండు నని వ్రాసియుంటిని. ఇటీవలఁ గొన్ని పద్యము లాతఁ డనుకరించి నవి కనఁబడినవి. మచ్చు చూపెదను. కాని వేమన శివభక్తి కలిగియుఁ బండితునివలెఁ గాక కేవ లాద్వైతభావనముల వెల్లడించెను.

క॥ నిన్నెఱుఁగుచు దన్నెఱుఁగని
యన్నఁడు శివయోగమగ్ను డనఁబడు(ముదిలో)
నిన్నును దన్ను నెఱింగెడి
యన్నఁడు శివయోగమగ్నుఁ డనఁబడును శివా.

—శివతత్త్వసారము 269.

తే॥ నిన్నుఁ జూచెనేని తన్నుఁదా మఱచును
తన్నుఁ జూచెనేని నిన్ను మఱచు
నేవిధముగ జనుఁడు నెఱుఁగు నిన్ననుఁ దన్ను
విశ్వదాభిరామ వినుర వేమ॥

—135 పుట "వేమన" 1922.

ఇంకను వేమన వాడిన "లలితశివతత్త్వపదమున" మొదలగు వాక్యము లనేకము లాతఁ డీ గ్రంథము చదివి ఛాయల మెఱుఁగు పెట్టి గ్రహించెనని చూపవచ్చును. సోమనాథుని యనుకరణములకు శివతత్త్వసారమునందలి 386, 387 పద్యములతోఁ బండితారాధ్యచరిత్రము పర్వతప్రకరణము 405 పుట పోల్చికాని, శివతత్త్వసారమునకు శ్రీలక్ష్మణరావు పంతులుగారి పీఠిక చదివిగాని చూడవచ్చును.

ఇట్లనేక ప్రసిద్ధాంధ్రకవులకు బిచ్చము వెట్టిన యీ మహాకవి గ్రంథభాగ మిప్పటికైనఁ బ్రకటన మొందుట వాఙ్మయప్రియుల యదృష్టవిశేష మనుట యతిశయోక్తి కాదు. పండితుని కాలమునుండియు నీ గ్రంథము శైవులలో మిక్కిలి వ్యాప్తిలో నుండెను.

సోమకవి పండితారాధ్యచరిత్రమునం దీ కవి యనేకేతరగ్రంథములు ప్రాసినట్లు మహిమాప్రకరణమునందుఁ జెప్పి యున్నాడు. అవి లింగోద్భవదేవుగద్యము, రుద్రమహిమ, గణసహస్రమాల, అమరేశ్వరాష్టకము, పర్వతవర్ణనము ననునవి. ఇతఁడు కర్ణాటకభాషలో గణసహస్రనామము, ఇష్టలింగస్తోత్రము, బసవగీతలు ననుగ్రంథములు రచియించినట్లు కర్ణాటకకవిచరిత్రమునందు వ్రాయఁబడియున్నది. కావునఁ బైగ్రంథము లే భాషలో రచియించెనో తెలిసికొనలేము. ఇంక ననేక కృతు లీతఁడు రచియించెనని యనుమానించుట

కనువగు మాటలు దీక్షాప్రకరణము పుట 26 లో నున్నవి. పండితుని శివతత్త్వసారాదికృతులు వెనుకఁబడుటకు నశించుటకును గూడఁ గారణములు తరువాతకవు లీతని సాంగముగ ననుకరించుటయే యని శ్రీలక్ష్మణరావుగారు చూపిన కారణములు సత్యేతరములు కావు.(చూడుడు.పుట 13, 14, 15, 16 శివతత్త్వసారపీఠిక.)

పండితారాధ్యులు బసవన్నకు సమకాలికుఁడగుట నీతని కాలము నిర్ణయించుట కష్టకార్యముకాదు. బసవఁడు కీ॥ శ॥ 1167 లో మృతి నొందెను. కావున పండితారాధ్యులు 12 వ శతాబ్దము నడుమవాఁడనవచ్చును. ఈశతాబ్దమే మన శతక వాఙ్మయారంభముగ నింతవఱకు దొరకిన గ్రంథములవలనఁ దెలియుచున్నది. పండితారాధ్యునితో సమకాలికులైన రాజులు (1) వెలనాటి చోడుఁడు 1163-1180(2) ఉదయాదిత్యుఁడు 1162 (3) బుద్ధరాజు 1171, నను ముగ్గురురాజులకాలములవలనను పండితారాధ్యచరిత్రము నాతనికిఁ బిమ్మట 60, 70, సంవత్సరములలో నున్న పాలుకురికి సోమనాథుడు వ్రాయుటవలనను, కన్నడకవి సోమరాజు కాలములవలనను గూడ 12 వ శతాబ్దమే యని శ్రీలక్ష్మణరావు గారు సకారణముగ నిర్ణయించియున్నారు. (చూడుడు. పీఠికపుట 16, 20) పండితారాధ్యచరిత్రమునందలి సంగతులవలనను, శివతత్త్వసారము నందలి కొందఱు భక్తులప్రసంగములను జూపి యీ శతకము బసవన్న మరణానంతరము పండితుఁడు వ్రాసియుండ

వలె నని శ్రీలక్ష్మణరావుగా రూహించిరి. (పీఠిక పుట 20)

పండితారాధ్యచరిత్రము పండితుని కరువది డెబ్బది సంవత్సరములలోఁ బుట్టినదని శ్రీలక్ష్మణరావుగా రనిరి. ఇంకను జేరువయని నేనూహించుచున్నాను. చరిత్రము నందలి సంగతులవలనఁ బండితుఁడు "గోదావరిమండలమునందలి భీమేశ్వరమున భీమేశ్వరలింగమున కర్చకుఁడగు భీమన పండితునికిఁ గొడుకని తెలియుచున్నది. గౌరాంబ యీతని తల్లి.* వీరిది ఋగ్వేదము, గౌతమగోత్రము, శ్రీశైల మకాల్లిర్జున దేవు నుపాసించిన తరువాతఁ బుట్టినందున నీతనికి మల్లికార్జునుఁ డన్న పేరు పెట్టిరి."(చూడుడు పీఠిక 21 పుట.)

ఈతని గురువు కోటిపల్లి యారాధ్యదేవుఁడు. ఈ యారాధ్య దేవర గురువు "అవాంతరయ్య."

పండితారాధ్యులు బాల్యమునుండియు విద్యావివేక సంపన్నుఁడై తనగురువుకడ సమస్తవిద్యలను, శైవమతరహస్యములను గ్రహించి, తన యనుభవముల గ్రంథముల వ్రాసి, జంగముల నారాధించుచు, భక్తులచరిత్రములను, మహిమలను వినుచు, తానుబోధించినట్లు నడుచుకొనుచు శివపూజాధురంధరుఁడై జీవితము గడపెనని చరిత్రమునందు సోమనాథుఁడు వివరముగ వర్ణించియుండెను. ఇదిగాక బసవన యంతవాఁడీతని జండెముతీసి జాతివిడచి తనమతము నంమఁ గలియు

* చతుర్మతనిర్ణయ మను సంస్కృతగ్రంథము.

మని వార్త సంపఁగాఁ బండితుఁడు "భక్తివిూఁదవలపు బ్రాహ్మ్యంబుతోఁబొత్తు బాయలేను నేను బసనలింగ" యని ప్రత్యుత్తర మంపెనని శైవులలో వాడుకగలదు. ఈ కథ వలనఁ బండితుఁ డెంతగొప్పవాఁడో - సత్యము సంగీకరించిన యీతని "బ్రాహ్మ్యంపుఁ బొత్తు" వీడలేని మతాభిమాన మెంతయో కూడ - వెల్లడియగుచున్నది. ఈతఁ డనేక సంస్థానములకుఁ బోయి యనేకబౌద్ధపండితుల నోడించినట్లును, తీవ్రమగుమతప్రచార మొనర్చినట్లును దెలియుచున్నది. బౌద్ధపదపదాచార్యుఁ డీతనికి సమకాలికుఁడు. పండితుఁడు బసవసందర్శనార్థము బయలుదేరి కర్ణాటకమునకుఁ బోవుచుం డఁగా దారిలో బసవఁడు మరణించెనని విని శ్రీశైలమునకుఁ దిరిగిపోయెను. ఆ ప్రాంతములందున్న వెల్లటూరునందే వృద్ధ త్వమున బసవన తరువాతఁ గొలఁది కాలమునకే పండితుఁడు మరణించియుండునని శ్రీ లక్ష్మణరావుగా రూహించుచు న్నారు. ఈ యూహలకుఁ గారణము పండితారాధ్యచరిత్ర మునందలి వ్రాతలే! పండితారాధ్యునియహిమలు, అతిమా నుషములగు కథలు నెన్నియో చరిత్రమున వ్రాసియు న్నారు. వానిసత్యాసత్యములు చర్చించుట కిది తావుకాదు. కాని శైవులలోఁ బండితుని సమకాలికులే యాతని యవతా రపురుషునిఁగా భావించి పూజించిరని పెక్కునిదర్శనములఁ జూపవచ్చును.

చందవోలుశైఫీయతులో [లోకలురికార్డ్సు సంపు

టము 19-433] మల్లికార్జునపండితులు "వానస" వంశోద్భవు లని యున్నది.మన కీవఱికు గన్నయమిత్రుఁడగు నారాయణ భట్టు వానసవంశోద్భవుఁడని భారత కృత్యాది నున్న "పాయక పాకశాసనికి భారతఘోరరణంబునందు నారాయణునట్లు * వానసధరామరవంశ విభూషణుం" డను వాక్యములవలనఁ

---

దెలియును. మఱికి సింగన తనవాసిష్ఠరామాయణములోఁ గందనమంత్రి "వాణసవంశాబ్ధిసుధాకరుండును, గాశ్యపగోత్రపవిత్ర అబ్బనార్యతనూభవ కందనామాత్యుండు నాకు నతిస్నేహబాంధవుండు" నని వ్రాసియుండెను. ఈ ముగ్గురును వానసవంశోద్భవులే! ఈ వంశవివరములఁ జారిత్రకపరిశోధకులు చర్చించెదరుగాక! గోత్రభేద మింట నీ మువ్వురు బంధుగు లనవీలు కలుగుటలేదు. కర్ణాటకకవిచరిత్రము పండితయ్య వాణసవంశమువాఁ డనియే చెప్పుచున్నది.

ప్రస్తుత మాంధ్రదేశమునందు "ఆరాధ్యబ్రాహ్మణు"లమని చెప్పుకొను లింగధారులీపండితుని సంప్రదాయమువార మని చెప్పుకొందురు. కాని పండితునిగ్రంథమునందు దొరికిన భాగములో లింగధారణమునుగూర్చి యేమియుఁ జెప్పలేదు. ఇతఁడు శివభక్తినే ప్రతిపాదించిన "వ్రైతి" యని శ్రీలక్ష్మణరావుగారు నిర్ధారణ మొనరించియున్నారు.

ఇతని గ్రంథమునందు శివనింద చేయువారినిఁ జంపవలె

---

* ఈ పాఠ మిట్లుభారతమువారి (మల్లేశ్వరపుఁబండితులు) పుస్తకములోనున్నట్లు నేను కనుగొని 5, 6 సంగ్రహముల కిక్కడ ప్రకటించితిని.

ననియు, నట్టి గ్రంథములను నాశన మొనర్పవలయు ననియు ఖండితముగ వ్రాసియుండెను. పాలుకురికి సోమన్న కూడ శివ మతము నొందనివారిని రాజులసాయమున హింసించినట్లును గ్రంథములు చెప్పుచున్నవి. ఈ కాలమునందు బౌద్ధులను, బౌద్ధజైనవాఙ్మయములను శైవులు నాశన మొనర్చిరి.

ఈతనిగ్రంథము సలక్షణముగ నన్నయాదులమార్గము ననే వ్రాయఁబడినది. నన్నయ నాడినపదజాలమును పద్యలక్షణములు నిందున్నవి. కొన్ని రూపములు పండితుని కాలము నాఁటి విశేషములఁ జూపుచున్నవి. పండితునకుఁ గర్ణాటక సంప్రదాయానుసారము "నలపల గిలక ప్రాస" మిష్ట మని శ్రీలక్ష్మణావధానులుగారు సెలవిచ్చి యున్నారు. ఈ సంప్రదాయము కర్ణాటాంధ్రభాషలఁ గవిత్వముచెప్పినవారికే గాక యితరాంధ్రకవులయందును గానవచ్చెడిని.

"అల్లన లింగమంత్రిసుతుఁ డవ్రిజగోత్రిజుఁడాదిశాఖ కం
చెర్ల కులోద్భవుండు," —దాశరథీశతకము.

ఇచ్చట "ర్ల" యింటిపేరులోని దగుట "కంచెల్ల" కుల మని రూపాంతర మంగీకరింప వీలులేదు. కావున తెలుఁగుకవులే యీప్రాసమును గన్నడములోనికిఁ బంపియుందురు. ఇది మనలాక్షణికులలోఁ గొందఱు చర్చించియున్నారు. శబ్ద శాస్త్రము ననుసరించి సాధువే!

ఈ గ్రంథము నన్నయ తిక్కన్నలకు నడుమ పుట్టి

నది. నన్నెచోడుని కావ్య మీకాలము నందలిదే యైయుండు నని శ్రీపీఠేశలింగము పంతులుగారు కొత్తకూర్పు కవిచరిత్రములో వ్రాసిరి కాని తెలుఁగుకావ్యములలోఁ దిక్కనయే షష్ఠ్యంతములు మొదటవ్రాసినవాఁడను సిద్ధాంత మందు వలనఁ బోపుటకు వారర్థాంగీకారమునే వెల్లడించిరి. కాని యీ శివతత్త్వసారమునందుఁ గృతాద్యాదికిఁ జివర 18, 19, 20 పద్యములు మూఁడుమాత్రము "జయ మగు వేదంబులకును జయ మగుఁ బంచాక్షరికిని జయ మగు నిటలాక్షయ మగు భసితంబునకును, జయమగు నుమాహేశ్వరులకు సతతము శివా" అని వ్రాసినది చూడ షష్ఠ్యంతములు* వాయుపద్ధతి తిక్కనకుఁ బూర్వమే కలదని నిర్ణయమగుచున్నది.

ఈతఁడు వ్రాసిన కావ్యమును స్థాలీపులాకన్యాయమున నించుక పరిశీలించెదముగాక! గ్రంథారంభమున బ్రహ్మ విష్ణువులే నీమహిమ నెఱుఁగలే రనియైన "శ్రీపతి వాక్పతి ముఖ్యమహాపురుషులఁ" దలఁపెట్టి శ్రీకారముతోనే గ్రంథ మారంభించెను. మనకు దొరికినంతవఱకు గ్రంథములో నీ కిందిపద్యములు శ్రీకారముతో నున్నవి: 1, 16, 71, 206, 299, 357, 359, 454, కృత్యాదిపద్యములు కొన్ని తగ్గించి చూచినప్పు డీ శ్రీకారములు కర్త నూహించేసిపద్యముల కొక్కటి

---

*ఇది రా. సా. గిడుగు రామమూర్తి పంతులుగారి తలంపు. నాకును బ్రమాణముగనే తోఁచినది.

వేసెనా యని యనుమానింప వీలగుచున్నది. లేఖకులు కొన్ని పద్యములు తారుమారు చేసియుండవచ్చును. 299 వ పద్యము శ్రీకారముతో నారంభించి శివుని భృత్యులు గణాధిపతులను వారిచర్యలను వర్ణించుట కారంభించి 388 వ పద్యములో నిట్లు ఫలశ్రుతి చెప్పియున్నాఁడు.

కll పరమేశ్వర నీప్రియుల
చరితలు సతతమును విన్నఁ జదివినఁ బ్రియము
స్మరణము చేసిన శుభములు
దొరకొను దురితంబు లెల్లఁ దొలఁగు మహేశా॥ 388.

387 వ పద్యములో దననామము కూడ జెప్పియున్నాఁడు.

ఇట్లు ప్రత్యేకోపాఖ్యానములకు ఫలశ్రుతులు మన పురాణములుయం దుఁట మన మెఱుఁగుదుము. కావునఁ బండితుఁడుకూడ నీప్రమథులచరిత్రము 87 పద్యములలోఁ గాక 100 పద్యములలోఁ జెప్పియుండునని నే ననుమానించుచున్నాను. నడుమఁ గారణములేని శ్రీకారములయునికి యీగ్రంథ మితఁడు నూఱుసీసపద్యములో, నూటయెనిమిదేసి పద్యములో నియమ మేర్పఱచి యున్నియుండునని యనుమాన మొదవించుచున్నది. సంపూర్ణగ్రంథము చిక్కినప్పుడు దానిసత్యము తేలఁగలదు.

ఈతఁడు ప్రయోగించిన పదజాలము, శైలి, కావ్య

రీతులు నాకాలమునందుఁ బుట్టిన నన్నెచోడుని కుమారసంభవమునందును, బద్దెన నీతిసారముక్తావళియందును గనఁబడుచున్నవి. తిక్కనకంఱె నిమిడికఁగ ప్రాసిన బద్దెనకందము లందముగ నున్న వని యొకసారి ప్రాసియుంటిని. ఆ కాలము నాఁటి కందములసొగసు, వ్యర్థపదములులేమి, ఇమిడిక ప్రాఁతయు మన కీతని కావ్యమునందును బ్రదర్శకమై నాఁటి సహజకవితాశక్తుల వెల్లడించుచున్నది.

పండితుఁడు పండితుఁడే యని చెప్పవలసినపనిలేదు. ఇతఁడు సంస్కృతభాషయందు వ్యాకరణము, తర్కము, వేదాంతము నభ్యసించుటయేగాక శ్రుతి స్మృతి పురాణ విజ్ఞాత యని యీతని రచనమే వేనోళ్ళఁ జాటుచున్నది.

క॥ పూని యతద్గుణసంవి
జ్ఞానబహువ్రీహి మాన్పఁ జనుదెంచిన యణ్
మానితషష్ఠీతత్పురు
షానూనసమాస మెఱుఁగ రజ్జులు రుద్రా॥ 23

క॥ అమరఁగఁ బ్రపంచమిథ్యా
త్వ మ చెప్పెడువాది మున్ను దానికి సద్భా
వము దా నెఱుఁగక మిథ్యా
త్వ మనాశ్రయ మెట్లు జెప్పఁదలపోయు శివా॥ 36

ఇట్టి క్లిష్టవిషయములఁ గూర్చి యింత యిమిడికఁగ ప్రాయఁగల పండితునిశక్తి యసాధరణ మైనదేకాని, మల్లికార్జునుఁడు వ్రాసినశైలి పామరులకుఁ దెలియునది కాదు.

ఇతని కావ్యము మఱుగుపడుటకుఁ గారణము సోమనాథా దుల యనుకరణ మొక కొంత కావచ్చును గాని యీతని రచనావిధానమునందును గొన్నిలోపములు లేకపోలేదు. ఆనాఁటి భాష యట్టిదనుకొంద మనిన నీతనికంఱెఁ బూర్వ్ఁ డగు నన్నయ భారతము నందలి నలోపాఖ్యానాదులు బాలు రకుఁ బఠనార్హములై బద్దెన, నన్నెచోడ, మల్లికార్జునుల గ్రంథములు కాకపో నేల? కావున నీకవుల శైలి కఠినము. అన్వయకాఠిన్య మున్నది. ప్రాఁతవడ్డ రూపములు కలవు. ఐనను పండితుల కివి యనేకవిషయములలో నమృతప్రాయ మైన వనుట కెంతమాత్రము ననుమానము లేదు. ఒండేమి, వేయేమి, మొదలగు పదములయం దీతనికిఁ బ్రీతి మెండు. కులశబ్దమీతఁడును సత్కఁలుఁ డను నర్థమున స్పష్టముగఁ బదితావుల వాడియున్నాఁడు. విప్లవము, పండుగ, పావలు, కసి, పీనుగులు, పిండకూడు మొదలగుపదముల కీనాఁటి యర్థమే యీనాఁడు నున్నది, వక్కఁడు. ఓడు, ఆలరి, ఎయి డ్ఁడు, అలాపు, ముద్దటలడిఁచిన, పాదటి, సూడుపట్టె, త్రిప్ప టము, నొడ్డణము, ప్రివ్వులు, బడరుఁడు, మొదలగుపదము లిప్పు డపరూపము లై పోయినవి.

ఇతఁడు సంస్కృతవాక్యములు శ్రుతులనుండి పద్య మధ్యమున నెక్కువగ నిమిడ్చియున్నాఁడు. ఈ సంప్రదా యము శైవకవులలోఁ బరువాతఁగూడ నెక్కువగఁ గనఁ

బడును. "ఓడునఁ బోసినజలంబు; మంటఁ గని సీతు వాసిన కంకెను; మీస మెదుకులమెఱుపుల్," మొదలగు లోకో క్తులఁ గొన్ని వాడియుండెను.

ఈతని యన్యమతఖండనభాగములు మిక్కిలి కఠిన వాక్యములతో నిండియున్నవి. కాని యీతఁడు ప్రతిపాదిం చినభక్తి యుత్తమమైనది. వైష్ణవ విశిష్టాద్వైతులవలెనే యీతఁడు నాయకనాయకీభావముతోఁ గూడిన ప్రేమమునే జీవాత్మపరమాత్మలసంబంధముగా బ్రకటించిన ట్లీ క్రింది పద్యములు జూపవచ్చును.

క॥ దురితహర మనియు శుభములు
దొరకొను ననియును దలంచి దురితారి భవ
చ్చరణాబ్జభక్తిలలనా
పరవశభావమున నిన్ను బ్రణుతింతు శివా॥ 12

భక్తి "లలనాపరవశభావమునఁ" బ్రణుతింతు నను టలోఁ బండితున కీ భావము సంపూర్ణముగ లేదనుటా పన్నను పండితునిభక్తి పైయంతరువులోనిదే యని యంగీక రింపకపోరు. "శివుఁడు విష్ణువరేణ్యుఁడు గోవిందవరేణ్యుఁడు" నని యీతఁడు చెప్పుటలోఁ గొత్త లేదు. కేవల వైష్ణవులు కానివా రందఱును శివాధిక్యము నంగీకరించుచున్నారు. పైసమాస మీయర్థమునఁ బొసఁగునా?

భక్తిపై నీతఁడు వ్రాసిన రెండుమూఁడు పద్యములు పైలికిఁ జూపెదను.

క. ఒక్కం డీశ్వరుఁ డని మది
నిక్కముగా నెఱిఁగి భక్తి నిస్కామవృత్తిన్
ముక్కంటి నిన్నుఁ గొలిచిన
దిక్కిక్క దొరకవె సమస్తదివ్యసుఖంబుల్ ॥

క. అరుదుగ భవత్ప్రసాద
స్ఫురణము దొరకొనుశివభక్తి గాన దుస్తరభవని
ష్ఫురదుఃఖసముద్ధిసము
త్తరణవహిత్థింబు భక్తి దానయ్యె శివా॥

క. వసుమతిఁ జిత్రిము జితచి
త్తసంభవా "నకర్మణా నతపసా నజపై
ర్న సమాధిభిరవ్య యనీ
యసదృశభక్తి"కినిఁ బ్రియుఁడ వగు దీశానా॥

కన్నడకవి చరిత్రమునం దీతని గూర్చి వ్రాసిన విశేషములు.

"ఇతఁడు (పండితయ్య) గణసహస్రినామము, ఇష్టలింగ స్తోత్రము, బసవగీత మొదలగు గ్రంథములు వ్రాసినట్లు తెలియుచున్నది. గురురాజు వ్రాసిన సంస్కృత పండితచరిత్రము (15వ శతాబ్దము) నీలకంఠుని యారాధ్యచరిత్రము (15వ శతాబ్దము) సిద్ధనంజేసుని గురురాజచరిత్రము (16వ శతాబ్దము) ఇవి మొదలైన గ్రంథములయం దీక్రింది యంశము లీతనిగుఱించి తెలియుచున్నవి. (ఇచ్చట మనకుఁ దెలిసినవిషయములే వివరించిరి. ఈతఁడు బసవనిభస్మము నంది కర్ణాటకభాష రానందే పై గ్రంథముల వ్రాసెను. ఈతని గణసహస్రనామము మాత్రము దొరుకుచున్నది. తక్కినవి దొరకలేదు. గణసహస్రినాము వెలనాటిచోమని సభలో హరనింద విన్నదోషము, బౌద్ధాచార్యులతో వాద మెసరించినపుడు కలిగినందున నది పోఁగొట్టుకొనుటకును, పరవాదిసంహరణ దోషపరిహారము చేసికొనుటకును యీగ్రంథము వ్రాసె నని సిద్ధనంజేసుఁ డనుచున్నాఁడు. ఇందు ప్రమథగణ, రుద్రిగణ,

వృషభయోగాచార్యులు, అరువదిముగ్గురుభక్తులు, షోడశనుమతులు, దశగణ ప్రాచీనభక్తులు, మొదలగునామములు చెప్పియుండెను. (161—162 పుట.)

గణసహస్రనామము మహాపురుషులనామములే! అవి పండితారాధ్యచరిత్రమునందు సోమనాథుఁడు వ్రాసినయన్నాఁడు. పేరులజూపితా యేభాషలో వ్రాసిననేమి? అది యొక వేఱుకావ్యముగాఁ దలంప వీలులేదు. ఈతని శైవనామ్నాయము చేసినమార్పులు, ఉపకారములును ముందు ముందుఁ జూచుకొనుచుఁ బోవుదము.

ఈ పండితమల్లికార్జునుఁడే నన్నెచోడుని గురువగు మల్లికార్జునయోగి కావచ్చునని కొందఱు తలంచుచున్నారు. కుమారసంభవపీఠికలో నీ విషయము శ్రీమానవల్లి రామకృష్ణ కవిగారు చర్చించి నన్నెచోడుని గురువు మునియనియు, అస్ఖలితుఁడనియు, బ్రహ్మచారి యనియుఁ జూపి, సంతానవంతుఁడగు పండితయ్య నన్నెచోడునిగురువు కాఁజాలఁడని నిరూపించిరి. "పాల్కురికి సోమునఁడు పండితమల్లయ యనియే సవిశేషముగాఁ జెప్పుచుండును. నన్నెచోడుఁ డెక్కడను మల్లికార్జునునకుఁ బండితశబ్దమును జేర్చినవాఁడు కాఁడు" కావున పండితయ్య నన్నెచోడునిగురువు కాఁడని కవిగా రనిరి. ఈవాదములో సత్యము లేకపోలేదు. కాని పండితయ్య బ్రహ్మచారిగా నున్నప్పుడే నన్నెచోడుని గురువుగానుండఁ గుమారసంభవము వ్రాయఁగూడదా? కుమార

సంభన మాశ్వాసాంతపద్యములలోఁ గవి గురువున కీ కింది విశేషము లున్నవి.

(1)శివతత్త్వజ్ఞానసనాథనసున్ 8. 195; (2) పరవాదీంద్ర ఘనాఘనానిలు; మహీసురేంద్ర 8. 197; (3) కవీంద్రు 9. 364; (4) బ్రహ్మకులాధీశుఁడు 10. 568; (5) అపరిమితవిద్యాపరిణతు 10. 780. (6) శివాగమవేది (7) అమోఘవచోనిధి 10. 781 (8) బ్రహ్మకులోత్తంసుఁడు (9) సంసారపదవియుక్తుండు 1008.

ఈ విశేషములలోఁ గొన్ని పండితయ్యకును బ్రసిద్ధమైనవి. బ్రాహ్మణుఁడు, కవి, పండితుఁడు, యతి, అమోఘవచస్కుఁడన్నవి శివతత్త్వశబ్దముతోఁ గలిసి యనుమాన మును బలపఱచుచున్నవి. నన్నెచోడుఁ డొకచోట శివు నిట్లు పేర్కొ-నెను.

"(1) జంగమమల్లికార్జున (2) జంగమమల్లయ;" కుమారసంభవము 8. 61; 8. 62 శివునకుఁ దనగురువునకుఁ సమాననామములు వాడినాఁడు. ముని, జంగము, బ్రహ్మచారి యగు మల్లికార్జునుఁడు పండితమల్లికార్జునుఁ డనుట కింకను బలవత్తర మగు ప్రమాణములు దొరకవలసియున్న వనియే ప్రస్తుతము నాయూహ! అత్యధికముగఁ బూజనీయుఁ డగు నీ పండితుని రచన మాంధ్రభాష యందలి శైవవాఙ్మయమునకు, శతకవాఙ్మయమునకుఁ బునాదివంటిది. ఆంధ్రులిది చదివినకొలఁది యింకను దీని ప్రాముఖ్యము తేటపడును.

పండితయ్యనుగూర్చి విశేషములు పాలుకురికి సోమన్న పండితారాధ్యచరిత్రమున నిట్లున్నాసెను. చదువువారికి మనోహరముగ నుండున ట్లాతని ద్విపదలే యుదాహరించెదను.

శ్రీశైవసమయదేశకచక్రవర్తి । పాశవిమోచనపటుకళామూర్తి
శుంభద్ధిగంతవిశ్రుతసితకీర్తి । శాంభవదీక్షాభిజాతానువర్తి
ఉత్తమోత్తముఁడు సంయుతవీరభక్తి । వృత్తచిత్తుఁడు చతుర్వేదార్థవేత్త
గహనసంస్కృతి శిక్షఖండనహేతు । మహితపంచాక్షరీమంత్రసిద్ధుండు
వేదాగమపురాణ విహితశాస్త్రోప । పాదితరుద్రాక్షభసితభూషణుఁడు
యమనియమాది వ్రితాచారసార । శమదమోత్కృష్టనిష్ఠాగరిష్ఠుండు
నంతర్బహిర్ధ్యానయజనవంతుం డ । వాంతరయ్యయనంగ హరగణాధ్యుండు
నాదిశిష్యుండు దుర్వారసంసార । దూరవీరవ్రతోద్ధురవర్తనుండు
శైవధర్మోత్తమాచార్యుండు నత స । ద్దైవంబునద్వైత తత్త్వాతత్పరుఁడు
న్యాయవైశేషికోదాత్తశాస్త్రోప । పాయదర్శన పరిపాలనక్షముఁడు
స్వకృతావలోకనోత్సారితశిష్య । నికరమలత్రయనిరసితేంద్రియుఁడు
తంత్రాధిగతవీరతంత్రస్వతంత్రి । మంత్రాధిపుతరాజమంత్రసిద్ధుండు
వేద వేదాంత వివిధపురాణోప । పాదితకేవలభక్తివర్ధనుఁడు
పండితనుతపాదపద్మ్మఁడు సుకవి । మండలవిబుధ సమాజ పూజితుఁడు
నారూఢకీర్తిశుఁడగు కోటిపల్లి । యారాధ్యుఁడనఁగలోకారాధ్యమూర్తి
యసమతదివ్యలోకారాధ్యశిష్య । విసరాగ్రగణ్యుండు వీరవ్రితుండు
చనుసరుదోర్వినాత్రసంశయోయనఁగ । జనియించినట్టి సాక్షాదుగ్రమూర్తి
పశుయోగవాదాది పరవాదివిసర । విశసనపరిత్యక్తవీరభదుగ్రిండు
దండితాఘుఁడు జగత్పావనకార । ణుండు విశ్రుత జగన్నుతసితకీర్తి
అధికశాపానుగ్రిహ సమగ్రిబలస । మధిగత దివ్య పంచాక్షరీవేత్త
వావధూకానీక వాగ్బంధనకిగ్రి । యావిశారదుఁడు లోకారాధ్యమూర్తి
పరగిశైవేదశ పరిత్యయోయనఁగఁ । బరువడిజను దశపరిత్యయాన్వితుఁడు
ధన్యుండు దేశికోత్తముఁడు లోకైక । మాన్యుండు పండితమల్లికార్జునుఁడు॥

— పుట 7 పం॥ ఆరాధ్యచరిత్ర.

* * * *

"అలరుచు నసమలోకారాధ్యమూర్తి । అతులశాపానుగ్రహసమగ్రకీర్తి
యతిచక్రివర్తి నిరస్తాఖిలార్తి । పండితేందుర్మిండు శుంభన్మహాభక్త
సముదాయ శ్రీపాదజలజాత్ముఁడగుచు॥" 269 పం॥ ఆ॥ చరిత్రము.

---

## పాలుకురికి సోమనాథుఁడు

ఇతఁడు బసవన్న స్థాపించి, పండితారాధ్యులు సంస్కరించిన వీరశైవమతమున కుద్ధారకుఁడు, ప్రచారకుఁడు నగు మహాకవి యని చెప్పవచ్చును. శైవమతవ్యాప్తి కాదిని శైవులు జైనులఁ జూచి దేశభాషలలో నెక్కుడువాఙ్మయమును సులభకావ్యములుగ రచియించినారు. మతవ్యాప్తికీతని సులభవాఙ్మయ మాంధ్ర కర్ణాటక దేశములయం దొనర్చిన కార్య మనుభవమైనది. సులభవాఙ్మయముచేఁ బ్రజాహృదయము నెట్లుమార్పనగునో చూపుట కీతని చరిత్రమునే చూపవచ్చును.

ఇతఁడు కర్ణాటాంధ్రభాషలయందును, సంస్కృతము నందును గూడ ననేకగ్రంథములను రచియించియున్నాఁడు. ఇతఁ డష్టభాషాకవియని బిరుదముకలవాఁడు. కవులచరిత్రము నూతనముద్రణమునం దీతని గ్రంథములపట్టికను గూర్చి యిట్లు వ్రాసియున్నారు.

"పాలుకురికి సోమనార్యుఁడు బసవపురాణము, పండితారాధ్యచరిత్రము, అనుభవసారము, చతుర్వేదసారసూక్తులు, సోమనాథభాష్యము, రుద్రభాష్యము, బసవరగడ, గంగోత్పత్తిరగడ, సద్గురురగడ, చెన్నమల్లుసీసములు, నమస్కారగద్యము, వృషాధిపశతకము మొదలయిన గ్రంథములు రచియించినట్లు బసవపురాణకావ్యమునం దీక్రిందిపద్యమునఁ జెప్పఁబడినది.

సీ॥ బసవపురాణంబు ♦ పండితారాధ్యుల
చరితంబు ననుభవ ♦ సారమును చ
తుర్వేదసారసూ ♦ క్తులు సోమనాథభా
ష్యంబు శ్రీరుద్రభా ♦ ష్యంబు బసవ
రగడ గంగోత్పత్తి ♦ రగడ శ్రీబసవాఢ్య
రగడయు సద్గురు ♦ రగడ చెన్న
మల్లుసీసములు న ♦ మస్కారగద్య వృ
షాధిపశతకంబు ♦ నక్షరాంక
గీ॥ గద్య పద్యము ల్పంచప్ర ♦ కారగద్య
యష్టకము, పంచకము నుదా ♦ హరణయుగ్మ
మాదియగు కృతు ల్భక్తిహి ♦ తార్థబుద్ధిఁ
జెప్పె నవి భక్తసభలలోఁ ♦ జెల్లుచుండు॥

ఈ కవిగ్రంథములలో బసవపురాణము, పండితారాధ్యచరిత్రము, అనుభవసారము— తెలుఁగు; అన్యవాదకోలాహలము, బసవనపంచగద్య, సోమనాథభాష్యము, —సంస్కృతము, తక్కినవి కన్నడము"

(223 పుట, నూతనముద్రణము, ఆంధ్రకవులచరిత్రము.)

సోమనాథుని పైగ్రంథములలో నే నెఱిఁగియున్నంత వఱ కీక్రింది గ్రంథములు మన కిప్పుడు లభ్యము లగుచున్నని. కవులచరిత్రలోని భాషావిభాగము సరియైనది కాదు.

1 బసవపురాణము (ద్విపద) తెలుఁగు ముద్రితము.
2 సోమనాథభాష్యము సంస్కృతము ,,
3 అనుభవసారము (పద్యము) తెలుఁగు ,,
4 పండితారాధ్యచరిత్రము (ద్విప) ,, ,,
5 చతుర్వేదసారము (పద్యము) ,, ,,
6 వృషాధిపశతకము ,, ,, ,,

ఇంతవఱ కీగ్రంథము లన్నియు రాజమహేంద్రివర మున భాండాగారమున నున్నవి.

7 చెన్నమల్లు సీసములు ,, ,, ,,

| ఈగ్రంథములు నేను చూడలేదు.
| ఇంకను గొన్నికన్నడగ్రంథములు
| ద్రావిసినల్లు కన్నడకవిచరిత్రమునం
| దున్నది. ఈవ్యాసాంతమున ను
| ద్ధృతమైన భాగమును జూడుఁడు.
| అందుఁ గన్నడగ్రంథముల వివర
| ములు తెలియఁగలవు. సోమనా
| థుని గ్రంథములు కొన్ని కన్నడ
| మునను, సంస్కృతమునను గూడఁ
| జిక్కుచుండవచ్చును. ఈతని బసవ
| పురాణమే కర్ణాటక బసవపురా
| ణము ద్రావిసిన భీమకవికి మాతృక.

8 రుద్రభాష్యము
9 బసవరగడ
10 గంగోత్పత్తిరగడ
11 శ్రీబసవాధ్యరగడ
12 నమస్కారగద్య
13 అక్షరాంకగద్య
14 సదురురగడ
15 పంచప్రకారగద్య

పాలుకురికి సోమునిచే ప్రథమప్రతాపరుద్రుని కాల మువాఁడని కవులచరిత్రమునందు వివరముగఁ జర్చించి

యున్నవిషయ మగుట నిందుఁ దిరిగి చర్చింపలేదు. 1222 లో నున్న సోమరాజు తన యుద్భటకావ్యములోఁ బాలుకురికి సోమన్నను బొగడియుంట దీనికిఁ జర్చయవసరము లేదు.

ఇవిగాక యీతఁడు కర్ణాటకభాషయందు సోమేశ్వర శతకాదులు వ్రాసినట్లు తెలియుచున్నది. కొందఱు పరిశోధకులు సోమేశ్వరశతకము పులిగిరి సోమన్నకృత మనుచున్నారు.* పైపద్యములోఁగూడ నీ సోమనాథశతకము పాల్కు

---

* "Palukuriki Soma (C 1195) was a learned scholar born at Palkuriki in the Godaveri District. After defeating in controversy the Vyshnava Sastris there, he removed to Kalleya in the Kanarese country. He wrote more especially in Sanskrit and Telugu. A Telugu Basavapurana by him is said to have formed the basis of Bhima Kavi's Basavapurana. Among his Kanarese Works there is said to have been a Sataka, and some have identified this with the wellknown and widely read Someswara Sataka, an attractive cento of verses on moral subjects. This work is however so loose and faulty, in grammar and style that Mr. Narasimha Chariar thinks it could not have been written by one who, like Palkuriki Soma, was acquainted with Sanskrit. He also points out that Lingayats themselves do not include it in the list of writings by Palukuriki

రికి సోమన్నకృత మని చెప్పియుండలేదు. ఐనను కన్నడసోమ నాథశతకమునుండి రెండుపద్యములఁ జూపెదను. ఇవి కన్నడపద్యసారమునుండి గ్రహించితిని. ఈ విషయము (23-6-1917) లో నేను కృష్ణాపత్రికలోఁ బ్రకటించియుంటిని.

మ॥ "రవి యాకాశకె భూషణం రజనిగం చంద్రం మహాభూషణమ్
కువడం పంశకె భూషణం సరసి గంభోజాళి గెవభూషణమ్.
హవి యజ్ఞాళిగె భూషణం సతిగె పాతివ్రత్యవే భూషణమ్
కవి యష్టానకె భూషణం హరహరా! శ్రీచెన్నసోమేశ్వరా॥

మ॥ చెరిపారణ్యక పక్షిగొంమ తరుగొడ్రాగల్ ఫలంతీవిదా
మరగళ్ పుట్టవె పుష్పమొందు బళలల్ భృంగక్కు పూవిల్లవే
దురుళన్ సత్కాని గోర్వగర్వీపుసియం తాంపేళ్ దొడెం లోభదిం
ధరయున్ దాతరు పుట్టరే హరహరా! శ్రీ చెన్నసోమేశ్వరా॥

ఇందు మొదటి పద్యమున కర్థము :—

"ఆకాశమునకు రవి భూషణము, రాత్రికిఁ జంద్రుఁడు భూషణము, వంశమునకు పుత్రుఁడు భూషణము, కాసారమునకుఁ బద్మములు భూషణము, యజ్ఞమునకు నేయి భూషణము. సతికిఁ బాతివ్రత్యము భూషణము, ఆస్థానమునకుఁ గవి భూషణముకదా. హర హరా! శ్రీ చెన్నసోమేశ్వరా!"

---

Soma. Besides which, the author never calls himself Palukurike Soma, but implies that he belonged to Puligire (Lakshmiswer). The date of Puligire Soma is not certainly known, but he may have belonged to this period." - p. 44 Rice's Kan. Lit.

ఈతఁడు కవియగుటయేగాక గొప్పపండితుఁ డని సోమనాథభాష్యము సాక్ష్య మీయఁగలదు. ఇతని భక్తులగు పిడుపర్తి సోమనాథుఁడు బసవపురాణపద్యకావ్యమును మఱి యొకకవి యన్యనాదకోలాహలమును సోమనాథుని సేవ కృతుల నిచ్చిరి. పిడుపర్తి బసవకవి తన ప్రభులింగలీలపద్యకావ్యము గద్యలో "ఇది శ్రీమత్పాలుకురికి సోమేశ్వరవరప్రసాదలబ్ధకవితాచాతుర్యఁ" డనని వాగ్రిసికొని భక్తినిఁ జూపియున్నాఁడు. అనేక శైవకవు లీతని దైవమువలె నారాధించి కావ్యాదినిఁ బ్రశంసించియున్నారు.

ఇతఁడు భృంగిరిటగోత్రజుఁడు. జంగమలింగార్చనా విశారదుఁడు. సంగీతశాస్త్రపారంగతుఁడు. యతీశ్వరుఁడు, శైవదేశికుఁడు, వేదవేదాంగవేత్త, వేదభాష్యకారుఁడు, అతిదయాంతఃకరణుఁడు, మంచితార్కికుఁడు, అతివిరాగసంపన్నుఁడు. ఆ కాలమునందు రాజులను మంత్రులను తనవాక్కుచేతను, యుక్తిచేతను మెప్పించి దాసులనుగా, శిష్యులనుగాఁ జేసికొనినవాఁడు. శైవమతము నిరంకుశగమనము నొందున ట్లొనర్చినవాఁడు. మంచివిజ్ఞానశాలి. అభినవవ్యాసుఁ డని శిష్యాళిచేఁ బొగడ్తఁ గన్నవాఁడు. మిక్కిలి మేధావంతుఁడై యనేక శిష్యపరివృతుఁడై యుండువాఁడు. ద్వైతాద్వైత సిద్ధాంతములఁ జర్చించుటలో మంచి పరివేశము కలవాఁడు. ఈ విశేషణము లన్నియుఁ బిడుపర్తి సోమనాథుఁడు వ్రాసిన బసవపురాణ, చంపూకావ్యము నందలి యాశ్వాసాంతపద్య

ములఁ జదివినవారి కతిశయోక్తులు కావని తెలియఁగలఁగు. బసవన్న చారిత్రకయుగము నందలి మహావీరుఁడు. అతని చారిత్రమునకు దివ్యతేజస్సు కల్పించి సోమనాథుఁడు వీర పురుషారాధన మొనర్చి వీరశైవమతమును ప్రజ్వలింపఁజేసి మతముతో దేశ, శైవభక్తులఁ గలిపిన గొప్పరాజకీయ పరిజ్ఞాతయనియు, మహాపురుషుఁడనియుఁ జెప్పవచ్చును. అతని మతసిద్ధాంతము లప్పటి దేశ, రాజకీయముల ననుసరించియు, శైవమత ప్రాబల్యానుసారముగను, అతనిబుద్ధికిఁ దోఁచినట్లు సంస్కరణములఁ గోరి, పక్షపాతాభావములు వ్యాప్తి నొందుటకు వలసిన వాఙ్మయమును దాటియాకులపై వ్రాసి, స్వయముగఁ జదివి, శిష్యులఁ ప్రయోగించేసి, రాజులను, మంత్రులను స్వాధీనము చేసికొని, దేశసంచార మొనరించి, యన్యభాషలనేర్చి, యందుఁ గావ్యము లల్లి. వీరశైవముచే దేశమునుద్ధరింపఁ దలపెట్టిన గొప్పనాయకుఁడు. యతీశ్వరుఁడై సర్వసుఖముల వర్జించి పాలుకురికి సోమనాథుఁ డొనర్చినపని యనన్యసామాన్యము. దాని మంచిచెడ్డలు, ఫలితమును విమర్శించుపని దేశీయచరిత్రకారునిది. కావున దేశజులు మన సోమనాథుని కవిగనేకాక యింక ననేకవిధములఁ బూజింపవలసినట్లు తోఁచక మానదు.

ఇతనిచరిత్ర మింకను దెలియఁగోరువారి కనువుగ చంపూబసవపురాణము కృతి నిచ్చుచు పిడుపర్తి సోమనాథుఁడు వ్రాసిన యీతని చరిత్రము చదువుకొనుఁడు.

వీరశైవులలో నీతని ద్వైవమువలె నారాధింతురు. ఈతని ద్విపదకావ్యములలోని మతాభిప్రాయముల నట్టుంచి చూచిన నీతఁడు నాడిన శబ్దజాలము, శైలీపరిపాహము, వాడుకభాషానిరంకుశత్వమును భాషాభిమానులు వేనోళ్ళఁ బొగడుచుందురు.

బసవపురాణపద్యకావ్యమునందు సోమనాథుని చరిత్రమును కృతిపతి వర్ణనగా నొనరించియుండెనుగదా! వీరశైవదీక్షాబోధ రచియించిన పిడపర్తి బసవన యిట్లు సోమని, పండితయ్యను బొగడియున్నాఁడు.

"సవిశేషశివతత్త్వసారాదికృతుల । శివభక్తి నిష్ఠించి సృష్టికిద్దిష్ట
ముగ నిల్వ్యాగన్నులు ముక్కంటిచేత । దగఁ బడసిన పండితస్వామిఁ గొలిచి
బసవపురాణాదిబహుకృతు లొజ్జెప్పి । వసుమతి వీరశైవముఁ బ్రతిష్ఠించి
సకలమాహేశపరిసన్నుతఁ గన్న । సుకృతాత్మఁ బాల్కుర్కి సోమేశుఁ బొగడి
కావ్యము నొజ్జెప్పి శంకరు కృపఁగన్న । భవ్యుల శివకవిప్రవరులఁ దలఁచి."

ఇతఁడు ప్రభులింగలీలలు పద్యకావ్యముగ వ్రాసిన బసవనకుఁ బూర్వుఁడు. ఈ బసవన తనకావ్యము భరద్వాజగోత్రుఁడు, శైవభక్తుడుఁ, వీరభూపాలునికొడుకగు తిమ్మనృపాలునిపుత్రుఁడగు వీరభూపాలునకు గృతి నిచ్చెను. ఈ కవికొడుకే సోమనాథుఁడు. బసవపురాణము పద్యకావ్యముగ వ్రాయుటయేగాక పరిభులింగలీలలు కర్ణాటకమునుండి ద్విపదగా భాషాంతరీకరించినాఁడు.

ఈతఁడు శైవబ్రాహ్మణుఁడు. మొదట నారాధ్యుఁడుగా నుండి యుత్తరవయస్సున కేవలజంగముగా మాఱి సిద్ధిపొందినట్లును, జీవించి యుండఁగనే సమాధి ప్రవేశించి యదృశ్యుఁడైనట్లును భక్తులు ప్రవాసియుండిరి. ఈతఁడు సంస్కృతాంధ్రకర్ణాటకభాషలలోనేగాక మఱి రొన్నిభాషలలోఁగూడ పద్యములను వ్రాసెను.

ఈతని వంశమునుగూర్చి యిదివఱ కనేక వివాదములున్నవి. ఈ క్రిందివాక్యములవలన నీతని తలిదండ్రులనామములే యిదివఱకు సుస్పష్టముగఁ దేలలేదని తెలియఁగలదు.

(1) అనుభవసారమం దిట్లున్నది.

క. భృంగిరిటగోత్రుఁడను గురు । లింగ తనూజుండ శివకులీనుండ దుర్వ్యా
సంగవివర్జితుఁడ..... । జంగమలింగప్రసాద సత్పాత్రిణుఁడన్॥

ఇందువలనఁ దనగోత్రము భృంగిరిటిగోత్ర మని, గురులింగపుత్రు డని, శివకులమువాఁడని చెప్పుకొనినట్లు కనఁబడును. కాని బ్రాహ్మణులలో నిట్టి గోత్రసూత్రములు, కులములు లేవు. అందువలన నిందు సోమన్న తాను శివపుత్రుఁడ, శివగోత్రమువాఁడ, శివకులీనుఁడ, నని చెప్పిన భక్తివాక్యములుగా వీనినిఁ దలంపవలసియున్నది. ఏమనఁగా?

(2) పండితారాధ్యచరిత్రమునం దిట్లు చెప్పుకొనెనని కవులచరిత్రము నూతనముద్రణము 221 పుటలోనున్నది.

"శ్లో॥ గురులింగార్యస్య దయాహస్తగర్భ సముద్భవః
బసవేశస్య తనయః బసవేశ్వర గోత్రికః
శ్రీమత్పాల్కు-రికి సోమేశనామాహం సర్వవిత్తమః
పండితారాధ్యచరితాలంకృతాం కృషిమారభే
తతశ్చిణు నతామాత్య సూరనామాత్య శేఖర॥"

ఇందు దాను గురులింగార్యనిచ్చాత్రుఁడని, బసవేశపు త్రిఁడనని చెప్పుకొనినట్లు శ్రీపంతులుగారు భావించి మొదటి కులగోత్ర వివరణమునకు భారతపద్యము నుదాహరించి గురువును జనకునిగాఁ గవి చెప్పఁజూచె నని సమర్థింపఁ బోయిరి. కాని యిందును సోమన్న తనకులగోత్రముల సరిగఁ జెప్పలేదు. బసవకులము, బసవగోత్రము ననియే భక్త్యావాక్యము లనుచున్నట్లు ఛాందసమే కనఁబడుచున్నది. సత్యముకాదు. ఏమనఁగా? కొన్ని పండితారాధ్యచరిత్రముల ప్రతులయందీతఁడు *వీరపోచేశ్వరునికొడుకు నని చెప్పుకొనెను. అదియుఁగాక.

(3) పాలుకురికి సోమన్న తన బసవపురాణమును గర్ణాటకమునందలి గొబ్బూబ్బరగ్రహార జనోత్తముఁడగు గొబ్బూబ్బరి సంగనామాత్యునకుఁ గృతి యిచ్చుచు నందుఁ దనకులము విషయ మిట్లు చెప్పుకొనెను.

---

* ఆంధ్రులచరిత్రములో శ్రీవీరభద్రరావుపంతులు గారు కృతిపతి వివరములు కవి కఁటఁగట్టిరి. సోమన్న వీరపోచేశ్వరుని కొడుకనిలేదు. కృతిపతి తండ్రి వీరపోలేశ్వరుఁడు.

"ధరనుమామాతా పితారుద్రియనఁగ । బరగువేదోక్తి నీశ్వరకులజుండ
శరణగణాశ్రియసకలస్వరూప । గురులింగవరకరోదరజనితుండ
భక్తకారుణ్యాభిషిక్తుఁడఁ బాశ । ముక్తుండఁ కేవలభక్తిగోత్రిందు
భాగ్రిజిష్ణుఁడగువిష్ణురామదేవుండు । తేజిష్ణువగు శ్రియాదేవియమ్మ యును
గారవింపఁగ నొప్ప గాదిలిసుతుఁడ । వీరమాహేశ్వరాచారవర్తుండ
ఖ్యాతిచేసద్భక్తిగల కట్టకూరి । పోతిదేవునిపదాంబుజషట్పదుండ
సుకృతాత్ముఁడగు కర్ణాలముని శ్వేశు । పరికటవరపరిసాదకవిత్వయుతుఁడ
వడగాము రామేశు వరశిష్యుఁ డనఁగఁ । బడు చెన్న రామునిప్రాణ సఖుండ
సంభావితుఁడ భవిజనసమాచరణ । సంభాషణాది సంసర్గదూరగుఁడ
నలిబాల్కరికి సోమనాథుఁ డనంగ । వెలసినవాఁడ నిర్మలచరిత్రిండ"
(బసవపురాణము. పుట 3)

ఇందువలన నీతఁడు శ్రియాదేవి, రామదేవుల పుత్రుఁడనియు, కట్టకూరి పోతిదేవుని భక్తుఁడనియు, వడిగాము రామేశు శిష్యుఁడగు చెన్నరాముని సఖుఁడనియుఁ దెలియుచున్నది. పండితారాధ్యచరిత్రమునం దిట్లు చెప్పుకొనెను.

"ధర నుమామాతాపితారుద్ర యనఁగ । వరపురాణోక్తి నీశ్వరకులజుండ
పే రెన్నఁబడిన శ్రీ బెలిదేవ వేమ । నారాధ్యులను పరమారాధ్యదేవు
మనుమనిశిష్యుండ మద్గురులింగ । ఘనకరుణాహస్తగర్భసంభవుఁడ
మును బసవపురాణమున నెన్నఁబడిన । పెనుపారుభక్తుల పెంపుడుకొడుక
బసవపురాణప్రబంధమన్ పేర । బసవపురాణి యన్ పటిగలవాఁడ
బసవనిపుత్రుఁడ బసవగోత్రుండ **** బసవన్న యిబుబుట్టు బానిసెకొడుక
** మసలక మాచెన్నమల్లికార్జునుని । బసవనామం బిడి భక్తి పెక్కువను**
శుద్ధభక్తస్థల శ్రుతిమతాచార । సిద్ధవీరవ్రత శీలాన్వితుండ
నలిబాల్కరికి సోమనాథుఁ డనంగ । వెలయువాఁడను చతుర్వేదపారగుఁడ॥

* * * *

పండితారాధ్యచరిత్రము తన ముద్దుమఱఁదియు, నెచ్చెలికాఁడును, సాహిత్యపరుడును, బసవభక్తుఁడును, వీర

తే॥ నతని నుతియింప నాఁబోఁటి కలవి యగునె
జైనమస్తక విన్యస్త శాంతశూల
కలిత బిజ్జలతలగుండు గండిబిరుద
శోభితుఁడు పాల్కు-రికి సోమనాభిధుండు॥

పాలుకురికి సోమన్న గురువు విశ్వనాథుఁ డనుటకు సాక్ష్యము.

క. ఆతఁడు గురువరకరసం ♦ జాతుండై విశ్వనాథు సన్నిధిఁ గవితా
చాతురి యెటేంగి బసవ ♦ ప్రేతిగ రచియించి నట్టిక్రియ లెవ్వియనన్॥ 126

ఓరుగల్లులో బసవపురాణపఠనము నాక్షేపించినవారిని జయించి, శిష్యులకు డొంకిప జ్జగ్రహార మిప్పించి తాను కన్నడమునకు పోయినట్లు బసవపురాణమునందే యున్నది. ఈతఁడు గంగ గోదావరి చెంగటనున్న పాల్కు-రికిలో సమాధి రచించుకొని సిద్ధినొందెను. ఇతఁడు యతి (1. 79.) నవ్య వ్యాసుఁడు (1. 186.) ఇతఁడు తన గ్రంథమున 'ఆతత బసవ పురాతన భక్త్యగీతార్థసమితియె మాత్మక గాఁగ' బసవపురా ణము వ్రాసితి నని కృత్యాదినిఁ జెప్పుకొనెను.

పాలుకురికి సోమనాథుని గ్రంథములలో నత్యద్భుత మైన విషయము లున్నవి. మతవిషయము లక్ష్యలేనివారికి దేశ, భాషా, నాజ్ఞాయ, సాంఘిక, రాజకీయ విషయము లెన్నియో తెలిసికొన వీలగుచున్నది. కాని యీతని కావ్యము లింతవఱ కంతగాఁ జదివిన పరిశోధకులు కనఁబడరు. బసవ పురాణకృతిపతి యగు గొబ్బూరి సంగనామాత్యుని గూర్చి కాని, అనుభవసారకృతిపతి యగు గోపగి నారయాభ్యా

(త్రిపురారి)ని గూర్చికాని మనకు వివరములు తెలిపినవారు లేరు. పాలుకురికి సోమనాథుని గురువు విశ్వేశుఁడని సోమన్నయే వ్రాసిన యీ క్రింది పద్యభాగముల వలనఁ గూడ దెలియఁగలదు.

ఈ విశ్వేశుఁడే బెలిదేవి వేమనారాధ్యుల మనుమఁడై యుండును.

"కుశలున్ విశ్వేశు విమలగురుహరు శరణున్" 1

అనుభవసారము.

"విమలచిత్రపూర్తి విశ్వేశువరమూర్తి, వినయవర్తి భువనద వినుతకీర్తి
విభు కరస్థలంబు విశ్వేశుకారుణ్య, జనిత వినుత కావ్య శక్తియుతుఁడు"
"చరలింగ ఘనకరస్థలి విశ్వనాథ" 2

అనుభవసారము.

వరకృపాంచిత కవిత్వ స్ఫూర్తిఁ బేర్చి" 3

బసవపురాణము గద్య.

ఈ నడుమ ననేక వివాదములకుఁ గారణమైన "రేవఁడు" శబ్ద మీ విధముగ ననుభవసారమునం దున్నది.

క. వంటని దుర్వ్యసనంబుల ♦ పెంటకుఁ గా కీశుభక్తి వెరవునకుంగా
కుంటఁ జెడు భక్తివాసన ♦ చెంటికి నెడతాకి చెడ్డ రేవనిభంగిన్.

ఈ సామెతనే తరువాత వారనుకరించినట్లు తోఁచుచున్నది.

సుమతిశతకమున కనుకరణమో, లేదా యీతనినే సుమతి శతకకర్త యనుకరించెనో చెప్పలేము కాని యట్టి భాగము లీతని గ్రంథముల నున్నవి.

దిశాభరణాంకా (12) పరపక్షభైరవా (13) నన్ననగంథవా రణా (14) వివేకభూషణా (15) రాజరాజమనోజా (16)కొమ రురభీమ. ఇందుఁ గొన్ని కేవల గుణవాచకములు, బిరుదులు నైయున్నవి. ఇవియన్నియుఁ గవిపరముగఁ జెప్పుకొనినవే! కొంద ఱివి పరులను సంబోధించె ననవచ్చును గాని కవి కొన్ని తన్ను, కొన్ని యితరులను సంబోధించి గ్రంథము వ్రాయువాడుక లేదు. అట్టి సంప్రదాయము మృగ్యము. ఈ బిరుదులలోఁ గీర్తినారాయణాదు లొరయూరుపురాధీశు లగు చోడవంశజుల కున్నట్లు నిదర్శనము లున్నవి. ఈ విష్ణుభక్తుఁ డగు కవి, శివభక్తుఁడగు కుమారసంభవకర్తకాఁడు. వీరిరు వురు చోడులు, సూర్యవంశజులు. సుమతిశతకము వ్రాసితి నని బద్దెన చెప్పినట్లు మానవల్లిరామకృష్ణకవిగా రుదాహ రించిన పద్యములో "శ్రీవిభుఁడ" నను పదము రాజుపరముగ నర్థము చెప్పవచ్చును గాని "లక్ష్మీవల్లభపదపద్మారాధకుఁ" డగు కవి యిట్లు "లక్ష్మికి మగఁడ" నని స్ఫురించునట్లు వ్రాసి కొనునా?

రుద్రదేవుఁడు వ్రాసిన నీతిసారమునందు బద్దెన పద్యము లుండుటచే బద్దెన క్రీ॥ శ॥ 1150 లో నున్న రుద్రదేవునకుఁ బూర్వుఁ డనుచున్నారు. భువనైకమల్లునికి సామంతుఁడగు భద్రభూపాలుఁడు (బద్దెన?) 12 వ శతాబ్దమువాఁడని శ్రీచిలు కూరి వీరభద్రావుపంతులుగారు రాంధ్రులచరిత్రమున వ్రాసిరి. కాకతీయరుద్రమదేవి సామంతుఁడుగా క్రీ॥శ॥ 1261 సం॥ర

మునఁ జిన్న రాజ్యమును బాలించిన బద్దెన యంతపూర్వుఁడు కాఁడని శ్రీజయంతి రామయ్యపంతులుగారు వ్రాసిరి. వీరు న్యాయలు పట్టిక నమసరించి మూలము తెప్పించి ప్రకటించిన శాసనములో నున్న "వీరనారాయణచోడబద్దిగదేవ రాజు" మన బద్దెన యని శ్రీరామయ్యపంతులుగారి యూహ. బద్దెన గ్రంథమునందున్న 16 బిరుదులలో నొక్కటియైన శాసనమునఁ గనఁబడదు. కేవలము బద్దెన నామమునుబట్టియే కాలనిర్ణయము చేయవలసినచో శక్తివర్మశాసనము నందొక బద్దెన కలఁడు. కావున నీతనికాలము సందేహముగనే యున్నది. "శ్రీవిభుఁడ"అను పద్యము బద్దెనదేయైనచో నట్టి శతకము మఱియొకటి యుండునా? సుమతిశతకపు ప్రాఁతప్రతుల నింకను బరిశీలింపవలసియున్నది.

సుమతిశతక మాబాలగోపాలమునకుఁ బఠనీయమై చిరకాలమునుండి యాంధ్రదేశమున రాజ్యము చేయుచున్నది. ముద్రణ మారంభమైనది మొద లాంధ్రమున నిది యెన్ని వేలప్రతు లందినదో చెప్పుటకు వీలులేదు. ఇంతప్రచారము గల యీశతకకర్తృత్వ మింతవఱకు మనకుఁ దెలియదు. పోనిం డిది యేకాలమునందుఁ బుట్టినదో కూడఁ దెలియదు. కొన్ని లక్షణగ్రంథములలో సుమతిశతకము భీమకవికృత మని యుదాహరణము లిచ్చిరి. అట్లుదాహరించిన పద్యము లొకటి రెండు నేను పోల్చిచూడఁగా నా కవి ప్రస్తుత సుమతిశతకమునందుఁ గాన్పింపలేదు. ఒకటి చూపెదను.

"క. కాదన్న వాఁడె కరణము
వా దడచినవాఁడె పేడి వసుధేశుకడన్
లే దన్న వాఁడె చనవరి
గాథలు పెక్కాఁడువాఁడె కావ్యఁడు సుమతీ॥"

ఈ లక్షణగ్రంథ మెప్పటిదో తెలియదు. కాని యీ పద్యము భీమన్నగారి సుమతిశతకము లోని దని "దథ" లకుఁ బ్రాసమైత్రికలదని చూపుట కీయఁబడినది. (పరిషత్పత్రిక సంపుటము 6, పుట 456 చూడుడు) ఈ పద్యము ప్రస్తుత సుమతిశతకమున లేదు. ఈ భీమన్నగారినే వేములవాడ భీమకవి యని మనవా రీ శతకకర్తృత్వ మాతని దని యుండి యుండవచ్చును. ఈతఁ డే భీమన్నయైనను సుమతిశతక మితనిది వేఱని తోఁచుచున్నది.

సుమతి యను జైనముని యొకఁడు కలఁడు. "వేమా!" యని "కవిచౌడప్పా!" యని తమకుఁ దాము సంబోధించు కొను కవులవలె 'సుమతి' యను జైనముని దీనిని రచించి యుండు నేమో యని యొకప్పుడు నేను సందేహించితిని. కాని యది సత్యమైనట్లు నిదర్శనములు లేవు.

ఇట్లు భీమన్న, జైనమునికర్తృత్వము లీ సుమతిశతక మునుండి తొలఁగిపోఁగా నిఁక నిది కర్త లేని శతక మనవలసి వచ్చుచున్నది. ఇట్లుండగా నీ నడుమ శ్రీ మానవల్లి రామ కృష్ణకవిగారు తాము వెలువరించిన నీతిశాస్త్రముక్తావళి (?) లో నీక్రింది పద్యమును బ్రికటించిరి. ఈ పద్యమైన వాఁడి

దొరకిన యీగ్రంథము పత్రు లైదారింట నొక దానియందు మాత్ర మున్నదట. పద్యము వినుడు.

"క. శ్రీవిభుఁడ గర్వితారి
క్ష్మావరదశనోపలబ్ధ జయలక్ష్మీ సం
భావితుఁడ సుమతిశతకముఁ
గావించిన ప్రోడఁ గార్యకమలాసనుఁడన్"

ఈ నీతిశాస్త్రముక్తావళియే "నీతిసారముక్తావళి" యని ఇంకొక ప్రతిలోనుంట నిది యాంధ్రపరిశోధకమహామండలి వారు ప్రకటించియున్నారు. శ్రీకవిగారి గ్రంథమునందుఁ బ్రకరణవిభాగము లేదు. పాఠములు మాటీయున్నవి. ఆ రెండు గ్రంథములు పోల్చిచూచినవారికి వివరములు తెలియఁగలవు. ఈ గ్రంథమును వ్రాసినవాఁడు 'బద్దెన' యను చోడుఁడు. ఇతఁడు నన్నెచోడుడని నామాంతరము వాడుకొనెను. ఇదిగాక పెక్కుబిరుదులు కలరాజు, సూర్యవంశజుఁడు, కుమారసంభవము వ్రాసిన నన్నెచోడుఁ డీతఁడు కాఁడు. అతఁడు శివభక్తుఁడు. ఇతఁడు విష్ణుభక్తుఁడు.

మాకు దొరికిన ప్రతియందు పై రామకృష్ణకవిగారి పద్యము లేదు. కావున నతఁడు సుమతిశతకము వ్రాసెనా? లేదా? యనునది పరిశీలనార్హము. రెండుగ్రంథములను దగ్గఱఁబెట్టుకొని పరిశీలించిన-చో భాషయందు, పాకమునందు, శైలియందును, మిక్కిలిగ వ్యత్యాసము కనఁబడుచున్నది.

రెండుగ్రంథములు నేకకర్తృత్వము లనుటకు వీలుకనఁ బడదు. ఐనను సుమతిశతకము బాల్యకృతమనియో, బాలు రకొఱకు కుపయోగింపవలె ననియిట్లు, సులభముగ వ్రాసెన నియో, తలంపవచ్చు ననుకొందమన్న నాసందేహమునకును బ్రత్యవాయములు లేకపోలేదు. అవి విచారించెదము గాక!

## కాలనిర్ణయము.

బద్దెన క్రీ॥ శ॥ 1070 సం॥ రము వాఁడని శ్రీ కవిగారి యభిప్రాయము. శ్రీజయంతి రామయ్యపంతులవారి యభిప్రాయానుసార మితఁడు క్రీ॥ శ॥ 1261 న నున్నవాఁడు. ఈ రెండువాదములును సందేహాస్పదములే గాని సునిశ్చితములు కావు. శ్రీరామయ్యపంతులుగారు "వీరనారాయణ చోడబద్దిగ దేవరాజులే" మన బద్దెన యందురు. అతని శాసనము ననుసరించి ఈతని కాలనిర్ణయ మొనర్చిరి. ఆతఁడు నీతఁడు నొక్కఁడే యనుట కాధారములు లేవు. ఐనను పైసంగతి విచార్యము. కేవలము నామమునుబట్టియే నిగువు నొక్కటి యనవచ్చు ననిన శక్తినర్మ ప్రభుపట్టుశాసనములో "బద్దేమశ్చ మహారాజోమద్యానో బలిజ్ఞే" యని యొక బద్దెన్నను బేరొక్కనియున్నారు. ఈ శాసనము క్రీ॥ శ॥ 1003—1015 లోనిది. ఈ బద్దెన యీతఁడేల కాఁగూడదు? మన బద్దెన "కీర్తినారాయణుఁడా!" అని సంబోధించుకొని నాఁడు కాని వీరనారాయణుఁడ నని జెప్పుకొనలేదు. కీర్తినారాయణుఁడు

దేవుఁడుకూడ నున్నట్లు తెలియుచున్నది. కావున బద్దెనకాల మింక ననిశ్చిత మనియే చెప్పవలసియున్నది.

ఇది బాలురకొఱ కుద్దేశించె ననుటకును గొన్ని యాటంకములు కనఁబడుచున్నవి. సుమతిశతకము నందలి యీకింది వాక్యములు బాలురకొఱ కుద్దేశించె ననఁ జాలదు.

(1) "పాలయలుక నాఁటి కూటమి."
(2) "చేడెల యధరామృతంబుఁ జెందని నోరున్"

పద్యసంఖ్య - 25. "కడు బలవంతుం డైనను"
,, - 38. "ఎక్కువ చదువులుచదివిన"
,, - 54. "తలమాసిన నొలుమాసిన"
,, - 95. "వెలయాలి వలనఁ గూరిమి."

మొదలగు పద్యములు బాలురకొఱ కుద్దేశించినట్లు కనఁబడదు. పైఁగా బద్దెన నీతులపద్య మొకటి యిట్లున్నది. "బాలబోధకుఁ" కావున నెద్ది బాలబోధ కని యనుమానము కలుగుచున్నది. ఈ పద్య మన్ని ప్రతులలోఁ గనఁబడదు. అర్థమును జింత్యము.

కావున శ్రీకవిగారు సుమతిశతకమును బద్దెన వాఁడె ననువాదము రెండువిధముల సందేహాస్పద మగుచున్నది. భాషయ, శైలియు, విపరీతమగు భేదమును బొందుట యొకటి, సుమతిశతక కాలనిర్ణయమును, బద్దెన కాలనిర్ణయమును సుల

భముకాకపోవుట రెండవది. ఐనను స్థూలముగ బద్దెనకాలము నిర్ణయమైనట్లే, సుమతిశతకము నందలి మాటలనుబట్టి దాని కాలనిర్ణయ మొనర్పఁ బ్రయత్నించి చూతము. వేఱాధార ములు లేనప్పు డీ కింది మార్గముకంటె నన్యము కనఁబడదు. కాలనిర్ణయమునకు వీలైన తుఱుకపదము లెవ్వియు నిందు నేఁ జూచినంతవఱకుఁ గనఁబడలేదు. ఇతర సాధనములకుఁ బ్రయత్నింతము. మనము చూడఁబోవునట్టి యూహాగములు స్థూల విభాగమునకు వీలగునా యనుసందేహముతో – నాశతోఁ – జేయుప్రయత్నములే కాని యివి సిద్ధాంతములు కాఁజాలవ నియు, సిద్ధాంతీకరింప నీవ్యాసకర్త యభిలాషము కాదనియు, సత్యనిర్ణయమున కొనర్చు సత్ప్రయత్నము లనియు సహృ దయు లెఱుఁగకపోరు. ఈ కింది వెట్టిప్రయత్నములకు నన్వ కుండుటకై యుపోద్ఘాత మవసరమైనది.

(1) శతకమునందుఁ బద్యము లక్షారాదిగ వ్రాసి యున్నాఁడు. ఇట్టినియమము శతకవాఙ్మయ మభివృద్ధి యైన పిమ్మటనైనఁ గావచ్చును. ప్రారంభమున నిందున్న నియమ మెఱుఁగక తరువాతవారు విడిచియుండవచ్చును. ఇట్టి నియ మము కనఁబడుచున్న భాస్కర, వేణుగోపాలశతకములు 15వ శతాబ్దమునకుఁ బూర్వపువైనట్లు తోఁచదు. కావున నీ నియ మమువలననే యిది ప్రాచీనశతక మనుటకు వీలులేదు. ప్రాచీ నపద్యములవలె నిందు ప్రాసలోఁగూడ నజసున్న పాటించి యున్న పద్యము లగుపడుచున్నవి. కావున నీ రెండు నియమ

మువలన నిది ప్రాచీనశతక మైనఁ గావచ్చును. ఇం దాధునిక మని చెప్పుటకు వీలైన పదజాలము లేక పోవుటకూడ దీని ప్రాచీనతకే సాయపడుచున్నది.

(2) ఇందు పెక్కుచోట్ల "ఒకయూరికి నొక కరణము" (22) "కరణము కరణము నమ్మిన" (29) " కరణము సాధ్వై యున్నను" (31) అని కరణము పదము చాలమారు లుపయోగించినాఁడు. "కరణము" సంస్కృతశబ్దము. కరిణీకములు, కరణములు నెప్పటినుండి యుండెడివారో తెలియు సాధనము లున్నచో నీశతక మప్పటికిఁ బిమ్మటి దనవచ్చును. ప్రాచీనప్రబంధములలో "గణకవిద్య" యని కరిణీకమును గూర్చి కాఁబోలు మంత్రికులమువారినిఁగూర్చి వ్రాసినట్లు కొన్నినిదర్శనములు చూపవచ్చును. కాని గణకుని కరణ మనిపిలుచుట యెప్పు డారంభమయ్యెనో తెలియదు. ఈ శతకమునందే మఱియొక చోట నీ క్రిందిపద్యమున్నది.

క. నరపతులు మేరఁ దప్పిన, దిర మొప్పఁగ విధవ యింటఁ దీర్పరి యైనన్,
గరణము వైదికుఁ డైనను, మరణాంతక మూనుగాని మానదు సుమతీ. 62

ఇట్లు వైదికుఁడు కరణ మైన మరణాంతక మగు ననుటయు, చాలపద్యములలో "కరణములను" బొగడుటయు "మంత్రి లేని మండలాధిపతి తొండము లేని యేనుఁగువంటివాఁ"డని యు - 84, "కాఁపు కొండె మయిన కరణాలకు బ్రతుకు లే" దనియు-81, "మంత్రి గలవాని రాజ్యము తంత్రము సెడకుండ

నిలుచు" ననియు - 85, నియోగులపై బ్రీతి కనఁబఱచు టయుఁ జూడ నీ శతకక ర్త మంత్రికులమువాఁడుకాని, తత్ప్రి యుఁడుకాని కావచ్చునని తోఁచుచున్నది. ఈ పై పద్యము లన్నిఁటియందును సత్యముంట నివి కేవల మితరకవికూడఁ జెప్పి యుండవచ్చును. వైదికుఁడు కరణము కారా దను నీతి సరియైనను కాకపోయినను, భావము లట్టివి గోపరాజు రామప్రధానికిఁ బిమ్మట రావలెను. రామప్రధానికథ సత్య మైనచో నాతనికాలము క్రీ॥ శ॥ 1185 అగుచున్నట్లు కొన్ని నిదర్శనములు కనఁబఱుచున్నవి. (చూడుఁడు. శ్లోకములు, చాటుపద్యమణిమంజరి ) " గోత్రశాస్త్రింబరేందూనాం సంఖ్యాబ్దేశాలివాహనే" మొదట విప్రులనుండి వేఱుపడి యాఱువేలమంది నియోగులు కరణికవృత్తిలోఁ బ్రవేశించి. నియోగిశాఖ వేఱుపడిన పిమ్మటఁ గొంతకాలమునకు. గదా వైదికుఁడు కరిణీకమునకుఁ బనికిరాఁ డనుమాట పుట్టవలసినది. కావున నీమాట వ్రాసిన సుమతిశతకము 12వ శతాబ్దము నకుఁ జాలతరువాత కావలసియున్నట్లు తోఁచుచున్నది.

(శి) ఇందు "కాఁపు" శబ్దముకూడ రెండు మూఁడు సార్లుపయోగించియున్నాఁడు. "కాఁపు" శబ్దమునకుఁ బ్రస్తు తము కేవలము "తెలఁగా" యని, శూద్రుఁడని యర్థ ముఁన్నను "కాఁపు కరణము" లని పూర్వము వాడుకలో నుండెను. అనఁగాఁ బ్రస్తుతము "మునసబు కరణము" లను నట్లే కొంతకాలమునకుఁ బూర్వము "కాఁపు కరణము"

లనుట కలదు. తుఱుక్రప్రభుత్వములో "మునసబు" అనుపదము మనకు వచ్చినది. "మున్సిఫ్" అనివాడుటయుఁ గలదు. కావునఁ దుఱుక్రప్రభుత్వమునకుఁ బూర్వము "మునసబు" పద మునకు మాఱుగా 'కాఁపు' శబ్దము వాడియుందురు. కావు ననే యీ క్రింది పామరపదమునం దాసత్యము వెల్లడియగు చున్నది. తగవులాడిన భార్య భర్త ననుచున్నది.

"కాఁపూ కరణం నాపట్టయితె? ఏలా కొడతావు కొట్టర! మగఁడ!"

ఇటులఁ గాఁపుశబ్దము గ్రామాధికారి పరమని స్పష్టము. మునసబులు కొండెకాఁడ్రయిన ననియే యీ క్రిందిపద్యము నందలి 'కాఁపు' శబ్దమున కర్థము తీయవలసినట్లు తోఁచు చున్నది.

క. పొరుగునఁ బగవా డుండిన
నిరవొందగ వ్యాప్తకాఁడె యేలిక యైనన్
ధర గాఁపు కొండె యైనను
కరణాలకు బ్రితుకు లేదు గదరా సుమతీ. 81

ఇప్పటికిని గ్రామపరిపాలనమునందు మునసబు కరణము లైకమత్యము చెడినచోఁ గరణమునకు వచ్చు కష్టములు వేఱుఁగ నిర్వచింపనక్కరలేదు. అనగా గ్రామాధికారి యగు మునసబునకు వ్యతిరేకముగఁ గరణము దుష్టుడయ్యు నేమియుఁ జేయఁజాలఁడు. పూర్వము పెత్తన దార్లను కాఁపు లుండు టయు, వారికిఁ గరణము బాసటయై, లెక్కలు వ్రాసి, సాయపడుటయు, గ్రామపాలనము సుఖముగ నుండి పరిభ

త్వము సాగుటయు మనపెద్దలు చెప్పినమరు. కావునఁ బ్రభుత్వ తము "ముససబు" పదము గ్రామాధికారికి నాడిన తుఱక ప్రభుత్వమునకుఁ బూర్వ మీశతకము వ్రాసి యుండవలసినట్లు కనఁబడుచున్నది. అనఁగా స్థూలముగ 12, 15 వ శతాబ్దముల నడుమ నిది పుట్టి యుండవచ్చును. బద్దెనకూడ 12, 13 వ శతాబ్దములవాఁడని కొంద అనుచున్నారు. కావున వ్యతిరేక నిదర్శనములు లేనంతవఱకు బద్దెన దీనికర్త యని శ్రీకవిగారి పద్యానుసారము నమ్మవలసివచ్చుచున్నది. స్థితిగతు లీవిధ ముగ సందేహాస్పదముగ నుండఁగ నీనడుమ నొక విచిత్రవిష యము కనఁబడినది. అది శ్రీకవిగారి సిద్ధాంతమును బలపఱు చునది. కావున వారివాదమును ఖండించుట కింతకంటెఁ బ్రబలవాదము మానవలసివచ్చినది. విజ్ఞులుకూడఁ బరికించె దరుగాక!

## కర్తృత్వము సరియా?

ఆంధ్రసాహిత్యపరిషత్పుస్తక భాండాగారము నె.1679 ను తాటియాకు గ్రంథములోఁ బ్రసిద్ధ మగు నీ కొంది సుమతి శతకపద్య మిట్లున్నది.

(1) సుమతిశతకమునం దున్నవిధము.

"పతికడకుఁ దన్నుఁ గూర్చిన । సతికడకును వేల్పుకడకు సద్గురుకడకున్
సుతుకడకు రిత్తచేతుల । మతిమంతులు చనరు నీతిమార్గము సుమతీ. 67

(1) పరిషత్తువారి తాటియాకుప్రతిలో నొకచోట

"సుతుకడకు తన్నుఁగూర్చిన । సతికడకును వేల్పుకడకు సద్గురుకడకున్
మతియుతులు రిత్తచేతుల । పతికడకుం బోవఁజనదు బద్దనశేంద్రా!

ప్రసిద్ధమైన సుమతిశతకపద్య మిట్లీప్రాచీనలేఖకుఁ డేల మార్చెనో - బద్దెనీతులలోవలె నీ సంబోధన ముండుటకుఁ గారణమేమో - తెలియుటలేదు. ఈ తాటియాకుల వ్రాత వలన శ్రీకవిగారేగాక సుమతిశతకము బద్దెన దనువారు ప్రాచీనులుకూడఁ గలరని నిర్ణయమై దీనివలన శ్రీకవిగారి వాదము కొంచెము బలమగుచున్నది. నే నిదివఱ కొనర్చిన వ్యతిరేకవాద మీకారణమున నిట వివరింపక మానితిని. ఇప్పటికిని చాలవఱకు సందేహముగనే యున్న యీవాదము సాధనాంతరములచేఁ దేలునని తలంచెదము.

(4) ఇంకొక పద్యమును వినుఁడు.

(1) "క. నమ్మకు సుంకరి జూవరి। నమ్మకు మగశాలివాని నటు వెలయాలిన్"
(2) "వెలయాలు సేయు బాసలు వెలయఁగ నగసాలి పొందు వెలసు చెలిమి యున్"

ఇట్లు కంసాలిని, వెలయాలిని, వెలమలను, గర్హించి యున్నాఁడు. ఈ జాతుల గర్హించిన దాని యందలి సత్యాసత్యములతోఁ బ్రస్తుతము మనకు నిమిత్తములేదు. ఒక్కరి యనుభవముచేఁగాని, యనేకుల యనుభవముచేఁ గాని యొక జాతి నొకరు గర్హించుట యేరికినిఁ దగదు. ఐనను బ్రస్తుతము మన కావిమర్శనముతో నిమిత్తములేదు.

(ఏ) కంసాలుకు 12 వశతాబ్దమునకుఁ బూర్వము గజపతి రాజ్యమున కరణములుగా నుండినట్లు గోపరాజు రామన్న కథ నుడువుచున్నది. కావునఁ గంసాలురయం దనిష్టముకూడఁ దరువాతనే కలిగినదా? ఇట్టి స్థూలసందేహములతోఁ గవికా లనిర్ణయము సూక్ష్మముగఁ గానిమాట సత్యమేకాని బుద్ధి మంతుల కిట్టి దృష్టితోఁ బరిశీలన మొనర్చినప్పుడు మంచి నిదర్శనములు పొడఁగట్టిన తెలియఁజేసి సత్యనిర్ణయమునకుఁ దోడ్పడుదు రని ప్రాసియున్నాను.

ఇతర విషయములు.

సుమతిశతకము నీతులనిధి. భాష, శైలి, పాకము, నతి మృదు మధురము లనుటకంటె నధికముగఁ జెప్పవలసినది లేదు! పద్య ము తేట తెల్లముగ నుండి, వేమన పద్యమువలె, నరఁటిపండు వలె విడిపోయి, పండిత పామరజనైకవేద్యముగ నుండును.

ఇట్టి మహాశతకమునందును స్వల్పముగ దోషములు కనఁబడుచున్నవి.

(1) అనవసర పదములు.

"గట్టిగ ద్రవ్యంబు గలుగఁ గదరా సుమతీ॥" 44

మిక్కిలి బిగువుగ నుండు సుమతిశతకములో నొక్క పదమైనఁ దీయుటకు వీలుండదు. అట్టియెడ నొకటి రెండు నెఱసు లుండిన నవి లేఖకదోషములై యుండనోపును.

(2) వ్యాకరణదోషములు.

"నాకే నరులకు రత్నము" 65

"మెచ్చునదె నేర్పు వాదుకు"

నారియే యసఁగా వనితయే యని కవి యభిప్రాయము. ఇట్టివి ప్రౌఢప్రయోగములుగ స్వీకరింపవలసినది లేనిది భాషా తత్త్వవేత్తలు నిర్ణయించెదరుగాక !

శతకమునందుఁ గవి చాలచోట్ల వేశ్యలను, స్త్రీలను గర్హించి యున్నాఁడు. వేశ్యాగర్హణ మేకాలమునందును గోరఁదగినదే కాని, "కులకాంతపై వట్టితప్పు ఘటియించిన సిరియుండ" దని మనల భయపెట్టిన యాతఁడే స్త్రీలను నమ్మ రాదని, స్త్రీలకు రహస్యములు చెప్పవలదని, కోమలికి విశ్వాసము సున్న యని చెప్పినమాటలు నవనాగరకులకుఁ గష్టముగ నుండునని తోఁచుచున్నది. ఇందలి సంసారానుభవములు, బంధుగులు, మిత్రులు, రాజులు, మంత్రులు, రసికులు, వీరికి సంబంధించి చెప్పిన విషయములు కవి లోకానుభవమును, దూరదృష్టిని మనకు నెల్లడించి కవి ప్రతిభాశాలి యని తోఁపింపఁ జేయుచున్నవి.

ఈ కవి కొన్నిపద్యములు కేవలము సంస్కృతశ్లోకముల ననుసరించి వ్రాసియున్నాఁడు. ఒండు రెండుదాహరణములు నిచ్చెదను.

(1) స్త్రీధర్మములలో "శ్లో॥ కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ" అను శ్లోకమునకుఁ దెలుఁగుసేత.

కం. పని సేయు నెడల దాసియు
ననుభవమున రంభ మంత్రి యాలోచనలం
దన భుక్తియెడలఁ దల్లియు
ననఁ దన కులకాంత యుండ నగురా సుమతీ. 68

(2) భర్తృహరి శ్లోకములకుఁ దెలుఁగు సేఁతలు.

కం. పాలను గలసిన జలమును
బాలవిధంబునఁ నె యుండుఁ బరికింపంగాఁ
బాల చవిఁ జెఱుచుఁ గావునఁ
బాలసుఁ డగు వాని పొందు వలదుర సుమతీ.॥ 75

"యద్ధాత్రానిజఫాలపట్టలిఖితమ్ స్తోకంమహాద్ధ్యనమ్" అను శ్లోకమునకుఁ దెలుఁగు.

కం. పెట్టిన దినములలోపల
నట్టడవులకైన వచ్చు నానార్థములుం
బెట్టని దినములఁ గనకపు
గట్టెక్కిన నేమి లేదు గదరా సుమతీ॥ 80

"మేకాచనాతోధికమ్" అనువలుకుఁ గడపటి పాద మునఁ దెచ్చినాఁడు. "కూపేపశ్యపయోనిధా" మొద లుత్త రార్థము కందపద్యములో నిముడకఁ గాఁబోలు విడిచినాఁడు. కొన్నిపదముల ప్రయోగము విశేషము.

"లావొక్కింతయు లేదు" పోతన్నగారు 'బల' మను నర్థమున వాడిరి. ఈ కవి "లావున్గలవానికంటెను భావింపఁగ నీతిపరుఁడు బలవంతుఁ డగు" నని వ్రాసినాఁడు. గంజాము

విశాఖపురి మండలములలో, 'లావు' అనుశబ్దము "అధిక" మను నర్థమున వాడెదరు. "తీపి మాలావుగా వుంది" అనఁగా నధికముగా నున్నదని. ఈ శబ్దమును బట్టి కవిమండలము నిర్ణయ మగునా?

కం. వీడెము సేయని నోరును
జేడెల సుగుణములు మెచ్చి చెప్పని నోరున్ (?)
బాడంగ రాని నోరును
బూడిద కిరవైన పాడు బొందర సుమతీ॥ 94

ఈ 'బొంద' శబ్దము దూషార్థమున గుంటూరు కృష్ణామండలములలో వాడెదరు. "ఏందిరా? నీబొంద!" అని వాడుక. ఈ శబ్దమును బట్టి కవిజన్మస్థాన మూహింప నగునా?

వరిపంట లేని యూరు రుద్రభూమిసంటి దని నిందించు చున్నాఁ డీతఁడు గుంటూరు మొదలైన మెట్టసీమల వాఁడు కాఁజాలఁ డన నగునా?

ఈ క్రింద రెండు పద్యములును మనవారు వినోద ముగఁ జదివి సంతసించి మన స్నిగ్ధుల జీవితములతోఁ బోల్చుకొందురుగాక!

క. మేలెంచని మాలిన్యుని
మాలను నగసాలివాని మంగలి హితుఁగా
నేలిన నరపతి రాజ్యము
నేలఁగలసిపోవుఁ గాని నెగడదు సుమతీ. 99.

క.. వేశరపుజాతి గానీ
వీసము దాఁజేయనట్టి వ్యర్థుఁడు గానీ
దాసికొడు కైనఁ గానీ
కాసులు గలవాఁడె రాజు గదరా సుమతీ. 103.

కవిరాజు రాజుకంటె నధికుఁ డనుట కీతఁడు రాజుల గోటమీాలు ప్రాఁతలే నిదర్శనములు. కవికిఁ గావలసినది సత్యముకాని ధనము కాదు. సత్యప్రియుఁడగు సుమతిశతక కర్త్రసేవ నాశక్తికొలఁది యీాతని గ్రంథపఠనముచే నొనరించు కొంటిని. చదివినప్పుడు నాకుఁ దట్టిన యభిప్రాయముల వెల్లడించితిని. ఇందు నాయభిప్రాయములలో దోషము లున్నచో నా యపాండిత్యమే వెల్లడికావలెఁగాని యీాంధ్ర లకుఁ బూజ్యపదార్థ మగు శతకమునకు గౌరవము తగ్గదు. సుమతిశతకము నందలి నీతుల నాంధ్రబాలురు బాలికలు పెద్దలుకూడఁ జదివి, యీాచరించి ధన్యు లగుచున్నారు. కాఁగలరు.

క. "పలుదోమి సేయు విడియము
తలఁగడిగిన నాఁటి నిద్ర తరుణుల యెడలం
బొలయల్క నాఁటి కూటమి
వెలయింతని చెప్పరాదు వినురా సుమతీ॥

ఈ సుమతిశతకము శ్రీరామస్తుతితో నారంభ మగు టచేతను, విప్రులఁ బూజ్యార్థమున వాడినందునను దీని కర్త్రు త్వము జైనమునిది కాదని శ్రీ బండారు తమ్మయ్యగారు వ్రాసియున్నారు. వా రట్లువ్రాయుటకుఁ బూర్వమే నేను

జైనమని దని యనుమానించినది సత్యము కాలేదని పత్రి కలోఁ బ్రకటించియుంటిని. ఇప్పటికైన నీతిసారముక్తావళి, సుమతిశతకములఁ జక్కగఁ జదివినవా రవి యేక కర్తృత్వము లని యంగీకరింపఁజాలరు. ఐనను వ్యతిరేకసాక్ష్యము లేనంత వఱకు శ్రీమానవల్లి రామకృష్ణకవిగారి పద్యము ననుసరించి బద్దెనయే దీనికర్త యని తలంచుచుందుముగాక!

శ్రీతమ్మయ్యగారే వ్రాసిన యీ కిందిసంగతుల వలనఁ బొలుకురికి సోమనాథుని గ్రంథమునందు సుమతిశతక చ్ఛాయలు కనఁబడుచున్నవి. సత్యమేకాని యవి యెవరినుండి యెవ్వరు గ్రహించిరో చెప్పఁజాలము. సోమనాథునిగ్రంథములలో శివతత్త్వసారము, కుమారసంభవము మున్నగు గ్రంథభాగములు పెక్కులుదాహృతములై యున్నవి. కావున శతకకర్తనే సోమనాథుఁ డనుకరించె నని యేల యనరాదు?

"ఈ బద్దెభూపాలుఁడు క్రీ॥శ॥ 1251 ప్రాంతమువాఁడని కొన్ని శాసనములవలనఁ జరిత్రజ్ఞులు తేల్చియున్నారు. ఇంచుమించుక యటియొక దృష్టాంతముగూడఁ గలదు. ఈ కవిగూడఁ దన కించుమించుగ సమకాలికు లయిన నన్నెచోడ తిక్కనాది కవులవలెనే జాతీయకవితా నిర్మాణశేఖరుఁ డగు పొలుకురికి సోమనాథుని గ్రంథములను జదివి యాతని ననుకరించినాఁడు. మచ్చున కీ కిందిదృష్టాంతమును జూడుఁడు.

ద్వి. నల్లవో భామల యుల్లం బెఱుఁగక। గొల్లఁవాఁడైనను గోరునే కవయ
నొల్లని వెలయాలి నొల్లని నృపతి। నొల్లని చెలిఁబాయ నొల్లఁడేనియును
గొల్లఁడు వాఁడెగా కెల్లడ జాతిగొల్లఁడు గొల్లండె గొల్లడేనియును।
(పొల్కురికి సోమని పండితారాధ్యచరిత్రము, పరికరణము 2)

క. ఒల్లనిసతి నొల్లనిపతి । నొల్లని చెలికాని విడువ నొల్లనివాఁడే
గొల్లండు గాక ధరలో । గొల్లండును గొల్లఁడౌనె గుణమున సుమతీ.

పాలుకురికి సోమనాథుఁడు క్రీ. శ. 1192 ప్రాంతమువాఁడు. బద్దెభూపాలుఁ డాతని తరువాత రమారమి డెబ్బది సంవత్సరములకు వెలసినవాఁడు. కావున సుమతిశతక మిప్పటి కాఱువందల యేఁబది యేండ్లకుఁ బూర్వము రచింపఁబడి అప్పటినుండి ప్రచారములో నున్నట్లు తెంచవచ్చును." బం.త. ఆంధ్రపత్రిక. సారస్వతానుబంధము.

బద్దెనకాల మిదివఱకు నిశ్చితము కాలేదు. ఆ సంగతి నైన వివరించియున్నాను. సోమన్న పెద్దగ్రంథములు వ్రాయ వలసినవాఁడు. చిన్నశతకముకొఱకు సుమతిశతకకర్త యీ యనుకరణ మొనరించి యుండె ననిసిద్ధాంతీకరించుట ఫునా దిలేనిగోడపై బొమ్మవేయుటవంటిది. కావున నీ శతక చారిత్ర మింకను గర్త, కాలము విషయములలోఁ జర్చింప వలసియున్న దని మామిత్రులకు మనవిచేయుచున్నాను.

అంతవఱకు సుమతిశతకమును సోమన యనుకరించెనో, సోమన్నను సుమతిశతకకర్త యనుకరించెనో నిర్ణయించుట సాధ్యముకాదు.

సుమతిశతకము నందొక పద్య మిట్లున్నది.

క. కొకోక్కక మెల్లఁ జదివిన । చక్కనివాఁ డైన రాజచంద్రుండైనన్
మిక్కిలి రొక్కము లీయక । చిక్కదురా వారకాంత సిద్ధము సుమతీ॥
౪౦ (వావిళ్ళ).

పై పద్యమునందున్న "కొకోక్కకము" శబ్దమువలనఁ గొందఱుశతకము 15వ శతాబ్దప్రాంతముల నున్న ఎఱ్ఱయ

కవి రతిశాస్త్రమునకుఁ బిమ్మట వ్రాసె నందురు కాని, కొక్కోకము సంస్కృతమునందు నుంట నిది సిద్ధాంతము కానే రదు. ఈ వ్యాస మిట్లు ముగించిన పిమ్మట కొన్ని లిఖితశతక ములమూలములఁ బరిశీలించుచుండ నొకప్రతిలో గ్రంథాది నీ క్రిందిపద్యము కనఁబడినది.

" శ్రీకరముగ భీమన మును । లోకమునకు పొగడఁగా విలోకించి మదిన్ (?)
బ్రాకటముగ సుమతికి మతి । చేకూడఁగ సుమతినీతి చెప్పఁదొడంగెన్ ।"
(11-4-27 ఓ. లై. తాటియాకుప్రతి.)

ఇందు 97 పద్యములు మాత్ర మున్నవి. ఇందు సుమతి శతకము భీమనకృత మనియుంటను, కూచిమంచి తిమ్మకవి తన సర్వలక్షణసార సంగ్రహమున వేములవాడ భీమకవి సుమతిశతక మనుటను, దీనికర్త భీమన్నయేనా యని సందే హము కలుగుచున్నది. బద్దెనకు "భీమా!" యను బిరుదము కలదు. పండితు లింకను జర్చించెదరుగాక! శైలి కిదివఱకే పద్యములు కొన్ని యుంట నిఁక మానెదను.

---

(?) మాత్కృక:— * గడ గాదిలో నెంచి మదిన్ ॥

# యథావాక్కుల అన్నమయ్య

ఈతఁడు ప్రసిద్ధ శైవకవి. ఈతఁడు సర్వేశ్వర శతకమను శివభక్తి ప్రతిపాదకమైన శతకమును రచియించి యున్నాఁడు. ఈతని వంశావళినిఁ గూర్చి యీకింది వివరములు పరిషత్తువారు సంపాదించి తాము ప్రకటించిన సర్వేశ్వరశతకము పీఠికలోఁ బ్రకటించియున్నారు.

"ఈకవి వీరశైవుఁడు. కవిని గుఱించియు, శతకరచనమును గుఱించియు, పల్నాడు (గురజాల) తాలూకాలోని చెర్లగుడిపాడు గ్రామమునకుఁ గరణమయిన సోమరాజు వేంకటశివుఁ డను నాయన వ్రాసియుంచిన వృత్తాంతము శేషగిరిరావుగారి వలన మాకు లభించినది. దానిలోని ముఖ్యాంశముల నీకిందఁ బొత్తుపఱుచుచున్నారము.

"యథావాక్కుల అన్నమారాధ్యుఁ డాత్రేయసగోత్రోద్భవుఁడు. యజుశ్శాఖాధ్యాయి. గోదావరీతీరవాసి. రాజమహేంద్రిపరమునకు సమీపమున నున్న పట్టిస మను గ్రామమందు వెలసిన వీరభద్రేశ్వరస్వామి యీయనకు నిలువేలుపు. ఈ మహానీయుఁ డొకప్పుడు శ్రీశైలయాత్రకు వెళ్ళి శ్రీమల్లికార్జునస్వామిని సేవించి తిరిగివచ్చుచుఁ బల్నాడుతాలూకాలోఁ జెట్టిపాలెము దాపునఁ గృష్ణాతీరమందు విశ్వామిత్రాశ్రమ మనఁబడు సత్రశాలయను పుణ్యస్థలమున శ్రీమల్లికేశ్వరస్వామిని సేవించుచుఁ గొంతకాలముండి యచ్చటనే యీ సర్వేశ్వరశతకమును రచించెను. ఒక్కొక్కపద్య మొకొక్కతాటియాకుపై వ్రాసి యీ యాకును గృష్ణలో వైచి యది ప్రవాహమున కెదుకీఁది వచ్చినా దానినిఁ దీసి సూత్రమున నెక్కించెద. అట్లేయగుచున్న కొందికిఁ గొట్టుకొనిపోయెనా యప్పుడే నాశిరము ఖండించుకొనియెద నని శపథము చేసి మిడకు గండకత్తెర వైచుకొని యీకులమీఁద బయ్యములవ్రాసి నీళ్ళలో విడిచిపెట్టఁగా నవి తిరిగి వచ్చుచుండినవి. కొంతసేపటికి —

మ. తరులం బువ్వులు పిందెలై యొదవి తత్తజ్జాతితో బండ్లగున్
హర మీపాదపయోజపూజితసులై యత్యద్భుతం బివ్విరుల్
కనులా నశ్యములా నవగ్ఘమణులా గర్పూరమా హారమా
తరుణీగత్నములా బటీరతరులా దథ్యంబు సర్వేశ్వరా. 87

అనుపద్య మెదురుగా రాక కొట్టుకొనిపోవుట జూచి కంతమును గత్తిరించుకొనుట కవ్యమించుచుండగా నొకపసులకాపరి "నాకొకతాటి యీకు దొరికినది చూడుం"డని యిచ్చి యదృశ్యు డయ్యెను. కవి యీ యీ కును జూడగా దానిపై దాను వ్రాసిన పద్యమునకు మాఱుగా వేఱొక పద్యముండుట జూచి యిది సర్వేశ్వరకృత మని గ్రహించి యీపద్యమును సూత్రమున కెక్కించి తాఁ జేసికొన్ననియమము ప్రకారమునే శతకమును బూర్తిచేసి కొంతకాలమునకుఁ బిదప నా పత్రికాలయందే సిద్ధిఁబొందెను. (ఆపద్యమిది)

"ఒకపుష్పంబు భవత్పదద్వయముపై నొప్పంగ సద్భక్తిరం
జకుఁడై పెట్టిన పుణ్యమూర్తికిఁ బునర్జన్మంబులే దన్నఁ బా
యక కాలత్రితయోపచారముల ని న్నర్చించుచోఁ బెద్ద నై
ష్ఠికుఁడై యుండెడువాఁడు నీవగుట దాఁ జిత్రంబె సర్వేశ్వరా॥ 88

ఈ యన్నమారాధ్యునికొడుకు వీరంరాజు, వీరంరాజు కుమారుఁడు నాగరాజు, నాగరాజు తనయుఁడు చిట్టెమరాజు. ఈయన పల్నాటిసీమకు వచ్చి యచ్చట చెర్లగుడిపాడు, మిరియాల, పల్లిగుంత, పశ్వేముల, వద్దిరేల, సీతానగరము నను నాఱు గ్రామములకుఁ గరిణీకము సంపాదించెను. అప్పటి నుండియు నీవంశమువారు పల్నాటిసీమవాసులైరి. చిట్టెమరాజు కొడుకు గోపరాజు, గోపరాజు కొడుకు సోమరాజు. ఈ సోమరాజు సుప్రసిద్ధుఁడైయుండుటచే నాతని నాఁటినుండి యీవంశమునకు యథావాక్కులవారను పేరు మాఱి సోమరాజువారను పేరు గలిగినది. ఇప్పటికి నిదియే వాడుకలోనున్నది."

ఇది సోమరాజు వేంకటశివుఁడుగారు వ్రాసినదానికి సంగ్రహము. తాను పెద్దలవలన వినినదానిని వ్రాసినానని వేంకటశివుఁడుగారు వ్రాసినారు. ఈయన వ్రాసినదానినిఁబట్టి "యన్నమయ్యగారి వంశావళి" యను గ్రంథ మొకటి యున్నట్లు కనఁబడుచున్నది. దానిలోని వని వేంకటశివుఁడుగారు

వ్రాసిన పద్యములఁగొన్నిటి నుదాహరించుచున్నారము. తప్పుల తడికలుగా నున్నవి.

గీ॥ ధర యథావాక్కులాన్వయు లత్త్వవిదులు
వారిలో నొక్క సద్గుణుం డమితయశుఁడు
అన్నమారాధ్యుఁ డనియెడు నార్యనుతుని
వంశవృద్ధిని వర్ణింతు వరుసతోడ॥

ఊ॥ శ్రీమదనంతసద్గుణ సుశీలుఁడు నాత్మవిహారహారుఁడున్
ఆమదనాంతకాంఘ్రియుగళామృతపానరతాంతరంగుఁడున్
సోమధరారిమత్పరమసుందర తేజవిరాజమానుఁడుం
గామనివారకుం డఖిలకారణుఁ డన్నమరాధ్యుఁడో యనన్॥

క. ఆ యన్నమరాధ్యుండును, స్వాయంభుసమానసర్వశాస్త్ర విదుం
డా యమరేశుపదాధిపు, పాయక వేదాంతవేదపారాయణుఁడున్॥

ఊ॥ శ్రీలుఁడు ధర్మమార్గపరిశీలుఁడు ఖండితమోహవల్లికా
జాలుఁడు సత్కృపాలుఁడు ప్రసంగవిశాలుఁడు ధర్మసత్క్రియా
లోలుఁడు చిట్టిమంత్రి చెరులోగుడిపాడును పిల్లిగుంత మి
ర్యాలయు పశ్వేముల మిరాసిగఁ జేకొనె మూఁడుసీమలన్॥

గీ॥ సాగరాబ్ధియు పావకసోమసంఖ్య*
శాలివాహనశకమున జరుగువేళ
గ్రామపట్కంబుచేకొనెఁ గరణకంబు
చిట్టెనామాత్యఘునునకు స్వార్జితంబు॥

సీ॥ శ్రీమదుమాదేవి చిత్తాబ్జభృంగమా సితకంఠభక్తిని సిద్ధకీర్తి
సతతంబు బగళాది సన్మంత్ర జపితుఁడై నిగమాగమాంతాది నిరతుఁడగుచుఁ
జిత్తంబు గురుపాద సేవను హత్తించి నిర్మలానందుఁడై నేర్పువిూఱఁ
దనచేరు లోకమందునఁ బ్రశస్తంబుగా నాచంద్రతారార్క మగుచు
వెలయ

---

* 4431 = 1344 శా॥ శ॥

గీ॥ కార్యజనులను బ్రోచుచు నధికప్రీతి
రాజయోగాను సంధాన రసికుఁ డగుచుఁ
బుణ్యచరితుండు గోపనపుత్రుఁ డెలమి
సోమరాజన సుగుణాభిరాముఁ డగుచు॥

గీ॥ సోమరాజు కీర్తికాముఁడై విలసిల్లెఁ
దనదుసంతతికిని ధరణియందు
గోపనార్యసుతుఁడు గృహనామధేయుఁడై
పెంపుఁబడసెఁ బ్రస్తుతింప జనులు.

మ. అజరుద్రాదులు మిమ్మెఱింగి నుతిసేయ్లేరు నే నెంతవాఁ
డ జగద్రక్షణదక్షు నిన్నుఁ గొనియాడ న్నీస్వభావంబు దా
సజనానుగ్రహనిశ్చితంబగుట నాజన్మంబు సాఫల్యమం
ద జడుం డంచు నిరాకరింపక ప్రసన్నంబౌట సర్వేశ్వరా.

ఈ సర్వేశ్వరశతకము వీరశైవమతసంప్రదాయానుసారము. భక్తి రసప్రధానము. శైలిహృద్యము, ధార యనర్గళము, చదువువానికేపాటి వాచకత యున్నను జాలును; తమంతఁదాము దొరలిపోవును. పద్యరచనాశిల్పమునకిది ముఖ్యలక్షణము.** పద్యముల నడకను బట్టియుఁ గల్పనములఁబట్టియు నీ శతకము కొన్నిచోటులందు సంస్కృతములోని శివమహిమ్నస్తోత్రమును, గన్నడములోని సోమేశ్వరశతకమును, దెలుఁగులోని కాళహస్తీశ్వరశతకమును దలంపునకుఁ దెచ్చునది. బహువిధముల నీ పుస్తకము సకలాంధ్రజనపఠనయోగ్యమని మా యభిప్రాయము."(సర్వేశ్వరశతక పీఠిక -2-4 పుటలు)

ఈ శతకము శైవులలో మిక్కిలి వాడుకగ నుండె ననుట కీతని యనుకరించిన పోతన నారాయణశతకము, ధూర్జటి కాళహస్తీశ్వరశతకమును జూపవచ్చును. కొన్నిపద్యములు పోలికలు కనఁబడును.

ఈ శతకము క్రీ॥ శ॥ 1884 సం॥రమునందే చెన్నపురి

శ్రీశైవసిద్ధాంతముద్రాక్షరశాలయందు ముద్రించిరి. సాధారణసంవత్సరములో శ్రీశివధర్మవర్ధనీరామలింగేశ్వరముద్రాలయము, వకంగల్లులో మఱియొకతూరి ముద్రించిరి. ద్వాఁత ప్రతుల సాయమునఁ బైపీఠికతోఁ బరిష్కృతా కీ యుత్తమశతకమును జక్కఁగ ముద్రించి కృతకృత్యులైరి. ఈ మూఁడుప్రతులును వావిళ్ళవారిప్రతినిఁ గూడ నేను సంపాదించి రెండు మూఁడు లిఖితప్రతులఁ గూడఁ జూచి దీనినిఁ బరించితిని.

ఈ కవి తన శతకాంతమునఁ జెప్పిన యారెండుపద్యములలోఁ దన వివరములను, శతకరచనాకాలమును వివరించి యున్నాఁడు.

"శాకాబ్ధిబంబులు వార్ధి షట్కపురభిత్సంఖ్యం బ్రవర్తింప శు
శ్లోకానందకరంబుగాఁగ మహిలో శోభిల్లు సర్వేశ్వర
ప్రాకామ్యస్తవ మొప్పఁ జెప్పె శుభకృత్ప్రవ్యక్తవర్షంబునన్
శ్రీకారారవసంతమై మహిమతోఁ జెన్నొంద సర్వేశ్వరా॥ 127

ధాత్రిన్ భక్తజనానురంజనముగా తత్త్వప్రకాశంబుగా
చిత్తార్థాంచిత శబ్దబంధురముగా సేవ్యంబుగా సజ్జన
శ్రోతాహ్లాదముగా శుభాన్వితముగా శోధించి సర్వేశ్వర
స్తోత్రంబన్నయ చెప్పె నిజ్జగములో శోభిల్ల సర్వేశ్వరా॥ 129

138 పద్యమునందుఁ గూడ నిట్లే స్వవిషయ మున్నది.

పూర్వప్రతులకంటెఁ బరిష్కృతిలో రెండుపద్యము లెక్కువ యున్నవి. పద్యములవరుస మారియున్నది. నేను పరిష్కృతి ననుసరించి పైనఁ బద్యసంఖ్య నుంచితిని.

శైలికి, భక్తికి, మంచిభావములకు, తరువాతశతకము లకు భిక్షముపెట్టి, మన వృత్తశతక నిర్మాణమునందు మంచి మార్గముల నడపించుట కీ శతకము చాలముఖ్యమయినది. దీని నాకాలమునందలి శైవులు మాత్రమేగాక, వైష్ణవభక్త శతకములు వ్రాసినవాడుకూడఁ జదివియుందురు. తనకాలము తానే చెప్పుకొనిన శతకకవులలో నీతఁడు ప్రథముఁడు. శైవా గమములేగాక శాస్త్రములుగూడ నెఱిఁగిన పండితుఁడు. ప్రౌఢశతకములలో వృషాధిపశతకమునకుఁ బిమ్మట నిది ప్రధాన మైనది. ఇతఁడు పూర్వకవుల ననుకరించె ననుట కీతఁడు శివతత్త్వసారాదులనుండి గ్రహించిన భావములు చూపవచ్చును.

ఇతఁడు వ్రాసిన శతకమునుండి కొన్నిపద్యములఁ జూపి యీతని చరిత్ర మింతతో ముగించెదను.

మ. సతివేడ్కన్ దనపార్శ్వవల్లభునితో సంయోగ మాసించుఁగా
కతనిం బార్థన సేసి సొమ్మఁగొని పోనట్టాడునే తజ్జుఁ డీ
క్షితి నీభక్తియ వేడుఁగాక మఱి నీ శ్రీపాదముల్గొల్చి కు
చ్చిత కామ్యార్థము లొంద వేఁడుకొనునే చింతింప సర్వేశ్వరా॥ 45

మ. భ్రమరధ్యానముదాల్చి కీటకము సద్భావాది సంయుక్తిఁ దా
భ్రమరంబై ఖగవీథి నాడునని నిన్నాభవించి నిన్నాత్మ నై
క్యముతో ధ్యానముసేయు మర్త్యుఁడును నీయట్లే పరవ్యోమత
త్త్వమునం దవ్యయలీలనుండు టరుదే తర్కింప సర్వేశ్వరా. 46

దీనినే దాశరథిశతకకర్త 100 వ పద్యముగా ననుకరించెను.

శా॥ ఎచ్చోఁ నీ పద భక్తుఁడుండు మది నింపెక్కఁ బ్రియత్నంబుతో
సచ్చోఁ నీ వనిశంబునుండుదు త్వదీయధ్యాన చిన్మూర్తులై
యచ్చోఁ సన్మనులెల్ల నుండుదురు మంత్రాంగాక్షరాయుక్తులై
యచ్చోఁ తీర్థములెల్ల నుండు నిది వేదార్థంబు సర్వేశ్వరా. 54

ఈ పద్యమును. 117వ పద్య మగు "శా॥ ఏదేశంబున నేదిశాముఖమునం" అను పద్యమును శివతత్త్వసారము నందలి 207 పద్యమున కనుకరణములు.

మ. భవదాకార మెకాంచు నీ స్తవకదంబశ్రేష్ఠ సద్వాక్యముల్
చెవులారన్విను నిన్నె చెప్పుమది దుశ్శీలేంద్రియాటోప దు
ర్వ్యవసాయాత్ములఁ గాంచుచో వినెడిచో వర్ణించుచోఁ జీకునుం
జెవిటి న్మూకయునై చరించు మహినీ శీలుండు సర్వేశ్వరా. 50

మ. బలవంతుండును దుర్బలుఁడును మహాప్రౌఢుండు మూఢుండునున్
గులజుండుం గులహీనజాతుడు ఘనక్రూరుండు శాంతాతి ని
శ్చలచిత్తుండును నొక్కరూప మది నీసద్భక్తి చిత్తంబు లో
పల ధర్తించిన మోద నేవిధమునన్ భావింప సర్వేశ్వరా. 61

ఈ పద్యము శివతత్త్వసారము 126, 134, 191, 192 పద్యముల కనుకరణము.

మ. అతి వాఙ్మాలమునై యజాండనిలయంబై యాదిమధ్యాంత వ
ర్జిత రూపాధిక నిష్కలంకపదమై సిద్ధాంతమధ్యాత్మ సం
యుతమై కోటి రవిప్రకాశయుతమై యోంకారమంత్రాది సం
స్తుతమై యేచి యచింత్యమై నెగడు నీ సూక్ష్మంబు సర్వేశ్వరా॥104

దీనినే పోతన నారాయణశతకమున "ధరసింహాస
నమై" యిత్యాదిపద్యముల ననుకరించెనా?

ఈతఁడు తనగురువు నీవిధముగఁ జేరొక్కనెను.

మఁ అభిరమ్యంబుగ దూదికొండ మహనీయారాధ్య సోమేశ్వర
ప్రభుకారుణ్య వసంతసంజనిత సద్భావపరిస్ఫూనావళి
న్వికభవంబొప్పఁగఁ గూర్చియెంతయు లసద్వికాతి సంపత్సుఖ
ప్రభవంబైన భవత్పదద్వయము నారాధింతు సర్వేశ్వరా. 128

దూదికొండ సోమేశ్వరారాధ్య లీతనిగురువు. ఈతఁడు క్రీ॥ శ॥ 1241లో నున్నవాఁ డగుటఁ దిక్కన సోమయాజి కాలమువాఁడు. ఈతని శతకము భక్తిరసప్రవాహము; అనేక శతకములకు మాతృక!

---

## శివదేవమంత్రి

ఇతఁడు కాకతిగణపతిదేవునికడను రుద్రమదేవికడను మంత్రిగా నుండిన పరమశైవుఁడు, మహాభక్తుఁడు, పండితుఁడే గాక యీతఁడు కొన్ని గ్రంథములఁగూడ రచియించినట్లు తెలియుచున్నది. శ్రీమానవల్లి రామకృష్ణకవిగారీతఁడు పురుషార్థసారము రచియించినట్లు వ్రాయుటయేగాక త్రిపురాంతకోదాహరణముపీఠికలో 11 వ పుటలో నీక్రింది పద్యము శివదేవయ్యశతకములోని దని యుదాహరించియున్నాను. ఇంతకంటె వేఱాధారములేదు.

చ. అరయఁగఁ బిన్ననాఁటి సిరియాలుఁడనై యెలఁబాలియమంచు సుం
దరుఁడను నంబియై పదనుదప్పిన గుండయగారి చందమై
ధరఁ జరియింపఁ గల్గినఁ దథాస్తు వృథాపరిపాకరూపమ
ష్కరజననం బిదేమిటికిఁ గాలుపనే శివదేవధీమణీ!

ఈ పద్యము శివదేవయ్య నుద్దేశించి మఱియొకకవి వ్రాసిన శతకములోనిదో, శివదేవయ్య వేమనాదులవలెఁ దనకుఁ దానే సంబోధించుకొనెనో తెలియదు.

ఈతనిఁగూర్చి శ్రీచిలుకూరి వీరభద్రరావుపంతులు గారు వారి యాంధ్రులచరిత్రము మధ్యయుగము 251 పుటలో నిట్లు వ్రాసియున్నారు.

"విశ్వేశ్వరశివదేశికులు:- వేదవేదాంతార్థము లెఱింగిన జ్ఞానసం పన్నుఁడని ఖ్యాతిఁగాంచిన యీ శివయోగి శైవగురుపరంపరలోనివాఁడు. కాకతిగణపతిదేవచక్రవర్తికి గురువును మహాపరిధానియునై రాజకీయార్థిక సాంఘికవిషయంబులఁ దగు నాలోచనములం జెప్పుచు రాజ్యతంత్రమును నడపించుచు నాచక్రవర్తియున్నత్యమున కంతకుఁ గారణభూతుఁడయ్యెను. ఆంధ్రదేశములోఁ బ్రఖ్యాతిగాంచిన శ్రీగోసఁగి, శ్రీశైలము, శ్రీపుష్పగిరి మొదలగు శైవమఠముల కెల్ల నధికారిగ నుండి శ్రీకాకతిగణపతిదేవచక్ర వర్తిచే శైవమతము నాంధ్రదేశమున వ్యాపింపఁజేసిన గురుమల్లికార్జునపండి తారాధ్యులవారి తరువాత నితఁడు సుప్రసిద్ధిఁగాంచెను. సోమదేవరాజీయాది గ్రంథములలో గణపతిదేవుని సచివాగ్రణి యని పేరెన్నిక గాంచిన శివదే వయ్య యను నాతఁడీ విశ్వేశ్వరశివదేశికులే యని చెప్పవచ్చును. ఇతఁడు గానియెడల నితనివలెఁ బ్రసిద్ధిగాంచినట్టి యితనికుమారుఁడగు పరిపూర్ణశివ మహామునియై యుండవలయును గాని యన్యులు మాత్రముగారు. విశ్వేశ్వర శివదేశికులే శివదేవయ్య యని నా యభిప్రాయము. వీర లిరువుర దానశాస నములు భట్టిప్రోలు, త్రిపురాంతకము మొదలగుప్రదేశములఁ గానంబడు చున్నవి. కాకతిగణపతిదేవచక్రవర్తినిఁ జూడవచ్చిన తిక్కనసోమయాజి,

గీ॥ వసుమతీనాథ యీతఁ డీశ్వరుఁడుగాని
మనుజమాత్రుండుగాఁడు పల్మారు నితని
యనుమతంబున నీవు రాజ్యంబు నెమ్మి
నేలు .....॥

మని చెప్పి కొనియాడిన వీ విశ్వేశ్వరశివదేశికులనే యైయుండవల
యును గాని యట్టివారు మఱియొక రాయాస్థానమున గనుపట్టరు."

"కాకతిగణపతిదేవచక్రవర్తి ప్రజారంజకముగఁ బరిపాలనము సేసి
సత్కీర్తివడయుటకుఁ గారణభూతుఁ డైనవాఁడు శివదేవయ్య యను నాతని
పరిచ్ఛానమంత్రియే గాని యన్యుఁడు గాఁడని యిదివఱకే తెలిపియున్నాను.
ఈ శివదేవయ్యయను నైయోగికారాధ్యబ్రాహ్మణుఁడు, రాజ్యతంత్రజ్ఞుఁడు
మాత్రముగాక పండితకవియుం గూడ నైయుండెను. అతఁ డాంధ్రమున
"పురుషార్థసార" మను నీతిగ్రంథమును రచించెను. ఇందలి కవనము మృదు
మధురపదఘటితమై యొప్పుచున్న దని తెలుపుటకై రెండుపద్యములను
మాత్ర మిందిగువ నుదాహరించుచున్నాను."— 296 పుట మధ్యయుగము.
ఆం. చ.

ఈ పైవాక్యములకు శ్రీవీరభద్రరావుపంతులుగారి
నాధారము శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు ప్రకటించిన
నీతిశాస్త్రముక్తావళి పీఠికవాక్యములే! కాని శ్రీ మానవల్లి
రామకృష్ణకవిగారికైన నిగ్రంథము దొరకలేదు. కో॥ శ॥
1420 పాంతముల నున్న మడికిసింగన్న "సకలనీతిసమ్మత"
మని యొక గ్రంథ మావఱ కున్న యనేక రాజనీతి గ్రంథ
ముల యందలి పద్యముల సమీకరించి కూర్చెను. అందుఁ
బురుషార్థసారమునుండియుఁ బద్యములఁ దీసికొనెను. కాని
నేను చూచిన ప్రతిలో నది శివదేవయ్య కృతమని వ్రాసి
నట్లు లేదు. ఆ గ్రంథమును గూర్చి నే నిదివఱకుఁ బ్రకటిం

చిన సంగతులు సాంగము నిచ్చటఁ జూపు చున్నాను. లక్షణ గ్రంథములలోఁగూడ శివదేవయ్య పురుషార్థసారమునుండి పద్యము లుదాహరించిరఁట !

ఆంధ్రపత్రిక సాహస్వాతానుబంధము దుందుభి శ్రావణ శు 8 శనివారము ప్రకటించినది:—

*"మడికి సింగన:—ఈతనిగ్రంథము లీవఱకు (1) జ్ఞాన వాసిష్ఠము (2) పద్మపురాణోత్తరభాగము నను రెండుగ్రంథము లెఱుఁగుదుము. ఈతఁడు వ్రాసిన ద్విపద భాగవత దశమస్కంధమును సకలనీతిసమ్మతము నను రెండుగ్రంథముల పేరులు వినుచున్నాము. ద్విపదభాగవతము తంజావూరు పుస్తకశాలయం దున్నది. కొంతకాలము క్రిందట తాము సంపాదించి శ్రీ పిఠాపురమురాజానారి కిచ్చితి మని" యొకరు పత్రికలలోఁ బ్రకటించియున్నట్లు జ్ఞాపకము. ఆ గ్రంథ మింత వఱకు బయటికి రాక లోకము నూరించుచున్నది.

ఇప్పుడు సకలనీతిసమ్మతమును శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారి కడ నున్న ట్లిదివఱకు వినుచున్నాము. వీరికడ నున్న గ్రంథములు లోకమున కీయక దాఁచిపెట్టుచున్నారని శ్రీ వీరేశలింగముపంతులుఁ గారు గ్రంథస్థ మొనర్చిరి. కాని నేను శ్రీకవిగారి నడుగ వారు నాకు గొంతకాలముక్రిందటఁ

---

* ఈతని సకలనీతిసమ్మతములోఁ గొన్ని శతకములవంటి గ్రంథము లుంట నీతని చరిత్రసార మిటఁ జూపితిని.

ప్రాతగ్రంథమును జూపుటయేగాక, యిటీవల దానిప్రతి యొకటి వ్రాయించి కవులచరిత్రమునకు వలసినవివరములఁ దీసికొనుటకుఁ గొన్నిదినములు నాకెఱ విచ్చియున్నారు.

చారిత్రకముగ మన క్రీగ్రంథ మత్యంతోపయోగమై నది. మడికి సింగన తనకాలము క్రీ॥ శ॥1420 అని తానె వ్రాసి కొనెను. ఈ సకలనీతిసమ్మతము సంకలితగ్రంథము. అనఁగా దనకుఁ బూర్వ మున్న రాజనీతి గ్రంథములనుండి యా యా విషయముల గ్రహించి. వలసినచోట్లఁ దన పద్యములు వ్రాసి పూర్తి చేసినది. నేను వాజ్మయచరిత్రము వ్రాయునప్పటికి రాజనీతిగ్రంథములు తెనుఁగులో మిక్కిలి తక్కువ యని వ్రాసియుంటిని. కాని యీ సకలనీతిసమ్మతమువలన మనకెన్ని యో విశేషములు తెలియవచ్చుచున్నవి.

క్రీ॥ శ॥ 1420 నాఁటికే "ఆంధ్రభాషాకోవిదు లగు సుకవీంద్ర విరచితంబైన ముద్రామాత్య, పంచతంత్ర, బద్ధె భూపాల, చాణక్య, ధౌమ్య, విదుర, ధృతరాష్ట్ర, బలభద్ర, కామందక, గజాంకుశ, నీతిసార, నీతిభూషణ, క్షేమేంద్ర, భోజరాజవిభూషణ, పురుషార్థసార, భారతరామాయణాది మహాకావ్యంబులు, పురాణేతిహాసంబులు, కందనామాత్యనీతి తారావళి, లోకోక్తి, చాటుప్రబంధంబులయందును గల నీతి విశేషంబు లూహించి" తా నీ సకలనీతిసమ్మతమును వ్రాసి నట్లు కవి చెప్పుచున్నాఁడు. దీనినిఁబట్టి యొక్క రాజనీతిపై

మన పూర్వాంధ్రికవులెన్ని గ్రంథములో వ్రాసిరని తెలియుచున్నది. ఊరక తెలియుటకాను. ఆ గ్రంథములనుండి పద్యము లనేకము లీగ్రంథమున వ్రాయఁబడి యున్నవి. గ్రంథభాగములఁ గొన్ని ముందుఁ జూపెదను.

గ్రంథారంభము.

శ్రీమహిళాకటాక్ష తులసీదళ కౌస్తుభరత్న కాంతు లు
ద్దామగతిన్ వెలుంగ విదితంబుగ శక్రధనుస్సమేత మే
ఘాములభాతిఁ బొల్చు సుగుణాఢ్యుఁడు రామగిరీంద్రికేశవ
స్వామి త్రి(లోకనాథుఁడు) ధ్రువంబుగ మత్కృతినాథుఁ డయ్యెడున్॥

దీనినిఁబట్టి గ్రంథము రామగిరీంద్రికేశవునకుఁ గృతి యిచ్చెనని తెలియుచున్నదికదా!

క. సరసకవితావిలాసుఁడ । గురుభారద్వాజ రమ్యగోత్రాబ్ధిసుధా
కిరణాయ్యలార్యతనయుఁడ । హరిదాసుఁడ మడికిసింగయాఖ్యుఁడ ధాత్రిన్.

ఇదివఱకు మనకుఁ దెలిసిన విశేషములకంటె నూతన మిందులేదు. "హరిదాసుఁడ—విష్ణుభక్తుఁడ" ననునది విశేషము. శ్రీ గురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారు "మడికి" అని యున్న యింటిపేరు మార్చుటకుఁ బ్రియములేనివాఁడనవ సర మని రూఢియైనది.

నీతిశాస్త్రప్రశంస.

చ. కరిహాయశిక్షులందు నృపకార్యములందును సంధియందునం
గరములయందు వర్తకముఖంబునఁ గర్షకలోకమందుఁ
త్వరుఁ డగుచోట నీతి యను దర్పణముం బరికించి చూడ కే
వెరవునఁ గార్యనిశ్చయ వివేకము దోఁచునె బాలకేనియున్.

V.R. NARLA MEMORIAL LIBRARY V.R.NARLA D.P.R.I. Acc. No.

నీతిఁ దెలియుట రాజున కవశ్య మని, మోక్షసాధన మని చెప్పుటయేగాక యప్పటి మంత్రు లెంత నయకోవి దులో, నా రెట్టి నీతిశాస్త్రగ్రంథముల రచియింపఁజేసిరో, వారి నెట్లు రాజులు నియమించుకొనువారో సింగన్న వ్రాఁతలు బుజువుచేయుచున్నవి. "ఈధర్మచారిత్రి నేధాత్రిపతియేలు। నాధాత్రిపతి యేలు। నఖిలజగము" నని కందనామాత్యునిఁ గూర్చి చెప్పిన వాక్యమును బట్టియు, కందనామాత్యుని కంకి తముగఁ గూర్చిన తారావళిపద్యములను బట్టియు, కాకతిగణ పతి యీ మంత్రుల నేలయాదరించెనో తెలిసికొనుట కను వగుచున్నది. నా వాజ్మయచరిత్రమునందు నే నూహించి వ్రాసిన కొన్ని వాక్యములకు నాగ్రంథము పరిబలసాక్ష్యమై నేను చరిత్రసిద్ధాంతము నొక్కటిచ్చైన సరిగ నూహింపగలిఁ గితినని నాకు సంతస మొదవించినది.

నారాయణభట్టువంశము 'వానస' వంశ మని మన కిదివఱకుఁ దెలియును. ఇందుఁ గందనామాత్యునిది కూడ వానసవంశమని కవి తెల్పెను.

## గ్రంథసంకలనకారణము

సీ॥ ఆలోలకల్లోల మగు దుగ్ధనిధిఁ ద్రచ్చి
దేవామృతము తేట దేల్చుపగిది
గంధకాషఁడు మున్నుఁ గల వస్తువులు జోకఁ
గూర్చి సుగంధంబుఁ గూర్చినట్లు
అడవిపువ్వుల తేనె లన్నియు మధుపాళి
యట్టలంబుగ జున్నుఁ బెట్టుభంగి

తన నేర్పు మెఱసి వర్తకుఁడు ముత్తెము లీడు
గూర్చి హారంబు తాఁ గుర్చుచకరణిఁ

గీ॥ గృతుల మునుఁ జెప్పినట్టి సత్కృతులు ద్రవ్వి
కాంచుకంటెను నొకచోటఁ గానఁబడగ
సకలనయశాస్త్రమతములు సంగ్రహించి
గ్రంథ మొనరింతు లోకోపకారముగను॥

ఇట్టి సంకలితగ్రంథము వ్రాయుటలోఁ గవి చౌర్యము చేయక యుదారబుద్ధినే ప్రకటించెను గాని మన కదివఱకు గ్రంథములు నశించుట కీతని గ్రంథ మొకకారణమైన దని చెప్పకతీరదు. అప్పకవీయము పుట్టుటచేఁ గొంతనఱ కసంపూర్తిగ నున్న ప్రాచీనలక్షణగ్రంథము లపురూప మైనట్లే, యీసకలనీతిసమ్మతమునం దన్నివిషయములును గల వని యీవిషయము కావలసినవారు దీనినే వ్రాసికొని, తక్కువ విషయము లున్న పూర్వగ్రంథముల వ్రాసికొనరైరి. వ్రాఁ తకుఁ బ్రతులు లేక పూర్వగ్రంథములు నశించి వానిచరిత్రము మనకెంతయో నష్టమైనది. గ్రంథవిషయ మిందు మిగిలియుండిన నుండుఁగాక! ఆ పూర్వరాజనీతిగ్రంథములే చిక్కినచో క్రీ॥ శ॥ 1420 కి పూర్వ మున్న పదిమంది మంచి కవులచరిత్రము, కృతిపతులగు రాజులు, మంత్రుల చరిత్ర మునుగూడ మనకుఁ జిక్కి యుండెడివి.

ఈ పని చేసినందులకుఁ గవియే యిట్లు విన్నవించు కొనుచున్నాఁడు.

గీ॥ అక్రమం బని తలఁపకుఁ డఖిలములును
వర్ణువులు చేసి చెప్పిన వరుసతోడఁ
జూచి సకలంబుఁ దెలియుఁడు సుకవులార
చెఱకు దా (?) బొమ్మ్రాకైవంక చేయుగలదు (?)

క. కడవెఁడు దుగ్ధములోపల
దొడిలడ కొణిదెండు సల్లతోడం బడిన (?)
ల్లెడ నెడ నొక్కొక్కపద్యం
బడరించి మదీయకావ్య మని ప్రాయింతున్॥

ఇచ్చట 'ప్రాయింతున్' క్రియాప్రయోగము గమనింపఁదగినది. దీనివలన సింగనరచనావిధానము నెఱుకపడఁగలదు.

## గ్రంథవిషయములు.

"వ॥ అది యెట్లనిన కవిత్వగుణవిశేషంబు, నీతిశాస్త్రపరిశంసయు, రాజ్యాంగప్రధానంబైన దుర్గసంరక్షణంబును, రాజున కవశ్యకర్తవ్యం బగు నాజ్ఞాపాలనంబును, ప్రజాపాలనంబును, బ్రాహ్మణాచారమును (?) దుష్టశిష్టమంత్రపరిశీలనంబును, గణక, పురోహిత, విద్వద్వాచక, జ్యోతిషక, వైద్య, దూత, చార, సేనాపతి, భట, సేవకోత్తమాధమలక్షణంబును, సామ దాన భేద దండ మాయోపేక్షేంద్రజాలికాక్రమంబులను, సంధి విగ్రహ యానాసన ద్వైధీభావంబులును, సప్తవ్యసననిరూపణంబును * * *

ఇట్లే పెక్కువిషయముల వర్ణనులుగా విభాగించి, యా యా విషయములపై సంస్కృతాంధ్రకవుల నీతిధర్మములఁ

దెలుఁగులో వ్రాసి యమర్చెను. ఇట్లు చెప్పుట కవి తిరిగి "మాలకరి పుష్పదామము కట్టినట్లు కష్టెద మన్నింపుఁడు. వ్రాయ నేల యని విజ్ఞులు పరిశ్నింపకుఁ" డని వ్రాసెను.

"గద్య:—ఇది శ్రీ నరసింహపరిసాదలబ్ధకవితావిలాస భారద్వాజస గోత్రాయ్యాలార్యపుత్ర సరసగుణధుర్య సింగనార్య పరిణీతంబైన సకలనీతిస మ్మతంబను పరిబంధంబునందుఁ * * తృతీయాశ్వాసము."

కవి ప్రతిజ్ఞచేసిన విషయము లన్నియు ముగింపనందున గ్రంథము కొఱవడియున్నట్లు తోఁచుచున్నది. ఎవ్వరికడ నైనఁ బ్రతియున్న లోకోపకారముగఁ బ్రకటించెదరుగాక! ఇందు 1. నీతిభూషణము. 2. నీతితారావళి 3. నీతిసారము 4. ముద్రామాత్యము 5. పంచతంత్రి (మూబగుంట నారా యణకవిది(?) కాదు.) 6. పురుషార్థసారము 7. కామందకము 8. చాణక్య మొదలగు గ్రంథములనుండి యేర్చి వ్రాసిన పద్యరాజము లున్నవి.

పురుషార్థసార కృతికర్త శివదేవయ్యయే యని శ్రీకవి గారు చెప్పినట్లు నిర్ధారణమైనచో నాతని గ్రంథభాగము మడికి సింగన సకలనీతిసమ్మతమున మన కించుక దొరకు చున్నది. శైలి కందలి పద్యములు కొన్ని చూపెదను.

క. తనప్రజకుఁ బిదప నిర్భయ
మని యూఱడి తొలఁగిపోయి యహితులఁ గెలువన్
జనియైనఁ జుట్టమిట్టిన
దనుము నృపుం డశ్శిమంబు దుర్బలమునన్ ॥

క. ప్రభు లుండు పొడల నేనుఁగు
లలఘు గిరీంద్రికులనుండు ననిశము సింహం
బులు గుహాలనుండుఁ గావున
బలవంతులకైన దుర్గబల మది వలయున్ ॥

చ. ధర తృణ కాష్ఠ తైల ఘృత ధాన్య జలాధిక వస్తుపూర్ణమై
గురుతరమై మహోటవులఁ గోటుల భూరి గభీర[వాపులన్]
పరివృతమై పరీవీగసులభం బగు దుర్గము గల్గు ధారుణీ
శ్వరుఁడు దలంప నెవ్వరిఁ కసాధ్యుఁడు వానికి సాధ్యులే యెరుల్ ॥

క. పరనృపతులు బుత్తెంచిన
పరవస్తుచయంబు ముట్టవలవదు విష దు
స్తరమంత్రీయంత్ర మాయా
పరిశుష్కాస్వదము లగుట పార్థివుఁ డర్థిన్ ॥

క. ప్రజఁ జెఱచి కూడఁబెట్టిన
నిజధన మది వలయు వ్యయము నిచ్చలుఁ జేయన్
బ్రజయును ధనమును బొలిసిన
భుజబలమున నిలువఁదలఁ పె భూపతి కెందున్ ॥

క. జనలక్ష్మికి ధనలక్ష్మికి
ననుపమ మగు ధర్మలక్ష్మి కాత్మయ మూలం
బని యాత్మరక్ష మఱువక
జననాథుఁడు సేయవలయు సతతము ప్రీతిన్ ॥

ఈ కాలమునందే పుట్టిన శివదేవయ్య శతకముగాని, కొంచము పూర్వపుదైన రుద్రదేవుని నీతిసారముకాని, మడికి సింగన్న పేరొక్కనిన యితరగ్రంథములుకాని ప్రచురము కాలేదు. సింగన గ్రంథమువలనఁ దెలుగుఁలోఁ గాకతీయయు గమున జాళుక్యచోళయుగములలోవలెనే యనేకగ్రంథములు

బయలుదేరి నశించినట్లు తెలియుచున్నది. జైనగ్రంథములు శైవులవలనను, ఆర్యులగ్రంథములు మహమ్మదీయులవలననుఁ గాకతీయయుగమునఁ బుట్టినవి కొన్ని వేలో, లక్షలో నశించి యుండవలెను. ఇప్పటికైన నైజాముమండలము సంపూర్ణముగ గాలించిన లాభ ముండకపోదు.

శివదేవయ్య యారాధ్యబ్రాహ్మణుఁడు. తిక్కనకవికి సమకాలికుఁడు. క్రీ॥ శ॥ 13 వ శతాబ్దములోనివాఁడు. ఈతని గ్రంథములు దొరకువఱకు నీవివరములతోనే మనము సంతృప్తి నొందవలసి యున్నది.

---

## రావిపాటి త్రిపురాంతకుఁడు

ఈతనినే రావిపాటి తిప్పన్న యందురు. ఈతఁడు త్రిపురాంతకోదాహరణము, మదనవిజయము, చంద్రికారావళి, అంబికాశతకము నను తెలుఁగు గ్రంథములును, ప్రేమాభిరామ మను సంస్కృతనాటకమును, రచియించినట్లు తెలియుచున్నది. మన కిప్పుడు త్రిపురాంతకోదహరణము మాత్రము చిక్కుచున్నది. తక్కిన గ్రంథభాగములు కొన్ని దొరకుచున్నవి. ప్రేమాభిరామమునే వినుకొండ వల్లభరాయఁడు క్రీడాభిరామ మను వీధిగా భాషాంతరీకరించితి నని

చెప్పియున్నాఁడు. ఈ రావిపాటి తిప్పన్న గ్రంథము లపు రూపములై పోయి, శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారి పరిశ్ర మమునఁగొన్నయైనఁ జిక్కఁజున్నవికాని, భాషాభిజ్ఞుల కీ కవి కొత్తవాఁడు కాఁడు. అప్పకవీయమునం దీ తిప్పన్న యీ క్రిందిపద్యమును యతిప్రాసపరికరణమునం దనుస్వారసంబంధ యతి కుదాహరణముగ నుదాహరించి యున్నాఁడు.

చ॥ సరిబేసై రిపుడేల భాస్కరుఁ భాషానాథ పుత్రా వసుం
ధరయం దొక్కఁడు మంత్రియయ్యె వినుకొండ ప్రాయనామాత్య భా
స్కరుఁడో యీ నయినన్ సహస్రకరశాఖ ల్లే వవే యున్న వే
తిరమై దాసము చేయుచో రిపుల హేతిన్ ప్రేయుచో ప్రాయుచోన్।

ఈ పద్యమునకుఁ బాఠభేదముగ "రాయనామాత్య" భాస్కరుఁడని ద్వాత్రింశన్మంత్రిచరిత్రమునం దున్నది. అచ్యుతదేవరాయని కాలమునం దొక రామయభాస్కరుఁ డును, నాదెళ్ళ యప్పమంత్రి కీ. శ. 1516 లో భర్తపూడి గ్రామ మొక రాయనిభాస్కరుని కిచ్చినట్లున్న శాసనమువలన నింకొక భాస్కరుఁ డాకాలమునందు నున్నట్లును తెలియు చున్నది. కాని యీ రావిపాటి తిప్పన్న పేర్కొనిన భాస్కరుఁడు వీ రిర్వురిలో నెవ్వఁడును కాఁజాలఁడు. ఏమనఁగా? క్రీ. శ. 1420 లో నున్న వినుకొండ వల్లభరాయఁడు రావి పాటి త్రిపురాంతకుని గ్రంథమును భాషాంతరీకరించియుండు టచే నితఁడు వల్లభరాయనికంటెఁ బూర్వుఁడు కావలెను. కావున రావిపాటి తిప్పన్న 1420 కిఁ బూర్వుఁడగు భాస్క-

డునే పొగడియుండవలెను. ఈ కింది పద్యమువలన క్రీ. శ. 1386 లోఁ గాటయ వేమారెడ్డికాలమున నొక భాస్కరుఁ డున్నట్లును, ఆతఁడు "దానము, యుద్ధము, హ్రీత" లయం నుఁ ప్రసిద్ధుఁ డైనట్లును గనఁబడుచున్నది.

చ॥ కలయఁ బసిండిగంటమునఁ గాటయ వేము సమక్షమందు స
త్కులముగ రాయనిప్రభుని బోచఁడు వ్రాసినవ్రాల మ్రోఁతలన్
గలుగలు గల్లుగల్లు రనఁ గంటకమంత్రులగుండె లన్నియున్
జలుజలు జల్లుజల్లు ర నె సత్కవివర్యులు మేలు మేలనన్॥

ఈ కాటయ వేము సమక్షమం దున్న భాస్కరుఁడు కూడ 'వ్రాఁత' లోఁ బ్రసిద్ధుఁ డగుట నీతఁడే రావిపాటి తిప్పన్న పొగడినవాఁడై యుండు నని శ్రీ వీరేశలింగము పంతులుగారు శ్రీ రామకృష్ణకవిగారి పీఠిక వాక్యానుసార మూహించుచున్నారు. కావున రావిపాటి త్రిపురాంతకుఁడు క్రీ. శ. 1380 ప్రాంతములవాఁ డనుట కంగీకరింప వచ్చును. ఈ రాయనిభాస్కరునే వేమన్నయుఁ బొగడియుండె నని వేమనచరిత్రమువలనఁ దెలియఁగలదు.

ఈ కవి వ్రాసిన త్రిపురాంతకోదాహరణము మృదు మధురమైన శైలిగల మంచికావ్యము. ఉదాహరణములు చాటుకృతులలో నొక విధమైనవి. ఇవి ప్రాచీనకాలమునం దెక్కువ వాడుకలో నున్నట్లు నిదర్శనము లున్నవి. పండితా రాధ్యులు, పాలుకురికి సోమనాథుఁడు, శేషనార్యుఁడు మొద లగువా రుదాహరణముల వ్రాసినట్లు నిదర్శనము లున్నవి.

ప్రాచీను లుదాహరణలక్షణము నిట్లు చెప్పియున్నారు.

సీ॥ భాసిల్లు సప్తవిభక్తులందును మఱి సంబోధనంబున సరవిఁగాఁగఁ
బ్రభునామయుతముగాఁ బద్య మొక్కటియును దగఁ జెప్పి రగడ భేదం
బులందుఁ
గళికలు ప్రత్యేకదళము లెన్మిది చేసి తత్పరార్థముల నుత్కళిక లనగఁ
నేకసనూసమై యేడుదళంబులు తుద విభక్త్యర్థంబు దోఁపఁ బలుక

గీ। దాని కెనగాఁగఁ జిక్కిన దళ మమర్చి
ఘణితు లూడఁగూర్చి సార్వవిభక్తికముగఁ
గట్టి కడపటిపద్య మొక్కటి రచింప
నది యుదాహరణం బగు నబ్జనాభ! 3.63.

అనంతునిచందము.

ఈ లక్షణము ననుసరించియే ప్రౌఢరాంతకాదులు ప్రాసియుందురు. ఈతఁడు ప్రౌఢరాంతకదేవు నుద్దేశించియే యీయుదాహరణము ప్రాసియున్నాఁడు. ఇట్టిగ్రంథములు పూర్వము చాలవాడుకలో నుండినను దరువాత తరువాత నీరూపము ప్రజాభిరుచికి సరిపడక నిలువలేకపోయిన వనవచ్చును. పండితారాధ్యులవా రిట్టిగ్రంథములు ప్రాసి రని పాల్కురికి సోమనాథుఁ డనుచున్నాఁడు.

"శతకంబు శివతత్త్వసారము దీపకళికమహానాటకము నుదాహరణ"
—పర్వత పృ. 369.

పాల్కురికి సోమనాథుఁ డుదాహరణములు రెండు వ్రాసినట్లు నిదర్శనము.

సీ। గీ। గద్యపద్యము ల్పంచప్రకారగద్య
యష్టకము పంచకము నుదాహరణయుగ్మ।

మాది యగుకృతుల్భక్తి హితార్థబుద్ధి
జెప్పినవి భక్తసభలలోఁ జెల్లుచుండు॥"

—పి. సో. బసవపురాణ పద్యకావ్యము.

ఇంక నెందరో వ్రాసినవి వ్రాసికొని చదువువారులేక నశించి యుండవచ్చును.

ఈతని కులగోత్రములు కాని తలిదండ్రులనామములు కాని స్థలము కాని తెలిసికొనుట కాధారములు లేవు. ఈతఁడు వ్రాసిన యంబికాశతకము సంపూర్ణముగఁ జిక్కుటలేదు. చంద్రతారావళి 27 పద్యములు గల చాటుకృతి. మదనవిజయము ప్రబంధమై యుండును. ఒకొక్కక గ్రంథమునుండి శ్రీమానవల్లి రామకృష్ణకవిగా రుదాహరించినపద్యము లీక్రిందఁ జూపుచున్నాను. వారి కీ పద్యములు ప్రబంధరత్నాకరమునందే దొరికినవి కాఁబోలును. మదనవిజయము వాత్స్యాయన కామసూత్రములకు దెలుఁగైన రతిశాస్త్రమని శ్రీకవిగా రనుచున్నారు. * ఉదాహృతమైన పద్యములనుబట్టి యట్లూహించియుందురు. లేదా ఎఱ్ఱయ కొకొక్కనందు రతిశాస్త్రముల రచియించినకవులఁ బొగడుచు చివర "రావిపాటి త్రిపురాంతకాదిశృంగారకవుల నెల్ల గార వించి కళాశాస్త్రసుకవిరాజశేఖర వినతిచేసి" అనినవాక్య

---

* మదనవిజయము 8 ఆశ్వాసముల గ్రంథ మనియు, రతిశాస్త్ర మనియుఁ దా మా గ్రంథము చదివితి మనియు మానవల్లి రామకృష్ణ కవిగారు చెప్పుచున్నారు. ఆ గ్రంథ మొక్క గడియ వారు చూచిరఁటె!

ములవలన నిట్లు తీర్మానించియుందును. (చూడుడు. ఎఱ్ఱయ కళాశాస్త్రము కృత్యాది 4, 5, పద్యములు.)

౧. త్రిపురాంతకోదాహరణము.

ఉ. శ్రీనగ చక్రవర్తి తుదిశృంగము చూచెదనంచు నేటికిం
బో ననిశంబు మానవుల పుట్టువుఁ జావును లేనిమండు నా
చే ననుచుం బతాకయనుచేఁ దరుణాచల మెక్కి చీయుఁ బం
చాననుఁ డిందుమూళి త్రిపురాంతకదేవుఁడు భక్తలోకమున్॥

కళిక. మఱియు సజ్జనభక్తగృహముల మరిగితిరిగెడు కామధేనువు
కఱదలెఱుఁగక వేఁడు దీనులఁ గవియు జంగమరత్నసానువు
శైలజాముఖచంద్రిగోచుల చవుల దవిలెడు నవచకోరము
వేలుపుం దపసుల తలంపుల వెల్లిగొల్వెడు నమ్మితపూరము
దేవతలు మువ్వురకు నవ్వలి దెస వెలుంగుచు నుండు నెక్కటి
భావవీథులఁ గలసి పలుకులఁ బట్టి చెప్పఁగ రాని చక్కటి
ఆఱు రేకుల మంత్రకుసుమము నంచ వెలిఁగెడు చంచరీకము
వేఱు సేయక యోగిజనములు వెదకి పొందెడి నూర్ధ్వలోకము.

ఉత్కళిక. ఆడుగుఁదమ్ములఁ జొప్పవసిగని యడరి ఘనకాకృతులు గైకొని
మీఱి చదువులు దవులముందటఁ బాఱుక్రోడము నేసి మంచట
లాడి తను మారొక్కనఁగ వచ్చిన క్రీడి గోరిన వరము లిచ్చిన
యాటవికకులసార్వభౌముఁడు జూటభాస్వత్తుహినభాముఁడు.

ఉ. ఆఱుడియాస నీరసధరాధిప లోకము నిండ్లు వాకిళుల్
దూఱుట మాని శ్రీనగము తూరుపువాకిలిఁ జొచ్చి పాపముల్
నీఱుగఁజేసి గంధవతి నీటను గ్రుంకి మనంబులోని చి
చ్చాఱఁగఁజేయు టొప్పు త్రిపురాంతక దేవునికై నమస్కృతుల్.

ఉ. పోయెడుఁ గాల మన్యగతిఁ బొందదు మోక్షము వెండికొండకుం
బోయెడు తోవ మీ కెఱుఁగఁ బోలదు మానవులార రండు లే
ఱ్ఱాయపుఁగొండ కంచు శివభక్తులలోపల నద్రిరాజ క
న్యాయుత పుణ్యమూర్తి వలనం గడతేఱెడు జన్మఖేదముల్.

## చంద్రతారావళి

మ. చమమష్మాధర చారుసింహముఖ దంష్ట్రాకోటియో నాఁగ నం
బరశార్దూల నఖంబో నాఁగ దిమిరేభప్రస్ఫురద్గర్వ సం
హరణక్రూరతరాంకుశం బనఁగ నుద్యల్లీల నీరేఖ ని
ర్వ్యరుచిం బొల్వగుఁ బెంపగుఁ విదియచంద్రా! గోహిణీవల్లభా॥

మ. అమితధ్వాంత తమాలవల్లిల వనవ్యాపారపాకీణ దా
త్రమెు సౌగంధికషండకుట్మలకుటీరాజీసముద్ఘాటన
క్రమనిర్వాణధుకీణ కుంచికయెు నాఁగం బెంపునం నీ కళా
రమణీయత్వము చూడ నొప్పెసఁగుఁ జంద్రా! గోహిణీవల్లభా॥

## అంబికాశతకము

ఉ. ఱెప్పలబోరుఁ దల్పులిసిఱింతలు వా ఱెడుచూపుఁ గుంచియుం
ద్రిప్పి తళుక్కనం దెరచి తిన్నని మోమునఁ గాయు వెన్నెలల్
ముప్పిఱిగొన్న వేడుకలు మూఁగిన సిగ్గసియాడఁ బ్రీతినీ
వప్పరమేశుఁ జూచి తను వర్ధము గొంటి పొసంగ నంబికా.

చ. బెడఁగగు రత్నదర్పణముఁ బేరన వెన్నెలపోసి నిచ్చలుం
దుడువక పాలసంద్రిమునఁ దోచి సుధాకరు మేనికందు పోఁ
గడుగక నేరెఱేటు సితకంజము ముంపక నైజకాంతియై
తొడరినఁ దల్లి నీమొగముతో సరిపోల్వఁగఁ జాలు నంబికా.

ఉ. కూడెడు వెండ్రుకల్ నిడుదకూఁకటిఁ బ్రోవఁగ బొడ్డుపైవళుల్
జాడలుదోఁపఁ గ్రొమ్మలకచన్నులమించు దొలంక సిగ్గునం
జూడగ నేరముల్ మెఱుఁగుఁ జూపుల నీన హిమాద్రియింట నీ
వాడుట శూలికిన్ మనము వాడుటగాదె తలంప నంబికా.

ఉ. భారతివై సరోజభవు పాలవసించి రమావధూటివై
నీరజనాభుఁడెంది ధరణీధరనందనవై మహేశ్వరున్
గోరివరించి తమ్మ నినుఁ గొల్వక యూరక యేలగల్గు సం
సారసుఖంబు లీ మనుజసంతతికిన్ దలపోయ నంబికా.

ఉ. లాచి పరాంగనల్ వరవిలాస మనోహర విభ్రమంబులన్
జూచినఁజూడఁ దుత్తముఁడు చూపర జూచును మధ్యముండు తాఁ
జూచిన జూడకుండినను జూచుఁ గనిష్ఠుఁడు నన్ను వీరిలోఁ
జూచిన జూడకుండు గుణిఁజూచిన చూపునఁ జూడు మంబికా॥

ఉ. వాలిన కన్ను ముంగురులు వాతెర కెంపు మెఱుంగు జంటిపైఁ
గ్రాలెడు తారహారమును గంకణ చారు కరంబు డాఁపలన్
దూలుచునున్న పయ్యెదయుఁ దోఁచిన కన్నుల మోడ్చి మోడ్చి నీ
పాలగు నీకు మేని సగ బాలు మనంబునఁ జేర్తు నంబికా॥

ఈ పద్యములు మానవల్లి రామకృష్ణయ్యగారి త్రిపురాంతకోదాహరణ పీఠికనుండి తీసికొంటిని. దీనినిఁ గూర్చి శ్రీరామకృష్ణయ్యగారిట్లు వాకొనుచున్నారు.

"అంబికాశతకమునఁ బార్వతీనాయకాగుణవర్ణనాదులు రసజ్ఞుల కింపుగా మృదుభాషతోఁ గూర్పఁబడినవి. నేఁటికాలమున శృంగారసముద్ర సారవిధురులు గొందఱును, భక్తిరసనియమప్రణాళికాపాకీణులు గొందఱును, ఉత్తమదేవతావర్ణనముల శృంగారరసాభాసములఁగాఁ దలఁచుచున్నారు. దీనిలో నుత్తమదేవత లైనను నంబికాశివులపరస్పర శృంగారరసోన్నతి వర్ణింపఁబడినదికాని ధ్వనికారులమతమున రసాభాస మనునదిమాత్రము దీనిలో నెచ్చటఁ గానరామ."

## మదనవిజయము.

ఈ క్రింది పద్యములు రెండును మదనవిజయములోని వని శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు త్రిపురాంతకోదాహరణపీఠికలో నుదాహరించిరి.

క. సతి గుణవతి యగు నేనియుఁ
బతి కడు రత్నంబ ప్రాణబంధువ యమ్మృతం

బతివయ దుర్గుణి యగునౌఁ
బతి కెడపని చిచ్చు కాలుపక యది కాల్చున్॥

మ. గుణమున్ సుందరరూపమున్ విభవముం గూటంబు సౌభాగ్య ల
క్షణముం జారుచరిత్రమున్ వినయమున్ జాతుర్యమున్ ధర్మభూ
షణముం గల్గి పతివ్రతామహిమ మించన్ గల్గెనేఁ దత్సతీ
మణి చింతామణి దానిఁ బాల్పుఁగలుగఁ మర్త్యుండె ధన్యుం డిలన్॥

---

# వెన్నెలకంటి జన్నయకవి

మన కిప్పుడు దేవకీనందనశతక మొకటి మిక్కిలి వ్యాప్తికలది కనఁబడుచున్నది. "కృష్ణా దేవకీనందనా!" యని మకుట మున్నది. సరిగ నూఱు పద్యము లున్నవి. శత కాంతమున సీసపద్య మున్నది.

క. ఈ కృష్ణ శతక మెప్పుడు
పైకొని విన్నట్టివారు వ్రాసిన వారల్ ।
చేకొని పఠించువారలు
శ్రీకృష్ణుని కరుణ గలిగి చెలగుదు రెలమిన్॥

దీనిని వ్రాసిన దెవ్వరో యీవఱకుఁ దెలియదు. కొంద ఱిది తిక్కనసోమయాజి కృత మందురు. కొందఱు ముదాహరణకులు దీనిని "పానకాలరాయ విరచిత" మని ముద్రించిరి. తిక్కనసోమయాజి కృష్ణశతక మొండు రచి

యించె ననియు, నందు "అరయ్య శంతను పుత్రుపై విదు రుపై" యను పద్య మున్నదనియు నొకానొకడు వ్రాసినట్లు కవులచరిత్రము నుదహరించుచున్నది. అం దీ పద్యమకుటము మారియున్నది. ఈ పద్యము తిక్కనది కాదని యముద్రిత గ్రంథచింతామణిలోఁ బ్రత్యుత్తర మీయఁబడుటయేగాక, యిది దేవకీనందనశతకములోని దనికూడ వ్రాసి యాకల్పన మును జిరకాలముకిందటనే ఖండించి యున్నారు. "కరిసే లింది నూళకిఁ- దాపదికిఁ గోకల్ మెచ్చియిచ్చింది దబ్బర" యిత్యాది ప్రసిద్ధ పద్యము లిందును జానకీపతిశతకము నందును గనవచ్చును. ఎందలివో? ఈ శతకము నందలి పద్యములు రామదాసుచరిత్ర మను ప్రాచీనకావ్యమునందుఁ గానవచ్చు చున్నవి. కాని యాకావ్యము వ్రాసిన దెప్పుడో తెలియదు. ఈ శతకమునందలి పద్యములే యప్పకవీయమునం దుదాహ రింపఁబడినవి. ఇందలి 33-వ పద్యము దేశ్యనిత్యసమాసవి శ్రాంతి కుదాహరణముగ నిచ్చినాఁడు. ఆపద్యమిది.

"మ. చతురంబోధిపరీత భూవలయ రాజాసేకకోటీర రం
జితమాణిక్య విరాజమానపదరాజీవుండు ధర్మాత్మజుం
డతి కారుణ్యముచేత మత్స్యపతి కొల్వాసింపఁడే నీదు శా
శ్వత కారుణ్యము గల్గు నంతకును కృష్ణా దేవకీనందనా!"

అప్పకవీయము 3-209.

అప్పకవి క్రీ॥ శ॥ 17-వ శతాబ్దమునాఁడని మనకు స్పష్టముగఁ దెలియును. కావున నీ శతక మతని నాఁటికే

ప్రసిద్ధమై. లాక్షణికముగ నెంచుచున్నట్లు తెలియుచున్నది. క్రీ॥ శ॥ 15-వ శతాబ్దములో "దేవరాయని కరుణాకటాక్ష వీక్షణముఁ గాంచి"న నెన్నెలకంటి సిద్ధన్న కొడుకు కగు జన్నయ్య యొకఁ డుండెను. అతఁ డొక దేవకీనందనశతక మును వ్రాసినట్లు పేరమరాజు జక్కన తన విక్రమార్క-చరిత్రములో నీవిధముగఁ జెప్పియున్నాఁడు.

సీ॥ విమలవర్తనమున వేదశాస్త్రపురాణవాక్యార్థసరణికి వన్నె వెట్టె
పరమహృద్యంబైన పద్యశతంబున దేవకీతనయు విధేయుఁజేసె

రసికత్వమున దేవరాయమహారాజ కరుణాకటాక్షవీక్షణము గాంచె
కర్ణాటకటక మ్మ్రి కలయంగ మెచ్చంగ గణకవిద్యాపోషి ఘనత
కెక్కె-

గీ॥ గురులఁ బోషించె సత్కవీశ్వరుల మించెఁ
బ్రిజల బాలించె భాగ్యసంపద వహించె।
హరిత మునిముఖ్యవంశరత్నాకరేందు
చందురిఁడై యొప్పు సిద్ధయజన్న మంత్రి॥

ఇందుఁ జెప్పినట్లు "పద్యశతమే" ఈ దేవకీనందనశత కమునందున్నది. ఇతఁ డప్పకవికంటె రమారమి 200 యేండ్లు పూర్వుఁడు. కాఁబట్టి మన కితరాధారములు దీనికి వ్యతిరే కము లైనవి దొరకువఱకు నీ జన్నమంత్రియే యీ దేవకీ నందనశతకకర్త యనుకొనుట కభ్యంతర మొండఁగూడ దని తోఁచుచున్నది.

ఈ జన్నయ్య కొడుకుపేరు తాతగారి పేరగు సిద్ధన్న.

ఈ రెండవసిద్ధన్నయే విక్రమార్క-చరిత్ర కృతిపతి.

ఈతని నందులకే జన్నయ సిద్ధమంత్రియని కవి చెప్పినాఁడు. ఈ రెండవ సిద్ధమంత్రి దేవరాయనినుంత్రి యగు చామసు సుచే "చామరచ్ఛత్రాధికము" లందినట్లు విక్రమార్క-చరిత్రము నుడువుచున్నది.

చామసుసు కర్ణాటకభాషలోఁ ప్రబంధలీలలు ప్రాసిన కవి. అవి యాతఁ డఱువము తెలుఁగులలోనికి భాషాంతరీకరింపఁజేసెను. ఈ చామసుసు నల్లభమంత్రి కుమారుఁడు. పిడుపర్తి వారికి మోకిప ఘ్రగ్రహారమును తిరిగి యిప్పించిన దీ మంత్రియే!

విక్రమార్క-చరిత్రములోని షష్ట్యంతములలోఁ జెప్పిన యా కింది పద్యమువలన విష్ణుపురాణమును దెలిఁగించిన వెన్నెలకంటి సూరన్న తాతయై రెండవసిద్ధన్నకుఁ బెదతండ్రియని తేలుచున్నది.

ఉ. వెన్నెలకంటి సూర్యుఁడు వివేకగుణాఢ్యుఁడు వేదశాస్త్ర సం
పన్నుఁడు రెడ్డివేమనరపాలకుచేత మహాగ్రహారముల్
గొన్న కవీంద్రకుంజరుఁ డకుంఠిత తేజుఁడు పెద్దతండ్రిగా
నున్నతిఁగన్న సిద్ధనకు సంతతదానకళావినోదికిన్॥

అనఁగా దేవకీనందనశతకము వ్రాసిన జన్నయ్యయు, విష్ణుపురాణము తెలిఁగించిన సూరన్న తాతయు, సోదరులని తోఁచుచున్నది. "సత్ప్రబంధము లొసంగిన వెన్నెలకంటి వారిలోఁ" అను విష్ణుపురాణ వాక్యమువలనఁగూడ వెన్నెల

కంటివారిది కవిత్వసంప్రదాయముగల కుటుంబ మని మనకుఁ దెలియుచునే యున్నది.

వెన్నెలకంటి జన్నయ్య ఆపస్తంబసూత్రము వాఁడు. హారీత గోత్రజుఁడు. ఇతని తాత సూరనసోమయాజి. ఆతఁ డెద్దనపూడి రాజేంద్రచోడునిచే నగ్రహారములు, కనకదండాందోళికాచ్ఛత్రచామర ప్రముఖరాజచిహ్నముల నందిన వాఁడు. సర్వతోముఖ మను యజ్ఞమును చేసినవాఁడు. అన్నదాత. శైవాచారపావనుఁడు. జన్నయ్యకవి తండ్రి సిద్ధమంత్రి శ్రుతిశాస్త్రముల నెఱిఁగినవాఁడు. పురాణకావ్యనాటకములఁబోషించినవాఁడు. క్రతువులఁ జేయించినవాఁడు. ఇతఁడు నన్నయగంధవారణుఁ డను రాజునకు మంత్రి. ఇతని తల్లి సూరమాంబిక. ఈమె పేరయనన్ననాఁయ్యఁ డను కవికి సోదరి. జన్నయకవి సోదరుఁడు మంత్రిభాస్కరుఁడు. జన్నయ కవి మహాదాత. ఈతని భార్య అచ్చమాంబ మహాపతివ్రత. ఈతని కొడుకులు సిద్ధన్న, భైరవన్నలు. ఈ సిద్ధన్నయే విక్రమార్క చరిత్ర కృతిపతి. ఈ సిద్ధన్నకూడ కవి. ఈ సిద్ధన్న కొడుకు తిప్పన్న. తాతలు, తండ్రులు, కొడుకులు, మనుమలు కూడ వేదాచార సంపన్నులై క్రతువులొనగ్చుచు, నొకప్రక్క మంత్రులై రాజ్యాంగముల నడుపుచు, నొకచక్కి కవిత్వశ్రీని విడువక కావ్యములు వ్రాయుచు, నొకదిక్కు నీ వెన్నెలకంటినా రాంధ్రబ్రాహ్మణకుటుంబములలో నధికకీర్తిని

సంపాదించుకొని యిహపరములఁ జూరఁగొనిరి. వీరి వివరము లింకను దెలియఁగోరువారు చక్కని వైదుష్యము గల జక్కన ప్రాసిన పద్యములు విక్రమార్కచరిత్రీకృత్యాదినిఁ జదివి ధన్యులగుదురు గాక! ఈ కవి 15-వ శతాబ్దమువాఁడనుట సుస్పష్టము.

దేవకీనందనశతకము లాక్షణికు లంగీకరించిన దయ్యా నిందు కొన్ని వ్యాకరణవైరుద్ధ్యములు లేకపోలేదు. కాని యివి యాకాలపు వారు పెక్కురు వాడినందున ప్రౌఢప్ర యోగములుగఁ దీసికొనఁదగినవి. "కూడీకూడని, వండే నేర్పులు, మనవాలకింపు," ఇత్యాది ప్రయోగము లనేకము లున్నవి. దీనికిఁ బిమ్మట పోతన్న రచియించినట్లు కన్పడు చున్న నారాయణశతకమునందు దీనితో సంపూర్ణముగఁ బోల్పదగిన పద్యము లున్నవి. ఈ శతకమునందలి 15, 19, 82 మొదలగు పద్యములు సంస్కృతశ్లోకభావముల కనుసరణ ములు. 72 వ పద్యము సుమతిశతకము నందలి పద్యమున కనుకరణము. శైలిమంచిది. భక్తిరసపరిపూరితము. అన్నియు వృత్తములు. కృష్ణచర్యలే ప్రాయికముగ నుద్ఘాటింపఁబడినవి. కొన్ని పద్యములు ముద్ద లొలుకుచుండును. శైలికిఁగొన్ని పద్యములు చూపుచున్నాఁను.

ము॥ విరటుం గొల్చినవాఁడు నొక్కఁ డిలఁ బృథ్వీనాథులన్ గూల్చి సం
గరభూమిన్ ఘనవైరి వీరతతులన్ గారించుచున్ ద్రుంచి యి
ద్ధరకున్ నగ్రజురాజుఁ జేసియు తుదిన్ దా నీ కృపంబాయఁడే
సరిపోడే భువి నింద్రసూనుధృతి కృష్ణా దేవకీనందనా॥ 50

ఆంధ్రసాహిత్యపరిషత్తులోఁ గల యొక దేవకీనందన శతక ప్రతిలోఁ గొన్నిపద్యము లధిక మున్నని. సర్వేశ్వర శతకము, దాశరథీశతకమును, తత్కర్తలు తాటియాకులపై వ్రాసి యొక్కొక్క పద్యము గోదావరిలో నైచి యెదురెక్కిన పద్యమునే తీసికొని శతకముగఁ గూర్చిరని కథలు చెప్పు దురు. శతకమునందలి పద్యము లన్నియు మణులనంటివనుట కీ కథ వాడుకలోనికి వచ్చినదో? ఈ కథలకుఁ గేవలము వాడు కయేగాక యీపరిషత్ప్రతిలో దేవకీనందనశతకమున నీ పై కథకు బలమిచ్చు పద్య మొండుఁ గానంబడియెడిని.

సదయస్ఫూర్తికళల్ ఘటించి కవిరక్షశ్రేష్ఠుఁ డామోదియై
పదివేల్ పద్యములందు నూటపది సత్పద్యంబు లర్పించె, మీ
పదనీరేజములందు దివ్యతటినీపాథఃప్రపూర్ణాభి ము
ఖ్యదయన్ (ఘనిన్?) గాంచిన దౌట మీకరుణ కృష్ణా॥
1104 పరిషత్ నె 2347 రు వ్రాఁతప్రతి.

ఇట్లే "అడయారులైబ్రరీ" 32–1–44 సంఖ్య గల దేవకీనందనశతకము [వ్రాఁతవడ్డలిపి] లో నీ క్రిందిపద్యములు రెండు కనఁబడుచున్నవి. యథామాత్మకముగఁ జూపెదను.

సదయస్ఫూర్తి కళల్ ఘటించుకవిరక్షశ్రేష్ఠుఁ డుత్సాహియై
పదివేల్పద్యము లందు నూటపది సత్పద్యంబు లర్పించు నీ
పదనీరేజములందు పావననదీపాద ప్రిఘూజాభి ము
ఖ్యదశన్ గాంచినదా (వా?)ట మీకరుణ కృష్ణా॥ 100.

లేఖకుని గద్య యిట్లున్నది.

కవనాచాతురిమీర మున్న కవిరక్ష శ్రేష్ఠుఁడా (డా?) మోదియై
భువిగావించినయట్టి కృష్ణశతకంబున్ భక్తి తాత్పర్య మై

భవమొప్పన్ లిఖియించి (చె?) సద్వాకవిపాత్రివీణ్యుఁడౌ భాస్కరా
ర్యవరగ్రామణి మీ లసత్కరుణ కృష్ణా దేవకీనందనా॥ 102॥

"ఖర సం॥ ఆషాఢ శు ౫"

ఈ కవిరక్షకశ్రేష్ఠుఁ డెవ్వరు? వెన్నెలకంటి జన్నయ కర్తృత్వ మిందువలన సందేహింపవలసిన దగుచున్నది. శబ్దార్థమునే పురస్కరించుకొని చెప్పిన నది కవిరాక్షసుఁడు వ్రాసె ననవలెను. వెన్నెలకంటి జన్నయయే కవిరాక్షసుఁడా? కవిరాక్షసుఁడు డీతనికి సమకాలికుఁడై యీమోదించె నని కవిహృదయమా? లేక కవిరక్షకశ్రేష్ఠుఁ డనదగిన కవిపోషకుఁడగు జన్నయకృతమే యనమా? రక్షకశ్రేష్ఠుఁడు రక్షశ్రేష్ఠుఁడనరాదు గావునను, కవిరాక్షసులేగాక వారిలో శ్రేష్ఠుఁడుండుటను జాతివాచక మగుచున్నది. కావున నీ రెండు యూహాలును వాస్తవ మనుటకు వీలులేను. పండితులు చర్చించెదరుగాక! ముద్రితశతకముల తాటియాకులప్రతులు కలవారు ప్రతిశతకమును బరిశీలించుచుండుట ధర్మము. శతక కవులు కూడ గద్యలో కవి వివరములను పద్యముగా శతకాంతమున వ్రాయువారు. అవి కొందఱు లేఖకులు విడిచి వేయుచువచ్చిరి. చర్చచే దేవకీనందనశతకకర్తను నిరూపింప వచ్చును. నేను సాహసింపలేదు.

(1) కొన్నిపోలికలు చూపుచున్నాను.

శా॥ మాళిన్ పింఛపుదండ మొప్పగ నటింపన్ కాను శృంగారపున్
శ్రీ లెంచంగను పిల్లఁగ్రోవి రవమున్ చేకోలమున్ జెక్కుచున్

కేలన్ మెచ్చొదవింప గోపకులతోఁ గ్రీడారసస్ఫూర్తి నీ
వాలంగాచు విధంబు నేఁ దలఁతుఁ గృష్ణా దేవకీనందనా॥

— దేవకీనందనశతకము 16.

మ॥ కేలన్ గోలయుఁ గూటిచిక్కము నొగిం గీలించి నెట్టంబుగాఁ
బీలీపించముఁ జుట్టి నెన్నడుమునన్ బింఛావళిన్ గట్టి క
ర్ణాలంకార కదంబగుచ్ఛ మధుమత్తాలీ స్వనం బొప్ప నీ
వాలన్ గాచిన భావమిట్టి దని నే వర్ణింతు నారాయణా॥

— నారాయణశతకము 48.

మ॥ లలనాకుంచితవేణియం దడవిమొల్లల్ జార కస్తూరికా
తిలకంబున్ గరుగంగ లేతనగవున్ దీపింప నెమ్మోమునన్
తళుకుల్ జూపెడి చూపు లొరగిల నానారీతులన్ వేణుపు
ష్కల నాదంబులఁ బెంపుజూపుదువు కృష్ణా దే॥

— దేవకీనందనశతకము 18

మ॥ లలితాకుంచిత వేణియం దడవిమొల్లల్ జార, ఫాలస్థలిన్
దిలకం బొప్పలరంగఁ గుండలరుచుల్ దీపింప లేఁ జెక్కులన్
మొలక న్నవ్వుల చూపు లొరగిల మే న్మ్రవ్వంకలన్ బోవఁగా
నలి గైకొందువుగాది నీవు మురళీనాట్యంబు నారాయణా.

— నారాయణశతకము 53

ఇట్లు 80 వ నారాయణశతకపద్యమునకు 88 వ దేవకీ నందన సర్వేశ్వరశతకమునఁగూడఁ బోలిక లున్నవి చూడ నగును. పోతన్నవంటి వారేగాక యనేక శతకకర్తలీ ప్రాచీన శతకరత్నము నందలి భావముల సంగ్రహించుచువచ్చిరి. దేవకీనందనశతకము ప్రాయికముగా భారతము నందలి విషయములను, నారాయణశతకము భాగవతమునందలి విషయములను జెప్పును. భూర్జటికూడ దేవకీనందనశతకమును జదివి

యుండవలెను. దేవకీనందనశతకమునందలి 76 వ పద్యమున యతితప్పు "నా నావేదపురాణ – మీనామాంక – న్నాశ్చ ర్యమే." 70, 71 పద్యములలో రాజుల నిందించెను.

శైలికి మఱికొన్ని పద్యములఁ జూపెదను.

శా॥ నీడల్ దేరెడు చెక్కుటద్దములతో నిద్దంపుఁ గెమ్మోవితో
కూడీకూడని చిన్నికూకటులతో గోపార్భకశ్రేణితో
వీడాశూన్యకటీరమండలముతో వేడ్కన్ వినోదించు చు
న్నాఁడా శైశవమూర్తి నేఁ దలఁతు కృష్ణా దేవకీనందనా॥ 4

మ॥ కొలిచేదిన్ వగలేకనే, నడిగితే కోపించు టీలేకనే
చెలువం బెచ్చుట కోకనే, విభవముల్ చేకూరుటల్ రూకనే
బలవంతుండగు మూకనే సతిజెడున్ ప్రాణేశుగైకోకనే
జలదశ్యామల శంఖచక్రిధర కృష్ణా....॥ 42

శా॥ శ్రీలక్ష్మీధవ వాసుదేవ వరరాజీవాక్ష పద్మాసనా
వ్యాళాధీశ్వర శర్వపణ్ముఖ శుకాద్యస్తోత్ర సత్పాత్ర గో
పాలానీకముఖాబ్జభాస్కర కృపాపాథోధి నన్ గావు మా
ద్గాలంకారమయూరపింఛధర కృష్ణా దే....॥ 47

మ॥ అరయన్ చందనగంధిపై విదురుపై నక్రూరుపైఁ గుబ్జపై
నరుపై దౌపదిపైఁ గుచేలునిపయిన్ నందవ్రజస్త్రీలపై
గరుణంగల్గు భవత్కృపారసము నామోఁదన్ గొంతరానిమ్ము నీ
చరణాబ్జంబులు నమ్మినాఁడ హరి కృష్ణా....॥ 91

మ॥ కరి నేలింది హుళక్కి, దౌపదికిఁ గోకల్ మెచ్చి యిచ్చింది ద
బ్బర, కాకాసురునిన్ కటాక్షమునఁ జేపట్టిం దబద్ధం, బహో
శరణన్నన్ బగవాని తమ్మునికి రాజ్యం బిచ్చుటల్ కల్ల, యి
త్తరి నన్నేలిన నిక్క మీ కథలు కృష్ణా....॥ 100

# వేమన్న

ఇతఁడు మనదేశమునం దాబాలగోపాలమునకుఁ దెలిసిన మహాకవి. ఈతని పద్యములు వినని యాంధ్రుఁడుకాని యీతని పద్యమును జదువలేని యాంధ్రాక్షరాస్యుఁడొక్కఁడుగాని లే రనుట యతిశయోక్తికాదు. ఆంధ్రేతరు లగు ద్రావిడులు కర్ణాటకులును గూడ నీతని గూర్చి వినియున్నారు. వేమన్న పేరు విననివారు దక్షిణహిందూస్థానమున లేరు. ఇంత మహాకవి చరిత్రము మాత్రము సత్యముగ నిర్ధారణము కాకపోవుట శోచనీయము. వేమనచరిత్రములు పదిపండ్రెండుగురు వ్రాసియున్నారు. కాని కొన్ని వాడుకకథలు, కొన్ని వాడుకమాటలను విని వ్రాసినవేకాని యవి సత్యములో యసత్యములో మనకుఁ దెలియదు. వేమన్న 500 సంవత్సరములకాలములో దైవముగాఁ దలఁపఁబడుచుండుటచే నీతని పేరుతో ననేక మహిమలు, అతిమానుషచర్యలు గల కథలు చేరిపోయినవి.

ఈతఁ డేయూరివాఁ డని చర్చలు జరిగియున్నవి. కొందఱు కొండవీడువాడనిరి. భ్రాతృదత్తమండలము వాఁ డనెను. క్యాంబెలు కటారుపల్లె ప్రాంతములవాఁ డనెను. నే నొకసారి రాజమహేంద్రమువాఁ డైయుండు నని తలంచితిని. కాని వేమన్నయే తన పద్యములలో నొకచోట నిట్లు చెప్పుకొనెను.

"ఆ. ఊరు కొండవీడి కునికి పశ్చిమవీధి
మూఁగ చింతపల్లె మొదటియిల్లు
ఎడ్డిరెడ్డికుల మదేమని తెల్పుదు
విశ్వదాభిరామ వినురవేమ".

పాఠాంతరము.

ఆ॥ ఊరు కొండవీడు నునికి పశ్చిమవీధి
మూఁగ చింతపల్లె మొదటియిల్లు
అరసిచూడ బయలు నదెముక్తి శివుఁడయా
విశ్వదాభిరామ వినురవేమ॥

వేమన్న స్పష్టముగఁ దనది కొండవీ డని చెప్పుకొని నను సమాధి కటారుపల్లెలో నుండుటచే నీతఁడు తనకడపటి దినములు కటారుపల్లెలో గడపె నని కొంద ఱూహించుచున్నారు. ఇది సత్యమే కావచ్చును.

వేమన్న యేకాలమువాఁ డనునది కూడ నిదివఱకు విస్పష్టము కాలేదు. బ్రౌనుదొరగారు 17వ శతాబ్ది మనిరి. క్యాంబెలుదొర 16వ శతాబ్ది మనెను. ఇంకకొంద ఱింకొక విధముగ ననిరి. ఎవ్వరు చెప్పుదానికి నుపపత్తులు చాలవు. ఒకవిధముగఁ జూపుచున్నాను చూడుఁడు. వేమన యీక్రింది పద్యములో రాయనిభాస్కరు నిట్లు పొగడియున్నాఁడు.

"ఆ. పరగ రాయనికుల బాచని ధన మెల్ల
బట్లపాలు కవులపాలు తలఁప
నొనర హీనజనుని ధనము దాయాదుల
పాలు జారకాంత పాలు వేమ"

ఇందువలన నీతఁడు రాయనిభాస్కరునికిఁ బిమ్మటివాఁడని తెలియుచున్నది. కాని క్రీ॥ శ॥ 1386 మొదలు క్రీ॥ శ॥ 1530 వఱకు నెందఱో భాస్కరు లుంట వేమన్న యేభాస్కరునిపొగడెనో తెలియదు.

ఇఁక వేమన్న నీ క్రిందికవులు పొగడియున్నారు.

(1) కౌండిన్యగోత్ర నిమ్మల వెంకటార్యసుతు డగు లక్ష్మణకవి తన యేకామ్రలింగశతకమునందు "భీమ వేమా నంత బిరుద కవుల" అని పొగడెను.

(2) ఇన్వటూరి శరభనారాధ్యశిష్యుఁడును, అష్ట విధకవిత్వప్రవీణుఁడును, సర్వేశ్వరచరిత్ర మను తోభ్యచరి త్రమును ప్రాసినవాఁడును నగు పింగళి ఎల్లనార్యుఁడు తన గ్రంథమునందు సర్వేశ్వరశతకకర్త యగు యథావాక్కుల అన్నమయ్యను, వృషాధిపశతకకర్త యగు పాలుకురికి సోమ న్నను, శివదేవుని, గణపతిదేవునిఁ బొగడి "వేమనఁ గీర్తించి విమలమతిని" అని మన వేమన్నను నుతించెను. ఈ కవి క్రీ॥ శ॥ 1590–1620 వాఁ డని కవులచరిత్రము నుడువు చున్నది. కావున వేమన్న యింతకు బూర్వుడు కావలెను.

(3) అన్యవాదకోలాహలకర్త శివయోగీందు)లు (సోమనాథుఁడు?) కూడ నొక వేమన్నను బొగడియుండెను. కాని శైవభక్తులలో "చేటల వేమయ్య" యొకఁడు "బెలిదే వర వేమయ్య" యొకఁడు పండితమల్లికార్జునుని కాలమునందే

యున్నందున శివభక్తుఁడగు వేమయ్య మన వేమన్న కాఁజాలఁడు. ఐతే పై కవులుకూడ శివభక్తు లగు వేమయ్య లనే పొగడియుండఁగూడదా? అని శంకచేసికొనవచ్చును. కాని వారు కృత్యాదినిఁ జేయునట్టి యాదికవిస్తుతులతో నితర కవులతోపాటు పొగడిన వేమన్నను మన కవివేమన్న యనియే తలంపవచ్చును.

(4) తురగా రామకవి నాగరఖండమును వ్రాసెను. ఇతఁడు 16వ శతాబ్దాంతమం దుండవచ్చు నని కవుల చరిత్ర మనుచున్నది. నాగరఖండము క్రీ॥శ॥ 1581 నందున్న కుతుపుశాహి కాలమునందుఁ బుట్టినది. ఈ గ్రంథమునందు "శరభాంకు రాజశేఖరుని వేము" అని రామకవి పొగడి యుండెను. కావున వేమన్న క్రీ॥శ॥ 1581కిఁ బూర్వుఁడై యుండవలెను.

ఇదిగాక కోమటి వేమన్న కాలమున తురగా రామ కవి (రాయనిబాచనితో సమకాలమున) నుండె నని చాటు పద్యమణిమంజరిలో నున్నది కాని దానియాదార్థ్యము సరిగఁ దెలియదు.

(5) కృష్ణరాయలకాలమునం దున్న ఎడపాటి ఎట్టా వ్రాసెగడ తన మల్లాణచరిత్రమునందు వ్రాసినపద్యములు రెండు చూపెదను.

ఉ॥ ఇట్టి మహాప్రభానపర మేశ్వరమూర్తివి గాన నీవు చే
పట్టితి మేలు చుండిపుర పాలక కాళనమంత్రిచంద్ర ము

నట్టిగఁ గృష్ణరాయ జనకాంతున కీయక దాఁచినట్టి యా
రట్టడి యైన యెట్టికవి రాజిత మశ్మ్రాణ కావ్యకన్యకన్.

ఈ కవి కృష్ణరాయనికాలమువాఁడు కదా! ఈతఁడు వేమన్నను బొగడెను.

"వినుతులొనర్తు నాంధ్ర సుకవిపరిభు నన్నయభట్టుఁ, దిక్కన
జ్ఞను, శివదేవు, భాస్కరుని, జక్కన, నాచనసోము, సర్వదే
వుని, భవదూరు, వేము, నలపోతనఁ, బిల్లలమర్రి వీరభ
ద్రుని, శరభాంకు, వీరకవి, ధూర్జటిఁ, గేతన, భట్టబాణునిన్"

కాఁబట్టి వేమన్న యీ యెఱ్ఱాప్రెగడకంటెఁ బూర్వుఁడు కావలెను. అనఁగా కృష్ణరాయనికిఁ బూర్వుఁడు. వేమన్న మిక్కిలి ప్రఖ్యాతి నొందిన పూర్వుఁడు కానియెడల బ్రాహ్మణు లగు ఎఱ్ఱాప్రగడ, తురగా రామకవి, మున్నగువారీతని ప్రాచీనకవులలోఁ జేర్చి నుతు లొనర్పరుకదా! కావున వేమన క్రీ॥శ॥ 1505కుఁ బూర్వుఁడు కావలయును.

ఇట్లొకవిధముగ వేమన్న రాయనిబాచ (క్రీ॥శ॥ 1386) నికి కృష్ణరాయ (క్రీ॥ శ॥ 1505) నికి నడుమకు వచ్చినట్లు తలంపనచ్చును.

ఇది వేమన్న కాలము కనుగొనుట కొకమార్గమే యైనను దీని కొక ప్రతిబంధక మిటీవల చేర్పఁబడినది. కొన్ని వేమన శతకప్రతులలో పైరాయనిబాచని పద్యమునకుఁ బిమ్మట నీ క్రిందిపద్యముకూడ వెంటనే కనఁబడుచున్నది.

"ప్రాకటముగ నిట్టిలోకములో గంటి
పల్లెముత్తఁ డెన్న పరమగుణుఁడు
అన్నదానమునను హరపూజచేతను
హరునిలోనఁ గలసె నరయ వేమా॥"

ఈ రెండుపద్యములు వరుసగా నొకదాని వెనుక నింకొకటియే కొన్నివాఁతప్రతులలో నుండెను. "లోక ములోఁ + గంటిన్ + పల్లెముత్తఁడు" అని కొంద అర్థము చేసి యీ "పల్లెముత్తఁ" డెవ రనుకొనిరి? వావిళ్ళవారి వ్యాఖ్యాతులు "గంటిపల్లె ముత్తఁ" డనిరి. శ్రీ అనంతకృష్ణ శర్మగారు "గంటిపల్లె ముత్తఁ"డని మాత్రము వేమన్న పొగడె ననిరి. ఈ నడుమ ముప్పదియిద్దఱుమంత్రుల చరిత్ర మున నొకపద్యము కనఁబడినది.

చ. కమలభవాండభాండమునఁ గల్గిన నందవరంపు టిండ్లలోఁ
బ్రముఖుఁడు రాయనిభృనిభాస్కరుఁడే నెఱదాత, పిమ్మటన్
విమలగుణౌఘ "గుంటుపలి వీరయముత్తఁడె" దాత, భట్టసం
భ్రమఘనదానరూఢి నొకపాటి వదాన్యుల నెన్న నేటికిన్॥

ఈ "గుంటుపల్లి ముత్తఁడు" రాయనిభాస్కరునివలెనే ముప్పదియిద్దరు మంత్రులలోనివాఁడు. కావున వేమన్న పొగడిన దీ "గుంటుపల్లెముత్తఁ" డనుమంత్రినే కావలయును కదా! ఏమనఁగా? పైపద్యములో రాయన బొచని తరువాత నీతఁడే దాత యని యున్నది. ఈతఁ డన్నదాత యని మంత్రులచరిత్రము విశదము చేయుచున్నది. కావున వేమన్న

యీగుంటుపల్లి ముత్తని పొగడి యుండవలెనుకదా! అట్లు యినచో నీ ముత్తఁడు,

కll పొందుగ శరజలనిధి హరి
చందనతరు చంద్రిసంఖ్య (1545) శకవర్ణంబుల్
దుందుభి నాషాఢంబున
నందముగా వీరముత్తఁ డరిగెన్ దివికిన్ ll

అని ముత్త మంత్రి కీర్ll శ॥ 1622 లో మరణించె నని యున్నది. ఈ చాటుపద్య మసత్య మనుకొంద మనిన నీతఁడు శా॥ శ॥ 1500 మల్కి-భరాముపాదుషా కాలమునందు సంస్థానమును పాలించినట్లును శా॥ శ॥ 1528 లో చినపసుమ ర్తిగ్రహారమిచ్చినట్లును మంత్రిచరిత్రము చెప్పుచున్నది. (చూడుడు పుట 74, 76, మంత్రులచరిత్ర, నియోగిపత్రిక వారిప్రతి.) ఈ మంత్రులచరిత్రమునందుఁ జెప్పిన కాలము నందే ముత్తమంత్రి యుండుట సత్యమగునేని వేమన్న యీత నికొఱకు 17 వ శతాబ్దమునకు వచ్చియుండఁడుకదా కీర్ll శ॥ 17 వ శతాబ్దమునం దున్న వేమన్నను క్రీ॥ శ॥ 1530, 1590, 1600 లలో నున్నకవు లెట్లు పొగడియుందురు? కావున నీ పద్యమ్రక్షిప్తము కావలసియున్నది. ఏ భట్రాజులో వేమన మకుటమున కనువగున ట్లతికించి యుందురా?

ఇది యిట్లుంచి యింకొకమార్గమున వేమన్న కాలనిర్ణయమును బరిశీలించెదముగాక !

వేమన్న యొక చోట నాదికవిస్తుతి నిట్లొనరించియుండెను.

"భవదూరుఁడు, శరభాంకుఁడు
శివశీలుఁడు వేయుగోటి సిద్ధేశ్వరుఁడున్
శివభృత్యుఁడు, వటమూలుఁడు
శివమయ చిన్మయుఁడు సోమశేఖరగురుఁడున్॥

(12—1—35 ఓ. కై.)

ఈ సోమశేఖరగురుఁ డెవ్వ రని చూడ 15 వ శతాబ్ది మునందుఁ బోతన్నగురు వని వీరభద్రవిజయమునందుఁ జెప్పిన "సోమశేఖరుఁడు" కనఁబడుచున్నాఁడు. ఈ సోమశేఖరుఁడే వేమన్న, పోతన్న లను స్వతంత్రకవుల నిద్దఱి "శైవాద్వైతుల" నొనరించి మనకుఁ బ్రసాదించె నని తోఁచుచున్నది. పోతన్న కాలముకూడఁ గృష్ణరాయని కించుక పూర్వమే గనుక నీ వేమన్నకవికూడ మన మూహించినట్లు 15 వ శతాబ్దము వాఁడే కావలయును. వేమన ప్రాసిన కొన్ని పద్యములవలన నాతఁడు 15 వ శతాబ్దమునందే పుట్టుట నిర్ధారణ మగునేని క్రీ॥ శ॥ 1412 సం॥ రమునకుఁ సరియైన నందన నామసంవత్సర కార్తీక శుద్ధ పున్నమినాఁడు పుట్టి, క్రీ॥ శ॥ 1480 కి సరియైన శార్వరినామసంవత్సర చైత్ర శు॥ నవమి నాఁడు సిద్ధిపొందె నని యూహింప వీల్ఱున్నవి.

వేమన్న కాఁపునని యాతఁడే చెప్పుకొనెను. వేమన చరిత్రము ద్విపదకావ్యము (అముద్రితము. ఆంధ్రసాహిత్య పరిషత్తులో నున్నది. నె 744 రు. చూడుఁడు.) నందు నట్లే

యున్నది. దక్షిణమండలములలో రెడ్లనే కాపు లందురట. వేమన్న రెడ్డి నని ప్రభువంశము వాడ ననికూడ జెప్పుకొని యున్నాడు.

"వితతముగాగను వేమనరెడ్డి"

(వేమన పుట 52)

"వేమన్నపాల శేఖరా !" (వేమన పుట 54)

"నోరాజవేమాహ్వయా" (వేమన పుట 55)

ఈతని తండ్రి తుంగ కేశవుడని, తల్లి లక్ష్మాంబ యని, జ్యేష్ఠ సోదరుడు పాపన్న యని, తమ్ములు కేశవ నారాయణు లనియు ద్విపదకావ్యమునం దున్నది. తక్కిన గ్రంథము లింకొకవిధముగ వ్రాయుచున్నవి.

వేమన్న రెడ్డిరాజ్యము పతన మగుననగాం బుట్టి తన యెదుట రాజ్యము నశించుట కన్నులార జూచినవాడు. భోగములు నశ్వరము లని కనుగొనినవాడు. చిన్నతనమున నిష్టమునచ్చినట్లు సంచరించెను. బుద్ధిశాలి. జ్ఞానముకలిగి, సోమ శేఖరునివంటి గురువుసంబంధముచే శైవాద్వైతియై తన పూర్వజీవితమును, దేశము నందలి శైవవైష్ణవకలహాములను, బాహ్మణపాశ్చిబల్యమును జూచి, మొదలే, మాయాసమన్విత మగుప్రపంచమునందు - దానివృత్తమునందు - విముఖుడై సత్యమార్గమును, ఋజుమార్గమును వీడి, భక్తి మతముల పేర బ్రజలు మూర్ఖాచారపీడితులై పోవుచున్నా రని తలంచి వారికందఱకు జ్ఞానము గోరుముద్దలుగాం బెట్టుట కారంభిం

చినవాఁడు వేమన. ఈతనికాలము నందే యీతనిఁ బ్రజలు మహాత్మునిగాఁ దలంచి పూజించువారు. ఇతఁడు చిన్నతన మునందు వేశ్యాలోలుఁడని, బంగారము చేయువాఁడు, పుచ్చకాయలలో బంగారము పండించె నని విచిత్రకథ లెన్నియో చెప్పుదురు.

వేమన్న గొప్ప భాషాతత్త్వవేత్త కాఁడు. సంస్కృత పండితుఁడు కాఁడు. కాని తనకు వచ్చిన స్వచ్ఛమైన తెలుఁగు భాషలో నమృతమును బామరుల కందజేయఁగల తేటమా టలలోఁ దేనెల తెఱల నూటలూరించినవాఁడు. సులభశైలి లోఁ సంగ్రహరచనములో, నూటిసూక్తులలో, అన్వయసౌ లభ్యములో నీతని కీతఁడే సాటి. ఇంతమధురముగఁ జేటుగఁ బద్యములు ప్రాసిన కవు లీతనికిఁ బూర్వమందుఁగాని, పర మందుఁగాని కనఁబడరు. వేమన్న పాదపూరణములు మొద లగు వ్యర్థపదములు లేకుండఁ జక్కని యుపమానములతోఁ సహజ మగు పోలికలతో, జాతీయములతో చంటిపిల్లలకు, గూడఁ దెలియునట్లు వ్రాయును. తెలుఁగు చదువుకొనువారి కీతని పద్యములు చనుబాలవంటి వనుట యతిశయోక్తి కాదు.

వేమనను ద్రావిడభాషయందు నీతివాక్యములు ప్రాసిన 'అవ్వాయి' తోను, కర్ణాటకమునందలి 'సర్వజ్ఞు'నితోను, గ్రీకు కవి యగు 'లూషియ్ర'తోను, మహారాష్ట్రుఁడగు 'తుకారాము' తోను బోల్చవచ్చును. వేమన్న వేదాం

తము, నీతులు, సత్యములు, నింద, హాస్యము మొదలగు విషయము లనేకములు వ్రాసెను. ఆతఁడు విని చేతితో వ్రాయ లేదు. వినువారు, శిష్యులు వ్రాసికొనిరి. వేదములవలె నవి నిలచియున్నవి. వేమన్న యుత్తరవయస్సున నీపస్యము లన్నియు నాతని శిష్యులుకోరఁగా నొక గ్రంథరూపమున సమకూర్చియుండినట్లు ఫలశ్రుతి, పద్యసంఖ్య, కావ్యాదిని కవిస్తుతి, గురుస్తుతి చెప్పుచున్నవి.

ఈతఁడు శైవావైష్ణవాతి. శివుని నామము పరమాత్మార్థమున వ్రాసి యున్నాఁడు. శైవమునం దించుక యభిమాన మును జూపిన ట్లనుమానింపవచ్చును. వేమన్న దిగంబరియై వీధుల వెంబడి తిరుగువాఁ డని వాడుక కథలేగాక యాతని వాక్యములును, శ్రుతపటములును సాక్ష్య మిచ్చుచున్నవి. వేమన్న జీవితకాలమునందే గాక యిప్పటికిని ననేకులు వేల మంది శిష్యులు గలరు. అనేకు లీతనివలెఁ బద్యములు వ్రాసి నట్లు రమారమి యేఁబది గ్రంథములు చూపవచ్చును. వేదాం తకవుల కీతఁడు మార్గదర్శి. ఈతఁడు తనకుఁ బూర్వులైన శైవకవులగు పండితారాధ్యులు, పాలుకురికిసోమన్న, యథా వాక్కు-ల అన్నమయ్య మొదలగువారి ననుకరించుటయే గాక సంస్కృతమునం దున్న వేదాంతగ్రంథముల భావములు పామరులకుఁ దెలియునట్లు తేటపఱచిన భాగము లనేకము లున్నవి. వేమన్న ముకోపియై వేదాంతి కుండరాని యహం భావము కలవాఁ డని యాతని వాక్యములే చూపవచ్చును

గాని యా కోపము సత్యము తెలియక ప్రపంచము పెడదారి నున్నది కావునఁ దన మార్గమునకు రమ్మని కోరునట్టి యు ద్రిక్తహృదయమునఁ బల్క-న పల్క-లేకాని యాతఁ డొక జాతిని గాని, వేదములఁ గాని, కర్మలఁగాని, నీచబుద్ధితో గర్హించినవాఁడు కాఁడు.

ఈతని మరణానంతర మీతని శిష్యు లొక సమాధిఁ గట్టి కటారుపల్లెలో నీతని పూజించుచున్నారు. ప్రతిసంవత్స రము చైత్ర శు॥ నవమి నాఁడు తిరునాళ్ళు జరుగుచుండును. వేమన్నకు ప్రొక్కు-లు చెల్లించెదరు. ఆరాఁబడి యధికమై, వేమన్న వంశీకుల మని చెప్పుకొనువంశములవారు వేఱుపడి యిప్పుడాప్రాంతముల ననేక సమాధులు కట్టుచున్నారు. వేమ న్నల మని గుఱ్ఱము లెక్కి యీతని శిష్యులు సంచార మొనర్చి ప్రజలకడ ధనము స్వీకరించుచుందురు.

వేమన్న శైలి తెలియుటకుఁ గొన్ని పద్యములఁ జూపి ముగించెదను.

ఆ. వంపుకట్టి కాల్చి వంపు దీర్పఁగవచ్చు,
కొండ లన్ని పిండి గొట్టవచ్చు
కఠినచిత్తు మనసు కరగింపఁగారాదు॥ వి॥

ఆ. కోపమునను ఘనత కొంచమైపోవుము
గోపమునను మిగుల గోడు గలుగుఁ
గోప మణఁచె నేని కోర్క-లు నీడేఱు॥ వి॥

ఆ. ఉప్పులేని కూర యూనంబు రుచులకుఁ
బప్పులేని తిండి ఫలము లేదు

అప్పులేనివాఁడె యధిక సంపన్నుఁడు॥ వి।

ఆ. పట్టి విడువరాదు పదిలక్షులకునైనఁ
బెట్టి చెప్పరాదు పేఁదకైన
వెట్టి గొలువరాదు విభుఁ డెంత ఘనుఁడైన॥ వి।

ఆ. ఇనుము విఱిగినేని యినుమూఁది ముమ్మారు
కాఁచి యతుకవచ్చుఁ గ్రమముగాను
మనసు విఱిగినేని మఱిజేర్చరాదయా ॥వి॥

ఆ. చంపఁదగినయట్టి శత్రువు తన చేతఁ
జిక్కినేనిఁ గీడు సేయరాదు
పొసఁగ మేలుచేసి పొమ్మనుటే చాలు॥ వి।

ఆ. పనసతొనలక్నఁ బంచదారలకన్న
జుంటితేనె కన్న జున్నుకన్నఁ
జెఱకురసము కన్నఁ జెలిమాట తీపిరా॥ వి॥

ఆ. పతిని దూరరాదు సతి మానవతియైనఁ
బెట్టి చెప్పరాదు పెద్దకైనఁ
బతిని విడువరాదు పదిలక్షులకు నైన ॥ వి॥

ఆ. తనదు సవతితోడఁ దన యాయుధముతోడ
నగ్ని తోడఁ బరుల యాలితోడ
హాస్యమాడు చెల్ల హానిప్రాణమునకు ॥ వి॥*

—o—

* వేమన్న సంపూర్ణజీవితము— బోధనలు తెలియఁగోరు వారు నేను వ్రాసిన "వేమన" యను పెద్దగ్రంథమున విశేషములఁ జూచునది.

# బమ్మెర పోతనామాత్యుడు.

ఈ మహాభక్తునిచరిత్రము తెలుఁగుదేశమునం దాబా
లగోపాలమునకుఁ దెలియును. ఈతఁడు వ్రాసిన యాంధ్రభా
గవతము సుప్రసిద్ధ మైనది. ఇందలిగజేంద్రమోక్షము,
రుక్మిణీకళ్యాణము, కుచేలోపాఖ్యానము, శ్రీరామచరిత్ర
మును గూడ బాలురు బాలికలును వీధిబడులలోఁ బఠించు
చుండెడివారు. ఆంధ్రకవులచరిత్రములలో నీతని చరిత్రము
వివరముగ వ్రాసియున్నారు. కావున విశేషములే యిందు
వ్రాయుదును.

ఇతఁడు వ్రాసినట్లు చెప్పుగ్రంథములు (1)వీరభద్రవిజయము
(2) నారాయణశతకము (3) భోగినీదండకము (4)శ్రీమదాం
గవతము. ఇందలి కడపటిగ్రంథములోఁ జాలభాగ మితఁడు
వ్రాసిన దైనను పంచమ షష్ఠస్కంధములు, ఏకాదశ ద్వాద
శస్కంధములును పోతన్న శిష్యులో, తరువాతవారో యైన
గంగన, ఏర్రాప్రి సింగన, హరిభట్టు, వెలిగంటల నారయ,
మొదలగు కవు లనేకులు వ్రాసియున్నారు. తక్కిన మూఁడు
గ్రంథములును గూడఁ బోతన్న వ్రాసెననువారును వ్రాయ
లేదనువారును గూడఁ గలరు. వీరభద్రవిజయ భోగినీదండక
కర్తృత్వ విషయమై నా యభిప్రాయము స్థూలముగఁ జెప్పి,
పిమ్మట నారాయణ శతకకర్తృత్వమును గూర్చి విచారించె
దముగాక!

## వీరభద్రవిజయము.

ఇది స్పష్టముగఁ బోతనకృత మని కృత్యాదివలనఁ దెలియుచున్నది. కాని యందలి యొక్కింది పద్యమువలన నిది పోతన్నకృతము కా దని వాదించుటకు వీలగుచున్నది.

"భాగవతప్రబంధ మతి భాసురత నొచియించి దక్షకృ
త్యాగకథాప్రసంగమునఁ నల్పవచస్కుఁడ నైతిఁ దన్నిమి
త్తాగమవక్త్రికోషపరిహారతకై యజనైకశైవశా
స్త్రాగమవీరభద్రవిజయంబు రచించెద వేడ్కతోడుతన్."

ఈపద్యము పోతన్న వీరభద్రవిజయపుశైలిలో లేదు సరిగదా యిందలి కథయు సత్యముకాదు. ఈ చర్చ సంపూర్ణముగ శ్రీగురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారు తమ కవిజీవితములో వీరభద్రవిజయవివేక మని 623 పుటలోఁ జర్చించియున్నారు.

పై పద్యము సత్యమైనచో వీరభద్రవిజయము సృష్టి గ్రంథ మనుట కావంతయు సందేహములేదు. ఏమంచరా? అనర్గళప్రవాహమువలె భాగవతప్రబంధము వ్రాసిన పోతన్న తప్పులతడిక యగు వీరభద్రవిజయమును దానిపిమ్మట వ్రాసియుండ నేరఁడు. పైఁగా నాపద్యము ముద్రిత ప్రతి లోనే కనఁబడుచున్నదికాని వేర్వేఱు దేశములయం దున్న పది తాటియాకుల గ్రంథములఁ బరికించినను పైపద్యము వ్రాతప్రతులతోఁ గనఁబడదు. కావున వీరభద్రవిజయ

మును ముద్రించిన శైవులో లేక వారిప్రతివాసిన వారి పూర్వులో దఱుకథలోఁ బోతన్న శివనింద్రవాఁ నను భ్రాంతిచే నీ పద్యము వ్రాసి దాని కతికించియుందురు. కాని దేశమునం దది వఱకే వాడుకలో నున్న యితరప్రతులలోని కాపద్య మెక్కలేదు. వీరభద్రవిజయము శైవగురువుల ప్రోత్సాహముచే వ్రాసితి నని పోతన్నయే చెప్పియున్నాఁడు. పోతన్న శుద్ధశైవకుటుంబమునఁ బుట్టినట్లు భాగవతకృత్యాదియే సాక్ష్యమిచ్చుచున్నది. ఆ శైవాచారసంపద కల కుటుంబమునఁ జిన్నతనములోఁ దా నీగ్రంథము వ్రాసితి నని పోతన్న చెప్పెను.

"వ. అయ్యవసరంబున సోమశేఖరుఁడు (ఇవ్వటూరిసోమశేఖరగురువు) ఇట్లనియె.

సీ. గీ. ఉన్న వైనను మా కెల్ల నూహలోన
వింతపండువు బోలెను వీరభద్ర
విజయమెల్లను వినఁ గడు వేడ్క యయ్యె
నది తెలుఁగున రచియింపు మభిమతముగ॥

ఆ. పిన్నఁవాడ ననియఁ బెక్కు సత్కృతులను
వినినివాఁడ ననియు వెఱపు మాని
మత్ప్రిభావదివ్యమహిమచే నెంతైన
కవిత చెప్ప లావు గలదు నీకు॥

కావున నిది బాల్యమున వ్రాసె ననుట స్పష్టము. అదివైన గురువు బలవంతముచే వ్రాసెను గాని "పలికిం చెఁడువాఁడు రామభద్రుండఁట" యని భాగవతమువలె

తనగంటము కసితీర్చుకొనుటకు వ్రాసినది కాదు. భావము లున్నవి. భాష లేదు. కవితాధార యున్నది. గంటము నడు వదు. ఈ స్థితి గురువు కనిపెట్టి "సాధకముగ నిది వ్రాయుము నాయనా!" అని కోరెను. పోతన్న వ్రాసెను. భాగవతము నకుఁ బిమ్మట వ్రాయక బాల్యమునసే వ్రాసె ననినచో ప్రతిపక్షు లేమియు నీవాదమును ఖండింపలేరు.

## భోగినీదండకము.

భోగినీదండకము నందలి కథ యసత్యము. అట్టికథ యేడెనిమిది చోట్ల జరుగదు. పోతన్న కాలములో భోగినీదం డకమునందుఁ జెప్పిన కుమారాన్నపోతావనీనాథుఁడు తండ్రియు, పోచమాంబ తల్లియుఁ గల సింగభూపతినిఁ జూపు వఱకు నాదండకము పోతన్న వ్రాసె నన వీలులేదు. అది రాజసౌందర్యవర్ణనముకొఱ కెవ్వరో కవి వ్రాసియుండును. ఒక వేళఁ బోతన్న వ్రాసినను దానియందు దోషము లేదు. శైలిచూచి భ్రాంతిపడి యిది పోతన్న కంటఁగట్టి యుందురు. ఇంతకంటె నధికవివరములు వలసినవారు ఆంధ్రవాఙ్మయ చరిత్రము పుటలు 381-386 చూడుఁడు. భోగినీదండకకర్తృత్వమును గూర్చి వేఱుగఁ జర్చింప వలసినంతసాధనసామగ్రి చేర్చియున్నాను. కావున నిది పోతన్న దే యనుటకుఁ దగినంత నిదర్శనము లేదనియు, నొకవేళఁ బోతన్న వ్రాసినను దండక రచనమునందు దోషముగాని, యాతని నియమభంగముకాని కలుగలే దనియు మసవిచేయుచున్నాను.

## నా రా య ణ శ త క ము.

పరిషత్పత్రికలోను, ఆంధ్రపత్రికలోను దీని కర్తృత్వ మును గూర్చి విపులముగఁ జర్చ జరిగియుండెను. కాని యీ వివాదము యుక్తులతోఁ గూడినదేకాని సరియైన కావ్యపఠన మొనర్చి చేసినచర్చ కాదు. నా వ్యాసమునందు ముం దీచర్చ చేయుదునని చెప్పియుంటిని. కావున సాధ్వసమైనం తలో నిచ్చట వివరించెదను.

ఈ శతకము ప్రతులు నేను నారాయణశతకము మొట్ట మొదటఁ బ్రకటించిన నాఁటికి రెండున్నవి. ఒక టున్న దని వింటిని. ఇప్పుడు పదిప్రతులు దేశములో దొరకుచున్నవి. ఎన్నిప్రతులు చూచినను రెండుప్రతులలోఁ దప్ప గద్యము లేదు. ఆ గద్య మైనను శతకము పోతన్నదని యెఱిఁగియున్న వారు వ్రాసిన భాగవతగద్యమేకాని యీగద్యము శతకాంత మునఁ బోతనామాత్యుఁడే వ్రాసియుండె నని ఋజువుచేయ లేము. కాని చిరకాలమునుండి యీశతకము వాడుకలో నున్నది. వెల్లంకి తాతంభట్టు పోతన్న భాగవతము లాక్షణి కముగ నెంచలేదని శ్రీ వీరేశలింగముపంతులుగారు (కవుల చరిత్రము 141 పుట 1899) వ్రాసిరి గాని, పోతన్న భోగినీ దండకమును తాతంభట్టు లాక్షణికముగ గ్రహించినాఁడసి వారే (పుట 231 ఆంధ్రకవులచరిత్రము 1899) వ్రాసియు న్నారు. వెల్లంకితాతంభట్టు, కస్తూరిరంగకవియుఁ గూడ నారాయణశతకమునుండి పద్యము లుదాహరించియున్నారు.

పరిషత్తులో నె 2167 న నొక లేఖకుఁడు భోగినీదండకి, నారాయణ శతకములఁ గలిపి వ్రాసికొని యిట్లు వ్రాసి నాఁడు. "ముష్టూరి బాలమరాజుకొమారుఁడు పెదవెంగయ వ్రాసిన నారాయణశతకం, భోగినీదండకం" ఒక వేళ నీలే ఖకుఁ డివి రెండును బోతన్న వని విని వాడుక వలన నట్లు వ్రాసెనేమో? దండకము చివర పోతన్న వ్రాసినట్లు చెప్పటకు వీలైన పద్య మున్నది. ఇదిగాక నారాయణశతకము నందలి పదవ పద్యమైన యీక్రింది పద్యమును జూడఁగనే "యీకింది పద్య మాంధ్రులాబాలగోపాలము నెఱుఁగుదురు. ఇది పోతన్నది కావుననే జీవించి యున్న "దని శ్రీ వడ్డాది సుబ్బరాయుఁడుగారిత్రో నంటిని.

మ: ధర సింహాసన మై నభంబు గొడుగై తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయము లెల్ల వందిగణ మై బ్రహ్మాండ మాగార మై
సిరి భార్యామణి యై విరించి కొడుకై శ్రీగంగ సత్పుత్రి యై
వరుస న్నీఘనరాజసంబు నిజ మై వర్తిల్లు నారాయణా॥

ఈ పై పద్యమును వినని యాంధ్రుఁడును, అనుకరిం పని మంచివృత్తశతకమును గూడ లేదని చెప్పవచ్చును. ఈ పై కారణము లన్నియు నారాయణశతకము పోతన్న దనుకొనుటకుఁ గొన్ని యనుమానాస్పదము లైన కారణ చ్ఛాయలే కాని కారణములు కావు. ఈ క్రిందఁ జూపఁబోవు పద్యములఁ జూచి యీశైలి పోతన్న దగునో కాదో పాఠకులే నిర్ణయించెదరుగాక!

మ. తమలోఁ బుట్టినవిద్య గప్పికొనుచున్ దన్మూలసంసారవి
భ్రమలై కొందలు దేలుచున్ గలఁగుచున్ బల్వింటలన్ దైవయో
గమునందే పరమేశుఁగొల్చి ఘనులై కైవల్యసంప్రాప్తులై
పరిమదం బందుదు రట్టినీవు కరుణం బాలింపు మమ్మీశ్వరా॥
—పోతన్న భాగవతము 8—321.

మ. ఘనభోగాస్పదులై గతౌఘమతులై కారుణ్యులై పుణ్యులై
ధనకీర్తిప్రదులై దయాభిరతులై ధర్మాత్మకులై నిత్యులై
మనుజాధీశ్వరులై మానోజనిభులై మాన్యస్థులై స్వస్థులై
ఒనరన్నొప్పెడువారు నీపదనుతుల్ యూహింప నారాయణా॥
—నారాయణశతకము 80

వ॥ "అక్షవద్యానైపుణ్యము గల భూపకుమారులతోఁ బసులకాపరు లెత్తువత్తురే యని క్రొవ్వున నవ్వుచుఁ బలికిన" —భాగ, దశ, ఊ, వచనము

మ. పనులంగాపరి యే మెఱుంగు మధురప్రాయోల్లసద్వృత్తి వా
గ్విసరాకావము మోవిదా వెదురుగ్రోవిం బెట్టినాఁ డంచు నిన్
గసరుల్ దోపఁగ నాఁడు గోపికల తద్గానంబులన్ మన్మథ
వ్యసనాసక్తులఁ జేయుచందములు నే వర్ణింతు నారాయణా॥
—నారాయణ. 51

మ. అలవైకుంఠపురంబులో నగరులో నామూలసౌధంబు దా
పల మందారవనాంతరామృతసరఃపార్శ్వేందుకాంతోపలో
త్పలపర్యంకరమావిభోదియగునాపన్నప్రసన్నుండు వి
హల్వనాగేంద్రము పాహి పాహి యనఁగుయ్యాలించి సంరంభియై?
—భాగవతము 8. గజేంద్రమోక్షము 79.

మ. వరదుగ్ధాబ్ధితరంగడోలికలలో వైకుంఠలోకంబులో
విరజావీధి నయోధ్యలో మధురలో ద్వైపద్వైలో ద్వారకా
పురిలో బ్రహ్మశివేశ్వరాదిక హృదాంభోజంబులో నుండు వై
ఖరి నాలోపల నుండు భాగవతసూక్ష్మాకార నారాయణా॥
—నారాయణశతకము 58.

"శా॥ ఏరూపంబున దీని గెల్తు నిటమీఁ దేవేల్పుఁ జింతింతు"

—గజేంద్రమోక్షము - భాగవతము.

మ. ఏభావంబున నిన్దలంచె గజయూథేంద్రుండు, నాపన్నుఁడై
యేభావంబున ద్రౌప దీయెడ రమాధీశా యనెన్ వాయసం
బేభావంబున నీ శరణ్య మనెనో యీశా కృపాదృష్టిచే
నాభావంబు దలంపు నేర్పు కృపసేయం బాడి నారాయణా॥

—నారాయణశతకము 91

నారాయణశతకమునందు భాగవతశ్లోకములు నున్నవని నే ననుకొన్న మరికొన్ని పద్యములఁ జూపెదను.

మ. మనమార న్నచలేంద్రజాధిపతికి న్మస్తాగ్రిమాణిక్యమై
మునికోపానలదగ్ధరాజతతికిన్ ముక్తిస్ఫురన్మార్గమై
యెనయన్ సాయకశాయికిన్ జననియై యేపారు మిన్నేటికిన్
జని మూలంబగు నంఘ్రి నాదు మదిలోఁ జర్చింతు నారాయణా! 7

మ. జగదాధారక భక్తవత్సల! కృపాజన్మాలయాపాంగ! భూ
గగనార్కేందుజలాత్మ పావక మరుద్ధాత్రి! ప్రదీప పర్యో
గిగణస్తుత్య మహోఘనాశన! లసద్దీర్ఘాణసంసేవితా
త్రిగుణాకార! ముకుంద! నాదు మదిలో దీపింపు నారాయణా! 23

మ. పరుషాలాపము లాప నోపి మది నీపాదార్చితారంభుఁడై
పరమానందసుయోగదీపకళచే భస్మంబు నొందించి యా
నిరతజ్ఞాన సుకాంతివర్ణమునన్ నిస్సంగుఁడై తన్నుఁ దా
నరయం గాంచినవాఁడు నిన్నుఁగనువాఁ డబ్జాక్ష నారాయణా!

ఇంక ననేకము లిట్టి వున్నవి. గ్రంథవిస్తరభీతిచే నీభాగము విడిచి యంత్యనియమయుక్తమగు శబ్దాలంకారములు పోతన్న యెవరినిఁ జూచి నేర్చుకొనెనో చూపెదను. పాఠకులు పై పద్యములలో నంత్యనియమము పోతన్న బీజ

రూపకముగఁ జూపి భాగవతమునందుఁ గన్నులకు, చెవులకు. చిత్తమునకుఁ గూడ నానంద మొదవింపఁ గలిగెనని తెలిసి కొనియుందురు.

ఈతని శతకమునందు దేవకీనందనశతకపుఁ బోలిక లున్నట్లు వేఱొకచోటఁ జూపియుంటిని. ఈతఁడు శైవకుటుం బమునఁ బుట్టినవాఁ డగుటఁ జిన్నతనములోఁ బాలుకురికి సోమనాథుని వృషాధిపశతకమును, యథావాక్కుల అన్న మయ్య సర్వేశ్వరశతకమును దప్పక చదివియుండును. చూడుఁడు.

మ. సకలాధీశ్వరులై గణాధిపతులై సర్వజ్ఞులై నిత్యులై
యకలంకాత్మకులై మహామహితులై యంభోజగర్భాండ ర
క్షకులై యుండుదు రెల్లవారును భవత్సద్భక్తి నానాగణా
ధికలీలావిధి నంతరంగముల వర్తింపంగ సర్వేశ్వరా!

(సర్వేశ్వరశతకము. 125 వరంగల్ ప్రతి)

మ. ఘనభోగాస్పదులై గతౌఘమతులై కారుణ్యులై పుణ్యులై
ధనకీర్తిప్రదులై దయాభిరతులై ధర్మాత్ములై నిత్యులై
మనుజాధీశ్వరులై మనోజనిభులై మాన్యస్థులే స్వస్థులై
వనరన్నెప్పెదువారు నీపదతతుల్ వర్ణింప నారాయణా!

(నారాయణశతకము 80)

మ. ఖలులై యాచకులై విరుద్ధవికటాకారాంగులై పంగులై
బలహీనాతురులై రుజాపటలతాపచ్ఛన్నులై ఖిన్నులై
చలనాందోళితచిత్తులై మలినులై జాత్యంధులై దుష్టులై
యిల జన్మించెద రాత్మ మిమ్మడక దా కీక్షింప సర్వేశ్వరా!

(సర్వేశ్వరశతకము. 36 వరంగల్ ప్రతి)

ఉ. నిరతానందవియోగులై నిరసులై నిర్భాగ్యులై నీచులై
కరుణాహీనమనస్కులై కఠినులై కష్టాత్ములే నష్టులై
పరుషవ్యాధినిబద్ధులై పతితులై భగ్నాంగులై మ్రగ్గు వా
రరయన్ మిమ్మొగి నాత్మయం దిడని వా రబ్జాక్ష నారాయణా!
(నారాయణశతకము. 79)

ఇట్లే పాలుకురికి సోమనాథుని శతకము కూడ నీతఁడు చదివియుండె నని చెప్పవచ్చును. బాల్యమునందు శైవగురువుల యాజ్ఞచే వీరభద్రవిజయము కేవల శైవగ్రంథము గ్రాసినను, మఱికొన్ని దినములకు స్మార్తగురువువలన నద్వైతజ్ఞానము నొంది శివకేశవభేదము లేనివాఁడై "చేతులారంగ శివుని పూజింపఁ డేని" యని చెప్పిన వెంటనే శ్రీ రామచంద్ర శ్రీకృష్ణుల కభేదము నొనర్చుకొని భావముల వెల్లడించెను. ఈ నారాయణశతకము వీరభద్రవిజయము రచించిన పిమ్మట విష్ణుభక్తి కలిగి గ్రాసియుండును. పోతన్న భక్తి జ్ఞాన వైరాగ్యము లీ శతకము నందు బీజరూపముగ మనకగపడుచున్నవి. ఈతఁ డీ శతకము వ్రాయునప్పుడే భాగవతము వ్రాయ నుద్దేశించినట్లును, క్రమముగా సహజపాండిత్యముచేతనే ధార నలవరచు కొనుట కీ శతకము వ్రాసినట్లును మనము తలంపవచ్చును. అదియునుగాక ముందుఁ బాను చేయఁబోవు భాగవతరచనావిషయ మీ శతకమునం దనేక విధముల పలుమార్లు వెల్లడించి యున్నాఁడు. ఈ నారాయణ శతకమునందుఁ గూడ శ్రీరామ శ్రీకృష్ణభక్తిని వెల్లడిం

చెను. ఈతఁడు పరమేశ్వరవర్ణనము దివ్యరూపదశకములో వెల్లడించినది చదివినవా రీ శతకము పోతన్నకృత మనుటకు వెనుదీయరు.

మ. భూత్రవాతము నంబుజాసనుఁడనై పుట్టింతు విష్ణుండనై
ప్రీతిం బ్రోతు హరుండనై చెఱుతు నిర్భేభ్యుండనై త్రైగుణ్యో
పేతంబై పరమాత్మనై నిలుతు నీ పెం పెవ్వరున్ఁ గానర
బ్జాతోద్భూతసుజాతపూజితపదాబ్జశ్రేష్ఠ నారాయణా!

నారాయణశతకము 24.

ఇతఁడు శతకము నందలి కృష్ణావతారవింశతిలో భాగవతము ముందు వ్రాసెద నని చెప్పె ననుట కీ క్రిందివాక్యములు నారాయణశతకమున నున్నవి చాలును.

"కసవొప్పన్ పసిమేసి * * పసిగొంచు వచ్చుటలు నే భావింతు" 45
"గోబృందంబుతో వచ్చు మీ వన్నెల్ * * నే వర్ణింతు" 46
"ఈ పర వృత్తాంతము లేను పణ్యాకథగా వర్ణింతు" 47
"నీ వాలన్ గాచిన భావ మిట్టిదని నే వర్ణింతు" 48
"గోపాలవ్రాతము గండు గోయిలలుగా వర్ణింతు" 49
"గోశ్రేణుల్ చిందులు ద్రొక్కి యాడుటలు నే జర్చింతు" 50
"గోపికల్లు తద్గానంబులన్ * * చందములు నే వర్ణింతు" 51

ఇట్లే రాసక్రీడ, వేణునాదము, గోపికా విరహము, పూతకీహారణము, కంసవధ, మొదలగు కృష్ణచర్యలు వర్ణించి చెప్పెద నని యనేక పద్యములలో స్పష్టముగాఁ జెప్పియున్నాడు. కృష్ణకర్ణామృతము నీతఁ డనుకరించినట్లు శతకము నందలి 47 వ పద్యము చదివినవారికిఁ దెలియఁగలదు. నారా

యణశతకములో భాషాదోషము లని మన యిప్పటి వ్యాకర
ణకర్తలలోఁ గొందఱు నిర్ణయించునవి యున్నమాట సత్యము.
కాని పరిశీలించినవా రిట్టి సమానదోషములే భాగవతమునఁ
గనఁగలరు. ఈ విషయముకూడ నారాయణశతకము పోతన
కృత మనియే రాద్ధాంత మొనర్ప సాయపడునుగదా!

ఈతఁడు తన శతకమును బ్రాకృతశతకములలోవలె
దశకములుగా విభజించెను. ఈ సంప్రదాయము శైవశతకము
లోఁగూడ నుండియుండును. దానిని లేఖకులో ముద్రాపకులో
విడిచియుందురు. ఈతఁడు పదేసిపద్యము లొకదశకముగ
(1) ఆదిదశకము (2) అవతారదశకము (3) దివ్యరూపదశ
కము (4) నామదశకము (5)కృష్ణావతారవింశతి (6) జ్ఞాన
వింశతి (7) మోక్షవింశతి యని విభాగించెను. ఆ విషయము
నాతఁడే ఇట్లు వ్రాసెను.

"రమణీయంబుగ నాదిమంబు నవతారమ్మున్ భవద్దివ్యరూ
పము నామామృతమున్ దలంప దశక ప్రాప్తయ్యె కృష్ణావతా
రము సుజ్ఞానము మోక్షమున్ ద్వివిధ సంప్రాప్తిన్ శతాంధ్రాఖ్య కా
వ్యము నర్పించితి మీపదాబ్జములకున్ వైకుంఠ నారాయణా! 101

పరిషత్తుసంఖ్య 2167 ప్రతిలోఁ బైపద్యముతోపా
టీకింది రెండుపద్యములు నధికముగ నున్నవి.

## మోక్షవింశతి తుదిపద్యము.

నీమూర్త్తి లగ్న, నీకథ ల్విన, మదిన్ నీపాదనిర్మాల్యని
ష్పామోదంబు నెఱుంగ, నీచరణతోయం బాడ, నైవేద్యమున్
నీమం బొప్ప భుజింప నీజపము వర్ణింపం గృపం జేయవే
శ్రీమించన్ బహుజన్మ జన్మములకున్ శ్రీఆదినారాయణా! 99
తపముల్ సత్క్రతుపంచయజ్ఞ ఫలముల్ దానక్రియారంభముల్
జపముల్ పుణ్యసుతీర్థ సేవఫలముల్ సద్దీప విజ్ఞానముల్
ఉపవాస వ్రత ధర్మశీల ఫలముల్ ఒప్పారు నిన్నాత్మలో
నుపమింపంగల వారికిం గలవు వేయున్నేల నారాయణా!

(పరిషత్ 864 బి. ప్రతి.)

పైనఁ జూపిన "ధరసింహాసనమై—విరించి కొడుకై" యను పద్యమేగాక భాగవతము నందలి "కమలాక్షునర్చించు కరములు కరములు" మొదలగు పద్యములు పోతన్న కుల శేఖరాళ్వారు లోకమున కనుగ్రహించిన 'ముకుందమాల' చదివి వ్రాసిన ట్లనుమానింప వీలుకలుగఁ జేయుచున్నవి.

శ్లో॥ దారావారా కరవరసుతా తేతనూజో విరిఞ్చిః
స్తోతా వేద స్తవసురగణో భృత్యవర్గః ప్రసాదః
ముక్తిర్మాయా జగదవికలంతావకీ దేవకీతే
మాతా మిత్రం వలరిపుసుత స్త్వాయ్యతో న్యన్నజానే॥ 32॥

శ్లో॥ జిహ్వేకీర్త్తయ కేశవం మురరిపుం చేతోభజ శ్రీధరం
పాణిద్వన్ద్వసమర్చ యాచ్యుతకథా శ్రోత్రద్వయ త్వం శృణు
కృష్ణం లోకయలోచనద్వయహరే ర్గచ్ఛాఙ్ఘ్రియుగ్మాలయం
జిహ్వేఘ్రాణముకున్ద పాద తులసీం మూర్ధన్నమాధోక్షజమ్॥ 19

ఒక్క నారాయణ శతకమునందే కాదు. పెక్కు శత కములలో ముకుందమాల, శివానందలహరి, భజగోవిందం, మహిమ్నస్తోత్రం మొదలగు స్తుతికావ్యములు, అష్టకములు పరమసత్యముల వెల్లడించు సంస్కృత కావ్యముల ననుకరించిన పోలికలు కన్పట్టునని చూపి యుంటిని.

పోతనామాత్యుఁ డార్వేల నియోగి బ్రాహ్మణుఁడు. కేసన లక్కమల తనయుఁడు, కౌండిన్య గోత్రుఁడు. బమ్మెర నివాసి యగుటచే నీతని కింటి పేరు గ్రామ నామమే యైనది. ఈతని వాసస్థలమును గూర్చియుఁ గాలమును గూర్చియుఁ జర్చలు జరిగి యున్నవి. వివరములు విడిచి నాకుఁ దోఁచిన యభిప్రాయము లీ క్రింద సంగ్రహముగఁ దెలుపుచున్నాఁను.

## స్థలనిర్ణయము.

పోతన్న తన భాగవతకృత్యాదిని తా నేకశిలానగ రంబున కేగి గురుజనుల యనుజ్ఞ వడసి భాగవతంబు రచి యింప నారంభించితినని చెప్పియుండెను. శైవుఁడగు తాను కేవల విష్ణుకథ యగు భాగవతము వ్రాసినచో పట్టుదల గల శైవ గురువుల కాగ్రహము వచ్చునని తలఁచి వీర శైవ గురువుల కాస్థానమగు నేకశిలానగరమునకుఁ బోయి యుం డును. ఈ యేకశిలానగర మను నామము చూచి మొట్ట మొదట భాగవతమును ముద్రించిన పురాణం హయగ్రీవ శాస్త్రిగారు వారికిఁ దెలిసియున్న కడపమండలము నందలి

'ఒంటిమెట్ట' కిది గీర్వాణీకరణ మని భ్రాంతిపడి, ఒంటిమెట్ట లోఁ గోదండరామస్వామి యాలయ ముండుట చేతను, అయ్య లరాజు తిప్పనాదుల కా దేవుఁడు సంబంధించినవాఁడగుటను, పోతన కడపమండలము లోని ఒంటిమెట్ట వాఁడని సూచిం చిరి. కవులచరిత్రమునం దా సూచనమును గ్రహించినప్పటి కిని కవిజీవితకర్త ఒంటిమెట్ట, ఒరంగల్లులలో నేదియో తెలియదని యనుమానించెను. ఇటీవలఁ గొందరు పండితు లును, పరిషత్తువారును దీని విషయమై విచారింపఁగా ఒరం గల్లు ప్రాంతమున బమ్మెర యున్నట్లును, అచ్చటఁ బోతన్న వంశీకుల మని చెప్పుకొనువా రున్నట్లును గనుగొనిరి. అప్పుడు భాషాభిమాను లీ విషయమును జర్చింపసాగిరి. ఏకశిలానగర మను పదము "ఒంటిమెట్ట"కుఁ బర్యాయపదము కాఁజాలద నియు, "నెల్లుట్లవారము పోతన వంశీకులము" నని చెప్పుకొను వారు సత్యముగఁ బోతన బంధుగు లైనను గాకపోయినను, పోతన్న ఓరుగల్లు ప్రాంతము నందలి బమ్మెర వాఁడనియును దేల్చిరి. శ్రీవావిలికొలను సుబ్బారావు పంతులుగారు వారి రామాయణము నొక చేతను, పోతన్న భాగవ తము నింకొక చేతను కోదండరాముఁడందు కొనుచున్నట్లు బొమ్మ చెక్కించి ప్రకటించుటకును శ్రీ జయంతి రామయ్య పంతులుగారు, శ్రీ కందుకూరి వీరేశలిం గము పంతులుగారు, లోకములో నిర్వురు మువ్వురు తక్క-

తక్కిన వారును గూడ ఒంటిమెట్టయే పోతన్న జన్మస్థలమని నమ్ముచుండిరి. కాని యీ చర్చ పెరిగిన కొలఁది సత్యము బయటబడి శ్రీ వీరేశలింగము పంతులుగారు తమ కవుల చరిత్రము నూతన ముద్రణములో నొరంగల్లు వాదము సరియైనదని తమ తొంటి యభిప్రాయమును మార్చుకొనిరి. అందుపై నాంధ్రవాల్మీకులును, వారి శిష్యులగు కడప మండల మువారును గోదావరీ మండలమువారు స్థలాభిమానముచే సృష్టి గ్రంథముల నొనరింపఁ జేయుచున్నారని యస్మదాదుల నందఱఁ గలిపి నిందింప నారంభించిరి. ఆ వాదోపవాదము: లొక బండెడు గ్రంథము* లైనవి కాని సత్యము నిర్ధారణము కాలేదనియే కడపమండలము వారిలోఁ గొందఱనుకొనుచున్నాను. ఈ నాదము స్థలాభిమాన మున్నంతనఱకుఁ దీరదు. కాని పోతన్న చెప్పిన యేకశిలానగరనామము తమ యొంటిమెట్టకుఁ బర్యాయపదముగా వాడుక యున్నట్లు 13, 14, 15 శతాబ్దములలోఁ బుట్టిన యొక్క శాసనమునందుఁ గాని, యొక్క గ్రంథమునందుఁ గాని చూపలేనప్పుడును, వరంగల్లున కేకశిలానగరనామము పర్యాయపదముగ నుంటయేగాక కూటుప్రయోగములు వరంగల్లున కేకశిలానగరనామమున్నట్లు మనము కనుగొనఁ గలిగినప్పుడును, గోదావరి

---

* (ఈ వాద గ్రంథములఁ జూచదలఁచినవారు పరిషత్పత్రిక, సంవత్సరాది సంచికలు, పెద్దిభొట్ల వీరయ్యపంతులుగారి గ్రంథములు, కడప పోతు-సమాజము వారి గ్రంథములను జూచుకొనుఁడు.)

వారివాదము నెగ్గినదో, కడపవారివాదము నెగ్గినదో తెలుప నక్కరలేదు. సత్యము, న్యాయము నెగ్గినదని చెప్పవచ్చును. వరంగల్లుచేరువను బమ్మెరయే గాక దానికిదగ్గఱలో వెలిగం దల, ఏర్చూరు, ఖమ్మమెట్టు నను గ్రామములు కలవు. భాగ వతము పూరించిన వెలిగందల నారయ, ఏర్చూరి సింగన, చంద్రాభట్ల హరిభట్టు లిట్లు బమ్మెరకుఁ జేరువలోఁ గనఁబడు చుండఁ బోతన నొంటిమెట్ట వాఁడనుట కంటె నన్యాయ మింకొకటి లేదు. నా యభిప్రాయముచేఁ బోతన వరంగల్లు ప్రాంతము నందలి బమ్మెర వాఁడనియే!

## కాలనిర్ణయము.

భాగవత పీఠిక కర్తలు, కవిజీవిత, కవిచరిత్ర కర్తలును గూడ నీతని కాలనిర్ణయము ననేకవిధముల నొనర్చిరి. విజయ నగరము నందలి సాహిత్య పత్రికలో బోతన్న యెట్టాపెగడ కంటెఁ బూర్వుఁడా యని యనుమానించిరి. ఈ వాదము లన్నింటికిఁ గలిపి నేనొకప్పు డాంధ్రపత్రికలో వ్రాసిన వ్యాసము నీ క్రిందఁ బొందుపఱచుచున్నాను:—

"పోతనామాత్యుఁడు – కాల నిర్ణయము:—

ఈ నడుమ నీ పత్రికలో "సాహిత్య" నుండి పునర్ము ద్రితమైన యొక్క వ్యాసమునఁ బోతన్న కాల నిర్ణయమును గూర్చిన ప్రసంగమును బ్రకటించిరి. అం దీతఁడు తిక్కన

క్షాలమువాఁడని శంభుదాసునకుఁ బూర్వుఁడని యుదాహరించిరి. దీని కుపబలముగ నెల్లూరుశాసనములలో నొక శాసనమును జూపుచు దానిలో నున్న సంవత్సరము నుదాహరించిరి. రెండవకారణము శంభుదాసు నాదికవిస్తుతిలోఁ బోతన్నను పేర్కొనకపోవుటకుఁ గారణమనిరి. 12వ శతాబ్ది మునందలి శిలాశాసనము నందుఁ బోతన్న పద్యము లుండుటచేఁ బోతన్న యంతకుఁ బూర్వమే భాగవతము వ్రాసి యుండవలెనని మొదటి కారణమువలనను, గావుననే శంభుదాసుని స్తుతించి యుండలేదని రెండవకారణమువలనను, బుజువుచేయుటకుఁ బ్రయత్నించిరి. ఈ వాద మితరస్థితిగతులతోఁ బోల్చినప్పుడు సరిపోయినయెడల మన మంగీకరింపనగును. ఐనను శాసనమునందు నారే చూపిన కారణములలో నున్న బలహీనభాగముల ముందుఁజూపెదను.

ఈ శాసనమునందలి సంవత్సరము సందేహాస్పద మని "బట్టరువర్తు గారు" నెల్లూరి శాసనముల సంపుటములలోనే గుర్తించియున్నారు. అది మనమిత్రులు చూచి యుండవలెను. ఇదిగాక శాసనలిపికిఁ బ్రతిబింబమైనఁ జూచిన నది యేకాలపు లిపియో నిర్ణయింప నగును. పైఁగా శాసనము వ్రాయించిన యాతఁ డిది "యుద్ధరించడ మైనది" అని వ్రాసినాఁడు. "ఉద్ధరించుట" యనఁగా నదివఱకు వేయించిన శాసనము శిథిలమగుచుండ నిటీనల దిరిగి వేయించినది

ఁావలెను. నెల్లూరి శాసన సంపుటములలో నీశాసనమును గుఱించి వ్రాసినప్పు డిదియొక రాతిపలకమీఁద నున్నట్లు చెప్పియున్నారు. అందొకభాగము ముగించి రెండవభాగ మారంభించి నట్లున్నది.

శాసనపుఁ బ్రతి చదివినప్పు డది రెండుభాగములుగఁ గనఁబడుచున్నది. కావున నీ కాలనిర్ణయము నిలుచుట లేదు. అందువలన నితఁడు శంభుదాసునిఁ బొగడక పోవుటవలన నతనికంటెఁ బూర్వుఁడనుసట్టి యాలోచనమును యథార్థ ముగఁ గనఁబడుట లేదు.

వ్యాసకర్తల రెండవయూహయే సరియైనచో మనకుఁ బోతన్న కాలనిర్ణయ మొకకష్టకార్యము కాదు. చూడుఁడు. మడికి సింగన తన పద్మపురాణములోఁ దా నాకావ్యమును "ఆ కరయుగానల మృగాంకశక వత్సరములఁ బూర్తిచేసితి" ననుచున్నాఁడు. ఇతఁడు దీనినిఁబట్టి క్రీ॥శ॥ 1420లో నున్నది సుస్పష్టము. ఇతఁడు భాగవతము దశమస్కంధము ద్విపదగా రచియించియున్నాఁడు. ఇతఁడును శంభుదాసునకుఁ జాలపిమ్మ టివాఁ డయ్యు నాతని స్తుతింప లేదు. (378 పుట ఆంధ్రకవుల చరిత్రము 1918) శంభుదాసు కవిత్రయములోఁ గడపటివాఁ డగుటను, 14 వ శతాబ్దమువాఁడై వాని కాధునికుఁ డగుటను, కవిత్రయము భారతము పూర్తిచేసిన విషయము శంభుదాసు

నకుఁ బిమ్మటఁ గొంత కాలమునకుఁగాని నాఁడుకలోనికి వచ్చి ప్రమాణముగ నంగీకారము నొందకపోవుటను, శ్రీనాథుని వంటి దగ్గఱకవు లొకరిద్దఱు శంభుదాసు నుగ్గడించినను, క్రీ॥శ॥ 14, 15 శతాబ్దములయందలి కవులు శంభుదాసు నెఱుఁగకయో, యెఱిఁగియుఁ బ్రమాణముగ నాథునికుఁ డగుట నంగీకరింప నిష్టములేకయో స్తుతింపలేదు. కవిచరిత్రము ననుసరించి కవిత్రయమును మొట్టమొదట స్తుతించినవాఁడు జక్కన. శ్రీనాథుడు, అనంతామాత్యుఁడు, ప్రౌఢకవి మల్లన్నలు కూడఁ గవిత్రయమును వర్ణించియున్నారు. ఈవిషయమిట్లుండనిండు. మడికి సింగన్న భాగవతము దశమస్కంధము ద్విపదగా రచియించినాఁడు కదా! ఈతఁడు తనకు నూఱు సంవత్సరములు పూర్వము పోతన్న భాగవతమును రచియించినచో నది యెఱుఁగక యుండునా? పోతన్న నీతఁడు తన దశమస్కంధమునన్నైన బేర్కొనవలదా? దివ్యమహిమలు కలవాఁడని మహాభక్తుఁడని పేరుగాంచిన పోతన్న ప్రసిద్ధుఁడు గాక యుండునా? సింగన్న ద్విపదభాగవతము శ్రీసీతాపురమురాజావారి లిఖిత గ్రంథములలో నున్నది. కాఁబట్టి మడికిసింగన్నకుఁబూర్వము పోతన్న యుండె ననుట యుక్తియుక్తముగ లేదు.

నాచన సోమన్న "అరిఁజూచుక హరిఁజూచు"నను పద్యమునకుఁ బ్రతిగఁ బోతన్న "వరుఁజూచుక పరుఁజూచు"

నను పద్యమును భాగవత పీఠికకర్తలు చూపియున్నారు. భాగవతమూలకథలో లేని విష్ణుపురాణ హరివంశకథలను, వర్ణనలను జేర్చి పెంచిన పోతన్న నాచన సోమనాథాది కవులకుఁ బిమ్మటివాఁడు కావలెను. ఒకవేళ వీరే యాతనిఁజూచి యనుసరించి రన్నప్పుడు పోతన్న నితర కవు లెవ్వరును 13, 14 శతాబ్దములలో స్తుతింపకపోవుటకుఁ గారణములు ప్రతిపక్షులు చూపవలసి యుందురు. ఈ పై రెండు సందేహములు నంతబలమైనవి కావు. ఈ క్రింద బలవత్తరమయిన కారణము లచేఁ బోతన్న కాలనిర్ణయము వీలగునా? చూతము.

(1) మడికి సింగన్న (1420) కుఁ బోతన్న పిమ్మట వాఁడైనప్పు డెప్పటివాఁడని చూడవలసియున్నది. దోనేరు కోనేరుకవి తన కాలము తన గ్రంథములో వ్రాసికొనినాఁడు. ఈతఁడు బాలభాగవతమును వ్రాసెను. ఇతఁడు క్రీ॥శ॥ 1560 ప్రాంతములవాఁడు. ఇతని భాగవతసారము సంపూర్ణభాగవత ముండినప్పుడే యుండవలెను. పైఁగా దోనేరు కోనేరుకవియే "పెద్దభాగవత ముండగా నీ చిన్నది రమ్యమా? అని నిరసింపకుఁడు, తల్లికంటె నామె పిల్ల మనోహరముగ నుండదా!" యని సమాధానము చెప్పినాఁడు. అదివఱకున్న సంస్కృత భాగవతమున కిది పిల్ల యనుమాన వీలులేదు. ఏమందురా? అట్టియెడఁ దెలిగించితి ననియే చెప్పను కాని యీ యుక్తి చెప్పియుండఁడు. కావునఁ బోతన్న క్రీ॥శ॥ 1420 కిని 1560

కిని నడుము నున్నాఁడని నిర్ణయింపవచ్చునని తోఁచుచున్నది. దీని కితర కారణములు కూడ బల మీయవలెను.

(2) కృష్ణదేవరాయని కాలమున నున్న వైష్ణవుఁడగు పెద్దన్న గాని, వైష్ణవుఁడగు ధూర్జటికాని పోతన్నను స్తుతింప లేదు. "మహిమ్ను వాగనుశాసను" అను పద్యమున రామ రాజభూషణుఁడు పోతన్న పేరెత్తలేదు. వీరందఱును రాజాశ్రితులు కావున రాజులఁ దిట్టిన పోతన్న యెడ వైముఖ్యము నొందిరో - కర్ణాటకుల నాశ్రయించిన వీరు "కర్ణాటకిరాట కీచకాధ్వము" లనిన పోతన్నను విస్మరించిరో - లేదా పోతన్న నారి సమకాలికుఁడో - చెప్పవీలులేదు. పోతన్నను మొట్ట మొదట స్తుతించిన వాఁడయ్యలరాజు రామభద్రుఁడు. "ఆంధ్ర సదాభ్భగవతకర్త నభినుతించి" అని యున్నది. ఎట్టా పెద్దగడ తన మల్లాణచరిత్రము నందలి యాదికవిస్తుతిలో "వేము నల పోతన" అని స్తుతించెను. ఇతఁడు కృష్ణరాయని కాలమువాఁడు. వెల్లంకి తాతంభట్టు సంక్షేపభాగవతమును వ్రాసినట్లు సంవత్సరాదిసంచికలోఁ బుష్పాంజలిలోఁ బద్యమునఁ జూడుఁడు. ఈ విషయము కడపవాదమువారికి బలము. ఐన నిదియే యాధారము కానేరదు. అయ్యలరాజు రామభద్రుఁడును క్రీ॥ శ॥ 1550 ప్రాంతములవాఁడగుట నాంధ్ర భాగవతము కృష్ణరాయనికిఁ గొంచ మీవ లావల రచియించి యుండవలె నని మనము చెప్పవచ్చును. అయితే మనమిత్రు

లగు ప్రతిపక్షులు చెప్పినట్లు 12 వ శతాబ్దమున వ్రాసియుండఁ గూడదా? యను సందేహ మింకను వీడలేదు. వారివాదము నకుఁ బ్రతిబంధకములు కూడఁ జూతము.

(1) పోతన్న వని చెప్పు "కర్ణాట కిరాట కీచకాధ ముల" మున్నగు పద్యము లసత్యము లని మన మంగీకరింప వలసివచ్చుచున్నది. ఏమనఁగా? క్రీ. శ. 12, 13 శతాబ్దముల లోఁ గర్ణాటక రాజ్యము లేదు. కర్ణాటక దేశము నేలు చాళుక్యులో, చోళులో కర్ణాటకరాజులు కావచ్చు ననుకొందము. ఇంకొక సాధనమును బరికించెదముగాక?

(2) బమ్మెరపోతన్న కొడుకు మల్లన్న. మల్లన్న కొడుకు కేసన్న. ఈ కేసన్నకుఁ బోతన్న తండ్రిపేరు పెట్టిరి. ఇతనికే పోతిశసరస్వతి యని పేరున్నది. ఈ పోతిశసరస్వతి కిరువురు భార్యలు. ఇరువురు భార్యల కిరువురు పుత్రులు. కేసన్న, మల్లన్న లని వారిపేర్లు. వీరిరువురు జంటకవులై కొన్ని గ్రంథములు వ్రాసిరి. ఇందు దాక్షాయణీపరిణయము, విష్ణుభజనానందమును లోకమునకుఁ జిక్కినవి. ఈ రెంటిలో దాక్షాయణీపరిణయమును బోడూరి పెదరామామాత్యుఁ డనుకవి (శివరామాభ్యుదయమును ద్వ్యర్థి కావ్యకర్త) ప్రతి వ్రాసి శా॥శ॥ వర్షములు గ్రంథముచివర వ్రాసియున్నాఁడు. శా॥ శ॥ 1678 లోఁ దా నీపట్టి 80 సంవత్సరముల నాఁటిది

వ్రాసియిచ్చితి నని చెప్పినాఁడు. ఈ క్రింది వంశవృక్షమును జూడుఁడు.

గురిజాల రంగరాజు

|

మల్లన సోమయాజి (ముత్తాత) 1685 క్రీ. శ.

(దాక్షాయణీ పరిణయ కృతిభర్త)

|

యజ్ఞామాత్య (తాత)

|

పార్వతీశ్వరుఁడు (తండ్రి)

|

పేరమంత్రి

(శివరామాభ్యుదయకృతిభర్త) 1755 క్రీ. శ.

(1678 శా॥ శ॥)

ఈ శివరామాభ్యుదయము వ్రాసిన కవి పోడూరి పెద రామామాత్యుఁడు. తత్కృతిభర్త కాలము మనకు సుస్పష్టముగఁ దెలియుచున్నది కదా! ఈ పోడూరి పెదరామామాత్యుని పద్య మొక్కటి వినుఁడు. కృతిభర్త యగు పేరమంత్రినిఁ గూర్చి చెప్పినది.

"సీ. ఏమంత్రి కులపూర్వుఁ డిల జమత్కార భా
రత మండె శ్రీరంగ రాజనామముఁ

డే మంత్రి ముత్తాత యా మల్లయజ్వ దా
క్షాయణీపరిణయప్రగంథ మందె। ”
(శివరామాభ్యుదయము.)

అనఁగా క్రీ॥ శ॥ 1755 లో నున్న పేరమంత్రి ముత్తాత యగు మల్లన సోమయాజి దాక్షాయణీపరిణయము కృతినం దెను. ఇప్పుడు మనకు దాక్షాయణీపరిణయకృతికర్త లున్న కాలము తేలదా? పోడూరి పెదరాముఁడే వ్రాసినది వినుఁడు.

“సీ భా తాశ్వయుజకృష్ణ దశ మొందువారంబు
వరకు దాక్షాయణీపరిణయంబు
.... .... .... .... .... ....
గీ. జేసి వంశ వర్ధనుడఁయి సిరుల వెలయు
పేరమంత్రీశ్వరునకుఁ బోడూరి పెద్ద
రాముఁ డెనుబది సంవత్సరములనాఁటి
ప్రతి విమర్శించి ప్రాసిచ్చె పట్టునకు॥”

కావున పేరమంత్రి ముత్తాత పేరమంత్రి కెనుబది సంవత్సరములు పూర్వ డనవచ్చును గదా! క్రీ॥ శ॥ 1755 లో 80 సం॥ రములు తీసివేసినచో క్రీ॥ శ॥ 1675 ప్రాంత మ్ముల దాక్షాయణీపరిణయము ప్రాసియుండవలెను. ఈ కృతి వ్రాసిన కేసన మల్లకవుల ముత్తాతయగు పోతన కాలమిప్పుడు సులభసాధ్య మగుచున్నది. ఈ 1675 లో 100 సం॥ రములు తీసివేసినచో దాక్షాయణీపరిణయకర్తల ముత్తాత కాలనిర్ణ యము స్థూలముగఁ దేలవలయునుకదా! అనఁగా క్రీ॥ శ॥ 1575 లో పోతనామాత్యుఁ డుండవలెను. ఆ కాలమునందుఁ బురుషులు చిరకాలజీవు లైనను, 75 సం॥ రములు మన

యూహాల భేదములక్రిందఁ, దీసివేసినను, క్రీ॥ శ॥ 1500 కంటెఁ బోతనామాత్యుఁడు వెనుకకు వెళ్ళఁడు. మన విజయ నగరము మిత్రులు పోతన్న నింకొక 200 సం॥ రములు వెనుకకుఁ బంపనెంచుచున్నారు.

ఈ కాలనిర్ణయము నిశ్చయమైనయెడల భాగవత పీఠికకారులు వ్రాసిన క్రీ॥ శ॥ 1378 లోఁగాని, పునర్ముద్రణమైన యాంధ్రకవులచరిత్రము నందలి 1405 సం॥ రమున జననమొందికాని, శ్రీనాథునికి సమకాలికుఁడై కాని, కాక, బహుశః క్రీ॥ శ॥ 1480-1520 ప్రాంతముల పోతన్న యుండెనవచ్చు నని కనఁబడుచున్నది. వెల్లంకి తాతంభట్టు భాగవతసారము వ్రాసెను. ఇతఁడు నారాయణశతకము నుండి పద్యములు తన లక్షణములో నుదాహరించి యున్నాఁడు. భోగినీదండకము తాతంభట్టునాఁటికే యున్నది. ఈ విషయముల ననుసరించి కూడఁ బరిశీలించి యనేక కలహాముల కాకర మైన పోతన్న కాలము నిర్ణయించెదరుగాక!''

(ఆంధ్రపత్రిక. 22-3-1920, 23-3-1920.)

నా యూహాచేఁ బోతన కృష్ణరాయని కించుకఁ బూర్వుఁడు. స్పష్టముగ క్రీ॥శ॥ 1420–1560 లకు నడుమనాఁడని మన విజయనగరపు మిత్రులవాదము ననుసరించియే (మడికి సింగన్న) పొగడకపోవుటచే చెప్పవచ్చును.

బమ్మెర పోతన్న కొడుకు మల్లన యనియు, నాతనికి ప్రౌఢసరస్వతి కొడు కనియు, నా సరస్వతి కిమువురు భార్య

లనియు, నా భార్య లిరువురకు నిరువురు పుత్రు లుదయించి రనియు, వారిపేళ్ళు కేసన, మల్లనకవు లనియు, నారిర్వ రును గలసి దాక్షాయణీపరిణయమును, విష్ణుభజనానంద మును ప్రాసిరనియుఁ గదా తెలియుచున్నది. బమ్మెర ప్రౌఢ సరస్వతి యల్లుఁడును, పై జంటకవుల భావపుఁదియు నగు అజ్జరపు పేరయ లింగకవి ఒడయనంబివిలాసమువలనఁ గూడఁ గొన్ని వివరములు చిక్కఁను. పోతన్న మనుమఁడగు ప్రౌఢ సరస్వతి గోదావరీతీరము సందలి యజ్జరము, ఆచంట, ఐతం పూడి, ప్రాంతములకు బమ్మెరనుండి గురిజాలవారితో వలస వచ్చియుండుననియు, పోతన్న వంశీకు లిప్పటికిని దౌహిత్ర సంబంధమువారు తణుకుతాలూకాలో మాబంనుగులై యున్నా రనియు, మనవి చేయుచున్నాను. ఈ గ్రంథముల వివరములు కావలసినవారు నా యీ క్రిందివ్యాసములఁ జూడ వచ్చును. (1) దేశమాత 12-12-1917; (2) హితకారిణి 28-4-1918; (3)ఆంధ్రపత్రిక(సైది). దాక్షాయణీపరిణయము వ్రాతప్రతి నాకడను, విష్ణుభజనానందము ఓరియంటలు లైబ్రరీలోను గలవు.

"బమ్మెర పోతరాజకృత భాగవతంబు సలక్షణంబుగా
కిమ్మహి నేమిటం గొదవ యెల్లపుడున్ భవనాశ హేతుభూ
తమ్మయి; లోకనాయకకథావిని వేశిత సర్వసాధు చి
త్తమ్మయి; గోస్తనీరసయుతమ్మయి యున్కినో; పాపివిన్కినో"
(అముద్రితగ్రంథచింతామణి సం. 10. సం. 10-1897)

# అయ్యలరాజు త్రిపురాంతకుఁడు

మన మీావజుకు "అయ్యలరాజు" వారిలోఁ బ్రథమ కవిగా రామాభ్యుదయమును రచించిన రామభద్రు నెఱుఁగు దుము. ఈ వంశమునందుఁ బుట్టిన అయ్యల భాస్కరకవులు రెట్టనుతశాస్త్రమును, నారాయణామాత్యుఁడు హంసవింశ తియు రచియించిరి. కాని వీరందఱకుఁ బూర్వుఁడైన త్రిపు రాంతకుఁడు రామాభ్యుదయకర్తయగు రామభద్రునకుఁ దాత యైనట్లు కన్పట్టుచున్నాఁడు. ఇతఁడే రఘువీరశతకమును రచి యించినవాఁడు. ఈతని శతకము సంపూర్ణముగ దొరకు న్నది. వీరి యింటిపేరు "అయ్యలరాజు" వారని యీ త్రిపు రాంతకుని తండ్రి నలన నాడుకలోనికి వచ్చినను, రంగరా ట్చ్చందాది లక్షణగ్రంథముల వలన వీరి యింటిపేరు "పుత్తేటి" వారని వాడుక యున్నట్లు కన్పట్టుచున్నది. పుత్తేరు వాస మున నీయింటిపేరు వచ్చినదేమో యనవచ్చును.

రామభద్రకవి కృష్ణరాయని ప్రోత్సాహముచేఁ దన చిన్నతనమున సకలకథాసంగ్రహమును వ్రాసినట్లు చెప్పుకొ నుటచేత రామభద్రుని తాతయగు త్రిపురాంతకుఁడు క్రీ॥శ॥ 1460 ప్రాంతముల నుండి యుండివచ్చును. కాని యిటీవల దొరకిన "ఏకశిలానగరమాహాత్మ్య"మను నొక కల్పితగ్రంథ మునం దీ క్రింది విశేషములు కాన్పించుచున్నవి.

"శివదేవరాయ లను ప్రభు, సవినయత న్నిజయనగరసామ్రాజ్యం బై
నవఖండంబుల నేలుచు, నవిరళముగ రామదేవు నర్చనచేసెన్.

వ. అట్టికాలంబున శాలివాహనశకవర్షంబులు వేయిన్నున్నూటడెబ్బది మొదలు ఎనుబదిరెండువఱకుఁ దన రాజ్యంబునకు లోఁబడిన సిద్ధవటపురంబున కిరుదెసల వంటిమిట్ట శ్రీరాములవారికి సకల భోగంబులు జరుగునటులఁ గొన్ని పురంబుల నరణంబిచ్చె. ఆ సమయమునందు,

ఉ. అయ్యలరాజవంశజుఁడు నాలును బంధులు మిత్రులాదిగాఁ
జయ్యనఁ బుత్రు నెత్తుకొని స్వామికి నర్చనసేయు వేళఁ ద
ల్లయ్యెడఁబుత్రునుంచి బహుళమ్మగ వేడుచునుండి రాత్రియై
పొయ్యరి బిడ్డయం చనక పొల్పుగ రాముల మాయె ! చిత్రమో!

గీ॥ ఉదయమున లేచి బిడ్డను వెదకుకొనఁగ
నెల్లెడలఁ గాన కాత్మలోఁ దల్లడిల్లి
బదియునొక్క నెలయు బాగుగాఁ బెంచితి
నిచ్చి నతని కియ్య నేమి కొదవ॥

క॥ అనుచును మూఁడుదినంబులు
తనయాత్మం బుత్రుఁ దలఁచి తారకనామం
బును జపియించుచు నుండిన
గనుగవకున్ దోఁచె సుతుఁడు కాపున్నక్రియన్॥

క. నాలవనాఁడును పూజా మూలంబుగ నంబియరుగ మురహరివలెఁ దా
కాలుని గెలిచిన పుష్కరు వాలెం గుడినుండి వెడలె వసుధపు నెంతన్॥

గీ. తల్లిదండ్రిమొదలు దగ వారివారలు
హర్ష మొదవ దా మహర్నిశముల
దలఁచుకొంచుఁ బేరుదగు రామభద్రియ్య
యనుచుఁ బిలిచికొనుచు నరిగి రపుడు॥

క. ఆ రామభద్రియాఖ్యుఁడు,
శ్రీరాముల దయను బొంది చెలగుచుఁ గవియై

యా రాయప్రభువువద్దను,
పాఱుఁడు ప్రబలకవియయ్యుఁ బరగుచు నుండెన్॥"
(మూఁడు. అధ్యా. ఏకశిలానగరమహాత్మ్యము.)

అను విచిత్రకథ రామభద్రుఁడు శా॥ శ॥ 1470-1482 వఱకు ననఁగా క్రీ॥ శ॥ 1548-1560 వఱకు (?) పాలించిన శివదేవరాయలప్రభువు కాలములోనివానిగాఁ జేయుచున్నది. ఒకవేళ కృష్ణరాయనికాలమున బాలుఁడై తరువాత రామభద్రుఁడు పెద్దవాఁడయ్యె ననుకొంద మనిన, రామభద్రుఁడు శివదేవరాయలకాలమునఁ బసిబాలుఁడైనట్లును, ఆతని తలిదండ్రులు గుడిలో బిడ్డను విడిచి వచ్చినట్లును, మఱి మూఁడుదినములకు దొరికినట్లును, తల్లి యగు సీతాదేవియే పాలిచ్చి పెంచెనా, బిడ్డ యెట్లు జీవించె నని తల్లిదండ్రి లాశ్చర్యము నొందినట్లును వైకథ చెప్పుచున్నది. మూఁడు దినములకుఁ బిమ్మట బిడ్డఁడు ప్రతికియుండఁ తలిదండ్రి లిట్లనుకొనిరఁట!

క॥ సీతారాములు పెంచిరొ, యేతీరున బ్రతికివచ్చె నీకుట్టఁడు శ్రీ
మాతయయి సీత స్తన్యం, బీతనికిని నిచ్చె ననిరి పృథివిని దివినిన్॥ 3 ఆ॥

కావున శివదేవరాయలు కాలమునాఁటికిఁ జంటిబిడ్డఁడుగా నున్న యీ రామభద్రుఁడు కృష్ణదేవరాయని కాలమున నెట్లుండఁ గలుగును? కావున నీ గ్రంథవిషయములు విశ్వాసజనకములు కావు. ఐనను పరిశీలింపవలసియున్నది. కావునఁ బ్రస్తుతము రామభద్రకవి కృష్ణరాయనికి సమకాలికుఁడని యంగీకరించి యీతని తాత యగు రఘువీరశతక

కర్త మఱి 40 సంవత్సరములకు వెనుక, అనఁగా క్రీ॥ శ॥ 1460 ప్రాంతములనుండు నని నిర్ణయించుకొందము. రఘువీర శతకము ప్రాసినది త్రిపురాంతకుఁడా, రామభద్రుడా యను వివాద మీ క్రిందిగద్య వలనఁ గలిగినది.

"ఇది శ్రీమదొంటిమెట్ట రఘువీరశతక నిర్మాణకర్మ జగదేకఖ్యాతిధుర్యాయ్యలరాజు తిప్పయమనీషి పర్వతాభిధాన పౌత్రాకఁ-యార్యపుత్ర, పరిశీలిత సమిద్ధ రామానుజ మత సిద్ధాంతమర్మ ముమ్మిడివరదాచార్య కటాక్షవీక్షాపాత్ర హృదయ పద్మాధిష్ఠిత శ్రీరామభద్రకవిప్రణీతంబైన రామాభ్యుదయంబునందు ... ..."

రఘువీరశతకనిర్మాణకర్మకుఁడు తిప్పయ్య యను త్రిపురాంతకుఁ డని కొందఱును, రామభద్రుఁ డని కొందఱును నిర్ధారించిరి. కాని క్రీడాభిరామము పీఠికలో నున్న యీ క్రింది పద్యము సందేహము తీర్చుచున్నది. పై గద్యమున నాని శేషణము తాతకే చెందునని కవి యభిప్రాయమని స్పష్ట మగుచున్నది.

చ॥ అతులప్రౌఢిమ మీఱు రాయకవి యయ్యల్లాజు సత్పుత్రుఁ డం
చితభక్తిన్ త్రిపురాంతకుండు రచియించెన్ తెన్గుపద్యంబులన్
శతకం బొక్కటి దీని నీవు విని యాచంద్రార్కమై నిల్పు ప
ర్వతకన్యానుత యెంటిమిట్టరఘువీరా జానకీనాయకా *॥

---

* ఈ పద్యము తంజావూరు రఘువీరశతకప్రతిలోఁ దాము చూచితి మని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు కూడఁ జెప్పుచున్నారు.

ఈ పద్యమువలన రఘువీరశతకకర్త త్రిపురాంతకుఁడు కాని రామభద్రుఁడు కాఁడని తేలుచున్నను, రంగరాట్చం దాది గ్రంథములలో "పుత్తేటి రామభద్రుని రఘువీరశతక మునందు" అని లక్ష్యము లుదాహరింపబడినవి. రామభ ద్రుఁడు కూడ మఱియొక రఘువీరశతకమును నిర్మించెనో, పై రామాభ్యుదయగద్యమే తల్లాక్షణికులఁ గూడఁ బొరపె ట్టెనో తెలియదు. రామాభ్యుదయగద్యయందలి "శతక నిర్మాణ కర్మశ" విశేషము తాతగారికే చెందు నని పై పద్యము ననుసరించి తలంచెదముగాక!

పై పద్యమునందలి "రాయకవి యయ్యలాజు" అను విశేషణమువలనఁ ద్రిపురాంతకునియింటిపే రావటకు "రాయ కవివా" రని కాని, లేక త్రిపురాంతకుని తండ్రికూడఁ గవి యనియు, సామాన్యకవి గాక కవిరాయఁడనికాని, పక్షాట కరాయలకడనో కవియని కాని సందేహించుటకు వీలగుచు న్నది. కాని యాతని విశేషము లేమియుఁ దెలియవు. ఆతని గ్రంథములును జిక్కవు.

త్రిపురాంతకుని రఘువీరశతక మాకాలమున మిక్కిలి వ్యాప్తి నొందుటయేగాక లాక్షణికు లంగీకరించుటచేఁ బ్రౌఢ గ్రంథముగఁ బ్రసిద్ధికెక్కి యుండును. కావుననే రామభద్రు డది యొక విశేషముగ నీ శతకనిర్మాణకర్మశుఁ డగు నాతని చెనుమఁడ నని గద్యలోఁ జెప్పుకొనినాఁడు. రఘువీరశతక


మా కాలమున మిక్కిలి ప్రసిద్ధికి వచ్చినట్లును, శతకకవులఁ గూడ మనపూర్వులు గౌరవించినట్లును, జెప్పుట కిది ప్రబల నిదర్శనముగఁ జూపవచ్చును.

ఇందలి మొంటిమెట్ట కడపమండలములోని దనుట కేయభ్యంతరము లున్నట్లు తెలియదు. ఓరుగల్లువలె నిచ్చట వాదప్రతివాదములు కన్పట్టవు. కాని యీ కవులలో నెవ్వరి నిఁబట్టియో వచ్చినవాడుక ప్రమాదమున జనశ్రుతిలోఁ బోతన్నకుఁ దగిల్చిరి. భక్తుఁడును, పై విచిత్రకథానాయకుఁడు నగు రామభద్రుని గుఱించి చెప్పుకొనుకథలే పామరులు పోతన్నకు ముడిపెట్టుటయు నది క్రమముగాఁ జరిత్ర వఱకెక్కి బలసినది కాఁబోలు. మొత్తముమీఁదఁ నొంటి మెట్టకూడ మంచికవులు పుట్టినచోటు!

పోతన్న యోరుగంటికిఁ బోయినను దక్కవికి సమకాలికుఁడు, భక్తుఁడు, మహాకవియు నగు త్రిపురాంతకుఁ డను శతకకర్తతో సమానుఁ డనఁదగిన కవినిఁ గడపమండలము చూచుకొని యానందింపవచ్చును.

ఈతఁ డాశ్వలాయనియోగి. అయ్యలరాజు పుత్రుఁడు. ఆపస్తంబసూత్ర కాశ్యపగోత్రజుఁడు. కవులచరిత్రమునందు రామభద్రకవి తిప్పయార్యుని ప్రపౌత్రుఁడు, అక్కయార్యుని పుత్రుఁడు నని వ్రాసియున్నారు. కాని తిప్పరాజును, పర్వత రాజును సోదరు లని వావిళ్ళవారి యీ శతకపీఠికచేఁ దెలి

యుటచేఁ దిప్పయ రామభద్రుని తాతయే యనవచ్చును. వంశవృక్షమిట్లేర్పడును.




కవుల చరిత్రమునందు హంసవింశతి రచియించిన నారాయణకవి పూర్వులు త్రిపురాంతక రామభద్రాది కవి వర్య లని చెప్పుకొనినాఁడనిరి. కాని యాతని గోత్రము కౌండిన్యసయని "కౌండిన్యసగోత్రపవిత్రుండును" 1-16 అని నారాయణకవి హంసవింశతిలో వ్రాసినాఁడు. కారణము పరిశీలనార్హము. *

అయ్యలరాజు తిప్పసచివాగ్రణిఁ బర్వతరాజు రామభ
ద్రియ్యను భాస్కరాగ్రణిఁ బ్రిథానవరుం డగు కొండధీరునిన్.

---

* రామభద్రికవి కథాసారసంగ్రహగద్యలో కాశ్యపగోత్రపవిత్రుఁడనియే యున్నదికాని, పరిభుత్వమువాఁ వ్రాయించి యుంచిన వ్రాఁత వివరణపట్టికలో "కౌండిన్య" గోత్రమువాఁడని వ్రాసియున్నారు. కావున నీ కథాసారప్రాచీనప్రతులు పరిశీలింపవలసియున్నది.

జయ్యనఁ దిమ్మ్రయ ప్రభుని సత్క-వితాగచనాధ్యు లైన మా
యయ్యలరాజువంశజుల నాదికవీంద్రుల సన్నుతించెదన్.

ఇట్టి పూర్వులలో నొకఁడయిన రామభద్రకవి తన సకలకథాసారసంగ్రహములో,

"ఇది శ్రీరామభద్ర భద్రిపసాద లబ్ధకవిత్వ మహత్వ విశారద శారద సత్క-విమిత్రాపస్తంబసూత్రపాత్రి కాశ్యపగోత్రపవిత్రి రామభద్ర ధీముద్రాభద్ర రామభద్ర ప్రణీతంబైన"

హంసవింశతిగద్య చూడుఁడు.

"ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్రాయ్యలరాజాన్వయ సుధావార్ధి పూర్ణిమాచంద్ర నిస్సహాయకవిత్వ నిర్మ్రాణచాతుర్య నిస్తంద్ర శ్రీరామనామ పారాయణ నారాయణామాత్యప్రణీతం బయిన హంసవింశతి యను మహా ప్రబంధమునందు"

అయ్యలరాజు రామభద్రుఁడు హంసవింశతికర్త పూర్వుఁడు కాఁగా, హంసవింశతికర్త కౌండిన్యగోత్రజుఁ డెట్లగును? ఇది విచారణీయము.

అయ్యలరాజు రామభద్రకవి భ్రాఁతలవలన నీ వంశ మువారు వైష్ణవమతప్రవిష్టు లైనట్లు గాన్పించుచున్నది. అది రామభద్రకవికిఁ బూర్వమే యైయుండవచ్చు నని తిప్ప న్నశతక మవకాశము నిచ్చుచున్నది. పరవస్తువారు పరమ గురు లని చెప్పెను.

క. పరవస్తు వంశ రత్నాకరకౌస్తుభమణిప్రభావఖని యయి నాకుం
బరమ గురువైన ముమ్మిడి వరదాచార్యాంఘ్రివనజ వందారుఁడనై.

"నాకుం బరమగురువై" యని చెప్పుటవలన రామభ
ద్రుఁడే పూతనవైష్ణవము రాజాదరణముకొఱకుఁ బొందె నన
వచ్చునేమో ? ఇతని పూర్వులయినను రామభక్తులు.

ఈ త్రిపురాంతకునిశతక మెలి తెలియుటకుఁ గొన్ని
పద్యములఁ జూపెదను.

శా. కసుమాలంబగు దేహిపుట్టువును నే కష్టంబులన్ బాపి ది
వ్యశరీరం బొసరింతు వెప్పుడు నినున్ వాక్కొచ్చినన్ యోగిమా
నసగేహామ్మల నుండి లోహము సువర్ణచ్ఛాయలం జేయఁగా
రసవాదంబున నేర్చికొంటి రఘువీరా! జానకీనాయకా!

ఈ కవి తన శతకములో నీ కిందిపద్యమును వ్రాసి
యున్నాఁడు.

ఆ కర్ణాటకమండలాధిపతిచే నాస్థానమధ్యంబునన్
నా కావ్యంబులు మెచ్చఁజేసితివి నా నా రాజులున్ జూడఁగా
నీకున్ బద్యము లిచ్చుచో నపుడ వాణీదేవి నాజిహ్వకున్
రాకుం డెట్లు వసించుగాక రఘువీరా! జానకీనాయకా!

ఈ కర్ణాటకమండలాధిపతి యెవ్వఁడో తెలియదు.

త్రిపురాంతకుఁడు పోతనామాత్యునకించుమించురా
సమకాలికుఁడు. ఈతని శతకమునందు నారాయణశతకమునం
దలి పద్యభావములును, భాగవతానుకరణమును గూడఁ గనఁ
బడుచున్నవి. మచ్చు చూపెదను.

(1) నారాయణశతకము నందలి "ధరసింహాసనమై"
పద్యమున కనుకరణము.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.T.
Acc. No.

మ. కొడుకుల్ బ్రహ్మలు కూతు కీశ్వరశిరఃకూటంబుపైఁ గాపురం
బుడురాజున్ గ్రిహరాజుఁ గన్న లహిరా జుయ్యాలమంచంబు నీ
పడఁతుల్ శ్రీయు, ధరిత్రియున్ సవతుచెప్పన్ వేఱె నీకున్నె యా
రడిమర్త్యుల్ గనలేరుగాక రఘువీరా జానకీనాయకా! 15

(2) నరకృతి నీతఁడు పోతన్నవలెనే నిరసించెను.

మ. క్షితిలో నల్వులమీఁదఁ జెప్పిన కృతుల్ చీ చీ నిరర్థంబులౌ
నుతికిం బాత్రముగావు మేఁక మెడ చన్నుల్ నేతిబీరాకులున్
వితతప్రౌఢిని నీకుఁ జెప్పినకృతుల్ వేదాలు శాస్త్రాలు భా
రతరామాయణముల్ దలంప రఘు॥ 62

(3) కవి 13 వ పద్యములో రఘువీరునే కర్ణాటాధీశ్వరుఁ డని చెప్పి యాతనినే తన కొక గ్రామ మిమ్మని యాచించుచున్నాఁడు.

"నీ సీమలో గ్రామం బొక్కటి చాలు నాకు రఘువీరా" 54.

(4) ఈతఁడు తనకాలమునందలి రాజును నీచుఁ డని నిందించెను.

మ. తమ గర్వంబున దారుపుం గుడగుచున్ దైవంబు మంత్రంబు తం
త్రములన్ వీడఁగ నాడుచున్ దిరుగు నిర్భాగ్యుల్ మహారాజులై
మము నూరింపఁగ నేము నిన్నెటిఁగి నీ మంత్రం బెటింగిన్ దరి
ద్రమతిన్ వేడఁగఁబోవు టెట్లు రఘువీరా॥ 59

(5) తాను నూఱుపద్యములు వ్రాసెద ననుచున్నాఁడు.

శా. తారుణ్యోదయ మొంటిమిట్టరఘునాథా నీకు నేఁ బద్యముల్
నూఱుం జెప్పెద నూరు పేరు వెలయన్ సూత్నంబుగా నంత నా

నోరున్ బావనమూను నీకరుణఁ గాంతున్ భక్తి నన్నందఱున్
రా రమ్మందురు గారవించి రఘు॥ 65

(6) భాగవతము నందలి "ఆర్ద్ర శ్రీసతి కొప్పుపై తనుపుపై" నను పద్యమున కనుకరణము.

సు. పరనాకీకుచకుంభపాళికలపైఁ బాదాబ్జయుగ్మంబుపైఁ
గరమూలంబులపైఁ గపోలతటిపైఁ గంఠంబుపైఁ గొప్పుపైఁ
బరువుల్ పాఱెడు నా తలంపులు మిమున్ భావింపఁగాజేసి స
ర్వ్వరసాధీశ్వర నన్నుఁ బోర్చు రఘువీరా జానకీనాయకా॥ 69

(7) భజగోవిందము నందలి యీ శ్లోకాభిప్రాయము సాధారణముగా శతకము లన్నిఁటఁ గానఁబడును. ఇందు నున్నది.

శ్లో. బాలాస్తావ త్క్రీడాసక్తా స్తరుణస్తావ త్తరుణీసక్తః
వృద్ధస్తావ చ్చింతాసక్తః పరేబ్రహ్మణి కోపినసక్తః॥భజ॥
శా. బాలత్వంబునఁ గొంతకాలము వృథాపాల్మాలి దుర్బుద్ధినై
జాలన్ యౌవనమందు గర్వ్వమతినై సంసారినై దుష్క్రియా
జాలభ్రాంతి జరింతుఁ గాని నిను గాంక్షుం గొల్వలే దయ్య హే
రాళంబైనది చింతవంత రఘువీరా॥ 72

(8) ఈతఁడు వైష్ణవమును స్వీకరించినట్లే యనుమానింప వీలగుచున్నది. చక్రాంకిత మని ముద్రలఁ గాల్చి శరీరమున నంటించు వైష్ణవాచారము నీతఁడు వర్ణించుచున్నాఁడు.

మ. చెలువంబొప్పు సువర్ణముద్ర లితరుల్ చెల్లించుటే క్రొత్త కా
కల నీ ముద్రలుచూడఁ జెల్లుబడి చక్రాలంచు వేయించు మం

డలనాథాగ్రణి క్రొత్త నీబలిమి నానావర్ణపుం దోలు ము
ద్రలు చెల్లించితి విందు నందు రఘువీరా॥ 80

ఈ పద్య మాకాలమునందలి రాజులు నాణెములఁ జేయించు టంకశాలలు స్థాపించుటకూడఁ దెలుపుచున్నది.

(9) జానకీపతిశతకము నందలి పద్యము పోలిక.

చిలుకను బెంచి ముద్దులకుఁ జేడియ కుల్కుచు రామరామ య
న్నబలుకులు నేర్పుచున్ వలుక నైఁబడి మోక్ష మొసంగి తంచు నే
పలుమరు నీకథ ల్వినియు భక్తుని నామము లుచ్చరింపుచున్
బలమగు పాపబంధమునఁ బారఁగఁగంటిని జానకీపతీ॥

జానకీపతిశతకము 7.

మ. చిలుకన్ ముద్దులు చిల్కఁ బల్కుతటి రాజీవాక్షి యొక్కర్తు ని
చ్చలు రామా రఘురామ రావె యనినన్ సాలోక్య సామీప్యముల్
కొలదుల్ మీఱఁగ నిచ్చినాఁడ వఁట నీకుం బిడ్డ వే రిడ్డవా
రల పుణ్యంబున కేది మేర రఘువీరా జానకీనాయకా॥ 82

తాతయగు తిప్పన్న యీయభిప్రాయము చేతనే మనుమఁ డగు రామాభ్యుదయకర్తకు రామభద్రుఁ డని నామకరణము చేయించి యుండవచ్చును.

(10) రవిసూనున్ బరిమార్చి యింద్రసుతునిన్ రక్షించినాఁ డందునో
రవిసూనున్ గృపనేలి యింద్రసుతుఁ బోరం ద్రుంచినాఁ డందునో
యివి నీయందును రెండుసుం గలవు నీకెద్దిష్ట మో చక్కఁగా
రవివంశాగ్రణి తెల్పవయ్య రఘువీరా॥ 92

ఈ పద్యము తిక్కన్న భారతకృత్యాదివాక్యమైన "కిమ స్థిమాలాం" శ్లోకమును స్మరణకుఁ దెచ్చుచున్నది.

(11) ఈతఁడు పోతన్నవలెనే తన శతకమును దశక ములుగా విభజించి యున్నాఁడు. (ఈగ్రంథపీఠికచూడుడు).

(1) అవతారదశకము, (2) ప్రత్యక్షదశకము, (3) చాతుర్దశకము మొదలగు నామములతో విభాగించెను. ఇదికూడ ముద్రాపకులు విడిచివేసిరి. నాకు దొరికిన నారాయణశతకములో మొదటిప్రతిలో నీ దశకవిభజనము లేనందున నేను ముద్రింపలేకపోయితిని. ఇది తిరిగి ప్రారంభించుట మంచిది.

అయ్యలకవి, భాస్కరకవియుఁ గలిసి వ్రాసిన రెట్ట మతశాస్త్రమునం దీ క్రిందివిధముగ నున్నది.

"అయ్యలరాజు అయ్యన్న (రాయకవి) వంశజుఁడగు పిన్నక్కన్న కొడుకు అయ్యలాఖ్యుఁడు; నాగన్నకొడుకు భాస్కరుఁడు."

రెట్టమతశాస్త్రము. 1—10

"విశేషించి మీరలు శ్రీరఘునాయకదయాలబ్ధసారస్వతులును, రఘువీరశతక నిర్మాణకర్మఠ రాయకవితిప్పనార్యపాలకులును మదీయాశ్రితులు నగుటంజేసి"

రెట్టమతశాస్త్రము. 1—16

"ఇది శ్రీమదొంటిమిట్టరఘువీరకృపాలబ్ధసారసారస్వతధు ర్యాయ్య లరాజ వంశసంభ వాయ్యలాఖ్యభాస్కరాఖ్యకవిద్వయప్రణీతం బగు"

వీరు క్రీ॥శ॥1767 లో నున్నవా రని గ్రంథాంతమున నున్న పద్యము వలనఁ దెలియవచ్చుచున్నది.

హంసవింశతి, రెట్టమతశాస్త్రము, రామాభ్యుదయము, సకలకథాసారసంగ్రహము, దశావతారకథాసంగ్రహముల సాయమున నీ వంశవివరములు వలసినవారు చర్చింపనగును.



—o—

# శతక కవుల చరిత్రము

## ద్వితీయ భాగము

శ్రీ రస్తు

# శతక కవుల చరిత్రము

## ద్వితీయ భాగము

## ధూర్జటి కవి

"ఈతఁడు పాకనాటి యాఱువేలనియోగి బ్రాహ్మణుఁడు; భారద్వాజగోత్రుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; కాళహస్తిపురనిలయుఁడు; శివభక్తుఁడు" నని కవుల చరిత్ర మీతని గ్రంథమునుబట్టి నిర్ణయించి యుండెను. ఈతఁడు కృష్ణ దేవరాయని కాలములో నున్నట్లు కుమారధూర్జటి కృష్ణ రాయవిజయమున వ్రాసియుండెను.

ఈతని గ్రంథములు రెండు. ఒకటి కాళహస్తినాథ శతకము, రెండు కాళహస్తీశ్వరశతకము. కాళహస్తీశ్వర శతక మీతనిది కాదని యందలి ప్రయోగములఁ జూచి కొందఱనెదరు. కాని దేశమునం దిది ధూర్జటిశతకమని నాఁటుక యుండుటయేగాక మనకంటెఁ బ్రాచీనుఁడగు వెచ్చ కస్తూరి రంగకవి తన యానందరంగరాట్ఛందమున నభేదయతి కుదాహరణముగ నీ కింపిపద్యమును జూపుచు నిది "ధూర్జటి నారి కాళహస్తీశ్వర శతకమున" అని నిర్ణయించెను.

శా॥ నీకుంగాక కవిత్వ మెవ్వరికి నేనీనంచు మీఁదెత్తితిన్
జేకొంటిన్ బిరుదంబుఁ గంకణము ముంజేఁగట్టితిన్ బట్టితిన్
లోకు ల్మెచ్చఁ బ్రబంధ మాత్తలఁపుతీరున్ భీరునింగాదు చీ
చీ కాలంబున రీతితప్పడమునుమీ శ్రీకాళహస్తీశ్వరా॥

ఆనందరంగరాట్ఛందము 3, 275

ఈ పద్యమును ముద్రాపకులు తమయిచ్చవచ్చినట్లు దిద్దివేసిరి. (చూడు 114 పద్యము శ్రీకాళహస్తీశ్వరశతకము)

కావున నీ శతకము ధూర్జటికవి దని చిరకాలమునుండి వాడుకయున్న దనుట నిస్సంశయము. ఈతని శతకమునందలి యుద్రిక్తభావములచేఁ బాకము సొంపుగానుండును. కావునఁ బండితులును బామరులును గూడ దీనినిఁ జక్కఁగఁ బఠియింపుచు వచ్చిరి. ఈ శతకము మిక్కిలి జనసమ్మతిఁ గన్నది చూచి యనేకు లిట్టిశతకములఁ జెప్పఁబూనిరి కాని దీని రుచి వేనికిని రాలే దనియే చెప్పనలెను. కాళహస్తి దేవునివిూఁదనే నాలుగైదుశతకములు బయలుదేరినవి.

ధూర్జటి గొప్ప పండితుఁడు; మహాకవి. కాళహస్తీ మాహాత్మ్యమును బ్రాసి నరకృతియైనసంగక దేవునికి "విూదు గట్టి" తనకృతుల నిష్టదైవమునకే యిచ్చిన నిరంకుశుఁడు. ఈ వైరాగ్యము "అభావేవికత్థ:" అని రాజు నిరాకరింపఁ గలిగిన దనుటకు వాడుకకథలు, గ్రంథస్థ విషయములు వానికిబలమునిచ్చు సంగతులును గనఁబడును. ఎట్లయినను ధూర్జటికవిత మనోహరమైన దని మొదటినుండియు వాడుక

యున్నది. "స్తుతిమతి యైన యాంధ్రకవి ధూర్జటిపల్కుల కేలగల్గెనో యతులితమాధుర్యమహిమ"? యనువాక్యము నేటిదికాదు. పద్యోత్తరభాగము తెనాలి రామని కొంతెత నమో? తరువాతవారిప్రావీణ్యమో చెప్పఁజాలము. కుమార ధూర్జటి కృష్ణరాయవిజయమున నీపద్యము మాటి కనఁబడు చున్నది. ధూర్జటి మహాభక్తుఁడు. పూర్వవయస్సున రాజా శ్రితుఁడు. కాని జారుఁ డనుటకు నిదర్శనములు లేవ్వు. వాఁడుక కథ లున్నవి. కాళిదాసాదులకు నిట్టి యభూతకల్పనముల నం టఁగట్టిరి. వీని సత్యమునుతో మన కంతగా నిమిత్తము లేకు న్నను గవిచరిత్రికర్త యీక్రిందివిధముగ నీవార్తను బరా మర్శించెను.

"పై పద్యమునుబట్టి చూడఁగా ధూర్జటికవి సంతతవేశ్యాప్రియుఁ డైన రసిక పురుషుఁ డయినట్లు కనుపట్టుచున్నాఁడు. అట్టి యఖండశివపూజాధు రంధరుఁ డైన భక్తాగ్రేసరుని నిట్టి జారత్వదోష మేల విడువకుండెనో యూహింపఁజాలకున్నాము. మనదేశము యొక్క దౌర్భాగ్యముచేఁ జిర కాలమునుండి యిచ్చట విశుద్ధచరిత్రము మతమునుండి విడిపోయినది. ఎట్టి దుశ్చరిత్రుఁగలవాఁడైనను విభూతిరుద్రాక్షులు మొదలైన బాహ్యచిహ్నము లను ధరించినంతమాత్రమున భక్తాగ్రేసరుఁడుగాఁ బరిగణింపఁబడుచు న్నాఁడు. అయినను కృతముగా నిప్పు డిప్పుడు మతమునకు సత్ప్రవర్తన మావశ్యకమన్న సత్యము జనుల మనస్సులలో నాటుకొనుచున్నందున కెం తయు సంతసిల్లవలసి యున్నది."

ఈ మాటలు కవిచరిత్రకర్త కావార్త సత్యమైన ప్పుడే యవసరము లేనివి. పేర్కొనియరుకాని, భట్టబాణుఁడు కాని యెందఱు జారిణులకుఁ గనుగొలిపినో తెలిసికొనుట

యెంతయవసరమో యిది యంత యవసరము. ఒకవేళ వార్త సత్యమైనచో నీ వ్యభిచారజీవిత మాకవి నెట్లుమార్చి నదో—ఆ మార్పు కవికృత గ్రంథములలో నేమి మార్పులు కలిగించినదో—విమర్శించుకొనుట కనువగు ననుకొందము. అట్టి సత్యవార్త కాదే! పైగా నట్టి విమర్శన మైనఁ జేసి నారా? "లోకములో భక్తికి, మతమునకు, బాహ్యవేషము నకు సంబంధము లేకుండఁ బోయినది. ఇది మనదౌర్భాగ్య" మని నిర్ణయించినారు. ఈ దౌర్భాగ్యము ప్రతిమతము నందును ప్రతిదేశమునందు నున్నది. క్రైస్తవమతమునం దాచార్యులందఱు నీతిపరులా? బర్మాదేశమునందలి బౌద్ధ గురువులందఱు పవిత్రులా? బాహ్యవేషముచే లోకమును మోసగించి వ్యభిచరించు పీఠాధిపతులు కొందఱు దుర్మార్గులున్నా రని, పీఠాధిపత్యములనే నాశనమొనరింపఁ గలిగిన శ్రీ వీరేశలింగముపంతులుగారు, మతతత్త్వము నెఱిఁగినవా రనఁగలమా? వారు మంచిదని నమ్మిన సంఘసంస్కరణమున కారంభించిరి. శ్రీముఖములు, వెలివేయుటలు, బహిష్కారములు నారంభ మైనవి. మఠాధిపతులు పరమశత్రువు లని తలంచి వారిని బడిబాలుర సాయమున, పత్రికల వ్రాఁతల వలన, ఫార్సుల ప్రచారము వలన నడంపఁగలిగిరి. ఎవ్వరో యొకరిద్దఱు చెడ్డస్వాములు వారికంటికిఁ గనఁబడియుందురు. వారిదోషము మఠాధిపతు లందఱికుఁ జెందలేదా? హిందూధర్మమునఁ గాపాడు మఠముల కిప్పు డుత్తరసర్కారులలోఁ

బూర్వపుఁ బలుకుబడి యేది? ధూర్జటిజీవితము మంచిదైనను, చెడ్డదైనను ధూర్జటిశతకమునం దది ప్రతిఫలించియున్న దనియే నాయూహ!

(1) ఇతఁడు మంత్రశాస్త్రము, సాంఖ్యాదియోగరహస్యములు నెఱిఁగినవాఁడని యీక్రిందిపద్యమువలన నూహింపవచ్చును.

మ. పరిశీలించితి మంత్రితంత్రములు, చెప్పన్ వింటి సాంఖ్యాదియో
గరహస్యంబులు, వేదశాస్త్రములు వక్కాణించితిన్ శంకపో
దరయం గుమ్మడికాయలోను యవగింజంతైన నమ్మించి సు
స్థిరవిజ్ఞానము తోర్పవచెప్పఁగదవే శ్రీ కాళహస్తీశ్వరా॥77

(2) సంసారబంధము నీతఁ డెంతో ముచ్చటగాఁ వివరించెను.

శా. ఆలంచున్ మెడఁగట్టి దానికి నపత్యశ్రేణిఁ గల్పించి త
ద్బాలవ్రాతము నిచ్చి పుచ్చుకొను సంబంధము గావించి
యా మాలార్కంబున బాంధవం బనెడి ప్రేమం గొందఱుం దిర్పఁగా
సీలన్ సీల యమర్చిన ట్లొసఁగితో శ్రీ॥

(3) భారతమునందలి పద్యమున కనుకరణము.

మ. మదమాతంగతురంగ కాంచన లసన్మాణిక్య గాణిక్య సం
పదలోలిం గొనితెచ్చి యిచ్చి ముదమొప్పన్ గాంచి సేవించి ర
య్యుదయాస్తాచలసేతు సీతనగ మధ్యోర్వీపతుల్ సంతతా
భ్యుదయున్ ధర్మజుఁ దత్సభాస్థితు జగత్పూర్ణప్రతాపోదయున్॥
(భారతము)

మ. మదమాతంగము లందలంబులు హరు ల్మాణిక్యము ల్పల్లకుల్
ముదితల్ చిత్రదుకూలము ల్పరిమళంబు ల్మోక్షవిద్యాలు నే

మదిలో వీని నపేక్ష చేసి నృపధామద్వారదేశంబుఁ గా
చి దినంబుల్ వృథపుత్తు రజ్ఞు లకటా శ్రీకాళహస్తీశ్వరా॥
(కాళహస్తీశ్వరశతకము) 92

(4) ఈతఁడు పాలుకుర్కి సోమనాథుని గ్రంథములు శైవుఁడుగావునఁ దప్పక పఠించియుండును. పోలికలు లేక పోలేదు.

క. కలనాఁడె ధనము పాత్రియము
గలనాఁడె జవంబు బలము కలనాఁడె విని
శ్చలమతియు గతియుఁ దనకున్
గలనాఁడె భజింపవలయుఁ గరుణానిలయున్॥
(అనుభవసారము.)

శా. దంతంబుల్ పడనప్పుడే తనువునం దారూఢి యున్నప్పుడే
కాంతాసంఘము గోయనప్పుడె జరాక్రాంతంబు గానప్పుడే
వింతల్మీన జరించనప్పుడె కురు ల్వెల్లంగఁ గానప్పుడే
చింతింపన్వలె నీ పదాంబుజములన్ శ్రీకాళహస్తీశ్వరా॥
(శ్రీకాళహస్తీశ్వరశతకము - 34)

(5) ఈతఁడు శివానందలహరి ననుకరించిన భాగములు నున్నవి.

మ. తమకం బొప్పఁ బరాంగనాజన పరద్రవ్యంబులన్ ద్రుచ్చిఁం
గ మహోద్యోగము సేయు నెమ్మనము దొంగన్ పట్టి వైరాగ్యపా
శములం జుట్టి బిగించి నీదుచరణస్తంభంబునన్ గట్టివై
చి ముదం బెప్పుడుఁ గల్గఁజేయఁగదవే శ్రీకాళహస్తీశ్వరా॥ 82

(6) ఈతఁడు శైవుఁ డగుట నీతనికిఁ గృష్ణరాయఁడు సంపూర్ణ దయ చూపనందునఁ గాఁబో లీతఁడు ధ్వన్యిప్రధాన ముగఁ గొన్నఁటఁ- తెగఁబడి, కొన్నఁటఁ- పరోక్షముగను-

రాజుల నిందించెను. ఇదివఱకుఁ దానడిగినట్లు నింక నడుగ ననియు ననుచునాఁడు.

మ. అడుగంబో నిఁక నన్యమార్గరతులం బ్రాణావనోత్సాహినై
యడుగంబోయినఁ బోదు నీదు పదపద్మారాధకశ్రేణియు
న్నెడకు న్నిన్ను భజింపఁగాఁ గనియు నాకేలా పరాపేక్ష కో
రెడి దింకేమి భవత్ప్రసాదమె తగున్ శ్రీకా॥ 30.

ఈ నియమము శివభక్తుల కందఱకుఁ గూడ విధింపు చున్న శివతత్త్వసారనీతి యేమో?

మ. నిను నిందించిన దప్పుపైఁ దెగవో వాణీనాథు శాసింపవో
చనునా నీ పదపద్మ సేవకులఁ దుచ్ఛంబాడు దుర్మార్గునిన్
బెనుపన్నీకును నీదు భక్తతతికిన్ భేదంబు గానంగ వ
చ్చెనో లేకుండిన నూరకుండఁగలవా శ్రీకా॥ 109

ఇదిగాక రాజుల నీతఁడు కఠినముగ "రాజు ల్మత్తులు వారిసేవ నరకప్రాయంబు 18"; "రాజకీటముల నే సేవింపఁగా నోప 25"; "రాజలోకాధమశ్రేణీద్వారముదూరఁజేసె దెప్పుడో 2.!" "రాజర్థాతురుఁడైనచో నెచట ధర్మం బుండు 22"; "రా జన్నంతనె పోవునా కృపయు ధర్మంబు 39" "భవదుఃఖంబులు రాజకీటముల నేఁ బ్రార్థించినం బాయునే 44"; "భూపాలుర సేవల సేయఁగాఁ బోదురేలకో జనుల్ 47"; "నృపాలాధము భజింపఁ బోదురు భావ్యమె? 63"; "ఒకరిం జంపి పదస్థులై బ్రతుకుదురు 67"; "ధాత్రీశులఁ జేయనేటి కకటా! 83"; "రాజులకు నీ పరిజనులు సేవల్

జేయఁబోరు. 90''; ''ఏల చచ్చెదఁో రాజుల మంచు 38''; ''నరనాథాశ్రయము ప్రాణహాని 111''; క్షితినాథులు తిట్టి కవి కాకున్నఁ జూడనే చూడరు 113''; ''బుధుండు భూభృచ్చండాలురఁ గొల్చినప్పుడు వారు కోపింపఁ దాఁ జెడఁడు 115'' అనువాక్యములఁ దెగడెను.

(7) ఇట్లు రమారమి 15 పద్యములలో రాజాశ్రయమును నిందించి త్యాగరాయలువలెనే ''నిధి చాలాసుఖమా? రాముని సన్నిధి సేవ సుఖమా'' యను భావమును వెల్లడించినాఁడు. ఒకప్పు డీతనిఁ గూర్చి యిట్లు వ్రాసియుంటిని.

''పరిక్షీణ మీతని వ్రాఁతలను బట్టి యీతని వేశ్యాచరిత్రమే ''నిజమైనచో'' నా జీవన మీతనిశతకమున సంపూర్ణముగఁ బ్రదర్శితమై యున్నది. మఱియు నీతఁడు శైపుఁ డగుటనో, యీవనుఁ డగుటనో, బహుశః కృష్ణరాయనివలనఁ గాని, మఱియొక పరిభువువలనఁ గాని, యీతఁ డగౌరవింపఁబడుట సునిశ్చిత మైనట్లు కన్నీటితో నతఁ డీ భూలోకపరిభువుల దురాగతముల నాత్రిలోకప్రభునికి విన్నవించిన శతకభాగముల యందుఁ గన్నులకుఁ గట్టిన ట్లగపడును * * ఈతని పైరెండుకావ్యము లవశ్యపఠనీయము లని మాత్రము చెప్పినఁ జాలును.''

(30—11—1915 సువర్ణలేఖ.)

శా॥ రాజశ్రేణికి దాసులై సిరులఁగోరం జేరఁగా సౌఖ్యమో
యీజన్మంబు తరింపఁజేయఁగల మి మ్మేప్రొద్దు సేవించు ని
ర్వ్యాజాచారము సౌఖ్యమో తెలియలే రా మానవుల్ పాపరా
జీజాతాతి మదాంధబుద్ధు లగుచున్ శ్రీకాళ. 88

(8) ఆచార్యులవారిని గేలి

మ. అయవా రై చరియింపవచ్చు దనపాదాంభోజతీర్థంబులన్
దయతోఁ గొమ్మనవచ్చు సేవకుని నర్థప్రాణదేహాదు ల
న్నియు నా సొ మ్మనవచ్చుఁ గాని సిరుల న్నిందించి నిన్నాత్మని
శ్రియతం గానఁగరాదు పండితులకున్ శ్రీకాళ॥ 73

(9) పాలుకూరికి సోమన్న నాఁటికిని ధూర్జటి నాఁటికిని గూడ "కాని" శబ్దము నీచనాణెముగా వాడుకలో నున్నది. "నీచేత జీతంబు నేఁ గానిం బట్టక" 4 పద్యము, శ్రీకాళహస్తిశతకము.

క. సేయునెడ భక్తి పరులకు
న్యాయార్జిత మైనయట్టి యఱకానికిన
న్యాయార్జిత మగు మాడలు
వేయును సరికావు భక్తివిధి త్రిపురారీ॥

అనుభవసారము.

(10) కొన్ని పద్యములు భాస్కరశతకమువలెఁ బూర్వార్ధ ముపమేయము, ఉత్తరార్ధ ముపమానముతోడను వ్రాసెను.

మ. భవకేళీమదిరామదంబున మహాపాపాత్ముఁడై వీఁడు న
న్నువి వేకింపఁ డటంచు నేను నరకాగ్నిోరాశి పాలైనఁ బ
ట్టవు; బాలుం డొకచోట నాటతమితోడ న్నూతఁగూలంగఁ దం
డ్రి విచారింపక యుండునా కటకటా శ్రీకా॥ 5.

(11) ఈతఁడు జారుఁడే యైనయెడల నాదోషమునకుఁ బశ్చాత్తాపము నీతఁడు వెల్లడించెనేకాని శ్రీ వీరేశలింగము పంతులుగారు వ్రాసినట్లు నీతికి, భక్తికి, బాహ్యవేషమునకు

వైరుధ్యముగఁ బ్రబవర్తించి లోకమును మోసగింపలేదు.
32, 62, పద్యములేగాక యీక్రింది పద్యముల వినుఁడు.

శా. కాయల్గాచె వధూనఖాగ్రములచేఁ గాయంబు వక్షోజముల్
రాయనార్పడె నొమ్ము మన్మథవిహారక్లేశవిభ్రాంతిచేఁ
బాయంబాయెను బట్టఁగట్టఁ దల చెప్పన్ నోత సంసారమేఁ
జేయంజాల విరక్తుఁ జేయఁగదవే శ్రీకాళ॥ 14

మ. చెడుగుల్ కొందఱుకూడి చేయఁగఁ బన్నుల్ చీఁకట్లుదూఱంగఁ బా

---

ల్పడితిం గాని చరింపరాని నిను నొల్లంజాలుఁ బొమ్మంచు ని
ల్వెడలం ద్రోచినఁ జూరువట్టుకొని నే వేర్లాడుదుం గోర్కెఁ గో
రెడి యర్థంబులు నాకు వేఁగలుగవో శ్రీకాళ. 101.

ఇదివఱకే చాలపద్యములు చూపియుంటిని. ఈ శత కమునందలి 28, 34, 35, 37, 43, 46, 51, 53, 62, 65, 69, మొదలగు పద్యములు తేనెల తెఱలు. భక్తిభరితములు. పరితివారు ననుదినము పఠింప వలసిన వని చెప్పినఁ జాలును.

రెండుపద్యములు మాత్రము చూపెదను.

శా॥ లేవో కానలఁ గందమూలఫలముల్ లేవో గుహల్ తోయముల్
లేవో యేఱులఁ బల్లవాస్తరణముల్ లేవో సదాయాత్మలో
లేవో నీవు విరక్తుల న్మనుపఁ జాల్చి బొంది భూపాలురన్
సేవల్సేయఁగఁ బోదు రేలొకో జనుల్ శ్రీకాళ॥ 46

మ. కొడుకుల్ పుట్ట రటంచు నేడ్తు రవివేకుల్ జీవభ్రాంతులై
కొడుకుల్ పుట్టరె కారవేంద్రున కనేకుల్ వారిచే నేగతుల్
వడసెం బుత్రులు లేని యాశుకునకున్ బాటిల్లెనే దుర్గతుల్
చెడునే మోక్షపదం బపుత్రికునకున్ శ్రీకాళ॥ 28

ధూర్జటి కృష్ణరాయనికి సమకాలికుఁ డగుట 1530 ప్రాంతమువాఁడు. ఈతని వంశములోని [1] కుమారధూర్జటి (1) కృష్ణరాయవిజయము (2) సావిత్రీచరిత్రము (3) ఇందుమతీపరిణయమును రచియించెను. ఇతఁ డోరుఁగంటి కాశీపతి సద్గురురాజేంద్రయోగీంద్రుని శిష్యుఁడు. (II) కుమారధూర్జటిసుతుఁడు లింగకవి. ఇతఁడు పెద్దకాళహస్తిమాహాత్మ్యమును ప్రాసెను. (III) వేంకటరాయకవి ఇతఁడు రత్నావళీపరిణయము, అమరమునకుఁ దెలుగును ప్రాసెను. అందు ధూర్జటి నిట్లు పొగడెను.

మ. పటుగంగాలహరీ తరంగ సమశుంభత్కీర్తిపతాంచత్కళా
ఘటనున్ బాదవినమ్రకృష్ణనరరాడ్గంభీరకోటీర వి
స్ఫుట రత్నద్యుతిపాటలీకృత పదాంభోజాతు సర్వజ్ఞు ధూ
ర్జటినిం గొల్చెద నస్మదీయ కులకర్తన్ భక్తి రంజిల్లఁగన్॥"

## వంశవృక్షము.

కీ॥ శ॥ 1530 (1) ధూర్జటి (కాళహస్తిమాహాత్మ్యకర్త)

|

,, 1580 (2) కాళియామాత్యుఁడు

|

,, 1600 (3) కుమారధూర్జటి (కృష్ణరాయవిజయము కర్త)

|

,, 1650 (4) లింగరాజు (పెద్దకాళ. మాహా. కర్త)

|

,, 1700 (5) ధూర్జటి వేంకటరాయకవి (రత్నావళీ పరిణయకర్త)

అయితే యీ వంశవృక్షము సరియైనది కాదు. భూర్జటికిని గుమారభూర్జటికిని గలసంబంధము చింత్యము. (కవుల చరిత్రము పుట 456 చూడుడు 1899) ఇతఁడు కాళహస్తి రాజులవలనఁ గూడ గౌరవమునందుచుండువాఁడనియు, నిప్పటికి నాయాస్థానమున నీతనిగౌరవార్థము భూర్జటివారి పీఠమనియుంచి యీతనివంశమువారిని గౌరవించెదరనియు వినుచున్నాము. భూర్జటిపౌత్రులేగాక దౌహిత్రులుగూడఁ గవ్వులై యుండిరి. చెఱుకుమూడి కృష్ణకవి తన శృంగారరాఘవ మను కావ్యమునందు తాను భూర్జటిదౌహిత్రుఁడ నని చెప్పుకొనినాఁడు. "భూర్జటి దౌహిత్రి దురితదూరు" నని కవి చెప్పుకొనెను. ఈ గ్రంథము ముద్రిణ మందలేదు. ఇతఁడే వామదేవచరిత్రము మొదలగు గ్రంథములగూడ వ్రాసెను. వివరములు "ఓరియంటలులైబ్రరీ"లో నున్నవి.

---

## తాళ్లపాక చిన్నన్న.

ఈతఁడష్టమహిషీకళ్యాణము, పరమయోగివిలాసము నను ద్విపదకావ్యములను వ్రాసియుండెను. ఇందలి పరమయోగివిలాసము కవులచరిత్రికాలమునాఁటికే చిక్కుచుండెనుగాని యష్టమహిషీకళ్యాణ మిటీవల దొరికినది. అంతకుఁబూర్వ మష్టమహిషీకళ్యాణమునుండి లాక్షణికు లొకటి

రెండు ద్విపదలు మాత్ర ముదాహరించుచుండిరి. ఈతఁడు సంకీర్త్నాచార్యుఁ డగు మహాభక్తుఁడు. తిరుపతి వేంకటేశ్వరున కీతని సంకీర్త్నము లెక్కువ ప్రీతికరము లని జనులు నమ్ముచుండిరి. కావునఁనే యందఱనుదిట్టు స్వభావముగల వేణుగోపాలశతకకర్త యిట్లు వ్రాసెను.

(1) "అల తాళ్ళపాక చిన్నన్న రోమము లైనఁ
దంబుఱదండెకుఁ దంతులౌనె?" 54

"తాళ్ళపాక చిన్నన్న గొప్పవిద్వాంసుఁడు, గాయకుఁడు, కావచ్చును. అంతమాత్రమున నాతని రోమములు తంబురకుఁ దీగెలుగాఁ బనికి వచ్చునా? ఒకవిషయములో గొప్పవాఁ డైనంత మాత్రమున నింక నాతని వన్నియు గొప్పవే యనుకొనుట త''ప్పని తాత్పర్యము.

ఇదేవిధముగా శత్రుసంహారశతకకర్త 18 వ శతాబ్ది మువాఁడు కూడ నిట్లువ్రాసియున్నాఁడు. తురకలదండు వచ్చి తిరుపతి ముట్టడించి నప్పుడు కవి చెప్పిన ట్లున్నది.

సీ॥ "తాళ్ళపాక చిన్న దండెమోటులు గావు
గోమాంసభుగ్గను ర్గుణరవములు
బంటొసంగిన బంకమంటి పువ్వులు గావు
యవనాథములు చిలు కంపగములు
సాముడ్డిగియు నీటి చల్లులాటలు గావు
పాశ్చాత్యభటుల తుపాకిగుండ్లు
నంపెంగమాకులుఁ జరిగింపుటలు గావు
రిపులు పాశెములు దర్శించు పగలు

గీ॥ బంటుపంతము దగదంచుఁ బంటకాఁపు
దనము గైకొంటి విది మంచిగుణము, దినము
జనము దెచ్చిన ధనము లప్పనము లిచ్చి
శత్రుసంహార వేంకటాచలవిహార!!

౧౧, శత్రుసంహారశతకము.

ఇందుఁగూడ "తాళ్ళపాక చిన్నన్న తంబుర రవము వలెఁ దురకల ధనుష్టంకారములు ప్రతికరములు కా"వని చెప్పియున్నాఁడు. కావునఁ జిన్నన్నసంకీర్తనములు వేంక టేశ్వరునకుఁ ప్రతికరము లని ప్రజలు చిన్నన్న తరువాతఁ గూడఁ బ్రఖ్యాతిగాఁ జెప్పుకొనువా రని నిశ్చయమగు చున్నది. ఇతఁడు తన శక్తులనుగూర్చి తన గ్రంథములయం చిట్లు చెప్పుకొనినాఁడు. వేంకటేశ్వరులే తనకావ్యములు మెచ్చి మకరకుండలముల నిచ్చె ననుచున్నాఁడు.

"** వారలలోనఁ గావ్యంబుఁ జెప్పి
యెన లేని శ్రీ వెంకటేశు మెప్పించి
సకలంబు నెఱుఁగ నసాధారణాంక
మకరకుండలము లిమ్మహిఁ గొన్న వాఁడ"

దినమునకు వేయిద్విపదలు ప్రాయఁగలవాఁడట!

"దినములోనన వేయిద్విపద లింపొంద
వినుత వర్ణనలతో విరచించువాఁడఁ
గవిశిరఃకంపయోగ్యప్రతిద్విపద
నవబిరుదాంకుండ"

నని చెప్పుకొనినాఁడు. ఈ "ప్రతిద్విపదశిరఃకంపన" బిరుదము ననుసరించియే కాఁబోలు కొందఱు పండితులు

"ప్రతిపద్యశిరఃకంపము" అనుగ్రంథ మొంకు కల దందురు. ఈచిన్నన్న ద్విపద లట్టి వనుట కావంతయు సందియములేదు. కవిత్వరీతి యిట్లుండవలె నని చెప్పుచున్నాఁడు.

" * * అలఘుశబ్దార్థ సారసవీతి రసప్రభావముగఁ
గులికికస్తురివీణెఁ గోసినకరణి, దెలికప్పురపుఁ గోవిఁ దెఱచినసరణి
విరజాజిపొట్టలు విచ్చినమాడ్కి, బరిమళించుచుఁ గవుల్ బళిబళి యనఁగ
గవిత చెప్పిన యట్టి కవినిఁ గవీంద్రుఁ, డవు నందు రే నేర్చినట్లు చెప్పెదను"

ఈతని యష్టమహిషీకళ్యాణ మిప్పుడు సంపూర్ణముగఁ జిక్కుచున్నది. ఇందు మూడాశ్వాసములఁ గంసవధవఱకుఁ గృష్ణ బాలచర్యలును, నాల్గవయాశ్వాసమున రుక్మిణీకళ్యాణమును, వ్రాసి తక్కిన యైదాశ్వాసములలో శ్రీకృష్ణుఁడు తక్కినయేడ్గురుభార్యలఁ బెండ్లియాడుటను వర్ణించెను. రెండవగ్రంథ మగు పరమయోగివిలాసమున నళ్వారులచరిత్ర ముండును. అది యెనిమి దాశ్వాసముల గ్రంథము.

ఈతఁడు నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు. ఆశ్వలాయనసూత్రుఁడు (ఋగ్వేది) భారద్వాజగోత్రుఁడు. ఈతని మూలపురుషుఁడు "అన్నయాచార్యుఁడు" ఇతఁడు పంచాగమసార్వభౌముఁడఁట! ఆ పంచాగమము భారతమో, సంగీతసూత్రమో, లేదా ద్రావిడాగమసార్వభౌమబిరుదముగల పరమవిద్యాసింధుపారఁగతుఁడు తనతాత యని కవి వ్రాసెను. ఆ ద్రావిడాగమమో? తెలియదు. తాళ్ళపాకవారిలో గవు

లనేకు లున్నారు. కావున వివరముగఁ దెలియుటకు వంశ వృక్షమిక్రిందఁ జూపుచున్నాఁను.

అన్నయాచార్యుఁడు.

| | | |
|---|---|---|
| తిమ్మమ్మ | (భార్యలు) | అక్కలమ్మ |
| నరసింహ (సంగీతసాహిత్య) | | తిరుమల (తిరుమలమ్మ భార్య) |
| (భార్యలు) | | తిరుమల (చినతిరుమలనాంచారి అనంతమ్మ మ్మన్న) |
| నారా యణ | అప్పలార్యుఁడు | అనంత |
| | | అన్నయ్య (తా. చిన్నన్న అ. మ. కళ్యాణ కర్త) |
| | | పెదతిరువెంగళ |
| | | చినతిరువెంగళనాథుఁడు |
| | | కోనేటి వేంకట నాథ |

వంశవృక్షము ననుసరించి మూలపురుషుఁ డన్నయ, అతని కొడుకు తిరుమలయ్య, యీ తిరుమలయ్యయే మన చిన్నన్న తండ్రి. ఈతనిఁ గూర్చి యిట్లువ్రాసియుండెను.

"× × ఆ తిరుమలాచార్యవర్యుండు, వేదాంతవిద్యాపరీణుఁడై యాంధ్ర వేదాంత మొనరించె ద్విపదరూపమున, హరివంశకావ్య మాయత రసస్ఫూర్తి హరివంశ మిగురొత్త నమరొందఁ జేసి, చక్రవాళములోన సరిలేదనంగఁ జక్రవాళముగ మంజరి రచియించి, ఋతులు చిక్కులు దీర్చు శుకతాతవోలె సతతరేఫ అకార సరణు లేర్పఱచి, సంగీత సాహిత్య సార్వజ్ఞికత్వ మంగళసామ్రాజ్య మహితుఁడై యలరె॥"

ఇందువలనఁ జిన్నన్నతండ్రియగు తిరుమలాచార్యుఁ డుకూడ ద్విపదలలో నాంధ్రవేదాంతము, హరివంశము, రేఫఱకారనిర్ణయము చక్రివాళమంజరియు రచియించినట్లు తెలియుచున్నది. (*) ఈ తిరుమలాచార్యుని యైదుగురు కుమార్ళ్లలో మన చిన్నన్న నాల్గవవాఁ డని తెలియుచున్నది. చిన్నన్నతండ్రియే గాక, సోదరులు, పుత్రులు, పౌత్రులు, తాళ్ళపాకవారి డాహితుల్రులుకూడఁ గవనము చెప్పిన ట్లనేక గ్రంథములు సాక్ష్య మిచ్చుచున్నవి.

ఈ చిన్నన్న సదాశివరాయలుకాలమువాఁడు. సదాశివదేవరాయఁ డీకవికి శా॥ శ॥ 1467 విశ్వావసుసంవత్సర ఆషాఢశుఁ॥ (21 జూన్ 1545) నాఁడు కొండవీటిరాజ్యమందు అద్దంకిసీమలోని మల్లవరముగ్రామము నగ్రహారముగా నిచ్చినట్లు శాసన మొకటియున్నది (1) ఇందు "తాళ్ళపాక తిరుమలయ్యగారి కుమారుఁడు చిన్న తిరువెంగళనాథునికి" అని యున్నది. దీనివలనఁ దిరువెంకటనాథునికిఁ జిన్న యని మారుపేరున్న దని నిర్ధారణ మగుచున్నది. ఈతని తమ్ముఁడైన "కోనేటి తిరువెంగళనాథయ్యంగారికి" అద్దంకిసీమలోని వలపర్ల్రగామము శా॥ శ॥ 1466 లోను, బొల్లాపల్ల్రిగామము శా॥ శ॥ 1467 లో నిచ్చినట్లును శాసనములు కలవు (2) ఈతని పే రష్టమహిషీకళ్యాణములో

---

(*) ఇవి సాహిత్యపరిషత్పత్రికలోఁ బ్రకటనమైనవి.

(1) Butterworth's Nellore inscriptions, Ongole 21.

(2) Butterworth's Nellore inscriptions, Ongole 14 & 15.

"కోనేటి వెంకటనాథుఁ" డని యున్నది. శాసనములలో "కోనేటి తిరువెంకటనాథు" డని యున్నది.

తెనాలి రామలింగనిచాటువని "అప్పకవీయము"లోనీ క్రింది పద్య మున్నది.

క. చిన్నన్న ద్విపద కెఱఁగును
పన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెఱఁగున్
మిన్నంది మెఱసె (1) నరసిం
గన్నకవిత్వంబు పద్యగద్యశ్రేణిన్."

పైనఁ జూపిన వంశవృక్షమును, శాసనములును బరిశీలించినప్పు డిందలి చిన్నన్న తిరువెంగళనాథుఁ డనియు, పెదతిరుమలయ్య చిన్నన్న తండ్రి యనియు, సింగన్న మన కవికిఁ బెదతండ్రియనియుఁ దెలియఁగలము. (2) ఈతాళ్ళపాకవారు చిరకాలమునుండి తిరుపతి దేవస్థానమున సంకీర్తనాచార్యులై విజయనగరమురాజులచే ననేక భూములు, గ్రామములును బొందియుండిరి. వీరు ప్రతిదినమును దేవునిసన్నిధాన మున సంకీర్తనలు రాగతాళములతోఁ జేయుచుండు కవులు. వీరి గ్రంథము లనేకము రాగిరేకులపైఁ జెక్కించి తిరుపతి దేవస్థానమునం దొకగదిలో నుంచిరి. ఆ గ్రంథములు వ్రాసిన రాగిరేకుల ప్రస్తుతపుస్థర సూచియమ్మిన రెండులక్ష లుండు నని శ్రీ లక్ష్మణరావుగారు వ్రాసియున్నారు. అవి స్వయముగఁ జూచి, కొన్ని గ్రంథముల వ్రాసికొనివచ్చి, పరిషత్స

(1) నరసింగన్న "పాడఁ జెప్పఁగ వర్ణపద్ధతి నీడు జోడు లేరని సభఁ జొచ్చి చాటించి పరగిన ధీశాలి" యని చిన్నన్న వ్రాసెను.

(2) విజ్ఞానసర్వస్వము సం 3. పుట 1688

త్రికలో ముద్రించిన శ్రీ కొత్తపల్లి సూర్యారావుగారు కూడ
ని రాగి చేకు గ్రంథము లసంఖ్యాకము లున్న వని చెప్పియు
న్నారు. భాషాభిమాను లిందలి సంకీర్తనాచార్యుల వాఙ్మ
యము నంతయు సేకరించి, విమర్శించి చదివి, త్యాగరాజు,
క్షేత్రయ, రామదాసు, మొదలగు సంకీర్తనకవుల వాఙ్మయ
స్వరూపము నొక గ్రంథరూపమునఁ బ్రకటించిన లోకోపకార
మగును.

చిన్నన్న తనపరమయోగివిలాసము శ్రీవేంకటేశ్వ
రునకు నలిమేల్మంగకును, అష్టమహిషీకళ్యాణ మొక్క
యలిమేల్మంగకును గృతియిచ్చెను. భక్తులకథ భగవద్దంపతు
లకును, మహిషులపరిణయకథ యలిమేలమ్మకును గృతి
యిచ్చుటలోఁ గూడఁ గవి యౌచిత్యమును జూపెను. వారి
కవుల చరిత్రమునాఁటి కష్టమహిషీకళ్యాణము దొరక నందున
నీ రెండు గ్రంథములు వేర్వేరు కవులు వ్రాసిరని శ్రీవీరే
శలింగముపంతులుగారు వ్రాసియుండిరి. ఇది తప్పని పై
రెండుగ్రంథము లొక్కరే వ్రాసిరని యిప్పుడు తెలియఁ
గలదు.

ఈతఁడు తన పరమాచార్యుఁ డనఁగాఁ దండ్రిగురువు
"కందళాయప్పగా" రని వ్రాసికొనియుండెను. తాను లక్ష్మీ
దేవి యనుగ్రహము కలవాఁడ ననెను. ఈ కందాళయప్ప
చిత్రభారతకృతిభర్త యగు నిమ్మలాపల్లి పెదనామాత్య

నకును, పాండురంగమాహాత్మ్యకృతిపతి యగు విరూరి వేదా
ద్రికిని గూడ గురువుగా నుండినట్లు పై రెండుగ్రంథములవల
నను దెలియఁగలదు.

పై నిదర్శనములనుబట్టి తెనాలి రామలింగఁడును, తాళ్ళపాక చిన్నన్నయుఁ గృష్ణరాయనికాలములో నుండి యుండు రనుటకు వీలు కనఁబడుచున్నను వారిరువురు నష్ట దిగ్గజములలోనివారే యనుట కాధారములు మాత్రము కనఁ బడవు. ఈతని తండ్రి మండెముకోటకుఁ బోయినట్లు వ్రాసెను.

"మండెముకోటలో మండలం బెల్లుఁగ
మండలగ్రీహతి మండితపుష్ప
ధామయై ధర్మాంగదస్థితిఁ బొలిచె
నే మహామహుని యహీనగాత్రిమున"

ఈ మండెము శ్రీకృష్ణరాయనిచే గోవిందరాజు లను భారద్వాజసగోత్రునకు దాన మీయఁబడె ననియు, నది మైసూరునకు సమీపమున నున్నదనియు శ్రీ రాళ్ళపల్లి అనం తకృష్ణశర్మగా రాంధ్రపత్రిక (14-3-1916) లో వ్రాసియు న్నారు. ఈకవి తాతయైన యన్నయామాత్యుఁడు శ్రీ కృష్ణదేవ రాయనికాలములో నుండి కొన్ని యగ్రహారము లందె నని కవులచరిత్రమున నున్నది. ఈ కవి క్రీ॥ శ॥ 1545 లో నున్నట్లు పైనఁజూపియుంటిని గావున నీతఁడు కృష్ణరాయనికి సమీపమువాఁడే యగుచున్నాఁడు. కొండవీటి చరిత్ర

ములోఁ గూడఁ గృష్ణరాయఁడు చిన్నన్నకుఁ గొన్ని దానము లిచ్చినట్లున్న దని చెప్పుచున్నాను. ఇది విచార్యము.

ఈ తాళ్ళపాకకవులు వ్రాసిన గ్రంథములు నూర్లకొలఁది యున్నవి. నాకుఁ దెలిసినంతవఱ కీ తాళ్ళపాకకవులు వ్రాసిన గ్రంథముల – ముఖ్యముగ – శతకములవివరము లీక్రిందఁ జూపుచున్నాను. గ్రంథ వివరములను దెలిసినంత వఱకుఁ జూపెదను.

---

## తిరువేంగళప్ప

ఈతనినే తాళ్ళపాక తిరువేంగళదీక్షితుఁ డని కూడ నందురు. ఇతఁడు తాళ్ళపాక వేంకటేశదీక్షితుని పుత్రుఁడు. సంస్కృతము నందలి "అమరుశతకము" నీతఁడు తెలిగించెను. ప్రతిపద్యమునకు మొదట వచనములో వివరణ మున్నది. శృంగారామరుశతక భాషాంతరీకరణము లింకను గలవు.

గ్రంథభాగము లివి :—

ఉ. "శ్రీరుచిరాంగనాశ్రమవిచిత్రవిభూషణసూనచందనో
దార విలాసదీపితము నై యసితోత్పలకాంతి మించి శృం
గారరసంబు దోఁచె ననఁ గన్నులపండువు నైన మేని యొ
య్యారముఁ జూపు వేంకటనగాధిపుఁ డీవుత మాకుఁ గోరికల్."

"వ. శృంగారరసప్రధాన మమరుక కావ్యము. శృంగారము సంభోగము, విప్రలంభము నని రెండువిధములు. అందులో సంభోగ శృంగారము మొదలుగా నుద్యోగించి శృంగారరసానకు ఆలంబనవిభావమైన నాయకాస్వరూపమునే దేవతగా భావించి తృతీయపురుషార్థమునుగూర్చి ఆశీర్వదిస్తున్నాడు."

చ. చెదరి చలించు మంగురులు స్వేదకణంబుల నింతజాఱు బొ
ట్టొదవు రతాంతకాంతి మెయి నొయ్యన సోలెడు కన్నుదామరల్
కదలెడు కుండలంబులును గల్గిన పౌరుషభాసమానయౌ
ముదితముఖారవింద మతిమోదము మీకు నొసంగుఁగావుతన్॥

ఉ. యావరసార్ద్రిమున్ గిసలయారుణకోమలమున్ వినూత్న ర
త్నావళినూపురంబును మదాలసభావము నాపదర్పంబుచే
నేవర పూరుషుండు ప్రణయేర్ష్యఁ బరాంగనచేతఁ దాడితుం
డై విలసిల్లు వాఁడు కుసుమాయుధదేవునకుం బ్రియుండగున్॥

క. ఇలఁదాళ్ళపాక సత్కుల, తిలక శ్రీవేంకటేశదీక్షితసుతుఁడు
జ్వలకవితానిధి తిరువేం,కళయ్యప్ప యమరకము దెనుఁగుగావిరచించెన్॥

ఇతఁడు చిన్నన్న యో, చిన్నన్న కేమగునో తెలియదు. పైఁగా నందఱకు వైష్ణవసంప్రదాయానుసారము "తిరు"శబ్దమును, వేంకటేశ భక్తులగుట "వేంకళ, వేంగళ, వేంకట," మొదలగుపేరు లుండుటను, ఆచార్యపదము చివర నుండుటను సరిగ నీకవుల విభాగించుట కష్టమయినది. అందువలనఁ దాళ్ళపాకకవుల నందఱి నిచ్చటనే వర్ణించి తెలసిన చోట్లు చిన్నన్నతో సంబంధము వివరించెదను.

---

# తాళ్ళపాక అన్నమయ్య

ఇతఁడు బహుశః చిన్నన్న తాత యైయుండవచ్చును. కృష్ణరాయని కాలమున కించుక పూర్వుఁడో సమకాలికుఁడో యైయుండును. ఇతఁడు తిరుపతివేంకటేశ్వరశతక మను వృత్త శతకమును రచియించెను. గ్రంథము దొరకదు. ఒక పద్యము పెదపాటి జగన్నాథకవి తన ప్రబంధరత్నావళిలో నుదాహరించియున్నాఁడు. ఈ కవినిగూర్చి చిన్నన్న యిట్లు వ్రాసియుండెను.

" నా తాత ద్రావిడాగమ సార్వభౌమ బిరుదము గల పరమవిద్వాంసింధుపారంగతుఁ డగు తాళ్ళపాక అన్నయాచార్యుఁడు. ఈ కవి కిరువురు భార్యలు. తిమ్మమ్మ, అక్కలమ్మ." అష్టమహిషీకళ్యాణ, పరమయోగి విలాసములఁ జూడుఁడు.

"ఈ కవి (చిన్నన్న) తాత యైన యన్నయార్యుఁడు కృష్ణరాయని కాలములో నుండి కొన్ని యగ్రహారముల నొందెను." పుట 304 ఆంధ్ర కవుల చరిత్రము (1899.)

శైలి కీతని పద్య మొక్కటే దొరికినది.

చ. అరిసెలు నూనె బూరెలును నోఁగులుఁ జక్కెర మండెగల్ వడల్
బురుజులు వాలమండెఁ గల పూపము లయ్యల మేలుమంగ నీ
కరుదుగ విందువెట్టెఁ బరమాన్నశతంబుల సూపకోట్లతో
నిరతవినిర్మలాన్నముల నేతులసోనల వేంకటేశ్వరా॥

అన్నయ్య కొడుకు ఇమ్మన్నయ్య ప్రాసిన వేంకటేశ్వర శతక మింకొకటి కాఁబోలును (చూడుఁడు. k - 1—5

(2) వేంకటేశశతకము-ఓ, లే). ఈ పై యన్నమయ్య యీ కిందఁ జూపఁబోవు అన్నమాచార్యుఁడే కావచ్చును.

—: o :—

## తాళ్ళపాక అన్నమాచార్యుఁడు

ఈ పేరుతో నొక వేంకటేశ్వరశతకము శృంగారవృత్త పద్యశతకమనుపేరఁ బరిషత్తులో నున్నది. (సంఖ్య 1996 చూడుఁడు) బహుశః ఇదయే పైనఁ జూపిన జగన్నాథకవి యుదాహరించినది కావచ్చును. పరిషత్తులో నున్న శతకవివరము లీక్రిందఁ జూపుచున్నాను.

ఈ శతకము తిరుపతిలో నున్న రాగిరేకులనుండి పరిషత్తువారు వ్రాయించి తెప్పించిరి. ఈ శతకాంతమున నీక్రింది పద్యములోఁ గవి తన పేరు చెప్పుకొనెను.

అమ్మకుఁ దాళ్ళపాకఘనుఁ డన్నఁడు పద్యశతంబుఁ జెప్పెఁ గో
కొమ్మని వాక్ప్రసూనములఁ గూరిమితో నలమేలుమంగకున్
నెమ్మది నీవు చేకొని యనేక యుగంబులు బ్రహ్మకల్పముల్
సమ్మద మంది వర్ధిలను జవ్వనలీలల వేంకటేశ్వరా॥ 105

వ్రాలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

*శ్రీసతి నీల, జాంబవతి, శ్రీయమునాసతి, సత్యభామ, భూ
త్రీసతి, రుక్మిణీరమణి, దేవియిలాసతి వీర లందఱున్
జేసిన సేవ చేసెదను నేఁగాను శ్రీయలమేలుమంగ నీ

మూసినముత్యమై యురముముంగటఁ జెంగట వేంకటేశ్వరా!
కిలకిల నవ్వు నవ్వి తిలకించితి మంచి సుధారసంబు నీ
పలుకుల తేనెల న్వీభునిఁ బట్టముఁగట్టతి నీదుకాఁగిటన్
వలదని చెప్పిన న్వీనవు వద్దునుమీ యలమేలుమంగ నీ
కెలవు లటంచు నెచ్చలులు కీర్తన సేతురు వేంకటేశ్వరా॥ 34

వెలది మహాపరాధములు వేయును జేసితిఁ గావుమన్న నీ
పలుకులు మేనిఘాతములు బూఁతలు జూ చలమేలుమంగ నీ
యలుకలు దీర్చి చెక్కుఁచెమ టల్లన గోళ్లను జిమ్మి పయ్యెదన్
బలుచనినవ్వుతో విసరుఁ బైచమ టూరఁగ వేంకటేశ్వరా॥ 27

ఎక్కుడి కేగి వచ్చితి రమేశ్వర నీతమ దివ్యగంధ మే
చక్కనియింతి మేని దని సాఁకెకు నీ యలమేలుమంగ నీ
చెక్కుగళంబు గోళ్ళ వడిఁ జేర్చుచు నీ యలపార్చి వేడుటల్
మక్కువ గల్గు కాంతలకు మర్మ రహస్యము వేం॥ 43

ఒరపగు మీ విహారతతు లుప్పనబట్టెలు బిల్లటీపు ల
చ్చెరువుగఁ బల్లకోటులు పరిసిద్ధిగ నయ్యల మేలుమంగకున్
మొఱపులు ముచ్చట పరితుల మొరిక్కులుఁ దక్కులు వచ్చి వచ్చి మీ
చిరునగవుం బ్రమోదములు చెక్కులు నొక్కులు వేం॥ 58

వడి నలమేలుమంగ నిడువాలిక చూపునివాళి నీపయిన్
నుడిసిన తమ్మి రేకులఁ బరిసూనశరంబులు గల్వరేకులన్
బడిబడి మీఁదమీఁద రసభావనగా దిగఁబోసినట్లు పో
పొడవగు పువ్వుజొంపముల పూజలు నీకును వేం॥ 66

ఈ శతకము చాలమనోహర మైనదియే కాని, పితృసము లగు దివ్యదంపతుల శృంగారవర్ణన మనువా రుందురు కాఁబోలు.

---

* తాతవారిసిన యీపద్యము చూచియే చిన్నన్న యష్టమహిషీకల్యాణమువారియ బుద్ధిబుట్టియుండవచ్చు నని నే నూహించుచున్నాను.

# తాళ్ళపాక శ్రీనివాసుడు

ఈతడు "లక్ష్మీవేంకటేశ్వరసీసపద్యములశతకము" వ్రాసినవాడు. ఈ శతకము శిథిలప్రతి యొకటి పరిషత్తులో నున్నది. [చూడుడు 3998] ఈ శతకములసంపుటము వ్రాతప్రతి తాళ్ళపాకవారి కుటుంబమునుండి వచ్చినది. ఇది సంపాదించిన జయంతి రామయ్యపంతులుగారి శతకమును పై నిట్లాంగ్లేయభాషలో వ్రాసిరి. అది భాషాంతరీకరించి చూపెదను.

"తాళ్ళపాకకవులు వ్రాసిన యీశతకముల వ్రాతప్రతిసంపుటము నాకు 14 యేండ్లబాలుడైన తాళ్ళపాక శేషాచార్యు (తిరుపతి) లిచ్చెను. ఈ బాలుడు తాళ్ళపాకకవుల వారసుడు. బడిలో చదువుకొనుచున్నాడు. ఈ కుటుంబములోని పురుషులాచార్యశబ్దము వాడుకొన్నను వీరు వేంకటేశ్వరాలయముతో గల సన్నిహిత సంబంధముచే నట్లు వాడుకొనుచున్నను వీరు స్మార్తులైన నందవరీకులతో గంచము మంచము పొత్తులు గలవారు. ఈ కుటుంబమునకు వంశ పారంపర్యముగ వేయిరూపాయిలు సంవత్సరమునకు రాబడి వచ్చు నీనాము భూములు గుడిలో సంకీర్త్తనాచార్యపదవికిగాను ఇప్పటికిని జరుగుచున్నవి. ఇవి తిరుపతిలో నున్నవి. ఈ సంకీర్త్త నాచార్య ధర్మ మిప్పుడు ప్రతినిధిచే జరుపుచున్నారు.

అలమేలుమంగమ్మ తాళ్ళపాకవారి కూతు రని (ఆడుపడుచు) యీమెను వారు ప్రతిసంవత్సరము దేవుని కల్యాణసమయమునఁ గన్యాదానము చేయు తంతు నడుపుచుందురు."

ఈ పై వివరణపత్రిక పరిషత్తుప్రతిలో నున్నది. దాని భావమును బైనఁ దెలిఁగించితిని.

ఇందలి రెండుమూఁడు పద్యముల మాత్రము చూపి విడిచెదను.

సీ॥ శ్రీమహాలక్ష్మి వక్షస్థితను చేసి, (?)
కమలబంధువిరోధి కన్ను లమర
అమరులు రోమముల్ అంబుధుల్ తనుగోళ
మఖిలనగంబులు నస్థి సమితి
వాయువుల్ నిట్టూర్పు వనరంగ జగములు
ఉదరంబులోపల నున్నతముగ
మన్మథుండును మది బ్రిహ్మయు నాభిని
పదమున నాపగ పరిధవిల్లి

గీ॥ ఇట్టి నీ మూర్తి వినుతింతు సీసఫణితి
శతక మొనరింతు సంతతోత్సాహ మొదవ
కమలవసుధేశ సర్వయుగాధిపేశ
విమలశశికోటిసంకాశ వేంకటేశ॥ 1

సీ॥ అలరు తాళ్ళపాక అన్నమాచార్యుల । గర్భాబ్ధిరాకసుధాకరుండు
తిరుమలయాజినా వరలు సత్పుత్రిల । వరుసతోఁ బంచాయుధాళివరుస
పుత్రపంచకమును బుణ్యాంగనయొక్కర్తు । గలిగి శ్రీహరికృప గాంక్షఁగలిగి
మానిని యలమేలుమంగ నాంచారిని । వేంకటగిరిపతి విచ్చ రధిక

గీ॥ మోదమున బెండ్లిఁ గావించి, సత్మోదలీల
వదలకను దాసజనసువాసుఁ డనఁగ ॥కమల॥ 107

సీ॥ వర శ్రీనివాసార్యవర్య వారధిచంద్రిఁ
డను వాఁడ శ్రీహరి యబ్జనాభ
పాదపంకజముల పలుమాఱు జేయించి? [సేవించి?]
ముదమునఁ గవిజెప్ప మునుకొనంగ
కలలోనఁ గనుపర్చు కవిత జెప్పమటన్న
కావ్యచందంబుల కల్ప నెఱుఁగ

ననఁ దెల్పువాఁడను ననుమానపడ కని
పలుకుము పలుకుదు పద్మనాభుఁ
గీ॥ డంచు వచియింప వినియు నారంభపడితి
శతక మాచంద్రతారశాశ్వతముగ ॥ కమల ॥ 108

సీ॥ ధర్మవర్తను లగు దాసుల చర్యలు
కర్మలోపము గాదు కడమలేదు
ఆదిమ వేంకట అద్రినాయకుదయ
కలవారికిని కోర్కె కడమలేదు
బాలుఁడనై జన్ను పాలు త్రాగిననాఁడు
నెరి ననుష్ఠానంబు నెంచుఁగలదు
దిన దినంబును నిదే దివిరిబోయెడువేళ
నిత్యధర్మపునిష్ఠ లెంచుఁ బోయె
గీ॥ తెలివిగని లేచి సంసారి కీతి చరిత
ఫలములను వీడ సన్యాసి పాప మటుల ॥ కమల ॥ 93

సీ॥ కులగోత్రనామముల్ గూడనివానికి
దాసకోటులఁ బోల్చి ధన్యమైన
కులగోత్రములు గల కులములఁ బుట్టియు
నాచారపరుఁడవై యమరినావు
కర్మముల్ మాని నిష్కర్ముఁడ వగు నీకు
కర్మములో మునిగాడ వలసె
బావ లన్నలు మేనబావగారని చాల
వరుసలు గల వని పోవిదెచ్చి
గీ॥ మరులు గల్పించి జనులకు మంచి తెరువు
మరగనియ్యక ప్రకృతిని మాన్పనీక ॥ కమల ॥ 99

ఇందలి యతులు, ప్రాసలు, వ్యాకరణము, అన్వయమును గూడ మంచివికానని పాఠకు లిదివఱకే తెలిసికొని యుందురు. చరిత్ర కేమయిన సాయపడు నని చూపుట కీ

పండితుఁడుకాని కవినిఁ జూపవలసి వచ్చినది. ఈతఁ డన్న మయ్య కొడుకగు తిరుపులయ్య వ్రాసిన సీసనీతి పద్యమకుట మును జూచి తనమకుట ముంచె నని తోఁచుచున్నది. ఒక్క-మకుటమే కాదు, రెండు శతకముల మొదటిపద్యభావములు నొక్క-టియ!

(1) ""కమలవసుధేశ! సర్వ్యయుగాధిపేశ!
విమలశశికోటిసంకాశ! వేంకటేశ!" (లక్ష్మీవేంకటేశ్వరశతకము.)

(2) ""కలితలక్ష్మీశ! సర్వ్యజగన్నివేశ!
విమలరవికోటిసంకాశ! వేంకటేశ" (నీతిసీసపద్యశతకము.)

ఇట్టి మకుటముల నిటీవలకవు లనేకు లనుకరించిరి. కొన్ని పోలికలు చూపెదను.

(3) ""భూనుతవిలాస! పీఠికాపురనివాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!"
(కూచిమంచి తిమ్మకవి - కుక్కుటేశ్వరశతకము.)

(4) "భూతలోకేశ! ఆచంటపురనివాస!
భావభవనాశ! రామేశ! పార్వతీశ!", (ఆచంట రామేశ్వరశతకము)

(5) ""భూషణవికాస! శ్రీధర్మపురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర!" (నరసింహశతకము)

(6) "చాయదరహాస! వేంకటాచలవిలాస!" (వేంకటాచలశతకము.)

(7) "స్ఫురితగౌరీసమేత! శంకరనివేశ!" (శ్రీసింహాద్రినగరేశశతకము.)

(8) ""యఘువినాశ! మార్కండేశ! యభ్రకేశ!"
(మార్కండేశశతకము.)

---

# తాళ్ళపాక తిమ్మనార్యుడు

తిరుమల శబ్దమునకుఁ దిమ్మ శబ్దము హ్రస్వరూప మని తజ్ఞులు తలంచుచున్నారు. అట్టియెడ నీతని పేరు తిరుమలార్యుడు. బహుశః చిన్నన్న తండ్రి కావచ్చు ననితోఁచుచున్నది. ఈతఁడు ప్రాసిన శృంగారదండక మొకటి యుత్తమమైనది పరిషత్తులో నున్నది. (1996 చూడుడు). ఈతని టుచాకృతు లింకను గలవేమో? ఆ దండకము చివర నీ క్రిందిపద్యమున్నది.

ఉ॥ సన్నుతిఁ దాళ్ళపాకపురశాసనుఁ డన్నయతిమ్మనార్యుఁ డ
త్యున్నతిఁ జెప్పె దండకము దుగ్ధపయోనిధికన్యకారతి
స్వీన్నమృగీమదాంకునకు వేంకటభర్తకు నిత్యభోగసం
పన్నున కారవీందుకులపర్వతతారక మై చెలంగఁగాన్॥

ఈతఁ డన్నయకుమారుఁ డగుటఁ జిన్నన్న తండ్రి కానోపు నని యనుమానించితిని. ఈతఁడు పెదతిరుమలార్యుఁ డనియు, చిన్నన్న చినతిరువేంగళనాథుఁ డనియుఁ జరిత్రజ్ఞులు తలంచిరి. ఈతఁడే యనఁగా, అన్నయ కుమారుఁడగు తిరుమలార్యుఁడే ప్రాసిన నీతిసీసపద్యశతక మొకటి కనఁబడుచున్నది. ఇది తాళ్ళపాక చిన్నన్న కృతమగు వేంకటేశ్వర శతక మని చిరకాలమునుండి ముద్రితస్థితిలో నున్నది కాని, యిటీవల సాహిత్య పరిషత్తువా రిది మంచిగాగితములపైఁ బ్రకటించియున్నారు. ఈ శతకాంతమున నీ క్రింది పద్య

మంట నిది చిన్నన్నకృతము కానేరదు. అట్లు ప్రకటించిన గుజలీప్రతులక్కృత్యము సరికా దని తోఁచుచున్నది.

సీ॥ మాధవ గోవింద మధుసూద నాచ్యుత వామన పద్మ్యుమ్న వాసుదేవ
కృష్ణ దామోదర కేశవ శ్రీధర హరి విష్ణు పురుషోత్త మానిరుద్ధ
సంకర్ష ణాధోక్షజ త్రివిక్రమ పద్మనాభ జనార్దన నారసింహ
శౌరి హృషీకేశ నారాయ ణోపేంద్ర తాలాంకముఖనామ తాళ్ళపాక

గీ॥ యన్నయాచార్య సుత తిమ్మయాహ్వాయుండఁ
బ్రణుతిఁ జేసితి రహిఁ గొమ్మ్ల పద్యశతము
కలితలక్ష్మీశ! సర్వజగన్నివేశ!
విమలరవికోటిసంకాశ! వేంకటేశ! 100.

ఈ శతకము చాల యుత్కృష్టమైనది. దీనిపదములు పరిశీలించుకొందము. ఇందు రాజనీతి చెప్పుటచేతనే దీనికి నీతిసీసపద్యశతకమని గ్రంథకర్త నామ ముంచెను. ఈ శతకమే వేణుగోపాలశతకము, కుక్కుటేశ్వరశతకము, రామలింగేశశతకము మొదలగు శతకములకు మాతృక యని చెప్పవచ్చును.

సీ॥ ఆచారవంతుఁడౌ నతఁడె విప్రోత్తముఁ
డఖిలంబు రక్షించు నతఁడు రాజు
వరుసతోఁ గార్యనిర్వాహకుఁడే మంత్రి
రుచిరవక్తృుఁడె పురోహితుండు
కడుఁ దిట్ట దీవింపఁ గలవాఁడె సత్కవి
యమృతహస్తుఁడు వైద్యుఁ డఖిల దిశలఁ
బోటజ్ఞ యెఱిఁగిన పురుషుండె దశవాయి
గణితజ్ఞుఁ డగువాఁడు కరణ మరయఁ

గీ॥ బురుషరత్నంబు లని యుండ్రు బుధులు వీరి
నితరు లెల్లను సామాన్యు లెంచి చూడఁ
గలితలక్ష్మీశ సర్వజగన్నివేశ
విమలరవికోటిసంకాశ! వేంకటేశ!॥ 15

తిట్టి దీవింపఁ గలవాఁడే కవి యని యీకాలమునందలి "శాపానుగ్రహశక్తియుక్తుఁడు" వాక్యమునందలి మార్పు పరిశీలింపఁదగినది.

ఈతఁడు సప్తవ్యసనముల నిట్లు గర్హించెను.

సీ॥ పరకాంతకై సింహబలుఁ డట్లు మృతుఁ డయ్యె
రాజ్యలోభమునఁ గౌరవుఁడు పోలిసెఁ
బరుషోక్తులను శిశుపాలుఁడు హతుఁ డయ్యె
మహిని జూదమున ధర్మజుఁడు నొగ్గిలె
నలపాండురాజు నేటాడి శాపము నొందె
మును రావణుఁడు చలమునను సమసె
గూరిరదండంబునఁ గూలెను వేసుండు
చదిసెఁ బామున రాక్షసగురుండు।

గీ॥ ఘనవివేకులు వీరల గతులు దెలిసి
వ్యసనములు మాని నడువంగ వలయు నిలను ॥ కలితలక్ష్మీశ ॥ 17

రాజనీతి యనేక పద్యములలోఁ జెప్పెను.

సీ॥ చెఱియుఁ గొల్లయు లూటి సీమలో లేకుండ
దండెత్తవలయు శాత్రవుల మీఁద
గడ్డియ దవనంబుఁ గడు నీయ గల్గుచో
టరసి పొందుగ విడియంగవలయుఁ
గైకొన్నభూములఁ గాఁపుగాఁ దానెంబు
లొనరించి మఱి యవ్వ లొత్తవలయు

గజము గుఱ్ఱము బంటు గాసి పొందకయుండ
లలిఁ బోరఁ బగరఁ గెల్వంగవలయు

గీ॥ బుద్ధిఁ బదరక యెప్పుడు భూవిభుండు
మెల్లనే బాహుశౌర్యంబు మెఱయు టొప్పు ॥ కలితలక్ష్మీశ ॥ 30

సీ॥ ఇల నేటిదరిమాగ్ని కెప్పుడు చలనంబు
నరనాథు పొరుగిల్లు నమ్మరాదు
పాముతో నటుపొందు పాటింపఁగా రాదు
దుర్జన సంగతి దూఱుముట్టు
కడఁగి దయ్యముతోడి కాఁపురం బది కీడు
మహిదొంగతోఁ గొల్వ మరణ మెుదవు
బరికింప నోడిపై బగ్తుకు సందేహంబు
ఘనునితో సరసంబు గాదు జరప

గీ॥ నరసికాని విపర్జించి యైన పనుల
నరుఁడు వర్ధిల్లవలయు నున్నతి వహించి ॥ కలితలక్ష్మీశ ॥ 36

సీ॥ పే లెన్ని పుట్టినఁ బెద్దగాఁ బగ్దుకవు
చీమలు పొడమి నశించిపోవు
జెదలు పుట్టలు వెట్టి శీఘ్రు మే యడఁగును
మిడతలు వైళ మె మించి మడియు
నీఁగలు వడి మూఁగు నీడేఱ వెంతైన
నల్లులు జనియించి నలిసిపోవు
దోమ లుద్భవమంది తోడనే పాలియును
గణుఁదుర్లు తుట్టలు గట్టి సమయుఁ

గీ॥ బరఁగ నీరీతి దుర్జను ల్రల్పబలులైనఁ
బరులఁ బీడించి చెడుదురు పాపములను ॥ కలితలక్ష్మీశ ॥ 82

సీ॥ పెంచంగఁ బెరిగెనా పృథ్వీపైఁ గొండలు
విత్తిరా యడవుల వివిధగతులఁ

గాలువ ల్వెట్టిరా ఘనసముద్రములకు
నేతంబు లెత్తిరా యేఱులకును
మేఁతలు వెట్టిరా మృగముల కెండైన
మఱి యీఁత నేర్పిరా మత్స్యములకు
బెండ్లిండ్లు నేసిరా బెరయంగఁ బక్షులఁ
బూసిరా వాసనఁ బుష్పములకు

గీ॥ నెవ్వ రెవ్వరిఁ బోషించి రెంచిచూడఁ
దలప నీవైన రక్షకత్వమునఁ గాక॥ ॥ కలితలక్ష్మీశ ॥ 60

## రాజ్యతృష్ణ ధనాశల నీ విధముఁగ దెగడియున్నాఁడు!

పీ॥ ధరలోన నావులు తమ దూడలకుఁ జెల్లఁ
బెట్టైనా వాములు ప్రియముతోడఁ
బొక్కలు త్రవ్వించి పోయైనా నక్కలు
తమ పిల్లలకు నిరంతరమునుండఁ
దలఁచి దప్పికి నీళ్ళు తాఁగివఁ గూనలకును
గట్టైనా చెఱువులు కప్పలెల్లఁ
బ్రియముతో రతి సల్పి బిడ్డలఁ గనుమని
చెప్పైనా సింహంబు శిశువులకును

గీ॥ వట్టి బ్రీమతలఁ దమ పుత్రవర్గమునకుఁ
దల్లిదండ్రులు దలఁతురు ధనముగూర్చ॥ ॥ కలితలక్ష్మీశ ॥ 89

## ఈక్రిందివాక్యములు వేమన్న కనుకరణములు.

(1) "గాడిద యెఱుఁగదు గంధంబు వాసన" 74

(2) "ఇలమీఁద మోడు సిగ్గేలఁ దలఁచు" 73

పోనిం డవి సాధారణ లోకోక్తులే వాడె ననుకొన్నను
క్రింది వాక్యములు సాంగముగఁ దీసికొనెను.

(3) "కరణంబుతోఁ బగ కాఁపువానికిఁ గాదు
కాఁపుతోఁ బగ గాదు కరణమునకు." 61

(4) "పదుగురాడినమాట పాటియై ధరఁజెల్లు
నొక్కఁ డాడినమాట యెక్కఁదందు"
"నురకయుండినవాని కూరెల్ల నోపదు
నిజము ముందఱఁ గల్ల నిలువ దెపుడు" 63

ఈ క్రిందివాక్యము వేణుగోపాలశతకవాక్యమునకు మాతృకయై యుండును.

(1) "ఊర్వీమీఁదట నుత్తము లొక్కరాశి
యధము లొకరాశి యేఁగాదె యరసి చూడ"

నీతిసీసపద్యశతకము 78

"వేదము ల్గోవులు విప్రోత్తములు దర్భ, లేర్పరింపగ నాలు గేకరాశి
మూఢాత్మఁ డత్యంత మూఢుఁడు గాడిద కాకి వీరలు నాలు గేకరాశి"

వేణుగోపాలశతకము. 61

ఈతఁడు చిన్ననన్న తండ్రి యగుటచేఁగృష్ణరాయని కంటె వృద్ధుఁడై యీతనికాలమున నుండియుండును. ఆ కాలమునందు "నీచబోవు 83." "జయపెట్టు 31" మొదలగు ప్రయోగములు సాధువులుగాఁ దలంచిరికావుననే పోతన్న నారాయణశతకమున నట్టివి ప్రయోగించెను.

ఈ కవి కృష్ణరాయనికాలమువాఁ డనుట కీ క్రిందికథ సాక్ష్యమిచ్చుచున్నది.

"పాతివ్రత్యప్రదర్శనీ తిరస్కారము:—ఒకానొకసమ యంబున నొక కవి స్త్రీలకుఁ బాతివ్రత్యవిశేషములం దెల్ప

"పాతివ్రత్యపరీక్షని" అను నొక గ్రంథమును రచియించి తెచ్చి రాయలసభలో సమర్పించెను. ఇట్లు సమర్పించుటయే గాక తా ననేక గ్రంథములు శోధించి వానిలోని సారమునం తయు సంగ్రహించి నిర్దుష్టముగాఁ జేసి తా నాగ్రంథము రచి యించితి ననియు నది తేట తెన్గుమాటలలో నుండుననియు నాత్మస్తుతిగాఁగొన్నిమాటలు ప్రస్తావించెను. అట్టి ప్రస్తావ నకు రామకృష్ణుఁడు కొంచెము కోపించి లేచి నిలువంబడి "యోయీ! నీమనస్సునకు నిశ్చయముగ దోషరహితముగాఁ గానుపించు పద్యము నొకదానిం జనువు"మని యడిగెను. దానికి లెస్స యని కవి యీక్రిందిపద్యము చదువ నారంభిం చెను. ఎట్లన్నను

సీ॥ పతికి మాటాడక పలుమఱు నేడ్వక, యలియక మిగుల గయ్యాళిగాక"

అనుఁడు రామకృష్ణుం డింకఁజాలును. పై చరణ ములు చదువ నక్కఱలేదు. గ్రంథమంతయు నీలాగుననే యుండును. అనుఁడు రాయలు అట్లైన నీయభిప్రాయానుసార ముగ నా చరణమున కేమి యర్థము చెప్పుదువో చెప్పు మనుఁడు, రామకృష్ణుం డిట్లనియె. అర్థమున కేమి? అందఱి కును స్పష్టమైన యర్థమే. ఇది విన్నంతమాత్రమున నింకనే యాఁడుదియును మగనికి నాజ్ఞావర్తిని గాకుండుటయేగాక వంటఁగూడ జేసిపెట్టు మని యాజ్ఞాపించును. ఇంక మాబోం ట్లకు నా బాధకూడఁ దటస్థింపక మానదు. అయినను

పద్యము వినిన యంతనే నాకుందోఁచిన యర్థము విశదీకరిం చెదను; చిత్తగింపుఁ డని యిట్లనియె.

ఆఁడుదానికిఁ జెప్పవలసిన బుద్ధులలో మొదటిది భర్త పిలిచినప్పుడు మాటాడ కుండుట. రెండవది పలుమాఱు నేడ్వఁగూడ దనుట. అనఁగా నింటిలోఁ బనిపాటలు చక్కఁగా జేసికొనిన పిమ్మట నాల్గుసారులో యయిదుసారులో నియత ముగా నిత్యమును నేడువవలసిన దనుట. మూఁడవది ఎట్టి యవసరమైనపని యున్నను శరీర మలియక యుండునంత వఱకే పని చేయువలెనుగాని ప్రాణావసరము వచ్చినను శరీ రము నలియఁబెట్టకుండుట. ఇఁక నాల్గవసీతి యెట్లనగా - మిగుల గయ్యాళి గాకయుండుట. అనగాఁ గొంతవఱకైనను గయ్యాళిగానిచో నాఁడుది కాస్పురము చేయఁజాలదు గనుక నామట్టుకు గయ్యాళిగాఁ నుండవలయుననియు నంతకధిక ముగా గయ్యాళికా నూడ దనియు దీని యర్థము. అను రామకృష్ణునిపల్కులకు సభ్యులు, రాజును విశేష ధ్వనితో నవ్వందొడంగిరి. గ్రంథకర్త డగ్గుత్తికదోఁప ముందర చరణ ముం జదువలేకయుఁ జదివిన నీఁక నదియెట్లుగా నుపన్యసింపఁ బడునో? అను భీతిచేత నోరు మెదపక యూరకుండెను. రాయఁ డును గ్రంథకర్త యొక్క యట్టి నిశ్చేష్టితవ్యాపారములఁ జూచి సదయుఁడై "రామకృష్ణుని పూర్వపక్షము లట్లేయుం డును గావున సందియంబు వలదు, గ్రంథము మాకందఱకు

నాదరణపాత్రము కాకపోదు.” అని పల్కి తద్గ్రంథకర్తకుఁ దగు బహుమానంబు లొనర్చి సాగంబనిచెను.”

పుట 236, కవిజీవితములు.

ఈ కథ శ్రీగురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారి కాలమునాఁటికి “పాత్రసత్యప్రదర్శని” యను గ్రంథమును దిరస్కరించుటగా మారిపోయినను, నీతిసీసపద్యశతకమును జదివినపిమ్మట నిది గ్రంథకర్త రాజనీతి నెక్కువగను, లోక నీతి స్వల్పముగను జెప్పియుండుటచే నీ శతకమే వ్రాసి కృష్ణరాయనికడకుఁ దీసికొనిపోయియుండునని తోఁచుచున్నది. అది రాజు విని మిక్కిలి యాదరణపాత్రము లగు నీతులనిధులున్న శతక మగుట యుక్తిచే రామకృష్ణుఁడు విమర్శించిన పద్యపాదమునకు రాయలు నవ్వినను గవిని బహూకరించె ననుటవలననే యీ శతకము ప్రశస్తమైనదిగా నప్పుడే రసికావతంసుఁడగు కృష్ణరాయ లెంచియుండు నని మనము తలంప వచ్చును. ఈ యూహ కీ శతకమునం దా రామకృష్ణుఁడాక్షేపించెనన్న పై పద్యముండుటయే కారణము.

“ సీ॥ పతికి మాటాడక పలుమాఱు నేడ్వక
యలుఁగక మిగుల గయ్యాళి గాక
తనుఁ దిట్టుకొనక కాతాళించి గొణగక
మ్రొచ్చులింపక పాపమునకుఁ జొరక
పొరుగింటి కేఁగక పరు నాత్మఁ దలఁపక
కుపిత గాక పరానుకూల గాక

యదువ దాఁచక మర్మ మవ్వలఁ జెప్పక
బొంకక నిద్దురపోతు గాక

గీ॥ కాఁపురము సేయు కామిని గలిగెనేని
పలుకు లేటికిఁ బురుషుని భాగ్యమహిమ ॥కలితలక్ష్మీశ.॥" 32

ఈ శతకాంతమున నున్న భక్తిపద్య మొక్కటి చూపి యీతని చరిత్ర మింతతో ముగించెదను.

సీ॥ కాంచిన పాదము లగ్గజ ము నందియ
లడుమించు మొలఁ జంద్రకావిదట్టి
పీతాంబరమువీఁదఁ బిల్లల మొలనూలు
బిగియించి కట్టిన పెనుకటారి
పరదానకరము నుజ్జ్వలకటిహస్తంబు
పటు శంఖచక్రోరు బాహుయుగము
నొఱ పైన నాళియు నుదరబంధ మురంబు
నలు మేలుమంగతో హారములును

గీ॥ శిరసు మకుటంబు తిరుమణి చిత్రమకర
కుండలమ్ములు గలమిమ్మఁ గోరితలఁతు. 99

వేణుగోపాలశతకపద్యముల పోలిక 17, 18, 19, 20, పద్యములఁ జూడనగును.

తాళ్ళపాక కవులను గూర్చి నాకు దొరికినంతవఱకు [శతకముల వ్రాసినవారినిఁ గూర్చియే) బహుస్వల్పముగఁ జరిత్ర మింముఁ బ్రకటించితిని. తిరుపతిరాగిరేకులగ్రంథము లన్నియు బ్రకటనమొందినచో నూర్లకొలఁది కవులు, గ్రంథములు, వాని చరిత్రమును ప్రబంధకవిచరిత్రము నందుఁ

జర్చితము కావలసియుండును. ఈ కవికుటుంబచరిత్రమే సం గ్రహముగ వ్రాసిన నొకసంపుటము కావచ్చును. సంకీర్తన కవులు నుందురు. తాళ్ళపాక చిన్నన్న తాత, తండ్రులు, పుత్ర పౌత్రులేగాక డాహిత్రులు గూడఁ గవులే యని యీ క్రిందిసంగతులవలనఁ దెలియుచున్నది.

తాళ్లపాక చిన్నన్న వంశము తనకు మాతామహ స్థాన మని రామచంద్రోపాఖ్యానప్రబంధకర్త తిరుమలకొం డార్యునిపుత్రుఁడగు రేవుణూరి వేంకటార్యుఁడు తన శకుం తలాపరిణయమునం దీ క్రిందివిధముగఁ జెప్పుకొనెను.

శా॥ శ్రీవత్సాన్వయ రేవుణూరికులజున్ శ్రీపాదరేణుప్రభా
సౌవర్ణస్ఫుటకావ్యకల్పకకవిన్ సంకీర్త్తనాచార్య పు
త్రీవంశోత్తము నందవైదికబుధాదిప్రోక్తవృత్తిస్వయం
భావున్ దిర్మలకొండయార్యసుతు శుంభద్వేంకటాభిఖ్యునిన్.

" * * సంకీర్తనాచార్యదాహిత్రిసంప్రదాయంబు నగు మత్సంపత్రిదాయంబునకు సకల ఖిలనరాధిపాధమగణ గుణస్తోత్రం బపవిత్రం బగుట యథార్థం బని తలంచి * * శ్రీవేంకటరమణునకు * * సమర్పణంబుగా సమర్పించెద * * యమ్మహాదేవుండు మదీయమాతామహవంశశిఖార త్నం బగు నన్నమాచార్యునకు జామాతరుం డని (అలమేలు మంగ తాళ్ళపాకవారియాఁడుపడు చని శ్రీవేంకటేశుని కళ్యాణమొనర్తురుగావున) పంచుకొని భవదీయసంకీర్తనంబు లాలించిన కర్ణంబుల నితర సంకీర్తనంబు లాలించనని ప్రతిజ్ఞఁ

గావించెఁ దత్తనూజుం డగు పెద్ద తిరుమలాచార్యబిడ్డాజున కుఁ ద్రిపురుషపర్యంతంబుగాఁ బ్రత్యక్షంబును, సప్తపురుష పర్యంతంబుగా మోక్షంబు నొసంగెద నని వరమిచ్చె. సచ్చరిత్రు లగు తదీయ పౌత్రులకుఁ జినతిరుమలదీక్షి తాన్నయా చార్య, తిరువేంగళనాథ, కోనేటి తిరువెంగళనాథ వెంగళార్యులకు విచిత్రముక్తాతపత్రరత్నకరాటముద్రికాపరిచండ మణిమండితమకరకుండలోత్కరాహఃకరదీపికాపరిపాదుకాది బహూకరణంబులఁ గరుణించె, విశేషించియు నత్తిరువెంగళ నాథుండు సంకీర్తనంబుఁ బాడిన నాడందొడంగె; నేత్రత్ప్ర కారంబున నమ్మహామహులకుఁ బాండవసహాయుండైన శ్రీకృష్ణదేవునింబలె సహాయుండై * * ”

పై వాక్యములవలనఁ దాళ్ళపాక వారిభక్తి, భోగ ములు, దైవము వారికిఁ బ్రత్యక్షమగుచుండె నను నమ్మకము నెట్లుండెనో తెలిసికొనవీలగుచున్నది. భావిపరిశోధకులచే నీ తాళ్ళపాకకవులచరిత్ర మింకను బెంపొందునుగాక. తాళ్ళపాక వారు కావ్యపరికాశికకుఁ గూడ వ్యాఖ్య ప్రాసినట్లు తెలియు చున్నది.

చ. అకలుష వేదశాస్త్రనిభమై శుభమై సభమైత్రి నెంచ భ
వ్యకలితరీతి వృద్ధికరమై పరమై చిరమై తలిర్ప బా
యక కరశంఖచక్రకరణాభరణానెర నా రవీందు తా
రకముగ నిమ్మహాకృతితతుల్ ప్రతులన్ క్షితులన్ బ్రికాశిలున్॥

# వెలగపూడి వేంగనార్యుడు

ఇతఁడు మూఁడాశ్వాసముల గ్రంథముగా లీలాశుక యోగి యని నామాంతరము గల బిల్వమంగళుని కృష్ణకర్ణామృతమును దెలిఁగించెను. ఈ కవి యార్వేలనియోగిబ్రాహ్మణుఁడు. పెద్దనామాత్యునిపుత్రుఁడు. ఈతఁడు తనగ్రంథము నందలి యాశ్వాసాంతములఁ బద్యములలో నాముక్తమాల్యదవలె గద్య వ్రాసికొనెను.

"మ॥ ఇది కృష్ణాశ్రమయోగిపుంగవ కృపావీక్షాత్తసారస్వతా
భ్యుదయ శ్రీవిభవ ప్రభావ చిదచిద్బోధక్షమాశాంతి స
త్యదయాభూషణ వెల్లపూడిమణి పెద్దామాత్య వేంగాగ్రణీ
గదితాశ్వాశ మగున్ ద్వితీయ మగుచున్ గర్ణామృత శ్రీకృతిన్"

ఈతని గ్రంథము వ్రాసికొనిన యొక విలేఖకుఁడు గ్రంథాంతమం దిట్లువ్రాసెను.

"కఁ శ్రీమత్కర్ణామృతకృతి
ప్రేమంబున వెలఁగపూడి వెంగన తెనుఁగున్
గామాల్యగూర్చె దీనిన్
రామబ్రహ్మేంద్రమానిరాట్టు లిఖించెన్॥"

"గీ. శాలివాహనాఖ్య శకవరుషములు
వె య్యిన్ని ఆఱునూరు నిరువదేడు (1627) •
పరఁగ చనినపిదప పార్థివవత్సర
మార్గశీర్షమందు వ్రాసినాము."

పై పద్యములనుబట్టి వేంగనార్యుఁడు శాలివాహన శకము 1627 కుఁ బూర్వఁ డని మాత్రము తెలియుచున్నది.

ఈతని పద్య మొకటి సులక్షణసారమునం దుదాహరింపఁబడి యుండుటచేతను, సులక్షణసారకర్త తెనాలి రామకృష్ణకవికి సమకాలికుఁ డగుటను వేంగనార్యుఁడు క్రీ॥ శ॥ 1530 కిఁ బూర్వుఁడు కావలెను. ఈతని గ్రంథమునకు వచనము మహిమలూరి రంగయామాత్యుని కొడుకగు వేంకటకృష్ణుఁడు వ్రాసియుండెను. వేంకటకృష్ణకవి యాపస్తంబసూత్రుఁడు, శాండిల్యగోత్రుఁడు, పరమహంసపరివ్రాజకాచార్య దక్షిణ ద్వారకానివాస శ్రీ సదాశివతీర్థపాదుఁ డను గురువు శిష్యుఁడు, వేణుగోపాల భక్తుఁడు. ఈతని వంశమువారిలో, కృష్ణకవి యొకఁడు కొన్ని గ్రంథములు వ్రాసియున్నాఁడు. కృష్ణకరామృతమునుండి కొన్ని పద్యములు చూపెదను.

మ. మురళీనాదమరందబిందులహరిన్ మోదంబుచే లోచనాం
బురుహంబుల్ ముకుళింప నోష్ఠమణి సొంపుల్ మీఱ నాదర్శభా
సురగండస్థలి యొప్ప స్నిగ్ధచికురస్తోమంబు ఫాలంబుపై
మురవుల్ చూపఁ జెలంగు కృష్ణవదనాంభోజంబు భావించెదన్.

మ. ఫలవాంఛన్ హరికీర్తిగుచ్చరతియున్ ఫాలాక్షుసంసేవయున్
కలలీలాశుకవాక్యముల్ తెనుఁగునన్ గర్ణామృతఖ్యాతిగా
నలరంజేసితి వెల్గపూడిమణి పెద్దామాత్యవేంగన్న నే
నలరుం దోయిటి మాడ్కిఁ గన్గొనుము కృష్ణా కల్పసంస్థాయిగన్॥

శా. బాలు న్మంజులతాలవాలచపలాపాంగోల్లసల్లీలునిం
గాళిందీపులినాంగణప్రణయిశృంగారైకఖేలున్ శుభ
శ్రీలోలుం గరుణావలోకనసుధాశీలున్ వినీలప్రభా
జాలుం గొల్చెద రామణీయక రసస్వారాజ్యపాలున్మదిన్॥ ఆ. ౧.

చ॥ ఉదరము నింపఁగోరి ఖలు లుండొడితావులు చేరి వారి క
ష్టైపుట నశంక నిన్ను నటియింపఁగఁజేసిన పాతకంబులన్
సదయత నోర్వఁగావలెఁ బ్రసన్నమతిన్ ననుఁ గన్నతల్లి శా
రద యదువంశనాయకుని పస్తుతి నిష్కృతి నేనొర్చెదన్॥ ఆ. 3

ఉ॥ చల్లనివాని నప్పువెదజల్లెడువాని దయారసంబు జొ
బ్బిల్లెడువానిఁ గెంపు జిగిపెంవు చెలంగెడుమోవివాని సం
ఫుల్లసరోజనేత్రములఁ బొల్చినవానిఁ బయోధివీచికా
వెల్లితనీలనీరదనవీనతనుద్యుతివానిఁ గాంచెదన్॥ ఆ. 3

—:o:—

# కంసాలి రుద్రకవి

ఈతఁడు కృష్ణదేవరాయని యష్టదిగ్గజములలో నొకఁ డని వ్రాసిన వ్రాఁత నిరాకరించి కవులచరిత్రమునందు రుద్రియ, భద్రయల చరిత్ర మించుక వ్రాసియున్నారు. కంసాలురు, కమ్మరులు, కంచరులు, వడ్రంగులు మొదలగు పంచాణమువారే యిప్పుడు విశ్వబ్రాహ్మణుల మని చెప్పుకొనుచున్నారు. ప్రతిజాతివారును దమ కిదివఱ కున్న పేరులు మార్చుకొని కొత్త పేరులఁ బెట్టుకొనుట వారభివృద్ధినిఁ గోరుచున్నట్లే సంతసింపవలసిన విషయముకాని, ఖండింపఁ దగిన పరిహాసాస్పదమగు విషయము కానేరదు. అట్లే కంసాలురును దమకిష్టమైన నామము మార్చుకొనుటలోఁ దప్పులేదు. ఈ జాతివారు బ్రహ్మసృష్టిలోవారు కారు కావున, విశ్వ

బ్రహ్మసృష్టిలోనివా రగుట, శివసృష్టిలోనివార మనుకొను ముచ్చిలవలెనే, బ్రహ్మసృష్టిలోనివా రగు చాతుర్వర్ణముల వారును వీరిని బహిష్కరించిరి. కంసాలురు, ముచ్చిలును జేయువృత్తులు ప్రపంచమున కావశ్యకమైనను వేదాంతభావము గల భారతీయు లీ భౌతికవృత్తులఁ జేయువారి నొకప్పుడు నీచముగా నేకారణముననో చూచియుందురు. అప్పుడు నారు పుట్టుకచేతనే బుద్ధికుశలురు, లోకజ్ఞులు,స్వతంత్రులునగుటచే, విప్రాదిసంఘములు విశ్వదృష్టిలో వాగు తలంచిన ప్రయో జనములకు వీరిని గర్హింప, వీ రెదురుతిరిగి తా మీసృష్టిలోని వార మే కామనియుందురు. అప్పటికున్న పీఠాధిపతులు, మం త్రిమహానాటినారును వీరిని బహిష్కరించి బ్రహ్మసృష్టిలోని చండాలుఁడు గూడ వీరి యిండ్లఁ బచ్చిమంచినీళ్ళు గూడఁ దార్గరా దని కఠిన నియమముల శాసించిరి. ఇంత కఠిన సాం ఘికబహిష్కారము న్యాయమా? అన్యాయమా? అని మనము విచారించుట కందులకుఁ గలకారణములు ముందు తెలిసికొన వలెను. కాని ఘోరమైన యీసాంఘికబహిష్కారమునందుఁ గూడఁ జాకలి, మంగలి, కుమ్మరి మొదలగువా రీజాతివారికిఁ బరిచర్యలు మానలేదు. బహుశః ఈ జాతులవారు తిరిగి చేయవలసియున్న పను లుండుటచే 'రాజీ' కుదిరియుండును.

ఏ మైన నేమిఁ వీరుకూడ వేదోక్తకర్మ లొనరించు కొనుచున్నారు. ఐతే బ్రాహ్మణులు వీరికి సాయపడరు.

వీరిలో జాతిభేదము లనంతము. ఉత్తమతరగతులవారి కుటుం బజీవితము పవిత్రమైనది. వీరియం దనేకులు బుద్ధిశాలురు గలరు. అం దీకవి యగ్రగణ్యుఁడు. ఈ విశ్వబ్రాహ్మణుల మను కంసాలి కవులు వ్రాసినశతకములు పదిపండ్రెండు కనఁ బడుచున్నవి. వాని వివరములుకూడఁ గొంతవఱకుఁ జూపెదను.

నూతనముగఁ గవివంశీకులవలనఁ గొన్నిసంగతులు తెలియుచున్నవి. *

ఈ పై కవులచరిత్రము నందలి భద్రయ, రుద్రీయుల కథలును, చాటుపద్యమణిమంజరివిషయములను, వాడుకలో నున్నవిషయముల నాధారపఱచుకొని వ్రాసినవి. మన కవస రమైన "బలవదరీ శతకము" సంపూర్ణముగఁ జిక్కుటలేదు. ఇతఁడు నిరంకుశోపాఖ్యానము, సుగ్రీవవిజయ మను యక్షగా నము, బలవదరీశతకము, కొన్ని యష్టకములు మొదలగునవి వ్రాసియుండెను. ఇతని నిరంకుశోపాఖ్యానము తెనాలి రామ కృష్ణుని పాండురంగమాహాత్మ్యము నందలి నిగమశర్మో పాఖ్యానమును బోలియుండును. యక్షగానమును ముద్రితము. ఇతఁడు సరసమనోరంజనము వ్రాసియుండెనని చెప్పుదు రని కవులచరిత్ర మనుచున్నది గాని యది కనఁబడదు. మఱియొక

---

* చూడుఁడు. చాటుపద్యమణిమంజరి - రెండవభాగము. (శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి) పుట 25-37. (1922).

కంసాలి యగు తెనాలిరామలింగడు ధీరమనోరంజనము నాశ్రిసి యక్కన్న మాదన్నలకుఁ గృతియిచ్చిన గ్రంథమొకటి ముద్రితప్రతి చిక్కుచున్నది. పొరబాటున నది రుద్రకవి కంటఁగట్టియుందురా?

నిరంకుశోపాఖ్యానపీఠికలో సుగ్రీవవిజయము వచన కావ్య మని రది తప్పు. సుగ్రీవవిజయము యక్షగానమే ముద్రితమై యున్నది. ఈతని జనార్దనాష్టకముగూడ ముద్రితమై యున్నది. కందుకూరి జనార్దనుఁ డీతని యిష్టదైవమైనను; నిరంకుశోపాఖ్యానము హిమవంతుని యల్లునికే కృతి యిచ్చి తనయల్లునిఁ జేసికొనుట చూడ నితఁడు శివకేశవ భేదములేని భక్తుఁ డని గ్రహింపవచ్చును. రుద్రకవి తల్లి చిన్నమాంబ. "ఇది శ్రీమత్కాళీవరప్రసాదలబ్ధవర్ణవర్ణనీయ కవిత్వతత్త్వప్రౌఢేయ పెదలింగనార్య గర్భాబ్ధిపూర్ణ మా త్రేయ గురువరాచార్య పదారవింద మిళిందాయ * * రుద్ర యనామధేయ."

అని గద్యమునందును

"ద్వి॥ అని కందుకూరి జనార్దను పేర

* * * *

నఁకితంబుగఁ గాళికాంబాప్రసాద
సంకల్పితకవిత్వచాతుర్య ధుర్య
యీవీర పెదలింగనార్య తనూజ
కోవిదస్తవనీయగుణ రుద్రధీర
విరచిత సుగ్రీవవిజయాభిధాన"

యనియు రచియించినది చూడ నీతఁడు కాళికాంబా భక్తుఁడనియు, జనార్దనభక్తుఁడనియుఁ గూడ దెలియుచున్నది. ఈతని తండ్రిపేరు పెదలింగనాచార్యుఁడు, తల్లి చిన్నాంబ (నిరంకుశ 4 ఆశ్వాసాంతము) యనియుఁ దెలియుచున్నది. ఈతని గురు వాత్రేయ గురువరాచార్యుఁడు. ఈతని వంశీకు లిప్పటికిని నెల్లూరుజిల్లా కందుకూరులో "కవి వార" ని ప్రసిద్ధులైయున్నట్లును, కృష్ణరాయని యాస్థానమున నష్టదిగ్గజములకు నెనిమిది దిక్కులయందును నున్న యెనిమిది సింహాసనములలో నీశాన్యసింహాసనము నీ రుద్రకవి కిచ్చినట్లును,* మనోహరవిషయములు తెలియుచున్నవి. ఈతని వంశమున ననేక రుద్రకవులు పుట్టినట్లును, ఒక రుద్రకవి మల్కిభరామ్‌చే శకాబ్దములు 1480 లో రెంట చింతలపాలెము అగ్రహారముగా నొందినట్లును తెలియుచున్నది.

బలవదరీశతకమునుండి దొరకిన కొన్నిపద్యము లుదాహరించుచున్నాను. [పేజీ 32 చా-ప-మ.]

చ॥ కలశపయోధిమీఁద దరఁగల్ మరి హో యని మోర్యి వేయుభం
గుల తలపాన్పుపాము బుసకొట్టఁగ నేగతి నిద్రించెందెదో

---

"*రుద్రకవి రాయలయాస్థానమునఁ బండ్రెండేండ్లు వసియించెను. సప్తకవు లనఁబరగు పెద్దన, తిమ్మన, పుత్తేటి రామభద్రుఁడు, పింగళి సూరన్న, కవిరాట్టు తెనాలి రామలింగయ, భట్టుమూర్తి యనువారితోఁ దాతాచార్యులతో ననేకవాదముల వాగ్వాదములు సలిపెను. కవిరాట్టు ఎవ్వరో?" చాటుపద్యమణిమంజరి 2 భా. 29 పు.

యలసతఁ దండ్రి చీమచిటు కన్నను నిద్దురరాదు మాకు నో
బలవదకీ దరీ కుహరభాస్వదరీ యదకీ దరీ హరీ.

చ॥ కలుష సరిత్తరీ పుషితగంధకకీ మహిభృత్కరీ భవా
చలభిదుకీ దయారసవిశాలరుచికీ నిగమార్ధమాధుకీ
ఖలగజకేసరీ విభవకంపితమేరుగికీ లతాదరీ
బలపదకీ దరీ కుహరభాస్వదరీ యదరీ దరీ హరీ.

చ॥ అల పగవానితమ్ముఁడు భయాతురుఁడై చనుదెంచినంతనే
బళిబళివచ్చి తీవనుచుఁ బట్టముఁ గట్టువె లంక కప్పుడే
కొలిచిన నిన్నెకొల్వవలెఁ గోరిక లిచ్చిన నీవ యీవలెన్
బలవదరీ దరీ కుహరభాస్వదరీ యదరీ దరీ హరీ.

బ్రాహ్మణు లెవ్వరో యీ రుద్రకవి నాక్షేపింప రుద్రకవి చెప్పినపద్యము.

సీ॥ వరనిజకర్మధూర్వహిత బ్రాహ్మణులు మీర్
పరికింప నిలఁ బరబ్రహ్మ నేను
ఇనుము చేతను నొనర్చిన శంఖచక్రాంక
గురువులు మీ రర్జగద్గురుఁడ నేను
దానప్రతిగ్రహాధీన బిరుదు మీఁది
వేషణీహానుమంత బిరుదు నాది
ఋషివంశభూషణశ్రేష్ఠులు మీరలు
కనకకుంతల పరిష్కారి నేను

గీ॥ అనుచుఁ దెల్పితి మామకఘనకులంబు
రాయలు వినంగ నంద రారా యనంగ
సక్కవులలోనఁ దాతయాచార్య యేన
రూఢికెక్కిన కందుకూర్ రుద్రకవిని.

(పుట 26-చా-ప-మ.)

———

# కవిచౌడప్ప

ఈతని సరియైనపేరు కుందవరపు చౌడప్ప యని తోఁచుచున్నది. ఈతఁడు చౌడప్ప శతకమును వేమనవలెఁ దనకుఁ దానే సంబోధించుకొనుచు "కుందవరపు కవిచౌడప్పా!" యను మకుటముతో రచియించెను.

కవిచౌడప్పపద్యము లాంధ్రలోకమున నూతనములు కావు. చిరకాలమునుండి పండితపామరజనరంజకములై యున్నవి. హాసజనకములై యున్నవి.

హిందువు లాముష్మికవిద్యాప్రీతి కలవారు. వారివా జ్మయమంతయు నాలోచనాగర్భితమై (Serious) యుండును. హాస్యరసము క్షణికమైనది. నవ్వుతో నెగిరిపోవునది. సులభముగ నశించునది. అనఁగా రసోదయమైన స్వల్పకాల ములో నెగసిపోవు (Volatile) స్వభావము కలదని పెద్దలు చెప్పుదురు. మన యనుభవము నంతియ. దుర్జ్ఞనులకును లోపములుగలవారికిని హాస్యకావ్య మనుఁడు—లేదా దూషణ కావ్య మనుఁడు (Satire) —దానియందలి తేలుకొండిపోటు వంటి విషపూరిత మగు నధిక్షేపణము గూఢమయ్యు, వారి యెడ వలసిన పని చేసి వారిని సాలోచనులుగఁ జేయును గాక! హాస్యరసము శ్రోతలకడ స్వల్పకాలమే నిలువఁబడు ననక తప్పదు. అందువలన మనవా రీ జాతికావ్యముల సృష్టిం

పక యుండి యుండవచ్చును. ఇట్టి హాస్యదూషణకావ్యములు తెలుఁగునాఙ్మయములో మృగ్యము. పిండిప్రోలు లక్ష్మణ కవి రావణదమ్మాఙ్మయము రెండర్థముల తిట్టుకావ్యము. కూచి మంచి జగ్గకవి చంద్రరేఖావిలాపము బండబూతుల సమూహము. ఇవియే మనము హాస్యకావ్యము లనుకొనుచున్నాము. ఇంత దూష్యములు కాని – బూతులబుంగ లనుటకు వీలులేని, సత్యమైనతిక్కుండు కావ్యము లీ చౌడప్పశతకము, వేమన శతకము, మొదలగునవి. హాస్యరసోత్పాదనమునకుఁ గవి చెప్పు సంగతియందు యథార్థ ముండవలెను. వీరి మాటల యం దట్టిగుణ మున్నది. అందువలన మన మాంగ్లేయ కావ్య ములయందుఁ గనుఁగొను హాస్యము (Wit & Humour) ఁయీ శతకములయందుఁ గొంతయైనఁ జూడ వీలున్నది. మన వాఙ్మయమున నిట్టివి లేవనుకొనుటకంటె నున్న వని చూపఁ గోరు భాషాభిమానులు సంతసపడుటకుఁ జాలినంతమాత్రము హాస్యరస మీ కావ్యములయందు లేకపోలేదు.

ఇఁక గవిచరిత్రము శతకమునందలి యాధారములవలన నేమి తెలియుచున్నదో చూతము.

క. శ్రీపతి పుల్లూరిపట్టణ* । గోపాలుఁడు సదయుఁ డగుచు కుంతీసుతులం
గాపాడినటుల మమ్మును । గాపాడును కుందవరపు కవిచౌడప్పా!

---

* కడపమండలములో నీ పుల్లూరున్నది.

అనుటవలన నితఁడు "ఫుల్లూర"ను గ్రామవాసి కావ
చ్చునని తోఁచుచున్నది. చౌడప్ప యను నామము "చమ
డేశ్వరి" యను దేవత వలన వచ్చియుండవచ్చును. అట్టి పేరు
గల యమ్మవారు కర్ణాలు మండలమునందలి నందవరమునఁ
గలదు.

క. విను భారవి భట్టును నా । చనసోమని మాఘుకవిని చతురత శ్రీనా
థు నుతింతును కవితకుఁ ది। క్కనఁదలఁతును గుందవరపు
కవిచౌడప్పా!

అను పద్యమున శ్రీనాథునివలుకుఁ గల తెలుఁగుకవుల
నుతించుటచే నీతఁ డాతని పిమ్మటివాఁ డనుట స్పష్టము.

క. లేరా రాజులు భూమిని । వారల నెవఁ డెఱుఁగు సకల । వైభవముల నీ
వే రాజవు నీతికి విను । మా రాజును నేనె కవిని । మల్లయనంత్రా.

అని ప్రసిద్ధుఁ డైన "మల్ల అనంతభూపాలుని"
గుఱించి యీతఁడు చెప్పిన పద్యమువలన నీతఁ డాతనికి సమ
కాలికుఁడుగఁ గన్పట్టు చున్నాఁడు.

క. నేరుతు నని మాట్లాడఁగ । వారిజభవు నంతవాని । వశమా తంజా
పూరి రఘునాథరాయని। గా రెఱుఁగఁగఁ గుందవరపు । కవిచౌడప్పా.

అను పద్యమువలన నీతఁడు తంజావూరి రఘునాథరా
యనిగారినిఁ గూడ నెఱుఁగుననియుఁ బై ప్రభువులును, గవి
రాజులు నగువారిరువురు సమకాలికు లనియుఁ దెలియుచు
న్నది. కకుస్థవిజయము ప్రాసిన మల్లయనంతకవియు, విజయ
విలాసాది ప్రబంధకృతిభర్త్రయు, వాల్మీకచరిత్రము, ద్విపద

నలచరిత్రము మొదలగు పలుకావ్యములు రచియించిన విద్వా
భోజుఁ డగు రఘునాథభూపాలుని కీర్తి యు నిట వివరింప నవ
సరము లేదు. రఘునాథభూపాలుఁడు వ్రాసినవేమి, కృతినంది
నవేమి, శతాధికగ్రంథము లున్నట్లు తెలియుచున్నది.

సీ.గీ. ననుచు బుధు లెంచు నీతివాక్యములు వినవె
రాజితోపాయకుందవరంపురాయ
హాస్యకవిజాణ గానవిద్యాప్రవీణ
నాగధీమణిసత్పుత్ర నయచరిత్ర.

అను పద్యమువలన నీతఁడు "కుందవరంపురాయుఁడు" అనఁగా బహుశః కుందవరపుఁబ్రభుఁడనియు, "హాస్యకవి జాణ" యనియు, "గానవిద్యాప్రవీణుఁ డ" నియు, "నాగధీ మణి పుత్రుఁ" డనియు స్పష్టముగఁ దెలియుచున్నది. కుంద వరపురాయుఁడనఁగఁ గుందవరపు కరణము నని కవి యభిప్రా యము కావచ్చును.

ఇతఁ డిరువురుప్రభువుల నుతించుటచే వారిరువురు నప్పటికిఁ బ్రసిద్ధు లగు వదాన్యము గల కవిరాజులై యుండ వలెను. లేదా యితఁడు రాజుల నాశ్రయించియో, యూహ్య నములఁ బడసియో, రాజుల దర్శించుటకుఁ బోవునాఁ డనియు నూహింపవచ్చునని తోఁచుచున్నది.

క. పెద్దనవలెఁ గృతిఁ జెప్పినఁ । బెద్దనవలె నల్పకవిని బెద్దనవలెనా!
యెద్దనవలె మొద్దనవలె । గ్రిద్దనవలె కుందవరపు కవిచౌడప్పా.

అను పద్యమువలన నీతఁడు మనుచరిత్రము రచియిం చిన పెద్దననే స్తుతియించియుండును. అది నిజము కావచ్చును.

మట్ల యనంతుఁడును, రఘునాథభూపాలుఁడును, విజయనగ రరాజ్య మస్తమించిన పిమ్మట 16వ శతాబ్దాంతమున నున్న వారు * కావున "చౌడప్ప" కూడ 16వ శతాబ్దములో నుండినవాఁడే కావలెను. అప్పు డాతఁడు పెద్దనను స్తుతి యించుట కభ్యంతర మేమున్నది?

తన కవిత్వమును గురించి తానే యిట్లు చెప్పు కొనినాఁడు.

క. ముందుగ చనుదినములలో । కందమునకు సోమయాజి ఘనుఁ డందుము నే
డందఱు నను ఘనుఁ డందుము । కందమునకుఁ గుందవరపు కవిచౌడప్పా.

ఇంక ననేకవిధముల వర్ణించుకొనినాఁడు. తన్నుఁ దాను సంబోధించుకొని శతకము వ్రాసినకవి నాత్మస్తుతి యని నిందింపఁదగునా? ఇంకను జూడుఁడు, రెండుమాత్రము చూపెదను.

క. కందము లితరులవి జనా । నందంబులు గావు వినఁగ నవరసఘటనా
కందంబులు నీకవితా । కందంబులు కుందవరపు కవిచౌడప్పా.

క. మును పద్యమ్ములు నీతులు । జనులకు మతి కుందవరపు చపుడిని నీతుల్
వినుటకును దేట తెనుఁగై । కనుపడుఁ గద కుందవరపు కవిచౌడప్పా.

ఈతఁడు చెప్పుకొనిన ట్లీతని పద్యములు మాత్రము తేట తెలుఁగు లూటలూరుచుండును. కావునఁ గవి కేవల

* వీ రిరువుర కాలనిర్ణయమును గవులచరిత్రమున వర్ణితము. మట్ల యనంతునిశాసనములుకూడఁ జిక్కినవి. క్రీ॥ శ॥ 1565 లో మట్ల యనంతుని శాసనము లున్నవి. (చూడుడు. 653 పుట.) (Madras Precy. Inscriptions) కావున వారి కాలనిర్ణయ చర్చ యిట విడువఁబడినది.

మాత్మస్తుతి చేసికొనలేదనియు, సత్యమునే చెప్పుకొనెననియుఁ గన్పట్టుచున్నది. ఇతఁడు బూతులు ప్రాయునాఁ డను నపవాదము నీతఁడే యంగీకరించుచున్నాఁడు.

క. నీతుల కేమి యొకించుక । బూతాడక దొరకు నవ్వు పుట్టము ధరలో
నీతులు బూతులు లోక । ఖ్యాతులురా కుందవరపు కవిచౌడప్పా.

దొరకు నవ్వుపుట్టించుటయే కవిత్వమునకుఁ బరమావధి యనుకొను నీతఁడు, పైన మనము తలంచినట్లు రాజాశ్రితుఁ డనుటకు సందియ ముండబో దనుకొందును. బూతుల పద్యములు చెప్పి "లోకఖ్యాతి" కొఱఁకు గవిత్వము చెప్పిన ఘాతఁడు, పాప మతఁ డనుకొనినట్లు ఖ్యాతితోఁబాటు పాప ఖ్యాతియు సంపాదించుకొనె నని గొంద ఱీతని నిందింతురు.

ఇతని శతకమునం దున్న పదిపండ్రెండు పద్యములు శ్రవణకఠోరముగ లేకపోయినను ధ్వన్యిప్రధానముగఁ బండిత జనైకవేద్యములై, గుహ్యాంగవర్ణనాదు లుండి, సరసమైన కవిత్వమునందును భావముల యందుఁ గొంచ మేవ కలిగించు నవియై యున్నవి. నవ్వునకు బదు లాగ్రహము కూడఁ గొందఱు వెలిబుచ్చెదరు. మామిడిపండులో జీడివలె నీ శతక రాజమునం దా పదిపండ్రెండుపద్యములును పఠనయోగ్యముగ లేవు. దొరలనవ్వు కొఱకైననేమి, లోకమునందలి ఖ్యాతికొఱకైననేమి, గుటియుంచి వ్రాసిన యీ పదిపద్యములు గర్హ్యములై పాప మీసత్కవి కీర్తికి హానికరములై

పోయిన వని సవనాగరకులు నిందించి జాలిపడువాడున్నారు. సమకాలికులగు - స్వల్పకాలములోఁ దనతోనే మరణము నొందు సమకాలికులగు - రాజులకొఱకుఁ గాని, ప్రజలపీఠి కొఱకుఁ గాని, శాశ్వత మగు గవిత్వమున నిట్టివి చెప్పు కవి యెంతఘనుఁడయ్యు నిస్సే శాశ్వతముగఁ గొందఱకడనైన నపకీర్తి నొందును. ఈ సిద్ధాంతమున కింతకంటె నేమి నిదర్శ నము కావలెను? ఈతని శతకమునం దొక సీసపద్యమును, ఒకవృత్తమును గూడఁ గాన్పించుచున్నవి. సీసపద్యమునఁ గవిచరిత్ర మున్నది. అందలి యెత్తుగీతము పై నుదాహరించి యున్నాను.

(1) శా. ఒడ్డారంబు ఘటించె బ్రహ్మ
(2) క. పడతుకయును వంకాయయు

వంటి పద్యములు పఠనార్హముగ లేవనవచ్చు ననుకొందును. ఇవి సంస్కృతచమత్కారశ్లోకములకుఁ బరివర్తనములు! అందలి బూతు లిందును వచ్చినవి. ఇట్టినీతిలఁ జూచియే మన కవిచరిత్రకారు లాకాలమునందు, దేశ మట్టి దుర్దశయం దుండె నని నిందించుటకు సాహసించెదరు. ఆ కాలమునందే పుట్టిన యితర కావ్యములయం దిట్టి వున్నవా? హాస్యరసోత్పాదనమునకు బూతులు సాధన మనుకొనుట యా కవితప్పు. ఆతని యభిలాష మంతవఱకే పోయినది. అని విమర్శకు లనుకొనవలెను. కాని యాకాలమునందు

బూతాడుట తప్పుగా నెంచువారుకారని చరిత్రల కెక్కి-
చుట ప్రమాదము కాదా? ఏకాలమునందును దప్పు తప్పు
గానే పరిగణింపఁబడవలెనే? తనకాలమునఁందుఁ దన్నే ప్రజలు
బూతని నిందించి రని చెప్పుచుఁ గవి తాను చేసిన తప్పును
సమర్థింపఁజూచుచున్నాఁడు. చూడుఁడు.

క. బూతని నగుమము తమ తము । తాతలు ముత్తాత మొదలు తర తరములవా
రేతీరున బూ తెరిగిరి । ఖ్యాతిగ మటి కుందవరపు కవిచౌడప్పా!

పై పొరపా టభిప్రాయమును, చౌడప్పశతకమునందలి నాలుగైదు పద్యములను విడిచినప్పు డాతని తక్కినశతకము మనోహరమై భక్తుల బరణియై, నీతులనిధియై, పఠనయో గ్యమై చెన్నొందుచున్నది. కొన్ని మాణిక్యములఁ జూపెదను.

క. విద్దెల మే లెఱుఁగని నరుఁ । డెద్దే సరి గడ్డి తినెడి దెద్దా పనులం
దెద్దునుఁ గొంత వివేకము । కద్దప్పా కుందవరపు కవిచౌడప్పా.

క. తా రాజసభల మెలఁగుట । తా రసికతఁ జెలఁగుటెల్ల దన బ్రబుకునకా
పూరే డేరుకు తినదా । కారడవులఁ గుందవరపు కవిచౌడప్పా!

క. దేవుఁడు దేవుం డనఁగా । దేవుం డా దీవినుండి దిగివచ్చేనా
ఈవిగల దొరయె దేవుడు । కావంగను గుందవరపు కవిచౌడప్పా!

క. ఇయ్యఁగ నిప్పింపంగల । యయ్యేలకే కాని మీస మందతికేలా?
రొయ్యకు లేదా బారెఁడు । కయ్యమునకుఁ గుందవరపు కవిచౌడప్పా!

క. తగుపాటి కవుల కియ్యని । మగముండలమూతిమీఁద మంగలియేలా
దిగగొఱుగఁడయ్యె మీసము । ఖగరాడ్బల కుందవరపు కవిచౌడప్పా!

ఇట్లే రాజులను, మంత్రులను కవుల కివ్మని, యిప్పింపు మని, యాదర్శముగ నుంచుకొనిన యీ కవిజీవిత

మీపద్యములయందుఁ బ్రబదర్శితమగుచున్న దని తోఁచుచున్నది. ఇది సత్యము కాకపోవచ్చును. ఇఁక నీతులఁ జూడుఁడు.

క. తన సతి యిడఁగా మనుమలు । తనయులు తలిదండ్రు లన్నదమ్ములు బంధుల్
దిన దినమును భుజియించుట । ఘనవిభవము కుందవరపు కవిచౌడప్పా!

ఈ పద్యము బద్దినీతులలో

క. చేరి తనచెలులుఁ జుట్టలు । గోరి యభీష్టములు పంచి పెడువనిసిరి ని
స్సారము నిరర్థకంబు వి । చారింపఁగ నెపుడు దశదిశాభరణాంకా.

సేవకనీతి 17 పద్యము.

అను పద్యభావముతో సరిపోవుచున్నది. ఇట్లే కొన్ని ప్రకటితాభిప్రాయములే ప్రసిద్ధములై నవి యందమగు కందములఁ జేసియున్నాఁడు.

క. ఆడిన మాటలు తప్పిన । గాడిదకొడు కంచుఁ దిట్టఁగా విని మదిలో
వీఁడా కొడుకని యేడ్చును । గాడిదయును గుందవరపు కవిచౌడప్పా!

ఇది సంపగిమన్నశతకములోని దని కొంద అందురు.

క. పరవిత్తము గోమాంసము । పరసతి తనతల్లియనుచు భావించిన యా
నరుఁడు నరుండా రెండవ । కరివరదుఁడె కుందవరపు కవిచౌడప్పా!

పద్యము నాల్గవపాదమునందలి "ఖగరాడ్బల కుందవ రపు కవిచౌడప్పా!" ఇత్యాది విశేషణము లీతఁడు కేవలము యతికొఱకు సంఘటించినట్లు ద్యోతకమై యీతనిపాండిత్య ముపై సందియ మొదవించుచున్నవి. మన మెఱుఁగని యాతఁ డొకవేళ గరుత్మంతునంతటి బలవంతుఁడే యనుకొ న్నను కొన్ని వ్యాకరణవిరుద్ధ ప్రయోగములు 17 వ శతాబ్ది

మునందలి దాక్షిణాత్యకవులలోఁ గొందఱకువలెనే యీతనికిఁ గూడఁ బాండిత్యలోపము నాఁగోపించుచున్నవని సందేహించుచున్నాను. నే నీమాటవలన దాక్షిణాత్యకవు లందఱు నపండితులనికాని, చౌడప్ప దాక్షిణాత్యుఁడని గాని సిద్ధాంతముగఁ జెప్పుటకు వ్రాయలేదు.

కొన్ని నవ్వుపుట్టించు పద్యములఁ జూడుఁడు.

క. పప్పే పస బాపలకును । ఉప్పే పస రుచుల కెల్ల నువిదల కెల్లన్
కొప్పే పస దంతములకుఁ । గప్పే పస కుందవరపు కవిచౌడప్పా!

క. బట్టలు పస తురకలకును । గిట్టలు పస గుఱ్ఱములకు క్షితినాథులకున్*
బొట్టలు పస చెమువులకును । గట్టలు పస కుందవరపు కవిచౌడప్పా!

భక్తిప్రతిపాదకములగు పద్యములు మఱికొన్ని చిట్ట చివర కలవు.

క. చిత్తము శ్రీహరిపైఁ గిం । చిత్తును నిలుపంగలేని చెడుగుల మడియన్
మొత్తి, యమభటులు పొడుతురు । కత్తులతోఁ గుందవరపు కవిచౌడప్పా.

క. అలసట వేసట లైనన్ । గలలైనన్ గనుచులైన గరుడధ్వజునిన్
దలఁచినవారలఁ జేరవు । కలుషంబులు కుందవరపు కవిచౌడప్పా!

మట్లనంతుని కొలువులో నీ యిర్వురను హాస్యకాండకిఁట!

ఈ॥ "అన్నిఁటమంచివారు విమలాత్ములు హాస్యకళాధురంధరుల్
సన్నుతనీతిపాలకులు జాణలు నైపుణు లెవ్వరంటిరా?

---

* ఈ పద్యము ముదాఱిపకులు సవరించిరి.

పన్నుగ మట్లనంత నరపాలునిఁ గొల్చి మహానుభావులై
వన్నెకు నెక్కినట్టి గుణవంతులు ఘంటన, చౌడగాండ్లురా॥

ఈ ఘంటన యేమైన వ్రాఁతకాఁడో తెలియదు. చౌడప్ప తనకుఁ దానే మెచ్చుకొన్న బిరుదుగుణములు.

సీ॥ గీ॥ వానిఁ గొనియాడ శేషుని కైనదరమె?
విడని వ్యభిచారిముండల వేఱువిత్తు
యాచకవరుండు కుందవ రాన్వయుండు
సరసవచనుండు నాగయ చౌడఘనుఁడు॥

తన్నుఁ దానుఁ దిట్టుకొనుటవలన హాస్యము వచ్చును గాని యది గర్హ్యముకాదా? ఇట్లే యనేక పద్యములఁ జూవుచు శతకమునే పూర్తిచేయవలె ననునంత మధురముగ నుండు లోకోత్తరమైన నీతులఁ జిన్నచిన్న పద్దెములను గోరు ముద్దలుగఁ బెట్టి నవ్వించుచు మిగింగఁజేయు కవిశక్తి వర్ణనాతీతము. ఇంత గుణముకలచోట నించుక దోషమున్నది క్షంతవ్యము. దోషములు విడిచి గుణమునే తీసికొనుట బుద్ధిమంతుల లక్షణము. దోషముకొఱకు మంచిని విడుచుట మనకే నష్టము. కీర్తిశేషులైన రెంటాల వేంకటసుబ్బారావు పంతులుగారు దోషరహితముగ నీ శతకము ముద్రించియుండిరి. వారి ముద్రణము కూడ నా కీ వ్యాసరచన యందు సాయపడినది.

ఈతనిచరిత్ర మిట్లు వ్రాసి ముగించినపిమ్మట మఱి యొకప్రతి కవిచౌడప్పశతకము దొరికినది. అం దీతఁడు

బ్రాహ్మణుఁ డని, కుందవరమునకరణ మని మనము పడిన సం
దియము వీడుచున్నది.

ఉ. ఆసలఁ జేరి పర్ణగుణాఢ్యుని దాత యటంచు వేఁడినన్
మోసము పువ్వుచున్ దిశల మోఁపులఁ బూనుము పర్మదాంధుఁడై
వీసము నియ్యలేని పలువిత్తుగులాముల గీర్తి జేరునా?
భూసురవర్య! కుందవరభూషణ చౌడకవీశ్వరోత్తమా!

కావున నీతఁడు భూసురవర్యుఁ డని స్పష్టమైనదికదా!

మ. కరుణాసాగర హాస్యనాయక తపోగాంగేయ గోపాల త్వ
చ్చరణాంభోరుహభృంగ కుందవరవంశగ్రామణీ! ధీమణీ!
ధరణీనాయకకోటి నెప్పుడు కవిత్వప్రౌఢి మెప్పించఁగా
సరసాగ్రేసరచక్రవర్తివి గదా చౌడా జగన్మోహనా!

అని తాను కుందవరము కరణము ననియే చెప్పుకొను
టచే నీతఁడు శాక్యశాఖకుఁ జెందిననాఁడని తోఁచుచున్నది.
బహుశః నందవరీకుఁడై యుండవచ్చును. ఏమనఁగా! చౌడే
శ్వరి నందవరీకులయిష్టదైవము. చాముండికావిలాసము నం
దలి కథ ప్రసిద్ధ మగుట నిట వివరింపలేదు. ఈతఁడు మహా
దాతయైన ట్లీకింద పద్యములవలనఁ దెలియుచున్నది.

ఉ. కుందవరంబురాయ భళి కుంజరవైరిసమానశౌర్య నీ
కెందును సాటి లేరు ధర నించుక మించుగఁ గుల్కఁ నీ సుధా
స్యందవచోవిలాసములు హా కడు వీనులవిందుగా మహా
నందము జేయఁగా ధరణినాయకకోటికి మాటిమాటికిన్.

ఉ. కుందవరంబురాయ నినుబోటి వదాన్యులమిండ భోగసం
క్రందనరూపమన్మథ సురద్రిమదానవినోద సజ్జనా

నందచరిత్ర హాస్యరసనాయక నీకు సమాను లెవ్వ రా
వందితకీర్తిలోల విను నాగయచౌడవదాన్యశేఖరా!

మ. కరుణానందరసప్రపూర్ణశశితో గాంభీర్యవారాశితో
సరసోల్లాసవిలాసమున్మథునితో సౌభాగ్యదేవేంద్రితో
దరమా కుందవరంబుచౌడకవితో దానక్రియాకర్ణుతో
సరిలే రెవ్వరు లేరు లేరు కడుహాస్యప్రక్రియాచాతురిన్.

ఇతఁడు వదాన్యశేఖరుఁ డని, కుంజరధీరుఁ డని యనేకవిధముల వర్ణింపఁబడెను. ఇతఁ డింపువలననే

క. ఇయ్యఁగ నిప్పింపంగల । యయ్యలకే గాని మీస మందఱి కేలా?
రొయ్యకు లేదా మీసము । కయ్యమునకుఁ గుందవరపు కవిచౌడప్పా!

అని వ్రాసికొనినది సత్య మగుచున్నది. ఇదివఱి కను కొనిన ట్లీతఁడు రాజాశ్రితుఁడే కాక, రాజసముఁడై రాయబిరు దాంకితుఁడై ప్రబలెను. ఇతఁడు గొడడిండిమభట్టువలె ఢక్కా వేయించుకొనువాఁడని యీక్రిందిపద్యమువలనఁ దెలియు చున్నది.

శా. చొక్కంబైన సుధారసంపుఘటిక ల్పోద్యంబు నీవాక్యముల్
సుక్కన్బోవని గోస్తనీఫలతతుల్ శుంభన్నవత్నవ్యముల్
నిక్కం బన్నిట జాణుఁడౌదువు భళీ నీకెప్పుడుం జెల్లు నీ
ఢక్కావాద్యపుపద్దు కుందవరచౌడా శ్రీకవీంద్రోత్తమా.

ఈ డక్కావాద్యపుఁబ ద్దెవ్వరిచ్చిరో తెలియను. కాని యీతఁడా కాలమున మంచికవిగా, హాస్యజాణగా, వందితరాజమండలుఁడుగా నుండి ప్రసిద్ధజీవితమును గడిపినట్లు మన మెంచవచ్చును. తనముందెప్పుడు బిరుదునిశానీలతో

రాజుల దర్శించుచుండువాఁడనుటయే మనకు మహాసంతోష కారణముగ నున్నది. "కవిధూర్తప్రకారాగ్రణీ" అని యొక చోట సంబోధించుకొనుచున్నాఁడు. ఈ ప్రతియందు బూతులు మితిమీరిపోయినవి. ఇదివఱ కనుకొనినట్లు పండితజనవేద్య ములేకావు. పచ్చిబూతులే యున్నవి. "చవ్వుఁడకుందవరపు సార్వభౌమ!" యని యొకసంబోధనము కనఁబడుచున్నది. ఇతఁడంతమాత్రమున సార్వభౌముఁడు కాక కూచిమంచితిమ్మ కవికుంజరవిభుత్వము హరిశ్చంద్రకృతిపతి యీఁడూరిశాస నత్వమువంటి వని నే ననుకొనుచున్నాను. ఇతఁడు బహుశః నందవరపుచౌడఁ డసి నేను భ్రమనొందుచున్నాను. కాని వాడుక "కుందవరపు" అనియే యున్నది. ఇతఁడు బూతుల నిట్లు సమర్థించుకొనుచున్నాఁడు.

క. బూతులు నీతులు చెప్పితి । నీతులు విని మెచ్చుబుధులు నీతి విదూరుల్
బూతులు మెచ్చందగునని । కౌతుకమతి కుందవరపు కవిచౌడప్పా!

చ. శరనిధి మేర దప్పినను శంకరుఁ డిచ్చు వరంబు దప్పినన్
సురగురు నీతి దప్పినను సూర్యుఁడు చంద్రుఁడు త్రోవ దప్పినన్
పరుసతనాన రాఘవుని బాణము దప్పిన హాస్యకాంద్రులో
సరసుఁడ జాణ గుందవరచవ్వుఁడని పద్యము నీతి దప్పునే.

అని నీతికి నిలువఁబడుచునే యున్నాఁడు. ఇంకొక విశేషము! బూతు చెప్పినను నీతి తప్పనిమాట సత్యము. బూతుతోఁ జెప్పిన యుపమయందును లోకోత్తరమైన సత్య మొకటి కాన్పించుచున్నది. కాని యశ్లీలదోషమును నసభ్య

దోషమును దప్పుటలేదు. ఇతఁడొక పెద్దకవిగా, దాతగా, హాస్యజాణగా 16వ శతాబ్దమధ్యభాగమునఁబ్రసిద్ధినొందెను.

క. *నానీతి వినని వాఁడును । భానుని కిరణములు మీఁదఁ బాఱనివాఁడున్
వానను దడియని వాఁడును । గానుఁగా కుందవరపు కవిచౌడప్పా.

అని కవి వ్రాసికొనిన ట్లీశతనిపద్యములు జనవ్యాప్తి నొందియున్నది సత్యము. చౌడప్పశతకమునుండి పద్యములు పామరులుకూడఁ జదువుదురు. ఈ చరిత్రమిట్లు పత్రికలలోఁ గొంతవఱకుఁ బ్రకటించినది చూచి కడపమండలవాసులైన శ్రీజనమంచి.వేంకటసుబ్రహ్మణ్యముగారు నా సాధనములు, వివరములు, ఊహలు సరిగ నున్నవని జాబునువ్రాసి పత్రికలోఁ బ్రకటించిరి.

ఇతడు గౌరవనీయుడయిన సుకవి. ఈతనికి గకుస్థవిజయ గ్రంథకర్త యయిన "మట్ల యనంతరాయ నిర్మితంబునగు" అనంతరాజపురప్రాంతంబు నందలి తటాకంబు క్రింద గొన్ని యినాములున్నట్లు తెలియుచున్నది. ఇవి యిపుడీతని వంశీకు లనుభవించుచున్నారు. ఈ యనంతరాజపుర మీ కడప మండలమందలి బద్వేలు తాలూకాయందు బద్వేలుపుర పరిసరమునగలదు. ఈ బద్వేలుతాలూకాయం దీ వంశమువేర గౌరవమగు తాంబూలాదుల వివాహాది శుభకార్యముల నిచ్చుచున్నారు. ఇద్దాన నీ మహాకవి పూజనీయుడయినట్లు తెలియుచున్నది. ఇప్పటికిని వాడుకగానేయున్నది. మట్లయనంత రాయలకాలమున నీ కవియుండినట్లు శ్రీ సుబ్బారావుగారి వ్యాసము వలన విశదము. మట్ల యనంతరాయలు "బద్వేలు, సిద్ధవట్టము, పుల్లంపేట, యను మూడు తాలూకాలకు నామకుండయనట్లును, వారివృత్తాంతబోధని (Cuddapah District Gazette) యందు విదితము. శతకమును పేరేకాని నీతులు, బూతులు గలసి కొందువందల కెక్కువగా గాన్పించు

* ఈ పద్యమే వేమన్నది యని కూడ నందురు. (2. 215 Brown)

చున్నవి. ఆంధ్రిలోక మీ యితివృత్త మెఱుంగుగాక. ముమ్ముందు విశేష ముల దెలియబరతు."

(కృష్ణాపత్రిక 8-3-1919)

పరిషత్పత్రిక సంపుటి 7 సంచిక - 2, పుట 7 లో నిట్లున్నది.

"చౌడప్పకబ్బ మను సీసపద్యాంధ్ర నిఘంటువును రచియించినకవి యీచౌడప్పయే కావచ్చును."

ఈ గ్రంథమునకై ప్రయత్నింపఁగా దొరికినది. దాని వివరము లాంధ్రపత్రికలో నిట్లొకసారి ప్రకటించితిని.

"కవిచౌడప్ప జీవితమును నేను గ్రంథరూపమునఁ బ్రకటించిన పిమ్మటఁ గొన్ని నూతనవిషయములు కూడఁ జేకురినవి. అవి నే నిపుడు ముద్రింపఁబోవు శతకకవులచరిత్ర ములోఁ జేర్చుచున్నాను.

కవిచౌడప్పయే వ్రాసెనని శ్రీ హ. సేతురామయ్య గారు పరిషత్పత్రికలో ప్రవాసిన "చౌడప్పసీసము" లను గ్రంథముపలి నాకుఁ జిక్కినది. అందలి విశేషము లీ క్రిందఁ జూపుచున్నాను. ఇది 30 సీసములుగల శుద్ధాంధ్ర నిఘంటువు.

## గ్రంథారంభము.

క. కప్ప మెయి రేని వేరట । ముప్పది సీసంబు లాంధ్రిముగఁ జెప్పను చౌ
డప్పయు నీ కబ్బంబునఁ । దప్పించకుఁ ధార్యులారఁ దగ నుతిసేతున్.

పద్యముల మకుటము బళిరకరి వేల్పుశతకమును బోలి యున్నది. ఎవ్వ రెవ్వరి ననుకరించిరో తేల్చుకొనవలసి యున్నది.

సీ॥ గోలన ముగుదారి గోలనగంను ముల్లు
గోల యోడయుఁ బరిగోల యనఁగ
డిందు లీనంబు కడిందు తోరంబును
డిందు నుంటకును బేరిందు క్రీడ
తీండ్రింబు చికిలి మెట్టుండుర్రి మట్టూటవాఁ
డంద్రు వాఁ డంట వే గండుర్రిబరువు
వెల్ల నిండుటి పాలవెల్లి పాల్కడలి
కేపల్లి నాఁగను గొడు గెల్లి నాఁగ

గీ॥ తట్టి యన యొడ్డె పెనుచోర । పట్టెమీరు
తొట్టు పట్టాలదొడ్డి కోర్రి । ల్జు ట్టెనాఁగ
మట్టి చిట్టప నున్న రాకుట్టమిన్న
కట్టిచెలివేల్పు ముజ్జగాల్ బొట్టిదాల్పు.

సీ॥ విరియ నా పువ్వు సీవిరియ నా కల్లు వా
విరియ నాచెట్టు కావిరియు పొగయు
పరియ నా డాలు రూపరియ నా సొగసు మే
పరియ నా తిండి తేపరన తెగువ
తరు లనా వళులు బిత్తరులు నా చెలులు చి
త్తరులు నా బొమ్మ లత్తరులు వలపు
కటియ నా కప్పు చా కరియ నా సాక్షి బూ
కరియ నా నదుల్చు టక్కరి న దొంగ
వరియ నా చేను లావరియ నా బంటును
సరియ నా దండ కేసరులు వద్దు
సూరిజనకల్ప పరదంద సూకతల్ప
డంబుకరివేల్ప పిట్టసిడంబు దాల్ప॥

## తుది పద్యము

క. వనదేవత కాక్రేడన
దనరును గువ్వ కరి యేకతమునకు పేరై
చను వంకకర్ర లాతా
మనకూకటి యనఁగ జుట్టు నంబుజనేత్రా.

"చోడప్పసీసములు సంపూర్ణముగా క్రొత్తపల్లి లక్ష్మయ్య వ్రాసెను. శ్రీరామచంద్రా! నీవేగతి. విక్రృతి నామ సం॥ర చైత్ర బ॥ విదియ సోమవారం"

ఈ ప్రతి చూపిన శ్రీ కొత్తపల్లి సూర్యారావుగారికిఁ గృతజ్ఞుఁడను. ఈ గ్రంథము శతకము వ్రాసిన చౌడప్పయే వ్రాసినట్లు నామసామ్యమునుబట్టియు, వాడుకనుబట్టియు శ్రీ సేతు రామయ్యగా రూహించి యుందురు. ఇది చౌడప్పదే యనుటకు మొదటి పద్యమునందలి పేరు తక్కు వేఆధారములు లేవు. వ్యతిరేకనిదర్శనములు చేకురువఱి కిది కవిచౌడప్ప దనియే నమ్మఁచుందుము గాక!" (ఆంధ్ర పత్రిక-దుందుభి-భాద్రపద శు ౧౧ శనివారము)

"పాము"శబ్దమునకుఁ బర్యాయపద మగు "కాకో దర" శబ్దము నీతఁ డిట్లు ధరించెను. "కాకోదర! కుంద వరపు కవిచౌడప్పా!" అని కొన్ని పద్యముల మకుటముగాఁ గనఁబడును. ఈ కాకోదరశబ్దమున కర్థ మూహ్యము.

(1) నన్నెచోడుని కుమారసంభవములో

మహాస్నిగ్ధర.

"హరహాసాకాశ గంగాత్యమలజల మరళాబ్జనీహారధాతీ
ధరకర్పూరేందు కాకోదరవరపతి దిగ్దంతి పక్షీరనీరా
కరముక్తాహారకుందోత్కర రజతశరత్కౌముదీద్యోతకీర్తి
శ్వరు నాత్మారాము వాణీవరు వరగురు సర్వజ్ఞు నజ్ఞానదూరున్.

(2) నారాయణశతకమునందు.

"కడకుంబాయక వేయినోళ్లుగల యాకాకోదరాధీశుఁడున్
కడముట్ట న్వినుతింపలేక" (2వ పద్యము.)

(3) భారతమున.

"సర్వయాగమున భస్మముసేయుము తక్షకాది కాకోదరసంహతిన్"
(ఆదిపర్వము)

కవిచౌడప్ప పలువురఁ దిట్టి "కాకోదరుఁ" డయ్యెనా! వేఱొక్క మున్నదా? "ఖగరాడ్బలుఁడు" కావునఁ గాకోదరో దరుఁడా? పండితులు చర్చించెదరుగాక!

## పరమానందయతి

ఈతఁడు (1) సంపగిమన్నశతకము (2) పరమానంద శతకము (3) దత్తాత్రేయశతకము (4) శివజ్ఞానమంజరి యను ద్విపదకావ్యమును (5) ఉత్తరగీతావ్యాఖ్యయును వ్రాసినాఁడు. ఇతఁడు శైవాద్వైతి. దత్తాత్రేయగురువు శిష్యుఁడు. ఈతని శతకములయందు నీతి, అద్వైతము, యోగము మొద

లగు విషయములనుగూర్చి వ్రాసియుండెను. క్రీ॥ శ॥ 1590 ప్రాంతములయం దున్న దత్తాత్రేయయోగీంద్రుఁ డొకఁడు తరిగొప్పల్వా మల్లన్నగురువు కనఁబడుచున్నాఁడు. ఈ దత్తాత్రేయుఁడే మన పరమానందయతికి గురువైనయెడల నీకవి 16 వ శతాబ్దాంతమున నుండి యుండును. శివజ్ఞానమంజరిలోఁ గవి తాను దత్తాత్రేయుని ప్రియశిష్యుఁడ నని చెప్పుకొని యున్నాఁడు.

"అనువు మీఱఁగ దత్తాత్రేయగురువుని
అనుఁగుశిష్యుడు పరమానందతీర్థు
లూనరించె నీ కృతి నుత్సాహలీల"

* * *

నాపాలిదేవుని నాగురునాథు
నాపాలిపెన్నిధి నన్నేలు వేల్పు
నొనర దత్తాత్రేయయోగిపుంగవుని
మనమున వాక్కున మటీకాయమునను
భావించి నుతియించి భక్తిని మించి
సేవించి పూజించి చెన్ను వహించి
అతి ముదంబునను పరమానందతీర్థ
యతి నామధేయుఁడ నింపుదలిర్ప"

ఈ దత్తాత్రేయగురుని వేదాంతులగు ధేనువుకొండ తిమ్మన్న, చింతల లింగావధాని, యోగానందుఁడు, కంభంపాటి నారప్ప మొదలగువారును, చాముండికాపురాణమును వ్రాసిన రామకృష్ణకవియుఁగూడఁ బొగడియున్నారు. బహుశః యీతఁడు క్రీ॥ శ॥ 1590 కి పూర్వుఁడై యుండును.

ఈ కవి ఉత్తరగీతావ్యాఖ్యలో నిట్లు పలికినాఁడు.

శ్లో॥ ఓం జగదఙ్కురకన్దాయ సచ్చిదానందమూర్తయే
గళితాఖిలభేదాయ నమశ్శాన్తాయ తేజసే
నమః పరమశాంతయ సచ్చిదానందమూర్తయే
శ్రీ దత్తాత్రేయయోగీంద్ర చంద్రాయ పరమాత్మనే॥

"శ్రీమద్దత్తాత్రేయగురుచరణసరోజనుతమధుకరాయమానమానసుఁడగు పరమానందతీర్థనామధేయుండు మహాభారతమందు ధర్మక్షేత్ర మయిన కురు క్షేత్రమందు అర్జునుండు శ్రీకృష్ణునిచాత గీతలు పద్దెనిమిది అధ్యాయాలచేత నున్నూ ఉపదేశింపబడిన తత్త్వస్వరూపమును విషయభోగప్రాబల్యము చాతను మరచినవాడై తిరుగాను అశ్వమేధపర్వమందు ఆత్మతత్త్వము లెస్సగా తెలిసేటందుకు యిచ్చయించినవాఁడై భగవానులగూర్చి అడుగగాను ఉత్తర గీతలు మూఁడు అధ్యాయాల చాతలున్నూ పూర్వవ్యాఖ్యాతలు అర్థం వ్రాశే టప్పుడు అనేక శ్లోకముల తాత్పర్యము లెస్సగా విచారించక అనుభవ విరోధ ముగా వ్రాసినారు గనక ఆఅర్థాలు పరిహరించి అవ్యుత్పన్నులైన పాఠకుల ముముక్షువుల విషయీకరించి ఆంధ్రభాషాపద్ధతిని ఉత్తరగీతార్థము విని తెలిసి కృతార్థులౌచుఁ గాక యని తెనుగు వ్యాఖ్యానము చేశేను. తత్ప్ర కారం బెట్టి దనిన అర్జునుం డడిగేప్రకారము."

ఈ పై వాక్యములును, శ్లోకములును, మనకవిగురువు వివరములును, అతఁడు వ్రాసిన గ్రంథవిషయమును, 16 శతాబ్దాంతము నందలి టీకా గ్రంథముల యందలి భాషావిశే షములను స్పష్టముగాఁ దెలుపుచున్నవి. ఈతని 3 శతకము లును, శివజ్ఞానమంజరియుఁ గూడ నీతఁ డద్వైతమతప్రతి పాదనమునకై వీనిని రచియించె నని తెలియుఁజేయును. ఈతనిధోరణి - మతము - భావప్రకటనమును గూడ వేమన కవీంద్రుని పోలికనున్నది. పద్యము జూడుఁడు.

(1) పదమానంద శతకము 111 పద్యములుకలది.

క. శ్రీవరగిరిజా దాయక
గోవిందలలాటనేత్ర గోకులతిలకా
భావజసంహర హరిహర
భావాత్మక శివ ముకుంద? పరమానందా!

క. ద్వైషము లిద్దఱు నేకో
దేవాదిస్మృతుల వలనఁ దెలియగ నొకటే
భావించెద మిము నేకీ
భావంబున శివముకుంద ! పరమానందా !

(2) దత్తాత్రేయ శతకము 112 పద్యములు కలది.

క. శ్రీవిలసిత వరసంయమి
సేవిత పాదారవింద చింతితఫలదా
కావుము మము నెల్లప్పుడు
తావరముగ గుణవిధేయ! దత్తాత్రేయా!

శా. శ్రీవిఖ్యాతిగ నాత్మతత్త్వరచనా సిద్ధాంతవాక్యార్థముల్
శివిన్ మీరగ గద్యపద్యములఁ జొక్కిఁం జెప్పి యర్పించితిన్
దేవా! గైకొను భక్తవత్సలతఁ బ్రీతి న్నన్ను రక్షింవు పో
జ్జ్వావిర్భూత ప్రమోదచిత్తమున దత్తాత్రేయ యోగీశ్వరా!

(3) సంపగిమన్న శతకము.

ఈ క్రింది పద్యమువలన నీతఁడు వేమన ననుకరించె నని యనవచ్చును.

క. వేసాలెల్లయు భువిలో। గాసాలకె కాక, ముక్తికాంక్షకు నేలా
వాసిగలుగు యోగి య। ధేచ్ఛాసంచారుఁడు గదన్న ఘనసంపన్నా.

(అ) ఈ సంపగిమన్నఁ డెవరో యని చూచిన నీ క్రింది సంబోధనలవలన విష్ణు వని తోఁచుచున్నది.

(1) "నీలామణిశ్యామా" (1)
(2) "సనకాదిముని పరిసన్న!" (3), (32), (78)
(3) "శరణాగత సుప్రసన్న!" (2)
(4) "సలలిత కాంతిప్రసన్న!" (4)

(ఆ) ఈతనిఁ గవిచౌడప్ప యనుకరించిన పోలిక యొకటి.

క. వానలు పస పైరుల కభి
మానము పస వనితలకును మఱియోగులకున్
ధ్యానము పస యీమీఁదట
జ్ఞానముపస సుపరిసన్న ! సంపగిమన్నా!

ఈ సంపగిమన్నఁడు దక్షిణ హిందూస్థానమున నెక్కడనైన నుండెనేమో యాగ్రామనామము విజ్ఞులు తెలియఁ బరచెదరుగాక!

(ఇ) కొన్ని భాషాదోషము లని చిన్నయసూరివ్యాకరణము ననుసరించువారు చూపఁదగినవి.

(1) "సాపౌనా."
(2) "గర్భకైన"
(3) "ముక్తాట" (ముక్తి + అట)
(4) "సంసారైతే"
(5) "తెలుసుట"

(ఈ) ఈతఁడు కావేరీతీరమువాఁడని యీక్రిందిపద్యమువలన నూహింప వీలగుచున్నది.

"గాడిదవాలంబుఁ బట్టి కావే రీఁదన్" (33)
(ఊ) "కూనలమ్మ సంకీర్తనలు" అని యొకచో వాడెను.
(చూడుము 34.)

ఈతని కులగోత్రములు కాపురస్థలము మొదలగు విశే షములు తెలియవు. ఈతని గ్రంథములన్నియుఁ జిక్కుచున్నవి. ఈతఁడే గురుశిష్యసంవాదరూపమున నొక స్వతంత్ర వేదాంతగ్రంథమును జక్కని గ్రాంథిక వచనములో "ఉపదేశక్రమము" అను పేరుతో వ్రాసెనని తెలియుచున్నది. ఈ గురుపరంపరావిశేషములను, ఇట్టి వేదాంత గ్రంథవివరములను దెలియఁగోరువారు (1) పరిషత్పత్రిక సం॥6; ఆంధ్రకవుల చరిత్రము పుట 307. (1899); ప్రాచ్యలిఖితాగార గ్రంథవివరణములును చూడుఁడు.

వైలికిఁ గొన్నిపద్యములఁ జూపెదను.

## (1) దత్తాత్రేయశతకము.

క. పరుసము సోకిన లోహము, పరుసముగానేరదెందు బంగారౌఁటే
గురునకు సమమే పరుసము । తరమదిగా కెక్కుడాయె దత్తాత్రేయా. 43

క. అనుదినము తత్త్వశాస్త్రము । లనువుగ తాఁజదివి యందుల యర్థం
బనుభవముగాక యుండిన । తనచదువులు వ్యర్థమాయె దత్తాత్రేయా. 57

క. దారమున ముక్కుచీమిడి । యూరిన నది నోరఁదియ్య నోపఁగ కాయం
బేకీతి నిలుచు నకటా । తా రోయడు జనుఁడు జాయ దత్తాత్రేయా. 74

క. తను దా నెఱిఁగిన పిమ్మట । తనకెవ్వరు లేమి తెలియ తానుం దానే
తనకొడుకు గలిగెనేనియు । తనకే తా భేదమాయె దత్తాత్రేయా. 81

క. తానైతే పురుషుండఁట । మేనైతే ప్రకృతి యనుచు మిక్కిలిపలుకున్
దానును మేనును వేఱను । దానికిఁ దామూల మాయె దత్తాత్రేయా. 83

## (2) సంపగిమన్న శతకము.

క. వినవలె సద్గురువులచే । గనవలె నఱచేతి యుసిరికాయయుఁ బలెఁ దా
మనవలె బ్రహ్మము దానై । సనకాదిమునిప్రసన్న! సంపఁగిమన్నా ! 7

క. తాటాకులలో వ్రాసిన । మాటల నా? ముక్తిపొడిమర్మముఁ దెలియున్ ?
సూటియగు రాజమార్గము । సాటి యగునె యచటనున్న సంపఁగిమన్నా! 8

క. ఎక్కడి చదువులు బోధలు । మక్కువ ననుభవములేని మాటలు వినఁగాఁ
బుక్కిటి పురాణములకై । జిక్కుల సంతోష మెన్న సంపఁగిమన్నా! 12

క. వానలుపస పైరుల కభి । మానము పస వనితలకును మతి యోగులకున్
ధ్యానము పస యావిూఁదట । జ్ఞానము పస సుప్రసన్న సంపఁగిమన్నా!17

క. తనవారి నెదుటివారిని । దనవారిఁగఁ జూడనేర్చు ధన్యులు చాలన్
ఘనకీర్తుల చేమింతురు । సనకాది మునిప్రసన్న సంపఁగిమన్నా! 112

క. కూడదు గతి సంసారికి । బూడిదలో గచ్చకాయ పొరలినభంగిన్
వాఁడును వీఁడును దానై । జూడ యెటేఁగి నడువరన్న! సంపఁగిమన్నా!114

## (3) పరమానందశతకము.

(శివముకుంద శతకము)

క. సుజ్ఞాని మహిమయెప్పుడు । సుజ్ఞానియె యెఱుఁగ నేర్చు సుస్థిరమతియై
యజ్ఞాని తెలియనేర్చునె । ప్రాజ్ఞునిగతి శివముకుంద పరమానందా!
శివకేశవుల కభేదము చెప్పెను.

క. హరిహర గిరిధర పురహర । గరుడధ్వజ నీలకంఠ కనకాంబర శం
కర గౌరీధవ మాధవ పరమాత్మా! శివముకుంద పరమానందా!

———

# మా ర వి క వి

"నేర మొనరించినవాఁడు తప్పించుకొనిపోయినను నేరస్థుని జాడలు తెలిసికొనుట కనువగు గుర్తులు నేరము జరిగినచోట నెవ్వియయిన నుండక మాన"వని యపరాధపరిశోధకుల సిద్ధాంతము. అట్లే కవులు తాము కావ్యమొనర్చిన కాలము తెలియఁజేయపోయినను, బరిశోధకులు, శ్రద్ధతో గమనించినఁ గవి వివరములం గనుగొనుట కనువగు సాధనములు కావ్యమునం దుండకపోవని చెప్పుట సత్యేతరము కాదు. సరిగ కవినామము, కులము, గోత్రము, కాలమును సునిశ్చితముగ నిర్ణయింపలేకపోయినను శ్రద్ధతోఁ బరీక్షించినచోఁ గావ్యచరిత్ర మించుక స్థూలముగనైనఁ జెప్పవీలుండకపోదు. శతకములలోఁ గొన్నిఁట వివరము లెవ్వియు నుండకపోవుటచే నూతన మార్గముల నన్వేషణ మగత్య మగుచున్నది. ఈ నూతన పద్ధతులలో నే జేయు సిద్ధాంతములు, వెల్లడించు సందేహాములు, నెల్లప్పుడు సత్యములు కాకపోయినను — పూర్వపక్షముండినను — సత్యమును సమీపించుట కనువగు మార్గములుండకపో వనుధైర్యముచే నిట్టిపనికిఁ బూనితిని. ఈ యవినయము గర్వముగాఁ దలపోయక నా ప్రయత్నములకు విజ్ఞులు చర్చచే సాయపడు సహృదయులగుదు రని యాశ నొందుచున్నాను.

భాస్కరశతక మకారాది నియమసమన్వితముగఁ గన్పట్టుచున్నది. "అంగననమ్మరాదు" "అక్కరపాటు వచ్చు" "అడిగినయట్టి" ఈ విధముగ నున్నపద్యములు వరుసగ నక్షరక్రమముగఁ గన్పట్టుచున్నవి. శతకమునందుఁ గవిపేరుగాని, కాలముకాని యితరవివరములు కాని కనఁబడవు. ఐన నీశతక మీవఱకు ప్రకటించినవా రిందునుగూర్చి కొన్నివివరములు వ్రాసియున్నారు. అవి ముందుఁ జదువుదము.

## కర్తృత్వము.

ఈ శతకము మారన వెంకయ్య కృత మని కొన్ని తాళపత్రప్రతులపై నుండుటఁ జూచి శ్రీబ్రౌనుదొరగా రిది తత్కృతమని నిర్ణయించినట్లు విందుము కాని యది యెంతవఱకు విశ్వాసార్హమో తెలియదు. మారన యనున దింటి పేకో తండ్రిపేరో తెలియదు. ఏకాలమువాఁడో ముందే తెలియదు. వాజ్మయపరిపంచమున మార్కండేయపురాణ కర్తయగు నొకమారన్నను మాత్రము మన మెఱుఁగుదుము.

ఇది యిట్లుండగా నీ శతకమును గూర్చి కొన్నికథలు వ్యాప్తిలో నున్నట్లు శ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారు వ్రాయుచున్నారు. అవి మిక్కిలి వినోదజనకములుగా నున్నవి.

(1) ఒకబ్రాహ్మణునకిరువురు కుమారు లుండిరి. వారితండ్రి చాల ధనము సంపాదించి మరణించెను. తరువాత నాకుమారు లిరువురును బెద్ద వారై విభాగము నొందఁ దలఁచిరి. కాని వారిలో వారికిఁ బాళ్ళు తెగలేదు. ఉభయులును దగవులాడుకొని మతీకొన్ని నాళ్ళకు రాజుకడకుఁ బోయిరి. ఆ రాజు పేరు భాస్కరుఁడు. అతఁడు కవితా పిరియుఁడు. వచ్చిన సోదరులఁ జూచి "మీరేయూరు? మీరేమిచదివినా రని ప్రశ్నింప వా రుచితోత్తర ముల నిచ్చి మేము శాస్త్రములు చదివితిమి. తెనుఁగున బాగుగఁ గవిత్వము చెప్పఁగలము" అని సోదరు లిరువురు బదులుచెప్పిరి. అంతట రాజువారినిఁ జూచి మీరు చెరియొక గ్రంథమును వాసితెచ్చిన మీ తగువు పరిష్కరించె దనని నుడివెను. మేమట్లు చేయువఱ కీ తగవు పరిష్కరింపకుండిన మాకవ కాశములేదని వారు బ్రతిమాలఁ బోనిం డొక్కొక్క శతకమునైన వాసికొని రండని రాజు ముదల యిచ్చెను. మేమిరువురము నొక్క శతకము నిప్పుడే మీరు కృతిపతిగా నిచ్చటనే చెప్పుదు మని యా సభలోనే శతకము నారంభించిరి. పెద్దవాఁడు పద్యము పూర్వార్ధమును, చిన్నవాడు త్తరార్ధ మును, జెప్పుచు నా శతకమును ముగించిరి. అంత రాజు బుద్ధిమంతులగు సోద రుల సమాధానపఱచి కొంతద్రవ్య మిచ్చి పంపివేసెను. శతకరచనమును బట్టి యోజించిన నీకథ నమ్మటకు స్థూలదృష్టికి వీలుగనున్నది. వినోదజనకముగ నున్నది. కాని విరోధమునన్న సోదరులు పూర్వోత్తరార్ధముల గుడిగూర్చు టలో నైకమత్యమేల కలిగియుండవలె నని నవ్వువచ్చుచున్నది. ఈ కథయే సత్యమైనచో బెద్దవానికంటె నుత్తరార్ధము నుడివిన చిన్నవాఁడు ప్రతిభా శాలి యని చెప్పనగును. కాని యా శాస్త్రులవారే యీ శతకమునుగూర్చి వాదుకలో నున్నమతీయొక కథను జెప్పుచున్నారు.

(2) ఒక బ్రాహ్మణున కిరువురుపుత్రులు. వారితండ్రి వారి చిన్నత నమునసే మరణించెను. చిన్నవాఁడు చదువక మూర్ఖుఁడై చరించుచుండెను. అంతటఁ బెద్దవా డొకనాఁడు చిన్నవానినిఁ జూచి కోపించి "నీవు విద్వాం సుఁడ వైనఁగాని యింటికి రావల దని యిల్లు వెడల నడఁచెను. అతఁడు కొం దఱు యాత్రికులతోఁ గలసి, కాశికి బోయి, శ్రద్ధతో విద్యలనేర్చి కొన్ని యేండ్లకింటికి వచ్చెను. వీధిగుమ్మముకడ నిలువఁబడి తలుపుఁగొట్టి యన్నను

తమ్ముఁడు పిలిచి తలుపుతీయు మనఁగాఁ దమ్ముఁడు విద్యలనేర్చి వచ్చి నాడో లేదోయని యన్న సందేహించి తలుపుతీయలేదు. నే నడిగిన ప్రశ్న లకుఁ బ్రత్యుత్తరము సరిగఁజెప్పిన దలుపుతీయుదుమని యన్నచెప్పి పద్యము పూర్వభాగము నన్న చదివి పూరింపు మని తమ్ము నడిగెను. తమ్ముఁ డుత్తర భాగమును జెప్పుచువచ్చెను. తమ్ముఁడు సూర్యోపాసకుఁడగుటచే 'భాస్కరా' యని పద్యములు సూర్యభగవత్పరముగఁ బూరించుచు వచ్చెను. నూఱు పద్యము లైనతరువాత నన్న తమ్మునికి దలుపు తెఱచి యాతని గౌరవించెను.

ఈ కథ కూడఁ జమత్కారముగ నున్నది. కాని యొకటి రెండు పద్యములతోఁ దమ్మని కవితాపటిమ తెలి యవలసిన యన్న యట్లు గాక నూఱుపద్యములవఱకుఁ దమ్ము నిశక్తి నెఱుంగలేకపోయె ననుట స్వభావవిరుద్ధముగ నుండి మందహాస మొదవుచున్నది.

ఈ కథలు రెండును భాస్కరశతకమునందలి నూతన మార్గమగునట్టి పూర్వోత్తరార్థసంఘటితములగు పద్యముల వలనఁ బుట్టినవే కాని సత్యము లనుకొనుటకు వీలులేదు. పై రెండుకథలవలనను శతకకర్త లిట్లై నట్లు కనఁబడుచున్నది. కాని యీక్రిందిపద్యమువలన శతక మేకకవికృత మని తెలి యుచున్నది. చూడుఁడు :—

"ఇంచుక నేర్పుచాలక విహీనతఁజెందిన నా కవిత్వమున్
మించువహించె నీ కతన మిక్కిలి యెట్లనఁ దోలుబొమ్మలన్
మంచి వివేకి వాని తెరమాటున నుండి ప్రశస్తకీర్తి నా
డించిన నాడవే జనుల డెందము నింపవె ప్రీతి భాస్కరా."

ఇందలి "నాకవిత్వముఁ"అనిన యుత్తమపురుషైకవచ నము కవి యొక్కఁడని తెల్పుచున్నది. పోనిండది "మాకవి త్వముఁ" అనుకొందము. యతిస్థానమున "నా" యున్నదా? యని ప్రశ్నించుకొంటిమా తరువాతనున్న భగవత్పర మగు "నీకతన" యడ్డమురావచ్చు నన వీలగుచున్నది. ఏమనఁగా? పై కథయందే తమ్ముని యిష్టదైవము వేఱనియున్నది కదా! ఇరువురదైవములు వేఱగుట "మీకతన" యని బహు వచన ముండవలదా? అదియు "మీకతన" యని మార్చు కొంద మని రమారమి యిరువది ప్రతులఁ జూచితిని. అన్నిట నిట్లే యున్నది. ఉన్నదానిని మార్చుట, పంచాంగముకొఱకు నక్షత్రముల మార్చుటవంటి దని గ్రంథస్థనిదర్శనమును ఘన ముగ నెంచి పై నాడుక కథలను విడనాడతిని. పెద్దలు విమ ర్శించి చూడవచ్చును.

ఇఁక భాస్కరుఁడను రాజున కీకృతియా? యనునది తేలవలెను. ఇరువుసు శతకమును ప్రాయ నందున పై కథలు రెండును కల్పితములనికాని, ఆకథలోని భాస్కరశతక ముం కొకటి యుండవలె ననికాని మనము నిశ్చయించుకొనవలసి యున్నది. శతకమునందలి కొన్నిమాటల చేత నిందు మొదటి కథలో జెప్పిన భాస్కరుఁడను రాజున కీకృతి యున్నది మొదలే నిలుచుటలేదు. ఎట్లనఁగా?

"శ్రీగల భాగ్యశాలికడఁ జేరఁగవత్తురు తారుఁదారె దూ
రాగమనప్రయాసము కాదట నోర్చియు నైన నిల్వ ను

దోగము చేసి రత్ననిలయుండని కాదె సమస్త వాహినుల్
సాగరుఁ జేరుచెల్ల మునిసన్నుత సద్గురుమూర్తి భాస్కరా. I

"రాకొమరుల్ రసజ్ఞునిఁ దిరంబుగ మన్నన నుంచినట్లు భూ
లోకమునందు మూఢు దమలోపల నుంపరు నిక్క మేకదా
చేకొని ముద్దుగాఁ జదువు చిల్కను బెంతురుగాక పెంతురే
కాకము నెవ్వరైన శుభకారణ సన్మనిసేవ్య భాస్కరా." 87

పై రెండు పద్యములయందును (1)" మునిసన్నుత సద్గురుమూర్తి భాస్కరా (2) శుభకారణ సన్మని సేవ్య భాస్కరా" యని భాస్కరునకు విశేషణములు కనఁబడు చున్నవి. ఈ శతకమును ప్రతిపదార్థటీకాతాత్పర్యములతో ప్రాసిన శ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారి పద్యములఁ జూచియే యుందురు. శతకారంభ పద్యమునందే భాస్కరుఁడు మునిసేవ్యుఁడని, మద్గురుమూర్తి యని యభివర్ణించినకవి రాజునై యుండ దని తెలియుచున్నది. రాజు మునిసన్నుతుఁడు కావచ్చును. కవికి గురుమూర్తి యగునా? సన్మని సేవ్యుఁ డగునా? శుభకారణుఁడు కూడఁ గావచ్చునందము. కావున భాస్కరశబ్ద మిచ్చట సూర్యపరమైనచో నాల్గు విశేషణములకు గతి కనఁబడుచున్నది. రాజుపరమన్న రెంటికి గతి పూజ్యము, రెంటికి సందేము. కావున శ్రీశాస్త్రిగారును, విజ్ఞులునుగూడ 1, 87, 110 పద్యములు ననుసరించి యీశతక మేకకవికృత మనియు, సూర్యదేవు నుద్దేశించి ప్రాసిన దనియుఁ బూర్వపక్షము మంగీకరించెద రని తలంచుచున్నాను.

పైగా నీ కథలు గంజాము విశాఖపురి మండలములఁ
జెప్పుకొందు రేమో కాని మా గోదావరి కృష్ణామండలముల
నేను వినియుండ లేదు. ఈ కథల కాధారము లెచ్చట
నైన నున్న విజ్ఞులు ప్రకటించెదరుగాక. శుభకారణుఁడు,
సన్మానిసేవ్యుఁడు, మునిసన్నుతుఁడు నగు భాస్కరుని "మద్గురు
మూర్తి" యని కవిచెప్పికొనుటచేఁ గవిపేరు నిశ్చితముగ
నిర్ణయము కాకపోయినను, ఆతఁడు సూర్యోపాసకుఁ డని
దేలుచున్నది.

కవిస్థలము.

ఇదికూడ స్పష్టముగఁ దెలియు నాధారములు కనఁబ
డవు కాని యీకింది రెండు పద్యముల వినుఁడు:—

"క్షీరమనస్కులౌ పతులఁగొల్చి వసించిన మంచివారికిన్.
వారిగుణంబె పట్టి చెడువర్తన వాటిలు మాధురీజలో
దారలు గౌతమీముఖమహానదు లంబుధిఁ గూడినంతనే
క్షారముఁజెందవే మొదలికట్టడ లన్నియుఁ దప్పి భాస్కరా. 35

ఘనబలసత్య మచ్చుపడఁ గల్గినవానికి హానిలేనిచోఁ
దనదగు సత్త్వమే చెఱచుఁ దన్ను నదెట్లన నీరు లావుగాఁ
గను వయిసించినన్ జెరువుకట్టకు సత్త్వము చాలకున్నచోఁ
గనుమలు పెట్టి నట్టనడిగండి తెగంబడకున్నె? భాస్కరా. 37.

ఒకచోట "గౌతమీముఖ మహానదు లని" యింకొక
చోట నధికార్థమున "లావుగా" నని కవి వాఁడుటచేతను,
భాస్కరశతకము గూర్చి వాడుకలో నున్నవని చెప్పిన

కథలు శ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారిచేఁ బ్రకటితము లగుటను, సదరు శాస్త్రిగారు విశాఖపురపాంతముల నున్నవారగుటను గవి బహుశః గోదావరి కుత్తరభాగమున నున్న విశాఖపురిమండలి వాఁడన వీలుండునా యని సందేహమొదవుచున్నది. శ్రీ శాస్త్రిగారు కూడ యోజించెదగుగాక!

## కవి కాలనిర్ణయము.

కవి వివరములు శూన్యమైనప్పు డాతని కాలనిర్ణయమొనర్చుట మాత్రము సులభమా? ఐనను శతకమునందలి భాషమునుబట్టి, ఇతర విశ్వాసార్హ నిదర్శనములనుబట్టి ఁగొంచెము పర్యంతించి చూతము.

తెలుఁగులో ముద్రణ మారంభమైనప్పటినుండియు నీ శతక మచ్చుపడుచున్నది. అతిప్రాచీనములగు తాటియాకు లపుస్తులపైఁ గూడ నీ శతకము దొరుకుచుండుటచే నిది చాల ప్రాచీనమైన దనియే నిర్ణయ మగుచున్నది. ఈ శతకము నందలి,

> "దక్షుఁడులేని యింటికిఁ బదార్థము చేతొక చోటనుండి వే
> లక్షలు వచ్చుచుండినఁ బలాయనమై చనుఁ గల్ల కాదు ప్ర
> త్యక్షము వాగులున్ వఱద లన్నియు వచ్చిన నీరు నిల్చునే
> యక్షయమైన గండి తెగినట్టి తటాకములోన భాస్కరా. 35

అను పద్యము "అప్పకవీయము" లో నుదాహరణముగఁ బ్రయోగ మొనర్ఁబడినది. అప్పకవికాలము క్రీ. శ.

1660 యని మనకు స్పష్టముగఁ దెలియుచున్నది. కావున నీ శతక మప్పకవి నాఁటికే పౌఢ శతకముగా వాడుకలో నుండి యున్నట్లు నిర్ణయ మగుటచే నిది చాల ప్రాచీన శతక రాజ మని తెలియుచున్నది. ఎంతప్రాచీన మైనను నన్నయకుఁ బూర్వపుది కాదని శతకమునందలి రెండవ పద్యమునందలి సారంగధరచిత్రాంగుల ప్రసంగము నిర్ణయించుచున్నది. అనఁగా భాస్కరశతకము 11, 17 శతాబ్దముల నడుమ పుట్టి యున్నదని సష్టము. గురికిఁ బారె డెచ్చు తగ్గుగా 600 సం॥ రముల యంగలోఁ గవి కాలనిర్ణయ మొనర్చుట యొక యజ్ఞ మొనర్చుట యైనది. ఇది 15వ శతాబ్దములో నుండి యుండ వచ్చునని చెప్పవచ్చును. కాని సత్యాన్వేషణతత్పరుఁడుగ నుండవలసినచరిత్రకారుని కట్టిదానివలనఁ బ్రయోజనము సున్న. అదియుఁగాక తనసోదరులఁ గొన్నివందల సం॥ల వఱకు సత్యము సమీపింపకుండ నాటంకపఱచిన దేశద్రోహి యగును. కావునఁ దన యశేక్షకిఁ జదువరులు నిందించిన నిందింతురుగాక ! ఇతరులు నోరెత్తుటకు వీలులేని పరిబలనిదర్శనము లున్నప్పుడుతక్క చరిత్రకాయఁగోరువాఁడు సాహసించి యుజ్జాయింపు సిద్ధాంతములను జేయరాదు. తనకే సందేహములుగ నుండు విషయముల నిర్ణయించి చెప్పరాదు. ఈ విశాలాభిప్రాయములకు లోనై తెలిసినంతవఱకే స్వల్పముకఁ గవికావ్యచరిత్రములకుఁ బ్రియత్నించుచున్న నాకించిత్ జ్ఞతను విజ్ఞులు గేలి సేయకుందురుగాక.

(19) వెట్టి(=ఉచితము) (64) నిబద్ధి (= సత్యము)

(29) చేకురెనోటు (=చేకురినదా?) (65) శిల లగు నోటు (=శిలలగునా?) (95) వహింపఁడోటు (=వహింపఁడా?) 101 పడుదోటు (=పడదా?)

(98) చిల్లవిత్తు ( = ఇండుపగిండ ) (14) కాకు చేసి=అగౌరవించి, చీకాకొనర్చి.

(103) నక్కబొక్క = నక్కబొజ్జ.

(105) జతకాదు = జతపడదు = జరుగదు. (ఏకార్యమును జతపడదు.)

ఈ పై సంఖ్యలయందలి పద్యములలోఁగల ప్రయోగములఁబట్టి కవిమండల మూహింపవచ్చు నని తోఁచుచున్నది. ఇండుపగిండ యని గోదావరిమండలమున వాడుదానినిఁ "జిల్లగిండ" యనియు, "జతపడదు" అనఁగా జరుగదనియు, గోదావరి కుత్తరమునఁనే వాడెదరు. (1) లావుగా (2) జతకాదు (3) చిల్లగిండ మొదలగు మాటలవలన నీ శతకకర్త గోదావరి కుత్తరమువాఁడని నిర్ణయింప వీలుండు నేమో విజ్ఞులు పరిశీలించెదరు గాక!

(57) "నిజదారపోషణార్థమై" పోతన్నగారి దను పద్యము నందలి సమాసము పోలికకలదు.

(89) "ఓటిపుట్టి" "బుడుంగున ముంపకుండు నే" కొన్ని

పత్రులు "పుటుక్కున ముంపకుండునే?" ఇందలి పుట్టి తుంగ భద్రివైపున నాడు గుండ్రినితోలుమూసిన పేపపుటిక, నదు లుదాటు పడవగా వాడుదురు. కాని గోదావరీ మండలమునఁ గూడ "నీ పుట్టేమి మునిగిందా?" అని వాడుదురు. ఈ శబ్దము కూడఁ బరిశోధనార్హము.

ఇంక నిట్టివి కొన్నిక్రియలు, శబ్దములు, సందేహములు నున్నవి కాని యిఁక మానుచున్నాను.

## కవిత్వాపఠనము

(1) 91 వ పద్యము వేమన్నగారి "చిత్తశుద్ధి గల్గి" పద్యమున కనుసరణము.

(2) 76 వ పద్య మైరావతచరిత్రిము.

(3) 92 వ పద్యముసంస్కృతచాటువు భాషాంతరము.

(4) 102 వ పద్యమున శకటరేఫ నియమము లేదు. పోతన్నభాగవతము పనికిరాని అప్పకవిగారి కీ శతక మేల లాక్షణిక మైనదో! వింత!

## సైలికఁ బద్యములు.

చ. ఊరుకరుణాయుతుండు సమయోచిత మాత్మఁ దలంచి యుగ్రివా
క్పరుషతఁ జూపినన్ ఫలము గల్గుట తథ్యము గాదె యంబుదం
బురిమిన యంతనే పురియకుండునె వర్షము లోకరక్షణ
స్థిరతరపౌరుషంబున నశేషజనంబు లెఱుంగ భాస్కరా.

ఉ. తాలిమితోడుతం దగవుఁ దప్పక నేర్పరి యొప్పుతప్పులం
బాలనసేయుఁ గాకటు నుపాయవిహీనుఁడు సేయనేర్చునే

పాలును నీరు నేరుపరుపంగ మరాళ మెఱుంగుఁ గాక మా
ర్జాల మెఱుంగునే తదురుచారురసజ్ఞతఁ బూన భాస్కరా.

చ. నొగిలినవేళ నెంతటి ఘనుండును దన్నొక రొక్క నేర్పుతో
నగపడి ప్రోదిసేయక తనంతట బల్మికిరాఁడు నిక్కమే
జగమున నగ్నియైనఁ గడు సన్నగిలంబడి యున్న నింధనం
బెగయగఁ దోర్చియూఁదక మఱెట్లు రవుల్కొన నేర్చు భాస్కరా.

భాస్కరశతకము క్రొత్తమార్గమునను న్న యుత్కృష్ట శతకము. నీతులు చక్కగ మనస్సులకుఁ బట్టున ట్లుపమలు, లోకోక్తులు, గలిగి మృదుమధురముగ నుండును గాని యన్వయ మంతప్రౌఢముగ నుండదు. అనఁగా సరసముగ నుండదు. కాని శతక మెన్నిసార్లు చదివినను బాలురకంకె, బండితులకు మనోహరముగ నుండును. దీనిప్రాశస్త్య మాంధ్రలోకమునకు నూతనము కాదు. సులభశతకములు నాలుగై దయినపిమ్మట బాలురు చదువఁదగినది. ''

(ఆంధ్రపత్రిక, సారస్వతానుబంధము దుర్మతి, మార్చి. బ ౧౦ మి.)

ఇట్లు నేను ప్రకటించినది చూచి కడపమండలమువా రొకరు నన్నెగతాళిచేయుచు నొకవ్యాసము వ్రాసి ప్రక టించిరి. మూఁడు కాలముల పొడవుగల వారివ్యాసమునందు నా సిద్ధాంతములనుఁ గావని చెప్పఁగలిగిన స్థిరమైన పూర్వప క్షము లెవ్వియును లేకపోయినను రెండు మూఁడు విషయ ములు నాకుఁ దెలియని వుంట వారికి కృతజ్ఞుఁడను. దత్తమం డలములు తెలుఁగు భాషామాత కత్తవారి యిల్లనియు,

గోదావరీమండలము పుట్టిని ల్లనియు భాషాయోష పుట్టి నింటనే చిరనివాస మేర్పరచుకొనుచున్న దనియుఁ జిం తించిన వారి మండలాభిమానమునకు సంతసించితిని. సత్యమే! భాషాయోష సనాథగా నున్నంతకాలము దత్తమండలముల నున్నది. ఇప్పు డనాథ యగుటచేఁ బుట్టినింటికిఁ జేరినది. స్త్రీధర్మము నిర్వర్తించినది. దత్తమండలమువారి కిది నిశ్చ యముగ దుఃఖకారణమే యైయుండవచ్చును.

ముప్పదియేడవపద్యములోని ''నీరు మిక్కిలి గనుక వసించినన్'' యనుపాఠము ''నీరు లావుగాఁగను వసియించి నన్'' అని పాఠముగ మార్చినవారు శ్రీ కేతవరపు వేంకట శాస్త్రిగారు. కవి ''మిక్కిలి'' శబ్దము దృతాంతముగ వాడినది సంస్కరించుటకు మఱియొకని కధికారము లేదు. కాని యీమార్చినవారు వేంకటశాస్త్రిగారే యని కడపనారు చెప్పువఱకు నాకుఁ దెలియదు. ''లావు'' శబ్దమున కధికా ర్థము విశాఖపురిపార్శ్వంతముల నున్నది. అది సంస్కరించిన శాస్త్రిగారు విశాఖపురివా రగుట నా పరిశోధనమునందుఁ దప్పేమియుఁ గలుగలేదు. నే నా పండితునిఁ బట్టుకొనినం దులకు సంతస మొదవినది. నేను పైనఁ జూపినపదములలోఁ గొన్నిదత్తమండలములలో వాడుకలో నున్న వని విని నా యభిప్రాయము మార్చుకొంటిని గాని భాస్కర శతకకర్త దత్తమండలములవాఁడే యని నిర్ణయముకాలేదు.

నా వ్యాసమునకు శ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారు కూడఁ బ్రత్యుత్తర మిచ్చి కొన్నివిషయములలో నాతోఁ గూడ నేకీభవించిరి. కాని వారు వ్రాసిన కథలపై విమర్శ నము వారి కింపు జనింపలేదు. కథల సమర్థింపఁ జూచిరిగాని యందలి స్వభావవిరుద్ధములగు విషయములకు సమాధానము రాలేదు. వీరు తమ సమాధానమునందు "మిక్కి-లి" శబ్దము తాము మార్చినసంగతి వ్రాసి, నా భ్రాంతిని ఖండింపవలసి యుండిరి. వా రాసంగతియే యెత్తకపోవుట నా కాశ్చర్యము కలిగించినది.

శ్రీగర్భాం అప్పారావుగారును నావ్యాసమునకు బదులువ్రాసిరి. వారి వ్యాసమునందుఁ గల ముఖ్యవిషయము లిందుదాహృతము:—

"కేతవరపు వేంకటశాస్త్రిగారు భాస్కరశతకమును గూర్చి ప్రకటించిన పుక్కిటి పురాణములుగాక యింకొకటికలదు. అయ్యది సూర్యోపాసకుఁడగు నొకకవి యొక నిర్జనాటవికిఁబోయి రెండుచెట్లకు నడ్డముగా నొక దూలము గట్టె ననియు, దానికి నూటయెనిమిదిచేర్లు గలయొక యుట్టిగట్టి తానందఁ గూర్చుండి సూర్యునిఁ జూచుచుఁ బ్రార్థించుచుండె ననియు సూర్యుఁడతనిఁ బరీక్షింప నెంచి వాని కంధత్వముగలుగఁజేసె ననియు, నాతఁడప్పటికిని దనపట్టు విడువక నూటయెనిమిదిపద్యములఁ జెప్పుచు నొక్కొకపద్యముకుఁ నొక్కొక చేరుచొప్పున నా నూటయెనిమిది చేరులం గోసి యంతరాళంబున నిరాధారుండై యుండె ననియు సూర్యుఁడు వాని భక్తికి మెచ్చి కోరిన వరంబు లిచ్చెననియుఁ జెప్పుదురు.

పై కథ విశ్వసార్హమైనను కాకపోయినను శతకమును రచించినకవి యొక్కఁడే యనియును గృతిపతి సూర్యుఁడనియును దెల్పుచున్నది.

ఇంక గ్రంథాంతర విషయములఁ బరిశీలింతము.

మొదటిపద్యమున "మునిసన్నుతమద్గురుమూ ర్తి-భాస్క-రా" యనియు 87 వ పద్యమున "శుభకారణ సన్మునిసేవ్యభాస్క-రా" యనియు, 40 వ పద్యమున "యోగీంద్రసుతాంఘ్రిపద్మ!" యనియు, కవి కృతిపతిని సంబోధించియున్నాడు. యోగీంద్రులచే నుతింపఁబడువాఁడు త్రిమూర్త్యాత్మకుండును, లోక బాంధవుండును నగు సూర్యభగవానుఁడు తప్ప నింకెవ్వరు?

కనుక శాస్త్రిగారి పురాణగాథల కాధార మేమియుఁ గానరాదు. మఱియుఁ జివరపద్యము.

"ఇంచుక నేర్పు చాలక వి । హీనతఁ జెందిన నాకవిత్వమున్
మించుపహించె నీకతన । మిక్కి-లి యెట్లనఁ దోలుబొమ్మలఁ
మంచి వివేకి నాని తెర । మాటున నుండి ప్రశస్తరీతి నా
డించిన నాడవే జనుల । కెందము నింపవె ప్రీతి భాస్క-రా.

కృతిపతి భాస్క-రుఁడు (సూర్యుఁడు) అని స్ఫురింపఁజేయుచున్నది. భాస్క-రుఁడే తనకుఁ గవితామహిమ కలుగఁజేసె నని భావము."

ఇంకను గవి యొకఁడా? ఇరువురా? యను విషయము నరయుదము.

కవు లిరువు రని పలువురు భావించుటకుఁ గారణ మొండై యుండ వచ్చును.

గ్రంథమునందలి కొన్ని పద్యములలో దృష్టాంతములకు ముందు ప్రశ్న రూపకములగు "అదెట్లు?" "ఎట్లు" "అదెట్లకో" అను శబ్దములున్నవి. వీనిని బట్టి దార్ష్టాంతిక దృష్టాంత మెట్లని యింకొకనిఁ బ్రశ్నించి నట్లున్నది. కాని కొన్ని పద్యములలో "అదెట్లకో యనన్" "ఎట్టని పల్క-నన్" అను శబ్దములు దార్ష్టాంతికమును స్థిరపరచుటకు నాకవియే దృష్టాంతమును జూపుటకు ముందుఁ బ్రయోగించిన శబ్దములైయున్నవి. మఱియు 92 వ పద్యమును జూడుఁడు.

చ. వలనుగఁ గానలందుఁ బ్రితివర్ష్మమునం బులి నాలుగైదు పి
ల్లలగను, దూఁడ నొక్కటి నిలం గను ధేనువు, రెండుమూఁడు నేఁ
డుల కటుతైన బెబ్బులికుటుంబము లల్పములాయెఁ; నాలమం
దలు గడువృద్ధిచెందవె; యధర్మ్ము ధర్మ్ముఁ దెల్ప భాస్కరా॥

ఇందుఁ దక్కిన పద్యములవలెఁగాక దృష్టాంతము మొదటనే చెప్పఁ బడి పద్య మేక కవి కృతమైనట్లున్నది, ఇట్లే 103 వ పద్యమున్నది. కవు లిరు వురే యైనయెడఁ దక్కిన పద్యము లందువలెనే పూర్వభాగము చెప్పినకవి యుత్తరభాగము చెప్పఁబోవుకవికి నీపద్యములందుఁగూడఁ దావొసఁగియుం డును. కావునఁ గవి యొకఁడే యని నిశ్చయింపవచ్చును.

మఱియును మొదటిపద్యమునఁ గవి "మద్గురుమూర్తి భాస్కరా" యని చెప్పినపుడు "మత్" శబ్దము ఏకవచనమును దెలుపుచున్నది. ఇందుకు భారత్రప్రయోగము:—

గీ॥ చేతనుఁడ నయి యేను మత్సూతుఁ గినిసి
రాముఁ డున్నెడ కప్పుడు గ్రిమ్మఱంగ
రథముఁ దోలించి బాణపరంపరా ని
మగ్నుఁ జేసితి నంబ నెమ్మనముదలఁక.

బహువచనమున 'అస్మత్' శబ్దమును, ఏకవచనమున 'మత్' శబ్దమును సంస్కృత సమానములఁ గన్పట్టుచున్నవి.

* * * *

"అని తప్పక చెప్పవచ్చును. శైలియు దీనిని నిశ్చయింపుచున్నది."

ఇట్లనేక విద్వాధికులచేఁ జర్చితమైన యీ విషయ మిది వఱకే గ్రంథవిస్తరమగుటచే నింతతో ముగించి యిటీ వల దొఱకిన మఱికొన్ని యాధారములఁ దెలుపుచున్నాను.

ప్రాచ్యలిఖితాగారము 13-7-22 సంఖ్య భాస్కరశత కాంతమున నిట్లున్నది.

సీ॥ భాగ్యచారిత్ర ఒడఁపైహరపాచ్ఛా—
పుత్రిసరసగుణసాందర్శి—
అవరంగ తగతు—
*హా సులతానుపాచ్ఛా॥

ఈ పై పద్యశకలమున హైదరు, అవురంగజీబుల పేరులు కనఁబడుచున్నవి. ఆ పద్య మెందలిదో, దానియర్థ మేమో తెలియదు.

11-2-9 సంఖ్యలో నిట్లున్నది.

"ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాద లబ్ధకవితామ హాత్మ్యంబున మారవికవిత్వంబును (కృతంబగు?) భాస్కరశత కము అష్టోత్తర (అష్టోత్తరశత?) వృత్తములు సంపూర్ణం" శ్రీ సూర్యనారాయణార్పణమస్తు. 106 పద్యము లున్నవి.

తాటియాకుప్రతియందలి యీ పై గద్యమువలన భాస్కరశతక కర్త సూర్యోపాసకుఁడనియు, తత్ప్రసాదలబ్ధ కవితా మాహాత్మ్యంబు కలవాఁడనియు, తెలిసి పై మన యూహాలకు బలము కలుగుచున్నది. కవినామము మారనగాక భారవివలె "మారవికవి" యని స్పష్టమగుచున్నది. "మా=లక్ష్మి, రవి=సూర్యనారాయణుఁడు" యని పదవిభాగము చేసి, బహుశః కవి లక్ష్మీనారాయణ యై యుండుననియో, మఱియొకవిధముగ నై యుండు ననియో, లేక మారవియే యాతనిపేరో పరిశోధకులు చర్చించెదరుగాక! "మారవి"

యని స్పష్టముగ మూలమునం దున్నది. ఈతఁ డప్పకవికంటెఁ (క్రీ॥ శ॥ 1660) బూర్వుఁడు. ఎంతపూర్వుఁడో నిర్ణయింప రాదు. ప్రసిద్ధమైన యీ శతకము కర్త పేరు లేకుండఁ బ్రచురించుటకంటె సందేహాస్పదమైనను, తెలిసిన యీ నామమే శీర్షికఁగా నుంచితిని.

---

## బొడ్డపాటి పేరయ

ఈ బొడ్డపాటివారు కృష్ణామండలమునందలి బెజవాడ ప్రాంతముల నున్న బొడ్డపాడున నివ్సు దున్నారు. ఈతఁ డీ బొడ్డపాటివారికి బందుగైన ప్రాచీనుఁడైనచో నీతఁడు భార ద్వాజగోత్రుఁడు. ఆశ్వలాయనియోగి బ్రాహ్మణుఁడు. ఈతఁడు "అనంతమహత్త్వము, పద్మినీవల్లభము, మంగళగిరివిలాసము శంకరవిజయము, సూర్యశతకము, ఉమాప్రసంగశతక మను మల్లికార్జునలింగశతకములను బ్రాసెను. ఈతని గ్రంథము లేమియు దొరకవు గాని యీతఁడు వ్రాసిన మంగళగిరివిలాసము, మల్లికార్జునలింగశతకము లీతఁడు కృష్ణామండలమువాఁడను తలఁపునకు బల మిచ్చుచున్నవి. ఈతని గ్రంథము లన్నిఁటినుండియు క్రీస్తుశకము 1660 ప్రాంతముల నేలూరుకడనున్న పెదపాడు వాస్తవ్యుఁడగు పెదపాటి జగన్నాథకవి తన సంబంధరత్నాకరమునం దనేకపద్యము లుదాహరించి

యుండుటచే నీపేరయకవి యంతకంటెఁ బూర్వ్యుఁడు. ఎంత పూర్వ్యుఁడో తెలియదు. ఈతని శతకములనుండి దొరకిన పద్యముల నీ క్రింద నుదాహరించుచున్నాను:—

సీ॥ కాంతులఁ జూపట్టు కం డ్లమరించిన
తిరమైన విపులపుఁ దేరునందు
విద్యలప్రోకయా వృద్ధసారథి నిల్పి
యతఁడు శిక్షించు హయములఁ బన్ని
తన్నివాసుల మించు తిన్ననిపాఱివిల్లు
చొక్కుఁ బై నారి నెక్కు పెట్టి(?)
గరితోడఁ గూడ నాకసపుసూటిని బాగు
నెమ్మనుఁ బసనిచ్చి నమ్మఁదొడిగి

గీ॥ యమరభటు లార్య దైత్యపురములు గెడపి
విజయమొందినజోద వీ విశ్వమునను
వేల్పు లెవ్వరు నీసాటి విజయవాటి
మల్లికార్జునలింగ! యుమాప్రసంగ! (275. ప్ర. ర.)

సీ॥ ఖండఖండంబుగఁ గదిసిన తేరును
భంగంపుటిరుసుఁ బొసంగఁ గూర్చి
విజ్జోడుపడి నిచ్చ వినువీధిఁ దిరిగెడు
చక్రంబు లొనఁగూడ సంఘటించి
తలకొన్నభీతిఁ గొందలపడ బహుముఖ
భ్రాంతసారథి నేరుపరిగ నిలిపి
పలుకఁ బదక్రియంబుల నలుజాడలఁ
బోరెడి గుట్టములో పూనుకొలిపి
కుంటివింటను బలువంక కోలఁదొడిగి
విషమలక్ష్యంబు లేగడి వ్రేసితయ్య
వేల్పు లెవ్వరు నీసాటి విజయవాటి
మల్లికార్జునలింగ! యుమాప్రసంగ! (276 ప్ర. ర.)

సీ॥ బంట్లున్నపాలెంబు బలువిల్లుగాఁ జేసి
నవమణివలయంబు నారిఁజేసి
నుదుటి నెన్నడిమికన్నను ముల్కుగాఁ జేసి
దక్షిణాంగంబ యస్త్రంబుఁ జేసి
చేకోరతలవాని జోకసారథిఁ జేసి
తనమూర్తియొకటి రథంబు నేసి
కనుదోయిఁ జక్రయుగ్మముగ యోజనచేసి
సమత నూరుపుల నశ్వములఁ జేసి
యన్నియును నీయధీనంబు లగుటఁజేసి
పురము లేసితిగాక నీకొమరులు తోడె?
వేల్పు లెవ్వరు నీసాటి విజయవాటి
మల్లికార్జునలింగ! యుమాప్రసంగ! 277

(పరిబంధరత్నావళి.)

## సూర్యశతకము. (పద్మనీవల్లభశతకము.)

శా. ఈఁగల్వోలె వ్రణంబులే వెదకుచు న్నీర్ష్యన్ బరున్ మెచ్చకే
మూఁగల్వోలె నిరంతరాస్య లగుచున్ మూర్ఖించి తర్కించినన్
వీఁగ న్నేరనిదుష్కవుల్ బ్రబుకనీ వికాంతులై వారి నో
రాఁగం బోవఁగనేల సత్కవుల్ సూర్యా! పద్మనీవల్లభా! 292

---

# బొడ్డపాటి కొండయ

ఈ బొడ్డపాటివారు కృష్ణామండలమునందలి బెజవాడ ప్రాంతమున నున్న బొడ్డపాడుంగో నివ్వా డున్నారు. ఈతఁ డీ బొడ్డపాటివారికి బందుగైన ప్రాచీనుఁడైనచో నీతఁడు బొడ్డపాటి పేరయవలె భారద్వాజగోత్రుఁడైయుండవలెను. ఆర్వే

లనియోగిబ్రాహ్మణుఁడు. ఈతఁడు వ్రాసినపద్యములు ప్రబం ధరత్నావళియం దుండుటచే నీతఁడు క్రీ॥ శ॥ 1660 కిఁ బూర్వ పువాఁ డని యూహింపవలసియున్నది. శైలికీతఁడు వ్రాసిన తిరుకాళహస్తిలింగశతకము నందు గొన్నిపద్యముల నుదాహ రించుచున్నాను:—

సీ॥ కడఁగి యొక్కఁడనైనఁ గదలని యరదంబు
నరదంబుపై నిల్చినట్టి విల్లు
వింటికిఁ గాఁపుగా విహరించు చక్రముల్
చక్రములను బొగ్గిద్దు జరపు శరము
శరమునఁ బొడమిన చక్కని సారథి
సారథి మొగమునఁ జూఁగు హరులు
హరుల సామర్థ్యంబు నరసిన శింజిని
శింజినిఁ దరిత్రాడు సేయు బలిమి
బొందువడఁజేసి, దైత్యులపురము లేసి
యఖిలజగములు రక్షించు నట్టిజోద
వనుచుఁ గొనియాడుదురు నిన్ను ననుదినంబు
నంగభవభంగ! తిరుకాళహస్తిలింగ! 99

సీ॥ తొమ్మిదితునుకల నెమ్మఁ గూర్చినతేరు
సరిజోకఁ గూడని చక్రయుగము
నొకముఖంబున గడ్వనోపనిసారథి
రూపింప రాని వారువపు సమితి
బెడిదంపుదిగలకుఁ బెలుచైన విలుకమ్మి
గాలిచేఁ బొగ్గిద్దులు గడపు నారి
పదివంకలై చాయఁ బొణినిబాణంబు
పడిబత్తెములు లేని భటగణంబుఁ
బొందుపడఁజేసి దైత్యుల పురము లేసి
యఖిలజగములు రక్షించు నట్టిజోద

వనుచుఁగొనియాడుదురు నిన్ను ననుదినంబు
నంగభవభంగ! తిరుకాళహస్తిలింగ! 100

సీ॥ దేహంబు మిక్కిలి తిరమైన రథముగా
ఘనసేత్రియుగము చక్రములుగాఁగ
నూర్పు లశ్వంబులై యొప్పారుచుండఁగ(?)
దొరయు బల్లెరము సూతుండుగాఁగ
సవ్యాంగమతి ఘోరసాయకం బదిగాఁగ
సారిదిఁ గుంతలములు జోడుగాఁగ
దలమైన విహరణస్థలము కార్ముకముగా
నలువైన హారంబు నారిగాఁగ
నన్నియును నీమహత్వంబ యగుటఁజేసి
లీలఁ ద్రిపురంబు లేసి గెల్చితివిగాక
నీకు నొరులు సహాయులై నిలువఁగలరె॥ యంగ॥

---

## ఎలుకుర్తి రాపురాజు

ఈతఁడు రామలింగశతకమును వ్రాసెను. "రాజహం సరథాంగ! శ్రీరామలింగ" యని మకుటము. ప్రబంధ రత్నాకరమునం దీతని పద్యము లుండుటచే నీతఁడు క్రీ॥ శ॥ 1660 కిఁ బూర్వుఁడు. ఈతని వివరము లింతకంటె నేమియుఁ దెలియవు. శైలి కొక పద్యమును జూపుదును.

సీ. గంగాప్రవాహంబు కన్నెగేదఁగి యీకు
నమృతాంశురేఖ ముత్యాలసేస

యురగేంద్రిహారంబు కురువిందముల పేరు
విసము కప్పురముతో వీడియంబు
ప్రీతకంకటికాలు పంకసంజాతంబు
జింకపిల్లయు రాచచిలుక బోద
యిభచర్మ చేలంబు నిందగ్రిగోపపుంబట్టు
భూతిపుంజము నవ్యపుష్పరజము
హేమగోత్రికోదండంబు నిక్షుధనువు
గలుగు నర్ధనారీశ్వరాకారమునను
భువనజాలంబు భక్తులం బోరివుమయ్య!
రాజహంసరథాంగ! శ్రీరామలింగ! 424

---

# తేళ్లపూడి కసవరాజు

ఇతండు కళావతీశతకమును వ్రాసెను. ప్రబంధరత్నాకరమునం దీతని పద్యము లుండుటచే నీతండు క్రీ॥శ॥ 1660 కిం బూర్వుం డనుట స్పష్టము. ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారము నందు (11-9-16) సంఖ్యగల గ్రంథమునందుం గళావతీశతకములోనివే యైయుండవచ్చును, కొన్నిపద్యము లీక్రింద నుదహరించుచున్నాను. చాటుపద్యమణిమంజరులయందును, ప్రబంధరత్నాకరమునందును, తాటియాకులప్రతులయందును, మకుటముగల యనేకపద్యములు కనంబడుచున్నవి. అవి యష్టకములో, తారావళులో, శతకములో, కర్త లెవరో తెలియదు. ప్రబంధరత్నావళియందుం గర్తలు లేని రంగనాథశతకాదులు కనంబడు-చున్నవి.

(1) ప్రబంధరత్నావళిలో నున్నవి.

చ. గురుకుచకుంభము ల్గదలఁ గ్రొమ్మడివీడఁగ రాలఁ గ్రొవ్వియల్
కరమణికంకణక్వణన కాచనగధ్వను(?) లుల్లసిల్లఁగా
భరతపుఁబిట్టకైవడిని బాదికిఁ జేరెడి వెల్చెలాగునన్(?)
బరిపరిరీతులన్ జెలఁగుభంగులు మెత్తుఁగదే కళావతీ! 93

చ. ప్రకటితలీలఁ గీలెడలి పాపట ముత్తెపుఁజేరు మోమునైఁ
దకపికలాడఁ గ్రిక్కదలు దంతపుఁ గమ్మలకాంతి మెత్తనై
వికచకపోలభాగముల వెన్నెలగాయుచునుండ నీవు నన్
.... .... .... .... .... లాగులు మెత్తుఁగదే కళావతీ! 94

(2) చాటుపద్యమణిమంజరి రెండవభాగములోనివి.

శా. ఏమే! పూర్ణశశాంకబింబవదనా! యేమే! జగన్మోహినీ!
నీమీఁదాన మటొక్కడన్ నినువినా నే నెక్కడన్ జొక్కనే
నామీఁదం గరుణించి యేలఁగదవే నన్నుం గటాక్షింపవే
శ్రీమించన్ భ్రమరాంబికాగుణమణీ స్త్రీలోకచూడామణీ!

ఉ. నాఁ డొకనాఁడు నిన్ను నెలనాఁగరొ పొందిననాఁటనుండియున్
వేడుకఁ బుట్టి మన్మథుఁడు వేదనసేయఁగ నోర్వలేక నీ
వాడకు వచ్చి చూడఁ దలవాకిట రావెటు దొంగిచూచినన్.

(3) పాశ్చ్యలిఖితాగారము 11-9-16 తాటియాకుల ప్రతిలోనివి.

ఉ. వీడెము తెత్తునో పసిడివీణియ మీటుచుఁ బొద్దుపుత్తునో
కూడిన కుంకుమంబు చనుగుబ్బల నొత్తుక కౌఁగిలింతునో
వేడుక చంద్రకాంతమయ వేదికమీఁదికి పండవత్తునో
వూడిగ మేమిరా యనుచు నూరటపుత్తుఁగదే కళావతీ! 10

చ. తకతిక తాళమానమున తావిలసిల్లుచుఁ బువ్వుపాన్పుపై
కకపిక కక్కపిక్క యని గౌఁగిటిలోపల ధిక్కరింపుచున్

చికితిని చిక్కి-తిన్ (?) మిగులఁ జిక్కి-తిరా యని మాటలాడుచున్
ప్రకటితలీలఁ దెల్పుచును బొగులు మెత్తుఁగదే కళావతీ! 15

చ. మలయజగంధి నీచెఱగు మాసిన మూఁదినాలనుండియున్
వలఁపులరాయఁ డేచె వుపవాసము నాలవనాఁటప్రొద్దునన్
మలినము వాపి నీవుచితమజ్జనమాడఁగ త్రాణవచ్చునో
పలుచనిమోవి తేనె సుకపారణఁజేయఁగదే కళావతీ! 13

ఈ మూఁడు నేక కర్తృకములు, నేక గ్రంథభాగములు నైయుండవచ్చును.

---

## పట్టాభిరామకవి

ఈ కవి వ్రాసిన వజ్రపంజర, మరున్నందన, గువ్వల చెన్నశతకములఁగూర్చి యాంధ్రపత్రిక సారస్వతానుబంధమున నిట్లు ప్రకటించియుంటిని.

"వజ్రపంజరశతకము నందలి యొకటి రెండుపద్యము లప్పకవి యనుగ్రహమున నప్పకవీయమునం దుంటచే నాంధ్ర లోక మీ శతకముపేరు వినియుండెను, అందలి పద్యము లొకటి రెండు చూచియుండెను. కాని లాక్షణికాగ్రేసరుఁడని మనవారు తలంచుచున్న యప్పకవి యంగీకరించిన యీ శతక మేమాత్రపుదో యెవ్వరును ప్రకటించినట్లు తెలియదు. ఇది యొక భట్రాజు రచియించె నని యీ కింది మాటల వలనఁ దెలియవచ్చుచున్నది.

"* * మలరాజు గుండారాయణోపాఖ్యానము, గువ్వల చెన్నశతకము, వజ్రిపంజరశతకము, మరున్నందనశతకము, శమంతకోపాఖ్యానము, కవిసర్వగారుడము, కవిభూషక మార్జాలము, మొదలగు ననేక గ్రంథములు రచించి ప్రసిద్ధి కెక్కిన పట్టాభిరామకవి ..... మున్నగు కవిపుంగవులు తెలుఁగునాడున నుండిరి."—125 పుట, ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక (పదియవది).

దీనినిఁబట్టి యీకవి "దాసోహమ్మరున్నందనా!" యను మకుటము గల మరున్నందనశతకమును వ్రాసెను. ఇదికూడ నప్పకవీయమునం దుదాహరించియున్నాఁడు.

(2) "గువ్వలచెన్నా!" అను మకుట ముండు నీతి వాక్యముల శతకమును గూడ నీతఁడే వ్రాసెనఁట.

శమంతకోపాఖ్యానము వంటి ప్రబంధములు, కవి భూషకమార్జాలము వంటి లక్షణగ్రంథముల నీ కవి వ్రాసి యుండెనఁట! కవిసర్వగారుడ మొకటి బసవయ వ్రాసినట్లు కొందఱు చెప్పుదురు. ఇది మఱియొకటియా?

లక్షణగ్రంథములు కూడ వ్రాసిన ప్రౌఢుఁడగు పండితుఁడనియే యీతని లక్ష్యలక్షణగ్రంథముల నప్పకని యంగీకరించె నని చెప్పవచ్చును.

ఈతనిఁగూర్చి పై కొలఁదిసంగతులు సంవత్సరాది సంచికలో వ్రాసిన శ్రీ వైయాకరణము గోపాలజయదేవ

రాజుగా రెచ్చటివారో వారి కాసంగతు లెట్లు తెలిసినవో, ఈకవి తక్కిన గ్రంథములు భట్టరాజుపల్లెలోఁ జిక్కినో చిక్కవో తెలియబఱచిన బాగుగ నుండెడిది.

తంజావూరు సరస్వతీభాండాగారమున వజ్రిపంజరశతక మున్నట్లు శ్రీవీరేశలింగము పంతులుగారికడ నుండిన జాబితా వలనఁ దెలియుచున్నది.

ఇట్లుండఁగా నీనడుమ నొక ప్రాచీనసంపుటములో ప్రాచ్యలిఖితపుస్తకాగారమున నీ శతకమునందలి కొన్ని పద్యములు కనఁబడినవి. (నెం. 13–4–29)

సాహిత్యప్రియులకు ముదావహముగ నుండు ననియందలి పద్యము లీ క్రిందఁ జూపుచున్నాను. కొన్ని వ్యాకరణదోషములు చూపట్టును. ఇవి లేఖకునివా? శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను. కొన్ని పద్యములు కేవల స్తుతిమాత్రములయ్యు, కొన్ని మనోహరభావసంకలితములు లేకపోలేదు. సంపూర్ణగ్రంథము చిక్కినచో నింతకంటె వివరములు వ్రాయుటకు వీలుండును.'' (ఆంధ్రపత్రిక.)

కాని దాని కెవ్వరును ప్రత్యుత్తరము వ్రాయలేదు. కాకినాడ యందున్న పుస్తకాలయమువారు వారికి గువ్వల చెన్నశతకము సంపూర్ణముగ దొరికిన దనియు తామే ప్రకటించుచున్నామనియుఁ బత్రికలోఁ ప్రకటించిరికాని యీ గ్రంథ మింతవఱకు బయటికి రాలేదు.

## (1) వజ్రపంజరశతకము.

ఉ. తల్లివి తండ్రివిం బతివి దైవము వాఫ్తుఁడ వీప్సితంబు సం
ధిల్లఁగఁ జేయుదాతవును నీవని నిన్నె తలంతుఁగాక నా
యుల్లము దైవతాంతరము నొందని యంచకోలంకు వాసి వ
ర్తిల్లనె యొండుచో రఘుపతీ! శరణాగత వజ్రిపంజరా!

చ. కరిమొఱ యాలకించి కృపఁగావవో, దౌర్గపది యార్తి మాన్పవో,
కరుణఁదలిర్ప పిన్నపుడె గౌతమిసంయమి యిల్లు నిల్పవో,
యురక యువేక్షచేసికొని యుండెదు నాయెడ నేను లాఁతినో
స్థిరతరపారుషా! రఘుపతీ! శరణాగత వజ్రిపంజరా!

ఉ. చోరుఁడ కావవే మఱుఁగుచొచ్చితి నోనవనీతచోర, నే
జారుఁడ తప్పనైచి కృపనోపఁగదే రమణీయగోపికా
జార! భుజంగతల్పమ విశారదశారద చంద్రకీర్తి సం
హారమణాధిపా! రఘుపతీ! శరణాగత వజ్రిపరంపరా!

ఉ. శ్రీగజగామినీమణిని సీతనుగా నిరపాయిగా త్రిలో
కీగృహమేధిగా గరుడకేతనుగా భవరోగవైద్యగా
నాగురువాన నిన్నె మది నమ్మితి వేఱొకవేల్పుఁగొల్వ నీ
వేగతి కావవే రఘుపతీ! శరణాగత వజ్రిపంజరా.

చ. అరులకు నొడ్డుకొందునో, జరామయబాధల కొడ్డుకొందునో
యురగభయోగ్రవృశ్చికమహోద్ధృతచోరమహాభయో
త్కరముల కొడ్డుకొందునో, సదా యిక నెన్నిటి కొడ్డుకొందు నీ
స్థిరకృపఁగావవే రఘుపతీ! శరణాగత వజ్రపంజరా!

ఉ. పాపముఁ బాపవే కృపసుపర్వనదీ జనకాంఘ్రిపద్మ! నా
తాపము మాన్పవే జగదుదారకళానిధి రామచంద్ర! నీ
రూపముఁ జూపవే సకలరోగతమంబెడలన్ కటాక్ష దృ
ద్దీపముఁ జూపవే రఘుపతీ! శరణాగత వజ్రపంజరా!

ఊ. ఆర్తులపాల నెల్లఁ గలవంచు సదా కృతు లెల్లఁ జాటు నా
వార్త వినంగ మిమ్మఁ గొలువన్ చవిఁ బుట్టిన మీకు జానకీ
భర్తకు మీకుఁ బేరువిడఁబాల్పడితిన్ మొఱయాలకింపు స
త్కీర్తిధురంధరా రఘుపతీ! శరణాగత వజ్రపంజరా!

ఊ. మానము గోలు యిచ్చినను మాటికి గీళ్లకుఁ గీడుచేసినన్
మేనికి హానిదెచ్చినను మీ తిరువశ్యము మీపదాంబుజ
ధ్యానము సేయఁగా నెటులనైనను మంచిదె యన్యదేవతా
ధీనుఁడఁగాఁజుమీ రఘుపతీ! శరణాగత వజ్రిపంజరా!

చ. గ్రిహగతు లేమి సేయు మఱిగండపుదోషము లేడ నుండు దు
స్సహదురితారివర్గములు సంధిల నేర్చునె లేమిచెందునే
తహతహ లేటికిన్ బొదలు తావకదాస్యముఁ గాంచువారికిఁ
ఇహపరసాధకా! రఘుపతీ! శరణాగత వజ్రపంజరా!

మ. పరనాకీహరణం బొనర్చిన మహాపాపాత్ముఁ డారావణుం
డరియా నాతనితమ్మునిన్ శరణుఁబొందన్ దివ్యులున్ మెచ్చఁగా
పరిరక్షించిన నీకృపామహిమ మెప్పాటన్ మహాన్నత్యమే
స్థిరగాంభీర్యగుణోదధీ! రఘుపతీ! శరణాగత వజ్రిపంజరా!
(శ్రీరామభూమీపతీ?)

అప్పకవీయమునందు, ప్లుతయుగవిశ్రామమున కుదా
హరణముగ నుదాహరించిన పద్యము నీ క్రింద నుదాహరిం
చెదను.

ఊ. శ్రీగజగామినీమణిని సీతనుగా నిరపాయిగాఁ దిగిలో
కీగృహమేధిగా గరుడకేతనుఁగా భవరోగవైద్యుఁగా
నాగురువాన నిన్నె మది నమ్మితి వేఱొకవేల్పుఁ గొల్వ నీ
వేగతి కావవే రఘుపతీ! శరణాగతవజ్రిపంజరా!

(2) మరున్నందనశతకము.

అప్పకవీయమునందు లుప్తవిసర్గవళి కుదాహరణగమునుదాహరించిన పద్య మిూక్రిందఁ జూపుచున్నాను.

శా. కోపాటోపము గుప్పిగంతులు నిజాకుంఠీభవచ్చౌర్యకే
ఖాపాండిత్యమయూఁకె! నీకును నమస్కారంబు లంకాపురీ
పాపగ్రంథికులాంగనాకుచతటీపైతోపతద్ధారిహా బా
హాపాటచ్చర! రామదాస! తవదాసోహ మ్మరున్నందనా!

ఈ రెండుగ్రంథములును తంజాపూరురాజులపుస్తకాగారమున నున్న వని తెలియుచున్నది. కొందఱు రాజులు కూడ శ్రీరామచంద్రునివలెనే "శరణాగతవజ్రపంజరుల" మని బిరుదములఁ దాల్చువా రని యద్దంకిపర్వభువగు మాధవనాయకుని చరిత్రమువలనఁ దెలియుచున్నది. (ఆంధ్రులచరిత్రము, మధ్యయుగము, పుట 267 చూడుఁడు).

(3) గువ్వలచెన్నశతకము

క. కలిమిఁ గలనాఁడె మనుజుఁడు । విలసితసత్కీర్తిచేత వెలయఁగవలదా?
కలి మేమి యెల్లకాలము । కులగిరులా కదలకుండ? గువ్వలచెన్నా!

క. నిలువరస దానగుణములుఁ । గలవారికిఁ గాక లోభిగాడ్దెల కేలా?
తలు వేల చాఁపగుడిసెకుఁ? । గులపావనకీర్తివన్న! గువ్వలచెన్నా!

క. ఎన్నఁగల జీవరాసుల । నన్నిటి గర్భమునఁ బుట్టి యటమనుజుండై
తన్నెటిఁగి బ్రితుకవలెరా । కొన్నాళ్లిఁక నెచటి నున్న గువ్వలచెన్నా!

క. గుడి కూలును నుయి పూడును । వడినీళ్ళ జ్జెరువు తెగును వనమును ఖిలమా
జెడనిది పద్యం బొకటియె । కుడియెడమలఁ గీర్తిఁగన్న గువ్వలచెన్నా!

క. వెలయాలు సుతుఁడు నల్లుఁడు।నిలపతియును యాచకుండు నేవురు ధరఁలో
గలిమియు లేమియు నెఱుఁగరు। కులపావనమూర్తి వన్న గువ్వలచెన్నా!

క. ఎఱుఁగుదువు సకలవిద్యల। నెఱుఁగని వింక రెండుకలవు నవి యేవన్నన్
బిటికితనంబును లోభము। గుఱుతెఱుఁగవు జగతి నెన్న గువ్వలచెన్నా!

క. ఈ వీయని పద పద్యము। గోవేసభఁ జదివె నేని కుంభినిలోనన్
ఈ విచ్చినపదపద్యము। గోవే సభఁ జదువకున్న గువ్వలచెన్నా!

క. అడుగఁదగువారి నడుగక। బడుగుల నడుగంగ లేమిఁ బాపంగలరా?
పడగళ్ళఁ గట్టువడునా। గుడి తాళ్ళను గట్టకున్న గువ్వలచెన్నా!

క. సారాసారము లెఱుఁగని। బేరజముకు బుద్ధిసెప్ప పెద్దలవశమా?
నీ రెంతపోసి పెంచినఁ। గూరౌనా నేలవేము గువ్వలచెన్నా!

క. కలిమి గల లోభికన్నను। విలసితముగఁ బేద మేలు వితరణి యైనన్
జలిచలమ మేలుగాదా? । కులనిధి యంభోధికన్న గువ్వలచెన్నా!

క. వెలవిద్య లెన్నియైనను। కులవిద్యకు సాటిరావు కుంభినిలోనన్
వెలకాంత లెంద ఱున్నను। గులకాంతకు సాటిరారు గువ్వలచెన్నా!

క. తల లెంత పెంచుకున్నను। గులధర్మము విడచి కన్నకూళ్ళుం దిన్నన్
గలుగదు మోక్షము చిత్తము। విలయము గాకున్న బిజనవేములచెన్నా!

క. అంగీలు పచ్చడంబులు। చెంగావి మెఱుంగుసేలు పరిగంచుల మేల్
రంగులదుప్పట్లును నీ। గొంగడి సరిఁబోల వన్న గువ్వలచెన్నా!

క. పరిగేరు కున్నగింజలు। కరువున కడ్డంబురావు కష్టం డిడునా
తిరిపెమున లేమి తీరదు। గురుతరసత్కీర్తిఁ గన్న గువ్వలచెన్నా!

పైనఁ జూపిన 12వ పద్యమునందలి "బిజనవేముల చెన్నా!" యనునది గువ్వల చెన్నుఁ డింటిపేరునకుఁ బ్రతి రూపమే యైనచో నాతఁడు బ్రాహ్మణుఁ డని యనుమానింప వీలున్నది, "బిజనవేముల భైరవభ" ట్టని తాళ్ళపాక అన్న

మయ్యగారికి సమకాలికుఁ డొకఁ డున్నట్లు నందవరము గ్రామోపకార్లజాపితాలో నున్నది, (పరిషత్సంఖ్య 2167 చూడుఁడు) బిజనవేములవారు బ్రాహ్మణు లున్నట్లు తెలి యుచున్నది గాన మరియొకజాతివా రట్టి యింటిపే రున్న వారు కనఁబడువఱకు గువ్వల చెన్నఁడు బ్రాహ్మణుఁ డని తలంపవచ్చును. కాని యీపద్యము చాటుపద్యరత్నాకరము (183 పుటలో) వేముల చిన్నారాయనిదని శ్రీదీపాల పిచ్చయ్యశాస్త్రిగా రుదాహరించి యున్నారు. కావున నీపై యూహ యనుమానాస్పదమైనది యగుచున్నది.

ఆంధ్రదేశమునం దీ పద్యములు భట్రాజులమూలమున నెక్కుడు వ్యాప్తిలో నున్నవి. బిజనవేములచెన్నఁ డెవరో? గువ్వల చెన్నఁడెవ్వరో, యెప్పటివాఁడో, మనకుఁ దెలియదు. కాని పదియవసంవత్సరాది సంచిక 125 పుట లోని వివర ములప్రకారము వ్రజపంజరశతకము గ్రహించిన పట్టాభిరామక వియే దీనికర్త యైనచో కృతిభర్త, కృతికర్త లిరువురును "అప్పకవి" కిఁ బూర్వ లగుచున్నారు. కావున వీరు క్రీ॥శ॥ 1600 ప్రాంతములవారై యుండవచ్చును. పల్లెటూళ్ళలో జాలమం దీపద్యములు చదువుచుందురు. గువ్వల చెన్ననిపద్య ములుఁ మూఁడు వచ్చినవారు - పది పఠింపఁగలవారు నిల్లే యున్నారు. ఒక మిత్రుఁడు పదమూఁడుపద్యములఁ జదివిన వారి నెఱుఁగుదు ననినాఁడు. చాటుపద్యమణిమంజరి, చాటు పద్యరత్నాకరములవలన మనకిప్పుడు 14 పద్యములు చిక్కు

నవి. ఇందలి "బిజనవేముల చెన్నా!" యను పై 12 వ పద్యమునందలి విశేషణ మాతని గ్రామనామమా? యని నేను సందేహించితిని గాని చాటుపద్యరత్నాకరములో నిది "వేముల చిన్నారాయుఁడు" అను శీర్షికక్రిందఁ బ్రకటించిరి. కారణము చింత్యము. గువ్వల చెన్నఁడు మహాదాతగాఁ గీర్తి నొంది మృతజీవుఁడైయున్నాఁడు. సంపఁగివన్న, చౌడప్ప, వేమన్న, సుమతి, గువ్వల చెన్న శతకములలోని పద్యములు కొందఱు జ్ఞప్తి లేక యొకరివకుట మింకొకరిదిగాఁ జేర్చి చదువుదురు. కాకినాడ గ్రంథాలయమువా రీ శతకము శీఘ్రముగఁ బ్రకటించుట ధర్మము. ఈ పట్టాభిరామకవి భట్రా జని మాత్రము తెలియును. వివరములు తెలియవు. ఇతని యితరగ్రంథములును జిక్కుటలేదు.

---

## గణపవరపు వేంకటకవి

ఈతని చరిత్రము కవులచరిత్రమున వర్ణితము. ఈతనిగ్రంథములు కొన్ని పరిషత్తువారికి నూతనముగ దొరికినవి. ఈతఁడు గుంటూరుమండలమునందలి కామెపల్లెసీమవాసుఁడు. అప్పకవికిఁ బొరుగువాఁడు. బాలసరస్వతి, అప్పకవి, ఈవేంకటకవి అహోబలపండితుఁడు మొదలగు లాక్షణికు లందఱును గుం

టూరుమండలము నందలి కామెపలిసీమ లోనివా రగుటయే గాక కొంచె మించుమించుగా సమకాలికులు. ఈ శతాబ్దము లాక్షణికశతాబ్దము. కవిత్వము తగ్గి, పాండిత్యము హెచ్చి, తెలుఁగుకావ్యయుగము క్షీణించుటకు వీలైన లక్షణవాఙ్మయ ముద్భవించినకాలము. ఈ శతాబ్దపులక్షణము పూర్వప్రసిద్ధ కావ్యములఁ జదివి, వానినుండి లక్ష్యములు సేకరించుట, వ్యాఖ్యానములు వ్రాయుట, వర్ణనముల సంపుటీకరణ మొన ర్చుట, ప్రయోగములఁ బ్రోగుచేయుట, ప్రబంధము వ్రాయ వలసిన మార్గములను గజముబద్దలతోఁ గొలిచి నియమము లచేఁ గావ్యకర్తల బంధించుటయు ననవచ్చును. అట్టి లాక్ష ణికులలో నీతఁ డగ్రగణ్యుఁడు. మంచిపండితుఁడు. ధారా శుద్ధి కలవాఁడు. ఈతఁడు శతాధికగ్రంథములు వ్రాసియుం డెను. ఈ కవి నందవరీకనియోగిబ్రాహ్మణుఁడు; అశ్వలాయన సూత్రుఁడు; వసిష్ఠగోత్రుఁడు; అప్పయామాత్యపుత్రుఁడు. గణపవర గ్రామ (గుంటూరు మండలము) వాస్థవ్యుఁడు. ఈతఁడు పింగళి సూరన, రామరాజభూషణునివలెకు గల కవు లను బేర్కొనెను. ఇతఁడు 16వ శతాబ్దాంతమున నుండియుం డును. క్రీ॥శ॥ 1550-1650 నడుమవాఁడు కానోపును.

ఇతఁడు యమకశతకము, కఠినప్రాసశతకము మొదలగు చాటుకృతులఁ గూడ వ్రాసెను. అవియైన నిప్పుడు దొరకవు. ఈతని తక్కిన గ్రంథములచరిత్రము కవులచరిత్రమున నున్నది.

ఇతని "యమకశతక"ము నిదివఱకుఁ గవులచరిత్ర మున "యమశతక" మని రది పొరబాటు.

క. సకలకవుల్పొగడఁగ మా। త్మక లన్నియు వరుస నెసఁగ నేతొలుదొల్తన్
జికిరిగఁ గతిన్రప్రాస శ।తక రాజము చెప్పినట్టి ధన్యుఁడఁ బుడమిన్॥

ఈతని శతకముల పద్యములు నాకుఁ జిక్క-నందునఁ దెలియని సంగతులు పెంచి వ్రాయుటమాని యింతతో నీతని చరిత్రమును ముగించుచున్నాను.

---

# ఎలకూచి బాలసరస్వతి

(క్రీ॥ శ॥ 1600–1700)

ఈ కవి 17 వ శతాబ్దారంభమునం దుండినవాఁడు, మహామహోపాధ్యాయ బిరుదాంకితుఁడు. గొప్పపండితుఁడు. ఈతఁ డనేక గ్రంథముల రచియించియున్నవాఁడు. రంగకౌముదీనాటకము, చంద్రికాపరిణయము, ఆంధ్రచింతామణి వ్యాఖ్యానము, భాషావివరణము, రాఘవయాదవపాండవీయము, మల్లభూపాలీయము మొదలగున వీతని కృతులు. కౌండిన్యగోత్రజుఁడు. విష్ణుభక్తుఁడు. శతాగ్రిపరిబంధకర్త. వేదశాస్త్రపురాణ వివిధ సంగీతసాహిత్యాది విద్యోపబృంహణుఁడు. బహుతంత్రకర్మచణుఁడు. ఈతని తాత భైరవార్యుఁడు. తండ్రి కృష్ణదేవుఁడు. ఈతని యాంధ్రశబ్దచింతా

మణివ్యాఖ్య ముద్రితప్రతి చూచి, కనిచరిత్రకారుఁడు రమా రమి ముప్పదికారణంబులఁ జూపి, యది నన్నయకృతము కాదని సారంగధరునిపక్షంగ ముండుటనో, మరి యే కారణము ననో నిర్ణయించియున్నాఁడు. పలువు రట్లు నమ్మఁజాలరు. ఆంధ్రశబ్దచింతామణియందుఁ జూపిన సూత్రములకు వైరుధ్య ములగు ప్రయోగములు నన్నయభారతభాగమున నుంట, నన్నయభట్టీయమునే నన్నయకృతము కాదనుచున్నారు. నియమములు విధించినవానికైనఁ దన్నియమానుసారము నడ చుకొనుట దుస్తరము. అదిగాక బాలసరస్వతి ప్రకాశిన వ్యాఖ్య ప్రతులు కృత్యాదిలో నిప్పుడు దొరకుచున్నవి. అందు ముద్రితప్రతియం దున్నన్ని వ్యతిరేక సూత్రములు లేవని కొందఱు భాషావేత్తలనుచున్నారు. మఱియు నన్నయసూ త్రము లెనుబదియాఱార్యావృత్తములు నెవ్వియో పరిశీ లించి నిర్ణయింపవలసియున్నది. అందుఁ గొన్నిప్రక్షిప్తము లుండవచ్చును. ఉద్భటారాధ్యచరిత్ర మిప్పుడు దొరుకు చున్నందునఁ దత్కర్త యగు తెనాలిరామకృష్ణుఁడు కృష్ణరా యనికాలమువాఁడనుట స్పష్ట మగుటచే నాతనికి సమకాలి కుఁడగు లింగముగుంట తిమ్మన్న బాలసరస్వతికిఁ బూర్వుఁడు కదా! బాలసరస్వతికిఁ బూర్వమే యాంధ్రశబ్దచింతామణి లింగముగుంట తిమ్మన్న యెఱిఁగియుండిన యెడల నన్నయ భట్టీయము మూలసూత్రములు బాలసరస్వతి కల్పింపలేఁడు కదా! తిమ్మన యాంధ్రశబ్దచింతామణి నెఱిఁగియున్నట్లు

శ్రీ వీరేశలింగముపంతులుగారే ప్రాసియున్నారు. "* * వాదాంగదచూడామణి, ఆంధ్రశబ్దచింతామణి, సర్వలక్షణ శిరోమణి * * అను తెనుఁగు లక్షణగ్రంథములనుండి యీ సులక్షణసారమునం దనేకలక్షణములు చేకొనఁబడినవి." (మూడుడు – పుట 341. ఆంధ్రకవులచరిత్రము. 1899.)

దీనినిఁబట్టి బాలసరస్వతికిఁ బూర్వమే యాంధ్రశబ్ద చింతామణి లాక్షణికు లెఱింగియున్నను, 17 వ శతాబ్దిని లాక్షణికులగు బాలసరస్వతి, అప్పకవి, గణపవరపు వేంకట కవి, అహోబలపండితుఁడు మొదలగు గుంటూరుమండలకవు లకు దానిప్రతులు కష్టముమీఁద లభ్యమైయుండు ననియు, వాగనుశాసనుని యీ యపరూప గ్రంథ మింతవఱకు వ్యాప్తి నొందక మారుమూలల దాఁగియుండుటకుఁ గారణములుగా సారంగధరాదికథలు వ డుకలోనికి వచ్చియుండు ననియు నూహింప వీలగుచున్నది. గ్రంథము కావ్యముగాక శాస్త్ర మగుటచేతను, లాక్షణికులు మాత్రమే దాని నపరూపముగ నెంచి యెరుల కీయకపోవుట చేతను కేతనాదులు దీని నెఱుఁగకయుండియుందురు. దీని కందువలన వ్యాప్తి లేకపోయినది. పండితులు చర్చించెదరుగాక!

బాలసరస్వతి వ్యాఖ్యానమునకే మహాకార్యము చేసి నట్లు రాఘవయాదవపాండవీయకృత్యాదిని తనకుఁ దానే వర్ణించుకొనినాఁడు. తానే మూలగ్రంథమువ్రాసి తెలుఁగు

భాషకు లేని స్వతంత్రివ్యాకరణ శాస్త్రమును సృష్టించినవాఁడై నచో నాకీర్తి నన్నయ కిచ్చటకు బాలసరస్వతి దద్దమ్మ్రవలె మహామహోపాధ్యాయుఁడై యుండి యంగీకరించునా? బాలసరస్వతియే నన్నయభట్టీయమును గల్పించినవాఁడై నచో నాతని చందికాపరిణయమున నాతఁడే కల్పించిన సూత్రములకు వైరుధ్యములగు ప్రయోగము లేలవాచ్చెను? ఇట్టి ప్రబలసందేహములు పెక్కులు కలుగుచున్నవి. ఇంత కంటె నీ శతకకవిచరిత్రమున నీ విషయచర్చ యప్రస్తుత మగుట నీవాద మింతతో ముగించు చున్నాను.

ఈతఁడు భర్తృహరిసుభాషితరత్నావళి యను సంస్కృతశతకత్రయమును సురభిమల్లభూపాలుని కంకితముగఁ దెలిఁగించెను. ఇం దన్నియు శార్దూలమత్తేభాదివృత్తములు. మూఁడు శతకములకు నుకుటము శతకమునందలి శృంగారనీతి వైరాగ్యాది విషయములనుబట్టి "సురభిమల్లా! నీతి వాచస్పతీ!" "సురభిమల్లా! మానినీమన్మథా!" యనియు మార్చుచు వ్రాసెను.

ఇతని సోదరుడగు యెలకూచి పినయాదిత్యుఁ డాదిత్య పురాణమును దెలిఁగించెను. దాని కృత్యాదియం దాతఁడు తాను బాలసరస్వతికి నవరజుండ నని వ్రాసికొనెను. బాలసరస్వతి తన నన్నయభట్టీయవ్యాఖ్య పీఠికలోఁగూడ నీతఁడు తనసోదరుఁడని చెప్పెను. ఆదిత్యపురాణ మెనిమిది యాశ్వా

సములగ్రంథము. పినయాదిత్యుఁడు చతుర్విధకవిత్వ రచనా ధౌరేయుఁడు. ఆదిత్యపురాణము దాత యగు పొంపూరి గురవమంత్రీంద్రునకుఁ గృతియిచ్చెను. ఈతని తాతయగు భైరవుఁడు రామదా జాస్థానకవియఁట! ఈతని గుఱించి సం పూర్ణవ్యాసము కావలసినవారు నేను ఆంధ్రపత్రికసారస్వతా నుబంధంబున వ్రాసిన వ్యాసమును జూచుకొనుఁడు.

బాలసరస్వతి 1630-40 ప్రాంతములవాఁడని కవుల చరిత్ర మనుచున్నది. కావచ్చును.

---

## పైడిపాటి వేంకటన్యసింహకవి

ఈ కవి వ్రాసినవి రెండుశతకములు కనఁబడినవి. ఒకటి రామచంద్రశతకము రెండు మున్నారుకృష్ణశతకము. ఈతఁడు న్యసింహవిలాస మను ప్రబంధము వ్రాసియుంట నిదివఱకే కవులచరిత్రమున కెక్కియున్నాఁడు. ఇతఁ డాఱువేలనియోగి బ్రాహ్మణుఁడు, ఆపస్తంబసూత్రుఁడు, శఠమర్షణగోత్రము వాఁడు. లక్ష్మీపతికి వేంకాంబకును బుత్రుఁడు. ఇతఁడు నెల్లూరు మండలమునందలి పైడిపాడు కరణముల వంశములోనివాఁడని తెలుపుటయేగాక, కరిణీకములు గోపరాజు రామప్రధాని యిప్పించెనను కథను గ్రంథస్థమొనరించుచున్నాఁడు.

సీ॥ "క్షితితలంబున నొప్పు కృష్ణాపినాకినీ
దివ్యనదీమధ్యదేశభూమిఁ

గడుఁబూర్వవార్ధికిఁ బడమట యోజన
దూరమై తగుఁ గందుకూరు మటియు
నదియె సీమానామమై యొప్పు కందు
కూరికిఁ దనరు వాయువ్యదిశను
బాలేరు దానికిఁ బాలస్త్యదిశఁ బైడి
పాడొప్పు దానికిఁ బశ్చిమమున

గీ॥ నెగడుఁ జతకుపాడు నిబుతి వేంపాడుఁ
జెలఁగు గాడ్పుమూల నిలవర యన
నమరు పురచతుష్టయం బివి తృణకాష్ట
జలసమృద్ధి సిరుల నలరుచుండు.

గీ॥ గ్రహణవేళ గోపరాజు రామన గోల
కొండపృభువు(?)చేతఁ గొనినదాన
మహిమ దుష్టమతుల మడియించి స్థావర
జీవనములు ద్విజులఁ జేర్చె మున్ను॥

తదీయానుగ్రహలబ్ధంబైన యేతద్గ్రామచతుష్టయస్థావరజీవితు లయిన మదీయవంశజులు".

ఇతనిమేనల్లుఁడగు అయ్యలరాజు నారాయణకవి హంసవింశతి వ్రాసెను. ఈ నారాయణకవి క్రీ॥ శ॥ 1800 ప్రాంతములవాఁడని కవులచరిత్ర మనుచున్నది. 1660 క్రీ॥శ॥ వాఁడు కావచ్చును. కావున మేనమామ యగు నరసింహకవి 1650 ప్రాంతములవాఁడనవచ్చునని తోఁచుచున్నది. ఇది సిద్ధాంతము కాదు.

---

(?) "గజపతులచేత" నని వాడుక. కంసాలికరణీకములఁ దీయించి ద్విజుల కిచ్చె నని కథ.

ఈ నరసింహకవి వ్రాసిన రెండుశతకములును దశకవిభాగము నొందియున్నవి. ఆ వివరము లున్నపద్యములు కొన్ని యుదాహరించెదను.

## మన్నారుకృష్ణశతకము.

సీ॥ వరదేవకీగర్భ వారిధిద్విజరాజ ద్విజరాజ గమనావతీర్ణభువన
వసుదేవకంస సేవాతమఃపద్మాప్త, పద్మాప్త చేటీతపస్సపర్య
కృతయశోదాకుచక్షీర పానాదర నాదరహాస్యానుమోదచిత్త
వర్ధితనంద గోవత్సనాభీర నాభీరణద్ధ్రిహిణపరిసంగ
యాపదుద్ధార ననుబ్రోవు సాపరాధి, రాధికా గోపన్యపవధూరత్నజార
చారుతర మందహాస పోలూరివాస, వారి తామితకృష్ణ మన్నారుకృష్ణ!

(దాససంగదశకము.)

సీ॥ సతత భక్షిత మఘూహుతి సరసోన్నంబు
సన్నంబుగాఁ దినసరణి మెసవ
సర్వవేదాకృతి శర్కరపలుకులు
పలుకులు గడుముద్దు గులుకు బలుక
పాణ్యంతరనుగత పాదపల్లవముల
లవముల గతివీధి లఘువులెత్త
శ్రుతిరవాకర్ణనశ్రుతివల్ల వార్తల
వార్తల సార్థకవ్యక్తి వినఁగ
నేర్చుకొను టద్భుతముగాదె నీవు మంద
మందచర్యల పాక్షికృతు మాట్కి మెలఁగి
చారుతర మందహాస పోలూరివాస!
వారి తామితకృష్ణ మన్నారుకృష్ణ! 36.

సీ॥ శ్రీ రుక్మిణీరహఃక్రీడాకళాసత్య। సత్యభామా మనోజలజమిత్ర!
మిత్రవిందాధఃామృత పానచాతుర్య । తుర్య కాళిందీనదీ పరిసంగ!
సంగమనిపుణ లక్షణ లక్షణాధీన । ధీనయనాగ్నజితీపరిసాద!

సాదరసల్లాప జాంబవతీలోల। లోల! దృగ్భదార్తిముదాలవాల!
వాల ఖిల్యాది మునిసంస్తవ ప్రభావ। భావమున నెంతు నిను విష్ణుప్రచారు
చారుతర మందహాస! పోలూరివాస! వారితామితకృష్ణ మన్నారుకృష్ణా! 1

(స్తుతిదశకము.)

సీ॥ పర్యంక్-లో నిడుకొని పలుమారు జోకొట్టి
జోకొట్టి ప్రణుకుచు జోలవాడు
పోరుఁ బెట్టిన భుజంబునఁ జేర్చి చిచ్చోచ్చి
చిచ్చోచ్చి యని వేర్భు చిచ్చిగొట్టు
హాయిరే యనుచు నుయ్యాలనుంచి లాలించి
లాలించి మెల్లమెల్లనఁ గదల్చు
బూచి వచ్చెనటంచు బుసవెట్టి బెదరించి
బెదరించి మోఁగాళ్లుఁ బెట్టియూఁచు
నిన్ను నిన్నివిధంబుల నిద్రఁబుచ్చి
బుచ్చి శిశువంచు తల్లి పాలిచ్చు లేసి
చారుతర మందహాస! పోలూరివాస!
వారితామిత కృష్ణ! మన్నారుకృష్ణ! 25.

(పిత్రమాత్రదశకము.)

సీ. అన్నరామను మాటలాడఁగఁ బోవలెఁ
బోవలె వాటింక పొసగదోయి
తల్లులఁ గని కొట్టఁదలఁతురు మనముల
మనముల కోపంబు మానరెపుడు
వెన్నదొంగిలితెత్తు వినుమనకిరువుర
కిరువురధోదరం బేదినంబు
నాటల కధికుల మయ్య యీమందలో
మందలోలాత్మడింభకులకన్న
ననుచు నమ్మించి సకల గుణాభిరాము
రాముఁ దోడ్కొని రాజమార్గంబుఁ జొరపె ॥చా॥ 138

(బాలదశకము)

సీ. దొరకొడుకై యుండి దొంగిలనేటికే
నేటికే వలులమే నీకు మేలు
పూనియే మెడలేము వానికోర్కులమేలు
కులమేలు వానికీ గుణము గలదె
రట్టుఁజేయఁగ నందఱము కానివారమా
వారమారడిఁ జేయవలెనె యెపుడు
కలచిహవ్యముల నెంగిలిఁజేయఁ బాడియె
పాడియే మర్యాద పరిబలు నింక

ననుచు వ్రేతలుఁదెలుప నీయంబవారి
వారివారించు నేరని వాఁడవరుచు
చారుతర మంతహాస! పోలూరువాస!
వారితామితకృష్ణ! మన్నారు కృష్ణ! 48

(చోరదశకము.

జారదశకము, గోపాలదశకము, దుష్టనిగ్రహదశకము, శిష్టపరిపాలనదశకము, అవతారదశకము నని విభాగము లున్నవి.

సీ. దాతృత్వమునకు శాంతము సంకరిమించిన
మించిన పైడివాసించినట్లు
చదివించు గురువుప్రాశనమివ్వఁ గలిగినఁ
గలిగిన నేయిపా లర్గలిసినట్లు
పతిభక్తి సౌందర్యవతికిచేకూరిన
కూరిన మణి సానదీరినట్లు
సుగుణంబు వ్యవహారశూరునింపొందిన,
పొందిన పవిజోడు బూనినట్లు

నీదుభజనంబునకు మనోనియతి యమర
యమరతతులకు సంతానమబ్బినట్లు

చారుతరమందహాస! పోలూరివాస!
వారితామిత కృష్ణ! మన్నారుకృష్ణ! 109

(నీతిదశకము)

సీ. సురిచిరాపస్తంబసూత్ర విపాశ్జ్ఞుఁడై । ప్రాజ్ఞుఁడై శ్రీవైడిపాటి కులజుఁ
డై శరమర్షణ యతిగోత్రి ధర్మ్మఁడై । ధర్మ్మఁడై నూన్యత తపము పెంపు
గనిన లక్ష్మీపతి కలఘునాఘునునకు । ఘునునకు సుతుఁడ వేంకటనృసింహా
నామధేయుఁడ భవన్నర్తనాచరితంబు । చరితంబు నొకసీస శతకకృతినిఁ
జెప్పి యర్పించితి సుధీ విశేష దాని । దానివిని నన్నుఁగైకొను దైవరాయ
చారుతరమందహాస! పోలూరివాస! వారితామితకృష్ణ! మన్నారుకృష్ణ!

## రామచంద్రశతకము.

శా. శ్రీసీతాహృదయాబ్జభాస్కరదరారిప్రస్ఫురద్బాణ బా
ణాసోపేత లసచ్చతుష్కర శరీరాశిష్ట గోదారుణో
చ్ఛ్వాసప్రోల్లలదంబు శీకర నిజస్థానైక భద్రాద్రియు
గ్దాసశ్రీకర నన్నుఁ గైకొను ముపేంద్రా! రామచంద్రా! హరీ! I

ఇందు స్తుతిదశకము మొదలగు విషయములు విభాగించి వ్రాసెను.

మ. క్షితి నేకాదశసంఖ్యచే దశకముల్ జెన్నొంద మాణిక్యవ
ర్ణితతింగూర్చినహారపంక్తి గతిగీర్వాణాంగ్ని శబ్దంబులన్
శతకగ్రంథమొనర్చి నీకొసఁగెదన్ సర్వేశయస్మత్కృ వి
ధ్వంతపస్సిద్ధికి నన్నుఁ గైకొను ముపేంద్రా! రామచంద్రా! హరీ! 15.

మ. సుగుణాత్ముండయి వైడిపాటికుల దక్షుండై మనుపోక్తి నా
దుగురుండై శరమర్షణాఖ్యముని గోత్రుండై యజుర్వేది నా
దగు లక్ష్మీపతిసత్కవీంద్రునకుఁ బుత్రజ్యేష్ఠుఁడన్ నావశం
బగు నక్లేంచితి నిన్ను వేంకటనృసింహాఖ్యుండ నీవాఁడ భ
ద్రగిరీంద్రస్థిత నన్నుఁ గైకొను ముపేంద్రా! రామచంద్రా! హరీ! 111.

మ. స్తుతికావ్యోన్నతి, దాససంగతి, మనోవర్తిత్వ సంసారప
ద్ధతి, మాయాకృతి, తత్త్వసంతతి, యభేదఖ్యాతి దీనావన
స్థితి సర్వేశ, దశావతారనుతి, కించిన్నీతి నానొప్పు న
ద్భుతరీతిం గృతిరుద్ర సంఖ్యదశకంబుల్ సమ్మతిం దానినా
యతకారుణ్యత నన్ను గైకొను ముపేంద్రా! రామచంద్రా హరీ!112

(స్తుతిదశకము, వాక్కోన్నతిదశకము, దాససంగతి, మనోవృత్తి, సంసారదశకములు, అభేద, దీనత్రాణ, అవతార, నీతి, దశకములనిపేళ్ళు.)

మ. కృపణుంగొల్చెదువాఁడె కష్టి, శరణార్థింబ్రోచుధర్మిష్టి, కా
నిపనుల్ గోరిమి తుష్టి, యేలినవిభున్ నిందించు పాపిష్టి, తు
చ్ఛపు చాపల్యములందె నష్టి, వెసనేచ్ఛల్ బాయు సద్గోష్ఠి, నో
తపనీయాంశుక నన్నుఁగైకొను ముపేంద్రా! రామచంద్రా! హరీ!

మ. భవదుద్యద్ధతమూర్తులఁ జొరని యప్రత్యక్షతా కార్యముల్
భువిగావింపనొ రాక్షసీవ్రితఫలంబుందత్వరోన్మత్త దా
నవులంగాల్వనొ బుద్ధరూపమును బూణత్వంబుసాధించి యి
య్యవనింబొల్చుట నన్నుఁగైకొను ముపేంద్రా! రామచంద్రా! హరీ!98.

# అయ్యలరాజు నారాయణకవి

ఇతఁడు హంసవింశతి ప్రాయుటవలనఁ గవులచరిత్రి మునందునాఁడు. ఈతఁడు తన గ్రంథములలోఁ దనవంశవర్ణనము నొనర్చుకొనియునాఁడు. ఈతఁడు వ్రాసిన గ్రంథములు హంసవింశతికథలు గల యైదాశ్వాసములపద్యకావ్యము, దశావతారకథాసంగ్రహ మను మూఁడాశ్వాసములగ్రంథము, ఆంజనేయకందపద్యశతకము ననునవి మూఁడని తెలియుచున్నది. ఈతఁడు నెల్లూరిమండలము నందలి కొచ్చర్లకోటతాలూకా గోరుగుంతలపాడుగ్రామవాసి యని తెలియుచున్నది. కావునఁనే గోరుగుంతలపాడును "నఖగర్త పుర" మని గీర్వాణీకరించి చెళ్ళపిళ్ళ నరసకవి కడియము గ్రామమును గంకణపుర మొనరించిన సంగతి స్మృతికిఁ దెచ్చుచున్నాఁడు. "నఖగర్తపురాంజనేయ నతజనగేయా" అని శతకమకుటను. "గోరుగుంతలపాటియాంజనేయా" యనుటకు బదులుగ వ్రాసినదేకాని మఱియొకటిగాదు.

దశావతారకథాసంగ్రహమునందుఁ దనతండ్రినిఁ గూర్చి యిట్లు వర్ణించెను.

సీ॥ కౌండిన్యసద్గోత్ర కల్వకంబగుపర్వ
తప్రెగ్గ డెవ్వాని తాత తాత

కవిచకోరనిశాకర యశస్సుధరదయ్య
లావణాత్యుఁడెవ్వాని యబ్బకబ్బ
కుకవితాక్షుదర్శిదుకుద్దాలసముఁడు
భాస్కరమంత్రి యెవ్వానిఁ గన్నతండ్రి
హంసవింశతి పరిబంధాకల్పనారాయ
ణాఖ్యుడా నే నే మహాత్ముసుతుఁడ

గీ॥ నట్టి యయ్యలరాజాన్వయంబురాశి
భగణహ్యానాథుఁగొండమాంబాసనాథు
నిఖిల కకుబంతరాళనిర్ణిద్రకీర్తి
మజ్జనకు నూరపామాత్య మదిఁ దలంతు.

హంసవింశతిలో నిట్లుఁ్రవాసెను:—

ఉ॥ అయ్యలరాజు తిప్పసచివాగ్రణి బర్వతరాజు రామభ
ద్రయ్యను, భాస్కరాగ్రణి ప్రధానవరుండగుకొండధీరువిన్
జయ్యనఁదిమ్మయప్రభుని సత్కవితారచనాధ్యులైన మా
యయ్యలరాజవంశజుల నాదికవీంద్రుల సన్నుతించెదన్.

అయ్యలరాజు త్రిపురాంతకుని విషయమై వెనుక వ్రాయుచు కాస్యపగోత్రజులైన రామభద్రకవికిని, కౌండిన్య గోత్రజుఁడైన నారాయణకవికిని సంబంధమెట్లని సందేహించితిమి. ప్రైగ్రంథము లన్నియుఁ జదివి వంశవృక్షము వ్రాయనీ విధముగ సరిపెట్టుకొనుట కించుక వీలు కనఁబడుచున్నది. పండితులు చర్చించెదరుగాక!

(1) అయ్యలరాజు అయ్యలయ్య (క్రీ॥ శ॥ 1470.)

(2) త్రిపురాంతకుఁడు
(క్రీ॥ శ॥ 1500)
ఒంటిమెట్ట రఘువీరశతకకర్త.

(3) అక్కయ్య (1530)

(4) రామభద్రుఁడు (1550)
(రామాభ్యుదయ గ్రంథకర్త.)

(5) పిన యకక్కయ్య
(ఇతఁడు రామభద్రుని కెన్నవతరమువాఁడో
తెలియదు.)
(క్రీ॥ శ॥ 1769.)
(7) అయ్యలయ్య

(9) పర్వతన్న (1500 క్రీ॥ శ॥)
కౌండిన్యగోత్రజుఁడు.

తెలియదు (1530 క్రీ॥ శ॥)

అయ్యలయ్య (క్రీ॥ శ॥ 1560)

భాస్కర (క్రీ॥ శ॥ 1600)

సూరప (కొండమ) (క్రీ॥ శ॥ 1630)

నారాయణామాత్య (క్రీ॥ శ॥ 1600)
(హంసవింశతి.)

(6) నాగయ్య

(8) భాస్కర
(7-8 రెట్టసుతశాస్త్రకర్తలు)

పై లెక్కప్రకారము క్రీ॥శ॥ 1660 సంవత్సరము నారాయణామాత్యుని కాలము కావలసియున్నను, 1769 లో నున్న రెట్టమతకవులఁ బొగడె ననుకవిచరిత్రవాక్యము బాధించుచున్నది. తన తాత భాస్కరుఁడని వర్ణించెను. మనమెఱుఁగని కొండ తిమ్మధీవరులఁ బేర్కొనెను. కావున నా పైకవులు రెట్టమతకవులు కాఁజాలరు. ఈయూహ సత్యమైనచో నీ

నారాయణామాత్యుఁడు క్రీ॥ శ॥ 1660 ప్రాంతములవాఁడు కావలసియుండును. నా యూహచే సకలనీతికథాసంగ్రహము నందలి గద్యయందలి "కాశ్యప" యనునది పొరబాటై యుండును. ప్రభుత్వమువారి ప్రాచ్యలిఖితాగారమున రామభద్రుఁడుకూడఁ గౌండిన్యగోత్రమువాఁడని యొకచోట వ్రాసియుండిరి. కాని యందే "కాశ్యప" కూడనున్నది. ఈ పొరపాటుగద్యగోత్రము (నాయూహప్రకారము) కాక, రామభద్రునిది కాశ్యపగోత్రమే యైనచో బర్వతన్న కాని, తరువాతవారుకాని కౌండిన్యగోత్రజులకు దత్తు వెడలియుండి రేమో? అయ్యలరాజువా రను నింటిపేరు రామభద్రునికిఁ గాని, త్రిపురాంతకునికిఁగాని యున్నట్లు ప్రాచీననిదర్శనములు లేవు. లక్షణగ్రంథములలో "పుత్తేటి వా" రని యున్నది. కావునఁ బుత్తేటివారిది కౌండిన్యగోత్రమునై యుండునేమో? ఇవి యూహలు. ఇతని శతకము దొరకలేదు.

—:o:—

## కంచర్ల గోపన్న

భద్రాచలరామదాసనియు, బందిఖానారామదాసనియుఁ బిలువఁబడుచుండుభగవద్భక్తుఁడే! ఈతని చరిత్రము రామదాసుచరిత్ర మనుపేర నాంధ్రలోకమునం దంతటను ప్రచారములో నున్నది. ఈతఁడు వ్రాసినకీర్తనలు పాడునట్టి

వట్టివర్ణనములదాసరులు నెమలికుంచెలతోడను, ఇత్తడిచిలు
కల సెమ్మెలతోడను, నడుమునబిగించిన పట్టుబట్టలతోడను
నృత్యముచేయుచుఁ బాటలుపాడుచుఁ దీర్థములలోను, పల్లె
టూళ్ళలోను బ్రత్యక్ష మగుచుండురు.

ఈతఁడు బ్రాహ్మణుఁడు, ఆత్రేయసగోత్రుఁడువాఁడు. కంచెర్ల లింగన్నమంత్రికిని, కామమాంబకును బుత్రుఁ డని రామదాసుచరిత్రమువలనఁ దెలియుచున్నది. ఈతఁడు వ్రాసిన దాశరథీశత కాంతమునఁ దనగోత్రనామము లీక్రిందివిధముగ వివరించియున్నాఁడు.

ఊ. అల్లన లింగమంత్రిసుతుఁ డత్రిజగోత్రజుఁ డాదిశాఖ కం
చెర్లకులోద్భవుం డనఁబర్గిసిద్ధుఁడనై భవదంకితంబుగా
నెల్లకవుల్ నుతింప రచియించితి గోపకవీందుర్రిడన్ జగ
ద్వల్లభ నీకు దాసుఁడను దాశరథీ! కరుణాపయోనిధీ॥ 103

ఈతఁ డాదిశాఖకుఁ జెందినవాఁడ నని చెప్పుకొని నాఁడు. ఆది శాఖ యనఁగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులలో బ్రాహ్మణుఁడ నని చెప్పుకొనెనా? ఆదివేద మగు ఋగ్వేది నని చెప్పుకొని యుండునా? కంచెర్లవారిలో జ్యేష్ఠ శాఖకు జెందితి నని చెప్పుకొనెనా? అనునవి సందేహములు. ఆదిశాఖ యనఁగాఁ బ్రథమశాఖ యని మరికొంద ఱను చున్నారు.*

---

* (1) R.H.D. Prasadarow garu. (2) మ. గురుబ్రహ్మ శర్మగారు, నరసారావుపేట (3) నల్లజర్ల సాంబశివరావుగారు, పెదబ్రహ్మ దేవము, చామర్లకోట పోస్టు. వీరు మువ్వురును గోపన్న యాదిశాఖవాఁ డని నాపేర జాబులు వ్రాసిరి.

సంగతిసందర్భములనుబట్టి యీతఁడు ప్రథమశాఖనాఁడనుటయే సమంజసముగాఁ గన్పట్టునుగాని యీ యూహకుఁ బ్రతిబంధకములు కొన్ని క్రిందఁ జూపుచున్నాఁను.

(1) "ఆదిశాఖ" శబ్దము కులపరముగాఁ గవి వాఁడిన యెడలనది ''శాఖి'' యనికాని, ''శాఖియుఁడ'' ననికాని కవి వ్రాయవలసియుండె నని కొందఱు వ్రాసిరి. వ్యాకరణముచే నిరూపము సాధితము గానియెడలఁ గవి "ఆదిశాఖి" యనియే వ్రాసియుండె ననుకొందము. కావున నిది యంత బలమైన ప్రతిబంధకము కానేరదు.

(2) ఈతఁడు తన మతమును గుఱించి యీవిధముగ వ్రాసియుండెను.

ఉ. పట్టితి భట్టకార్యగురుపాదము లిమ్మెయి నూర్ధ్వపుండ్రముల్
బెట్టితి మంత్రిరాజ మొడిఁబెట్టిత నయ్యమకింకరాళికిన్
గట్టితి బొమ్మ మీచరణకంజములందుఁ దలంపు వెట్టి పోఁ
దట్టితిఁ బాపపుంజముల దాశరథీ! 102

ఉ. ఆర్యుల కెల్లమ్రొక్కి వినతాంగుడనై రఘునాథభట్టకా
చార్యుల కంజ లెత్తి కవిసత్తముల న్వినుతించి కార్యసా
కర్యమెలర్ప నొక్కశతకం బొనగూర్చి రచింతు నేఁడు తా
త్పర్యమునన్ గ్రహింపు మిది దాశరథీ! 6

ఈ పై రెండుపద్యములవలనను గోపనకవి రఘునాథభట్టకాచార్యులశిష్యుఁడై వైష్ణవమతము స్వీకరించి "ఊర్ధ్వపుండ్రాదుల" ధరించువాఁడని తెలియుచున్నది. ప్రథమశాఖా

బ్రాహ్మణులలో నియోగు లున్నారుకాని వైష్ణవమత ప్ర
విష్టు లున్నారా? ఉండినయెడల వా ర్ధూర్ధ్వపుండ్రములు
ధరించెదరా? అట్టివా రెచ్చట నున్నారు? అను విషయములు
తేలవలసియుండెను. ప్రథమశాఖలో వైష్ణవు లున్నా రని
తెలియుచున్నందున నెచ్చటనైన నున్నా రనియే స్థిరపరచి
చూతము.

(3) ఈతఁ డొక్కఁడన్న మాదన్నల మేనల్లుఁ డని రామదాసుచరిత్రము చెప్పుచున్నది. అక్కఁన్న మాదన్న లార్వేలనియోగు లనియు, ఋగ్వేదు లనియు, వారియింటి పేరు పింగళి వారనియు, వారి వంశీకులగు పింగళివారును, *సిద్దలూరివారును నిప్పటికి నున్నా రనియు, వారికి గోల కొండ వేపారులతో సంబంధ బాంధవ్యము లున్న వనియు ససాక్ష్యముగఁ దెలియచున్నది. అట్టియెడ గోపన్న వారి మేనల్లుఁ డెట్లగును? గోలకొండ వేపారులకును, ఋగ్వేదు లకును సంబంధము లున్నను, ప్రథమశాఖివారితోఁ గలవా? గోపన్న ప్రథమశాఖివాఁ డైనప్పు డాతనిమేనమామలు ఋగ్వేదులు కావచ్చునా? ఉత్తరసర్కారుల లోనిబ్రాహ్మ ణసంఘము నందలికట్టుబొట్లకు, నైజాము లోని కట్టుబొట్లు కును, చాలభేదము లుండుటవలన నక్కడసంగతు లెఱిఁగియు న్నవారిది చర్చింపవలసియున్నది. ఈ విషయమై పత్రికలలో ప్రాసినప్పు డనేక ప్రత్యుత్తరములు వచ్చినవి.

---

*See Local Records. (Mackenji)

(4) కంచెర్ల శరభనకవి తన యధ్యాత్మరామాయణ కృత్యాదిని తాను శైవగురుశిష్యుఁడ ననియు, ఆపస్తంబ సూత్రుఁడ ననియు, మంత్రికులమువాఁడ ననియు వివరించు చుఁ దనశాఖవా రీ క్రిందితావుల నున్నట్లు చెప్పినాఁడు. (ఓ. శై. గ్రాంథప్రతి. ఆంధ్రపత్రిక – దుందుభి, ఆపా బ౬ చూడుఁడు.)

గీ. కొండపల్లినిఁ గొందఱు గొల్లపూడిఁ గొంద
ఱుండిరి తంజాపురందు* గొంద ఱిలమి
వసియించి పరిబలిరి చెలువు మిగుల
మీఱి కంచెర్ల వంశంబువారు ధరణి॥

కొండపల్లి యందలి కంచెర్లవారు మా శాఖవా రని మనకంటె బూర్వుఁడు గ్రాసిన యీ పైపద్యము కాదనుటకుఁ దగిన లిఖితాధారమును దాము రామదాసువంశమున కే చెందుదు మని వాదించు గ్రధమశాఖకంచెర్లవారు కనఁబఱుపవలసి యుందురు. అంతవఱకు మనము ద్వితీయశాఖవారికిని, గోల కొండవేపార్లకును సంబంధ మున్నమాట నిశ్చయమైనచో రామదాసు వ్రాసినప్రకార మతఁ డాదిశాఖవాఁ డనియు, పింగళివారిదౌహిత్రుఁడు కావచ్చు ననియు నమ్మవచ్చును. లేదా యక్కన్న మాదన్నలు సోదరులు కారనియు, నెవ్వ రోవచ్చి యింట భుజించుచుండువాఁ డనియు, వానిని సోదరా యని యక్కన్నయు, బావగా రని యక్కన్నభార్యయుఁ

---

* తంజాపూరులో గ్రింథాక్షరముల రామదాసు కీర్తనలున్న ప్రతులు దొరకుట కిదియే కారణమా?

బిలుచుచుండునా రనియు, భార్యబందుగుఁడని భర్త, భర్త బందుగుఁడని భార్యయు నమ్మ్మచుండి రనియుఁ గలవార్త నిశ్చయ మైనచో, నక్కన్నగా రాక్వేలనియోగియు, మాదన్నగారు ప్రధమశాఖనాఁడనియు, మాదన్నయక్క కామమ్మను లింగనమంత్రి కిచ్చిరనియు, రామదాసు మాదన్నమే నల్లుఁడై యుండఁబోలు ననియుఁగూడ మన మనుమానింపవచ్చును. రామదా సేశాఖాబ్రాహ్మణుఁడనునది యిప్పటి కింకను సునిశ్చితము కాలేదు. పైవివరములు చదివినపాఠకులే యూహించి చర్చించెదరుగాక! కొంద అక్కన్నమాదన్నలు మహారాష్ట్రులందురుకాని యది సత్యముకాదు. ఆంధ్రులనే కులు మహారాష్ట్రమునకు వలసపోయి "కాశీనాథత్రయంబక తిలంగు" (Telang) అనఁగా తెలుఁగువాఁడ నని తెలియుటకు వ్రాసికొనునట్లే, శివాజీసేనానాయకుఁడగు "మోరేపంతుపింగళే"కూడ "పింగళిమారయ్యపంతు" లై యుండవలెను. ఇది యత్యూహ మైనఁగావచ్చునుకాని, యక్కన్న మాదన్నలుమాత్రము మహారాష్ట్రులు కారు. ఏమనఁగా? ఇంటిపేరునుబట్టి తెలుఁగువారిని స్పష్టముగ నిరూపింపవచ్చును.

(1) ద్రావిడులు:—వీరి కింటిపేరు లేదు. పుట్టినయూరు తంజావూరు. తండ్రిపేరు కృష్ణయ రు. రెండునుగలిపి "తం. కృ. ఆరుముగమయ్యరు" అని పేరుపెట్టుకొందురు. గ్రామపిత్రునామములు పొడియక్షరములు. ప్రతివ్యక్తికి నీపొడియక్షరములు మారుచుండును.

(2) మహారాష్ట్రులు:—వీరి కింటిపేరు చివరవచ్చును. "బాల-గంగాధర-తిలకు." మనము "తిలకు, తిలకు" అనుచుం దుముకాని యది కుటుంబనామము. తిలకుతండ్రి తిలకు; తిల కుకొడుకు తిలకు. కావున తిలకును దలిదండ్రులు స్నేహితులు పిలుచుపేరు "బాల"; "గంగాధర" యనునది తండ్రిపేరు 'తిలకు' యింటిపేరువంటిది చివర వచ్చును.

(3) వంగీయులు:—సురేంద్రనాథ్ బెనర్జీ. ఇచ్చట "బెనర్జీ" యింటిపేరువంటిది.

(4) ఆంగ్లేయులు :— Thomas Munro ఇచ్చట "మనో్రో" యింటిపేరు వంటిది.

ఇట్లే తక్కినవారికిఁగలవు. ఇంటిపేరునకుఁ బ్రాముఖ్య మిచ్చి మొదట వ్రాసికొనువా రొక్కయాంధ్రులే! కావున నింటిపే రున్న తావునుబట్టికూడ మనము "ఆంధ్రేతరు" లై నది కానిది నిర్ణయించుకొనఁగలము. నేఁటివ్రాతలు కావు. ఏనుఁగు వెదలక్ష్మణకవి తన తుల్యామహాత్మ్యము కృత్యాదిని కృతిపతివంశవర్ణనమునం దీ కిందిపద్యమును వ్రాసినాఁడు. ఇందు పింగళిమాదన్న యని యింటిపేరు ముందున్నది.

సీ. సుల్తనబ్దులుహసన్ । తోణీశ్వరునిచేత
మాటిమాటికి బహుమానమందె
మటియును బింగళి । మాదన్న భానుజీ
మంత్రజ్ఞు వలన సమ్మాన మొందె

అక్కన్న మొదలైన । యట్టి పెద్దలచేత
మేలు భూషణములు మెప్పులందె
పరులపకారులకు దు । పకారముకా గడిపుర్గ
ములఁ గొట్టి వారిచేఁ బూజ లందె
గీ. పీఠికాపురి కిమ్మూరు । బిక్కవోలు
తునియుఁ గొట్టగాము మొల్లేరు । ఘనత నేలె
వత్సవయ తిమ్మభూపాల । వరునిసుతుఁడు
రాజమాత్యుఁడె రాయప । రాజశౌరి ॥

వత్సవాయి తిమ్మరాజుగారిపుత్రుఁడైన రాయజగపతి రాజుగారినిగూర్చి క్రీ. శ. (1607—1649) కవి వ్రాసినది పై పద్యము.* (63 పుట పెద్దాపురసంస్థానచరిత్రవిమర్శనము.)

ఇప్పుడైన అక్కన్న మాదన్న లాంధ్ర్రి లని యంగీకరించెదరని నైజాము పింగళవారినిఁ గూడ జూపెదను.

రామదాసుచరిత్రమునం దీతనికథ యున్నది. అది సంగ్రహముగ నిట వివరించెదను.

"గోల్కొండరాజ్యమును దానీషా పాలించుచుండెను. అతనికి

క. ఎన్నఁగ తానీషాకు న।కన్నయ్య మాదన్న యనఁగ నవనిసురవరుల్
అన్నయుఁ దమ్ముఁడు గడు సం । పన్నులు మంత్రులును నీతిపాలితు లరయన్ ॥

వ. వారికి మేనల్లుఁడు.

తోహరా. శ్రీమించిన నెలకొండపల్లెలో శిష్టజనులు పొగడఁగనూ
కామాంబకు గోపన్న జనించెను గమలాక్షుని వరమునఁనూ

---

* ఈ పై పద్యము నెటిఁగియు శ్రీ బ్రహ్మయపంతులుగారు వ్రాసినది సరిగాలేదు. వారికి రామదాసు వేఱని, గోపరాజు రామప్ర్రిధాని వేఱని తెలియదు.

ఆత్రేయసగోత్రంబున కంచె ర్లాంధ్రార్యుల వంశమునన్
పుత్రుఁడగుచు లింగనమంత్రికిఁ దాఁ బుట్టెను గోపన్ననూ॥

క. భూసురవరుఁడు నియోగియు । భాసుర కంచెర్లకులజ భవ్యయశుండున్ ॥
వాసవపతి వంశజచర । ణాసక్తుఁడు గోపన యన వర్ణన కెక్కున్ ॥

ఇతఁడు చిన్నతనములో బాలరామాయణము చదివి నప్పటి నుండియు రామభక్తుఁడై చరించుచుండెను. ఎల్ల ప్పుడు నింట భజన చేయుచుండెను. కొన్నిదినములకు వివా హితుఁడై కాపురము చేయుచుండ కబీరుదా సను భగవద్భ క్తుఁడు వచ్చి గోపన్నను జూచి యాతని భక్తికి సంతసించి యాతనికిఁ దారకమంత్ర ముపదేశించి చనియెను. అదిమొ దలు గోపన్న తారకమంత్రము దొరికినదని మఱింతభక్తితో దినములఁ బుచ్చుచుండెను. కొంతకాలమునకు విజ్ఞానము గలిగి యరిషడ్వర్గముల విడనాడి, సద్గతికై యొకపుత్తునిఁ బడసి, తన కున్న దంతయు దాసుల కిచ్చివేసి కట్టుబట్టతో కమలాపతిని భజించుచుండ బందుగులు గోపన్న యాస్తినం తయుఁ గోల్పోయె నని దుఃఖించుచుండిరి. అంతట నాతఁడు బందుగుల పోరు బడలేక మేనమామల కడకు హైదరాబాదు పోఁగా వా రాతనికి భద్రాచలం తాలూకా తహశీల్దారుపని వేయించిరి. గోపన్న భద్రాచలము చేరి రైతులఁ గన్నబిడ్డ లవలెఁ జూచుచుఁ బన్నులు వసూలుచేసి వచ్చిన ధన మెల్ల రామకైంకర్యము చేయుచుండెను. ఒకనాఁ డొక గొప్ప సం తర్పణము చేయుచుండ రామదాసు పుత్రుఁడు గంజిగుం

టలోఁ బడిపోయెను. రామదాసుభార్య బిడ్డను దీసి, మరణిం చెనని చెప్పిన విప్రసంతర్పణ మాగిపోవు నని యొక మూలఁ గూర్చుండి, భోజనములు ముగిసిన పిమ్మట భర్తతోఁ జెప్పెను. అప్పుడు రామదాసు "రామా! తండ్రీ! నేను రామకార్యత త్పరుఁడనై యుండ నా కీ కష్టము తెచ్చుట న్యాయమా?" యని విలపింప భగవంతున కనుగ్రహము కలిగి బిడ్డఁడు జీవిం చెను. అప్పటినుండి రామదాసు మహిమలు దేశ మెల్లడలఁ బ్రాకిపోవుచుండెను. గోలకొండకు ధనము పోవుట లేదు, రామదాసుచర్య తానీషాకుఁ దెలిసి యాతనిఁ జెఱసాలలోఁ బెట్టించి పండ్రెండుసంవత్సరములు బాధించెను. రామదాసు తా నా ధనము దుర్వినియోగము చేయలే దనియు, భగవం తుని కర్పించితి ననియు, నాతఁడే వచ్చి రక్షించు ననియుఁ దన్ను భటు లెన్నికష్టములు పెట్టినను విశ్వాసముతో నుం డెను. తుదకు విసిగి విషముఁ ద్రావఁబోవ శ్రీరామచంద్రుఁడు తానీషాకుఁ బ్రత్యక్షమై, రామదాసు వ్యయపెట్టిన సొమ్ము చెల్లించి, బంచిఖానానుండి రామదాసును విడిపించెను. గోపన్న తిరిగి భద్రాచలము వచ్చి రాముని సేవించి సాయు జ్యము నందెను."

ఈతఁడు పూర్వజన్మమున రామచిలుక నొకదానినిఁ బెంచి పంజరములో 12 యేండ్లు బంధించినందున నీ జన్మలో నీ ప్రతిఫలము కలిగె నని వ్రాసిరి.

ఈతఁ డీపవిత్రజీవితమునందే — ముఖ్యముగఁ జెఱసాలయందే యనేకభక్తికీర్తనలు పాడుచుండెను. అవియే యిప్పటికిని నిలిచియున్నవి.

రామదాసీ కీర్తనలును, దాశరథీశతకమునే గాక యింకఁ గొన్ని గ్రంథము లంతకుఁ బూర్వము వ్రాసి నరకృతు లిచ్చి విసిగిన ట్లీక్రింది పద్యమువలన నూహింప వీలగుచున్నది.

ఊ. మసఁగొని రేఁగుబండ్లకును మౌక్తికముల్ వెలపోసినట్లు దు
ర్వ్యాసనముఁ జెంది కావ్యము దురాత్మ్మల కిచ్చితి మోస మయ్యె నా
రసనకుఁ బూతవృత్తి సుకరంబుగఁ జేకురునట్లు వాక్సుధారసములు చిల్కఁ
బద్యముఖరంగమునందు నటింపవయ్య సంతసమును జెంది భద్రగిరి
దాశరథీ॥ 7

ఇతఁడు రామదాసుచరిత్రములోఁ జెప్పిన ట్లుక్కన్న మాదన్నల మేనల్లుఁడే యైనచో నీతఁడు తానీషాకాలమునాఁ డగుచున్నాఁడు. (క్రీ॥ శ॥ 1674–1687) ఈతని చరిత్రము సుప్రసిద్ధమైనదగుటఁ గొన్ని పద్యములు కీర్తనలును శైలికిఁ జూపి విడిచెదను. రామదాసుచరిత్రమునందు (1) మానసబోధశతకము (2) భావనారాయణశతకము (3) జానకీపతిశతకము (4) దాశరథీశతకము (5) ఆర్తరక్షామణీశతకము మొదలగు శతకములలోని పద్యము లుదాహరించియున్నారు. భావనారాయణశతకము, ఆర్తరక్షామణిశతకము లెప్పటివో, యెవరివో తెలియదు. ఇందు భావనారాయణశతకములోని దని

యుదాహరించిన "కరినేలిందిహళక్కి" యను పద్యము దేవకీనందనశతకమునందు మకుటము మారి కనఁబడు చున్నది.

మ. కరి నేలింది హళక్కి దౌ్రపదికిఁ గోక ల్మెచ్చి యిచ్చింది ద
బ్బర కాకాసురునిం గటాక్షమునఁ జేపట్టిం దబద్ధం బహో
శరణన్నన్ బగవాని తమ్మునికి రాజ్యం బిచ్చుటల్ గల్ల యి
త్తరి నన్నేలిన నిక్క మీకథ లనంతా భావనారాయణా॥

రామదాసు చరిత్రము 63 పుట

## దేవకీనందనశతకమునఁ దుదిపాదము

"త్తరి నన్నేలిన నిక్క మీకథలు కృష్ణా దేవకీనందనా"

దేవకీనందన శతకము 100.

ఎవ్వరుదొంగలో తెలియదు. భావనారాయణశత కము దొరికి నప్పుడు సత్యము తేలవచ్చును.

## రామదాసు కీర్తనలు.

### బిలహరి – ఆది.

ఎవరు దూషించిన నేమి - మెచ్చి - ఎవరు భూషించిన నేమి
అవగుణంబులు మాన్పి యూర్చేరా తీర్చేరా ॥
నవనీతచోరుఁడు నారాయణుఁ డుండ ॥ఎ॥

(1) పిమ్మట లాడిన నేమి । మంచి। ప్రియములు బల్కిన నేమి।
కొమ్మరో రమ్మని కోరికె లొసఁగెడి
సమ్మతి నాపాలి సర్వేశ్వరుఁ డుండ ॥ఎ॥

(2) వాసి పంతము మాకేల । వట్టి। వాదులతోడ పోరేల
దూషించేవారితో పలు మారు పొందేల
కాచి రక్షించేటిఘనుఁడు । రాముఁ డుండ ॥ఎ॥

(3) అపరాధము లెంచేవారు ।మాకు । ఉపకారులై యున్నారు
విపరీతచరితలు విసుచు నెల్లప్పుడు
కపటనాటకధారి కను పెట్టియుండఁగ ॥నెవ॥

(4) వాసివన్నెలు సల్పఁగలము ।మా। వాసనలను భ్రమయఁగలము
వాసిగ భద్రాది వాసుఁడై నిరతము
భాసురముగ రామ దాసుఁడై యుండఁగ ॥ఎ॥

## ఆనందభైరవి—రూపకము

పలుకే బంగార మాయెనా । కోదండపాణి ।ప।
పలుకే బంగారమాయె । పిలిచిన పలుక వేమి
కలలో నీ నామస్మరణ । మరువా చక్రి—ని తండ్రి ।ప।
ఇరువుగ నిసుకలోనఁ । బొరలిన వుడుతభక్తి కి
కరుణించి బ్రోచితివని । నెరనమ్మితి నిన్ను తండ్రి ।ప।
ఎంత వేడిన నీకు । సుంతైన దయరాదు
పంతము సేయఁగ నే । నెంతవాఁడను తండ్రి ।ప।
శరణాగతత్రాణ । బిరుదాంకుఁడవు గా వా
కరుణించు భద్రాచల । వరరామదాసపోషక ।ప।

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

దాశరథీశతకముకూడ దశకవిభాగము నొందినట్లే తోఁచును. చూడుఁడు. మొదటిపదిపద్యములును గేవల నామములు. ఇది కవి "నామదశక" మని వ్రాసియుండఁ బోలును.

చ. కనకవిశాలచేల! భవకాననిశాతకుఠార ! థీర! స
జ్జన పరిపాలశీల! దివిజస్తుత సద్గుణకాండ! కాండ సం
జనిత పరాక్రమక్రమ విశారద శారదకంద కుంద చం
దన ఘనసార! సారయశ దాశరథీ కరుణాపయోనిధీ!. 10

ఈ క్రింది పద్యము ముకుందమాల లోని శ్లోకమును స్మరణకిఁ దెచ్చుచున్నది.

శ్లో. కృష్ణ త్వదీయపదపఙ్కజపఞ్జరాన్త
మద్యైవమే విశతు మానసరాజహంసః
ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః
కణ్ఠావరోధనవిధౌ స్మరణం కుతస్తే.

ఉ. ముప్పున కాలకింకరులు ముంగిట వచ్చినవేళ రోగముల్
దెప్పరమైనచోఁ గఫము కుత్తుక నిండినవేళ బాంధవు
ల్దప్పినవేళ మీస్మరణ గల్గునొ గల్గదొ నాఁటి కిప్పుడే
తప్పకజేతు మీభజన దాశరథీ కరుణాపయోనిధీ! 16

ఉ. చక్కఁర మాని వేమువఁ దినఁజాలినికైవడి మానవాధముల్।
పెక్కుఁరు బక్కదైవముల వేమరుగొల్చెద రట్లుగాదయా
మొక్కినఁ గొల్చినన్ మొక్కవలె మోక్షము మొసంగిన నీవ యీవలెఁ
దక్కినమాట లేమిటికి దాశరథీ! కరుణాపయోనిధీ! 21

ఉ. భండనభీము డార్తజనబాంధవుఁ డుజ్జ్వలబాణతూణ కో
దండ కళాప్రచండ భుజతాండవకీర్తికి రామమూర్తికిన్
రెండవసాటి దైవమిఁక లేడనుచున్ గడగట్టి భేరికా
డాండ డడాండ డాండ నినదంబు లజాండము నిండ మత్త వే
దండము నెక్కి చాటెదను దాశరథీ! కరుణాపయోనిధీ! 34

ఉ॥ పండితరక్షకుం డఖిలపాపవిమోచనుఁ డబ్జసంభవా
ఖండలపూజితుండు దశకంఠవిలుంఠన చండకాండ కో
దండకలాప్రవీణుఁ డనుతావకకీర్తివధూటి కిత్తుఁ బూ
దండలు గాఁగ నాకవిత దాశరథీ! కరుణాపయోనిధీ! 15

ఇందలి 50 వ పద్యము ధూర్జటిశతకము 82 వ పద్యమును; 89 వ పద్యము నారాయణశతకమునందలి 10 వ పద్యమును;

45 వ పద్యము ఒంటిమెట్ల రఘువీరశతకమునందలి 88 వ పద్యమును; 27 వ పద్యము శివతత్త్వసారమునందలి 118 వ పద్యమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్నవి.

ఇటీవల నాకుఁజేరిన జాబులవలన నీతనిబంధుగుల మని చెప్పుకొనువారు ప్రథమశాఖలు పెదకంచెర్ల గ్రామములో నున్నఁదునను, ప్రథమశాఖ కవు లగు రావూరి సంజీవకవి మొదలగువారు తమకులము చెప్పవలసినచోట్ల "ఆదిశాఖ" వారమని వ్రాసికొనినంచునను, భావిపరిశోధకు లింతకంటెఁ బ్రబలాధారములఁ జూపువఱకు, నీతఁడు స్పష్టముగఁ దనశత కమునందు వ్రాసికొన్న "ఆదిశాఖ" పదమువలనను, రామ దాసుచరిత్రము నందలి "ఆంధ్రార్యులశాఖ" వాఁ డనుమా టవలనను మన మీతఁడు ప్రథమశాఖవాఁ డనియే నమ్మ్రట మంచిదని తోఁచుచున్నది. ఆర్యులు ప్రథమశాఖలలో నొక విభాగమువారు రామదాసుచరిత్రమువలన నీతఁడు ప్రథమ శాఖ, ఆర్య, విభాగము నొందిన నియోగి యని తెలియుచు న్నది. ఇతఁ డప్పా డక్కన్నమాదన్నల మేనల్లుఁ డెట్లగు నని ప్రశ్నవచ్చును. ప్రథమశాఖలకు, ఋగ్వేదులకు సంబంధ మొం ధవ్యము లున్న వనికాని, ఆ సంబంధము రామదాసు చరిత్ర కారునికల్పన మనికాని యనుకొనవలయును. మేనల్లుఁడు బం దిఖానాలో నున్నప్పుడు, సర్వస్వతంత్రులగు మేనమామ లయిన అక్కన్న మాదన్నలు (సంబంధమే సత్యమైనచో)

భగవత్ కైంకర్య మొనర్చిన రామదాసును పంక్రెండేండ్లు బంధిఖానాలో నుండ నిచ్చెదరా? తా మాధన మిచ్చికాని, తానీషాను "క్షమించి తమమేనల్లుని విడువుఁ" డని కోరికాని సహాయము చేసియుండరా? కావున నిది విచారణ మొందవ లసియున్నది.

రామదాసు, అక్కన్నమాదన్నల మేనల్లుఁ డనుటకు రామదాసు చరిత్రమున నిట్లున్నది.

ఒక రామదాసుచరిత్రమునం దీతఁడు నైజాముప్రాంత ముల నేలకొండపల్లివాసుఁ డని వ్రాసినారు.

"తొహరా. నవాబుతానిసాతక్తు జేరి యానగర మేలుచుండ
మక్కువగు దివాను లాతనికి మాన్యులు బహుసజ్జనులు
అక్కన మాదన్నయు నని యిద్దఱు సన్నుతమ్మ లతిప్రియులు"

క. అనఘుల శాస్త్రవిధిజ్ఞుల । ననురక్తుల బిత్రపితామహాకీర్తిమున వ
చ్చినవిప్రుల మంత్రిలగా । నొనరించెను గార్యసంపయోగముకొఱకున్.

తానీషా గోలొ్కండపట్టణము రాజధానిగా నేలు చుండెను. అం దనేక గ్రామములు కలవు. కొన్ని గ్రామ ముల కొక తక్డీ లేక తాలూకా యని పేరు. అందు భద్రా చలముతక్డీ యొకటి.

"తొహరా. ఈతక్డీలోఁ జేరిన గ్రామము నేలకొండపలి యందు
ఖ్యాతిగ లింగనమంత్రివసించెను గాపురముగ నందు
లింగనమంత్రి వివాహం బయ్యెను మంగళవతి కామాంబన్"

ఇందువలన గోపన్నకవి తల్లి కామాంబ యనియుఁ దండ్రి లింగన్న యనియు స్పష్టముగఁ దెలియుచున్నది. ఇతఁ డకృత్రిమమాదన్న గార్ల మేనల్లుఁడైన ట్లీ క్రిందివాక్యములు చెప్పుచున్నవి.

"తొహరా. చని చూచిరి గోల్కొండలక్కరున చయ్యన మంత్రుల గృహము
కనుగొని యిట్లని పల్కెను గోపన కావలివారలతోను.

గీ. నేలకొండపల్లె నివసించియుండుట । కరుణగలుగు తల్లి కామమ యగు
నమరఁ దండ్రి లింగనార్యుఁ డటందురు । నాదు పేరు గోపన యని యంద్రు

క. మామలు మంత్రులు నాకు । న్నేమచ్చిక జూడఁగోరి యిటవచ్చితి మా
మామల కెటిగింపుండ । వేమరు ననువేడనిటకు వెసవచ్చి తనన్."

అని కావలివాఁడు మంత్రులతోఁ జెప్పఁగా "రాజ్యంగ విషయ మంతనములనున్న" మంత్రి లీ మాటలు విని

"తొహరా. తెప్పున లేచియు నెదురుగవచ్చిరి యప్పసుతుని జూడ
అప్పుడపరిమిత సంతోషంబునఁ గప్పినమోహముతోడ
వందనముల చేసిన తమ యల్లు నవార్యమైన కృపతోడన్
సుందరాంగరమ్మని యక్కువ నరుదందఁ జేర్చి వగతోడన్."

పిమ్మట నామంత్రి లంతవఱకే చనిపోయిన తమ తోఁబుట్టువు మరణమున కీ విధముగ విచారించిరఁట!

"మ. ధనధాన్యంబులు సర్వసంపదలు నిత్యంబై రమాలోలుఁ డి
చ్చిన భోగింపక సర్వము న్విడిచి సంశీలాత్మ వయ్యు న్మము
న్నఘు నదుఃఖంబున నుంచి నీవరగితే కామమ్మ యేమమ్మ నీ
తనయుం జూడవు మమ్మ్మ్రబోవ విది యేధర్మంబుగా నెంచితో
జనయిత్రీ సమతోడు బాసితిగదే సంపూర్ణచంద్రాననా!"

గోపన్న చెరనుండి బయటికిరాక మరణించినట్లు జిల్లామాన్యులలో నున్నట్లు శ్రీ బ్రహ్మయ్యపంతులువారు సెలవిచ్చిరి. అట్టివారి కీ క్రిందిశాసనమును దానిపై నభిప్రాయము వ్రాసిన శ్రీ గురుబ్రహ్మశర్మగారివాక్యములును సందేహనివృత్తి నీయఁగల వని యాభాగము లుదాహరించుచున్నాను.

## (1) శాసనము.

"స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౫౭౮ అగు వేటి వర్తమాన వ్యవహారిక చాంద్రమాన నందన నామసంవత్సర చైత్ర శుద్ధ లు భానువారం శ్రీభద్రాచల సీతారామచంద్ర మహాప్రభువువారి సన్నిధిని — శ్రీరామదాసుగారు శ్రీతానీషాగారి యనుమతి వెంబడిని జరిగించిన దేవబ్రాహ్మణ వృత్తులు, శ్రీవారి సన్నిధిని జరిగే వుత్సవ పరికరణములు వ్రాసియున్న శాసనం—ధంసా పరిపంచములో శ్రీవారు పోల వరం వలస వేంచేసినప్పుడు ఒక దుర్మార్గుడు శాసనం చెక్కి వేసినందున సర్వజనులకు తెలిసి సంతోషించేటందుకు లేకపోగా, ఆ దుర్మార్గుడు పుత్రమిత్ర కళత్రాదులతోటి నశించిపోయినాడు. తదనంతరము శాలివాహన శకవర్షంబులు అగునేటి ౧౭౯౮ నందననామసంవత్సర చైత్ర శుద్ధ ఇందువారము భద్రగిరివరద రామదాసు అనే రామదాసుహంశమున జన్మించిన భక్తుడు కాంచీనగరమునుండి శ్రీభద్రాద్రికి వచ్చి తనకు తన భార్యకు గల సకల ఆభరణములు, ధనము శ్రీవారికి అర్పణజేసి, ఆయన తల్లియైన రంగమ్మ యనే మహాభాగ్యవతి యనుమతివెంబడి ఆత్మకుటుంబముతోడ హరిదాసులై స్త్రీలు సమ్మార్జన కైంకర్యమున్నూ, పురుషులు భోజనము మొదలైన సేవాదులున్నూ, జరిగిస్తూయుండగా శ్రీవారు నాసరుద్దౌలావారి నవాబుగిరిలో చందులాలా అనే భగవదంశ సంభూతుడికి స్వప్నమందున దర్శనం కృపజేసి వరద రామదాసు రామదాసు గారి హంశయనిన్ని, హసనాబాదు పరగణా శ్రీవారి మోహరుతోటి వరద రామదాసు దస్కతు

తోటి అమలు జరిగించవలసినదనిన్ని, అదివఱకు దుర్మార్గులు పరిపంచ పరిపాలన చేయుటచేతను దేవబ్రాహ్మణవృత్తులు నిరాటంకముగ జరుగుట లేనందున అవి విమర్శముగా జరిగించవలసినదనిన్ని ఆజ్ఞ యిచ్చినందున చందులాలా అనే భగవదంశ సంభూతుండు అతిభక్తియుక్తుడై భగవదాజ్ఞపరికారము దేవబ్రాహ్మణ అగ్రహారాలు, వృత్తులు, రుసుములు, నజర్లు మొదలయినవిగాక అమానిగ్రామములు ౫౫౫, దవబస్తాలు ౯౦ నాయరున్ను శివాయబాపతుల తోకూడ ౭౦ డెబ్బదియొక్కవెయ్యి చెలామణిరూపాయలు హసనాబాదు పరగణాకం యేర్పఱచి అందులకుగా ౩౭ వేలు సర్కారుకు నగదు చెల్లించేలాగునన్ను, ౧౦౦ జనం సిబ్బందితోపు శ్రీవారి సన్నిధిలో పయివారికుండేలాగునన్ను, శ్రీవారికి ౫౦౦ వేల రూపాయలు ప్రతిసంవత్సరం జీతాలు యిచ్చేలాగునన్ను ౧౦౫౦౦ శ్రీవారి కైంకర్యమాక్రింద జరిగే టట్లుగాను ౧౭౫౦౦ సాదరుసిబ్బంది దరబారు వ్యయం నిమిత్తంగాను నిర్ణయముచేసి అమలు వరద రామదాసు పరంచేసినారు. గనుక భగవదనుగ్రహపాత్రుడైన రాజా తూము లక్ష్మి నరసింహదాసున్ను, వరదరామదాసున్ను, శ్రీవారి ప్రేరణ వెంబడి హసనాబాదుపరగణాలో నుండే దేవబ్రాహ్మణవృత్తులు, అగ్రహారములు విమర్శించి సర్వదుంబాలా జరుగగలందులకు యేర్పాటుచేసిన వివరము.—

## (2) లేఖ

"ఆర్యవర్యా! నమస్కారములు. నర్సారావుపేట.
2—8—22.

ఈ శాసనము భద్రాద్రిలో రాముల కోవెలకు దక్షిణదిశను నిలువు రాళ్ళనూద చెక్కబడియున్నది. దీనిని 80—90 యేండ్లక్రిందట చెక్కించినట్లు కనుపడుచున్నది. ఇందు వదలినభాగమంతయు అగ్రహారములు, వృత్తులు వుత్సవాదులు మొదలైనవి కలది. అనవసరమని వ్రాయలేదు. రామదాసుగారు ప్రథమమున వేయించిన శాసనము నెవరో చెక్కవేయగా ఆసంగతులు తెలియుటకై తిరిగి వేయించినట్లు వ్రాయబడినది. ఇందువలన రామదాసుగారు ఖైదులోనే మృతినొందక తిరిగి వచ్చి స్వామిని సేవించినట్లు చరిత్రలో వ్రాయబడినకీతినే కనుపట్టును. అక్కన్న మాదన్నలను ఔరంగజీబు

A. D. 1685—29 అక్టోబరున చంపించెనని ఎపిగ్రఫి జీ. ఓ. లను వగయి రాలను బట్టి కనుపడును. ఈ శాసనకాలము 1574 or A. D. 1652 దీని దాని మధ్య 33 యేండ్లు వ్యత్యయముగలదు. పూర్వము రామదాసుగారు వేయించిన శిలాశాసనము కూడా ఆలయమందు పడియున్నది. కాని అది దృగగోచరము. ఈ శాసనములో ೧೫೪೮ నందన అని కనుపట్టుచున్నది. దీనిని అచ్చు వేయించి అచ్చుచున్నవారు ೧೫೭೮ అని వ్రాసిరి. రెండవది నందనకు సరిపోవుచున్నది. చెక్కడములో "೭ బదులు ೫" వలె చెక్కియుండును. అచ్చు వేసినవారు రామావధుల రామశాస్త్రి, పొడిచేటి సీతారామానుజాచార్యులుగారు. భద్రాచలం. కిమ్మతు 0—1—0. వారు వేయించిన అచ్చుకాపీలో చాలా తప్పులు కలవు. నేను రాతితో సరిచూచి నా కాపి నవరించుకున్నాను.

(Sd) మద్దాల గురుబ్రహ్మశర్మ."

ఇట్లీతనిచరిత్రము ముగించినపిమ్మట గుంటూరుజిల్లా నినుకొండ తాలూకా పెదకంచర్ల, పిచ్చికలపాలెం, యేనుఁగుపాలెం వగైరా గ్రామములనుండి రామదాసు తమపూర్వీకుడని కాణ్వశాఖీయు లగు 18గురు కంచెర్లవారు వ్రాళ్ళుచేసి ప్రమాణపత్రిక నొకదానినిఁ బంపిరి. అందు రామదాసు ప్రధమశాఖవాఁడని వారి యభిప్రాయముగా వ్రాసిరి.

ఇదినఁకే యీతనిచరిత్ర మధిక మగుట నింతతో ముగించుచున్నాను. రామభక్తిలో నీతఁడాంధ్రులకుఁ జైతన్యునివంటివాఁడు.

---

# గద్దె రామలింగకవి

ఇతఁడు భీమవరముతాలూకాలోని బొండాడ గ్రామ వాసిగాఁ గనఁబడుచున్నాఁడు. పరమేశ్వరభక్తుఁడైన గద్దె పంచాక్షరి యను సాధ్వికిని, ఆగమవేత్త యగు నాగయ్య కును బుత్రుఁడు. తండ్రి మరణానంతరమే కవి యీ చోడ లింగశతకము వ్రాసెను. ఈ శతకమునకుఁ బరనాదిగజాంకుశ మని నామాంతర ముంచెను. ఇందు సమస్త దేవతలు, దశావ తారములు, మొదలగువా రందఱు శివునిఁ బూజించినట్లు నిదర్శనములు వృత్తములుగా వ్రాసి చోడలింగని కంకితము చేసి యున్నాఁడు. కృష్ణామండలము నందలి ఎర్రగూడెము తాలూకా ముఖ్యనగరమగు కోపూరు (గోపాదక్షేత్రము) నం దొక చోడలింగము కలదు. చోళుఁడు స్థాపించిన లింగము చోడలింగమయి యుండును. కణ్వుఁడు, అగస్త్యుఁడు, సీత, బౌద్ధావతారము, స్థాపించిన లింగములు క్రమముగా కణ్వ లింగము, అగస్త్యలింగము, సీతలింగము, బౌద్ధలింగము నైనవి. కణ్వాగస్త్యలింగములపై వేర్వేఱుకవులు వ్రాసిన శతకములుకూడఁ గలవు.

ఈతఁడు తనశతకములో 14 వ పద్యమున బొండాడవా సుఁడ ననియు, 15వ పద్యమునఁ దలితండ్రినామములను వివరించెను.

ఊ. దక్షుతజంగమార్చన విధానము నూది పురాతనక్రియల్
యీక్షితిలోనఁ జేసి పరమేశ్వరసేవకులైన గద్దె పం
చాక్షరి పుణ్యసాధ్వి పిరియుఁ డాగమవేత్తగు నాగభక్తుఁ డ
మ్మోక్షనివాసి నిత్యునకుఁ బుత్రుఁడు రామయలింగ మైనవాఁ
డక్షయకావ్యపుష్ప మహిమార్పణ చేసెను (?)చోడలింగమా. 15

ఇతఁడు (2)వ పద్యమునందు "నా గురుఁడగు సిద్ధరామ శివుఁ గొల్చి రచించెద" ననియు (3)వ పద్యమున "ముమ్మిడి సిద్ధరామగురుమూర్తి వీవని శంభులింగ నే నమ్మికతోడ నీదుచరణంబులపై నుతిసేయఁబూనితిన్" అనియు గురువర్ణన మొనరించెను. ఈ సిద్ధరాముఁడు ప్రాచీనశివభక్తుఁడో మఱి యొకఁడో తెలియదు. గురువును శివరూపముగాఁ జెప్పుటచే నీతఁడు సరిగ సిద్ధరామునికాలమువాఁడు కానక్కఱలేదు. శైవులు గురువులు మరణించిన నాలుగైదువందల యేండ్లకుఁ బూర్వులైనవారినిఁ గూడ గురువు లని భావించి వర్ణించుట కలదు. కొన్నిపద్యములఁ జూపెదను. ఇతఁడు "పదుగురాడుమాట పాటియగు" మొదలగు ప్రసిద్ధవాక్యముల రచించియున్నాఁడు. కొన్నిశ్రుతివాక్యము లున్నవి. శ్రీపతి, పండితమల్లి కార్జున, కరికాలుఁడు, మొదలగు ప్రసిద్ధశైవుల వర్ణించియున్నాఁడు. ఇతఁడు నా జన్మస్థానమగు తణుకు తాలూకా "సిద్ధాంతము గ్రామము"నం దున్న సీతలింగేశ్వరుని, తణుకు తాలూకాలోఁ బారుచున్న "గోస్తనది"ని గూడఁ బ్రశంసించుటచే నీతఁడు భీమవరము తాలూకా "బొండాడ"వాసి

యగుట సత్యమే కావచ్చును. ఈ సీతలింగము మా గ్రామ
ములో నున్నది.*

(ఓరియింటల్ లైబ్రరీ చూడుడు.)

ఉ. కంతుహరుండు సేతువునఁ గల్గను గౌతమితీరమందు సి
ద్ధాంతపురంబులోన నిను దైవమటంచును సీత దామనో
భ్యంతరవీధిఁ గొల్చె మనసారను మీఘనపాదపద్మముల్
వింతఁగ సీతలింగ మన విశ్వములోపల చోడలింగమా. 115

చ. ఎడపక మిమ్మఁ గొల్చినను నీప్సితవస్తువు లెల్ల నిచ్చు పు
ణ్యుఁడవని సప్తకోటిమును లూప్పగ గోస్తనితీరమున్ మదీ
బుడమిని దక్షవాటికను పొల్పుగఁ గొల్చిరి మీపదాం(బుజా)
ల్వీడువక సప్తకోటి శివలింగ మటంచును చోడ॥ 138

ఉ. శ్రీ కరకంఠ దేవ సరసీరుహసంభవ పూజితాంఘ్రి నే
లోకహితంబుగాను మదిలోపల నీపదపద్మయుగ్మముల్
శ్రీకరమైన కార్యఘనశీతల మీన భజింతు నెప్పుడున్
జేకొని సిద్ధరామ గురుశేఖరుఁ డంచును చోడలింగమా. 1

"నాగురుఁడగు సిద్ధరామ శివు గొల్చి రచించెద" 2

"ముమ్మడి సిద్ధరామగురుమూర్తివి నీవని శంభులింగ నే
నమ్మికతోడ నీదుచరణంబులపై నుతిసేయఁబూనితిన్." 3

ఉ. జంగమపాదతీర్థ ఘనసాగరమగ్నుఁడు లింగమూర్తి త
జ్జంగమ మంచు గొల్చుచును సంగయదేవుని శిష్యరత్నమై
జంగమకోరికల్ నొసఁగు సమ్మతితో బసవేశమూర్తి నా
లింగమటంచు గొల్చి కృతి లీలరచించెద చోడలింగమా. 4

---

* తణుకు తాలూకా సిద్ధాంతము గ్రామము వసిష్ఠ (గోదావరీశాఖ)
యొడ్డున నున్నది. అచ్చటి సీతలింగము చాలప్రాచీనమైనది. సిద్ధాంతము
కైఫియతు. (13-2-26)

చ. వరుస పురాతనయ్యలను వర్ణనఁజేసి కవిత్వసిద్ధికిన్
దురితవిదూరుఁడైన కవి దుష్టవిరోధి యసుంగమించి నా
శరణుఁడు వీర శైవుఁడగు జంగమతీర్థప్రసాదభోగి పా
ల్కురికి ఘనుండు సోమగురు గొల్చి రచించెద చోడలింగమా. 5

ఊ. పంచముఖుండు దైవ మని పాటిగ నందుకుఁ బ్రత్యయంబు చూ
పించెద నంచు వైష్ణవులుఁ బేరొక్కని చూడ మహాద్భుతంబుగా
సంచితమైన కాశిపురి శంభుపదాబ్జము విష్ణుఫాలమం
దుంచిన పండితేశ్వరుని యొప్పుగ మెచ్చిన చోడలింగమా. 10

ఊ. వరుసను విన్నవింతు పరవాదిగజాంకుశ మంచు కావ్య మి
ద్ధరను బ్రసిద్ధిగాను నిరంతంబును ముక్తికి మూలమైన సు
స్థిరముగ వేదశాస్త్రములు చెప్పినపద్ధతి నాంధ్రభాష నే
వరకృతిగాను సత్కవుల వర్ణనఁజేసెద చోడలింగమా. 18

"పదుగురిమాటపాటియు" అని సామెత నడుమ శ్రుతివాక్యములు కలవు.19

ఊ. శ్రీపతి బౌద్ధవేషమును జేకొని పుట్టు నిరంతరంబు వా
ణీపతి సేవితుండ నిను నెమ్మది భక్తిమహత్వరూఢిచే
పాపిగ బౌద్ధలింగ మని పర్వతమందుననిల్చి కొల్చి దే
వా పరిశుద్ధయోగ మునివంద్య శరణ్యము చోడలింగమా. 111

ఊ. కోరిక లేమి నొల్ల నినుఁగొల్చిన భక్తుల బంటు బంటుగాఁ
జేరి నిరంతరంబు నిజసేవ యొనర్పఁగఁ జేసినాతలన్
శ్రీరమణీయహస్త సరసీరుహ మేర్పడ నుంచి పోవు మా
కోరిక లింతె చాలు ఘనగోపతివాహన చోడలింగమా! 150

బొండాడవాసుఁడగు "బంధుర రామలింగపుత్ర నిర చిత నగరేశశతకము" మఱియొకటి కూడఁ గనఁబడుచున్నది. సిద్ధరామలింగున కంకితము. ఇది బహుశః పై రామలింగకవి పుత్రినిశతక మై యుండును.

క. పిఱియభక్తులనుచు వైశ్యులు । పిఱియమునఁ బూజింప మీరు ప్రత్యక్షుఁడై
జయమైన వరమునిచ్చితి । నయమున బొండాడనున్న నగరేశశివా! 112
(11-3-14 ఓ. కై.)

---

# శ్రీ గి రి వి రూ పా క్షు ఁ డు

ఈతఁడు కాళహస్తిలింగశతక మను సీసపద్యశతక మును ప్రాసియుండెను. ఇది ప్రౌనుదొరగారికాలమునండే ముదిర్పఁబడుటయేగాక రమారమి 200 సంవత్సరముల క్రితమే వ్రాసిన తాళపత్రిప్రతులు దొరుకుచున్నవి. ఇతఁ డెప్పటివాఁడో సరిగఁ దెలియదు. కాని చాలప్రాచీనుఁడై యుండవచ్చును. కాళహస్తీశ్వరునిపై (1) ధూర్జటి "శ్రీకాళ హస్తీశ్వరా!" అను మకుటము గల శతకము, (2) బాణాల వీరశరభేంద్రుని "సాంబశివా! మహాప్రభో" యను మకుటము గల శతకము (3) "శ్రీకాళహస్తిలింగ" యను మకుటము గల యీ శతకమును (4) బొడ్డపాటి కొండయ తిరుకాళ హస్తిలింగశతకమును ప్రాచీనములు కనఁబడుచున్నవి. ఈతని శతకమునందు వేమన్న పోలిక లున్నవి. కొన్నిపద్యములు వేణుగోపాల, నరసింహ, కుక్కుటేశ్వరశతకములఁ బోలి యున్నవి. ఉత్తమాధమమధ్యమక్రియలగుణముల వివరించెను. ఈతఁడు వీరశైవాచారము నుగ్గడించెను. శివభక్తి మంచి

దనెను. విష్ణువుపేరు తలపెట్టక పోలేదు. బమ్మెర పోతన్న పోలిక లున్న పద్యము లున్నవి. శైలి చాలమంచిది. ప్రతి పద్యమును రసవంతముగ నున్నది. కవిత హృద్యమైనది. "కులము గోదావరి కూలఁచేయు" నను సామెత వాడినం దున నీతఁడు గోదావరి కృష్ణ మండలములవాఁడు కావచ్చును. ఇది సిద్ధాంతము కాదు, సందేహము. ఈతని కాలము సరిగఁ దెలియదు. వ్రాఁతప్రతులనుబట్టి క్రీ॥ శ॥ 1700 కుఁ బూర్వుఁడు కావచ్చును. ముద్రితశతకములలో సీతని పేరున్న కడపటిపద్యము లేదు. *ఇటీవలఁ గనఁబడినందున నీశతకకర్త పేరు మనకుఁ దెలియుచున్నది. ఆపద్య మిది:—

సీ. శంకర త్రైలోక్యశంకర యోంకార కేశవప్రియ వియత్కోశవేష 1
భూతేశ నిఖిల వి 2 భూతేశ గౌరీశ యఖిలసమగ్రాగ్ర యనుపమాగ్ర 3
పురవైరిసన్నుత గిరివైరి మదనారి కూలి దయాశాలి సుపర్శీల
దేవపల్లవ 4 వామదేవ మహాదేవ పావన శ్రీగిరి పాపవిభుని.

గీ. యాత్మజాతుండ విరూపాక్షాహ్వాయుండ
చెలఁగి చెప్పితి నైకొమ్ము సీసశతము
ప్రణుతభవభంగ! మానిహృత్పద్మభృంగ!
అమితభవభంగ శ్రీకాళహస్తిలింగ!

---

* బ్రౌను దొరగారు ముద్రించిన ప్రతిలో 100 వ దగు నీపద్యము సంపూర్ణముగ లేదు. కొన్ని మార్పులున్నవి. వారి పండితు లది దిద్దినుం దురు.— వ్రాఁతయచ్చు ప్రతి చూడుఁడు. "భండనారాతిరామ కోదండ రామ" పద్యములతో ముద్రించిరి.

(1) నేయభువనగేయ; (2) సంభూతేశ; (3) యఖిలసమదోగ్ర మాయనుపమార్ధ; (4) వల్లభ; 13-7-7 పరికారము పాఠభేదములు వ్రాసితిని.

ఈ పద్యము (అడయూరు 32 g-9) ప్రతిలోను; (2) పాఁచ్యలిఖితాగారము (15-7-7) లోను; (3) పాఁచ్యలిఖితాగారము (11-2-26) లోను; మూఁడు ప్రతులలోఁ గనఁబడు చున్నందున నీ శతకకర్త శ్రీగిరి పాపరాజుకొడుకగు విరూపాక్షుఁ డగుట సుస్పష్ట మగుచున్నది.

శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## కాళహస్తిలింగ శతకము.

సీ. ధనవంతుఁడై యుక్తదానహీనుండైన
నరునివర్తనఁజూచి నగును ధనము
తనయునిఁ బ్రేమతోఁ దండ్రిముద్దాడంగఁ
జూచినవ్వును జారసుదతి మదిని
అవని న్యాయదియని యనిశంబు గర్వించు
ధారుణీపతిఁజూచి ధరణి నగును
వెన్నిచ్చి రణరంగ విముఖుఁడై చనువాని
నలి మృత్యు వెంతయు నవ్వుఁగాన
లోభితనమున నిందకు లోనుగాక
మెలఁగనేర్చిన నరునకుఁ గలుగుశుభము
ప్రణుతధవళాంగ! మానిహృత్పద్మభృంగ!
అమితభవభంగ! శ్రీకాళహస్తిలింగ!. 6

సీ. తనయుపైఁగలభక్తి తల్లిదండ్రులమీఁదఁ
గలుగనేర దదేమి కారణంబొ?.
ఇంతిపైఁ గల ప్రేమ యిష్టదైవముమీఁద
లేదు నరుల కెట్టి లిఖితఫలమొ?
ధనముపైఁగల బాళి ధర్మమార్గములందుఁ
దలఁపఁగూడ దదెట్టి దైవఫలమొ?

తనపాణిములమాడ్కి ధరణిజీవుల నెల్లఁ
గలయచూడ రదేమి కర్మఫలమొ?
సరసిజాసనుఁ డీ రీతి సర్వాజనుల
మోహజలరాశిలో సదా మునుఁగఁజేయు
ప్రణుత ధవళాంగ! మానిహృత్పద్మభృంగ!
అమితభవభంగ! శ్రీకాళహస్తిలింగ! 8

సీ. కొంతకాలము తల్లి కుక్షిలోఁబండమై
మలమూత్రముల యందు మగ్గియుండు
జనియించి యొకకొన్ని సంవత్సరంబులు
బాలుఁడై యవివేక లీలనుండు
మదనభూతముసోకి మఱికొన్నిదినములు
సతులతో రతికేళి సల్పుచుండు
పుత్రోషణంబునఁ బొరి పొరి కొన్నాళ్ళు
కడలేనిభ్రాంతిచేఁ గడుమునింగి
వార్ధకంబునఁ గడుడస్సి వడఁకుచుండు
నిట్లు విహరించునరుఁడు మి మ్మెట్లు తెలియు
ప్రణుతధవళాంగ! మానిహృత్పద్మభృంగ!
అమితభవభంగ! శ్రీకాళహస్తిలింగ! 14

సీ॥ సర్వసర్వం సహాచక్రమేలిన హరి
శ్చంద్ర భూవిభుఁగూడి చనదు వసుధ
చోరవిగ్రహ దురాచారవారితుఁడైన
పురుకుత్సుతోఁగూడి పోదు సేన
శత్రిదానవలోక సంహారుఁడైనట్టి
రాముతోఁబో దొక రత్నమైన
నీతిధర్మజ్ఞాన నిపుణుఁడై యిలనేలు
ధర్మజుతోఁ గొంత ధనమువోదు
తానుఁజేసిన ధర్మంబు తగిలివెంట
పయనమైవచ్చుఁ దక్కువి పనికిరావు

ప్రణుతభవళాంగ! మానిహృత్పద్మభృంగ!
అమితభవభంగ! శ్రీకాళహస్తిలింగ! 15

సీ॥ వెన్నిచ్చి రణరంగవిముఖుఁడై చనువాని
నిర్విణ్ణుఁడై మోల నిలుచువాని
భ్రమసి కైదువుచేతఁ బట్టకుండెడివానిఁ
జెట్టెక్కి భయమునఁ జిక్కువాని
పాదలిన భీతిమై పుట్ట యొక్కినవాని
సుక్కుజలంబులోఁ జిక్కువాని,
క్రిందుగా శవములక్రింద దాఁగినవాని
సుర్విపైఁ బ్రిణమిల్లి యున్నవాని
భయమువారించి రక్షింపఁ బాడిగాక
చంపఁజెల్లదు శూరులు సమరమునను
ప్రణుతభవళాంగ! మానిహృత్పద్మభృంగ!
అమితభవభంగ! శ్రీకాళహస్తిలింగ! 26

సీ॥ బలవంతుఁడై వైరి బలముల సాధించి
గడిదుర్గములనెల్ల ఘనుల నునిచి
జారతస్కర దురాచారుల శిక్షించి
మహి గుట్రుపన్నీల మట్టుపఱచి
ఘోటక భటవీర కుంజరంబులఁ గూల్చి
బలిమి నానాఁటికి ప్రబలఁజేసి
మున్ను చేసిన ధర్మముల వృద్ధిఁబొందించి
వేదసాదలనెల్ల నాదరించి
జగతిఁ బాలించు నుత్తమక్షత్రియుండు
విపులవిఖ్యాతకీర్తిచే వెలయుదిశల
ప్రణుతభవళాంగ! మాని హృత్పద్మభృంగ!
అమితభవభంగ! శ్రీకాళహస్తిలింగ! 28

---

3లో

# కాకునూరి అప్పకవి

ఇతఁడు వైదికబ్రాహ్మణుఁడు. క్రీ॥ శ॥ 1660 ప్రాంతమున నున్నవాఁడు. ఈతని గ్రంథ మొక రాజకవి వ్రాసిన లాక్షణికగ్రంథమునకుఁ బ్రతి యని శ్రీమానవల్లి రామకృష్ణ కవిగారు ప్రథమసంవత్సరాదిసంచిక యందు వ్రాసియున్నారు. శా॥ శ॥ 1578 మన్మథనామసంవత్సరమునఁ గృష్ణాష్టమినాఁడు ప్రక్రియాకౌముది యను నన్నయభట్టీయమును కామెపల్లెదేవాలయములో భగవదాజ్ఞనుఁ బురస్కరించుకొని వ్యాఖ్యాన మొనరింప సంకల్పించెను. ఇతఁ డాపస్తంబసూత్రుఁడు. ఇతఁడు రచియించిన గ్రంథములు ఆపస్తంబశాఖోక్తషట్కర్మపద్ధతిఖండనిబంధనము, కాలశాలార్ణవ మను జ్యోతిషగ్రంథము, అనంతవ్రతకల్పము, కవికల్పక మను లక్షణగ్రంథము, సాధ్వీజనధర్మ మను ద్విపదకావ్యము, అంబికావాద మను యక్షగానము మొదలగునవి. ఇవిగాక "శ్రీనగాధీశ శతకము"నుఁగూడ వ్రాసెను. ఇవి సీసపద్యములు, శ్లేషాలంకారయుతములు, నిందాస్తుతి భావగర్భితములు. ఈతని లక్షణము తరువాత కవులకుఁ బఠనీయగ్రంథమై ప్రబంధకర్తలస్వాతంత్ర్యమునకు సువర్ణ శృంఖలమైపోయినది. ఇతని శతక మిప్పుడు దొఱకుటలేదు. కావున శైలికిఁ బద్యము లీయలేకపోయితిని. అప్పకవీయము తప్ప యితని యితరగ్రంథము లేవియుఁ జిక్కుటలేదు.

---

# శతక కవుల చరిత్రము

## తృతీయ భాగము

ಶ್ರೀ ಕ್ಷೇ ಧ ರ್ಮ ಸ್ಥ ಳ

ಶ್ರೀ ಧ ರ್ಮ ಸ್ಥ ಳ ಗ್ರಂ ಥ ಮ ಾ ಲ ಿ ಕ ೆ

ಸಂ:

శ్రీరస్తు

# శతక కవుల చరిత్రము

## తృతీయ భాగము

(క్రీ॥ శ॥ 1700—1800)

---

## కూచిమంచి తిమ్మకవి

ఈతఁడు రసికజనమనోభిరామము, నీలాసుందరీపరిణయము, సర్వావరమాహాత్మ్యము, భళ్లాణరాజచరిత్రము, రుక్మిణీపరిణయము, శివలీలావిలాసము మున్నగు ప్రబంధములును, సర్వలక్షణసారసంగ్రహమును, అనేక చాటుకృతులును, ప్రాసి కవులచరిత్ర కెక్కియున్నాఁడు. ఈతని సారంగధర చరిత్ర మిటీవల దొరికినది. దానినిఁగూర్చి సుదర్శనీ పత్రిక 15-5-1918; 1-6-1918 లో నీక్రింది విధముగ ప్రాసియున్నాను:—

"ఈతఁడు పిఠాపురపరిసరముల నున్న కందరాడగ్రామకరణము. ఈతఁడు రసికజనమనోభిరామాది పెక్కుగ్రంథములు రచియించి యుండెను. సర్వలక్షణసారసంగ్రహమను లక్షణగ్రంథ మొండు రచించెను. ఈతఁ డాకాలమునం

దున్న గొప్ప పండితకవులలో నొకఁడు. ఈ విషయము లన్నియుఁ గవి చరిత్రాదులవలనఁ బాఠకు లెఱిఁగియున్న విషయమే!

ఈతని రసికజనమనోభిరామము, నీలాసుందరీపరిణయము, సర్వేశ్వరమాహాత్మ్యము, కుక్కుటేశ్వరశతకము, శివలీలావిలాసము, రుక్మిణీపరిణయము మున్నగు గ్రంథములన్నియు ముద్రింపఁబడినవి. ఈతని గ్రంథపీఠికలవలన నీతఁడింకఁ గొన్నిగ్రంథములు వ్రాసియున్నట్లు తెలియుచున్నది. కాని యవి యేరికినిఁ జిక్కినట్లు తెలియదు. ఈ నడుమ నాంధ్రపరిశోధక మహామండలికి శ్రీచాగంటి సుబ్బారాయుఁడు (కరపకరణము) గా రీతని సారంగధరచారిత్రమును దీసికొని వచ్చిరి. అది నూతనగ్రంథమని పరిశీలించి చూచితిని. ఇది రెండాశ్వాసముల ద్విపదకావ్యము. ఇందు నూతనచరిత్రాంశములును గలవు. గ్రంథము శివునకుఁ గృతియీయఁబడినది. ఇవిగో! గ్రంథభాగములఁ జదువుఁడు. దీనిని జిన్న గ్రంథమని కవులచరిత్రము చెప్పుచునేయున్నది.

## గ్రంథారంభము.

"ద్వి॥ శ్రీకరగుణసార చిరశుభాకార, నాకధునీజార నవసుకుమార
యలఘుతేజోనిధి యగు చెందులూరి, కులు లింగనారాధ్యగురుని నుతించి
తలఁపున సారంగధరచరితంబు తెలుఁగున ద్విపదగాఁ దివిరియొనర్ప."

అని యున్నది. సారంగధర చరిత్రము వ్రాసిన ట్లీతని యితర గ్రంథములవలనఁ దెలియుచున్నను, గ్రంథ మీవ అకుఁ జిక్కియుండ లేదు. తిమ్మకవి ద్విపదకావ్యములఁ గూడ రచించినందుల కిది నిదర్శనము. ద్విశేషదర్పణమునం దుదా హరింపఁబడిన యొక ద్విపదమాత్ర మీవఅకుఁ గాన్పించు చున్నది.

గ్రంథము నండలి యీ కొందిభాగమువలన నీతని విషయ మగు కొత్తవిషయములు కొన్ని తెలియుచున్నవి. ఈతఁ డిదివఅకుఁ దన రసికజనమనోభిరామములోఁ గవి సార్వభౌమబిరుదము మాధవరావుగారివలన నందినట్లు చెప్పు కొనియున్నాఁడు. దాని ననుసరించి శ్రీవీరేశలింగముపంతు లువారు కవులచరిత్రమున నావిషయము వ్రాసి యున్నారు.

క్రీ॥ శ॥ 1704లోఁ బెద్దమాధవరావుగారును, క్రీ॥ శ॥ 1759 లో చిన్న మాధవరావుగారు నున్నారు. ఈ నడుమ నార్గురు ప్రభువులు పిఠాపురమును బరిపాలించిరి. పెద్ద మాధవరావుగారికాలమున యువకుఁడుగను, చిన్న మాధవరావు గారికాలమునకు వృద్ధుఁడుగను మనకవి యున్నట్లు తలంప వలసియున్నది.

కవి వ్రాసిన గ్రంథములును, వానిలోఁ గవి వేసిన కాలములను బరిశీలింపుఁడు.

| | భా॥శ॥ | క్రీ॥శ॥ |
|---|---|---|
| (1) రుక్మిణీపరిణయము 'అవిగుణాంగచంమిల' | 1637 | 1715 |

(2) సారంగధరచరిత్రము,

శా॥ శ॥ వెయ్యారూన్నాట ఏఁబదియొకటి. 1651 1729

(3) సర్వలక్షణసారసంగ్రహము. 'కరరసాంగశశి' 1662 1740

(4) రసికజన మనోభిరామము, 'కరగిరిరసభూ' 1672 1750

(5) సర్పపురమాహాత్మ్యము } 1753

(6) శివలీలావిలాసము }

కావున నీ కవి కవిసార్వభౌమబిరుదము వృద్ధత్వమున నీలాద్రిరాయణింగారి మనుమఁడగు చినమాధవరాయణింగారివలననే పొందియుండె నని నిర్ణయింపవలసి యున్నది. అంతేకాని శ్రీ వీరేశలింగముపంతులుగారు తలంచినట్లు రుక్మిణీపరిణయరచనాకాలమునాఁటి కున్న మాధవరాయణింగారిచేతనే తిమ్మకవి బిరుద మందలేదు. ఏమనఁగా రసికజనోభిరామము వ్రాయునప్పటికా మాధవరాయణింగారు మరణించుటయేగాక తరువాత నల్వురు ప్రభువులుకూడ గతించిరని తెలియుచున్నది. ఇదివఱకుఁ బిఠాపురసంస్థానచరిత్రమునందలి రాజపరిపాలన కాలమునకు, నీ కవి వ్రాసినకాలమునకు నించుకభేద మగుపడుచున్నది. కాని యది మిక్కిలి స్వల్పము. పరిశీలింపవచ్చును.

ఇక్కడ నొక్కవిషయము చెప్పవలసియున్నది. రసికజనమనోభిరామమునందుఁ జెప్పిన,

"సీ॥ గీ॥ రావు నీలాద్రి మాధవరాయనృపతి చేతఁగవిసార్వభౌమ విఖ్యాత బిరుద మందిన ఘనుండ."

అని చెప్పినచోట నీ బిరుద మిచ్చినవారు రుక్మిణీపరి
ణయమునందున్న

"సీ.గీ. రాజమహేంద్రవర దుర్గరాజ్యభూరిభారసంభరణాశ్రాంత భాసమాన
రావు మాధవనృప పరిరక్షితంబు। భోగనికరంబు పీఠికాపురవరంబు."

అను పద్యమునందలి మాధవరావుగారు కొరు. సం
స్థానచరిత్రము ననుసరించి క్రీ॥ శ॥ 1750 నాఁటికి వేంకట
కృష్ణారాయణింగారు ప్రభువులు. వీరు 1728 ల॥ 1759 వఱకుఁ
బాలించిరి. వీరికిఁ బిమ్మట నీలాద్రిరాయణింగారి మనుమలగు
చినమాధవరాయణింగారు 1759 లోఁ బరిపాలనమునకువచ్చిరి.
1759 లోఁ బరిపాలనమునకు వచ్చిన వీరు 1750 లో నున్న
తిమ్మకవికి, అనఁగా రసికజనమనోభిరామమునాఁటికి బిరుద
మిచ్చుట యెట్లు? దీనినిబట్టి రసికజనమనోభిరామము నాటికి
నీలాద్రి మాధవరాయణింగారుకాని, చినమాధవరాయణిం
గారుకాని తిమ్మకవికి బిరుద మిచ్చియున్నను వారు పిఠాపు
రము పరిపాలించుటలేదనవలసియున్నది. కాని కవియే పై
సీసపద్యమున "పీఠపురప్రాజ్యరాజ్యాధిపత్య విరాజమాన భూరి
వైభవుఁడు" అని నీలాద్రిమాధవరాయణింగారికి విశేష
ముగాఁ జెప్పియున్నాఁడు. దీనినిఁబట్టి పెద్దమాధవరాయణిం
గారే బిరుదమిచ్చియుండి రని తలంపవలసి వచ్చుచున్నది.
ఆయన నీలాద్రిమాధవరాయణింగా రగుదురా? పరిశీలింపవలసి
యున్న దనుట యిందులకే. నీలాద్రి రాయణింగారి తరువాత

మాధవరాయణిం గాకైనచో చిన్నమాధవరాయణింగారే బిరుద మిచ్చి రనుట నిర్వినాదాంశము. ఇది చరిత్రజ్ఞులగు పెద్దల నిర్ణయమునకు విడిచిచూతము.

ఇదివఱకు సారంగధరచరిత్రము చేమకూర వేంకటకవి రచియించినట్లు ముద్రింపఁబడిన దొకటి కన్పట్టుచున్నది. చేమకూరి అప్పయ్య సారంగధరచరిత్రము ననుసరించి, బాణాల శంభుదాసుఁడు తాను ద్విపదకావ్యముగ వ్రాసితి నని చెప్పుచున్నాఁడు. కర్త పేరులేని సారంగధరద్విపదకావ్య మొండు కాన్పించుచున్నది.

మాళవాధిపతి యగు రాజరాజనరేంద్రుఁడను తప్పు పాఠము ననుసరించి ప్రసిద్ధకవులు వ్రాసిన సారంగధరచరిత్రము లేదని యీకథయే కల్పిత మనుకొను కొందఱు విద్వాంసుల కీ గ్రంథము కొంత సత్యమును వెల్లడింపకపో దని తలంచుచున్నాను.

అనేక వీరగీతములుగను (Ballads) ప్రబంధ ద్విపదకావ్య, యక్షగానరూపములను, పంచములయందుఁ గూడఁ జిరకాలమునుండి వ్యాపించి, సారంగధరునిమెట్ట మొదలగు స్థలచిహ్నములు గూడఁ గలిగియున్న యీ కథ సత్యమే యని స్థాపించుట కీ కావ్యము ప్రబల సాక్ష్యము కావలసిన యవసరము లేకపోయినను ప్రసిద్ధకవి యగు తిమ్మకవి యీధు నికుఁడైనను, ఆతని వ్రాఁతలయందు విమలాదిత్య వంశవర్ధను

డని చెప్పిన రాజరాజుగాథలు తిమ్మకవినాఁటి కెట్లు ప్రచారమునందున్నది తెలిసికొనుటకైన నిది యాధారము కాఁగలదని నమ్మచునాఁను. *కవి రాజమౌందర్యవర్ణనము క్రొత్తమాదిరి నున్నది. కవి చూచి వర్ణించి యుండనోపును. భారతమునం దున్న రాజరాజవిషయములఁ బరిశీలించియే తిమ్మకవి ప్రాసెనో యేమొ! ఈ సారంగధరచరిత్రమునందు రాజరాజు విశేషములు నే చూచినంత వఱకు చరిత్రకు వ్యతిరేకముగ లేవు. కథ వేంకటకవికథ కనుసరణము. చిత్రాంగి వేశ్య. రాజు లంచకు శాసనములు వేయింపఁడు. వేయించిన వన్నియు మనకు దొరకవు. అందువలన శాసనాధారము లేని వృత్తాంతములు కావ్యరూపమున నుండినవియు, లేనివి జనశ్రుతిని బట్టియు నమ్మవలసియుండును. జనశ్రుతికి వ్యతిరేకమగు కావ్యములు, కావ్యములకు వ్యతిరేకమగు సత్యశాసనములును జిక్కువఱకు మన దేశచరిత్రమున నున్నది నమ్మనలెనేకాని కాదనుటకు వీలులేదు. అభూతకల్పనములు, అతిమానుషచర్యలుగల కథలయం దాభాగములు విశ్వాసార్హములు కాకపోవచ్చును. కాని విషయమే యసత్యమనుట చరిత్ర సంప్రదాయశూన్య మగును. సారంగధరచరిత్ర మస

---

*గౌరనకవి నవనాథచరిత్రమునం దీకథ మాళవదేశమున జరిగినట్లును, రాజరాజు, చిత్రాంగి, సారంగధరు లక్కడ నున్నట్లును, కావున నీకథ రాజమహేంద్రవరమున జరుగ దనియు శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు రీసలవత్సర మాంధ్రపత్రికలో వ్రాసిరి. కాని యదియే పైకథను ఖండింపలేము.

త్యమేయైనచో నింతకాలమునుండి వాడుకలో నుండదు. ఇన్ని గ్రంథములు పుట్టవు. మన పురాణములయందలి యద్భుత చర్యలు చరిత్రకాలమునఁగూడ నిజమైన కథలలోఁ గలియు చువచ్చినవి. అవి దేశమునందలి నమ్మకముమీఁద నాధారప డియున్నవి కావున మారినవి. సారంగధరచరిత్రమునందు మీాననాథుని యోగబలముచే నొనర్చిన యవయవపునర్నిర్మా ణము తప్ప తక్కిన కథయంతయు స్వభావముగ నేకాలమునం దైన జరిగియుండవచ్చును. రాకొమరుఁడని యవిద్యావంతు లగు తలవరులకు లంచమిచ్చియో మఱియొక విధముననో మీాననాథుఁడు సారంగధరుని నఱకకుండ రక్షించి, పిమ్మట నాతని యవయవము లతుకునట్లు చేసితి నని మీాననాథుఁడు యుక్తిపన్నఁగూడదా? అదియుఁగాక యాకాలమునందు సిద్ధు లు కలరనియు, వారి కట్టి మంత్రబల ముండెడి దనియు జనుల యందు నమ్మకమున్నది. సారంగధరచరిత్రము చరిత్రమైనను దానియం దున్న మీాననాథుని కథమాత్రము పురాణసంప్ర దాయము (Epic influence) కలిగియుంట, ప్రస్తుతము మన వా రాకథనే త్రోసివేయుచున్నారు. మన వేదపురాణముల నుండి కూడఁ జరిత్రమును సాధించి, యభూతకల్పనలను విడు వవలసిన దేశీయచరిత్రకారులు సారంగధరచరిత్ర మసత్యము నుట యన్యాయము. ఈ కథవలననే యాంధ్రశబ్దచింతామణి కూడ నన్నయది కాదనిరి. మహామహోపాధ్యాయుఁడై స్వయముగ నసేకాంధ్రగ్రంథములు రచించిన బాలసరస్వతిని

దొంగ యనిది. 12 వ శతాబ్దమున సంపూర్ణమైన వ్యాకరణ మథర్వణకారిక లున్నవని నాకే చెప్పుచు నంతకంటె నసేక విధముల హీనమగు చింతామణి బాలసరస్వతి కల్పించెననిరి. దీనికిఁ గారణ మప్పకవిమాటలు, సారంగధరునికిఁ గలసంబం ధము, ఇందలి నిజము నిలకడమీఁద లోకము గ్రహించును గాక!

ప్రస్తుత విషయము! సారంగధరచరిత్రము వ్రాయుస రికి శ్రీ వేంకటకృష్ణారావుగారు పీఠికాపురాధిపతు లని తెలి యవచ్చుటవలన నీకవి బాల్యము శ్రీ పెద్దమాధవరావుగారి కాలమునను, ప్రౌఢవయస్సు శ్రీ వేంకటకృష్ణరాయణింగారి కాలమునను, వృద్ధత్వము చిన్నమాధవరావుగారి కాలమునను గడిపినట్లు తలంపవలసి యున్నది. ఏమనఁగా? ప్రభువుల పట్టి కలో క్రీ॥ శ॥ 1704 మొదలు 1759 వఱకుఁ గలవారిలో (1) పెద్దమాధవరావుగారు (2) వేంకటకృష్ణారావుగారు (3) చిన్నమాధవరావుగారు నను ముగ్గురు ప్రభువు లున్నారు. కవి 1715 నాఁటికే రుక్మిణీపరిణయము వ్రాసియున్నాఁడు. కావున నీతఁడు జీవించియుండఁగా బీఠికాపురమున నాఱు గురుప్రభువులు గతించినట్లు కన్పట్టుచున్నది. మొత్తము మీఁద నీతఁడు కందరాడ కారణమగుటచే ప్రభువులతో సంబంధము కలిగియుండె ననియే నమ్మవలసియున్నది. ఈతనికిఁ గవిసార్వభౌమ బిరుద మిచ్చినది చినమాధవరావు గారే యైయుందురు. ఈతఁడు శ్రీ వేంకటకృష్ణారావుగారి

కాలమున నీ సారంగధరచరిత్రము ప్రాసియుండె ననుటకుఁ గల నిదర్శనమును దిలకింపుఁడు.

"ద్వి॥ కవితామహారాజ్య । ఘనధురంధరుని
సకలలక్షణలక్ష్య । సాహిత్యవిదుని
సకలంకగానవి । ద్యావిశారదుని
రావువేంకటకృష్ణ । రాయ విశ్వంభ
రావరపరిగుప్త । రాజన్య * * * (వరుని)
వరదేశభాగభా । స్వద్దివ్యపీఠ
పురమహారాజ్యవి । భూసాయమాన
పావనకంద్రాడ । పట్టణాధిపుని॥"

అని వేంకటకృష్ణరాయప్రభువు పరిపాలనమునందలి కంద్రాడపట్టణమునకుఁ దా నధిపతి నని చెప్పుకొనియున్నాఁడు. ఆ కాలమున మంత్రికులము వారగు కరణముల కట్టి ప్రభుత యుండెడిది. మఱియుఁ దన్నుఁగూర్చి చెప్పుకొనినభాగము.

"ద్వి॥ శైవకథారహ । స్యజ్ఞాననిధిని
ఘనులు మెచ్చుఁగ ననే । కపర్దిబంధంబు
లొనరించి విఖ్యాతి । నొందినఘనుని
తిమ్మసత్కవినామ । ధేయుని నన్ను"

ఇట్లు కవులు స్వవిషయము చెప్పుకొనుట ప్రాచీనాచారమే. కొందఱు కరణములు 'గ్రామవిభుఁడ' 'నగరశాసనుఁడ' నని చెప్పుకొనుటయు, నితరకవులు పిలుచుటయుఁ గూడఁ బ్రాచీనకావ్యములయందు సంప్రదాయసిద్ధమే. అది నేటి వారికిఁ గంటకముగ, సోత్కర్షగఁ గనబడకపోదు. కొంద ఱిది డంబ మని గర్హించుచున్నారు. కాని కొంద ఱందు

సత్య మైన విభులున్నారు. వారు నిశ్చయముగ నాదినము
లలోఁ బ్రభువులే! కృత్యాదికిఁ బిమ్మట గ్రంథమునఁ గ్రం
థారంభ మిట్లొనర్చి యున్నాడు.

"ద్వి॥ వరపాండవాన్వయ । వర్ధనుం డమల
తరమూర్తి విష్ణువ । ర్ధనసమాహ్వాయుఁడు
రాజరాజనిలింప । రాజవైభవుఁడు
అతనిపట్టపురాణి । యలికుల వేణి"

గ్రంథాంతమున గ్రంథరచనాకాల మిట్లు చెప్పుకొని
యున్నాఁడు.

"ద్వి॥ అని యిట్లు శాలివా । హనశకాబ్దంబు
లెనయవెయ్యారున్నాట । యేఁబదియొక్క—

---

టగు సౌమ్యనామమ । హావత్సరమునఁ
దగమాఖబహుళ స । ప్తమియను దివిజ
గురువాసరమునకుఁ । గొదలేనిభక్తి
నిరవొందనఖిలలో । కేశ్వరు వేర
మహితుఁ డుచితకూచి । మంచివంశాబ్ధి
తనయుండు తిమ్మ స । త్కవి రచియించి"

(నట్లు) సర్వము ద్వితీయాశ్వాసమయ్యె. ఏనుఁగు
లక్ష్మణకవి సోదరుఁ డగు ననంతుని కొడుకైన తిమ్మన 170
సం॥రములక్రితము వ్రాసికొన్నప్రతి కావున నిందు దోషము
లుకాని, లేఖకపూరణములుకాని, పాఠభేదములుకాని లేక
యథామాత్రకముగనుండు నని తలంపవచ్చును."

ఈతని సాగరసంగమాహాత్మ్య మింకను జిక్కవలసి యున్నది. కవులచరిత్రమునందు లేని విషయముగాన ప్రస్తుత కథకు సంబంధము లేకపోయినను పై చర్చ వివరించితిని.

మనకుఁ బ్రస్తుతము చర్చనీయాంశ మీతని కృతు లన్నిఁటికంటె మిన్న యనఁదగిన కుక్కుటేశ్వరశతకము. దానినిఁగూర్చి తెలిసికొందము.

ఈ కవి యాఱువేలనియోగిబ్రాహ్మణుఁడు, పిఠాపుర ముకడ నున్న కంద్రాడ కరణము. చేరువ నున్న చంద్రమ పాలెములోఁగూడ నుత్తరవయస్సున నుండెను. ఇతఁ డాప స్తంబసూత్రుఁడు; కౌండిన్యగోత్రుఁడు; బయ్యన్న పుత్రుఁడు: తిమ్మాయ పౌత్రుఁడు; గంగన పుత్రుఁడు; ఈయన తల్లి లచ్చమ్మ; జగ్గన్న, సింగన్న, నరసన్నలు పితృవ్యులు; వీరమ్మ, పాపమ్మలు, మేనత్తలు; సింగన, జగ్గన, సూరన్నలు సోదరులు. ఈతని భార్య గొట్టెముక్కల రామయ్య కూతురు. ఈతఁడు కనిసార్వభౌముఁ డని బిరు దందెను.

ఈతని కుక్కుటేశ్వరశతకము సీసపద్యసంకలితమై "భూనుత విలాస! పీఠికాపురనివాస! కుముదహితకోటిసం కాశ! కుక్కుటేశ!" అను మకుటముతో విరాజిల్లుచున్నది. ఇది వేణుగోపాలశతకమువంటి దూషణశతకము. లోకవృత్త మును, ప్రజలను, మూర్ఖులను గేలిసేయుటలో వేణుగోపాల, చంద్రశేఖర, నారసింహ, కుక్కుటేశ్వర, రామలింగేశ్వర

శతకములు ముఖ్యమైనవి. ఈ జాతి శతకము లింకను బెక్కులున్నవి. కాని వీని కన్నిటికి వేణుగోపాలశతకమే మేలుబంతి యని నాయూహ! ఈ శతకములలోభక్తిజ్ఞానవై రాగ్యములు హాస్యమును, గర్వాణమును గూడ నుండును. శృంగారమునకుఁ దావులేదు. ఈ జాతిశతకములు మన సంఘసంస్కరణమునకు, ప్రజల నీతివిధానమునకు, బహిరంగజీవితమునకు మిక్కిలి మంచి మేలు నొనర్చుచున్నవి. ఒక చెడ్డ విషయమును మఱియొకాఁడు సమానవిషయములతో గుదిగుర్చి రచియించిన యాపద్యముల యందలి గేలిమాటలు, ఎగతాళివాక్యములు, దోషులహృదయమున నాటుకొని, బుద్ధికిఁ బనిగల్పించి, వారిని సరియైనమార్గములకుఁ ద్రిప్పఁగలిగి యున్నవి. ఈ కుక్కుటేశ్వరశతకములో వేణుగోపాలశతనమునందువలెనే కొన్ని గ్రామ్యపదసంకలితపద్యములున్నవి. శైలి తెలియుటకుఁ గొన్ని రత్నము లుదాహరించెదను.

సీ. వేదశాస్త్రపురాణ విద్య లక్కఱగావు । పరిహాసవిద్యలు పనికివచ్చు
గద్యపద్యవిచిత్ర కవితలు కొఱగావు । గొల్లసుద్దులకతల్ వెల్లుమీరు
దేవతాభాషల తీరులేమియుఁగావు । పారసీకోక్తులు పరిణతికెక్కు
శైవవైష్ణవ మతాచారంబు లూహ్యవు । పాషండమతములు బాళి నలరు

నారా! యిక్కలికాల మహత్త్వమెంతో
వింతయై తోఁచుగద! ధరాభ్యంతరమున
భూనుతవిలాస! పీఠికాపురవిలాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!

సీ. కాఁపుకవీశ్వరుల్ కంచుఅయోగులు । సాతానివైష్ణవుల్ సాలెభటులు
కోమటి దాతలు కొంటెభాగోతులు । మాలవెజ్జులు బోయ మావటీలు
గొల్లపౌరాణికుల్ పల్లెదైవజ్ఞులు । బానిసవేశ్యలు జైనబాప
లాఁడుదీర్వరు లుగ్రయవన ధరా । ధీశ్వరులు వైదికప్రధానులునుమిగుల
భూతలంబునఁ గలిదోష హేతుకమునఁ
బ్రబలులై రింక నేమి చెప్పంగవలయు
భూసుతవిలాస! పీఠికాపురవిలాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!

సీ. అబ్బబ్బ! కిందటేఁ డప్పయ్య తీర్థాన । జోలెజంగము కిస్తి సోలెఁ డుప్పు
సాతాని జియరయ్య సతికితే పోయిస్తి । కొల్లఁగా గుల్లేఁడు సల్లబొట్టు
లంకసత్తెలవాఁడు పొంకాన పొగిడితే । మాలదాసరి కిస్తి మానెఁడూద
లేదాలువాగితే యెల్లుబొట్టయ్యకు । కొలకుండ దోసెఁడు కొత్త లిస్తి
నోర! తమకున్న కూసుగాఁ డవలనింకఁ
గలఁడె యను మూర్ఖుఁ డిద్దరఁ గామవైరి!
భూసుతవిలాస! పీఠికాపురవిలాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!

సీ. కడుపార ఘృతమాంస ఖండముల్ కడుమెక్కి
పుక్కిటఁ దమలంబు తుక్కుఁదొక్కి
లావగు గడితంపుఠీవి గన్గొని నిక్కి
విడువక గేస్తుల మెడలు నొక్కి
కూర్చు రొక్కము చందగులఁ గ్రిక్కిరియఁ గుక్కి
కనరుచు జనులపై విసముఁ గ్రక్కి
కవిబుధవరులఢాకలకు మూలలఁ జిక్కి
తక్కుచుఁ బల్లకీకుక్కలెక్కి
నిక్కి మిక్కుటమైన యాదొక్కిబొక్కి
టక్కరి నృపాలకులకీర్తి దక్కనొక్కొ
భూసుతవిలాస! పీఠికాపురవిలాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!

సీ. దానవైఖరిని రాఘ్ఘతనూభవుఁ బోలి
చిరభోగమున శచీవరునిఁ బోలి
కారుణ్యమున రఘుష్మ్మవకేణ్యునిఁ బోలి
సత్యంబునను హరిశ్చంద్రుఁ బోలి
న్యాయమ్మ్మనందు గాంతేయాగ్రజునిఁ బోలి
సాహసంబున సవ్యసాచిఁ బోలి
భూరివిద్యాపార్థి భోజరాజునుఁ బోలి
హరిభక్తినియతిఁ బ్రహ్లాదుఁ బోలి

సర్వసర్వంసహా భుజాధూర్వహుఁడు, న
భంగుఁడగువాఁడె పో నృపపుంగవుండు
భూనుతవిలాస! పీఠికాపురవిలాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!

సీ. మణిభూషణములు చామరములు ముత్యాల
గొడుగులు పడిగలు గుచ్చుపరపు
మిద్దెటిళ్ళు మెఱుంగుటద్దముల్ గద్దియల్
చందుగల్ చందువాల్ మందసములు
పూలపాన్పులు శరతాళవృంతములు మేల్
కలపముల్ తూఁగుటుయ్యెలలు పసిడి
పల్లకీలు గుట్టాలు బంట్లు బోనిసలును
ధనధాన్యవసన గోదంతితతులు

కులుకుపార్శ్వయంపు ముద్దుగుమ్మలును గలిగి
పాలుచువారలె మును నిన్నుఁ గొలుచువారు
భూనుతవిలాస! పీఠికాపురవిలాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!

ఈ పద్యము సర్వేశ్వరశతకము నందలి పద్యమును బోలియున్నది.

సీ. బావిలోపలఁ బడ్డపామును వెడలింపఁ
జనువానిఁ గరువక చనఁగఁగలదె
చిచ్చులోఁ బడెడు వృశ్చికమును వెడలింపఁ
జనువాని మీటక సడలఁగలదె
పెనువెల్లిఁ బడిపోవు బెబ్బులిఁ బరికింపఁ
జనువాని ద్రుంగక మనుపఁగలదె
బురదగోఁతనుబడ్డ పొట్లూవు లెగనెత్తఁ
జనువాని బొడువక జరగఁగలదె

అవనిలోపల ఖలుని నెయ్యంబు మీఱి
మనుపఁజనువానిఁ జెఱుపక మానఁగలఁడె
భూనుతవిలాస! పీఠికాపురవిలాస!
కుముదహితకోటిసంకాశ! కుక్కుటేశ!

---

## వేములఁగు లక్ష్మణకవి

ఈతఁడు చాలగ్రంథములను వ్రాసియున్నాఁడు. ఈతఁ డాఱువేలనియోగి; యాపస్తంబసూత్రుఁడు; వాధూలసగో త్రుఁడు; తిమ్మకవి పుత్రుఁడు; పెదలక్ష్మణకవి పౌత్రుఁడు; మాచిరాజు నృసింహుని దౌహిత్రుఁడు. ఈతని తల్లి పేర మాంబ; అన్న యనంతకవి. తమ్ముఁడు వీరభద్రుఁడు. ఈ కవి వంశమునకు మూలపురుషుఁడు పైడిపాటి సింగన్న. ఈ కవి పూర్వులయింటిపేరు పైడిపాటివారైనను సింగన్న వంశజు లలో నొకఁడగు జలపాలామాత్యుఁడు పెద్దాపురసంస్థానాధీ

శ్యముఁ లైన జగపతులచే నేనుఁగును బహుమానమందుటచే నప్పటినుండియు నేనుఁగువారైరి.

ఈతఁడు రామేశ్వరమాహాత్మ్యము, జాహ్నవీమాహాత్మ్యము, గీర్వాణసూర్యశతకము, సుభాషితరత్నావళి, విశ్వేశ్వరోదాహరణము, నృసింహదండకాదిస్తుతులు, రామవిలాసము మొదలగు గ్రంథములు వ్రాసెను. విశ్వామిత్రచరిత్రము, కాళికాదండకము, ఆదిత్యహృదయము మొదలగు గ్రంథములు వ్రాసినట్లుకూడఁ దెలియుచున్నది.

ఈతని తాత యేనుఁగు పెదలక్ష్మణకవి. ఈతఁడు రాజశేఖర చరిత్రము, భీమసేనవిజయము, భళ్ళాణరాయ చరిత్రము, ద్రౌపదీపరిణయము, ధృవచరిత్రము, తుల్యాగమాహాత్మ్యము మొదలగు మహాగ్రంథము లనేకము వ్రాసెను. ఈతఁడు సంగీతసాహిత్యములయం దసమాన ప్రజ్ఞాకలవాఁడు. తన తుల్యాగమాహాత్మ్యమును వత్సవాయ జగన్నాథరాజునకుఁ గృతియిచ్చుచు దానిలోఁ దాను "ఏనుఁగు గరకమంత్రి పౌత్రుఁడ ననియు, వెణుతురుబలి వెంకటాద్రి దౌహిత్రుఁడ ననియు, వెణుతురుబలి విశ్వనాథుని మేనల్లుఁడ ననియు, సేరమాంబ గుర్వమంత్రిల పుత్రుఁడ" ననియుఁ జెప్పుకొనినాఁడు. ఇతఁడు క్రీ॥ శ॥ 1649లోఁ బట్టాభిషిక్తుఁడైన సార్వభౌమ తిమ్మజగపతిమహారాజునకు ద్రౌపదీపరిణయము కృతియిచ్చినందున నీతని కాలము 17వ శతాబ్దమధ్యభాగ మని

సువిదితము. క్రీ॥ శ॥ 1555—1607 నడుమనుండి శేషధర్మ ములు వ్రాసి వత్సవాయి ముసలి తిమ్మరాజుగారికిఁ గృతి యిచ్చిన దిట్టకవి యీతని మేనమామకదా! తుల్యానది గోదావరి కొకశాఖ. ధవిళేశ్వరమునఁ బుట్టి కాకినాడ చేరు వను సముద్రమునఁ గలియును.

ఏనుఁగు చినలక్ష్మణకవిసోదరుఁడగు నసంతకవి గౌరీ పరిణయము వ్రాసెను. ఈ వంశమువారి దౌహిత్రులగు చాగంటివారి (కరప, కాకినాడ వాసుల) కడ నున్న యేనుఁగువారి తాళదళసంపుటములు పరిశోధక మహామండలికిఁ జేరి యున్నవి.

చినలక్ష్మణకవి జాహ్నవీమాహాత్మ్యములో "వర్త మానకవీశ్వరు కూచిమంచి తిమ్మకవి" అని పొగడుటచే నీతఁడు తిమ్మకవికి సమకాలికుఁడు. క్రీ॥శ॥ 1730 ప్రాంతముల నున్న వాఁడు. తిమ్మకవి కంటె జిన్నవాఁడై యుండును. ఈదులపల్లి భవానీశంకరుఁడు కూడ నీకాలము వాఁడే!

ఏనుఁగువారు పెద్దాపురసంస్థాన కవులై ప్రసిద్ధినొందిరి. ఆ సంస్థాన ప్రభువులుకూడ సంస్కృతాంధ్రములయందు పాండిత్యకవిత్వసంపద కలిగి రామ శతకము, భద్రశైల రఘురామశతకము మున్నగు గ్రంథములుకూడ రచియించి నట్లు తెలియుచున్నది. (చూడుఁడు - కవుల చరిత్రము 1899 - పుటలు 424, 425.)

ఇతఁడు విశ్వేశ్వరోదాహరణాది చాటు కావ్యములు శేషాద్యోదాహరణాదులవలె వ్రాసినవి యిప్పుడు దొరకవు. కాని ప్రస్తుతము మన మీతని భర్తృహరిభాషాంతరమునే యిచ్చటఁ బ్రశంసింపవలసి వచ్చినది.

భర్తృహరిసుభాషితము నైదార్లను భాషాంతరీకరించి యున్నారు (1) ఎలకూచి బాలసరస్వతి (2) పుష్పగిరి తిమ్మన (3) ఏనుఁగు లక్ష్మణకవి (4) పోచిరాజు వీరన్న (5) గురురాజకవి, ఇందుఁ గొన్ని మనకుఁ జిక్కవు. ఐనను జిక్కినవానిలో లక్ష్మణకవిదే మిన్న యని తజ్ఞులు తలంచుచున్నారు. లక్ష్మణకవి వంశవివరములు, విశేషములు, చాటుపద్యములు నిటీవలఁ జిక్కినవి. సుభాషితరత్నావళి కృత్యాది కూడఁ జిక్కినది.

ఈ కవి జాహ్నవీమాహాత్మ్యము దొరికినప్పుడు నే నిట్లు వ్రాసియుంటిని:—

ఇంచు కవిత్రయమును, వేములవాడ భీమకవిని, శ్రీనాథుని, పింగళ సూరనను, రామభద్రుని, వీరభద్రుని, సోము, భాస్కర, మొదలగు తెలుగుకవులను నుతించిన పిమ్మట నిట్లు వ్రాయుచున్నాఁడు.

ఆకరపల్లి కోదండరామునఁ డను నాతఁడు కవికి గురువైనట్లు రామేశ్వరమాహాత్మ్యమువలనను, ఈ గ్రంథమువలనను గూడఁ దెలియుచున్నది.

సీ॥ రాజశేఖరచరిత్రము రసోచితముగా, నిర్మించె నేర్పు మెఱయ॥
౧—౧౫

అను పాదమువలన నితని తాత యిదివరకు వ్రాసియు న్నట్లు మన మెఱిఁగియున్న (1) ధ్రువచరిత్రము (2) ద్రౌపదీ పరిణయము (3) తుల్యామాహాత్మ్యము కాక రాజశేఖరచరి త్రముకూడ వ్రాసినట్లు కన్పట్టుచున్నది. ఈతని తాత రచి యించిన గ్రంథము లెవ్వియుఁ గానరావు. కాని యిటీవల గ్రంథాలయసర్వస్వమునఁ దీతని తుల్యామాహాత్మ్యములోఁ గొంతభాగము దొరికినట్లు ప్రకటించియున్నారు.

ఈతని తండ్రికూడఁ గవియైన ట్లో క్రిందిపద్యమునఁ జెప్పియున్నాఁడు.

క॥ రవితేజు పార్థివేశ్వర । శివలింగ వరప్రసాద సిద్ధవిరాజ
త్కవితానిధి మజ్జనకుం । గవితామరసార్క్క తిమ్మకవిని భజింతున్॥

ఈతని తాత మేనమామ యగు వెణుతురుబల్లి విశ్వ నాథకవిని, అతని కొమరుడగు వేంకటాద్రికవిని, ఆతని మేన ల్లుఁడగు వక్కలంక వీరభద్రుని, ఆ వీరభద్రుని సహాధ్యాయి యగు ఈదులపల్లి భవానీశంకరుని వర్ణించుటచే నీతని కాల నిర్ణయమున కేకాక పై కవుల కాలనిర్ణయమునకూడ సులభ ముగఁ దోటపడుచున్నది. ఇదివఱకు శ్రీవీరేశలింగముపంతుల వారు సూచిమంచి తిమ్మకవి యీకవికి సమకాలికుఁ డయి యుండవచ్చునని సందేహించి యుండిరి. అది సత్యమని యీ క్రిందిపద్యపాదము చెప్పుచున్నది.

గీ. వర్తమానకవీశ్వర వరుని కూచి । మంచి తిమ్మకవీంద్రుని మదిఁ దలంతు॥

ఈ కృతికి వెంటూరి సోమనాథుఁడు నాయకుఁడు. నం
డూరి కామమంత్రి పే్రేరకుఁడు. ఈ నండూరి కామమంత్రి
జగనొబ్బగండ, రాయవేశ్యాభుజంగాది బిరుదములతో రాజ
మహేంద్రవరదుర్గాధిపతులగు వారి వంశమునఁ బుట్టి చిరకా
లము కాకినాడ, శలపాకసీమల దండనాథుఁడై పరిపాలించెను.
ఈతని తాత ముత్తాతల పౌరుషపరాక్రమములును, దానము
లును, వా రొనరించిన సప్తసంతానాదికములును, వివరముగ
వర్ణింపఁబడినవి. కడచిన రెండు వందల సంవత్సరములకుఁ
బూర్వము నండూరివా రెట్టి యుత్కృష్టదశ ననుభవించిరో,
నారి కే యే వంశములతో సంబంధబాంధవ్యము లుండెడివో
వివరముగ వర్ణింపఁబడియున్నవి. ఈ గ్రంథమువలనను,
మిక్కిలిమల్లికార్జునకవి పుస్తకమువలనను, విశ్వేశ్వరచరిత్ర
మువలనను, నండూరివారి వంశవృక్షము 300 సం॥ రముల
నుండి చూపవచ్చును. విశ్వేశ్వరచరిత్రము నండూరివారిలో
నొకరు రచించినదే సంపూర్ణ ప్రతి మాకుఁ జిక్కినది. కొమ
రిపాలెం, వెంటూరు మున్నగు గ్రామములయందు నండూరి
వారు ప్రవ్వించిన చెరువులు, నాటించిన తోఁటలు, యిచ్చిన
దానములు తెలియుటయే గాక వారు గజపతిరాజుకడ, యువ
నాధీశ్వరులకడ నొందిన గజాందోళికాది బహుమానముల
ప్రశంసకూడఁ జేయబడియున్నది. ఇందు దేశచరిత్రకు, కవుల
చరిత్రకు, సాంఘికచరిత్రకును, ముఖ్యముగ నండూరివారి

చరిత్రమునకును సాహాయ్యపడు చరిత్రాంశములు పెక్కులున్నవి.

ఇది నాల్గాశ్వాసముల పద్యకావ్యము. ఇందు గంగా నదీమాహాత్మ్యము, స్నానఫలము, సంపూర్ణముగ వాయుఁ బడియుంట హిందువులకుఁ బవిత్రకావ్యముగ నెన్నవలసినది. ఈతఁడే ప్రవాసిన రామేశ్వరమాహాత్మ్యము లోక మెఱిఁగియున్నదే! నైమిశారణ్యమునం దీ కథ చెప్పఁబడినట్లున్నది. భీష్ముఁడు శరతల్పగతుఁడై ధర్మరాజునకు గంగామాహాత్మ్యము వినిపించినట్లు ప్రారంభము. ఉంఛవృత్తి నున్న యొక బ్రాహ్మణుని యింటికివచ్చిన సిద్ధుఁ డా బ్రాహ్మణుఁడుగఁ జెప్పిన ట్లీ కథ ప్రాయఁబడియున్నది. ఇదియే యితిహాస మని భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పె నని మునీంద్రులు నైమిశారణ్యమున విందురు.

నైలి తెలియుట కొకటి రెండుపద్యములు.

చ. జగము సృజింపఁగోరె దను । జప్రతితిం దనుమన్ దలంచె దే
వగణము నెల్ల బ్రోచుటకు । వాంఛయొనర్చె నిజప్రతాళి కిం
పుగ భవనాధిపత్య మిడఁ । బూనె వధూమణి గర్భసీమ సొం
పుగ నభివృద్ధి గాంచు శశి । భూషణ దేవి మహానుభావతన్.

చ. అలిభటహుంకృతుల్ శుక । హయస్ఫుట హేష లుదాత్తమత్తకో
కిలగజబృంహితంబులు నొ । గిన్ విరహప్రళయం బొనర్వఁగా
మలయమరుత్సఖాంశు మధు । మంత్రులగూడి రతీశ్వరుండు రా
చిలుక హుమాయి నెక్కి నడ । చెన్ త్రిపురాంతకుమీఁద నుద్ధతిన్.

ఆశ్వాసాంతగద్య మిట్లున్నది.

"ఇది శ్రీమ దుమామహేశ్వర కరుణాకటాక్ష వీక్షా పాత్ర యేనుఁగు లక్ష్మణామాత్యపౌత్ర తిమ్మనామాత్య పుత్ర, వివిధవిద్వజ్జన విధేయ లక్ష్మణకవి నామధేయ ప్రణీ తంబైన జాహ్నవీమాహాత్మ్యం బను మహాప్రబంధంబు నం..... ..... ....." అని రామేశ్వర మాహాత్మ్యమునందు వలెనే యున్నది. * * *

ఈతఁడే రామేశ్వరమాహాత్మ్యమును గృతి యిచ్చిన భద్రిరాజు మల్లమంత్రీంద్రుఁడు, నండూరి కామమంత్రి సభ లోనుండి, కామమంత్రి యిష్టదైవమున కీకృతి యిమ్మని ప్రోత్సహించినట్లు గంగామాహాత్మ్యమునఁ గూడ వ్రాసి యున్నాఁడు.

ఈ కవి తాతతండ్రులేకాక యన్నదమ్ములుకూడఁ గవు లైనట్లు గంగామాహాత్మ్యమువలనఁ గూడఁ దెలియుచున్నది. కాని వారి గ్రంథము లింతవఱకుఁ జిక్కలేదు. రామేశ్వర గంగామాహాత్మ్యము లితని సుభాషితరత్నావళివలె జనరంజ కములు కాలేదు. కారణము ప్రారంభకావ్యము లగుటనో? భావశూన్యము లగుటనో? చర్చించి వాఙ్మయచరిత్రకారులు నిర్ణయింపవలసియున్నది. రామేశ్వరమాహాత్మ్యము శ్రీగురు జానపల్లి చిన్నమల్లేశ్వరునికిఁ గృతియిమ్మని మల్లమంత్రి కోరుటయు, దానిని నండూరి కామమంత్రి బలపఱచుటయు రామేశ్వర మాహాత్మ్యమునఁ జెప్పఁబడియున్నది. (ఆం-౨౫)

పద్యమువలన, కామమంత్రి కాకినాడ, శలపాక, మహాళ్ళకు స్థలపతియని చెప్పఁబడి యున్నది.

ఈ కావ్యమును, రామేశ్వరమాహాత్మ్యమును ముందు రచియించి పిమ్మట భర్తృహరి భాషాంతరీకరించినట్లు తెలియు చున్నది.

ఈతని తాత లచ్చన, తండ్రి తిమ్మన, తల్లి పేరమ యనియు సోదరులనామము లివి యనియుఁగూడ నీ కావ్య మునఁ జెప్పబడియున్నవి.'' (కృష్ణాపత్రిక 3-2-1917.)

శైలి తెలియుట కీతని సుభాషితరత్నావళినుండి కొన్నిపద్యములఁ జూపెదను.

గీ. పడఁతి యొక్క దాని విడిచి యించుక యమృ
తంబు లేదు భువి విషంబు లేదు
అమృతలతనుబోలు ననురాగవతియైనఁ
గాక మెలఁగనేని గరళవల్లి. 92

గీ. ఒకనితోఁ గూడి భాషింతు రొక్కఁ డరుని
జూతురు విలాససంపద సొంపుఁగులుక
మతియు నొక్కనిఁ దలఁతురు మనసులోన
గూర్మి పిరియు డెవ్వఁడో ముద్దుగుమ్మలకును. 93

చ. చెలువపుఁ దేట లేనగవు చేతను భావము చేత సిగ్గు చే
నలువగు లీలచేత సుగుణంబులచేఁ గడగంటి చూపుచేఁ
గలహాముచేత విందులగు కందువమాటలచే నసూయచేఁ
బెలుచన నెంతవారి వలపింతురు కాంతలు పెక్కుభంగులన్. 94

ఉ. తమ్మలనేలు కన్నులు సుధానిధిఁబోలు మొగంబు మత్తభృం
గమ్మలఁ గెల్చుకొప్పు కనకద్యుతి మీఱు మెఱుంగు కుంభకుం

భమ్మిల నవ్వువఱుము సెబాసని మెచ్చి కొనంగఁ దేనియల్
చిమ్మెడు ముద్దుఁబల్కులను జేయని సొమ్ములు సుందరాంగికిన్. 95

చ. అతివలఁ జూచి వీ రబలలంచు వచించు మహోకవీంద్రి లు
ద్ధత విపరీతవాదు లిది దబ్బర గాదు విలాసినీసమం
చిత తరలాక్షిపాతములచే గెలువంబడి రింద్రిముఖ్యులున్
ధృతి నటువంటి వా రబల లేగతి వైరి తలంచిచూడఁగన్ 96

గీ. పెక్కుదివియలున్న జక్కవచెలియున్న రిక్కరాయఁడున్న జొక్కలున్నఁ
జిన్నిలేఁడిచూపు చేడియ నెడఁబాయు నప్పుడంధకార మయ్యెజగము. 99

---

# వైదర్భ అప్పయకవి

ఈతని యింటిపేరును బట్టి చూడ మార్క్వాఁడని తోఁచుచున్నది, ఉపమాకవేంకటేశ్వరశతకము, బళిరకతీవే ల్పుశతకము నీతని కృతులు. ఉపమాకవేంకటేశ్వరశతకము నందు "నాకవితకు నెంచి వీనిఁ బ్రోవు మనుచు కాకర్లపూడి పాయకరాయ నృపాలమౌళితోనైన సెలవీయరాదో మరేది విబుధలోకేశ ఉపమాకవేంకటేశ!" అని రెండుచోట్ల కాక ర్లపూడి పాయకరాయ నృపాలుని పేరు గనఁబడుచున్నది. ఈ పాయకరాయఁడు విజయనగరపభువైన మొదటి యానంద గజపతితో సమకాలికుఁ డని విశాఖపట్టణమండలచరిత్రము వలనఁదెలియఁ గలదు. అనకాపల్లి ప్రాంతముల సీరాయఁడు పరిపాలించెను. క్రీ॥ శ॥ 1710 ప్రాంతముల నున్న గోగుల

పాటి కూర్మకవి, అడిదము సూరకవుల కించుక ప్రాయ్వుఁడో, సమకాలికుఁడో యీ కవి యైయుండును.

ఈ శతకకర్తను గుఱించి యొక కథ వాడుకలో నున్నది.

"ప్రథమమున నీతఁడు బళిరకతి వేల్పుశతకములో రాధను ప్రౌఢను గా వర్ణించుచు పచ్చిశృంగారములో జెప్పి రాధికగుట్టు నంతను బయటఁ బెట్టుటచే రెండుబది పద్యములు చెప్పునప్పటికిఁ బ్రతిపద్యమునకు రాధాకృష్ణులు ప్రత్యక్షమగుచు, పిమ్మట వారు కినిసి గ్రంథకర్త నంధుఁ డగునట్లు చేసిరనియు పిమ్మటఁ గవి యుపమాక వేంకటేశ్వరశతకములో నలమేలుమంగను ముగ్ధగాను వర్ణించియేఁబదిపద్యములు చెప్పగానే తిరిగి నేత్రములువచ్చిన వనియు నొకగాథ వాడుకలో నున్నది. దీని సత్యాసత్యము లెట్లున్నను గ్రంథకర్త శైలియు, భావప్రకటనమును మిక్కిలి బాగుగ నున్నవనుటకు సందేహములేదు."

అని శ్రీవల్లూరి సూర్యనారాయణరావుపంతులుగారు (30-7-1918) ఆంధ్రపత్రికలో వ్రాసియున్నారు.

ఉపమాక వేంకటేశ్వరశతకము 1881 సంవత్సరమున విశాఖపట్టణమునందలి ప్రబంధకల్పవల్లిలోఁ బ్రకటించిరఁట! ఈ శతకము పాయకరాజపాళి కంకితము. ఇం దలమేలు మంగ వివాహాదికముల శృంగారవర్ణనము కలదు. ప్రాచ్యలిఖితాగారము 12-1-27 (4) సంఖ్యగల గ్రంథములో "Vaidarsu Appaya is the author" అని యెవరో—బహుశః బొగ్గిక దొరగారై యుందురు — వ్రాసియున్నారు. అది వారి కెట్లు తెలిసెనో తెలియదు. గ్రంథములలో గర్త

పేరు కనఁబడదు. పై కథ ననుసరించియు, క్రిందిపేరు ననుసరించియు నీ కవినామము శీర్షికగా నుంచితిని. ఇంతకంటెఁ బ్రబలనిదర్శనము దొరకువఱకు నిదియే నప్పుచుంటము. రెండుశతకములనుండియుఁ గొన్నిపద్యములఁ జూపెదను.

## (1) బళిరకతివేల్ప శతకము.

సీ. పొంచి తల్లిని మఱపించి జాళ్వామొల
నూల్చిమగంటల నుడినడంచి
పసిఁడిగజ్జెలను జొప్పడెడు చప్పుడు కుంచి
కుందనంపుమురిడి గొలుసును మురు
గున గట్టిగ బిగించి గూనల చెయిముంచి
చిన్న బొజ్జపై పాల్చినుక గనక
వస్తుపల్లవమున హస్తపల్లవము నోం
డొంటనుంచి భుజంబు లుబ్బఁబెంచి

గీ. మెడ నొకించుక కుదియించి మేనువంచి
కడలు వీక్షించి నీవు మీఁగడభుజించు
చక్కదనమెన్న వేనోళ్ళు చాలవన్న
బళిర కతివేల్ప పసిఁడి దువ్వలువదాల్ప!

సీ. మొకరి తుమ్మెదమూతి ముట్టని కొర్విచ్చిరి
కోయిల వాచవిఁగొనని చివురు
చిలుక ముక్కున నొక్క చెందనిబింబంబు
మెఱసిపోవకనిల్చి మెఱుఁగుదీవ
కసటివోఁ బన్నీటఁ గడగిన జవ్వాది
చొక్కమా గోవ కస్తురిబిడారు
కలికిరాయంచ క్రేగంటఁ జూడనితూఁపు
పైపొర విడని కప్రింపు టనఁటి

గీ. చిత్తజు మిటారి గేదఁగి చిక్కటూరి
కమ్మవిలుకాని జుల్మతీ కత్తలాని
కాయజోపనిషద్గాథకదరరాధ
బళిరకటివేల్ప పసిడి దువ్వలువదాల్ప॥

సీ. మొలకనగవుముద్దు మొగముచిగురుమోవి
మెఱుఁగు జెక్కుల మిస మిస నెసఁగ నొ
సలపయి ముసరి పెంపెసలాడు కురుల క
న్నులదీర్చి, బుగ్గపై నిలిపినట్టి
చిన్ని కాటుకచుక్క చెలువంపు బొమల న
డుమనిడ్డ, యుక్కబొట్టు చెలువడర
నడుగుదమ్మికి గంగ యలరు దేని గానె
గడుతండ్రివి యశోదపుడిసెను జల
ములకు నుడ్డుగుడిచి యల నలువగన్న
బొడ్డుదామర కొక గుడ్డ యడ్డమునుప
తగుదునని పవ్వళించితే తల్లియొద్ద
బళిరకటివేల్ప పసిడిదువ్వలువదాల్ప.

ఉపమాక వేంకటేశ్వరశతకము.

కాకర్లపూడి రామభద్రాపాయకరాయరాజమహాళి కంకితము.

ఇం దలమేలుమంగ వివాహాదికముల శృంగారవర్ణనము కలదు.

సీ. సిరివిరిబోడి చందురుతోడఁబుట్టువు
లేము లుడిపెడితల్లి వనయింట
నెలకొన్న చెలిమిన్న నలమేలుమంగవె
కొనిని కేళిఁ గనుమూయఁ దనకనుఁగవ

చేఱల మీఱుటఁజేసి తాఁగిలకిల
నగి చూచు చూపల్లనల్ల గల్వ
తూపురూపుగ దోఁపదోఁపగ పూంచకాం
చక మేచక కచకచంబు వంచి

నొవ్వఁ గెమ్మోవిఁ బల్మోన నొక్కఁదలఁచి
పెదవిమార్పులకై జంకువొదవి కొంకు
తరి సిరులచేత లోకముల్ దనుపుగాత
విబుధలోకేశ ఉపమాక వేంకటేశ॥

సీ. సారస్య మేర్పడ సాహితీకలశాబ్ధి
శేముషిమందాద్రిచే మథించి
యాకీర్తిరాకాసుధాకరుఁ గాకర్ణ
పూడివంశాంబుధి పూర్ణచంద్రుఁ
డగు రామభద్రు పాయకరాయరాజమా
ళి కొసంగి యా మాధురీసుధార
సంబు కాకవిదనుజనికరముల గికు
రించి బుధతతి కర్పించి గరిమ

గాంచి సాలంకృత యగు శృంగారసీస
శతకరాజలక్ష్మిని సంతసంబు గడక
నుడువలకనిత్తునీకు నహో పరాకు॥వి॥

సీ. పటికార్వ నెసఁగు మేల్వసిఁడి నెలాకలా
గున పంజరముఁ బాసి కులుకు-చున్న
రతి ముద్దుచిలక పాలంతిపయి పారవిప్ప
కప్పురంపు టనఁటి కరణి బరణి
వెడలించు నలయించు విలతులే లిదివెలఁ
దివియక వెలుంగ దేదీప్యమాన
భాసితశతకోటి పద్మరాగవసంత
పద్మరాగములీల పాలతరగ

గీ. మఱుఁ గరుగఁ దోఁచు చంద్రబింబంబు సరవి
నొరఁ వెరుకమరు కమ్మకొ ల్మెఱుఁగు సోగ
తెఱఁగునఁ జెలఁగె గదమంగ తెరతో లంగ
విబుధ లోకేశ ఉపమాక వేంకటేశ.

---

# గోగులపాటి కూర్మనాథకవి

ఈతఁడు వ్రాసినగ్రంథములు సింహాద్రినారసింహ శతకము, మృత్యుంజయవిలాస మను యక్షగానము, చోర సంవాదము ననునవి కనఁబడుచున్నవి. ఇతఁ డాఱువేల నియోగి. ఆపస్తంబుఁడు, ముద్గలగోత్రుఁడువాఁడు. బుచ్చన గౌరమాంబల పుత్రుఁడు. ఈతని తాత సూరనార్యుఁడు. ఈతని తమ్ములు వెంకన్న, కామన్నలు. శ్రీతిరుమల పెద్దింటి సంపత్కుమార వేంకటాచార్యుఁ డను వైష్ణవుని శిష్యుఁడు. ఈ విషయము లీతని మృత్యుంజయవిలాసమునం దీ క్రింది విధముగ వ్రాసికొనెను.

ద్వి. శ్రీసింహభూధర శ్రీకాంచితీర్థ। భాసురస్థలముఖ్యబహుదేశములకు
నాచార్య లుభయవేదాంతరహస్య। ధీచాతురాత్ములు తిరుమలవంశ
కలశాంబురాశిరాకాచంద్రమూర్తి। సలలిత పెద్దింటి సంపత్కుమార
శ్రీ వేంకటార్య దేశికుల శిష్యుఁడను। పావన గౌరమాంబా బుచ్చిమంత్రి
వరపుత్రుఁడను సూర్యవరునిపౌత్రుఁడను।ఇరువొంద కాశిరామేశ్వరముఖ్య
సరసదివ్యక్షేత్రి సంచారభవ్య। కరులైన వెంకన్న కామన్న యనెడు
ననుజన్ములనుగూడి యలరినవాఁడ * * శ్రీకూర్మదాసాఖ్యఁ బొందినవాఁడ!

ఈతని గురువులు శ్రీరామతీర్థవాస్థవ్యు లగుట నీకవి బాల్యమున శ్రీరామతీర్థవాసుల్తై యుండు రని శ్రీరామా రావుగా రూహించిరిగాని వేంకటార్యదేశికుఁడు మనకవికి మతగురువో, విద్యాగురువో తెలిసినఁ గాని యీసిద్ధాంతము నిలువదు. ఈతఁడు యౌవనమున విజయనగర సంస్థానమునం దలి శ్రీరామతీర్థను, పద్మనాభము, సింహాచలము మొద లగు క్షేత్రములయందు దేవస్థానాధికారిగా నుండెనని వాడు కయున్నది. ఈ కవి తనజీవితము నందలి చరమభాగమున గజపతినగరమునకు సమీపమునం దున్న దేవులపల్లిగామ ములో నుండె నని శ్రీరామరావుగారు వ్రాసియున్నారు. అచ్చటనే మృత్యుంజయవిలాసము వ్రాసెనఁట!

గీ. పరమభక్తిని గోగులపాటి కూర్మమంత్రి
మృత్యుంజయవిలాసమధురకావ్య
మొనర రచియింప సన్నిధి నుండి వ్రాసె
ధరణి నాదుర్తి హరిహరదాస ఘనుఁడు॥

ఈ హరిహరదాసుని వంశజు లగునట్టి యీదుర్తివా రిప్పటికిని దేవులపలిలో నివసించుటచేతను, దేవులపలిలో దేవాలయ మున్న స్థలము పూర్వము గోగులపాటివారి దైయుండె నని వాడుకగాఁ జెప్పుచుండుటచేతను బైయూహ సరియైనదే కావచ్చును. ఈతఁడు స్మార్తబ్రాహ్మణుఁడయ్యు వైష్ణవులశిష్యుఁ డయి వారికడ మతసిద్ధాంతములఁ దెలిసికొని తత్ప్రీతినిఁ గనఁబఱచెను.

ఈ కూర్మనాథుఁ డిప్పటికి 170 సంవత్సరముల క్రిత ముండె నని విశాఖపురిడిస్ట్రిక్టుమాన్యువలనఁ దెలియుచున్నది. (చూడుడు - 132, 133 పుట తెలుఁగుభాషాంతరీకరణము) విజయనగరప్రభు వగు మొదటి యానందరాజుగా రీతని పోషకుఁడై యుండనోపును.

ఈ కవి మృత్యుంజయవిలాసము మూఁడాశ్వాసముల గ్రంథము. యక్షగానరూపమున శివభక్తిప్రతిపాదక మైన కథను వర్ణించును. దీనిని శృంగారనాటక మేయప్రబంధ మని కవి వివరించెను. ఇందు మొదటి యాశ్వాసమునఁ బార్వతి జననము, ఇంద్రునియానతి మన్మథుఁ డాతని కడకు వచ్చుట వఱకుఁ గలను. రెండవయాశ్వాసమున మన్మథుఁడు శివునాశ్రమమునకుఁ జేరుట, పార్వతి తపస్సును గలవు. మూఁడవ యాశ్వాసమున సప్తఋషులు హిమవంతునికడ కేగుట, శివుఁడు తరలివచ్చుట, పార్వతీపరిణయము, కుమారోదయము తారకాసురవధ మున్నగునవి కలవు. ఈ యక్షగానము గాయకులు సొంపుగాఁ బాడుదురు. ఆంధ్రదేశ మంతట నిది వ్యాప్తిలో నుండెను. ఈ గ్రంథమువలనఁ గవి సంగీతసాహిత్యములయం దపారప్రజ్ఞ కలవాఁ డని తెలిసికొనఁగలము. కవి యుభయభాషలయందును మంచిపాండిత్యము కలవాఁడు. ఈతని పోకడలు మనోహర ప్రబంధచ్ఛాయ లనుటకు శ్రీ రామారావుపంతులుగారు కొన్ని పద్యములఁ జూపియుండిరి.

ఈ. నాయనుకూలభాగ్యసదనా యను నన్వీడనాడ నాయమా
నాయను, నిన్నుఁ బాయఁగలనా యను; నీవెతకోర్చుదాన నే
నాయను, వేఱుసేయఁదగునా యను, నోమదసామజంపుగు
న్నా యను, బల్కఁ వేమి పదనా యను, నేఁబగదానినా యనున్.

సీ. స్తనితారవార్భటీ జనితాతిభయవధూ జనతా స్వయంగ్రాహ వినుతజనము
కరకాంతధారా నికరకాంతమూ క్తికా కరకాయమాన భాకారఘనము
అవనీధరస్థల న్నవనీరబహురుచీ జవనాపతద్ధరీ భవనవనము
విపులావియన్మధ్య విపులాభపరిపూర్ణ చపలాభ్రభీతాహి చపలమనము

గీ. అఖిలసస్యావనము మయూరౌఘజీవ
ధనము పాంథమనోవిభేదనము జలప
దనము భూదేవతకుఁ జల్లదనము నగుచుఁ
బ్రికటగతిమించె నంతవార్షికపుదినము॥

మృత్యుంజయవిలాసము ముద్రితమై యీతని శతకము వలెనే ప్రచారములో నున్నది.

ఈతని చోరసంవాద మముద్రితము. దీని కేలక్ష్మీనారాయణనిలాస మని మాఱుపేరు. ఇది చిన్నగ్రంథము. విష్ణ్వాలయములలో జరుగు "దోఁపుడు" ఉత్సవమునం దర్చకులు చదువుదురఁట. గేయసంకలిత మైన దీనిప్రతులు పరిశోధక మహామండలిలో నున్నవి.

మనకుఁ బ్రస్తుతాంశ మీతని శతకపరిశీలనము. "18వ శతాబ్దోత్తరభాగమున మరాటీలు, పిండారీలు, తురుష్కులు మొదలగు కొల్లగాండ్రు శ్రీసింహాచలము వచ్చి గుడిప్రవేశించి సర్వవిధముల నాదేవాలయము మొదలగు పవిత్రస్థలములను

బాడుచేయు సమయమునఁ గూర్మనాథకవి శతృసంహారము నపేక్షించి దీనిని వ్రాసె నఁట." అని యీ శతకరచనమునకుఁ గారణమును శ్రీరామారావుపంతులుగారు నుడివియుండిరి. కవి స్పష్టముగా మహమ్మదీయుల ముట్టడినే వర్ణించి "యవనరాట్సంతమసముబాసె" "తురుష్కుల నిర్జింపు" మొదలగు మాటల వాడియుండుటచే నిది మరాటీలదోపిడికాని, పిండారీలదండుకాని కానేరదు.

కవి యావేశముచే రచియించిన మహాశతకముకాని యిది సామాన్యమైనది కాదు. ఇది వ్రాయునప్పుడు కవి భక్తిచే నుద్రిక్త హృదయుఁడై యుండెను. సంగతి సందర్భములఁ జూచి శతకపరిశీలన మొనరించినచో నిది కవి ముట్టడి సమయముననే కంపితగాత్రముతో – కన్నులనీటితో – భగవంతునిపై సంపూర్ణ విశ్వాసముతో – తనదేవునిపై పరిపూర్ణానుగ్రహముతో — నీ పద్యము లాశుధార నుచ్చరించె నని తోఁచును.

ఈ శతకమునుగూర్చి చెప్పుకథ లోకవిదితము. సింహాచలమును, తత్ప్రాంతప్రదేశములను దురుకలు ముట్టడించి కొల్లఁగొట్టుచుండిరి. "ఈయాంధ్రసృష్టి నిల్పు దేవా!"యని భక్తుఁడు ఘోర దుఃఖముచేతను — తురుష్కులచౌర్జన్యదర్శనముచేతను – గలిగిన మంటలో నీ శతకము నారంభించి, దేవు నుద్దేశించి ముఖాముఖి మాట లాడి, ప్రతిమాలి, నిం

దించి, హాస్యముచేసి పద్యములఁ జెప్పెను. కొన్నిపద్యములు చెప్పుసరికిఁ గొండపై నున్న పుష్పలతలనుండియో, ఫలవృక్షములనుండియో, లక్షలకొలఁది తుమ్మెదలు, తేనెటీఁగలును లేచి, మహమ్మదీయులరక్తములు స్రవించునట్లు కుట్ట నారంభించెను. వారి కత్తులు, తుపాకులు వృథయయ్యెను. ముట్టడి వీడి తుఱకలు పారిపోయిరి. ఇది వాడుకగా నిప్పటికిఁని జెప్పుకొనుటయేగాక యిది సత్యమని యనుమానించుటకు వీలైన నిదర్శనములు కొన్ని కనఁబడుచున్నవి.

(1) అట్లు వచ్చిన తుమ్మెదలు కొందఱు మహమ్మదీయుల విశాఖపురివఱకును దరిమి యచ్చట నొక కొండబిలములో దూరి తుమ్మెద లదృశ్యమైనవఁట. ఈ సంగతి జరిగినప్పటి నుండియు నా కొండకుఁ దుమ్మెదలకొండ యనిపేరు వచ్చిన దఁట! ఈ కథ చిరకాలమునుండి వాడుకలో నున్న ట్లీక్రింది పద్యములు సాక్ష్య మీయఁగలవు.

సీ. కారుణ్యదృష్టిచేఁ గని మమ్ము రక్షించి । నీరజేక్షణ నీవు నేఁడు పంపఁ
బారసీకులదండుపైఁ గొండలోనుండి । గండుతుమ్మెదలు నుద్దండలీలఁ
గల్పాంతమున మిన్నుఁ గప్పి భీకరమైన । కాలమేఘంబులు గవసినట్లు
దాఁకి భోరున రక్తధారలు దొరగఁగాఁ । గఱచి నెత్తురుపీల్చి కండలెల్ల

గీ. నూడిపడ నుక్కుమూఁతుల వాడిమెఱసి
చించి చెండాడి వధియించే జిత్రముగను
నొక్కొక్కనిఁ జుట్టిముట్టి బల్ మిక్కుటముగ
వైరిహరరంహ! సింహాద్రినారసింహ!

సీ. గీ. అరుల బరిమార్చి వైశాఖపురసమీప
గిరిబిలంబున డాగి బంభరము లెల్ల
నదిమెందల్ తుమ్మెదల మెట్టయండుర్వి దాని
వైరిహారరంహ! సింహాద్రినారసింహ!

ఈ పద్యములు శతకకర్త శతకము తరువాత వ్రాసి యుండెనో - యితరులే వ్రాసిరో - చెప్పలేము కాని శతక మునకు సమీపకాలమునసే పుట్టియుండవచ్చును. అప్పటికే మనపూర్వులు చల్లగాలికిఁ బ్రసిద్ధి చెందిన వాల్తేరునకు వైశాఖపురి పేరు నాడుటవలన నెండకాలము కొఱకే యీ వైశాఖపురి మనపూర్వులు కట్టించి సార్థకాభిధాన మొసంగి యుండిరేమో?

(2) శతకములోఁ గవి వ్రాసిన పద్యముల వరుస చూచిన ప్పుడు కూడఁ బైకిఁ నమ్మినను నమ్మకపోయినను మన కొక ప్రబలమైన యనుమానము పొడమక తప్పదు. శతకారంభ మునుండి 67 పద్యములనఱకుఁ గవి భగవంతు ననేక కరినోక్తు లాడుచు వ్రాయును; బ్రతిమాలును; ప్రార్థించును; నిందిం చును; భగవంతుని యుద్ధసన్నద్ధునిఁ జేసి కయ్యమునకుఁ బురి కొల్పును. తనయెదుట భగవంతుఁడు ప్రత్యక్షమైయున్నట్లు భావించి మాటలాడును. అతని కపకీర్తి వచ్చునని భయపె ట్టును. లెమ్మ్ల లెమ్మని తొందరపెట్టును. కవి పడుపా ట్లా పెరుమాళ్ళకే యెఱుక! తుదకు 68 పద్యమున

సీ. కంసాది దుష్టవిధ్వంసనం బొనరించి । ధరణిఁ బాలించు నుదారకరుణ

గీ. వినుటయేకాని కన్నులఁ గనుటలేదు।కంటి మిప్పుడు యవనుల గర్వమణఁచి
ప్రజల రక్షించు నీదు ప్రభావమెల్ల। వైరిహారరంహా! సింహాద్రినారసింహా!

కవి కనుగొనిన దేది? ఆతఁ డెచ్చటను తుమ్మెదల మాట చెప్పలేదు. ముట్టడి ప్రారంభమైనప్పుడు కవి శతక మారంభించి తురకలు కొండ యెక్కఁజుండఁగా నిది చెప్పఁ చుండవచ్చును. 67 పద్యము లగుసరి కేదో మార్పు గలిగి ముట్టడి భంగముకాఁగా యవనులు పారిపోయి యుందురు. అట్లుకానినాఁడు పై పద్యమునందు భగవంతునిమహిమ నేఁడు కన్నులారఁ జూచితి మని కవిచెప్పవలసిన యగత్యము లేదు. 68 పద్యమునుండి కవి తా నావఱకుఁ జేసిన భగవన్నింద కపరాధ మొనర్చితి నని మన్ననలు వేడును.

ఇతఁడు కూర్మనాథకవికాలమున నిట్టి తుఱకిలదం డేది వచ్చెను? ఆతఁ డేరాజులకాలమువాఁడు? అప్పటి దేశస్థితి యేమి? అని మనము ప్రశ్నించుకొని చూచినచో విశాఖపురి మండల చరిత్ర మించుక సాయపడుచున్నది. అందలి సారాంశ మిచ్చటఁ గొంచము చూపెదను.

18 వ శతాబ్దారంభమునందు ఫక్కీరలీఖానుఁడో, (జౌరం గజేబు ప్రతినిధి) "ఆసోఫ్‌జా" యను "నిజాముల్ ముల్కు" సైన్యములో, ఉత్తరసర్కారులఁ బీడించుచుండెను. క్రీ॥ శ॥ 1724 వఱకు నుత్తరసర్కారులు హిందూ ప్రభువులే పాలించు చుండిరి. ఇంగ్లీషువారు విశాఖపురిలో వర్తకము చేయుచు

"ఆనందరాజు" (విజయనగరపుపభువు) పాయకరావు (ఉత్త
ళుఁడు. అనకాపల్లికడ పభువు) గార్లిరువురకు నప్పు లిచ్చి
యుండిరి. ఈ యప్పిచ్చినయాంగ్లేయుఁడు "హాలుకొలఁబు
దొర". ఈతఁడు ఫక్కీరలీఖానునికడ రసూరమి యబలక్షవర
హాలు బదులుచేసి యవి జగ్గప్ప యను బ్రాహ్మణుని ప్రోత్సాహ
ముచే సి హిందూరాజులకు బదు లిచ్చియుండెను. హాలూకొ
లంబుదొరను ఫక్కీరలీఖానుఁడు తొందరపెట్టి తనసొమ్మాయ
మనఁగా, హిందూరాజు లప్పులు తీర్పనందున నింగ్లీషువారు
జగ్గప్పను బట్టి తెప్పించి, బ్రాహ్మణుఁడు లోకువ కావున
నాతని నాగుపాములచేఁ గరపించి చంపించిరి. ఈ స్థితిలో
బహుశః "ఆసోపుజా" దండెత్తివచ్చి హిందువులరాజ్యము
నాక్రమించుకొనెను. ఇప్పుడేయీ సింహాచలము కూడ ముట్ట
డింపఁబడి యుండవలెను. క్రీ॥ శ॥ 1724 కుఁ బూర్వ ముత్త
రసర్కారులలో మహమ్మదీయ ప్రచార మున్నను, హిందూ
రాజులే బలవంతులై స్వతంత్రముగఁ బరిపాలించుకొనుచుం
డుటచే దేవాలయముల ముట్టడించు వఱకుఁ బ్రభువు లూర
కొనియుండరు. తుఱుకలు రాజులఁ గొట్టుకుండ దేవాలయముల
ముట్టడింప సాహసించియుండరు. పూర్ణనాథకవి వర్ణించిన
దేశస్థితి, సింహాచలదేవాలయపు ముట్టడికిఁ బూర్వ మరాచ
కముగఁ గన్పట్టును. అందువలన నీ శతకనిర్మాణము క్రీ॥ శ॥
1724 నకుఁ బిమ్మట జరిగిన మహాకల్లోలదినములనే జరిగియుం

డవలె నని నే నూహించుచున్నాను. ఈ విషయ మింకను బరి శీలనార్హమైనది.

దారుణ మారణ కర్మ కొడిగట్టి, పల్లెల దోచుకొని, పట్టణముల నిర్మూలన మొనరించి, యగడ్తలఁ బూడ్చి, కోట గోడలఁ గూల్చి, జనుల నడవులపా లగునట్లు చేసి, స్త్రీల మానభంగ మొనర్చి, ప్రజల మతభ్రష్టుల నొనర్చి దేశ ముల్లోలకల్లోలిత మైనప్పటి నఁ గవు లాసంగతి వ్రాయవల సినంత యుద్యోగము కలుగలేదు. పై పనులఁ జేసి తుదకుఁ దమపాపములఁ గంటెఁ బ్రీతికరము లగు దేవాలయముల ముట్టడించి తమ యిష్టదైవముల యాభరణములఁ దెప్పించిన ప్పుడే కవు లుద్రిక్తహృదయులైరి. మతము, దైవము వీనిని, బరిభవించిన మహమ్మదీయులు ప్రతిఫలము త్వరలోనే యను భవించి యార్యావర్తమున రాజ్యపదభ్రష్టు లైరి. ఇప్పటికిని మిగిలియున్న సున్నీలలో నూటికిఁ దొంబదిమంది యొక ప్పుడు హిందువులసంతతిగా నుండినవారే! వా రిండియనుక్రి స్టియనులవంటివారే — మనసోదరులే — కాని యన్యులు కారు. వీ అందఱు పూర్వులు నిష్టపడి మహమ్మదీయు లైరని యైనఁ జెప్పలేము. ఔరంగజీబుతో మహమ్మదీయప్రభుత్వ సమాధి ప్రత్యూట పూర్తియైనది.

ఆ కాలమునం దొక్క సింహాచలమేగాక తిరుపతి, శ్రీరంగము, మొదలగు దివ్యక్షేత్రములుకూడఁ దుఱకలు

దండెత్తినట్లు కొన్నిశతకములు సాక్ష్యమిచ్చుచున్నవి. మహమ్మదీయులు తమ మతప్రచారమునకే గాక ధనాపేక్షచేఁ గూడ నీ దేవాలయముల మట్టడించి యార్యావర్తమున పూఁతి విరుగని విగ్రహమును జూడ మని నియమ మేర్పఱుచుకొని పరివర్తించి రనవచ్చును. దేవాలయముల యందు — ముఖ్యముగఁ దిరుపతి సింహాచలములయందుఁ గృష్ణరాయాది ప్రభువులు విలువగల హారములు, బంగరు గిన్నెలు, ఆభరణములు సమర్పించినట్లు శాసనము లనేకములు కనఁబడుచున్నవి. కాని యీ వజ్రాలపేరులు — యీ ముత్యాలహారములు — ఇప్పు డేవి? గజనీమహమ్మదు సోమనాథ దేవాలయము మొదలు దేవాలయధనరాసులు తుఱకలపా లైనట్లు చరిత్రపాఠకు లెఱుఁగనిదికాదు.

మహమ్మదీయులైనను దైవములేని నాస్తికులు కారు. జ్యోతిషము, పిశాచములు, యంత్రములు, తాయెత్తులు; పూనుటలు, మొదలగువానియందు నమ్మకము లున్నవాఁడు. కారణము తెలియని వానికిఁ బరమేశ్వరమహిమము మఁడి పెట్టినప్పుడు నమ్మువారే! భక్తుల మహిమచే నేమి, భగవంతునిలీలచే నేమి, తుఱకప్రభువులు భద్రాచలమునకు ధనమిచ్చుట, సింహాచలమునఁ దుమ్మెదలు తోలుటవలనఁ బారిపోవుట మొదలగుచర్యలచేఁ గొన్ని సమయముల భయకంపితులై హిందువుల బాధించువారుకారు. ఇంతయేల? బీజ

పూరుకోటలోఁ దుఱుకనవాబులు పూజించెడివా రని చెప్పు నరసింహస్వామి దేవాలయము నవాబులగోరీఁ ద్రాళ్ళ నడుమ, తుఱుకసామ్రాజ్యభగ్నచిహ్నములగు శిలలనడుమ నవ్వుచు, చెక్కుఁ చెదరక, రాజ్యముల వినశ్వరత్వమునకుఁ బరిహసిం చుచు నిప్పటికి ధూపదీపనై వేద్యములతో విరాజిల్లుచున్నది. నేను పోయినప్పుడు చూచియుంటిని. ఇప్పటికిని బురాణపఠ నాదులు దివ్యముగ జరుగుచున్నవి. కావునఁ దుఱుక లైన భక్తి కొక్కప్పుడు విన్రము లగుచుండిరి.

తుమ్మెదలు తుఱుకవాండ్రను దోలుచున్నందులకు సంతసము చూపుచున్న ట్లనుమానింప వీ లున్న సంగతులను వినుఁడు.

శత్రువుల బలములు కొండనెక్కి ముట్టడింపవలెను గదా. ఆ సమయమునఁ గాకతాళన్యాయముగ ననేక తేనెటీఁ గలు లేచి యవనులఁ బారద్రోలఁ బద్యములు చెప్పుచున్న భక్తుఁ డది భగవంతుని పంపని విశ్వాసముతోఁ దనభక్తికి దేవుఁడు మెచ్చి పంపె నని దేవుని నుతించుచుఁ దక్కినపద్య ములు చెప్పె ననినైన విశ్వసింపవలసివచ్చును. కందిరీఁగలు వానియంతట నవియే లేచినచో, భగవదుద్దేశమో, కవి మాహాత్మ్యమో, యెవ్వరు నిర్ణయింపఁగలరు? ఇది కర్మపద్ధతి. ఎవ్వరికిఁ దోచినట్లుఁ యెవరి మతానుసారము వారికథ సమ్ము దురుగాక! దైవపౌరుషములలో నెద్ది ఘనతకలదో తేల్చినవా

రెవ్వారు? ఆ సందేహము సృష్టితోనే పుట్టినది. తన్వినాశముతోఁ దీరవలెఁ గాని యెన్నిమతములు బయలుదేరినను, ఖండించినను పూర్వపక్షసిద్ధాంతగ్రంథములే పుట్టును గాని సందేహము చావదు. అది భగవంతుని యినుపపెట్టెలోని పరమరహస్యము! మనుష్యబుద్ధికి సులభముగఁ జిక్కనని తోఁపదు. అది యట్లుండనిండు.

"సీ. జయమాయె యవనరాట్సంతమసము బాసె
భవదీయ భాస్వత్ప్రభాబలమున
భువనజాతంబులు పొలుపుచేఁ జెన్నొందె
దిక్చక్రములు చాల తెలివినొందె
కమలజాదుల నుతు ల్గణనసేయని నీవు
లీల నామనవి చెల్లించినావు
బ్రహ్మాండభాండ సంభరణలీలాఘను
నిల నిన్ను మెచ్చి యేమియ్యఁగలను

గీ. తోఁచ దిఁక నెట్టులిదె నాకుఁ దోఁచినట్లు
తులసిదళ మొక్కటిత్తు సంతోషమొందు
మదియె యగణితపూజగా నవధరింపు
వైరి హరరంహ! సింహాద్రినారసింహ!

ఇట్లు తనకోర్కె నెరవేరినట్లు కవి చెప్పుటచే నిందు కొంతసత్య ముండియుండవలెను. కవికాలమునాఁటికి యవను లబాధ లతిక్రమించినట్లు చరిత్రలు సాక్ష్య మిచ్చుచున్నవి. తుమ్మెదలమెట్ట యిప్పటికిఁ గన్పట్టుచున్నది. ఆస్తికులై సవారిది పరమసత్య మని నమ్మిచున్నారు. కొందఱు నవనాగరకులిది యసత్య మనుకొన్నను, అనేకఫలపుష్పభరితమైన సింహా

చలముపై ననేక తేనెటీగల తేనెపట్టులు పెట్టుకొని యుం డును. చెట్లను, పొదలను, కొట్టివేయుచు మహమ్మదీయుల సైన్యములు కొండనెక్కు-చుండగా నా తేనెటీగల శాంతికి భంగము కలిగి ఝున్మని లేచి సైన్యమును దాఁక, కాకతాళ న్యాయముగఁ గలిగిన యీ సంరంభమును జూచి యిట్లు తన భక్తికి మెచ్చి భగవంతునిపంపుచే నీయీఁగలు వచ్చిన వని కవి తలంచియుండొ ననుకొనఁగూడదా? ఏది యెట్లున్నను కవి శతకము నందలి పై పద్యమే కథ సత్య మని తలంపఁ జేయు చున్నది.

శతకము నందలి కొన్నిపద్యములఁ జూపెదను.

సీ. సముదగ్రిమగు సముద్రముఁ జొచ్చి యీఁదుటో
కొండనెత్తినఁబెట్టి కొంటయొక్కొ-
ధారుణీస్థలిదగ్రివ్వి తలనెత్తుకొంటయో
గొబ్బున సింగంపు బొబ్బయిడుటో
యడుగిడి త్రైలోక్య మాకగ్రిమించుటయొకొ-
వేయిచేతులవాని వేయుటొకొ-
యొక శరాగ్రమ్మున నుదధి నింకించుటో
కరిపురంబెల్లఁ బెగల్చుటొకొ-
కరుణ జగములఁ బ్రోచుటో తురగమెక్కి-
ఘనరిపులఁగొట్టుటో తురష్క- వధయెంత
కొండయె క్కెదు బ్రతిమాలుకొనిన కొలఁది
వైరి హరరంహ! సింహాద్రి నారసింహ! 17

సీ. పాలీయవచ్చిన భామినిపాణింబు
లపహరించి చెలంగినట్లుగాదు

యాగోత్సవంబున కతిమోదమున బిల్వ
నపుడు మామను ద్రుంచినట్లుగాదు
చేతగాకొక నరుచేతఁ జుట్టంబుల
నందఱఁ జంపించినట్లుగాదు
తుంగ గల్పించి యుత్తుంగవంశదోహి
మాచరించి చెలంగునట్లుగాదు
పరబలంబిది నీప్రజ్ఞ పనికిరాదు
లెమ్మికను మీనమేషముల్లెక్క యిడక
చూరవతురకలు గొట్టఁగాఁ జొక్కలెదురె
వైరిహారరంహ! సింహాద్రి నారసింహ! 23

సీ. తపనీయకశిపుండు దండించు తరువాత
కాని ప్రహ్లాదునిఁ గావలేదు
కురురాజు పాంచాలి కొప్పుపట్టీడిపిం
చిన వెక్కగాని రక్షింపలేదు
కరిరాజు మొసలిచేఁ గడుకష్టపడిన పి
మ్మటగానిఁ వేంచేసి మనుపలేదు
పాండవుల్లాభలఁ బడినయనంతరం
బునగాని సిగులిచ్చి బ్రోవలేదు
భక్తులెప్పుడు కొన్ని యాపదలపడక
ముందు పోషింప వట్లయా కొందరికిని
మును శిశువు నేడిపింపక ముద్దు రాదు
వైరిహారరంహ! సింహాద్రి నారసింహ! 31

సీ. .అలవిప్రభార్యయా నదితిపాల్ దార్చివుట
బలియాచనావృత్తి పాదుకొనియె
క్షత్రియకన్యయా కౌసల్యబాల్ ద్రావ
రావణాదులఁ ద్రుంచి పరిబలినావు
గొల్లయానందుని కులసతిపాల్ దార్చివ
పసులఁగాచెడు బుద్ధి పట్టువడియె

నిసుమంత విసఁపురక్కసి పాలు చవిచూడఁ
గాబోలు మాపట్ల కఠినవృత్తి
పాలకాగ్రణియైన గోపాలబాల
పాలబుద్ధులుమాని మాపాలఁగలిగి
పాలన మొనర్పవయ్య కృపాలవాల
వైరిహరరంహ! సింహాద్రి నారసింహ! 35

సీ. చాటకపోఁజుమీ చాలబోర్వక యున్న
నాఁటిర్వేపల్లెలో ఓటిమాట
పర్వకటింతుఁజుమి మమ్మ రక్షింపకుండిన
తగగొల్లచెలుల వస్త్రములమాట
దాఁచనుజుమి మమ్మదరిజేర్వకుండిన
కొంకక మధురలో కుబ్జమాట
పైటఁబెట్టెదజుమీ పాలింపకుండిన
కాలయవనునాటి కానిమాట
మర్మ మెటిఁగిన వారితో మానువాదు
పైసిబోఁగొట్టుకోకు మాపాలఁగలిగి
సాధురక్షణ దుష్టశిక్షణ మొనర్పు
వైరిహరరంహ! సింహాద్రినారసింహ! 43

సీ. మా మొఖాసాకు గ్రామంబు లిమ్మనలేదు
కొంపలు గాల్వింప కూడదంటి
కరిహయాదుల మేము గాంక్షింపఁగా లేదు
గోవధమాన్వించి గ్రోవ్వుమంటి
మాకు మిమ్ములను సామ్రాజ్యమిమ్మనలేదు
జనులను దోపింపఁ జనదటంటి
స్వామి మాకొఅకేమి కామింపఁగాలేదు
క్షితిలోనఁ బ్రజల రక్షింపుమంటి
చెలఁగి నీపదసేవలు జేయుమాకు
వే ఱొకోరిక లేటికి వెన్నగలుగ

నహహా! నేటికి నేతికి నంగలార్ప
వైరి హరరంహ! సింహాద్రి నారసింహ! 54

సీ. మున్ను తాటకపాణిముల్గొన్న బాణంబు
మెఱసి సుబాహుదున్మిన విశిఖము
మించి విరాధు ఖండించిన పరిదరంబు
ఖరదూషణాది సంహరణశరము
మాయలమారీచు మదమణంచిన తూపు
ఘోరకబంధునిఁ గూల్చు సిలుగు
వాలిని బలశాలిఁ గూలనేసిన కోల
జలధి నింకించిన సాయకంబు
రావణాది మహాసురరాజి నణఁచు
చండకాండంబు లేమాయె చటుల యవన
ఖండనమునేయ నయ్యంబకముల బలుపు
వైరిహరరంహ! సింహాద్రి నారసింహ! 67

## సజాతీయ శతకములు.

### (1) శత్రుసంహారశతకము.

సీ. అవిగో నిరంతరోద్యద్ధాన ధారాళ
ధారాళగోద్దండ దంతిఘటలు
అవిగో యసంఖ్యాత పవమాన జవమాన
ధాటికాఘోటికోద్ధతరజంబు
లవిగో నిరాఘాట హాటకధ్వజపట్ట
పటపటత్కార ఝంపామరుత్తు
లవిగో భటోద్భటాద్యంత భీకరకరా
ళి కృపాణ కర్షస్ఫులింగపంక్తు
లనుచు సురతానియబ్బుల గననెమోవి
గుంటకావలి జలదంకి కొడవలూరు

గండవరములు మును ముస్నెకలవరించె
శత్రుసంహార! వేంకటాచలవిహార! 4

సీ. వడిగుళ్ళు సొచ్చి దేవళ్ళ బద్దలు చేసి
థట్టించి తేజీలఁ గట్టునపుడు
జిగురుపాలకటంచుఁ జిగిరించు రావిమ్రాఁ
కులు నజ్జునజ్జుగాఁ గొట్టునపుడు
గురుసార్వభౌముల గోడుపోసుక పట్టె
నామము నొ్మదలంట నాకునపుడు
గద్దించివెస వైదికప్రబాపనయ్యల
పిల్లజుట్లూడంగఁ బెఱికునపుడు
నెక్కెమా నీకుఁ దురకలఁ జక్కసేయ
విన్నవించితి నా వెట్టివిన్నపంబు
పరఁగ మీచిత్తమిదె నాదుభాగ్యమార
శత్రుసంహార! వేంకటాచలవిహార! 5

సీ. తాళ్ళపాకచినన్న దండెమీటులుగావు
గోమాంస భుగ్ధసుర్గుణరవములు
బంటొసంగిన బంకమంటి ప్రువ్వులుగావు
యవనాధముల చిలుకంపగములు
సాముడ్డిగియు నీటిచల్లులాటలుగావు
పాశ్చాత్యభటుల తుపాకిగుండ్లు
నంపెంగబాకులు జరిగింపులుగావు
రిపులపాశెములు దర్శించుపగలు
బంటుపంతము దగదంచుఁ బంటకాఁపు
దనము గైకొంటి విది మంచిగుణము దినము
జనము దెచ్చిన ధనము లప్పనము లిచ్చి
శత్రుసంహార! వేంకటాచలవిహార! 11

సీ. మొన్న గన్నడవారి ముద్దులాడిమిటారి
కెమ్మోవిఁ జూచి గుక్కిళ్ళు మింగి

నిన్ను నంబిమిటూరి నెఱనీటు ముక్కు-ముం
గఱఁ జూచి మది జాలుగాఁ గరంగి
నేడు కోమటివారి నెలఁత మేల్గబ్బిగు
బ్బిల హొయలూచి పైఁబడఁ దలంచి
యిపుడు ద్రావిడభామ యెటమోము చక్కఁద
నముఁ జూచి చాలదిగ్భ్రమము బొంది

తత్తరించెద వితర సుందరుల కాంక్ష మాను
మాయమ్మ యల మేలు మంగ కంటేఁ
జక్కనివధూటిఁ గలదె ముజ్జగములందు
శత్రుసంహార! వేంకటాచలవిహార! 13

సీ. పొట్లేళ్ళగతిఁ బట్టి బోడిసన్యాసుల
ఢీయని తాఁకులాడించు నొకఁడు
సోమయాజుల బ్రహ్మసూత్రముల్ ద్రెంచి సిం
గాణి విండ్లకు నల్లెఁగట్టు నొకఁడు
ఖూబ్ ఘూడా యంచు గుడికీలు గుఱ్ఱము
నెక్కి ఢీయని తరఁ బెత్తు నొకఁడు
పైకాలు గొమ్మని బల్మిఁ గోమటివారి
చెలువపైపడి బూతు సేయు నొకఁడు

యవనసమ్మర్ద దుర్దినంబైన దిగువ
తిరుపతినిఁ జూడు మిటువంటి తతిని నిదుర
పోవుచున్నాఁడు మీయన్న లేవలేక
శత్రిసంహార! వేంకటాచలవిహార! 15

సీ, సీకాయిపాదలు కొఱ్ఱింజమట మాగుడు బొంద
ళాలంటి వేఱిలి వేఱులుఁగాని
గందంపుఁదరుల గల్లదుర నెత్తురుపచ్చి
తోళ్ళంటి తూలినఁ దూలుగాని
పావన తీర్థము ల్వలలఖండపు జిడ్డు
చమురంటి దుమికిన దుముకుగాని

మణిశిలామార్గము ల్మస్తిష్క జంబాల
ఝురులంటి జాతీన జాఱుఁగాని
జీర్ణకర్ణాటలక్ష్మి రక్షింపలేవె
చెండిరాతుల దిర్మలకొండ నెత్త
మెంత గౌలైన మది నసహ్యించుకొనక
శత్రుసంహార! వేంకటాచలవిహార! 29

సీ. ఏకాగ్రనాథుండు లోకభీకరమైన
హాలాహలముఁ గ్రోలి సోలినాఁడు
కాళహస్తీశుండు కప్పెరగొని బిచ్చ
మెత్తుకో నింటింటి కేగినాఁడు
అల చిదంబరుఁడు దిగంబరవేషము
పూని యదృశ్యమై పోయినాఁడు
భ్రమరాంబికాభర్త భస్మాసురుని కుల్క
పంచబంగాళమై పాటినాఁడు
వీరు నీ కూర్మిసఖులు నీ వీరవరులు
కోపుదప్పిరి నీవును మోపలేవు
చివ్వకెవ్వార లిఁక మొనసేయువారు
శత్రుసంహార! వేంకటాచలవిహార! 48

సీ. మామిడకిర్రింది సోమరిపోతు శ్రీభాష్య
కారుల కేల సంగరము గొదువ
అలు మేలుమంగ సొమ్ముల పెట్టియలు కాచు
కొనియుండుటే చాలు హనుమనికిని
తీవిని బంకమంటి విరు ల్మమర్పించి
తెరు గాటు కరిగెను గురువనంబి
చెంచుమి తారితో బంచబాణక్రీడ
లోలుఁడయ్యెను కప్పడాల నృహరి
నీకు మదికోప మింతయు లేకపోయెఁ
బోయెగాకేమి తొండమా న్భూమిపాలుఁ

దున్న నింతకుఁ దురకల మన్నిగొనడె
శతృసంహార! వేంకటాచలవిహార! 49

సీ. కటకేందృకూతు నీ కొగిఁటిలోఁ జిక్కి
జెళ్ళపిళ్ళస్వామి చేతఁగాదు
కృష్ణమాచార్యు సంకీర్తనంబులజోక్కి
సింహాద్రి యప్పయ చేతఁగాదు
కవ్వంపుకొండ సంఘర్షణోద్ధతిఁ జిక్కి
శ్రీకూర్మనాథుని చేతఁగాదు
సాంఖ్యతోండనిరాళ జళికెంతయును ద్రుక్కిఁ
జెన్నమల్లేశుని చేతఁగాదు
పవన జవన నిరాఘాట యవనఘోట
హరణ జయధాటి మీ చేతనౌనె మేటి
వాఁడువొక సన్నజూడు మేలాపరాకు
శతృసంహార! వేంకటాచలవిహార! 52

ఈ పై శతృసంహారశతకమను వేంకటాచలరమణ శతకమును వ్రాసిన కవి యెవ్వరో తెలియదు. నేను వివిధ ప్రదేశములయందలి 3 ప్రతులఁ జూచితిని. 99 పద్యములు మాత్ర మున్నవి. ప్రారంభ పద్యము, తుదిపద్యమును గనఁ బడవు. ఈ శతకము తుఱక లారంగజేబు కాలమునందు క్రీ॥ శ॥ 17 వ శతాబ్దమధ్యమున 1670 ప్రాంతముల చిత్తూరు, నెల్లూరుమండలముల దోపిడిచేసిన కాలమునందుఁ బుటినది. దీనిని గోగులపాటి కూర్మనాథుఁడో, ఆతని వరహానరసింహ శతకము నీ శతృసంహారశతకకర్తయో చౌర్యము చేసి యుండవలెను. సమాన పద్యములు, భావములు, వాక్యము లును గూడఁ గనఁబడుచున్నవి.

ఇట్లే శత్రుసంహార మొనర్పు మని వ్రాసిన శతక ములు కొన్ని కనఁబడుచున్నవి.

(2) పశ్చిమరంగశతకము.

శత్రుసంహార మొనర్పు మని, దానికిఁ బ్రయత్నించు దేవరాయనికిఁ దోడ్పడు మని పశ్చిమరంగని సంబోధము,

క. ఈ వేళ దేవరాయధ । రావరునకు జయ మొసంగరా సమరాహం
భావ భవవిభవ సుభగం । భావుక బాహా రథాంగ పశ్చిమరంగా!॥

ఎవ రెప్పుడు వ్రాసినదో తెలియదు. (14—8—8 (1) ఓ. లై.)

(3) "రాక్షసవిరామ కస్తూరిరంగధామ" యను మకు టము గల "గంగధామశతక" మొకటి తుఱికలదండు పైఁ జెప్పినది. (14-17-12 ఓ. లై.) 54, 55 పుటలు.

(4) "రాత్రిచరవైరి కస్తూరిరంగశౌరి!"అను శతకము.

(5) విశ్వనాథశతకము (అమలాపురపు సన్న్యాసికవి, పాలతేరు కుమ్మరిది.)

---

# వెలగపూడి కృష్ణయ

ఇతఁడు కృష్ణకర్ణామృతమును వ్రాసిన వేంగనార్య వంశములోనివాఁడు. భానుమద్విజయమనెడి ద్వ్యాశ్వాస ముల ప్రబంధమును వ్రాసెను. ఇతఁడు మాలతీమాధవమను సంస్కృత నాటకమునకుఁ దెలుఁగుచేయుటయే గాక, గాళికా శాస్త్రమను బల్లిపలుకుశాస్త్రమును, చతుర్విధకందశతకము, అను పద్యకావ్యములును, వేదాంతసారసంగ్రహ మను వచన కావ్యమును రచియించినట్లు భానుమద్విజయపీఠికలోఁ జెప్పు కొనినాఁడు.

(1) మాలతీమాధవము (శృంగారకావ్యము.)

(2) గాళికాశాస్త్రము (ఏకాశ్వాసము)

(3) చతుర్విధకందశతకము (శతకము)

(4) వేదాంతసారసంగ్రహము (వచనము)

(5) చాటుకృతులు (మఱికొన్ని)

ఈతని వంశపువారి కృతు లివి యని చెప్పెను.

(1) గాంగేయోపాఖ్యానము

(2) సుమంతోదయము

(3) ఆంధ్రికర్ణామృతము

(4) వజ్రభుజోపాఖ్యానము
(5) సేతుమాహాత్మ్యము
(6) దత్తాత్రేయచరిత్రము
(7) మర్యాదరామసచివచరిత్రము

మర్యాద రామన్న క్రీ॥ శ॥ 1720 కిఁ బూర్వుఁడని తెలియుచున్నది. ఇతని చతుర్విధకందశతకము దొరకలేదు.

"ఈ కవి యాఁటువేలనియోగిబ్రాహ్మణుఁడు; ఆప స్తంబసూత్రుఁడు; లోహితసగోత్రుఁడు, వెలగపూడి నార సింహ పౌత్రుఁడు; నరహరిమంత్రి పుత్రుఁడు," నని కవుల చరిత్రమున నాతనిగ్రంథమును బరిశీలించి వ్రాసియుండిరి.

ఈ కవి పాండ్యమండలాధీశ్వరుఁడైన సాంబయామా త్యుని పుత్రుఁడగు గోవిందామాత్యునకు మేనమఱఁది. ఈ గోవిందప్రధానుఁడు సంగీత సాహిత్య సంస్కృతాంధ్రకవిత్వ సరసజ్ఞుఁడు. విద్యాధికారి. ఈకవి కిష్టదైవము దక్షిణామూర్తి. భానుమద్విజయము కృత్యాదినిఁ గవియే పై సంగతి వ్రాసి యున్నాఁడు.

పాండ్యమండలాధీశ్వరుఁ డగు విజయరంగ చొక్క భూపాలుఁడు క్రీ॥శ॥ 1704—1731 వఱకుఁ బాలించెను. కావునఁ గృష్ణకవి యాకాలమువాఁ డనవచ్చును. తన మేన మామ యగు సాంబదండనాథుఁడు, ఆరాట్టు నవా బగు

సాదతల్లాఖాను నెదిరించి పోరినట్లును, తంజాపూరుపీష్వా (Peshwa = పేషునా) ఆనందరావు నడంచినట్లును, మైసూరు నంజరాజుతో సంధి కుదిర్చినట్లును, కవి వర్ణించెను. ఈ సాద తల్లాఖానుఁడు క్రీ శ॥ 1710—1732 వఱకు నార్కాటు నవాబుగాఁ బరిపాలించెను. కవి మధురాపురమునఁనుండి యుం డవచ్చును.

ఈతని చతుర్విధకందశతకము దొరకలేదు కావున శైలికిఁబద్యము లీయఁజాలకపోయితిని.

---

## అడిదము సూరకవి

ఈతనిచరిత్రమును విపులముగఁ బ్రత్యేకముగ శ్రీఅడి దము రామారావుపంతులుగారు శ్రీతనివంశీకులే వ్రాసియుండు టచేఁ గవిచరిత్రాదుల వివరములకంటె మన కెక్కుఁడు విష యము లిప్పుడు తెలియుచున్నవి. కావున నేనిం దీతనివివర ములు సంగ్రహముగానే వివరించెదను.

అడిదమునారు మొదట మోదుకూరివా రనియు, గ్రంథవారణము (గంథవారణము?)వా రనియు గృహనామ ములఁ విరాజిల్లి, తుదకు నీలాద్రికవి బ్రాహ్మణుఁ డయ్యు యుద్ధమునఁ జూపిన కరకౌశలముచే నీ బిరుదనామము గృహ నామముగా స్వీకరించిరి.

చ. ఇరువదిమూఁడు పూరుషము । లిప్పటి కయ్యెఁ గవిత్వ వృత్తిచే
నరపతు లెల్ల మెచ్చఁ బదు । నాల్గుతరంబులు మించుఁ బిమ్మటన్
వెరవగుజీవనస్థితి లభించుట । తొమ్మిది యయ్యెఁ బూరుషాం
తరములు నిక్కళింగ వసు । ధాధవు చెంగట నాశ్రయించుటల్.

(సూరకవి చాటుధార)

పై పద్యమువలన నీ వంశమువారు ప్రాచీనులనుండియుఁ గవులయి, రాజులవలన నగ్రహారములఁ బొందుచుఁ సూరకవి నాఁటికే తొమ్మిదితరములనుండి కళింగరాజుల నాశ్రయించి యుండి రని తెలియుచున్నది. పై నీలాద్రికవికి మూఁడవ మనుమఁ డగు బాలభాస్కరకవి శుద్ధాంధ్రరామాయణ మొకటి రచియించినట్లు కవిసంశయవిచ్ఛేదాది గ్రంథముల వలనను, వాడుకవలనను దెలియునుగాని గ్రంథము దొరకదు. నీలాద్రికవి "రణరంగవిజయ" మను కావ్యము వ్రాసెనఁట! బాలభాస్కరకవిరామాయణము దొరికినచోఁ గూచిమంచి తిమ్మకవి యచ్చ తెలుఁగురామాయణమునకుఁ బూర్వపుది కావచ్చును.

సూరకవి బాల్యమున "భూపాలరాజు రేగ" యను గ్రామమునఁ దండ్రి యగు బాలభాస్కరుని కడ విద్యనభ్య సించుచు నుండి, తండ్రి మరణానంతరము తన మాన్యము లున్న గ్రామములకుఁ గేంద్రస్థాన మగు చీపురుపల్లె యను గ్రామమున నివాస మేర్పఱచుకొనెను. ఈతఁడు రామచంద్ర పురమునందలి రామలింగేశ్వరస్వామికిఁ దన గ్రంథములఁ

గృతి యిచ్చెను. కోటిపల్లె యీతని యత్తిల్లు. వడ్డాదివారి యాడుపడుచును బెండ్లియాడెనఁట! పై కారణములచే నీతఁడు గోదావరిమండలమునఁ గూడఁ గొంతకాలము గడిపియుండును. సూరకవి పెండ్లిసంభావనలు, వర్షాశనములను స్వీకరించుటకై పెద్దాపురము, పర్లాకిమిడి, పాలకొండ, బొబ్బిలి, చెముడు, శృంగవరపుకోట మొదలగు సంస్థానములకుఁ బోవుచు, కోమట్లవలన సంభావనలు స్వీకరించుచు సంవత్సరమున కాఱుమాసములు దేశసంచార మొనరించువాఁడు. ఈతఁడు శాపానుగ్రహ సమర్థుఁడని జనులు నమ్ముచుండుట చేతను, సహజభీరువు లని యధిక్షేపణ లందు వైశ్యులను బెదరించి నాలుగై దురూపాయిలదగ్గఱనుండి సంభావన లందు చుండుటయేగాక. చింతకాయలకొఱకుఁగూడఁ బరులు నాశ్రయించి, యీయకున్నఁ దిట్టుపద్యములఁ జెప్పి, యీనాఁటి కవుల కొందఱవలె నీతఁడుకూడఁ గవితను దుర్వినియోగ మొనర్చె నని కొందఱు నిందింతురు. ఆ కాలమునందుఁ గవులన్న భయ ముండెడిది; ఈ జాతి కవులవలనఁ గవులపై, గ్రంథములపైఁ బ్రజలకు భక్తికంటె భయ మధికముగ నుండెడి దని నిర్ధరింపవచ్చును.

సూరకవి క్రీ. శ. 1720 ప్రాంతమునఁ బుట్టి యరువది మూఁడు వత్సరములు జీవించి రమారమి క్రీ, శ. 1785లో మరణించెను. ఈతని పిమ్మట నీతని పుత్రుఁడు బాలభాస్క-

రుఁడు కూడ కనియయ్యెను.సూరకవి విజయనగరపు ప్రభువు లైన పూసపాటి పెద విజయరామరాజు, చినవిజయరామ రాజుగార్ల కాలమున నుండె నని యాతని చాటుపద్యముల వలనఁ దెలియుచున్నది.

ఈతనికాలమున సోమకవి యను నొక వైదికబ్రాహ్మ ణుఁడుండెను. సూరకవికి, నాతనికిఁ బడదు. ఒకరి నొకరు తిట్టుకొనుచు తుదకు జాతుల నిందలకు దిగిరి.

సూరకవి యిట్లు చెప్పెనఁట!

క. చెన్నగు నియోగికవనపు
మిన్నా వైదికుని కబ్బి మించునె జెపుడా
వెన్నమిసి జున్నుకబ్బునె
తన్నుకచచ్చిననుగాని ధరలోన నృపా.

సోమకవి యిట్లనెనఁట!

గీ. తర్కకర్కశబుద్ధులై దగినవారి
కే మసాధ్య మటంచు నూహింపరాదె
తెలుఁగుమాటలు నాల్గయిదు తెలిసి తాము
కవుల మనుకొన్న వెటిపాడఁగట్లు మదిని.

అట్లు వాదప్రతివాదములు జరిగినను సూరకవి రాజుల చేతను ప్రజలవలనను గౌరవ మధికముగ నంది, యాతనికవిత సుప్రసిద్ధం బగుచుండుటఁ జూచి సోమకవి యిట్లు విలపించె నందురు.

క. జిలిబిలిపలుకుల వెలఁదీ!
పలుగాకి నకారగుళ్ళ పాలైతిగదే
యిలలో వైదికవిద్వ
త్తిలకంబుల కేదిదిక్కు తెల్పితి వమ్మా!

ఇట్లే యాంధ్రకవిత చెప్పిన నియోగులే చెప్పవలె; వైదికులవలనఁ గాదను వృథావాగ్వ్యయ మిటీవలఁగూడఁ బెరిగియున్నట్లును, ప్రజలయందున్న యీ వాడుకపరిపాటిని నిరసింపవలె నని యీ వాడుకకుఁ బ్రత్యుత్తరముగ నిటీవల కవులు పద్యములు ప్రాసినట్లును, నిరూపించుటకుఁ గష్టపడి యనేక చాటుపద్యముల దేశమెల్లఁ దిరిగి సంగ్రహించుచున్న శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తమ చాటుపద్యమణి మంజరి రెండవభాగమున నీ వివరము లున్న పద్యములను విడువకుండఁ బ్రకటించి మనప్రజలయందు వాడుకలో నుండిన యొక పరమసత్యమును వెల్లడించి భావిచరిత్రకారున కానాఁటి పరమసత్యము తెలియుటకు సాయపడినారు. ఆపద్య మిది:—

ఉ॥ చందనశాఖికన్న విరసం బగు బూరుగు మేల టన్న శీ
విం దగినట్లు వైదికకవిత్వ సుధారసధార లెల్లఁ జె
ల్వొందఁగ భూతలంబున నియోగికవిత్వముతోడ సాటిరా
దందురు! బెట్టిదం బగునటందురు! కొందఱు మూఢమానవుల్॥.

ఈ పద్యము ప్రాసినవాఁ డల్లంరాజు సుబ్రహ్మణ్యకవి యఁట! "సాటిరాదందురు," "ఎవరు?" ఎవరయినను వారు మూఢమానవులఁట! తనకే యీ తిట్టనుకొని సుబ్రహ్మణ్య

కవి పుచ్చకాయలదొంగ యనఁగనే బుజములు తడుముకొని పాపమ ట్లనుకొనువారిని మూఢులని తిట్టుటలో వింతలేదు. కాణాదన పెద్దనసోమయాజి ముకుందవిలాసమును సంపూర్ణ ముగ దొంగిలించి, యవకతనకకృత్యాదినిఁ దగిలించి, ప్రభు వును మోసగించిన సుబ్రహ్మణ్యకవి పైమాట లనఁగలఢా? విచార్యము.

అడిదము సూరకవి చంద్రమతీపరిణయ మను నామాం తరము గల కవిజనరంజనము, (2) కవిసంశయవిచ్ఛేద మను చిన్నలక్షణ గ్రంథమును, (3) చంద్రాలోక మను భాషాంత రీకరణాలంకారగ్రంథమును, (4) ఆంధ్రనామశేష మను నిఘంటువును, (5) రామలింగేశ శతకమును, (6) పొణ్గుపాటి వేంకటమంత్రి శతకమును, (7) రామదండకము మొదలగు గ్రంథము లనేకములు వ్రాసియున్నాఁడు. ఈతని చాటువు లనంతము లున్నవి. మనకుఁ బ్రస్తుత మీతని రామలింగేశ శతకమే పరిశీలించుకొనవలసినది.

విజయరామరాజుగారి సవతియన్న యగు సీతారామ రాజుగారు రాజ్యభారము వహించి తమ్మునిపట్టమున వ్యవహ రించుచుండెను. ఆయనపాలనము వైరులకేగాక బ్రాహ్మణు లకు, సజ్జనులకు, ప్రజలకుఁగూడ బాధాకరముగ నుండెను. ప్రజలు నిరంకుశప్రవర్తనమునకు లొంగి కుళ్ళుచుండిరి. అప్పుడే సూరకవి రామలింగేశ్వరశతక మను నిందాగర్భ

కావ్యము (Satire) వ్రాసెను. సీతారామరాజుగారు నూతన రాజ్యనిర్మాత లగుట నట్టి పరివర్తన మవసర మని యొకరు సమర్థింపఁజూచిరి కాని, యది సూరకవియెడ, లోకమునెడ వారుచేసిన మహాపరాధ మని వినయపూర్వకముగఁ జెప్పుచున్నాను. సీతారామరా జొనరించినది రాజద్రోహము, దేశద్రోహము! అది నిందించిన సూరకవి వంద్యుఁడు. తప్పు చేసిన సీతారామరాజును సమర్థింపఁజూచుట యాత్మవంచనము!

రామలింగేశ్వరశతకము, కాగుచున్న సూరకవి హృదయమును, మండుచున్న సూరకవి కోపాగ్నిని, కన్నీళ్లతో దేవదేవునికి విన్నవించిన ప్రజలబాధలను, మన కట్టెదుటఁ బెట్టును. ఇది పూర్వశతకముల కనుకరణమైనను గుణవంతమై నది. కొన్ని పద్యములఁ బట్టి చూచెదముగాక!

సీ. శక్తిచాలనివాఁడు సాధుత్వము వహించు
విత్తహీనుఁడు పాపవృత్తి దలఁచు
వ్యాధిపీడితుఁడు దైవతభక్తిఁ బొరలాడు
ముదిమి పాతివ్రత్యమునకుఁ జొచ్చు
నాపద ప్రాప్తింప నన్యార్తికిఁ గృశించు
భారంబు పైఁబడ్డ బరు వెఱుంగు
రమణిలేకున్న విరక్తి మంచిద యను
తనివార మానివర్తనముఁ దాల్చు

నెంతవారలకైన మహీతలమున
నిట్టి భావవిరక్తుల కేమిఫలము

తినరుచియుఁ జొరలోతును దెలియఁబడదె
రామలింగేశ రామచంద్రపురవాస! 42

సీ. పసరంబు దాఁగైనఁ బసులకాపరి తప్పు
పల్లిజలు దుర్ణయులైనఁ బ్రభువు తప్పు
భార్య గయ్యాళైనఁ బ్రాణనాథుని తప్పు
తనయుండు ధూర్తైనఁ దండ్రి తప్పు
అశ్వంబు దాఁగైన నారోహకుని తప్పు
దంతి దుష్టైన మావంతు దప్పు
సైన్యంబుఁ బెదిరిన సైన్యనాథుని తప్పు
కూతురు చెడుగైన మాత తప్పు

ఇట్టి తప్పులెఱుంగక యిచ్చవచ్చి
నట్లు చరియించువానికి హానివచ్చు
నాడికలు గల్గు నది నిక్క మరసిచూడ
రామలింగేశ రామచంద్రపురవాస! 43

సీ. అర్థాతురునకుఁ గృత్యాకృత్యములు లేవు
కవిజనంబుల కెఱుంగనిది లేదు
కుక్షింభరుఁడుగాని కూటికి నోయఁడు
కామాతురుం డర్థకాంక్షఁ బడఁడు
వెలిచవుల్గొను కాంత వెఱవదు నిందకు
నీఁతకు మిక్కిలి లోఁతు లేదు
పాపశీలునకు దయాపరత్వములేదు
వెట్టివానికి సాధు వృత్తిలేదు
మద్యపాయికి నసరాని మాటలేదు
గార్హ్యునకు గల్గదెందు నాగరికముద్ర
తప్పెఱుంగక పోవఁ డుత్తమకులజుఁడు
రామలింగేశ రామచంద్రపురవాస! 47

సీ. పరునితో రమియించు భార్యఁ గూడుటకంటె
మలిన దాసీ సంగమంబు మేలు

అని కోహటించు సైన్యాధిపత్యముకంటె
గోపాలకత్వంబు కొంత మేలు
పరులఁ బీడించెడు పౌరోహిత్యమునకంటె
నందమై తోఁచు భిక్షాటనంబు
మనవిఁజెప్పగ లేని మంత్రిత్వమున కంటె
ఘనముగాదే సూపకారవృత్తి
తనదు చెల్లెలి దొడ్డ భూధవునకిచ్చి
యతనివలనను సిరిఁగాంచు నంతకంటె
సారమైతోఁచుఁ గొండ దాసరితనంబు
రామలింగేశ రామచంద్రపురవాస!

సీ. శ్రీవైష్ణవుఁడు ముడ్డిఁ జెఱువులోఁ గడిగిన
నదియు సదాచార మనఁగఁ దగునె
సోమయాజి సుతుండు శునకంబుఁ జంపిన
నది న్యాయపద్ధతి యనఁగఁ దగునె
పరపీడనము రాజు గురువుగా రొనరింప
నది సాధువర్తనం బనఁగఁ దగునె
పౌరాణికుం డుల్లిపాయ భక్షించిన
నది నిషేధంబుగా దనఁగఁ దగునె
ఛాందసుం డొక్కరుఁడు మలోత్సర్జనంబు
సేయఁ బోవుచు శివుని దర్శించెనేని
యతని సద్భక్తుఁడని కొనియాడఁదగునె
రామలింగేశ రామచంద్రపురవాస! 84

సీ. ఉభయసంధ్యల నిదగ్ధ యుచ్ఛిష్టసంగ్రహం
బసవసవనయన దిగంబరతలు
గ్నిసాతిరేకం బకారణహాసంబు
చరణద్వయాల్ప సంక్షాళనంబు
పరవధూ పరవిత్త హరణాభిలాషయు
స్వాంగవార్యమును ద్యూతాభిరతియు

మలినాంబరత జానువులు మాళిఁజేర్చుట
యవని లేఖనము దంతాల్పపూజ
పలుమ రుమియుట దుశ్శీల భాషణములు
మొదలుగాఁ గల దుర్గుణంబుల నటింప
శ్రీనివాసున్కైనను సిరిదొలంగు
రామలింగేశ రామచంద్రపురవాస! 90

సీ. దాసికి దండంబు తలగొరిగించుట । చెలికాని శిక్ష భాషింపకునికి
భార్యకు దంకుంబు పడకకు వెలిచేత । విబుధదండము గారవింపకునికి
అపకారిఁ గొట్టుట యుపకృతిసేయుట । తామసి దండంబు తాల్మిచేత
గర్వాంధునకు శిక్ష గణియింపకుండుట ।ధనవంతునకు శిక్ష తప్పుగొనుట

తే. ఇట్టి నయమార్గ మెఱుఁగక యిచ్చవచ్చి । నట్లుచరియించువానికి హానివచ్చు
నాడికలు గల్గు నిది నిక్క మరసిచూడ।రామలింగేశ రామచంద్రపురవాస!

## (2) వేంకటమంత్రి శతకము.

క. కలుద్రావువానితో మా । ర్ధులతో జవ్వనులతోడఁ గోడెలతోడఁ
గలహింపఁబోవరధికులు । విలసన్మతి పొణ్ణుపాటి వేంకటమంత్రీ.

క. కోయక పెరుగదు బచ్చలి । మేయక పాలీయ దావు మేదినిలో డ
బ్బీయకరాదు సుకీర్తియు । వేయేలా పొణ్ణుపాటి వేంకటమంత్రీ.

---

# రావూరి సంజీవకవి

ఈతఁ డనేక కృతులు ప్రాసినట్లు తెలియునుగాని యన్నియుఁ జిక్కుటలేదు. వీరనారాయణశతకము, రుక్మిణీపరిణయమును ముద్రితములు. త్రివిక్రమవిలాసము కూడ వ్రాసె

నఁట. ఈ కవియే వ్రాసిన వసుదేవనందనశతక మొకటి పరిషత్తు వారి కీ నడుమఁ జిక్కినది. ఈ గ్రంథమువలనను, ఈ కవిని గూర్చి యితరులు వ్రాసిన వ్రాఁతలవలనను దెలిసినంత వఱకు వివరములు కొంచెము చూపెదను. తెనాలి తాలూకాలో నున్న పెదరావూరు గ్రామమునం దున్న కరణము లీతని వంశమువారమని చెప్పుకొందురు. "సంజీవకవి స్వగ్రామము మందళము. ఈతని యత్తివారింటిపేరు గంధమువారు. ఈతని వంశీయులలోఁ బ్రస్తుతము తెనాలి తాలూకా పెదరావూరు వెంకయ్యగారొకరు. వీరి తండ్రితాతలనాఁటినుండియు వంశపారంపర్యముగ నా గ్రామోద్యోగులుగనున్నారు. ఇంకను సంజీవకవివంశీయులచ్చటఁ గలరు. ఈ రావూరివారు విష్ణుభక్తులు" అని దుర్గాప్రసాదరావుగారు వ్రాసిరి. కవిది బెజవాడ సమీపమునం దున్న మందళము కాపురమైయుండవచ్చును. తరువాత నాతఁడో, అతనివంశమువారో, పూర్వులలో రావూరున వసియించియుండవచ్చును. విశేష మూరప్రదేశము కానందున నీచర్చ యనగత్యము.

ఈతనికాల మీతఁడే చెప్పుకొనియున్నాఁడు. వీరనారాయణ శతకమునందు "గుణబాణషట్చంద్రగణనతోశాలివాహన" (1653 శా॥శ॥) వ్రాసితి ననియు, "శకమజఖఖీందుసంఖ్య" (1709 శా॥శ॥) మని రుక్మిణీపరిణయమునను జెప్పుకొనినాఁడు. కావున నీతఁడు క్రీ॥ శ॥ 1730 ప్రాంతములనాఁ

టికే ప్రసిద్ధుఁడైనకవిగా నుండి, క్రీ॥ శ॥ 1786 సంవత్సరము నకుఁబైఁగా రమారమి 80 సంవత్సరములవఱకు జీవించె ననియుఁ జెప్పవచ్చును.

వీరనారాయణశతకప్రోత్సాహకర్త గోపరాజు రాయ నామాత్యుఁడని యీకింది పద్యమునఁ జెప్పెను.

సీ॥ సుత తాఁపూక వన ప్రిభృతి సంతతిని మించి
తిని వీరనారాయణుని మహిమను
కృతిముఖంబునఁ గాని కీర్తి, జగద్విది
తముగాదు గాన సీసములచేత
సంజీవసుకవీంద్రి! శతక మొక్కటీవు
రచియించు వీరనారాయణున క
టంచు శ్రీగోపరాజాన్వయ రాయనా
మాత్య చంద్రుఁడు రత్నహాట కాంబ

తే॥గీ॥ రాదితాంబూలసత్కృతి నాదరింప
శతకము రచించి యిచ్చితి స్వామి నీకు
కుటిలహృదయపినాక శ్రీకొలనుపాక
వీరనారాయణముకుంద విశ్వతుంద॥

ఈ గోపరాజు రాయనమంత్రి భరద్వాజగోత్రము వాఁడు. అయ్యవార్మంత్రిసుతుఁడు, కీర్తిమంతుఁడు నని 107వ శతకపద్యమున వర్ణించి తాను కృష్ణభక్తుఁడ నని, సాంఖ్యాయనగోత్రుఁడ నని, రఘుపతిపౌత్రుఁడ, గురవకవీంద్ర పెద్దమాంబలపుత్రుఁడ నని, రఘునాథున కన్న నని, మృత్యుం జయునితమ్ముఁడ నని, రావూరివంశమువాఁడ నని, యనుమ కొండ లను ప్రథమశాఖా బ్రాహ్మణులలో నుపశాఖవాఁడ

నని, జాతక సిద్ధాంతముఖకళాచతురుఁడ నని, ఉభయభాషా విశేషరసగుణలంకృతికవి నని యొకపద్యమునఁ జెప్పుకొని నాఁడు. (చూడుడు – 108 పద్యము. వీరనారాయణశతకము. రుక్మిణీపరిణయకృత్యాది.) ఈ వీరనారాయణశతకమునందు 109 గునుగుసీసములు కలవు. బళిరకజివేల్పు, జయరమా రామ మొదలగు శతకములయందు నిట్లే గునుగుసీసము లున్నవి. ఈ వీరనారాయణశతక పీఠికలో నిట్లున్నది.

"ఈ రావూరువారు సాంఖ్యాయనగోత్రులును, ప్రథమ శాఖా బ్రాహ్మణులును. వీరిని యాజ్ఞవల్క్య లనియు, కాణ్వ లనియు, శుక్లయజస్సు లనియు, ప్రథమశాఖ లనియు, వాడుదురు. వీరిలో (1) అనుకొండ లనియు, (2) కాకుల పాడు లనియు, (3) ద్రావిడు లనియు, (4) దువ్వ లనియు, (5) ఆర్య లనియు, నైదునాడులు గలవు. ఇం దనుమకొండలు లౌక్యులు. మాధ్యందిన శాఖయు నిందుఁ జేరినదియ కాని యది వారణాశిప్రాంతమునఁ గల దని చెప్పుదురు."

పై నాడులభేదముల గ్రామనామములచే నిరూపించియుండిరి. (1) అనుమకొండ ప్రాంతమువాఁడు (2) కాకుల పాడు ప్రాంతమువారు (3) దువ్వగ్రామ ప్రాంతమువారు: (4) దక్షిణాదివారు, (5) ఆలస్యముగ నుత్తరమునుండి వచ్చిన వారు నని యైదువిభాగముల నంది యుండవచ్చును. ఈశాఖలోఁ జేరిన మాధ్యందిన శాఖవారిని, సర్వసాధారణముగాఁ

దక్కిన బ్రాహ్మణు లేవో కథలు చెప్పి నిరసించెదరుకాని, వేదకాలమునాఁటి యాకథ లెంతవఱకు విశ్వాసపాత్రములోఁ జెప్పలేము. పృథమశాఖవారు ప్రాణఘాతకు లని సామెతను, పామువంటివాఁడు పృథమశాఖ నాఁ డని వేమనపద్యముల యందును గనుగొందుము కాని, యీ శాఖవారొకప్పు డే కారణముచేతనో తక్కిన బ్రాహ్మణసంఘముతో వైరము సంపాదించుకొని రని చెప్పవచ్చును. ఒక జాతియంతయు నెప్పుడు దుర్మార్గమైన దని గర్హించుటలో సర్వదా సత్య ముండనేరదు. మంచివారును జెడ్డవారునుగూడ ననన్నిసంఘము లయందు నుందురు. ఈ శాఖవారిలోఁ గూడఁ జాలమంది తెలుఁగుకవులు కనఁబడుచున్నారు.

ఈ కవినిఁగూర్చి కొన్ని చిత్రమైన కథలు చెప్పు చున్నారు.

(1) దుర్గప్రసాదరావుగా రిట్లు వ్రాసియున్నారు.

ఈ సంజీవకవి మొదట విద్యావిహీనుఁడనియు, అత్త వారింట నవమానపడుపబడి వారణాసికి జని విద్య నేర్చుకొని ననియు, పిమ్మట యొకప్రభుని తన ప్రౌఢకవిత్వముచే మెప్పించి రెండు కుంచముల యాముదము లివ్వమని కోరి, తన యమాయకత్వమును వెలిబుచ్చె ననియు, తదనంతరమున నాతఁడు కొలనుపాకప్రభువును సందర్శింప నట కేగ రాజస్థాన మందలి పండితు డీతనిని వంచింపఁ బ్రయత్నింప, నాతనికి

హనుమంతోపాసనపరుఁడగు నీ సంజీవకవి లొంగక గ్రామ సమీపమునొ నున్న ముండ్లపొద కొట్టినయెడ నచ్చట వీర నారాయణుఁ డవతరింప నని రాజున కెఱిఁగించెననియు, అంత నాతఁ డట్లొనరింప సంజీవకవి యీ శతకమును జదివె ననియు, పిమ్మట వీరనారాయణుఁడు భూమి గ్రబ్దలుచేసికొని వచ్చెననియు నొక కథ మా పెద్ద వారిలో నొకఁడు చెప్పగా వింటిని."

(2) పరిషత్పత్రికలో నీ కథయే కొంతమార్పుగా నున్నది. కాశికి బనులు భువనగిరి యున్నది. సంజీవకవి విద్యార్థిదశయందలి కష్టములోఁ జదువుకొనుటకు దీపములేక శ్మశానవాటికలోఁ జదువుచుండ రాజు మేడపైనుండి చూచి పిశాచములఁ గ్రబయోగించువాఁ డని యనుమానించుటయు, కవిని రప్పించి పరీక్షించి, నిర్దోషియని గ్రహించి యాతనికి సదుపాయములు గుదుర్చుటయు, చదువు పూర్తియైనవెనుక సంజీవకవి కొలనుపాకమీఁదుగాఁ దన స్వగ్రామమునకు వచ్చు చుండ నఁట వీరనారాయణస్వామిపై శతకము చెప్పి పైకి రప్పించుటయు, నా గ్రభుఁడు మెచ్చి కవి నేమికావలె నని యడుగుటయు, నాస్వగ్రామము చేరువఁజుకు దారిలో నున్న యొకొకక గ్రామమునకు 24 కుచ్చెళ్ళ భూమిచొప్పున నిప్పింపు మని కోరినట్లును, ఆ ప్రభుఁ డట్లిచ్చుటయు మొద లగు సంగతులు కూడియున్నది.

పై కథలయందుఁ గవి చెప్పుకొనిన సంగతులకు భిన్నధ్వనులు కనఁబడుచున్నవి. కవి కృష్ణభక్తుఁడ నని చెప్పుకొనెను. కథ కనుకూలముగ నాంజనేయోపాసకుఁ డని మార్పు నొందినది. కవి తనతండ్రి కవి యని చెప్పుకొనెను. కథ విద్యార్జనకు విదేశము లంపుచున్నది. కవికాలనిర్ణయమును జూచిన కవి వీరనారాయణశతకము బాల్యము నందే వ్రాసినట్లు చెప్పవీలగును. 20 సంవత్సరములప్రాయమున ప్రవాసియుండె నందురు. అందువలన నత్త వారింట విద్యాభ్యాసమును యెగతాళికి సావకాశము కనఁబడదు. ఏది యెట్లున్నను కవినిగూర్చి తెలిసినసంగతు లివియే!

ఈతఁడు చిత్రబంధకవులవలెను, ఏకాక్షరద్వ్యక్షరకవులవలెను వైచిత్ర్యములు చూపి తన పాండిత్యవిశేషమును ప్రదర్శించియుండెను. ఈ క్రిందిపద్యము రెండుతలలపాము వంటిది.

"క. దామదకరి భూనవకరి
సామరమా భూతనయ దశరథకుమారా
రామా కుధరశథ యనతే
భూ మారమసారకవన భూరికదమదా.

తిరుగవేసి చదివినను మొదటిపద్యమే యగును. కాని కవితమాట గంగను గలిసెను. ఈతఁడు వ్రాసినపద్యములు కర్థమితఁడే సంస్కృతమున ప్రవాసియుండెనఁట! మీరనేర్తి, పద్మనేత్రి, పదములు వాడియుండె నవి తప్పని కొంద అభి

ప్రాయపడిరి. కాని యిట్టిప్రయోగములు నన్నయనాఁటి శాస నములయందు నున్నవి కావున నవి తద్భవములుగా నేల తీసు కొనఁగూడదో తెలియకున్నది. ఈతఁడు కృష్ణలీలాతరంగ ములు మొదలగు భక్తిరసప్రదము లగు గ్రంథములుగూడ రచియించెనని శ్రీప్రసాదరావుగా రొకజాబులో వ్రాసియుం డిరి. ఈతఁడు క్షేత్రసంపాదన మధికముగఁ జేసె ననియు, నవి చాలవఱకుఁ దత్సంతతివారిచేఁ బరాధీనము లైన నిప్పటికిని రాఫూరివారి మాన్యము లనియే వాడుచున్నా రనియుఁ దెలి యుచున్నది. ఈయన కుర్దూభాష కూడఁ దెలియునఁట! కొల నుపాక యనుమకొండ ప్రాంతముల నున్నది. ఈతఁడు నైజాం రాష్ట్రములోఁగూడ భూముల సంపాదించెను. ఈకవికి "కవివి రాట్" అను బిరుదము కలదఁట! ఎవ రిచ్చిరో తెలియదు. ఈయన కిచ్చిన భూములపట్టాలలో "కవివిరాట్ రాఫూరు సంజీవరాయణింగారికి" అని వ్రాసియున్నట్లు విందుము. నైలి కీతని రెండుశతకముల నుండియుఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## వీరనారాయణ శతకము.

సీ. కెంబమ్మి యనుగుల గిలగిల నండెలు
మొఱయ మోమున నవ్వు దొరయఁగఁగను
కొనల దయ బెరయ గోపాలబాలక
వేషమునను కేల వేణునాళ
ము వహించి నీవు నా ప్రేమాలనిలువ
పాదములపైని బడికడు మోదమునను

లేపకుండిన జూచి లేలెమ్మ్ భయము
నీ కేల నీ కైదండ యిచ్చిలేవ

దిగిచి పలుకుదు వెన్నఁడు దెలియఁజెప్ప
రాపరాభూతమా దృగ్గరానురావి
కలభవహరాంత రంగాక కొలనుపాక
వీరనారాయణ ముకుంద విశ్వతుంద.

సీ. అదితికిఁ బుట్టి కశ్యపునిచేత నుపవీ
తుఁడవై పవిత్రిము గొడుగు గోచి
ముంజి కృష్ణాజినము కమండలువు జన్ని
దము దండము నమర గొమరు పొట్టి
వడుగువై త్రిభువనవరుఁడగు బలికడ
కరిగి మూఁడడుగులు యవని యతని
వలనఁ గైకొంచు విశ్వము నిండఁ బెఱిగి యొ
క్కఁడుగున దివి యొక్కయడుగున భువి
నదిమి శేషించిన యడుగున కద్ధాత
నడుగుపట్టించి సురాధిపతినిఁ

బ్రాజ్య సామ్రాజ్యమునను సంపూజ్యుఁజేయు
నిను త్రివిక్రముఁ గొల్చెద మునిమనశ్చ
కోరికాపూర్ణిమా గాక! కొలనుపాక
వీరనారాయణ ముకుంద విశ్వతుంద. 64

## కడపటి పద్యములు.

సీ. గుణబాణ షట్చంద్ర గణనతో శాలివా
హనశకవర్ష ము లరుగ వర్త
మాన విరోధికృ న్మార్గ శీర్షాదిమ
పక్షతృతీయేత భానువార
మునకు సంపూర్ణమై తనరిన యీకృతి
యీచంద్రతారార్క మగుత ధరణి॥

సీ॥ "తతభరద్వాజగోత్రపవిత్ర పుణ్యాచా
రిత్రాయ్యవార్మంతిపుత్రి గోప
రాజాన్వయమహేంద్రి రంగద్యశస్సాంద్ర
రాయనామాత్య చందర్పిరుంద్రి
శాశ్వతైశ్వర్య సంజాత దాయకకృపా
రససుధాలహరీ విరాజమాన
ఫుల్లారవిందసంపల్లలనాబాస
భాసురి శ్రీవణాంత భాగభాగ"

సీ॥ శ్రీకృష్ణపదయుగాశ్రితుఁడ సాంఖ్యాయన
గోత్రుఁడ రఘుపతి పౌత్రిఁడనుగు
రవకవీంద్రపెదమాంబాపుత్రుడ రఘునా
థునకు పూర్వజుఁడ మృత్యుంజయున క
నుజుఁడ రావూరి వంశజుఁడ
ననుమకొండ సొంజ్ఞగల్గిన యాదిశాఖను వెల
సినవాఁడ జాతకసిద్ధాంతముఖకళా
చరితుఁడ నుభయభాషావిశేష
రస గుణాలంకృతి కవిత్వ రసికుఁడ విర
చించితి భవచ్ఛతకము సంజీవికవిని
కుంఠితాశ్రిత భవభూక కొలనుపాక ॥వీ॥ ౧౦౯

## వసుదేవనందన శతకము.

ఉ. శ్రీసురసాలమూలమునఁ జెల్వగుచున్న చిరత్నరత్న సిం
హాసన సీమనుండి యుభయాశల రుక్మిణి సత్యగొల్వఁగా
భాసుర వేణునాదమయ పానక పానవశీకృతత్రిలో
కీ సకలాత్మనిన్ గొలుతు కృష్ణ హరీ వసుదేవనందనా!

చ. శతకము నేను సెప్పితిని శాంకర వైష్ణవ శాక్తి ముఖ్యముల్
కృతిమతి మున్నఁ గొంటి విపు డీ శతకంబు రచించెదన్ యథా

గతిమతి లౌకికాంఘ్రి బలిగా నికు నుత్పల చంపకావళిం
గృతికొని నివ్వటిల్లఁగను కృష్ణ హరీ! వసుదేవనందనా!

ఈ. వ్యాకుల మానసంబున నిశాంతమునం బవళించియున్న నీ
యాకృతిఁ జూపుచుంగల నిశాంతమునం దయసేయు టాననిన్
బైకొని శాకమూరికుల కాంతుని బుచ్చనమంత్రిఁజెప్పఁగా
నీకృతిసేయఁబూనితిని కృష్ణ హరీ! వసుదేవనందనా!

ఈ. తావనపారజేసియు సుధారస తుల్య కవిత్వ కల్పనా
స్రావిని కొండవీటి పెదరావు గుర్వ సుధీతనూజ సం
జీవని సంస్రవింప మనఁజేసెద బుచ్చనమంత్రి కిష్టమై
శ్రీవెలయంగ నీకృతిని కృష్ణహరీ! వసుదేవనందనా!

ఈ. దీపిత పుష్పవృష్టికర దివ్య గణంబొకవంక నద్విష
ద్వ్యాపిన సత్వబృంద మొకవంక నిజాలితతానముల్
గోపకులొక్కవంకఁ దగ గొల్వఁగనొప్ప సరస్వతీకళా
శ్రీపరతత్త్వమున్ గొలుతు కృష్ణహరీ! వసుదేవనందనా!

ఈ. ముద్దులుఁ గుల్కఁ మేల్చుబుకమున్ క్రముకదర్శివపాటలద్యుతిన్
శుద్ధములైన దంతములు సుందరతన్ గలలూరు నాసయున్
నిద్దపు చెక్కుటద్దములు నెన్నుదురున్ గల నీముఖాంబుజం
బెద్దిఁర జూపురా త్వరను కృష్ణ హరీ! వసుదేవనందనా!

ఈ. మున్ను ప్రభాంగనా సదనమున్ వడిఁజొచ్చి తదీయగుప్తమా
వెన్న గ్రహించె నే కరము వేడినయప్పుడు దక్కరంబునా
కన్నులనిండఁ జూపవలెఁ గాక పరీక్షము పాలుఁజేసి యిం
కెన్నఁడుఁ జూపవచ్చితివి కృష్ణ హరీ! వసుదేవనందనా!

ఈ. ఘోషగృహస్థుల న్మనుచు గోపకిశోర విశేషమైన నీ
వేషము నా కనుంగవకు విందొనరించి కృపారసంబుచే
తోషితుఁ జేసి మత్కలుషదోషము చిక్కడలించి తోలెనా
యీషణ పాశబద్ధులను కృష్ణహరీ! వసుదేవనందనా!

# పుసులూరి సోమరాజకవి

ఈతఁడా రేవ్వలనియోగి బ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రుఁడు; ఆత్రేయగోత్రజుఁడు. తణుకుతాలూకా "ఇలింద్రపట్లు" గ్రామవాస్థవ్యుఁడు. ఈతనివల్లనే యీ గ్రామమునకు "సోమరాజు ఇలింద్రపట్లు" అని వాడుక కలిగినది. కవివంశీకులిప్పటికి నా గ్రామమున నున్నారు. ఈతఁడు రమారమి 200 సం॥రములకుఁ జూలపూర్వుఁడు. అనఁగా క్రీ॥ శ॥ 1700 కంటెఁ బ్రాచీనుఁడు. ఇతఁడు పోతన్నను బేర్కొనుటచే క్రీ॥ శ॥ 1500-1700 నడుమవాఁడగును. ఇతఁడు లీలాశుకుని కృష్ణకర్ణామృతము, చైతన్యస్వామిగ్రంథములను జదివియుండెను. బాలగోపాలభక్తుఁడగుటచే "బాలకృష్ణదాసు" అని వాడుకపడెను. ఈతని తండ్రి ఉమాపతి; తల్లి పాపమాంబ.

ఈకవి వ్రాసిన శతకములు మూఁడు దొరకుచున్నవి.

(1) చంద్రదూత:—దీనినే యిందుశతక మనిరి. ఇది మేఘదూతవలె విరహిణి యగు గోపిక పూర్ణిమనాఁటి చందురుని "ఇందో నందునిమంద నుండికద నీ వేతెంచుటల్ రాకలఁ" అని సంబోధించుచు గోపాలకృష్ణుని క్షేమసమాచారము లడుగును. ఇందు రమారమి 116 పద్యము లేకప్రాసమున నున్నవి. ఏకప్రాస మని యనవసరపదములుకాని, ధారాశుద్ధి తగ్గుటగాని కనఁబడదు. పైఁగా కదమునడకవలె నుండి కవిభావ

మునకు సరిపోయిన భాష వాడి ధన్యుఁడయ్యెను. నందుఁడు మందలు, బృందావనము, మందస్మేరము, మొదలగుపద ములే కృష్ణచర్యసమ్మేళనమున మృదుమధుర పద్యము లైపో వును. లీలాశుకుని కర్ణామృతములవలెనే పునరుక్తి యనిపిం పదు. కడుమనోహరము. దీనిని మొట్ట మొదటిసారి ప్రొద్దు పొడుపుఁబువ్వాలలో నేను ప్రకటించు నప్పటి కీ వివరములు తెలియవు. కావున వ్రాయలేదు.

(2) బాలగోపాలశతకము:— దీనినే చారులీలశతక మనియు, ఉపకర్ణామృత మనియు, నందురు. ఇందు 108 సీస పద్యము లున్నవి. ఇతఁడు వైష్ణవమతప్రీతి కలవాఁడు. నీలాచ లేంద్రుఁ డీతని యిష్టదైవము. ఇందలిపద్యములు కృష్ణకర్ణా మృతానుకరణములు.

(3) నందనందనశతకము:— ఇదిమిక్కిలిమనోహర మైనది. ఏక ప్రాసము, ఉత్పలమాలికలే! 80 పద్యములు మాత్రమే చిక్కుచున్నవి. శైలీప్రవాహము, భావములును పాఠకుని విడువనీయవు.

చంద్రదూతలో నీతఁడు తాను "సోమ" వారము నాఁడు పుట్టితి ననియు, తనపేరు "సోముఁ" డనియుఁ జందు నితోఁ జెప్పుచున్నాఁడు.

"ఇందున్నీకుమ నాకుఁ బేరొకటె నే నీభూమి నీవాసరం
బందే సంభవమందినాఁడ గద యత్యంతంబు సఖ్యంబు నా

యందుంజేయుచు సందసందనుని నాకర్షింపు నీవంశజున్
ఇందో! నంచునిమంచకుండి కవ నీ వేతెంచుటల్ రాకలన్.

ఇందలి "ఇందో!" సంబోధనము తెలుఁగులో వ్యాక రణమర్యాదాతిక్రమణ మని పెద్దలు సంస్కరించిరి. కాని కవి జగన్నాథయాత్రకుఁబోయి యోఢ్ర దేశమునందలి "ఉకారాంతములకు" "రథో, పాత్రో" మొదలగుస్వరముల విని తెలుఁగులో నేల నివి యనఁగూడ దని యట్లు ప్రయోగించె నేమో? కవియే యట్లు వ్రాసినట్లు నిదర్శనములు లేనందున నట్లే సంస్కరించితిమి. ఈ పై పద్యమువలన నీ "విరహిణి" శతకము నందలి గోపిక కవియే యని కృష్ణగోపికసంబంధము భ్రాంతికమైనదిగాక, ప్రేమామృతసముద్రము లోని తరంగ మని విస్పష్టముగఁ జెప్పిన తెలుఁగుకవులలో నీతఁడు మేటి యనవచ్చును.

అదియేగాక భక్తుఁ డగుతానే విరహిణి యగుగోపిక. ఈ భావము స్ఫుటముగ వ్యక్తీకరించి జయదేవుని, లీలాశుకుని, చైతన్యుని బోధనలసారము నాంధ్రులకుఁ బ్రసాదించెను. శత కస్వరూపమున నుంట నీతనివాఙ్మయామృత మాంధ్రు లిప్ప టివఱకుఁ గోలకుండ గొప్పనష్టము నొంది రని మున్మాటికిఁ జెప్పవచ్చును. భాగవతము తెలిఁగించిన పోతన్న, కర్ణామృ తములు తెలిఁగించిన వేంగనార్యుఁడు మొదలగు మహాభక్తులు కంటె నీ బాలకృష్ణదాసుని యాంధ్రకావ్యామృతము గణ నీయ మైనదనుట సాహసముకాదు. ఈతని మూఁడుశతకముల

నుండియుఁ గొన్నిపద్యములఁ జూపెదను. నిందాస్తుతి, స్తుతి నింద, మొదలగువిశేషములు బాలగోపాలశతకమున నద్భుత ముగ నున్నవి. ఖండశర్కరవంటి పద్యము లెన్నియని చూపఁగలను?

## (1) ఇందు శతకము (చంద్రదూత)

శా. బృందారణ్యము సేమమా? యచటి గో బృందంబులున్ లెస్సలా?
నందుండున్ సతియున్ సుఖాన్వితులె? నానాగోపగోపాలికా
సందోహంబులతో హలాయుధుఁడుఁ గృష్ణస్వామి క్రీడింతురా?
యిందూ నందుని మందనుండికద నీ వేతెంచుటల్ రాకలన్. 1

శా. మందస్మేరముతో వయఃకలనతో మాధుర్య గానంబుతోఁ
గందర్పాయుతమూర్తితో వ్రజజనులం గాంతావళీ సేవ్యుఁడై
మందన్ గోవుల గాచుచో నిపుడు ప్రేమం గృష్ణు నీక్షించితే?
యిందూ నందుని మందనుండికద నీ వేతెంచుటల్ రాకలన్.

శా. నందాగార విహారియైన హరి నానాశైశవ క్రీడలా
యందంబుంగని వేడ్కగల్గు మదభీష్టావాప్తిఁ గావింప నా
చందంబారసి యెప్పుడైన మదిలోఁ జర్చించునా జాలితో?
నిందూ నందుని మందనుండికద నీ వేతెంచుటల్ రాకలన్.

శా. మందన్ నందయశోదఁ గృష్ణుఁగని సన్మానించి చిన్నారిమో
మందంబల్లనఁ జూచి వీడు మన పుణ్యాంభోధి గైకొమ్మనన్
నందుం డెత్తుక ముద్దులాడుగతి కన్నారన్ విలోకించితే?
యిందూ నందుని మందనుండికద నీ వేతెంచుటల్ రాకలన్. 55

శా. మంద వ్రాధికయు వ్రజాంగనలు ప్రేమ ద్దాచుకొన్నట్టి సొ
మ్మిందుండెచ్చటి దేమిధర్మమని యూహింపంగతమ్మేమయా
ముందాలిచ్చి ధనంబు వాయుగొనరా 'మోహించి కొన్నారొకో
యిందూనందుని మందనుండికద నీ వేతెంచుటల్ రాకలన్. 103

శా. నందాభీరకుమారుతోఁ బలుకుమా నావాక్యముల్ గాఁగ నీ
యందర్పించితిఁ బ్రాణమానసన విద్యాభావముల్ సర్వము
న్నందేహింపక వచ్చికూడుకొని వాంఛల్ దీర్చి రక్షింపుమా
యిందూ నందుని మందనుండికద నీ వేతెంచుటల్ రాకలన్. 114

## (2) బాలగోపాల శతకము.

సీ. మాధవా యనుసూక్తి మధురసుధారసా
స్వాదనరుచిగొనె నాము జిహ్వా
హరికథామృత సగోవరపురాణశ్రుతి,
మోదము రుచిగొనె నాదు వీను
లబ్జాక్షు కరుణాకటాక్ష వీక్షణ సు
పసాదము రుచిగొనె నాదు మనసు
నందసూనుపదారవిందసందర్శనా
పాదనరుచిగొనె నాదు కోర్కె-
లహహా! యింతయు నీ యనుగ్రహమకాదె
కానఁ గలనైన నిన్ను నేమానఁజాల
బాలగోపాల కరుణాలవాల నీల
శైలపాలావనీపాల చారులీల! 9

సీ. గోటఁగట్టితినా విరోధులతో నిన్ను
బోట్లాడమంటినా పొంది మంకు
పనులు చేయు మటంచు పనిచితినా తల్లి
కోపింప నేమైనఁ గొండియములు
చెప్పితినా రవ్వఁ జేసితినా నీవు
వెన్నదొంగవటంచు విబుధసభలఁ
బాడితినా గొల్లభామలఁగూడితి
వంటినా యేమైనఁ గంటగించి
పాణిపదమైన దొరవని ప్రస్తుతింతు
మోముఁ జూపపదెంత నిర్మోహివయ్య

బాలగోపాల కరుణాలవాలనీల
శైలపాలావనీపాల చారులీల! 42

సీ. ప్రాచేతసార్పిత రామాయణము భంగి
వ్యాసకల్పిత భాగవతము మాడ్కి
ద్రావిడవాఙ్మయోదార వేదము రీతి
నారద మధుర గానంబు సరణి
లీలాశుకస్తుతి లాలసప్రక్రియ
జయదేవకవి సరస్వతి విధమున
బమ్మెరపోతన్న భారతీక్రమమున
దాసగీతపరిబంధముల పోల్కి
బాలకృష్ణాంఘ్రి దాసోక్తపద్యశతము
దయను గనుఁగొను మాచంద్రతారకముగ
బాలగోపాల కరుణాలవాలనీల
శైలపాలావనీపాల చారులీల! 94

## (3) నందనందన శతకము.

ఈ. అక్కడ వేణుగాన జనితాంగజ రాగవిమోహచిత్తలై
చొక్కెడు గోపకామినులఁ జూచి హసించి దయార్ద్రదృష్టిచే
నక్కున గారవించి పరమార్థ మొసంగిన చిన్ననాఁటి నీ
చక్కదనంబుఁ జూడ మనసైనది చూపుము నందనందనా! 31

ఈ. ఇక్కడనుండి పూవు పొదరిండ్లకు నాడుకొనంగఁ బోకుమీ
యిక్కడిలాతికల్మిను భ్రమించి మదిన్నిను రవ్వసేయుచున్
తక్కక చాటువారనిన తల్లి మొగంబును జూచినవ్వు నీ
చక్కదనంబుఁ జూడ మనసైనది చూపుము నందనందనా! 14

ఈ. పుక్కిట తమ్మలం బడుగఁ బోటికి నోటికి నీయఁజూచి వే
రొక్కతె కోపగింపఁ గనకోత్పలమాలిక లిచ్చినట్టి మే
లిక్కడఁ జూపవచ్చితి బళీ యను రాధిక నూరడించు నీ
చక్కదనంబుఁ జూడ మనసైనది జూపుము నందనందనా! 45

ఒకసారి యాంధ్రపత్రికలో నే నిట్లు వ్రాసియుంటిని.

"108 పద్యములు గల బాలగోపాల శతకము వ్రాసి "నాయమలభక్తి దూతికను" తన ప్రియుఁడైన బాలకృష్ణుని కడకు "దూతికను రాయభారముఁ దోలినాఁడ" నని చెప్పి తన్ను గాఁగిలింపుమని, ముద్దులిమ్మని, చెక్కుఁ జెక్కుఁ జేర్పుమని, పలుకరింపుమని బ్రతిమాలు చున్నాఁడు. ఈ భక్తుని స్త్రీత్వములో నెంత యానంద మున్నదో బాలకృష్ణ దర్శనభాగ్యముకల సోమరాజకవి మనకుఁ గలుగఁజేయును. కన్నుల దర్శింపుఁడు.

సీ॥ ఏ దిక్కు చూచిన నా దిక్కునందు ని
న్నొప్పుగాఁ జూచి నట్లుండదేని
ఏ శబ్దములు విన్న నా శబ్దములయందు
వేణుధ్వని భ్రాంతి వెలయదేని
ఏ మాటలాడిన నా మాటలెల్లను
తడఁబడ నీపేరు దగులదేని
ఏది భావించిన నీ చరాచరమందు
నీ స్వరూపంబు గాన్పింపదేని

గీ. రేయుఁ బగలును నిన్ను వర్ణింపదేని
ఇతరమహితము గాదేని యేటిభక్తి
బాలగోపాల కరుణాలవాల నీల
శైలబాలావనీపాల చారులీల. 91

ఎట్టి భక్తుఁడో చూచినారా? ఈ మహాత్మునిపద్య మింకొకటి.

సీ. గోపార్భకాకృతిఁ గొన్న తేజము మీఁద
మోహన లావణ్య మూర్తి మీఁద
గోపికా మానముల్ గొన్నబ్రిహ్మము మీఁద
రోటి మట్టిన నాఁటి మేటి మీఁద
వేణునాదాంచిత విశ్వంభరుని మీఁద
వితత గోపాంగనా విటునిమీఁద
వేద వేదాంత సంవేద్య ధాముని మీఁద
నందాంగనా స్తనంధయుని మీఁద

గీ. నాటి యున్నది మన్మనోనాటకంబు
అంతకంతకు రుచికర మావహిల్ల
బాల గోపాల.... 66

"పండితజన పక్షపాతంబు లేకుంట పతిత మానవ పక్ష పాతి వగుట చాటిచెప్పెద, సకలదేశములందు" నని యాం ధ్రినాయక శతకపుఁ బోకడ లా శతకముకంటెఁ బూర్వమే వ్రాసియుండెను. "అమృతరసకోశము" వ్రాసి "కస్తూరి రం గము కొఁగిలించిన జాలు వాంఛించి యేమైన వరములడుగ" నని ముగ్ధకాంతవలె నెంత పొగిడినమైనకోరిక నడుగుచున్నాఁ డో, కవి యెంత నంగనాచియో, బాలకృష్ణుఁ డెంత మోహ నాకారుఁడో, భక్తులగు పండితులే గ్రహించెదరు గాక!"

(ఆంధ్రపత్రిక – సా. అ.)

ఈ చరిత్ర మింతవఱకు ముగించిన పిమ్మట – నీభక్తుఁ డగు కవి మహిమవలననే యైయుండును — ఈ గ్రంథము ముద్రించుచున్న నా కడకు బసకువచ్చి వారివంశీకులలో నొక రును, నాకుఁ బ్రియబాంధవ మిత్రులు నగు శ్రీ పుసులూరి హనుమంతరావుపంతులుగారు క్రింది సంగతులు చెప్పిరి:—

"ఈ సోమరాజు వాసస్థలము ప్రారంభమున గుంటూరుమండలమునందలి పుసులూరు. అచ్చట నీ కవివంశవృక్షము కలదు. అం దీతఁడు "దేశాంతరగామి" యని వ్రాసియున్నారు. ఈతఁడు పుసులూరునుండి బయలుదేరి కృష్ణదాటి భీమవరము తాలూకా "ఉప్పలూరు" గ్రామము వచ్చి, యచ్చట మాలదాసర్లు (నేఁటికి నర్చకులు వారే) దేవుని కర్చకులుగానుండ మన కవి యా గుడిలోనికిఁ బోవ సందేహింప నాతని కన్నులు పోయెను. అప్పు డీతఁ డా దేవునిపై గొన్నిపద్యములఁజెప్ప నాతనికి దృష్టికలిగెను. అంతటఁ గవి దేవాలయమును ప్రవేశించి దేవుని దర్శించెనఁట! ఈతఁడు కృష్ణదాటి దారిని నడుచుచుండ నొక కృష్ణసర్పము మణికాంతులతో రేయిం బవళ్లు కవికి మార్గముఁ జూపుచు ముందుఁ బోవుచుండెనఁట. ఉప్పలూరు నుండి తణుకు తాలూకా రేలంగిగ్రామము వచ్చి యచ్చట వేంచేసియున్న యప్పల నృసింహాస్వామిపైఁ బద్యములు కొన్ని చెప్పి ప్రకృతనున్న "ఇలింద్రపట్టు" గ్రామ మగ్రహారముగాఁ బడసి యచ్చట నివాస మేర్పరచుకొనెను. ప్రస్తుత మీగ్రామము శనివారపేట జమీందారులది. అగ్రహారాంతమైనది. ప్రస్తుతమచ్చట నున్న పుసులూరి వారందఱు కవి వంశీకులేనని చెప్పవచ్చును. ఆ గ్రామభవిష్యత్తెఱుండు నని కవి కొన్ని పద్యములు వ్రాసెను. ఆ పద్యములలో నున్నట్లే కడచిన రెండు మూఁడు వందల వత్సరముల నుండియు జరుగుచున్నది."

———

# మఱింగంటి సింగరాచార్యులు

ఈ కవి దశరథరాజనందనచరిత్ర మనెడి నిగోష్ఠ్యా మాయణ గ్రంథరచనముచే సుప్రసిద్ధుఁడై కవిచరిత్రమున కెక్కియున్నాఁడు. తిరుమలాచార్యపౌత్రుఁడు, వేంకటాచార్యపుత్రుఁడు, శ్రీవైష్ణవబ్రాహ్మణుఁడు, మౌద్గల్యగోత్రిమువాఁడు. ఇతఁడు 150 సంవత్సరముల క్రిత మనఁగా క్రీ.శ. 1750 ప్రాంతములవాఁడని యిదివఱకు వంశమువారు చెప్పినట్లు కవిచరిత్రమున వ్రాసియున్నారు. ఈతని వాసస్థలము దేవరకొండసీమయనియు, నేకైకదినప్రబంధరచనాధురీణుఁడనియు, వింశతిప్రబంధనిర్మాత యనియు గ్రంథమునందున్నది కవిచరిత్రకారుఁడు నుడివియున్నాఁడు. దశరథరాజనందనచరిత్రగల తాళపత్రప్రతిలో నిరువదిశతకము తుద నొకప్రతిలో నున్నది. (చూడుఁడు-పరిషత్సంఖ్య 2568)ఆ పరిచూచినవారి "సీతాపతిశతకము" సింగరాచార్యుఁడే వ్రాసెనని యనుమానింపఁగలదు. కొన్నిపద్యములకుఁ బిమ్మటఁ గవి యిట్లు శతకమధ్యమున వచనములోఁ జెప్పియున్నాఁడు. "ఇక్కడనుండి రామాయణం షట్కాండల శోధించి చాలపురాణకథలు శోధించి సీతారాములకు మానుషలీల పట్టకుండా శాస్త్రిసమ్మతాలగా భక్తివాదాన చెప్పుటగాకుండా పెద్దలకు మనస్సు వచ్చేటట్లుగా చెప్పినారం. పరిపద్యానకు అర్థం చాలా చెప్పరా

వున్నది. కొన్నిపద్యాలలో పురాణకథలే యిమిడి వున్నవి." అని యచ్చటనుండి "రామజన్మహేతుత్రయమ్ వాల్మీకిరామాయణే॥" "తాటకహరణ హేతునిర్ణయపంచకం" అని శీర్షికలు వ్రాసి పద్యములు వ్రాయుచుఁ బోయెను. రామాయణము, హరివంశము, కాశీఖండము, అధ్యాత్మరామాయణము, స్కాందపురాణము, వామనపురాణము, దారుకామాహాత్మ్యము మొదలగు గ్రంథముల శోధించి రామునిమానవత్వము ఖండించి; దివ్యత్వము స్థాపించెను. వాలిని చెట్టుమాటునసుండి గొట్టినది సమర్థించెను. ఇది విమర్శకులు రామాయణపఠకులు గూడఁ దప్పక పఠింపవలసిన శతకరాజము. కొన్ని పద్యములఁ జూపెదను.

శా. శ్రీ లింపొందెడు భద్రపీఠమున నాసీనుండవై సోదరుల్
చాలపేర్మి భజింప నంగకలితస్రక్చందన స్వర్ణ వ
స్త్రాలంకారరుచిం దలిర్పుచును కొల్వ్యాయుండు మాయొప్ప లు
త్తాలప్రక్రియచే స్మరించెద నయోధ్యారామ సీతాపతీ!

మ. మును రావానుజమాళిఁ గాంచి యటుపై మోదంబుఁ జేకూర భ
క్తి నిరీక్షింపుచు సాధుభట్టగురు మూర్ధన్య స్మితంగంటి నం
చనయోక్తిం మము గన్న రంగపతివై యారూఢి రక్షింపుమీ
యనవద్య ప్రతిభాధురంధర యయోధ్యారామ సీతాపతీ॥

## తాటకహరణ హేతునిర్ణయపంచకము

ను. మతి దిక్పాలురఁగోరకే దశరథక్ష్మాభర్త నర్థింపకే
చతురంగంబుల వేడకే మునిశిశు చ్ఛద్మంబును నోబలు ని
ర్గతిరౌద్ధతాటక స్కన్నమాయం జేయ శక్తుండ వం
చతఁ డూహింపుచుఁగాదె పిల్చుట లయోధ్యారామ!సీతాపతీ!

రామజన్మ హేతుత్రియమ్. వాల్మీకిరామాయణె॥

మ. మొదలన్ హేమపువీతిహోత్రిమఁట యామూలంబు నందొక్కరుం
డుదయంబై పరమాన్న మిచ్చెనఁట తానుర్వీశుడుం దాని నె
మ్మది కౌసల్యకుఁ బెట్టినం గొనుచు నేమాడ్కిం నినుంగాంచెనో
యది మర్త్యత్వము గాఁగ నేర్చునె యయోధ్యారామ! సీతాపతీ!

ఉత్తరరామాయణె, బ్రిహ్మవాక్యమున కర్థము

మ. తనయద్వంద్వము తోడుకొంచు చను మాతంగాంచి వాలిన్ రణం
బున నెవ్వాఁ డెదిరించు వాని బలవిస్ఫూర్తుల్ వడిఁ దీనిఁ జే
రు నటించున్విధి పల్కిపంపుటల కాగోపించి భూజంబు చెం
త నెమైమాటుచు నేయుటల్ యగు నయోధ్యారామ సీతాపతీ!

"చెట్టుచాటునుండి వేసినందుకు సందేహనివృత్తి యాయెను."

---

## పత్రి రమణప్పకవి

ఈతఁడు మాధ్వమతస్థుఁడు, కౌండిన్యగోత్రుఁడు, పత్రి శ్రీనివాసరావుపంతులు పుత్రుఁడు. ఈతఁడు నూటు సంవత్సరముల క్రిందటివాఁడు.

ఈతఁడు విష్ణుసర్వోత్తమశతక మని వృత్తములతోను, వేంకటరమణశతక మని కందపద్యములతోను రెండుశతకము లను వ్రాసియున్నాఁడు. ఆ శతకములను బ్రికటించిన కవివం శీకు లగు పత్రి వేంకటరమణరావుగా రీ విధముగ నాగ్రంథ ములకుఁ బీఠిక వ్రాసియున్నారు.

"మావంశంబున రమణప్ప యను నొక్కండు పరమభక్తుండై యుభయభాషాభూషణుండై కవియై తనకాలమువారలలోఁ బేరుగాంచె నని మాబంధువు లనేకు లాడుకొనుట విని * * * పరిశోధింపఁగా * * * రెండు నాకుఁ దొరికినవి. * * * * కవి యిప్పటికి 100 సంవత్సరముల క్రిందటివాఁడని తెలియవచ్చుచున్నది. ఈతని జన్మస్థానము నర్సారావుపేటతాలూకా లోని సాతులూరనియు, నీతని తండ్రి యగు శ్రీనివాసరావుపంతులవారు వంగోలునందున్న యొకానొకసంస్థానము నందు గొప్పయుద్యోగములో నుండె ననియు నెఱిఁగితిని."

కవి వ్రాసికొనిన యీ క్రిందిపద్యమునందును పై వివరము లున్నవి.

మ. స్థిరకౌండిన్యసగోత్రి మధ్వమతుఁడౌ శ్రీసత్రి తిమ్మప్పకున్
వరపుత్రుండగు శ్రీనివాసమణికిన్ భార్గవ్యువుండన్ సదా
హరిచింతారతి మానసుండ రమణప్వాఖ్యుండ వేడ్కన్ గవీ
శ్వరుఁ లింపారఁ గృతిన్ రచించితిని కృష్ణా! విష్ణుసద్యోత్తమా!

విష్ణుసద్యోత్తమశతకము. 122

ఈ కవి గోదావరిమండలము నందలి క్షీరారామక్షేత్రమునకు యాత్రకుఁ బోయి యాస్వామిసన్నిధినే పరమపదించె నని చెప్పుకొందురని పీఠికలో వ్రాసియున్నాము. నైలి తెలియుటకుఁ గొన్నిపద్యములఁ జూపెదను.

## (1) వేంకటరమణ శతకము.

క. దశరథ రాజకుమారా । విశకాత్మజ సవనవిఘ్న కులసంహారా
పసుపతిహృదయ విహారా।విశద యశస్కార్తిసార వేంకటరమణా! 12

క. నిగమార్థ పరితిపాద్యా । యగణితచిదూరిప సంభృతానందమతీ
జగదారాధ్యనిరంజన । విగతాఖిల కలుషనిచయ వేంకటరమణా! 28

క. ఈద్యద్రవికాంతులచే । ఖద్యోత్తము లణఁగుభంగి ఘనభక్తిమహా
విద్యోతముచే గాఢా । విద్యానాశంబునొందు వేంకటరమణా! 38

క. అతికఠినము చాంచల్యము । మతిదల్పక లోభమోహ మాత్సర్యముచే
సతతంబుబొయ దాశ్రిత । వితతీ నాజీవనంబు వేంకటరమణా! 64

క. భోగములఁగోరి మధురా । నాగరికులు రాఁగజూచి నారాయణ నీ
వాగమృత ధారనుబ్బఁగ । వేగమె తనిపితిరి కరుణ వేంకటరమణా! ॥ 99

## (2) విష్ణుసరోత్తమ శతకము.

మ. సరసాలోకన హాసభాసుర విలాసప్రాభిచే నొప్పు నీ
సుందరదాకారముఁ జూచి ప్రేతలు నిను మ్రోహించి కాంక్షించి మీ
కరుణన్ సౌఖ్యరసాబ్ధిఁ దేలి పిదపన్ గళ్యాణసంయుక్త మో
క్షురమన్ జెందిరి ముక్తకర్ములయి కృష్ణా! విష్ణుసరోత్తమా! ॥

మ. కలకాలంబు మదీయ మానసమునన్ గంజాక్ష నీపాదపున్
నలినంబుల్ బెడఁబాయకుండ భగవన్నామంబు చింతింపఁగా
విలసద్భవ్య కటాక్ష వీక్షణమున్ వేగంబె నీ దాసునిఁ
జలనంబందఁగ నీక ప్రోవు హరి కృష్ణా! విష్ణుసరోత్తమా! ॥

శా. అక్షీణపరికట పరితాపుఁడగు నయ్యక్షాసురుం ద్రుంచి లం
కా క్షోభంబుగఁగాల్చి రావణుని చుల్కన్ గవ్వఁగాఁ జేసి య
ట్లా క్షేపించుచు సీతవార్త హనుమన్నామముండు తాఁ జెప్పఁడే
దక్షత్వంబున నీ కృపానలముచేతన్ విష్ణుసరోత్తమా! ॥

# శంకర శంకరకవి

ఇతఁడు రాచబిడ్డఁడు శతక మను గీతపద్యముల శత
కము వ్రాసెను. కవి గోదావరిమండలము నందలి దొడ్డం
పేట బ్రాంతములవాఁ డని వాడుక కలదు. ఈతని వివరము
లేమియుఁ దెలియవు. శైలి కైదు పద్యములఁ జూపెదను.
కవి యాఱువేలనియోగిబ్రాహ్మణుఁడు.

గీ. మగురు తల్లులనఁగ మగురు తమ్ములనంగ
దగి యగణ్యమహిమ మిగులఁగా న
యోధ్యయందుఁ జూడనొప్పిన ముద్దుల
రాచబిడ్డఁ డెపుడు బోర్చు మమ్మ. 5

గీ. అమితసుగుణ సుందరాకారయగు విదే। హాత్మజను జగ (న్మాత సీత)
పెండ్లియాడినట్టి (పెను) పొర్చుఁడైన(ట్టి) రాచ. 19

గీ. కడనిమోఁద నలుక గడలుకొనంగ విం
టమ్మ దొడిఁగి కడిమి యణఁచి పార్థ
నమున సేతుబంధనమున కుద్యోగించు। రా॥ 31

గీ. ఇలయుఁ జందుర్ఁ డినుఁడుఁ గలకాలమును ధర్మ
మతిశయిల్ల నేలుమనుచు లంక
ఘనకృప న్విభీషణున కొసంగిన దొడ్డ। రా॥ 55

గీ. సౌఖ్యమొదవ శంకరాఖ్య దాసుని మనో
నిలయమునను నిలిచి నిజకృపా క
టాక్షవిభవ మెసఁగ రక్షించుచున్నట్టి। రాచ॥ 103

60 పద్యములవఱకు రామాయణకథయు, రామనామ
మాహాత్మ్యమును, 69 వ పద్యమున "పంచదారకంటె

బాలకంటెను దేనెకంటె" రామనామము రుచికర మని భక్తిమార్గమును, పిమ్మట నీతి వేదాంతమార్గములను రచియించెను. సులభమైన చక్కని పద్యము లున్నవి.

---

## మదిన సుభద్రయమ్మ

ఈమె శ్రీరాజా గొడే నారాయణగజపతిరాయనిం గారి మేనత్త. విశాఖపురమండల మీమె కాపురస్థలము. జమీందారుల యింటి యాఁడుపడుచు. ఈమె క్రీ॥ శ॥ 1787 న జన్మించెను. ఈమె శ్రీరామదండకము, రఘునాయకశతకము, కేశవశతకము, కృష్ణశతకను, రాఘవరామశతకము మొదలైన చాటుకృతు లనేకము వ్రాసెను. నా కీ గ్రంథములు దొరకలేదు. కావునఁ గవులచరిత్రము నందలి రెండు పద్యములు మాత్రము నే లికిఁ జూపెదను.

ఈ. శ్రీరమణీకళత్ర! సరసీరుహనేత్ర! జగత్పవిత్ర! సం
తారసబృందమిత్ర । సురసన్నుతిపాత్ర! నరేంద్రపుత్ర శృం
గారసమగ్రగాత్ర! జనకర్మ విదారణకృచ్చరిత్ర! శ్రీ
నారదమాని గీతచరణా రఘునాయక! దీనపోషకా!

ఈ. మన్నన దప్పియున్న యెడ మక్కువగల్గిన వారినేనియున్
దిన్నఁగ మందలించినను దెల్లముగా మదినొవ్వకుండునే!
యన్నకు భార్త రాష్ట్రికిని నాదర మొప్ప హితోపదేశ మ
ట్లెన్నఁగఁజేసి యావిదురుఁ డేమి ఫలంబును జెందెఁ గేశవా!

---

# పుష్పగిరి తిమ్మకవి

ఈతఁడు ములికినాటిబ్రాహ్మణుఁ డని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిరి. సమీరకుమారవిజయ మనెడి యేడాశ్వాసములకావ్యము, భర్తృహరినీతిశతకము మొదల గున వీతని గ్రంథములుగా దొరకుచున్నవి. కంకంటి పాప రాజు నుత్తరరామాయణ మీకవి రచియించినదే యని వాడుక యున్నది. పాపరాజునకుఁ దిమ్మకవి సాయము చేసి యుండును. తిమ్మకవి నెల్లూరుమండల మందలి మోడేగుంట వాస్తవ్యుఁడు. ఆ గ్రామప్రాంతముల దొఱకిన యొక యుత్తర రామాయణము ప్రాత వ్రాఁతపుస్తకమునఁ "బాపరాజప్ర మోదసంపాదనార్థము" తిమ్మకవి రచియించిన ట్లున్న దని శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు చాటుపద్యమణిమంజరి రెండవభాగములో వ్రాయుచున్నారు. ద్విపదభాగవత కర్త యగు తేకుమళ్ళ రంగశాయికవి గూడఁ దిమ్మకవిసాయ మందిన వాఁడే నట! పాపరాజకృతోత్తర రామాయణమునకును, తిమ్మకవి గ్రంథములకును రసములో, పాండిత్యములో, శైలి లోఁ గూడ భేదముండుటచేతను, యిఱువురలోఁ బాపరాజు పండితుఁ డగుటను, తిమ్మకవి సాయము చేసె ననుమాట సత్యము కానేర దని శ్రీవీరేశలింగము పంతులు గారి యభి ప్రాయము. ఇతఁడు హనుమద్భక్తుఁడు. కావుననే సమీరకు మారవిజయము వ్రాసెను. ఇతఁ డాశ్వలాయనసూత్రుఁడు.

విశ్వామిత్ర గోత్రుఁడు. అప్పనార్యుని పుత్రుఁడు. అధ్యాత్మ తత్త్వకవిత్వ విదుఁడు. బొబళాంబ యితనితల్లి. బ్రహ్మవేత్త యైన వేంకటకృష్ణయాగ్రణి వేంకటాఖ్యకవీంద్రు లీతనికి సోదరులు. ఈతఁడు దశకుమారచరిత్రముఁ గూడ వ్రాసె నని కొంద ఱందురఁట. ఎవ్వరో యీతనిఁ గూర్చి యిట్లు పలికిరి.

మ. కమనీయం బగు నీదుకావ్యరస మాకర్ణించి నానాబుధుల్
సముడౌ నీతఁడు పూర్వసత్కవులకున్ సాబాసురే యంచు స్తో
త్రముఁ గావింతురు శంభుజూటతటినీ రంగత్తరంగార్భటిన్
మమతాహంకృతి దూర! పుష్పగిరితిమ్మా! సత్కవిగ్రామణీ!

ఇతఁడు క్రీ. శ. 1750—1790 ప్రాంతములవాఁ డని కవులచరిత్ర మనుచున్నది. భర్తృహరిశతకత్రయము నీతఁడు తెలిగించెను. శైలి కందలి పద్యములఁ గొన్ని చూపెదను.

చ. మతిఁగల జాడ్యము ల్చెఱుచు, మాట లసత్యముఁ గూర్చు, మాన మున్నతి నెనయించుఁ, బాపములు నాశమొనర్చు, మనంబునం బ్రస న్నతఁ గదియించు, దిక్కుల ఘనంబుగఁ గీర్తుల నించు, సాధు సం గతి యిఁక నే విశేషములు గల్గఁగజేయము మర్త్యకోటికిన్.

ఉ. నీతు లెఱుంగువారు తమ నింద ఘటించిన నెంచినన్, మహా భూతులు పాయకున్న నవి పోయినఁ, జావపుడైన గల్వ సం ఘాతవిరామ కాలములఁ గల్గినఁ గల్గునుగా కొకప్పుడున్ నీతి పథంబునం జెదర నేరరు ధైర్యరమాధురంధరుల్.

చ. లలితకళావిలాస సమలంకృతుఁడైనను దుర్జనుండు చెం తల వసియింపఁగాఁదగఁ డనర్హుఁడు, వానిఁ ద్యజింప నేతగున్ గలితనవారుణారుణ ధగద్ధగితోరు ఫణామణి ప్రభల్ గలవని చెంతనున్న భయకంప మొనర్పదె సర్పమేరికిన్.

---

# పోచిరాజు వీరన్న

ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి వీరభద్రుఁడు. తల్లి మూర్తిమాంబ. కృష్ణామండలము) ప్రస్తుతము గుంటూరు మండలము?) లోని కొలకులూరు గ్రామవాస్తవ్యుఁడు. ఈతఁడు నూఱుసంవత్సరముల క్రిందటివాఁడై యుండవచ్చునని కవులచరిత్ర మనుచున్నది. అది సత్యమైనచో నితఁడు క్రీ॥ శ॥ 1790 ప్రాంతముల వాఁడై యుండును. ఈతఁడు తన గ్రంథము లే వయస్సున వ్రాసినది శ్రీనాథుని వలెఁ దన భళ్లాణచరిత్రమునఁ జెప్పుకొనినాఁడు. పదునాల్గవయేట మొదటఁ గృష్ణార్జునసంవాద మను ప్రబంధమును, పదునెనిమిదవయేట పంచకావ్యముల నాంధ్రపంచకావ్యములుగను, యిఱువదిరెండవయేట విభూతీమాహాత్మ్యం బను ద్విపదకావ్యమును, యిఱుపదియాఱవయేట మార్కండేయచరితమును, ముప్పదవయేట మనువంశముఖ్యనృపపురాణమును, ముప్పదియాఱవయేట శ్రీముక్తదేవుకథయు వ్రాసెను. ఇవి గాక సంస్కృతమున శంకరాచార్య విరచితము లగు "ఆనందలహరి, సౌందర్యలహరి" తెలిఁగించెను. మరియు భర్తృహరిశతకత్రియమును తెలిఁగించెను. భళ్లాణచరిత్ర మీతని తుది కృతి. ఈతని పుస్తకములు చాలవఱ కిప్పుడు దొఱకవు. భళ్లాణచరిత్రము బందరుపురములో నుండిన యార్యకుత్రియుల మనిచెప్పుకొను ముచ్చికులస్థుఁడైన దాము

మొగ్గన్నకును, మనువంశపురాణము బెజవాడ మల్లేశ్వరస్వామికిని నంకిత మొనరించెను. మనువంశపురాణమునకు "ఖండకపాలాఖ్యాన" మని నామాంతరము. ఇతని భర్తృహరికాని, యితర చాటుకృతులుగాని దొరకనందున శైలికిఁ బద్యము లీయఁజాలనైతిని.

---

## దేవగుప్తాపు రామభద్రకవి

ఇతఁడు మహాదేవశతకమును రచియించెను. ఇతఁడు లింగకవి పౌత్రుఁడును, భాస్కరమంత్రి తనయుఁడు నని శతకాంతమున నున్న యీ క్రింది పద్యమువలనఁ దెలియుచున్నది.

మ. విపులస్వచ్ఛతర పరిబంధరచనా విద్వాంసుఁడుఁ దేవగు
ప్తపువంశోద్భవుఁడైన లింగకవికిం బౌత్రుండ చంచత్కవీం
ద్రిపుఁడౌ భాస్కరమంత్రి పుత్రుడఁను వేరన్ రామభద్రుండ నో
ద్వీపచర్మాంబర నీకు భక్తుఁడ మహాదేవా! భవానీధవా! 101

దీనికి భవానీధవశతకమని మాఱుపేరు. దేవగుప్తాపువారు మొగల్తుఱ్ఱు సంస్థానమును బాలించిన కలిదిండి క్షత్రియులకడఁ జిరకాల మాస్థానకవులుగా నుండి యనేకాంధ్రగ్రంథములు, చాటుకృతులును గూడ రచియించి యుండిరి.

ఈ రామభద్రకవి గోదావరి మండలమునందలి యమలాపురమునకుఁ జేరువ నున్న "దేవగుప్తము" అను గ్రామ

మున నుండువాఁడనియు, నాఱువేల నియోగిబ్రాహ్మణుఁడ నియు, నీ కవి నూఱేండ్లకుఁ బూర్వుఁడనియు, క్రీ॥ శ॥ 1790 ప్రాంతము వాఁడనియు మా బంధుగులును, గవివంశమువా రును జెప్పఁగా వింటిని. శైలి తెలియుటకుఁ గొన్ని పద్య ములఁ జూపెదను. ఈతని తాతతండ్రులుగూడఁ గవులు,

శా. తే లగ్నింబడిపోవ వెల్వలకు రాఁదీయంగనుం బోవఁగాఁ
గేలంటం బొడకున్నె పాలసునకున్ గీడైన దప్పింపఁ ద
న్జాలిం బ్రోచినవాని చేటునకె నుత్సాహింపు నైజంబులం
దేలాగల్గును తారుమాఱులు మహాదేవా! భవానీధవా!

శా. ఈ లోకంబున రాచవాని తలకాయేలేదు మర్యాద లిం
కేలాగుండును వర్ణసంకరములయ్యె దానికిఁ ముందుగా
మాలండుం ద్విజుఁడుం సముం బనెడు దుర్మానాగ్రణుల్ పెద్దలై
తే లోకానకు సౌఖ్య మెట్లగు మహాదేవా! భవానీధవా!

మ. సిరి తోబుట్టువు నార్యకుం బతివి యీ చింతామణీదేవతా
సురభీకల్ప తరుత్కరంబులకు బంధుం డైన దేవేంద్రుపై
దొర వీకేమి జగంబు లేలుటకు నీతోపాటు బిచ్చానికే
తిరుగంజేసితి వేమిచెప్పుము మహాదేవా! భవానీధవా!

మ. మితభాషారతుఁ డప్రయోజకుఁడుగా మేల్యావదూనుండు వి
స్మితుఁడుం డాంబికుఁ డంహతిపరితబడాయీ ఖోరుగా నార్యనిం
దితుఁడుం గుత్సితుఁడుం గృతఘ్నుఁడగు వాఁడే గట్టివాఁడు స్మహా
ధృతిమంతుం డని యెంతు రజ్జులు మహాదేవా! భవానీధవా.

# పరశురామపంతుల రామమూర్తి

ఈ కవి శుకచరిత్రరచనమువలనఁ గవులచరిత్రమున కెక్కియున్నవాఁడే! ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. సీతా రామాంజనేయము వ్రాసిన లింగమూర్తి తనయుఁడు. ఈతని తల్లి లింగాంబ. ఇతఁడు (క్రీ॥శ॥ 1800 ప్రాంతము) నూఱుసం వత్సరముల క్రితమువాఁ డని కవులచరిత్ర మనుచున్నది. ఈతఁడే వ్రాసిన "ఈదులవాయిరామస్వామిశతకము" కొత్తఁగా వరంగల్లు ప్రాంతమున లభించినట్లు పరిషత్తువారి 3483 గ్రంథమువలనఁ దెలియుచున్నది. శీలము పాపన్నపాలున కీ శతక మంకిత మిచ్చె ననవచ్చును. ఇందు మొదటఁ గేశవ నామముల యుత్పత్తులును, భక్తి, నీతి పద్యములును వ్రాసె ను. ఇతఁడే వ్రాసిన మఱి రెండు శతకములుకూడఁ జిక్కు చున్నవి. మనోహరశతకము, పరశురామశతకద్వయము ననునవి యీతని యితర చాటుకృతులు. మూఁడుశతకముల నుండియుఁ గొన్నిపద్యము లుదాహరించెదను.

## (1) పరశురామ శతకము.

శ్రీశు నీశు భారతీశు భజించి వి
ఘ్నేశుఁ గొలచి కవుల నెంచి యొక్క
గీతపద్యశతము కీర్తింతు వినుమురా
పటుగుణాభిరామ పరశురామ॥ 1

హరిహరాత్మ్మ లగు మహాదేవగురులింగ
మూర్తి పాదకమలములకు మ్రొక్కి

తన్నెఱుంగు యుక్తి తగ నెటేంగింతురా
పటు గుణాభిరాము పరశురామ॥

అప్పు లిచ్చువాని కప్పు లిచ్చిన నొప్పు
ఉప్పరంబు కరణి నున్నవాని
గన్నవాడు నిర్వికారుఁడై యుండురా
పటుగుణాభిరామ పరశురామ॥ 189

నిప్పు నీఁగలంటె నింగిని చెదలంటె
ననుట కేని యిట్ల నాత్మవిదుని
సుకృతదుష్కృతములు సుడియక నుండురా
పటుగుణాభిరామ పరశురామ॥ 20

భూమినొదవి పరశురామపంతుల రామ
మూర్తి బ్రహ్మతత్త్వమార్గులకును
దెలియ రెండు శతకములఁ దేటపరచెద
పటు గుణాభిరామ పరశురామ॥ 205

ఇది ప్రాసినకొలఁది ప్రాయవలెనని యున్నది. చాలా మంచి విషయము. ప్రాఁత తప్పు లధికము.

ధరణి లోకశాస్త్రతనువాసనాబద్ధుఁ
డగుచు విహితకర్మ మాచరించి
సద్విజుండ ననెడి జనుఁడు మూఢుండురా
పటుగుణాభిరామ పరశురామ॥ 4

అణువు మధ్యమము మహత్త్వ మాత్మని కొంద
ఱందు రదియుఁ జెంద కనుటగాక
ఆత్మనిర్వికారుఁ డదియు తా నెట్లురా
పటుగుణాభిరామ పరశురామ॥ 76

కోటలోనివాఁడు కోటతాఁ గానట్లు
ప్రకృతిలోనివాఁడు ప్రకృతిగాక

పరికృతి నెఱుఁగుచుండు పరిభుఁడని యెఱుఁగరా
పటుగుణాభిరామ పరశురామ॥ 80

నాస నలరితావి వాసిరాదువాని
నాసలేక వాసనానివారి
నొకనిగా నెఱుంగు యుచితత తానురా
పటుగుణాభిరామ పరశురామ॥ 108

## మనోహర శతకము.

ఉ. శ్రీలలనేశ మదిని సరసీరుహగర్భగణాధిపాంఘ్రిలన్
ఫాలమునొక్క మొక్కిక్కి యొక పద్యశతంబు రచించి మల్లికా
మాలిక గాను మీకును సమర్పణఁజేసి తరింపఁగంటి నం
బాలపురీశ, రాఘవన్యపాల మహీతనయామనోహరా॥

చ. నిపుణతఁ గల్గి యీ సగుణనిర్గుణతత్త్వకవిత్వకల్పుఁడ
య్యు పరశురామపంతులకులోదధిసోముఁడు రామమూర్తి పా
ణ్యుపకృతిగా వహించి యొక యుత్పలసద్యశతంబుఁ జేసెనీ
విపుడ వెలుంగఁజేయు రఘువీర మహీతనయామనోహరా॥ 109

ఉ. ఫాలమునన్ భవచ్చరణపద్మములుం బ్రణుతించుకీర్తులున్
గేలత్వదీయమూర్తి విని కేవల మర్చననేయు జాడ వా
గ్జాలములం భవత్కథప్రసంగముఁ జేసెడి నేర్పు నీవె యం
బాలపురీశ, రాఘవన్యపాల మహీతనయామనోహరా॥ 19

ఉ. పాలికి నీవు నేను సమబాధ్యుల మంశము లొక్క టౌట నీ
పాలు గలుంగ మోక్షమది పాలిదునే తమ పాలివాఁడ నా
పాలిడకుండినం దగవుపాలయి పాహ్యిజ్ఞులబోధదీర్తు నం
బాలపురీశ, రాఘవన్యపాల మహీతనయామనోహరా॥ 31

ఉ. నీ లలితైకభక్తి జితనిర్జరనాథ బలిప్రదానముల్
కేలవహించి దేవతతికిం గరుణింపఁగ మూఁడులోకముల్
కాలనె కొల్చిపుచ్చుకొనఁగాఁ గను వామను నిన్భజింతు నం
బాలపురీశ, రాఘవన్యపాల మహీతనయామనోహరా॥ 101

## ఈదులవాయి రామస్వామి శతకము.

ఉ. శ్రీమదఖండ చిత్సుఖ విశేషపురాణశరీర భూరి మా
యామనుజావతార కమలాసన శక్రసురాది మానసా
రామవిహార దుష్టతవిరామ హితావనకామతెల్వరా
హేమకికీట హారధర యీదులవాయిపురాధినాయకా.

ఉ. నెన్మది కేశవాది పదనిర్వచనార్థము లొప్ప పద్యముల్
బిమ్మట కాదిపర్ణ సము పేతముగాఁగల పాఠ్యపద్యము
గ్మమ్మలొనర్చి నీకును సమర్పణఁజేసెద నా కభీష్ట మం
దిమ్మఁకనైన మెచ్చికొ్కదను యీదులవాయిపురాధినాయకా. 2

ఉ. కేశియనంగ నొక్క బలుకృత్రిమ ఘోటక దైత్యుఁడామను
ష్యాశనునిన్ వధించిన సమర్థుఁడవౌట మహోత్మ లెల్ల నిన్
గేశవుఁడంచు భక్తిమదిఁ గీర్తనఁజేసి భవంబుఁ బాసి మా
హేశపదంబు నొందుదురు యీదులవాయిపురాధినాయకా. 3

## ఇట్లు కేశవనామాంకర్థి మొక్కొ్కకపద్యము.

ఉ. ఒంటరి నుండువానిఁ గనలోపని వెల్గులవెల్గు వాని నే
మంటకయుండువాని తననంటి మెలుంగు జగంబు గన్న వా
ల్లంటి గలుంగువాని నినుఁగాంచెదు వాఁడొకఁడైన నూటి వె
య్యింటను లేఁదు చిత్రమిది యీదులవాయిపురాధినాయకా! 4

ఉ. వేణురవప్రవాహపదవీరసమగ్నధుకీణనిత్య గీ
ర్వాణ పరిస్తుతాఖిల పురాణవిభాస్వద నాద్యనంత క
ల్యాణ గుణప్రవీణ సరహస్య శరాసనమంత్రశాస్త్ర పా
రీణ నినున్ భజింతు మది నీదులవాయిపురాధినాయకా! 55

ఉ. వింతకు సన్నుతింతు మతి నెంతకు దూరుదు నెంత కోర్తు నే
నెంతకు నాడిపాడుదు నొకించుకఁ బల్కవు చూడవైన శ్రీ
మంతుఁడ వీవు నే చుసుజమాత్రుఁడు నీ సరిగోరి పోర నే
నెంతటివాఁడఁ బ్రోవఁదగు నీదులవాయి పురాధినాయకా! 56

ఉ. శ్రీలకు నాలవాలుని విశేషగుణావృతకార్య జాలునిన్
శీలము వంశవర్ధన సుశీలుని పాపయ నామకావనీ
పాలుని తత్కు-మార చినపాపన్నపాలుని ధర్మశీలుని
న్నేలుచునుండు మెల్లపుడు నీదులవాయి పురాధినాయకా! 99

చ. నృపులు గణింప సత్కవులు నిర్వ్యతి నొంద జనానురక్తి గ
ల్గ పరశురామునుపంతుల కులపరిభవుం డగు రామమూర్తి యు
క్తపదము లూడ్డి పద్యశతకం బొనరించెను దీని ధాత్రిలో
నెపుడు వెలుంగఁజేయు మిఁక నీదులవాయిపురాధినాయకా! 100

---

# చట్రాతి లక్ష్మీనరసు

ఇతఁడు విశాఖపురిమండలమునాఁడు. ఇతఁడు కోదండ రామ శతకమును వ్రాసెను. విజయనగరపు రాజుల బందుగుఁడును, దివాను నగు పూసపాటి సీతారామరాజు "తూర్పు యిండియాసంఘము" వారికాలమున, రాజునకు, దేశమునకుఁ, బ్రజలకును జేసిన యధర్మముల గర్హించి యాతని దుర్మార్గముల వెల్లడించుట కీ తిట్టుశతకము వ్రాసెనని విజయనగరమువారు చెప్పుచున్నారు.

ఈ కవి యడిదము సూరకవి కాలమువాఁడు. క్రీ॥శ॥ 1750 ప్రాంతమున నుండెను. సీతారామరాజు దాష్ట్యములు తెలియఁగోరువా రాంధ్రకవులచరిత్రము నందలి యడిదము సూరకవిచరిత్రమును జదివినఁ దెలియఁగలరు.

ఈతని శతకమునుండి నైలికఁ గొన్ని పద్యములఁ జూపెదను. ఇందలి 13 పద్యములు బొగ్గునదొరగారికాలమునందే యచ్చువేసి యున్నారు. శతకము మృదుమధురమై నీతిబోధకముగ నున్న గర్హణ కావ్యము. (నిందాగర్భము.)

సీ. వెనువెంటఁ దిరిగితే విటకానితోఁజెప్పి
సమకూర్చు కార్యంబు సానిదైన
మచ్చిక జేసితే వచ్చిన దొంగను
గూసి పోఁగొట్టును కుక్కయైన
నలవాటుఁజేసితే యడుగునంటినముల్లు
రక్షసేయును పాదరక్షయైన
నీవాఁడ ననుకొన్న నెల నెల పనిఁ జేసి
మానిపోవును డబ్బు మంగలైన
అంతకన్నను తక్కువైనట్లు దోఁచె
ననుసరించిన వారిఁ గాయంగ లేక
యందలం బెక్కి తిరిగితే యతిశయంబె?
భండనారాతిభీమ కోదండరామ. 1

సీ. పట్టి రేపినవానిఁ గుట్టుగా కీఁగలు
తేనియఁ గోరిన వానికేమి
చెట్టుఁ గొట్టినవాని శిరముపైఁ బడు కొమ్మ
యిల్లుఁగట్టినవాని కేమికొదువ
పొర్లినదానికే పుండ్లంటుకొనుఁగాని
యాసొమ్ముఁ దినువారి కంటుకొనునె
పిదుకువానిని రాఁగ మొదవు దన్ననుగాని
పాల్త్రావువానికి భయముగలదె
యధిపునకుఁ బాపమేమి బ్రాహ్మణులసొమ్ము
దస్తుఁ జేసినవానికే తగులు కీడు

నరికితే కత్తి రాతిపై మొరవఁబోదా
భండనారాతిభీమ కోదండరామ. 2

సీ. కొతిమిరగింజ లంకురములఁ బెట్టునా
పాఁతచెప్పులకాళ్ళఁ బామకున్న
మడిలోపల మనుష్య మలము వేయక కాని
బలువు ముల్లంగిదుంపలు మొలచునె
బరిక చేతనుబట్టి భయపెట్టికొట్టక
కంచరితట్టు శిఖ్రిము నడచునె
తండముల్ కోలచే పుండుగాఁ బొడువక
తిన్నగా నడుచునే దున్నపోతు

మెట్టుకొకమారు దొబ్బులఁ బెట్టకున్న
కరిగి మెత్తనఁబడమ ముష్కరుని మనసు
దొంగవానికిఁ జెవిఁగోయ దోసమేమి
భండనారాతిభీమ కోదండరామ. 3

సీ. ఏనుఁగ మరలింపలేని మావంతుండు
పైనిఁగూర్చున్న లాభంబుగలదె
జలము మళ్ళింపంగఁ జాలని యొడ్డరి
బట్టె వెంబడి నున్న భాగ్యమేమి
చెట్టు పూయించఁగ చేఁగాని మాలీఁడు
పూఁదోట నుండిన పాదుపుగలదె
వ్యాధి దీర్పఁగలేని వైద్యుఁడు చేసంచి
పట్టుకో తిరిగిన ఫలమదేమి

రాజుగారికి బుద్ధి మరల్పశక్తి
సేయని ప్రధాని ప్రజలకు చేటుగాదె
(యీచరణం పాతం) - భండనారాతిభీమ కోదండరామ. 4

సీ. భాగ్యవంతుని యిల్లు పాడుగా సేయంగ
పరదారగమన పాపంబె చాలు

సొమ్మన్న వా నిల్లు చూరపుచ్చంగను
గొప్ప వడ్డికి నిచ్చి తెప్పె చాలు
నుద్యోగియిల్లు సద్యోహాని సేయంగ
వినకుండ దొరసొమ్మ్ర దినుటె చాలు
కోమటియిల్లు సంకుచితము నేయ బ్ర
హ్మస్వము దిన్న దోషహాంబె చాలు

నెంత సోమంతుఁడైన వానిల్లు చెడును
బీదబాహ్మణులను బాధపెట్టె నేని
కారడవియైన వహ్నిచేఁ గాలకున్నె
భండనారాతిభీమ కోదండరామ. 5

సీ. సాగగోదకమున సంతృప్తిఁబడియుండు
చేప దారివఁగ వచ్చె చెలమనీరు
మదివంతికుంభంపు మెదడు మేయఁగడంగు
హరి నక్కనంజుడు కాసపడియె
బలువు పాములదినఁ పాల్పడు ఖగరాజు
చిరుతకప్పలఁ దిన చింతఁజేసె
బహుదేశమేలు భూపాల శిఖామణి
బ్రాహ్మణక్షేత్రముల్ పట్టసాగ
కాలగతి విపరీతంబుగాఁగవచ్చె
కలిపురుషు నేలుబడి బల్వగాఁగ హెచ్చె
ధర్మదేవత కిమ్మొద్ది దాఁగియుండ
భండనారాతిభీమ కోదండరామ. 6

సీ. రణరంగమున శత్రురాజుల గెలుచునే
దండుగల్ బట్టెడి రండకొడుకు
భూదారములఁబట్టఁ బోవంగ నేర్చునే
కుండలు బడఁద్రోయు మొండికుక్క
సత్పాత్రిదానంబు సలుపంగ నేర్చునే
బానిసెలకు నిచ్చు పాడఁగట్టు

తీర్థపరిదేశంబు తిరుగంగ నేర్చునే
ఘోరాటవిఁ జరించుఁ గోరితిపోతు

కూరిరకర్మండు పుణ్యకర్మండుగాడు
పుణ్యకర్మండు క్రూరకర్మండుగాఁడు
దుంత కరిగాదు మదదంతి దుంతగాదు
భండనారాతిభీమ కోదండరామ. 7

సీ. కలవాడు సత్పాత్రముల దాచుఁకొనలేని
హీనుని కుద్యోగ మియ్యఁదగునె
యుద్యోగ మున్నప్పు డుపకృతిసేయని
కొయ్యపోతుకు భాగ్య మియ్యఁదగునె
అధికారమున్న వాఁ డాశ్రితుఁ బ్రోవని
కూరిరున కాయుస్సుఁ గూర్చఁదగునె
సామంతమున్నచో జనుల రక్షించని
ఖలునకు సంపదల్ నిలుపఁదగునె

నీకు నేరంబు లివిసూవె నిందఁబడకు
దుష్టజనవిగ్రహమున కీర్తులు లభించు
నీరుకట్టెకు భయపడువారుగలరె
భండనారాతిభీమ కోదండరామ. 8

సీ. తామ్రశుభ్రములచేతరి సరాభుల వేల్పు
వైద్యుల వేల్పు సవ్వాయిసాని
సాలీని వేల్పుగా చాకికరుకురాయి
కంచర్ల వేల్పు తస్కరకులంబు
తిలఘాతకుని వేల్పు కలవాని పండుగ
పిరికిబంటుకు వేల్పు పెదివిగండి
బంధ్రౌతులకు వేల్పు ప్రభువైరివర్గంబు
కోమట్ల వేల్పు కక్కార్తిపరుఁడు
ఘనపుగోహితు వేల్పు కాని నక్తుత్రింబు
కుమ్మర్లకును వేల్పు కుర్కురంబు

పంచాంగులకు వేల్పు భానూపరాగంబు
సాహుకార్లకు వేల్పు క్షామవేధ
వడ్లకమ్మరివేల్పు వర్షించు తొలకరి
కూలివాండ్లకు వేల్పు గాలివాన
మోషకులకు వేల్పు దోషకృద్గ్రీహపతి
మంచిభూభర్త బ్రాహ్మణుల వేల్పు

కడమవారికివేల్పు తత్కర్మఫలము
మాదృశాదుల వేల్పు నీస్మరణమహిమ
కలదె పులిపక్క జోకీగ కలజ డెందు
భండనారాతిభీమ కోదండరామ.

సీ. సామంతులకు నివాసములందు పారాలు
వారాంగనలకు సవ్వాయి పుండ్లు
మధుకోశములయందు మక్షికవ్యూహంబు
మొగలిపూచెండ్లకు ముళ్ళగములు
అర్చనగుళ్ళలో నాశ్మీలుగొనువారు
శ్రీగంధతరుల కాశీవిషములు
రాజులయొద్ద దుర్మార్గపరిభానులు
గొర్లమందల యొద్ద కుక్కురములు
గలుగజేసిన విధికేమి గల్గునొక్కొ
తత్తదర్థులచేత పొందగల తిట్లె
కానిపనిసేయ దేవతకైననింద
భండనారాతిభీమ కోదండరామ!

సీ. మెఱుఁగు వేయకకాని మృదువుగా దన్నము
రుచియులేక యుండు పొగచని కూర
సానఁబట్టక మణి ఛాయ మిక్కిలి కాదు
రతిలేక యింతి సంతతిఁ బడయదు
గొట్టువెట్టక చెట్టు కుసుమంబు లియ్యదు
నూరకయున్న మందు ససిపడదు

ముక్కు-నుల్వక దీప మెక్కు-వ వెలుఁగీదు
తరచక వెన్నీదు పెరుగుబొట్టు

వేడిజూపక నెయిగాదు వెన్నముద్ద
ఖలుఁడు గుణవంతుఁడౌను చకారగుళ్ళ
కలికమునఁ గాని తీరదు కంటితీట
భండనారాతిభీమ కోదండరామ! ౧౧

సీ. పాలభాండము పిల్లి బడఁదోర్చియగా నేర్చు
నొలికిన పా లెత్త నోపఁగలదె
పూచినవృక్షంబు పురుగంటఁగా నేర్చు
చీడ మానిపి బాగు చెయ్యఁగలదె
పూర్ణతటాకంబుఁ బొరియవెట్టఁగ నేర్చు
నెంటిర్కి కలమ పోయించఁగలదె
గోవుమూర్ఖంబు ముక్కు-నఁ దొల్వగా నేర్చు
మాలకాకము పుండు మాన్పఁగలదె

యగ్రహారము ఘాతసేయం దలంచు
పాపకర్మ్ముఁ డది మరల్పంగలండె
దీనులను బ్రోచుటకు నీవె దిక్కు-గాక
భండనారాతిభీమ! ॥ ౧౭

సీ. పిల్లలతో మేయ వెళ్లెడు ధేనువు
పెద్దవ్యాఘ్రమునకు బెదరవలదె
కొమ్మలు గాయ లాకులు నిండువృక్షంబు
జంఝూనిలమునకు జడియవలదె

పటుయౌవనమున గర్భము మోయు నిల్లాలు
పొరుగింటి సత్తికి వెరువవలదె
సామంతుఁడై సర్వసంపదల్ గలవాఁడు
సక్కవి తిట్టుకు జంకవలదె

బెట్టుమనసున నివి లక్ష్యపెట్టకున్న
దానికైన ఫలంబు ముందరికి తెలును
గాలిలో నిడు దీపంబు గూలిపోదె
భండనారాతిభీమ కోదండరామ. 03

---

## గంగాధరకవి

ఈ కవి కాశికి వెళ్ళి విశ్వనాథుని దర్శించి గురుస్థా
మిచే లింగధారణ మందెను. (94) ఇందీతఁడు విభూతిపుర
మని రెండుమూఁడు సారులు చెప్పినాఁడు. అది యెచ్చటిదో!
ఈతఁడు గురుబసవదేవునకు శ్రీశైలమల్లికార్జునునకు నభేద
ముగ వర్ణించెను. బసవన్న, పండితారాధ్యులు, శివనాగ
మయ్య, కుమ్మరిగుండయ్య మొదలగు వీరశైవ భక్తుల వినుతించెను. (7; 38; 57; 74; 82) "శ్రీకంఠుఁ జింతించు చిత్తంబు చిత్తంబు; శివభక్తులతోఁజేయు చెలిమి చెలిమి" యని పోతన్నగారి పోలిక లున్నవి. దాక్షారామ భీమేశ, బెజవాడ మల్లికార్జునులఁ దలపెట్టెను. (56)

సీ. శ్రీమన్మహాదేవ! సృష్టిసంరక్షణ!
దక్షాధ్వరధ్వంస! ధవళవర్ణ!
నందివాహనయీశ! నాగేంద్రకేయూర!
కందర్పసంహార! కలుషదూర!
కైలాసగిరినాథ! కనకాద్రికోదండ!
కారుణ్యనిధి! భక్తకల్పవృక్ష!

గంధర్వగీర్వాణ గరుడ కిన్నెర యక్ష
సిద్ధ విద్యాధర సేవితాత్మ!
పార్వతీపాణినాయక భవ్యచరిత!
భర్గలయకాలరుద్ర కృపాసముద్ర!
సర్వగుణధామ శ్రీశైల సార్వభౌమ
చెన్నమల్లేశ! శివలింగ! శరణుశరణు!. ౦

సీ. నవపుష్పకోమలి! నారీశిరోమణి!
గిరిరాజనందన! కీరవాణి!
గగనసన్నిభమధ్య! గంధేభమదయాన!
యరవిందలోచన! హంసగమన!
కనకజ్జగన్నాథచంద్రబింబానన!
సరసిజాసన వినుతచరణయుగళ!
భ్రమరసుందరవేణి! భక్తచింతామణి!
భూరిగుణశ్రేణి! పుష్పవేణి!
గౌరి! కల్యాణి! శాంభవీ పద్మపాణి!
యంబ జగదాంబ భ్రమరాంబ! నాత్మదలఁతు
సర్వగుణధామ! శ్రీశైలసార్వభౌమ!
చెన్నమల్లేశ! శివలింగ! శరణుశరణు!. ౯౫

ఇతఁడు పాల్కురికి సోమనాథు నీ క్రిందివిధముగ స్తుతించెను.

సీ. బసవపురాణ పరిబంధంబుఁ జెప్పిన
ధన్యుఁడు పుణ్యవర్ధనుఁడు ఘనుఁడు
నిగమప్రవీణుఁడు నీతిసంపన్నుండు
శివకవీంద్రుఁడు దయాసింధుమూర్తి
ప్రతివాదసంఘాత భద్రేభసింహుఁడు
జయశాలి! శాశ్వతచక్రవర్తి!

శ్రీగురుమూర్తి పాలకురికి సోమేశ్వరు
నంఘ్రిద్వయంబును నాత్మనిల్పి
గీ. మెల్లిక్కి కీర్తించి సంతోషమునఁ జెలంగి
పరమహర్షంబుతో మిమ్మఁ బ్రస్తుతింతు ॥సర్వ॥ 96
" విఖ్యాతి కెక్కిన విభూతిపురమందు
శ్రీగురుబసవన్న శిష్యుఁడైన
కవిపకేణ్యుండు ఘనుఁడు గంగాధరుండు
వెలయు నీ పద్యశతకంబు వినుతిఁజేయు॥ " 99

ఈతఁడు పాలుకురికి సోమనాథునిక్షాలమువాఁడా యని యనుమానము కలుగుచున్నది. ఒకొక్కపద్యము చెప్పి, యొకొక్క సోపానము నెక్కి శ్రీశైలము చేరినట్లు కాఁబోలి కవినిఁ గూర్చి శైవులు చెప్పుదురు. శైవుల కీ శతకము పరమప్రీతికరమైనది. కావున మఱి రెండుపద్యములఁ జూపెదను. పండితమల్లికార్జునుఁడు ద్రాక్షారామమున విప్రులఁ గెలిచె ననెను. (67) ఈ శతకము క్రీ॥ శ॥ 1884 న ముద్రిత మైనది.

## చెన్నమల్లేశ్వర శతకము.

సీ. చెంచురూపములు ప్రసిద్ధిగాఁగైకొని
పర్వతాదులను నెల్ల భటులఁజేసి
సారమేయంబులై చదువులు గొల్వఁగా
పారుటాకులు చుట్టుపాటి మెఱయ
యా యింద్రకీలాద్రి నతివేగమున నెక్కి
కోడంబు నుర్వైపఁ గూలనేసి
కోరవచ్చిన సునాసీరనందను మెచ్చి
కోరిన వరమిచ్చి కృపదలంచి

దివ్యబాణంబుకృపఁజేసి ధీరగతిని
వేల నీ వెంటవిభవంబు వినుతిఁజేతు
సర్వగుణధామ శ్రీశైలసార్వభౌమ
చెన్నమల్లేశ శివలింగ శరణు శరణు॥ 23

సీ. చెలఁగి బ్రాహ్మణహింస చేసినవాఁడైన
కడుహీనుఁడగు మాతృగమనుఁడైన
మగువల వధియించు మానవాధముఁడైన
శిశువుల శిక్షించు చెనఁటియైన
గోహత్య చేసిన కుటిలవర్తనుఁడైన
మద్యపానముసేయు మనుజుఁడైన
కైలాట కాఁడైన కనకచోరకుఁడైన
ఖలుఁడైన నాచారహీనుఁడైన
కాశిలో తనువు వీడొక్కఁ గలుగు ముక్తి
సౌఖ్యకరమైన మీరున్న సరణినుండు
సర్వగుణధామ శ్రీశైలసార్వభౌమ!
చెన్నమల్లేశ శివలింగ శరణు శరణు॥ 63

---

# సిద్ధరామకవి

ఇతఁడు సిద్ధరామశతకమును వ్రాసెను. ఈ సిద్ధరాముఁడు బసవనాదులకుఁ బూర్వుఁడని కొందఱందురు. ఆతని పేరువాఁడింకొకఁడో— లేక యాతనిభక్తుఁడో— దీనికర్త యైయుండును. శతకమునందు సిద్ధరామకవియే దీని కర్త యని నిదర్శనము లేదు. పైఁగా కాఁడనుటకే కవిస్తుతి

యాధార మగును. ఇది సిద్ధరామదాసుఁడే యొక శైవుఁడు సిద్ధరాముని సంబోధించి ప్రవాసినట్లు మొదటిపద్యమే సాక్ష్యమిచ్చుచున్నది. కేదారదేవరశిష్యవర్యుఁడు సిద్ధరాముఁ డని యందున్నది. శతక శైలియు నాధునికముగఁ గనఁబడు చున్నది. ఈ శతకము చాల ప్రాచీన మనఁగా క్రీ॥ శ॥ 1800 కంటెఁ బూర్వప్రుడైయుండును. ఇతఁడు పిడుపర్తి బసవేశ్వరునిఁగూడ స్తుతించెను. శైలికిఁ గొన్నిపద్యములఁ జూపెదను.

## సిద్ధరామ శతకము.

సీ. శ్రీకరసముదీర్ణ లోకైకనుతదేవ
నయమార్గతత్వ నిర్ణయసుభావ
మహిచతుర్విధయోగ మానసాభ్యుదయాంగ
కలితషట్స్థల భవ్యకారణాంగ
త్రివిధ లింగజ్ఞాన దీక్షావిధానజ్ఞ
సకల వేద పురాణ శాస్త్రధుర్య
పంచముద్రోల్లాస పంచాక్షరీ మంత్ర
మంజుల తంత్రి సమ్మత విశేష
శీలకేదార దేవర శిష్యవర్య
నాదు హృదయాబ్జ కర్ణికన్ బాదుకొన్న
మీకు శతకంబుఁ గూర్చెద లోకులెన్న
చిత్కళాధామ శ్రీ గురుసిద్ధరామ! 1

సీ. బసవ పురాణాది బహుశాస్త్ర తతులెంచు
పాల్కురికి సోమేశు బంటుబంట
వర్ణిత సుజ్ఞాన వచనాదు లెటిగించు
ప్రభు మహాదేవుని బంటుబంట

పరమ రహస్య ప్రబంధాదు లొనరించు
బలుచెన్న బసవేశు బంటుబంట
దీక్షావిధానంబు దెనుఁగించుఁ బిదుపర్తి
బసవేశ్వరస్వామి బంటుబంట
మఱియు వరవీరశైవ సన్మార్గభవ్య
కావ్యలక్షణగణ విచక్షణుల బంట
గాన నే నేర్చుపాటిగాఁ బూనితయ్య
చిక్కఁజాఁపుమ శ్రీ గురుసిద్ధరామ! ॥

సీ. మెచ్చు వచ్చిన వేళ హెచ్చు మెచ్చులు వేళ
గీడు జెందిన వేళ క్రిందఁబడుచు
కించిత్తు సుఖ మెంచి మించి ముచ్చటలాడి
సొక్కి దుఃఖమటన్న కక్కసిల్లి
కలిమి జెందిన వేళ కడు గర్వమునఁ బర్వి
లేమి బొరిమిన సామి నోమి తలఁచి
జనియించు దుర్బుద్ధి జనియించి విలపించి
కరణంబు మరణంబు కలిగి కలిగి

యీకటనువేఁగి కడులోగి యాత్మ నాగి
దప్పి మతిదప్పి యెప్పుడు ధరణిఁ దిరుగు
కలుష జీవుండు పరమాత్మఁ గానలేఁడు
చిక్కఁజాఁపుమ శ్రీ గురుసిద్ధరామ! ॥ 45

సీ. తా మొరులను చాలఁ దగనాడుదురుగాని
తా మొక్కరాడినఁ దాళలేరు
అతివేడ్క పరుల సొమ్మపహరింతురుఁ గాని
తమ సొమ్ము పరులకుఁ దగులనియరు
తగువారి కొక కాసుఁ దా మొసంగరు గాని
యొరు లొసంగిన సొమ్ము నొల్ల ననరు
ఒకరి సంపదఁ జూచి యోర్వకుందురు గాని
దమ సంపదలు మేలు దలఁచుకోరు

గొంద అల్వులు ధరలోన కోహకముల
నెంచి మటేమించి గర్వించి యెమ్మె దిరిగి
నట్టి జనులకు యమబాధ లెట్టు లుడుగు
చిత్క-ళాధామ శ్రీ గురుసిద్ధరామ! ॥

సీ. కలిమి గల్గినవాఁడు గానవేరరు గాని
కలిమిబోయిన దూరఁగలరు నిన్ను
వయసు గల్గిన నిన్ను వన్నెదల్వరు గాని
వయసుబోయిన నిన్ను వగవఁగలరు
ముదముఁజెందినవేళ మొనసిగొల్వరు గాని
కీడొంద తిడుదురు కినుక నిన్ను
తమదార్ఢ్యమున పూజ దనరఁ జేయరు గాని
యలరోగమున నిన్ను నాడఁగలరు
గాని భక్తవిచారైక కలితసార
మహిమగనుటయు నిచ్చలు మరగినిన్ను
కోర్కెమీరఁగ మదిలోనఁ గొలువలేరు
చిత్క-ళాధామ శ్రీ గురుసిద్ధరామ! 71

సీ, ఒరుల పంచలఁ జేరి యొదిగియుండుట కన్న
సుడిగుండముల దండఁబడుట లెస్స
కడునాత్ర మొరులను కదసి వేడుటకన్న
కోరి బిక్షంబెత్తుకొనుట మేలు
పరుల కధీనమై బ్రతికియుండుటకన్న
తెగి యొక్కఁడై భూమి దిరుగు టొప్పు
నతిమూఢులగువారి నాసఁ జేరుటకన్న
నెన్నఁగ నడవుల నున్న మేలు
కఠినచిత్తునిమాటలు కంటగింప
వినుటకన్నను దేవుఁడై మనుట బాగు
ఎఱుఁగఁగలయట్టి మనుజుల కెన్న దాము
చిత్క-ళాధామ! శ్రీ గురుసిద్ధరామ!॥

# సోమేశ్వరారాధ్యులు

ఇతఁడు పాలుకురికి సోమనాథునిభక్తుఁడు. శిష్యుఁడేమో? శైవగ్రంథములలో భక్తులనేకులు పాలుకురికి సోమన్నను దైవముగా నుతింతురు. పాలుకురికి సోమన్న సంస్కృతమున నొక యన్యవాదకోలాహలము వ్రాసె నందురు. ఈ సోమేశ్వరారాధ్యులు దానిని భాషాంతరీకరించినట్లు తోఁచుచున్నది. "ఏ నుపన్యసింతు నేకాంబ్రగురు చిత్త నలినభృంగసోమనాథలింగ!" అని మకుటము. ఇతఁడు పాలుక్కరికి సోమన్న నిట్లు స్తుతించుచున్నాఁడు.

సీ. బసవపురాణప్రబంధము మీరు ర
చించిన యభినవశ్రీ నుతించి
మీరర్థిశ్రీపండితారాధ్యచరితంబు
చెప్పిన నిరుపమ స్థితి నుతించి
మీరు చతుర్వేద సారంబుచేసిన
మహితపాండిత్య సమ్మతి నుతించి
బసవరాజీయాది బహుకృతుల్ మీరు ని
ర్మించిన సామర్థ్యమే నుతించి

గీ. రసికతత్త్వభావరతి నన్యవాదకో
లాహలంబు వేదలాలితముగ
నే నుపన్యసింతు నేకాంబ్రిగురుచిత్త
నలినభృంగ! సోమనాథలింగ!॥

సీ. భవదీయసంబంధ బంధురంబయ్యె నే
భాగ్యంబుచేసెనో పాలుకురికి

భవదంఘ్రిపూజనాపరుల కిమ్మయ్యె నే
భాగ్యంబుచేసెనో పాలుకురికి

* * * *

గీ. పాలుకురికి యెట్టి భాగ్యంబు చేసెనో
నీ స్వనామపూర్వ నిహితమయ్యె
యీ హితానుషంగ ! యేకాంబ్రి గురుచిత్త
నలినభృంగ ! సోమనాథలింగ! ॥

పిమ్మట శైవగ్రంథములలో నుతింపఁబడు పురుషుల నామములు పెక్కు లున్నవి. బసవయ్య, నాచన్న బసవయ్య, నిజలింగ చిక్కయ్య, కక్కయ్య, మాచయ్య, వేమయ్య, శివరాత్రి సంగయ్యఁ మొదలగు శైవ మహాపురుషులఁ బేర్కొనెను.

కర్మవాదము గజిబిజి చేసిన కాట కోటయ్య, జ్ఞాన వాదము జిఱ్ఱుముట్టాడిన దాసి దేవయ్య, కాలవాదము కల్ల చేసిన మార్కండేయ మునియు వచ్చిరి. శైవ సంప్రదాయ ముగ స్తుతించిన యీ సోమేశ్వరారాధ్య లెవరు? తెలియుట లేదు.

సీ. మ్రొక్కిను చుట్టుఁ దిరుగ మంచిదని నుతింప
గానుగ యెద్దేమి కనియెఁ దిరిగి
స్నానము శుచిచేయు నేని యే శుచియయ్యె
నిత్యంబు గున్నంగి నీళ్ళఁ గ్రుంకి
తలబోడియైనను దత్త్వజ్ఞుడేనియుఁ
దలబోడిపడుచు తత్త్వజ్ఞులా లె?
సతిఁగూడమియ బ్రహ్మ చర్యమేని శిఖండి
సతిఁగూడ దది బ్రహ్మచారి యౌ నె

గీ. ఏమి చెప్ప భక్తిహీనవర్తంబులు
బుగ్గిలోన నెయ్యి పోసినట్లు
యెన్న నేల యింక నేకాంబ్రిగురుచిత్త
నలినభృంగ! సోమనాథలింగ!

ఈ గ్రంథము వేదములకు, శాస్త్రములకుఁ దనకుఁ బూర్వములైన వగ్రంథములకు సారమని కవి చెప్పుచున్నాఁడు. ఇది పరిశీలింపఁ దగిన దని నాయూహ.

" కీర్తింప బసవేశు గీతపర్బిబంధముల్
వాయింప నేర్పరు వైలాస వీణెయనఁగ?
పాలుపరికయ్య పర్బిబంధములన్నింటి
పెట్టిన యొడికంబు పెట్టెయనఁగ."

ఇట్లే తన గ్రంథప్రాశస్త్యమును, శివభక్తులకు శరణు శరణు లనుటతోనే యాద్యంతములు నింపివేసెను. ఇది శ్రీసోమేశ్వరవిరచిత - అన్యవాదకోలాహలము." అని గ్రంథాంతమున నున్నది. కొన్ని ముద్రితప్రతులలో నిది శివయోగీంద్రవిరచిత మని యున్నది. ఎవ్వరు కర్తలో సత్యము తేలదు. ఎవ్వరు వ్రాసినను క్రీ॥ శ॥ 1750 కంటెఁ బూర్వపుది కావచ్చును.

426

# నిమ్మల లక్ష్మణార్యుఁడు

ఇతఁడు శైవుఁడైయుండును. కంచియేకామ్రలింగని సంబోధించి శతకము వ్రాసెను. వేమన్నవఱకుఁ గల కవులఁ బొగడెను. కావున నీతఁడు 15 వశతాబ్దమునకుఁ బిమ్మటి వాఁడు. ఈతఁడు 15, 16 శతాబ్దములవాఁడని వినఁబడు చున్నది. సాక్ష్యము లేదు. ఇతఁడు కౌండిన్య గోత్రజుఁడు. నిమ్మల వేంకటార్య లక్ష్మమాంబల పుత్రుఁడు, లక్షణకవి. ఈతఁడేగాక మఱియొకకవి కూడ నిదేశతకము వ్రాసి యున్నాఁడు. కర్తపేరు తెలియదు. ఇవి రెండు నముద్రిత ములు. వివరము లింతకంటెఁ దెలియవు. శైలికి రెండుశత కములనుండియుఁ గొన్నిపద్యములఁ జూపుచున్నాను.

## ఏకామ్రలింగ శతకము.

సీ. వ్యాస వాల్మీకుల వర్ణించి యూకాళి
దాసుల నెమ్మది దలఁచి నన్ను
వరుస తిక్కనమంత్రి యధిపుల గొనియాడి
భీమ వేమానంత బిరుదుకవుల
బడబార్య పెద్దన బాణయాజినదేవ
సత్కవీంద్రులనెల్ల సన్నుతించి
నే నేర్చువిధమున నీయంకితంబుగాఁ
జెప్పెద శతకంబు చిత్తగింపు

పరుమపావనచారిత్ర ఫాలనేత్ర!
విషమకరశరభంగ వృషతురంగ
యోగిహృత్సంగ బాలచంద్రోత్తమాంగ
అంబికార్ధాంగ! కంచి యేకామ్రలింగ!

సీ. అతివేడ్క శతక మేకామ్రేశ నీపేర
చేసి తానర్పించ చిత్తమలర
గురుతరకౌండిన్య గోత్రపావనుఁడైన
యవని నిమ్మల వేంకటార్యసుతుఁడు
ఘనుఁడు తా లక్ష్మాంబ గర్భాబ్ధిచంద్రుండు
లక్షణవరకవీలక్ష్మణార్యుఁ
డిది విన్న వ్రాసిన నతిభక్తి చదివిన
జనులకు నిహపర సౌఖ్య మొదవు
మోదమలరంగ ముక్తికి మూలమగును
విషమశరభంగ శరభాంగ వృషతురంగ
యోగిహృత్సంగ బాలచంద్రోత్తమాంగ
అంబికార్ధాంగ కంచియేకామ్రలింగ! 99

ఇంకొక యేకామ్రలింగశతకము పరిషత్తులో నున్నది. అది యింకొక కవిది. శైలికిఁ గొన్ని పద్యములు చూపెదను.

సీ. శ్రీపార్వతీశ్వర శృంగారశేఖర
అహిరాజకేయూర అఘవిదూర
గంగాజపాధార కమనీయగుణహార
హర నైరివిదార యచలధీర
విబుధజనాధార విరహితసంసార
శ్రితలోకపరివార సితశరీర
మునిబృందమందార మూర్తిత్రయాకార
శరనిధిగంభీర ధరనివార
భువనసంచార సంతత భోగసార
చంద్రకోటీర భీకర సమరశూర
మదన మదభంగ మహిత క్షేమాసతాంగ
శరధృతకురంగ కంచి యేకామ్రలింగ॥

సీ. అఱపదియమ్ముల గుటికానిగర్వంబు
మాయజేసిన జగన్మాన్యుండీవె
ఒంటిత్రాగుదువంట జంటరాకాసిని
మంటఁగల్పిన సితకంఠుఁడీవె
నుడివాలుకేలున జడిఁగొన్న జేజఱు
పరమమిత్రుండైన భర్గుఁడీవె
చట్టుకొఁతురుని చేపట్టి లోకములెల్ల
పట్టుగాఁజేసిన భవుఁడవీవె
భక్తజనులను రక్షించు బ్రహ్మవీవె
యనుచు మదిలోన నిన్నెంతు నమునినంబు
మదనమదభంగ మహిత క్షేమాశతాంగ
శరధృతకురంగ కంచియేకామ్రలింగ 27

సీ. భక్తరక్షకుఁడని భజనచేసితిగాని
ఇంతనిర్దయుఁడని యెఱుఁగనైతి
శంకరుఁడనుచును చాలనమ్మితిఁగాని
కఠినచిత్తుఁడటంచుఁ గాననైతి
దీనావనుండని తెలిసి మ్రొక్కితిగాని
విషగళుండవనుచు వెఱకనైతి
నిందుశేఖరుఁడని యిందుఁజేరితిగాని
మదనారి యనుమాట మఱచిపోతి
మంచిదాయెను నీ వెన్నిమాయలైన
జేసి తేమాయె నినుఁబాయ సిద్ధముగను
మదనమదభంగ మహిత క్షేమాశతాంగ
శరధృతకురంగ కంచి యేకామ్రలింగ॥ 72

## పోతన్న పోలిక పద్యములు.

సీ. శ్రీకంఠుఁ బూజించు చేతులు చేతులు
దివిజారి తలఁచిన దినము దినము

గంగాధరునిఁ జూచు కన్నులు కన్నులు
శివునికి మొక్కెడు శిరము శిరము
వినాయకు కథ వినువీనులు వీనులు
శివమూర్తి నుతియించు జిహ్వా జిహ్వా
పరమాత్మమును గొను పదములు పదములు
భూతేశ్వరుని మోది బుద్ధి బుద్ధి
గీ. యనుచు విబుధులచే విని యనుదినంబు
సన్నుతింపుచు నున్నాఁడ సత్య మనుచు
మదన మదభంగ మహిత క్షేమాశతాంగ
శరధృతకురంగ కంచి యేకామ్రలింగ॥ 74

సీ. చంద్రశేఖర నీదు చరణకంజములను
సేవింపఁగా లేని చేతులేల
కందర్పహర నీదు కమనీయమగు మూర్తి
కనుగొనఁగా లేని కన్ను లేల
విబుధసన్నుత నీదు విశ్రుత సత్కీర్తి
వినలేని యట్టి యా వీనులేల
త్రిపురాంతకా నీదు దివ్యాలయములకు
చనఁగ లేనట్టి యా జన్మమేల
భక్తిలేక సమర్పించు పత్రి యేల, నిత్యమగు * * .....
శరధృతకురంగ కంచి యేకామ్రలింగ॥ 85

---

# చెన్నాప్రెగడ నాగరాజు

---

చెన్నాప్రెగడ వారిది చాల ప్రాచీన కుటుంబము. వీరిలోఁ బ్రాచీనులు మంత్రులుగానున్న ట్లాంధ్రుల చరిత్రము

సాక్ష్యమిచ్చు చున్నది. వీరిలో 2, 3 వండల సంవత్సరముల క్రితము కొందఱు శుద్ధ శైవులుగా నుండిరి. కొంద ఱిటీవల వైష్ణవ మత ప్రియులైరి. ప్రాచీన కాలము నందు రమారమి క్రీ॥ శ॥ 1750 ప్రాంతమున నున్న యీ నాగరాజకవి వ్రాసిన "గణసోజన్యాఖ్యానశతకము" అను గ్రంథము ప్రాచీన శివ భక్తులు, గణజనములోనివారిని స్తుతించుచు వ్రాసినది దొరకినది. ఈ కవి యాఱువేల నియోగి బ్రాహ్మణుఁడు, ఆపస్తంబసూత్రుఁడు, గోదావరీ నుండలములోని వాఁడు. ఇతఁడు మల్లంపల్లి రామలింగ గురునిచే లింగధారుఁడై దీక్ష స్వీకరించెను. తాళలింగము కొడుకగు బ్రహ్మలింగ మీతని మతగురువు కాఁబోలును. శైలి కీతని శైవ శతకము నందలి పద్యములఁ గొన్ని చూపెదను.

శైవస్థానాచార్య స్తుతి శతకము. (గణసోజన్యాఖ్యాన శతకము.)

శ్రీమన్మల్లముపల్లి వంశకరు వాక్ప్రీవల్లభప్రేరిత
ప్రీమాణ్యాక్షర నైజభావదళనప్రీఖ్యాత శ్రీరామలిం
గామర్త్య ప్రీభులోక పావనుని లింగాంగైక్య సౌఖ్యాన్వితున్
శ్రీమంతు న్నుతియింతుఁ గొల్తుఁ దలఁతున్ సేవింతు దీక్షాగురున్.

ఉ. అల్లమదేవు సత్కృపయు నా బసవేశు మహోన్నతత్వమున్
దెల్లమిగాఁగ మీఁద సరిదేవయప్రీక్తనభృత్య భావమున్
బెల్లుగ సిద్ధరాముని గభీరశివత్వము నొక్కటైన మ
ద్వల్లభు దాశమాన్యసుతుఁ దల్చి భజించెద బ్రీహ్మలింగమున్.

చ. పగతులు పెక్కు శంభునికిఁ బ్రాణము మీఁదికి వచ్చుఁ జెల్లఁబో
తగదిటులుండనంచు మఱి తద్దయు గుళ్ళును గోపురంబులున్

అగణితముల్ రచించి రజితాద్రికి దత్సహితంబుగా నిజం
బగుపడ నేఁగు దీపకళియారిఁ దలంచి నుతింతు నెప్పుడున్.

శా. చెన్నా పెర్గ్గడ నాగరాజ రచిత శ్రీమద్గుణస్తోమ సౌ
జన్యాఖ్యానసువృత్తపద్య శతక జ్ఞానార్థ సద్భక్తి సం
పన్నుండైన ఘనుండు శంభుని దయాపాత్రుండునుఁ ముక్తి సం
పన్నుండై సుఖియించుచుండుఁ ద్రిజగత్ప్రఖ్యాతిఁ జెన్నొందుచున్.

---

# శ్రీపతి భాస్కరకవి

ఈ కవి బౌద్ధమతపక్షపాతముఁ జూపుచు నొక "చిత్త శతకము" మనస్సును సంబోధించుచు వ్రాసెను. శ్రీపతి వారు చాల ప్రాచీన కుటుంబమునకుఁ జెందిన వారు. అన్య వాదకోలాహలమును రచియించిన సోమేశ్వరారాధ్యులు (శివయోగీంద్రుఁడు?) శ్రీపతి పండితయ్యను బొగడెను. (చూడుడు. 88 పద్యము.) ఈ శ్రీపతి పండితయ్య పండితత్రయ ములో నొకఁడైన ప్రాచీన వీరశైవభక్తుఁడు. చిత్త శతకము శుద్ధ వేదాంత ప్రతిపాదకమైన బౌద్ధ శతక మనవచ్చును. అద్వైతమునకు బౌద్ధమునకుఁ గల కొంచెము భేదము కనఁ బడుచుండును. వేదశాస్త్ర పురాణముల బొరుపేయములని నిరసించును. కాని యీతఁడు వ్రాసిన మంగళాదిపద్యము నందు మాత్రము శ్రీవాణీగిరిజారమాధిపతులఁ దలఁపెట్టక మానలేదు! బౌద్ధులు లేని యీ నవీనకాలమునం దీ శతకము

వాఁడయ నగత్యము కనఁబడదు. వరంగల్లు రాజ్యపతనము క్రీ॥ శ॥ 1323 నకుఁ బిమ్మట జైన బౌద్ధ ప్రచార మున్నట్లు తెలుఁగు దేశమున నిదర్శనములు లేవు. కాని కూచిమంచి తిమ్మకవి తన కాలమున జైన బ్రాహ్మణు లున్నట్లు తన కుక్కుటేశ్వర శతకమున వ్రాసెను. ఎట్లయిన నీ శతకము 17, 18 శతాబ్దములకుఁ బూర్వపుదై యుండవలె నేమో? జైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## చిత్త శతకము.

ఉ. వటపత్రంబటఁ, శంకరుండు హరిశశ్వద్బాలుఁడై కేళి స
ల్పుటలాపైనఁట, విష్ణునాభినఁట, వేల్పుంబెద్ద జన్మించెఁదా
నట, కల్పించెజగంబులెల్లనుట లత్యాశ్చర్య మీలాటి దెం
తటి చిత్రింబని కంటినంటి కనరాదా నీవుగా చిత్తమా! 5

శా. లోక వ్యాప్తికి మూలమా నెఱుక నీలోఁ జూచి తర్కించి వా
ల్మీకి వ్యాస పురాణ గాథలను కూర్మిఁ జూడ వేలోక స్వ
ర్గోకప్రాకటయామ్యలోకముల నీలో సౌఖ్య దుఃఖాదులా
గాక న్నెప్పుడునమ్మి యూర్జిత మలంకారించుకో చిత్తమా! 47

శా. వేదంబుల్ మనుజుల్ రచించి రతి ప్రావీణ్యంబుతో శాస్త్రముల్
తాదృక్పద్ధతి నుద్భవిల్లె దపముల్ దానంబులున్ ధర్మముల్
మోదం బబ్బును జేయుఁడంచు నరులన్ బోధంతు రవ్వీపుర్వి లే
కాదా జంబుకయుక్తులొల్లకు వివేకానందమా చిత్తమా! 19

ఉ. బీదల కన్న వస్త్రములు వేర్మి నొసంగుచు తుచ్ఛ సౌఖ్య సం
పాదనకై యబద్ధములఁ బల్కకు, వాదము లాడఁబోకు, మ
ర్యాద నతిక్రమింపకు, పరస్పర మైత్రి మెలంగు, మిట్టివే
వేదములం చెఱుంగుము వివేక ధనం బిది నమ్మ్మ, చిత్తమా! 76

ఊ. చిత్తరు లుత్తఁ తకవి చెత్తలు, సత్తరు బుత్త మోత్తముల్
ముత్తయు బుత్తి బత్తియును మొత్తము రిత్తను కొత్తి కొత్తలౌ
పొత్తము లెత్త నుత్తరము పొత్తగు నెత్తరి సత్తు గుత్తమా
బిత్తరపుత్తిసత్తియగు బెత్తలు కత్తళమత్తు చిత్తమా! 78

క. వృద్ధాచార శ్రుతినుత
పద్ధత్యనుభవనియుక్తి భాస్కరకృతి త
ద్బోధద్దులనాక్షేపించు పరి
బుద్ధుల కీ శతక మిచ్చ భుక్తిన్ ముక్తిన్.

మ. భవదీయప్రకృతి పరిభావ మవినాభావంబునై సోహమై
భవపద్మోద్భవముఖ్యదేవగణమై బ్రహ్మాండభాండంబునై
రవిచంద్రాగ్నినియుక్త తేజమయి విభ్రాజత్యదానందమై
ధ్రువమై చిన్మయమై వెలుంగునుగదా రూఢికియన్ చిత్తమా!

మ ఘృతకాఠిన్యనివిత్తయుద్భవముభంగిన్ నిశ్చలవ్యాపకా
కృతులంబొందిన దీవె సుమ్మ మృదుసూక్తిన్నమ్మ నిక్కమ్మగా
వితథానూన కుతర్కకర్కశ సదృగ్వేదాంత సిద్ధాంత ప
ద్ధతులేలా? యవి స్వప్నతుల్య మనరాదా దెల్పుమా? చిత్తమా!

మ. శ్రీవాణీగిరిజారమాధిపతులన్ సేవింతు నెల్లప్పుడున్
నీవాంఛల్ సఫలంబులయ్యెనో జగన్నిర్మాణ చాతుర్య యు
క్తావీణ్యంబధిక పరిశస్తిగనెనో భాషింపు నీతోడఁ బ్ర
స్తావింపన్నమకట్టి యిప్పుడును సంధానించెదన్ చిత్తమా!

---

# ఆణివెల్ల సీతారాముఁడు

ఇతఁడు జానికీపతిశతకమును వ్రాసెను. "జానకీపతీ!" అని మకుటము. ఉత్పల చంపకమాలలు రచించినాఁడు. తన యన్వయనామధేయము లిట్లు వాకొనుచున్నాఁడు.

సీ. ఆణివిల్లాన్వయ మాణిక్య నారాయ
ణకవికిఁ బౌత్రుండు సుకవివరుఁడుం
శ్రీ వేదమాంబకు శ్రితపాలుఁడైన సీ
తారామశాస్త్రికిఁ దనుభవుండు
గోపతినిభుఁడైన కొండయ్య కామేశ
బుధులకు ననుజుండు బుధనుతుండు
పరదేశి కగ్నిజుం డరుణ తేజుఁడు సూరి
వర్యవిధేయుఁడు వర్ణ్యయశుఁడు
శ్రీధర్మలింగశాస్త్రి విబుధపాత్రుండు
శోభితాప స్తంబ సూత్రవరుఁడు
చెలగు వేంకటశాస్త్రి శ్రీనారమాంబల
దత్తపుత్రుఁడు రామదాస్యకరుఁడు
శ్రేష్ఠవాసిష్ఠ సరిత్తీరవా స్థవ్య
కాకరపర్తి నగరనివాసి
కాశ్యపగోత్రుండు కవితాభిరాముండు
శ్రీసోమనాథార్య శిష్యవర్యుఁ
డాశ్వాసరామాయణాభిఖ్య చంపువు
బుధమానసోల్లాస పుస్తకంబు
సంస్కృతభాషలఁ జక్కఁగాఁజేసిన
వాఁడు సన్నుత సూరి వర్య పదుఁడు
పండిత సంగమాభ్యస్య మానకణాద
గౌతమతంత్ర సంగతనయుండు
శబ్దార్థలక్షణ సరళమతివ్యాస
శాణసం తేజితస్వకృతిరత్నుఁ

గీ. డప్రతిముఁడు సీతారామ విప్రవరుఁడు
శతక మొనరించె నీ వేర సరసధారఁ
జూచి కావింపు మాచంద్ర సూర్యమొగను
జానకీలోల! రామ! సుజ్ఞానపాల!

వివరము లన్నియుఁ బైనఁ దెలియుచునేయున్నవి. ఈతని తండ్రి వేంకటశాస్త్రి బహుశః కూచిమంచి జగ్గకవి తెలుఁగుచంద్రరేఖావిలాసమును రాజు కృతినొందకుండఁ జేసినయాతఁడే యైయుండును. అట్లయిన నీ కవి తండ్రి జగ్గ కవి సమకాలికుఁడు. తండ్రినాఁటికిఁ దెలుఁగు కవిత్వముపై నసహ్యము జగ్గకవివలన బూతులకుఁ గారణమైనదికాని కొడుకగు నీ కవినాఁటికి సరసమై యొప్పిదమైనది. ఇది విచిత్రమైన మార్పు! జానకీపతిశతకము సంస్కృతపదజటిలమై తెలుఁగుపదములకు దూరముగనున్నను ప్రౌఢభాషగల శతక ములలో నిది యొకటి యని చెప్పవచ్చును. ఉదాహరణ ముగ రెండుపద్యములఁ జూపెదను. కొన్నిపద్యములు తేట తెల్లముగ నున్నవి.

చ. నతజనసంఘ పాపగణనాగఖగేంద్రిము యాతుభానహ్వా
చ్ఛదదశచంద్రిమఃకరము సాధుజనాక్షీ సహస్రపత్రి సం
తతితరణిప్రకాశము స్వదానఖగాబ్ధము ధాత్రీశూల పా
ణితపనకామకల్పకము నీదుపదాబ్జము జానకీపతీ!

చ. సురపతి నేలినాఁడు రిపుసోదర లెస్సగఁ బోరిచినాఁడు పా
థ్ధరమణిఁ గాచినాఁడు, మునితెల్లజు యజ్ఞముఁ బోరిచినాఁడు వా
నరపతి మన్చినాఁడు రఘునాథుఁడు కావున వేడుమంచు నా
గురువులు చెప్ప వేడ్కపడి కోరితిఁ బ్రోవవె జానకీపతీ!

శైలి కొన్ని పద్యములయందు మధురమైయున్నది. ఈ శతకము ముక్కలి ప్రౌఢమై, యానందజనకముగ నున్నది. ఈ కవికాలము క్రీ॥ శ॥ 1750 ప్రాంతము కావచ్చును.

ఈ కవి వాసస్థానము తణుకు తాలూకా కాకరపర్రు గ్రామ హారము. ఈ యగ్రహారమునందే వల్లభాచార్యుని వంటి మత సంస్థాపకుఁడు జన్మమందె వని యూహాత్తరాహులే యంగీకరించి యున్నారు. ఘూర్జర దేశమునందు మతమును స్థాపించి యాచారవర్యుఁ డనిపించుకొనిన వల్లభాచార్యుఁడు తెలుఁగు వాఁడే గాక గోదావరీతీరమున నున్న యీ యగ్రహార మాతని జన్మస్థాన మని వినినప్పుడు మన కానందదాయక ముగ నున్నది. e Dinesh Chandra Sen's "Chaitanya & His companions" by the University of Calcutta.)

---

## శేషప్పకవి

ఇతఁడు నృశింహశతకమును రచియించెను. కవికాలము కాని, కులగోత్రాదులుకాని నిర్ణయించుట కాధారములు లేవు. "భూషణవికాస శ్రీధర్మపురనివాస! దుష్టసంహార! నర సింహ! దురితదూర!" యను ప్రసిద్ధమకుటముతో 100 పద్యములను రచియించినాఁడు. శైలి మృదుమధురము — భావములు నూతనములు — భాష యంతగా లక్షణ యుక్తమైనది కాదు.

సీ. కర్ణయుగ్మమున నీ కథలు సోకినఁజాలు
పెద్దపోఁగులజోళ్ళు పెట్టినట్లు
చేతులెత్తుచుఁ బూజ సేయఁగల్గినఁ జాలు
దొరయఁగాఁ గడియాలు దొడిగినట్లు
మొనసి మస్తకముతో మ్రొక్కఁగల్గినఁ జాలు
చెలువమైన తురాయి చెక్కినట్లు
గళము నొవ్వఁగ నామ స్మరణ గల్గిన జాలు
వింతగాఁ గంఠీలు వేసినట్లు

తే.గీ. పూని నినుగొల్చుచే సర్వభూషణంబు
లితర భూషణముల నిచ్చఁగింప నేల
భూషణ వికాస! శ్రీధర్మపురనివాస
దుష్టసంహార! నరసింహ! దురితదూర!

సీ. కువలయశ్యామ నీ కొలువు చేసిన నాకు
జీత మెందుకు ముట్టఁ జెప్పనైతి
మంచి మాటలచేతఁ గొంచె మియ్యగ లేవు
కలహమూనిఁకఁ జుమ్మి ఖండితముగ
నీవు సాధువు గాన నింతపర్యంతంబు
చనవుచే నిన్నాళ్ళు జరుపవలసె
నిఁక నే సహింప నీ విపుడు నన్నేమైన
శిక్ష చేసినఁ జేయు సిద్ధమయితి

తే.గీ. నేఁడు కరుణింపకుంటివా నిశ్చయముగఁ
దెగఁబడితిఁ జూడు నీతోడ జగడమునకు
భూషణ వికాస! శ్రీధర్మపురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర!

ఇతఁడు భగవంతునితో సంభాషించుటలో మృదులము, కాఠిన్యము, బెదరింపు, కోపము, మున్నగునవి చూపి నిజమైన భక్తిని స్వతంత్రాభిప్రాయములను జూపఁగలిగెను.

ఇతఁడు చెప్పు ధర్మపురి నైజాము మండలములోనిది. ఇతఁ డా పురవాసి యై యుండును. పోతన్న దనుకొనుచున్న నారా యణ శతకమున "అపరాధంబులు నిన్ను నమ్మి..... ధర్మపురి లక్ష్మీనాథ నారాయణా!" అని యొక పద్యమున నున్నది. దీని నొకసారి శేషాద్రిరమణ కవు లిట్లు హేచ్చ రించిరి.

"నిజామురాష్ట్రములోని ధర్మపురి క్షేత్రము మిక్కిలి సుప్రసిద్ధమైనది. ఇది గౌతమీ తీరమున నున్నది. ధర్మపురి రామాయణము, "భూషణ వికాస శ్రీ ధర్మపురనివాస దుష్టసంహార నరసింహ దురితదూర" యను శతకము నకు నీ ధర్మపురియే జన్మస్థానము. పలువురకు నిజాము దేశీయులకు ధర్మపురి నామ మీ క్షేత్రమును బట్టియే వచ్చినది. దృష్టాంతముగ సిద్ధిపెగడ ధర్మపురి కవిని తీసికొనవచ్చును. అనేక ప్రాచీన ప్రబంధములలో నీ ధర్మపురి పరిచయమే తఱచుగాఁ గానవచ్చుచున్నది. నారాయణ శతక కర్త చెప్పినటుల నచట నొక లక్ష్మీనాథాలయము కలదు. పోతరా జేగిన గంగా స్నానము గోదావరీ స్నానమని చరిత్రకారు లేకగ్రీవముగ నామోదించి యున్నారు. స్నాన మొనర్చినది గౌతమీ తీర్థమగు ధర్మపురి ప్రాంతపు రేవే యగునేని నారాయణ శతకము పోతన కృతమని విశ్వసింప వచ్చును. ఈ విషయ మిం కను విమర్శించి కాని నిర్ణయింప వీలులేదు. నిజాము రాష్ట్రములోని ప్రకృత ధర్మపురి నే యే కవు లెటు నెటు వేర్కొనిరో పరిశీలింతము.

శా. శ్రీలక్ష్మీకుచ పారిజాత కలితా శిష్టోరువక్షుండు దే
వాలీమౌళి మణిప్రభారుచిరపాదాంభోజుఁ డుద్యద్దయా
లీలఁ ధర్మపురీశ్వరుండు గుణశాలిన్ మాదనాంభోనిధి
ప్రాలేయద్యుతి పెద్దన ప్రభు సమగ్ర శ్రీయుతున్ జేయుతఁ.

(చిత్ర భారతము.)

పెద్దన ప్రభుఁడు పాకాలచెఱువు బాగుచేయించినటుల నందుఁగలదు గావునను, పాకాల ధర్మపురికి సమీపస్థము గావునను, లక్ష్మీనాథు నే పేర్కొని యుండుట వలనను, ప్రకృత ధర్మపురి నైజాముదే.

చ. అకుంఠిత లీలఁ గేశ సచివాగ్రణి ధర్మపురంబునందు నం
చితముగ నన్నసత్రమిడి శ్రీ నరసింహున కుత్సవంబులున్
సతతమహోపహారములు సల్పుచు రామగిరీంద్రమందు సు
స్థితి గుడిఁగట్టి విష్ణుని ప్రతిష్ఠ యొనర్చె సుపాత్రసంపదన్.
(పద్మ పురాణము.)

ఇందుఁ బేర్కొనఁబడిన రామగిరియు నిజాము దేశములోని ధర్మపురి చెంతనే కలదు. ధర్మపురి నృసింహ క్షేత్రము సుప్రసిద్ధమైన దని పైనుదహరించిన యన్ని పద్యముల వలన ద్యోతక మగుచున్నది. నృసింహ యనుటకుఁ బర్యాయ పదముగ లక్ష్మీశ యనుట యొక భేదము కాదు. లక్ష్మీనాథ చిహ్నితమైన ధర్మపురి నిజాము దేశములోని దనుటకు నా యా గ్రంథముల నిత రాధారములు సైతము కలవు.

సీ. తతసాధుతరసంపదావసథంబయి, పరగుచుండెడి ధర్మపురియ నేటి
(నవీన వసిష్ఠ రామాయణము.)

ఇటులఁ ప్రశస్తిగల ధర్మపురి నిజాము దేశములోనిదే యని కవులు ప్రశంసించుటచే గ్రహింపవచ్చును. ఇతర స్థానములలోఁ గల ధర్మపురికి ప్రశస్తి కానరాదు. నారాయణ శతక మెవరు రచించినను సరే. గ్రంథ రచయిత మాత్రము నిజాము దేశములోని ధర్మపురికి సంబంధించినవానిఁగ విశ్వసింపఁ జనును. మహాకవుల నివాస స్థలములు భాషాసేవకులకుఁ బుణ్య క్షేత్రములు కాన నట్టి నిరూపణమునకు వాఙ్మయ సేవకులు తెలిసినంతవఱకుఁ బనిచేయుట కర్తవ్యము."

(ఆంధ్రపత్రిక సా. అ. రాదిన్, ఆశ్వ, బ ౧౦ మి; 704 పుట కవి జీవితములును చూడుఁడు.)

నరసింహ శతకము నుండి నైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను. ఇది చాల జనసమ్మతి నొందిన శతక రాజము:—

సీ. భువనరక్షక నిన్నుఁ బొగడనేరని నోరు
ప్రజ కఘోచక మైన పాడుబొంద

సురవరార్చిత నిన్నుఁ జూడఁగోరని కనుల్
జలము లోపలి నెల్లిసరపుగుండ్లు
శ్రీరమాధిప నీకు సేవ జేయని మేను
కూలి కమ్మడువోని కొలిమితిత్తి
వేడ్కతో నీకథల్ వినని కర్ణములైనఁ
గఠినశిలాదులఁ గలుగు తొలులు
పద్మలోచన నీ మీఁద భక్తి లేని
మానవుఁడు రెండుపాదాల మహిషమయ్యా
భూషణ వికాస! శ్రీధర్మ పురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర! 30

సీ. జండె మింపుగ వేసి సంధ్యవార్చిన నేమి
బ్రహ్మ నెఱుఁగ కున్న బ్రాహ్మణుండె
తిరుమణి శ్రీచూర్ణ గురురేఖలిడ నేమి
విష్ణు నెఱుఁగ కున్న వైష్ణవుండె
బూదిని నుదుటను బూసికొనిన నేమి
శంభు నెఱుఁగ కున్న శైవజనుఁడె
కాషాయ వస్త్రాలు గట్టి కప్పిన నేమి
యాశ లుడుగ కున్న యతివరుండె
యిట్టి లౌకిక వేషాలు గట్టుకొనిన
గురునిఁ జెందక సన్మార్గ మొరకఁబోదు
భూషణ వికాస! శ్రీధర్మ పుర నివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర! 38

సీ. కమలలోచన నన్నుఁ గన్నతండ్రివిగాన
నిన్ను నేమఅకుంటి నేను విడక
యుదరపోషణమున కొకరి నేనాశింప
నేర నా కన్నంబు నీవు నడపు
పెట్టలే నంటివా పిన్న పెద్దలలోనఁ
దగవు కిప్పుడు దీయుఁ దలఁచినాను

ధనము భారంబైనఁ దలకికీటము నమ్మ్ర
కుండలంబులు పైడిగొలుసు లమ్ము
కొనకు నీ శంఖచక్రముల్ కుమువఁబెట్టి
గ్రాస మీ విచ్చి పోషించు కపట ముడిగి
భూషణ వికాస! శ్రీధర్మ పురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర! 56

సీ. నీ భక్తులను గండ్ల నిండఁ జూచియు రెండు
చేతుల జోహారు చేయువాఁడు
నేర్పుతో నెవరైన నీ కథల్ చెప్పంగ
వినయమందుచుఁ జాల వినెడువాఁడు
తన గృహంబునకు నీ దాసులు రాఁజూచి
పీటపైఁ గూర్చుండఁబెట్టువాఁడు
నీ సేవకుల జాతి నీతు లెన్నక చాల
దాసోహమని చేరఁ దలఁచువాఁడు
పరమభక్తుండు ధన్యుండు భానుతేజ
వానిఁ గనుగొన్నఁ బుణ్యంబు వసుధలోన
భూషణ వికాస! శ్రీధర్మ పురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర! ॥ 46

సీ. జీమూతవర్ణ నీ మోముతో సరిరాక
కమలారి యతికళంకమునఁ బడియె
సొగసైన నీ నేత్ర యుగముతో సరిరాక
నళినబృందము నీళ్ళనడుమఁ జేరె
కరిరాజవరద నీ గళముతో సరిరాక
పెద్ద శంఖము బొబ్బ వెట్టఁ దొడఁగె
శ్రీపతి నీ దివ్య రూపుతో సరిరాక
పుష్పబాణుఁడు నీకుఁ బుత్రుఁడయ్యె
యిందిరా దేవి నిన్ను మోహించి విడక
నీకుఁ బట్టంపు రాణిగ నెగడెనయ్య

64

భూషణ వికాస! శ్రీధర్మ పురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర! ॥ 78

ఇతఁడు వంది కులమువాఁ డేమో యని మైలినిఁ బట్టి యనుమానించుచున్నాను. కవి క్రీ॥ శ॥ 1800 కుఁ బూర్వుఁడై యుండ వచ్చును.

---

## మల్లన యోగి

ఈతఁడు వేమన తరగతికిఁ జేరిన వేదాంతి. ఈతనిఁ గూర్చి యీ క్రింది కథ వాడుకలో నున్నట్లు గ్రంథ ప్రకాశకులు వ్రాసియున్నారు:—

"వీరు (మల్లనయోగి) కళింగరాజ్యమునందు పర్లాకిమిడి పర్యంతమునం దుండిన విశ్వకర్మ వంశజులు; ఈ యోగి యోగవిద్యాభ్యాస ధురంధరుండై పెక్కు పద్యంబుల రచియింపుచుఁ దన కవసానదశ సంభవించునప్పు డా పర్యంతము లందలి పెద్దలతో "నే నీ శరీరంబు విడిచి పర్లాకిమిడిరాజు నింట జన్మించెద, నిందుకు నిదర్శనము నా సమాధిపైఁ బడి యీ గ్రామపుటేరు ప్రవహించుటయే" యని వక్కాణించి దేహత్యాగుఁడయ్యె ననియుఁ బిదప గొన్ని నాళ్ళకు పర్లాకిమిడి జమీందారు నింట నొక మగశిశువు జనించిన ముహూర్తమునసే యీతని సమాధిపై నవారణమగు నేటి వెల్లువ ప్రవహింపఁగా నపుడక్కడలపు మహానుభావులందరు "మల్లనయోగియే యీ జమీందారు నింట నవతరించె" నని మహోల్లాసముగా జగంబులఁ జాటిరనియు నేటివర కక్కడక్కడ నీ మహాయోగిపుంగవుని గూర్చి యొక యద్భుత కథఁ జెప్పుదురు. పై కథ యొట్లున్నను నీ మల్లనయోగి నామాంకిత పద్యములు

ఛందో వ్యాకరణ విరుద్ధపదపూరితములై, పండిత కర్ణకఠోరములై యున్నను గొన్ని నీతి యుక్తములై వేదాంతోక్తి సమన్వితములై యుండుటం బట్టి * * ”

అని అల్లక వీరభద్రుఁడుగారు 1901 లో వ్రాసి యుండిరి. ఈ సద్య ములు వారు ప్రజలకడ సేకరించి ముద్రించినట్లును ఇలకను గొన్ని తమకుఁ దెలియనివి మిగిలియుండు ననియు 166 పద్యములే ప్రకటించిరి. దీనినిఁ బట్టి యీ యోగి వేమనయోగి వలెనే యసేక శతకములు వ్రాసినవాఁడనవచ్చును.

## శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

### మల్లనయోగి శతకము.

క. మూఁటికి మూలము తానై మూఁటికిఁ దా లోనుగాక మూఁటికి వెలియై
మూఁటికి మూఁటికిఁ దుదఁగను మాటికి విజ్ఞానభోగి! మల్లనయోగి!

క. జ్ఞానామృతపరిపూరిత మానసులను దెలియలేక మనుజాధము ల
జ్ఞానధ్వాంతంబును మది మానరు విజ్ఞానభోగి! మల్లనయోగి!

క. దండ కమండలువులు జడ దండలు గాషాయములనుఁ దాల్చి చరించే
బండలు నిందార్హులు జన మండలి విజ్ఞానభోగి! మల్లనయోగి! 59

---

## రాచవేటికవి

ఇతఁడొక తారావళిని వ్రాసెను. అది వేశ్యలను గర్హించునది. దీనికి గణికాగుణప్రవర్తన తారావళి యని పేరు. ఇందలి కటువు శబ్దములకు నసభ్యములకు వెఱచి కాఁ బోలు కొండ ఱిది పఠనీయము కాదందురు. శుద్ధ భీభత్స

రసమును గురిపించి వేశ్యాలోకముపై యువకుల మనంబుల నసహ్యము కలిగించుటకు ప్రాయఁబడిన దీనియందు తారక నామోపదేశముండునా? వేశ్యల మాయలు, వారి శరీరముల రోతలు, వా రవి కప్పుటకుఁ జేయు మెఱుఁగులు నిర్దయ హృదయముతోఁ గవి వెల్లడించెను. దాని వలన నాతఁడు బుద్ధిహీనుఁ డని కాని, యశ్లీలపద ప్రియుఁడని కాని తలంప వచ్చునా? ఈ యసహ్యకరమైన కుళ్ళు బయలు పెట్టినచో నిదియే మోక్షము, మధురము నని లోకానుభవము లేక పడి పోవు యువకులు చెడకుండ నుండవలె ననియే కవి యభిప్రాయము. "సరసదరహాస భువనరంజనవిలాస బుధజనోల్లాస చిరతనిపురనివాస!" యను మకుటముతో 27 పద్యముల తారావళిని ప్రాసినాఁడు. ఇతని కుల శీల కాలము లేమియుఁ దెలియుట లేదు.

సీ. పాలుపారఁ జక్కెర పూఁతపూసిన విషం
బులు నుమ్మి వెలవెలందుల పలుకులు
మన్నారు నున్నగా వెన్న మెత్తినశిలల్
నుమ్మి యా వెలయాండ్ర నెమ్మనములు
చొక్కమా రత్నాలు చెక్కుసంకెల జుమ్మి
భ్రాంతిని వారకామినుల చేష్ట
లంగసౌష్ఠవముల రంగారు గ్రహములు
జుమ్మి బోగమువారి సోయగములు

గీ. కాంచినంతనె చిత్తవైకల్యమంటి
సంతనె ధనక్షయంబగు జంతలౌర
సరసదరహాస! భువనరంజనవిలాస!
బుధజనోల్లాస! చిరుతనిపురనివాస!

ఇంతకంటె సరసముగ యువజనసీతిబోధకముగ వేశ్యల యట్లు పుట్టానవాళ్ళు బయలుపడునట్లుగ నే సంఘసంస్కరణ ప్రియుఁడు చెప్పఁగలఁడో, యువకులు చెడిపోకుండఁ గోరు నై నైతికుఁడు వ్రాయఁగలఁడో నే నెఱుఁగజాలకున్నాను. ఇట్టి గ్రంథము పఠనీయము కా దనుకొనుట మనసంఘనైర్మల్య మును సూచించుటకంటె మన సంస్కర్తలహృదయ దౌర్బ ల్యమునే యెక్కువగ సూచించు నని నే నభిప్రాయపడు చున్నాను.

సీ. హితవున రక్షించి *తులచే మెప్పించి
కదిసిమోముఁ గదించి గారవించి
మాటలఁ దేలించి మానము దూలించి
యుపముచే విత్తంబు నపహరించి
మదిని గఱంచి బల్ మమతలు పుట్టించి
కులికి కౌఁగిటఁచేర్చి కుస్తరించి
తుది లేమిగని వాని దూషించి తనయింటి
పరిచారునిగ నెంచి పరిహసించి

గీ. పొమ్మనుచు బమ్మరిలి వాఁడు బోవ కాళ్లు
రాక యుండఁగ సేతు రా రమణు లరయ
సరసదరహాస! భువనరంజనవిలాస!
బుధజనోల్లాస! చిరుతనిపురనివాస!

ఇంతకంటె నీతిబోధకమైన పద్య మేమున్నది? వేశ్యా సంపర్కమువలన నింతకంటె నెక్కుడు కష్టము లెవ్వారు కన్నులకుఁ గట్టినట్లు చూపఁగలరు. నైజయంతీవిలాసాదులం దింతకంటె నేమిచెప్పిరి? పైపద్యము నందలి "యొక్కశబ్దము"

దూష్య మనుకొందము. ఆ పద ముచ్చరించి నంతమాత్ర్ర
మున యువకులు తత్పరాయణు లగుదురా? రతిమన్మథనాట
కమును సంస్కృతనాటకము పేరునందే యీ శబ్ద మున్న దే?
కాక బాలుర కీ పద మర్థమే తెలియదు. యువకుల కందలి
స్వారస్యమే తెలిసియుండును. వారు సభ్యమైన పై శబ్దో
చ్చారణమాత్రమునకే కచ్చలువిడి పరువు లెత్తుదురా? ఇది
మన దౌర్భాగ్యదశ! మన సంఘము, మనవాఙ్మయమును
గూడ "బూత"నుకొను పాశ్చత్యనాగరికత వ్రాఁత!

నా యభిప్రాయముచే నించుక జుగుప్సాకరములగు
పదము లున్నను దేశము మేలుకోరువారు గణికాగుణప్ర్ర
కృతతాత్పర్యావళిని యువకు లందఱిచేతను బఠింపఁజేసి హృద
యమునకుఁ బట్టునట్లును, వేశ్యాసంపర్కమువలనఁ గలుగు
నష్టముల నింక జుగుప్సాకరముగ నుండునట్లు వర్ణించునట్లు
కవుల ప్రోత్సహించునట్లును జేయవలె నని మనవిచేయుచు
న్నాను. ఈ కవి క్రీ॥శ॥ 1800 కుఁ బూర్వుఁడు కావచ్చును.

———

# పావులూరి మల్లన

ఇతఁడు గణితశాస్త్రమును రచించిన యాతఁడు (గోత్ర భేద ముండుటచే) గాసేరఁడు. భద్రాద్రిరామశతకము వ్రాసిన యీ పావులూరి మల్లన్న మఱియొకఁడు. శతకాంత మునఁ దన్ను గూర్చి యిట్లు వ్రాసికొనినాఁడు:—

క. రామవర పావులూరి
స్వామివి నీవనుచు నమ్మి శతకము భక్తిన్
ప్రేమ రచియించితిని గొను
శ్రీమద్భద్రాద్రిధామ శ్రీరఘురామా॥ 101

క. శ్రీమహిత పావులూరి సు
ధాముడు రామన్నమంత్రి తనయుఁడ కవి సు
త్రాముడ మల్లనసచివుఁడ
శ్రీమద్భద్రాద్రిధామ శ్రీరఘురామా॥ 102

క. సోమార్క్ష నేత్ర విను నే
నీ మహి వాసిష్టగోత్ర హిమకరుఁడను సు
శ్రీమీర నిన్నుఁ గొల్చెద
శ్రీమద్భద్రాద్రిధామ శ్రీరఘురామా॥ 103

క. స్వామీ ధరఁ బాపమకున్
రామనకుం బుత్రికుఁడను రమణీయ గుణో
ద్ధాముఁడ నాపస్తంబుఁడ ॥శ్రీ॥ 104

పై వివరములవలన నీతఁడు పావులూరివాసుఁడనియు, రామన్న మంత్రి, పాపమ్మలకుఁ బుత్రుఁడనియు, వాసిష్ఠగోత్రుఁడు నాపస్తంబసూత్రుఁడుననియు తెలియుచున్నది. గౌర్గ్య

గోత్రోద్భవుండగు గణితశాస్త్రపు మల్లన వంశీకులమని చెప్పుకొను ఉన్నవ వా రాశ్వలనియోగులుగా నున్నారు. ఈ పావులూరివా రేశాఖాబ్రాహ్మణులో స్పష్టముగ నిర్ణయముకాదు. గుంటూరుమండలము భాపట్ల తాలూకాలో నున్న పావులూరే యీ యిద్దఱు మల్లన్నల వాసస్థానమును గావలసియున్నది.

క. ఇలఁ గమ్మనాటిలోపల
విలసిల్లిన పావులూరి విభుఁడమ సూత్రా
కలితాపస్తంబద్విజ
కులతిలకుఁడ వినుతగార్గ్య గోత్రోద్భవుఁడన.

అను పద్యమువలన గుంటూరు మండలమునందలి భాపట్ల తాలూకాప్రాంతము మొదటి మల్లన కాలమునాటికే కమ్మనాడని పేరుపొందినది. ఆ పావులూరి మల్లన్న తన్నుఁగూర్చి వ్రాసికొనిన వివరములివి.

శ్రీనిలయుండు శివ్వనయుఁ జిమ్మనయుం గుణసూర్యదేవుఁడుఁ
ధీనిధి ప్రోలనార్యుఁడును దేజమునన్ రవితుల్యులైన యీ
సూనుల నల్వురం బడసె సూరిజనస్తుతులైన సత్య వి
జ్ఞానులు పద్మగర్భవదనంబులు నాలుగుఁ బోలు వారిలోన.

శ్రీలలనేశుఁ డాంధ్రనృపశేఖరుఁడై చను రాజరాజభూ
పాలకుచేతఁ బీఠపురిపార్శ్వమునన్ నవఖండవాడ యం
పోలు విభూతితోఁ బడసె భూరిజనస్తుతుఁడైన సత్కళా
శీలుఁడు రాజపూజితుఁడు శివ్వనపుత్రుఁడు మల్లఁ డున్నతిన్.

ఈ పావులూరి మల్లన్న తలిదండ్రులు శివ్వన్న గౌర మలు. శతకకవియగు మల్లన్న పద్యములు కొన్ని చూపెదను.

క. రామరాజాధిరాజ
శ్రీమణి నూపురపదాబ్జ శ్రీరవితేజా
వామన వరకుశశయనా ॥శ్రీ॥ 27

క. రామజగదేకవీరా
శ్రీమదయోధ్యావిహార శివజపిత గుణా
సామోదసార్వభౌమా॥శ్రీ॥ 28

క. రామారాజకులాగ్రణి
రామా నా చక్రినయ్య రఘునాథయ్యా
రామా నాప్రియ కైవమ ॥శ్రీ॥ 32

క. రామా మీ తిరువడిఘలు
చామంతి సుపుష్పములను చంపకములచే
గావించి పూజచేసెద ॥శ్రీ॥ 39

క. రామా నా యిలువేలుప
రామా హరిరామ ఘోరరావణహరణా
రామాసాకేతరామా ॥శ్రీ॥ 44

క. కామితఫలదుండ వంచును
నేమిమ్మల నాశ్రయించి నిరుపమభక్తిన్
నామోచ్చారణ జేసెద ॥శ్రీ॥ 65

క. వామనరూపముతోడుత
భూమంతయు నేలుచున్న భూపిబలేందున్
నీ మాయచేత దొక్కవె ॥శ్రీ॥ 85

క. రాముని కన్నను రెండవ
సామియు లేఁడనుచు నీవె సర్వంబనుచుఁ
వేమారు విన్నవించెద ॥శ్రీ॥ 98

క. శ్రీమదయోధ్యానాయక
కోమలనీలాభ్రిదేహ గోధ్వజవినుతా
శ్రీమారుత సుతు నేలిన ॥శ్రీ॥ 100

ఈ శతకము కేవల స్తుతినామాత్మకము. కవి క్రీ॥శ॥ 1750 ప్రాంతమువాఁడు కావచ్చును! ఇత్తువు, కన్నను, ఇచ్చే, ఈమన( = ఇమ్మని), భూమంతయు, నిత్యాది వాడుక భాషా రూపములు వాడి యున్నాఁడు. అంత మంచి శతకముకాదు.

---

## రాయభట్టు వీరరాఘవకవి

ఇతఁడు కస్తూరిరంగశతకమును రచియించెను. "శత్రు మదభంగ! నవఘనశ్యామలాంగా! సూరిచిత్తాబ్జభృంగ! కస్తూరిరంగ!" అను మకుటము గలిగి భక్తిరసప్రధానముగ నుండును. ఈ శతక మే కారణముననో 75 పద్యములు మాత్రము రచియింపఁబడఁగా వాడ్రేవు కామరా జను కవి తక్కిన పద్యముల నిటీవల పూర్తిచేసెను.

సీ. రావణుపురిఁ గాల్చి నీవు పంచిన కోఁతి
బండస్త్రీఁ జేసె నీ పదపుభూతి
సేస్తకాఁ డెప్పుడు నీకుఁ బురారాతి
తొగలకుఁ బగతుని సొగసుజాతి

అఖిలాండభాతి నీయట్టి పరంజ్యోతి
యెనసి దాసులకు నీ విడు విభూతి
దశకంఠమోద నీవు శరచిత్తస్వాతి
జడి గురిపించిన స్వామివైతి
గీ. సేతుశీతాచల ఖ్యాతి జేసితి జగ
దొంగవైనావు నాచేత దొరికితి పతి
శత్రుమదభంగ! నవఘనశ్యామలాంగ!
సూరి చిత్తాబ్జభృంగ! కస్తూరిరంగ!

ఇట్లు వీరరాఘవుని పద్యము లంత్యనియమసంయుక్తములై యుండును. కొన్ని యంత్యనియమములకొఱకే ప్రవాసెను.

ఉగాదిసంచిక (10. 125పుట) లో నిట్లున్నది.

"కస్తూరరంగశతకము, జలక్రీడానాటకము, కృష్ణలీలలు మున్నగు గ్రంథములు రచించి ప్రఖ్యాతివహించిన రాయభట్టు వీరరాఘవరాజకవి, * * మున్నగు విద్వాంసులు పెలనాడునసుండిరి."

రాయభట్టువా రున్నగ్రామము గుంటూరుజిల్లా, బాపట్లతాలూకా చుండూరుగ్రామ సమీపమున నున్న మోదుకూరి గ్రామము. బహుశః ఈకవి యచ్చటివాడే కావచ్చును. ఈ కవి క్రీ॥ శ॥ 1800 కంపెఁ బూర్వుఁడై యుండవచ్చును.

ఇరువుర శైలియుఁ దెలియుటకుఁ గొన్నిపద్యములఁ జూపెదను.

## కస్తూరిరంగశతకము

సీ. పుండరీకదళాక్షు భువనమోహనరక్షు
స్యందనతార్క్ష్యు చారువక్షు
నవనీతఘృతభక్షు నారాయణాధ్యక్షు
తేజోజగద్రక్షు దీనరక్షు
వితతజరీక్షు శ్రితజనసురపక్షు
పాండవపక్షు రావణవిపక్షు
రిపుగజహర్యక్షు నృపనమోహావిచక్షు
చారుణకక్షు కోదండపీక్షు
దాసజనతీక్షు మిమ్మ్మ దలంపవేక్షు
గౌతమీసతి పురాకృత శాపమోక్షు
శతుర్భిమదభంగ! నవఘనశ్యామలాంగ!
సూరిచిత్తాబ్జభృంగ! కస్తూరిరంగ! 36

సీ. వేదాంత సిద్ధాంత విమలతరస్వాంత
సలలితశాంత దాసానుమంత
ఇందిరసత్కాంత వందిత బలవంత
అప్రమేయానంత యమితదంత
రావణకుంభకర్ణాగ్ని వర్ణకృతాంత
జేరితి మీచెంత జీరికొంత
మేపమేనాజాంత నోపుణ్య గుణవంత
పరమాత్మ వని యెంత భక్తు లెంత
వేడుచున్నారు యీసుమింత విడువ నెంత
గొప్పవాడవు నిన్నెంచి కోరి కొంత
శత్రుమదభంగ! నవఘనశ్యామలాంగ!
సూరిచిత్తాబ్జభృంగ! కస్తూరిరంగ!! 53

సీ. అత్తరాధికమిత్త యబ్ది నీకు నగడ్త
నీపదంబలె పాడ్త నిన్ను వేడ్త

నీ దాసులను కూడ్త నింగిసీతల గడ్త
నీ పదంబులే వేడ్త నిన్ను గాడ్త
శేరుగట్టిన చాడ్త చిక్కినిక్కియు వుడ్త
రాకూడ దాతోడ్త రావు వేడ్త
నరుల వేడగనోడ్త దురితంబు నేవేడ్త
నీవు మెచ్చగనాడ్త నిజమెయూడ్త
నీకుఁ బ్రత్యుత్తరంబిస్తె యిపుడెజడ్త
అనిక సిగలియ్యకున్న నిన్నిపుడెతిడ్త
శతుర్విమదభంగ! నవఘన శ్యామలాంగ!
సూరిచిత్తాబ్జభృంగ! కస్తూరిరంగ!! 74

---

## ౨. వాడ్రేవు కామరాజు వ్రాసిన పద్యములు

సీ. పారిజాతముఁ దెచ్చి పడతి రుక్మిణి కిచ్చి
యల సత్యభామకు నాశఁ బుచ్చి
అర్ధాంగియైయున్న యాదిలక్ష్మియు సదా
యింటింట నివసించు యించుమించు
పర స్త్రీలతో నీవు భాషింపుచుండిన
భద్ర విన్చుండును పొంచిపొంచి
కవులు నీపై కృతుల్ కానుకగా నిచ్చి
బాగుగా కాలంబు జాగుబుచ్చి
సోమసుందర నాపైనఁ బ్రేమఁ బెంచి
స్వామి కృపజూడకున్న నీకేమి మంచి
శతుర్విమదభంగ! నవఘన శ్యామలాంగ!
సూరిచిత్తాబ్జభృంగ! కస్తూరిరంగ॥ 58

సీ. ఏమయ్య రావయ్య యింత జాగేలయ్య
పవళించవయ్య నా ప్రక్కనయ్య
కయ్యంబు లేలయ్య కడు నవ్వు గాదయ్య
నేను నీ కనుమాయ నూననయ్య
యేదయ్య నీదయ రానియ్య వేమయ్య
తూగుటయ్యాలలో నూఁగవయ్య
రతియందు శ్రమచేత రంజిల్లినావయ్య
దానమిచ్చితి నాదు మానవయ్య

అనుచు నీతోను భామలు నాడిరయ్య
పదిలముగ నన్నుఁ బోర్వక వదలనయ్య
శతుర్విమదభంగ! నవఘన శ్యామలాంగ!
సూరిచిత్తాబ్జభృంగ! కస్తూరిరంగ॥ 96

సీ. నీనామ మధురంబు నిరతంబుఁ గ్రోలిన
నిరుపమానందంబు నెఱపుచుండు
నీ పద ధ్యానంబు నే పొర్లిద్దుఁ జేసిన
భువనోన్నతత్వంబుఁ బొందుచుండు
నీ పేర నే కృతి నే పారఁ జేసిన
చిరకాల పదవినిఁ జెందుచుండు
నీ నామ మెప్పుడు నే వేళ నుడివిన
ఘోర పాపంబులు జేరకుండు

నీ స్వరూపము నఖిలంబు నిండియుండు
చింతచేసిన నరుఁడు నీ చెంతనుండు
శతుర్విమదభంగ! నవఘనశ్యామలాంగ!
సూరిచిత్తాబ్జభృంగ! కస్తూరిరంగ! 112

# బాణాల వీరశరభేంద్రుఁడు

ఇతఁ డగసాలి కులమునకుఁ జెందినవాఁడు. "బాణాల వంశదీపక సనాతన గోత్రము వాఁడ" ననుచున్నాఁడు. "ప్రశస్త భూప్రతీపాలకుఁ"డైన వీరశరభేంద్రుఁడఁట! "నిత్య కోటిలింగాలను" బూజఁ జేసి శతకంబు రచించితి ననుచున్నాఁడు. ప్రథమకబళములోనే మట్కీకమువలె మొదటి పద్యములోనే యతి తప్పినది.

"రాజిత కాళహస్తి మణిగోపుర సాంబశివా మహా ప్రభో!" "సాంబశివా మహాప్రభో" యనునదియే మకుటము. ఇతని కవిత్వము నిర్దుష్ట భాషలో లేదు. దుష్ట సమాసములు, ధూర్జటి యభిప్రాయ చౌర్యములు, గ్రామ్యోక్తులు కన్పట్టుచున్నవి. కొన్ని లేఖక ప్రమాదములై యుండ వచ్చును. ధూర్జటి పద్యముల కిది పోలిక఼ దెచ్చుటకైన వీలులేనిదైనను గొన్ని పద్యములు భక్తిరస ప్రతిపాదకములై యున్నవి. భక్తున కుండవలసిన యావేశము కాని, నూతనాభిప్రాయ ప్రకటనము కాని కన్పట్టదు. ఇటీవల఼ బాడైన శతకముల కంటె మిన్నగ నున్నది. కొన్ని పద్యములు మృదువులై నున్నవి. ఇతఁడు భద్రియ పుత్రుఁడు. కాళహస్తి వాసుఁడై యుండును. ఆ ప్రాంతము నందలి సువర్ణముఖినది పేర్కొన్నాఁడు. శైలి కొకటి రెండు పద్యములఁ జూపెదను. ఇతఁడు

పద్యము లన్నియు "విశ్వకర్మకుల భూషణుఁడు" కావునఁ బంచపాదులుగా దింపినాఁడు.

ఉ. పిత్తళి హేమమౌ నెయది యెన్ని పుటంబులు వేసి చూచినఁ
ఇత్తడి యిత్తడేని నిధియెక్కువ సొమ్మునకు నష్టిచేటు నా
యిత్తడి పైడియౌ నెయిది యన్య మెఱుంగక రిత్త వేల్పులఁ
సత్తుగఁ బూజఁజేసినను సద్గురుపాదము నమ్మకుండినా
ఉత్తది కాళహస్తి వృషభేశ్వర! సాంబశివా! మహాప్రభూ!

## చచ్చిచెడి పద్య మగుచున్న దేకాని సాఫ్ము లేదు, సంతనా లేదు.

ఉ. నెత్తిన గంగయుండ శిఖినేత్రమునం దనిలుండు నుండ నీ
యెత్తునధాన్య ముండ మఱియెత్తుగ చేతను పాత్రయుండ నీ
పొత్తున గూడు వండుకొని చోద్యముగా భుజియింపరాదె యీ
పిత్తమదేమి జోగివలె భిక్షకుఁ బోవఁగ నేమి వట్టిదే
దిట్టవు కాళహస్తి సుతదిక్పతి! సాంబశివా! మహాప్రభూ!

ఇట్టి యభిప్రాయ చౌర్యము లున్న పద్యములు కొన్ని కొంచెముగా సాఫ్ముగా నడచినవి. కవిత్వ మంతఁగాఁ బ్రౌఢ మైనది కాదని నా యభిప్రాయము. విశ్వబ్రాహ్మణుల మనుకొనునట్టి యీ కంసాలురు వ్రాసిన శతకములు పెక్కులున్నవి. ఈతఁడే వ్రాసిన "దూత సందేశ విషయికమైన శృంగార సీస శతకము" విరహిణి శతకముల జాతిలోని దగు వ్రాఁతప్రతి (11-9-20) ఓ. లై. యందుఁ గనబడుచున్నది. దాని పేరు గోరంట్ల మాధవ శతకము.

సీ. శ్రీసరోజానన వాసుదేవస్తుత వి
లాసభాసుర యతి ప్రాసదిట్ట

కవిమనోహర నిమిష కవిధనంజయ యాంధ్ర
కవిసుధారస చిత్ర కవి నిఘంటు
శబ్దలక్షణసూత్ర శబ్దపోషణజంట
శబ్దగుంభన తెనుఁగు శబ్దశాస్త్ర
నవని దాసప్రజ్ఞ నాటకాలంకార
గీతపరిబంధ సంగీతలలిత
విజయముల నిచ్చి బాణాల వీరశరభ
కవిని రక్షించి పరసతి కడకుఁజేరె
మగువ వినవమ్మ గోరంట్ల మాధవుణ్ణి
తోడుకొని వేగరాఁవమ్మ తోయజాక్షి!

చేమకూరి అప్పన ననుసరించి సారంగధరచరిత్రము ద్విపదకావ్యముగ వ్రాసిన బాణాల శంభుదాసుఁ డీతనికి బంధుగుఁడై యుండును. ఆతని ప్రౌఢిమ యీ శతకకర్తకు లేదు. శంభుదాసుఁడు తనది "గౌతమగోత్ర" మని చెప్పు కొనెను.

"ద్వి. శాశ్వతంబుగ భూమి చక్రంబునందు
విశ్వకర్మావతార విజ్ఞానమూర్తి
తలపఁగా మేటి గౌతమగోత్రపరుఁడు
వలనొప్ప బాణాల వంశాబ్ధిచంద్ర॥"

పల్లికొండ గోపాలుఁ డీ శంభుదాసు గురువు. అయ్యప్ప తండ్రి; నాగమాంబ తల్లి; శంభువరప్రసాది. ఈ శతకకవి తనది 'సనాతనగోత్ర' మనుచున్నాఁడు. పూర్వులైన యగ్ని సాలెకులమువారు తాము విశ్వకర్మవంశజుల మనిరి కాని బ్రాహ్మణుల మని వ్రాయలేరి. విశ్వబ్రాహ్మణశబ్దము వ్యాకరణసాధితముకాదని కొందఱమతము.

———

# తాడేపల్లి పానకాలరాయఁడు

"ఈతనిపేరఁ బెక్కు శతకములుఁ, నైద్యగ్రంథ మొకటియుఁ గనఁబడుచున్నవి. (1) మానసబోధశతకము (2) చిత్తబోధశతకము (3) పార్థసారథిశతకము (4) రామశతకము (5) లక్ష్మీదేవిశతకము (6) నృసింహాస్వామిశతకము (7) రుక్మిణీపతిశతకము (8) నేత్రిదర్పణమను నైద్యగ్రంథమును వ్రాసినట్లు కనఁబడుచున్నది. దేవకీనందనశతకాదులు రాజమహేంద్రినరపు వర్తకులు పానకాలరాయకృతము లని ప్రకటించినది ప్రమాదము. ఈతని గ్రంథములవలనఁ దెలియుచున్న వివరములఁ బరీక్షించుకొందము. ఒకప్పు డీతనిఁ గూర్చి యిట్లు వ్రాసియుంటిని:—

"ఇతఁడు మానసబోధశతక మను భక్తిరసప్రధాన మగు శతకమును రచియించెను. "మనసా హరిపాదము లాశ్రియింపుమా!" యను మకుటము గల యీ శతకము పండితపామరజనరంజకమై యాంధ్రదేశమునఁ బ్రఖ్యాతిగల్గి మంచిప్రచారము నొందియున్నది. ఇతఁడు నేత్రిదర్పణము, చిత్తబోధశతకము, దేవకీనందనశతకము మొదలగు గ్రంథములు వ్రాసినట్లు తెలియుచున్నది.

ఇతఁడు శ్రీవత్సగోత్రిమువాఁడు. తాడేపల్లి రంగామాత్యవంశజుఁడు. " పటుశాస్త్రసంఖ్యానసీదేవకులాగ్ర

గణ్యుఁడ" గుట నాఱువేలనియోగి నని కవి యభిప్రాయ మైయుండును. రంగామాత్యుని కొడుకు రాజపూజ్యుఁ డగు సుబ్బారాయఁడు. అతని కొడుకు వెంకన్న. వెంకన్న భార్య మహాలక్ష్మాంబ. ఈ దంపతులకు (1) వేంకటార్యు (2) సీతా పతిరాయ (3) పానకాలరాయ లను ముగ్గురు కొడుకులు పుట్టి యుంచిరి. ఇందుఁ గడపటివాఁడు మనకవి. "అఖిలరాజాధి రాజసభాంతరాగ్రిపూజితుఁడఁట!" వారెవ్వరో? ఆ రాజులఁ బేర్కొనియుండిన నీతని కాలనిర్ణయమునకు వీలుండెడిది. ఈయన హరిభక్తుఁ డని యీ కింది పద్యము వలనఁ దెలియు చున్నది.

సీ. శ్రీవత్సగోత్రుఁ డంచిత పటుశౌ స్త్రప్రసం
ఖ్యావనీదేవకులాగ్రిగణ్యుఁ
డగు తాడెపల్లి రంగామాత్యపుత్రుండు
రాజపూజ్యుఁడు సుబ్బరాయుఁ డతని
తనయుఁడౌ వేంకన్నకును మహాలక్ష్మాంబ
కును తనూజులము ముగ్గురము నందు
చెలఁగి వేంకటరాయ శ్రీ సీతపతిరాయ
లకు సహోదరుఁడ నేఁ బ్రికటముగను

గీ. పానకాలార్యుఁ డనువాఁడ భవ్యయశుఁడ
నఖిలరాజాధిరాజ సభాంతరాగ్ర
పూజితుఁడ సర్వవిద్యావిరాజితుఁడను
సుజనసేవ్యుఁడ హరిభక్తి సుమహితుఁడను.

ఇతని గద్యమువలన నితఁడు వేణుగోపాల భక్తుఁ డనియు రంగయామాత్య పుత్రుఁ డనియుఁ దెలియు చున్నది.

ఇది లేఖకప్రమాదమై యుండును. రంగామాత్యునకుఁ బ్రభో
క్తుఁడు కాని పుత్రుఁడుకాఁడు. ఒకవేళ వెంకన్న రంగామా
త్యుని మనుమఁడు కావునఁ బొనకాలరాయని తండ్రియగు
వెంకన్నకు రంగన్నయను మాఱుపే రుండెనేమో తెలియదు.

ఇతఁడు కొండవీటి నీ విధముగ వర్ణించియున్నాఁడు.

సీ. రాజాధిరాజ విరాజిత సత్పరి
పాటియైనది కొండవీటిసీమ
సకలవర్ణాశ్రమాచార సత్కర్మ బా
హాటమైనది కొండవీటిసీమ
సంగీతసాహిత్య సరసవిద్యల నిరా
ఘాటమైనది కొండవీటిసీమ
అతులితానర్ఘ్య వజ్రాకరవితతిచే
బాటిల్లినది కొండవీటిసీమ

గీ. ప్రకటితైశ్వర్య సౌఖ్య సంపదలఁ బొదలు
నఖిలజనముల కానంద మతిశయిల్లు
జగతి నేఁబదియాఱు దేశములలోన
నీటుగా నెన్నఁదగు కొండవీటిసీమ!

(నేత్రదర్పణము.)

అహా! కొండవీటి యదృష్టము! శ్రీనాథాది మహా కవులచేఁ బొగడ్తఁబొందినదే కాక "మనసా హరిపాదము లాశ్రయింపుమా!" అను శతకరాజమును వ్రాసిన భక్తు నిచేఁ గూడఁ బొగడ్తగన్నది. పొగడ్తఁగనుటయే గాదు. ఆ కవినే కన్నది. కొండవీటి యదృష్టము చూడుఁడు! గ్రంథ కర్తవ్రాఁత.

"వ. అట్టి సీమాప్రదేశమున నుదగ్భాగంబున నింద్రకీలాచలంబునకు మధ్యప్రదేశంబు మంగళాచలంబునం గల కృష్ణానదీతీరంబున"

బెజవాడ నుండి రైలుమీఁద గుంటూరు వెళ్ళిన వారికిఁ గృష్ణ వంతెన దాటిన తోడనే తాడేపల్లి - పిమ్మట మంగళగిరి - స్టేషను లున్న సంగతి విశదమే. ఈ తాడేపల్లి మన కవి జన్మస్థానము. కృష్ణకూడ గోదావరితో సమముగఁ గాకపోయినను మహాకవులఁ గొందఱు తన పావన శీతల జలం బులఁ బెంచినది! తన జన్మస్థానమును గవి యెట్లు వర్ణించు కొనుచున్నాఁడో చూడుఁడు. నే నొకసారి యిటకు రైలు మీఁద సామానులు రాకపోఁగా వెడలితిని. కాని పానకాల రాయని జన్మస్థానమని యెఱుఁగలేదు. మానసబోధ శతకము పుట్టిన గ్రామ మని యెఱుఁగలేదు. ఇప్పు డా తాడేపల్లి కవి కంటె నాకు మనోహరముగ దృగ్గోచరమగుచున్నది. ఆతని వాక్యములనే వినుఁడు.

క. పదిరెండు పర్వతంబులు విదితంబుగ నదులు రెండు విభుఁడు నృసింహుం
డదనైన దుర్గమొక్కటి పదపడి ముదమలరు తాడెపల్లి ధరిత్రిన్.

జన్మస్థాన మని యతిశయము వ్రాయలేదు. సత్యమునే వర్ణించినాఁడు. నా కిదివఱకుఁ గూడ నా ప్రదేశముపై మన మున నొక విధమైన యభిమాన ముండెడిది. దానికిఁ గారణ మెఱుఁగనైతిని.

ఈతని నామముకూడ మంగళగిరి పానకాలరాయనిదే యని సులభముగ మన మూహింపఁగలము. ఈతఁడు జన్మ

దేశమునై గల యభిమానముచే ప్రాసి మన కాహ్లాద మొద
వించు నీ పద్యమును దిలకింపుఁడు.

చ. తిరుమలలోఁ బ్రిభాతవిధిఁ దీటిచి నీలగిరిన్ భుజించి కే
సరగిరిఁ జందనం బలఁది చల్లనిదాహము మంగళాద్రిలో
గురురుచిఁ దాల్చి రంగపురిఁ గోమలితోఁ బవళించునట్టి యా
పరమునిఁ జేర నీవు! మనసా హరిపాదము లాశ్రయింపుమా!

తిరుపతిలోఁ గాల్యకృత్యములు తీర్చుకొని - జగన్నా
థమున భుజించి - సింహాచలములో గంధ మలందుకొని -
(భోజనమునకుఁ బిమ్మటఁ జందనమును బూయించుచున్నాఁడు.
సింహాచలములో నరసింహామూర్తి యెుడలి కాక లడఁగ
నెప్పుడును గంధము పూయుట ప్రసిద్ధము) మంగళగిరిలో
(తన జన్మస్థానము చెంత) తీయని పానకములఁ దాల్చించి
ప్రయాణ బడలికిలు తీర్చుచున్నాఁడు. ఈ నెట్టి భగవంతుని
నిత్య పర్యాణమునకుఁ గని తన జన్మస్థానము చెంత భగవం
తునికొఱకుఁ జలివేంద్ర పెట్టుచున్నాఁడు. ఆహా! కవి భక్తి
వర్ణనాతీతము! శ్రీరంగమున నాముక్తమాల్యదలో "నప్పి
న్నది" పెండ్లియైనది కావున నామెను జేరి సుఖింప శయి
నింపఁ బోవునట్టి శ్రీహరిని మనసా ఆశ్రయింపుము!" పద్య
మునందలి భావములు మధురము లని చెప్పుట సూర్యుని
కాగడాతోఁ జూపుట కావున నింతతో విరమించెదను.

చ. నిలయము గాలఁగా జడుఁడు నీటికిసై యిలఁ ద్రవ్వునట్లు నీ
విల నవసానవేళఁ బరమేశ్వరుఁ గొల్చి తరింతువంచు నా

సలఁబడ నేల నేఁడె హరి సర్వశరణ్య రమేశ! కావవే
జలజదళాక్షు యంచు మనసా! హరిపాదము లాశ్రయింపుమా!

పానకాలరాయఁడు పానకమువంటి తీయని పద్యముల వ్రాసి భక్తి రసమున ముంచివేసినది సత్యము'' (7-7-1918)

పానకాలరాయఁడు వ్రాసిన చిత్తబోధ శతకమును మిక్కిలి రమ్యముగ నున్నది. నేత్రిదర్పణమును నేఁ జూచితిని. మానసబోధ శతక శైలితోఁ బోలిక లేకయున్నది. ఆంధ్రనాయక శతకకర్త తన శతకము కడపటి పద్యములోఁ దానొక మానసబోధ శతకము వ్రాసితి నని చెప్పుకొనినాఁడు. మకుటము ''మనసా హరిపాదము లాశ్రయింపుమా!'' అని వ్రాసితి ననినాఁడు. అందువలన నీ శతక కర్త లిఖ్వారిలో నొకరు దొంగ కావలసి యుండె నని నేను వ్రాసియుంటిని. ఇది సందేహమే కాని దానిని సిద్ధాంతీకరించుటకుఁ దగినంత బలమైన సాక్ష్యము లేదు. ఈ సందేహమును భావి పరిశోధకులు గమనించెదరు గాక! శతకముల కవియే వైద్య గ్రంథ కర్త యనుటకు రుక్మిణీపతి శతకము నందలి 106 వ పద్యము సాక్ష్య మిచ్చుచున్నది.

## 1. మానసబోధ శతకము.

ఉ. గోవు లనేకవర్ణములఁ గ్రుమ్మరుఁ బా లొకటైన భంగి నా
నావిధభూషణంబుల ఘనస్థితిఁ గాంచు కడానిమాడ్కి లో
కావళిలోనఁ బానును దదాకృతి లోకము లయ్యు నంతరా
త్మావహుఁ డచ్యుతుండు మనసా హరిపాదము లాశ్రయింపుమా॥

## 2. చిత్తబోధ శతకము.

ఆంధ్రనాయక శతకము నందలి పద్య కథ కలది.

చ. విరిసరు లీయఁ గైకొనుచు వింత నెఱుల్ సరులందుఁ గాంచి భూ
వరుఁ డలుఁగన్ దదర్చకుని వాక్యము నిక్కముగా శిరోజముల్
విరివిగఁ జూపి యా బెడద వీడఁగఁ జేసెను మున్ను కాకుళాం
తరమున నట్టి శ్రీహరి పదమ్ములు కోరి భజింపు చిత్తమా!

ఈ కథ శివపరముగ రాజోలు తాలూకా పలివెలలో "కొప్పులింగేశ్వరుని పేర" నున్నది. కూచిమంచి సోమసుం దర కవి కొప్పులింగేశ్వర శతకముఁ జూడుఁడు.

## 3. శ్రీరుక్మిణీపతి శతకము.

చ. తను వను నావయందు విశదంబుగ హృద్ధ్వజమూని నీదు సే
వనపు దృఢాంబరంబు తెరవట్టి భవన్మను నిష్టయన్ పరిభ్రం
జనగతి జ్ఞానమార్గమున సంసరణాంబుధి దాటి ముక్తి గై
కొని సుఖియించ నిన్నెదనుఁ గోరి వసించితి రుక్మిణీపతీ! 98

## 4. మంగళగిరి నృసింహ శతకము.

క. పరువడి రథసారథివై యరిగణములఁ దునుమఁజేసి యాహవభూమిన్
నరునకు విజయ మొసంగిన హరి నీ సరి యెవరు మంగళాద్రి నృసింహా! 99

## 5. పార్థసారథి శతకము.

చ. కడువడి బాణజాలములఁ గాసిలఁ జేసెడి వాని చూ డిడే
బెడిదపు చక్రధారలను భీష్మునిఁ జంపుదు నిన్నుఁ గాతు న
న్వీడు విడు మర్జునా యనుచు వింతగ గంతు లొనర్చినట్టి నీ
యడుగులు జూపవే దయ దయామృతసీరధి! పార్థసారథీ! 24

ఇందలి పోతన్న పదముల యనుకరణము చూచితిరి కదా! ''తిరువలికేఁగిన పట్టణపతీ గుణనీరధి పార్థసారథీ!'' 107 వ పద్యము వలన నీ శతకము ప్రసిద్ధుఁడైన చెన్నపురి పార్థసారథిపై ప్రాసె నని తెలియుచున్నది. ఈతని శతకము లింకను గలవు. శైలికిఁ బై పద్యములు చాలు నని యింతతో విరమించుచున్నాను. కవి కాలము మాత్రము తెలియలేదు. తెలిసినవారు ప్రకటించెదరు గాక!''

(ఆంధ్రపత్రిక సా. అ.)

శైలి కితని శతకములనుండి యిప్పుడు మఱికొన్ని పద్యములఁ జూపెదను.

## చిత్తబోధ శతకము.

ఉ. జారుని దుష్టవర్తనుని సజ్జనదూరు నసత్యవాదినిఁ
జోరుని లుబ్ధు నిర్దయుని జూదరి బ్రాహ్మణవృత్తి ఘాతకున్
గూరిరుని ధర్మదూషకునిఁ గూడక నిత్యము సర్వకల్మషో
త్తారమునైన శ్రీహరి పదమ్ములు కోరి భజించు చిత్తమా! 86

ఉ. గుట్టము నెక్కి కూరిమలగు ఘూర్జర బర్బర పారసీకులన్
గొట్టెల కైవడి న్నతికి ఘోరతర ప్రకట ప్రతాపిష్ఠై
మెట్టి లడంచి దేవతల మొక్కులు గైకొను సామిగల్గ నీ
తట్టెలవీడి శ్రీహరి పదంబులు కోరి భజించు చిత్తమా! 58

చ. సకల పురాణ సార రససంగ్రహ మీ శతకంబు గావునఁ
బ్రకటముగా వినఁ జదువ ప్రాయఁగ వారలు తత్త్వవేత్తలై
ప్రకృతిని దాఁటి బ్రహ్మమయభావముఁ గాంచుట కేమి వింత సా
ధకమిదె యంచు శ్రీహరి పదమ్ములు కోరి భజించు చిత్తమా! 10

## మానసబోధ శతకము.

ఉ. చక్కనివాఁడు సర్వగుణ సంపదలుం గలవాఁడు భక్తిచే
జిక్కెడువాఁడు లోకముల చిక్కెడలించెడివాఁడు దీనులన్
మిక్కిలి బోరిచువాఁడు గనవేర్చినఁ గన్పడువాఁడు కాన నీ
పక్కఅపాటుతోఁడ మనసా! హరిపాదము లాశ్రయింపుమా!

చ. ఎఱుఁగవు ముక్తిమార్గ మిది యెక్కెడి కర్మము దాపరించెఁ జే
యెఱుఁగని బోటి తా మగని కింపుగఁ బెండ్లి యొనర్చినట్లు దు
ష్కరమగు కామ్యకర్మములఁ గాలము పుచ్చెద వేల? బాపురే!
సరసము గాదు నీకు మనసా! హరిపాదము లాశ్రయింపుమా!

ఉ. సర్వమయుండు విష్ణుఁడని చాటిన యా పని బాలుఁ గావఁగా
శర్వముఖామరు ల్వ్యాగడ స్తంభమునం బ్రభవించి నిష్ఠురా
ఖర్వనఖాళి దానవుని గర్భముఁ జీరిన శ్రీ నృసింహుఁడే
సర్వఫలంబు లిచ్చు మనసా! హరిపాదము లాశ్రయింపుమా!

## శ్రీ రుక్మిణీపతి శతకము.

ఉ. లోకము లెల్ల నీకడుపు లోపల నుండఁగ లోకరక్షణా
లోకన తత్పరుండవయి లోకములో కమనీయ గోపికా
లోకసుఖానుషంగ మెదలో గమియించితి వంచుతానకా
లోకముఖామరవ్రజములో గురిగొల్పితి రుక్మిణీపతీ!

చ. క్రతువు లొనర్చిన స్నిగ్ధల కానల సుగ్రతపంబుఁ జేసినన్
వ్రతనిగమాగ మాధ్యయనవర్తనలన్ భువి మోక్ష మబ్బఁ జే
సితితము తావకాంఘ్రిజలజంబులు భక్తినిఁ గొల్చు భక్తసం
తతులకుఁ గాక యిప్పలుకుఁ దప్పమి నిశ్చితి రుక్మిణీపతీ!

చ. మఱిల జనింపలేక పలుమారును నీ పదపంకజద్వయి
న్బొరలఁగ లేవనైతి పరిపూర్ణకృపారస దృష్టి దన్ప కీ
పారలను బెట్టనేల తలఁపుల్ వలపుల్ నినుఁజేర్చి యాత్మలో
కెరలుచు నీవ దిక్కనుచుఁ గేల్గవయొత్తితి రుక్మిణీపతీ!

చ. శ్రీనిధి మంగళాద్రి నరసింహుని కింపుగ నుత్తరంపు క్ష్మా
ణ్ణానదిచెంత "తాడెపల్లి" నాదగు గ్రామమునందు రాజ స
న్మానుఁడు "వేంకటార్యునకు మానవతీమణి లక్ష్మ్మదేవికిన్
సూనుఁడ"నై జనించితి విశుద్ధత గాంచితి రుక్మిణీపతీ! ॥

ఈ కడపటి పద్యమువలన నేత్రిదర్పణ కర్త యీ
శతకముల కర్త యని తెలియుచున్నది.

## పార్థసారథి శతకము.

చ. సరసవచోవిలాస విలసత్స్ఫుట కాంచనవాస భావ సం
భరిత ఘృణావికాస పరిపాలిత పాద సరోజవాస సుం
దరదర పాండుహాస నిరతస్ఫురితామిత కీర్తి భాస సం
గర రిపురాగ్నిరాస మురకంఠవిలుంఠన పార్థసారథీ!

చ. పటుతర విస్ఫులింగముల భంగమహత్పరిశీయానలప్రభా
పటలమువోలె దిక్తటుల బర్వఁగ దారుణవృత్తిజన్య లం
పటుఁడగు మేదినీసుతునిఁ బట్టి ధరాస్థలిఁ గూల్చినట్టి మీ
చటుల సుదర్శనంబునకు జాగిలి మ్రొక్కెద పార్థసారథీ! 56

చ. జడుఁడ శఠుండ ధూర్తుఁడ నృశంసుఁడ దుష్టుఁడ కష్టుఁడ న్దురా
త్ముఁడ నతిఘోర కల్మషుఁడ మూఢుఁడ దుర్భవసాగరంబునన్
బడలినవాఁడ నో పతితపావన యో హరి యో యదూద్వహా!
తడయకఁ బ్రోవవే యనుచు దండముఁ బెట్టితి పార్థసారథీ! 193

## లక్ష్మ్మదేవి శతకము.

క. సోమునిఁ గేరెడు మోమును తామరలను మీరు కన్నుదమ్ములుగన ని
న్నే మఱువఁజాల తల్లీ శ్రీమంగళశైల నారసింహుని రాణీ! ॥ 39

క. కామాది వైరివర్గము నా మనమున నిరువుజేసి నను వదలదయో
యేమనుచు విన్నవించెద శ్రీమంగళశైల నారసింహుని రాణీ! ॥ 63

క. కామాంతకాది త్రిదశులు నీమందకటాక్షమునను నిరుపమగతులన్
కామితపదవులఁ గాంచిరి శ్రీమంగళశైల నారసింహుని రాణీ! ॥ 93

## శ్రీ మంగళగిరి నృసింహస్వామినారి శతకము.

క. అరి ధరదరధర ధర
ఖరకర సితకిరణ నయనకరివరవరదా
మురహర శుభకర పురహర
హరిహయవినుతాహ్య మంగళాద్రి నృసింహా! 5

క. కరివరుఁ డురువడి మొఱయిడ
పరులిడి యరిమకరిఁ దఱిగి బరువడి కరుణన్
విరివిగ మనిపిన వెఱవున
నరయుచు నన్నేలు మంగళాద్రి నృసింహా! 52

క. కలుములచెలి యిల్లాలయి
నలు మొగముల వేల్పు పెద్దనర్మిలి కొడుకై
చెలువగు పాల్కడ లిరువై
యలరెడు నినుఁగొలుతు మంగళాద్రి నృసింహా! 88

---

# రామభద్రకవి

ఈ కవి జానకీపతిశతకము వ్రాసెను. ఇది చాల ప్రాచీన మైనది. ఈ శతకము నందలి యీ క్రిందిపద్యమువలనఁ గవి రామభద్రుఁ డని తలంప వీలగుచున్నది.

ఉ. ఈరసమేల నీకు విను మేలిక నీవని నమ్మియుంటిఁగా
నేరుపు లేదు నావలన నేరము లన్నియుఁ గల్గియుండినన్

గూరిమి తల్లిదండ్రులకుఁ గోపము లుండునె రామభద్ర! నీ
పేరిటివాఁడసుమ్మి ననుఁ బ్రేమతోఁ జూడవె జానకీపతీ! 48

ఈ యూహ సరియైన దయినచోఁ గవిపేరు తెలిసి కొనినవార మగుచున్నాము. "రామరామ నీ మానిత రామ కీర్తనలు మానకచేసెద" ననుటచేతను, రామదాసుచరిత్ర మునం దీ శతక పద్యము లుదాహరించుటచేతను రామదాసే దీని కర్తయా యని యనుమానము కలుగుచున్నది. కాని శైలిలోఁ జాలభేద మున్నది. ఒంటిమెట్టరఘువీర, నారా యణ మొదలగు శతకముల పోలిక లున్నవి.

"ఉ. ఎవ్వనిచే సృజింపఁబడు నెవ్వనిచే లయమందు లీనమై
యెవ్వనియందు నుండు జగ మెవ్వని సన్నుతిసేయు దేవతల్
యెవ్వని గెల్తు రవ్విభున కీశ్వరు కాధ్యు కనంతమూర్తికిఁ
నెవ్వగ మాన్పుచేయఁ గదె? నీరజలోచన జానకీపతీ. 66

ఇది పోతన్నగారి గజేంద్రమోక్ష పద్యమే కదా!

ఈ శతకము రామభద్రకవికాని, రామచంద్రకవికాని వ్రాసియుండవలెను. అది క్రీ॥ శ॥ 1800 కుఁ బూర్వము కావలెను. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## జానకీపతి శతకము.

ఉ. చిలుకను బెంచి ముద్దులకు చేడియ కుల్కుచు రామ రామ యం
చ్చలుకులు నేర్పుచుఁ వలుక సైఁబడి మోక్ష మొసంగితంచు నే
పలుమరు నీ కథ ల్వినియు భక్తిని నామము లుచ్చరింపుచున్
బలమగు పాపబంధమునఁ బారఁగఁ గంటిని జానకీపతీ.

ఉ. నమ్మితి రామచంద్ర మదినమ్మితి రాజకులేంద్ర మేలుగా
నమ్మితి కీర్తిసాంద్ర కడునమ్మితి దాసచకోరచంద్ర నా
నమ్మిక లేమి జేసెదవొ నమ్మఁగ నర్హులు గానివారలన్
నమ్మనయా దయాబ్ధి (మఱి) నమ్మితి నిఁ మది జానకీపతీ.

ఉ. నమ్మిన నిన్నె నమ్మవలె నౌనది యట్లు విగోధితమ్మునిన్
నమ్మిన రాజుఁజేసితి వనాథుల పాలిటి దైవరాయ నే
నమ్మ మటెవ్వరిఁ మిగుల నమ్మితి నిర్మలకర్మచిత్త వా
క్యమ్ముల నిన్ను నమ్మితి నఖండకృపానిధి జానకీపతీ.

చ. పటుతరతావకోల్లసదపారశుభాకృతి నస్మదీయ హృ
త్పుటమున నిల్పి నిల్పి రఘుపుంగవ రాఘవ రామభద్ర ధూ
ర్జటినుత రామ రామ యను సారసుధారస మబ్బురంబుగా
ఘటికకు ఘటిక్కఁటించు మదిఁ గొంకకఁ ద్రావితి జానకీపతీ.

చ. అతులజగత్ప్రతిష్ఠముది తామరదివ్య సుగంధధీరతీ
కుతుకమనోధృతీ యవితకుంభిపతీ చిరభాగ్యపద్ధతీ
చతురచనస్థితీ సతతసద్గతి మద్గతి జానకీపతీ.

ఉ. ఏమిర రామచంద్ర యికఁనేటికి నేచెద మాటిమాటికిన్
బామరుఁ డౌటనో మిగుల పాతకజాలములోన నుంటనో
యేమి యొనర్చిన న్నతుని యెగ్గులఁ దండ్రికిఁ గిక్కబుట్టునే
నీమది చిత్తగింపు మిఁక నిక్కము నమ్మితి జానకీపతీ.

ఉ. నవ్వులు గుల్కఁ నెమ్మొగము నల్లని మేను పసిండి వల్లెయుఁ
నివ్వటిలంగ నా యెదుట నిల్చి దయారస మొప్పఁ బిల్చి నా
నెవ్వగ వాయ తారకవినిర్మలమంత్ర ముపన్యసింపవే
దవ్వులనుండ నేలఁ దగ దాస్యముఁ జేసెద జానకీపతీ॥

ఉ. ప్రొద్దున లేచి సూర్యకులభూషణు రాఘవు పాదపద్మముల్
బుద్ధిని యుంచి పుష్పములఁ బూజ లొనర్చిన పుణ్యభూజనుల్

హద్దుగ శత్రిచోరభయ మన్నది చెందరు యెన్నఁ జాలు మీ
పద్దులు వింటి భద్రిగిరిపట్టణరాఘువ జానకీపతీ॥

ఉ. ఒప్పులకుప్ప యో రఘుకులోత్తమ సేవకకల్పభూజ మా
యప్ప దయాసుధారసము లెప్పటి కప్పటి కుప్పతిల్లఁగా
గుప్పవె గొప్ప మేల్పసిఁడి విప్పలు తెప్పలుగా కదంబముల్
గుప్పినరీతి నిన్ను మదిఁ గోరితి నిప్పుడు జానకీపతీ॥

చ. పరమున కెవ్వఁడో ప్రభువు పంకజగర్భునిఁ గన్నవాని శ్రీ
నరహరిరూపమైన సురనాయకు దీనులఁ బోర్చువాని తా
నరమరలేక జీవులకు నందటికిఁ సమమైనవాని సు
స్థిరమతిఁ బూజసేయుదును నేమము జేకుర జానకీపతీ॥

చ. బలయుతులైన రాజులను భండనమందఁ దృణీకరించి భూ
వలయములోపలన్ సపరివారముగా బలశక్తియుక్తుఁడై
యిల నుతికెక్కి రాజ్యమును నేలుచునుండఁగఁ గార్తవీర్యునిఁ
జలమున వేయు బాహులను చయ్యన ద్రుంపవె జానకీపతీ॥

---

## వరహగిరి కొండ్రాజు

ఇతఁడు కణ్వశాఖీయుఁడు. అనఁగా ప్రథమశాఖా నియోగి బ్రాహ్మణుఁడు, భారద్వాజగోత్రజుఁడు. ఈతని తలిదండ్రుల నామములుగాని, కాలముగాని తెలియ కున్నవి. శతకము జగన్నాథస్వామికిఁ గృతియిచ్చుటను, కొన్నిమాండలికపదములను బట్టియుఁ గవి గంజాము విశాఖపురిమండలములవాఁడు కానోపును. ఇది భాస్కరశతకము ననుకరించి

నట్లు పెక్కు-పద్యములు చూపట్టుచున్నవి. కవి తాను రారా జార్చితుఁడ నని చెప్పుకొనినాఁడు. ఏ రారాజులో చెప్పలేదు.

శా. "భారద్వాజసగోత్రుఁడ" న్వాను మెలర్వం "గాణ్వశాఖీయుఁడన్"
రారాజార్చితుఁడ "న్వరాహగిరి కొండార్జి ప్రభానుండ" నీ
పేరన్ సత్కృతి గాఁగ నీశతకముం బ్రీతిఁ సమర్పించితిన్
ధీరవ్రాతము లెన్న దీనిఁ గొనుమా దేవా జగన్నాయకా! 90

కొన్ని పోలికలఁ జూపెదను.

మ. సకలామోదక దానధర్మకలనాసక్తిన్ యథాశక్తి న
ర్థిక నీఁజాలని లోభినానికడఁ బ్రీతి న్వత్తమున్నన్ నిర
ర్థక మెన్నన్ బనిలేదు గొప్పలయి పేత్రంబుల్ దగం గ్రుడ్డివా
నికి నెమ్మోమున నుండినట్టుల యగుం దేవా జగన్నాయకా! 11

మ. బలముం దేజము కీర్తి పౌరుషములుం బ్రాపించి యున్నట్టి స
త్కులమం దొక్కఁడు దుర్జయుండయినఁ దద్దోషంబునంజేసి త
త్కులమెల్లం జెడు నెట్లనన్ గురుకులక్షోభంబు సంధిల్లదే
తెలియన్మ్రానొక భార్తరాష్ట్రిబలనన్ దేవా జగన్నాయకా! 35

మ. తనకుం గీడు ఘటించుసట్టి పనికిం దా నెమ్మెయిం గాల యా
పనముంజేయుట మేలు దేవకినిఁ దుర్నింపం గంసుఁ డేతేర నే
ర్పున నక్కాలము ద్రోచికొనఁడే పూఁబోఁడి నత్యంత స
ద్వినయుం డవ్వసుదేపుఁ డూర్జితమునం దేవా జగన్నాయకా! 59

శా. అంతస్సార మెఱుంగలేక పయిపై హాసాదరాలోకనా
త్యంతోదార వచోవిలాసముల కాత్మంజిక్కి లుబ్ధాగ్రిణిం
భ్రాంతిం జూచిన బూరుగుం గడియు కీరంబుల్ వలెన్ యాచకుల్
చెంతం జేరిన నబ్బునయ్య ఫలముల్ దేవా జగన్నాయకా! 71

మ. అనయంబున్ గుటిలస్వభావులు ధనం బార్జించినం బూని త
ద్ధనమున్ సద్విజరక్షణార్థమున సంభావంబు గాదన్న మ

ర్వినియోగంబయి పోవు నెట్లనిన నుర్వి న్వేఁపమా నెంత బం
డినఁ గాకుల్ దినుఁ జిల్క కాని యెటనేన్ దేవా జగన్నాయకా!

శా. న్యాయాన్యాయ వివక్షలేక యతి నిద్రాహార యర్థప్రసం
గా యత్తుండయి సత్యశౌచరహితుఁడైనట్టి మూఢుండు రా
జై యున్నం ఫలియింప బా ధరణి షండాధీనమైనట్టి సు
స్త్రీయుంబోలె విషాదపాత్రమగుచుం దేవా జగన్నాయకా! 84

కవి క్రీ॥ శ॥ 1790 ప్రాంతములవాఁడు కానోపును. జగన్నాయక శతకము లింకను రెండు మూఁడు కనఁబడు చున్నవి.

---

## నృసింహకవి

ఇతఁడు కృష్ణ శతకమును రచియించెను. "కృష్ణా!" యనియే మకుటముతో 102 పద్యములను రచియించెను. ఇతఁడు భరద్వాజ గోత్రమువాఁడు. గంగమాంబ పుత్రుఁడు ఈ శతకమును వీధి బడులలో బాలురు బాలికలు పూర్వము తప్పక చదివెడివారు. భక్తిప్రతిపాదకమైనది. ఈ కవి క్రీ॥ శ॥ 1760 ప్రాంతములవాఁడు కావచ్చును.

క. పాణితలంబున వెన్నయు వేణీమూలంబునందు వెలయఁగ పించం
బాణీముత్యము ముక్కున బాలుఁడవై దాల్చి శేషశాయివి కృష్ణా॥ 16

క. దిక్కెవ్వరు ప్రహ్లాదుకు దిక్కెవ్వరు పాండు సుతుల దీనుల కెపుడున్
దిక్కెవ్వ రయ్యహల్యకు దిక్కెవ్వరు నీవు నాకు దిక్కవు కృష్ణా॥ 54

క. పసనాలుగు భువనంబుల కుదురుగ నీ కుక్షి నిల్పుకొని నేర్పరివై
విదితంబుగ నా దేవకి యుదరములో నెట్లు నొదిగి యుంటిని కృష్ణా॥

కొన్ని వ్యాకరణ దోషము లున్నను సులభమైన పద ములతో బాలురకు బాలికల కిది పఠనమునఁ జదువఁదగిన దని మనవా రెంచిరి.

క. నీవే తల్లివి దండ్రివి నీవే నా తోడు నీడ నీవే సఖుడౌ
నీవే గురుఁడవు దైవము నీవే నా పతియు గతియు నిజముగ కృష్ణా॥ 2

క. చిలుక నొక రమణి ముద్దుల చిలుకను శ్రీరామ యనుచు శ్రీపతి పేరం
బిలిచిన మోక్షము లిస్తివి అలరఁగ మిము దలఁచు జనుల కరుదా కృష్ణా॥

క. బల మెవ్వఁడు కరిఁ బ్రోవను బల మెవ్వఁడు పాండుసుతులభార్యనుఁ గావన్
బల మెవ్వఁడు సుగ్రీవుకు బల మెవ్వఁడు నీవు నాకు బలమా కృష్ణా! 65

క. అప్పా యిత్తువు దయతో నప్పాలను నతిరసంబు లనుభవశాలిన్
అప్పా ననుఁ గనుగొనవే యప్పా ననుఁబ్రోవు వేంకటప్పా కృష్ణా॥ 85

క. అష్టమి రోహిణి పొద్దున నష్టమ గర్భమునఁ బుట్టి యా దేవకికిం
దుష్టునిఁ గంసు వధింపవె సృష్టిపతిపాదనంబు సేయఁగ కృష్ణా॥ 11

కవి వివరములు శతకాంతమున నున్న యీ కింది పద్యమునఁ దెలియఁగలము.

క. భారద్వాజస గోత్రుఁడ గౌరవమున గంగమాంబ కరుణాసుతుఁడన్
వేమ వృసింహాహ్వయుఁడన్ శ్రీరమయుత ననుఁ గావు సృష్టివి కృష్ణా॥

పై పద్యములయందే గాక పెక్కు పద్యములలో "ఇస్తివి, జగన్నాథుకు, మదుగుకు, సారథైతివి, దోషకుఁ డను," మొదలగు వాడుక రూపములు, ప్రాసతప్పులును

గూడ (84 పద్యము) కలవు. "కనుచుండ" యనుటకు "కంటుండ" యని వాడెను.

---

# కొమరగిరి సంజీవకవి

ఈ శశాంకశేఖర శతకము పై కవి యాశుధారలో రెండు గడియలలో వ్రాసి ముగించెనఁట. ఈతఁ "డాశుకవి త్వతాండవోదంచితమండితార్భటి" నిది వ్రాసెనఁట! ఇతఁడు గణాధిపతి ప్రార్థనకుఁ బిమ్మట నవగ్రహములఁ గూడ స్తుతించెను. ముకుందమాలా శ్లోకముల భావభాషాంతరీకరణము లున్నవి. (8, 9) కవి నందవరీకుఁడు, ఆశ్వలాయనుఁడు శేషయ లచ్చమాంబల పుత్రుఁడు, వసిష్ఠ గోత్రుఁడు. ఈ శతకమునకు, హరిహరి సంవాద మను మాఱుపే రున్నదో — అది మఱియొక గ్రంథమో — దానినిఁగూడ రెండు గడియలలో వ్రాసెనఁట! శైలి చూపెదను. ఈ కవి క్రీ.శ. 1790 ప్రాంతములవాఁడు కావచ్చును.

## శశాంక శేఖర శతకము

ఉ. దేవ మహానుభావ భవదీయ శుభాంకిత దివ్యపాద సం
సేవన తావకీయ గుణచింతననామ సుధాసుపాన సం
భావన గల్గు నాకు నొక పాపము లేదని నిశ్చలోజ్వల
శ్రీవిభవంబుఁ గల్గునని చెప్పుఁగ నొప్పు శశాంక శేఖరా. 9

చ. అలసతనైన గోపమునైన వికారముతోడనైన నిన్
దలఁచినవారి కిష్టము లుదారత నిచ్చెదవందు రట్టి నీ
లలితపదాంబుజాతయుగళం బనయంబుఁ దలంచు నాకు ని
శ్చలమగు నీ ప్రసాదము నొసంగు టదెంత శశాంకశేఖరా. 19

చ. పండితరక్ష దుర్జనవిపక్ష భవన్నిగమాంత భాసురా
ఖండకథాకలాప గుణఖండము మామకశత్రికోటికిన్
గండము, మిత్రకోటికి నఖండతశేషురసార్ద్ర శర్కరీ
ఖండము, మద్రిపుప్రకరకంజ శశాంక శశాంకశేఖరా.

చ. లోకము లన్నియుఁ గెరలి లుంఠన సేయఁగఁ జక్క నిల్వ పూ
ర్ణాకరమైన నీదు ఘటనాఘటనార్థ సమర్థలీల వెన్
తాకి మదీయశాత్రవుల దండనసేయఁగ నన్ను సన్నుతా
స్తోకవిలాసు సేయఁగ విశుద్ధము కాదె శశాంకశేఖరా. 34

చ. కమలభవాండభాండమునఁ గల్గిన సర్వపురాణశాస్త్రసం
ఘమను మహాసుధానిధి వికాసమనోగుణ శేముషీ నగో
త్తమమునఁ ద్రచ్చి నీ విమల తత్వసుధారుచిఁ గాంచు నాకు చి
త్తము చిగురొత్తకున్నె విశదంబుగ నింక శశాంకశేఖరా. 41

---

## ఊన్నవ యోగానందుఁడు

ఈతఁడు గుంటూరు సమీపమున నున్న "ఊన్నవ" గ్రామవాస్థవ్యుఁడు. ఆ గ్రామమున నున్న రాజగోపాలస్వామిపై నొక శతకమును, పద్మినీపరిణయము మొదలగు కృతులను వ్రాసెను. ఈతఁ డాపస్తంబసూత్రుఁడు, గార్గ్యగోత్ర

జుఁడు, ఆఱువేల నియోగిబ్రాహ్మణుఁడు. ఈతని పద్మినీపరిణయ ప్రకాశకులు కవి వివరములు ప్రకటించిరఁట. ఈ కవి క్రీ॥శ॥ 1750 ప్రాంతములవాఁడని వినుచున్నాము. శతకాంతమున సభాపతి లక్షణములఁ గొన్ని పద్యములలో వివరించెను. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## రాజగోపాల శతకము

సీ. శ్రీకరనిలయమై చెన్నొంది యుష్మత్కృ
పామృతవృష్టిచే నంకురించి
సత్పద సందర్భ సరసవాఙ్మహనీయ
శాఖోపశాఖల ఛాయఁబరగి
పరమసుగంధ కృద్బహుమాన మంజరీ
ఫరిఫుల్లసుమములఁ బరిమళించి
యలరుచు నుండెడు నస్మన్మహాభాగ
ధేయసారస్వత దివిజతరువు

నందు సత్ఫల ముదయంబు నొందుకొఱకు
సముచితంబుగ సీసశతము రచింతు
సురుచిరాకార! ఉన్నవపురవిహార!
రాజగోపాల! రాధామనోజఖేల! 1

సీ. పాండవు ల్పంపిన పని కియ్యకొని పోయి
దూతకృత్యముచేయు కౌతుకంబు
విహితబాంధవులను విడిచి విదురునింట
విందారగించిన పొందికయును
గర్ణదుర్యోధనుల్ దుర్నీతులై పట్ట
విశ్వరూపముఁ జూపు విధ్రిమంబుఁ

జొల్కఁదనం బని జూడకఁ విజయుని
సారథి వైనట్టి పౌరుషంబు
ఘోటకాసురుఁ దునిమిన పాటవంబు
చెలఁగిచాటుదు నన్ను రక్షింపకున్న
సురుచిరాకార! ఉన్నవపురవిహార!
రాజగోపాల! రాధామనోజఖేల! 27


సీ. ముద్దులుగుల్కఁ నెమ్మోమున నిద్దపుఁదళ్కఁ
జెక్కులసొబగు నాసికమువెడఁద
కన్నులజిగినొప్ప కర్ణము లాజాను
దీర్ఘ బాహువులు విస్తీర్ణవక్ష
మును సోయగపు మేను తనుమధ్యమును చిన్న
బొజ్జయు ననుగాంతి పొడము తొడలు
చెలువంపు జంఘలు చిరుతపాదములును
గలిగి యొప్పులకుప్ప కరణిఁ దేజ
రిల్లు నినుఁ గన్నతల్లి నారీమతల్లి
దేవకీదేవి భాగ్యంబుఁ దెలియవశమె
సురుచిరాకార! వున్నవపురవిహార!
రాజగోపాల! రాధామనోజఖేల!

---

## కర్లపాలెము సింగనామాత్యుఁడు

---

ఈతఁడు గుంటూరు మండలము నందలి బాపట్ల తాలూకా కర్లపాలెము వాస్థవ్యుఁడు. ఆఱువేల నియోగి, ఆపస్తంబసూత్రుఁడు, హరితస గోత్రుఁడు. ఇతఁడు 145 సం॥ రముల క్రిత మనఁగా 1760 క్రీ॥ శ॥ ప్రాంతములఁ బుట్టెను. తరువాత నా గ్రామ కరణముగా నుండెను. ఈతని తండ్రి




* ఈ కథ వివరములు రాయబడినవాడు

చెరుకూరి వారి చేతి బుచ్చయ్యగారి వ్రాతలలో ఈ వంశ చరిత్ర కలదు. ఈ వంశ చరిత్ర వ్రాసిన బుచ్చయ్యగారు సంస్కృతాంధ్ర కవులలో ప్రముఖులు.

నర్సారావుపేటతాలూకా చిలకలూరిపేట సమీపస్థ మగు పసుమర్తిగ్రామ మీ కవి వంశీకులగారిమము. అప్ప టికి వీరి యింటిపేరు "భట్రాజువారు." ఈ కవి ముత్తాత కర్లపాలెము వచ్చి తన మేనత్త భర్త కరణీకమున కంగీక రించి నాఁటినుండి కర్లపాలెమువా రన్న యింటిపేరు నండెను. ఈతని గ్రంథరచనము క్రీ॥ శ॥ 1790 ప్రాంతమున నారం భమై యుండవచ్చును.

ఈ కవి తండ్రికిఁ బినతండ్రియు, సోమయాజియు నగు నారాయణ సోమయాజినిఁగూర్చి యొక కథ చెప్పుదురు. ఆతఁ డాశ్రమస్వీకారముఁ బొంది, కృష్ణామండలములోని గుడివాడ ప్రాంతమునఁ గల "వడాలి" దేవస్థానమును నిర్మించి, తదర్చనార్థము తన మహిమచేఁ గృష్ణానదియందు మునిఁగి, నిజాముద్దౌలానవాబుసభామధ్యమునఁ బ్రత్యక్షమై, యా నవాబును మెప్పించి, వడాలి గ్రామమును సర్వదుంబా లాగ్రహారముగ *ఫర్మానా గొన్న మహిమోన్నతుఁడు; శ్రీపరివ్రాజకాచార్యవర్యపురుషోత్తమానందావధూత యని పే రొందెను. అవసానదశయం దీయన కర్లపాలెమునకు రాఁగాఁ దన యాఁరసపుత్రుఁడు గ్రామాంతరమున నుంటచేఁ

---

* ఈ ఫర్మానా నకలును, నవధూతమహిమలును శివవేంకటకవులచే రచియింపఁబడి, వడాలి దేవస్థానము వారిచే క్రీ. శ. 1915 సంవ సేతు ముద్రాక్షర శాలయందు ముద్రింపించి ప్రచురింపఁబడిన "జగన్నాథీయ" మను గ్రంథమునఁ జూడ నగును.

దనకు సమాధిచేయుట మొదలగు స్మార్తకర్మల నీకవి జన
కునిఁ జేయుమనియు, "తిరిగి జన్మింపవలసియున్నది. వెంటనే
నీకుఁ గుమారునిగఁ బుట్టుదు" ననియుఁ జెప్పి, సిద్ధిఁ బొందె
నఁట. ఆ ప్రకారమే యీ కవి కనుజుఁడుగఁ బుట్టి, యుపన
యనానంతరమున మృతినొందెనఁట.

ఈతని సంతతి నా రిప్పటికిని కృష్ణా గుంటూరు మం
డలముల యందున్నారు, వీరిది పండితసంప్రదాయము. ఈ
కవి విష్ణుభక్తుఁడు. నరసింహ మంత్రోపాసకుఁడు. రేపల్లె
తాలూకా నిజాముపట్టణ సమీప మందున్న "అల్లూరి"
గ్రామమున వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి యీ
కవి యిష్టదైవము. ఈ కవి కొకసారి మతి చలింప నీ శతకము
తండ్రి చదువ నప్పటి నుండియు మతి కలిగెను. వీరి కుటుం
బమునఁ బుట్టు ప్రథమ శిశువున కా దేవుని పేరుఁ బెట్టి,
కులదేవతగాఁ బూజించుచున్నారు. ఇతఁడు సంస్కృతాంధ్ర
ములు వచ్చినవాఁడు. ఇతని మంత్రశాస్త్రజ్ఞానము 31, 32,
33 పద్యముల ద్యోతక మగుచున్నది. ఇతఁడు భక్తిజ్ఞాన
వైరాగ్యములు గలిగి సాంఖ్యయోగమునందుఁ బ్రవేశమున్న
బ్రహ్మవేత్త యని శతక పీఠికలో వ్రాసిరి. "ఈయన సత్యవా
క్యపరిపాలకుఁడు. వాల్మీకి రామాయణ పారాయణ మొనర్చు
వాఁడు" నని కూడ వ్రాయుచున్నారు. ఇందు కేశవ నామ

ముల కొకొక్క పద్యము వ్రాసెను. మైలి భక్తిరసముతో
గూడి శాస్త్రీయముగ నున్నది. కొన్ని పద్యములఁ జూపెదను.

### నరసింహ శతకము.

మ. అల నందవ్రజమందు గోపికలు నీ వత్యంత చోరుండ వం
చు లలిఁ జూగ్రత నుండ కన్మొఱఁగ నా చోద్యం బిదే చూమఁడో
లలనారత్నములార! వెన్న దిని నిర్లజ్జ్యంబుగా నేగెదన్
అలుగంబోలదు పట్టుఁడందువు నృసింహా! భక్తసంరక్షకా! ॥ 27

మ. ధరలో మర్కటవత్సభంగి నిను నే దానుండు నీ పాదపం
కరుహద్వంద్వము నెమ్మది న్నిలిపి యో కంజాక్ష! రక్షింపవే
శరణంబంచు నుతించు నాతని గృపన్ సత్యంబుగాఁ బోషితువో
హరి! యల్లూరిపురీవిహార! నరసింహా! భక్తసంరక్షకా! 50

మ. ధరలో కేశవ నామ సంస్మరణచే దారిద్ర్యముల్ వాసి సు
స్థిరలక్ష్మీవిభవాఢ్యుఁడై జనులలో శ్రేష్ఠుండునై తత్త్వమా
ర్గరహస్యంబు లశేషముల్ దెలిసి నీ కారుణ్యముం బొందు నో
హరి! అల్లూరిపురీవిహార! నరసింహా! భక్తసంరక్షకా! 64

---

## తిరుక్కడయూరి కృష్ణదాసు

ఈతఁడే రామదాసు చరిత్ర మను హరికథ వ్రాసిన కవి కావచ్చును. ఈతని వివరము లేవియుఁ దెలియవు. కాని క్రీ॥ శ॥ 1800 కుఁ బూర్వుఁడై యుండవచ్చును. కంచర్ల గోపన్న చరిత్రమును దేశములో నున్న వాడుక కథలనుఁబట్టి,

రామదాసువే కొన్ని కీర్తనలును, పలు గ్రంథముల యందలి శ్లోకములు, పద్యములును జేర్చి వ్రాసెను. ఈతండే వ్రాసిన కృష్ణ శతకి మొకటి చిక్కు-చున్నది. అందలి పద్యములు కొన్ని శైలికిం జూపుచున్నాను.

క. దివ్యాక్షి నొసంగి నరునకు
భవ్య భవద్విశ్వరూప పరిదర్శనమున్
సువ్యక్తం జూపినగతి
నవ్యవహితుండవయ్యుం జూపు మాకిటు కృష్ణా 27

క. సేవను భరతుండు సతతము
భావజ్ఞుండయ్యు శీలభావముం జెందెన్
త్రైవిధ దాసత్వంబున
నా వాయుజు మహిమం బొగడ నలవియె కృష్ణా! 54

క. ధన మదమున నిను మఱతును
ధనరహిత త్వ్యమున నిష్టదగ్ధమగు విర
క్తినిం బొంద దిందిర్యంబులు
తనుధర్మము దరుము గోపతనయా కృష్ణా॥ 82

క. నీ నామము భవహరణము
నీ నామము సర్వసౌఖ్యనిచయప్రదముఁ
నీ నామ మమృత తుల్యము
నీ నామము నే స్మరింతు నిత్యముఁ గృష్ణా॥ 98

క. విశ్వాత్ముండవు నీవందుకు
విశ్వాసము మీర నన్ను విశ్వాత్ముండవై
విశ్వమున బాధ లొందక
నీశ్వర కనిపెట్టి కావవే శ్రీకృష్ణా॥ 108

రామదాసు చరిత్రమునందుఁ గంచర్ల గోపన్న రచి
యించిన కీర్తనల నుదాహరించుటయే గాక యాతని దాశరథి
శతకము నుండి కూడఁ బద్యము లుదాహరించి యున్నాఁడు.
ఈ రామదాసు చరిత్రము రమారమి నూఱు సంవత్సరముల
నుండి వ్యాప్తిలో నున్నది, ఇందు దాశరథి శతకము నుండి
యే గాక మఱికొన్ని శతకములనుండి కూడఁ బద్యము లుదా
హరించెను. గోపన్న యనేక కావ్యములు వ్రాసితి నని చెప్పి
యున్నాఁడు. కాని నిక్కింది శతకము లొకవేళ గోపన్నవే
కొన్ని యై యుండవచ్చును. అట్లనుమానించుటకు వీలైన
శతకములఁ గొన్నిఁటి చూపెదను. ఇది కేవల మనుమానమే
కాని సిద్ధాంతము కాదు. (1) రంగశాయి శతకము.
(2) జానకీపతి శతకము. (3) మహీజాధిపా శతకము
(4) భావనారాయణ శతకము. (5) రామతారక శతకము.
(6) ఆర్తరక్షామణీ శతకము. (7) దాశరథీ శతకము.
(8) మానసబోధ శతకము. ఈ యెనిమిది శతకములలో నా
కెవ్వరు వ్రాసిరో తెలియదు. 1, 2, 5, శతకములు దొరకు
చున్నవి. 3, 4, 6, శతకములు దొరకవు. ఇదిగాక తాడే
పల్లి పానకాలరాయని మానసబోధ శతకము నుండి పద్యము
లుదాహరించెను. కావునఁ బై శతకము లితరులవి కూడ నై
యుండవచ్చును. దాశరథీ శతక ప్రశంస కంచర్ల గోపన్న
చరిత్రము నందును, మానసబోధ శతక ప్రశంస తాడేపల్లి
పానకాలరాయ చరిత్రము నందును, జానకీపతి శతక ప్రశంస

రామభద్రకవి చరిత్రమునను గననగును. దొఱకుచున్న తక్కిన శతకముల చరిత్రము కర్తలపేరు తెలియని శతకముల క్రిందఁ జూడనగును. 3, 4, 6, శతకములనుండి యొక్కొక్క పద్య ముదాహరించెదను. ఈ శతకము లెనిమిదియు రమారమి 100 సం॥ రములకుఁ బూర్వపు వని నిశ్చయించుకొనవచ్చును.

## (3) మహీజాధిప శతకము.

శా. ఏరా జాలమునేయఁగాఁ దలఁచినావేమో తలంపైనఁ గా
నీరా దీనులసేచ నీకు సరిగానే దోఁచెఁగాబోలు నె
న్నోరూపంబులఁ సేయు నీమహిమ లేనున్ విర్వి గా మున్నె వి
న్నారా తాతయగారిముద్ర యెటులైనం దప్పదన్నట్లుగా
రారా నా కభయప్రదాన మియరా రామా మహీజాధిపా॥

(పుట 63 రామదాసుచరిత్రము.)

## (4) భావనారాయణ శతకము.

మ. కరినేలింది హుళక్కి, దౌపదికిఁ గోకల్ మెచ్చి యిచ్చింది ద
బ్బర, కాకాసురునిం గటాక్షమునఁ జేపట్టిం దబద్ధం బహో
శరణన్నన్ బగవాని తమ్మునికి రాజ్యం బిచ్చుటల్ గల్ల, యి
త్తరి నన్నేలిన నిక్క మీ కథ లనంతా! భావనారాయణా!

(పుట 63. రా. చ.)

మ. అతికాఠిన్యుఁడ వీవు నిక్కముగ నత్యాపన్నుఁడ నైనను నీ
మతలో నించుక జాలిఁబుట్ట దిఁక నే నేదేవుఁ జింతింతు నే
గతి యేత్రోవఁ జరింతు నన్య మెఱుఁగన్ గాంక్షించి నీప్రాపుఁ జొ
చ్చితి నీచిత్తము నెట్లు వచ్చినసరే శ్రీభావనారాయణా!

(పుట 63. రా.చ.)

## (6) ఆర్తరక్షామణీ శతకము.

శా. బాలత్వంబునఁ గొన్ని నాళ్ళు పిదపన్ భామాకుచాలింగనా
లోలాభ్యున్నతిఁ గొన్ని నాళ్ళు మఱియిల్లున్ ముంగిటన్ గొన్ని నా
ళ్ళీలీలన్ విహరించితిన్ సుఖఫలంబిందేమియున్ లేదుగాఁ
జాలున్నీపదభక్తి చేసెదను రామా! యార్తరక్షామణీ।

(పుట 87. రా. చ.)

ఈ పై శతకము లన్నియుఁ గ్రీ॥ శ॥ 1800 లకుఁ బూర్వము పుట్టిన వనవచ్చును.

---

## కొండూరి వేంకటదాసు

ఇతఁడు భార్గవపురాణము, దీనచింతామణీశతకమును వ్రాసెను. "కృష్ణా! దీనచింతామణీ" యని మకుటము. ఇతఁడు భారద్వాజసగోత్రుఁడు, వైష్ణవుఁడు, రామానుజమ్మ, లక్ష్మణార్యుల తనయుఁడు. ఈతఁడు విశాఖపురిమండలస్థాంతేవాసి యనియు, నూఱు నూటయిరువది వత్సరములకుఁ బూర్వుఁడని కవివంశీకు లున్నా రని చెప్పఁగా వింటిని. ఇతని వివరములు భార్గవపురాణకృత్యాది నున్నవి. శైలికి రెండుపద్యములఁ బూపెదను.

మ. వసుధన్ శ్రావణకృష్ణపక్ష విలసద్వైధాత్రి తారాష్టమిన్
వసుదేవప్రభు దేవకీసతులకు న్వాద్యంబు లాస్యంబు గీ

తిసమేతంబుగ వేల్పు లచ్చరలు బ్రీతింజేయ జన్మించితీ
వసమానెంబుగ లోకరక్షణకు కృష్ణా! దీనచింతామణీ! 28

మ. మురళీరావముతో, లలాటవిలసన్మ్రక్తాకలాపంబుతో
నుషశార్దూలనఖాంకభూషణముతో నొప్పారుకర్ణద్వయీ
చరదంచన్మణికుండలద్వయముతో, సౌవర్ణచేలంబుతో
హరి నీ సేవ యొసంగుదానునికిఁ గృష్ణా! దీనచింతామణీ! 56

---

# కాసుల పురుషోత్తమకవి

ఇతఁడు వ్రాసినవి రెండుశతకములు దొఱకుచున్నవి.
(1) ఆంధ్రనాయకశతకము (2) హంసలదీవిగోపాలశతకము
(3) మానసబోధశతకము (4) భక్తకల్పద్రుమశతకము నను
నవి వ్రాసెను. కడపటి రెండు శతకములు నిప్పుడు దొఱకవు.
ఈతఁడు వ్రాసిన శతకములలో నాంధ్రనాయకశతకము
కడపటిది. అందుఁ దా నదివఱకు వ్రాసిన శతకముల పేళ్ళ
న్నియుఁ జెప్పెను. ఆంధ్రనాయకశతకము చల్లపల్లి ప్రాంత
ములయందుఁ గృష్ణాతీరము నం దున్న శ్రీకాకుళము నంబలి
కాకుళేశ్వరుఁ డను నాంధ్రివల్లభుని సంబోధించి చెప్పినది.
ఈ శ్రీకాకుళమునుఁ గూర్చియు, ఈ కవి హంసలదీవిగోపాల
శతకమునుఁ గూర్చియు నే నొకసారి యాంధ్రపత్రికలో వ్రాసి
యుంటిని.

"ఇది యొక యద్భుతశతకము. వ్రాసిన కవి కాసుల పురుషోత్తముఁడు. ఇతఁడు భట్రాజు. ఇది శ్రీకాకుళమునం దున్న యాంధ్రనాయకుఁడగు నాంధ్రవిష్ణువు పై వ్రాసినది. కావున ముందు మనమీ శ్రీకాకుళము, ఆంధ్రవిష్ణువులచరిత్రములఁ గూర్చి విచారణ మొనరించుకొందము.

## శ్రీకాకుళము

ఈ పేరున గంజాముమండలమున నొకపట్టణ మున్నది. కాని మన ప్రస్తుత శ్రీకాళము మదికాదు. ఇది కృష్ణామండలమునం దున్నది. బందరుతాలూకా యవనిగడ్డకుఁ జేరువను చల్లపల్లిజమీందారీలో నున్నది. ఇం దొకకాలమున వైష్ణవ గురువులు వచ్చి నివసించినట్లు శ్రీపరవస్తు గోవిందరామా నుజదేశికులవారి శిష్యుఁడును, ముక్తవరాన్వయమువాఁడును, ముక్తామణీనాథపుత్రుఁడును, నగు పరవస్తుకవి తన యుత్తారక పంచకాభ్యుదయ మను గ్రంథమునం దీ క్రిందివిధముగ వ్రాసి యున్నాఁడు.

"వచ్చి సదాంధ్రినాయకునివాసమునైన శ్రీకాకుళంబునన్
మచ్చిక వైష్ణవోత్తము లమానితవైభవ మెప్ప సన్నుతుల్
మెచ్చుఁగ సేయ నాహరిని మేల్మిఁ బ్రదక్షిణపూర్వకంబుగా
వచ్చిన (?) భక్తి మ్రొక్కి మదికింపగు వేడ్కలనుండి వెండియున్"

శ్రీకాకుళమునందలి యాంధ్రవిష్ణువునే దర్శించి శ్రీకృష్ణదేవరాయఁడు తన యాముక్తమాల్యద వ్రాయుఁ

దొడంగెను. "నేను తెలుఁగువల్లభుండ!" నని ద్రైవ మ్రొత నికిఁ జెప్పినట్లు వ్రాసిన దీ శ్రీకాకుళము నందలి యాంధ్ర విష్ణువును గూర్చియే! ఏమనఁగా? "మున్నె కళింగ దేశ విజగీ షామనీషఁ డండెత్తిపోయి, విజయవాటిం గొన్ని వాసరంబు లుండి శ్రీకాకుళనికేతనుండగు నాంధ్రమధుమథను సేవింపఁ బోయి" యనుటవలన నీ శ్రీకాకుళము కృష్ణామండలములో నిదే. (ఇది శా॥ శ॥ 1440 సం॥ రమున నైయుండునని శ్రీ కె. వి. లక్ష్మణరావుపంతులుగారు పరిషత్పత్రిక 7-316 లోఁ జర్చించియుండిరి.)

ఈ శ్రీకాకుళమును గూర్చి యిటీవలివగు పై రెండు వైష్ణవగ్రంథములే కాక యచ్చటి తిరుణాళ్ళను గూర్చి క్రీడాభిరామములోఁ గూడ వర్ణన లున్నవి.

గీ. దవనపున్నమఁ గాకుళాధ్యక్షుఁడైన
తెలుఁగురాయఁడు దేవతాధీశ్వరుండు
భువనహితముగ నుత్సవం బవధరింప
నందుఁ బోయితి మీ పోయినట్టి యేఁడు. 204

గీ, కారవల్లిమతల్లికాకల్పవల్లి
కడుపునిండారఁ గాంచిన కొడుకుఁ గుట్టి
జారచోరమహాధూర్త చక్రవర్తి
దేవ వేశ్యాభుజంగుఁడు తెలుఁగుభర్త. 365

ఇట్లే 207, 208, 209, 210, 211, 212 పద్యములలోఁ తిరునాళ్ళలోని యసభ్యవిషయములఁ గూడ వర్ణించి యుండెను. ఈ క్రీడాభిరామము వినుకొండ వల్లభరాయ

కృతము. ఈతనికాలము క్రీ॥ శ॥ 1420 యని చరిత్రజ్ఞులు నిర్ణయించియున్నాను. కావున నుత్తారకపంచకాభ్యుదయ కావ్యమును బట్టి కాలనిర్ణయము కాకయున్నను క్రీ॥ శ॥ 1420 నాఁటికి దిరునాళ్ళను, శా॥ శ॥ 1440 (క్రీ॥ శ॥ 1519) శ్రీకృష్ణదేవరాయని శ్రీకాకుళశాసనము ప్రకారము 16 వ శతాబ్దాదికి నీ యాంధ్రనాయకుఁడు మిక్కిలి శక్తిత్వోఁ బూజల నొందుచున్నట్లు తెలియుచున్నది. చక్రవర్తి యైన రాయ లీమాఱుమూలపరిదేశమునకుఁ వచ్చి యీదేవున కైదూండ్లు దానముచేయుట కీ తెలుఁగునాయకుని ప్రఖ్యాతి యూహింపవలసినదే కాని వర్ణింప నలవికానిది కదా! కాని యీ యాంధ్రనాయకశతకము వ్రాయునప్పటి కీ దేవాలయ మేకారణముననో శైథిల్యమునొంది, పూజలు, తిరునాళ్ళను లేక యున్నట్లు కనఁబడుచున్నది. (చూడుము 10, 11, 12, 15 పద్యములు) ఇవి చూచియే కాబోలు ప్రభుత్వమువారి ప్రాచ్యలిఖితాగారవివరణపట్టికయం దీవిధముగ వ్రాసియున్నారు.

"కృష్ణాతీరమందలి శ్రీకాకుళపుణ్యక్షేత్రమందు వెలయు నాంధ్రనాయకస్వామి దేవయతనాదులు శిథిలములై యుత్సవాదులు తగ్గియుండుకాలమునఁ గాసుల పురుషోత్తమకవి నిందాస్తుతితో "చిత్రచిత్రప్రభావ! దాక్షిణ్యభావ! హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!" యను మకుటముఁగూర్చి యీ సీసపద్య శతకమును రచియించెను. అతని కులగోత్రాదిక మెఱుఁగఁబడదు."

అని వ్రాసియున్నారు. కాని శతకమునందు కవి తన కులమును గ్రంథమధ్యమున వివరించియున్నాఁడు. "ఇట్టి నీ సంప్రదాయంబు గుట్టుబెట్టి రట్టుసేయుము గనుము నాబట్టు తనము చిత్ర॥ 42". ఇతఁడు బట్టువంశమువాఁ డని పలువు రెఱుఁగుదురు. 10 వ సంవత్సరాదిసంచికలో నొక రీతఁడు బట్టుపల్లె కాపురస్థుఁడని వ్రాసియున్నారు. ఈతని సంతతి వార లిప్పుడు కృష్ణామండలమున నివసించియున్నారు.

మనము ముందు విచారింపఁదగిన దా దేవాలయమున కుత్సవాదులు మానినప్పు డీ శతకము వ్రాయఁబడినట్లుండు టయు, కవి 150 వత్సరములకం టెఁ బూర్వుఁడు కా వీలులే నట్లు తెలియుచున్నందునను శ్రీకాకుళము తిరునాళ్లు మాను టకుఁ గారణములఁ గాని, శ్రీకాకుళము నందలి యాంధ్ర విష్ణువు దేవాలయప్రస్తుతస్థితిగాని మన మెఱుఁగవలెను. బందరు తాలూకావా రెవ్వరైన విచారించి వ్రాయుదు రని నమ్మచున్నాను.

## ఆంధ్రవిష్ణువు.

(1) అనంతామాత్యుఁడు తన భోజరాజీయమునందుఁ దన తండ్రియైన తిక్కన యీ దేవుని సేవించినట్లు వ్రాసి యుండెను.

సీ. విలసితం బగు కృష్ణవేణీ మహాపహా
రిణి భీమక్షి నా ధరిత్రియందుఁ

దనరు నదీత్రయాంతర్వేది యగుపావ
నక్షేత్రమున శోభనముల క్కెల్ల
ధరనివాసం బగు పెరుమగూరిపురంబు
నందు విద్వజ్జనానంద మైన
జీవనస్థితిచేతఁ జెన్నొంది వంశక
ర్తృత్వసంపత్తిఁ బ్రిభుత్వ మొంది

గీ. నెమ్మిఁ బ్రత్యక్షపరమపద మ్మనంగ
నొప్పు శ్రీకాకుళంబున కొడయఁడైన
యాంధ్రివల్లభహరిసేవ నలరుచుండుఁ
బెక్కుభంగుల ముమ్మడి తిక్కవిభుఁడు.

(2) శ్రీనాథుఁడు వల్లభాభ్యుదయ మను గ్రంథము వ్రాసి శ్రీకాకుళము నందలి యాంధ్రవల్లభునకుఁ గృతియిచ్చె ననియు నందుఁ దిరునాళ్ళలో జరుగు నసభ్యములు క్రీడాభిరామముకంటెఁ బచ్చిగ నున్న వనిఁయు శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు క్రీడాభిరామము పీఠికలో వ్రాయునున్నారు.

(3) ఆంధ్రవల్లభుఁడు దక్షిణమున కాంచీనగరాధీశ్వరుఁడుగానుండిన సంపరాయని (శంభురాయని) కుమారుఁడైన తెలుఁగురాయఁ డనియు, నతని శ్రీనాథుఁడు దర్శించె ననియు, కవులచరిత్రము నూతనముద్రణము 489 పుటలో శ్రీ వీరేశలింగముపంతులుగారు వ్రాయుచున్నారు. ఆంధ్రవల్లభుని తెలుఁగురాయఁ డని యర్థముచేయుటయందలి శ్రీవీరేశలింగముపంతులుగారి యభిప్రాయము తప్పని తోఁచుచున్నది.

(4) బ్రహ్మాండపురాణమునందు "ఆంధ్రవిష్ణుస్సుర
యుతోదనుజేన నిశుంభనా" యనియు.

(5) "ఆంధ్రనాథోమహావిష్ణు ర్నిశంభు దనుజాపహా
పురాస్వాయంభువమనోః కాలే కలియుగే పూరిః
కాకులే రాజవర్యస్య సుచంద్రస్య తనూభవః
అభవ త్సర్వదేవైశ్చ వేష్టితో లోకపూజితః॥"

అను నాంధ్రకౌముదివాక్యముల ననుసరించి శ్రీ చిలు
కూరి వీరభద్రరావుపంతులుగా రాంధ్రులచరిత్రము పూర్వ
యుగము ప్రథమముద్రణము 28 వ పుటలో నొకరాజు
నొనర్చి, బ్రహ్మాండ పురాణము క్రీ॥ శ॥ 11-వ శతాబ్దములో
వ్రాసి రను వాదమును బలపఱచిరి.

కవి కైవమును "నేటిదా నీ ప్రతిష్ఠ వర్ణించిచూడ" అని 15 వ పద్యమునఁ జెప్పిన వాక్యముచే నింక నీ ప్రశంస విడిచి శ్రీకాకుళమును, ఆంధ్రవిష్ణువును జాల ప్రాచీనము లని పై వివరములవలన స్థాపితమైనదని మాత్రము చెప్పి యింక శతకవివరములకు వచ్చెదను.

శతకకర్తృత్వము తెలియుచున్నది. కాలము 150 సంవత్సరముల కీవలవాఁడు. కవికులము బట్టురాజు లను వంది కులము. ఈ వివరములు సుస్పష్ట మగుటఁ జర్చతో నిమి త్తము లేదు.

ఈ శతకమునందు మొదటి తొమ్మిది పద్యములు కేవలస్తుతి మాత్రములు. పదనపద్యమునుండి శ్రీహరిదేవాలయమునం దుత్సవాదులు లేవని, 16 వ పద్యమువఱకుఁ జెప్పెను. 17 వ పద్యము నుండి నిందాస్తుతి యారంభము.

"క్రమొక్కఁగదగునె ముందొక్క పువ్వునకుఁ దాఁ
గక్కసించిన యాలి కక్కజముగ, 117

నాటించఁగలవొ సన్నకసన్న నె వనంబు
పెట్టుక్రమా న్నెకలించి పెరటిలోన." 18

అని పారిజాతాపహరణకథను, భాగవతకృష్ణలీలను వర్ణించి గేలిసేయును. నిందాస్తుతి కింత యమ్మహత్తరచనము మఱి చూచుట దుర్లభము. తిట్టులాగున కనఁబడి తిట్టు కాక పోవుటలోనీ కవి నేర్పు మిక్కిలి మెచ్చఁదగియున్నది. అవతారచర్యల భూషింపఁదగినవి దూషించినట్లు కనఁబడఁజేయునట్టి యీతని నేర్పు భక్తిచేఁ గలిగిన రసగుళికలవలె నుండి ద్రాక్షగుళుచ్ఛములవలె నంటిన వెంటనే రస మనుభవింపఁదగి యున్నవి. పండితపామరజనవేద్యమై, బట్టుకవిత్వమున కుండు ప్రత్యేకత సుస్పష్టముగఁ గానఁబడుచు, జాతీయోక్తులతోనిండి యుండును. పద్యము ధార, వాక్యక్రమము, భావము, మృదుమధురముగనుండి యీంధ్రనాయకశతక మని సార్థకనామ మగుచున్నది.

(1) ఉచ్చనీచంబు లెఱుఁగక యిచ్చఁజేయు
చేష్టలివి భక్తహితమతిఁజేసితండ్రు ॥చిన్న॥ 21

ఇది యెంత తిట్టువలెఁ గనఁబడుచున్నది.

(2) నాండ్రిబిడ్డలు దెచ్చు ప్రఖ్యాతిగాని
మొదటినుండియు నీవు దామోదరుండవె! 26

ఇది యెంత మనోహరముగ నున్నది.

(3) తెలియ నవ్యక్తుఁడవుగావు తెలిసికొన్న
నిట్టివాఁడని తెలియలే దెవ్వరికిని 27

ఇదెంత సత్యమున్న వేదాంత వాక్యము.

(4) ఒఱిరికంటె గుణాధికు లొకరు మీరు
ఇంతచక్కన దెలిసె మీ యింటి వరుస" 28

(5) సకలంబు నీవయై యొక మట్టియాకుపై
నిచ్చఁబరుండు నాఁ డెంతగలవొ?

* * * *

పరువు గలవాఁడవేని పొ॥బల్కులందుఁ
దెలియ వరిముక్కుములంత గలవొ లేవొ॥చి॥ 29

ఇట్టి హృదయ ముప్పొంగఁజేయు పద్యములు – గుణ మునే దోషముగాఁ జేసి చూపు వాక్యములు – పరమవేదాం తరహస్యములఁ బరిహాసమొనరించి మన బుఱ్ఱలకుఁ బని గల్పించు మాటలు – పెక్కులుండి కని ధన్యుఁడని మనకుఁ దట్టుచుండును. కవిశతకమంతయుఁజూపుచు నిట్లుపోవలసినదే.

"కీర్తి నిందగ వర్ణించి గేలి పరుతు (16)" నన్న యీతని వాక్యము నతి నిపుణముగ నెగ్గించుకొనెను.

26 పద్యము నారాయణశతకము నందలి ''ధరసింహా సనమై'' యను పద్యచ్ఛాయ కలది.

37 ''మానసబోధ శతక'' పద్యమున కనుకరణము.

38 దశావతారవర్ణనము.

65 పద్యమునుండి రామావతారవర్ణన మారంభించి 87 వఱకు సాగించెను. తక్కినవి కృష్ణావతార పరముగ వాసెను.

83 బలరామావతారము 84 త్రిపురసంహారము 85 కల్క్యవతారము 91 కొన్ని యవతారములు 93 కృష్ణపర ముగ నాతని బంధుగుల మిత్రుల దూషించి శ్రీకాకుళమున తన మందిరమునే యుండు మని మందలింపు.

96 పద్యమునుండి స్తుతి తిరిగి యారంభించెను.

99 వ పద్యము ''అలవైకుంఠపురంబులో నగరిలో'' నను పోతన్నగారిపద్యమున కనుకరణము వినుఁడు.

సీ. కోరికలీను వైకుంఠంబులోని లో
నగరిలో నామూకు నవ్యదివ్య
సౌధంబుదాపలి సరసమందార వ
నాంతరామృత సరఃపాంతచంద్ర
కాంతోపలోత్పల కల్పితపర్యంత
సకల సౌభాగ్యలక్షణ నివాస
లక్ష్మీమనోజ్ఞ విలాసవశీకృత
సంభోగసామ్రాజ్య సంతతాభి

గీ. రామమూర్తికి వాంఛేతర ప్రపంచ
మేమిగావలె లీలార్థ మింతెకాని
చిత్రచిత్రప్రభావ దాక్షిణ్యభావ
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ. 39

సీ. కావ్యదోషము లెఱుంగని మత్కవిత్వంబు
విద్వన్నుతంబు గావించినావు
బహిరంతరింద్రియ పరిశుద్ధిలేని నా
తలఁపులోపలవచ్చి నిలచినావు
పుణ్యకర్మ మొకింత పూనిసేయని నన్నుఁ
బెద్దలచేత మెప్పించినావు
పురుషప్రయత్నంబు గుఱుతెఱుంగని నన్ను
భుక్తి గలుగఁజేసి పోషించినావు

గీ. పతితుఁ జేపట్టినావు చేపట్టినావె?
యన్యగతిఁ బోవనీయకు మార్తరక్ష॥చిత్ర॥ 105

అను పద్యమువలనఁ గవి భుక్తికి కలవాఁడని, సంతృప్తుఁడని, భక్తుఁ డని తెలియుచున్నది.

107 వ పద్యము "అరయఁ శంతనుపుత్రుప్తె" యను దేవకీనందనశతక పద్యమువంటిది.

108 పద్యములో కవి యితరకృతులు కవినామమును గనఁబడుచున్నవి.

(1) "మనసా హరిపాదము లాశ్రయింపుమా" అను మకుటము గల శతక మొకటి వ్రాసితి నని, (2) "రామా భక్తకల్పద్రుమా!" అని యొక శతకమును (3) "హంసలదీవి గోపాలశతక మలరులదండ నా గోపాలున కర్పించితి" నని

వీనికి బిమ్మట నీ యాంధ్రనాయకశతకము వ్రాసితి నని కవి వ్రాయుచున్నాఁడు.

ఇందలి మానసబోధశతకము కనఁబడదు, కాని ప్రస్తుత మున్నది తాడేపల్లి పానకాలరాయకృత మని ప్రకటన మందు చున్నది. ఈ పురుషోత్తమకవిది కనఁబడదు. కావున నీ క్రింది సందేహములు కలుగుచున్నవి.

(1) పానకాలరాయకవి వ్రాసిన చిత్తబోధశతక మింకొకటి యుండుటను, అతని వితర శతకములు రెండు మూఁడింత ప్రౌఢములుగ లేకపోవుటను ప్రస్తుతము మన కున్న మానసబోధశతకము పురుషోత్తమకవిదా? పానకాల రాయఁడు ప్రాచీనుఁడు కాఁడని చెప్పఁ బీలున్నది కాని వీ రిర్వురను సమకాలికులో, ప్రాచీనార్వాచీను లెవ్వరో యింతవఱకుఁ దెలియలేదు. కావున నొకరి మకుటము నింకొ కరు తీసికొని వేర్వేఱుగా శతకములు వ్రాయఁ బురుషోత్తమ కవిది కనఁబడుటలేదా?

మానసబోధశతకమందలి "తిరుపతిలోఁ బ్రభాతవిధిఁ దీరిచి" అనుపద్యమున కచ్చముగ నకలుగ "అప్పనంబులు గొను నఖిలది క్ష్మండలేశ్వరులచే వేంకటాచలనివాసుఁడు" అను 37 వ పద్యము 'ఆంధ్రనాయకశతకము'నఁ గనఁబడుచున్న దిందువలన నీ యిర్వ్వురుకవులలో నొక్క రింకొకరి గ్రంథ ముఁ జూచియుండితీరవలెను. అందు పురుషోత్తముఁడు

మిక్కిలి ప్రౌఢకవి యగుటను, పానకాలరాయని రుక్మిణీపతి, పార్థసారథిశతకము లంతప్రౌఢము కాని వని నాకుఁ దోఁచి నందునను, నేను పురుషోత్తముఁడే ముందు వ్రాసినకవి యని యభిప్రాయపడుచున్నాను. సత్యము కాక పోవచ్చును. భావి పరిశోధకులు దొంగను బట్టుకొందురుగాక!

(2) రెండవశతక మగు భక్తకల్పద్రుమశతకము చిక్కుటలేదు.

(3) హంసలదీవిగోపాలశతకము కొన్నిపద్యములు మాత్రము లోటుగాఁ జిక్కుచున్నది. సంపూర్ణప్రతి చల్లపల్లి ప్రాంతములఁ జిక్కునని వినుచున్నాను. ఉదాహరణమున కొకపద్యము చూపెదను. గోపాలశతక మాంధ్రనాయక శతకకీర్తి నభివృద్ధి చేయు మనోహరశతక మని ప్రస్తుతము చెప్పినఁ జాలును.

శైలికిఁ బద్యములు:—

(1) హంసలదీవి గోపాలశతకము.

సీ. స్తనవిషమద్గంబుఁ దాగించు పాతకి
పూతకి కమృతంబు పోసఁగ నిచ్చె
హింసింప కంసుఁ డూహింప రప్పించిన
వానికి వైకుంఠ వాస మొసఁగె
దుర్భాషలాడిన దుష్టాత్మ శిశుపాలు
నంత తనయుండె వైక్యంబు జేసె

వీనుల తనకథల్ వినని ఘంటాకర్ణు
నెలమి కైవల్య నిశ్చలునిఁ జేసె
గీ. రిపులఁ బ్రోచినదే వింత శిక్షులకెంతో?
భావజవిలాస! హంసలదీవివాస
లలిత కృపాబ్ధిసంగమస్థలవిహార!
పరమకరుణాస్వభావ! గోపాలదేవ॥

ఈ శతకమకుటము నందలి కవిభావము చదువరులు శ్రద్ధతో గమనించెదరుగాక!

## (2) ఆంధ్రనాయక శతకము

సీ. జీవిని జీవి భక్షింపఁ జేసితి వింతె
కొని పెట్టినావె చేతనుల కెల్లఁ
జేసినంత భుజింపఁ జేసినా వింతె కా
కెక్కఁ వలెవ్వరి కిచ్చినావు
కర్మసూత్రంబునఁ గట్టి త్రిప్పెదవుగా
కిచ్చనొక్కనిఁ బోవ నిచ్చినావె?
వెసఁ బృథక్ప్రకృతుల వేఱు పెట్టితివిగా
కందటి కైకమత్య మిడినావె
గీ. తెలిసె నీ రక్షకత్వంబు దేవదేవ!
వేఱె గతిలేక నిన్ను సేవింపవలసె
చిత్రచిత్రవిభావ! దాక్షిణ్యభావ!
హతవినుతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!

[ఆంధ్రపతిక దుర్మతి పుష్య బ ఠ శని]

దానిపై "చిరువోలు కుటుంబరావుగారు" కిష్టపడి పర్యవేక్షించి హంసలదీవిగోపాలశతకమును గవి స్వగ్రామ

మగు పెదప్రోలునుండి కవి వంశీకులాకడ సంపాదించి ముద్రించి యొక్కప్రతిని నా కంపిరి. కవి వివరములు మఱికొన్ని తెలిసినవి.

ఈ క్రింది పద్యమున "కాసుల పురుషోత్తమకవి" కాశ్యపగోత్రుఁడనియు, అప్పలరాజు రమణాంబల పుత్రుఁడనియు, అద్దంకి తిరుమలాచార్యశిష్యుఁడైన వైష్ణవుఁడనియుఁ దెలియుచున్నది.

సీ. కాశ్యపగోత్రుఁడ, కాసులవంశచం
ద్రముఁడ నప్పలరాజ రమణాంబ
కూర్మితనూజుండ గురువులౌ నద్దంకి
తిరుమలాచార్య శ్రీచరణపద్మ
భవ్యతీర్థమరంద పాన ద్విరేఫాయ
మానసమానసుఁడను మాన్యహితుఁడ
పురుషోత్తమాఖ్యుండ పూల్దండవలె నీకు
శతకంబుఁ గూర్చితి శాశ్వతముగఁ

తే. గీ. జిత్తగింపుము మీ పాదసేవకుఁడను
భావజవిలాన! హంసలదీవివాస!
లలితకృష్ణాబ్ధిసంగమస్థలవిహార!
పరమకరుణాస్వభావ! గోపాలదేవ!

ఈ కవి "దేవరకోటజమీ ప్రభువులలో విశేషకీర్తి నార్జించినట్టియు, క్రీ.శ. 1798 లో మదార్సు గవర్నరు ఇ కొన్నిలువారివలన పరిపాలనార్హ మైనట్లు ప్రకటింపఁబడినట్టియు శ్రీమంతురాజా అంకినీడుబహద్దర్ (1)వారి ఆస్థానకవు లని కవివంశీకులును, ఇచ్చటి వృద్ధులును చెప్పెదరు. శ్రీకాకుళాంధ్రినాయకునిదేవాలయము, నదీపాతముకాఁగా నైన వివరించిన ప్రభువే తిరిగి కట్టించినారు. అప్పటినుండియు ఆలయపరిపాలన నారివంశీకులకే చెందియున్నది."

అని శ్రీకుటుంబరావుగారు వ్రాసి కవివంశవృక్షమును, కవిపోషకప్రభువులవంశవృక్షము నీక్రిందివిధముగఁ దెలియఁజేసి యున్నారు.

(1) కవివంశవృక్షము.

కాసుల అప్పలరాజు

|

పురుషోత్తమకవి (ఆంధ్రనాయక శతకము గ్రంథకర్త.)

|

అచ్యుతరాజు.

|

చంచంరాజు.

|

| | | | |
|---|---|---|---|
| శేషంరాజు. | అచ్యుతరాజు. | పురుషోత్తంరాజు. | రాఘవరాజు. |

కవిపోషకప్రభువులగు చల్లపల్లి జమీందారుల వంశవృక్షము

శ్రీరాజా కోదండరామన్న దేశాహి (1791 మరణం)

|

శ్రీరాజా వెంకట్రామన్న బహద్దర్ దేశాహి (1792 మరణం)

|

శ్రీమంతురాజా అంకినీడు బహద్దర్ I (1791 పట్టాభిషేకము) (కవిపోషకులు)

|

" దుర్గా ప్రసాదరాయుడు బహద్దర్ (1838 మరణం)

|

" అంకినీడు బహద్దర్ II

|

" మల్లికార్జున ప్రసాదరాయుడుబహద్దర్ (1890 పట్టాభిషేకము.)

|

" అంకినీడు ప్రసాద బహద్దర్ III బి. ఏ. (17-12-21 పట్టాభిషేకము.) (ప్రకృత్ప్రభువు.)

కవివంశమునకుఁ బూర్వావివరములు తెలియలేదుగాని, తరువాత వివరములు తెలిసినవి. పోషకప్రభువులు వంశవృక్షము కూడ వారు రాజ్యమునకు వచ్చిన సంవత్సరములతో వివరించిరి. ఇందు వలనఁ గవికాలము సుస్పష్టముగఁ దేలుచున్నదని చెప్పవచ్చును.

ఆంధ్రనాయకశతకమునందు 12 వ పద్యము లో "వైఖానసోక్తికి వంచనరాకుండ నెఱులు చూపినమాట నిజమయేని" అను వాక్యమున కొక కథ చెప్పుచున్నారు.

ఈ దేవాలయపుఁ బూజారి యగు వైఖానసుఁడు ప్రతిదిన మా శ్రీకాకుళప్రభునకు దేవుని నిర్మాల్యము (సుగంధపుష్పమాలికలు) దేవునికిఁ దీసిన పిమ్మట భక్తుఁడగు రాజున కిచ్చుట యచ్చట వాడుకగ నుండెను. వైఖానసుఁడు ప్రతిదిన మట్లు తీసికొనిపోవుచుండెను. అతఁడు వేశ్యాప్రియుఁడగుటచే నొకనాఁడా దండలతో వేశ్యయింటికిఁ బోయి దాని మెడ నాహారము లుంచి, దానితోనుండి, యా దండలు మఱలఁ దీసి యవి తీసికొనిపోయి రాజున కిచ్చెను. రాజు భార్య యా దండల భర్తచే నందుకొనువేళఁ దెల్లనిపూలపై నొక తలవెండ్రుక కనఁబడ "నాథా! ఇది యేమి? వైఖానసుఁడు మోస మొనరించెను. ఎవ్వరో నరులు ధరించిన హారముల మన కిచ్చె"నని యా దండలఁ గ్రిందఁ బారవైచెను. అప్పుడు రాజు క్రోఁకఁ దొక్కిన తాఁచువలె లేచి వైఖానసుని

రప్పించి "యేమిరా! పొగరుబోతా! నసులు ధరించి విడిచిన మాలలఁ దెచ్చి మా కిచ్చితివి?" అని యడిగెను. వాఁడును విస్మయము నొంది, యేమి చెప్పుటకును నోరాడక వేశ్యకు ధరింపఁజేసినది జ్ఞప్తికి వచ్చి, యొడలు నీరు గ్రమ్మ "మహా ప్రభూ!" అని నాల్క తడఁబడ వణఁకుచుండెను. "ఏమి?" అని రాజు గద్దించెను. వేశ్యకు ధరింపఁజేసితి నని చెప్పిన పూజరిఫుట్టి కోటగుమ్మమునఁ గట్టుచుఁగు. ఏమైన సరియే! యని "దేవా! దేవరవారితో నేమి మనవి చేయను? కేశవు నకుఁ గేశము లున్నవి." యని బొంకెను. రా జేది చూత మని కొందఱు వెంటరా గుడి కేగి తలుపులు తీయఁంచెను. వైఖానసుఁడు వేశ్యాలోలుఁడైనను భక్తుఁడు. అందువలన విష్ణువిగ్రహము "నెఱికురుల క్రొమ్మడి" దాల్చియుండెను. రా జది చూచి సమాధానపడి వెడలిపోయెను. భక్తుఁడు "బ్రతుకు జీవ్రుఁడా" యని స్వామి సత్యంతభక్తితో సేవించు చుండెను. ఇది యొక కథ! ఈ వాడుకలో నున్న కథ మన కవి సత్య మని నమ్మియే దేవునిఁ బలుకరించు చున్నాఁడు.

సీ. ధర నూటయెనిమిది తిరుపతులందు శ్రీ
కాకుళం బరయ ఖ్యాతియేని
ఆంధ్రనాయకుఁడవం చఖిలదేశంబుల
నిన్నుఁ గీర్తింతురే నిజమయేని
వైఖానసోక్తికి వంచన రాకుండ
నెఱులు జూపిన మాట నిజమయేని

వైకుంఠుఁడవు స్వయంవ్యక్తి గా నర్చావ
తార మొందితి వంద్రు తథ్యమేని

గీ. వివిధపూజోత్సవములు నిర్విఘ్నములుగఁ
జేసికొనకున్న నీకుఁ బ్రసిద్ధికలదె
చిత్రచిత్ర పరిభావ దాక్షిణ్య భావ
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రిదేవ!

అని కవి దేవు నుగ్గడించుచున్నాఁడు, ఈ కథయే గోదావరిమండలము నందలి కొత్తపేటకుఁ జేరువ నున్న పలివెలలోఁ గొప్పేశ్వరస్వామికినిఁ జెప్పుదురు. పలివెలదేవాలయము చాలపాతచీనమైనది. ప్రసిద్ధమైనది. అది దేవతలు కట్టిరని జను లనుకొందురు. ఆ యీశ్వరుని పేరు కొప్పులింగేశ్వరుఁడు. లింగమునకుఁ గురులకొప్పటికిఁ గన్పట్టుచున్నది. అది కూడ శిలయే! ఈ కొప్పులింగేశ్వరునిపైఁ గూచిమంచి సోమసుందరకవి శతకము వ్రాసెను.

## (1) హంసలదీవి గోపాలశతకము

సీ. పుట్టి నప్పుడె బట్టి, కొట్టఁగాచినమామ । గట్టఁబాపినయట్టి దిట్టదొంగ
మెల్లమెల్లన గొల్లపల్లెలో పాల్వెన్న । కొల్లకొల్లఁగఁ గొన్న పిల్లదొంగ
జలములాడఁగఁ జూచి చానల వల్వలు । చెలఁగుచుఁ దెచ్చిన చిన్నిదొంగ
వైరముచే వెంటనంటి బట్టఁగవచ్చు । యవను మాయించిన యట్టిదొంగ
దొరకితివి నాకు, నిశ్శంక, విడువనిక । భావజవిలాస! హంసలదీవివాస
లలితకృష్ణాబ్ధి సంగమస్థలవిహార! । పరమకరుణా స్వభావ! గోపాలదేవ!

సీ. తల్లిదండ్రుల చెరల్ దప్పింప కంసుని
హతునిఁ గావించు టార్తారవంబొ?

బాణబాహాగర్వభంగం బొనర్చిన
పౌత్రుఁ దెచ్చుట జగద్భద్రకర మొ?
ధార్తరాష్ట్రులఁ జంపి ధాత్రీతలము మేన
బావ కిచ్చుట దీనబాంధవంబొ?
అన్నగారి వినోధు లగు దానవుల నాజి
బొలియించుటే సర్వపోషణంబొ?
కరుణ నీ వారిఁ బ్రోచుటె బిరుదు నీకు
భావజవిలాస! హంసలదీవివాస!
లలితకృష్ణాబ్ధి సంగమస్థలవిహార!
పరమకరుణాస్వభావ! గోపాలదేవ!

సీ. తనకుఁ గళేబరంబునకు భేదజ్ఞాన
మతిలేనివాని నిర్మలత యెంత?
తనువు వర్జించు నంతట జీవుఁ డేమౌనొ
తెలియనివాని తాత్త్విక మదెంత?
కన్నతండ్రిని జగత్కర్తను నాత్మలో
బోధచేయని వాని బుద్ధి యెంత?
భవజరామరణాది భయనివారణమైన
పదముఁ జేరని వాని భాగ్య మెంత?
ఏమి నేరని ననుఁ బ్రోచుటిదియె వింత
భావజవిలాస! హంసలదీవివాస!
లలితకృష్ణాబ్ధి సంగమస్థలవిహార!
పరమకరుణాస్వభావ! గోపాలదేవ!

## (2) ఆంధ్రనాయక శతకము

సీ. శౌర్య మెక్కించి విశ్వామిత్రుఁ డూరకఁ
దొడరింపఁ దాటకిఁ దునిమినావు
వైదేహి వాక్యనిర్బంధంబుఁ ద్రోయ వే
కటిమురి మారీచు నటికినావు

వెనుకంజవైచిన విడువక వైకిరా
నరుదుగా ఖరు తలఁ దరిగినావు
మొట్టో యనుచు దేవమునులు వారెన్నాళ్లో
యనుసరింప దశాస్యుఁ దునిమినావు
కాని రోసంబుఁ గలదె నిక్కముగ నీకు
మనసు మెత్తనివాఁడ వేమనఁగవచ్చు
చిత్రిచిత్రిపరిభావ దాక్షిణ్యభావ
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రిదేవ! 7

సీ. దుర్జనభంజనోద్యుక్తసుదర్శన
ధారివే నీవు యదార్థముగను
శాత్రవ భయద నిస్వనపాంచజన్య భూ
షితకరాంబుజుఁడవే సిద్ధముగను
మత్తారిభేదనాయత్తకౌమోదికి
నిజకరభరితమే నిశ్చయముగ
ఘోరవిడ్వీడ్రిక్తధారార్ద్రినందక
సంధానపాణివే సత్యముగను

సన్నుతామోఘబాణైక శార్జ్గచక్రి
శయుఁడవే నమ్మవచ్చునే స్వామి నిన్ను
చిత్ర చిత్ర పరిభావ దాక్షిణ్యభావ
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ. 94

సీ. అఖిలపోషకుఁడవ న్నాఖ్యమాత్రిమె కాని
కర్తవు నీవె భోక్తవును నీవె
యక్షురుండవను బ్రిఖ్యాతిమాత్రమె కాని
చర్చింప వేలొండు సాక్షి గలఁడె
సుగుణాబ్ధివని నిన్ను స్తుతి యొనర్చుటెకాని
నిర్గుణుం డెవ్వఁడు నీకు మించ
విశ్వాత్మ్మఁడ వటంచు వినుతించుటయె కాని
చొచ్చి నిన్నెవ్వఁడు చూచినాఁడు

గీ. వినుకరులె గాని నిన్ను నీ విశ్వాములను
మొద లెఱుంగుదురే నిజంబునకుఁ బిల్వ ॥చిత్రి॥

## (౭) భక్తకల్పద్రుమ శతకము

ఈ శతక మింతవఱకు దొరకలేదు. కాని కొన్ని పద్యము లీ కవి వంశీకులకడ సంపాదించి శ్రీ చిరువోలు కుటుంబరావుగారు నాకుఁ బంపిరి. ఈ శతకము పంచచామరములలో వ్రాసెను.

### పంచచామరములు

మొఱాలకించవయ్య నీకు మ్రొక్కెదన్ రఘూద్వహా
బిరాన నా మది న్వసించి ప్రేమ నుంచి నూట్వదార్
వరాలు శాలు విచ్చినట్లు వచ్చు కీర్తి నీ కహో
పరాకు భద్రశైలరామ భక్తకల్పకద్రుమా! ॥ *
ధరామరేంద్ర మానిపూజితా ధరాసుతాయుతా
ధరాధరేంద్ర ధీరహీర తారహారచారుకం
ధరా, ధరాధిపాధిపాత్ర ఛాత్రభ్రాంతకందరా
పరాకు భద్రశైలరామ భక్తకల్పకద్రుమా! ॥ 2
గురున్ గుచేలు చింకిగుడ్డ కొంగుముక్కగింజ లా
దరంబుతోడ మెక్కి వాని ధన్యఁజేయ నెంచి బల్
సిరిన్ ఘటించి యేలినట్టి చిత్స్వరూపరాఘవా
పరాకు భద్రశైలరామ భక్తకల్పకద్రుమా! ॥ 3

ఈ శతకము పురుషోత్తమకవి ప్రారంభశతకమై యుండనోపును.

---

* ఇట్టి మకుటముగల శతకము పల్లాకిమిడిలో నున్నట్లు వింటిని. పంపెడమని పంపినారు కారు.

## సజాతీయగ్రంథములు.

ఈ శ్రీకాకుళాంధ్రదేవునిపైఁ బల్వురు స్తోత్రములు, కృతులును వ్రాసియున్నారు.

### (1) శ్రీకాకుళ శ్రీహరి శతకము.

నీ వాంఛాగ్నివని నాయకుండవని నిర్నిద్రానురాగాప్తి నా
భావం బాంధ్రకవిత్వకీర్తిని భవత్పాదారవిందస్తుతి
ప్రావీణ్యంబున నుండె బాలకృత దూరస్ఫార శీతాంశుబిం
బావాప్త్యర్థకరప్రసారగతి దోఁపన్ గాకుళశ్రీహరీ! 13

దీని సంపూర్ణమకుటము "కృష్ణ రఘువర్య్యా కాకుళ శ్రీహరీ!" యని యున్నది.

(2) శ్రీకాకుళక్షేత్రమాహాత్మ్య మను సంస్కృత గ్రంథము బ్రహ్మాండపురాణాంతర్గత మని ముద్రించి యున్నారు.

(3) దీనికి భాషాంతరీకరణము వల్లభాభ్యుదయ మను పేర హరితసగోత్రుఁడగు భట్లపెనుమర్తి గోపాలసచివ పుత్రుఁడగు కోదండరామకవి యొనరించిన నాల్గాశ్వాస ముల తెలుఁగుప్రబంధ మొకటి యున్నది.* మూలమునకు భాషాంతరమునకు భేదములు కలవు. మూలము వ్యత్యస్థముగ నున్నదని కవియే వ్రాసియున్నాఁడు.

---

* ఈ గ్రంథము బెజవాడలో నున్న శ్రీ కొడాలి ఆంజనేయులుగారి దయవలన నేను చూచుట తటస్థించినది.

(4) కేయూరబాహుచరిత్రమున నండూరి గుండ మంత్రి కాకుళేశ్వరభక్తుఁడని యున్నది.

(5) విశిష్టాద్వైత ప్రవర్తకు లగు వేదాంతదేశికుల పుత్రుఁడగు వరదదేశికుఁడు సంస్కృతమున శ్రీకాకుళ స్తవము వ్రాసెను.

(6) కృష్ణరాయల యాస్థానవిద్వాంసుఁడగు బొల్ల లక్ష్మీధరపండితుఁ డొక శాసనమున నీ యాంధ్రవిష్ణువును స్తుతించినట్లు శ్రీ ప్రభాకరశాస్త్రిగారుదాహరించిరి. (ఆంధ్ర పత్రిక దుర్మతి మాఘ శు ౧౧)

(7) కంచర్ల శరభనకవి యధ్యాత్మరామాయణ మున వీరప్రతాపరాయలపేర శాసన మున్నట్లు వ్రాసి యుండెఁగదా!

(8) కొన్ని సంస్కృత భాణములలో నీ క్షేత్ర ప్రసంశ యున్నట్లు శ్రీప్రభాకరశాస్త్రిగారు వ్రాసిరి.

(9) తెలుఁగురాయఁడు, తెలుంగురాయఁడు నీ దేవుని పేరఁ బరగువా రని కొంద ఱనుచున్నారు.

# శతక కవుల చరిత్రము

## చతుర్థ భాగము

۱۹۱۶

513

శ్రీరస్తు

# శతక కవుల చరిత్రము

## చతుర్థ భాగము*

(క్రీ.శ. 1800 – 1900)

## సదానంద వరదరాజయోగి

ఇతఁడు "నవ్యతరభోగి శ్రీసదానందయోగి" యను మకుటముతో సదానందయోగిశతకమును రచియించెను. "సకలతత్త్వార్థములు సంగ్రహించి" ఇది వ్రాసెనఁట! వేదాంతప్రతిపాదక మైన వైరాగ్య యోగశతకము.

గీ. కష్టమాంసము నెత్తురు గప్పుకొన్న
కాళ్ళఁ గొనిపోయి ముంతుమ నీళ్ళలోన
శుద్ధిగాదది మనఃపరిశుద్ధిగాక
నవ్యతరభోగి! శ్రీసదానందయోగి! ॥

---

* ఈ భాగమునందు 19 వ శతాబ్దమునందలి యాధునిక కవులదేగాక కొందఱు కాలము తెలియని కవులచరిత్రము కూడఁ గలదు. కొంద ఱట్టి వారు మిగుల ప్రాచీనులు కూడ నుండవచ్చును. దీని వెనుక భాగమునందుఁ గూడ క్రీ॥ శ॥ 1700 నకుఁ బూర్వులును, ఎంత పూర్వులో తెలియనివారును గూడ వచ్చియుండిరి. అట్టివారి కాలనిర్ణయము స్థిరముగఁ జెప్పక సందేహముగనే వెల్లడించి యుంటిని.

గీ. పూయవచ్చుఁ బట్టెడు బూడిదైన
వేయవచ్చును రుద్రాక్ష వేల సంఖ్య
సేయఁగారాదు మనసు సుస్థిరముగాను
నవ్యతరభోగి! శ్రీసదానందయోగి! ॥

ఈతఁడు క్రీ. శ. 1800 కుఁ బూర్వుఁడై యుండవలె నని ప్రాచీన తాళపత్రములవలన నూహింప నగును. సత్య ముగఁ గాలము తెలియనందున నీ 19 వ శతాబ్దమున నుంచి తిని. నన్నయ తిక్కనాదుల మాత్రమే స్తుతించి, యిప్పటివాఁడని చెప్పుటకు వీలులేని ఈశ్వరభట్ల ఫణిభట్టు తన పరతత్త్వరసాయన మను వేదాంతగ్రంథమునం దొక సదానందమూని వచ్చిన ట్లీ క్రిందివిధముగ ప్రాసియున్నాఁడు.

గీ. ఏ మునీంద్రుని కరుణామయేక్షణంబు
లాశ్రితాఘౌఘరోగ రసాయనంబు
లాతఁడరసదానంద యతి యనంగ
నవనిఁ బెంపొందు భువనత్రయంబుఁ బొగడ॥

గీ. తనదు సల్లాపరుచి పార్శ్వ జనుల శ్రుతుల
దప్పి దీర్పంగ వేంచేసెఁ దగ మదీయ
మందిరంబున కల సదానందమూని
విభుఁడు మత్పూర్వభవపుణ్య విభవమునను.

తెలుగులో వేదాంతగ్రంథము వ్రాసిన ఫణిభట్టునకుఁ దెలుఁగు శతకము వేదాంతవిషయికమైనది వ్రాసిన యీ సదానందయోగియే గురువై యుండును. "సకలవేదాంత సిద్ధాంతమైన యద్వయబ్రహ్మ విద్యారహస్యమును" తనకు

బోధించిన యీ సదానందయోగికే ఫణిభట్టు పరతత్త్వ రసాయనము నంకితము చేసెను. సదానందయోగి కవి గృహమునకు వచ్చి వేదాంతమును బోధించెనఁట! ఈ సదానంద యోగి సాక్షాన్మహేశ్వరుఁ డని శిష్యులు తలంచువారు. కాని కాలనిర్ణయమున కాధారములు లేవు. శతకము నందలి శైలి, భాష, భావములును శ్లాఘ్యముగ నున్నవి. శైలికిఁ గొన్నిపద్యములఁ జూపెదను.

## సదానందయోగి శతకము

గీ. శ్రీమహోన్నత విజ్ఞాన సిద్ధినొసఁగు
సద్గురుస్వామి చరణాబ్జములు దలంచి
సకల తత్త్వార్థముల నెల్ల సంగ్రహించి
గీత శతకంబు రచియింతుఁ గీర్తి వెలయ ॥ న ॥ 1

గీ. బట్టబయలైన యా పరబ్రహ్మమహిమ
దేశికస్వామి కృపఁగాని తెలియరాదు
యెన్ని చదువులు చదివిన నేమిఫలము
నవ్యతరభోగి! శ్రీసదానందయోగి! 4

గీ. శివుఁడు జీవుఁడు రెండు వస్తువు లటంచు
నెంచు నెంచిన సాయుజ్య మెట్లు గల్గు
జీవ శివ భేద మెన్నఁడు సేయరాదు
నవ్యతరభోగి! శ్రీసదానందయోగి! 13

గీ. తన్నుఁ దెలసిన జగ మెల్ల తానె యయిన
మర్మ మెఱుగంగఁ జాలని మందమతులు
గడువఁజాలరు సంసార ఘనపయోధి
నవ్యతరభోగి! శ్రీసదానందయోగి! 60

గీ. చుట్టములు తల్లిదండ్రులు సుతులు సతులు
తానుఁ బోయేటి గతులకుఁ దగిలిరారు
వారు త్రోవకు వచ్చేటి వారుగారు
సవ్యతరభోగి! శ్రీప్రసదానందయోగి! 98

## వంగూరి నరసకవి

ఇతఁడు 'అచ్చన' పుత్రుడు. నారసింహాభిధానుఁడు. బహుశః యింటిపేరును బట్టి యీఁతఁ డేలనియోగియై యుండవలెను. వంగూరివారు గోలకొండవేపారు లందుఁ గూడఁగల రని వింటిని. ఇతఁ డే కాలమువాఁడో తెలియదు. ప్రసన్న రాఘవశతకమును రచియించెను. "ప్రసన్న రాఘవా!" అనియే మకుటము. కవిత్వము భాషాదోషములతో నిండియున్నది. ఇతఁడు రెండువందల పద్యములను "శతకద్వయము"గా వ్రాసినాఁడు. రామాయణ కథయే శతకరూపమున వ్రాసెను. ఇంక ననేకు లిట్లే రామాయణ భాగవతాది కథలు శతక రూపమున వ్రాసియున్నారు. నైలికి రెండుపద్యము లుదాహరించెదను.

ఉ. విల్లును దెండు పొండనిన వేగమె తెచ్చిరి కోటిమానవుల్
దల్లడమంద దేవతలు దానవరుద్రపయోధియంచు భీ
తిల్లగ రాజవల్లభుఁడు తెచ్చటఁ బెట్టెను యాగశాలలో
నెల్లవిధంబుల న్వీరువ నెంతటివారు ప్రసన్నరాఘవా ॥

ఈ. ముందఱ రావణేశ్వరుఁడు మూలబలంబు లనేక రాక్షసుల్
సందడిఁ గూడి వచ్చుచును నార్భటముల్ బలు బొబ్బరింతలున్
చిందులు ద్రొక్కుచున్నడువఁ జెప్పెను వేగ విభీషణుండు యీ
కందువవచ్చు బబ్బ్రుఖులఁ గంటివె స్వామి ప్రసన్నరాఘవా ॥

రామాయణకథ యంతయు నించుక మార్పులతో నిట్లే రచియించినాఁడు. లేఖకప్రమాదములు ముద్రాపకుల దోషములును గవి తప్పులకంటె నధికముగ నుండుటచేఁ గవి పాఠము నిర్ణయించుట దుస్తరము. అంత ప్రౌఢమైన శతకము కాదు.

ఈ కవి వివరము లేమియుఁ దెలియవు. మా వంశములోఁ బూర్వులనేకులు కవులు పండితులుగా నుండిరి. మాతాతలు, తండ్రులు, సోదరులు కూడ ప్రాసిన ఖండ కావ్యభాగము లున్నవి కాని వారు పెద్దపేరులు సంపాదింప లేదు. ఈ నరసకవినామము మా కుటుంబములో నున్నది కాని యీ కవిని గుఱించి నే నెప్పుడును వినియుండలేదు.

మా వంగూరివారు రమారమి 200 సంవత్సరముల క్రితము తమ యల్లుండ్రకు గ్రామము లేకభోగపుమిరాసీలుగా నీయఁగలిగినంత ధనవంతులు, కీర్తిమంతులు నని మాకు వియ్యంకుల కుటుంబములోని వా రగు వల్లూరి వారిలోఁ బూర్వకవి యొకఁడు వ్రాసిన వివరములవలన దెలియఁగలము.

నర్సాపురముతాలూకా వల్లూరిగ్రామవాస్తవ్యుఁడును మా గ్రామమున కేఁజెనివిడి మైళ్ళ దూరమువాఁడు నగు

వల్లూరి నరసింహకవి తన నాగ్నజితీపరిణయములో నిట్లు వ్రాసెను.

గీ. అమ్మ రాణ్మంత్రి విఖ్యాతినలరి కాజ
సీమలోని యుల్లంపట్లు సిరిదలిర్ప
వంగురీ మల్లమంత్రిచే వ్రాసియొసఁగఁ
గైకొనియె వేడ్క నేకభోగపుమిరాసి ॥

చ. వరసుగుణాంబురాశియును వంగురి సూరపరాజు పట్టియై
యురుతరభోగభాగ్య విభవోజ్వలగాఁదగి భద్రకాళి నా
బరగు సతీలలామ కరపల్లవ సంగ్రహణంబుచేసి యు
ర్వరపయి వీరరాఘవుఁడు వన్నియ కెక్కఁగడింది వేడుకన్.

ఈ చరిత్ర మిదివఱకు మాకుఁ దెలియదు. కవి యీ కాలమువాఁడై యుండనోపును.

---

## ఎట్టిమిల్లి సూర్యప్రకాశకవి

ఈ కవి గోదావరీమండలము నందలి యమలాపురము వాస్థవ్యుఁడు. ఆర్వేలనియోగిబ్రాహ్మణుఁడు. హనుమచ్ఛతకము వ్రాసి వాడ్రేవు కృష్ణభూపతి కంకిత మిచ్చెను. కవి కృతిభర్త లిరువురును బందుగులు. కవి 100 సంవత్సరముల క్రిందటివాఁడు. క్రీ.శ. 1810 ప్రాంతములవాఁడన వచ్చును. వైలికిఁ గొన్నిపద్యములఁ జూపెదను.

## హనుమచ్ఛతకము

సీ. శ్రీవిహారఁ జేయును సిరిబలంబిచ్చును
శర్వాణి వాణీ పరిసారపటిమ
పలుకుల చెలిగూర్చు పరిపాలనాఢ్యత
పంకజాక్షుఁ డొసంగు ప్రబల జయము
నల సర్వమంగళా లలనాప్రియుఁడు దూర్చు
నజుఁడు దీర్ఘాయువు నలవఱుచును
రుచిసహాస్రికీచి యుచితంబుగ నొనర్చుఁ
బుత్రపౌత్ర సమృద్ధిఁ బొసఁగ జూచు
బాకశాసనముఖదివ్య పరికరంబు
కృతికి పతియగు వాడ్రేవు కృష్ణయాఖ్య
విభునకు భవద్దయప్రశస్తి వెలయుగాత
వార్ధిలంఘన సంరంభ వాయుడింభ ॥

సీ. దమయంతి మహితసౌందర్య సమృద్ధిచే
సతియా పతివ్రితాసరణిచేత
బరమనిష్ఠలను లోపాముద్ర కెనయగు
జూటూక్తి మహిమచే శారదయగు
వైభవంబున విష్ణువల్లభయనఁ జను
శమదమసంపత్తి శచియ యగును
సత్కీర్తిచేతను సావిత్రియై తగు
దతగుణముల నరుంధతీ యౌర
యనుచు గొనియాడఁదగు బంగరమ్మ భార్య
పుత్రిపౌత్రాది సంతాన పూర్తి వెలయఁ
బరగు వాడ్రేవు కృష్ణయ ప్రభుని బ్రోవు
వార్ధిలంఘన సంరంభ వాయుడింభ ॥ 2

సీ. ఘోటీభవచ్చరణాటీక నోచ్చర
త్రోటీరభాడ్య దికోటికంబు

రోషానలస్ఫుర త్రోషార్భటీరణ
డ్ఢాభషాబ్దనిర్ఘోషకాషకంబు
హుంకారసంకరా హుంకారవిస్ఫార
టంకార వికలితాటంకకంబు
చాపాథికోజ్వల దోర్దిపాగ్ని హేతి వి
క్షేపాభియాతి హృత్తాపదంబు
నైన రామానుజోద్ధత యానము నొగి
వీనులను గూర్చి నచ్చి యాతనికి మ్రొక్కి
సాత్వికునిఁ జేసితివి మైత్రి సరణిదనర
వార్ధిలంఘన సంరంభ వాయుడింభ ॥ 27

సీ. ఇందిరా సుందరీ మందిరుం డాదిని
మందరం బందిన చందమునను
నింమ నందును జనమందఱు ముదమంద
బిందెచ్చైవడి జిన్న బిందె లీల
మందులకొండ నీ సందిటనిడి రిపు
బృందంబు లందంద సందడినిడ
గ్రందుకయ్యంబున ముందలలనుబట్టి
చిందరపందరఁ జెందఁజేసి
డిందుపడుసేన ప్రాణముల్ పొందుపఱచి
తొందరను రాము నాజ్ఞ నమందగతిని
ముందుకీతిని దాని నీవందయిడితి
వార్ధిలంఘన సంరంభ వాయుడింభ॥ 79

521

# పంకాయలపాటి వేంకటకవి

ఇతఁడు గోదావరీమండలములోని కోలంకవాస్థవ్యుఁడు. ఇతఁ డనేక కృతులు వ్రాసెను. అందు మదనగోపాలశతక మొకటి. ఈ శతకము వేణుగోపాలశతకము వంటి నిందాగర్భ కావ్యము. కొన్ని మోటు పదము లున్నవి. కవి రచనాకాలమి క్రీ. శ. 1800 ప్రాంతమువాఁ డని వినియున్నాను. శైలి తెలి యుటకుఁ గొన్ని పద్యములఁ జూపెదను. ఈతఁ డాఱువేల నియోగి బ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రుఁడు, గౌతమ గోత్రుడు. వెంకయ, కామమాంబల పుత్రుడు. గుండు వేంకటరామని శిష్యుఁడు. పంచాక్షరీసిద్ధి కలవాఁడు. శైవ వైష్ణవ సదాచారరతుఁడు.

సీ. దండంబు దోర్దండ మండిత కోదండ
దండంబు భూరిపరితాపచండ
దండంబు పాలితార్తస్తుత్య వేదండ
దండంబు మునివర దానశౌండ
దండంబు దండితాతతనిశాచరకాండ
దండంబు వైరిరౌద్రప్రకాండ
దండంబు భక్తసంత్రాణమహోద్దండ
దండంబు బ్రహ్మాండ ధరపిచండ

దండ మో పాపతిమిర మార్తాండ నీకు
యనుచు మ్రొక్కెద ననుఁ బ్రోవుమయ్య వేగ
భూరిమయవాస! కోలంక పురినివాస!
మదనగోపాల! రాధికాహృదయలోల!

సీ. తనవారు తలవంపు బనులు సేయ సహించు
పరులు జేసిన తప్పు పట్టఁజూచు
తన యింటిలోఁ గానిపని కమ్మకో జూచు
పొరిగింటి పని రవ్వ పరుపఁ దలఁచు
తన పుత్రి జారవర్తన మాటుపడఁజేయు
పరుల బిడ్డల రంకు బయలఁ బెట్టు
తనదు చెల్లెలి దొంగతనము లోన నడంచు
లాఁతివాఁడైన హేళన మొనర్చు

యిట్టి దుర్మార్గులకు యమపట్టణమున
దీనికి ఫలంబు తథ్యమై గానవచ్చు
భూరిమయవాస! కోలంక పురనివాస!
మదనగోపాల! రాధికాహృదయలోల!

సీ. కుక్షింభరుని బుధరక్షాపరుండఁచు
నతి నికృష్టుని మహాత్యాగి యనుచు
బహుబీజసంభవుఁ బరమపావనుఁ డంచుఁ
జంచలాత్మని ధైర్యశాలి యంచు
దౌర్జన్యకారిని ధార్మికోత్తము డంచుఁ
గఠినచిత్తుని దయాకరుఁ డటంచు
జారకర్మని పరదారవర్జితుఁ డంచు
నుత్తమూఢుని శాస్త్రవేత్త యంచుఁ

గవులు కకూర్తిచేతను గడుపుకొఱకు
సన్నుతింతురు మదిలో విచారపడక
భూరిమయవాస! కోలంక పురనివాస!
మదనగోపాల! రాధికాహృదయలోల!

సీ. కొండంత విత్తంబుఁ గూడఁబెట్టిన నేమి
దానహీనుండైన మానవుండు
నిఖిలవిద్యాభ్యాస నిపుణుఁడైనను నేమి
యమిత దుర్గర్వాంధుఁ డైన మనుజుఁ

దురుతర సంపత్తు లూదవియుండిన నేమి
దీనరక్షాశూన్యుఁడైన జనుఁడు
బహుకాల మాయువుఁ బడసి యుండిన నేమి
యపకీర్తి భాజనుండైన నరుఁడు
యిట్టివారల గొప్పల నెన్నుచున్న
పురుషునవివేక మెంతని పొగడవచ్చు
భూరిమయవాస! కోలంకపురనివాస!
మదనగోపాల! రాధికాహృదయలోల!

సీ. చతురంగబలసముద్ధతినిఁ గ్రాలిన నేమి
యాపన్నరక్షసేయని నికృష్టుఁ
డిద్ధరాతలమంత నేలుచుండిన నేమి
బుధులఁ బోషింపని మూర్ఖచిత్తుఁ
డన్యదేశంబులు నాక్రమించిన నేమి
పరిజయార్తి బాపిఁ గ్రోవని ఖలుండు
బిరుదు పెక్కొంబులు పెక్కుపూనిన నేమి
శరణాగతులను బెంచని దురాత్ముఁ

డిట్టివారల సౌభాగ్య మెందుకొఱకు
వీరిఁ గొనియాడఁబో డపస్మారిగాని
భూరిమయవాస! కోలంకపురినివాస!
మదనగోపాల! రాధికాహృదయలోల!

సీ. పరజనద్రవ్యాపహరణత్వ మొక్కటి
అన్యసతీసంగమాప్తి యొకటి
పితృమాతృ సద్భక్తి విముఖత్వ మొక్కటి
యాశ్రితజన పరిత్యాగ మొకటి
సాధుసజ్జనబంధు జనదూష్య మొక్కటి
స్వామినిందాపరభావ మొకటి
వివిధపండితవర్గ విద్వేష మొక్కటి
మిత్రిభూతృత్వపరిమేయ మొకటి

యిన్నియును గల్గి వర్తింపుచున్న కోట
కోయ్యల కొకభ్మ తీర్పులు చెయ్యఁగలరె
భూరిమయవాస! కోలంకపురినివాస!
మదనగోపాల! రాధికాహృదయలోల!

సీ. పిడికెడు బిచ్చంబుఁ బెట్టఁజాలని దాత
యిష్టార్థసంసిద్ధి లివ్వఁగలఁడె
చేని గట్టే దాటలేని గుఱ్ఱము వైరి
గిరిదుర్గములను లంఘించఁగలఁడె
యూరఁబందికి భీతి నొంది పారిన బంటు
దాడి బెబ్బులుల వేటాడఁగలఁడె
కొలుచువారికి జీతములు నొసంగని దొర
యర్థులఁ బిలచి వెయ్యారు లిడునె
బట్టుఁ బొగడిని నొకపూట బత్తెమిడని
యతి నికృష్టుఁడు సత్కృతు లందఁగలఁడె
భూరిమయవాస! కోలంకపురినివాస!
మదనగోపాల! రాధికాహృదయలోల!

ఈ శతకము పుట్టుక పిఠాపుర పరిసరముల నని చెప్పినఁ జాలును.

---

## జూలూరి అప్పయ్య

ఈతఁడు "వేణుగోపాల ప్రసాదాసాదిత శ్రీమధ్వ శాస్త్రసంపన్నుఁడు." బొబ్బిలిదొరగారి కాలమునందు వారి కడ నాంధ్రపండితుఁడుగా నుండి, వారి యాజ్ఞానుసార మనే

కాంధ్రగ్రంథములకు వ్యాఖ్యలు వ్రాయుటయే గాక వారి భాషాపరిశ్రమమునందుఁ జేదోడు వాదోడుగా నుండిన గొప్ప పండితుఁడు. క్రీ. శ. 1810 ప్రాంతమువాఁడు.

ఇతని గ్రంథములను విమర్శించుచు నిట్లు వ్రాసి యున్నారు.

"మహారాజశ్రీ జూలూరు అప్పయపంతులుగారిచే రచియింపఁబడిన శ్రీనివాస తాగావళి, రామపంచాశత్కందములు, యదువంశభూషణశతకము యీ మూఁడుగ్రంథములు * * * చేకొంటివి. కరకంకణన్యాయముగ రాజశ్రీ బ్రౌనుదొరగారివలన బండితులుగారు విశేషఖ్యాతిని వహించిరి. దొరగారికి వీరియం దతిగౌరవమని వినికి. * * వీరినిగూర్చి యందే (నిఘంటువునందు) గొప్పగ దొరగారు వ్రాసియున్నారు. * * * పై గ్రంథత్రియములో మొదటిగ్రంథము మల్లికార్జున కలువాయి శతకముల శైలిం బోలియున్నది. ద్వితీయగ్రంథము లను పాత్రసాదులం గలిగి శ్రుతిమనోహరమగు కదళీపాకమును వహించియున్నది. మూఁడవశతకము తారాశశసరళిని వహించి ప్రౌఢమై శతక మూర్ధన్యమై యున్నయది" (చూడుఁడు. అముద్రిత గ్రంథచింతామణి సంపుటి 7 సంచిక 2 పుట 7.)

ఈ మూఁడవశతక మొక్కటే నాకుఁ జిక్కినది. ఇది క్రిందటి దుర్మతిలో ముద్రింపఁబడిన ప్రతి చిక్కినది. అందలి వివరములఁ దెలుపుచున్నాను. ఈతఁడు మాధ్వుఁడు. నిజాము పేటవాస్థవ్యుఁ డగుట వలన నేమో యందలి గోపాలుని స్తుతించెను. ఈతఁడు పాపన్న చెల్లమ్మలకుఁ బుత్రుఁ డని యీ క్రింది పద్యములు శతకాంతమున నున్నవి తెలుపుచున్నవి.

శ్రీలలరంగ సేవశిఖరిన్ విహరించి నిజాము పేట గో
పాలుఁ డనంగ భక్తపరిపాలనసేయు మహాత్మ నీకు నే

వేళ శుభంబె కావలయు వేడుక మీరఁగ నా మనంబులో
గేళిఁ జరించు మెల్లపుడు కృష్ణహరీ యదువంశభూషణా ॥ 99

ఉన్నతిమీర జూలురి కులోదధి పూర్ణసుధాంశుఁడైన పా
పన్నకు సాధ్వి చెల్లమకు నంచితపుత్రిఁడ నప్పయాఖ్యుఁడన్
క్రన్నన మీకు నర్పణముగా శతకం బిది జెప్పిఁనాఁడ నిం
కెన్నిక కెక్కఁజేయఁదగు కృష్ణ హరీ యదువంశభూషణా ॥ 100

శతకమధ్యమునుండి మఱికొన్నిపద్యములు నైలి తెలి
యుటకుఁ జూపెదను.

## యదువంశభూషణ శతకము.

శ్రీకర యోగిమానసవశీకర కంసముఖాసురేంద్రి హృ
ద్భీకర చంద్రిశేఖర విధిస్వరధీశ్వర వంద్యరత్న చా
మీకర భూషణాకర సమిద్ధకృపాకర కాళియాఖ్యద
ర్వీకర గర్వనాశకర కృష్ణహరీ యదువంశభూషణా ॥ 1

మీ చరణారవిందముల మీఁద దలంపిడు బుద్ధి తోఁచనే
తోఁచదు తోఁచెనా మెఱుఁగుదోఁచి యడంగిన భంగి నంతలో
నే చపలత్వమొందు నిది నిక్కము నా దగు కర్మ మెట్టిదో
ఖేచరలోకపాలనుత కృష్ణహరీ యదువంశభూషణా ॥ 10

కెంపులబావులీ లురులకింపఁగు మౌక్తికహారవల్లరుల్
దుంపెసలార ముంగురులు దూగఁ గుచద్వయముఁ నటింప నిన్
సొంపుగ నూఁచి పాడు వ్రజసుందరులం గని నవ్వునాఁడు వీ
క్షింపఁగనైతి నీ సొబగు కృష్ణహరీ! యదువంశభూషణా! ॥ 38

మన్ను దినంగఁ బాడియె కుమార మృషావచసుండుగాని మీ
యన్నయె దెల్పె నన్న తగదమ్మ తదుక్తులుఁ నమ్మ మోము నీ
కన్నులఁ జూడవమ్మ యని క్రన్ననఁ దల్లికి ముజ్జగంబు లీ
వెన్నిక మీరఁ జూపితవు కృష్ణహరీ! యదువంశభూషణా ॥ 42

# మాత్తారి అప్పావు మొదలి

కవులచరిత్రమువలన శుద్ధదాక్షిణాత్యుడగు త్యాగరాజ మొదలి మిక్కిలి సమర్థతతో వ్రాసిన సుబ్రహ్మణ్యవిజయాది గ్రంథములను చూర్చి మనము వినియున్నాము. అన్యదేశ ముపాడగు కవి మన భాష నభ్యసించి యందు మాతృ భాషగాఁ గల మనకంటె మనోహరముగ వ్రాయఁగలశక్తి నార్జించుట సామాన్యవిషయముకాదు. తెలుఁగుభాష తేనెల తెలవంటి మధురభాష యగుటచేతనే దాక్షిణులు, కర్ణాటకులు, మహారాష్ట్రులును గూడ మనభాషలోఁ గావ్యములు వ్రాసినట్లును మనకావ్యముల భాషాంతరీకరించుకొనుచున్నట్లును దెలిసికొనఁగలము. మనభాష యన్యులకు సులభముగఁ బట్టుపడును. మహారాష్ట్రుఁడగు చిదంబరకవి కూడఁ దన యంగదరాయభారము కావ్యమునందు మనభాష మాధుర్యమే తా నీ భాషలోఁ గావ్యము వ్రాయుటకుఁ గారణమని వ్రాసె నని విందుము. ఇందువలన మనభాష యభ్యసించుట పరులకు సులభసాధ్యమని తేటబడుచున్నది. అనేక భాష లభ్యసించిన మనవారు చెన్నపురిలోఁ జిరకాలముండియుఁ గూడ నజ్ఞానమును వ్రాయలేకయున్నారు. ప్రస్తుతాంశ మగు మన యప్పావు మొదలి మనకందజకుఁ బ్రీతికరమైన "మాతృశతకము" నతి రసవంతముగ వ్రాసియున్నాఁడు. ఈ కవి శతకమునం దీ క్రిందివివరములఁ జెప్పుకొనెను.

ఉ. శ్రీవెలయంగ లోకు లిది చిత్రమటంచు మదిం దలంప న
ప్పా వతిభక్తితో జననిపైఁ గల ప్రేమ దురంగలించి రా
గా వగమీరి మాతృశతకం బొనగూరిచెఁ గానఁ జూచినం
బూవిలు కానిఁ గన్న సిరిఁ బోలిన తల్లినిఁ బోల రెవ్వరున్. 100

ఈతఁడు కన్నెలు పసివయస్సునుండియు బిడ్డలఁ గన వలె ననుదైవనియమిత మగు కోరికకు (instinct) పాలగుచు రని శిశువులుగానున్న రెండుమూఁడేండ్లు బాలికల వయస్సు నుండి వారి కుండు తల్లిభావమును ప్రాయ నారంభించి క్రమముగా బాలిక పెద్దదై భర్తనుచేరి బిడ్డలకై వ్రతము లాచరించి, గర్భిణియై కష్టములఁబడి, కని, పెంచి, పెద్దవానినిఁ జేసి మనుమల నెత్తువఱకు నుండు మాతృమూర్తి మహా ప్రేమమును ద్రాక్షేక్షురసములఁ జిలుకు పద్యములతోను, ప్రేమమూర్తి యగు మాతృదేవత నిశ్చలస్వరూపము భావ గోచర మగు మేధాశక్తితోడను ప్రాసియున్నాఁడు. సృష్టికిఁ గారణ మగు స్త్రీ జాతి మాతృత్వమును గోరు కోరిక (instinct) యెంత స్వభావసిద్ధ మైన దని జీవశాస్త్రకారులు మనకు బోధించినను, మనసార మాతృదేవతను బూజింపఁ గలిగిన సృష్టి, తల్లికిని బిడ్డకును గల సంబంధము 'టెస్టు ట్యూబు' వలనఁ పరీక్షింపఁదగిన దని (ప్రకృతియే) యంగీకరింపదు. "అమ్మ" అను పదము నందలి మాధుర్యము బహుశః, అభావముగలవారి కెక్కువ తెలియునా? ఆవు దూడ కూడ "అంబా" యని బిలువఁగలదు. క్రిమికీటకాదుల యందుఁ గూడ మాతృప్రేమము ద్యోతక మగును. తల్లి

సాధువుగా నుండునది యైనను, బిడ్డయందలి ప్రేమకొఱకు ప్రాణములు తృణప్రాయముగ నిచ్చివేయును. పరమసాధువగు గోవు, బడితెచూపిన పారిపోవు పంది, అతి విశ్వాసముగల కుక్క, మనుష్యునిఁ జేరని కోడి, యివి యెల్లప్పుడును మనుష్యునికి భయపడునవి, పిరికి స్వభావముగలిగి ప్రాణ రక్షణమునకుఁ బారిపోవు స్వభావ మెచ్చుగఁ గలవికూడఁ బిల్లలఁ గన్న యప్పుడు ప్రాణములకుఁ దెగించి యెదుర్కొనును. ఈనిన పులి భయంకర మను సామెత మన మెఱుఁగనిదికాదు. కావున సంతానముకొఱకుఁ బిరికిజాతి జంతువులు కూడఁ బ్రాణము లర్పించు ననుభావమే ముఖ్యమైనది. ఇచ్చట నా యనుభవములో నున్న యొక కథ వ్రాయవలసియుండెఁ గాని మాతృప్రేమము – బిడ్డలఁ గను కోరికలో స్త్రీల కుండు సహజ వాంఛ – ఋజువుచేయవలసినభారము నాపై వేసికొన నగత్యము లేదని శతక పద్యములే కొన్ని చూపెదను.

చ. చిరుతతనంబునన్ జెలులఁజేరి విహారము సల్పువేళ నా
దరమునఁ గొయ్యబొమ్మను ముదంబునఁ బుత్రినిగాఁ దలంచి తాఁ
బరవశ మొంది వేడుక నెపం బిడి లాలనఁ జేసి మిక్కిలిన్
మురిపముఁ గాంచి 'మోహమున నూల్కొను తల్లినిఁ బోల రెవ్వరున్.3

ఉ. బాలలఁ గూడి బొమ్మ నొడిపైఁ గడు ప్రేమ చెలంగ నిల్పి తా
నోలలఁ బాడుచున్ బొదలి యుగ్గిడి కేలను మేను దువ్వుచోఁ
జాలమనంబుతో నిటుల చక్కనిపట్టినిఁ గాన నెప్పుడో
కాలమటంచు నెంచు మదిఁగల్గిన తల్లినిఁ బోల రెవ్వరుఁ ॥ 4

చ. తనయునివిూఁది బాళి మరిఁదాఁకినచో నుపవాస విూశ్వరా
ర్చనమును నోము లాది యగు సత్క్రియ లెల్లను జేయుచో నెదం
బెనఁగిన ప్రేమమై నొగిఁ దపింపఁగ నోర్చుచు సౌఖ్యమేమి నె
మ్మనమున నాసపాల్పడని మానినిఁ దల్లిని ॥ 9

చ. ఇలఁ బెరవారి నందనుల నెత్తుచు ముద్దిడుచోఁ బెనంగి య
న్నులఁగని బిడ్డలెన్నటికి నో కననోఁతు నటించు బల్కి లే
మొలక మెఱుంగు నవ్వులకు మోదముఁ జెందుచు నిష్టదైవమున్
దలఁచుచుఁ బుత్రవాంఛమతిఁ దాకిన తల్లిని ॥ 12

చ. నెల నిలిచెంగదా యనుచు నీరజపాణులు వల్కినంతలో
పల నిధిగన్నయట్లుదరభాగములోపలఁ బిండ ముష్ణమున్
దొలఁగెడు కీతి భోజనవిధుల్ మఱిఁ గోరుచుఁ బుత్రమోహామ
త్యురుతరభంగిఁ గొల్వు వగ నుండెడు తల్లిని బోల రెవ్వరున్ ॥ 17

ఈ. మాసము లెల్లఁ బూర్ణమయి మానవతీమణి గర్భవేద నా
యాసముతోడ నుండుతరి నింగన పుత్రినిఁ గాంచె నన్నఁ దా
నా సడి విన్నమాత్రమున నా వచనం బమృతప్రవాహ భా
రాసమమైనచో మనము రంజిలు తల్లిని బోల రెవ్వరున్. 21

చ. నిసుగుచు బిడ్డనుం గనిన వేదనఁ గుందుచునున్న యప్పు డా
నిసువును దెచ్చి పొత్తులను నించినచోఁ దన కష్టకీతులఁ
మసలక తత్సుతావన విమర్శఘనంబుగఁ జిందు దొక్కఁ దా
మనమునఁ బోర్చు నేర్పుగల మానినిఁ దల్లినిఁ బోల రెవ్వరున్. 24

చ. తన పొరుగిండ్ల భామినులు తారసిలంగను దృష్టి తాఁకునో
యని మహిరాదిక గ్రిహచయాభినుతు ల్వచరించి మానలో
చనను దలంచి నందనుని సంగతిఁ బాయక ప్రోవవమ్మ యో
జనని యటంచు నంజలులు సల్పెడు తల్లిని బోల రెవ్వరున్. 30

చ. మన మతి ప్రీతినొంద నొక మంచి ముహూర్తముఁ జూచినంత దా
ననువమరంగ రంగలరు నన్నము ముట్టఁగఁజేసి బిడ్డఁ డిం

పెనయుఁగ నాఁకటంబొదలి యెన్నఁడు బువ్వఁదినంగ నేర్చునో
యని మది నూహ పాల్పడెడి యంగనఁ దల్లిని బోల రెవ్వరున్. 35

చ. తనయుని కొంపెచేఁతలకుఁ దండ్రి యహో బెదరించుచున్న లే
దనుచు నిజాత్మనాయకుని యాజ్ఞ దొలంగఁగ రాదటన్న వా
గ్దన మటుడించి నందనుని దండన పాల్పడనీక యడ్డముం
జని కరుణింపఁజేయు నెరజాణను దల్లిని బోల రెవ్వరున్. 60

చ. వెడవెడ నింక భోజనపువేళ గతించిన బిడ్డఁ డేమొకో
బడి విడి రాఁడు నేఁడనుచుఁ బాతరలాడుచు నుండు నంత లో
గడఁ జనుదేర నెత్తుకొని కౌఁగిటఁ జేరిచి చుంచు దువ్వి మై
బడలిక దీర సంతసిలు భామినిఁ దల్లిని ॥ 65

ఊ. శ్రీలలరారు సంతత సుశీలుఁడు భూతదయాపరుండు వా
చాలుఁ డనన్యచారు జలజాతముఖీహృదయానుకూలుఁ డీ
బాలకు డంచు సజ్జనులు పల్కఁగ దవ్వచనంబు వీనులం
గోరిలుచు సంతసిల్లు సుమకోమలిఁ దల్లిని ॥ 78

చ. కొడుకును గోడ లూంటిపడి కొంకుచు సైగలు వేరజంపు టా
గడములు వింతవింత నెఱిగారవముల్ గిలిగింతలాడు మే
ల్నడి సడిసన్నలుం గుసగుసల్ జరిగించుటఁ జూచి యాత్మలోఁ
బుడమి సమస్త మేలుగతిఁ బొంగెడు తల్లిని ॥ 85

ఊ. కోడలు గర్భమూట తనకు న్మదిఁదోఁచిన యంతఁ బ్రేమ గొం
డాడ సుపుత్రినిం బడయునట్లు ఘటింపు మటంచు శూలి పూ
బోడిని మందగామినినిఁ బుష్పసుగంధిని మీనలోచనన్
వేడుకమీర వేడు నలివేణినిఁ దల్లిని ॥ 93

(1) "వేంకటేశ్వరునకు మీదుకట్టుట (87)"
(2) "మధుర మీనాక్షికి మ్రొక్కుట" "శూలిని ప్రార్థించుట" కూడ ప్రాసిన ప్రూతఁడు శివకేశవభేదము లేనివాఁ

డనవచ్చును. మధుర మీనాక్షిని బలుమారులు పేర్కొనుట సీతఁడు మధురప్రాంతములవాఁడని కొందఱనిరి. ఈ శతకమును ముద్రించిన యీకవి పుత్రుఁడగు మీనాక్షిదాసు క్రీ॥ శ॥ 1861 న నుండెను గావున నీకవి 19వ శతాబ్దాదినున్న వాఁ డనవచ్చును. ఈ శతక మేఁబ దఱువదిసంవత్సరములకుఁ బూర్వము రచియింపఁబడె ననవచ్చును.

కాని క్రీ॥ శ॥ 1840 నాఁటికే తాటియాకుల కెక్కి బ్రౌనుదొరగారిచేఁ బ్రతిపాయింపఁబడిన మఱియొక మాత్సృశతక మిదే మకుటముతోఁ గనఁబడుచున్నది. అందలి వివరములఁ దెలుపు పద్యములఁ గొన్ని చూపెదను.

"కలిత మహత్త్వబుద్ధి శతకంబులు చెప్పిన యట్టివారినిం
దెలియఁగ దేవతాంకితము తెల్లము జేయుదు రెందు వేదమున్
దలఁపఁగఁ దల్లియే పరమదైవము గావున జేసితిట్లు పెం
పలరఁగ మాతృదేవ శతకాఖ్యము తల్లినిఁ బోలఁ జెవ్వరున్ ॥ 2

వినుతికి నెక్కు నీలగిరి, వేంకట, మంగళ, భద్రి, సింహ, శో
భనగిరులందు నిద్దరును బాయక భక్తి వసించునట్లుగా
ననయము వేడ్క "కోటగిరి"యందుల నిల్చి "తదన్యయంబు" పెం
పెనయగ బ్రోచు దాశరథి తల్లిని ॥ 3

పరమత నాగపంచముఖ భక్తసురద్రుమ మర్థపిస్ఫుర
ద్వ్యురుతర తత్త్వ బోధ పరిశోధను "వైష్ణవసార్వభౌము" నా
గురుమది గంటి జగ్గనుమ కూర్మితనూభవు రంగపాగ్రణిన్
స్థిరమతిఁ గొల్తు నిష్టఫలసిద్ధికిఁ దల్లిని ॥ 4

పై పద్యములవలనఁ గవి మదిగంటి రంగప్ప శిష్యుఁడని, కోటగిరి వాస్తవ్యుఁడని, కోటగిరి యను గృహనామము వాఁడని వైష్ణవశిష్యుఁడని తెలియుచున్నది. మఱి రెండు పద్యములలోఁ దన "పెదతండ్రి కయ్యముల ధనుంజయుఁడని, దానకర్ణుఁడగు సదాశివయ్య (5) యని, తండ్రి రాజ పూజితుఁడగు గోపవసుధాధిపుఁ (6) డని" తెలియఁజేసి యున్నాఁడు. కవిపేరు తెలియలేదు కాని కోటగిరి గోపరాజు పుత్రుఁ డని తెలియుచున్నది. శైలికి రెండుపద్యములఁ జూపెదను.

నమ్మికగా సమస్తభువనావన దక్షతనాఢ్యులైన యా
యమ్మల మువ్వ రొక్కఁ దయ నందముగా మను నాదు తల్లి లిం
గమ్మ పదాంబుజంబుల సహాయతఁ, జెప్పెద పూని సత్యవా
క్యమ్ములు గల్గు మాత్సృశతకం బిది తల్లిని ॥ 7

అదను నెటేంగి పాల్గుడిపి యర్భకు నాఁకలిఁ బాపి పక్కిఁలోఁ
జెదరకయుండఁ గౌఁగిటను జేర్చి ముదంబున జోలఁ బాడుచు
న్నిదురను బుచ్చినట్టి సుఖనిర్ణయ మేమని చెప్పుదింక నా
పాదిగిలి వజ్రపంజరము పోల్వఁగఁ దల్లినిఁ బోల రెవ్వరున్ ॥ 30

ఈ రెండుశతకములలోఁ గడపటిదే ముందు వాగ్గిసిన ట్లూహింప నవకాశ మించుక యున్నను, అప్పావుమొదలి శతకమే కొన్నివిషయములలో మేలుగా నున్నది. దాక్షిణాత్యుఁడు, శుద్ధాంధ్రదావిడియు నగు కవి తెలుఁగుకవి కంటె బాగుగ వాగ్గియలేనిమాట వాస్తవ మైనను గొన్ని భావములు మృదువుగా నున్నవి. కోటగిరివారు వెలమవా

గున్నారు. తండ్రిని "వసుధాధిపుఁడు" అనినాఁడు. కావున నీ శతకకర్త పద్మనాయకుఁడు కావచ్చును. ఇదివఱకొక్క మాతృశతకమునకే మురియుచున్న మన కీ రసవంత మగు రెండవశతకము సంతోషము నినుమడింపఁజేయును. బాలుఁడు బాలికలును జదివి హృదయము నార్ద్రింపఁ జేసికొనవలసిన యీ శతకద్వయము నాంధ్రులు ప్రతియింటఁ జదివి నానంద వార్ధి నోలలాడుదురుగాక! స్త్రీలో నున్న మాతృత్వాంచ కంటెఁ బూజనీయ మైన సద్గుణము - స్వభావసిద్ధ మైన నైజము - మఱియొకటి యున్నదా? "అమ్మా!" యని పిలు వఁగలవా రందఱు నీ శతక ద్వయమును జదివి శతకమునం దలి పంచరత్నము లైనను వాక్కున నెల్లప్పుడు నలంకరించు కొందురుగాక! ధన్యు లగుదురుగాక!

---

## పారనంది సర్వేశ్వరశాస్త్రి

ఈతఁ డీ బ్రహ్మపురి వేంకటేశ్వర శతకము నొక్క వాసరములోఁ జెప్పఁగలిగితి నని వ్రాసెను. ఆత్మపూరి భామన, ఆదినారాయణ శెట్టి, వేంకటరంగములకు శతకాంతమున నాశీర్వాదము లున్నవి. బాలకులకు, భక్తులకు నీ శతక ముద్దేశించి కవి వ్రాసెను. ఇందలి బ్రహ్మపుర మెచ్చట నున్నది

తెలియదు. కవిత్వము లలితముగ నున్నది. ఈ కవి క్రీ. శ. 1840 కి బూర్వ్ం డై యుండవచ్చును. శైలికిం బద్యములు చూపెదను.

## బ్రహ్మపురి వేంకటేశ్వర శతకము

క. శ్రేయఃప్రాప్తికి సాధన
మాయుర్వర్ధనము నీపదార్చన వరకా
శ్రేయకరాన్యాయపరా
పాయహరా! వేంకటేశ బ్రహ్మపురీశా! ॥ 14

క. ఏ పాదము లోకత్రయి
వ్యాపించియు సుతలమందు బలిదనుజేంద్రుం
బ్రాపించెఁ దత్పదంబే
పాపగు శ్రీ వేంకటేశ బ్రహ్మపురీశా! ॥ 31

క. కామోదకి నందకముల
నామోదముతోడఁదాల్చి యరినికరంబున్
వే మాయింపవె నతను
త్రామా! శ్రీ వేంకటేశ బ్రహ్మపురీశా! ॥ 50

క. నయమున నాదాయములో
వ్యయమును దశమాంశఁజేసి వసుమతిలోఁ స
ద్వ్యయి సుఖమును యశమునుగను
రయమున శ్రీ వేంకటేశ! బ్రహ్మపురీశా! 65

క. నీచులతో సాంగత్యము
తాఁచుఁతోఁ జిలుకులాట తగదని మది నా
లోచింపవలయుఁ బాలిత
వాచస్పతి! వేంకటేశ! బ్రహ్మపురీశా! 72

———

# బహుజనపల్లి సీతారామాచారి

ఇతఁడు సుందరరాజశతకము, వినాయకశతకమును గూడ వ్రాసెను. గొప్పపండితుఁడు. శబ్దరత్నాకర మను నిఘంటుకర్త. ఈ శతకము క్రీ॥శ॥ 1847 లో వ్రాసెను. ఇతడు "నాగపట్టణ" పురవాసి. "అంబర, శైల, శిఖరి, ధరణులు" లోనిది వ్రాసెను. ఇతఁడు నామమువలననే వైష్ణవుఁడని తెలియఁగలదు. ఈతఁడు తెలుఁగుభాష కూపిరిపోసిన మహాత్ములలో నొకఁడు. తన పాండిత్యమును దేశజుల కొఱ కుపయోగించిన పండితులలోఁ జిన్నయసూరికిఁ బిమ్మట దాక్షిణాత్యులలో నీతఁడు గణనీయుఁడు.

## (1) సుందరరాజ శతకము

క. మలయజశిశిరతనురుచిర
జలరుహదళ సద్మశయన జలనిధిశయనా
కలరవకలిత కటకయుగ
సులలిత మృదుపదపయోజ సుందరరాజా! 67

క. అగణిత చరితగదాగ్రిజ
జగధీశ జగన్నిదాన శాంతాకారా
ఖగరాజఘనస్యందన
నగధర హరితేజ నాగనగకిరాజా! 80

క. హరమూల నామశరదా
శరదాసితగాత్ర భక్తజనహితవరదా

వరదామరచిరసురదా
సురదాస్యమహిత సురాజ సుందరరాజా॥ 88

క. శూర పరవారహర నర
నారాయణ యాదిదేవనాథ యవనిజా
జార, మహాపాతకహిమ
సూర యశోదాతనూజ సుందరరాజా. 97

క. దోషము లున్నను నీకృతి
దోషజ్ఞతవానిఁ దలఁచి త్రోవకమతి ని
ద్దోషత్వమెన్ని చేకొను
శోషితసాగర సుతేజ సుందరరాజా. 98

## (2) వినాయక శతకము

క. తల్లులు పరిగొన భక్తుల
కుల్లాసము పుట్టఁజేసి యురుమదభారల్
వెల్లిగొన సొంపునూనెడు
బల్లిదు నినుఁ గొల్తునయ్య భవు వెనకయ్యా! 11

క. వంకరతొండము చేటుల
పాంకముగల చెవులు పెద్దపొట్టయుఁ దగ ని
ర్వ్యంకల వందులు వొగడఁగ
బింకముతోఁ దాల్తుపయ్య పే ర్వెనుకయ్యా! 23

క. ప్రియ మెద్దియొ నీ కతి చిం
తయొనర్చుఁ బ్రేమ నీవెదకదేమొకో చిం
తయు వెదకునేల యిప్పని
కయి వృథా సా నెయ్యవిూవకద వెనకయ్యా. 96

క. పలుఁదెరఁగుల మొఱ లిడినను
బలుకఁగనే నోరు దెరవఁ బ్రాల్మాలెద వీ

యలసత గనియెొకొ నిను నే
యెలనాగయుఁ గోరదయ్య యెుద పెనకయ్యా! 81

క. తెలిసియెొ తెలియకయెో నే
సలిపిన నేరములు దలఁచి శిమపెట్టరు నీ
సలలిత కారుణ్యపుఁ జూ
పులు నాపైఁ బఱపుమయ్య పొరి పెనకయ్యా! 94

---

# శాంతానందయోగి

ఇతఁడు శాంతానందయోగిరామశతకము వ్రాసెను. వేదాంత బోధకము. వేమనశతక జాతిలోనిది. కవి వివరము లేమియుఁ దెలియవు. శైలికిఁ గొన్ని పద్యములు చూపెదను. ఇతఁడు 1850 ప్రాంతమువాఁడైయుండవచ్చును.

## శాంతానందయోగిరామ శతకము

క. తుచ్ఛసుఖంబున కొడఁబడి
హెచ్చుగ నీ దివ్యమహిమ యెఱుఁగక భూమిన్
చిచ్ఛనఁబడు మిడుతలవలెఁ
జచ్చిన నరులెంద ఱవని సద్గురురామా!

క. అజ్ఞానములను నెఱపుచు
ప్రజ్ఞలు బలుకుచును మట్టిపడియెడిదాకా
యజ్ఞానులతో స్నేహము
సుజ్ఞానుల కేల నిలను శుభకరరామా! 40

క. వనితలచే శృంగారము
వనితలచేఁ గలుగుకీర్తి వంశంబునకున్
వనితలచే నపవాదము
వనితలచేఁ జెడును తెలివి వసుధనురామా! 5

క. పురుషు సుషుప్తినిఁ జేసియు
బరపురుషుని సన్నిఁ జేసి బడకకు రాదీ
సి రమించి సుఖముఁబొందెడి
తరుణుల నమ్మంగదగునె దశరథరామా! 62

క. కాటేరి పంపకంబని
కూటంబులుఁగూడి మిగుల గుసగుసయనుచున్
గోటున కెఱిఁగించెదమని
మోటులు తమ యాప్తజనని మొరుగరె రామా! 73

క. వెన్నెల కందమ పున్నమ
కన్నుల కందంబుఁ జూపు కనుటయు మిగులన్
కన్నెల కందము సుగుణము
వెన్నుల కందంబె జొన్న వేడుక రామా! 86

---

# ఘక్కి వేంకటనరసయ్య

చిన్నతనమునందు బాలికలకుఁ గఱపు కుమారీశతక మను చిన్నపద్యముల శతకము నీతఁడు రచియించెను. తేట తెలుఁగుమాటలతో లోకోత్తరమైన నీతులఁ గఱపి బాలికలకు మంచి యుపకార మొనరించినాఁడు. విశాఖపట్టణము

నందలి క్రైస్తవపాఠశాలయందుఁ దెలుఁగుపండితుఁడుగా నుండెడివాఁడు. క్రీ. శ. 1836 లో నీతఁడు శకుంతలాపరిణయమును రచియించెను. ఇతఁ డైనబదివత్సరముల క్రిందటివాఁ డైనను గుమారీశతకమువలన నీతఁడు సుమతిశతకాది పూర్వకవులవలెఁ గీర్తిని గడించియున్నాఁడు. అధునికవాఙ్మయమునం దింత వ్యాప్తినొందిన మంచి గ్రంథ మింకొకటి చూపుట కష్టము. ఇతఁడు అమరపదకల్పద్రుమము, నారాయణస్తవము, మదనసాయకాపరిణయము, కవిదర్పణచ్ఛందము, నారాయణశతకము నను గ్రంథముల కూడ రచియించినట్లు కవుల చరిత్ర చెప్పుచున్నది. కుమారీశతకమునుండి కొన్ని పద్యము లుదాహరించెదను.

క. జపములు గంగాయాత్రలు
దపములు నోములును దానధర్మంబులు పు
ణ్యపురాణము పతిభక్తికి
నుపమింపను సాటిరాక యుండు కుమారీ.

క. అమ్మకు రెం డబ్బకు రెం
డిమ్మహిఁదిట్టించు కూతు రెందుకు ధర నా
దిమ్మరి పుట్టకపోయిన
నిమ్మళమని యంద్రు జనులు నిజము కుమారీ.

క. నడకలలో నడుగుల చ
ప్పుడు వినఁబడకుండవలయు భువిగుంటలు
కన్పడరాదు మడమనొక్కులఁ
బడఁతుల మర్యాద లెఱిఁగి బ్రితుకు కుమారీ.

క. పనిసేయునపుడు దాసీ
వనితవిధంబునను మేను వంపగఁవలయున్
ధనవంతుల సుతయైనను
ఘనతగలుగు దానివలనఁ గాదె కుమారీ.

ఈ శతకము నే నిప్పుడు చదువునప్పుడు నా బాల్యము నందలి మనోహరరంగములు నాకు జ్ఞప్తికివచ్చును. నా సోదరీమణు లీ శతకము చదివినప్పుడు నా కేయభిప్రాయములు కలిగెడివో, యే పుష్పములు పరిమళించెడివో, యే పక్షులు కిచకిచలాడుచు నెగిరెడివో యవి యన్నియు నా యా పద్యములు చదివినప్పుడు పూర్వజన్మము నందలి రంగములవలె జ్ఞప్తికి వచ్చి నాసోదరి చెప్పు చిన్నకథలు - మింటఁజుక్కలఁ జూచుచు వేసికొను పొడుపుకథలు స్మృతిపథంబున - నొక వింత యైన లోకము - బాలలోకము - కన్పట్టుచుండును.

## కుమారీ శతకము

క. ధర బక్కకులుఁడు వేంకట
నరసింహకవీంద్రుఁ డిట్టి నడతలు ధరపైఁ
దెరవల తెరువు లటంచును
జిరతరసత్కీర్తి వెలయఁ జెప్పెఁ గుమారీ.

క. అత్తపయిన్ మరఁదలిపయి
నత్తిన కోపమున బిడ్డ నేడ్పించుటకై
మొత్తినఁ దనకే కీడగుఁ
జిత్తములో దీనిఁ జింత సేయు కుమారీ. 28

క. బద్దకము సంజనిద్దుర
వద్దనుమీ దద్దిరంబు వచ్చును దానన్

గద్దింతు రింటివారలు
మొద్దందరు తోడివారు ముద్దుకుమారీ. 37

క. నవ్వంగ రాదు పలుమరు
నవ్విన చిరునవ్వుగాని నగరా దెపుడున్
గవ్వల వలె దంతంబులు
జవ్వనఁ గానంగఁ బడెడి జాడఁ గుమారీ.

క. ఎంతటి యాఁకలి గలిగిన
బంతినిఁ గూర్చుండి ముందు భక్షింపకు సా
మంతులు బంధువులును నిసు
మంత్తైనను జెల్లదందు రమ్మ కుమారీ. 62

క. ఇద్దరు గూడుక యొకచో
నొద్దిక మాటాడుచుండ నొదిగి యొదిగి యా
యొద్దికిఁ జనఁగూడదు తన
పెద్దతనం బెల్ల నణఁగఁ బెట్టుఁ గుమారీ. 96

ఈతని వంశమును గూర్చి కవులచరిత్రమునం దిట్లు వ్రాసిరి.

"ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. భరద్వాజగోత్రుఁడు. నారాయణ మంత్రి పుత్రుఁడు."

మంత్రిశబ్దమును జూచి శ్రీవీరేశలింగముపంతులు గారు పొరఁబడియుందురు. ఉత్కళదేశజు లగు నీ సృష్టికరణములు గూడ లౌక్యవ్యాపారధురంధరులై కరణములకు బదులుగా సృష్టికరణము లనియు, మంత్రు లనియు వాడుకొనుచున్నారు. వీ రుత్కళదేశస్థు లగు కాయస్థులో, బ్రాహ్మణులే సాంఘికవిప్లవమున మాఱికో తెలియదుగాని వీరి గోత్ర

నామాదికములు వీరొకప్ప డుత్కృష్టస్థితి నుండిన బ్రాహ్మ
ణులో, తదంశసంభూతులో యని యనుమానము కలుగు
చున్నది. వీరు సృష్టికరణములు. ఈ వంశములో నప్పల
నరసయ్య యను మఱియొక కవి కుమారశతకమును క్రీ॥శ॥
1860 లో వ్రాసియున్నాఁడు. ఈ సృష్టికరణములలోఁ బెక్కు
మంది కవులు కనఁబడుచున్నారు.

---

## మంత్రిప్రెగడ సూర్యప్రకాశకవి

ఈతఁడు మాడుగుల యాస్థానమునఁ గవిగా నుండెను.
కృష్ణభూపతి యితని పోషకుఁడు. కృష్ణార్జునచరిత్ర మనెడి
ద్వ్యర్థికావ్యమును బ్రాసెను. సీతారామచరిత్ర మనెడి
యాత్రాశ్వాసముల ప్రబంధమును భీమలింగశతకము నీతని
యితర కృతులు. కవి యాఱువేలనియోగి బ్రాహ్మణుఁడు,
ఆపస్తంబసూత్రుఁడు; హరితసగోత్రుఁడు; శరభనప్రుత్రుఁడు.
ఈ కవి క్రీ॥ శ॥ 1850 ప్రాంతముల మృతినొందెను. 19 వ
శతాబ్దపు మొదటిభాగ మీతని గ్రంథకరణకాల మన
వచ్చును. శైలికి శతకమునందలి కొన్ని పద్యములఁ జూపు
చున్నాను. ఇతఁడు ఉభయభాషలయందును జక్కని పాండితి
కలనాఁడు. ఈతఁడు పండితారాధ్యుని శివతత్త్వసారము
నెఱిఁగియుండె నని యీపద్యము చెప్పుచున్నది.

క. తత్పురుష బహువ్రీహుల
సత్పురుషులు రామదాస శబ్దార్థమిలన్
దాసీకృత జననీకృత
కాసల్యా భీమలింగ! కలుషవిభంగ!॥

మఱికొన్ని పద్యములు.

## భీమలింగ శతకము

క. ధనమబ్బు ధశనమబ్బున్
జనమబ్బును కీర్తియబ్బు సద్గతియబ్బున్
నినుఁగొల్చిన చాపీకృత
కనకాచల! భీమలింగ! కలుషవిభంగ॥

క. చెలువమర రాజసభలన్
బలుకని నరు నోరు బుధులు బొసిన యూరున్
కలిగియు లేని దనంబడు
కలకంథర భీమలింగ! కలుషవిభంగ॥ 58

క. కాయలు లేని మహీజము
కోయిల లేనట్టి వనము గుడిలేని పురం
బాయిత మోదముఁ జేయవు
కాయజహర భీమలింగ! కలుషవిభంగ॥ 60

క. జీతంబు లేని కొలువును
దాతలు లేనట్టి పురము తమి లేని కవల్
ఖ్యాతిని బొందకయుండును
కాతుకయుత భీమలింగ! కలుషవిభంగా॥ 64

క. తొంబదిరెండు పదే డె
న్నంబడు శాలివాహన శకంబుల్ శా

క్లంబగు చైత్రికి నీశత
కంబయ్యెను భీమలింగ! కలుషవిభంగ॥ 117

క. హరితసగోత్రి పవిత్రుఁడు
శరభేశ్వరమంత్రి యతనిసతి సీతమయా
యిరువురకును దనయుఁడ శం
కరపురహార! భీమలింగ! కలుషవిభంగ॥ 119

---

# శ్రీ నివాసకవి

త్రిపురసుందరీశతక మను ప్రాఁత యచ్చు గ్రంథ మొకటి తప్పుల తడక చిక్కినది. తెలుఁగులిపిలో ముద్రించిన యీగ్రంథము తెలుఁగువాఁడు చదువ వీలులేని వింతస్థితిలో ముద్రాపకులు ముద్రించిరి. ఇది 1888 సం॥రములో కవిరంజనీముద్రాక్షరశాలయందు ముద్రించిన ప్రతియొకటి, యంతకుఁ బూర్వపు దొకటియుఁ గనఁబడినవి. రెండునుచేర్చి చదివినను పద్యము రాదు. అందుఁ గొన్ని పద్యము లిట్లున్నవి.

"కూరిమితోడ నామదిని కోరిన కోర్కె లొసంగు మిప్పుడున్
వీరునుగాక వాకెవరు మిక్కిలి యెవ్వరులేరు దిక్కు యో
భైరవి! శాంభవీ! పరమపావని! నీ నిజదాసుఁ డేను యో
సారసనేత్రినీ! త్రిపురసుందరి! యాదిపురీనివాసినీ!॥

పైతప్పులు కొన్ని కవివో కావో? తెలియదు.

"బంగరుబొమ్మ నీకు నతిభక్తుఁడు దాసుఁడు శ్రీనివాసుకుఁ
ముంగల దీవనిచ్చి యతిమోదమునన్ గరుణించినట్లు నీ
వుంగర మిందు నా కొసఁగు మొక్కటి నేఁడడియాలమిమ్మ్మ యో
మంగళదాయి నిన్ని పుడు మున్ననతో నతిభక్తిఁగొల్తు నో
సంగరకేళినీ! త్రిపురసుందరి! యాదిపురీనివాసినీ॥

భక్తుఁడును, త్రిపురసుందరీశతకకర్తయు నగు శ్రీని వాసునిఁ బ్రోచినట్లు నన్ను కాపాడు మని శతకపఠకుఁడు ప్రార్థించినట్లు కవి ప్రాసెనో — లేక కవివేఱును, పై పద్యము నందలి శ్రీనివాసుఁ డను భక్తుఁడు వేఱు నని కవి యభిప్రాయమో తెలియదు. కవిపేరుగాని యితరవివరములు గాని తెలియనందున "శ్రీనివాసునిన్" యైయుండునో? అట్లు పాఠము మారినను గవి యాతఁడే యనుటకుఁ బైపద్యమునం దన్యాయ మగుట లేదు. కావున శతకకర్తనామ మనుమాన ముతోఁ గూడినది.

న్యాయము లేకపోయె భువినాథుల నీతులు తప్పిపోయె న
న్యాయపుఁ గాలమయ్యె భువనంబుల వింతలు బుట్టుటయ్యె నా
న్యాయము ధర్మదానములు నాఁటికి నేఁటికి తీసిపోయె న
మ్మాయలు నెక్కువయ్యె సురమత్తత భూమిని నిండిపోయె కం
జాయతలోచనీ! త్రిపురసుందరి! యాదిపురీనివాసినీ॥

నైలికిఁ గొన్నిపద్యములఁ జూపెదను. ఈ శతకము మిక్కిలి ప్రాచీన మైనదేమో? ఏ వివరములును దెలియవు. కవులు నామములు, గ్రామనామములు గల కొన్నిపద్యములఁ గూడఁ జూపెదను.

## త్రిపుర సుందరీ శతకము.

ఉ. కాళివరప్రసాదకవికాళి సరస్వతి భద్రకాళి కం
కాళి కృపాళి శూలికరకాళి మహోగ్రభయంకరీ జగ
త్కాళి మరాళి శక్తి ధరకాళిని యుజ్జయినీపురీ మహం
కాళినియైన దేవి ననుఁగావుము నిన్నిపు డేను గొల్తు నో
చోళనృపార్చనీ! త్రిపురసుందరి! యాదిపురీనివాసినీ ॥

ఉ. లోకములోన రాక్షసుల లుంఠము జేసియు ఘోరమా మహా
భీకరమైన దేహముల ప్రేగులువారఁగఁ దీసి జందెముల్
జేకొని వేసితీ బిరుదు చిహ్నము లొప్పఁగ సర్వలోకముల్
నేకముగాఁగ నేలిన మహేశ్వరి నిన్నిపు డేను గొల్తు మో
క్షాకరినీవె యో త్రిపురసుందరి! యాదిపురీనివాసినీ ॥

ఉ. రుద్రుని కెన్నిరూపములొ రూఢిగ నన్నియుఁ దాల్చి నీవు నా
ముద్రవహించి యీశ్వరుని మోహనలీల విలాసలోలవై
భద్రకరంబు సేయుచును పాపములెల్లఁ దొలంగజేసి హై
మాద్రికొమార్తవైన పరమాత్మని నిన్నిపు డేను గొల్తు నో
సద్రసతల్లోనినీ త్రిపురసుందరి! యాదిపురీనివాసినీ! ॥

ఉ. అంబరవీథినుండి ప్రశయంబుగ నొక్క ముహూర్తమందు వ
ర్షంబుగ స్వర్ణసంఘములు చాలుపుగాఁ గుతిపింపఁజేసి లో
కంబులఁ గీర్తిఁజెందియుఁ బ్రికాశినివో బెజవాడ కన్యకా
ర్ణాంబవు నీవె యాదిగదవమ్మ నిజంబుగ నిన్ను గొల్తు నో
సాంబసదాశివే త్రిపురసుందరి! యాదిపురీనివాసినీ ॥

ఇట్లే మధురమీనాక్షి, అరుణాచలదేవి, శ్రీకాళహస్తిజ్ఞానప్రసూనాంబ, కంచికామాక్షి, కాశీవిశాలాక్షి మొదలగు దేవతల వీవే యని యనేకప్రదేశముల నున్న దేవీమూర్తులఁ గొన్ని పద్యములలో వివరించెను.

ఉ. మల్లియతీఁగవంటి నడుమా కమలంబులవంటి కన్నులున్
మొల్లలవంటి పల్వరుస మోహనచంద్రినివంటి మోముతో
నల్లికవంటి పాపజడ యందముతో శివకామవల్లి నా
తల్లివియైన నీదు పదదాస్యము నెప్పుడు సల్పుచుందునో
సల్లలితాంగినీ త్రిపురసుందరి! యాదిపురీనివాసినీ ॥

ఉ. వ్యాస పరాశరాది నవవ్యాకరణజ్ఞుల రూఢతత్వ సం
భాసుర మానియోగికుల పండితచంద్రిల మున్న కాళికా
దాసుని బోల్చినట్టులను ధన్యునిఁజేసి తరింపఁజేయ నీ
దాసునిగాఁగ నెంచవలె తత్వవిలాసిని నిన్నెగొల్తు వి
శ్వాసగుణాత్మనీ త్రిపురసుందరి! యాదిపురీనివాసినీ ॥

అంత్యజుఁ గొల్చుట కాలమాయె ననియు, మ్లేచ్ఛులు సంచరించు చున్నారనియు, తాను పరదేశవాసి ననియు, తల్లి దండ్రుల నుండియు, పుత్రపౌత్రులనుండియు వీడితి ననియుఁ గొన్నిపద్యములలోఁ జెప్పెను. "బంగరుబొమ్మ నీకు నతి భక్తుఁడు దాసుఁడు శ్రీనివాసుకుఁ" "న్యాయము లేకపోయె భువినాథుల నీతులు తప్పిపోయె ననన్యాయపుఁ గాలమయ్యె" నని శతకాంతమున రెండుపద్దెములలోనుఁ జెప్పెను.

---

## రుంరునామారుతము వేంకటసుబ్బకవి

ఇతఁడు శ్రీసూర్యనారాయణశతకమును రచియిం చెను. ఇది మయూరకవి వ్రాసి దేహారోగ్యమును బొందె

నని చెప్పు సూర్యశతకము మాదిరి వ్రాయవలె నని కవి వ్రాసెను. శతకాంతమునఁ దన్నుఁ గూర్చి యిట్లు వ్రాసికొని నాఁడు.

పటువాజ్జాలుఁడు, రామరాన్వయుఁడు, శుంభద్రామ సూర్యాత్మ వి
స్ఫుటసంభూతుఁడు సూర్యమోహుపదసత్పూజారతుండైన వేం
కట సుబ్బయ్య కవీంద్రుఁ డీ శతకము న్గావించి యుష్మత్కృపన్
జటులారోగ్యముఁ జెందెఁగాన నిది భూచక్రమ్మునఁ నిత్య ప
ర్యటనంబు న్గని యుండుఁ గాత సుచిరంబై నీకృతుల్ చిత్ర్పకా
శలు కోరింగొని సాఁచెదన్ జగములన్ శ్రీసూర్యనారాయణా! 100

కవి యీ శతకము వ్రాసి తానుఁ గూడ నారోగ్యము నొందెనట. శైలికిఁ గొన్నిపద్యములఁ జూపెదను. ఈతని పద్యములలో ఝూర్జటి పోకడలును గనఁబడుచున్నవి – కవి క్రీ॥ శ॥ 1850 ప్రాంతముల వాఁడైయుండును.

శా. ప్రీతఃకాలమునం దెవండయిన సద్భక్తిన్ గృతస్నాతుఁడై
ధాతాంతఃకరణైకనిష్ఠతముఁడై దండప్రణామంబులం
జేతు ల్మోడ్చి నుతు ల్వచింపుచు మిమున్ సేవించినం జాలదే
సేతుస్నానఫలంబు వేరెగలదా శ్రీసూర్యనారాయణా! 7

శా. బంధాకోరులు కొంద తియ్యవనిపైఁ బ్రత్యక్షదైవంబుగా
డెందంబందుఁ దలంపలేక కడు వ్యాధిగ్రస్థులై యుందు రో
మందేహాసురమానభేదనచణా మార్తాండ నీవాఁడ నా
నందబ్రహ్మమయుండ వీ పనెద గానన్ నన్నుఁ బోషింపవే
సిందూరారుణవర్ణ బాల్యకిరణా శ్రీసూర్యనారాయణా ॥ 8

శా. నీ మంత్రంబు జపించు కుంతి మునివాణి న్మెచ్చి తాఁ గన్యయై
యేమాటిక్కిన్ సుతుఁ గోరెఁ గోరనటు నీవెంతో విచిత్రంబుగా

నామాట్కిన్ దగవజ్రివర్మని మహా యాజానుబాహున్ వెసన్
గామాకారుని రత్నకుండలధరుం గర్ణుం బ్రసాదింపవే
నీ మాహాత్మ్య మెఱుంగ బ్రహ్మతరమే నీ మాయ నీకే తగున్
శ్రీమదభక్తనిదానవార్ధికరణా శ్రీసూర్యనారాయణా! 28

శా. బాలార్క్-ప్రభ లుట్టిపడ్డగతి శుంభత్తేజులై రక్తగం
ధాలంకారులు రక్తపుష్పధరు లుద్యద్రిక్తవర్ణాంబరుల్
నాళీకాప్తమణీప్రభూషులు విమానప్రిస్ఫురద్ధ్యానకుల్
నీలోకంబున నుండుభక్తులు పునీతు ల్నిత్య లెన్నంగ దు
శ్శీలారణ్యదవానుతీక్ష్ణకిరణా శ్రీసూర్యనారాయణా! 39

శా. దేవుం డెక్కడ నుండు నంచనఁగ నం తే మిన్నుఁ జూపింతు రా
దేవుం డీవని పల్క-రాదె మది నర్థిన్ సంశయం బెందుకో
దేవాధీశ్వర హంసనామక మహా తేజోనిధీ పామరుల్
దేవుం డీ వనలేరు పెద్దలు మహాదేవుండ వీ వందు రో
భావాతీత సుయజ్ఞకర్మఫలదా పద్మాప్త సర్వేశ్వరా
శ్రీవిఖ్యాత యశోవిభూషణచణా శ్రీసూర్యనారాయణా! 55

శా. కాయల్గాచెను మొర్రిక్క-ర్రెమొక్కి కరము ల్క-ంఠంబు రా సెన్ నెరా
యాయాసంబున నీ కృతు ల్బలికి యింకా నీకటాక్షంబు రా
దాయెన్ బ్రోచుట కస్తి నాస్తి యిద మర్థంబంచు నీ వన్న కా
శీయాత్రేని చరించివత్తు సెలవా? శ్రీసూర్యనారాయణా! 6

---

## సాహెబు రాణి రామన్న

ఈతఁడు సీతాపతిశతక మను గ్రంథమును వ్రాసెను. మనోహర మైన పద్యము లున్నవి. కొన్ని పూర్వకవిపోకడలు

అనుకరణములును లేకపోలేదు. మృదుమధురమైన శైలి. శతకము కడపటిపద్యమువలన నీతడు వీరస్న రాజమాం బల పుత్రుఁడుగ దెలియుచున్నది. ఇంటిపేరువలన నీతఁడు మాధ్వుఁడని యనుమానము కలుగుచున్నది. ఇతని పూర్వుల కిది బిరుదమై యుండనలెను. కవికాలనిర్ణయమునకుఁ గాని యితర విషయములకు గాని యాధారములగు సంగతులులేవు. కాని యీతఁడు క్రీ.శ. 1850 ప్రాంతము వాఁడు కానోపును. శైలికిఁ గొన్నిపద్యము లుదాహరించెదను.

శా. కళ్యాణప్రద సచ్చరిత్ర మునిహృత్కంజాతసంచార కా
సల్యాగర్భసుధాబ్ధిసీతకర పాషాణస్వరూపాయితా
హల్యాశాపవిదూర సేవకనికాయాధార రక్షింపవే
కళ్యాణాచలచాపసన్నుత నమస్కారంబు సీతాపతీ॥ 22

శా. కన్యావిక్రియులై ధనంబున కపేక్షం బెంది లోకంబునం
దన్యాయం బొడిగట్టుకోఁ దలచిఁ దుర్వ్యాపారు లూహింప సా
మాన్యప్రాభవ మిచ్చయించి రకటా! మర్త్యాళి శిక్షింపలే
రస్యల్ నీవు సహించియుండుటకు చోద్యంబయ్యె ॥సీ॥ 9

మ. బలువైతోఁచ నసాధ్యమైనపని నీపైఁ బెట్టఁగాలేమ నీ
వరకాసైన ధనంబులో వ్యయము సేయన్ వద్దు నా కార్య మె
వ్వరితోనైనను దెల్పు సేయుమనరాదే వాగ్వ్యయంబాట కే
జలుపన్ జొచ్చెద నెట్లొసంగెదవు మోక్షం బింక ॥సీ॥ 14

మ. సొగసొవేలుపు మేనిపొనిగనిగల్ జూపట్టు నెమ్మోనితో
నగవొప్పారెడు ముద్దు నెమ్మొగముతో మూడెంపు హొంబట్టు
శాల్జిగిమేన న్వలెవాటుతో పుడమిచూలిం గూడితమ్ముండు గో
ల్వఁగ నీ వెన్నఁడు వచ్చి నిల్చెదవు మోక్షం దండ్రి ॥సీ॥ 20

మ. ధరపై బట్టకుఁ బొట్టకై యొకని చెంతంజేరి యాచింపుచుం
దిరుగంజేసితి వింక సద్గతిని జెందే మార్గ మేమైన నా
కెఱుఁగం దెల్పకపోతి వీవఱి కయో యేమందు నాకర్మ మో
కరుణే లేదో మొఱాలకింపవు పరాకా యింత ॥సీ॥ 25

మ. అడుగంబోవుట కన్న లాఘవము, కన్యాదానముం బోలి చూ
ప్పడుదానం బన్యతంబుకన్న, ఘనపాపం, బర్థి యాచించిన
న్వాడి దా నిచ్చుటకన్న గీర్తియును, నెవ్వాల్పాంచు కన్న న్వెత
ల్పుడమి న్లేవు తలంప నీకు సరి వేల్పు ల్లేరు ॥సీ॥ 29

మ. ధర నావంటి మహాపరాధుఁడొక మర్త్యశ్రేణిలో లేడు ని
గ్గురు లెన్నంగను నీకు మించ నిల నార్తత్రాణ దీక్షాధురం
ధరులైనన్ మటిలేరు సత్యమిఁక నీ దాసుండవై 'యన్యథా
శరణంనాస్తి' యటన్న న్యాయమున నిచ్చ ల్గొల్తు ॥సీ॥ 60

శా. చుం చల్లాడగ రావిరేకు గతులం జోద్యంబుగా గల్లు గ
ల్లంచుం గజ్జెలు పాదపద్మముల బ్రాయ శ్రోణిల న న్నెత్తుకో
మ్మంచుం జిందులు ద్రొక్కుచుం జనని కాహ్లాదంబుఁ గావించు నా
చంచద్బాలమనోహరాకృతుని నిచ్చల్గొల్తు ॥సీ॥ 64

మ. సిరు లీఁ జాలుదుగో మనోరథములన్ సిద్ధింపఁగాఁ జేతుగో
గుటిగానమ్మె నితం డటంచు మదిలో గోరంత చింతింతుగో
కరుణం బాముల కడ్డ మయ్యెదరో మోక్షం బిత్తుగో తోచఁ దీ
నరుల న్వేడెద రేల సత్కవులు దీనత్రాణ ॥సీ॥ 83

మ. పుడమిన్ సాహెబురాణవంశకలాశాంభోరాశి సంపూర్ణచం
ద్రుఁడు వీరన్నకు రాజమాంబకు సుపుత్రుండైన రామన్న సాం
పడరంగా శతకం బొనర్చియు సముద్యద్భక్తి నర్పించెఁ బ్రే
మముడిచేగైకొని పోవు డెప్పుడును లేములాబపి ॥సీతా॥ 108

కవి చాల బీదవాఁడుగా నుండినట్లును, నరకృతు
లిచ్చి విసిగినట్లును, కావ్యకన్యల విక్రయించుట దుష్కర్మ

మని నికసించియుండినవాడుగను గనఁబడుచున్నాడు. ధూర్జటి, జగన్నాయక, నారాయణశతకముల పోలిక లున్నవి. గ్రంథభాహుళ్యము శంకించి మానితిని. ఈ శత కము నందలి పద్యము లింకను మనోహరకల్పన లున్నవి కలవు.

---

## బండి బొపనమ్మ

ఈమె మధురాపురి మీనాక్షీ దేవిపై నీ కందశత కము గ్రాసియుండెను. మీనాక్షీ పాండ్యరాజ్యపుత్రి యని వాడుక. ఈమె గోపాలుని సోదరి. (87) ఇతరవివరము లేమి యుఁ దెలియవు. కవన మతిసొగసుగ నుండి స్త్రీలశతకములలో స్త్రీదేవతపైఁ జెప్పినది మనోహరముగ నున్నది. స్త్రీవిద్య మనదేశమునందు బూర్వము ప్రచారములో లేదనుకొనువారి కీ శతకకవులచరిత్రమునందుఁ గొన్ని కవయిత్రీమణుల చరి త్రములు కనఁబడును. ఈమె క్రీ॥శ॥ 1850 కిఁ బూర్వ ముండి యుండవచ్చును.

### మీనాక్షీ శతకము

క. బంగారపుఁ బళ్ళెరమునఁ
జెంగలువలఁ దమ్మిరాజ చేమంతు లిడి ని

న్నింగనలు పూజ సల్పంగ
శృంగారపు బొమ్మవైతి శ్రీమీనాక్షీ. 6

క. అంబా! యోజగదంబక
దంబాటవినిలయుకొమ్మ! దయఁజూడమ్మా
బింబాధరి హైమవతీ
యంబుజముఖి గౌరిదేవి! హరుమీనాక్షీ! 13

క. దీపింతువు భక్తులయెడ
మాపింతువు కలుషములను మది నిను నమ్మన్
గోపింతువు దుష్టులఁ గని
వ్యాపింతువు లోకములను వరమీనాక్షీ. 30

క. మానవజన్మము లెత్తిన
మానసతులు నీదు కరుణ మంజులభక్తిన్
మానసతలమున మిమ్మన్
మానకఁ గొనియాడి రెలమి పుహీ మీనాక్షీ. 62

క. పరహితము జేయ జగతిని
పరుసొమ్ముల కాసపడక పరు మే లోర్వఁ
నిరతము మదిఁగల్గిన నర
వరులకు నొక కొఱఁతలేదు వరమీనాక్షీ. 91

---

## వెండిగంటము గురునాథము

మన మిదివఱకుఁ బ్రబంధకవులచరిత్రములవలనఁ బైడి
గంటము వారు వ్రాసిన గ్రంథములు వినియున్నాము. ఇప్పు

డీ కవి వెండిగంటము గురునాథ మనినప్పుడు పాఠకులు మం
దహాసవదనులు గాకపోరు. ఇతఁడు సరస్వతీశతక మెవ్వరు
వ్రాయలే దని వ్రాసిన కారణముననే కాఁబోలు వెండిగంట
మువాఁ డయ్యెను. ఇతని కాల మీ కింది పద్యమునఁ జెప్పు
కొనెను. క్రీ॥ శ॥ 1854 లో నున్నవాఁడు.

## సరస్వతీ శతకము

చ. ఘనముగ శాలివాహన శకాబ్దము లాఱును నేడు నేడు నొం
డని యొడి సౌమ్యవత్సరమునందలి రెండవమాసమందు దె
ల్లని జిగిరెక్కయందు నకలంక యజుశ్శ్రుతిశాఖ విప్రసం
జననుఁడు శారదాసతి కొసంగెఁ గృతిన్ గురునాథుఁ డార్ద్రుతిన్ ॥

చ. చదువగవచ్చు వేదములు శాస్త్రములున్ స్మృతులున్ బురాణముల్
చదివెడివేళ నీవు సరసంబుగ నా రసనన్ వసించి స
మ్మదమునఁ బల్కఁగన్న బుధముఖ్యులు మెచ్చ సదుత్తరంబు తో
చదువగద భక్తరక్షణవిచక్షణి సత్యవతీ సరస్వతీ ॥ 9

చ. తెలుఁగు కవిత్వ మల్లఁగల ధీరులు సర్వసురాంకితంబులై
చెలగఁగ గొన్ని సత్కృతులు చేసి రిలఁ భవదీయనామ సం
కలితముగాగ నొక్క శతకంబు రచింప రదేమొ తత్కృతుల్
తెలియఁగనీవె యాదనియొ ధీమతి సత్యవతీ సరస్వతీ ॥ 11

ఊ. మువ్వురు తల్లు లెల్ల జగముల్ పరిపాలనచేయనైన మీ
మువ్వురిలోన నిర్వురకుఁ బుట్టువునున్ దలిదండ్రిలున్ గలా
రవ్వరొ నీకుఁ దల్లియెవరైరొ యెఱుంగను గిన్క మాని లే
నవ్వనఁ దెల్పు మీసరవి నాయమ సత్యవతీ సరస్వతీ ॥ 23

చ. కవితయు నా నెఱుంగరు జగంబున మున్నట వామలూరు సం
భవుఁడు భవత్ప్రసాదమున పద్యనిబంధము రామమూర్తిపై

శివకరదేవభాషను సృజించిన వ్యాసుఁడు కాళిదాసుఁడు
న్నవలఁ బ్రసిద్ధులైరి జగదంబిక సత్యవతీ సరస్వతీ ॥ 66

చ. అవనిఁ దెనుంగు కావ్యముల కాదిగురుం డగు నన్నపార్యుఁడున్
గవికులసార్వభౌముఁ డనఁగాఁదగు తిక్కనసోమయాజియున్
భువననుతప్రకాశుఁడగు పోతనమంత్రియు నీదయన్ మహా
కవు లని లోకులెన్న సడిఁగాంచిరి సత్యవతీ సరస్వతీ॥ 67

———

## ఈడుమూడి సూరప రాజు

ఇతఁడు శ్రీవేంకటేశ్వరశతకమును రచియించెను. "ద్వారకా తిరుపతి వేంకటాచలపతీ ననుఁ బ్రోవుము వేగ శ్రీపతీ!" అని మకుటము. ఇతనిది గోదావరీమండలములోని జొన్నాడ యను జిన్నవాడ కాపురము. ఈ జిన్నవాడకడ బ్రహ్మయజ్ఞము చేయుటచే దీనికి యజ్ఞవాటిక యని పేరు కలిగినదఁట. అది యచ్చతెలుఁగున జిన్నవాడ యైనదఁట! ఈ యుత్పత్తి యిటీవలివా రూహించియైన నుందురు. లేదా బ్రహ్మ కాకపోయినను బ్రాహ్మణులైన నచ్చట యజ్ఞముచేసి యుంట నీ పేరు వచ్చియుండవచ్చును. ఇతఁడు జనార్దన స్వామి భక్తుఁడు. జొన్నాడ జనార్దనస్వామిపేరఁ గూడ నీతఁ డొక శతకము రచియించియుండును. ఇతనిది వందివంశము, అనగా భట్రాజు. ఇంటిపే రీడుమూడివారు. సూరయ నర

సమ లను దంపతులకుఁ గుమారుఁడు బ్రహ్మరాజు. అతని భార్య భద్రమ. ఈ యిరువురకుఁ బుత్రుఁడు ప్రస్తుత శతక కర్త యగు సూరపరాజు. ఇతని గురువు "అనంతకవి."

చ. ఇరువుగ నీవు కుక్షి నిరునేడు జగంబులు దాల్చి దిట్టవై
బెరుగు టుదెట్లు నేర్చితి వభేద్యచరిత్ర మహోత్మ ద్వారకా
తిరుపతి వేంకటాచలపతీ ననుఁబ్రోవుము వేగ శ్రీపతీ.

చ. వర యతి లక్షణజ్ఞులగు వందిత సత్కవు లెల్ల మెచ్చఁగా
గరిమను నేక ప్రాసశతకం బొనఁగూర్చి సుపుష్పమాలఁగో
నరహరి మీ కొనర్చెదను నారదగానవిలోల ద్వారకా
తిరుపతి వేంకటాచలపతీ ననుఁబ్రోవుము వేగ శ్రీపతీ.

ఈతఁడు చెప్పినట్లు "ర"కారప్రాసముతోఁ బద్యము లన్నియు గట్టి ప్రయత్నముచేసి వ్రాసినాఁడు. అందువలననే భావము లిచ్చమెయి సంపూర్ణత నొంది నూతనము లైనవి కాకపోయినని.

ఈతఁ డాదికవిస్తుతియందు తిక్కన్న, భట్టుమూర్తి, బమ్మెర పోతన్నలను మాత్రము స్తుతించియున్నాఁడు. తన కులమువాఁ డగుట భట్టుమూర్తినిఁ గూడ స్తుతించెను. భట్టు మూర్తి యనఁగా రామరాజ భూషణుఁడా? మూర్తియా? అనుతగ విక్కడఁ దేలదు. మొత్తముమీఁద గవి 16 వశతా బ్దము నకుఁ బిమ్మటవాఁ డనుటస్పష్టము. జొన్నాడ ప్రాంతముల

విచారణ మొనర్చినచో నీతనివంశమువారివలన నేమైన వివర
ములు తెలియవచ్చును. నై లికిఁ గొన్నిపద్యములఁ జూపెదను.

చ. హరునకు ప్రొక్కి పార్వతికి నంజలిఁ జేసి వినాయకాఖ్య దే
వరకు నమస్కరించి మది వాణికి దండ మొనర్చి చంద్ర భా
స్కరులకుఁ గేలు మోడ్చియును గబ్బము మీ కొనఁగూర్తు ద్వారకా
తిరుపతి వేంకటాచలపతీ ననుఁ బ్రోవుము వేగ శ్రీపతీ॥ 2

చ. వరకవితాపటిష్ఠుఁడగు వ్యాసునకున్ మఱి తిక్కయజ్వకున్
నిరతము భట్టుమూర్తికిని నిత్యము బమ్మెర పోతరాజుకున్
సరవిని ప్రొక్కి మీకుఁ గృతి చంపకమాలలుఁ గూర్తు ద్వారకా
తిరుపతి వేంకటాచలపతీ ననుఁ బ్రోవుము వేగ శ్రీపతీ. 4

చ. హరుఁడట నీకు మిత్రుఁడు హిమాలయపుత్రి నుతించు భక్తతా
వర ముచికుంద భీష్మ శుక వ్యాస పరాశర వాల్మీకి తుం
బురు లట నీవు నామరుచి నొందిరి మూఢుఁడ నేను ద్వారకా
తిరుపతి వేంకటాచలపతీ ననుఁ బ్రోవుము వేగ శ్రీపతీ. 39

చ. శరనిధిఁ గట్ట నావుడుత సంతస మందుచు నైకతంబులో
బొరలుచు గట్టునై దులిపిపోవుటఁ జూచి దయాపరుండనై
తరుణమునందు దానినట ధన్యను జేసిన తండ్రి ద్వారకా
తిరుపతి వేంకటాచలపతీ ననుఁబ్రోవుము వేగ శ్రీపతీ. 53

---

## చేకూరు సిద్ధి

ఇతఁడు "వేదమార్గప్రతిష్టాపనాచార్యులభయవేదాం
తవర్తనులు నల్లగొండ నృసింహాచార్యులు కుమారుఁడు

లక్ష్మీనరసింహాచార్యుల కరుణచే" విష్ణుపురాణాది వివిధ కృతులు తెలిఁగించినవాఁడు. క్రీ॥శ॥ 1868 వ సంవత్సరము నకే యీశతకము ముద్రితము. ఇందలి యెల్లమాంబాపుర మెచ్చటిదో? ఈతని వివరము లేమియుఁ దెలియవు.

## వేణుగోపాల శతకము

సీ. మందరధర దివ్యమంగళవిగ్రహ
గ్రహరూప పరమాత్మ కనకవసన
సనకాదియోగిహృత్సరసిజ దినమణి
మణిమయోజ్వలభూష మంజుభాష
భాషాధినాథ సంభావిత పదపద్మ
పద్మాసతీలోల పాపహరణ
రణధరాస్థలి దుష్టరాజన్య మర్దన
ధననాథసఖిమిత్ర దానవారి

వారిజాయత నేత్ర గీర్వాణపోష
పోషకుఁడ వంచు నెంచితిఁ బ్రోవు నన్ను
ఎల్లమాంబాపురీవాస హితవిలాస
వేణుగోపాల పాలితవిబుధజాల. 14

సీ. అడవి దహించు దావాగ్ని కైవడిమదీ
యాంతర్బహిశ్శత్రుగ్రహత మొనర్పు
వనదంబు నిర్జించు వాయుగతిని మదీ
యాంతర్బహిశ్శత్రు హత మొనర్పు
మంధకారము రవి హరియించు క్రియ మదీ
యాంతర్బహిశ్శత్రు హత మొనర్పు
శైలముల్ భేదించు శతకోటివలె మదీ
యాంతర్బహిశ్శత్రు హత మొనర్పు

గజసమూహంబు గడపు సింగంబు కరణి
మామకాంతర్బహిశ్శత్రు మథనజేయు
మెల్లమాంబాపుకీవాస హితవిలాస
వేణుగోపాల! పాలితవిబుధజాల!.

## చీదెళ్ల రామకవి

ఇతఁడు కృష్ణగురుశతక మను కందపద్యశతకమును వ్రాసెను. కవి వివరము లేమియుఁ దెలియవు. పద్యములు వేదాంతప్రతిపాదకములు క్రీ॥ శ॥ 1850 కిఁ బూర్వుఁడై యుండును.

### కృష్ణగురు శతకము

క. నిర్మలసంపూర్ణుఁడవై
కర్మాతీతుండవగుచు గైవల్యుఁడవై
మర్మము లేకను చిక్కక
ధర్మాకృతి వెలుఁగుఁ దీవె తథ్యము కృష్ణా॥ 34

క. సంకల్పమె బంధంబని
సంకల్పక్షయమె మోక్షసౌఖ్యంబని యా
సంకల్ప మసంకల్పుల
శంకలు విడియుందు వీవె చక్కఁగఁ గృష్ణా॥ 52

క. జ్ఞానంబు నెఱిఁగి నంతట
గానంబడు నఖిలజీవగతి దేహములన్

గానక యవి వాచ్యంబని
పోనడిచిన యాత్మవీవె పూర్ణము కృష్ణా॥ 80

క. పట్టును విడుపును లేనిది
బట్టబయలనుండఁ జూచి పట్టును విడుపుల్
పట్టక యూరక మదియును
చట్టువలెన్ గదలకుంట సౌఖ్యము కృష్ణా॥ 97

క. అందమగు కందశతకము
వందిత చీడెళ్ళరాము వరభక్తుఁడ నే
నందముగా నీ కొసఁగితి
పొందుగ ధరియింపవయ్య పొలుపుగ కృష్ణా॥ 100

---

# పాటూరి లక్ష్మీనృసింహకవి

ఇతఁడు దేవరాజు పుత్రుఁడు. తిక్కనసోమయాజి సంతతివారి కిప్పుడు నెల్లూరుపాంతములఁ బాటూరివా రని వాడుక కలిగినది. తిక్కన తాతయింటిపేరు గుంటూరువా రందురు కాని తిక్కననాఁటికిఁ గొట్టరన్నువా రని దశకుమార చరిత్రకర్తాదిసాక్ష్యమిచ్చుచున్నది కదా! ఈ లక్ష్మీనర సింహకవి నెల్లూరిప్రాంతమునందలి పాటూరువంశమువాఁడై యుండనోపును. ఇతఁడు క్రీ॥ శ॥ 1858 కి బూర్వుఁడని మాత్రము తెలియుచున్నది. కవి మంచి పండితుఁడు. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## లక్ష్మీనృసింహ శతకము

శా. పక్షిశ్రేష్ఠ తనదీనపాలన సదాపన్న ప్రసన్నాత్మ సం
రక్షాశిక్షిత దానవేంద్రవరదా దారిద్ర్యమాతంగ హ
ర్యక్షా సూక్ష్మ సకీరదర్శనము నిమ్మాలస్యమున్ వీడ వే
లాక్షాసార నిభాధరారుణవిభూ! లక్ష్మీనృసింహప్రభూ!॥ 13

మ. జననం బెత్తియు నిన్నుఁ దక్క మఱి యే సామాన్యులా వేల్పులన్
మనసం బెన్నడు సేసి నే నెఱుఁగ శ్రీమంతుండ నాపాల నీ
వనుకూలంబుగ నుండితేని వినుమా యబ్జాసనుం డెంత క
ల్లనఁగా దీ వచంబు గావవె విభూ! లక్ష్మీనృసింహప్రభూ! 26

శా. రక్షోవక్షముఁ గోటఁ జీరి వడిగా రక్తంబు గ్రోలంగమేల్
దీక్షాదక్షుఁడవై దహించిన మహాదివ్యప్రభల్ గప్పి నీ
దక్షోభ్యాకృతిఁ గాంక్ష దీరఁగను వే హర్షంబుతోఁ గాంచ వే
లక్షల్ గన్నులు సాలునా హరివిభూ! లక్ష్మీనృసింహప్రభూ!॥ 36

మ. అమరాధీశుఁడు బాలవానగుటియున్ హా గోవులున్ వత్సబృం
దములుం గోపులు గోపభామినులు నీ దాపొంది ఘోషింప మో
దముతో వారల నూరడించి కృపచేతన్ వ్రేలిగోటన్ సుశై
లముఁ బైకెత్తి బిరానఁ బ్రోచితి విభూ! లక్ష్మీనృసింహప్రభూ!॥ 51

మ. కుటిలాచ్ఛాదనుఁడైన విప్రుఁడు మహాగోప్యంబుగాఁ గొంగులో
నటుకుల్ చేరెడుఁ దెచ్చి యిచ్చిన నవే యాకంఠ సంపూర్తి నీ
కెటులయ్యెన్ భళికాండభాండ హృదయాహీనుండవై స్వామికో
లటరా నీకవి యయ్యె నాఁటికి విభూ! లక్ష్మీనృసింహప్రభూ!॥

---

# మోదుకూరి శంకరకవి

ఈ కవి యెప్పటివాఁడో తెలియదు. క్రీ. శ. 1862 నాఁటికే యీతని ధీరధీశతకము ముద్రితమైయున్నది. "సురు చిర సత్పదార్థముల శోభిత త్వక్ప్రతిపాదనస్తుతోక్తిరములు చెప్పినట్టి శతకంబు" అని కవియే తుదిపద్యమున వ్రాసి యున్నాఁడు.

## ధీరధీ శతకము

చ. హరిహర దంతదంతుర ఘనాంచిత సంచితకీర్తి విద్య సుం
దరధరహార భాసురవదాన్య తనుద్యుతి లీఢగాఢ కం
ధరధరణీతలేంద్ర వరధర్మ సముజ్జ్వల శౌర్య సేవధీ
ధరశరధీ! రధీశనుత దాశరధీ! ధరధీర ధీరధీ.! 13

చ. ఎఱుఁగను స్నానసంధ్య లుపనిష్టవిధు ల్వరతత్వపద్ధతుల్
ఎఱుఁగను ధర్మమార్గము మఱెన్నఁ డెఱుంగ పరోపకార మే
దరి ననుఁజేర్చి కాచెదవో ధారుణిలోఁ గడు మూఢభక్తుఁడన్
ధరశరధీ! రధీశనుత దాశరధీ! ధరధీర ధీరధీ!. 48

చ. సరసచమత్కృతీయాభి నవసౌరభసాందర్భి ఘుమాయమాన భ
క్తిరసమృదూక్తి పుష్పముల కేవల బాంధవసూత్రిపద్ధతిన్
వరుసను జేసి యిచ్చెదను వారిగఁ జంపకవృత్తమాలిక
ల్దరవరధీ! రధీశనుత దాశరధీ! ధరధీర ధీరధీ!. 68

చ. సరసను నీ వధూటి కపచారముఁ జేసిన కాక దైత్యునిన్
శరవరపీడితున్ శరణుజారగఁ బోర్చితివే కదా నిరం
తర మపచారినే శరణనంగను దుర్దశ బాధ మాన్పవో
ధరశరధీ! రధీశనుత దాశరధీ! ధరధీరధీరధీ!. 95

చ. వర జయరామ యోసకలభాగ్య ధురంధరరామ యో జగ
దభ్భరరఘురామ యో నిఖిల పార్థివశేఖర రామ యో రమా
వరద దయానిధే శరణు వంచనసేయక బోవరాఁగదే
ధరశరధీ! రధీశనుత దాశరథీ! ధరధీరధీరథీ!. 99

---

# అమలాపురపు సన్యాసికవి

ఈ కవి శతశతకములు వ్రాసెనఁట. విశాఖపురమండలములోని పాలతేరు వాస్థవ్యుఁడు. కుమ్మరికులమునకుఁ జెందినవాఁడు. విప్రులీతని శిష్యులుగా నుండుటయే యీతని పాండిత్యము జగద్విదిత మైనదని వెల్లడించుచున్నది. ఈతఁడు (శా॥ శ॥ 1682) క్రీ॥శ. 1760 లో మృతినొందెను. ఈతని శతకము లైదాఱు చిక్కినవి. వీనియందు భాష యన వసరముగ నియమబద్ధమై కవిత కుంటుపడియున్నది. వైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## (1) పంచముఖేశ శతకము

క. శ్రీరమ్యగిరికుమారీ
నారీమణిచిత్తచోర నాగాధిప కే
యూరాజగదాధార య
పారకృపారసనివేశ పంచముఖేశా॥ 1

క. సరిదధిపగభీరావే
సరితిని భూధవులసేవ సలిపి ధరిత్రిన్

సరియేరి నీకు వేల్పులు
పరమకృపారసనివేశ పంచముఖేశా ॥ 54

క. దరహాస సమన్విత సుం
దరవదనాబ్జాత నుత బుధవార్చితా మం
దరకందర పర్యిచారా
పరమకృపారసనివేశ పంచముఖేశా ॥ 84

## (2) ముఖలింగ శతకము

క. అసమప్రజ్ఞుఁడ కవివ
ర్యసమాజహితుండ భాస్వ దమలాపురవం
శసముద్భూతుఁడ సన్యా
సి సమాఖ్యుఁడ నన్నుఁ బోర్చివు శ్రీముఖలింగా॥ 2

క. సుప్రాసాదాయితనగ
విప్రాశీర్వాదమొంది వెసఁ ద్వత్కృతిఁగా
ద్విప్రాస కందశతకము
క్షిప్రాసక్తిని రచింతు శ్రీముఖలింగా ॥ 33

క. దూరితి ధనికుల గృహములఁ
గోరితి నిఖిలార్థసమితిఁ గొంచించక వే
సారితి నీయడుగులదరిఁ
జేరితి రక్షింపవయ్య శ్రీముఖలింగా ॥ 20

క. భూతలములోన ధరణీ
నేతల భజియించుటెల్ల నిష్ఫలము సదా
జ్యోతులు నీ కొనరించెద
జేతులు నెన్నుదుటఁ జేర్చి శ్రీముఖలింగా ॥ 26

క. అభవాభవాభవానీ
శభవామయ వైద్యసాధుజనహృద్య లస

ద్విభవా రుచితదేవ
ర్షిభవారిజ గగనగంగ శ్రీముఖలింగా ॥ 75

## (3) శివ శతకము

క. వాఃపూరము దిగనాడిప
యఃపాన మొనర్చు రాజహంస గతి మద
హాఃపుంజమడఁచి సుకృతమ
నఃపరివృతుఁ జేయవయ్య నను సాంబశివా ॥ 5

క. పార్శ్వులకుఁ గాక భువి స
ర్వజ్ఞభవన్మహిమఁ దెలియ వశమానే కిం
చిజ్ఞులకు జడుఁడ మామకీ
విజ్ఞాపన చిత్తగించు విశదముగ శివా ॥ 30

## (4) పంచముఖేశ్వరప్రభూత శతకము

అంబరకేశ యీశ ధవళాంగకపర్తి పినాకపాణి ఫా
లాంబకనీలకంఠ త్రిపురాంతక శంకర నీలలోహితా
సాంబ పురాణపూరుష వృషధ్వజశూలి కపాలమాలి యం
చుం బలుమారువేడెద యశోధన పంచముఖేశ్వరప్రభూ ॥ 2

నీ చరణాతపత్రముల నీడను నిల్చినఁ బాపతాపమున్
వే చను నీ కథామృతము వేడుక గ్రోలినఁ దృప్తిఁదీరు దో
షాచరవైరి నీ గరిమసన్నుతి సేయఁదరంబె దీనర
క్షాచణ దేవదేవుఁడవు గావున పంచముఖేశ్వరప్రభూ ॥ 2

గురు ధనధాన్యసంపదలు గోరఁ జిరాయువుఁ గోర నవ్యసుం
దరులనుఁ గోర ఘోటకమదద్విరదాములఁ గోర నీ పదాం
బురుహయుగార్చనం బొసఁగు భూస్థలమందున స్వర్గమందునన్
హరిపురి నున్న నాకుఁ ద్రిపురాంతక పంచముఖేశ్వరప్రభూ ॥ 76

## (౯) విశ్వనాథ శతకము

సీ. కరికాళుఁ డొసఁగు మా కందఫలంబులు
మిక్కుటంబగు కూర్మ మెక్కి మెక్కి
మాదర చెన్నాఖ్యుఁ డాదరంబునఁ బెట్టు
సురుచిరాంబకళింబుఁ జుట్టి జుట్టి
నిమ్మవ్వ మదిఁ బత్తి నివ్వటిల్లఁగ బోయు
జావ సంతసమునఁ దాగివి త్రావి
బోయ కన్నఁడు యెడఁబాయక నర్పించు
నంజుడు తునకలు నమలి నమలి

తృప్తిఁ దీరక భిక్షాం ప్రదేహి యనుట
జనులు దీర్తురె తుత్తు విశ్వంభరునకు
భూరిగుణయూధ కాశికాపురసనాథ!
విదళితామర్త్యరిపుయోధ! విశ్వనాథ! 34

సీ. కాత్యాయనీ ప్పుడు కబరి కాభరమున
విరులదండలు జుట్టి వెలయు వేళ
హైమవతీ లలాటాద్రమందు సితాభ్ర
తిలకంబు సొగసుగా దిద్దు వేళ
లసదపర్ణాకపోలములు కస్తురిచేత
వారక మకరిక ల్రాయు వేళ

నగజాకఠోరస్తన స్తబకద్వంద్వ
మందు గుంకుమపంక మలఁదు వేళ

నుమకు కిలికించి, తములు నేయుచును హాస్య
రసముఁ జూపవె స్మేరవిరాజితాస్య
భూరిగుణయూధ! కాశికాపురసనాథ
విదళితామర్త్య రిపుయోధ! విశ్వనాథ! 65

80

(6) పంచముఖేశలింగస్తుత్యంచిత సీసపద్యద్వాత్రింశతి.

సీ. పావనాకార పారావారతూణీర
శత్రుమేఘసమీర శైలధీర
శైలేంద్ర యూధార సకలలోకాధార
పురదైత్యసంహార పరమశూర
తారేశకోటీర తాపసమందార
కారుణ్యవిస్తారగర్వదూర
నీహార నాకధునీహార ఘనసార
సారయశస్సార శమదమూర
వనధిగంభీర దనుజకాననకుఠార
ఘనసితశరీర పాలితమునికుమార
భుజగకేయూర సాలూరి పురవిహార
యీశ భవభంగ పంచముఖేశలింగ! 2

ఈ కవి తన్ను గూర్చి యిట్లు చెప్పుకొనెను.

సీ. అమలాపురాన్వయోత్తముఁడగు కాశీప
తికిని గంగాభవానికిని సుతుఁడ
సన్యాసినామకసహితుఁడ శ్రీకాట్రి
కోన లక్ష్మణసమాఖ్యానకు వేంక
మాంబకుఁ బుత్రికయగు కన్నమాహ్వాయ
పత్నితోఁ గూడి మీపాల్మింతమునకు
నటుఁదెంచి యేనుఁ గృతాంజలినై ప్రభూ
కానుక లివ్వఁగలానె నీకు

నీకృతి రచించితినిఁ గొని మాకు నైక్య
మొసఁగుమని వేడితిని నట్ల యొసఁగరాదె
భుజగకేయూర సాలూరు పురవిహార
యీశ భవభంగ పంచముఖేశలింగ! 33

ఈ క్రింది సీసమాలికను బట్టి కవికాలము దెలియనగును.

"తనవంశకర్త యై తనరారు శాలినా
హనమహారాజు శకాబ్దములు క
ర గజర్షి విధుసంఖ్యఁ దగు రౌద్రివత్సర
చైత్రశుద్ధనవమి మిత్రిపుత్ర
వారత్రయామాదియై రహిన్గను సమ
యంబున నమలాపురాన్వయామ్బ
తాంభోదిరాకాసుధాంశుండు నాగ ను
ద్భవమంది మదిని సద్భక్తి మెఱయ
గట్టమూరి కులాగ్రిగణ్యుఁడై మించు కా
మేశ్వరాఖ్య కవీంద్రివలన
నకలంక వృత్తిని సకలాంధ్రిభాషావి
శేషజ్ఞుఁడై నిజశిష్య సంచ
యమునకు నెల్ల మహోముద మొదవంగ
గరతలామలకంబు గాఁగ నన్ని
విద్యలఁ గఱపి వివేకాత్ముఁడగుచుఁ గా
శీప్రముఖాఖిల క్షేత్రిములను
గ్రమమున సేవించి రామాయణగ్రింథ
మమరంగ వ్రాసి పట్టాభిషేక
మొనరించి ధరణీసుగోత్తము లలర రు
ద్రాక్షుమహాత్మ్య ముఖ్యప్రబంధ
ములు మూఁడొనర్చి నిచ్చలు సోమవార మ
హోవ్రతుండయి యనయంబునిటుల
నలరు సన్యాసి నామధేయాన్వితుఁడు స
ముజ్వలం బగు లింగైక్య మొంది నార
తలపఁగా నిట్టి పురుషుండు భాత్రిఁగలడె
యనుచు జనులెల్ల నొక్కటై యభినుతింప.

ఈ మాలిక యిక్కవి శిష్యులలో నొకరగు శ్రీ దేవులపల్లి చంద్ర శాస్త్రిగారు రచించిరి."

అని యీశతకపు ప్రాఁతప్రతి చివర నొక లేఖకుఁడు వ్రాసి యుండెను.

---

## కూచిమంచి సోమసుందరుఁడు

ఇతఁడు ప్రాసినవి రెండు శతకములు కనఁబడు చున్నవి. కొప్పులింగేశ్వరశతకము, భక్తచింతామణిశతకము. క్రీ॥ శ॥ 1874 సంవత్సరమునాఁటికే కొప్పులింగేశ్వరశతకము చిత్తూరిమండలమునఁ బ్రచారము నొంది కట్టమంచి సుబ్ర హ్మణ్యారెడ్డిగారి సహాయమున ముద్రింపఁబడుట నీ కవి యంతకుఁ బూర్వుఁడు. ఇతఁడు గోదావరీమండలము నందలి పలివెల గ్రామమువాఁడు. ఈ కొప్పులింగేశ్వరుఁ డక్కడ దేవుఁడే! ఈ దేవాలయమునందు రెడ్ల పరిపాలనకాలము నాఁటి శాసనము లున్నవి. ఈ క్రింది పద్యమువలన నా దేవుఁడు పూజారినిఁ గాపాడుటకుఁ గొప్పు ధరించె నని తెలియుచున్నది.

### కొప్పులింగేశ్వర శతకము

మ. మరుకేళి న్మను వేశ్య కిచ్చిన భవన్మాల్యంబె పూజారి దా
సరగన్ భూపతి కివ్వ నందొక శిరోజం బున్నఁ జర్చింపగాఁ

బరగ న్వాడది స్వామిదే యని వచింపన్ వాని రక్షింప నీ
శిరమం దప్పుడు కొప్పుఁ దాల్చితఁట యో శ్రీకొప్పులింగేశ్వరా: 2

శా. నీకై మ్రొక్కలొనర్చ నట్టి శిర మెంతే యుత్తమాంగాఖ్యకొ
నీ కీర్తిస్తుతిసేయు జిహ్వాయును వర్ణింపన్ రసజ్ఞాఖ్యకొ
నీ కళ్యాణ కథాప్తినుండు చెవులున్ నిక్కంబు శ్రుత్యాఖ్యకొ
శ్రీకంఠా యటుగాని వెల్లఁ దగునా శ్రీకొప్పులింగేశ్వరా! 44

శా. పాపారణ్యదవానలం బఖిల సంపద్వల్లికాచైత్రిము
గ్రాపత్పర్వత వజ్రిమిష్టఫల కల్పాగంబు సంసార సం
తాపచ్ఛేదసుధారసంబు నిగమాంతక్ష్మానిధానంబు నీ
శ్రీపాదాంబుజ భక్తికన్నఁ గలదా! శ్రీకొప్పులింగేశ్వరా! 57

శా. జారుండైనను చోరుఁడైనను దురాచారుండె యైన న్మహా
కూరిరుండైనను భక్తి నొక్కపరి నీకున్ మ్రొక్కినన్ వారలన్
సారోదారకృపాకటాక్ష శుభవీక్షారూఢి నీదగ్గఱన్
జేరందీసి వరంబు లిచ్చెదుగదా! శ్రీకొప్పులింగేశ్వరా! 59

## భక్తచింతామణీ శతకము.

మ. గురుపత్నీగమనోగ్రపాతకకళంకుండైన చండ్రింపు నీ
శరణన్నంతనె నెత్తిఁబెట్టుకొని వాత్సల్యంబు సంధిల్లఁగాఁ
బరిరక్షించితి విట్టి యాశ్రితకృపాపాథీను లింకెందునుం
బరికింప న్మఱిలే రిఁకెవ్వరును సాంబా భక్తచింతామణీ! 34

శా. సత్యజ్ఞానసుఖస్వరూప మగు నీ శశ్వన్మహత్త్వంబు దా
నత్యంతాద్భుతమై పవిత్రకరమై యజ్ఞానవిధ్వంసియై
నిత్యశ్రీకరమై చెలంగు నిదిగో నిక్కంబు సర్వశ్రుతుల్
ప్రత్యక్షంబుగఁ జాటుచుండు శివసాంబా! భక్తచింతామణీ! 47

శా. విపరీతార్థ కుతర్కవాదములచే విజ్ఞాన మెప్పార్నే?
కపటాచారవిడంబనక్రియలచేఁ గైవల్య మేతెంచునే?

చపలాశావిభయోపభోగములచేఁ జల్లారునే తృష్ణ నీ
యపరోక్షానుభవంబులేక శివసాంబా! భక్తచింతామణీ! 74

మ. తనవా రొక్కరుఁ గూడరారు యనుబాధ ల్మాన్పఁగాలేరు ముఁ
ధనకాంక్షఁ దనుఁ గూడినారు తుదఁ జెంత న్నిల్వఁగాఁబోరు గా
వున వైరాగ్యము మీఱు ధీరు లతిభవ్యుల్ వారు నీభక్తి భా
వనచే ముక్తికిఁ జేరువారు శివసాంబా! భక్తచింతామణీ! 79

మ. సకలస్థావరజంగమాత్మవని యశ్రాంతంబు నిన్వేడ నీ
వకటా! నాదు మొఱాలకింప విపు డాహా! కేవలస్థాణుమూ
ర్తికి నే మ్రొక్కిన చందమయ్యె శివుఁడెంతే సుప్రసన్నాత్ముఁడన్
ప్రకటఖ్యాతికి సంశయం బొదవె సాంబా! భక్తచింతామణీ! 95

---

## బాలకృష్ణకవి

ఈ కవి భక్తి జ్ఞాన శృంగార నీతి విషయములు గల వరదరాజశతకమును వ్రాసెను. ఈ గ్రంథము 60 యేండ్లక్రితము దుర్మతిలో ముద్రణ మందినది. భర్తృహరివలె విషయ విభాగ మొనరించెను. ఈతని తండ్రి బాలయ, తల్లి లక్ష్మమాంబ. ఈతని వివరము లేమియుఁ దెలియవు. ఈతఁడు క్రీ॥ శ॥ 1860 కిఁ బూర్వుఁ డని చెప్పనగును.

### వరదరాజ శతకము

చ. మురుగులు గొల్సులున్ పతకము ల్మాలతాళ్ళును నుంగరంబులున్
సరిపెనలుం గిరీటములు శాలువ లుత్తరజన్నిదంబులున్

నురుభుజకీర్తి లే నడుగ నొక్కటి నీపదభక్తి యిమ్ము మం
దరధర! కుందసుందరరదా! వరదా! మురదానవాంతకా! 14

చ. హరునిఁ గృతార్థుఁ జేసితివి యబ్జజునిన్ ఘనుఁ జేసి తౌను నా
హరిహయు కోర్కిఁ దీర్చితివి యందఱికన్నను నన్ను నొక్కఁ క
న్నరసియు బ్రోవవయ్య బిరుదప్పుడుఁ జెల్లును దేవరాయ! మం
దరధర! కుందసుందరరదా! వరదా! మురదానవాంతకా! 36

చ. ధర జనియించు టెల్లఁ బరదారధనంబులఁ గోరునంచుకా
తెరవునఁ బోవు వారలను దేరికనుంగొని మోహమొందనా
విరసములాడి పెద్దలను వృద్ధులఁగొట్టుటకా సుతుండు మం
దరధర! కుందసుందరరదా! వరదా! మురదానవాంతకా! 67

చ. తరుణుల నమ్మరాదు తనుఁ దానె మహాత్మఁ డనంగరాదు తా
పరిపరి తోర్పువలం దిరిగి బాధల నొంది కృశింపరాదు యే
మరి కనుమూయరా దటవి మధ్యను జాలముఁ జేయరాదు మం
దరధర! కుందసుందరరదా! వరదా! మురదానవాంతకా! 77

చ. త్వర నదిదాటి యాజ్ఞ యను దొడ్డ గికీంద్రిము నెక్కి యచ్చటన్
వరుసగ నానదిత్రయము నాంచనుఁ గాంచి సులక్ష్యమార్గులై
పరువడి షణ్ముఖున్ గనిన భవ్యులు నావలె నంటివయ్య మం
దరధర! కుందసుందరరదా! వరదా! మురదానవాంతకా!

---

## అడిదము బుచ్చివేంకట్రాయుఁడు

ఇతఁ డడిదము బాల బాస్కరకవి పుత్రుఁడు. శ్రీవిజ
యనగరసంస్థాపితమగు "అన్నమరాజుపేట" లో రివిన్యూ
ఇన్స్పెక్టరుగాఁ బనిచేసి యున్నాఁడు. భాస్కరకవి యడి

దము సూరన్నకొడు కగుటచే నీకవి సూరకవి మనుమఁ డని తెలియుచున్నది. "శంకరా!" యను మకుటముతో 128 పద్యములు గల శంకరశతకమును రచియించియున్నాఁడు. అడిదము సూరకవి వంశీకులలోఁ గొందఱు బాలురు సహితము పద్యము లల్లఁగల ధారాశుద్ధి కలవా రని తెలియుచున్నది. ఇతఁడు తుట్టతుదపద్యము నిట్లు వ్రాసియున్నాఁడు.

చ. అడిదము సూరయాహ్వయ మహాకవిపౌత్రుఁడ భాస్కరాఖ్య పు
త్రుఁడ కవిరాజహృత్కమలతోయజమిత్రుఁడ వేంకటాఖ్యుఁడ
న్బుడమిని దావకాంకితముఁ బూనుచు నీశతకం బొనర్చి తి
య్యెడ సుమమాలకీతిని రహిం గొను మర్పణఁజేతు శంకరా.

చ. తెలియదు నీదుమాయ జగతీరథ పుట్టుచుఁ గిట్టుచున్న వా
రల ధరలో నసేకుల నిరంతరము న్గనుగొంచు జన్మ ని
ష్ఫల మని లోనెఱింగి భవబంధనిబద్ధులునై సుతాంగనా
నిలయధనాళుల న్వీడువ నేర రదెంతటి వింత శంకరా!.

చ. దురితుఁడు వీఁడటంచుఁ గృపతో ననురక్షణ చేయకుండినన్
ధరణి దిగంతరిక్షముల దర్పితమై మహితప్రతీతమై
బరుగుచు నున్న నీ పతితపావననామవిరాజమానమా
బిరుదము మోసము న్గలుగు వే మదభీష్టము నిమ్ము శంకరా!.

కొన్ని లక్షణదోషములును గన్పట్టుచున్నవి. కవిత్వము ధారకలది. అక్కడక్కడ నూతనాభిప్రాయములు నున్నవి. శైలి చక్కఁగ నున్నది. ఇతఁడు సూరకవి మనుమఁ డగుటచే క్రీ॥ శ॥ 1820 ప్రాంతములవాఁడై యుండవచ్చును. ఈతని వంశములోనివాఁడైన "అడిదము సన్యాసికవి" కేశవ

శతకము, క్షుద్రశతకమును వ్రాసెను. అవి ప్రాచ్యలిఖితా గారమున నున్నవి.

---

# బుద్ధిరాజు కనకరాజు

ఇతఁ డార్వేలనియోగి. శివశతకము వ్రాసెను. ఇప్పటికి నమారము నూఱు సంవత్సరముల క్రితమువాఁడు. అనఁగా క్రీ॥ శ॥ 1820 ప్రాంతములవాఁ డైయుండును.

## శివ శతకము

క. శ్రీదేవికాంఘ్రియుగళం
బాదర మొప్పంగ మానసాబ్జమునందున్
బాదుకొనఁజేసి పూజలు
మోదముతోడుతను జేతు ముదితాత్మ శివా!

క. శరణాగతవత్సలుఁడవు
పరమేశుఁడ వనుచు శ్రుతులు బల్కఁగ విని నిన్
శరణని వేడితి ననునీ
చరణాబ్జము కడకుఁ జేర్చు జగదాత్మ శివా! 3

క. సాధన చతుష్టయముచే
సాధింపఁగఁ బడుదు వనుచు నమరసచిత్తుల్
బోధింపఁగ విని నే నిను
బోధమయుఁడ వనుచు గంటి బుద్ధాత్మ శివా! 39

క. వేదాంతసారమయుఁడవు
వేదాంతాతీతుఁడవును వేదాంతుఁడవున్
వేదాంత వేద్యుఁడవు నీ
వాద్యంతవిహీనుఁ డౌర యకలంక శివా! 43

క. బోధాత్మ బోధరూపక
బోధానందస్వరూప బుధమానస
సద్బోధానందమయాత్మక
సాధనమున గందుర్తి నిన్ను సన్మానులు శివా! 4

---

# తోట విజయరాఘవకవి

ఇతఁడు పార్థసారథిశతకము, నాయకీనాయకశతకము వ్రాసెను. తిరువళిక్కేణి హిందూబాలి కాంధ్ర ద్రావిడ పాఠశాలోపాధ్యాయుఁడు. శాలివాహనశకవర్షంబులు 1771 లో ముద్రించెను. కడచిన విరోధి నామసంవత్సరమున వ్రాసెను. ఈ కవి క్రీ॥శ॥ 1840 లో నుండెను. పార్థసారథిశతక మేక ప్రాసకందశతకము. భక్తిభరితము. కోమూరి కృష్ణమాచార్యులకుఁ గవి శిష్యుఁడు. విరోధి, అశ్వయుజ బహుళ విదియనాఁటి కీశతకము వ్రాసెను. రెండు శతకములనుండి శైలికిఁ బద్యములు చూపెదను.

## (1) పార్థసారథి శతకము

క. సౌరాచలధీరావర
ధీరాజితహృదయ సదయ దితిసుత తతకాం

తారావార దవానల
సారతరోద్భవ పార్థసారథి దేవా! 3

క. ధారాళంబగు నీ దయ
హేరాళంబుగను నా పయిం గొలిపి సుధీ
శ్రీరాజితుఁ జేయవదే
సారతరోద్భవ పార్థసారథి దేవా!. 43

క. పౌరాణిక వినుత ఘృణా
ధోరణి మద్దురితపాళిఁ దూలింపవదే
కారాకులఁ గఱువలిఁబలె
సారతరోద్భవ పార్థసారథి దేవా!. 52

క. కారణసంభవమాలా
కారాకృతార్చనలఁ బ్రీతిఁ గాంచి యతనిఁ జె
న్నారఁగ సంరక్షింపవె
సారతరోద్భవ పార్థసారథి దేవా! 67

క. హీరసుదంత సుదంతా
వారిదనీలాలకఁ వివాహంబై సిం
గారమనరంగు మీఱవె
సారతరోద్భవ పార్థసారథి దేవా!. 84

రెండవ శతక మగు నాయకీనాయక శతకము శృంగార రసప్రధానము. ప్రియుఁడు ప్రియురాలికి, ప్రియురాలు ప్రియునికి వ్రాయు వలపు సందేశములు పచ్చిగ నున్నవి. ఇవి తెలుఁగు దేశమునందు వేశ్యాలోకమునఁ బ్రచార మొందినవి. లోకానుభవములేని బాలురు బాలికలు చదువఁ దగినవి కావు.

## (2) నాయకీ నాయక శతకము. (స్త్రీపురుష వివాహము.)

శ్రీకరుఁగా మహారసిక శేఖరుఁగాఁ గరుణామయాత్మఁగా
లౌకిక వైదికాది సకలానుకలాపునిఁగా సుమూర్తిఁగా
బ్రాకట కీర్తిఁగా సకలపండితవంద్య గుణప్రవర్తిఁగా
లోకులు నిన్నుఁ జెప్ప విని లోనయితింగద నీకు నాయకా!

చిత్తజు మేల్మరాళికి, విశేషవరాళికి, జల్లగాలికిఁ
మత్తమరాళికిన్, శశిసమగ్రికరాళికి, నిత్యముం ద్వదా
యత్తమునౌ విరాళికి, ఋకాళి బికాళికిఁ జిక్కఁ తింక నీ
చిత్తము నాదు భాగ్య మిఁక చెప్పెడి దేమి? రసజ్ఞశేఖరా! 7

కంతుని, నవ్యసంతుని, మృగాంకుని, సంతుని నానలావనీ
కాంతుని, సజ్జయంతుని, ముఖాముఖిఁ గెల్వఁగఁజాలు రూపమా
వంతుని, నిన్నుఁ బాసి వలవంత నిదెంతని తాళుఁబాన నా
చెంత నిరంతరస్థితి వసింపఁగదే, రసికావతంసమా! 14

నిన్ను మనంబునం దలఁచి నీరజసాయక సాయకాహతిన్
ఖిన్నతనొంది నీప్రియసఖి న్నతవృత్తినిబాతిమాలి నీ
యున్న నివాసభూమికి నయోన్నతిఁ దోడుక పొమ్మటన్న నా
విన్నప మాలకింప కది వేఱుగఁ జూచెఁగదే మనఃప్రియా! 31

ఇంపుఁ దొరంగి సారె యలయింపఁ గుమారుని రేచ నన్ను డా
యింపకు, కోపమిచ్చ యలయింపకు, మున్నటి నేస్తమెల్ల మా
యింపకు, బోవఁదల్చి వినయింపకు నీ విరహాగ్ని గాసి సే
యింపకు మార్ష్యబుద్ధి వహియింపకు, మెల్లిక్కుద నామనోహరీ! 44


భువి విటకాంద్ర కింపుమది బుట్టఁగ స్వోచితవృత్తి మీరఁ దో
ట విజయరాఘు వాఖ్యకవి డంబుగఁ దా రచియించె హృద్య మా

ర్ణవరస పూర్ణలాలిత సుధామధురోక్తుల రక్తిగుల్కఁ గా
రవమునఁ జేకొనుండు కవిరాజులు తప్పులు పట్టకెంతయున్. 51

---

# కొమట్రాజు రామలింగకవి

ఇతఁడు శ్రీగిరిమల్లేశశతకము, వీరభద్రశతకము మొద
లగు చాటుకృతుల రచియించెను. కొమట్రాజువారు రమా
రమి నూఱు సంవత్సరముల క్రితము లింగధారణ మొనర్చు
కొని శైవులైన యార్వేల నియోగులు. వా రవలంబించిన
కొత్తమతము నందలి పట్టుదలచేఁ గొన్ని శైవశతకములు
వ్రాసిరి. మునగాల దివానులుగను, విజ్ఞానచంద్రిక, విజ్ఞాన
సర్వస్వముల సంపాదకులుగను నుండిన శ్రీలక్ష్మణరావు
గారికి వీరు పూర్వులు. ఈ రామలింగయ్యగారు వారికిఁ బిన
తాత. రేపాలరాజలింగశతకము వ్రాసిన వెంకటప్పయ్యగారు
శ్రీలక్ష్మణరావుగారితండ్రి. వీ రేఁబదఱువది సంవత్సరముల
క్రిత ముండిరి. క్రీ. శ. 1850 ప్రాంతముల రామలింగకవి
యుండె ననవచ్చును! వీరి వంశవృక్షము చూపెదను. వీరిది
భారద్వాజసగోత్రము.




## (1) శ్రీగిరిమల్లేశ శతకము.

సీ. శ్రీపార్వతీదివ్య చిత్తాబ్జసారంగ
సారంగ దానవక్షణనభీమ
భీమాట్టహాస విభేతాంధకపుర
పురపూర్వదేవ సంహరణబాణ
బాణగృహదాభ్రపాలనవిధిదక్ష
దక్షమఖధ్వంస ధరనివాస
వాసవపూజిత వరపాదరాజీవ
రాజీవపదహార రాజమిత్ర

మిత్రచంద్రాగ్ని నేత్ర యమిత్రవిశర
శరధితూణీర ననుఁబ్రోవు స్మారహార!

రామలింగార్యపోష సదార్చిజభూష
శరణు శ్రీగిరి మల్లేశ శాంకరీశ! 1

ఉద్భటారాధ్యవంశ్యుఁడగు వీరభద్రయోగి కవి గురువు. ఇందు భక్తి హెచ్చుగ నున్నది. పరమతనింద యున్నది, ఆక్షేపణము లున్నవి. ఈ కవి యిష్టదైవము "దుర్వర్ణశైలవాసుఁడు" (91 పద్యము)

సీ. కాలికిఁ జెప్పట్టు జోలెయుంగనివారు
పల్లకు లెక్కేటి పొర్చిఁ గనిరి
కట్ట గుడ్డలు లేక కడు కృశించెడివారు
దివ్యాంబరప్రాప్తిఁ దేజరిలిరి
కుండ కూడెప్పుడుఁ గుడుచుచుండెటివారు
బిందె తప్పేలాల పెంపుఁ గనిర
తమిదంబలియు లేక తప సొనర్చెడివారు
వరివంటకంబుల వప్పుఁ గనిరి

గీ. బండెపోట్లను ఖైదునఁ బడ్డవారు
పెద్దలైనారు నేఁటికి పేరుఁ గనిరి
రామలింగార్యపోష సద్రాజభూష!
శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ॥ 57

## (2) వీరభద్ర శతకము

క. శ్రీవీరభద్ర నే మది । భావించిన సిరు లొసంగు భవము నణంచున్
సేవించ మోక్షపదవులు । గావించును వీరభద్ర కారుణ్యనిధీ! 1

క. వర కొల్హాలూరిపురిలో । స్థిరమతిచే వెలసి భక్త సేవితమతివై
ధర కీర్తిఁ జెందితౌరా । కరుణించుము వీరభద్ర కారుణ్యనిధీ! 3

క. సిరి తోఁబుట్టువ నెచ్చెలి । హరిదత్తుని దంతచయము లణఁగించుటచే
వెరగందిపాఁ రమురు । కరుణించుము వీరభద్ర కారుణ్యనిధీ!

---

## అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి

అల్లమరాజువా రారామద్రావిడబ్రాహ్మణులు. వీరిది హారితస గోత్రము, ఆపస్తంబసూత్రము. వీరిలోఁ గవులు చాలమంది కలరు. మన మెఱిగియున్నంతలో, బాపయకవి, పూర్వుఁడు. ఇతఁడు గౌతమీమాహాత్మ్యము వ్రాసెను. ఇది యంత మంచి కవనము కాదు. ఇతఁడు క్రీ॥శ॥ 1735 ప్రాంత ములవాఁడు. ఇతని కొడుకు ఎల్లన్న. ఎల్లన్న కొడుకు రంగధా ముఁడు. ఈతఁడు నారాయణాచలమాహాత్మ్యమును వ్రాసెను. ఈతని కొడుకులలో రామకృష్ణ, సుబ్రహ్మణ్యకవులు పెక్కు గ్రంథములు వ్రాసిరి. వీరి తండ్రి యైన రంగధాముఁడు నారాయణాచలమాహాత్మ్యమును వ్రాసి చినబాపభూపునకుఁ గృతియిచ్చెను. ఇది మూఁడాశ్వాసముల గ్రంథము. ఇతఁడు విజయనగర ప్రభు వగు నారాయణగజపతిగారిపై 8 అర్థ ముల చాటుపద్యములు వ్రాసెనఁట! ఇతఁడు ద్రోణాచార్య లవలె సాముగరిడీలు చేయుచు వింజర మను గ్రామములోఁ గొందఱు క్షత్రియుల కావిద్యలు కొంతకాల ముపదేశించుచు శరీరపారిశ్రామికగురువుగా నుండెను. ఇతఁ డటువదిసంవత్స

రముల పాలియమున నిప్పటికి 75 సంవత్సరముల క్రితము మర
ణించె నని తద్వంశీకులనుచున్నారు.

రామకృష్ణకవి 19 వ శతాబ్దమున నుండెను. సుబ్ర
హ్మణ్యకవి సోదరుఁడు. పిఠాపురము సమీపము నందలి
చేఁబ్రోలు గ్రామవాస్థవ్యులు. ఈతఁడు మాడుగుల కృష్ణభూ
పతిని దర్శించెను. ఇతఁడు కవిచకోరచంద్రోదయము, వైన
తేయవిజయము, సత్యభామావిలాసము, గౌతమీమాహా
త్మ్యము, ద్రౌపదీపరిణయము, సుశోభావివాహము, హనుమ
దాఖ్యానము, సుకవిజనమనోరంజనము, మదాలసాపరిణ
యము, శంతనువిలాసము, అధ్యాత్మరామాయణము, అచ్చ
తెలుఁగుభాగవతము, రామకృష్ణీయ మను ఆంధ్రశబ్దచిం
తామణివ్యాఖ్యను వ్రాసెను. కవిచకోరచంద్రోదయమును
దాక్షారామభీమేశ్వరునకు కీ॥ శ॥ 1835 సం॥రమునఁ గృతి
యిచ్చెను. రామకృష్ణీయము క్రీ॥శ॥ 1841 లో ముగించెను.

సుబ్రహ్మణ్యకవి మాడ్గుల కృష్ణభూపతి కంకిత
ముగ ప్రత్యక్షరశ్లేషపద్యావళిని, యెనుముల రామనదొరను
మెప్పింప మణిధ్వజచరిత్రమును, భద్రాపరిణయమును, ఆత్మ
బోధమును, శేషధర్మేతిహాసమును, శ్రీకృష్ణకళ్యాణమును
రచించెను. భద్రాపరిణయ మను కావ్యము పిఠాపురమున్ప్రభు
వగు శ్రీగంగాధరరామారాయనింగారి కంకితము చేసెను.
ముకుందవిలాసము దొంగిలించి సుబ్రహ్మణ్యకవి దానికే

భద్రాపరిణయ మని పేరు పెట్టి కృత్యాదిపద్యములు మొద లగునవి మాత్రము కొంచెము మార్చి వ్రాసెను. శ్రీకృష్ణ కళ్యాణము వ్రాసి బచ్చు రామేశ మను వైశ్యునకుఁ గృతి యిచ్చెను. ఇవిగాక సుబ్రహ్మణ్యశ్రీకృష్ణులు వ్రాసెను. ఇది సంస్కృతములో వ్రాసిన తెలుఁగువ్యాకరణ విమర్శనము. ఇతఁడు పెక్కు శతకములు కూడ వ్రాసెను. (1) సింహాద్రి రామాధిపశతకము (2) పాపయమంత్రిశతకము (3) కృష్ణభూ పాల శతకమును వ్రాసెను. ఈ పై కవుల కవిత్వము సాధా రణముగా నిస్సారముగ గతానుగతికముగఁ గష్టపడి వ్రాసిన ట్లుండు నని తఱ్ఱు లనుచుచ్చారు. సుబ్రహ్మణ్యకవి క్రీ॥ శ॥ 1892 లో మరణించెను. ఈతని పుత్రుఁడు రంగశాయకవి జీవించియున్నాఁడు. ప్రతి శతకమునుండి కొన్ని పద్యముల మాత్రము చూపెదను.

## సింహాద్రిరామాధిప శతకము

మ. మును బాల్యంబునఁ గొంచమేని సలిలంబు ల్వోసి పోషింప మ
న్నిన యీ నారికెడంబు పిమ్మట ఫలానీకంబు స్వాదూదకం
బు నజస్రంబు నొసంగు నట్లు ప్రకృతిం బుణ్యుండు దాఁ దొల్త గాం
చి నితాంతంబు నొనర్చు ప్రత్యుపకృతిన్ సింహాద్రిరామాధిపా!

. శా శృంగారైకరసప్రధానకవితాశ్రీసూక్తిచే నంగనా
పాంగాలోకనభాషణాదికముచే భాసిల్లు గానంబుచే
సాంగంబౌచుఁ గఱంగ దెవ్వని మనం బాతండు లాంగూలమున్
శృంగద్వంద్వము లేని యెద్దనఁబడున్ సింహాద్రిరామాధిపా!

66 పద్యము లిట్లు వ్రాసి 67 వ పద్యము నుండి శంకరాచార్యకృతమైన ప్రశ్నోత్తరరత్నమాల తెలుఁగులోని కొ శతకఫణితినే భాషాంతరీకరించియున్నాఁడు.

శ్లో॥ భగవన్ కిముపదేయం గురువచనమ్
హేయమపిచ కిము కార్యం కోగురు రధి
గతత్త్వస్సత్యహితాయోద్యతస్సతతం.

మ. అమరన్ గైకొన నర్హ మెద్ది గురువాక్యం బెద్ది హేయం బకా
ర్యము, సేవించుట కెవ్వఁ డుత్తమగురుం డశ్రాంతి మామ్నాయసూ
క్తమహిన్ వాక్యగతాగ్ధనిశ్చితవిబోధ ప్రాభవం బెల్లఁ గాం
చి మనోమారుతముల్ జయించి నతఁడే సింహాద్రిరామాధిపా !

మ. ధరణిం బొల్పగు శాలివాహన శకాబ్దంబుల్ నిధిబ్రహ్మభూ
ధరచంద్రస్ఫుట సంఖ్యలం జరుగఁగా ధాత్రబ్ద మాఘూహ్యమై
యరయం బంచమి శుక్రవారమునకున్ సాంగంబుఁ గావించు నీ
స్థిరసత్కావ్యము నంది తీవు సభలో సింహాద్రిరామాధిపా!

శా. బ్రాహ్మభవ్యకృపానులబ్ధకవితా ప్రాగల్భ్యునిఁ నన్ను సు
బ్రహ్మణ్యుం గని వేంకటాద్రినగరగ్రామంబున న్మాన్యమా
బ్రహ్మక్షాయిగ నిచ్చి హేమకటకద్వంద్వంబు వస్త్రాళిని
ర్జిహ్మస్వాంతతఁ గొంత సొమ్ము నిడితో సింహాద్రిరామాధిపా!

శరభనరం సమీపమం దున్న సింహాద్రి రామందొర గారు కృతిపతి. ఈయన కొంత భూమి యిచ్చెను. వీరు "ఒంటరులు." ఈ కవి వ్రాసిన యితర శతకములు.

## (2) పాపయమంత్రి శతకము

ఉమతల పాపయ్య యను నియోగికిఁ గృతి. శేషధర్మ ములు సూడ నీతని యిష్టదైవ మగు శ్రీరామునికిఁ గృతి. ఇది వర్తమానతరంగిణిలో ముద్రింపఁబడినది. ప్రతిఫలముగఁ గృతిపతి కవికి నూఱురూపాయ లాదాయము వచ్చు భూమి లింగంపల్లిలో నిచ్చెను. ఇది కవి పుత్రులు నాలుగేండ్లక్రింద నమ్మివేసిరి.

## (3) కృష్ణభూపతిలాలస శతకము

ఇది మాడుగుల కృష్ణభూపతికిఁ గృతి. 116 లు బహుమాన మిచ్చి పిమ్మట సంస్థానకవినిఁ జేసికొనెను. ఈయన యొక సంవత్సరము మాడుగులలోఁ గాపురముండఁగా భూపతి మరణింప స్వగ్రామ మగు చేబ్రోలు వచ్చిరి.

## (1) శ్రీకృష్ణభూపతిలలామ శతకము

సీ. బొండుమల్లెకు లసద్భూరిసౌగంధ్యంబు
చెఱుకుఁ గోలకు సమంచిత మధురిమ
కంఠీరవమున కుగ్రపరిభావ సమృద్ధి
యంచకుఁ బాలు నీ రెంచు నేర్పు
గండుఁగోయిలకుఁ జక్కని కలధ్వనిలీల
పరిహ్లాదనకు హరిభక్తి నియతి
మలయానిలమునకు లలితశీతలవృత్తి
వాణికిఁ జాతుర్య వర్ణనంబు

గీ. నీకు వితరణశీలంబు లోక మెల్లఁ
బొగడుచుండఁగఁ దోడనె పుట్టెనౌర
మత్స్యకులదీప దివ్యమన్మథసురూప
పరమగుణధామ! కృష్ణభూపతి లలామ!

సీ. కొంక నక్కకు శౌర్యగుణ మెంతగల్గినఁ
గంఠీరవము మీఁదఁ గవయఁగలదె?
బలుగూడకొంగకుఁ దెలు పెంత గల్గిన
నవమరాళము రీతి నడువఁ గలదె?
బొంతకాకికిని గొండంత నోరున్నను
గోకిలతో సరి గూయఁగలదె?

*  *  *  *

యెంత బలమున్న వైరిభూకాంతుఁ డధిప
నీ నిరాఘాటధాటికి నిలువఁగలఁడె
మత్స్యకులదీప దివ్యమన్మథసురూప
పరమగుణధామ! కృష్ణభూపతిలలామ!

ఇది సుబ్రహ్మణ్యకవి స్వంతకృతియే యైనచో జాల దివ్యముగనున్నది. మాడుగుల కృష్ణభూపతి వంటి రాజును వర్ణించి యీకవి ధన్యుఁ డయ్యె ననవచ్చును.

## (2) పాపయమంత్రి శతకము

క. లాలిత కవిత రసజ్ఞుని
పాలుపఱచెనేని మిగుల భాసిల్లుఁ జుమీ
మేలైన వరుని కొసఁగిన
బాలారత్నంబు రీతి పాపయమంత్రీ! 14

క. పలువుర మర్బలు లూకటిగ
నలమి బలాధికుని నొంతు రట్లయగుఁ దృణా

వళివృతరజ్జువు దంతా
వలమైనం గట్టువడదె పాపయమంత్రీ! 27

క. ఏరికి భాగ్యమె సుమ్మా
కారణ ముద్యోగకలనఁ గా దలహరికిన్
శ్రీ రమణి, విషము హరునకు
వారిధి మథనమున దొరకె పాపయమంత్రీ! 42

క. పురుషులకుఁ దొడవు శాంతత
వరసతులకుఁ దొడవు లజ్జ వసుధాపతికిన్
స్థిరధర్మపథము దొడ వం
బరమే తొడ వందఱకును బాపయమంత్రీ! 56

క. విభవ మనేకుల కొసఁగిన
ప్రభు వొక సుకవి కిడకున్నఁ బాయును కీర్తిన్
ప్రభలును నూగోళ్ళముల నొక
వ్యభిచారిత దొలఁగకున్నె పాపయమంత్రీ! 99

క. తగురామున కొసఁగితి వె
న్నగ మిక్కి_లి మల్లికార్జున కవీంద్రునిచే
నొగి తెనుఁగుగఁ గూర్పించిన
భగవద్గీతాది కృతులు పాపయమంత్రీ!

క. ఈ మెచ్చిన కృతికై నా
కేమిచ్చిన మనసు దనియ దించుకయైనన్
భూమిచ్చిన నీయోగ్యత
• పై మెచ్చును లోక మెల్ల పాపయమంత్రీ!

ఈ విధముగ యీచించి భూమినంది యీ జాతినే తరువాత నీతఁడు తిట్టెనా? కటకటా!

క. హరిపూజాపరులై భూ
సురులగు భూసురుల కెల్ల సుక్షేత్రసము
త్కరములు మందిరములు నం
బరముల నిచ్చితివి నీవు పాపయమంత్రీ!

క. సుమఫలముల సమనలముల
సమజలములు గలిగి వెలయు సాంద్రతరూద్యా
నములు తటాకములును గూ
పములు బ్రితిష్ఠించి తీవు పాపయమంత్రీ!

క. ఘనలింగపర్తిపురం
బున సుక్షేత్రముగ రెండు పుట్లగు భూమిన్
గనకాంబరాభరణములు
వనరుగ నాకొసఁగి తీవు పాపయమంత్రీ! *

---

* ఇట్టి చిన్నశతకము వ్రాసినందుల కీ కృతిపతి కవికి గొప్పభూదాన మొనరించెను. ఇట్లు నియోగుల సొమ్ము వంశపారంపర్యముగఁ దినుట కంగీకరించిన యీకవి నియోగులను బూరుగవృక్షము లని దుష్కృత్య మొనరించియే యుండిన నది కృతఘ్నత యగునుగాదా! (వెనుకకు చూడుడు 367 - 368 పుటలు ఈ శతకకవులచరిత్రమే) ఇట్లే యనేకు లీ కాలమునందుఁగూడ నియోగులను ప్రభువు లని పొగడుచు, ప్రారంభమున వారి యాస్థానకవుల మని చెప్పుకొని వారికిఁ గృతులిచ్చి బ్రతుకుచు పిమ్మటఁ దమకు మహాపదవి వచ్చిన దనుకొను గర్వముతో నియోగిజాతినే తిట్టి నీచవృత్తికి దిగి పతితు లగుచున్నారు. ఇది యెంతవైపరీత్యము! పూర్వమంత్రులు తమసోదరు లగు పండితుల కనేకవేల యగ్రహారము లిప్పించుటకుఁ గారకులు. ఇప్పటి యా పండితులసంతతివా రా యగ్రహారము లనుభవింప నర్హతలేనివారు. తమ సోదరులు దాతలు నగు వారిసంతతివారిని నిందించుటయే పరమావధిగఁ బెట్టుకొనుటఁ జూడ జాలి కలుగుచుండును. తెలుఁగుకవి యన్నను, దాన భాస్కరుఁడన్నను దేశ మెల్లయెడల నిప్పటికి నియోగియే యనవలసియుండఁగా నీ యారామదాగ్రివిడి చాటుపద్యము మాకు హానికర మని యీ వాక్యములు వ్రాయలేదు. సత్యేతరము వచించినది కాదంటిని. తమ సోదరులు, పోషకులు నగువారిని నిందించుట తగదంటిని.

మంత్రి యిచ్చి నట్లు వాడుక కాదు! కవి సమ్మతిని వ్రాసి యిచ్చిన రసీ దిది.

క. బ్రాహ్మీప్రసాదలబ్ధా
జీహ్మాసత్కవిత మెచ్చి సిరిని దనిపితౌ
బ్రాహ్మణు నల్లమరాట్ను
బ్రిహ్మణ్యకవీంద్రు నన్ను పాపయమంత్రీ!

---

## పరిమి వేంకటాచలకవి

ఇతఁడు హరితసగోత్రుఁడు. పర్థివశాఖానియోగి బ్రాహ్మణుఁడు. సూరమ రఘునాయకుల పుత్రుఁడు. తుంగభద్ర సమీపమునందలి జాగర్లమూడి నివాసి. "ఈరోడు" సమీపమునందలి "భవానీకూడుదల్" అను ప్రసిద్ధ శైవస్థలమునం దున్న దేవుని "కూడలిసంగమేశ్వరా!" అని సంబోధించెను. మా ప్రాంతముల "సంగము జాగర్లమూడి" యని వాడుక వినియుంటిని. ఇతఁడు కంచర్ల గోపన్నవలెనే యాది శాఖవాఁడ ననుకొనెను.

### సంగమేశ్వరశతకము

ఉ. నెయ్యము మీఱఁ దొల్లి కరుణింపవె సత్కృపతోడ మూది రా
జయ్యను బండితార్య బసవన్నను శానిమయాది కోటకో

టయ్యను దేశిరాజు సిరియాళునిఁ జోళమహీశు
మయ్యను బాచరాజు దరసయ్యను గూడలి-సంగమేశ్వరా! 18

ఉ. కాసుకుఁ గందపద్య మఱుకాసుకు వృత్తము గుడ్డిగవ్వకున్
సీసముగా నిటు ల్చవుకఁ జెందెఁ గవిత్వము గావున న్మనో
ల్లాసితులౌ ధరాధిపతుల న్మది రోసి నిను న్నుతా నుతుల్
చేసెద వేగ నన్ను దయసేయవె కూడలిసంగమేశ్వరా! 72

చ. చిరకృప మంగళాద్రి నరసింహుఁడు నా మదిపాపులోన సు
స్థిరముగ నాట నంత భవదీయకటాక్ష సుధాపరివృష్టిపైఁ
గరిసిన నెచ్చి నల్దెసలఁ గూడిన మామక కావ్యకల్పవ
ల్లి రహిబుధావళి మెచ్చుగ ఫలింపదె కూడలిసంగమేశ్వరా!

ఉ. మేలుగఁ దుంగభద్రకు సమీపమునం దమరావతీ పురిం
బోలినయట్టి "జాగరలమూడి" పురిం దగ సర్వమంగళా
లోలుఁడవై వసించి, సిరుల న్నిజభక్తుల కిచ్చుచున్ దయా
శీలత నొప్పుచుందువు పరిసిద్ధిగఁ గూడలిసంగమేశ్వరా!

చ. సరహరిభక్తి మించు "రఘునాయక" మంత్రికి "సూరమాంబకున్"
వరసుతుఁడన్ ధరం "బరిమి వంశజుఁ"డన్ భవదీయ దాసుఁడన్
"హరితసగోత్రజుండఁ" జెలువొంద జనించితి "నాదిశాఖ" యం
దరయఁగ వేంకటాచల "సమాఖ్యుఁడఁ" గూడలిసంగమేశ్వరా!

---

## పేలూ్వారి వేంకటకవి

ఈతఁడు "శ్రీమద్గౌరీరమణకృపాకటాక్షప్రసాదలబ్ధ కవితావిద్యానవద్యగద్యపద్యయక్షగానాదిగ్రంథముల" రచి

యించినవాఁడు. ఈతఁడు జానకీరామశతకమును, గౌరీశంకర విలాస మను నాట్యప్రబంధమును, శ్రీరామలీల యను యక్ష గానమును, గోవ్యాఘ్రిచరిత్రమును, విచిత్రరామాయణ మును పద్యమయముగను, కందతారావళిని, యింక ననేక మాలికాదులను రచియించెను. "నిడదూగిబార్హస్పణుఁడు, మౌద్గల్య గోత్రుఁడు, బ్రహ్మనామాత్య పుత్రుఁడు" నని కవులచరిత్ర మనుచున్నది. ఈతని వాసస్థానము విశాఖపురి మండలము నందలి విజయనగరసంస్థానములోని రావివలస యను గ్రామ మనియు, క్రీ॥శ॥ 1851 సంవత్సరమున స్వర్గస్థుఁడయ్యె ననియుఁ గూడ కవిచరిత్రకారులు వ్రాసిరి.

విచిత్రరామాయణకృత్యాదిని కవి తా నా గ్రంథము డొంకా గోపినాథకవి రచియించిన వచనకావ్యము ననుసరించి వ్రాసినట్లు చెప్పుకొనెను. డొంకా గోపినాథునిఁగూర్చి యొక సారి యిట్లు వ్రాసియుంటిని "ఇతఁడు విచిత్రరామాయణము నుత్కళభాషనుండి భాషాంతరీకరించి తెలుఁగులో వచన ముగ వ్రాసెను. వాల్మీకి కుశలవులచే రాముని యెదుటఁ బాడించుటకు వ్రాసిన గ్రంథానుసారమఁట. ఇతఁడాదికవి స్తుతిలోఁ దిక్కన్నను మాత్రము స్తుతించెను. సిద్ధేశ్వరదా సుం డుత్తరదేశమున నోడ్రభాష రచియించినదాని కిది తెలిఁ గింపని తెలిపెను. కవి సృష్టికరణము. డొంకాన్వయంబున భారద్వాజగోత్రంబున జన్మించినవాఁడు. లక్ష్మీనారాయణ

నామధేయము గల దంపతుల పుత్రుఁడు. ఛంద మెఱిఁగినవా
రైనఁ బద్య మొనరింతు రని వచనమున వ్రాసెను. వచ
నము రసవంతమై హృద్యమై యున్నది. గద్యకావ్యముల
యం దాదరణ లేని దినములలో వ్రాసినవాఁడు కావునఁ
బద్యమున వ్రాయలేకపోయినందులకుఁ గవి విచారించెను.
కృత్యాది పద్యములలో నున్నందున నీతఁడు పద్యములు
వ్రాయలేనివాఁడు కాఁడు. ఈ కవి గురువు జగన్నాథుఁడు.
ఇతఁడు వితరణవిజితరాధేయుం డని గద్యము చెప్పుచున్నది"

(సుదర్శని పత్రిక 1-4-1918: హితకారిణి 2-12-1917 చూడుఁడు.)

ఈ వచనకావ్యమును మన వేలూ్పారి వేంకటకవియే
గాక గోదావరిమండలము నందలి వెలగతుట్టు వాస్తవ్యుఁ డగు
నరసింహదేవర వేంకటశాస్త్రి కూడ పద్యమయముగ వ్రాసి
యుండెను. ఇతఁడు మహేశ్వర సూరి పుత్రుఁడు, ఆపస్తంబ
సూత్రుఁడు, శ్రీవత్సగోత్రజుఁడు నని తెలియుచున్నది. కాని
యీ రెండవగ్రంథము వేలూ్పారి వేంకటకవి దాని కంటె
దోషము లున్నను రసవంతముగ నున్నదని కవులచరిత్రమున
వ్రాసిరి.

వేలూ్పారి వేంకటకవిచరిత్రము జానకీరామశతకారం
భమున వేంకటకవి పుత్రుఁడైన వెంకట్రామయ్యగారు పద్య
ములలో వ్రాసియున్నారు. అందలి విషయములు పైన

జెప్పియుంటిని. ఈ క్రింది పద్యములో నాతని చరమకాలము చెప్పియున్నారు.

ఈ. ఇర్వదినాల్గు హాయసము లింపుదనర్చిన కాలమాది యా
శర్వుని యాజ్ఞచేఁ గృతుల సర్వముఁ జెప్పి త్రిపష్టివర్ష ముల్
ఖర్వము శాలివాహనశకాబ్దము లగ్ని నగాదిచంద్రులం
బర్వు విరోధికృన్మహితవత్సర నాశ్వినకృష్ణపంచమిన్
సర్వకలాప్రవీణ కవిసత్తము వేంకటమంత్రి ధాత్రిలోన్.

కవి క్రీ॥ శ॥ 1850 లో కీర్తిశేషుఁడయ్యె ననియు, 63 సంవత్సరములు జీవించె ననియుఁ దెలియుచున్నది. నైలి తెలియుట కీతని పద్యములు కొన్ని చూపెదను.

సీ. నామొఱ్ఱ వినవిదేనా భక్తపరిపాల
నాపక్షి నీ వల్ల నాయెనేని
చేపట్టి కృపఁజూడు చేతగాకున్న నీ
కన్న మిక్కిలి వేల్పులున్నపైన
నన్నుప్పగించి మన్నన నేలుమని బ్రతి
మాలు యాచన నీచమా ప్రసిద్ధ
మే మీకు దేవతా భూమీశు కొఱకునై
బలిని వేడవె పొట్టిబాపడవయి
భువిత్రిపదములుఁ దొల్లి నీ బూమెలెల్ల
దలఁచి చూచిన కరతలామలకమయ్యె
రామ! దనుజవిరామ! సంగ్రామభీమ!
జానకీరామ! రవికుల సార్వభౌమ! 5

సీ. కడుసోయగంపు బంగారుచేలము గట్టి
నాగరికంపైన పాఁగ జుట్టి

శృంగారమగు పువ్వు టంగీ బచారించి
జిలుగు నున్దుప్పటి మొలఁ బిగించి
ఫాలస్థలమునఁ బెంపారు కస్తురి దిద్ది
చొప్పాణిముత్యాల గొప్పపోగు
లూప్పారఁ దాల్చి సారోదారనవరత్న
ఖచితాంగుళీయముల్ ఘనతఁ బూని

యున్న నినుఁగాంచుటకు వేయి కన్నులున్నఁ
జాలవని యన్న కందోయి నేలయన
రామ! దనుజవిరామ! సంగ్రామభీమ!
జానకీరామ! రవికులసార్వభౌమ! 3

సీ. భరతుఁ డిచ్చిన రాజ్య భారకత్వము మాని
కైక కపఖ్యాతిఁ గట్టినావు
తగుభక్తి నల సుమిత్రాసూతి నిను నమ్మి
చేరిన సన్యాసిఁ జేసినావు
కాలోచితుఁడవై యకారణంబుగ మాటు
పొంచి వాలిని సంహరించినావు
జనకరాట్పుత్రి వాస్తవ మెఱుంగుట మాని
తుద కగ్నిలోపలఁ ద్రోచినావు

తొల్లి నమ్మినవారికీ దొడ్డలాభ
మబ్బె నిఁక నేమి గల్గు దురాశ గాక
రామ! దనుజవిరామ! సంగ్రామభీమ!
జానకీరామ! రవికులసార్వభౌమ! 36

సీ. నిగనిగలాడు నీ నగుమొగమున ధగ
ద్ధగ లీను చెక్కుటద్దముల చెంప
కల్లీలపాంత జగాజిగితో దశ
ముఖ బాహుగర్వనిర్మూలనంబు

గావలె త్వరితంబుగా నని తెల్ప వ
చ్చిన గురుశుక్రులో యనఁగ మా క్ష్మీ
కములు బ్రకాశింపఁగాఁ నీ యొయ్యారంబు
గని దశరథరాజు గాధిసుతున

కియ్య నను మాట నేరమే యితర జనులు
దాళఁజాలరు కైక మాత్రంబు దక్క-
రామ! దనుజవిరామ! సంగ్రామభీమ!
జానకీరామ! రవికులసార్వభౌమ! 49

---

# మంచెళ్ల కృష్ణకవి

---

ఇతఁడు వేంకటనగాధిపతిశతకమును బ్రాసెను. ఇతఁడు పాపయ్య మంత్రి పుత్రుఁడు. భారద్వాజసగోత్రుఁడు. కడచిన ప్రభవసంవత్సరము నాఁటికే యీతని శతకము తాళపత్ర ముల కెక్కియున్నది. శైలి మృదుమధురముగ నున్నది. కవి క్రీ॥ శ॥ 1850 కిఁ బూర్వుఁడై యుండవచ్చును. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## వేంకటనగాధిపతి శతకము

శ్రీమహిళాభిరామ మునిశేఖర సంస్తవసోమ తోయద
శ్యామ మరుల్లలామ సమరాంగణభీమ నితాంత వైభవో
ద్దామ సమస్తభవ్యగుణధామ మహీజనదోష హృత్ప్రవేశ
స్తోమితనామ వేంకటనగాధిపతీ! విలసత్కృపామతీ! 1

భార్జిత మంచశాన్వయుఁడ పాపయమంత్రి తనూజుఁడన్ భర
ద్వాజసగోత్రిజుండ తవభక్తుఁడ కృష్ణకవిన్ భవత్పదాం
భోజయుగాంకితంబుగ సమున్నతిఁ గావ్య మొనర్చినాఁడన
వ్యాజతఁ గొమ్మ వేంకటనగాధిపతీ! విలసత్కృపామతీ! 11

అంచితమైన కావ్యరస (మారసఁ) గాంచి రసజ్ఞునట్లు మో
దించునె ముష్కరాధముఁడు దేవనదీజలజాతకాండముల్
గాంచి ముదంబు బొందుట బకంబున కెన్నఁగ శక్యమూనె రా
యంచకుఁ గాక వేంకటనగాధిపతీ! విలసత్కృపామతీ! 23

చేసిన పాప మెల్ల మతిఁజెప్పినఁ బాయు నటంద్రు పాపముల్
జేసిన హానియం చనక సేయఁగఁ గాంచి మహోగ్రకృత్యముల్
జేసితిఁ గాన నీకెఱుఁగఁజేసితి నేగతి నన్నుఁ బ్రోచెదో
యాసురవైరి వేంకటనగాధిపతీ! విలసత్కృపామతీ!
వేమరు వేడసాగె నని వేసట నొందితొ యట్లుగాక నీ
పామరుబ్రోవ నెయ్యది యుపాయ మటంచును చింతఁ జెందితో
యే మొఱఁ బెట్టినం దలఁచ వెక్కడి రాజసమయ్యె నీకు భ
క్తామరశాఖి వేంకటనగాధిపతీ! విలసత్కృపామతీ! 77

---

# తిరువాయిపాటి రామానుజయ్య

ఇతఁడు "మానితకార్య భవ్యబహుమానుఁ" డట!
వేంకట రామ సోదరాఖ్యానుఁడు. 101 పద్యములు గలవు.
ఆముక్తమాల్యద కథానాయక యగు చూడికొడుత్త యను
రంగనాయకిని సంబోధించుచుఁ జెప్పినది. శైలికిఁ గొన్ని

పద్యములఁ జూపెదను. క్రీ. శ. 1850 ప్రాంతమువాఁడై యుండును.

## చూడికుడుత శతకము

ఉ. పారములేని మోహపరిపాకమునన్ మదిఁ బొంగి రంగమ
న్నారుహరిన్ వరించు మదనాగలసన్నిజయాన దివ్యమం
దారసుగంధి చూడికుడుతా యని పిల్చినఁ బల్కవేమి నా
నేరము లెంచ నీకుఁ దగునే సడిదాగునె రంగనాయకీ! 4

ఉ. మా యని విన్నపంబు వినుమా యని సద్గుణ మంజు పుంజ నీ
మా యని వార్థిఁగన్న ఫలమా యని పాయని విష్ణుచిత్త జా
తా యని నేఁడు చూడికుడుతా యని పిల్చినఁ బల్కవేమి నీ
నాయెడ నింతవింతఁ దగునా జననీ యిఁక రంగనాయకీ! 23

ఉ. కొట్టి పిసాళిదేవతలకున్ దలయొగ్గి భజించు టెల్లఁ బై
మిద్దెలమీఁదిగంతు మిడిమేలముఁ గావునఁ గావుమంచు నిన్
దద్దయు వేఁడి చూడికుడుతా యని పిల్చినఁ బల్కవేమి నీ
విద్దెలు మాని చేవిడువఁ జేని తరించెద రంగనాయకీ! 63

ఉ. ఇంచుక కల్మిఁగల్గి జనియించిన యాసతి నీటులేమి వ
ర్ణించఁగరా దసంఖ్య నొగి నిండిన సంపదఁ గల్గి నిన్ను నెం
తంచు నుతించఁ జూడికుడుతా యని పిల్చిన బల్కవేమి గో
తాంచిత సత్క్షమాగుణనిధానమణీ వర రంగనాయకీ! 84

ఉ. శ్రీరమణీమణీ హరి వరించిన పల్లవపాణి విల్లిపు
త్తూర నెరాసిరుల్ గులుకు తోయ్యలి విన్నప మాలకించ రా
దా రయ మెంపు చూడికుడుతా యని పిల్చినఁ బల్కవేమి పం
కేరుహవాసినీ కనకకీలితభూషణి రంగనాయకీ!. 100

---

# శిష్ట సర్వశాస్త్రి

ఇతఁడు శిష్టు కృష్ణమూర్తికవి పుత్రుఁడు. ఈతఁడు కాసలనాటి బ్రాహ్మణుఁడు. ఈతఁడు తండ్రి మరణానంతరముకూడఁ గాళహస్తిలో నుండి యచ్చట ననధానము లొనరించెనఁట! ఈ కవి యమురుకమును గూడఁ దెలిఁగించెను. ఈతఁడు తండ్రి మరణించిన రెండుసంవత్సరముల కనఁగా ప్రజోత్పత్తిసంవత్సరమున నసఁగా నిప్పటికి రమారమి 50 సంవత్సరముల క్రిందట మరణించెను. ఈ శతకమునందు దామెర వేంకటపతి ప్రసంశ కలదు. శైలికిఁ గొన్ని పద్యము లఁ జూపెదను.

శా. శ్రీమాన్యం బగు కాళహస్తినగరీ సీమంబున న్నజ్ఞ
తోమప్రక్రియఁ గూర్చుచు న్నకలశక్తిస్తోమము ల్గ్రొల్వఁ గొ
లై వ్వ మాన్యస్థితి నున్న నిన్నిడిచినే నన్యాశ్రియంబొల్ల నన్
సామాన్యంబుగఁ జూడకమ్మ పుడమిన్ జ్ఞానప్రసూనాంబికా! 2

మ. సమదానేకమతంగజావళియు నాజేనేయవారంబు ను
త్తమరథ్యాళి రథంబులు న్నమరవిద్యాపాండితీమండితా
సమయోధావళి రత్నకాంచన సమంచత్ర్పదారాదియో
గము నీపూజలభించు నోజ నిజమో జ్ఞాన ॥ 16

శా. శ్రేయస్సంతతధామ దామెరకుల శ్రీవేంకటేంద్రాజ్ఞఁ బ్ర
జ్ఞాయత్యాచిత సర్వశాస్త్రి యిటులొయ్యంజేసె జ్ఞానాంబికా
గ్రీయానుగ్రహలీల బద్యశత మిారీతిన్ బఠింపన్ జనుల్
ధీయుక్తస్థితి నన్నివిద్యలఁ బ్రశస్తిఁజెంది పెంపెక్కరే. 103

60

# దూపాటి తిరుమలాచారి

ఇతని ముకుందశతకము భాగవతకథాభరితము. పద్యము లంత్యనియమయుతములు, ఏకసమాసఘటితములు, శ్లోక రూపములు మొదలగునవి కలవు. ఇతఁడు తిరుమల సింగర గురు శిష్యుఁడు (27) కవి లోహితాన్వయుఁడగు దూపాటి కొండమార్యునకు, రంగనాంబకును పుత్రుఁడు. క్రీ. శ. 1871 కిఁ బూర్వుఁడు. శైలికిఁ గొన్నిపద్యములఁ జూపెదను. రావిపాటి రామశతకమునందు షట్కాండల రామాయణకథ కాండ విభాగముచేసి 109 పద్యములలో ముగించెను. 108 బిందువులలో వాల్మీకికవి వ్రాఁతను జూపితి నని వ్రాసెను.

## (1) ముకుంద శతకము

క. బృందారక రిపుకదనా
వందారు బుధాళిహృదయ వనరుహసదనా
కుందముకుళాభరదనా
మందస్మిత వదనమదన మదన ముకుందా! 9

క. శుద్ధాత్మ్మల త్రిపురాసుర
శుద్ధాంతాంగనల వ్రతము చూరలుఁగొనసే
బౌద్ధావతారము ననుర
సాధ్యములుఁ బొగడ భక్త సాధ్య ముకుందా! 38

క. పతిభుజశౌర్యసామతులగు
సతులకు నీ కుదయమైన సవినయశౌర్య

న్వితులగు సుతుల గణింపఁగ
శతధృతి శర్వ్వులకు వశ మె సదయ ముకుందా! 85

క. భాసుర కాంచనమణిసిం
హాసన మొసఁగెదను పంకజాక్షకృపను నీ
వాసీనుఁడవై బోధివు
శ్రీసతితోఁగూడి గుణధుకీణ ముకుందా! 93

క. ఏలా లవంగ వరహిం
పాలుకి సత్కర్పూర వర్ణితమగు తాం
బూల మొసంగెదఁ గైకొను
శ్రీలలనారమణ మృదులశీల ముకుందా! 104

## (2) రావిపాటి రామ శతకము

సీ. భవదియ్య పరిణయోత్సవసమయంబున
మహితవై వాహికమూక్తికములు
అవనిజా పద్మారుణాంజలిపుటమున
పద్మరాగంబుల పగిదిఁ దోఁప
పృథుతరవజ్రకిరీటశోభితశిరం
బున మల్లెమొగ్గల పోల్కిఁ దనర
భవదియ్యగాత్రి పరిభాకలితంబులై
యిందీసీలంబుల యింపుఁ బూన
తత్పాభాసము లెల్లరు తద్విచిత్రి
మునకు వెరగంపుచును చాల మోదజలధి
మగ్నులై జూచుచుండఁ రె మధువిరామ!
భవ్యగుణధామ! శ్రీరావిపాటిరామ!

సీ. పట్టాభిషిక్తులై భద్రపీఠంబునఁ
గూర్చున్న వేళలఁ గూర్మితోడ

భరతుండు ధవళాతపత్రింబు చేఁబూన
నల సుమిత్రాసుతు లమితమైన
భక్తిని కాంచన భరితరత్నవిచిత్ర
దండచామరములు దాల్చి వీవ
వామదేవ వశిష్ఠ వాలఖిల్యాదులు
స్వస్తివాచకములు చదువుచుండ
సర్వభూపాలకులు నీదు చరణకమల
ములకు ప్రొక్కంగ శతకోటి వనజమిత్ర
తేజము వహించితిరి గాద దేవదేవ
భవ్యగుణధామ! శ్రీరావిపాటిరామ!

---

# వేంకటపన్న

ఇతఁడు నరసాపురముతాలూకా అచంట గ్రామవాస్థవ్యుఁడు. క్రమనాయకు లను కమ్మవారి కులమునకుఁ జెందియుండును. ఇతఁడు క్రీ. శ. 1850 ప్రాంతములవాఁడు (శాలివాహన "లోచన, గిరి, శైలేందు" సౌమ్య)లో గ్రామైను. చతుర్థకుల సంభవుఁడ నని చెప్పుకొనినాఁడు. శాస్త్రపురాణము లెఱిఁగినవాఁడని వ్రాసిరి. నాగయ్య చెల్లమాంబల పెద్దకొడుకు. ఈతఁడే మదనగోపాలశతకముకూడ గ్రాసెనఁట. అది నాకుఁ జిక్కలేదు. శైలికి రెండు పద్యములఁ జూపెదను.

## ఆచంటరామేశ్వరశతకము

సీ. చెన్నగు మొగమున వెన్నెల వెదఁజల్లు
నవ్వుతో జాబిల్లి పువ్వుతోడఁ
బెద్దపేలుపుపుట్టె పేరులఁ జెన్నారు
నురముతో జడలల్లు శిరముతోడ
పసిమిరంగుఁ జెలంగు పసమీరు పులితోలు
వలువతో సామేని చెలువతోడ
తలగ్రాలు రతనాల తళుకుల పాపరా
పేరుతో మెడకప్పు తీరుతోడ
నీవు విచ్చేసి దయఁ నేఁడు గావకున్న
ఎవరి వాఁడను నే నాదు నెంచి చూడు
భూతలోకేశ! ఆచంటపురనివేశ!
భావభవనాశ! రామేశ! పార్వతీశ! 28

సీ. పుట్టింప రక్షింపఁ బొలియింప నబ్జసం
భవుఁడవై శ్రీరమాధవుఁడవై భ
వుఁడవయి యున్నాఁడ వొక్కఁడ వరయంగ
నాద్యంత శూన్యుండ వజుఁడ వాద్యుఁ
డ వటంచుఁ దెలియు శుకాగస్త్యశౌనక
దూర్వాశ కాశికాదులకుఁ గాక
వశ మె యస్మాదృశకృశమనీషులకెన్న
పటహభూరిధ్వని స్ఫాయదుత్క
టార్భటీఘూరకహకహ కాట్టహాస
ఘోషనిర్భిన్న బ్రహ్మాండ కుహరదేశ!
భూతిలోకేశ! ఆచంటపురనివేశ!
భావభవనాశ! రామేశ! పార్వతీశ! 72

# విక్కిలి మల్లికార్జునకవి

ఇతఁ డేనుఁగు లక్ష్మణకవిదైన పెద్దాడ గ్రామవాస్థ వ్యుఁడు. ఈతఁడు రామచంద్రచరిత్రము, నాచికేతూపాఖ్యా నము, భేతాళపంచవింశతి, విక్రమార్కచరిత్రము. భగవద్గీత* రాఘువశతకము మున్నగు పెక్కు గ్రంథములు వ్రాసెను. ఈ కవి 70 యేండ్లు జీవించి క్రీ. శ. 1875లో మృతినొందె నని వీరి పుత్రులు దుర్గయ్యశాస్త్రిగా రనుచున్నాను. కావున నీ కవి క్రీ. శ. 1805లోఁ బుట్టియుండును. బ్రాహ్మణుఁడు. ఈతని విక్రమార్క-చరిత్రము నేనుఁగు లక్ష్మణకవి జాహ్నవీ మాహాత్మ్యప్రబోధానహకర్త యగు నండూరి కామమంత్రి మునిమనుమఁ డగు కామమంత్రికి క్రీ. శ. 1856 (కలివత్స రంబులు "ఋతుశరబలజోద్భవ వేదసంఖ్య") లోఁ గృతి యిచ్చెను. నాచికేతూపాఖ్యానము కీ. శే. పిఠాపురపుదివాను వాడ్రేవు చలమయ్యగారికిని, రాఘువశతకము మా పిన మామగా రగు పోతాప్రగడ శ్రీరాములు పంతులు గారికిఁ గృతి యిచ్చెను. పోతాప్రగడ శ్రీరాములు గారు గోదావరీ మండలము నందలి గోపాలపురవాస్థవ్యులై మొదటితరగతి న్యాయవాదులుగను జడ్జీలుగను వ్యవహారకర్తలుగను కీర్తిగడించిరి.

---

*భగవద్గీతకుఁ బ్రబోధకుఁడు ఉడతల పాపయమంత్రి యని యల్లం రాజు సుబ్రహ్మణ్యకవి తన శతకమునఁ జెప్పెను. (చూడుఁడు, 590 పుట. ఇందే.)

## రాఘవ శతకము

శా. భూతాంతఃపరివర్తి గా నిను మదిం బొందించి సేవించు సం
భూతాత్ములో సమవర్తి లోకమునకుం బోకే జనుల్ త్వత్పదా
బ్జాతాధీనులు గారో వారలు పశుప్రాయుల్ గదా రాఘవా!
పోతాప్రగ్గడ రామమంత్రి హృదయాంభోజాబ్జనీబాంధవా! 49

శా. నీతిం గోరి చరించు మానవుఁడు క్షోణీవిభుల్ తాకీర్తికై
భీతిం బూని వసించుఁ దావనుట కీపే సాక్షి లోకోక్తి చే
సీతన్ గర్భిణి గావలన్ విడిచి గాసిం బెట్టవా రాఘవా!
పోతాప్రగ్గడ రామమంత్రి హృదయాంభోజాబ్జనీబాంధవా! 59

శా. సీతాహారి విరాధదానవవిభున్ శిక్షించి యా పిమ్మటన్
వాతాశిన్ శరభంగు గన్గొని సుతీక్ష్ణాగస్త్యముఖ్యర్షి సం
ఘాతార్చంగొని తత్సపర్యలను వేడ్కం జేయవా రాఘవా!
పోతాప్రగ్గడ రామమంత్రి హృదయాంభోజాబ్జనీబాంధవా! 73

శా. ఆతీవ్రాతిశయప్రతాపమున శకారిరాతి మాయాశ్రియో
షేతుండై నిను నాగపాశయుతుఁ గావింపవ్ భవద్వ్యాహృదో
ర్వ్యాతాంకూరముచే విముక్తములు గావా పాశముల్ రాఘవా!
పోతాప్రగ్గడ రామమంత్రి హృదయాంభోజాబ్జనీబాంధవా! 89

శా. చేతోపేఢ నిమేష మేనియు నినుం జింతింప మున్నిట్టి నా
కేతద్దేహము సాక్షి యీభవమునం దేముక్తి నా కబ్బె నీ
పై తాత్పర్యము నిన్ను జెందుటనిఁకం బార్ద్రింప నిక్ రాఘవా!
పోతాప్రగ్గడ రామమంత్రి హృదయాంభోజాబ్జనీబాంధవా! 99

# పూసపాటి వీరపరాజు

విశాఖపురిమండలము నందలి ప్రాచీనమైన "ప్రాక్పురి" జమీందారుఁ డగు పూసపాటి దక్షిణదిక్కువాఁ డైన దుగ రాజాది బిరుదాంకితుఁ డగు పెద్దమల్లపరాజు తమ్ముఁ డయిన వీరపరాజు బాలుర కొఱ కిది ప్రాసెను.

## చిఱుత వజీరు శతకము

క. కూడనిపని సేయకు మా
ఁడాడకు మెపు డయ్యవారలకు మాటలకున్
గూడకు దొరసానుల పని
చేడెలతోఁ గీడువచ్చు - చిఱుతవజీరా॥ 8

క. వెలయాండ్రను నమ్మకు ర
చ్చల నమ్మకు గోడఁ జూల్వజలఁ జిమ్మకు ని
చ్చలు దోసమ్ములఁ గమ్మకు
చిలువ చెలిమి గ్రిమ్మబోకు - చిఱుతవజీరా. 34

క. తనసరి చుట్టుటీకము పొం
దిన పంతము దోఁపు దురము దిట్టటీకము మే
కొను చెట్టటీకముఁ దగు ని
చ్చిన వారల తోడఁదగవు చిఱుతవజీరా॥ 53

క. నెలవులఁగల చెలువుల వెల
చలువల నిసువులను విడిచి సన్నాసులమం
చలయుత్తలముల షత్తులఁ
జెలఁగు పజకు లేవు రెండు చిఱుతవజీరా. 89

క. ఇచ్చిన నియ్యకయున్నను
వచ్చును గీడెటిఁగి యియ్యవలె నిచ్చియుఁ దా
నొచ్చుకొనిన మెచ్చుకొనినఁ
జిచ్చెర మటిలేదు మేలు చిఱుతవజీరా. 96

క. పెన్నెలరావంగసమున
వన్నెయు వాసియును గలిగి వఱలుచు నిలలోఁ
జెన్నగు శ్రీమల్లపనృపు
చిన్ని సహోదరుఁడు వేడ్క- చిఱుతవజీరా. 100

---

# కోటీశ్వర దీక్షితుఁడు

ఇతఁడు కృష్ణవేణీతటమున జన్మించెను. (6) ఇతఁడు పశ్చిమమున నున్న 'మురచీ' నగరమున నార్తినందెనఁట! కాశికాపర్ముఖపురీనివాస బుధభద్రకృపాపరిలబ్ధి గల్గినను గమలజుఁ డార్తినొందమని ప్రాసినది తప్పలేదఁట! ఇతఁడు కందసామి మిత్రుఁడు. విశ్వపతి భృత్యుఁడు. ఇతర వివరము లేమియుఁ దెలియవు. క్రీ॥ శ॥ 1850 ప్రాంతములవాఁడై యుండును.

## విశ్వలేశ్వర శతకము.

చ. అతులిత యోగపీఠమున నాయత భీమ రథీతటంబునన్
జతురునిఁ బుండరీకసువిశాల కృపారస సీతలేక్షణున్

మతిఁ దలుకొత్త నించుచు సమస్తముఁ బూజ యొనర్పనున్న నీ
గతిఁ బడయంగ నాకెటులఁ గల్గు నశక్తుండ విఘ్నలేశ్వరా! 12

ఉ. చచ్చినవా డొకండు ధనసంపదలేని యతం డొకండు దా
నచ్చిన చోటఁ గోరిన ధనంబుల నివ్వనివాఁ డొకండు బల్
మచ్చికతోడ విప్రులను మన్ననఁ జేయని వాఁ డొకండు ను
ద్యచ్చరితా సమాను లని యందురు పెద్దలు విఘ్నలేశ్వరా! 25

చ. కమలదళాయతాక్ష రణఖండితఘోర విపక్షవాహినీ
రమణ తనూభవా కలితరత్న పరిష్కృతవృక్ష దేవ భూ
మ్యమరగణాభిరక్ష, వివిధాహవకాశలదక్ష నే నమో
నమ యని నీకు మ్రొక్కెద ననుం గృపఁ గావవె విఘ్నలేశ్వరా! 49

ఉ. దండితదైత్యకాండ బహుధాపరిపాలిత సర్వపద్మ గ
ర్భాండ విహంగకాండ శ్రీవణాంతమణీమయకుండల ప్రభా
మండితగండ దుష్టరిపుమర్దన దుర్దమచండ శౌర్యికో
దండమునున్ భవద్గుణకథారతుఁ జేయుము విఘ్నలేశ్వరా! 61

ఉ. మానులకైన వేల్పులకు మానవదైత్యులకైన పూర్వ క
ర్మానుభవంబుఁ దప్పదఁట యస్మదుదీరిత భంగి యల్ల య
జ్ఞానమ తప్ప దేలయనఁ గల్గిన నైషధ ధర్మపుత్రి రా
మా నిమిషేంద్రు లేలఁ గని రంతటి దైన్యము విఘ్నలేశ్వరా! 94

---

## ఘటికాద్రి కవి

ఇతఁడు శనైశ్వర శతకమును రచియించెను. "శనినా
యక! దివ్యఫలప్రదాయకా!" అను మకుటముతో 108 పద్య

ములు రచియించెను. ఇనకులుఁడును, కాసిగోత్రుఁడు నగు తుపాకుల రామయ్య, "జనకులగోత్రము" నందలి పాప మ్మును బెండ్లియాడెను. ఆ దంపతులకు నారాయణయ్య పుట్టెను. అతఁడు వేంకమాంబను బెండ్లియాడెను. ఈ దంప తుల కీ శతకకర్త ఘటికాద్రి జనియించెను. కనుపర్తి వేంకట కవి యను విప్రుఁడు గ్రంథకర్త గురువు. ఈ కవి క్రీ॥ శ॥ 1850 కిఁ బూర్వుఁడై యుండవచ్చును.

## శనైశ్వర శతకము

చ. రవిసుత నీ ప్రభాశిఖల గంకెల కోర్వఁగ జాల రెవ్వరున్
దివిజులు విన్నమాత్రమున దీనత పొందుచు తత్తరింతు రో
భవహర! నీ ప్రతాపము లపారముగాదె నినున్నుతింపఁగా
నవనిలో నాతరంబె శనినాయక! దివ్యఫలప్రదాయకా!

చ. మునుపటి జన్మమందు ముదమొప్పగఁ జెంత తపంబుచేస్తినో
దినకరపుత్ర! నీ మహిమ దివ్యముగాఁ గొనియాడఁగల్గె యీ
జన్మమునందు నాకు ఘనసంపద జ్ఞానము గల్గెనయ్య నీ
యనుమతిచేతఁ గాదె శనినాయక దివ్యఫలప్రదాయకా!

ఇట్లే దిద్దరాని దోషములతో నిండి శైలి యప్రౌఢమై యున్నది. తుపాకుల అసంతభూపాలాదుల బంధువా?

---

612

# చిలకమఱ్ఱి నారాయణాచార్యులు

ఇతఁడు పిఠాపురమునకుఁ జేరువ నున్న కొమగగిరి వాసుఁ డని తోఁచుచున్నది. శ్రీవేణుగోపబాల శతకమును రచియించెను. "కొమరపురిపాల శ్రీవేణుగోపబాల!" యని మకుటము. ఇతఁడే గణోదయప్రబంధము, భాగవతదశమ స్కంధపూర్వభాగయక్షగానమును రచియించెను. ఇతఁడు శ్రీవైష్ణవుఁ డని శతకపీఠిక వలనఁ దెలియుచున్నది. "తుల్య లోనుండి మాకూరితోర్వగాన" అని తన యూరునకుఁ దుల్యానది దాటి పోవలయు నని చెప్పుచున్నాఁడు. తుల్య గోదావరీమండలము నందలి చిన్న నది. పల్లేరుమూడి వేంక టగురునికడ సంస్కృతము, వీణావాద్యము, ఆంధ్రసాహిత్యము, ఉభయభాషాకవనము, సంగీతము, భరతము, జ్యోతిషము, వైద్యము, వేదము, మంత్రశాస్త్రములు మున్నగు విద్య లభ్యసించెను.

## వేణుగోపబాల శతకము

సీ. కదిలిన పండ్లకు గట్టి చక్కిలమేల
స్నానహీనునకు ద్రిసంధ్యలేల
గుడ్డికంటికినిఁ బైగోరయద్దంబేల
నలక హీనకుఁ గొప్ప గొలుసులేల
చాందినీ లీతాకు పందిరులకు నేల
తాటాకు దళ్ళకు దరుజులేల
సొట్టచెవులకు పుచ్చుల బావిలీ లేల
వణుకు చేతులకు గంకణములేల

గీ. బోసి నోరున కేల గప్పురపు విడియ
మెంగిలన్నంబుఁ దిన మడియేల మాదు
మూల గుమ్మంబునకు వన్నె ముగ్గులేల
కొమరపురిపాల! శ్రీ వేణుగోపబాల!

సీ. తడక లేని గృహంబు చెడు కుక్కలకుఁ దల్లి
మద్యపాయుల కీండ్రి మల్లి తల్లి
జారకాంతకు వ్యభిచారి దూతిక తల్లి
తస్కరులకు నిశీథంబు తల్లి
జారులకును జెడు సదనం బెపుడు తల్లి
కన్యకాక్రయునకు గన్య తల్లి
గార్ధభంబుల కూరి కడనొట్టియలు తల్లి
భూసురులకు శూద్రి పురము తల్లి

గీ. ఘోరమగు నక్కలకు నేటి యోర తల్లి
బింకమగు పాములకు బేప డొంక తల్లి
బెడగుగల తూటికెల్ల మామఁడుఁగ తల్లి
కొమరపురిపాల! శ్రీ వేణుగోపబాల!.

ఈ శతకమును శాలివాహనశకవర్షంబులు "మూని దంతావళ మూనిశశుల" ననఁగా 1787 శా॥శ॥ (1865 క్రీ॥శ॥) రక్తాక్షి సం॥ రాశ్వయుజ శుద్ధ దశమినాఁటికి రవి కన్యారాశియం దుండఁగా ముగించితి నని శతకము చివర కవి వ్రాసి కొనెను.

---

# ఇందికంటి వేంకటకవి

ఇతఁడు శా॥ శ॥ శ్రుతి, కరి, గిరి, ఇందు (1784) లో నున్నవాఁడు. కొదిన్నిలో వేంకటాచల రమణ శతకము వ్రాసెను. (అనఁగా క్రీ॥ శ॥ 1862) ఉపమాకపురము (విశాఖపట్టణప్రాంతము) నందు వేంచేసి యున్న వేంకటేశ్వరునిపై నీ శతకము వ్రాసెను.

## వేంకటాచల రమణ శతకము

క. కంతు నల నిశాకాంత వ
సంత జయంత శతకోటి సమరూపజితా
నంత రసనాభిపంకరు
హాంత రజదభ్రిహిణ వేంకటాచలరమణా!

క. అమరాసుర సమరంబున
నమరారుల సమయఁజేతు వకటా వలప
క్కుము తగవహితాహితశూ
న్య ముదితభక్తజన వేంకటాచలరమణా! 27

# పల్లి పార్వతీశము

ఈ కవి రామరాఘువశతకము, మఱికొన్ని యష్టకా దులను వ్రాసెను. ఈతని వాసస్థలము పల్నాడుతాలూకా

లోని గుర్తించుకొండ. ఈయన పుస్తకములిప్పు డుండుటచేఁ గవి యేఁబది సంవత్సరముల లోపువాఁడు. ఈయన తండ్రి నరసింహము. శతకమున శబ్దాలంకారము లెచ్చుగా నున్నవి. ఈయన తిట్టుకవి, యాచకుఁడు నని శతకప్రకాశకులు వ్రాసియున్నారు. తన్నుఁ గూర్చి కవి యిట్లు వ్రాసికొనెను.

ఉ. శ్రీయుత కాశ్యపాన్వయ సరిద్వరశీతకరుండు పల్లి వం
శీయుఁ డనంగ నొప్పు నరసింహకవీంద్రున కాత్మజుండ నే
నో యతుల ప్రభావ లసదుత్పల మాలలు నీ కొసంగెదన్
బాయక పార్వతీశుఁడను భక్తుఁడ బ్రోవుము రామరాఘవా! 102

శైలి చూడఁదగినది. ఇతఁడు భద్రాచలయాత్ర చేసి యుండవలెను.

ఉ. చూచితి గౌతమీనదినిఁ జూచితి భద్రినగాధిరాజ ము
న్జూచితి జానకీసతినిఁ జూచితి వాయుతనూజ ముఖ్యులం
జూచితి నిన్ను లక్ష్మణునిఁ జూచితి శత్రునిషూదనాదులం
జూచితి పూర్ణభావమున సూటిగ నిన్నును రామరాఘవా!

"భండనభీముఁ" డను దాశరథీశతకపద్యపుఁ బోలిక భావసంగ్రహణము.

ఉ. శ్రీమహనీయమూర్తికి విశేషవచఃపరిపూర్తికి న్మహో
ద్దామ దయానువర్తికి నుదంచితకీర్తికి రామమూర్తికి
న్వేమరు సాటి లేదనుచు వేడుక ఘుంటిక మోఁత లొప్పు నీ
నామము దిక్కు ల న్వినఁ గనంగ నొనర్చెద రామరాఘవా! 2

అనుకరణములు, దేవతాస్తుత్యాత్మకనామ సంఘటిత పద్యములు, కొన్ని సామాన్య పద్యములును గలవు. భక్తి ప్రతిపాదక మైనవే!

---

## చావలి శేషగిరిరాయకవి

ఇతఁడు కాళిందీపరిణయము,* నమశ్శివాయశతకము, రామకథాసుధాలహరి యను గ్రంథముల రచియించెను.

### (1) కాళిందీపరిణయ గ్రంథాదిని

శ్రీకమలాక్షి జగ్గు ననుచెక్కులు ముద్దిడి తమ్ములంపు డా
లాకలకంఠి బో నడవ నల్లన నవ్వినన ట్లసేయు త
శ్లోకకుచన్ కవుంగిటను గూర్చి తదాప్తి దొలంగఁజేయ సు
శ్లోకుఁడు రుక్మిణీవిభుఁడు సొంపుగ నింపుగ మమ్ము బ్రోవుతన్ ॥

సకలదేవతాస్తుతికిఁ బిమ్మట వేదాంతియు, యోగియు, మహానుభావుఁడు నగు లక్ష్మణగురువర్యుని స్తుతించెను.

### (2) ఆదికవిస్తుతి

వినయముతో భజించెదను వేమరు నాకుజు, వ్యాసు, కాళిదా
సుని, భవభూతి, దండి, రవి, సోము ననంతు న్నసింహు నన్నపా

---

* అనేకులు శతక కవు లబ్రౌఢులయ్యు తరువాత బ్రౌఢప్రబంధ కవులై యుందురు. శతక కవుల వనేక ప్రబంధములును, ప్రబంధకవుల వనేక శతకములును పోయి యుండును.

ర్యుని, జయదేవు, భాస్కరు, మయూరుని, పోతన, భీమ, తిక్కయ
జ్వని సుమదంతు బిల్హణుని వీరన భారవిఁ బెద్దనార్యులన్ ॥

అని సంస్కృతాంధ్రకవుల గలిపి మాత్ర కట్టినాఁడు. పిమ్మట కవివంశవర్ణనము. సృష్ట్యాది విష్ణువు, బ్రహ్మ మొదలు తన గోత్రఁబుషి యగు కణ్వుని వఱకు వర్ణించెను. పిమ్మట నాగోత్రమున బుట్టిన దోసనమంత్రిని వర్ణించుచున్నాఁడు.

సీ. స్థిరకీర్తియుత గాకతీయ రుద్రావనీ
పాలుని కృపచేత బ్రౌఢికెక్కి
సాగిపోతన సభాస్థలిఁ దానె మంత్రియై
సర్వసౌభాగ్యముల్ సంతరించె
యేటూరు వారితో నెనసి వర్తిలి దేశ
పాండ్యాగికీ పటు దార వృత్తి
కొండవీ డ్బల్లముకొండ నండిగ్రామ
సీమల పాలొంది చిత్రముగను

తనకు సరియెవ్వరును లేక దానవిభవ
కీర్తినిర్మల వాక్చమత్కృతుల మించి
యఖిలలోక వశీకృతుండై జెలంగె
నమ్మహాత్మునిఁ గొనియాడ నలవియగునె?

అతని సంతానము, మనుమలను, మునిమనుమలను వర్ణించెను. వార లనేకులు, కొందఱు మంత్రులు, కవులు, శిష్టాచారసంపన్నులు కలరు. కవియే యొక పద్యములో నిట్లు చెప్పెను.

కొందఱు దీనపోషకులు కొందఱు సర్వకళావిశారదుల్
కొందఱు ధర్మవర్తనులు కొందఱు సూనృత వాక్యవర్ధను

ల్లొందరు రాజపాలకులు కొందఱు కర్మకలాపదీపకు
ల్లొందఱు భాగ్యశీలు రొకకొందఱు సత్కవు లందఱందఱే!

వీరికిఁ జామర్తివా రను నింటిపేరు వచ్చుటకుఁ గారణము వ్రాయుచున్నాఁడు.

క. శ్రీమానిని కిరవై వా
గ్భామకు నెలవై విచిత్రవైఖరు లలరన్
చేమర్తి నగరినేలుట
చేమాకు గృహాహ్వాయంబు చేమర్తిదగున్

(1) ఎఱపాపన (2) వేంకటమంత్రి (3) రామమంత్రి మున్నగువారు కవు లని చెప్పినాఁడు. వారు రచియించిన గ్రంథములఁ జెప్పలేదు. తన తండ్రి యగు వేంకటమంత్రి బచ్చెల్లపాటి రత్నమంత్రి కూతురును బెండ్లియాడెనఁట. తుదకుఁ గవి స్వావర్ణన చేసికొనినది వినుఁడు.

శ్రీగిరిజామనోహరుని చిన్నమిటారపు టోరజూపునా
పైఁగలుగన్ సమస్తజన నర్ణనశీలుఁడనై జరింతు భూభాగ
మునందు స్వస్తవము భావ్యము కాదని పల్కఁజాల స
ద్రాగవిరాగ శేషగిరిరాట్కవిచంద్రుఁడ కీర్తిసాంద్రుఁడన్॥

ఇది "యాత్మస్తుతి పరనిందా యెఱుఁగని నాకూ పావలా యిచ్చి, పలుగుముండాకొడుకుఁ వాడికీ పావలా సంభావన యిచ్చుట యేమి న్యాయమయ్యా?" అనిన విప్ర వాక్యమును జ్ఞప్తికిఁ దెచ్చు నాత్మస్తుతి. పిమ్మట షష్ట్యం తాలు. కథారంభము. కృష్ణునకుఁ గృతి. గ్రంథవిషయము కాళిందీవైవాహికకథ. గ్రంథము చివర గద్య—.

మ. ఇది సాయంతననాట్య ధూర్జటికి నర్ధిద్ధోద్ధతస్వార్థనీ
వదనపోర్కిక్తఘుమంఘుమార్భటిల సద్వాచాసుధామోద సౌ
ఖ్యద చామర్తికులీన శేషగిరిరాయా సత్కృతంబై తగుం
గద నాశ్వాసము భానుజాపరిణయాఖ్య గ్రంథమున్ ద్వంద్వమై॥

"ఇది శ్రీమాదుమారమణ కరుణాకటాక్షవీక్షాసుధారస పరిలబ్ధ సరస కవితాభినందిత రసికజనసముదయ సకలరాజసభాంతర్గత జేగీయమాన ఘట నాఘటన చాతురీ సామర్థ్య సమారంభితయుక్త కార్యనిర్వాహక నదయ హృదయ నిరంతరానుష్టిత తైలధారావదతచ్ఛిన్న శుద్ధబుద్ధబ్రిహ్మతత్వ సాక్షాత్కార విద్వజ్జనవిధేయ చామర్తి వంశపయఃపారావార సంపూర్ణ పూర్ణిమాత్రేయ పాదయాజ్ఞాత్య పౌత్ర వేంకట మంత్రిపుత్ర, కణ్వసగోత్ర పవిత్ర విబుధమిత్ర సుందర శేషగిరిరాయకవి పురందర పరిణీతంబైన కాళింది పరిణయం బను మహాప్రబంధంబునందు....." శ్రీ శ్రీ శ్రీ

గ్రంథాది నొకపత్రముపై "గ్రంథాదిని వ్రాయవల సిన పద్యములు" అనియు నింకొక పత్రిముపై

"శరనిధి శైలచంద్ర శకసంఖ్య జెలంగఁగ భావనామ వ
త్సర మధుమాస పూర్ణిమకు సత్కవుల్ నవకృష్ణభానుజా
పరిణయ మింపుగానుడివె భానుజవైరి కృపన్ బుధాంభ్రిపం
కరుహారతుండు శేషగిరి కంసవిదారికి నంకితంబుగన్॥

అనుటవలనఁ గవికాలము శా.శ॥ 1795 అని స్పష్టమగు చున్నది.

ఈ గ్రంథముపై నితర కవు లిచ్చిన యభిప్రాయములు కొన్ని పద్యము లున్నవి.

కుంచమరందబిందువుల గుంపులొ శార్కరసారపూరమొ
కందకణంబులొ స్నిగ్ధలఁ గ్రమ్మిన తేటలొ దివ్యధేనుదు

గ్గాంబువులో యటంచు కవులందఅనందగు భోగభాగ్య సం
క్రిందనమూ ర్తి శేషగిరిరాయని సూక్తులు యుక్తులొప్పగున్॥

కవి మొన్న మొన్నటివాఁడు కదా. కొండపల్లి ప్రాంతము వాఁడని వినికిడి.

రామకథాసుధాలహరి రామాయణకథ చంపూ మార్గమున ప్రవాసిన శతకము. నమశ్శివాయ శతకము శతకమే. మూఁడు గ్రంథములనుండి యొక్కొక్కపద్యము శైలికై చూపెదను.

## (1) కాళిందీపరిణయము

అంత వసంతకాలము దురంతకృతాంతనితంబినీ కుచ
ప్రాంతపటీరసౌరభనిరంతరహారి సమీరవారరు
ద్ధాంతము కంతుకాంతితలతాంతమరందచరన్మిళిందని
క్రాంతరవాతితాంతయుతకాంతము బొల్చె నితాంతకాంతమై॥

## (2) రామకథాసుధాలహరి (సీతవర్ణన.)

తమ్మలు పాదముల్ పరభృతమ్మలు వాక్కులు చక్రివాక పో
తమ్మలు చన్ను లుత్పలజితమ్మలు కన్నవ బోటితేటి మొ
త్తమ్మలు కుంతలాళిభశతమ్మలు గోరులు సాంద్రచంద్ర కాం
తమ్మలు నవ్వులా గుణగణమ్మలు సత్ఫలితమ్మ లింతికిన్॥

## (3) నమశ్శివాయ శతకము

ఎంత దృఢమతివైనచో నిందు ముఖులు
కరుగఁదీసి గులాముగాఁ బరపు టరుదె
మరులు కొల్పుదె విప్రుని మధురవాణి
మధిత గజదనుజాయ నమశ్శివాయ.

---

# విజయనగరపు చెంగల్వరాయకవి

ఇతఁడు మదనగోపాలశతకమును వ్రాసెను. వేంకట గిరివిభుఁ డీతని తండ్రిపేరు. బహువిధ కృతు లొనరించె నఁట.

సీ. వసుధ విజయనగర వంశాబ్ధిచంద్రుఁడౌ
వెలయ వెంకటగిరి విభున కెలమి
వరపుత్రుఁడై హరివరమున బహువిధ
కృతులు గావించి సత్కీర్తి వెలసి
రాజిల్లు చెంగల్వ రాయాహ్వాయుండ నే
దేజమొప్ప నృసింహ దేవు పాద
కమలముల్ మదినుంచి గరిమ శ్రీహరిపేర
నంకితంబుగ శతక మమరఁ జెప్పి

గీ. యబ్జనేత్రుని పదముల కర్పణంబు
చేసి విఖ్యాతిమైనుండఁ జెలఁగి నాదు
వాంఛితము లెల్ల సమకూర్చి వరము లొసఁగు
మదనగోపాల సత్యభామావిలోల॥

ఈ శతకము శృంగారరసప్రధానము. పచ్చిశృంగా రము లేకపోలేదు. ఉన్నదే పచ్చిశృంగార మనినను దోషము లేదు. పై పద్యము నందలి భక్తుని విశ్వాసమును గమనించి నవారిది దుష్టశృంగారము కొఱకు వ్రాసిన శతకమన వీలు లేదు. భగవత్పరముగ నెట్టి యవాకులు వ్రాసినను దప్పుగా నే జాతికవులు తలంపలే దనవలసివచ్చును.

## మదనగోపాల శతకము

సీ. శ్రీరుక్మిణీనాథ జితకోటి రతినాథ
సుందరాకార సానంద శరణు
సుర యక్ష కిన్నెర వరమాని శుభకర
నరకాంతకా పద్మనాభ శరణు
జలధరనిభగాత్ర జలజాతదళనేత్ర
పరమపవిత్ర గోపాల శరణు
నిర్మలగుణతోష నిజభక్తజనపోష
కవివచోభూష పరికాశ శరణు

గీ. అనుచు నిను చాల నుతియించి యబ్జభవుని
వెలఁదిఁ నెంతయు గొనియాడి విష్ణుపతిని
సన్నుతి యొనర్చి రచియింతు శతకముగను
మదనగోపాల సత్యభామావిలోల॥

1

సీ. రవనూనె మెఱుఁగిడి రాణించు నెఱికురుల్
దువ్వి కొప్పమరించి తోరమైన
గొప్పరాగిడిమేటి యొప్పైన కుప్పెయు
సవరించి మొగ్గలసరులుమీర
పరగ కెంపులు చెక్కఁబడినట్టి పాపట
బొట్టు పై శశిపువ్వు పొసఁగఁ దాల్చి
నిద్దంపుఁజెక్కుల వద్దికగా వజ్ర
తాటంకముల భాళిభళ్యమమర

గీ నాణిముత్తెపు నత్తు మోవందిగుల్క
నెంచఁదగినట్టి తొలకరి మించొయనఁగ
దానివగజూడఁ దమినిల్వఁ దరమె నీకు॥ మ॥

కొన్ని పద్యములు కలువాయి శతకము నందలి పద్యముల రీతి నున్నవి.

విరహము, చంద్రనింద, గాలినింద, పాలింట్లు, కెమోన్మాదులు, విరివిగా వర్ణించెను. ఉదాహరించుట కట్టివి లేని పద్యములు పట్టుకొనుట కష్టమైనది.

"పసిడి బుటేదారి పట్టువల్వ ధరించి
రాణించు పైఠాని రవిక దొడిగి"
"సందిటగల బాజుబందు కుచ్చుల చాలు
తోరమై పలుమారు తూగులాడ"

పావడ, అద్దాలరవికె, మొదలగు దుస్తులవర్ణనము చరిత్రకారులు కుపయోగించును గాని గుహ్యాంగములఁ గూడ రమ్యమగు చిలుకలతోనూ, పండ్లతోనూ బోల్చి చూపిన పద్యము లసహ్యజనకములుగనుండి గ్రంథమునకే గోపము వచ్చునట్లుచేయును.

దూతిక మదనగోపాలునితోఁ జేసిన ట్లున్న సంభాషణపద్య మొక్కటి చూపెదను.

సీ. చెలితురో పోపొమ్మ క్షేమంబులగు నీకుఁ
దలఁపున మీయింతిఁ దలఁపనేను
తలఁపకుండఁగ నీకుఁ దప్పేమిచేసెను
వివరింపఁవలె నది వేద వేద్య
వివరింపఁగా నేల వెలఁది నేఁ గోరిన
కోర్కె దీర్చకపోయె కువలయాక్షి
కోర్కె లీడేర్ప మా కోమలి నీపొందు
కోరియున్నది రార కోమలాంగ

గీ. నయము నెఱుఁగని స్త్రీలను నమ్మఁదగునె
వినయములు పెక్కు వల్కిద వెలఁది నీవు
నమ్మఁదగునయ్య నా మాట నలిననాభ॥ఘ॥

పిమ్మట నాయకీనాయకుల సమకూర్చి శతకము ముగించెను. ఈ కవి యే కాలమువాఁడో తెలియదు. ఇతర వివరములు నెఱుక పడలేదు.

---

## ముద్దాల సుబ్బయ్య

ఇతఁడు శ్రీహరిశతకమును వ్రాసెను. అది రామాయణకథాఘటితము. 132 పద్యము లున్నవి. ఈ కవి నెల్లూరిమండలము నందలి కావలిగ్రామములో నుండెడి "యాంగ్లోవర్ణాక్యులర్ స్కూలు"లో ప్రధానాంధ్రోపాధ్యాయుఁడు. ఈయన యెల్లప్పుడును గ్రాంథికభాషలో మాటలాడుచుండువాఁడు. క్రీ॥శ॥ 1870 ప్రాంతముల నున్నవాఁడు. రామాయణకథ పట్టాభిషేకమువఱకు నున్నది.

### శ్రీహరి శతకము

ఉ. శ్రీరఘురామభూవిభుఁడు సీతకరంబు కరాంబుజంబుచే
సారతరానురాగమున జక్కఁగబట్టుఁడు సాత్వికోదయో

దారత ఘర్మబిందువుల దద్దయు హస్తము జారవేమఱున్
జారుకరంబుఁ బట్టఁగను జానకి యించుక నవ్వె శ్రీహరీ! 32

చ. కనుగొని రావణుండు లయకాలమహోగ్రునిభంగి భేర్చి రా
ముని నిశితాస్త్రపంక్తి వడి ముంపఁగ నన్నియు ద్రుంచి రాఘవుం
డనుపమితాస్త్రరాజమున నద్దశకంధరుఁ గూల్చె నంత దే
వనివహసంస్తుతుల్ గునుమవర్ష మవారణ మించె శ్రీహరీ. 125

---

# కొల్లము సీతారామకవి

ఈకవి నందవరవంశోత్తంసుఁడు. ఈతఁడు యోగాం
జనేయ స్తవతారావళి, హరిచరణ స్తవరాజము, ఘటికాద్రీశ
శతకము, విజయ ప్రతిజ్ఞాపూరణకథ, దేవకీసుతానయనం
బను యక్షగానము మొదలగు గ్రంథముల వ్రాసెను. "మత్తే
భవిక్రీడితవృత్తగర్భితక్రమాలంకారతిస్రస్తబకముక్తపదగ్రస్త
దశావతార స్తవనిరోష్ఠ్యయమకసర్వాలఘు సీసపద్యాదిసంయు
తం" బయిన శ్రీరమాకాంతరంగశతకము రమారమి నలు
బది సంవత్సరముల క్రితమే ముద్రితమై యున్నది. కవి
కాశ్యపగోత్రుఁడు. తండ్రి రామకృష్ణుఁడు; తల్లి లక్ష్మ
మాంబ. క్రీ॥శ॥ 1880 సం॥ ప్రాంతములవాఁ డై యుండును.

## శ్రీరమాకాంతరంగ శతకము.

సీ. వేదగోచర నిన్ను వెదకి నే వీక్షాన
ధ్రువమతియైన యా ధ్రువుఁడ గాను
నాగవందిత నీదు నామసారముఁ గ్రోలఁ
దుహినాద్రి సుతయైన దుర్గఁ గాను
మందరోద్ధర నీకు విందొనరింప నే
నిరుపమస్వాంత విదురుఁడఁ గాను
సరసిజానన నీకు సురభిగంధము భక్తి
యుక్తి నీఁ గుబ్జాఖ్య యువతిఁ గాను
భక్తపాలన నే వట్టి పామరుండఁ
బ్రోవు శరణంటివారితోఁ బుర డొనర్చి
ఖలజనవిభంగ యుత్తుంగ ఖగతురంగ!
కామశోభాంగ శ్రీరమాకాంతరంగ! 10

సీ. రాధికావృత్తామరసమిత్ర సారంగ
సారంగలోచన సాంబమిత్ర
మిత్రవిందాస్యాబ్జ మిహిరగోకులవాస
వాసవనతభక్త వారిభద్ర
భద్రాంగనాధర నరబింబ ఫలశుక
శుకమానివినుత కౌస్తుభ సువక్ష
లక్షణానేత్ర సల్లలితకైరవసోమ
సోమకచ్ఛేదన సుఖదపాద
పాద పద్మాంద్వదళన గోపాలకృష్ణ
కృష్ణజీమూత సంకాశ కేశిమథన!
ఖలజనవిభంగ యుత్తుంగ ఖగతురంగ!
కామశోభాంగ శ్రీరమాకాంతరంగ! 2

———

# గుఱ్ఱంకొండ భక్తవత్సలుఁడు

ఇతఁడు హరితసగోత్రశ్రీరామానుజార్యకరుణ నీ శత కము వ్రాసితి ననెను. సుమతిశతకమువలె బాలుర నీతి కొఱకు సుబుద్ధి శతకము వ్రాసెను. సుమతి, భాస్కరశతకముల వలె నకారాది నియమముతో నీ శతకము వ్రాసెను. తచ్ఛతకచ్ఛాయలు నున్నవి. భాస్కరశతకము నందుఁ బ్రారంభమున నున్న సారంగధరప్రసంగ మిందును ప్రారంభమున నున్నది. "కవి సేనానిధికాష్ఠల నలవడి రససంజ్ఞఁగూడి యమరిన యబ్దంబుల శ్రీనివాసగురుదయ" నీ శతకము వ్రాసెను. అనఁగా కలి యుగాది 4986 సంవత్సరమున నిప్పటికి 37 సంవత్సరముల క్రిత మిది వ్రాసెను. (సేన=4; నిధి=9; కాష్ఠలు=8 దిక్కులు; రస=6) క్రీ॥ శ॥ 1885 లో నిది వ్రాసెను. నైలికిఁ గొన్నిపద్యములు చూపెదను.

## సుబుద్ధి శతకము

క. ఉతయాత్పూర్వమె నిద్దుర
వదలియు విణ్మూత్రములను వర్జించితగన్
రదనములుతోమి శుచియై
కదలక హరి భక్తి సలుపఁ గనుము సుబుద్ధీ! 10

క. కులమును శీలము రూపము
నలరెడు దయ జీవులందునను సద్గుణముల్

తులయగు నెలప్రాయంబును
గల సతిఁ బెండ్లాడువాఁడు ఘనుడు సుబుద్ధి॥ 26

క. చిఱుతలుఁ గూడినదిట్టులుఁ
గొఱఁతలు వాటిల్లఁ జాళ్ళఁగొని కొట్టుదురున్
గొఱుకుదురు నలలొలుకఁగఁ
గొఱమాలిన పనియునడియ కొనకు సుబుద్ధీ॥ 40

---

# పాలెపు వెంకట సూర్యగోపాలకవి

ఇతఁ డాఱువేలనియోగిబ్రాహ్మణుడు. క్రీ॥శ॥ 1880 ప్రాంతముల గోదావరీమండలమున నున్నవాఁడు కానోపును. హరితస గోత్రజుఁడు. లక్ష్మీనృసింహామంత్రికిఁ బాలక సుతుఁడు. ఈతఁ డాధునికుఁడు. బహుశః ఈతఁడే క్రొత్తపల్లి పద్మనాయకుల యాశ్రితుఁడై యుండును. పుష్పబాణవిలాస మును దెలిఁగించిన రావు రామారాయనింగారికడ నీతఁ డుండి, వారికి గ్రంథకరణమునందు సాయపడెడువాఁ డని విని యున్నాను. ఇతఁడు శౌరినామాంకితకందపద్యశతక మును, వల్లూరిగోపబాలశతకమును వ్రాసెను. రెండు శతక ములనుండియుఁ గొన్నిపద్యముల జూపెదను.

## శౌరినామాంకిత కందపద్య శతకము

క. మిత్రారవిందశాత్రప । నేత్రాచామీకరాభ నేతాశిజలము
గ్గాతాశిబుధసంరక్షా । నూతాశి నమ్మితిని నిన్నె నూవే శౌరీ!

క. మొకమాట మేలబేలనె । యొకమాటును మోముఁజూపకున్నను నిను నే
నొకమాట సంస్కరింపఁగ । నొకమాటాడిన నుతింతునోయీ శౌరీ! 31

## వల్లూరి గోపబాల శతకము

ఉ. దండ మఖండ చండ భుజదండ పరాక్రిమ దండితోసురా
దండ మజాండభాండ సముదంచిత విస్ఫృతమందభాసురా
దండము పుండరీక హరి దంతిశరద్ఘన పాండురుగ్యశా
దండము దుగ్ధవార్ధి సుతాధవ వల్లూరి గోపబాలకా ॥ 34

ఉ. పొంగుచు వేణునాద ఘనమోహవశాత్మతఁ జేరవచ్చు న
య్యంగజు హేతుల న్నెనయు నంగన లందఱి కన్నిరూపులై
యంగజ సంగరంబున నితాంతదయామతిఁ దేల్చినట్టి నీ
కుంగల గమలాక్షుపాశ్రింజ లిదిగో వల్లూరి గోపబాలకా ॥ 49

---

## పేకేటి కాశిరాజు

ఈతఁ డాఱువేలనియోగి బ్రాహ్మణుఁడు. తనుకు తాలూకా పేకేరు వాసుఁడు. రమారమి నలుబది సంవత్స రముల క్రితము మరణించెను. ఈతఁడు వ్రాసిన కేశవశతక మొకటి కనఁబడుచున్నది. శతకాంతమునఁ గవి వివరము లున్న భాగములఁ జూపెదను.

సీ. వేడ్కతో నా దాలువేల్నాటిశాఖయు
గోత్రంబు కౌండిన్యగోత్రమయ్యె
పేకేటివా రింటిపేరు వీర్రాజుకు
సతి బాపనమ్మ యా సతిపతులకుఁ
దనయుఁడ నాపేరు ధరణిలో నెలరు
కాశిరాజందురు కమలనాభ
నేను నీ మీఁదను నేరక చెప్పిన
సీసపద్యశతంబు చిత్తగించి

గీ. యతుల ప్రాసల గణముల యందు నన్ను
దోషములు బాపి నన్ను నిర్దోషుఁ జేయు
భూసురాధార పేకేటి పురవిహార
భక్తమందార కేశవ భవవిదూర ॥ 10

వీనినిఁ బట్టి యీతఁడు కౌండిన్యగోత్రజుఁడు; వీర్రాజు బాపనమ్మల పుత్రుఁడు నని తెలియఁగలదు. నైలి కింకొక పద్యము చూపెదను.

సీ. నీమామ కంసుండు నిన్నుఁ జూడఁగ గోరి
తనయింటికిని నిన్నుఁ దక్షిణమునఁ
దీసుకరమ్మని ధీరుఁడైనట్టి యా
సార్థకనాము నక్రూరుఁ బంపె
పొందుగా నతఁడేగి బృందావనములోన
నిలను నీపాద రేఖలనుఁ జూచి
మ్రొక్కుచు నీవున్న యిక్కకు వచ్చిన
గౌగిలించియు వాని గారవించి
వచ్చినట్టియు పని విని వాంఛదీర
జేతఁజెయి వేసి వానిల్లు చేరినావు

భూసురాధార! పేకేటి పురవిహార!
భక్తమందార! కేశవ! భయవిదూర ॥ 34

---

# వంగిపురము నృసింహాచారి

"ఆంజనేయ వరప్రసాదకుఁ డైన బళ్ళారిమండలము ధర్మవరము తాలూకా చెన్నకొత్తపల్లె—" వాసుఁడు కవి యని ముద్రాపకులు వ్రాసిరి. కవి క్రీ॥ శ॥ 1885 ప్రాంతము లవాఁడు. భాగవతపుఁ బోకడ లున్నవి. "పోతన తిక్కన భూరిసతీక్రుతౌ పెద్దన తిమ్మన భీమకవుల" నని యాంధ్ర కవులు నుతించెను. యతిరాజు భాష్యకారులు, దేశికాచార్యులఁ బొగడెను. "సీనమాంబ రామాచ్యులు" తలిదండ్రులు. శతకమునందుఁ గొంతవఱకు దశకములవంటి విభాగమున్నది. సర్వనామస్తుతి, దశావతారవర్ణన, విశ్వరూపవర్ణనము మొదలగున వున్నవి.

## ఆంజనేయ శతకము

సీ. వైభవాస్పదమైన వైకుంఠపురమున
మందారవనమధ్య మందు మేలు
నవమానికములను నవరించు జగతిపై
నుంచు కాంతోపలా లుంచు వేది

కలపైన బలుపైన వెలకొంచె మనరాని
రవలుదాపిన మంధిరంబునుండు
శేషునిపై నీవు చెలువొందగానున్నఁ
శ్రీదేవి భూదేవిఁ జేరియున్న
ధాత మొదలైన దేవతల్ ధరణిపైన
కనక కశ్యపు వేధకు మునికి జాల
మయ్య యనువారి రక్షింప నరుగువాడ
వదిసమకాయ సురగేయ యాంజనేయ॥

---

## రఘుపతుల రామమూర్తి

ఈ కవి భావబోధరసాయనశతకమును వాసెను.

ఇతఁడు 9 వ పటాలము, తొమ్మిదవకంపెనీ సిపాయి. పాపయ్య పుత్రుఁడు, శ్రీమదబ్భహచ్ఛాశిష్టసిద్ధాంతనిర్ధారణులగు కొండలరాయ చిదానందయోగులవారి శిష్యుఁడు. క్రీ॥ శ॥ 1888 కిఁ బూర్వుఁడు. వేమన్న వేదాంతమువలె సులభశైలి నున్నది. 108 కందపద్యము లున్నవి.

### భావబోధరసాయన శతకము

క. రాతిని నాతిగఁ జేసిన
సీతాపతి వేడుకొన్న చిత్సౌఖ్యములఁ
ఖ్యాతిగ భక్తుల కొసఁగును
ప్రీతిగ నా రాము నెపుడు బిలువుము భావా! 11

క. ఆలి నిల నమ్మ యనుమా
భూలోకము దానివలనఁ బుట్టెను సుమ్మా
మేలెఱుఁగ నేర్పుఁగనుమా
నీలో మననంబుఁజేసి నిలుపుము భావా! 52

---

# పిట్టల రామయ

ఈ కవి సనాథనాయక శతకమును వ్రాసెను.

ఇతఁడు కృష్ణయామాత్యపుత్రుఁడు. జామయ యను మహాకవి శిష్యుఁడు. క్రీ॥ శ॥ 1887 లో నీ శతకము ముద్రితము. ఇంతకంటె వివరములు తెలియవు.

## సనాథనాయక శతకము

చ. ధరనుత మీనరూప మటుఁ దాల్చి నిశాచరు జంపి వేదముల్
సరగునఁ దెచ్చి బ్రహ్మకును సవ్యముగాను నొసంగినాఁడ వీ
వరయగ నన్నుఁ బోర్చుటకు యడ్డ మొకింతయు లేదటంచు సు
స్థిరమతి నమ్మినాఁడ దరిఁ జూపుము వేగ సనాథనాయకా ॥ 19

చ. హరిహర నామభేదముల నచ్యుతుఁ డంచు శివుం డటంచు యీ
సరికి నెఱుంగలేరు నిను సవ్యముగా నొకరైన ధాత్రిలో
పరువిఁక నేది భక్తుల కబద్ధము లాడ సదేమి యౌనకో
యెఱుఁగుదుమంచుఁ బల్కెద రిఁకేమనఁబోవు సనాథనాయకా ॥ 82

---

# కాపూరి వెంకటరామకవి

ఈ కవి నిమిషాంబాశతకమును వ్రాసెను. ఈతఁడు "సుబాయిలాకా — అశ్వారావుపేట కాపురస్థుఁ" డని ముద్రాపకులు వ్రాసిరి. 1888 లోనే ముద్రిత మందిసది. ఆర్యకుత్రియుఁడు, నిమిషాంబికాభక్తుఁడు, దాత, సుందర రూపుఁడు, కొండపల్లి వేంకటశివాచార్యుల శిష్యుఁడు. ఈ కవి 19 వ శతాబ్దమున నున్న యాధునికుఁడు.

## నిమిషాంబా శతకము

చ. వితరణచే తరింతునని వీక్షణఁజేసిన మందభాగ్యుఁడన్
వ్రతనిరతోపవాస జపవహ్ని సపర్యలు సేయ రోగినే
నతిశ్రుత సత్పరిశ్రమల నాంతరశుద్ధినిఁ జెంద మూర్ఖుఁడన్
హితమతి నేలుమింక జగదీశ్వరి శ్రీ నిమిషాంబికామణీ ॥ 4

చ. హరిణి తిలోత్త మోర్వశి ముఖామర వారనితంబినీమణుల్
వరుసగ నాడ, కింపురుష వైణిక కిన్నర వర్య లంచిత
స్వరములఁ బాడ, విష్ణువిధి వాసవముఖ్య సుపర్వ లంద ఆ
దరమునఁ జూడ సంతసముఁ దాల్చెదు శ్రీనిమిషాంబికామణీ ॥ 17

# మందపాటి రామకృష్ణకవి

"ఆంధ్రదేశంబున శ్రీమందపురి యను దివ్యదేశ మందు వెలసి యుండు శ్రీసీతారామస్వామివారి భక్తుం" డగు రామకృష్ణకవి ప్రాసిన యేకప్రాసకందశతకము. కవి వివరములు తెలియవు. ఆంధ్రదేశమున మందపాటివా రాధ్వేలనియోగులు, క్షత్రియులు కూడ నున్నారు. ఈతఁ డాధ్వేలనియోగిబ్రాహ్మణుఁడు. శ్రీరామశతకమును ప్రాసెను.

## శ్రీరామ శతకము

క. శ్రీరామ సంతతార్చిత
చారణ గంధర్వ సిద్ధ సాధ్యస్తోమా
వారణ దుఃఖనివారణ
దారుణచక్ర నిజధామ దశరథరామా! 20

క. శ్రీరామ నీదునామము
ధారుణిలో నిఖిలభక్త తతి కీప్సితముల్
దీరుపగ కామధేనువు
చారణ గంధర్వధామ! జగదభిరామా! 38

# బొడ్డు లక్ష్మీనారాయణకవి

ఇతఁడు గొడవర్తి తిరువేంగళాచార్య శిష్యుఁడు. "మృదుమధురాంధ్రకవిత్వవైభవసాంద్రుఁ" డగు బొడ్డు లక్ష్మీనారాయణకవి నరసింహుని పుత్రుఁడు. హేలాపురి శతకము వ్రాసి యేలూరిపురంబున వెలసియున్న వేణుగోపాలుని సంబోధించి చెప్పినది. మా యూర బొడ్డువారు వడ్రంగులున్నారు. బొడ్డువారు కృష్ణామండలమునఁ గమ్మవారున్నారు. ఈతఁ డే కులమువాఁడో? విరహిణిశతకముల తరగతి కీ శతకము పోలిక కలది.

## హేలాపురి శతకము

సీ. దినకరశశినేత్రి దివ్యాభరణగాత్రి
నిరుపమానచరిత్రి ధరపవిత్రి
కమలాలయాభర్త కాళీయఫణినర్త
నమితపుణ్యావర్త నాదికర్త
పద్మశోభితవక్ష పాపపుంజవిశిక్ష
దీనరక్షణదీక్ష దివిజపక్ష
మహిమాభిసంకీర్ణ మానితక్ష్మాపూర్ణ
జీమూతజితవర్ణ శ్రీసువర్ణ

చేల ధర మమ్మ పోషింప జాలమేల
మేలమునిలోల సద్గురుశీల యనుచు
లలితమణిభాసురంబు హేలాపురంబు
వేణుగోపాలు తోడితేవే లతాంగి ॥

సీ. శిరమందు నిరవొందు సిరినొందు సికఁబొందు
నిరుఁగెలంకుల యందు నీఁటుఁ జూప
ననువొందు నుదురందు లనుకందు దళుకొందు
మినుకకాటుకబిందు మిసిమి నెరప
రతనంపు తతిఁబెంపు నతిసొంపుఁ గులికింపు
కనకతాయితు లింపు కాంతిఁగింప
లలితంపుఁ గలిపింపు రవణంపు రవణింపు
విషయంపు రహినింపు విధముఁ దోఁప
కేళికలసోలి యెదవ్రాలి కినుకమాలి
బాళికలబాళి వగజోలిఁ గొలుపుగేలి
లలితమణిభాసురంబు హేలాపురంబు
వేణుగోపాలు తోడితేవే లతాంగి! 2

---

# ఫక్కి అప్పలనరసు

ఈ కవి కుమార శతకమును వ్రాసెను. పద్యములఁ జూపెదను. ఈతఁ డాధునికుఁడు, భైవభక్తికలవాఁడు.

క. ఆజ్ఞ యొనర్చెడి వృత్తుల
లో జ్ఞానము గలిగి మెలఁగు లోకులు మెచ్చన్
బాధ్యతయుఁ గలిగియున్నన్
బాధ్యులలోఁ బ్రాజ్ఞుఁ డౌదు ప్రబలి కుమారా! 2

క. పెద్దలు వద్దని చెప్పిన
పద్దులఁ బోవంగఁ రాదు పర కాంతల నే

ప్రొద్దున నెదఁబరికించుట
కుద్దేశింపంగఁ గూడ దుర్వి కుమారా ॥ 5

క. కల్ల లగు మాటలాడక
యెల్లజనంబులకు వేగ హృదయము కడు రం
జిల్లఁగఁ బల్కుము నీకది
తెల్లమి రహిఁ గీర్తిఁ గాంచు తెరవు కుమారా! 18

సంవత్సరాదిసంచికలో నీతని గూర్చి యిట్లు వ్రాసి యున్నారు. "వీరు విశాఖపట్టణము నందలి నల్లిపురమున నివసించియున్నారు. వీరికి సంస్కృతాంధ్రములయందు మంచి పాండిత్యముకలదు. వీరు నిర్వచనహేమలతాకావ్య మను ప్రబంధమును, బాలికారత్నబోధిక, కుమార శతకము, ముకుందమాల, మొదలగు గ్రంథములను రచియించినారు. వీరి కిపుడు డెబ్బదిసంవత్సరములకుఁ బైగా నున్నను మనో బలము గలిగి కాలక్షేపమును జేయుచున్నారు." పుట 243, ప్రథమసంవత్సరాది సంచిక (ఆంధ్రపత్రిక)

---

## ఎలయ

ఇతఁడు శ్రీబాలగోపాలశతకము వ్రాసెను, ఈ కవి కాత్యాయనసూత్రి భాగద్వాజగోత్రుఁడు. లక్షణశాస్త్ర సమీక్షణాసక్తుఁడు; భవ్యకావ్యవినోది, బ్రాహ్మణుఁడు,

బాలికాశాలికోపాధ్యాయవర్యుఁడు. ఇందలి ముక్తాపుర మెచ్చటిదో?

సీ. దండ మొక్కటి నీకు పుండరీకదళాక్ష
పదిదండములు నీకు పద్మనాభ
శూరకులోత్తంస నూఱు దండములయ్య
వేయి దండంబులు వేదవేద్య
పదివేల దండముల్ పతితపావన నీకు
లక్ష దండంబులు పక్షివాహ
పదిలక్ష దండముల్ పవనభుగ్వరశాయి
కోటి దండంబులు కుజనహరణ

ఇన్ని దండంబు లొనరించి తిందిరేశ
నన్ను మన్నించి బ్రోవుమో నళిననేత్ర
శ్రీవధూల్లాస ముక్తాపురీనివాస!
బాలగోపాల రాధికాకేళిలోల ॥ 4

ఈ పద్యము సత్యభామ భాగవత యక్షగానమునందు మాధవిచేఁ జెప్పి పంపును.

సీ. నిఖిలలోకంబులు నీవని భావించి
యజ్ఞానరాసుల నడఁచిపెట్టి
మదమత్సరాదులఁ గుదియించి యటుమీఁద
పంచేంద్రియములచే పట్టువడక
సకలజీవుల యందు సముఁడనై వర్తించి
మోహసాగరమున మునఁగకెపుడు
నీ నామరూపముల్ నిరతంబు భజియించి
నవనవభక్తితో ననవరతము

నీదు పాదాబ్జముల సేవ నించెపెలర్ప
సేయుటకు బుద్ధి నాకిమ్ము శేషశయన

శ్రీవధూల్లాస ముక్తాపురీనివాస
బాలగోపాల రాధికాకేళిలోల ॥ 16

---

## కింకరు కన్నయ

ఈ కవి పార్థసారథికృష్ణశతకమును వ్రాసెను. ఇదియుఁ జెన్నపురియందలి తిరువెళక్కేణిలో వేంచేసి యున్న శ్రీపార్థసారథిస్వామి వారిపైఁ జెప్పినశతకమే! కంద పద్యశతకము. వివరములు తెలియవు.

### పార్థసారథి శతకము

క. గంగా యమునా శారద
సంగమమునఁ గ్రుంకులిడియు సయ్యన జని తా
లింగముఁగల దేవస్థల
సంగతిఁగన ముక్తి పార్థసారథి కృష్ణా! 10

క. ఎఱుకే దైవము వినుమీ
యెఱుకే పర మొందఁజేయ యెఱుకే యెఱుకన్
యెఱుకో మఱపో తెలివో
సరిగాఁగన ముక్తి పార్థసారథి కృష్ణా ॥ 31

---

## కానుకొలను నాయనప్ప

ఈతనికే వేంకటదా సను నామాంతరము. ఇతఁడు శ్రీమత్త్రిణీగర్తపుర పట్టాభిరామశతక" మని యొక శతకము రచియించెను. చింతగుంటపాలె మను బందరులో నొక పేట పేరున కిది గీర్వాణము. "చింతగుంటపాలెపురాధవా!" అని కవి యచ్చతెలుఁగుగఁ జెప్పుచుండ నిది ముద్రించిన వా రీ గీర్వాణపర్యాయపదము ముఖపత్రమునఁ బ్రవిధముఁగ నచ్చు వేసిరి. 1816 వ సంవత్సరములోఁ బ్రకవి 12 వత్సర ముల ప్రాయమున నుండఁగా నీ శతకము వ్రాసెనఁట. ఇదియే సత్యమైన నాశ్చర్యకరముగ నున్నది.

క. నెక్కొను నిక్కపు మక్కువఁ
జిక్కుచు నీ చక్కదనపు జిగిచెక్కిరకే
దక్కితిఁ జిక్కితి మెచ్చిక్కితి
పక్కున నగ చింతగుంటపాలెపురామా॥

---

## నారాయణయ్య

ఇతఁడు నారాయణశతక మను శతక మొసఁగెను. ఇది పదశతకము. నారాయణయ్యగారిచే రచియింపఁబడిన

దని ముద్రాపకు లనుచున్నారు. ఇది స్త్రీలు చాలమంది చదువుదురు. గ్రంథమునఁ గవిపేరు తెలియుట కాధార ములు లేవు. ఇందు వేదాంతము తేటమాటలతో బోధించెను.

## చిన్ననారాయణ శతకము

శ్రీరమా హృదయేశ్వరా! - భక్తజన - చిత్తజలరుహ భాస్కరా!
కారుణ్యరత్నాకర! - నీవగతి - కావవే నారాయణా॥ 1
పాపకర్ములఁజేసి - నరకకూ - పములఁ బడఁజాలనిఁకను -
నీపాద భక్తియొసఁగి - యొక్కరిఁ జూపవే నారాయణా॥ 2

---

## మండ రామస్వామికవి

ఇతఁడు వక్కలంక రామజోగారావుగా రను జమీం దారుపై "శ్రీరామజోగారాయశతకము"ను రచియించెను. "జోగారాయా!" యను మకుటము.

క. శారద నీరద పారద
హీరమహాశైంద్రదలరి హిమరుచిర శ్రీ
శారద ప్రసన్న గావుత
సూరిజనవిధేయ రామ జోగారాయా!

క. బలవిజయ విలాసము ని
ర్మలహృద్గత పాండురంగ మాహాత్మ్యంబై

వెలయు మనుచరిత్రము మం
జులతావక మహిమ రామజోగారాయా!

---

# పిళ్ళారిశెట్టి కోదండరామకవి

ఈతఁడు కలిబుషిగోత్రజుఁడు. వేంకటస్వామికి ద్వితీయపుత్రుఁడు. "విజయసంవత్సరాశ్వయుజశుక్ల" మం దీశతకము వ్రాసెను. కాండూరి అప్పలాచార్యుల శిష్యుఁడు. నెల్లూరి రంగనాయకస్వామి కంకితము. కవి వినరము లింత కంటెఁ దెలియవు.

## రంగనాయక శతకము

సీ. ముక్కోటిభానుల ధిక్కరించుఁ బ్రివీష్టి
గల్గు నీదివ్య విగ్రహము జూపు
శంఖగదాచక్రశార్ఙ్గఖడ్గములతో
బొసగు చతుర్భుజములను జూపు
కమనీయమై యొప్పు కౌస్తుభరత్నంబు
గల్గి యున్నట్టి వక్షంబుఁ జూపు
హలికులిశాదిచిహ్నముల రాజిల్లెడు
త్వత్పదాబ్జములు మోదమునఁ జూపు

గీ. మన్ననావంటి యాశ్రితు చిన్నబరుప
తగదు మదివాంఛ లీసంగవే నగధురీణ

బుధజనోల్లాస నెల్లూరి పురనివాస
రంగనాయక కోదండ రామపోష॥

---

# బృందావనము లక్ష్మణదేశికుఁడు

ఇతఁడు కర్ణపట్టణము నివాసి యఁట! ఇతఁడు "సంస్కృ తాంధ్రకవితా విఖ్యాతుఁడు." "శ్రీరామావరదేశిక" శిష్యుఁడు. రామాయణ కథాసంఘటితముగ రాజకంఠీరవ శతకము వ్రాసెను. ఇతఁడు క్రీ॥ శ॥ 1870 ప్రాంతముల వాఁడు కావచ్చు నని తెలియుచున్నది. వైష్ణవుఁడు. వైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## కవిచరిత్ర మున్న పద్యములు

"శా. శ్రీరామాయణ సత్కథాసరణి శ్రీకొప్ప నీపద్యముల్॥" 123
"శా. భారద్వాజకులాబ్ధిశీతకిరణ ప్రఖ్యాతిచే నొప్పమా
శ్రీరామావరదేశికేంద్ర కృపచేఁ జెల్వొంమ నీవృత్తముల్॥" 124

మ. ఇది బృందావనవంశ వార్ధిశశి భృన్నీరేజపత్రేక్షు స
త్కవిధాత్రాగ్ర శిరోమణుల్ విబుధసంభావ్యుల్ త్రయీసాగరుల్
విమలత్యద్భుత సంస్కృతాంధ్ర కవితా విఖ్యాతు లష్టాదశా
గ్రిమలౌ లక్ష్మణదేశికుల్ సుడివె రామారాజకంఠీరవా॥ 125

## వైలికిఁ బద్యములు

మ॥ ధరణీనాథుఁడు వేడ్క దేవర నయోధ్యారాజ్యసింహాసన
స్థిరుఁ గావింపఁగఁ బెత్తనంపఁగ నీతే మాలి కామ్యార్థమై

తరుణిం కేకయపుత్రి లోఁదలచి యాతన్వంగి సౌభాంతమో
హరమున్ జొచ్చెఁగదా తలంప రఘురామా రాజకంఠీరవా॥ 36

ము. కరకంతుండు నిజాంతరంగమునఁ దా కాంక్షించి నీమూర్తి హృ
త్సరసీజాతమునందు వేడ్క- నిలువొందం జేసి నీవేర బ్ధీ
కర సంసారమహాబ్ధికిం దరణిగా కౌమారికిం జెప్పెది
వ్యరహస్యం బిది మంత్రిమంత్రిమని రఘురామారాజకంఠీరవా॥

---

# రత్నమాంబ

ప్రబంధములలో మొల్లవలె శతకములలోఁగూడఁ జాలమంది వనిత లున్నారు. శతకములు వ్రాసిన స్త్రీ లింక ననేకులు కలరు. ఈమె శ్రీ వేంకటరమణశతకమును రచించినది. "వేంకటరమణా!" యనియే మకుటముతో నందమైన కందములఁ గూర్చినది.

క. నీ దాసదాసినగు నా
కేదరిఁ జూపెదొ భవాబ్ధి నీదఁగఁజాలన్
నీదయ శ్రీధర నమ్మితి
వేదాంతవిచార ధీర వేంకటరమణా!

ఇట్టి మధురకందముల నీ కవయిత్రీమణి చక్కని భావము లేర్చి కూర్చినది.

మంత్రి వంశాంబుధిసోముఁడును, పెనుగొళ్ళగోత్రుం డును రూప్షానుపేట హేమభూపతి పెద్దకొడుకు నగు ననంత భూపతి యర్ధాంగిరత్న మగు నీ రత్నమాంబ కాలనిర్ణయమున కీ శతకమునందాధారములు లేవు. ఆధునికురా లని సందే హించెదను. గోత్రినామములు చెప్పుకొనిన పద్య మిది.

సీ. అవనిపై మంత్రి వంశాంబుధి సోముఁడు
పెనుగోళ్ళగోత్రుండు ప్రియధనుండు
యెలమి రూప్షాన్వేట హేమభూపత్యగ్ర
తనయుండు నతుల సద్ధర్మశాలి
భవ్యుఁ డనంతభూపతి యా నకేంద్రుని
యర్ధాంగి యగు రత్నమాంబయందు
శ్రీ వెంకటేశుఁ డక్షీణకటాక్షంబుఁ
జేర్చియు శతకంబుఁ జేయుమనుచు

గీ. యాజ్ఞ నిచ్చినఁ జెప్పెను ప్రాఙ్ఞులిదియుఁ
గరుణ వెలయఁగ జూచి సత్ప్రేమముత్తోడ
లక్షణాదులు చెడిన సలక్షణముగ
తీర్పుఁ జేయుడి మదుల సందేహ ముడిగి

శతకము చివర రెండు కందార్ధములును, తిరుపతి వేంకటేశ్వర స్తోత్రమయ మగు ద్విపదయుఁ గలవు.

క. ఆడింతువు మదిలోపల
నీడలుగాఁ దోఁచునట్టి నిగమాదుల నీ
వాడవు వాటినిగూడుక
వేడుకతో నించుకైన వేంకటరమణా!

క. చుక్కల నెన్నఁగ వచ్చును
మక్కువ నీనామరూప మహిమల్ కృతజ్ఞ

లెక్కింప బ్రహ్మకైనన్
వెక్కసమై తోఁచబడును వేంకటరమణా!

క. వేడను ధనధాన్యంబులు
వేడను దీర్ఘాయు వవని వేడను కీర్తిన్
వేడను వైకుంఠాదుల
వేడెద నీ పాదసేవ వేంకటరమణా!

ఇట్లే ముద్దుపద్దెముల నీ ముద్దియ బ్రాసి తనభక్తిని వెల్లడించుకొనెను. శైలియు, గమనమున చక్కగనున్నవి.

---

# గంగనపల్లి హుసేన్‌దాసు

ఈతఁడు హుసేన్‌దాసు శతకమును వేమన్నవలె వ్రాసిన వేదాంతి. ఈతనిఁగూర్చి గ్రంథప్రకాశకు లిట్లు వ్రాసియుండిరి. "శ్రీమాన్ వుసేక సచ్చిదానంద స్వరూపుఁ॥ అఖిలవేదాంతార్థ ప్రతిపాదకంబును, నాఖిలముముక్షుజన యపేక్షితంబులైన ఈ హుశేన్ సుజనవర్య యను గీతశతకంబును ఈ గ్రంథము కడపజిల్లా పుల్లంపేటతాలూకా రాజంపేట నివాసు లగు మృదుమధురమనోహరకవీశ్వరుం డగు మహమ్మదీయవంశపయఃపారావార రాకాసుధాకరుం డైన

శ్రీరంగనపల్లి సయ్యదునబీసాహేబు సత్యవరసుపుత్రుండగు సయ్యదువుసేన్ సుజన వర్యునిచే రచియింపఁబడియె." ఈ పీఠికవాక్యముల సత్యాసత్యములు పాఠకులే క్రిందిపద్యముల వలన గ్రహింపఁగలరు. ఈతఁడు వేమన్న ననుసరించిన వేదాంతి. ఇందు నీతినైరాగ్యములు, బ్రాహ్మణనిందయుఁ గూడ నున్నవి.

గీ. బ్రిహ్మకులమని బొపల పాదములకు
పూజసేయుచునుందురు భూమిజనులు
కులము దెలియక చెడిరి యా గుణములేక
ధర్మగుణధుర్య శ్రీహుసేన్ దాసవర్య!

గీ. పప్పుకూడని విని మూర్ఖ బాపలెల్ల
పదులు నూటామడైనను పనులు విడిచి
పోవుగతి పామరుల తోటి పొందువిడుప
ధర్మగుణధుర్య శ్రీహుసేన్ దాసవర్య!

గీ. కల్లు సారాయియును దాగి కష్టపడుచు
వల్కు మఱిచుచు తమపైని వాంఛవిడిచి
కల్లలాడుచు నుందురు కఠినమతులు
ధర్మగుణధుర్య శ్రీహుసేన్ దాసవర్య!

ఇతఁడు కావ్యాదిని మహమ్మదును, అబూబీకర్ ఉమ్మరులని ఉస్మానలీయని యున్న అసహాబులను, హసన్ హుసేన్‌వీరులను, సర్వపైగంబరులను బొగడి, కాళిదాసాది కవులకు మ్రొక్కు లిడెను. 117 - 125 పద్యములలోఁ దన వంశవివరములఁ జెప్పుకొనెను.

ఈతఁడే వ్రాసిన కుమతిశతకము కూడఁ గనఁబడు చున్నది. సుమతికి బుద్ధులేల? కుమతికే చెప్పవలె నని వేంక టాద్రియకవి మఱియొక కుమతిశతకమును వ్రాసెను.

క. అక్కఱ గలిగిన వేళల
చక్కఁగ బంధువులఁ జూచి చాలగ మదిలో
మక్కువతోడ నుతించెదు
గ్రక్కున చెడు దందువలన గాదా కుమతీ॥ 1

క. ప్రియమును గలుగని కొలువును
నియమము లేనట్టి పూజ నెన్నకు మదిలో
దయకును సమమగు పదమును
నయముగఁ గానంగతరమె నవనిలో కుమతీ॥ 4

---

## మండవేముల వెంకయ్య

ఇతఁడు "నవసుగుణధామ సచ్చిదానందరామ" యను మకుటముతో గీతపద్యశతకమును రచియించెను. భక్తిజ్ఞాన ముల బోధించెను. కవి వివరము లేమియుఁ దెలియవు. కవి 19 వ శతాబ్దము వాఁడైయుండును. నీలికిఁ గొన్నిపద్య ములఁ జూపెదను.

### సచ్చిదానందరామ శతకము

గీ. పరమ మునిశాపమున నున్న బండరాతి
చెలువఁజేసిన నీ పాదములనుఁ బ్రీతి

భావమున నిల్పి దలఁచినఁ బాయు భీతి
నవనుగుణధామ సచ్చిదానందరామ! 21

గీ. సాధనచతుష్టయంబును సరగ నొంది
పరమసాధులు చేయు దీవనలఁ బొంది
మెలఁగు భక్తుఁడు ముక్తుఁ డామేలుఁ బొంది
నవనుగణధామ సచ్చిదానందరామ! 35

---

## చితావరుల సూర్యప్రకాశకవి

ఈ కవి 30,40 సం॥రముల ప్రింద నుండువాఁడు. పిఠాపురప్రభువగు శ్రీరావు గంగాధర రామారా యాస్థితుఁడు. సంస్థానపండితుఁడు. ఇతఁడుఁ శ్రీరామపాదస్తవసహితంబగు దీనచింతామణీశతకమును రచియించెను. "దీనచింతామణీ" యని మకుటము. గ్రంథము 4979 కలియుగాదికిఁ బూర్వము రచియింపఁబడినది. అనఁగా క్రీ॥ శ॥ 1879 కిఁ బూర్వము. ఇతఁడు సంస్కృతాంధ్రములయందుఁ జాల ప్రజ్ఞకలవాఁడు; భక్తుఁడు.

శా. చేయంజాలక మంచికార్యములు దుశ్చేష్టార్ధమై కృత్రిమో
పాయంబు ల్సమకూర్చ హీనుఁడు మహాప్రాగల్భ్యసంయుక్తుఁడై
ధీయుక్తుండు భవత్పదాబ్జములఁ జింతించు న్దయాసాగరా
మాయాతీత విహారధీర రఘురామా! దీనచింతామణీ!

మ. అంకలంకాత్మకులయ్యఁ గొందఱు భవద్ధ్యానంబుచేసున్న సే
వకబృందంబుల కోర్కెఁ దీర్చుటకుఁ జై స్వప్నంబున స్వచ్ఛ ర
మ్యకటాక్షంబులఁ జూచుచున్నగుచు సంభాషించె దీ వన్న న
మ్మిక వాదించెద రేమి సేయుదును రామా! దీనచింతామణీ!॥

---

## మండపాక పార్వతీశ్వరకవి

ఈతఁడు 1833లో జన్మించి 1897లో మరణించిన ప్రసిద్ధకవి. సంస్కృతాంధ్రములఁ బండితుఁడు. ఈతఁడు వ్రాసిన గ్రంథము లనేకము లున్నవి. చాటుకృతు లెనుబది వఱకుఁ గనఁబడుచున్నవి. ఆ పేరుల వివరములు అముద్రిత గ్రంథచింతామణి సంపుటము 7 సంచిక 7 పుట 310లో వివరించియున్నారు. కవి పండ్రెండవయేట నారంభించిన కంద పద్యములు మొదలు యేకప్రాసశతకములు, చిత్రకవిత్వశతకములు పెక్కులు వ్రాసెను. సమస్తదేవతల మీఁదను గలవు. మంచిధార కలవాఁడు. వీరి చరిత్రము సంపూర్ణముగ హరిహరేశ్వరశతక పీఠికగ నున్నది. ఒక్కశతకము నుండి మైలి కొక్కపద్యము వ్రాసెదను.

### శ్రీగోపాలకృష్ణ శతకము

సీ. చిత్తజాతునిఁ గన్న మత్తకాశినిబత్తి
జొత్తిలి యొకయడు గొత్తుచుండ

విత్తవతీయశోవిత్తయగా బిత్తరి
పొత్తుమై నొకపదం బొత్తుచుండ
నుత్తుంగరుచు లిగురొత్త హస్తములు క
ట్యుత్తమాంగస్థలుల్ హత్తి వెలయఁ
దత్తత్పురమర్థసంపత్తికై ప్రజలు ప్ర
పత్తిమై గేల్గవ లెత్తి మ్రొక్క

గీ. మెత్తనగు పాపరా మెత్త నొత్తిగిలఁగ
నత్తమిలి బత్తులకు నెల్ల బుత్తిముత్తు
లిత్తువఁట కొత్తయే యిట్టి వృత్తి నీకు
భక్త పాలనతృష్ణ గోపాలకృష్ణ॥

వీరు ప్రాసిన హరిహరేశ్వరశతకమున కవి స్వీయ చరిత్రము సంపూర్ణముగ ప్రాసియుండెను. వీరిది పండిత వంశము. వారందఱు వ్రాసిన కృతులపేర్లు సై చింతా మణిలోనే యున్నవి.

## మృత్యుంజయ స్తవము. (అంత్యకవిత్వము.)

క. భృత్యుల నెల్లప్పుడుఁ గృత
కృత్యులుగాఁ జేయు శివుఁడు గృపచేననుచుఁ
నిత్యము వినుచుండుటచే
మృత్యుంజయునకు నమస్కరింతుఁ దరింతున్.

క. జాత్యాశ్రీహానుగుణ
ర్మత్యాగ నిదానమైన పరిబలాజ్ఞానం
బత్యయ మొందునటులో గను
మృత్యుంజయునకు నమస్కరింతుఁ దరింతున్.

## సీతారామద్వ్యర్థి శతకము

క. శ్రీజనకసమంచితపదమై జగదానంద కందమై నీయోజన్
రాజిల్లుచున్న కవనముచేఁ జొక్కింతు నినుఁ బ్రేమ సీతారామా! 1

---

# బండరుపల్లి రామకృష్ణకవి

ఇతఁడు శ్రీషికింద్రానగరేశ్వరశతక మొండు రచియించెను. "శ్రీషికిందాద్రినగర సంస్థితమహేశ స్ఫురితగౌరీ సమేత శంకరశివేశ!" యని మకుటము. ఇతఁడు కులగోత్రము లిట్లు తెల్పుకున్నాఁడు.

సీ. వసుధ బండరుపల్లి వంశాబ్ధిచంద్రుండ హనుమనమంత్రికి నాత్మజుండ
లలితభారద్వాజ లక్షణగోత్రుండ సారిది నాపస్తంబ సూత్రజుండ
భూరి కృష్ణానదీతీరవాసుండను రామకృష్ణకవీంద్రి నామయుతుఁడ
కాళికోపాసన కారుణ్యసిద్ధుండ భవదీయపాదాబ్జ భక్త్యుతుఁడ
గీ. గాన బుధజనకారుణ్య ఘనతవలన శతక మొక్కటి నీకు నేఁజేసినాడ
శ్రీషికిందాద్ర్యిఖ్యనగర సంస్థితమహేశ స్ఫురితగౌరీసమేత శంకరశివేశ॥

పై పద్యమువలన నీతఁడాపస్తంబసూత్ర భారద్వాజ గోత్రము వాఁడనియు, హనుమన్న మంత్రి కాత్మజుఁడనియు, కృష్ణానదీతీర వాసుఁడనియు, కాళికోపాసకుఁడనియుఁ దెలుపుచున్నాఁడు. శ్రీషికిందాద్రినగర మనఁగా సికింద్రాబాదే! నైజాముమండలములోనివాడగుట నాదేశముఖ్య

నగరము నందలి మహేశుఁ డీతని కిష్టదైవము కాఁబోలు. ధవళాగరు దశరథరాయుఁ డీతని పోషకుఁడు. అతఁడు దాన రాధేయుఁ డనియు, గుణాధ్యుఁడు డనియు, బాలాజీలక్ష్మీ భాయి దంపతులకుఁ బుత్రుఁడనియు నాతని వర్ణించెను. పోషకుఁడు మహారాష్ట్రుఁడో, మార్ధ్వుఁడో తెలియదు. 99 వ పద్యములో నీతని రక్షింపుమని కవి శివునిఁ బ్రార్థించుచున్నాఁడు. ధవళాగరాన్వయుఁ డని చెప్పుచున్నాఁడు.

సీ. సకలపాతకకోటి సదనంబు బహుదుఃఖ
సముదయంబుల కెల్ల జన్మభూమి
కామాదిశత్రవ గణముల కిరు విల
నీషణత్రయముల కింపు నెలవు
బహుళాశలకుఁ బట్టు భూమి నీ సుతవిత్త
బంధురబంధ సంప్రాప్తసీమ
బహురోగపీడిత భంగ కలాపంబు
జననకర్మలకాది సదన మవని

గీ. ఇట్టి సంసార సౌఖ్యంబు లేమి ఘనత
యనుచు నినుఁ జేరు మార్గంబుఁ గనుట మేలు
శ్రీషికింద్రాఖ్యనగర సంస్థితమహేశ
స్ఫురితగౌరీసమేత శంకరశివేశ ॥

కవి దశరథరాయని యాశ్రితుఁడై బహుశః యాతని యునికి యగు షికింద్రాబాదు పోయినప్పు డాతనికోర్కెపై నీశతక మచ్చటి శివునిపైఁ జెప్పియుండవచ్చు నని తోఁచుచున్నది.

---

# దామరాజు లక్ష్మణదాసు

ఇతఁడు సీతారామశతకమును రచించెను. 'రామా!' యనియె మకుటము. ఇతఁ డాఁటవేలనియోగి. శ్రీవత్సగో త్రుఁడు. కడపటి పద్యమున నిట్లు వ్రాసినాఁడు.

క. భాసురముగ మల్కాపుర
వాసుఁడవై వెలసినావొ వసుధాస్థలిపై
సాసించి యుంటి లక్ష్మణ
దాసాధిప యిమ్ము మభయ దానము రామా!

దామరాజువా రేలూరు వైపుల నున్నారు. ఇతఁడు మల్కాపుర వాసియేమో? మచ్చునకు రెండుపద్యము లుదా హరింతును.

క. తలఁచెద ఘననిభగాత్రిము
తలఁచెద నీ నగుమొగంబు దలఁచెద గుణముల్
తలఁచెద మధురోక్తుల నే
తలఁచెద పదకంజయుగము తప్పక రామా ॥ 30

క. ముగ్గురువేల్పులలో నీ
వగ్గలమైనట్టి వేల్పు వంచను విని నీ
దగ్గరకుఁ జేరినాఁడను
యెగ్గేమియు సేయఁబోక యేలుము రామా! 46

ఈతనికాల మెప్పుడో తెలియదు.

# శృంగారకవి వేంకటరాయుఁడు

ఇతఁ డాధునికుఁడు. మాధవశతకమును రచియించెను. "మాధవా" యని మకుటము. భరద్వాజగోత్రుఁడగు "అవసరాల వేంకట్రాయునకును రమణమ్మకును" బుత్రుఁడగు సీతరామయ్య గా రీ గ్రంథమును ముద్రించెనఁట! కవి కౌండిన్యగోత్రుఁడు. ఆపస్తంబసూత్రమువాఁడు. వింజరము కాపుర స్థుఁడు. పళ్ళయ కుమారుఁడు. బ్రాహ్మణుఁడు, భక్తుఁడు, నని తెలియుచున్నది.

## మాధవ శతకము

ఉ. కూరిమితో దురాశ లను కొమ్మలు మాత్రిము గల్గినట్టి సం
సారమహీజమందు ననిశంబుఁ జరింప మరందవారి చే
కూరుచె మానసాళి కతికోమలమైన భవత్పదాబ్జము
ల్చేరి భజింప లభ్యమగు శీఘ్రముగా వనమాలి మాధవా! ॥

ఉ. గోపిక లందఱు న్గుములు గూడుక వచ్చి యశోదఁ గాంచి మీ
పాపఁడు మీఁగడ ల్వెరుగుఁ బాలును నిచ్చటఁ ద్రావి పోవ నె
ట్లోపుదుమమ్మ రానుతుల కూర్జితమా యిటువంటి చైదము
ల్కాపుర మెట్లొనర్తు మనఁగాఁ గద గట్టెను గోట మాధనా ॥

# మున్నంగి వేంకటదాసకవి

ఇతఁడు వేణుగోపాలశతకము వ్రాసెను. భక్తిరస ప్రధానము. ఆపస్తంబసూత్రుఁడు, హరితసగోత్రుఁడు, ఆర్వేల నియోగిబ్రాహ్మణుఁడు. అతిదానశీలుఁ డగు మున్నంగి సుబ్బయ పుత్రుఁడు. గ్రంథకర్త యే వ్రాసిన ప్రాఁతగ్రంథము వెలగపూడి దానయ్యగారికిఁ జిక్కినట్లు (ఆంధ్రపత్రిక 8–10–1919లో) వ్రాసియున్నారు. శైలి కొక పద్యము చూపెదను.

సీ. మించు కొమ్మించు కొంచించు నెమ్మోనితోఁ
దళుకు చెక్కులకాంతి బెళుకు తోడ
కమ్మపొజూలడాలు గ్రమ్మ నెమ్మోగముతో
కులుకుతో మురిపెంపు పలుకుతోడ
నగవుతో భ్రమియించు వగతో నొయ్యారంపు
నటనతోఁ గుమ్మరిన దిటముతోడ
కచకుచాభరణ పంకుచితసూ నడుముతో
చరణమంజీర నిస్వనముతోడ

గీ. నెదుట నిలిచిన రాధను నదుట గుబ్బ
లంటఁగదిసిన సామినా వెంటరార
శ్రీక మునికోటి పురవాస చిద్విలాస
వేణుగోపాల రుక్మిణీప్రాణలోల!

---

# తోలేటి లింగయ

ఈతఁడు పంచాక్షరీగాణాపత్యమంత్రోపదేశము నొందిన సాత్వికానందవేది నని చెప్పుకొనెను. తోలేటి లింగయామాత్య విరచిత మని వ్రాసికొనెను. తోలేటి పట్టణ కేశవస్వామికిఁ గృతి. • విరహిణీశతకములలోఁ జేరినది. కవిత చక్కగ నున్నది. కవి బుద్ధిమంతుఁడే! ఈస్టిం డియాకంపెనీకిఁ దరువాతవాఁడు. అధునికుఁడే! ఈతని వివరము లింతకంఁటఁ దెలియలేదు.

## తోలేటికేశవ శతకము

సీ. నాసాగ్రమౌక్తికాభాసమైత్రీభూత
హాసదీప్తముఖాబ్జ మమరువాని
గళకాస్తుభ పరిభామిళితాంగముల మించి
యత్యున్న తాంశంబు లమరువాని
బర్హిపించపరిభా భాస్వత్పితాంబర
కమనీయ కటిదేశ మమరువాని
అలవేణునాదానుగుణనూపురనినాద
సమకేళికానృత్య మమరువాని

గీ. దివ్యమంగళవిగ్రహ నర్తకుంజ
కలితవక్షస్థలేందిర గల్గువాని
వనిత తోలేటిపట్టణ వాసుఁడైన
కేశవస్వామిఁ దెవె రాకేందువదన॥

# ముగ్గిసెట్టి పులియప్ప రేడు

ఇతఁడు వీరశైవుఁడు. వీరన్న పౌత్రుఁడు; రామన్న శెట్టి రాచమదేవులకుఁ బుత్రుఁడు; త్రిపురాంతకునికిఁ దమ్ముఁడు. కల్లూరి చిక్కయదేవర పుత్రుఁడగు నలపూరి దేవరారాధ్యుని మనుమఁడగు శరభయ్యదేవరకు, కవి శిష్యుఁడు. 100 సీసపద్యముల శతకము రచియించెను. శివ భక్తి, విష్ణుదూషణము, శివభక్తుల స్తుతులును గలవు. వేదాంతము లేకపోలేదు. ఇతఁడు చాలకీర్తనలు, శైవచరిత్రము, 50 సం॥ రములు నిండకుండ నీ శతకము, కేదార వ్రతకథ మొదలగు గ్రంథములు రచించితి నని చెప్పుకొని నాఁడు. (98 పద్యము)

## మల్లెలరామలింగ శతకము

సీ. ఇల్లాలు గుణవతియైన యింటికి కీర్తి
ఘటియించు దిశలు ప్రకాశముగను
ప్రబలు సౌభాగ్యంబు పాలు పొంగిన రీతి
సిరివచ్చి వాకిటఁ జేరియుండు
సకలగుణసంపదల్ సరవితోడుత నొప్ప
మదికి సంతోషంబు వదలకుండు
పాడిపంట లభీష్ట ఫలితంబు నేవేళ
సకలకార్యంబులు సఫలమాను

గీ॥ మన్నఁ బట్టిన బంగారమై రహించు
కులము లేటికి వనితల గుణము కులము

భక్తజనసంగ భక్తులప్రాణలింగ
రక్తియలరంగ మల్లెలరాములింగ! 97

ఈ పద్యము నందలి కవిభావము చక్కగ నున్నది. కులము లేని జంగమ మత్ప్రియుఁడు నిశ్చయమైన సత్యము నొకదానిని వెల్లడింపఁ గలిగెను.

---

## రంగయ

---

ఇతఁడు వసుదేవనందనశతకమును వ్రాసెను, ఈ కవి 107 వ పద్యములో బంధకవిత్వమున "శ్రీశ-రంగయ శుభ కవితా యను రెండుద్ధారకము లున్నవి" అని ముద్రాపకులు చూపియున్నారు. కవి పేరు చెప్పుకొనెను. మన్నవ లక్ష్మణార్యుఁ డను విద్వాంసుని వద్ద శిష్యుఁడ ననియు, "గదాగ్రజ సుబ్బమ యాదినార్ల్లకున" పుత్రుఁడ ననియు, రంగయ ననియుఁ గవి 104 వ పద్యమున వ్రాసికొనెను. "శ్రీధర భూమి వేంకటగిరి న్మదిరంజిలఁ బాఁతకోట నారాధితుఁ డౌచు శ్రీవరదరా జనిపేరు వహించియున్న నా నాథుఁడ" వని భగవంతునిఁ బ్రార్థించెను. (9) ఆదికవిస్తుతిలోఁ బోతన కడపటి వాఁడు! ఇతర వివరములు తెలియవు.

## వసుదేవనందన శతకము

ఉ. రాజనిభాననా విహగరాజతురంగ దయాంతరంగ గో
రాజనిషేవమాళి సురరాజసరోరుహమిత్ర భీష్మ రా
ట్రాజరుతాహరీ యసురరాజభయంకర భక్తిశంకరా
రాజసహోదరీహృదయరంజన శ్రీవసుదేవనందనా! 17

ఉ ఇంద్రుని రాజ్యలక్ష్మిఁ గొని యేగిన దానవుఁ జేరి గుజ్జుఁవై
మందశుభోక్తలం ద్రిపద మండలి దానముఁ బొంది యంత నై
సాంద్రత నిండి యా బలి రసాతలికిన్ బడఁ ద్రొక్కి రాజ్య మా
యింద్రున కిచ్చినట్టి జగధీశ హరీ వసుదేవనందనా! 16

ఉ. కొండిక నాఁడు గోపకులఁ గూడి వనంబుల నాల మేఁపుచున్
గండని గాళియోరగుని గండరఁగాండము నందు దూక నీ
దుండగ మవ్యకున్ దెలిపి తోడ్కొనిరా ఫణిఁ ద్రోలి యంతఁ గ
న్బండువుగాఁ గనంబడవె భవ్యగుణా వసుదేవనందనా॥ 2

---

# దేవరింటి సోమిరెడ్డి

ఈతఁడు సుంకిరెడ్డి కొడుకు. ఆకుమళ్ళపురము నందలి చెన్న కేశవునిపై నీ శతకము వ్రాసెను. నీతి వైరాగ్యములఁ జెప్పెను. వ్రాతికటువులని నాగరకులు నిందించు పద్యములు లేకపోలేదు.

## చెన్న కేశవ శతకము

సీ. స్వర్ణంబు లొకటియే సొమ్ములు వేర్వేఱు(?)
యాలరూపులు వేఱు పాలు నొకటె
మృత్తిక యొకటియే మృదాభండములు వేఱు
దేహంబులును వేఱు దేహి యొకటె
పరగఁదత్త్వ మొకటె, పటములు వేర్వేఱు
గురువులు వేర్వేఱు గుఱుతు నొకటె
శాస్త్రంబు లొకటియే శాస్త్రార్థములు వేఱు
పలుకులు వేర్వేఱు భావ మొకటె

ఆ|| భువనములును వేఱు భువనజలోచన
పరగఁ గర్త వీవె పరులు వేఱు
ధరణి యాకుమళ్ళపురమున వెలసిన
చెన్న కేశవార్య సార్వభౌమ||

భాషాదోషములు పెక్కు లున్నవి. ఇంకను గొన్ని దిద్దినప్పు డీ రూపము వచ్చినది. కొన్ని లోపములు ముద్రా పకులవి. కవి కర్నూలు మండలములోని కోవెలకుంట్ల తాలూకా ఆకుమళ్ళగ్రామమువా డని ముద్రాపకులు ముద్రించిరి. కవి యాధునికుఁడు.

# పుద్దాల గురుస్వామి

ఇతఁడు వ్రాసిన నరసింహశతకము, లక్ష్మీనరసింహ తారావళియు నాకుఁ జిక్కినవి. ఇతఁడు గౌతమగోత్రజుఁడ నని మాత్రము శతకాంతమునఁ జెప్పుకొనెను. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## నరసింహ శతకము

క. రామ విశాలపరాక్రమ
భీమసురారి జయకామ భీకరపాప
స్తోమవిరామ శుభాకర
నామ దయాకరుణసీమ నరసింహహరీ!.

క. మున్నుం దమ చరితంబుల
నెన్నంగాఁ జాలుకా మునీశ్వరవర కో
ట్లున్నా రో సర్వేశా
నన్నుం దవదాసుఁ జేయ నరసింహహరీ! 21

---

# తిమ్మరాజు పేరకవి

ఈ కవి సచ్చిదానంద స్వరూపుఁడు. ఇతఁడు బడ గలనాటి కన్నడి కులుండు. పాపయ్య పుత్రుఁడు. మాద్దల్య

గోత్ర, అశ్వలాయనసూత్రుఁడు. క్రీ॥ శ॥ 1892 లో నీతని శతకము ముద్రిణ మందెను. ఈతఁడు శ్రీరఘురామశతక మును, ఆత్మారామశతకమును వ్రాసెను. రెండు శతకము లును వేఱు వేఱు కవులు వ్రాసినవేమో సందియము కలుగు చున్నది. రెండుశతకములనుండియుఁ గొన్ని పద్యములు వ్రాలికిఁ బూపుచున్నాను.

## శ్రీరఘురామ శతకము

సీ. మధుఘృతశర్కర మాధుర్యముల కంటె
రామనామము సుధారసము తీపు
దధిచూతజంబీర ద్రాక్షాఫలముకంటె
రామనామము సుధారసము తీపు
గుడమిశ్రిమాపూప గోక్షీరములకంటె
రామనామము సుధారసము తీపు
పనసరంభకపిత్థ ఫలరసంబులకంటె
రామనామము సుధారసము తీపు

అన్ని మాధుర్యములకంటె నధికతీపు
రామనామంబు భువిలోన రామచంద్ర
రామనామంబుతో సాటి రాదు సిద్ధి
రామ రఘురామ శ్రీరామ రామరామ! 13

సీ. రామచంద్రుని వంటి రాజు గల్గితె గదా
పవనతనయుని వంటి భటుఁడు గలఁడు
వారసింహుని వంటి గాధుఁడుంటే గదా
దానవసుతవంటి దాను గలఁడు

నారాయణుని వంటి పూర్ణుఁడుంటే గదా
వైనతేయునివంటి వాడు గలఁడు
దశరథాత్మజు వంటి యసముఁడుంటే గదా
యల విభీషణువంటి యాప్తుగలఁడు
రాజనాథత్వ పూర్ణత్వ యశము లెల్ల
నీకు తగుఁగాక నితరుల కగునె యవ్వా
మిమ్మ్మ నిరయవసౌఖ్యంబు లిష్టముగను
రామ రఘురామ శ్రీరామ రామరామ ॥

## ఆత్మారామ శతకము

క. జంట దరంగి యలంగెడి
కంటి నలుసుకన్న దేవకర్తలు గలరా
మింటికి మంటికి నొకపై
యంటియు నంటకయె వెలుఁగు నాత్మారామా! ॥

క. జననం బందిన యప్పుడె
ఘనకర్మంబులకుఁ జొరును గావున మఱిలన్
జననంబులేని నిరవయ
మును నొందిన వాఁడె సుఖుఁడు నాత్మారామా! ॥

---

# పసుపులేటి వేంకటదాసు

ఇతఁడు చంబకూరిపురిహరిశతకమును వ్రాసెను. కవి వివరము లేమియుఁ దెలియవు. 105 పద్యము లున్నవి.

క. హారంబుని భారతినిన్ పేరిమిగల శకుని మేటి పెద్దనకవినిన్
సారెకు వాక్కుద్ధికినై కోరెద లక్ష్మీశ చంబకూరిపురీశ! 14

క. పరనిం దాత్మస్తుతిరతి పరధన పరదారగమన పరులగు వా రే
దురితంబున కేగుదురో గురుతుగ లక్ష్మీశ చంబకూరిపురీశా! 39

---

## గురురాజకవి

ఈ కవి శేషధర్మములు వ్రాసి బళ్ళారిమండలము నందలి జొహరాపురాధిపతి యగు సంజీవరెడ్డిగారి కంకితము చేసినట్లును. కవి నలువది యేఁబది సంవత్సరముల క్రిత మువాఁ డనియుఁ, గవులచరిత్రమునం దున్నది. ఈ కవి పద్మావతీపరిణయము నాటకము, రుక్మిణీపరిణయము (పద్య గద్యకృతి), రాఘవేంద్రాష్టకము, అనిరుద్ధచరిత్రము (నాట కము), భర్తృహరి శతకములను వ్రాసి కర్ణాటకృతులఁ గూడ వ్రాసెనట! ఈతని భర్తృహరి తెలిఁగింపు నాకుఁ జిక్కినందున నైలికిఁ బద్యము లీయలేకపోతిని. కవి క్రీ॥ శ॥ 1850 ప్రాంతములవాఁడు.

---

# తటవర్తి వేంకటమంత్రి

తటవర్తివారు తణుకుతాలూకా మల్లేశ్వర గ్రామ ప్రాంతములఁ జాలప్రసిద్ధి గలవాఁడు. వీరిలోఁ జాలమంది తెలుఁగునఁ బ్రసిద్ధపండితు లుండిరి. తెలుఁగు భారతమును వీరిలోఁ గొందఱు పఠనముచేసి సంపూర్ణముగఁ బుస్తకసహాయము లేకుండఁ జదువఁగలిగెడివారు. అందులకై వీరికి బొబ్బిలి, పిఠాపు రాస్థానములలో భూములు వార్షికములు నొసంగిరి.

ఈ వంశములోనివాఁడైన తటవర్తి వేంకటమంత్రి యే యూరివాఁడో యే కాలమువాఁడో తెలియదు. ఇతఁడు రమామనోహరశతకము వ్రాసెను. విష్ణుస్తవాత్మక మైనది. వియ్యమ కృష్ణమంత్రుల పుత్రుఁడు. క్రీ॥ శ॥ 1850 ప్రాంతమువాఁడు కావచ్చును.

## రమామనోహర శతకము

ఉ. శ్రీరఘువంశ సంభవ సుసేవక సన్మునిపుంగవ ప్రభా
ధీరమనోవికాస కరధీబల రావణసంహారక్రియా
కార దిశాంతశాత్రివనికాయ భుజంగవిరాజ రాత్రిసం
చార సరోజసోమసురసారసహంస రమామనోహరా॥

ఈతని పెంపుడుకొడు కగు కొండయ రామశతకము వ్రాసెను.

---

# తటవర్తి కొండయ

ఈతఁడు పై వేంకటమంత్రి దత్తపుత్రుఁడు. వీరిది కౌండిన్యసగోత్రము ఇతఁడు రామశతకము, మల్లేశ్వరశతకమును వ్రాసెను. రామశతకమునందు రామాయణకథ కలదు. మల్లేశ్వరస్వామి రామచంద్రపురముతాలూకా మనగపల్లిగ్రామమున నుండెఁగాఁబోలు. రెండు శతకములనుండి రెండుపద్యములఁ జూపెదను. కవి యేఁబదిసంవత్సరముల క్రితమువాఁడై యుండవచ్చును. (క్రీ॥ శ॥ 1870.)

## (1) రామ శతకము.

క. కుశికాన్వయుఁడగు ముని మిము
గుశలముఁబొందింపఁ దలఁచి కోరిక లొప్పన్
దశరథునకు మీ మహిమలు
విశదముగాఁ దెలిపి మిమ్ము వేడెను రామా!

## (2) మల్లేశ్వర శతకము

సీ. శ్రీగణాధ్యక్షునిఁ జిత్తంబులో నిల్పి
భారతీదేవికిఁ బ్రీణుతిఁ జేసి
శ్రీమహావిష్ణుని సేవించి మదిలోన
పద్మాసనస్థుని భక్తిఁ దలఁచి
వరమహాలక్ష్మికి వందనం బొనరించి
నగరాజకన్యకు నతు లొనర్చి
సురముని వరులను సరవితోఁ బూజించి
యిష్టదైవతముల నెలమిఁ గొల్చి

కాళిదాసాది కవులకుఁ గరము మొగిచి
సీసశతకంబుఁ జేసెదఁ జిత్తగింపు
పండితోల్లాస మస్కరపల్లివాస!
భవభయవినాశ! మల్లేశ! పార్వతీశ!

---

# కామేశ్వరకవి

ఈ కవి బ్రాహ్మణుఁడు; కాశ్యపగోత్రుఁడు. శ్రీరామ ప్రభుశతకమును రచియించెను. కవి వివరములు కాని కాలము కాని తెలియదు. ఇది సంపూర్ణముగ ధూర్జటి కాళహస్తీశ్వరశతకమును విష్ణుపగముగ మార్చిన శతకము. అందలి భావములు, ఎత్తుగడలు, పదములు, వాక్యములు నిం దనేకము చేరినవి.

## రామప్రభు శతకము

శా. శ్రీమత్తారకనామ రామ జయలక్ష్మీధామ నీలాంబుద
శ్యామ వైరివిరామ రూపలలితాశ్యామావళీకామ సం
గ్రామోద్దామ రచింతు వృత్తశతకగ్రంథంబు నీపేర ని
ష్కామాసక్తిని సావధానమతి నాకర్ణింపు రామప్రభో॥ 1

శా. ఏనాఁ డాప్తుడు పక్షిరాజు కవిరా జేనాఁటి చుట్టంబు లం
కానాథానుజుఁ డెన్నినాళ్ళ హితుఁ డా కంఠీరవాఖ్యాత్మజుం
డే నాఁడాత్మ కిరాత నేఁ డవనిలో నేనాఁటి చుట్టంబయా
నేనే యన్యుఁడ నైతినా పరసతీనిష్కామ రామప్రభో॥ 13

---

## తోట వెంకటనృసింహకవి

ఈ కవి కుల్లూరువాసి. తోట నరసింహ ఎఱుకలాం బల పుత్రుఁడు. చిననాగయదాసు మందిరమున నీ రాముఁడు వెలసెనఁట. ఇది శుక్లనామసంవత్సర మార్గశిరబహుళ బుధ వారము వ్రాసితి నని కవి గద్యలోఁ జెప్పెను. ఇందు నీతి, పిండోత్పత్తి, సంసారపరిభ్రమణము, మహాభూతోత్పత్తి మొదలగు విషయములఁ జర్చించెను. పాటవలెఁ జాలమంది యీ శతకము చదువుచుందురు. ఇట్టిదే నారాయణశతక మొండున్నది.

### రామరామ శతకము

పా. జీవుఁడే యీశ్వరుండు - తలపోయ జీవుఁడే పరమాత్మయు
జీవుఁడను భ్రాంతివిడువ - యఖిలంబు జీవుఁడౌ రామరామ. 13
ఈ ముటికి గర్భమిపుడా - దాఁటినను నిఁక కర్మముల జేయను
సామి కడతేర్చు మనుచు - సుజ్ఞాని వలె వేడు రామరామ॥ 32

---

## తోట రాజేంద్రకవి

ఇతఁడు పరమరామశతశము "వరసుధాధామ సద్గురు పరమ రామ" యను మకుటనుతో పరమరామశతకమును,

"చిత్కళాసాంద్రశ్రీతోట శ్రీగజేంద్ర" యను గజేంద్ర శతకమును, కొన్నివెలపాటలు, వేదాంతకీర్తనలు వ్రాసెను. ఇది బ్రహ్మవిద్య, ఇది తత్వవారాశి, ఇది బ్రహ్మసాయుజ్యము, అను శీర్షికలక్రింద విభజించి వేదాంత బోధకముగ వ్రాసెను. ఈతోటవా రీ శతకములు చాల వ్రాసియుందురు.

"ఆపద్దేశంబున * *
కుండిన దేశంబుండు నందు పురుషోత్తపట్నంబు। పొలుపొందు శ్రీతోట రాజేంద్ర! డను వాఁడ నీ కరుణనుండువాఁడ."

ఈ కుండినసీమ గుంటూరుమండల మని కొందఱనుచున్నారు. శైలికొకపద్యము.

హస్తగతమైన బ్రహ్మంబు నాశ్రయింప
లేక భ్రమపడు మనుజు లెందైన మంత్ర
తంత్రములయందుఁ బడుదురు ధరణిలోఁద
చిత్కళాసాంద్ర శ్రీతోట శ్రీగజేంద్ర॥

---

## కొర్లానపురి బుచ్చి రామయ్య

ఇతఁడు నృసింహశతకమును రచించెను. వివరము లేమియుఁ దెలియవు.

### నృసింహ శతకము

వాసిగ ద్రౌపది మానము
భాసురగతి గాచినట్టి బల శ్రీకృష్ణా

దోసిలి యొగ్గియు వేడిన
కాసింతయు మనసు కరిగి కావు నృసింహా॥ 53

---

## కద్రకవి

ఈ కవిపేరు కద్రుఁడో, అంకేంద్రుఁడో తెలియుట లేదు. రెండుప్రతులలోను సందిగ్ధముగ నున్నది. "దాగోజగన్నాయకా" యను మకుటముతోనొక జగన్నాయకశతకము ప్రాసెను. కవి సింహాద్రినందనుఁడు. వివరము లేమియుఁ దెలియవు.

### జగన్నాయక శతకము

మ. ఘనత న్నీశుభనామకీర్తన లపేక్షుంజేయు మీ భృత్యుఁడున్
అనఘుండౌ మహనీయుఁ డన్న బెగరార్యస్తోత్ర పాత్రుండు స
జ్జనమాన్యుండు నృసింహసేవకుఁడు సౌజన్యుండు సింహాద్రి నం
*దనుడన్ కద్రకవీంద్రనామకుఁడ నే దాగోజగన్నాయకా! 110

మ. మత్తేభంబులు హృద్యపద్యమని సంభావింప శార్దూలముల్
మత్తేభంబులు నేటి వృత్తములు ప్రేమన్ జేసితిన్ నూఱుమీ
చిత్తంబింక భవత్కటాక్షమున రక్షింపం గృపంజూడుమీ
దత్తాత్రేయమునీ స్వరూప హరి చా ల్దాగో జగన్నాయకా.

---

*"నందనుఁ డం కేంద్రకవీంద్ర నామకుఁడనే దాగో జగన్నాయకా" అని పాఠాంతరము

# అళ్వానుకవి

ఇతఁడు తిండుక వంశజుఁడు. వైష్ణవుఁడు. వానగిరి (వానమామలై) యందలి తేవనాథముని కవికి గురువు. ఇతఁడు కారిజాత్మపురి వేంకటాఖ్యుని పుత్రుఁడు. ఈ యూరు తిరున్నల్వేలి మండలములోని యాళ్వారు తిరునగరి కావచ్చు నని కొంద అనుచున్నారు. భూతపురాధిపుని యాజ్ఞానుసార మిది వ్రాసెనఁట. స్వప్నములో రంగఁడు తిరుమంత్రోప దేశము చేసి కృతిపతియగు నృహరిభార్యతో మాఱువేష మున వచ్చి కవితోఁ జుట్టరికము కలుపుకొనెనఁట! భగవం తుఁ డీతని యతిథిగాఁ జిరకాలముండె నని వ్రాసికొనెను. మైలికి "శ్వేతకుభృన్మృ కేసరిశతకము" నుండి కొన్ని పద్య ములఁ జూపెదను.

## శ్వేతకుభృన్మృ కేసరి శతకము

శ్రీకరచంద్రనేత్ర మునిచిత్తసరోజ విహారపాత్ర ప్రా
భాకరచందనేత్రి సజలాంబుదసన్నిభగాత్ర నిర్జితా
ఘాకరచందనేత్రి విభుదావనిచైత్రి రమాకళత్రి శో
భాకరచందనేత్రి నిరతార్చిత శ్వేతకుభృన్మృ కేసరీ.

చల్లని చూపు చందురునిసాటగు మోము విశాలవక్షమున్
దెల్లనిజన్నిదంబు లతి దీర్ఘసుబాహువు లూర్ధ్వపుండ్రముల్
సల్లలితాంశుకంబు శిఖిచారుత్రిదండము పాదకాంతి రం
జిల్ల యతీంద్రులన్వినుతిజేసెద శ్వేతకుభృన్మృ కేసరీ.

———

# విస్సాప్రెగడ సూరకవి

ఈతఁ డార్వేలనియోగి. వేంకటయ, చుక్కాంబల పుత్రుఁడు. ఈతఁడు లక్ష్మీనారాయణశతకము వ్రాసెను. రామచ్చాయభాషకుఁ బద్యము కల్పించిన కామరా జీవంశ మునాఁడే! నాగుపల్లి పురవాసుఁ డగు దేవుని స్తుతించెను. అమలాపురప్రాంతముల నున్న వానపల్లెలో నీ వంశము వారున్నారు. కవి గోవిందదేశికేంద్రుని శిష్యుఁడు. వివరములు తెలియవు.

## లక్ష్మీనారాయణ శతకము

జ్ఞానిస్తుతిఁ జెందు విస్సప్రెగడ స్ఫారాన్వయంబందు తే
జో నిత్యత్వముగల్గు వేంకటయకుం జుక్కాంబకున్ సూతినా
ధ్యా నేసూరకవిఁ మిముంబొగడినాఁడఁ మమ్మ రక్షించు ల
క్ష్మీనారాయణ మీ పదాబ్జములు నా చిత్తంబులోఁ గొల్చెదన్.

---

# వక్కలంక పంతయమంత్రి

---

ఈ కవి వివరములు తెలియవు. వక్కలంకవారు నియోగి బ్రాహ్మణులలో నున్నారు. ఇతఁడు రమ్యగుణ

సాంద్ర! దశరథరామచంద్ర! అను మకుటముతో శతక మును రచించెను. శైలికి ఒక్క పద్యము.

దశరథరామచంద్ర శతకము

సీ. శ్రీజానకీచిత్త సీమాంతరవిహార నీరజాతాయత నేత్రసార
సారసాప్తపవిత్ర సత్కలాధార నిస్సార సంసార విదూరధీర
ధీరదైతేయసంహార మాణిక్యకేయూరభూషిత చిదాకారవీర
వీరాధివీర సన్నీరదాకారశరీరపూర్ణప్రభా పూరహార

గీ. హీరకర్పూరతార పటీరహార
తారకానిభకీర్తి విస్తారశూర
పోషిత మునీంద్ర రఘుకులాంభోధిచంద్ర
రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర॥

---

## పోలిపెద్ది వేంకట్రాయకవి

ఇతఁడు "వశమె శ్రీరామరామ లావణ్యసీమ" యను మకుటముతో లావణ్యశతకమను నొక శృంగారశతకమును వ్రాసియున్నాఁడు. "అఖండలక్ష్మీపరిసన్నుఁడైన మాకరాజు వేంకటపెరుమాళ్ళ జను సరసుఁ డొక నాఁడు కొలువుండి "పురుషవిరహము శ్రీహరిస్మరణశృంగారనామముగ చమత్కృతి శతకం బొనర్పు" మన దీనిని దాను వ్రాసెనఁట!

ఇది సీసశతకము. కవి గాని కృతిప్రేరేపకుఁడు గాని యే కాలమువాఁకో తెలియదు. శృంగారవర్ణన లధికముగ నున్నవి.

సీ. కాలమృత్యువునైన కడకుఁ దోర్కియుఁగవచ్చు
పురవైరితోనైనఁ బోరవచ్చు
గరళంబు మెక్కి నిగ్రహశక్తిఁ గనవచ్చు
నలదవానలము చే నంటవచ్చు
మినుకాడు తాఁచును విసరి త్రాళ్ళిడవచ్చు
కాలాంతకుని యాజి గడుపవచ్చు
తనువు గోయగ మదిఁ దాళి యుండగవచ్చు
పైమాట లొకలక్ష పలుకవచ్చు

గీ. నబ్జభవునకునైన నయ్యాఁడువారి
వలపుఁ గొలిపెడి బెళుకుచూపు లను వేడి
తూఁపులకు నాని చిత్తంబుతో సహింప
వశమె శ్రీరామరామ లావణ్యసీమ ॥

సీ. మన సెఱుంగఁగ రాదు మాటనిల్కడ లేదు
వావివర్తన నహి వలపు సున్న
కనువిచ్చి చూడరు చనవిచ్చి కూడరు
సేస్తంబు పూజ్యంబు నెనరు నాస్తి
మర్యాద లెంచరు మన్ననఁ గాంచరు
గుణము చక్కనయుఁ గలుగుటయుఁ గల్ల
కపటంబు మానరు కడువేడ్కఁ బూనరు
సత్యమాతలఁ వెట్టు జాలి మట్టు

గీ. సాహసము మెండు మనమునఁ జలము నిండు
అంగిట విసంబు నాలుకయందు దియ్య
దనముగదె చేడియల మంచితనము నమ్మ
వశమె శ్రీరామరామ లావణ్యసీమ ॥

ఈతఁడే వేణుగోపాలశతక మను నిందాగర్భమైన ప్రసిద్ధశతకము వ్రాసినవాఁడని కొందఱు చెంగల్పట్టుమండలమునఁ జెప్పగా వింటిని. సత్యమనుటకు సాక్ష్యము లేదు.

---

## టంగుటూరి సుబ్బకవి

ఇతఁ డింతిముక్కుల కోదండరాముని పైఁ గోదండరామశతకము వ్రాసెను. ఆర్వేలనియోగి, నరసింహకవి పౌత్రుఁడు. కొండమంత్రి పుత్రుఁడు. ఎప్పటివాఁడో తెలియదు. వ్రాలికిఁ గొన్నిపద్యములు.

### కోదండరామ శతకము

క. ఘోరతరాకారంబుల
మారీచ సుబాహు లనెడు మనుజాశులు బ
ల్వీరతరాఁ గూల్చిన రఘు
వీరా కోదండరామ వినుతవిరామా॥ 19

క. పరగున భరతుఁ డయోధ్యా
పురవరమున కరిగి కైకబూనిన కార్యం
బెటిఁగెనుగద! సురనుతపద
సరసిజ కోదండరామ సంగరభీమా॥ 42

క. శరభంగు నాశ్రమంబున
కరుదెంచిన నా మునీంద్రుఁ డతిముదమున మీ

చరణంబులుఁ బూజింపఁడె
వరదా కోదండరామ వరశుభనామ॥ 60

---

## తాండవ కృష్ణదాసు

ఈతఁడే "ఆసూరి రామానుజులు." వేంకటకృష్ణ భట్టరు శిష్యుఁడు. శతకాదిని వైష్ణవగురువుల స్తుతించెను. శ్రీరంగరంగేశ్వర శతకమును రచించెను. నాలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

### శ్రీరంగరంగేశ్వర శతకము

మ. ననుఁ గన్నయ్యవు నీవు నన్ను మనుపన్ న్యాయంబుఁ గాదంటె యె
వ్వని పాలౌదును తండ్రి కాదనిన నమ్మం జేరఁగావచ్చు గా
వున నావ ల్లపరాధమే మిపుడు నీవున్ దక్కినన్ ననుఁ గాం
చిన మా తల్లగు లక్ష్మిపాల్పడియెదన్ శ్రీరంగ రంగేశ్వరా॥ 12

శా. జ్ఞానాగణ్యగురూపదేశ నయ సంకల్పంబునన్ గాక యు
జ్ఞానాచారులఁ జేర ముక్తిఁగలదే గౌరవ్యతన్ స్వాతి మేల్
వానంగాక మఱెన్ని మేఘములు నైవర్షించినన్ ఋక్తులన్
శ్రీనవ్యామల మూక్తికంబు లగునే శ్రీరంగ రంగేశ్వరా॥ 31

మ. అనురాగంబున కన్నపట్టియని నెయ్యం బారఁగా సింధునం
దన యడ్డాల నమర్చి లాలనల చేతన్ స్తన్యపానామృతం
బున సంతృప్తినిఁజేయు నెన్నఁటికి సొంపున్ నీవు నన్ఁబ్రోవుఁ గాం
చిన పుత్రుం డని యెత్తి పెంచు నెపుడో శ్రీరంగరంగేశ్వరా॥ 38

---

# ముడుంబై వేంకటరామనృసింహాచారి

కవి వివరము లేమియుఁ దెలియవు. 'శ్రీవైష్ణవుఁడని యూహింపవచ్చును. రంగేశ్వరకృష్ణశతకము వ్రాసెను. రుక్మిణీకల్యాణ కథాత్మక మగు నీశతకము మనోహరముగ నున్నది. శ్రీకూర్మమునకు దగ్గరనున్న వంశధారతీర మందలి యచ్యుతపురి వాసుఁడు.

## రంగేశకృష్ణ శతకము

సీ. నెరివిరిసరులు నీ కురులుబట్టెనుగద
మణికిరీటమున నీ మస్తకంబు
తాకట్టుబడియెగద రతనంపుంబాహు
పురులు నీ జిగి బాహువులను వట్టె
గద నీ వెడదరొమ్ము కమలామహాదేవి
యాక్రమించెనుగద యవనిధరము
సుధ వేగఁ దెమ్మని సురలు నీ వీఁపున
మోపిరిగద యెంత మోసపోతి

గీ. వకట! యిటువంటి నిన్ను భేదాంతములు స్వ
తంత్రిడ వటంచు బలికినఁ దారిజూడ
నర్థభేదము గనఁబడు నయ్య మాకు
వీతభవతృష్ణ రంగేశ వేషకృష్ణ॥

సీ. బంగరు మెఱుఁగు దువ్వలుసతోఁ బిక్కల
దాక జీరాడు నిద్దాహారంగు
జేతులతోఁ గెంపు వాతెర తెలిగప్ప
చిరినవ్వుతో దొర చెలి చెలువము

డిగిచి కొన్నట్టి నెమ్మొగముతో నీలంపు
దిమ్మల నిరుగ్రేవ దిద్దినట్లు
వెదరు వెడఁదరొమ్ముతో నవలామూక
బొడువ మరుం దొర వెడలిచిన గ

గీ. టూరి జిలుగు మిటారపు టూరుతోడఁ
గన్నులను గట్టి యావెన్క గానరాక
నింతి నలయింప నీచిత్త మెట్టులోర్చె
వీతభవతృష్ణ రంగేశ వేష కృష్ణ॥ 24

సీ. అరయుఁడీ మనవిప్రుఁ డచటి కేగెనో లేక
యన్నకు జడిసి తా నాగెనేమొ
జనినను ప్రాణేశు సమయమయ్యెనో లేక
నరుగ నసందర్భమాయె నేమొ
వెతలెల్ల టునిపైని విడువనొనో లేక
పగవారి కోరికల్ పండు నేమొ
దైవ మింకైనను దయజూచునో లేక
దయమాలి వేఱుగా దలచుఁ నేమొ

గీ. ఏగి జాగాయె విప్రుఁ డదేలరాఁడు
వేఱుగాఁ దోఁచుచున్నది వెలఁదులార
యనుచు చెలి సందియముఁ జెందు మనమునందు
వీతభవకృష్ణ రంగేశ వేషకృష్ణ॥ 47

---

## పరశురామ నరసింహదాసు

ఇతఁడు భద్రాద్రిరామశతకమును 101 పద్యములలో వ్రాసి శతకాంతమునఁ దన్ను గూర్చి వ్రాసికొనెను.

ఈతఁ డేకాలమువాఁడో, యెచ్చటివాఁడో వివర ములు తెలియవు. కోటీశ్వర సుబ్బమాంబల పుత్రుఁ డనియు, కంభాలూరి యప్పగురుని శిష్యుఁ డనియు మాత్రము తెలియు చున్నది. శైలికిఁ గొన్ని పద్యముల మాత్రము చూపు చున్నాను. ఇందు హరయోగానుసారము వేదాంతవివరము లే కనఁబడుచున్నవి.

## భద్రాద్రిరామ శతకము

సీ. శ్రీజానకీరామ సేవకసుత్రామ
రఘుకులాంబుధిసోమ యఘవిరామ
పతితపావననామ భవ్యపరంధామ
కరుణాలలామ సంగ్రామభీమ
వారివాహశ్యామ వరతులసీదామ
యమితవిక్రమ త్రిలోకాభిరామ
విజితభార్గవరామ వినుతమౌనిస్తోమ
సంపూర్ణకామ సత్సౌఖ్యధామ
భక్తమందార నగధీర భయవిదూర
దనుజసంహార విమల వేదాంతసార
రమ్యగుణధామ భద్రాద్రిరామ, సత్య
కామ కరుణాలలామ లోకాభిరామ.

---

# సందడి నాగదాసు

ఇతఁడు (1) శ్రీలక్ష్మీనారాయణశతకము (2) శ్రీపతి శతకమును వ్రాసెను. ఈ కవి శాలివాహనశకవర్షంబులు "ఋతునభదిగ్గజరూపసంఖ్య"ను వ్రాసినట్లు శతకాంతమునఁ జెప్పుకొనియెను. క్రీ॥ శ॥ 1884 కావలెను. తారణ మార్గ శీర్ష శుద్ధతదియకు ముగించెను. ఇతని చిన్నతనమున భాగవతశ్రవణ మొనరించెను. మంత్రార్థములు వేంకట రామగురుఁడు చెప్పెను. యోగవిద్య వేంకయగురువు చెప్పెను. శ్రీపతి శతకము శా॥శ॥ 1869లో ముగించెను. (శకాబ్దములు నిధిఖద్విపాబ్జ సంఖ్యోరుబలంబున.)

వైలికిఁ గొన్ని పద్యములు.

## శ్రీపతి శతకము

ఉ. ఎప్పుడు స్వాపికాశమున నిద్దర నాత్మ వెలుంగుచుండఁగ
న్లొప్పఁ గొకప్పుడు న్మనసుగూర్చిన నేమగునండుఁ గొంద తీ
చూప్పదిగాదు నొక్కపరిఁ జూచిన వస్తువు కండ్లఁగప్పిన
ట్లొప్పనుగాన చిత్తలయ మొక్కపరైన నొసంగు శ్రీపతీ. 25

## శ్రీలక్ష్మీనారాయణ శతకము

సీ. నీదాసవరుల సన్నిధి గల్గినటులైన
వైకుంఠమున కేగు వాంఛయేల

నీదాసవరుల వర్ణింపఁ గల్గినజాలు
నితరదేవతల సన్నుతు లవేల
నీదాసులను పూజ నిత్య జేసిన జాలు
విగ్రహార్చనమోఁద వేడ్క లేల
నీదాసవరుల ప్రీమోదింపజేసిన
చాలు యజ్ఞముఁజేయు శీల మేల

గీ. యట్టి నీదాస సాంగత్య మనవరతము
గలుగ వరము ప్రసాదింపవలయు దేవ
నతజననురక్ష ఘనకరుణాకటాక్ష
లక్ష్మీనారాయణాబ్జాక్ష లలితవక్ష.

---

## రేమెల రామదాసు

ఇతఁడా రేవ్వేలనియోగి. అప్పయ వెంకమ్మల నాల్గవ పుత్రుఁడు. ప్రతివాది భయంకర ఆర్యశింగరాచార్యుల శిష్యుఁడు. పిఠాపురము జమీందారుల ప్రాపకమున దుర్గు దుర్తిలో నుండువాఁడు. శ్రీరావు గంగాధరరామారావు గారినిఁ బేర్కొనెను. శైలికిఁ గొన్నిపద్యములు చూపెడను. కవి క్రీ॥ శ॥ 1870 ప్రాంతములవాఁడు.

### మహిజామనోహర శతకము

ఉ. రంగదరాతిభీష మణిరాజవిరాజితభూష గోపికా
సంగసమగ్రవేష ననయంబున దాసజనాళిపోష ని

ర్భంగతరంగసంఘముల పాపపయోనిధి శోష కామదు
స్సంగతిఁ బొందకుండగను జేయఁగదే మహిజామనోహరా॥ 34

ఉ. పాపపుబుద్ధిచేత బహుపాపము లార్జనఁ జేయుచున్ దురా
లాపము లాడుచుండె నని రాఘవరామ తలంపకయ్య నీ
చాపునఁ జేరియుంటి ననుఁ దాసునిఁగాఁ గృపఁజూచి నేరముల్
గోపములేకఁ బాపఁగదె కూరిమితో మహిజామనోహరా॥ 81

---

## తాతరాజు వేంకట సుబ్బదాసు

ఇతఁడు కోరుమామిడి పురమునందున్న చక్రపాణిపై
రహిణి శతకము ప్రాసియుండెను. ఇతఁడు చలమయా
త్య పుత్రుఁడు. కాశ్యపగోత్రుఁడు. యజుర్వేదసూత్ర
ంతత్వజ్ఞానమహిమవేత్త నని చెప్పుకొనెను. (138)
॥ శ॥ 1870 నాఁటికే శతకము ముద్రితము. కవి యెప్పటి
ాఁడో తెలియదు. ఈతని చక్రపాణిశతకము నుండి యొక
ద్యముఁ జూపెదను.

### చక్రపాణి శతకము

శ్రీకృష్ణుఁ డీవేళ జెలికాండ్రఁగూడుక
శృంగారవనికి సుశ్రీకరముగఁ
విహరించుటకు జని విడిదికి రాఁడయ్యె
నిదియేమి చోద్యమో యిగురుబోడి

పతిని నే నీమిషంబు జతఁబాసి యెఱుఁగను
నే నెటు లీరేయి నిదురఁబోదు
పతిహాయ లేవేళ నతిప్రీతితోఁ జూచి
యతనిఁ గూడుటకునై యంపెనమ్మ
పేర్మి మగవారు నూతనప్రియులు గారె
వారి నమ్మిట వలదమ్మ వనితలకును
కోరుమామిడి పురవాసుఁ గువలయేశు
చక్రిపాణినిఁ దేగదే చంద్రవదన!

---

# కైవరపు నారాయణకవి

ఈతఁ డఖిలవేదాంత ప్రతిపాదకంబగు నమరనారా
ణ శతకము వ్రాసెను. ఇది నీతిశాస్త్రశతకమని కవి (4)
ాసెను. కవి వివరములుకాని, కాలముకాని తెలియదు.
ఁడు శ్రీవిష్ణువని శతకాంతపద్యమువలన నూహింప వీల
ున్నది.

## అమరనారాయణ శతకము

కాయంబుపై నాస కాఁజెత్తు నిలుపడు
వరకవియగు యోగివరుఁడు భువిని
ఆతిథులపై చాల నతిప్రేమతోఁ నుండు
వరకవియగు యోగివరుఁడు భువిని
సకలజీవాత్మ్మల సమముగా భావించు
వరకవియగు యోగివరుఁడు భువిని

పొట్ట బట్టకు బహుగొట్టయిన వగవఁడు
వరకవి యగు యోగివరుఁడు భువిని
ఇన్నిగుణములు గలిగిన కవీశ్వరుండు
భగవదనుభవమొనరించు భక్తి నెపుడు
అమరనారాయణాచ్యుత హరిముకుంద
దురితదూరక! కైవరపురి విహార!

---

## మండవేముల వెంకయ

ఇతఁడు సచ్చిదానందరామశతకము వ్రాసెను. వేదాంతప్రతిపాదకమగు నీశతక మెప్పుడు వ్రాసినదో తెలియదు. నీకిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

### సచ్చిదానందరామ శతకము

శ్రీకరుండ సకల సురసేవితుండ
నిర్వికల్పుండ నిత్యుండ నిర్మలుండ
నాశరహితుండ శరణు శ్రీనాయకుండ
నవసుగుణధామ సచ్చిదానందరామ.

బద్దులేలయ్య నసుగన్న ముద్దులయ్య
రద్దుజేయక వడినించు రాఁగదయ్య
కలుషజాలంబులను ద్రుంచి కావవయ్య
నవసుగుణధామ సచ్చిదానందరామ.

---

# కౌనక కృష్ణయార్యుఁడు

ఈతఁడు కోటిపల్లిఁ (కోటిపల్లి, గోదావరి) యందు వెలసిన శ్రీరాజరాజేశ్వరి కంకితముగ నొక శతకము వ్రాసెను. కవి రామప్ప భూదేవుల పుత్రుఁడు. ఇతర వివరములు తెలియవు. శైలికిఁ గొన్నిపద్యములు.

## శ్రీరాజరాజేశ్వరీ శతకము

శా. కాలోన్మత్త వినీలకాసరగళ గ్రైవేయ ఘంటోద్భవ
ద్వేలాధ్వానము నెన్నఁడు న్వినఁడు త్వత్కీర్తిస్ఫురన్మల్లికా
జాలానర్గళ దివ్యసౌరభఝరీ చంచన్మహాద్వీచికా
మాలంగ్రాలు వివేకి కోటిపలి శ్రీమద్రాజరాజేశ్వరీ.

శా. పాపాధైర్యవినాశినీ కృపతుసద్వ్యామాంగ సంకాశినీ
తాపారణ్య విభేదినీ సుఖదినీ ధైన్యావనామోదినీ
కాపట్యం బెడఁజేయుచు న్మము సదా కాపాడు నీ వెమ్మెయి
న్మాపాలాగదవమ్మ కోటిపలి శ్రీమద్రాజరాజేశ్వరీ. 38

---

# జయంతి కామేశ్వరకవి

ఈతఁడు జానకీవరశతకము వ్రాసెను. (మద్రాసు) హైకోర్టులో వకీలుగా నుండెను. రామభక్తశిరోమణి యని పేరొం

డెను. జానకీపతిశతకమున ముకుందమాల పోలికలున్నవి. శైలి మృదుమధురము. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

### జానకీవర శతకము

ఉ. కోరను వాజులన్, గరులఁ గోరను, హాటక సంచయంబులన్
గోరను, నాకభోగములఁ గోరను, దక్కిన కోర్కి లేమియున్
గోరను, నీ పదాంబుజముఁ గోరితి, దాఁచక చూపునాకు, నో
సారసనేత్రి, దానఁ గడు సంతస మొందెద, జానకీవరా.

ఉ. స్నానము లెన్ని చేసినను, సంధ్యల గింధ్యల నెంతవార్చినన్
గానవానుఁలై యెపుడు గంధములే భుజియించుచుండినన్
మానసమందుఁ నీస్మరణ మానక చేయని మానవాధముల్
గానగ లేరు ముక్తిఁ జిరకాలము లైనను జానకీవరా. 15

---

## ఆదూరి కృష్ణయ్య

ఈ కవి నారాయణశతకము వ్రాసెను. ఇతఁడు వ్రాతేయ గోత్రుఁడు. దీనిచే గుజలీవారు పెద్దనారాయణశతక మందురు. మత్తకోకిలాదివృత్తములవంటి పాటలచందములలో వ్రాసెను. వేదాంతప్రతిపాదకము. కవి "ఆదూరి యెంబెరు మాళ్లు" పుత్రుఁడు. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపుచున్నాను.

## నారాయణ శతకము

జననంబు లొటయుఁ జేసియున్ఁ జనరక్షకర్తవు నీకుఁ దా
ధనమందు కొందఱు రక్షకై తగనిన్ను పూజలు చేసియున్
ననువొంద నెమ్మది నుండినన్ దతిభక్తి మొక్కిడు దిప్పడున్
ననువంటిదీనుని బ్రోవవే! నారాయణా! నారాయణా॥

కవులెల్ల సమ్మతిగాఁగ నే ఘనమార్గలక్షణయుక్తమై
వివరింపఁజాలని నిన్ను దా వినుతింపఁజేసిన దేవరా
భువి నిన్ను సత్కవు లాదిగా బుధు లెల్ల మెచ్చఁగ సేయరో
నవమోహనా భవభంజనా నారాయణా నారాయణా॥ 38

---

# పోతుల వేంకటరామకవి

ఈ కవి పెన్నపట్టణ వాసి. శ్రీకృష్ణనాటకము, ఉషా నాటకము, మల్లికార్జుననాటకము, శ్రీవేంకటేశ్వరకృతులు మొదలగు గ్రంథముల వ్రాసెను. ఇతఁ డాదిశాఖవాఁడు. కౌండిన్య గోత్రుఁడు, రామమంత్రి పౌత్రుఁడు, వేంకటాచల ప్రధాని పుత్రుఁడు, నని యొక పద్యమున వ్రాసెను. ఈతని కుక్కుటేశ్వర శతకమునుండి కొన్నిపద్యములఁ జూపెదను.

### కుక్కుటేశ్వర శతకము

నేరక గొన్నియున్ మఱియు నేరిచి యుండియుఁ గొన్ని పాపము
ల్దూరమిఁ జేసితిన్ నుజనకోటిని దూరితి మోసపుచ్చితిన్

శేరము లెన్నొచేసి తుది నీ పదభక్తుఁడనైతి నిప్పు డే
తీరున గాలపాశమున తీవ్రత బాఁపెదో కుక్కుటేశ్వరా॥ 10
బందుగు లన్నదమ్ములును భార్యయు బుత్రులు మిత్రులు స్నురు
ల్యాబందుగఁ దల్లిదండ్రులును బొల్పు దలిర్పఁగ భృత్యవర్గమున్
యెందఱు నున్నగాని తను వెవ్వరు నాపఁగలేరు ప్రాణముల్
బొందినిఁ బాసిపోవు తరి భూరికృపాకర కుక్కుటేశ్వరా॥ 30

---

## నిమిషకవి వేంకటేశకవి

చెన్నమల్లయ గోత్రోద్భవుండును తాతయ వెంక
మల పౌత్రుండును, వేంకటరావు చెల్లయాంబల పుత్రుఁ
డును, నగు జగన్నాధరావున కంకితము. ఈ జగన్నాధరావు
యోగి యయ్యెను. ఈతని కంకితముగఁ బైకవి యీ జగ
న్నాధయోగిశతకము వేదాంతప్రతిపాదకముగ రచియించెను.
కవి క్రీ॥ శ॥ 1850 ప్రాంతమువాఁడై యుండవచ్చును. మైలి
కొక పద్యము.

### జగన్నాధయోగి శతకము

సీ. పటికంపు జాయము వనద నినాదంబు
మహి తాదిశక్తియు మత్స్యముద్ర
దనరు విశుద్ధాఖ్య తామరసం బొగి
తావుమూలల తావునంమ

బదియారుదళములఁ బఱగుచు స్వరములు
బీజాంకురంబులై తేజరిల్లు
నాకాశతత్త్వమై యమరి మరాళము
లోకవేయి యాడంగఁ బ్రకటితముగ
నందు నీశ్వరుఁ డధిదేవుఁడై చెలంగు
గురుని సేవించి సాత్వికగుణముఁ గాంచు
వాతఁడే ధాత్రి యోగి యీనందుఁ బుధులు
జ్ఞానభోగి! గోడే జగన్నాథయోగి!॥ 42

---

## కొమట్లాజు వేంకటశివుఁడు

ఈతని వ్యవహారనామము వేంకటప్పయ్య. రేపాల రాజ లింగశతక మీతని కృతి. (వెనుకకు 582 పుట చూడుడు) ఉద్భటారాధ్యశేఖరుఁడగు వీరభద్రగురు శిష్యుఁడు. ఈకవి మునగాలప్రభ్వియగు శ్రీరాజా నాయని లచ్చమ్మారావు గారి మంత్రి. (క్రీ॥శ॥ 1881) శివతత్త్వసుధానిధి యను కావ్య మున కీకవి ప్రోత్సాహకర్త. అది శ్రీకంచుకూరి వీరేశలిం గముపంతులుగారి కవులచరిత్ర కొఱ కీయఁగాఁ బారవేసి రఁట! ఈ కవి మఱియొకశతకమును, జ్యోతిష గ్రంథమును గూడ వ్రాసెనఁట. కృష్ణామండలము నందిగామతాలూకా పెనిగంచిపోలు వాస్తవ్యుఁడు. భరద్వాజస గోత్రుఁడు. శైవుఁ

నైన యాఱువేలనియోగి. నాల్గుతరముల క్రింద నైనవైరి. వైష్ణవులతో వీరికి సంబంధము లున్నవి.

### రేపాలరాజలింగ శతకము

సీ. శంకర పరమేశ శాశ్వత సర్వేశ
కాలకాలాంతక గరళకంఠ
చంద్రశేఖర భీమ శంకరిహృదయేశ
సర్వమహాదేవ శరనిభాంగ
ఫాలనేత్ర గిరీశ పంచాక్షరీరూప
భవహర పురహర భక్తవరద
గంగాధర సురేశ కంజాక్షసన్నుత
భుజగభూషణ దీనపోష సోమ
యనుచు పఠియించువారికి ఘనతమీర
మోక్షసత్రంబు లేసిన దీక్ష నీడ
భావభవభంగ గౌరి హృత్పద్మభృంగ
రాజితశుభాంగ రేపాలరాజలింగ॥ 8

పోతన్న భాగవతమునందుఁ బాఱికుఁడై నాస్తవంబులు కొన్ని వదలినట్లు కవి వ్రాసెను. దీనినిఁబట్టి వీరభద్ర విజయరచనముపై నప్పటి వాడుకలును గ్రహింపవచ్చును.

---

## విజయరాఘవాచారి

ఇతఁడు వైఖానసుఁడు. కృష్ణశతకమును వ్రాసెను. రఘునాథ భట్టరాచార్యుని నప్త్రుఁడు, వనమాలి

పాత్రుఁడు. రామాచారి పుత్రుఁడు. ఆరుగొళపురీశుఁడగు కృష్ణుని నుతించెను.

## కృష్ణ శతకము

సీ. శ్రీవత్సవక్ష లక్ష్మీవర కరుణా
కటాక్షవీక్షణ సురాధ్యక్షవినుత
ఇందిరారమణ గోవింద ముకుంద స
మ్మోదనందన నందనందదేవ
కరిరాజవరద సుందరరూపగిరిధర
సరసిజనేత్రి సంస్థవనపాత్రి
అండజవాహ కోదండధరాఖండ
మండలాధీశ ప్రచండతేజ
యనుచు నీ నామకీర్తన లనుదినంబు
భజనసేయుచునుండు నాభావమందు
అరుగొళపురీశ శ్రీకృష్ణ! యఘవినాశ
శ్రీశ సర్వేశ వినుత! విశ్వేశయీశ. 1

---

# భృంగిరిట బసవయలింగకవి

ఇతఁడు వీరభద్రశతకము వ్రాసెను. ఇతఁడు విశ్వకర్మకులజుఁడు. సుంకరణ వెంకయ యీతని గురువు. రుద్రకవీశ్వరు లనిఁ గావ్యాదినిఁ దలఁచెను. విశ్వబ్రాహ్మణశబ్దము వాడినందున నీతఁ డాధునికుఁడు. శ్రీరావు గంగాధర

రామారాయనింగారిని (పిఠాపురపభువుల) 16 వ పద్యమునఁ బేర్కొనెను. శ్రీరావు రామాయణింగారినిఁ బేర్కొనెను. క్రీ॥శ॥ 1870 ప్రాంతములవాఁడనవచ్చును. పట్టిసపుగ్రామము నందలి వీరభద్రున కంకిత మొనర్చెను. శైలికిఁ గొన్నిపద్యములఁ జూపెదను.

స్తవప్రకరణము, యుద్ధప్రకరణము, ప్రార్థనప్రకరణము నని శతకము విభజించి వ్రాసెను.

## వీరభద్ర శతకము

క. ఇందిరఁ గొలిచెద మది నానందంబుగఁ గావ్యసిద్ధికొఱకై నా హృ
న్మందిరమునందు మునిజన వందిత శ్రీవీరభద్ర పటుతరరౌద్రా. 7

క. రాజశిఖామణి యగు నా రాజాశ్రీరావురామరాయనృపాలున్
రాజితసత్కృప నేలుము భ్రాజిత శ్రీవీరభద్ర పటుతరరౌద్రా. 17

---

# వీసరగండ మునిస్వామి

ఇతఁడు విశ్వకర్మ కులోద్భవుఁడు. ఈతని నివాస స్థానము తిరుపతి కాగ్నేయమూల పదిమైళ్లదూరమున నున్న వడమాలపేట యను గ్రామ మని శతకాదిని ముద్రాపకులు వ్రాసియున్నారు. కవి క్రీ॥ శ॥ 1850 ప్రాంతములవాఁడైయుండును. శ్రీరఘురామశతకమును రచియించెను. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## రఘురామ శతకము

క. నతు లొనరఁ జేసి వరసం
స్కృతకవులకు నాంధ్రకావ్య కృతినిపుణుల స
న్నుతిజేసి నిను భజించెదరా
జితముగ శేషాద్రిధామ శ్రీరఘురామా! 6

క. సురలయితిమి దొరలయితిమి
ధరణీసురలయితి మనుచు దర్పితమతులై
హరి నిన్మరచిన సుఖమా
చిరముగ శేషాద్రిధామ శ్రీరఘురామా! 32

---

# ముదిగొండ శంకరారాధ్యులు

ఈ కవి యాధునికుఁడు. క్రీ॥ శ॥ 1919 లో మరణిం చెను. హనుమకొండ మట్టెవాడ నివాసి. 1960000 గణా ర్చన మొనర్చి యన్నదానము చేసెను. ఆరాధ్యులకు నాయ కుఁడు. ఈతఁడు భావలింగశతకము, చాటుపద్యములు, మానసపూజాద్యపద, శివభజనకీర్తనలు, మల్లికార్జునలింగశత కము; తటస్థగ్రామపంచరత్నములు, మొదలగునవి వ్రాసెను. హెచ్చుగా గీతములు వ్రాసెను.

### భావలింగ శతకము

ఆ. వె. క్రమొక్కలిడుదు సర్వమునకు సర్వాత్మకు
శంకరునికి నతని కింకరులకు

నీదు పాదములకు నిత్యంబు ప్రేమొక్కొద
పాపభయవిభంగ భావలింగ! 1

గీ. గోచికన్న లేదు గొప్ప దరిద్రంబు
చావుకన్న లేదు జరుగఁగలది
యెందు కింతచింత లెట్టివారలకును
పాపభయవిభంగ భావలింగ! 13

## మల్లికార్జునలింగ శతకము

క. శ్రీరామచంద్రపురమును
బీరము గూడెంబు పాదపీఠతదోఁపన్
బేరెక్కిన శ్రీగిరిని వి
హారంబుగ వెలయు మల్లికార్జునలింగా 61

క. ధనవాంఛ నూరనేర్వఁగ దనుఁ దినుటకు నక్క లేడ్చు దావములోనన్
గన నిది చోద్యమ యంతట ననుకొను సంగతికి మల్లికార్జునలింగా! 92

శిరపురపు జోగనార్యుని ప్రేరణచే వేదవిజ్ఞానము, శివజ్ఞానము నొంది విరాగియయ్యెను. ఉద్భటారాధ్య వంశ్యుఁడగు భోగలింగార్యుని కనిష్ఠపుత్రుడు.

---

## నూతులపాటి సుబ్బకవి

ఈతఁడు భద్రాద్రిరామచంద్రశతకమును దేవిశెట్లి గోత్రజుఁడగు దోసపాటి సర్వయ పౌత్రుఁడును, వేంకటాచలము పుత్రుఁడును, అగు కోటయ్య ప్రోత్సాహమున వ్రాసెను. ఆధునికుఁడు.

## భద్రాద్రిరామ శతకము

సీ. చంద్రిమండలముతో సరివచ్చు నీఫాలభాగంబున ద్యుతు ల్వరిఢవింప
చిత్రతమా శతపత్రింబులను గేరు సొగసైన నీ నేత్రయుగళమరయ
శ్రీకారములసొరు చీకాకుఁగావించు విలసితమైన నీ వీను లహహా
చెక్కుటద్దంబుల చక్కన హసియించు పొలలున నీ కచ్చులు బెడంగు
ఇట్టి సంపూర్ణసుందరం బినుమడింప
నరసి మానులు మోహించు టబ్బురంబె
యమలగుణసాంద్ర! సూర్యవంశాబ్ధిచంద్ర
రాజరాజేంద్ర! భద్రాద్రిరామచంద్ర! 33

సీ. ఇక్ష్వాకురాజవంశ క్షీరవార్ధికి సాంద్ర శరత్కాల చంద్రుఁడనఁగ
సరవిని కోసలక్ష్మానాథు సుతగర్వ రమణీయ పేటికి రత్న మనఁగ
ప్రముదాత్ముఁడా దశరథుమహారాజు నేత్రంబులకును పెన్నిధాన మనఁగ
సంతతాశ్రితజన సమితిపాలిటి కెన్నపాలుపొంద మందార భూజ మనఁగ
జనన మొందితివౌ గదా సకల సురలు
సంస్తుతు లొనర్వ లోకప్రశస్తముగను
యమలగుణసాంద్ర! సూర్యవంశాబ్ధిచంద్ర
రాజరాజేంద్ర! భద్రాద్రిరామచంద్ర! 35

---

## చెలికాని చెల్లయ్యమ్మ

ఈమె పద్మనాయకవంశజుఁడగు చెలికాని వెంకయా ర్యుని ధర్మపత్ని. అనవరత భగవద్భాగవత భక్తియుక్తురాలు. వీరిది కుప్పనూళ్ళగోత్రము, రావు భావయ్య చిన్న

మ్మగార్ల పుత్రిక. "పురాతన వేళంగిపురనివాసి నిడానీంతన కరపపుర వాసి". తన బందుగులకు, సర్వలోకమునకు శ్రేయము కలుగుట కీ రెండుగ్రంథములను వ్రాసెను. (1) పార్థసారథి పద్యములు (2) జానకీపద్యములు నీమె కృతులు. నూఱేసి పద్యములు కొన్ని కీర్తనలును గూడ వ్రాసెను. మంచి ధార కలదు. యతిప్రాసలు పాటింపలేదు. వానియంతట నవి కొన్ని పడినవి. భాషలోఁ జాల నాడుక రూపము లున్నవి. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను. క్రీ॥ శ॥ 1900 ప్రాంతమున నీమె యివి వ్రాసెను.

## (1) పార్థసారథి పద్యములు

సీ. కూర్మావతారమై కుదుపు నుండగ నెవడు
జలధి మర్దించిన జట్టి యెవడు
అమృతభాండం బెల్ల సురల కిచ్చిన దెవడు
అసురుల హతము గావించె నెవడు
కాలకూటవిషంబు ఘనముచేసె నెవండు
శివునికంఠంబున నుంచె నెవడు
శృంగారమైన శ్రీ మోహినీరూపమున
అసురులను మోహింపఁజేసె నెవడు

గీ. ఇన్ని మాయలతోడ నీభువినేలు
అనుదినంబును నానోటనుండు నెవడు
సాధురక్షణ సత్వాధినుడు యెవడో
పార్థసారథి నీపాద శరణు శరణు.

## (2) జానకీ పద్యములు

సీ. ఇంపుతో నిజరూపు జూపి రక్షింతువు
నిను నమ్మియుంటిని నీరజాక్షి
గానలోలునితోడ కరుణజూపు మటంచు
నా నుడువుగా నీవు నెరపవమ్మ
తిరుమంత్రమును చెప్పి తెరవు చూపెడు తల్లి
జ్ఞానంబు బోధించు లోకమాత
పాపపంకిల మందు బడియుంటి నని దెల్పు
కల్లసంసారమున నుంటి ననుము

గీ. ఏమి సేయుదునమ్మ యోజానికమ్మ
నన్ను రక్షింపకున్న నా కెద్ది తెరవు
నిన్ను వేడుచునున్న నన్నేలుకొమ్ము
జన్మమిఁకనొల్ల నన్నేలు జానికమ్మ.

---

# దేవాదుల పెద్దన్న

ఇతఁడు శివభక్తుఁడు. విశ్వకర్మ కులోద్భవుఁడు. ఉత్సాహవృత్తములలో " ఉమామహేశ్వర శతకము " వ్రాసెను. వివరములు తెలియవు. శైలికిఁ గొన్నిపద్యములు

ఉమామహేశ్వర శతకము.

## ఉత్సాహవృత్తము

శరీర మెన్న తేరు బుద్ధి సార్థిఁ నందు బూన్చినఁ
తురంగ మింద్రియంబు లందు దుష్టవిద్య చక్రముల్

తెఱంగు దప్పకుండ నస్మదీయ చిత్తసీఠినిన్
స్థిరంబుగాను నిల్చిగావు శ్రీయుమామహేశ్వరా ॥

ధరిత్రియందుఁ బుట్టి నిన్నుఁ దల్చనట్టివాఁడు వా
వరుండు యోగ్యజన్మ లెల్ల నాగభూష నిన్ను సం
స్మరింతు సంతతంబు పూజసల్వి ముక్తులైరి న
స్మరించి ప్రేమ జూపు గావుమా యుమామహేశ్వరా॥ 2

---

# సన్నిధిరాజు జగ్గకవి

ఈ కవి రాజలింగశతకము ప్రాసెను. పిఠాపురము ప్రాంతము నందలి యుప్పాడ నివాసి. క్రీ.శ. 1810 ప్రాంతములవాఁడు. ఈతఁడు సంగీతసాహిత్యవేదాంతముల నెఱిఁగిన వాఁడట! ఈతఁడే జీవయెఱుకల కురవంజి యను యక్షగానము ప్రాసెను. ఈ శతకము విరహిణిశతకముల జాతిలోనిది. పార్వతి విరహము వర్ణితము. వాకతిప్పరాజశేఖరున కంకితము. శైలికిఁ గొన్నిపద్యములఁ జూపెదను. కవి యజుశ్శాఖి, కాశ్యపగోత్రుఁడు. అమ్మాయ పేరమాంబల పుత్రుఁడు.

## శ్రీరాజలింగ శతకము

సీ. బొమ్మరా బంగారు బొమ్మరా ముద్దుల
గుమ్మరా మనవి గైకొ మ్మటంచు

కాంతరా పుణ్యనితాంతరా సద్గుణ
శాంతరా మహిమ లనంత మనుచు
కల్కిరా కపురంపు మొల్కిరా మరునిచే
చిల్కిరా నీ దయ జిల్కి మనుచు
వెలఁదిరా నద్బుద్ధిగలదిరా యిదినీకు
కొలఁదిరా కోపము వలదటంచు

నతివగో వాని బ్రితిమాలి హితవుపరచి
పతిని మరపించి నన్నొక గతినిఁజేర్చ
వనిత! భవసాగరపుతెప్ప వాకతిప్ప
రాజలింగునిఁ దేగడ రాజవదన ॥

సీ. నీ యిల్లు గుడిగాను నీ మేను శిలగాను
పరగ నీ తల శశిఁబాము గరువ
నీ గళంబున విషాన్వితఘోరమై యుండ
నీ పుత్రి గర్భంబు నిల్వ బగుల
నీ వాహనము ఘాసు నిత్యంబు మేయను
నీదు సొమ్ములు శేష నియతిగాఁగ
నీ హారసమితియు నెలమిపుట్టెయుగాఁగ
నీ జటపై కొమ్మ నీరు గాఁగ

నీదు ఫాలాక్షమున నగ్ని నిండుకొనను
యేల సతినేలుకోవని తూలనాడి
వనిత భవసాగరపుతెప్ప వాకతిప్ప
రాజలింగునిఁ దేగడే రాజవదన ॥

## తూము లూరి వేంకటరంగయ్య

### శ్రీ మీనాక్షీకల్యాణ శతకము.

సీ. నాసికాగ్రమునంద నవమౌక్తికంబు ము
క్కరవీను లపరంజి కమ్మలమర
కరకంకణావళుల్ కంఠహారములు మ
ధ్యమున నొడ్యాణంబు దనరఁగాను
అందియల్ మ్రోయంగ నతిరూపవతులైన
శ్రీభారతులజంట చేరివచ్చి
శోభనంబులు పాడుచును నవ్వు మోమునై
ముంగురుల్ గునిసి యాడంగ నిలిచి

యెదుట ముత్యాలహారతుల్ యెత్తునపుడు
శంకరుండైనను సుందరేశ్వరునివద్ద
వేంకటేశుని చెల్లెలై వెలయు గౌరి
కరుణగలయమ్మ మీనమ్మ వరములిమ్మ ॥

---

## అద్దంకి వేంకటాచార్యుఁడు

ఈ కవి వ్రాసినవి నీరజాక్షిశతకము, విరహిణిశతకము. గుంటూరు మండలము నందలి చీరాలదేవునిపైఁ జెప్పినట్లున్నది.

## నీరజాక్ష శతకము

సీ. కమలాకళత్రుండు కాంచననేత్రుండు
నవనీత-చోరుండు నగధరుండు
వేణువినోదుండు వేదాంతవేద్యుండు
పద్మాలయతాక్షుండు పావనుండు
నీరదగాత్రుండు నిగమాంతగేహుండు
శరదిందు వక్త్రుఁడు శాశ్వతుండు
వనధిగంభీరుండు వసుదేవపుత్రుండు
మంజులభాషుండు మాధవుండు

మునిజనస్తోత్ర పాత్రుండు మురహరుండు
భక్తరక్షణదక్షుండు భవ్యయశుఁడు
నీరజాక్షుఁడు చీరేలనిలయుఁడైన
చిన్నికృష్ణుని తేరమ్మ చేడెలార! 80

సీ. పులుగుతత్తడి నెక్కి భువనముల్ రక్షించుఁ
పురుషరత్నమె సుమ్మి పువ్వుబోడి
పాలమున్నీట లోపల పవ్వళించియు
లోకముల్ కాపాడు లోలనేత్ర
పన్నగరాజుపై పవళించి సుజనుల
పాలిటిదైవమే పద్మగంధి
కాయకూరలు దిని కానలఁ దిరిగెడి
మునుల కాధారమే ముద్దుగుమ్మ

నమ్మియున్నట్టి వారల నెమ్మనమున
పాయకుండియు కడతేర్చు భారకుండు
నీరజాక్షుఁడు చీరేల నిలయుఁడైన
చిన్నికృష్ణుని తేరమ్మ చేడెలార! 81

---

# వేఁడుకొండూరి కృష్ణదాసు

ఇతఁడు శ్రీహరిశతకమును రచియించెను. కవి యెప్పటివాఁడో తెలియదు.

## శ్రీహరి శతకము

కోరితినయ్య నిన్ను మదికోరిక లొప్పతిలంగఁ జేయుమీ
వారిజగర్భరుద్రి సురవందిత పాదసరోజ నన్ను మీ
కూరిమి పుత్రిఁగాఁ దలఁచి కోపము మానియు గొప్పఁ జేయుమీ
భూరిదయాసముద్రి యిదె వేడెద మీ శరణంబు శ్రీహరీ. 58

---

# వెచ్చకస్తూరి రంగకవి *

ఇతఁడు లక్షణచూడామణి యను రంగరాట్ఛందము సాంబనిఘంటువు, కృష్ణార్జునసంవాద మను నైదాశ్వాసముల కావ్యమును రచియించెను. శ్రీవత్సగోత్రుఁడు. వేంకటకృష్ణార్యపుత్రుఁడు. ఆర్వేల కమ్మనియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి కృష్ణార్యుఁడు. తల్లి కామాక్షమ్మ. ఇతఁడు తన లక్షణ

---

* ఈ కవి మొదలు (1) సత్యవోలు భగవత్కవి (2) రాచూరి లక్ష్మీరామదాసు (3) వెలిచేటి వేంకటరామప్రధానియు నీ నల్వురును మూఁడవ భాగమునకు బోవలసినవారు. పొరబాటున నిక్కడ వేయవలసివచ్చినది.

చూడామణి, ప్రౌఢంచిగవర్నరగు డూప్లేదొర దుబాషీ యగు "ఆనందరంగపిళ్లె"కుఁ గృతియిచ్చెను. ప్రభుత్వమువారు ప్రకటించిన రంగపిళ్ళె దినచర్య (Dairy) లో నీకవికిని భార్య కును గల తగవు పరిష్కరించిన ట్లొకటి రెండు చోట్ల నున్నట్లున్నది. క్రీ॥ శ॥ 1750 కిఁ బూర్వుఁడై యుండవలెను. పుదుచ్చేరిలో నుండియుండవలెను. ఈతని సాంబనిఘంటువు 108 పద్యములు గల శతకరూపమున నున్నది. నైలి కొక పద్యముఁ జూపెదను.

సాంబ నిఘంటువు

"సీ. నాంధ్రీనామనిఘంటువ నెడి కృతిని, .... .... ....

గీ. గవులదయచేత నీకటాక్షంబువలన సీసశతకంబుఁ జెప్పెదఁ జిత్తగింపు
దనుజసమవర్తి భక్తహృదబ్జవర్తి సకలసురచక్రవర్తి శ్రీసాంబమూర్తి ॥

సీ. గురు వన నొజ్జకు బరువునకుఁ జెలంగు
నారి నా యల్లెకు నాతి కెనయు
నూరనఁ బల్లెకు నూరువునకుఁ బొల్చుఁ
దమి యన రాత్రికిఁ దమికి నమరుఁ
గరి యన దంతికిఁ గప్పునకుఁ దనర్చుఁ
జింత నాఁ దింత్రిణి చింత యొనరు
మూల యనఁగఁ గోణమునకు రిక్కకుఁ జెల్లు
మను వన బ్రీతుకును మనువును నగుఁ

తే॥ గూట మన శిఖరమునకు గుంపున కగు
జాతియన నన్వయమునకు జాతి కెనయుఁ

బురి యనఁగ నెమ్మి తోఁకకుఁ బురికిఁ దనరు
సకలసురచక్రివర్తి శ్రీసాంబమూర్తి ॥

నానార్థవర్గ 95

నిఘంటువు 95 పద్యములలో ముగించెను.

## సత్యవోలు భగవత్కవి

"ఈతఁ డాఱువేలనియోగిబ్రాహ్మణుఁడు; జనార్దనామాత్య పుత్రుఁడు; భారద్వాజ గోత్రుఁడు. ఈతఁడు గోదావరిమండలమునం దించుమించుగా నూటయేఁబది సంవత్సరములక్రింద నుండువాఁడు. ఈతఁ డేనుగు లక్ష్మణకవి మొదలగువారితో సమకాలికుఁ డని చెప్పుదురు." అని కవుల చరిత మనుచున్నది. ఇతఁడు రుక్మిణీపరిణయ మను ప్రబంధమును, నూఱు శతకములను వ్రాసెను.

క. ధీరత శతశతకంబులుఁ
దారావళులుఁ దశావతారావళులున్
జారూదాహరణంబులు
శ్రీరాజిత దండకములుఁ జెప్పినవాఁడన్ ॥

ఈతని రుక్మిణీపరిణయము నందలి దశావతారపద్యములు తెలుఁగుదేశ మంతటను వ్యాపించినవి. పలువురు భోజనసమయములయంనుఁ జదువుచుందురు. ఈతని శతకము

లేమియు నాకుఁ జిక్కలేదు. దశావతార పద్యముల నొండు రెం డుదాహరించెదను.

## కూర్మావతారము

సీ. అమృతవారాశిఘటము మందరముఁ గవ్వ
ము ఫణి రజ్జువుఁ జేసి పూర్వదేవ
తలు దేవతలుఁ బట్టి తరువఁగా ఘుమఘుము
ధ్వనులు బ్రిహ్మాండము తల్లడపడ
నపుడు "పరోపకారార్థమిదంశరీ
ర" మని కూర్మావతారమునఁ గ్రింగి
న గిరి క్రింద నిలిచి "నానోన్నదకసమం
దాన"మని సురల కమృత మిచ్చి

గీ. నిరుపమానలక్ష్మీరమణీమణీ మ
ణులుగొలువ విలసిల్లితౌ నలఘు దాన
శీల! వైకుంఠనాథ! లక్ష్మీసనాథ!
రక్షణపరాయణుండ! నారాయణుండ!

## శ్రీ రామావతారము

సీ. సూర్యవంశము పరిశుద్ధమని దశరఁథుఁ
డు నతులమనోరథుఁ డని భరత
లక్ష్మణ శత్రుఘ్నులకు నన్నవై పుట్టి
సౌందర్యచాతుర్య సౌకుమార్య
శౌర్యధైర్యాదార్యవీర్య సత్యోచిత్య
గాంభీర్య కర్తుమకర్తుమన్య
థాకర్తు మతిసమర్థత్వ సత్వాఘట
ఘటనాపటీయస్త్వ ఘనయశస్త్వ

గీ. సౌఖ్య సఖ్య దయాముఖ్యశాలివైన
రాముని సరాముని దయాభిరాము నిను భ
జింతు వైకుంఠనాథ! లక్ష్మీసనాథ
రక్షణపరాయణుండ! నారాయణుండ!

ఈ పై పద్యములఁ జూచి కాశీచైనుల లక్ష్మణకవి యొక దశావతారస్తవము వ్రాసియుండెను. అందాతఁ డిట్లు నుడివెను.

సీ. * * మునుదిట్టకవి ప్రకాశునిచే విరచితమై
యున్న పద్యంబులకన్న వన్నె
కలిగియున్నవి యివి కాశిచయనుల
లక్ష్మణకవియ నాదుకలను జెప్పి"

నట్లు పై లక్ష్మణకవి వ్రాసెను. ఈ పద్యములు దిట్ట కవి ప్రకాశునివి కాకపోవుటయేగాక, వెట్టిభగవంతు డీ లక్ష్మణకవితో నాతని పద్యములే బాగుగ నున్న వని రెం డసత్యములు స్వప్నములోఁ బల్కుటవింతగఁ దోఁపకమానదు. ఈ లక్ష్మణకవి పద్యము కూడఁ జూపెదను.

కూర్మావతారము

సీ. క్షీరాబ్ధిఁ గలశగాఁ జేసి మందరగిరి
కవ్వంబుగా నందుఁ గ్రందుకొల్పి
వాసుకిఁ ద్రాఁడుగా వలనొప్పఁగావించి
దేవదానవులు మథింప దద్భ
రంబునకోడి యాయంబుధిలో ధరిగి
రిసహితంబుగాఁ గ్రుంగఁజూచి

శంఖంబు ముఖముగాఁ జక్రంబు గప్పర
ముగను శార్ఙ్గ పాదయుగముగాఁ గ-

గీ. దయు ఖడ్గ మవలిపాదద్వయముగఁ బూని
కూర్మంబవై క్రుంగు గోత్ర మెత్తి
యమృతపాత్రంబు చేఁబూని యతివవై య
సురలకొసగఁక శోధించి సురల కిడితి
కృష్ణ వైకుంఠనాథ, లక్ష్మీసనాథ
రక్షణపరాయణుండ! నారాయణుండ!

---

# రాచూరి లక్ష్మీరామదాసు

ఈతఁడు కరణమో, మఱియొక యుద్యోగియో యై యుండవలెను. ఈస్టిండియాకంపెనీదినములలో జరిగిన కొన్ని పెద్దయుద్యోగుల విపరీతచర్యలకుఁ గినిసి రాజమహేంద్ర వరమునందలి శ్యామలాంబను సంబోధించి తనశతకవుల సంహరింపు మని ముఖాముఖిని దేవతతో మాటలాడుచు వ్రాసిన శతకము. ఇందు వాడుకరూపములు, కొకి దేవతపైఁ గల నమ్మకము విచిత్రముగ నుండును. చిలలపల్లి కృష్ణారావు కవికిఁ బ్రతిపక్షి. కాఁబోలు కవికిఁ బోయిన గూడూరియుద్యోగము విషయమో. యిద్దఱు మని దేవతను ప్రార్థించును. ఆ కాలమునందలి కలిదిండి దోషుల్లు మొదలగు దేశవిశేషములు తెలియుచున్నవి. ఉద్యో

A MEMORIAL (V.R. NARLA) Acc No

గులకష్టములు కన్నులకుఁ గట్టినట్లుండును. ఇంతకంటె వివరములు తెలియవు. శైలికిఁ గొన్ని పద్యములఁ జూపెదను.

## శ్యామలాంబా శతకము

సీ. ఈ పురంబున కిల నింపుతో నీవును
జేసిన పనులెల్లఁ జెప్పనేర్తు
కలిదిండివా'సను ఘనతగా బలిమితో
దోఁచినవారినిఁ దోలినావు
కొవ్వూరికాడను క్రొవ్వుమరాటీలు
దోఁచగావచ్చిన దునిమినావు
పండానుడును మటి పర్రిజలనుదండిగ
కొనవలె నన్నను కొట్టినావు
ఇట్టి దానవశత్రుల యిఁకను దునుము
ఘట్టిగా నినునమ్మితి కరుణయుంచు
పుడిమిలో రాజమహేంద్రి పురనివాసి
శాశ్వతంబైన వరమిమ్ము శ్యామలాంబా ॥ 1

సీ. బండారులోపల బాగుగ దయఁజేసి
ధారలచే సన్నములు దొడ్డగాను
వార్రియించితివి నీవు వరుస బైలో చేత
కోటిధారలచేత గొప్పగాను
రామారితలలగు రామదానునిపేర
తాకీదు వ్రాయించి త్వరితముగను
మటియు చింతలపూడి మటి కృష్ణరాయుకయి
జాబు వార్రియించిచ్చి సరసముగను
మొగలితుర్తిలో మాకును ముదముతోను
రుసుము యిప్పింప సన్నదు రూఢివ్రాసి
పుడమిలో..... ॥ 22

ఓ ఈ కుంపిణీవారు యీ రాజ్యమందునఁ
దగువులు దీర్చుచు ధర్మముగను
సన్నదు ల్వ్యాసిచ్చి సత్యంబుగా ధీర ల్న
డుచుకొమ్మన్నను నరులు యిపుడు
మరుమాటలాడుచు మహిని వుండిరి యిపుడు
నీయాజ్ఞచేయవే నిపుడువారిఁ
గుంపిణీవారికి కువలయచక్రంబు
నేలించవే యిపుడు వేడ్కతోడ
సన్నదును మాకు నిప్పించి జనని నీదు
ఆజ్ఞచెల్లించి నడిపించు మంబ నీవు
పుడమిలో..... ॥ 27

సీ. నీ వాకిటను యున్న నిజముగా గొల్లకు
దృశ్యంబుగాదది దృఢము మాకు
రాజాజిగారికి రాజ్యమహాలక్ష్మి
యెదుట నిల్చియు నీవు యెఱుక చేయి
ప్రభువు గోరుధీరకు బాగుగాఁదెల్పుము
జగపతిరాజుకు సారె జెప్పి
నీ భక్తులను నెల్ల నిజముగాఁ దెల్పుము
నమ్మితి నేను నాతి నిన్ను
ఇపుడు దెల్పిన గొల్లని కిఁకను నీవె
వీరికిని నీవు దెల్పిన విహితమమ్మ
పుడమిలో..... ॥ 38

# వెలిచేటి వేంకటరామప్పకవి

ఇతఁడు ప్రాచీనకవి. "పంచడబ్బులు" అని పిలువఁబడు కావ్యములలో నొకటగు కృష్ణార్జునసంవాదము వ్రాసిన వాడు. తన కృష్ణార్జునసంవాదమునం దీతఁ డిరువదియైదు శతకములును, విజయలక్ష్మీనృసింహావిలాసము, వియన్నదీ పరిణయము, బాణాసురయుద్ధనాటకము మొదలగు కృతులు వ్రాసితినని చెప్పెను.

సీ. మృదువుగా విజయలక్ష్మీనృసింహవిలాస మంచితగతిని రచించినావు
పరగ వియన్నదీపరిణయం బను కావ్యమొప్పుగా విలసిల్లఁ జెప్పినావు
వినయంబుతోఁ బంచవింశతిశతకముల్ విరచించి హరికి నర్పించినావు
భాసురమతిని బాణాసురయుద్ధాది వెసనాటకములు గావించినావు

గీ. సరసుఁడవు నీవె రచియించు సవ్యసాచి
కృష్ణసంవాదమను మహోత్కృష్టకావ్య
మెనర మాపేఁ గృతియిచ్చి ఘనతమీర
విస్తరింపుము లోక పరిశస్తిగాను.

ఈ కృష్ణార్జునవిజయము భక్తిప్రతిపాదకమైనది. ఇందు గయోపాఖ్యానమే కథ. ఇతఁడు జగ్గయమంత్రి పుత్రుఁడు. మల్లికార్జునదేవునకుఁ గృతియిచ్చెను. మూఁడాశ్వాసముల గ్రంథము. ఈతని శతకము లేమియుఁ జిక్కినందున శైలికిఁ బద్యము లీయఁ జాలకపోయితిని. కవి క్రీ॥ శ॥ 1850 ప్రాంత ములవాఁడై యుండవచ్చును.

———

713

# డబ్బీరు నరసకవి

ఇతఁడు కలువాయిశతక మను (శృంగారశతకము) ను రచించి యున్నాఁడు. కలువాయి గ్రామము నందలి కృష్ణుని సంబోధించు మకుటమున్నది. "చెలియ నీ వేగి కలునాయి చిన్నికృష్ణు, తోడుకొని వేగ రాఁగదే తోయజాక్షి" అను మకుటముతో 100 సీసపద్యములు వ్రాసి యున్నాఁడు. విరహిణియగు స్త్రీ తన చెలికత్తెను గృష్ణునిఁ దెమ్మని తన విరహబాధ నంతయు వర్ణించి చెప్పును. కొన్ని పద్యములు రాధి కాస్వాంతనాదుల యందువలె చాలశృంగార భూయిష్టములై యున్నవి. గుహ్యాంగవర్ణనాదు లెక్కువ. ఇది బాలురు, బాలికలు చదువఁదగినది కాదు. డబ్బీరువారు సృష్టికరణములు, విశాఖపట్టణములో నున్నారు. శైలికి రెండు పద్యములు:—

సీ. తిలకంబు నీటుగా దిద్ది మో మటు చూచి
బలుదర్పణముఁ ద్రిప్పి పారవైచు
కురుల కొ ప్పమరించి విరివిగా నటు చూచి
విడినీలములఁ ద్రిప్పి విసరివైచు
కంచుకం బమరించి కడువేడ్క నటుచూచి
పూలబంతుల ద్రిప్పి పుడమివైచు
సొమ్ము శృంగారించి సుందరం బటుచూచి
తెప్పున రత్నముల్ ద్రిప్పివైచు

నిన్నివిధముల నన్ను మోహించి యేలు
మచ్చికల నెట్లు మదిలోన మఱచినాఁడొ

చెలియ నీ వేగి కలువాయి చిన్నికృష్ణ
తోడికొని వేగరాఁగదే తోయజాక్షి.

సీ. కడుబీదకును బెద్దకత్తియుఁ గలదుగా
నాకులు నీకమ్మలాయెఁ గదర
చెంచువానికినైన మించు విల్లుండఁగ
నయ్యయో తుంట విల్లాయెఁగదర
కొఱగానివానికి గుట్టంబు లుండంగ
నడవిచిల్కలఁ నెక్కనాయెఁగదర
యాకృతు ల్రాణుల కందరకుండంగ
నంగహీనపు బ్రితుకాయెఁగదర
చెడుగు బుద్ధుల నట్టుల సెడితి వంచు
నెన్ని చెప్పిన మత్సరంబెచ్చెనమ్మ
చెలియ నీ వేగి కలువాయి చిన్నికృష్ణ
తోడికొని వేగరాఁగదే తోయజాక్షి.

నెల్లూరు జిల్లా, ఆత్మకూరి తాలూకాలో "కలువాయి" గ్రామ మున్నది. ఈ కవి యచ్చటివాఁడేమో? కవి కాల, కుల, నిర్ణయాదుల కాధారములు కన్పట్టవు. విశాఖపట్టణమండలమున డబ్బీరువారు సృష్టికరణములు కలరు. కొంద ఱీతఁ డావంశమునకుఁ జెందినవాఁ డనిరి. సత్యము తెలియదు, ఇది విరహిణిశతకములజాతిలోఁ జేరిన తాడిమళ్ళ రాజగోపాలశతకము, శ్రీశైలమల్లికార్జునశతకముల వంటిది. ఇందు మూతిక పోయి నాయకునితో నాయకి పడుచున్న విరహబాధ వర్ణించి నాయకునిఁ బ్రతిమాలి తీసికొనివచ్చును.

———

714

# రామాజెట్టి

ఇతఁడు "బాలచక్రవేమశతకము" వ్రాసెను. ఇతఁడు కర్త్రకాక లేఖకుఁడేమో యనియే యనుమానముగ నున్నది. ఈ శతకము కదిరిలో వెలసిన మన ప్రసిద్ధ వేమనయోగిని గూర్చియే వ్రాసినది. ఇది కడచిన ఖరసంవత్సరమున వ్రాసిన గ్రంథము. వేమనచరిత్ర మను పెద్దగ్రంథములో నీ శతక ప్రసంగము వ్రాసితిని. ఇప్పు డీ శతకమే దొరుకుట నాకు సంతస మొదవించినది. విషయములు చర్చితములు కావలెను.

## బాలచక్రవేమ శతకము 32 - C. 5 (ADYAR)

కదిరి తూర్పుదిక్కు ఘనతశోభిల్లఁగా
పరగ వర కటారుపల్లి యనఁగ
అచట యునికిఁజేసి యమరియుండుదురయా
బాలచక్రవేమ భవ్యనామ. 104

4 వ పుట 62 పద్యమునుండి 106 పద్యములు గలవు.

తల్లి దండ్రి యన్నదమ్ము లాత్మసఖులు ఎలమి బంధువులాది యెల్లజనులు
గలిగి వర్ధిల్లి రావూరు ఘనతమీర బాలచక్రవేమ భవ్యనామ!

సంపూర్ణము

శ్రీకృష్ణార్పణమస్తు, శ్రీ శ్రీ శ్రీ జేయునూ.

———

917

717.

# అనుబంధము

★

## ప్రథమ భాగము

## (1150 - 1500)

★

శ్రీ నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ.,

ఆంధ్ర శాఖాధ్యక్షులు

మదరాసు విశ్వవిద్యాలయము.

718

# మల్లికార్జున పండితారాధ్యులు

కవులచరిత్రలో మల్లికార్జునపండితారాధ్యులను గూర్చి తెలిపినవారిలో సుబ్బారావుగారు మొదటివారు. వారికి, ఆ నాటికి (క్రీ. శ. 1923) కీర్తిశేషులు కొమర్రాజు లక్ష్మణరావుగారు ప్రకటించిన శివతత్త్వసారమే ఆధారము. శివతత్త్వసారమున లభ్యమైన 489 కందపద్యములకంటె, వేఱుగా నొకటి రెండు పద్యములు లక్షణగ్రంథములయం దుదాహృతము లగుటచేత, వారింకను కొన్ని పద్యము లం దుండవలెనని యూహించిరి. శ్రీ సుబ్బారావుగారు, పై సందర్భమును పరిశీలించి, శివతత్త్వసారమున వేయిపద్యము లుండునని యొక నిర్ణయమునకు వచ్చిరి. చూడుఁడు వారి వాక్యములు. పుట. 2. "ఐనను 'శివా' యను సంబో ధనమే హెచ్చుగా వాడినందున నిది శివసహస్రముగ గ్రహించి యుండిన నుండవచ్చును." పుట 5. "ఈ యూహా కవి శివ తత్త్వసారమును సహస్రముగా వ్రాసియుండు నను నా యూహాకు బలమిచ్చుచున్నది."

రమారమి ముప్పదినాల్గేండ్ల క్రిందట సుబ్బారావుగా రూహించినది నేడు యథార్థముగాఁ బరిణమించినది. ఇది యొక్కటియే వారి పరిశోధనా దీర్ఘదర్శిత్వమునకు తార్కాణ.

## – కన్నడానువాదము –

ఒక దశాబ్దికింద, కన్నడభాషలో "శివతత్త్వసారము" అను గ్రంథము లభించినది. పరిశీలించి చూడగా నది మల్లికార్జునపండితుని తెలుఁగుగ్రంథమునకు కన్నడాను వాద మని స్పష్టమైనది. కన్నడానువాదమును మల్లికార్జున పండితుఁడే రచించినట్లుగా నందలి యంకితాంక పద్యమే చాటుచున్నది. కన్నడ శివతత్త్వసారము కూడ పూర్తిగ లభింపలేదు. కాని తెలుఁగున లేని పద్యము లందు కాన వచ్చుటయేకాక పద్య సంఖ్య - 184 నుండి 491 వఱకును, 725 నుండి 740 వఱకును కన్పట్టుచున్నది. దీనినిబట్టి తెలు గున కూడ యీ పద్యము లుండి యుండవలెననియు నందుచే వేయి పద్యము లుండుట సంభావ్యమని నిర్ణీతమైనది.

శివతత్త్వసారము "శతకము" అను నభిప్రాయమును ప్రప్రథమమున లక్ష్మణరావుగారు వ్యక్తపఱచిరి. సుబ్బా రావుగారు దానిని బలపఱచిరి. కాని యిందును సుబ్బారావు గా రొక క్రొత్తసూచనను గావించిరి. వారు 4వ పుటలో – "ఇదియే సిద్ధాంత మనుట కట్టివా రీ కవి వ్రాసిన శతక మును చూపవలసియుండురు." నేఁడు మల్లికార్జునపండితుని శతక మొకటి బయల్పడినది. అది సంపూర్ణముగా లభ్యము కాలేదు. కాని ఈ క్రిందిపద్యము మాత్రము లభించినది.

"లోకము లెల్ల నీ తనువులోనివ నీ వట యెంతకల్గుదో
నాకప పద్మసంభవ జనార్దను లాదిగ నెల్ల పెద్దలుఁ
నీ కొలదింత యంత యన నేరక మ్రొక్కఁదొడంగి రన్న ని
న్నేకరణిం నుతింతు పరమేశ్వర శ్రీగిరి మల్లికార్జునా."

విశేష మేమనఁగా నీ శతకమునే సోమనాథుఁడు శివ తత్త్వసారమునకు ముందు చేర్చి 'శతకంబు, శివతత్త్వ సారము' అని పేర్కొన్నాఁడు. శివతత్త్వసారము శతకమని అతఁ డెచ్చటను సూచించి యుండలేదు. శివతత్త్వసారము శతకమే యైనచో "శివతత్త్వసార గద్యపద్యసమితిఁ జెప్పినట్టి మల్లికార్జున పండితయ్యగారిని" యని అనుభవ సారమున వ్రాసిన వాక్యమునకు నర్థములేదు. అచటి శతకమను మాట లేకపోవుటయే కాక 'గద్యపద్య' అని యుండుటచే లక్ష్మణ రావుగారు గద్యలో కూడ నొక శివతత్త్వసారమును వ్రాసెనా? యని సందేహపడవలసి వచ్చినది. శివతత్త్వ సారము శతకము కాదనుటకు వే ఱుపపత్తి లేమియు నవసర ములేదు. చిత్రమేమనఁగా పైనుదహరించిన శతకమునకు కన్నడమున యనువాదము లభించినది. దాని మొదటి పద్యమిది.

శ్రీపతి వాక్పతి పరిముఖదేవతగళ్ బహువేదసారవా
గ్రూప గళింద కాణదిహ శైవమహత్త్వ మనల్పబుద్ధి యిం
రూపి సలాసమర్థన కృతార్థన దంతహానల్బదిర్క్ చి
ద్రూపన వాచ్యనం నుతిపఁ శివపర్వత మల్లికార్జునా!

ఇది తెలుఁగు శివతత్త్వసారమందలి మొదటి పద్యమునకు వృత్తరచన

"శ్రీపతి వాక్పతి ముఖ్యమ
హాపురుషులు నెఱుఁగనోప రతివాఙ్మనస
వ్యాపారమైన నీ నిజ
రూపం బెట్టిదని నే నిరూపింతు శివా!

"శతకవాఙ్మయసర్వస్వము" అను గ్రంథమున మొదటి 26 పుటలలో మల్లికార్జునపండితారాధ్యులజీవితము గలదు. అందు చర్వితచర్వణములైన విషయములేగాని నూతనము లేకపోవుట సరికదా! అసంబద్ధములగు ననవసరప్రసంగములే కలవు. "శివతత్త్వసారము శతకముకాదు, శ్రీగిరి మల్లికార్జునశతకము శతకము" అను విమర్శకాభిప్రాయమును తగిన యుపపత్తులు చూపకయే తీవ్రముగ విమర్శించుటయే కాక, అంతకు ముందే విద్వల్లోకములో వెల్లడియైన శ్రీగిరిమల్లికార్జునశతకమునందలి పై పద్యమును కూడ యుదాహరింపలేదు!* ఇట్లే

---

* పై పద్యము సర్వస్వకర్త తన గ్రంథము 12 వ పుటలో నుదాహరించిన తారణ ఫాల్గునమాస భారతి - (1949 జాన్యువరి) వ్యాసములో వివరముగా వ్రాయబడియేయున్నది. వారా వ్యాసములో నొకభాగమును విమర్శించుచు ఆ వ్యాసమందే గల పై పద్యము నుదాహరింపకపోవుట చూడగా, ఆ వ్యాసమును వారా మూలాగ్రముగ చదువలేదని స్పష్టమగుచున్నది. పరిశోధనయం దిట్టి యపాత్రిమాణిక రచనలు గావించుట శోచనీయము.

శివతత్త్వసారము నందలి మతసంప్రదాయములను గూర్చి ప్రామాణికపు ప్రాతలు కన్పట్టుచున్నవి. వాని నన్నింటిని గూర్చి చర్చించుట కిది యవసరముకాదు. శతకవాఙ్మయసర్వస్వమున నున్న శతకకవులను గూర్చి ప్రాయునప్పు డొల్లల అందలి విషయములు విమర్శింతును. దానికి "శత. స" అను సాంకేతిక ముపయోగింతును.

గ్రంథసూచి:- తెలుఁగు కవులచరిత్ర ని. వేంకటరావు
మదార్సు విశ్వవిద్యాలయప్రకటితము
పండితత్రయము - వ్యాసము.
ఆంధ్రపత్రిక ఆంధ్రరాష్ట్రావతరణసంచిక - 1953.

## పాల్కురికి సోమనాథుఁడు

పాల్కురికి సోమనాథుని కాలమును గూర్చి యిటీవల కొన్ని వాదప్రతివాదములు బయలుదేరినవి. అతఁడు క్రీ.శ. 1190-1250 ప్రాంతమువాడను విషయమును సుబ్బారావు గారు సోపపత్తికముగా నిర్ణయించియున్నారు. అదియే పది పండ్రెండేండ్లు కిందటివఱకును ప్రామాణికముగ నిలిచినది. ఈ వెనుక సోమనాథుఁడు క్రీ.శ. 1295-1325 ప్రాంతమువాఁడను వాదమును కొందఱు లేవదీసిరి. కాని శైవవాఙ్మయమున పరిశ్రమచేసిన ప్రామాణిక విద్వాంసు లెల్లరును దీనిని ఖండించిరి. ఈ వాదమును గూర్చి యొక గ్రంథముకూడ

వెలువడినది. శతకవాఙ్మయసర్వస్వమున కూడ నీ రెండవ వాదమే ప్రతిపాదింపబడినది. ఈ వాదము బహుముఖముగ, సునిశితముగను పరీక్షించి శ్రీ బండారు తమ్మయ్యగారు రామూలాగ్రముగ దీనిని ఖండించి, తిరిగి తలయెత్తకుండఁ జేసిరి.[1] ఈ నాడు సుబ్బారావుగారి కాలనిర్ణయమే సర్వాంగీకృతమైనది. సోమన వృషాధిపశతకమును గూర్చి తొలుత వివరముగాఁ దెల్పినవారు సుబ్బారావుగారే!

## యథావాక్కుల అన్నమయ్య

అన్నమయ్యను గూర్చి, యాతని సర్వేశ్వరశతకమును గూర్చి యీ వఱకును ప్రాయఁబడినవాని[2] నుండి కొన్ని విషయముల నిందు తెలుపుచున్నాఁడను.

అన్నమయ్య కృతి భావములచేతనే గాక భాషచేతను శైవవాఙ్మయమునకు సంబంధించినది. కావున నీతఁడును, ననెచోడ, పాల్కురికి సోమనాథాదులవలె "శివకవి".

---

1. క్రీ. శ. 1952 లో బసవపురాణ ద్వితీయముద్రణ పీఠికయం దీ వాదమును ఖండించిరి. (పీఠికాకర్త నిడుదవోలు వేంకటరావు) 1954 లో పరిశోధన సోమనాథుని ప్రత్యేక సంచిక యందు నీ వాదము పూర్తిగ పై విద్వాంసులు పరాస్తము చేసిరైచిరి. సోమనాథుని గ్రంథములు, కాలము మున్నగునవి తెలుసుకొనుటకు పై రెండునుగాక శ్రీ బండారు తమ్మయ్యగారి పాల్కురికి సోమనాథుని జీవితము అను గ్రంథము కూడ చాల ముఖ్యమైనది. పై మూడును పరిమాణిక రచనలు.

2. భారతి తారణ ఫాల్గున సంచిక - తెనుఁగుకవులచరిత్ర పుటలు 351-377.

అన్నమయ్య కృతియందు శివపంచస్తవములలో, మహిమ్నము, మల్లాణము అనామయము, హలాయుధము అను నాలుగు స్తవముల నుండి శ్లోకముల నేరి వాని కాంధ్రాను వాదము గావించి యున్నాడు. మఱియు, మల్లికార్జున పండితుని శివతత్త్వసారము నుండియు పండితారాధ్యచరిత్రము నుండియు కొన్ని పద్యద్విపదలకు పద్యానువాదము గావించియున్నాడు. తనకు పూర్వమందు గల శైవాచార్యుల వాక్యములను యథామాత్యకముగా ననువదించుటచేతనే యీతనికి యాథావాక్కుల అన్నమయ్య అను పేరు వచ్చినది.

పుష్పదంతవిరచితమైన మహిమ్నస్తోత్రమునందలి శ్లోకానువాదములను సర్వేశ్వర శతకమునందు గాననగును. మచ్చున కొక యుదాహరణము.

హరిస్తే సాహస్రం కమలబలి మాధాయ పదయో
ర్యదే కోనే తస్మిన్ శజముదహరన్ నేత్రకమలం
గతో భక్త్యుద్రేకో పరిణతిమసౌ చగర్చినపుషా
త్రయాణాం రక్షాయై త్రిపురహర జాగర్తి జగతాం.

19 వ శ్లోకము.

సమయోద్దిష్ట సహస్రపంకరుహ పూజాపూరణార్థంబు నే
త్రము విష్ణుండు సుభక్తి యేర్పడ భవత్పాదంబు లర్చించి చ
క్రము నీచే గొని దైత్యకోటి ననిలో ఖండించె దా నీ పద
క్షమతాసేవ సమస్తదేవతలకున్ సత్త్వంబు సర్వేశ్వరా. 137

## మల్లాణస్తవము (మల్లాణకవి విరచితము).

శ్లో॥ "బాలోపి సంస్మరణ మాత్రి మచేత నస్తే
లింగం కరోతి హరపాంసు మయం వినోదాత్
అత్యంత దేశ ధన ధాన్య సమృద్ధి భాజి
రాజ్యం కరోతి హతకంటక మున్నతంచ. (34)

"క్రీడా ప్రపంచ నిరత శ్శిశవో భృవంత
మారాధయంతి ....." (12)

ఆడంబోయిన చోట బాలురు వినోదార్ధంబు పాషాణముల్
గూడంబెట్టి శివాలయం బనుచు పేరొక్కన్నంతటం జేసి నా
రాడం బోయి సురాంగనాకలిత దివ్యారామ చింతామణి
క్రీడాశైల విహారులై వెలయుటల్ గీర్తింతు సర్వేశ్వరా!

## అనామయస్తవము (దండి మహాకవి రచితము).

శ్లో॥ యోగీ భోగీ విషభుగమృత శ్శస్త్రపాణిస్తపస్వీ
శాంతః క్రూర శ్శమిత విషయ శైలకన్యా సహాయః
భిక్షావృత్తిః భువనపతిః శుద్ధిమా నస్థిమాలీ
శక్యోజ్ఞాతుం కథమివ శివత్వం విరుద్ధస్వభావః

సకలాధీశ్వర పట్టభద్రుండవు భిక్షాగామి వత్యంత శాం
తకళాత్మ్రండవుఁ గాదమూర్తి వతిసౌందర్యాంబికా సంగమా
ధికలోలుండవు దివ్యయోగివి మదిం దెల్లంబుగా నెట్టి వా
రికి దా శక్యమె నీ నిజం బరసి చర్చింపంగ సర్వేశ్వరా.

## హలాయుధస్తవము (హలాయుధ విరచితము.)

"యత్ప్రత్యక్షం సకలభువనాశ్చర్య భూతం విభాతి
జ్యోతిర్లింగం కనకకపిశం శ్రీగిరా వ్యోమ్ని దివ్యం
తత్పశ్యంతః శివసుకృతినస్త్యక్త సంసారబంధా
స్త్వత్కారుణ్యా చ్చిరగణ పదప్రాప్తి భాజో భవంతి॥"

ధరణిం బాల్కిన భక్తనిర్మిత మహాస్థానంబులై యొప్పు శ్రీ
గిరి ముఖ్యంబగు దివ్యతీర్థముల భక్తింజూచిరే వారి దు
స్తరదోషంబులు వాయు నన్న మటి సాక్షాద్భక్తులం జూచినం
బరమార్థంబుగఁ బాయడే నరుల పాపంబెల్ల సర్వేశ్వరా! 88

శివతత్త్వసారము నుండియు ననుకరణములు గలవు. ఉదాహరణమున కొకటి.

ఏ దేశంబున నే పురి
నే దెస వసియించి యుండు నిల శివభక్తుం
డా దేశంబున నా పురి
నా దెస వసియించి యుండు హరతీర్థంబుల్ (207)

ఏ దేశంబున నే దిశాముఖమునం దే యూర నే వాడ మీ
పాదాభ్యర్చన సేయు నిర్మలుఁడు సద్భక్తుం డొకం డుండు నా
యాదేశంబును నా దిశాముఖమును న్నా యూరు నా వాడ గం
గాది స్నాననదీ ప్రవాహ ఫలదంబై యొప్పు సర్వేశ్వరా! (119)

## శివదేవయ్య

### శివధీమణి శతకము.

మనకు లభ్యమైన యీ శతకమునందలి రెండు పద్యములలో నీ క్రింది పద్యమును తిక్కనసోమయాజి మహాభారతమున ననుకరించి యున్నాడు.

ఉ॥ ప్రాణము నపానుఁ గూర్చి యల పామురఁ గదల్చి తదూర్ధ్వ కీలితో
ద్యాణము నొత్తి మేను దృఢమై నిగుడం బిగియించి దృష్టులం
ఘోణము చేర్చి యీ ప్రణవ ఘోషణముఁ విని యందు మానస
క్షీణము సేసినం బసనసిద్ధుఁడనా శివదేవధీమణీ!

శివదేవధీమణి శతకము.

తిక్కన - యనుశాసనిక పర్వమున శివపార్వతి సంవాదము.

ఉ॥ పాణి నపాను నందును నపానునిఁ బాణిని యంచు నిల్పి ని
ర్వాణముఁ గోరి చిత్తము దిరంబుఁగఁ బట్టుఁగఁ బ్రాణ సంయమా
క్షీణత దేహమధ్య శిఖిఁ జిమ్మఁగఁ దత్త్రియ మొంది మూర్ధ పా
రీణతఁ గోర్కి సల్పు నపరిచ్యుతిఁ దద్గతుఁడైన యోగికిన్ (5-260)

మఱియు సౌప్తికపర్వములో ధర్మరాజునకుఁ గృష్ణుఁడు శివ ప్రభావము చెప్పు సందర్భములో

ఉ॥ తెల్లమిఁ గాఁగ నేను శివదేవు నెఱుంగుదు

అని యుండుట, తిక్కన శివదేవయ్య నెఱుంగునని ధ్వనించుచున్నది.

కాకతీయగణపతిదేవచక్రవర్తి కడకు తిక్కన వెళ్ళినప్పుడు శివదేవయ్యను గూర్చి "ఈతఁడు సాక్షా దీశ్వరుఁడే కాని మనుష్యమాత్రుఁడు కాఁడు" అని చెప్పుటయు, భీష్మ పర్వమున నీతని కృతియగు పురుషార్థసారమును "పురుషుఁడు పురుషార్థసారభూషణుఁడు గదే" అని ధ్వనింపఁ జేయుటయు తిక్కనపై శివదేవయ్య ప్రభావము స్పష్టపఱచుచున్నది. ఈతఁడే, ఆంధ్రకవితాపితామహుఁడన్న బిరుదము ధరించిన వారిలో మొదటివాఁడు.

చూడుడు. వ్యాసము ప్రథమాంధ్రకవితా పితామహుఁడు - శివదేవయ్య - భారతి.

ని. వేంకటరావు.

# చక్రపాణి రంగనాథుఁడు

పాల్కురికి సోమన సమకాలికుఁడును, నాతని శిష్యుఁడును, నగు చక్రపాణి రంగనాథుఁడు, తొలుత వైష్ణవుఁడై సోమనతో వాదించి, యోడి, యాతనివలన శివదీక్షపొందిన వెనుక శివపరములగు కృతు లనేకములు రచియించెను. రంగనాథుని చరిత్ర కన్నడ భాషలోఁ దెలిపిన సిద్ధనంజేశకవి, వృత్తశతకములను, కందశతకములను నాతఁడు వెక్కులు రచియించినట్లు తెలిపియున్నాఁడు. వాని యవి మనకు లభ్యము కాలేదు. వాని యందలి కొన్ని పద్యములు మాత్రము లభించినవి.

వృత్తశతకము – "గిరిజాధినాయకా" అను మకుటము.

చ॥ అదలని తేరు, తేరునకు నాదరువైతగు విల్లు, వింటికిం
గుదురని నారి, నారి పయిఁ గూర్చు శరంబు, శరంబు బొడ్డునం
బొదలిన యంత, యంతముఖముల్ నిజవాసములైన గుట్టముల్
చెదరక నీకు నెట్లు పనిసేయునయా! గిరిజాధినాయకా"

కందశతకము – "చంద్రాభరణా" అను మకుటము.

క. జడలల్లి భూతి పూయని
పొడవులఁ బొడగాన మాది పురుషులలోనన్
నడుమంత్రపు సమయంబులు
జడమతు లలరించుకొనిరి చంద్రాభరణా!

క. ఫాలతల భస్మ రేఖలు
మే లెవ్వఁ డెఱుంగ నేర్చు మృగమదపంక

వ్యాలేపనాది రుచులకుఁ
జాలింపఁడు గాక బాల చంద్రాభరణా!

## శరభాంకుఁడు

ఈతఁడు రచియించిన "శరభాంకలింగమా" అను మకుటము గల వృత్తపద్యశతకము ముద్రితమై ప్రచారమున నున్నది. శరభాంకుఁడు ద్వితీయ ప్రతాపరుద్రుని మంత్రి యైనట్లు ప్రతాప చరిత్రము చెప్పుచున్నది. తురుష్కులు తెలంగాణముపై దండెత్తి వచ్చినప్పుఁ డీతఁడు చెప్పిన

"చాపముగా నహార్యమునుఁ జక్రిని బాణముఁగాఁగ, విల్లుఁగా
బాపదొరం బొనర్చి తలపం ద్రిపురంబులఁ గాల్పవే మహో
ద్దీపిత తీవ్రకోపమున దేవతలెల్ల నుతింప నాటి విల్
పాపపు ఢిల్లి మీఁద తెగఁచాపఁగదే శరభాంకలింగమా!

పై పద్యమును క్రీ. శ. 1560 ప్రాంతమున నున్న సులక్షణసారకర్త యుదాహరించి యున్నాఁడు. పై పద్యము ముద్రితప్రతిలో లేదు. శతకము వీరశైవభక్తిప్రతిపాదకము. శరభాంకుని, వేమన, ఎడపాటి ఎల్లన, రాజలింగకవి, నాగర ఖండ రచయితలును పేర్కొనుటచే నీతఁడు మంత్రి శిఖా మణియును, మాన్యేతరమైన కవివతంసుడనియుఁ జెప్ప వచ్చును.

శరభాంకలింగ శతకము వీరశైవభక్తిప్రతిపాదకము, శివభక్తుల కథలందు ప్రధానముగా ప్రపంచితము లైనవి. మచ్చనకు రెండు పద్యము లుదాహరించుచున్నాను.

ఉ॥ ధాత కపాలమాలికలుఁ దాల్చఁగలేని సరోజనాభునిన్
నాతిఁగఁ జేయలేని, ఫణినాథుని, ముద్దిక లందలేని యా
యీతరి బీద వేల్పులకు నేమని మొక్కుదు మొక్కినంతనే
చేతులతీటయు నొ్నసలిచేటుఁ గదా శరభాంకలింగమా!

ఉ॥ పొరిపొరి మేకమాంసములు బొక్కుచు నిక్కుచు సోమయాజియై
సురపురి కేగి రంభకడ సొక్కుచు సోలుచు గామయాజియై
ధరణికి డిగ్గి యిండ్లకడ దాస్యముచేయుచుఁ గర్మయాజియై
సొరి దిరుగాడు కామి మిముఁ జూడడయా శరభాంకలింగమా.

## ఎఱ్ఱాప్రెగ్గడ

ఈతఁడు స్వగ్రామమగు గుడ్లూరియందు నెలకొన్న నీలకంఠేశ్వరుని పేర నొక శతకము రచియించినట్లు విమర్శకు లభిప్రాయపడుచున్నారు. ఆ శతకమంతయు లభ్యముకాలేదు. లభ్యమైన పద్యము నీ క్రింద పొందుపరచుచున్నాను.

ము॥ నినుసేవించినఁ గల్గు మానవులకున్, వీటీవధూటీఘటీ
ఘనకోటీశకటీ కటీతటిపటీ గండేభవాటీ పటీ
రనటీ హారిపటీ సువర్ణమకుటీ పర్యంకోటి కాపేటికల్
కనదామ్నాయ మహాతురంగ! శివలింగా! నీలకంఠేశ్వరా!

## శ్రీగిరికవి

మడికిసింగన సకలనీతిసమ్మతములో శ్రీగిరి శతకములోని దని యీ క్రిందిపద్య ముదాహరించి యున్నాఁడు.

సీ. జీతంబు గిలిబిలి చిలుకలు దూరంబు వహోఁజూడ నదిపొల్ల వ్రాఁత కల్ల
అపరాధములుకోటి నృపుఁజంపఁడను పాటి మాన్యత వెడ నెడ మాటబొంకు
కోపంబు ముమ్మడి కోలాసనలు మడి సత్య మారజవిూగి జమలి తొట్టు
ఆచార మెడఁ దప్ప నాశ్రమ మట్టట్టు దొరతనం బది పూఁత దురము లేఁత

ఆ.వె. చరిత మెల్ల నిందర్జిజాలంబు తలఁ పెల్ల నెల్లిదంబు మాట లెల్ల దంబ
మిట్టి కుమతిఁ గొల్చి యెవ్వాఁడు మనసోపుఁ జిరతరప్రకాశ! శ్రీగికీశ!

సింగన యుదాహరించిన శతకమునకుఁ గర్త శ్రీగిరి. ఈతఁడు క్రీ. శ. 1315 ప్రాంతమున నున్నట్లుగా నా సంవత్సరమున నీతని కొసగఁబడిన దానశాసనమును బట్టి తెలియుచున్నది. మఱియు నీతఁడు రెడ్డిరాజులలో ప్రథముఁడగు భోలయ వేమారెడ్డిచే సమ్మానితుఁడు. శాసనములలో నీతఁడు 'ప్రథమకవి' యని పేరొఁకనఁబడినాఁడు. నవనాథ చరిత్ర పద్యకృతిగా రచించిన కవి యీతఁడే యైయుండఁ దగును. ఈతఁ డెట్టాప్రగడ సమకాలికుఁడు. ఈతఁడు మల్లి కార్జునపండితుని వంశమువాఁడని యొక శాసనమునఁ గలదు. ఈ శతకమున పై పద్యము తప్ప గ్రంథము లభింప లేదు.

## ఏకామ్రనాథకవి

### అన్యవాదకోలాహము

శతక కవుల చరిత్రమున తృతీయ భాగమున వర్ణితుఁ డైన సోమేశ్వరారాధ్యులు అన్యవాదకోలాహల గ్రంథకర్త

కాడు. కొన్ని ప్రతులలో శివయోగీంద్రకృతమని యున్నది. శివయోగియు గ్రంథకర్తకాడు. గ్రంథరచయిత నైవా చార్యపరంపరలో నొకఁడగు ఏకోరామనాథుఁడు. ఈ పేరు శతకమున ''ఏకామ్రనాథ''శబ్దముగ రూపాంతరమునందినది. ఈతఁడు పాల్కురికి సోమనాథుని గ్రంథములోని విషయము లన్నింటిని సంగ్రహించి యున్నాఁడు. ఈ ఏకోరామనాథుడు మల్లంపల్లివారి మూలపురుషుఁడు. ఈతఁడు క్రీ. శ. 1350 ప్రాంతమువాఁడు. కావున నితఁడును ప్రథమభాగమున చేర్చఁ బడినాఁడు.

(చూ. 'మల్లంపల్లి బుచ్చికవి' అను నావ్యాసము. త్రిలింగ, జాన్యవరి 1955)

## రావిపాటి త్రిపురాంతకుఁడు

ఈతని 'అంబికాశతకము' నుండి సుబ్బారావుగా రుదాహరించిన వానికంటె పద్యములు వేఱేమియు లభింప లేదు. అతని కృతి త్రిపురాంతకోదాహరణము నాచేత పూర్తిగ సంపాదితమై విపులమైన పీఠికతో ప్రకటితమైనది. ఈ గ్రంథ ప్రకటనమే నవీన వాఙ్మయమున, ఉదాహరణ శాఖ పునరుద్ధరణము చెందుట కాధారమైనది. ఆ నెనుక ''ఉదాహరణవాఙ్మయచరిత్ర'' మను పేర యీ శాఖావా ఙ్మయచరిత్రము నంతను గ్రంథరూపమున ప్రకటించితిని.

నేటికి నిది యొక్కటియే యీ శాఖాచరిత్రమును తెల్పు ప్రామాణిక గ్రంథము.

పుట 86 లో "పాల్కురికిసోమనాథుఁ డుదాహరణ ములు రెండు వ్రాసినట్లు నిదర్శనము" అని యున్నది. అవి రెండును నేఁడు లభ్యమైనవి. ముద్రితములైనవి. ఒకటి సంస్కృతము, ఒకటి తెలుఁగు. రెండును బసవనిఁగూర్చినవియే రెండును సంస్కృతాంధ్రవాఙ్మయముల నుదాహరణశాఖకు శ్రీకారము చుట్టినవి.

## పెద్దయకవి

జక్కన విక్రమార్కచరిత్రమున, తన తాత యగు పెద్దయకవి నెల్లూరి తిరుక్కాళత్తివిభు సభయందు ప్రసిద్ధి వహించె నని చెప్పుచు నాతఁ డొక శతకమును రచియించె నని యిట్లు వ్రాసి యున్నాఁడు.

"సీ. సంస్కృత ప్రాకృత శౌరసేన్యాదుల
గడియలో నొక శతకంబుఁ జెప్పఁ."

అనగా, నొక శతకములోనే, సంస్కృత ప్రాకృతాది భాష లన్నియు వ్రాసియున్నాడని తెలియవచ్చుచున్నది. దీనినిఁబట్టి తెలుఁగు కవు లా కాలమున ప్రాకృత భాషలో కవిత్వము చెప్పెడువారని గ్రహింపవచ్చును. శతకము లభ్యము కాలేదు. ఈతని కాలము క్రీ.శ. 1350 ప్రాంతము.

## వటమూలుఁడు

ఈతనిని వేమన, తన గురువులలో నొకనిగా పేర్కొని నాడు. ఈతని శతకము "వటమూలమందిరా" అని పేరు గలది. ఇది వేదాంతవిషయికమైనది. గ్రంథమంతయు లభ్యము కాలేదు.

ఉ॥ సాఁగిన కోపవహ్ని నిజశాంతజలంబుల చల్లనార్చి యా
శాగిరులన్ నివృత్తి కులిశాహతి నుగ్గుగఁ జేసి యత్తమో
నాగవిభున్ వివేకమృగనాయకుచే నణఁగించి లోన సం
యోగ వియోగముల్ విడువ యోగియగున్ వటమూలమందిరా!

ఈతఁడు వేమన గురువు గాన క్రీ. శ. 1450 పూర్వాంతమువాఁడు. ఈతనిని తురగా రామకవి, అయ్యంకి బాలసరస్వతి కవులు కవిస్తుతిలో స్తుతించిరి.

## తాళ్ళపాక అన్నమయ్య -
## తాళ్ళపాక అన్నమాచార్యుఁడు *

పై యిమువురు నొక్కవ్యక్తియే. ఈనాడు తాళ్ళపాక వారి వృత్తాంతము, శాసనముల మూలమునను, తిరుపతి దేవస్థానమువారు ప్రకటించిన అన్నమాచార్యచరిత్రమును, శృంగారాధ్యాత్మిక సంకీర్తనముల మూలమునను, తద్వంశీయుల

* ఈ కవి చరిత్రము - శతకకవులచరిత్రము యొక్క ద్వితీయభాగములో నున్నది.

కృతుల మూలమునను సమగ్రముగాఁ దెలియవచ్చు చున్నది.

అన్నమాచార్యులనాఁ శ్రీ దివ్యతిరుపతిక్షేత్రమున సంకీర్తనాచార్యులు. పదకవితాపితామహుఁడు లని ప్రఖ్యాతి వహించినవాఁడు. సంకీర్తన వాఙ్మయ సృష్టయైన మహనీయులు. వారు వేలకొలది సంకీర్తనలనే గాక ద్విపదలో రామాయణ మును కూడ రచించిరి. వారి జీవితకాలము 96 యేండ్లు (1408 - 1503). వీరి శతకరచన శ్రీవేంకటేశ్వర శతక మును నేను సంపాదించి నావిళ్లనారిచేఁ బ్రకటింపఁజేసితిని. శతకరచన శృంగారపరముగా చేయుటకు దారితీసినది రావి పాటి త్రిపురాంతకుఁడు. ఆ మార్గమును క్షీణము చేసినది అన్నమయగారు. ఈ శతకమకుటము వేంకటేశ్వరుని పేర నున్నను, దానిలో ప్రతిపద్యమున నలమేలుమంగ ప్రసక్తియే వచ్చుచుండును. ఆ దివ్యదంపతుల శృంగార మిందు ప్రతిపా దింపబడినది. తెలుఁగున వెలువడిన శృంగారశతకముల కిది మేలుబంతి. తాళ్లపాకవారినిఁ గూర్చి వివరములు తెలియని యాకోజులలో (1923 లో) లభ్యమైన విషయము లన్నిం టిని సేకరించి ప్రచురించిన వారిలో సుబ్బారావుగారు ప్రథములు.

## కానుకొలను అన్నమయ్య లేక అన్నమరాజు

అమరుకాంధ్రీకరణ కర్తలలో కానుకొలను అన్న మయ్య మొదటివాఁడు. ఈతని కృతి సంపూర్ణముగ మనకు లభ్యము కాలేదు. మొదటి శ్లోకమున కాంధ్రీకరణము, ప్రబంధరత్నాకరమున జగ్గన యుదాహరించి యున్నాఁడు.

"ఊ॥ చులుకనఁ జాపమున్ దిగుచుచోఁ గటకాముఖపాణిమీఁదఁ బె
ల్లాలయు నఖాంశులం గదిసి యొప్పెడు కెంజిగురాకు గుత్తిచే
నలవడి కర్ణపూరమున నంటిన తుమ్మెదవోని పార్వతీ
లలన కటాక్షదృష్టి మనలం జరితార్థులఁ జేయుఁ గావుతన్"

ఈ యన్నమరాజు క్రీ.శ. 1484 లో నున్నట్లు శాసన మున్నది.♦ కావున నీతఁడు క్రీ. శ. 1500 ప్రాంతమువాఁడు. కాని యీ గ్రంథము లభ్యము కాలేదు.

## గంగాధరకవి*

చెన్నమల్లేశశివలింగ శరణుశరణు అను మకుటముగల శతకమును రచియించిన గంగాధరకవి గురుబసవన్న శిష్యుఁ

---

♦ కవి కాలనిర్ణయము - శాసనాధారములు - భారతి సం. 26. పుట 21. — ని. వేంకటరావు.

* ఈకవి చరిత్రము - శతకకవుల చరిత్రము తృతీయ భాగములో నున్నది.

డనని, విభూతిపుర వాసుఁడ ననియు చెప్పుకొన్నాఁడు. ఈ గురుబసవన్న క్రీ. శ. 1450 ప్రాంతమువాఁ డని కర్ణాటకవి చరిత్ర చెప్పుచున్నది. కావున నాతని శిష్యుఁడగు గంగాధర కవి 1450 - 1500 ప్రాంతమువాఁ డని చెప్పదగును. ఇతఁడు కూడ పశ్చిమభాగములో చేర్చఁదగినవాఁడు కావున నిందు చేర్చితిని.

## పెద్దగడపల్లి పోతయ్య

ఈతఁడు గోదావరీనదిని వర్ణించుచు నొక శతకమును రచియించి యున్నాఁడు. అది మత్తేభవిక్రీడితవృత్తములతో నొప్పినది. శతకశైలి లోకోత్తరమైనది. శతకమంతయు లభ్యము కాకపోవుట దురదృష్టము. ఈ క్రింది పద్యమును చదువుడు.

మ॥ స్థిరపుణ్యోదయమేదినీందువదనా సీమంతవీథీ లస
ద్గురు ముక్తాఫలసూత్రమో? సురుచిరశ్రోణీపురంధ్రీయశో
ధర ధమ్మిల్ల లతాంతమాలికయొ? భూతస్వీ కుచశ్రీ మనో
హర సువ్యానమొ నాఁగ నీదగు ప్రవాహం బొప్పు గోదావరీ.

ఈతఁడు వ్రాసిన యొక పద్యమయశాసనమును బట్టి క్రీ.శ. 1466 లో నున్నట్లు తెలియుచున్నది. కావున ప్రథమ భాగమున జేర్చితిని.

## విరూపాక్ష కవి*

శ్రీకాళహస్తిలింగశతకమును రచియించిన విరూపాక్షకవి క్రీ.శ. 1600 – 1700 మధ్య నున్నవాఁడని శ్రీసుబ్బారావుగారూహించిరి. వారు వ్రాసినట్లుగా నీ శతకమున వీరశైవాచారము లుగ్గడింపఁబడినవి. కావున నీతఁడు శివకవులలోనివాఁడు. తనతండ్రి పాపయ యనియు తనతాత శ్రీగిరి యనియు – "పావన శ్రీగిరి పాపవిభుని యాత్మ జాతుండ విరూపాక్షాహ్వయుండ" అన్న పద్య పాదముల వలన తెలియఁజేసి యున్నాఁడు. శ్రీగిరికవి క్రీ. శ. 1315 ప్రాంతమువాఁడని యాతని చరిత్రమున వ్రాసియున్నాఁడు. విరూపాక్షకవి యాతని మనుమఁడు గాన క్రీ.శ. 1400 ప్రాంతము వాఁడని నిర్ణయింపవచ్చును. కావున నీతని ప్రథమ భాగములో ననుబంధమున చేర్చితిని.

## సదానందయోగి

శతక కవుల చరిత్రమున చతుర్థ భాగమున మొదట నున్న సదానందయోగి క్రీ. శ. 1450 – 1500 మధ్య నున్నట్లుగా నీ నడుమ ప్రకటితమైన ఈశ్వరఫణిభట్టకృత పరతత్త్వరసాయనమును బట్టి తెలియు చున్నది. ఫణిభట్టు –

---

* ఈకవి చరిత్రము శతకకవుల చరిత్రము - ద్వితీయభాగములో నున్నది.

క్రీ.శ. 1450 - 1500 ప్రాంతమువాఁడని యీ పీఠికలో నిర్ణయింపబడినది. ఫణిభట్టునకు గురువు సదానందయోగి. అతనికే గ్రంథము కూడ కృతి. "నా కిష్టార్థ మొసంగు గావుత సదానందాది దేవుం డిలన్"- అని యందు కలదు. కాబటి సదానందయోగియు నీ ప్రాంతమువాఁడని నిర్ణయింపఁబడినది.

(చూడుము. ఆంధ్రకవి తరంగిణి 6 వ సంపుటము - 227 - 228 పుటలు).

## తెనాలి శ్రీగిరికవి

ఈతఁడు తెనాలి రామలింగని తాత - శ్రీశైల మహాత్మ్యమును రచియించెను. కాని యది లభ్యముకాలేదు. ఈతఁడే "జితపురత్రియ దనుజేశ శ్రీగిరీశ" అను మకుట ముతో నొక సీసపద్యశతకము రచియించి యున్నాఁడు. అందుండి యొక పద్య ముదాహరించుచున్నాను.

సీ. శ్రీనాథలోచన శీతపద్మపూజిత భాసు రాసుర ముని పరివర వినుత
కైవల్యపదభాస కైలాసగిరివాస పరిమథనికాయేశ పాపనాశ
ఘనతరంగతరంగ గంగానదీజూట కమనీయతర సుధాకర కిరీట
భోగీంద్ర కేయూర భూధరసంచార నిఖిలలోకాధార నిర్వికార

గీ. ధవళవర్ణాంగ మిమ్మాత్మ్రఁదలఁచి మీకు సీసశతకంబుఁజెప్పెదఁ జిత్తగింపు
శంభు సకలేశ యచలేంద్రజాసతీశ! జితపురత్రయ దనుజేశ! శ్రీగిరీశ!

ఈ శతకము సంపూర్ణముగఁ గలదు - ముద్రితము కాలేదు. (సంఖ్య - 1784 - 85). మఱియు నితఁడే వైష్ణవ

గ్రంథమగు శ్రీరంగమహాత్మ్యమున రచియించెను. అందుండి నాల్గు పద్యములు పరిబంధరత్నాకరమున జగ్గన యుదాహరించి యున్నాఁడు. వైష్ణవ కవి రామలింగకవి రామకృష్ణుఁడై వైష్ణవ గ్రంథములు రచియించినట్లు మనకు తెలియుచున్నది - బహుశః ఆతఁడు, తన తాత, వైష్ణవ వైష్ణవ గ్రంథరచన చేసిన పద్ధతినే యనుసరించి యుండును. కాలము క్రీ.శ. 1500 ప్రాంతము.

## తాళ్లపాక పెదతిరుమలయ్య

ఈతఁడు తన తండ్రి రచించిన వేంకటేశ్వరశతకము ననుసరించి, వేఱొక వేంకటేశ్వరశతకమును రచించినాఁడు. అదియును శృంగారమయమే. అన్నమయ్యగారు శృంగార రససందర్భము ననుసరించి, చంపకోత్పలమాలికలనే యుపయోగించినారు. కాని పెదతిరుమలయ్యగారు మత్తేభ శార్దూలములను వాడిరి. అప్పుడు "వేంకటాద్రీశ్వరా" అను మకుటము వాడిరి. మచ్చునకు-

మ. కలరా నా కిల రామ లెవ్వరయినం గా కీమిగా జోడుగా
గలరా నీ వలరాఁ జూచుకొను మింకా మానవా కానవా
వలరా జవ్వనరాయ డించఁగ సటల్ వడ్డెలరా! యేలరా!
కొలరా కాఁకలరాఁపుఁ జేసి నను నీకుఁ వేంకటాద్రీశ్వరా!

ఉ. యవ్వని కోమలాంగి మఱి యవ్వనితామణి నిన్నుఁ జూడరా
దవ్వని పోదు నీవలపు దవ్వని పా టిక లేదు ముగ్ధ వా
కివ్వని కాంత తీవి మెడఁ గుర్వని పేరుగఁ దాల్చు మెప్పుడుం
దెవ్వని బాంధవంబు లెడఁ దెర్వని దేఁటికి వేంకటేశ్వరా!

---

# ద్వితీయ భాగము

( క్రీ. శ. 1500—1600 )

## చిత్రకవి పెద్దన

ఈతఁడు చిన్నతనమున తన యిష్టదైవమగు హనుమంతుని పేర నొక శతకము రచియించినట్లు తన లక్షణసారసంగ్రహమున నిట్లు చెప్పుకొన్నాఁడు.

"మున్నొక శతకము మాకుం
జిన్నపుడె సమర్పణంబు చేసితి వీకనున్
సన్నుత లక్షణ కృతి య
స్మన్నామాంకితము సేయుమా! యిపు డనినన్"

ఈ శతకము దొరకలేదు. కాని యప్పకవి యుదాహరించిన మరున్నందనశతక మిదియే యని యీ వఱకు నిరూపింపఁబడినది. ♦

## సిద్ధరామకవి *

సిద్ధరామశతకకర్త యగు సిద్ధరామకవి తాను కేదార దేశిక శిష్యవర్యుఁడ నని వ్రాసికొన్నాఁడు.

"లీలకేదారదేశిక శిష్యవర్య నాదు హృదయాబ్జ కర్ణికఁ బాదుగొన్న"

---

♦ చూడుఁడు- లక్షణసారసంగ్రహపీఠిక - ని. వేంకటరావు.

* ఈ కవి చరిత్రము శతకకవుల చరిత్రము తృతీయ భాగములోనున్నది.

అను వాక్య మిందుల కాధారము. ఈ కేదారదేశి కుఁడు శంకరకవి హరిశ్చంద్రోపాఖ్యాన కృతికర్త యగు బాచయకు గురువు. మఱియు నద్దంకి గంగాధరకవికి గురువు. ఈ యిరువురు శిష్యులును క్రీ. శ. 1530 – 1580 ప్రాంతము వారు. కావున సిద్ధరామకవియు పదునాఱవ శతాబ్దివాఁడు. కావున ద్వితీయభాగములో చేర్చఁదగినవాఁడు.

## వేగినాటి కొండయ

(క్రీ. శ. 1600)

ఈతఁడు వివేకసింధు వను వేదాంత విషయకప్రబంధ మునేగాక దత్తయోగీంద్రశతక మను పేర తన గురువగు దత్తాత్రేయునకు నంకితముగా నొక సీసపద్య శతకమును రచించి యున్నాఁడు.

దాని మొదలు:–

సీ॥ శ్రీకరాకార శాశ్వత నిత్యపరిపూర్ణ
ఆనందయోగవిద్యావిహార
రూపవిక్రమ కళాదీపప్రకాశ యో
గాధ్యక్ష యోగికులావతంస
నారదస్తుతపూర్ణసారాంచితవినోద
కరుణాకటాక్షవీక్షణవిహార
భూతిలేపన జగత్పూర్ణచారుచరిత్ర
సకలలోకాధార సగుణరూప

గీ॥ పరమపావనమహనీయభవ్యరూప
విశ్వసన్నుత యోగీంద్రవినుతలోల
చిరశుభాకారమోక్షలక్ష్మీవిహార
సాంద్రరుచిధుర్యదత్తయోగీంద్రవర్య!

శతకాంతమునం దున్న పద్యము:—

సీ. పరతత్త్వ వాచ్యాద్ధ భావంబు లన్నియు
వేర్వేర నొక్కొక్క విధముగాగ
సీసపద్యంబుల జెలువొంద శతకంబు
చెప్పితి సత్కవిశ్రేష్ఠు లలర
పరమదత్తాత్రేయ గురునంకితంబుగా
నా నేర్చు విధమున నవ్యముగను
వేగినాటికులాబ్ధివిధుఁడను బండ్లపు
ల్లన్వయు డను నాగయపరిధాన

గీ. సుతుఁడ శ్రీవత్సగోత్రీఁడ సుకవి కొండ
ధన్యుఁడ వెలయ నాచంద్రితారకముగఁ
జిరశుభాకారమోక్షలక్ష్మీవిహార
సాంద్రరుచిధుర్య దత్తయోగీంద్రవర్య.

ఈ శతక మంతయు వేదాంతపరమైనది.

ము మ్మ డి మ ల్ల నా ర్యుఁ డు

ఈతఁడు రామస్తవరాజ మను వేదాంతగ్రంథమును రచియించి ప్రసిద్ధికెక్కినవాఁడు. ఈతని శతక కృతులు రెండు లభ్యములైనవి.

(1) "కృష్ణసచివునిమల్లా" అను మకుటముతో నొక కందపద్య శతకము. ఇం దేబదియేడు పద్యములు మాత్రమే లభించినవి. ఈతఁడు వేమన మొదలగు వేదాంతులవలె తన్ను తాను సంబోధించుకొనును. ఇది వేదాంత విషయమే.

కం. బంగరు నిగ్గుం బలె పర్ణి
వాంగన భ్రూమధ్యమందు నణువగు దానిన్
అంగజు కేళిం దనిపిన
సంగతి ముక్తుల్లఁ గృష్ణసచివునిమల్లా.

(2) ముక్తికాంతాపరిణయ శతకము.

ఇది మత్తేభ శార్దూల వృత్తములతో రచితమైనది. మధ్య తండ్రియగు కృష్ణసచివుని పేరు విడువబడినను, కొన్నింటి యందుఁ గలదు. మతియు నిందు ధేనువుకొండ తిమ్మన్న గురుప్రశంసయు నిది మల్లనార్యకృతమని స్పష్టము చేయుచున్నది. రామస్తవరాజమునం దీతఁడు పేర్కొనబడి నాఁడు.

శా॥ శ్రీకారుణ్య మహానుభావ విజయ శ్రీ.....
శ్రీకళ్యాణ నిజాశ్రితాభిమత శ్రీ వేదవేదాంత వి
ద్యాకాతూహల భోగమోక్ష సుఖదీ[illegible] మిమ్మిట్లో
మాకుఁ ముమ్మడిరాజు కృష్ణఘనమల్లా! ముక్తికాంతాపతీ!

శా॥ శ్రీమద్ధేనువుకొండ తిమ్మగురువిన్ శ్రీరామపట్టాభిషే
కామోదంబున భోస.....దాసనిన్
శ్రీమూర్తిన్ సురమాని నాత్మనిలయుఁడన్ జేపిచి యోగీశ్వరుల్
స్వామీ ముమ్మడిరాజు కృష్ణఘనమల్లా ముక్తికాంతాప్రియా!

MEMORIAL LIBRARY V.R. NARLA D.P.L. Acc. No

# తృతీయ భాగము

(క్రీ. శ. 1700—1800)

## మంచెళ్ల కృష్ణకవి

శతకకవుల చరిత్రమం దీతని శతకమొక్కటియే యుదాహృతమైయున్నది. "వేంకటనగాధిపతీ! విలసత్కృపా మతీ!" అని దీని మకుటము. ఈ తరువాత నాతని శతకము వేఱొకటి "పూరుషముఖ్యుఁ డాభువనపూజ్యుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడిఁ" అనునది లభించినది. ఈ రెండింటిని ఆంధ్రసాహిత్యపరిషత్తువారు శతకసముచ్చయము ప్రథమ భాగమున ప్రథమ ద్వితీయ శతకములుగా ముద్రించినారు. (1931)

వేంకటనగాధిపశతకము చివర కృష్ణకవి తా నైదు శతకములు రచియించినట్లు చెప్పియున్నాఁడు.

ఉ॥ పూరుషముఖ్య, రంగ, రఘుపుంగవ, వేంకటనాథ కృష్ణ శృం
గారకథాళి నైదు శతకంబు లొనర్చి తటూక బాహ్యధా
త్రీరుహాముఖ్యసంతతులు వ్రేమ నొనర్చి యొసంగినాఁడ సాం
పార గ్రహింపు వేంకటనగాధిపతీ! విలసత్కృపామతీ!

ఈపద్యము శ్రీ సుబ్బారావుగారు చూచిన ప్రతిలో లేనట్లున్నది. ఉన్నచో వారు దీనినిగూర్చి తప్పక పరిశోధన చేసి యుందురు.

నై నైదింటి వివరము.

(1) పూరుషముఖ్యశతకము. పరిస్తుతము ముదిత మైనది. ఇం దన్నియు నుత్పలమాలా వృత్తములు-రేఫప్రాస.

ఉ. కోరి కుచేలు చేతి యడుకుల్ కొడితెండు భుజించిన ట్లొగిం
జేరుకొనంగ గృష్ణసుకవి పరివరుండు రచించి భక్తి బూ
జేరుగ నిచ్చినట్టి రసవిభ్రమితోత్పలవృత్తపద్యముల్
నూఱును నెన్మిదిం గడు ననుగ్రహబుద్ధి బరిగ్రహించె నే
పూరుషముఖ్యు డాభువనపూజ్యుడు మాకు బ్రసన్నుడయ్యెడిన్

(2) రంగశతకము - ఇదియును నుత్పలమాలికాశత కమే. "రంగశాయి మనపాల గలండు విచారమేటికిక" అను మకుటము గలది. రసోత్తరమైన రచన గలది. కవిపేరు గల పద్యము లోపించుటచే గ్రంథముద్రాపకులు దీనికర్తృత్వము నిరూపింపలేకపోయిరి. కృష్ణకవి వ్రాసిన శతకము లన్నియు చంపకోత్పలమాలికలతో గూడినవి. ఈ శతకము నట్టిదే. రచన కృష్ణకవి యితర శతకరచనలతో సమానముగ నుండి కొన్నిచోట్ల మెఱుఁగులుఁ జూపుచున్నది. కృష్ణకవియు రంగ శతకము తన రచనగా చెప్పుకొనుటచే నిది యాతనికృతియే యని నిశ్చయింపఁదగును. ఇది చాల వ్యాప్తిఁ జెందినది.

ఉ. సింగపుమోమువాఁడు, తులసీదళదామమువాఁడు కామినీ
రంగదురంబువాఁడు, వలరాయనిఁగాంచినవాఁడు భక్తి కు
ప్పొంగెడువాఁడు దానవుల పొంక మడంచెడువాఁడు నేఁడు మా
బంగరు రంగశాయి, మనపాల గలండు విచారమేటికిన్.

ఊ. ఆలికి యల్లుఁడై, పిదప యల్లునికిం దగ దానె యల్లుఁడై
ఆలికి తండ్రియై మనుమరాలికి పెండ్లి కుమారుఁడై సదా
ఆలి మఱంది చెల్లెలికి నాపతియై కడుగూర్చునట్టి గో
పాలుఁడు రంగశాయి, మనపాల గలండు విచారమేటికిఁ.

(3) రఘుపుంగవశతకము లభింపలేదు.

(4) వేంకటనాథశతకము వేంకటనగాధిపతిశతకమే!

(5) కృష్ణశతకము - ఇదియే కృష్ణకవి ప్రణీతము అని శతకసముచ్చయమున ముద్రితమైన 7 వ సంఖ్య - వరదరాజ శతకము. ఇది యేకప్రాసమకుటము గల చంపకమాలికావృత్త శతకము — శతకాంతమున


"వరగుణశాలి బాలయకు వారిజలోచన లక్ష్మమాంబ కే
వరతనయుండఁ గృష్ణకవి వైభవమొప్పఁగ వృత్తపద్యముల్
సరవి రచించితి న్సుకవిసంఘము మెచ్చఁగఁ బోరివు నన్ను మం
దరధర కుంద సుందరరదా వరదా మురదానవాంతకా"

అని కలదు. ఇందు కృష్ణకవి తాను బాలయకు లక్ష్మమాం బకుఁ బుత్రుఁడ నని చెప్పుకొన్నాఁడు. శ్రీ సుబ్బారావు గారు శతకకవులచరిత్రమున చతుర్థభాగమున "బాలకృష్ణ కవి" అను పేరితో నీ శతకకవిని నుదాహరించియున్నారు. బాలయకొడుకు కృష్ణకవి గావున బాలకృష్ణకవి యని వ్రాసి యున్నారు. పరిషత్తువారు కృష్ణకవిప్రణీత మనియే వ్రాసియున్నారు. కృష్ణకవి "భారిజిత మంచెళొన్వయుఁడ భాపయమంత్రి తనూజుఁడన్ భరద్వాజసగోత్రజుండ ప్రియభ

క్తుఁడ కృష్ణకవిఁ" అని తనున్నఁగూర్చి వేంకటనగాధిపశతక ములోఁ జెప్పుకొని యున్నాఁడు. ఇచ్చట "బాపయ" అను నది వరదరాజ శతకిమలో బాలయఁగా లేఖనప్రమాదము నఁబడి యుండవచ్చును. క్రీ.శ. 1862 లో ముద్రితమైన ఈశతకము అట్టిప్రతిని బట్టి ముద్రితము గావచ్చును. కాగా కృష్ణకవి తండ్రి 'బాపయ' అని తల్లి లక్ష్మమ్మ అని నిశ్చ యింపవచ్చును. తల్లిపేరు చెప్పిన శతకమిదియ కావచ్చును.

పై పరిశీలనమువలన కృష్ణకవి వ్రాసిన శతకములలో నాల్గు లభించినవి. తెలుఁగు శతకకవులలో నీతఁడొక ప్రత్యే కస్థాన మలంకరింపఁ దగినవాఁడు.

## అమలాపురపు సన్యాసి



ఈ కవి చరిత్రము శతకకవుల చరిత్ర – చతుర్థభాగములో నున్నది. ఇతఁడు కులాల కులజుఁడు (కుమ్మరి).

ఈతఁడీ క్రింద వివరించిన శతకములనే కాక మూఁడు ప్రబంధములను రచియించి యున్నాఁడు. మూఁడును శైవ మతమునకు సంబంధించినవి.

(1) రుద్రాక్షమహాత్మ్యము (2) సోమవారవ్రత మహాత్మ్యము (3) కుమ్మరి గుండయ్య కథ.

రుద్రాక్షమహాత్మ్యము – మూఁడాశ్వాసముల ప్రబంధము – దీనికి రుద్రాక్షఫలమహాత్మ్యము అను నామాంతరము గలదు.

సోమవారవ్రత మహాత్మ్యము – శైవులకు ముఖ్యమగు సోమవార వ్రత విధానము, తన్మహాత్మ్యమును దెలుపునది. మూఁడుఆశ్వాసములు

కుమ్మరి గుండయ్య కథ. అరువత్తు మువ్వురు నాయనారులలో నొకఁడగు తిరునీలకంఠనాయనారి చరిత్రము. అమలాపురపు సన్యాసికవి కుమ్మరివంశీయుఁడే గాన తన పూర్వులలో మహాభక్తుఁడగు నీతని చరిత్రను మూఁడాశ్వాసముల పద్యకృతిగా రచించెను. ఇదిగాక కిమ్మూరి జగన్నాథరాజు సమక్షమున సర్వాంధ్రసారసంగ్రహ మను నిఘంటువును వ్రాసియున్నాఁడు.

## శతక కృతులు.

(1) • కాశీవిశ్వనాథశతకము – అమలాపురపు సన్యాసి 116 సీసపద్యములు

"భూరిగుణయూథ కాళికాపురసనాథ
విదళితామర్త్యరిపుయోధ! విశ్వనాథ!" అను మకుటము.

(2) ముఖలింగశతకము – కందపద్యములు – ద్వ్యాక్షర 108 పద్యములు – "శ్రీముఖలింగా అను మకుటము.

(3) పంచముఖేశ్వర ప్రభు శతకము – ఉత్పలమాలికలు – 109 పద్యములు – "పంచముఖేశ్వరప్రభూ" అను మకుటము.

(4) గౌరీరమణశతకము – కందపద్యములు – "గౌరీరమణా" అను మకుటము. ఏకాక్షర – (ల ప్రాస).

(5) శివశతకము – "శివా" అను మకుటము – దుష్కర ప్రాసములు – 128 కందములు.

(6) పంచముఖేశలింగద్వ్యాత్రింశత్తు – 32 సీసపద్యములు

"భుజగకేయూర! సాలూరు పురవిహార
ఈశ భవభంగ! పంచముఖేశలింగ!" అను మకుటము.

(7) యోగావళి – 30 పద్యములు – 'శ్రీరామేశా' అను మకుటము – కందపద్యములు – యోగవిషయము.

ఈతనిఁ గూర్చి తుమరాడ పాపకవి యను నామాంతరముగల పాపయ్యశాస్త్రి వ్రాసిన సీసమాలిక నిందు పొందుపఱచుచున్నాను.

అమలాపురపు సన్యాసికవిని గూర్చి చెప్పిన సీసమాలిక.

సీ. శ్రీమన్మనీషావిశేషంబు చెలువొంద భూమీశజనస్తుత్య భూరికీర్తి
ప్రకటింపుచు గికీశ పాదారవింద నిష్యందమాన లసన్మరంద బిందు
బృందపానానంద దిందిందిరాత్మ్మడ వగుచు సద్భక్తి నిరంతరంబు
ననవద్య గద్యపద్యాంకిత వరసుధారస హృద్యహారకథా శ్రవణమునను
వీనులం దనుప్రచు విబుధసంఘంబులు భళిభళి యని వేడ్క బ్రస్తుతింప
లలితమా నాటకాలంకార సాహితీ చతురవైభవ మెల్ల సంగ్రహించి
సకలజనామోద సంధానకరమైన లలితాంధ్రభాషావిలాసమూని
గోస్తనీపరిపాక కోమల కవితా చమత్కార భూరి సామర్థ్య మొనర
విద్యల నన్నింట వెలయంగ జాణవై ధర్మైకవిపుల తాత్పర్య మొప్ప
గౌరీపుత్రీశ విశ్వేశసందర్శనావాప్త చతుర్విధోద్యత్ఫలుండ
వఖిల వ్రితాధికంబగు నిత్యసోమవారవ్రిత దీక్షాధురంధరుఁడవు
గంగాతరంగిణీ కవితావగాహన పరిహృతాఖిల జన్మ పాపతతివి
మణికర్ణికా మహోన్మజ్జనైక విశేషపావనీ భూత సర్వావయవుడు

గీ. వగుచు చెల్వొందితౌ భళీ జగమునందు
గీర్తి పౌరుష విజ్ఞాన పూర్తి గలిగి
శ్రీమదమలాపురాన్వయ సోమసుగుణ
ధామ సన్యాసినామ విద్వల్లలామ॥

— తుమరాడ పాపన్న శాస్త్రి (R. 581. P. 86)

# పోచిరాజు వీరకవి

ఈ కవి చరిత్రము, శతకకవుల చరిత్ర - తృతీయభాగ మున నున్నది. పోచిరాజువారు శాండిల్యగోత్రులు - వీరకవి వంశము.

పోచిరాజు భద్రనమంత్రి భార్య యెల్లాంబ

ఈతనికి వీరభద్రుఁడిష్టదైవము

వీరయామాత్యుఁడు (భార్య కొండమాంబ)

వీరభద్రుఁడు (భార్యమూర్తిమాంబ)

వీరకవి

భద్రుఁడు

---

విభూతి రుద్రాక్షమహాత్మ్యము (ద్విపద) యొక్క కృతిపతి వంశము.

కాశిక గోత్రము - శ్రీపతి పండితారాధ్యుల నాగలింగారాధ్యుఁడు

మహాదేవుఁడు

శంభులింగము (లింగాంబ)

మహాదేవుఁడు — మల్లనారాధ్యుఁడు

వీరభద్రుఁడు

ఉమాపతి

మృత్యుంజయుఁడు

భావనాబుషిమహాత్మ్యము (పద్యకావ్యము) లోనిది చెప్పిన వంశక్రమము చెప్పి తన రచనలను గూర్చి యిట్లు చెప్పియున్నాడు.

క. అభవప్రసాదకరుణా
విభవమ్మున తెనుఁగుఁగాఁగ విరచించితి సా
రభయుక్తి పంచకావ్యము
లుభయకవీశ్వరులు మెచ్చ నుచితస్ఫూర్తిన్.

సీమంతినికథ (ద్విపద) శ్రీపతి పండితారాధ్యమహాదేవకవి రచితము - బెజవాడ మల్లీశ్వరస్వామికి కృతి.

## వేల్పూరి విస్సన్న - సాంబశివకవి

క్రీ.శ. పదునేడవశతాబ్ది ఉత్తరార్ధమున మొగలాయి చక్రవర్తులలో చివరవాడగు అవురంగజేబు శ్రీ కాశీక్షేత్రమునై దండెత్తి, విశ్వేశ్వరాలయము ధ్వంసము కావించి అచ్చోట మసీదు కట్టించెను. 'కాని తరువాత విశ్వేశ్వరాలయము తిరిగి నెలకొల్పఁబడినది. అవురంగజేబు దండెత్తి ధ్వంసము చేయునపుడు వారిని పాఱద్రోల వేల్పూరి విస్సన్నకవి విశ్వేశ్వరునితో మొఱపెట్టినాడు. అదియే విశ్వేశ్వర శతకము - సీసపద్యములు. మొదటి 73 విస్సన్నకృతి. ఆ పై పద్యములాతని యిను మనుమఁడగు సాంబశివకవి రచించెను.

"విజితపరయూథ కాశికావిశ్వనాథ" అను మకుటము గల సీసపద్యశతకము. కృతిరచన ప్రమాదీచ సంవత్సర శ్రావణ శు ౬ మంగళవారము.

## శ్రీవిశ్వేశ్వరశతకము

సీ॥ శ్రీకర గౌరీవిచిత్రిపత్రాలేఖ
భాసురాంచన్నఖ బహుపరాకు
బహుతర బ్రిహ్మాండ భాండ సంరక్షణ
భద్రాసనాసీన బహుపరాకు
ప్రణుత దిక్పాలకోద్భట జయజయనాద
లహరీముఖామోద బహుపరాకు
రంభోర్వశీ ముఖ్యరమణీ రసోచిత
ప్రకట లాస్యాలోక బహుపరాకు

గీ. దేవ యవధారు బహుపరాకే వహించి
యుంట దగునయ్య యిపుడు నీ బంట నేను
విన్నవించెద నా మాట విన్న లెస్స
విజితపరయూథ కాశికావిశ్వనాథ!

సీ. శ్రీకాశికానగరీ మహాసామ్రాజ్య
సింహాసనం బధిష్ఠించఁగలవె?
అవధారనుచు వేత్రహస్తు లెచ్చరికింప
ఒడ్డోలగంబయి యుండఁగలవె?
సమయమా యిది పద్మసంభవాదులకను
కంచుకి పలుకు లాలించగలవె?
జగదంబయైన విశాలాక్షి ముందట
నలరుచుఁ దాండవం బాడగలవె?

గీ. ఆబరించుకో యవురంగజేబు మూఁక
వెల్లివిరిసెను నీదు దోర్విక్రమంబు

మాపి యతివేగమున రూపుమాపకున్న
విజితపరయూథ కాశికావిశ్వనాథ!

ఇది వైరిహారరంహ సింహాద్రినారసింహ శతకమును బోలినది. 73 పద్యములు కాగానే కాశీపట్టణమునుండి యవు రంగజేబు సైన్యము తొలఁగిపోయినది. అక్కడనుండి యీతని యినుమనుమఁడు సాంబశివకవి శతకమును పూర్తి చేసియున్నాడు. (R. 573)

## కొమఱ్ఱాజు వారి వంశము

భారద్వాజ గోత్రము

కొమఱ్ఱాజు

|

శంకరుఁడు (బుచ్చమ్మ భార్య)
(ఈతడు ముదిగొండ వీరభద్రిగురుని శిష్యుడు)
(శ్రీశైలమునకు మూడుమాఱులు ప్రదక్షణముచేసినవాఁడు)

| | | |
|---|---|---|
| శ్రీశైలపతి | రాజేశ్వరుఁడు | నాగేశ్వరుఁడు |
| | | (ఈతడు వాసిరెడ్డి వెంకటాద్రినాయనివారివద్ద మంత్రి) |
| | | భార్య చొక్కమ్మ |

| | | | | |
|---|---|---|---|---|
| వెంకటాపాత్యుడు | అక్షయలింగము | బసవనమంత్రి | లక్ష్మణరాయుడు | రామేశ్వరుఁడు |
| 1 | 2 | 3 | 4 | 5 |

4 లక్ష్మణరాయఁడు (గోలుకొండనవాబు చందులాల్ వద్ద మంత్రి)

1. సంగమాంబ - 2 మహాలక్ష్మి

| | | |
|---|---|---|
| వేంకటశివుఁడు | వెంకటప్ప | సంగమేశ్వరుఁడు (కేసరన్నృపాలునిచే మంత్రిపదవిఁ బడిసినాఁడు) |

| | |
|---|---|
| 1 భార్య అచ్చమ్మ | 2. గంగాంబిక |
| శంకరలింగము | వేంకటనారాయణాది ముఖ్యసుతులు |

వెంకటప్పయ్యగారి పుత్రికే స్మరణీయకీర్తులు లక్ష్మణరావుగారు
వరదరాజు నందికేశకవి - సేతుఖండము - పెనుగంచిప్రోలు వాసస్థానము.

## కొటబొలకవి

ఈతఁడు సుప్రసిద్ధుఁడగు నడిదము సూరకవి సమకాలీనుఁడు. ఈతఁడు రచించిన "ఇల్లమనాయకేంద్రశతకము" ఇల్లమనాయఁడను నొక గొప్ప భూస్వామినిఁ గూర్చినది.

"అరికరిమృగేంద్ర! చీడికులాబ్ధిచంద్ర!
నవ్యగుణసాంద్ర! ఇల్లమనాయకేంద్ర!

అనుమకుటము గలది. ఇది శ్రీకృష్ణుని శృంగారవిలాసవర్ణన పూర్వకముగా నాయకుని యాశీర్వచనముతో ముగియును. చక్కని తెలుఁగు పలుకుబడిచే హృద్యమైన దీ కృతి - విశాఖమండలమున రాజాము వద్ద నున్న యిల్లంనాయఁడు వలస యీ శతకనాయకుని పేర వెలసినదియే.

## ఇల్లమనాయకేంద్ర శతకము

సీ। సిరులవైకమ్మ్మల సిరులఁ బిసాళించు
జిడ్డు సంద్రిము పుట్టు దొడ్డి కెంపు
కన్నులసింగాణి మన్నీనిఁ గన్న కెం
దలిరుటాకులబోడి గలవెడంద
బొమ్మ్మ నీలపుటాలు తమ్మ్మి కెంపుల మాని
కాలు పచ్చల పుల్లురాలు మూల
రాలు గీలుకొలుపు మేలిమి బంగరు
సందికడెములఁ బెంపొందు నలుబు

గీ। జములు ధరియించి దేవకీసతికిఁ బొడము
చిన్నికృష్ణుఁడు నీ కిచ్చు సిరులగములు
అరికరిమ్మృగేంద్ర! చీడికులాబ్ధిచంద్ర!
నవ్యగుణసాంద్ర! యిల్లమనాయకేంద్ర!

సీ॥ అంభోజినీపరిరంభణ క్రియచేతఁ
గొఅలుచునుండెడి కువలయారి
తృణదానితంబినీ మణిసుఖవారాశి
నోలాడుచున్న మహోత్సవారి
సకలగీర్వాణసంచార విభ్రాజిత
సానుకులాచల సంచయంబు
వివిధపయోరాశివేష్టిత నవఖండ
మండితంబగు మహీమండలంబు

గీ॥ నెంతకాలము సుస్థితి నిరవునొందు
నంతగాలంబు నీ కృతి యలరుఁగాక
అరికరిమృగేంద్ర! చీడికులాబ్ధిచంద్ర!
నవ్యగుణసాంద్ర! యిల్లమనాయకేంద్ర.

ఈ యిల్లమనాయని పేర వెలసినగ్రామమే ''యిల్లం

యుఁడువలస'' విశాఖమండలమున, చీపురుపల్లి తాలూకాలో రాజాము దగ్గఱ నున్నది. గ్రంథకర్త గ్రామముకూడ నిదియే. ఇందు 133 పద్యములు గలవు. (R 419)

## ప్రియాగ కామేశ్వరకవి

ఈతఁడు 'భద్రాచలధామ' శతకమును రచియించెను. "భద్రాచల ధామా రామ నీలజలద శ్యామా" అను మకుటము గల కందపద్యశతకము. ఇందు 102 పద్యములు గలవు.

మొదలు:-

క. మొల నూలుపైఁడి గంటలు
గలుగల్లన కాశికుని మఘుమఁగాచుటకై
విలుపూనిచనవె భద్రా
చలధామా! రామ! నీలజలదశ్యామా!

తుది:-

క. స్థిరమతి ప్రియాగ కామే
శ్వరకృత ల ప్రాసి కందశతకము చదువన్
వ్వరు చదివిరేని వారికి
నరవిన్ సిరు లీర భద్రశైల విహారా!

శతక ముద్రితము.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

# భల్లా పేరయకవి

(క్రీ.శ. 1770 ప్రాంతము)

తెలుఁగు దేశమున సింహాచల క్షేత్రమున తురకల హళాహళి కలిగినపుడు, గోగులపాటి కూర్మనాథకవి, సింహాద్రినారసింహశతకమునుఁ జెప్పి వారిని తరిమివేయించినట్లు మనకు ప్రత్యక్ష ప్రమాణము లున్నవి. అట్లే పెద్ద తిరుపతిపై తురకలు దండెత్తినపుడు, మఱియొక కవి "శత్రిసం హార వెంకటాచలవిహార" అను శతకమును జెప్పి వారిని తరిమివేయించినాఁడు. (ఈ శతకమునందలి పద్యములను, గోగులపాటి కూర్మనాథకవి చరిత్రలో సుబ్బారావుగారుదాహరించి యున్నారు.) చాటరాతి లక్ష్మీనరసకవి భండనారాతిభీమశతకము, వేలూరి సాంబశివకవి విశ్వేశ్వరశతకము నిట్టివే.

ఇట్లే క్రీ.శ. 1769–70 ప్రాంతమున భద్రాచలముపై తురకలు హఁడావడి చేసి, దండెత్తినప్పుడు భల్లా పేరయకవి ఆ యాపద తప్పింప భద్రాచల రాముని వేడుకొనుచు భద్రగిరి శతకమును రచియించినాఁడు. ఇది యీజాతి శతకములవలె సీసపద్యశతకము. తొలుత భగవంతుఁ డూరక యుండెనని నింద, ఆపైని యీతని యనుగ్రహము కలిగిన వెనుక స్తుతి, యీ శతకములలో సాధారణముగఁ గన్పట్టును. ఇవి సాధారణముగా పరాకుతో ప్రారంభించును.

సీ॥ పద్మభవస్తోత్రి పావనచారిత్ర పంకజదళ నేత్రి బహుపరాకు
దైతేయశిక్షణ ధర్మవిచక్షణ భక్తసంరక్షణ బహుపరాకు
వారిధిబంధన వరభక్తచందన, భరతాది వందన బహుపరాకు
తాటకభంజన తాపసరంజన పరమనిరంజన బహుపరాకు

గీ. భద్రిగిరినుండి వచ్చు నీపౌరుషంబు
విశ్వవిఖ్యాతి సేయక విడువనింక
భద్రిగిరివాస శ్రీరామభద్ర దాస
పోషబిరుదాంక రఘుకులాంబుధిశశాంక.

మహాభక్తుడగు భద్రాచలరామదాస పోషకుడని దైవమును స్తుతించుటచే నీకవి రామదాసభక్తుడని స్పష్టమగుచున్నది. ఆనాడు డింగ్లీషువారి పాలనలో నవాబు హయామములో నెట్టి పరిస్థితు లుండెడివో యీ శతకమువలన దెలియనగును. అచ్చటచ్చట "అక్బబ్బఖై, బాహసేన్ యాహసే, పీర్లు" మొదలగు తురకపదము లుపయుక్తములై నవి. భద్రాచలదేవాలయము తురకలపాలైనది యిక తురక మత మవలంబింపదగునని కవి వ్రాసిన నిందాస్తుతి మనస్సునకు చుఱుకుగా దగులుచున్నది.

సీ॥ భరతాది సహజన్మ నరులకు నీపాటి
"ఫారసీ" చెప్పించు పంత ముడిగి
వ్యాసాది మునిగణ ప్రీతతికి నెలను "ఖు
రాన్" చదివింప దలంపుసేయు
పరగ నిందాది దిక్పాలక శ్రేణికి
నెటి "నమాజులు" సేయు నేర్పు నేర్పు
వారింపలేవు నాళ్వారాదులకు వేగ
"సున్నితీల" ప్రియత్న మొన్నఁజేయు

గీ॥ చేయకుండిన తురకలు చెడుగు వాండ్రు
హద్దువిడివచ్చి రింక మీ రాఁగలేరు ॥ భద్రి ॥

విజయసంవత్సరమున నీ తురకల యలజడి పోయి శ్రీరాముడు భద్రగిరి యందు పట్టాభిషిక్తుఁడైనట్లు కవి యిట్లు శతకాంతమున వ్రాసి యున్నాఁడు.

సీ॥ సర్వధారనుపేర సంవత్సరంబున
ధంసాకు వెఱచి యిద్ధరికి వచ్చి
పోలవరంబులోఁ బొలుపొంద నైదేండ్లు
వనవాసమొనరించి వరుసతోడ
శాక్తేయమతయుతు సంహార మొనరించి
మంత్రాంగశక్తి యిమ్మహిని వెలయఁ
దగ పూసపాటి సీతారామరాజు వి
జయరామరాజుల సరసమొగను

గీ॥ విజయసంవత్సరంబున విజయముగను
భద్రగిరి కేగి తానయ్య భద్రముగను
భద్రిగిరి వాస శ్రీరామభద్రిదాస
పోషబిరుదాంక రఘుకులాంబుధిశశాంక.

ఇది పదునెనిమిదవ శతాబ్దినాటి యాంధ్రదేశపరిస్థితు లను దెలుపు చారిత్రకశతకము. సుప్రసిద్ధ చరిత్రకారులు, శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు దీనినిఁ గూర్చి భారతిలో వ్రాసిరి.

# కూచిమంచి తిమ్మకవి

తిమ్మకవి నిరర్గళకవనధారాపారీణతను నాతని శివ
భక్తిని నిరూపించు మఱి రెండు శతకము లాతనివి మనకుఁ
జేకూరినవి.

1. భర్గాపార్వతీవల్లభా! అను మకుటముగల శతకము.
2. చిరవిభవశతకము.*

"చిరవిభవా భవా విజితచిత్తభవా యభవా మహాభవా!" అను మకుటము
గల ఏకపాద్రిస చంపకమాలికలు.

మొదటి శతకమునుండి మచ్చునకు—

పురుహూతాగ్ని పరేతరాట్టలభుగంభోధీశ వాతార్ధపాం
బరకేశాబ్జ భవాచ్యుతాదిక మహాబర్హిర్ముఖానీక భా
స్వరకార్తస్వర విస్ఫురన్మకుట శశ్వత్పద్మరాగపరిభో
త్కర నీరాజిత పాదపంకరుహా! భర్గా పార్వతీవల్లభా!

జనసంస్తుత్య మహాపరిబంధఘటనాసామర్థ్యముం గల్గు స
జ్జను లత్యల్పులు దీనతంబొగడుటల్ జాత్యంధతం జెంది కా
కనువొప్పన్ దమరెన్నడుఁ సుకవితా యద్యస్తిరాజ్యేనకి
మ్మను వాక్యంబు వినంగలేదొ మును భర్గా పార్వతీవల్లభా!

ఈ శతకరచనాకాలము క్రీ. శ. 1729.

చిరవిభవశతకము—

తరలనిభక్తి నా హృదయతామరసంబున సంస్మరింతు దు
ర్భరదురితాంధకార విసరప్రసరన్నళినీసుహృల్లస

---

* శతకవాఙ్మయసర్వస్వములో కూచిమంచి తిమ్మకవి చరిత్ర 174 - 200 పుటలలో చిరవిభవశతక ప్రశంసయే లేదు.

త్కీరణములైన దెందులురి దివ్యకులోద్భవు లింగనార్య స
ద్గురుచరణంబు లుగ్రభవతోయధిసంతరణంబు లెప్పుడున్
చిరవిభవా! భవా విజితచిత్తభవా! యభవా! మహాభవా"

దీనిని బట్టి యొకపాదమంతయు మకుటమగుటచే — దీనిని పంచపాది వృత్తముగాఁ దలఁపరాదనియు, సంబోధనయే కావున యెంతపెద్దది యున్న నది పాదముగా పరిగణిత మగుటకు వీలులేదనియు విమర్శకాభిప్రాయము. 101 పద్యములు.

## కూచిమంచి జగ్గకవి

ఈతఁడు కూచిమంచి తిమ్మకవి సోదరుఁడు. తిట్టు కవిత్వమునకు హాస్యరచనకు పేరుపడ్డవాఁడు. చంద్రరేఖావిలాప రచనకుఁ గర్త. ఈతఁడు "రామా భక్తమందారమా" అను శతకము ప్రాసినాఁడు. ఇదలి శైలి యనర్గళము.

ఘాటీపాటవచాటు కావ్యరచనోద్యద్ధోరణీసారణీ
వ్యాటీకోద్ధత సత్కవీశ్వరుఁడు నిత్యంబుం దమున్ నేడగా
వీటీఘోటకహాటకాదులిడ రుర్వీన్ నిర్ధయాబుద్ధిచే
మాటే బంగరు నేఁటి రాజులకు రామా! భక్తమందారమా!

ఈ శతకము ముద్రితమైనది.

## శిష్ట కృష్ణమూర్తిశాస్త్రి

అభినవభట్టుమూర్తి మహోద్దండకవి యగు శిష్ట కృష్ణమూర్తిశాస్త్రి 'వాయుపుత్ర' శతకమును రచియించి

యున్నాడు. " వారిరుహబంధుసుతమిత్ర! వాయుపుత్ర "
యను మకుటము గల సీసపద్యశతకము. ఇందు సంస్కృత
సమాసభూయిష్ఠము లగు పద్యములు, అచ్చతెలుఁగు పద్య
ములు - అంత్యప్రాస - సర్వతఃపాస - ముక్తపదగ్రస్త -
వృత్యనుపాసాలంకారపద్యములు గలవు. అధునాతన శతక
ములలో మిక్కిలి ప్రౌఢమైన రచన గలది. ఏకసమాసపద్య
రచన - మచ్చునకు

సీ॥ శల్కితశంకుకాశరజాత సంస్ఫోట నీరేకపంకాంధభారకాక
నగలోమబకరాతినందన శోభావిజితలంక సుఖకూట జిద్గభీర
తాపాలిభర్గోనలాపాతజీర్ణేధితాక్షుకంజత్వత్పడవనిసంస్థ
హవభోజతేజోవిభవ మలిమ్లుచలపితగుణాదిజాత సంతతవశాంక

గీ॥ పాణితసద్వృక్షగాంధర్వఫణితసతి హరిణరింభోళికాగ్రియసురకులపతి
కాండబద్ధవితర్దికాకలితకూట! వారిరుహబంధుసుతమిత్ర వాయుపుత్ర!

## నిమ్మల లక్ష్మణార్యుఁడు

ఈ కవి చరిత్రము 426 వ పేజీలో నున్నది. ఈతని వీకాత్రమలింగశతకమున "మొగలాయి దెబ్బకే ముగిసె నీ పనులెల్లఁ దగఁ బార్థి దెబ్బకుఁ దాళితెట్లు" - అను పాదము వలన మొగలాయీల ప్రశంస యుండుటచే నీతఁడు క్రీ.శ. 1680 ప్రాంతమున జీవించి యుండవచ్చును. మొగలాయిలు దక్షిణదేశమునకు వచ్చుట ఔరంగజేబు చక్రవర్తి

కాలమున జరిగినది. ఆతఁడు క్రీ. శ. 1686 – లో గోల్కొండ నవాబు తానీషాను చెఱఁబట్టుట సుప్రసిద్ధవిషయము. ఈతఁడు తృతీయభాగమున నుండుట సమంజసమే.

## గోగులపాటి కూర్మనాథకవి

ఈ కవి చరిత్రము 340 వ పేజీలోనున్నది. ఈతఁడు భక్తిపరముగా ''వైరిహారరంహా సింహాద్రినారసింహా'' యని శతకము రచించి, నృసింహుని మెప్పించిన భాగవతోత్తముఁడు. అయినను, శృంగారరసావిష్కరణమున తనకు సామర్థ్యముగలదని నిరూపించుటకు ''సుందరీమణిశతకము''ను రచియించినాఁడు. కావున నీతఁడు భక్తిశృంగారముల రెండింటిని సమ్మేళనముచేసిన మహానుభావుఁడు. ఈ శతకములోని పద్యములు కూర్మనాథకవి తన లక్ష్మీనారాయణసంవాదమను కృతియందు చొప్పించియున్నాఁడు. ఇది ముద్రితమయ్యెను, కవిచరిత్రల కెక్కలేదు.

శ్రీలలరంగఁ జంద్రకళ చెల్వున లేనునునవ్వు వెన్నెలల్
గీలుకొనంగ నంగజశిలీముఖకీతిఁ జెలంగుచున్న నీ
లీల గనుంగొనంగ నవలీల నఖండసమస్తభూతలం
బేలిన కన్న సౌఖ్యమని యెంతుఁజుమీ మది సుందరీమణీ!

తేవదనస్యచంద్రరుచిధిక్కరణప్రతిభాస్తు తేవ్యశో
భావభవోత్పలాంబురుహబాణకదంబ జయోస్తుసంతతమ్
తేవచనస్యకోకిలతిప్రవరాయసకృద్విధేఽస్తటం
చే వినుతింతు నీకు శుభమీయఁగ దేవుని సుందరీమణీ!

# బృహత్తటాకము నాగశాస్త్రి

(క్రీ.శ. 1740)

ఈతఁడు దక్షిణదేశమున మధురనగర సమీపమున నున్న "పెరియకుళము" నివాసి. దీనినే సంస్కృతీకరించి "బృహత్తటాకము" అని కవి వాడి యున్నాఁడు.

"శూరసంహార! కిరిగిరి సుఖవిహార!
సుకవిజనగేయ! శ్రీ బాలసుబ్బరాయ!"

అను మకుటముతో నితఁడొక సీసపద్యశతకము రచించియున్నాఁడు. ఇది ముద్రితము. ఈ శతకము సింహాద్రినార సింహశతకముతో సరిపోల్పఁదగినది. దక్షిణదేశమున వెలసినది.

సీ॥ సమయంబునకు లేని జముదాడి యదియేల?
వేళకుఁ బూనని శూల మేల?
తఱిచూడకున్న కోదండబాణము లేల?
జన్యంబు సేయని శక్తి యేల?
వీరంబు లేని మయూరవాహనమేల?
శృంగారమునకు వజ్రాంగి యేల?
దండెత్త లేకున్న దళవాయితనమేల?
రోసంబు లేకున్న మీసమేల?

గీ॥ కొట్టి, గోడించి, మ్లేచ్ఛుల గుట్టుఁ గూల్చి
మట్టుసేయక యుండిన మహిమ యేల?
శూరసంహార! కిరిగిరి సుఖవిహార!
సుకవిజనగేయ! శ్రీ బాలసుబ్బరాయ!

సీ॥ శక్తిఘంటాఘోష చలితాఖిలాజాండ
భాసుకోపాంతక బాహుదండ

ధృతఖడ్గ ధీరాది దీప్తోరు కోదండ
మహితౌర్వకీలాసమానకాండ
అతిదేహకాంతి ధిక్కృత చండమార్తాండ
శూరపద్మాది సంహారకుండ
వీరరౌద్రరసాది విస్ఫురితోద్దండ
ఘనరత్నకుండల కలితగండ

గీ. ఖండపరశు తనూజ లేఖా ద్యఖండ
మానసోల్లాస నిన్ను నెమ్మదినిఁ గొల్తు
శూరసంహార! కిరిగిరిసుఖవిహార!
సుకవిజనగేయ! శ్రీ బాలసుబ్బరాయ!

## కర్ణాట తేరపకవి

(క్రీ. శ. 1750 ప్రాంతము)

"అనఘ కర్ణాట తేరపావన నరేంద్ర
రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర"

అను మకుటముతో నితఁడొక సీసపద్యశతకము రచియించి యున్నాఁడు. ఇది ముద్రితమైనది.

సీ॥ దశరథమూలకంద ప్రసూనంబునై
కైకయీ సుతకాండ కలితసుగుచ
సౌమిత్రి విస్తృత శాఖాయుతంబునై
భూరి వానర పత్ర పూర్ణముగుచ
వాల్మీకిముని కావ్యవారి వర్ధితమునై
రావణానుజ సుమ భ్రాజి యగుచ
సీతా తనూలతాశ్రితమునై పవమాన
తనయ ఫలాఢ్యమై ధరణి వెలయ

గీ॥ రామకల్పద్రుమంబు నేఁ గామధరయఁ
జేరి కొలిచెద సర్వార్థ సిద్ధి కొఱకు
అనఘ కర్ణాట తేరపావన నరేంద్ర
రమ్యగుణసాంద్ర! దశరథరామచంద్ర!

సీ॥ అని యిట్లు సర్వలోకాధీశ్వరుని పేర
వితతాగమాంత సన్నుతుని పేర
సురుతర కర్ణాట వరవంశసంభవుం
డైన యుళక్కి యం చనెడు వాని
తమ్ముఁడ కామాక్షితాయి పెంచినవాఁడ
చిరవిపర్సాదసంసేవనాప
యాతకల్మషుఁడఁ దేరాభిధానుఁడ నన్ను
రక్షింపుమనుచు శ్రీరామమూర్తి

గీ॥ కంకితమ్ముగ శతక మియ్యదనఁ జెప్పి
యొప్పగించితిఁ గైకొమ్ము యొప్పమీఱ
అనఘ కర్ణాట తేరపావన నరేంద్ర
రమ్యగుణసాంద్ర! దశరథరామచంద్ర!

## శేషప్పకవి

ఈ కవి చరిత్రము శతకకవులచరిత్ర - తృతీయభాగము లోనున్నది. ధర్మపురి నరసింహశతకమును చెప్పి ప్రసిద్ధిగన్న శేషప్పకవి "ధర్మపురీన్నృకేసరీ" అను మకుటముతో నొక చంపకోత్పలమాలికావృత్తశతకము రచించియున్నాఁడు.

ధర్మపురీన్నృకేసరీ శతకము ధర్మపురి నృసింహస్వామి పేరఁ జెప్పబడినది.

### ధర్మపురీ [illegible] సరీశతకము

చ॥ కలియుగమందు విప్రుడనుగానను, నృపాలుండగానను, మేటినై
శ్యులజతవాడగానను, బలుశూరుండగానను, సమస్తమైనజా
తుల నొకరుండఁ గానను, జుమి దుర్దనుజాంతక, నీ పదాబ్జముల్
దలఁచెడి వారి దాసులకు దాసుఁడ ధర్మపురీన్యకేసరీ!

చ॥ ఇలను మనుష్యజాలముల కెక్కువ తక్కువ లున్న వన్నచో
కులముల శ్రేష్ఠ మెవ్వరిది? కొంచెము గానగరాదు వారు ని
ర్మలినశరీరులో? గుమగుమా యని కుక్షిని గంధమున్నదో
తెలిసిన నిండు భక్తులు సుధీరులు ధర్మపురీన్యకేసరీ!

ఉ॥ నే చతురత్వ మే మెఱుఁగ నీ కృపవల్ల కవీశ్వరుండనై
తోఁచిన పద్యముల్ ముదముతో రచియించితి తప్పులున్న నీ
వేచెలువారఁజేసి వెతఁబెట్టక కోర్కులనెల్లఁ దీర్చి శే
షాచలవాసు నేలు మునిసన్నుత ధర్మపురీన్యకేసరీ!

## రామకృష్ణమూర్తికవి

(క్రీ. శ. 1760 ప్రాంతము)

"రామకృష్ణమూర్తి రమ్యకీర్తి" అను మకుటముతో నాటవెలదులలో నొక వేదాంతశతక మీతనిది కలదు. అందు 76 పద్యములు లభించినవి.

### రామకృష్ణమూర్తి శతకము

గీ॥ ఉప్పుగల్లు చూడ గొప్పవారాశిలో కలిసిపోయి మరల గానరాదు
బ్రహ్మమంచు నీ ప్రపంచ మావిధమయ్యె, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి.

గీ॥ జలధినున్న చేప జలమునకై యటుఁ, దిరుగఁ జనునె యన్యదేశములకు
తన్ను నిండుకొన్న తత్త్వంబు వెదకునా, రామ॥

గీ॥ జ్ఞానియనఁగఁ బ్రిభువు జ్ఞాన మాతని సొమ్మ్ము
సొమ్మ్ము పెట్టె లాగమమ్ము లెల్ల
మొరయఁ జదువువారు మోఁతకూలీలయా, రామ॥

ఈతఁడు పరశురామపంతులవారి వంశీయుఁడై యుండు
నని యూహించుట సమంజసము.

## చాటరాతి లక్ష్మీనరసకవి

ఈకవి చరిత్రము శతకకవుల చరిత్ర - తృతీయభాగ
మున నున్నది. ఈతఁడు భండనారాతిభీమశతకమే గాక,
ఈశ్వరీపరిణయము, పద్మనాభయుద్ధము అను రెండు ప్రబం
ధములును విశేషాంధ్రి మను నొక యుచ్చతెనుఁగు నిఘుంటు
వును రచించి యున్నాఁడు. వీనిలో మొదటిది లభ్యముకా
లేదు - పద్మనాభయుద్ధము విజయనగరరాజగు విజయరామ
రాజునకు, ఇంగ్లీషువారికి "పద్మనాభము" అను క్షేత్రస్థల
మున జరిగిన యుద్ధమును వర్ణించునది. ఇది క్రీ.శ. 1794 సం
వత్సరమున జరుగుటచే కవి యీకాలమునాటివాఁడు. ఇది
ముద్రితమైనది. విశేషాంధ్రము ముద్రితము కాలేదు. భండ
నారాతిభీమ శతకమిపుడు పూర్తిగ లభించుచున్నది.

దానిలో మొదటి పద్యమిది:-

భండనారాతిభీమ శతకము.

సీ॥ శ్రీమద్ధరిత్రీ భవా మధురమధురవాక్సుధాపానశ్రవణ పరాయ
కాశికయజ్ఞశిక్షణదక్షురక్షోవిఘాతి కార్ముకశరకర పరాయ

క్షత్రియకోటిభక్షణవిచక్షణపరశ్వథధారిభంగధూర్వహా పరాకు
దండకావనసముద్దండదండపలాశఖండనకాండప్రకర పరాకు

గీ॥ పాదభక్తజనస్వాస్థ్యబాధ పాడమి
నప్పు డూరక యుంట న్యాయంబె నీకు
నీవు కనిపించుకొనక ది క్కేవిధాన
భండనారాతిభీమ కోదండరామ!

## తుమ్మలపల్లి శివరామకవి

ఈతఁడు. శైవబ్రాహ్మణుఁడు. భారద్వాజగోత్రుఁడు. హరిహరుని పుత్రుఁడు. క్రీ.శ. 1707 లో వీరశైవమతసిద్ధాంతమును ప్రతిపాదించుచు "సోమేశ్వరశతకము" అను పేర నొక మత్తేభశార్దూల వృత్తశతకము రచించినాఁడు. కవియే స్వయముగా దాని కొక విపుల వ్యాఖ్యానము రచించి యున్నాఁడు. ఇందు స్తుతింపబడిన సోమేశ్వరుడు. నారాయణ పట్టణమున వెలసిన లింగమూర్తి. ఇందు 106 పద్యము లున్నవి.

మ. క్రియ సద్భావము నిర్మలంబయిన భక్తి జ్ఞాన మార్గంబు ని
శ్చయ మీతీ రతి వీరశైవులకు సాక్షాత్ బ్రహ్మతత్త్వంబు ని
ర్భయ మొందం దెలియంగఁ జెప్పితిని నేఁ బద్యంబుల న్నూఁటి ని
ర్ణయమై నీకు సమర్పణంబుగఁ జిదానందాత్మ సోమేశ్వరా!

———

773

# ఎఱుగుడికన్నయ

ఈతఁడు వేదాంతవిషయికమగు "కన్నా" అను మకుటముగల కందపద్య శతకము రచియించెను. ఈతఁడు పిల్లలమఱ్ఱి బుచ్చనగురు శిష్యుఁడైనట్లుగా నాతని నుతించిన యైదు కందపద్యములవలనఁ దెలియుచున్నది.

క. పిల్లలమఱి బుచ్చనగురుఁ డుల్లము చల్లఁగను చేసి యుంచిన యపుడే
తల్లియుఁ దండ్రియు వారలె, యెల్లప్పుడు నెఱుఁగకన్న యెఱుగుడికన్నా!"

సుబ్బయగురుఁ డను మఱియొక గురుఁ డీతనికిఁ గలఁడు.

క. సుబ్బయ గురుఁ కృపవల్లను, వచ్చెను బొలాంబ కరుణ యానందముతో
గొబ్బున నైకొని మనుమీ, యిబ్భంగిని యెఱుఁగకన్న యెఱుగుడికన్నా.

ఇందు 107 కందములు గలవు. కొన్ని కందములలో "యినకులకన్నా" అని సంబోధనలు గలవు. కొన్నిచోట్ల "యఱుగుడికన్నా" యని మకుటము యకారాదిగా నున్నది. ఇందు యోగవిషయము చక్కఁగా వివరింపబడినది.

క. యోగమువల్లనె చిత్తము, వేగము కుదురొంది జ్ఞానవిభవముఁ గనరా
బాగుగ నంతయు దానౌ, నీగతి మతినెఱుఁగకన్న యెఱుగుడికన్నా!

చిత్కళను గూర్చి కొన్ని కందములు గలవు.

క. చిత్తము చిత్కళఁ బొందిన, నత్తటి నీమనసు వృత్తి యీసుడిగి తగన్
హత్తును బ్రహ్మపదంబున, నెత్తుర యిది యెఱుగకన్న నినకులకన్నా!

కవి క్రీ.శ. 1800 ప్రాంతమువాడు కాదగును.

# నిష్ఠల ఉపమాక వేంకటేశ్వరుఁడు

(క్రీ.శ. 1798 ప్రాంతము)

ఈ కవి మల్లికార్జునశతకమును, శివకందాష్టకమును రచించెను. తండ్రి విశ్వనాథుఁడు. తల్లి కామాంబ. మల్లికార్జునశతకమును క్రీ.శ. 1798 లో రచించినట్లు కవియే వ్రాసికొనెను. గంట్యాడలో గిరిపై వెలసిన శ్రీ మల్లికార్జునస్వామిపై చెప్పిన శతకము. "గంట్యాడనగాధివాస! నమదర్జున శంకర! మల్లికార్జునా! అని మకుటము.

సీ॥ బ్రహ్మద్వితీయపరార్ధంపు మొదటిదినంబునఁ బదిరెండునాఁడులైన
తరువాత శుభ్రనూకరకల్పమునఁ బొల్చు వైవస్వతాంతరభావమైన
కలియుగాదిమపాదకలితమౌ శాలివాహనశకంబున సౌరహాయనములు
(1798) సామజరసగిరిసోమసంఖ్యలుగాగ వర్తమానపరాభవాఖ్యవర్ష
ఫాల్గున శుద్ధ భాస్వత్తిథివాసరయుతకాలమునఁ బాదయుతశతకము
గంట్యాడగిరిగేహగత మల్లికార్జునాకింతమౌ నుత్పలసరాంచితము భక్తి
నిష్ఠల కులపయోనిధి సుధాకరుఁడగు విశ్వనాథాఖ్య సద్విజవరుండు
కామాంబ యందునఁ గనియెఁ బుత్రుల నార్వురను వారిలో నగ్రజ
నుఁడ రామ
శివమయోజోగతచిత్తుండ నుపమాక వేంకటేశ్వరుఁ డనవెలయువాఁడ
నేను సత్కవిజనానూనదయార్థినై రామకథాగర్భితామరపద

గీ॥ పద్యము శ్రీమల్లికార్జు నార్పణము గాఁగ
నీశ్వర ప్రేరణంబున నిది నుడివితి
నిష్టసిద్ధులు గాంతురు తుష్టమతిని
బఠన చేసిన పుణ్యులు భర్గు దయను.

## మల్లికార్జునశతకమునుండి–

ఉ॥ లాడులు లడ్డువాలును జిలాబులు బూరెలు గారె లప్పముల్
జీడెలు పాలముంజెలును జిల్లెడుగాయలు చంద్రకాంతముల్

నాడెపు శర్కరాజ్యముల లావుగ వండిన విత్తుఁ గొమ్మ గం
ట్యాడనగాధివాస! నమదర్జునశంకర! మల్లికార్జునా!

ఏబదిపద్యముల తరువాత "రామాయణకథావతరణము" అను పేరుతో మిగత పద్యములను వ్రాసెను.

శివకందాష్టకమునుండి—

క. సుందరతర మందస్మిత కందళితహారహీరకాశసురధునీ
కుందశరభబృందశరత్కందా! గంట్యాడమల్లికార్జునలింగా!

———

776

# చతుర్థ ము

( క్రీ. శ. 1800 - 1950 )

## పరశురామపంతుల లింగమూర్తి

(క్రీ). శ. 1800)

ప్రసిద్ధవేదాంతకవి యగు నీతఁడు మనశ్శతకమును రచియించినాఁడు. కందపద్యములు - "మనసా" అను మకుటము.

### మ న శ్శ త క ము

క. నీకన్న తక్కువగు నీ ప్రాకట విషయేంద్రియముల పజ్జె మెలఁగు ట
స్తోకవివేక మె? తగదిఁక । గాకుత్థాన్వయునిఁ గూడు గ్రక్కున మనసా!

క. రాముని కరుణ నిజాత్మ్మ । రాముఁడవై యుండెదను తిరంబుగ నిఁక నీ
వ్యామోహ ముడిగి నాలో । వేమఱుఁ గలియుము నిరీస్తవృత్తిని మనసా!

## కొండవీటి కోటయ

క్రీ. శ. 1800

ఈతఁడు నీతిశాస్త్రమును "శివశతకము" గా రచి యించి యున్నాఁడు.

### శి వ శ త క ము

క. కొందటికిఁ దెనుఁగు హితవగుఁ
గొందటికిని సంస్కృతంబు కూరిమియగు నే
నందటి కనుగుణ్యము మది
జెందఁగ నుభయోక్తు లర్థిఁ జేకూర్తు శివా!

క. తనయాత్మబుద్ధి సుఖమగు
ఘనుఁడగు గురుబుద్ధి సాధకం బన్యులు చె
ప్పిన బుద్ధి నాశనము భా
మినిబుద్ధి ప్రళయకాలమృత్యు వగు శివా!

# మల్లంపల్లి మల్లికార్జునపండితారాధ్యుఁడు

(క్రీ.శ. 1800)

ఈతని యగస్త్యేశ్వరశతకమును పరిషత్తువారు ముద్రించిరి.

## 1. పెడనఅగస్త్యేశ్వరశతకము

శా. చిల్లీలాకృతి మల్లికార్జునయితి శ్రీపండితారాధ్యహృ
త్పుష్పల్లాంభోజవిహార భూరివిలసత్పుష్పంధయస్వామివై
మల్లంపల్లి వసించియున్న త్రిజగన్మాన్యుండ వీ వండు్రి సం
పల్లీనా పెడనాభిధాన శివపూర్వస్త్యాదగస్త్యేశ్వరా!

మ॥ రథరద్యద్విరదాంగ సారథి ధనుర్బాణేశుధిజ్యాళి, యా
పృథివీవేదరవీందు వాక్పతి సురాద్రి శ్రీవధూనాథ వా
ర్నిధి భోగీంద్రులుగాఁ బురత్రియమును న్నిర్జించు నీ చర్య లు
గ్రిధురంబుల్ పెడనాభిధాన శివపూర్వస్త్యాదగస్త్యేశ్వరా!

## 2. శ్యామలాంబాశతకము - 101 సీసపద్యములు.

సీ॥ పలితశుద్ధసువర్ణ ఫలకాసదృశకపోలకళానిరాకృత ముకురలీల
నిబిడాంధకార సన్నిభ నీలకుంతలద్యుతి సముద్భూత మధుకరజాల
మత్తమాతంగ సమానయానమనోజ్ఞ నిర్జితకరహరి నికరఖేల
కలమగర్భప్రతీకాశ జంఘారుచి మహిమపరాభూత మకరహేల

గీ॥ వికసితకటాక్ష చకిత కామకరవాల
శైలకులబాల పెడనపురీలలామ

రామలింగేశ్వరస్వామి వానుభాగ
చంద్రశాలాసభాలంబ! శ్యామలాంబ!

## ముడుంబై వేంకటకృష్ణమాచార్యులు

(క్రీ. శ 1800 ప్రాంతము)

ఈ విద్వత్కవి "కృష్ణాదీనరక్షామణీ" యను శతకమును రచించెను.

కృష్ణాదీనరక్షామణీశతకము.

మ॥ జలసౌకర్యము లేని యూరు విధవాజాలంబు బల్సారు లం
జలకాముం డగువాని పేరు, పటికార్చకరాని బంగారు దు
ర్నిలయంబైన బిడారు తీరుపకృతుల్ నీ నామసంకీర్తనల్
సలుపంజాలని నోరు నీయొగద కృష్ణా! దీనరక్షామణీ!

మ॥ చలదాత్మీయకరాసినిర్ధళిత తుచ్ఛమ్లేచ్ఛ రాహుత్త భి
జ్జలజాత ప్రియబింబ మధ్యబిల దృశ్యాకార సెల్యచ్ఛలా
తులనిష్పార్వ్యిత కంకణగ్రహణ ధీతోయావగాహార్థ స్వ
ర్జలవత్ భ్రాంతి దఖండ సంఘటిత కృష్ణా! దీనరక్షామణీ!

## తాడికొండ మల్లనారాధ్యులు

క్రీ. శ. 1800 ప్రాంతము

వీరారాధ్యబ్రాహ్మణులు - భారద్వాజసగోత్రులు - వీరు సంస్కృతాంధ్రభాషాకోవిదులు-మంత్రశాస్త్రవేత్తలు. శ్రీమలాజ్ఞ గుండారాయనివారిని మెప్పించి, నందివెలుగు

గ్రామమున భూస్థాపనము సంపాదించిరి. వారాశువుగా నేక ప్రాసతో నొక శతకమును ప్రభుపరముగా జెప్పిరి. అది ఏకాక్షర కందపద్య శతకము.

"వీరాధిపగుండభూప! విభవదిలీపా" అను మకుటము.

క. కోరితి నీదగు దయ నుర । ధారణిరుహ సురభికర్మ ధారాధర ధా
తీరాజ దానధుర్యా । వీరాధిప గుండభూప! విభవదిలీపా!

క. ధీరా యీమనిపురమునఁ । దూరపునామాన్యభూమి తూమెడుగింజల్
కారుకుఁ బండవు దూరము । వీరాధిప! గుండభూప! విభవదిలీపా!

క. కోరితి దీనిం గైకొని । మారుగ దక్షిణమునందు మాన్యము దమి నీ
వేరుగ నీయఁగ నాకును । వీరాధిప! గుండభూప! విభవదిలీపా!

## చౌదరి పురుషోత్తము

(క్రీ.శ. 1803–1890)

ఈతఁడు క్రైస్తవకవి. నిగ్గుష్టమగు శైలిలో క్రైస్తవ నీతిబోధప్రకాశము, కీర్తనలు రచియించియున్నాఁడు. ఏసు నాథ శతక మితని కృతి వ్యాప్తి నందినది. ఇదిగాక సత్క్రైస్తవ శతక మను మఱియొక కృతి గలదు. దేశభాషా క్రైస్తవకవులలో నగ్రగణ్యుఁడు. ఈతని సత్క్రైస్తవశతకము అలభ్యము.

# కొటికెలపూడి కోదండరామకవి

(క్రీ. శ. 1807 – 1883)

విశాఖమండలమున బొబ్బిలిసంస్థానమున నాస్థాన పండితుఁడై, కవియై, పురోహితుఁడై, జ్యోతిషమున విశేషప్రజ్ఞగడిం చిన కొటికెలపూడి వెంకటకృష్ణసోమయాజి నాల్గవపుత్రుఁడు కోదండరామయ్య. ఈతఁడు తండ్రివలెనే సంస్కృతాంధ్ర భాషాపాండితీవిశారదుఁడై జ్యోతిషమున గణితమున ప్రఖ్యా తికెక్కిన యాచాచ్యుఁడై విలసిల్లినాడు. తెలుగున నీతఁడు బహుగ్రంథరచయిత. నృసింహపురాణము – ప్రపదనపారిజా తము – తారకబ్రహ్మమహాత్మ్యము మొదలగు నీతని పద్య కృతులే కాక, ఆర్యభట్టీయమునకు నీతడు రచియించిన సుధాతరంగవ్యాఖ్య చాల ప్రసిద్ధములైనవి. ఆర్యభట్టీయ సుధాతరంగవ్యాఖ్య నీ నడుమనే మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమువారు ప్రచురించియున్నారు. ఈ విద్వ త్కవి యిదివఱ కే కవుల చరిత్ర కెక్కియుండలేదు. ఈ క్రిం దివి యీతని శతకకృతులు – ఈతని శైలి నిరర్గళమై గంగా ప్రవాహమును బోలి యుండును.

1. భారతీశతకము – శార్దూలమత్తేభవృత్తములు – 'భారతీ' మకుటము.

2. శ్రీసతీ శతకము – 'శ్రీసతీ' మకుటము – వ్రాసిన తేదీ – ప్రభవ మార్గశిర శు॥ ౧ బుధవారము.

3. మాధవ శతకము - 'మాధనా' మకుటము.

4. జానకీవల్లభశతకము.

5. రామప్రభూ శతకము - ప్రాసినతేదీ - విరోధి చైత్ర శుద్ధ గురువారం.

6. మారుతీ శతకము-ప్రాసినతేదీ - ప్రభవ కార్తిక బహుళ శుక్రవారం.

7. రాజవతంస శతకము - కందపద్యములు.

8. దేవచూడామణీ శతకము — మత్తేభశార్దూలములు. ప్రాసినతేదీ - కాళయుక్తి ఆషాఢ శు ౧౦ జయవారం.

9. వేణుగోపాలశతకము - 90 పద్యములు.

1. భారతీ శతకము.

శా॥ శ్రీరంజిల్లు మొగంబుతోఁ గటకకాంచీహారకోటీరమం
జీరోదారవిభూషణప్రజముతో శీతాంశుతుల్యాభతో
కారుణ్యామృతపూరపూరితకటాక్షశ్రీలతో భూరి శ్యా
గారాకారముతోడ వచ్చి నను వేడ్కం బ్రోవుమీ భారతీ!

మ॥ ధరణిం గొప్పలపూఁడి వంశజుఁడఁ గోదండార్యమయాఖ్యుండ నీ
కరుణంగల్గిన సాంఖ్యవిద్య నపవర్గశ్రీల వాంఛించి దా
శరథన్ ధ్యానము సేయుచో నగు మనశ్చాంచల్యమున్ బాపి స
త్వరతఁ సిద్ధియొనర్చి పోర్చివఁదగు నీవాఁడన్ జుమీ భారతీ!

2. శ్రీసతీశతకము.

శా. శ్రీరంజిల్లు ముఖేందుమండలముతో శాజానమంజీరశో
భారమ్యాంఘ్రిలతో విసీలకబరీభారంబుతోఁ జంద్రికా
కారస్మేరముతో మదద్విపసదృగ్గంభీరయానంబుతోఁ
జేరన్వచ్చి కృపార్ద్రదృష్టి నను రక్షింపన్వలెన్ శ్రీసతీ!

శా. మందాక్షౌధికభారసంకుచితశుంభల్లోచనోదీర్ణదృ
క్సందోహాంబుదయార్క-భార్గదళితాబ్జవ్రాతగర్భోజ్జితా
మందేందిందిరబృందమట్లు తగఁ బ్రేమన్ భర్తగాఁ గోరి గో
విందుం బొందిన నిన్ను భక్తిఁ గొలుతున్ వేఁబోరివుమా శ్రీసతీ!

మ. ధరణిం గొల్కొలపూఁడివంశజుఁడఁ గోదండార్యమయాఖ్యుండ, వే
దరహస్యజ్ఞుఁడ సత్క-వీంద్రుఁడ సముద్యజ్జ్యోతిషామ్నాయవి
ద్ధురుఁడన్ రామపదాబ్జభక్తుఁడను నీకున్ సేవకుండన్ ననున్
గరుణాపూర్ణసమగ్రదృష్టిఁగని వేడ్క-ంబ్రోవుమా శ్రీసతీ!

## 3. మాధవశతకము

మ. గహనావాసముఁ గోరి నీవు చన మార్గంబంచు నిన్ జూచి దు
స్సహదుఃఖాతురుఁడౌచుఁ దానకపదాబ్జాతంబులం బడ్డ యా
గుహు సంబోధితుఁజేసి తద్దయకు సంతోషించి యిష్టార్థముల్
సహజానంద మొసంగు నీ కరుణకున్ సాష్టాంగముల్ మాధవా!

విలసత్ కొల్కొలపూఁడి వంశభవుఁడన్ విద్వత్పదాంభోజసం
కులగేహుండ భవత్క-థాకథకుఁడన్ గోదండరామాఖ్యుఁడన్
దలపఁ శక్యముగాక గొప్పలగుచున్ దాపత్రియార్థుల్ ననుఁ
బలిమిం బట్టైను కావు కావుము దయాపాదోనిధీ మాధవా!

## (4) జానకీవల్లభ శతకము

శా. శ్రీలక్ష్మీవదనాబ్జమిత్రసుమనోజేగీయమానస్వరూ
పాలంకారవిహార ధైర్యకరుణావ్యాపార సర్వేశ్వర
త్వాలోలత్వశుచిత్వసత్యమహిమాహ్లాదక్రియానిత్యతా
శీలత్వాదిచరిత్ర భక్తసులభా శ్రీపార్వతీవల్లభా!

మ. జయకల్యాణకరాకృతే జయజగజ్జాలాఖిలస్వాకృతే
జయవేదాంతపరిష్కృతే జయమహాశ్చర్యప్రభావోన్నతే
జయసద్భక్తజనాదృతే జయయశస్సౌరూప్యజమూలస్థితే
ప్రియమే తత్కృతిరస్తు భక్తసులభా శ్రీ జానకీవల్లభా!

## (౯) రామపరిభూశతకము

శా. శ్రీసీతాకరపద్మసేవితములై సిందూరశోణంబులై
ప్రాసాదధ్వజశంఖచక్రిభదురాబ్జచ్ఛత్రిచాపావిరు
ద్ధాసక్తాకములై మునీశ్వరమనోగమ్యంబులై భక్తసం
త్రాసంబుల్ద్రొలఁగించు త్వచ్చరణముల్ ధ్యానింతు రామప్రభూ!

మ. సరసీజచ్ఛవి, బంధుజీవకుసుమచ్ఛాయన్ పరివాళప్రభన్
దరుణార్కద్యుతి నబ్జరాగఘనరత్నజ్యోత్స్నిరణ్మోత్పల
స్ఫురణం బల్లవకాంతులఁ గెలిచి సంపూర్ణారుణత్వంబుచే
త రహింభాసిలుచుండు నీ చరణముల్ ధ్యానింతు రామప్రభూ!

మ. గురిగా జ్యోతిషవిద్యయం దధికుఁడన్ గోదండరామాఖ్యుఁడన్
విరతిజ్ఞానవివృద్ధభక్తియుతుఁడన్ శ్వేతాచలాధీశభూ
వరవాల్లభ్యవిశేషభూషితుఁడ నీవాఁడన్ భవాంభోధినిన్
దరియింపం దలపోసి నీచరణముల్ ధ్యానింతు రామపరిభూ!

## మారుతీశతకము

శా. శ్రీమదాత్మ కథాసుధారసము లే సీమం బ్రవర్తించుఁ ద
ద్భూభమిన్ హర్ష వయఃపరీతనయనంబుల్ కంటకాంచత్తను
శ్రీమాఱన్ దృఢభక్తితోడ శిరముం జేదోయి జోడించి నా
నామానీందుర్లలం మెచ్చ నిల్చి తగు నిన్వర్ణించెదన్ మారుతీ!

శా. కంజాప్తాన్వయదుగ్ధవారినిధిరాకాచంద్రు సద్వాక్యముల్
కంజాక్షీమణియైన సీతకును దత్కాంతామతల్లీవచఃపుంజంబుల్ రఘుభర్తకుం దెలుపుచున్ బుత్తాత్కృతి న్వారిచెం
తం జెల్వారఁ జరించి మించిన నినున్ ధ్యానించెదన్ మారుతీ!

మ. హరిపాదాంబుజభక్తిసంయుతుఁడ దీవ్యజ్జ్యోతిసామ్నాయవి
ద్గురుఁడన్ కొశ్చెలపూడివంశభవుఁడన్ గోదండరామాఖ్యుఁడన్
విరతిజ్ఞానయుతుండ నన్ను గరుణ న్వీక్షించి తాపత్రియ
స్ఫురణంబుల్ తొలగించి ప్రోవు కరుణాంభోజద్యుతీ మారుతీ!

## రాజవతంస శతకము

క. శ్రీమద్ధరాత్మజాన్విత । వామా! జీమూతధామ! వైశ్రవణస్తు
త్యామితకల్యాణగుణ । గ్రామ! విబుధసోమ! రామ! రాజవతంసా!

క. శ్రీకరసల్లాలితనిగ । మాకల్పస్వచరణద్వయధ్యానరవా
స్తోకమునిలోక దురిత ని । రాకరణోద్ధామ! రామ! రాజవతంసా!

క. కోదండరామయ భవత్ । పాదములకు మ్రొక్కి పలుకు పద్యశతము నీ
వాదరమునఁ గొని పోర్చివుము । ప్రాదుర్భూతగుణరామ! రాజవతంసా!

## రామాదేవచూడామణీశతకము

శా. శ్రీమద్భూమిసుతాకరాంబురుహసంసేవాన్వితంబుల్ త్రియా
శ్యామామాళివిభూషణంబు లరుణచ్ఛాయాస్పదంబుల్ మని
గ్రామస్తుత్యములైన నీయడుగు లే కాలమ్మ మచ్చిత్తసీ
మామధ్యంబున నిల్పి ప్రోవు ననుఁ రామా! దేవచూడామణీ!

శా. ఏలాపోర్చితి రావణానుజుఁ బిశాచేంద్రుం గుహున్ గాళియ
వ్యాళాధీశు నజామిళున్ శబరిఁ బ్రహ్లాదున్ దయాశాలివై
నీలోచ్ఛిద్రముగల్గుటన్ విషమతల్ నీయందులేమిన్ ననున్
బాలింపందగునంచు నేఁడితిని రామా! దేవచూడామణీ!

మ. నతిఁ గావించెద నీ సహోదరులకున్ భక్తాళికిన్ మేదినీ
సుతకున్ వాయుతనూజముఖ్యులకు రక్షోహారికోదండమం
డితకాండావళికిన్ భవద్గురునకున్ నీకు న్ననున్ దీను స
మ్మతితో బ్రోవుము భృత్యభృత్యుఁడను రామా! దేవచూడామణీ!

మ. గుణవత్కైలపూడి వంశభవుఁడన్ కోదండరామాఖ్యుఁడన్
గణితజ్ఞుండఁ గవీశ్వరుండ నిగమాంతజ్ఞుండ సత్కీర్తిభూ
షణుఁడన్ బొబ్బిలిపూర్ణివాసుఁడను యుష్మత్పాదభక్తుండ బా
హ్మణుఁడన్ నన్ను దయార్ద్రదృష్టి గను రామా! దేవచూడామణీ!

## వేణుగోపాల శతకము

శా. శ్రీయాదోనిధికన్యకావదనరాజీవంబుపై షట్పద
చ్ఛాయం జెంపు నిరీక్షణంబులఁ గృపాసారంబు వర్షించి భ
క్తాయాసంబు లడంచు మీకు ముద మొప్పారంగఁ గైవారముల్
సేయం బాయని యాపదల్ గలుగునే శ్రీవేణుగోపాలకా!

మ. సిరులం దూగెడు బొబ్బిలీపురమునన్ శ్వేతాచలాధీశభూ
వరుఁ డర్పింపఁగ హేమరత్నమయభాస్వద్దివ్యగేహంబునఁ
సరిగాఁ బార్శ్వములన్ విదర్భతనయాసాతాజితుల్ గొల్వ సు
స్థిరతఁ నిల్చిన నీకు మ్రొక్కెదసుమీ! శ్రీవేణుగోపాలకా!

మ. అవితా శేషవిరాగు యోగిజనహృద్యావద్యసంయోగు గో
పవధూకల్పితభోగుఁ గల్పతరుకల్పత్యాగు గంగాసురా
గవళక్షామితకీర్తిభాగు విలసత్కౌక్షేయధారాకృతా
రివరాంగాత్మవిభాగు నిన్నుఁ దలఁతున్ శ్రీవేణుగోపాలకా!

(10) జానకీరామశతకము "జానకీరామ దేవతాసార్వ్య భౌమ" అను మకుటము 303 పద్యములు - ఒక్కొక్క శతక మొక్కయంకముగా విభాగింపఁబడినది. ఈ శతకమున నితని జననకాలము తెలుపఁబడినది.

సీ॥ శ్రీరామ కాకుత్స్థ సీతాపతి ఖరారి రాఘవ మనువంశ రామభద్ర
కౌసలేయ దశాస్యఖండన మారీచమర్దన దశరథాత్మజ మహేశ
కుంభకర్ణాంతక కుంభజవరద కోదండపాణి ఖరసురేంద్రమథన
తాటకాంతక సప్తతంతుపాలక భరతాగ్రజ పద్మాక్ష యాంజనేయ

గీ. సేవ్యమాన కపీంద్రసంభావ్య తాళ । సప్తకచ్ఛేధి సాకేతసద్మ దండ
కాటవీపుణ్యకర లవణాబ్ధిభయద । జానకీరామ దేవతాసార్వ్యభౌమ!

సీ. కొటికెలపూఁడి సత్కులమున నవనేత్రి
మునిశశికవర్షములు చనంగ

ప్రభవసంవత్సర (1807) శ్రావణాసితహరి
దినమున నదితిభ్రాంతిమపదమున
కర్ణాటకాఖ్యలగ్నమున వేంకటకృష్ణ
సోమయాజికి వెంకుసోమిదేవి
కిని జనియించి నీకృప గన్న కోదండ
రామాఖ్య భూసురపరివరుచేత

గీ. నీవు చేయించినట్టి యీ నిఖిలసీస
పద్యముల్ వినువారికి భద్రమొసగి
వేడుకను బ్రోతువని నిన్ను వేడుకొంటి
జానకీరామ దేవతాసార్వభౌమ!

## పంతుల బ్రహ్మదేవకవి లేక బ్రహ్మన్నకవి

ఈతడు విశాఖమండలమున పార్వతీపురమున శ్రీధనం జయధాత్రీరాజుగారిచేత సమ్మానితుఁడైన విద్వత్కవి. కందు కూరి బసవరాజు (ఉర్లాము జమీందారు)గారిచే సమ్మాని తుఁడు – "పంతుల బ్రహ్మన్న సాటి పండితుఁ డేఁడి" అని ప్రఖ్యాతిగన్నవాఁడు. ఈతఁడు సంస్కృతాంధ్రములలోనే కాక పదకవిత్వమున ప్రఖ్యాతి నార్జించినాడు. ఈతని శత కము ధనంజయమహారాజుశతకము 100 కందములు (ఇందు ప్రాస – యతి నియమము చివరపాదమున గలదు.)

కం. సిరియును గౌరియు, వాణియు,
హరియును శంకరుఁడు నంబుజాసనుఁడునుఁ బ్రో
తురు మిమ్ముఁ గోర్కిలొసఁగుచు
హరితేజా శ్రీధనంజయమహారాజా!

కం. విరచించినాఁడ కరుణాకర పంతుల బ్రహ్మదేవ కవివరుఁడు భవ
చ్చరిత కృతికందశతకము హరితేజా శ్రీధనంజయమహారాజా!

ఈతఁడు, ఇందుమతీపరిణయ మను మూఁడాశ్వాస ముల ప్రబంధమును సంస్కృత నక్షత్రమాలా కృతి - దేవీ స్తవము - శృంగారగీతములు కృతి సర్వస్వము గేయకవి - మొదలగునవి రచించెను. భాగవతకలాపము దరువులు - మృగయావర్ణనము కూడ రచించెను.

## మండపాక కాపుకవి

(క్రీ.శ. 1810 - 1872)

ఈతఁడు శతకనామ్నాయచరిత్రలో నితోఽధిక ప్రఖ్యాతివహించిన మండపాక పార్వతీశ్వరశాస్త్రి జనకుఁడు. సంస్కృతాంధ్రభాషలయందు నసమానప్రజ్ఞ గడించి బల రామక్షేత్రమహాత్మ్యము, బహ్మోత్తరఖండము, కార్తికమహాత్మ్యము అను ప్రబంధములేగాక, నీ క్రింది శతకకృతులు రచియించెను.

(1) శ్రీరామచంద్రప్రభూశతకము. (2) శ్రీసూర్యనారాయణశతకము. (3) జానకీరామశతకము.

పైవానిలో లభ్యమైన శ్రీసూర్యనారాయణశతకము నుండి యొక పద్య ముదాహరించుచున్నాను.

శా. ద్యోవీథిం జనుమూర్తి వేఁడిమి మనుష్యుల్ కన్నులం జూచుచున్
సేవింపంగ నశక్యమంచు నెవలం జింతింపఁ దన్మానసా
ళీవాంఛల్ ఫలియింప నీయరసవల్లిన్ సౌమ్యరూపంబుతో
..... .....సూర్యనారాయణా!

# గోపినాథము వేంకటకవి

( క్రీ.శ. 1820 - 1890 )

మహాప్రసిద్ధుఁడగు నీతఁడు రచించిన బ్రహ్మానందశత కము - పరిచారమును బడసినది. కామశాస్త్రవిషయికము.

## బ్రహ్మానందశతకము

సీ. వరగుణశాలి సర్వజ్ఞకుమార యా
చక్షుమానాథుండు సత్కళా వి
శారదుం డొకనాఁడు సంతోషమున గోపీ
నాథ వెంకటకవినాథు నన్ను
రావించి మన్నించి రమణ శ్రీకృష్ణునిఁ
గోర్కెతో కృతినాయకుని నొనర్చి
యాతనివిరహంబు లన్నియు శృంగార
శతకంబు సేయుము సరసఫణితి

గీ. నరయ నానందపరిపూర్ణుఁడైన కృష్ణు
చారుతర విషయానంద సరణు లెల్ల
నవ్యమృదువాగ్విభూతి వర్ణనము సేయు
టరసి చూడ బ్రహ్మానంద మదియ కాదె.

సీ. కామసంతృప్తుండు కానివాఁ డిల మోక్ష
కామిగాఁడను గాథ కలిగియుండు

నదిగాక సురతభవానంద మరయ బ్ర
హ్మానందలేశంబు గాని వేఱు
లేదు కావున మీరు గరిమతో మొదల శ్రీ
కృష్ణుండు వల్లవస్త్రీలఁ గూడి
చేసిన లీలావిశేషంబు లన్నియు
శృంగారశతకంబుఁ జేసి ప్రీతి
నవలఁ దదుక్తగీతార్థసారం బింత
సంగ్రహించి సమస్తసమ్మతముగ

గీ. నొక్కశతకంబు గావింపు మిర్విలోన
దేనియెడఁ బ్రీతిగలవారు దానిఁ జూచి
దలిసి సౌఖ్యవారాన్నిధిఁ దేలుచుందు
రంచితముగ బహ్మానంద మదియుకాదె.

## శతకమంతయు కామశాస్త్ర విషయికము.

## క్రొలేటి జోగయ

"త్రిస్తబకరామశతకము" అను పేర శ్రీరామపర ముగా నొక కందపద్యశతకము నీతఁడు రచించెను. ఇది సమగ్రము.

క. శ్రీమత్సూర్యకులాంబుధిసోమా! సోమాద్య శేషసురగణ్యగుణ
గ్రామా! పరభీమా! వర భామాచరమాస్య జగదుపాస్యా రామా!

క. క్రొత్తలేటి జోగయార్యునిఁబాలింపుచు నాదరించి భరియింపు కృతిన్
శ్రీలాలితమాలావృత నీలాసితగాత్ర కనకనేత్రా రామా!

(R. 537)

## అకొండి వేంకటకవి

(క్రీ.శ. 1820 ప్రాంతము)

ఈతఁడు మూఁడుశతకములు రచియించెను. (1) రామ - శతకము (2) శ్రీరమణశతకము - నారాయణభక్తపోషణా శ్రీరమణా అను మకుటము (3) రామప్రభూశతకము. చివరశతకమునం దొకపద్యము

"అఘనాశాఖిలదేవతానిచయ సౌఖ్యప్రాపకోద్యత్ ప్రభా
వఘనా! దివ్య సువర్ణచేల మణి భాస్వత్ కాంచి కాంచన్మహా
జఘనా! హారకిరీటముఖ్యవరభూషాభూషితపోర్జ్వలా
వఘనా! కీర్తిఘనా! ఘనాఘనసమా భాభామ రామప్రభూ"

మిగత రెండుశతకములు అలభ్యములు.

## అనంతరాజు సుబ్బారాయకవి

( క్రీ. శ. 1825 - 1884 )

ఈతఁడు సదాశివేశ్వరశతకము రచించెను.

ఇది "నగవరశరాస! కార్వేటి నగరవాస
గిరిధరశరా సదాశివ కృత్తివాస"

అను మకుటము గలది. ఇందు బంధగర్భచిత్ర కవిత్వ ములు గలవు. పాండితీప్రౌఢమైనది.

శ్రీసదాశివేశ్వరశతకము - చిత్రబంధకవితావిచిత్రరచనము.

సీ॥ విలస దర్థోత్కర విస్ఫురితాఖిల గుణాలంకార సంయుక్తరా ప్రకాశ
ప్రియసమాహ్లాదక, రీతిలక్షణ సుశీలాంచచ్చమత్కారిరా సుభాషి

సరసభావోచిత సర్వశాలిని సుమీ రాజత్సువర్ణాంగిరా మనోజ్ఞ
సురసవత్వంబున సొంపుతో పదములన్ రమ్యస్వరోద్భాసిరా సువృత్త

గీ॥ నవ్యసుకుమార! గైకొమ్మ నాదు కావ్య
దుహిత నిచ్చితి మత్తేభ సహితముగను
నగవరశరాస! కార్వేటినగరవాస!
గిరిధరశరా సదాశివ కృత్తివాస!

పై సీసపద్యమున మత్తేభవృత్త మిమిడ్పబడినది.

లసదర్థోత్క్–రవిశ్రుతాఖిలగుణాలంకార సంయుక్తరా
యసమాహ్లాదకకీతిలక్షణ సుశీలాంచచ్చమత్క్–రిరా
రసభావోచిత సర్వశాలిని సుమీ రాజత్సువర్ణాంగిరా
రసవత్వంబున సొంపుతో పదములన్ రమ్యస్వరోద్భాసిరా.

## శ్రీ రాజా మృత్యుంజయ నిశ్శంక బహద్దరు

( క్రీ.శ. 1827 – 1905 )

ఈతఁడు విశాఖపట్టణమండలమున సంగమవలస యను నెస్టేటును నేబదేడేండ్లు – (1848 – 1905) పాలించిన జమీ నుదారు. శ్రీమహామహోపాధ్యాయ పరవస్తు రంగాచార్యుల వారిశిష్యుఁడు. సంస్కృతాంధ్రములందే కాక చతుష్షష్టికళల యందుఁ బ్రవీణుఁడు. సంస్కృతమున కాళిదాసనాటకత్ర యికి వ్యాఖ్యానము వ్రాసినవాఁడు. తెనుగున మానసబోధ శ్రీశంభుశతకము, నీతిసంగ్రహము, భల్లాణరాజచరిత్ర, అరస వెల్లి సూర్యనారాయణస్వామిచరిత్ర మున్నగు గ్రంథములు

రచించినవాఁడు. ఈతని శతకరచన మొక్కటియే - మానస బోధశ్రీశంభుశతకము. ఈ శతకము కందపద్యములతో రచితము. 101 పద్యములు. రెండుపాదములు మకుటము. ఏకప్రాస ఏకయతి నియమము గలది.

క. శ్రీశైలభ్రమరాంబాధీశుని పదపూజనంబె దృఢమనుచు సదా
శ్రీశంభో శ్రీశంభోశ్రీశంభో యనుచు స్మరణసేయుము మనసా!

కవి సంస్కృతపండితుఁ డగుటవలన 'శ' ప్రాసవలన నపూర్వసంస్కృతశబ్దములు వాడి వాటికి తానే వ్యాఖ్యవ్రాసి సుగమము కావించినాఁడు.

వీశధ్వజమిత్రుఁడు వృషభేశధ్వజుఁ డుగ్రిపాపభేది యటంచు॥ శ్రీ॥

"వీశధ్వజమిత్రుఁడు అనగా గరుడధ్వజసఖుఁడు. వి+ఈశ+ధ్వజ. వి = అనగా పక్షి, పక్షుల కీశుఁడు రాజు గరుత్మంతుఁడు, ఆతడే ధ్వజముగా గలవాఁడు. వివిష్కరపత్రిణ - ఇత్యమరః."

కాశవిభూషణు డీయజపేశికోశమున నిండిఁ బెంపలరె నహో ॥శ్రీ॥

"అజపేశకోశము = బ్రహ్మాండము. పేశకోశోద్విహా నేఽండమిత్యమరః. ఇట్లే వాశితములు-శుకశారికాదుల పలుకులకు ప్రయుక్తములైనవి. ఈ శతకము 1873 సం॥ ఆగష్టు నెలలో బందరులో కేశవరాజు అండు కంపెనీవారి ముద్రాక్షరశాలలో ముద్రితమైనది.

# నరసింహదేవర వేంకటశాస్త్రి

( క్రీ.శ. 1828 – 1915 )

ఈతని శతకములు రెండు – (1) వేంకటేశ్వరశతకము (2) గౌరీశతకము (అలభ్యము)

# ముడుంబ నృసింహాచార్యస్వామి

( క్రీ.శ. 1841 – 1927 )

శతకకవులచరిత్ర చతుర్థభాగమునఁ బేర్కొనఁబడిన యీవిద్వత్కవి శ్రీవిజయనగరసంస్థానమున, ఆనందగజపతీంద్రుని కాలమున ఆస్థానకవిపండితాగ్రేసరుఁడై, రాజగురుపదమున విలసిల్లినవాఁడు. సంస్కృతాంధ్రముల రెండువందల గ్రంథములు రచించినవాఁడు. వీనిలో సంస్కృతమున సంజ్ఞా రామాయణము, తెనుగున శృంగారరసకృతులు మిక్కిలి ప్రసిద్ధిగన్నవి. ఈతని రంగేశశతకము శ్రీరుక్మిణీకథాత్మకము. ఇందలి పద్యము లన్నియు సీసములు – వీతభవతృష్ణ రంగేశ వేషకృష్ణ అను మకుటము.

సీ॥ నీకట్టి వదలిన నెఱిక కన్నుల నద్ది
యుత్తరీయంబుగా నుంచుకొందు
నీచుట్టి విడిచిన నిరుపమ మాల్యముల్
ముదమంది కొప్పులో ముడిచికొందు
నీమహోత్తరపాదనీరేజతీర్థంబు
చేఁ దాల్చి శిరమునఁ జిలికికొందు

నీనోటికప్రంపు నెటివీడె మిచ్చుచో
నమృతంబుగాఁ గేల నందుకొందు

గీ॥ నీమ పాదుక లొదలఁ బాదుకొలిపి
చెనఁటి జన్మంబు సఫలతఁ జేసికొందు
నయ్య! దాస్యమొసంగఁ గదయ్య! నేఁడు
వీతభవతృష్ణ రంగేశ వేషకృష్ణ!

సీ॥ నిబిడ నిష్ఠుర బాణ నిర్ఘాత పాత ప
తత్ప్రీతీపావనీ భృత్ప్రీతీక
శశ్వత్ప్రివదృక్ప్ర ఝురకర్దమితశమీ
కాంగణాథోవిశదచలచక్రి
రథసమాకృష్టివైపథికసారథికళా
హితకృచ్ఛ్రివిక్రమదార్ఢ్యవివిధ
కంకళానిష్క్రశక్రిమ నిష్ఫలీకృత
రథికలోకపురస్సరత్క్రరాళ

గీ॥ శరవిఖండితసాదినిపాదిపతన భావమానాశ్వగజమయ్యె దావకాను
జన్మకోల్తల కనిలోన శత్రుసేన వీతభవతృష్ణ రంగేశ వేషకృష్ణ!

## భుజిమెల్ల భగవచ్ఛాస్త్రి

(క్రీ.శ. 1830 ప్రాంతము)

"తిరుమల శ్రీవేంకటేశ త్రిదశాధీశా"
అను మకుటముగల కందపద్యశతకము రచించెను.
పరిష త్తువారిచే ప్రకటితము.

### తిరుమలశ్రీవేంకటేశశతకము

క. శరణాగతపరిపోషా! సురుచిర మృదుసత్యభాష! సుందరవేషా
సురవరహృత్సంతోషా తిరుమల శ్రీవేంకటేశ త్రిదశాధీశా!

క. శిరమున రత్నకిరీటం బురమున గౌస్తుభము వెలయ నురుకుండల స
త్కారకంకణములుఁ గెలఁగెడు తిరుమల శ్రీవేంకటేశ త్రిదశాధీశా!

## వెల్లాల నరసింగకవి

(క్రీ.శ. 1830 ప్రాంతము)

భర్తృహరిసుభాషితత్రిశతి నాంధ్రమున కందపద్యములతో, వెల్లూరి వెంకటాచలరమణా అను మకుటముతో రచియించియున్నాఁడు. ఇది పరిషత్తు వారిచే ముద్రింపఁబడినది.

భర్తృహరిసుభాషితత్రిశతికందపద్యములు

క. కరిబిసతంతునఁ గట్టను దిరిసెనవిరిమణిని మెదుపఁ దేనె కడలి మా
ధురి నిడనగు మూర్ఖుఁ డెలుప నరుదగు వెల్లూరి వేంకటాచలరమణా!

క. కరికుంభపలముఁ దిను హరి జరనాకలి కష్టపడి రుజను శిథిలంబై
చరమదశనైనఁ బులు దిన నరుగునె వెల్లూరి వేంకటాచలరమణా!

(పరిషత్ప్రకటితము 1931)

## గాదె ఆదిశేషకవి

(క్రీ॥శ॥ 1830 - 1835 ప్రాంతము)

"చారుతారకనామ కొచ్చర్లధామ" అను సీసపద్యశతకమునకుఁ గర్త. వేదాంత విషయమైన చిత్రబంధ కవిత గలది.

## కొచ్చెర్లధామశతకము

సీ॥ భవరోగములుపోవు బలువైనమందుల
నెతిగింతుఁ బెద్దల నెతిఁగికొనుట
పూర్ణచంద్రోదయంబు పరాత్పరునిసేవ
సంజీవ మనెడు రసాయనంబు
నానంద మైయొప్పు నానందభైరవి
గురుపాదమే జ్వరాంకుశము దెలియ
దాసోహ మనుట చింతామణి గురుసేవ
మండూక యతి భక్తి యభ్రకంబు

గీ॥ రామనామంబు వీరవిక్రమరసాయ
నంబు రసభూపతి హరిత్రతంబు మదినిఁ
దలఁప నీ సేవ పరమామృతంబుఁ దెలియ
చారుతారకనామ! కొచ్చెర్లధామ!

## అభినవ పండితరాయ మాడభూషి వేంకటాచార్యకవి

( క్రీ.శ. 1835 - 1895 )

తిరుపతి వేంకటేశ్వర కవీశ్వరులకు ముందు నత్యద్భుత శతావధానములు చేసి, అఖండమేధాసంపన్నుఁడని ప్రఖ్యాతిఁగాంచిన మాడభూషి వేంకటాచార్యులవారు, విద్వాభోజుఁడగు నానందగజపతిని ( 1851 – 1897 ) దర్శించినపుడు చెప్పిన శతకము ఆనందగజపతీంద్రశతకము, కవి వైదుష్యమునకు, గజపతీందుని సర్వతోముఖప్రజ్ఞకు నిది తారాకాణము. ఇం దన్నియు సీసపద్యములే కాని యవి సువర్ణము

యములు. భరతాభ్యుదయము, పుష్పబాణవిలాసము (ఆంధ్రీ కృతి) రామావధూటినకుత్రిమాల యాతని కృతులు.

## ఆనందగజపతీంద్రశతకము

సీ. పరమపావన పూసపాటిమహావంశ కలశపాథోరాశి కల్పకంబు
రమ్యవిజయరామరాజ మహారాజ పూర్వజన్మార్జిత పుణ్యరాశి
ఘనగర్భ శుక్తిముక్తాఫలంబుగ గనె జనని శశిని గన్న చందమునను
శ్రీమత్కళింగదేశీయ మహాజన నయనసరోభవానందపదము
అనగ వెలసితి వౌర మహాంతరిక్ష
కాయమానాప్తనిజయశఃకల్పవల్లి
మంజుసమపుంజ సుఫలాయమానతార
కానికరచంద్ర యానందగజపతీంద్ర! 17

సీ. సాధుసంస్కృతశబ్ద సంభాషణక్రియా
పాటవంబును జూడ పాణినీయ
మఖిల పదార్థ గుణి గుణ విజ్ఞాన
కౌశలంబును జూడ గౌతమీయ
మర్థశబ్ద గుణదోషాలంకృతి రస వి
జ్ఞానంబు గన నలంకారశాస్త్ర
మజ్ఞ సర్వజ్ఞ కాలా శబ్దరూప ని
ర్ధారణంబును జూడ దత్త్వశాస్త్ర
మధిగతసాఖిలార్థంబు లగుచు
కరతలామలకములైన కరణిదోచె
నిట్టి పాండిత్య మరుదయ్య నృపులలోన
ఘనదయాసాంద్ర యానందగజపతీంద్ర! 18

సీ. గజపతి పౌరుషాఖ్యానంబు గల నీకు
ఘనదానవిస్ఫూర్తి గలుగు టరుదె

ఆనంద నామధేయంబు గల్గిన నీవు
గో బ్రాహ్మణ హితంబు గోరు టకుడె
విజయరామాధిపాత్మజుండవై తగు నీకు
గుశలవత్వంబు గలుగుటయు నరుడె
ప్రకటనారాయణ పౌత్రేండవైన నీ
కఖిలాంగ సౌందర్య మబ్బుటరుడె

విజయనగరాధిపత్యంబు వెలయు నీకు
సకల జయములు గల్గు టాశ్చర్యకరమె
గుణము లవి నీకు జన్మానుగుణములయ్యె
ఘనదయా సాంద్రి ఆనందగజపతీంద్ర॥ ( R-591. )

## తరిగొండ వెంగమాంబ

(క్రీ.శ. 1840)

ఈ కవయిత్రి చరిత్రము శతకకవులచరిత్ర చతుర్థభాగమున నున్నది. తరిగొండ వెంగమాంబ రచించిన నృసింహ శతకము చంపకోత్పలమాలికలతో "తరిగొండ నృసింహ దయాపయోనిధీ" అను మకుటముతో 103 పద్యములలో పూర్తియైనది. దీనిలో రాజయోగసారాది గ్రంథములలో వివరింపబడిన శరీరయోగముదాత్రిరహస్యములు చూపఁబడినవి. ఇందుఁ గొన్ని చోటుల వ్యాకరణచ్ఛందో దోషములును నశ్లీలపదప్రయోగమును గానవచ్చుచున్నవి. వస్తుస్వరూపము ననుసరించి తదధికారులకు దోషగణనము ప్రశస్తము కానేరదు.

భూచరుఁడైననేమి శివపూజలు చేసి యనేక ముద్రలన్
జూచిన పుణ్యమేమి యది చూడక యుండిన నేమి తక్కువల్
ఖేచరముద్రిగాంచి మది కిన్నరభావము మానసంబులో
గోచరమైన ముక్తి తరికొండ నృసింహ దయాపయోనిధీ!

ఎలమిని సొంపు పెం పొదవ నించెటి వంశజుఁడైన వెంకటా
చలపతి నామధేయుని నిజాంగన వెంగమ సత్కవీంద్రి లి
మ్మల ముదమంద నీ శతకమున్ రచియించి యొసంగె మీకుఁ గో
ర్కలు సమకూర్పవయ్య తరికొండ నృసింహ దయాపయోనిధీ.

ఈ శతకము మహోపాసిద్ధులగు మా. రామకృష్ణకవి గారిచే ప్రకటితమైనది. Journal of Sri Venkateswara Oriental Institute - Vol. V. Part II June. Dec. 1944. P. 1-16

## కట్టమూరి కామేశ్వరకవి

ఈతఁడు "రామప్రభూ" అను శతకమునకుఁ గర్త. వావిళ్ళవారి భక్తిరససంపుటమున ముద్రితగ్రంథమునను నిది ప్రయాగకామేశ్వరకవి కృతమని వ్రాయఁబడియున్నది. కాని రామప్రభూ శతకకర్త ప్రయాగకామేశ్వరకవి కాఁడు. ఇతఁడు 'కౌశికగోత్రుఁడు'. ఆ శతకాంతమున "శ్రీమత్కాశ్యపగోత్రజాతుఁడను" అని కలదు. కావున కాశ్యపగోత్రుఁడగు కామేశ్వరకవియే దీనికి కర్త. ఈతఁడీ శతకమును వ్రాసినట్లుగా విశాఖమండలమువారి కెల్ల విదితము.

## మంగళపల్లి సుబ్రహ్మణ్యకవి

ఈతఁడు "అర్కవిల్లిపురమార్తాండా! జగద్బాంధవా" అను మకుటముతో సూర్యపరముగా నొక శతకము రచియించి యున్నాఁడు. అది క్రీ.శ. 1864 లో ముద్రితమైనది. ప్రశస్తకవనము గలది. ఆర్కవల్లి (హర్షవల్లి - సంస్కృతము) క్షేత్రము, సూర్యదేవతాయతనము గలది. శ్రీకాకుళము జిల్లాలో శ్రీకాకుళము వద్ద గలదు.

## అల్లూరి పుండరీకాక్షుఁడు

ఈతఁడు "శ్రీపురుషోత్తమదేశికోత్తమా" అను మకుటముతో పురుషోత్తమదేశికేంద్రుఁడను తన గురువుపేర నొక శతకము రచించినాఁడు. శతకము సమగ్రముగ లభ్యమగుచున్నది. కవినిఁ గూర్చినది-

ఈ. మోక్షఫలప్రదాత వని మ్రొక్కులు వేయును మ్రొక్కి యీ కృతిన్
మోక్షము కోరి నీకొసఁగి పుణ్యుఁడనైతిని నేను పుండరీ
కాక్షుఁడ నేటి దాసుఁడను నారయ నర్కనమంత్రి పుత్రుఁడన్
శిక్షకుఁడన్ భవత్కృపను శ్రీపురుషోత్తమదేశికోత్తమా!

(R-511)

శ్రీ క్ష్మా

# పూండ్ల చెంగయకవి

(క్రీ.శ. 1840 ప్రాంతము)

"శయనపురిధామ దనుజసంచయవిరామ
చండకరకోటిధామ కోదండరామ"

అను మకుటముగల సీసపద్యశతకమునకుఁ గర్త.

## కోదండరామశతకము

సీ. శ్రీ లలరంగ నాఁ్వోల కులాబ్ధి శు
భాంశుఁడౌ పూండ్ల శేషాభిధాను
పౌత్రుఁడ పిచ్చయపుత్రింద చెంగయా
హ్వయుఁడను విబుధసంచయవిధేయుఁ
డను భవత్ శ్రీపాద వనజాత యుగమిళిం
దన్మానసుఁడ భరద్వాజగోత్ర
సంజనితుండ యుష్మద్దాసదాసుండ
నతిభక్తితో సీసశతక మిదియు

గీ. నొనర రచియించినాఁడను గొనుము దీని
నమల భవదీయ కరుణారసాప్తి నించి
శయనపురిధామ! దనుజసంచయవిరామ
చండకరకోటిధామ! కోదండరామ!

# కొల్లూరి కామశాస్త్రి

(క్రీ.శ. 1840 - 1907)

ఈతఁడు విజయనగర సంస్థానాధీశుఁడై విద్యాభోజుఁ
డని వినుతికెక్కిన యానందగజపతీంద్రుని (1879 - 1897)
యాస్థానమున వెలసిన విద్వత్కవి. సంస్కృతసాహిత్యమునం

దీతని పాండిత్య మసాధారణమైనది. మహావైయాకరణి మహామహోపాధ్యాయ తాతా సుబ్బారాయ శాస్త్రిలవారి కీతడు సాహిత్య గురువు. ఈతఁడు తెలుఁగున నిర్ణయసింధువు అను ధర్మశాస్త్రగ్రంథమును వచనముగా రచియించియున్నాడు. అది విజయనగరసంస్థానాధీశు లచ్చువేయించిరి. ఇదిగాక యీతఁడు ''రఘునాయకశతకము'' అను పేర రామస్తుత్యాత్మకమైన శతకమును రచియించినాఁడు. ఈ శతకశైలి ప్రౌఢమైనది.

ఉ. డింభక ఘాత్యతోగిరితటీనికటీకృత భేదబోధక
స్తంభవిదారణక్షుత సితస్వనఘాంకురలగ్నదైత్యరా
డ్దంభసటాచ్ఛటాస్ఫురిత తారకితాభ్రిసృసింహవేషునిన్
సంభృతదాసు నెంతు రఘునాయక భక్తవరప్రదాయకా!

ఉ. కల్యభిమానహర్తృగుణగానవిలాసకథానిధాన మా
ద్గల్యసగోత్రుఁ డార్యనుతధన్యచరిత్రుఁడు కామశాస్త్రి మం
గళ్యకరమ్ము పద్యశతకమ్ము సమర్పణచేసె భక్తమం
డల్యనుకంపఁ గొమ్ము రఘునాయక భక్తవరప్రదాయకా!

ఈ శతకము కీ. శే. చెలికాని లచ్చారావుగారి శతక సంపుటమున ముద్రితమైనది.

## శిష్టు సర్వశాస్త్రి

అమరుకము నాంధ్రీకరించుటయేగాక, జ్ఞానప్రసూనాం బికాశతకమును రచియించిన సర్వశాస్త్రి - లలితాస్తోత్ర

మను పేర సీసపద్యశతకము నొకదానిని రచియించి యున్నాఁడు.

"అధరజిత బింబ శ్రీనగరావలంబ
పదనమద్దేవమునికదంబ లలితాంబ"

అను మకుటము - క్రీ.శ. 1842 లో నీ శతకరచనము జరిగినది. ఇందలి శైలి ప్రశస్తమైనది.

సీ. శ్రీమదాగమ సమాశ్రితపరబ్రహ్మంబ; విపులచిదానంద విలసనంబ
ఫలపరిపూర్ణసకలతంత్రిసారంబ; చారుతరానీన చంద్ర బింబ
జితమహీమండలాకృతిభాసురనితంబ; నియతభక్త్యావన నిర్విలంబ
లలితనిజోత్సంగలాలిత హేరంబ; కబరీనివేశిత ఘనకదంబ

గీ. శయకృతవినూత్నతరకుశేశయవిడంబ । మానితాత్మీయకేళికాధీనసాంబ
అధరజితబింబశ్రీనగరావలంబ । పదనమద్దేవమునికదంబ లలితాంబ.

## యామునచర్ల కోదండరామకవి

ఈతఁడు తిరుత్తని పురమున వెలసిన చెంగల్వరాయ (సుబ్)హ్మణ్యస్వామి)ని నాయకునిఁగాఁ జేసి నాయకుని దూతీముఖమున నాయిక పిలిపించునట్లు గల విప్రలంభశృం గారశతకమును రచియించెను.

"రామ నీ వల్ల చెంగల్వరాయు నిటకు
తోడుకొని వేగరాగదే తోయజాక్షి."

అను మకుటము - ఇందు 64 పద్యములు మాత్రమే లభించుచున్నవి.

సీ. శ్రీసదాశివరూప చిహ్నచే చిఱుతని
పురమేలువాఁడె నా పురుషుఁడమ్మ!
కలుసాంధకారముల్ ఖండింప దినమణి
చెన్నొందు వాఁడె నా చెలువుఁడమ్మ
అనుదినంబును భక్తజనుల రక్షించెడి
ఘనకీర్తివాఁడె నా కాంతుఁడమ్మ
ఏవేళ ననుగూఁడి భావంబు రంజిల్ల
దేలించు వాఁడె నా దేవుఁడమ్మ

గీ. ధరను యామనచర్ల కోదండరామ
సుకవి రక్షించువాఁడె నా సొబగుఁడమ్మ
రామ నీవల్ల చెంగల్వరాయు నిటకు
దోడుకొని వేగరాఁగదే తోయజాక్షి.

సీ. నిండుచందురుఁ గేరు నెమ్మోము గలవాడు
కలువచేకులఁ బోలు కనులవాఁడు
తళుకుటద్దపు జోళ్లు దనరు చెక్కులవాడు
కుదుసైనయట్టి నెన్నుదురువాడు
దీపితంబై మారు దివ్యదేహమువాడు
తమ్మలవంటి నేత్రములవాఁడు
పద్మరాగము పెంపు పరగు వాతెఱవాఁడు
తలిరుల మీఱు పాదములవాఁడు

గీ. కులుకు నడలందు ముద్దులు గులుకువాడు
మేలిమిగ నెల్ల లోకంబు లేలు వాడు
రామ నీ వల్ల చెంగల్వరాయు నిటకు
దోడుకొని వేగరాగదే తోయజాక్షి.

సీ. కమలంబ కానవే కమలపత్రాక్షుని, కుందంబ కానవే కుందరదను
వకుళంబ కానవే వకుళపుష్పార్చితు, కుముదంబ కానవే కుముదవర్ణు
చూతంబ కానవే చూతపల్లవపదు, కనకాంబ కానవే కనకచేలు
కేతకి కానవే కేతనాంశువిలోలు, బంధూక కానవే బంధురతుని

గీ. అనుచు వెదకుచునున్న వాయబ్జముఖుని
బాసి యుండేది తగదని పల్కరాదె
రామ నీ వల్ల చెంగల్వరాయు నిటకు
తోడుకొని వేగరాగదే తోయజాక్షి.

## గానుగపాటి కోటయ్య

(క్రీ.శ. 1858 ప్రాంతము)

కంచివరదరాజస్వామివారికంకితముగా నీకవి "శ్రీకంచి వరదరాజ!" అను మకుటముతో నొక సీసపద్యశతకము రచి యించియున్నాడు. శతకరచనాకాలమును కవియే యిట్లు తెలిపియున్నాడు.

సీ. వెయ్యిన్ని యేనూరు వెలయంగ నెనబది
యగు శాలివాహన యమరశకము
నందు సిద్ధార్థియు నయమొప్ప మఱియింక
భాద్రపదంబున బహుళమందు
వరదరాజేశ్వర వరున కంకితముగా
పరగంగ శతకంబు భక్తితోడఁ
బరువడి గానుగపాటి కోటయచేత
సలుపంగఁబడియెను చతురతముగ
దీని పఠియించువారలు తేజమలరఁ
తప్పకెప్పుడు ముక్తిని తలఁచుగాఁగ
నొప్పియుందురు భువిలోన నొక్కమొగిని
గలుగు సాయుజ్య మప్పుడు గణుతికెక్క (సంఖ్య 1483).

శతకమున 102 పద్యములున్నవి.

# వడ్డిపర్తి కోనమరాజకవి

( క్రీ॥శ॥ 1754 - 1834 )

ఈతఁ డాపస్తంబసూత్రుఁడు శ్రీవత్సగోత్రుఁడు. వేంకటామాత్యపుత్రుఁడు. నివాసము విశాఖపట్టణమండలమున సర్వసిద్ధి. ఈతఁడు మహాలక్ష్మీపరిణయము, వేంకటేశ్వరోపాఖ్యానము, రేవతీపరిణయము అను మూఁడు ప్రబంధములు రచియించెను. అందు మొదటివి రెండును ముద్రితములైనవి. వానిలో మహాలక్ష్మీ పరిణయ మాంధ్రప్రబంధములలో నుత్తమమైన శ్రేణికిఁ జెందినది. ఈతఁడు తన స్వకీయవృత్తాంతమును శ్రీరామునికి నివేదించుచు నొక సీసపద్యశతకమును రచియించెను. "జానకీ రామ రవికుల సార్వభౌమ" అను మకుటము. తన స్వంత దావా సమయమున కోర్టువారి యెదుట నీక్రింది విధముగ శ్రీరాముని ప్రార్థించెనట. నెంటనే కోర్టువా రీతని పక్షమున తీర్పు గావించిరట.

సీ॥ ధరణి మున్నబు సభాస్థలి సుధర్మామధ్య
సింహాసమున వేంచేయు దేవ!
ఘనవచోమూలకృత్ గ్రంథకారుల మనం
బున భారతీదేవి నునుపు దేవ!
సాక్ష్యవిచారణసమయమందు ధరాధి
పంచభూతములఁ బల్కించు దేవ!
పరికించి తీర్చెడి పరిభువు జిహ్వాగ్రింబు
నను ధర్మదేవత నునుపు దేవ!

గీ॥ నిజము సాధించి నాభూమి నిర్వహించి
తీర్పు నాపక్షముగఁ జేయు దేవదేవ!
కదనరిపుభీమ! చండభార్గవవిరామ
జానకీరామ! రవికులసార్వభౌమ!

(కవి వృత్తాంతము క్రీ.శ. 1917 లో కవిపౌత్రులగు వీరరాఘవస్వామిగారిచే ముద్రితమైన మహాలక్ష్మీపరిణయపీఠిక నుండి గ్రహింపఁబడినది.)

## వద్దిపర్తి అప్పయకవి

( క్రీ.శ. 1805 - 1885 )

ఈతఁడు వద్దిపర్తి కోనమరాజకవి పౌత్రుఁడు. వెంకట రెడ్డి పుత్రుఁడు. ఈతఁడు రామశతకమును, మహాప్రభూశతకమును, కొన్ని కీర్తనలు రచించెను. వానిలో రామశతకము ముద్రితముకాలేదు. మహాప్రభూశతకము క్రీ.శ. 1930 లో ముద్రితమైనది. ఇందుండి కొన్నిపద్యము లుదాహరించుచున్నాను. అచ్చటచ్చట రామప్రభో, ఆత్మప్రభో, అను మకుటము లున్నవి.

ఉ॥ శ్రీకరముల్ సమస్తశుభచిహ్నితముల్ హరిభక్తియోగ ల
క్ష్మీకరముల్ ముముక్షుజనసేవితముల్ విధిరుద్రదేవతా
నీకశరణ్యముల్, కులిశనీరజశంఖగదాదిచక్ర రే
ఖాకలితాంఘ్రిపద్మములు గన్గొనగోరెద నాత్మలోన మో
హాకరమైన యట్టి భవదంఘ్రిలుఁ జూపఁగదే మహాప్రభో!

మ॥ వరశ్రీవత్సపవిత్రగోత్రజుఁడ శ్రీవత్సాంకసేవానుమో
దరతుండన్ రఘురామభక్తుఁడ, భవద్దాసానుదాసుండ నీ
చరణంబుల్ విడువంగఁ జాలనిక నీ సందేహముల్ మాని నన్
గరుణింపంగదవయ్య శ్రీధరహరీ కంజాక్షరామప్రభో!

శా॥ ఆధారాదిషడబ్జపత్రముల నిత్యానంద మింపొంద ని
ర్భేదబ్రహ్మపదాగ్ధనాశము తుదన్ గ్రీడించు మూర్ధ్నంబునం
బాదిత్యప్రభ వెల్గుచుండెడు సహస్రారాబ్జమధ్యస్థునిన్
మోదంబొప్ప భజింతు నక్షరపరున్ మోక్షేచ్ఛ నాత్మప్రభో!

( ఈ శతకమును, నిక్కవి రచియించిన కీర్తనయు క్రీ. శ. 1930 లో కవి సోదరపుత్రుఁడగు వెంకటరెడ్డిచే ముద్రింపబడి ప్రకటింపఁబడినవి. )

## శ్రీపతి పండితారాధ్యుల పండితస్వామి

( క్రీ.శ. 1819 - 1903 )

వీరు శైవపండితత్రయమున పృథములగు శ్రీపతి పండితుని వంశీయులు - ఆరాధ్య బ్రాహ్మణులు - కౌసిక సగోత్రులు - సంస్కృతాంధ్ర భాషలలో నసమాన పాండిత్య ముగడించి, బహుశైవమతగ్రంథకర్తయై తన జీవిత సర్వస్వ మును శైవమత వ్యాప్తికి నర్పించిన మహానుభావులు. సికిం ద్రాబాదున సెకెండుబజారునగల పండితస్వామిమఠము వీరు నిర్మించినదే. సంస్కృతమున శ్రీకరభాష్యము, ఉపనిష ద్భాష్యము, సవైదిక వీరశైవ సిద్ధాంత ప్రకాశిక మున్నగు గ్రంథములు రచించిరి. తెలుఁగున (1) మహాదేవమననము

(వచనము - పూర్వోత్తరభాగములు) (2) సత్యవేదాంత సిద్ధాంత సారసంగ్రహము (3) చందనచర్చావిలాసము (4)శివభక్తచింతామణి (5) శివభజనకీర్తనలు (6) రాజలింగ (7) బసవ (8) మల్లికార్జునశతకములు రచించిరి. వీనిలో లభ్యమైన బసవశతకమును గూర్చి యిందు వివరించుచున్నాను. ఇందు పాల్కురికి సోమనాథుని కృతికి ననుకరణము లుండుటచే, వాఙ్మయచరిత్రకారుల కిది చాల ముఖ్యమైనది.

బసవశతకము - 142 కందపద్యములు - "బసవా" అను మకుటము - పోకల శేషాచలమునాయనివారిచే పరిష్కృతము. శ్రీహరి ముద్రాక్షరశాల (చెన్నపురి) లో 1893 లో ముద్రితము. 25 పుటలు. చిన్నదైజు.

క. శ్రీపతి పండిత నంభజ । శ్రీపతి నుతచరణకమల సేవింతు నినున్
యాపత్పరంపరాటవి । బాపి సుఖింపంగజేయు భవహర బసవా!

ఇందు, లింగాంగవిచక్షణము, శివరాజయోగస్వానుభూతి, శివజ్ఞాన పద్ధావతి (?) పరిపూర్ణ బోధ, యెఱుగుని వాక్యములు, పరశివవేత్తల రీతి, పరశివపరిపూర్ణలక్షణము, దేహోత్పత్తివైలక్షణ్యనిరసనము, శివయోగస్థితి, నిరావరణరీతి, ఎఱుకవిడిచిపోవుక్రమము-అను శీర్షికలు గలవు. ఇందు పాల్కురికి సోమనాథుని యనుభవసారమునకు ననుకరణములు గలవు.

అనుభవసారము :—

క. కన్నిడునే పరసతులకుఁ దన్నిడునే భక్తుఁ డన్యదైవంబులకున్
వెన్నిడునే భవములకును మున్నిడునే మనము విషయములకు మహాత్మా!

బసవశతకము :—

క. వెన్నిడునే భవబాధకు కన్నిడునే పూర్ణఁ డితరఘనదృశ్యముపై
తన్నిడునే వ్యర్థముగా మిన్నిడునే విషయసుందు మెలఁగఁగ బసవా!
( 99 )

అనుభవసారము :—

క. చేరునె మానవసంగతి కోరునె దుర్ వ్యసనసుఖముఁ గుటిలాత్ముండై
పాఱునె సుఖగోష్టియెడం గోరునె పరధన నిషక్తి గుణరత్ననిధీ!(119)

బసవశతకము :—

క. కోరునె దుర్విషయంబులు చేరునె కుచ్చితుల చెంత శివయోగివరుల్
పారునె సద్గోష్ఠ్యందున పోరునె దుచ్ఛాస్త్రికీతి పాలుపుగ బసవా! 97

అనుభవసారము :—

క. కూడునె యుపాధిగుణములు
నోడునె వంచించి యవసరోచితముల రెం
డాడునె సద్భక్తుఁడు కొం
డాడునె భవవిపినముల మహానందాత్మా! 121

బసవశతకము :—

క. వేడునె హరుని ఫలంబులు
కూడునె భవబంధరూపకృత్యములెల్లన్
వీడునె భక్తిభయంబులు
వాడునె ముఖకాంతి దుఃఖవహ్నికి బసవా! 101

అనుభవసారము :—

క. జాఱునె నియమవ్రతముల
మీఱునె శివునాజ్ఞ నెందు మితిగడవకమున్
పాఱునె పలుతోర్పివలకును
దాఱునె భక్తుండు భక్తతతిఁ ద్రిపురారీ! 122

బసవశతకము :—

క. మీఱునె హరగురుచరులను
తాఱునె శివయోగమందు తత్త్వసుయుక్తున్
దూఱునె మూర్ఖునికైవడి
గేరునె శివధర్మనిష్ఠ కేవలబసవా! 98

అనుభవసారము :—

క. కొనునే నిషిద్ధపాకము వినునే శివదూషణంబు వేరొకతోర్పివం
జనునే సద్భక్తుండ నే ననునే గర్వించి భక్తియందు మహాత్మా! 120

బసవశతకము:—

క. వినునే దుశ్చాస్త్రంబులు కనునే లింగావ్యయములు ఘనదృశ్యములన్
జనునే బద్ధపుఁగర్మకు ననునే ముక్తుండ ననుచు నవ్యయ బసవా! 100

## వెదురువాడ కణ్వాలింగము

(క్రీ.శ. 1850 ప్రాంతము)

ఈతఁడు, "భూసురోల్లాస అంగరపురనివాస కరధృత కురంగ భస్మాంగ కణ్వాలింగ" అను మకుటముతో నొక సీసపద్యశతకమును రచియించియున్నాఁడు. అందు కొన్నిపద్యములు లభ్యమైనవి. ఈతఁడు తూర్పుగోదావరిజిల్లాలోని అంగరగ్రామ వాస్తవ్యుఁడు. (సంఖ్య 1484.)

సీ. శ్రీమహాదేవేశ చిన్మయ సర్వేశ
పరమేశ భక్తహృత్పద్మభృంగ
భుజగేంద్రకేయూర పురదైత్యసంహార
నగజామనోహార సంధితురగ
నిన్నుఁ బూజించెద నేఁ గవుల్ నుతిసేయ
వాక్ప్రసూనంబుల వన్నెమీఱి

దురితాంధకార భాస్కర నీవు ధర్మార్థ
కామమోక్షంబులు గలుగఁజేసి
కరుణతోడుత వెదురాడ కణ్వాఖ్య
కోర్కి లొనఁగూర్చు మని వేడుకొంటినయ్య
భూసురోల్లాస అంగరపురనివాస
కరధృతకురంగ భస్మాంగ కణ్వలింగ!

సీ. భూతేశ యని నిన్నుఁ బొందుగాఁ దలచితే
భూతభయంబులు పూనలేవు
పరమేశ్వరా యని పలుమారు దలఁచితే
పరభయంబు లవన్ని పాతిపోను
సర్వేశ్వరా యని సతతంబు దలఁచితే
జ్వరభయంబులు తన్నుఁ జేరవెరచు
త్రిపురాంతకా యని స్థిరముగాఁ దలఁచితే
సకలకర్మంబులు వికలమగును
అట్టి మంత్రంబు నాజిహ్వ కనువుపరచి
పోవివవే నీకు మ్రొక్కెద పుణ్యమూర్తి
భూసురోల్లాస! అంగరపురనివాస
కరధృతకురంగ భస్మాంగ కణ్వలింగ!

## వెలివేల శంభుమూర్తి

(క్రీ.శ. 1890 ప్రాంతము)

ఈతఁడు తూర్పుగోదావరీమండలమున నున్న ముర
మళ్ళ గ్రామమందలి వీరశంకరేశ్వరుని పేర "మురుమళ్ళ
పురాధిప వీరశంకరా" అను నొక చంపకోత్పలమాలికా
శతకమును రచియించి యున్నాఁడు. ఇది శృంగారరసాత్మ
కము - 105 పద్యము లున్నవి. మచ్చునకు :—

శ్రీకరుణాసముద్ర నినుఁ జిత్తమునందుఁ దలంచి వేఁడెమ నీ
రాకల గోరుచుండు ననురాగముతోడ నిరంతరంబునున్
పాకటమైన నీచరణపద్మములే గతి యంచు నమ్మితిన్
మాకు నభీష్టమిమ్ము ముదుమళ్ళపురాధిప వీరశంకరా !

## మల్లింపల్లి బుచ్చికవి
(క్రీ.శ. 1850 ప్రాంతము)

బ్రౌనుదొరవారి యాస్థానపండితుఁడై హాలాస్యక్షేత్ర మహాత్మ్యాది ప్రసిద్ధగ్రంథకర్త యగు బుచ్చికవి సుందరేశ్వర శతకమును రచియించి యున్నాఁడు. "సుందరేశ్వరా" అను మకుటము గలది. శతకము అముద్రితము – 101 పద్యములు. * మచ్చునకు :—

ఉ. జ్వాలత యదిరిఁ గూర్చి రవిచందురిలఁ గండ్లనుఁ జేర్చి సా
బాలున బాలదార్చి తెలివంకను జూటమునం దమర్చి గో
పాల విధీంద్ర ముఖ్యపరిపాలన కోర్చిన నిన్నుఁ గూర్చి నేఁ
జాలఁగ సన్నుతించెదను సారెకుఁ బ్రోవుము సుందరేశ్వరా!

## వడ్డాది కృష్ణమరాజు
(క్రీ.శ. 1890 ప్రాంతము)

"రమారమణాలసద్గుణా!" అను మకుటముతో చంప కోత్పలమాలికారూపమున నొక శతకమును పై కవి రచియిం

---

* ఈతని వంశమునుగూర్చి, యీతనిగూర్చి, 1950 జాన్యువరి తే 7 ది యందు వెలువడిన "త్రిలిఙ్గ" పత్రికలో సంపూర్ణ వివరములను అనుబంధ గ్రంథకర్త యిచ్చియున్నాఁడు.

చెను. తండ్రి కృష్ణమరాజు. తక్కిన వివరములు తెలియవు. విష్ణుస్తుతి, లోకనీతి విలసితము - 108 పద్యము లున్నవి.

ఉ॥ విందగుతావి నొప్ప నరవింద మరంద మనుందరక్తి నిం
దిందిరబృందమాని చెడఁదీయ, దిభేంద్రము పద్మమూడ్చెత
ద్బిందువుఁ గ్రోలలేదు మృదుభీషణచర్యల కార్యమిట్టిదా
నెందునుఁ జూడవో త్రిజగదీశ! రమారమణా! లసద్గుణా!

## మేడూరి అనంతదాసు

( క్రీ.శ. 1890 ప్రాంతము )

"మత్స్యపురాధినాయకా" అను మకుటముగల విష్ణు స్తుత్యాత్మకమైన చంపకోత్పల శతకము నీతఁడు రచించెను.

ఉ॥ శ్రీయదువంశదీప మునిసేవిత సర్వజగన్నివాస కం
జాయతషత్రినేత్రి శరణాగతరక్షు మహానుభావ నిన్
బాయక తల్చువారలకు భాగ్యము లబ్బును గాక దుర్విచా
రాయతులైన వారలకు నబ్బునె మత్స్యపురాధినాయకా!

ఈతఁడు విశాఖమండలమువాఁడు కాఁదగును. మత్స్యపురి * యా జిల్లాలో గలదు.

---

* పశ్చిమ గోదావరి జిల్లాలో, నరసాపురమునకు సమీపమున గూడ మటేడొక మత్స్యపురి కలదు. దీనినే మచ్చపురి యని కూడ పిలుచుచున్నారు.

## విశ్వనాథ కామయ్య

( క్రీ.శ. 1850 ప్రాంతము )

"ఉమామహేశ్వరా" అను మకుటముతో ముగియు నీ చంపకోత్పలమాలికావృత్తశతకము, అమరావత్యుమామహేశ్వరుని జాహ్నవిదేవిని సంబోధించి చెప్పుచున్నట్లు విప్రలంభశృంగారాత్మకముగా పై కవీశ్వరుఁడు రచియించినట్లు ఒక తాళపత్రప్రతి మొదల- "విశ్వనాథకామయ్య కవనం" అను వ్రాఁత వలనఁ దెలియుచున్నది. సుప్రసిద్ధుఁడగు వాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడు అమరావతిపురమున నొక పుష్పరిణి శివగంగ గావించెనని యిందు చెప్పబడినది. కావున కవి వేంకటాద్రినాయనివారి కాలములో నున్నవాఁడు. అనగా 18 వ శతాబ్దిపూర్వార్ధము. శైలికి

సురవరపూజితాయ, మృగశోభితపాణిసరోరుహాయ సా
గరశయసాయకాయ, కనకాచల చాపధరాయ చంద్రిభా
స్ఫురశిఖిలోచనాయ, మునిజాలనతాయ, నమశ్శివాయ, గీ
ర్వ్యవినుతాయ నిత్యయమరావతిభాస్వదుమామహేశ్వరా!

## మేడూరి కృష్ణదాసు

( క్రీ.శ. 1880 ప్రాంతము )

"వేంకటరామపురీశరాఘవా" అను మకుటముతో చంపకోత్పలమాలికలతో నొక శతకము నీతఁడు రచించెను.

ఈతఁ డాత్రేయగోత్రుఁడు. తిరువేంగళార్యుని పుత్రుఁడు. శతకమంతయు పూర్తిగ లభ్యమగుచున్నది. ఇందు నూట పదునాఱు పద్యములున్నట్లు కవియే యిట్లు చెప్పియున్నాఁడు.

ఉ. ఉత్పల చంపకంబు లన నొప్పగు నూటపదాఱు పద్యముల్
ఉత్పల చంపకాఖ్య కుసుమోజ్జ్వల మాలికగా ధరించుఁడీ
తత్పరతన్ త్వదీయ నిజదాసునిఁగా ననుఁ జూచి వేడ్క భూ
భుత్పరతత్త్వరూపహరి వేంకటరామపురీశరాఘవా!

## బసవన్న

(క్రీ.శ. 1890 ప్రాంతము)

ఈతఁడు విశ్వకర్మ కులజుఁడు. తండ్రి గురవయ్య. తాత మల్లయ. కాంచీపట్టణమునందుగల యంబికాపేర సీతఁడు చంపకోత్పలవృత్తములతో "కాంచిపురియంబ మదంబ ఫల ప్రదాయినీ" అను మకుటముతో నొక శతకము రచియించి నాఁడు. అది అముద్రితము. కవితారచనకు నొక పద్యము నుదాహరింతును.

ఉ॥ శ్వేతచలాధినాథకృపఁ జెప్పితి నీ శతకంబు లోకపు
ఖ్యాతిగ నీదు పేరిటను గ్రమ్మఱ నంకిత మొప్పఁ జేసి నా
పాతక కోట్ల నెల్లఁ దగఁ బాఱఁగఁద్రోలియు నన్ను బ్రోవు మీ
యాతతశక్తిఁ గాంచిపురి యంబ మదంబ శుభప్రదాయినీ!

(సంఖ్య 1469)

## దెందులూరి పద్మనాభకవి

(క్రీ.శ. 1860 ప్రాంతము)

ఈతఁడు వీరశైవసంబంధమగు "అల్లమప్రభు" శతకము రచించెను. "అల్లమప్రభూ" అను మకుటము. ఈతఁడారాధ్యబ్రాహ్మణుఁడు. యజుశ్శాఖి. కౌశికగోత్రుఁడు. గంగనకు గౌరమ్మకు పుత్రుఁడు. శైలి మనోహరము. అల్లమప్రభువు సాక్షాదీశ్వరాంశసంభవుఁడగు శివయోగి. "ప్రభులింగలీలలు" అను గ్రంథమీతని మహిమను దెల్పునదియే.

ఉ. శ్రీశివ చంద్రమౌళి సురసిద్ధమునీంద్రనుతా మహేశ స
ర్వేశ యనంత కేశిహర విష్ణుసఖా రజితాచలేశ భో
గీశ విభూష శంకర నగేంద్రసుతాధిప చిత్ప్రకాశ భూ
తేశ రతీశభంగ ప్రమథేశ దయానిధి యల్లమప్రభూ!

(సంఖ్య 1474)

## కొక్కొండ వేంకటరత్నము

(క్రీ.శ. 1842 – 1915)

మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారు, సంస్కృతమున బిల్వనాథశతకము, తనుమధ్యాష్టకమును రచించిరి. అవి క్రీ.శ. 1868 - 70 ప్రాంతమున ముద్రితములైనవి. తెలుఁగున బిల్వేశ్వరశతకమును రచించిరి. అది క్రీ.శ. 1902 లో ముద్రితమైనది. అది చాలవఱకు పంతులుగారి స్వీయచరిత్రయే.

మ. ధరణి న్నజ్జను లెల్ల మెచ్చ ననవద్యంబౌ ప్రబోత్పత్తి వ
త్సరమందు న్విజయాది రాఘవకృపా సంజీవనీనామ వి
స్ఫురితం బే నిడ మాసపత్రిక య దింపుం బెంచి పండ్రెండు వ
త్సరముల్ నిండఁగ నంతరించె జగధీశా! బిల్వనాథేశ్వరా!
ఇందు బిల్వకేశ్వరా! శ్రీశ్వరా! అను మకుటములు గల చంపకోత్పలమాలికలు కూడ కీలవు.

## వి క్కి రా ల రం గా చా ర్యు లు

(క్రీ.శ. 184౨ ప్రాంతము)

ఈతని శార్దూలశతకమును వావిళ్ళవారు ముద్రించిరి. తిట్టు శతకములలో పట్టయినది. వేంకటగిర్యధీశ్వరుఁ డగు శ్రీగోపాలకృష్ణయాచేంద్రునిపైఁ జెప్పినది.

శా॥ దర్పిష్యంబున్ జనతాసమృద్ధిగల తా రాజంచు గర్వించి సం
భావ్యంబైన మదీయ భూమిఁ గొనె గోపాలుండు నాకేమి క
ర్తవ్యంబున్నది యింక శాపము వినా దైవంబు కాఁబట్టి దు
ష్టవ్యాపారుఁడు వీఁడు చచ్చు ననితిన్ శార్దూల విక్రీడితన్.

శా॥ కాలా! కంఠగతాసువున్ చన హతుంగావింపవే రాజగో
పాలున్ వేంకటగిర్యధీశ్వరుని విప్రక్షేత్రిబాధాకరున్
శూలిద్రవ్యహరున్ సమాదృత మహాశుంఠాఘ్ను వేగంబ శా
ర్దూలాకారముఁదాల్చి సాధుజన సంతోషమ్ము వర్ధిల్లగన్.

319

# తిప్పాభట్ల వెంకటశివకవి

( క్రీ.శ. 1870 ప్రాంతము )

ఈతఁడు లింగాంబికా వరదసూరుల తనయుఁడు. కౌండిన్యగోత్రుఁడు. తాత సూరార్యుఁడు. ఏలూరిలో నుండెడు సంతానగోపాలదేవునిపై "సరసదరహాస యేలూరిపురనివాస! గోపికాలోల సంతానగోపబాల" అను మకుటముగల సీసపద్యశతకము రచియించినాఁడు. దీనికి స్వయముగా తానే సంస్కృతభాషలో టిప్పణి రచియించియున్నాఁడు. "అది సంజీవని" యను పేరు గలది. ఈతఁ డీ శతకమును రచించునాఁటికి పంచవింశదబ్దవయస్కుఁడట! శతకము సంపూర్ణముగఁ గలదు. (సంఖ్య R 323)

## సంతానగోపాలశతకము

సీ॥ శ్రీరమ్యహృదయానుసార సారసపత్రనేత్ర నేతృత్రయస్తోత్రమహిమ
హిమగిరి వసుగి ర్యహీనకనద్ధీర ధీరజనోద్ధార ధారణాస
నాదియోగాంగ క్రియోవిచింతిత పాద పాదలగ్నానంతవేద బృంద
బృందార కోచ్చయార్పిత సప్తసంతాన సంతానతరు సమసమరభీమ

గీ॥ భీమశతృవినాశనాశామదేభతుండ సన్నిభకాశల దోర్విలాస
సరసదరహాస! యేలూరిపురనివాస! గోపికాలోల సంతానగోపబాల!

సీ॥ సొరిది నాపస్తంబసూత్రుఁడఁ గౌండిన్య
గోత్రుఁడ సూరార్యపౌత్రుఁడ వర
దాహ్వాన సూరి లింగాంబికా పుత్రుఁడఁ
గామసూర్యానుజుఁడ రామయాహ్వా

నకుఁ గోనయాభిదునకును బూర్వజుఁడ ది
ప్పాభట్ల వంశ్యుఁడ పంచవింశ
దబ్దవయస్కుఁడ నఖిలవేదాంతాది
సత్కళాచతురుడ సంస్కృతాంధ్ర
గీ॥ భాషణావిశేషశబ్దగుంభనకవిత్వ పటిమధీయుతుఁడను వేంకటశివకవి
జెప్పితిని నీదు శతక మాశ్రితనివాస సరసదరహాస..... .....

కవియే దీనికి సంస్కృతమున సంజీవని అను వ్యాఖ్యా నము రచియించియున్నాఁడు. "ఇతి తిప్పాభట్ల వేంకటశివ సూరి విరచితాయాం సంజీవనీసమాఖ్యాయాం సంతానగో పాలశతకమ్మె సమాప్తమ్మె" అని గ్రంథాంతమున గలదు.

(R 322)

## ప్రేరేప లక్ష్మణార్యుఁడు

(క్రీ.శ. 1880 ప్రాంతము)

కురంగేశశతక మను పేర, కోరంగి యందుండెడు శివునిపై నీతఁ డొక సీసపద్యశతకమును రచియించినాఁడు.

భువనమందార కోరంగి పురవిహార
భావభవభంగ భక్తహృత్పద్మభృంగ
శ్రీశివార్ధాంగ యో కురంగేశ లింగ!

ఈ శతకము నీతఁడు పేకేరను గ్రామమున నున్న పగడపాటి సుబ్బారాయని ప్రేరణచే రచించెను. కావున నీతఁడు తూర్పు గోదావరీ మండలమువాఁడు. ఇందు 105 పద్యము లున్నవి. (పశ్చిమగోదావరీమండలములోఁ గూడ నొక పేకేరు కలదు.) (R 367)

సీ. శ్రీదేశికోత్తముఁ జిత్తమ్మలో నిడి
హరిహరబ్రహ్మాది సురలఁ బొగడి
మానుల వేఁడి సుజ్ఞానులఁ గొనియాడి
కాళిదాసాది సత్కవుల బాడి
సకలచరాచరాత్మకమైన విశ్వంబు
పేర్వాడి నాడైన భీతి వీడి
సకలంబు నీయందు సకలంబులో నీవు
గూడి యున్న విధంబు జాడఁ దెలిసి

గీ. సీసశతకంబుఁ జెప్పెదఁ జిత్తగింపు
భువనమందార కోరంగిపురవిహార!
భావభవభంగ భక్తహృత్పద్మభృంగ!
శ్రీశివార్ధాంగ యో కురంగేశలింగ!

సీ. శ్రీమదాంధ్రక్షమాసీమంతినీ ముఖ
మ్మనఁగఁ బేకే రను ఘన పురమ్ము
గలదు వసిష్ఠాపగాపూతమై యందు
నెందుఁ బోల్కొన్న బాలేందుధరుని
నర్చించు పురుషోత్తమాఖ్యుఁడై పేర్కిరేప
వంశవర్ధనుఁ డన వసుధ వెలసె
ఆ మహాత్మని పుత్రిఁడగు లక్ష్మణార్యుఁడఁ
గోరంగి యను పురి న్గోర్కు లలరఁ

గీ॥ బ్రిగడపాటి కులంబునఁ బ్రబలుచున్న
సుబ్బరాయని ప్రార్థన సుస్థిరముగఁ
జేసి నీమీఁద పద్యముల్ చెప్పినాఁడ
శ్రీశివార్ధాంగ యో కురంగేశలింగ!

సీ. వరహంస ఖగపతివాహన ప్రముఖ గీ
ర్వాణులు సంతోషవార్ధిదేల
భారతీముఖదివ్యభామిను లేతెంచి
పార్వతీదేవిని బలిసి కొలువ

బాణుండు మొదలగు ప్రమథ లత్యంత సం
తుష్టాంతరంగులై స్తుతులు సేయ
హిమవత్ పరిభృతి బంధుహితజనంబులు ప్రీతి
సలుపుచుఁ దమలోన సందడింప

గీ. సర్వమంగళతోఁ గూడి సంతసమున
నందివాహన మెక్కి యమందగతినిఁ
బరమకైలాసపురిఁ జేరి పరిబలితౌర
భువనమందార! కోరంగిపురవిహార
శ్రీశివాగ్థాంగ! యో కురంగేశలింగ!

105 పద్యములు. (R 367)

## సుభద్రార్యుఁడు

(క్రీ.శ. 1890 ప్రాంతము)

ఈతఁడు ప్రతివాదిభీకరరాఘవదేశికుని శిష్యుఁడు. భారద్వాజగోత్రుఁడు "రేవతీ కామ బలరామ రిపువిరామ" అను మకుటముతో బలరామశతకమును సీసపద్యములలో రచించినాఁడు. ఇందు నలుబదిపద్యములు మాత్రమే లభించినవి. ఈతఁ డీశతకములో తొలిపద్యములో మొదట "శ్రీకోరుకొండ నృసింహుని భావించి భద్రాద్రిరాముని పరిస్తుతించి" అని వ్రాసికొనుటచే సీతఁడు తూర్పుగోదావరీమండలములోని వానిగా భావింపవలయును. వారియు సీతఁడే కోరుకొండ నృసింహస్వామిపై నొక వృత్తశతకమును రచించెను అందు 32 పద్యములు లభించినవి. శైలికి –

మ. అసుహృత్సంవిదనీకభీకర నభోయాతాంఘ్రికంజాతరూ
ధసదంగుష్ఠనఖాగ్రినిర్దళదజాండస్త్రిస్రగంగాధునీ
రసపూతాఖిలలోకలోకవిలస త్ప్రేదోన్మతనాలోకభూ
ర్యసమశ్లోకసుకోరుకొండనరసింహా! దైవసింహా! హరీ! (R 365)

## రాజా జనార్దన్న రంగారావు

(క్రీ.శ. 1850 ప్రాంతము)

ఈతఁడు బొబ్బిలి రాజు. రాయడప్ప రంగారాయ పుత్రుఁడు. క్రీ.శ. 1850 ప్రాంతమున నున్నవాఁడు. ఈతఁడు "మిత్రవిందాపరిణయము" అను ప్రబంధమునే కాక "భవ్య గుణజాల వేణుగోపాలబాల" అను మకుటముతో రాధాకృష్ణ లీలలు వివరించుచు, నొక సీసపద్యశతకము రచియించియున్నాఁడు. అందేబదియైదు పద్యములున్నవి. ఈ వేణుగోపాల మూర్తి బొబ్బిలిపురమున వెలసిన మూర్తి. ఇందలి రచన తెలుఁగుపలుకులచే నిండి రసవంతమై యుండును.

### వేణుగోపాలశతకము

సీ. సిరులవెలుంగు బొబ్బిలిపురవరమునఁ
బరగు శ్వేతాచలపతి నరవర
మందిరోత్తరభాగమందుఁ జెన్నొందు కుం
దనపుఁగప్పుల సొంపు తళుకు లొలుకు
పక్కారాపచ్చకంబముల నీలపురాల
మేలిగోడల చాల మిక్కుటంపు
బేడామినుమొనలు బెనఁగు నునుకడాని
గుమ్మముల్ గల గోపురమ్ములు నలు

గీ. గవనుల వెలయఁ జెలఁగు మంగళతరాల
యమున రుక్మిణిసత్యభామాది మదవ
తులు గొలువ నిల్చి నీకు నతులు సలిపెద
భవ్యగుణజాల! వేణుగోపాలబాల!

సీ. ముంజేత మురుగులు మురిడీలు వెలుఁగ దం
డల బాజుబందులు డంబుమీఱ
చాల మేల్ముత్యంపుఁ జొకట్లు దనర శి
రంబున మణికిరీటం బెసంగ
నమూత బంగరు చంద్రహారముల్ తులకింపఁ
గొనచెవి బావిలీ మినుకులీన
మొలఁ గుందనపు నిగ్గు మొలత్రాడు చెలువంద
వేగ్భిను రత్నముద్రికలు చెలఁగ

గీ. రమణ నేతెంచు నీయొయ్యారంబుఁ జూడ
ముద్దుగులుకంగ దేవిడీవద్ద నిలుచు
నతను యుద్ధంబునకు యోధయైన రాధ
భవ్యగుణజాల! వేణుగోపాలబాల! ( R 433 )

## రేగులగడ్డ సాంబశివకవి

( క్రీ.శ. 1880 ప్రాంతము )

"కందుల చినవెంకనార్యా" అను మకుటముతో ముగియు కందపద్యశతకము నీతఁడు రచించెను. ఇది నీతిస్తుత్యాత్మకము - ఈతఁడు జోగాంబా గోపనల పుత్రుఁడు - కృతినాయకుఁ డగు కందుల చినవెంకన్న వైశ్యుఁడు. బేరి సెట్టి కులమువాఁడు.

కll శ్రీగౌరీ వాక్ నాథుల కే గణపతి యిష్టసిద్ధి లిచ్చి మనిపెనో
యాగణపతి మీకీవుత వే గరిమన్ గందుల చినవేంకన్నార్యా!

అని మొదలు - ఇందు 103 పద్యము లున్నవి. (R 420)

## గొడవర్తి అప్పలాచార్యుడు

( క్రీ.శ. 1870 ప్రాంతము )

"వరగుణాధార చాంపేయ వనవిహార! బాలగోపాల రాధికా కేళిలోల!"

అను మకుటముతో "చాంపేయశతకము" అను పేర నొక సీసపద్యశతకము నీతడు రచించెను. ఇది సమగ్రముగ దొరకుచున్నది. ఈతడు శతకాంతమున తన్ను గూర్చి యిట్లు చెప్పుకొన్నాడు.

సీ. తర్క వైశేషి కోదర్క పాతంజల
వైయాసికీతంత్రి వాగ్విశేష
పరిచయ సాహిత్య పాండిత్య మిసుమంత
గలుగఁజేసితి వని గర్వమంది
కొకిబికి శబ్దముల్ కొన్ని దొంతర వెట్టి
తద్దివ్యనామాంకితముగ గఅపి
అల గొడవర్త్యప్పలాచార్యదాసుఁడు
పద్యశత మొనర్చి పాదయుగళి
దార్చె గైగొని యాచంద్రితారకముగఁ
బ్రబలఁజేయుము ధరణి శుభప్రచార
వరగుణాధార చాంపేయ వనవిహార
బాలగోపాల రాధికా కేళిలోల! ( R 439 )

## శాంతలూరి తిరుమలాచార్యుడు

(క్రీ.శ. 1880 ప్రాంతము)

ఈతఁడు, విశిష్టాద్వైతమతప్రవర్తకుఁడగు శ్రీరామానుజాచార్యుని స్తుతించుచు, "రామానుజార్యాగ్రిణీ" అను మకుటముతో నొక మత్తేభ శార్దూల వృత్తశతకము రచియించినాఁడు. శతకమున 108 పద్యము లున్నవి. గ్రంథకర్త తన్నుగూర్చి యిట్లు చెప్పుకొనాఁడు.

శా. భారద్వాజుఁడఁ దిర్మలాఖ్యుఁడను గోపాలార్యపుత్రుండ సత్
సారప్రాభవ శాంతలూరి కులసంజాతుండ యుష్మద్గుణ
శ్రీరంజిల్లఁగ భక్తిపద్యశతముం జెల్వొప్ప నర్పింతు మత్
ప్రారంభంబు ఫలింపఁజేకొను దయన్ రామానుజార్యగ్రిణీ!

## పచ్చవెట్టి పాపయకవి

(క్రీ.శ. 1850 ప్రాంతము)

ఈతఁడు వైశ్యకులజుఁడును వదాన్యుఁడు నగు మగటపల్లి కామయ్యప్రేష్ఠియొక శతకముఁ జెప్పెను. శతకమంతయు కందపద్యమయము. చక్కని కవిత.

క. చెఱువు, గుడి, తోఁట, బావియు
ధరఁ బుట్టి నశించు స్థిరతఁ దాల్పదు తిరమై
పరఁగుగదా పద్యము హిమ
కరునివలెన్ మగటపల్లి కామయచంద్రా!

ఈతఁడే 'మహిషాసురమర్దనీ శివా!' అను మకుటము గల మఱియొక శతకము రచించెనట. అం దొక పద్యము మాత్రమే లభించుచున్నది.

## అయ్యనకోట పార్థసారథి

(క్రీ.శ. 1851 - 1918)

ఈతఁడు సత్యవిజయ మను ప్రశస్తమగు నచ్చతెనుఁగు ప్రబంధము రచించెను. కులాల కులజుఁడు. ఈతని కుమార శతకము లోకనీతివిలసితము.

కం. ధరణిఁ గులాలుఁడు కవికుంజరుఁ డయ్యనకోట పార్థసారథి నీకున్
వరవిద్య బుద్ధి యేర్పడ విరచించెను కందశతము వెలయఁ గుమారా!

కం. కాలము గడచిన మగుడదు
కాలము కంటెను ధనంబు గలుగదు ధాత్రిన్
గాల మమూల్యపదార్థము
కాలము గడుపకుము వ్యర్థగతిని కుమారా!

## వడ్డాది తిమ్మరాజకవి

(క్రీ.శ. 1853 - 1917)

తూర్పు గోదావరి జిల్లా వేగాయమ్మపేట (దొడ్డమపేట) యీకవి నివాసస్థలము. ఈతఁడు పండితవర్యుఁడైన భాగవతుల వాసుదేవశాస్త్రి శిష్యుఁడు. దాక్షారామభీమేశ్వరకందశతకము, శ్రీరామావతార మను ఏకాశ్వాసప్రబంధము, ఆంధ్రిబిల్వాణీయకావ్యమును యీకవి రచనలు. కోట గోపాలకందసహస్రమును, గీతాతరంగిణి యను పేర కేశవ నామకృతులు కూడ రచించెనట! భక్తరక్షణ శతకకర్త యగు వడ్డాది భీమశంకరకవి యీతని తమ్ముఁడు. భీమేశ్వర శతకకర్త యగు భావరాజు వేంకటాచలపతిరాయకవి యీతని శిష్యుఁడు.

## భీమేశ్వర కందశతకము

క. ఇల నీదు నామ రుచి యగ్గలమౌరా ! చెఱకుపానకము కంటెను, ద్రా
క్షల కంటెఁ, బాల కంటెను, బులకండము కంటె దక్షపురభీమేశా!

క. నీ చల్లనిచూడ్కి మెయి ననూచానుని నన్నుఁ గన మనోజ్ఞముగాఁగన్
దోఁచుఁగద మద్భవ మహో పూచినతంగేడె దక్షపురభీమేశా!

క. కందశతకంబు బ్రహ్మానందముతో నంకితం బొనర్చెద నీవే
రందగ నందంబుగ మేల్ పొందుపడఁగ నిపుడు దక్షపుర భీమేశా!

క. ప్రవిమల వడ్డాదికులార్ణవ పూర్ణిమచందుర్ఁ దిమ్మరాజకవీంద్రున్
భవుకము విడి కావుము ననుఁ భువనహితావేశ! దక్షపురభీమేశా!

# దేవులపల్లి సుబ్బరాయశాస్త్రి

( క్రీ.శ. 1853 - 1909 )

శ్రీపీఠికాపురసంస్థానాస్థానకవులైన దేవులపల్లి కవిద్వయమున పృథముడు సుబ్బరాయశాస్త్రి. ఈతఁడు మందేశ్వర శతకమును రచించెను. ఇది మత్తేభశార్దూలవృత్తములతో రచితము. మందేశ్వరా అను మకుటము. ఈతని కుమార శతకము సంస్కృతకృతి కనువాదము. తేటగీతములు గలది.

### మందేశ్వరశతకము

శా॥ రాజుల్ భోజులవంటివా రొదవనౌరా! కాళిదాసోపమ
శ్రీజాగ్రత్కవిరాజులుం గల రిలన్ శ్రీరామచంద్రోపముల్
క్ష్మాజాను ల్గలరేని వాయుజనిభుల్ దాసుల్ గలా రేల యీ
యోజల్ పిండికొలంది నిప్పటియుగా నూహింప మందేశ్వరా!

ము॥ వినయుంబే సుగుణంబగున్ బరులకున్ ప్రేమంబుఁ బుట్టించి లా
లనముం జెందును మెప్పునేర్చి బహుధా లాభంబునుం బొందు భ
క్తిని సంధించి సమర్చలం గొనును భీతి న్నించి మేలొందఁ నో
పు నటుల్గాన జగానఁ దాదృశగుణంబుం గాన మండేశ్వరా!

## కుమారశతకము

గీ. ఘనునకైనను వసులోప మెనరెనేని
లాఘవముఁ జెందు నతఁడు తూలంబు కరణి
తెలివిచే దీని లెస్సగాఁ దలిసి నీవు
వసువు లార్జింపు మయ్య తప్పక కుమార!

కం॥ మానం బూనకు మలసతఁ
బూనకు ప్రల్లదములాడఁ బూన కలక్ష్యం
బూనకు ప్రజరాఁ గని హిత
మానట్టుల మున్నె పలుకుమయ్య కుమారా!

# వడ్డాది సుబ్బారాయుఁడు

(క్రీ.శ. 1854 - 1938)

ఆద్యతనాంధ్రవాఙ్మయమున, నత్యధిక వ్యాప్తి గల "భక్తచింతామణి" అను శతకమునకుఁ గర్త వసురాయుడు వర్తమానాంధ్రకవిజ్యేష్ఠుఁడు. ఈశతకము భక్తులపాలిటి చిం తామణి. జాతి, మత వివక్షతలేక, సర్వప్రజానీకము చదువఁ దగిన పద్యకృతి. ఈ విద్వత్కవి రచించిన గ్రంథములు పెక్కులు. వానిలో వేణీసంహారమునాటకము, శ్రీసూక్తివసు ప్రకాశకము, ఆర్తరక్షామణీశతకము, వసురాయచాటూక్తి

ముక్తావళి ముఖ్యములు. ఈతడు నందనందన శతకమును రచియించెను. మయూరకవిరచిత సూర్యశతకమునుఁ దెలిఁగించెను. ఈ కవినిగూర్చి విపులముగ ప్రాయఁదగియున్నను గ్రంథవిస్తరభీతిని విరమించితిని.

### భక్తచింతామణీశతకము —

శ్రీముద్భాసుసహస్రిమండలవిభాసీ! సచ్చిదానందమూ
ర్తీ! మాయాపరికల్పితాఖిలజగద్రక్షేణీ! దయాంభోనిధీ!
స్వామీ! నీ మహిమంబు లా నిగమముల్ వర్ణింపలే వన్నచో,
నే మూఢాత్ముఁడ నేమెఱుంగుదును? దండ్రీ! భక్తచింతామణీ!

శా. నాలో నాకె మహాద్భుతంబగు జగన్నాథా! త్వదీయక్రియల్;
నేల న్నాతనసూక్ష్మబీజమువలెఁ, నీ వూహ నాయందు నుం
తేలా గౌనది ముం దెఱుంగ నది; యట్లే నీకృపం బద్యమై
వాఁగిలుం జక్కఁని పూల మొక్కవలె; దేవా! భక్తచింతామణీ!

మ. అడగం ద్రొక్కుచు గడ్డిపువ్వులను, గుందాదుల్ తలన్ దాల్చు కై
వడి, దీనాళిని ధిక్కరించి, ఘనులం బూజించు లోకంబు; గ
న్నవమునే పేర్మిముడియందు? నీకు నిజమౌభక్తుండు, నీవారిలోఁ
గడవారిన్ గడుగారవించు; మునిపక్షా! భక్తచింతామణీ!

### ఆర్తరక్షామణీశతకమునుండి :—

శ్రుతులున్ శాస్త్రములున్ బురాణముల్ దారుల్ మంచికై మర్త్యసం
తతికిం జూపు హితోక్తులన్; నడచి తన్మార్గంబులందున్ మను
ష్యత ధన్యం బొనరించుకొంట కుపదేశంబీయఁ గష్టాలకుం
బ్రతు కీ వంతయు భారమోసితివి రామా! యార్తరక్షామణీ!

పదధూళిన్ శిల భామ యయ్యె పృబలుల్ పైకెత్త శక్యంబుగా
నిది విల్లెక్కిడుచోఁ దునింగె, నృపులన్ వెన్నాడి మయ్యేడు మా

ర్గు దలల్ గొట్టిన దిట్ట నీయెదురఁ గేలొగ్గి డ్చెన్ జరిత్రింబు నీ
యది చిత్రం బతిమానుషంబుగద రామా! యార్తరక్షామణీ
ఆం. సా. ప. సం 22 సం. ౧.

ఈ శతకమును వసురాయకవి క్రీ.శ. 1933 - 34 లో రచించెను. ఇది ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికలో ప్రకటిత మైనది.

శ్రీసూక్తివసుప్రకాశకము నుండి :—

ఉ॥ శ్రీయుత సత్ప్రవర్తనముఁ జెందక స్వేచ్ఛఁ జరించు బిడ్డ లేఁ
బ్రాయమునందు శిక్ష బుజుపద్ధతి నేర్పక ముందు శక్యమే
కాయలు పొట్లతీగలను గల్గుడు రాలను గట్టకుండినన్
వేయి జనించువంకరలు వెన్కఁ దీర్పఁ దరంబె మిత్రీఁడా!

చ॥ ఒడయని పాల నెంత చనవుండిన నీచు మహాత్ముకన్న నె
క్కుడగునె? వాఁడు గర్వపడఁగూడదు వారలయొద్దఁ బిల్లి యె
ప్పుడు నవగోధసౌధమునఁ బొందుగ నుండిన యంతమాత్ర నె
వ్వఁడువున నెక్కుడౌను బురబాహ్యగజేంద్రము కంటె మిత్రీఁడా!

ఉ॥ సారవిహీనమై బహుళసంకటముల్ గలిగించు హేయసం
సారము పామరుల్ ప్రియతమంబుగ నెంచి చరింతు రెట్లనన్
ఛారుణి మాంసశూన్యమును దంతవిభూతముఁ బూతిగంధమా
తోరపుటెముక్కకం గని కుతూహలమందదె కుక్క! మిత్రీఁడా!

ఆద్యతనకాలమున నీతిబోధక విషయగ్రంథములలో నీ గ్రంథమును మించినది లేదు. కీ.శే. వేదము వేంకటరాయశాస్త్రిగారి గ్రంథము నెంతయో కొనియాడుచు, వసురాయకవి కోరకుండగనే, ఒక పెద్ద ప్రశంసాలేఖను వ్రాసియున్నారు. అది సూక్తివసుప్రకాశకముతో ముద్రితమైయు

న్నది. ఈ గ్రంథమువలన వసురాయని "ఆంధ్రభర్తృహరి" యని గౌరవింపనగును.

సూర్యశతకము – వసురాయుని శతకరచనలలో నెన్న దగినది మయూరమహాకవి సంస్కృతసూర్యశతకానువాదము. ఇది తొలుత శ్రీకొకొండ వేంకటరత్నంపంతులుగారి "ఆంధ్రభాషాసంజీవనీ" పత్రికలో కొంతప్రకటితమై యావె నుక "సరస్వతీ" పత్రికలో క్రీ.శ. 1898 లో పూర్తిగ ప్రకటితమైనది. మయూరుని పౌరుషవాగ్గుంభనమునకు వసురాయని మధురవాగ్గుంభనము దీటై మాటుమోగినది. మచ్చునకు ప్రథమశ్లోకము, భాషాంతరీకరణము నిచ్చుచున్నాను.

శ్లో॥ జంభారాతీభ కుంభోద్భవ మిదవధత స్సాంద్ర సిందూరరేణుం
రక్తసిక్తా ఇవోషు రుదయగిరి తటీ ధాతుధారా ద్రవస్య
ఆయాంత్యా తుల్యకాలం కమలవనరుచే వారుణావిభుత్వై
భూయాసు ర్భాసయంతో భువన మభినవా భా నవో భానవీయాఃశా.

శ్రీజంభారి కరీంద్రకుంభయుగళీ సిందూరశుంభద్ధరా
రాజీవ్యాప్తినో, పాగహార్యతటనిర్యద్ధాతుధారాద్రవ
ప్రాజస్నిగ్ధితనో, సగోద్గమసరోజాభాప్తినో బొల్చు తత్
ప్రాజన్నవ్యజగద్విభాసిషుణు లైశ్వర్యంబు మీకిచ్చుతన్.

శ్రీవసురాయని యాంధ్రానువాదము పాశ్చాత్య ఖండవాసులచే పేర్కొనఁబడినది. కెనడాదేశమందలి కొలంబియావిశ్వవిద్యాలయమువారు ప్రకటించిన మయూర సంస్కృతసూర్యశతకమున తత్సంపాదకులగు George Quakenboss దొరవారు "The Telugu Translation

by V.Subbarayudu, Rajahmundry" అని క్రీ. శ. 1917 లో నుట్టంకించినాను. ఇట్లు ఖండాంతరవాసుల కిది తెలిసినను, శతకవాఙ్మయసర్వస్వమున వసురాయకవి జీవితమున నీ సూర్యశతకవిషయమే విస్మరింపఁబడినది.

( చూ. పుటలు 416 - 431 )

## కాకర్ల సుబ్బయ్యపంతులు

( క్రీ.శ. 1855 - 1915 )

ఈతఁడు సంజీవరాయశతకము రచించెను. ఇందు రెండువందల పద్యములు గలవు. చక్కని కవిత.

కం॥ కంద మొకటైన లోకుల
కందముగాఁ జెప్పి మెప్పుఁగని యెఱుఁగని నా
కందములు ముందుమాటల
చందము సంజీవరాయ! సన్మునిగేయా!

కం॥ ద్వైతాద్వైతవిశిష్టా
ద్వైతమతములందుఁ దారతమ్యము లెఱుఁగం
గూఁతలిడి భక్తిమఱతురు
చాతురి సంజీవరాయ! సన్మునిగేయా!

## దేవులపల్లి తమ్మన్నశాస్త్రి

( క్రీ.శ. 1856 - 1912 )

దేవులపల్లి సుబ్బరాయశాస్త్రి సోదరుఁడగు యీ తమ్మన్నశాస్త్రి సకలేశ్వర, సత్యనారాయణశతకములను

రచించెను. ఈయన అద్యతనాంధ్రమహాకవియగు దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి జనకుడు!

### సకలేశ్వరశతకము

క॥ నిలుకడలేని మనంబును చెలువ మొకించుకయు లేని చెలిపాగియంబున్
వలపొదవని కూటమియుం జెలువొందునె సత్ప్రకాశ! శ్రీసకలేశా!

### సత్యనారాయణశతకము

శా॥ ఏలా పోగవు నమ్మి యున్న మము నీవే ప్రోవకున్నం గృపా
శీలా! ప్రోచెదువార లెవ్వరిక నీచిత్తంబునఁ వేఱుగా
నాలోచింపక యార్తరక్షణకళాభ్యాసోన్నతిం జూపుమీ
జాలంబు న్వీడనాడి రత్నగిరివాసా సత్యనారాయణా!

## కల్లూరి వేంకటరామశాస్త్రి
(క్రీ.శ. 1857 - 1928)

ఈతఁడు ప్రసిద్ధపండితుఁడు. "కోటిలింగేశ్వరశతకము"ను "కోటిలింగేశ్వరా" అను మకుటముతో రచించెను. అందలి యొకింది పద్యము గుప్తార్థప్రకాశిక పీఠికలో పేర్కొనఁబడినది.

మ॥ మనుపంజాలుదు వీవు మాత్రిపితవై మ మ్మర్ధనారీశమూ
ర్తిని విశ్వంబు సృజించి ప్రోచియును, బేర్మిన్ నేహనానాస్తికిం
చన యన్నట్టి శ్రుతిప్రకారమున వీజాగ్రల్లలాటాంతపా
టీని దున్మాడెడు సాక్షి నీకెరఁగెదన్ శ్రీకోటిలింగేశ్వరా!

# దేవగుప్త సన్యాసిరాజకవి

( క్రీ.శ. 1857 – 1918 )

ఈకవి (1) శ్రీమద్భగవద్గీతాశాస్త్రము (2) మీరా బాయిచరిత్ర (3) నందకథానందలహరి (అముద్రితము) (4) మాతృదేవతాస్మృతి (5) సర్వేశ్వరశతకము (6) భక్తవత్సలశతకము (7) సతీమణిశతకము (8) సచ్చిదానందశతకములను, (1) పుష్పాంజలి (2) చైతన్యచరితామృతము (అసంపూర్ణరచన) అను గద్యగ్రంథములను రచించెను. జన్మస్థలము విశాఖమండలములోని చోడవరంగ్రామ సమీపమున నున్న పకీరుసాహెబుపేట అను పల్లెటూరు.

## భక్తవత్సలశతకము

ఉ. వాసిగ దేవగుప్త మన వర్ధిలె నా యిలు పేరు, పేరు స
న్యాసి నృపాలుఁ, డన్వయము నామము వన్నెకు నెక్క భక్తి వి
శ్వాసము లెప్డు నీయెడ నెనంగఁగఁ జేసి, కృపార్ద్రదృష్టి నీ
దాసుని జేసి, జన్మము కృతార్థముఁ జేయవె భక్తవత్సలా!

## సచ్చిదానంద శతకము

సీ. పరమాణువులతోడ బ్రహ్మాండము లొనర్చి
పోర్చిడవై తగు సూక్ష్మబుద్ధి వీవ,
బ్రహ్మాండభాండముల్ పరమాణువు లొనర్పఁ
జాలు మహాబలిశాలి వీవ,
తలఁచిన దంతయుఁ దత్క్షణంబునఁ జేయు
నఘటనాఘటన సమర్థుఁ డీవ

యది యిది యన కెవ్వ రెద్ది వేఁడినఁ గూర్మి
దయచేయు నట్టి యుదారుఁ డీవ,
యట్టి ధీశాలి, బలశాలి, నైంద్రిజాలి,
బలుకృపాశాలిఁ గొలువక పాలుమాలి
యేలఁ గొఱమాలు వారి ప్రాపేల మాకు?
నతహృదయవర్తి! సచ్చిదానందమూర్తి!

ఈకవి, సుతులలో (1) అచ్యుతరామయ్య (2) సుందరరామయ్యలు కూడ కొన్ని గ్రంథములు రచించిరి.

## నాగేంద్రకవి *

(క్రీ.శ. 1700)

ఈతఁడు "రమాధీశ్వరశతకము" అనుపేర విష్ణుస్తుత్యాత్మకమైన శతకమును రచించెను. కవి వివరములు తెలియరాలేదు. నాగేందుఁడే శతకకర్త యనుటకు నందలి యీ క్రిందిపద్యము ప్రమాణము.

శా॥ నాగేంద్రాఖ్యుఁడ నౌదుఁగాని ముఖముల్ నాకేమి వేయున్నవో
భోగానందసువర్ణధర్మగుణసంపూర్ణపరిభావుండనో
ధీగంభీరపదశ్రుతిస్ఫురణఁ గీర్తింతున్ వచోరూఢి నీ
వే గీర్వాణమునీంద్రవంద్యపద గోవిందా! రమాధీశ్వరా!

---

* ఈకవి, దిట్టకవి రామచంద్రకవి, వరహగిరి వరాహవేంకటన్యసింహకవియును తృతీయభాగమునఁ జేర్చవలసినవారిని పారబాటున చతుర్థభాగమునఁ జేర్పవలసివచ్చినది.

కవి విశిష్టాద్వైతమత సంప్రదాయము వాఁడని యీక్రింది పద్యములవలనఁ దెలియనగుచున్నది.

శా. శ్రీరామానుజదేసికోత్తమ మహాసిద్ధాంతమార్గక్రియా
సారాచారవిశేషతీర్థతనుఁడై స్వాంతంబులో నెప్పుడుఁ
గూర్చిరత్నంబు శమింపకుండిన వివేకుల్ చూతురా పుణ్యునిన్
వీరేమన్నపురాతిశైత్యమతి గోవిందా! రమాధీశ్వరా!

శా. త్రియ్యంతార్థవిచారగమ్య భగవత్సంబంధ దీక్షాంగియై
జియ్యాళ్వారిమహాపరిబంధనిగమశ్రీసూక్తినిం దేలియున్
వియ్యంబైన రుచిప్రపన్నుల యెడన్ లేకున్నఁ దచ్చిహ్నముల్
వెయ్యైనను మీదుమిక్కిలిని గోవిందా! రమాధీశ్వరా!

నాగేంద్రకవి, తెలంగాణారాష్ట్రమందలి యోరుగల్లు నివాసి యని, నాగనాథకవి యని పీఠికాకారు లూహించిరి. కాని యీ నాగనాథుఁడు పశుపతి నాగనాథుడు, శైవుఁడు, క్రీ.శ. 1369 నాటివాఁడు. ప్రస్తుతశతకకర్త విశిష్టాద్వైతి. కావున నిరువురును నొకటి యగుట పొసగదు. ఆనందసుంద రచాతుర్యలీలావిలాసప్రబంధకర్త నాగేంద్రకవి యొకఁడు గలడు. ఆతఁ డీతఁడే యైన పరిబంధకర్త నాగేంద్రకవి పదు నేడవశతాబ్దివాఁడు. కావున నీశతకకర్తయు నప్పటివాఁడే.

# దిట్టకవి రామచంద్రకవి

( క్రీ.శ. 1750 ప్రాంతము )

కవికుటుంబ మగు దిట్టకవివంశమునఁ బుట్టిన యీతఁ డార్వేలనియోగి. కాశ్యపగోత్రుఁడు. శకుంతలాపరిణయము, సేతుమాహాత్మ్యము, రామకథాసారమును రచించిన సాపరాజకవి యీతని తాత. రంగారాయచరిత్రమును (బొబ్బిలియుద్ధము) వీరరస ప్రధాన చారిత్రక ప్రబంధము రచించిన నారాయణకవి యీతని తండ్రి. రామచంద్రకవి సంస్కృతాంధ్ర కవితావిశారదుఁడేగాక శాస్త్రానుగ్రహసమర్థుఁడు. ఈతని ప్రతిభ యీ క్రింది పద్యమువలనఁ దెలియనగును.

"క. దిట్టకవి రామచంద్రుఁడు
దిట్టిన రాయైనఁ బగులు దీవించిన యా
బెట్టైన చెట్టుచిగురగు
గట్టిగఁ దొల్లింటి భీమకవి కాఁబోలున్.

ఈతఁడు ఫసలీ ౧౧౮౯ లో నున్నట్లుగా నూజీవీటి సంస్థానమునందలి రికార్డులవలనఁ దెలియుచున్నది. కావున సీతడు క్రీ.శ. 1750 ప్రాంతమువాఁడు. ఈతని నివాసము కృష్ణాజిల్లా నందిగామతాలూకా గొట్టుముక్కల. మఱియు ఉయ్యూరుతాలూకాలోని పెదమద్దాలిగ్రామమున గూడ సీతఁడు నివసించెను. ఈతని కృతులు - (1) రఘుకులతిలక శతకము (2) మహిషాసురమర్దనీశతకము (3) ఉద్దండరాయ శతకము (4) రాజగోపాలశతకము (5) హేలావతీదండకము (6) వాసిరెడ్డివంశచరిత్ర (ఒకప్రబంధమునఁ గృత్యాది).

## దిట్టకవివారి వంశవృక్షము

### ఆర్వేలనియోగులు - కాశ్యపగోత్రులు

పాపరాజు

| | |
|---|---|
| నారాయణకవి | యాదవరాయకవి |
| రామచంద్రకవి | సుందరరామసూరి |
| | రామయోగి (రుక్మిణీపతిశతకకర్త) |

1. రఘుకులతిలకశతకము- ఇది కందపద్యశతకము. 101 పద్యములున్నవి. నాల్గవచరణమున మకుటము "రఘుకుల తిలకనిటలతటనటదలకా" అని యుండుటచేత సర్వత్రతవర్గ యతి.

క॥ నానాటికి నానూటికి తేనై, చెల్వకై, యనంటి తెఱఁగై, తెఱవై
యానంద మొసగు నీయభిధానము రఘుతిలక నిటతటదలకా!

ఈ క్రింది పద్యములు సంస్కృతభాషలోనే రచితమైనవి,

క॥ ప్రాచేతస కవికవితా వ్యాచికిర్షాభిరామ హర్షితహృదయా
యాచక కాంక్షోఫలసంధాచణ రఘు..... ..... .....

క॥ మామవతవదాసోహం కామితఫలదప్రభావ కరుణాసింధో
త్వామేవ నహి శరణ్యం ధామగ రఘు.....

క॥ శ్రీమద్భూభుఫభ్రపదనామన్ త్వామంతరేణ నహి శరణంమే
మాముద్ధర భద్రాచలధామా రఘు.....

క॥ పాశ్చుర్యసముధిక మనీషాచణ దిట్టకవిరామచంద్రుని శతకం
బాచరణసేయనగు భద్రాచల రఘు.....

2. మహిషాసురమర్దనీశతకము– "మహిషాసురమర్దని పుణ్యవర్ధనీ" అను మకుటము ౧౦౧ చంపకోత్పలములు.

చ॥ హరిహయశాఖలేఖిని మహాంబుధికజ్జలపాత్రీభూతలాం
బరములు సంపుటస్థలులు పంకజసంభవమూర్తివక్త్ర లే
ఖరి హరిదశ్వాడట్లయిన గాని లిఖింపఁ దరంబె నీమనో
హరగుణజాలసంఖ్య మహిషాసురమర్దని పుణ్యవర్ధనీ!

ఇది మహిమ్నమునందుగల "అసితగిరిసమస్యాత్కజ్జలం సింధుపాత్రే సురతరువరశాఖా లేఖినీపత్రముర్వీం" అను శ్లోకము ననుసరించి వ్రాయఁబడినది.

చ॥ వికసిత చంపకపరిసవవిశుద్ధితతామపటాభిగుప్తన
ష్టిక మృమభావలక్ష్మిపరికేర్తిత కుంకుమపంకలిప్తహా
స్తిక కరలక్ష్మిఁ గేర శివదేవునిగేహినివైన లోకనా
యకివి గదమ్మ యమ్మ మహిషా .....

ఉ॥ శ్రీరమణీవిశేషగుణచిహ్నిత వీవు భవత్కృపాప్తిచే
ధీరుఁడఁ గాశ్యపాన్వయుఁడ దిట్టకవీంద్రుఁడ రామచంద్రుఁడఁ
గారవమొప్ప వృత్తశతకంబు రచించితి దీని సన్మణీ
హారముగా గ్రహింపు మహిషా.....

3. ఉద్దండరాయశతకము– ఇది మద్దాలి యందలి యుద్దండరాయని కంకితము. ఈ శతకరచనచే నీతని 'యుద్దండకవి' యనవచ్చును. ఏలననగా నీ శతకమున మకుటమిట్లున్నది.

మ॥ ..... మద్దాలి యుద్దండరా
య జయశ్రీసువిధేయ భక్తజనగేయా నిత్యభాగ్యోదయా"

పై మకుటమువలన శతకమంతయు నేకప్రాస (జప్రాస) తో చెప్పఁబడినది. మఱియు నేకయతి నియమమున్నది. (అకారయతి) కాబట్టి అన్నియును మత్తేభవృత్తములే తప్ప వేఱువృత్త ముపయోగించుటకు వీలులేదు. అయినను చక్కనిశైలిలో కవి రచియించియున్నాఁడు.

మ॥ అజకాంతన్ భజియించి, భాగవతులం బ్రార్థించి డెందంబునఁ గజవక్త్రిం బ్రణుతించి తొంటికవులం గైవారములేసి ప్రే మ జోహగ్జోహ రటించు సాగిలియెదఁ మద్ధాలి యుద్దండరా య! జయశ్రీసువిధేయ! భక్తజనగేయా! నిత్యభాగ్యోదయా!

మ॥ త్రిజగత్పూజ్యములైన నీపదము లర్థిన్ సేవఁ గావింతు నిన్ భజియింతు న్నిరతంబు బ్రొక్కుదు మదిం భావించి కీర్తింతు సా మజసంరక్షక విశ్వకారకహరీ! ॥ మద్ధాలి ॥

ము ॥ ద్విజరాడ్వాహన నేను దిట్టకవి సూతిన్ గశ్యపక్ష్మీంద్ర గో త్రిజుఁడన్ నామము రామచంద్రుఁడు భవద్దాసుండ నాయందుఁ బ్రే మ జిగుర్పుం శతకంబుఁ గైకొనుము శ్రీమద్ధాలి ॥....

4. గొట్టుముక్కులరాజగోపాలశతకము- ఇది "గొట్టుము క్కులపురాకా రాజగోపాలకా" అను మకుటముగలది. ఏక యతి (కవర్గయతి) నియతి గలది. మంచిధారాశుద్ధిగలది.

శా॥ శ్రీభదగ్రిస్థితు లాశ్రితావళుల కక్ష్మీకటాక్షానుకంపన్ సదా లాభప్రాప్తులుగా నొనర్చు నజు లీలామోహనాకార మా యాభీరున్ నినుఁ గూర్చి మొక్కుదు ననల్పాకల్పతల్పాయిత క్ష్మాభృత్పన్నగ గొట్టుముక్కుల పురాకా! రాజగోపాలకా!

శా॥ హేలాసమ్మిళితత్రిమూర్తిరుచియా హేరంబుఁ బ్రార్థించుచున్ కాళీదాస మయూర మాఘ ముఖులం గైవారముల్ నేసి నిఁ

వాలాయంబుగఁ బూజసేతుఁ గవనవ్యాపారవిస్తారవా
గ్జాలాబ్జంబుల గొట్టుముక్కు ల .....

మ. పరగం గ్రిందటి జన్మజన్మముల నిన్ బ్రార్థింపలేనైతి ని
న్నరరూపంబునఁ గొల్వగంటి నిటతో నాకబ్బె సన్మ్రక్తి సు
స్థిరమై యర్జునసాహసార్ధభగవద్గీతారహస్యప్రియం
కర వాచాలక గొట్టుముక్కులపురోకా రాజగోపాలకా!

## వరహగిరి వరాహవేంకటనృసింహకవి

( క్రీ.శ. 1790 ప్రాంతము )

ఈతఁడు సూర్యనారాయణ శతకమును రచియించెను. యాజ్ఞవల్క్యశాఖీయుఁడు. భారద్వాజగోత్రుడు. విశాఖమండల వాస్తవ్యుఁడు. ఈ శతకమున నాతఁడు అరసవిల్లి సూర్యనారాయణుని నిట్లు పేర్కొనాఁడు. అరసవిల్లి విశాఖకుత్తరమున శ్రీకాకుళముజిల్లాలో నున్నది.

శ్రితసంపత్సమపల్లియా నరసవిల్లిన్ మల్లికాద్యుల్లసత్
లతికావేల్లితసాల బూలకుసుమారామస్ఫురద్ధేమని
ర్మిత గేహంబునఁ బద్మినీముఖతతుల్ సేవింప ధాత్రీసురా
ర్చిత లీలాకృతి నొప్ప నిన్ను దలఁతున్ శ్రీసూర్యనారాయణా!

శతకము మంచి ధారాశుద్ధి గలిగినది.

మ॥ ఘనటత్వత్కర దీప్తమూర్తులగుచున్ గన్పట్టు చంద్రాదులన్
గనుఁగొంచుం గణకుల్ సుఖార్థి ఫలసంధాతల్ గదా యంచు గో
బ్బున నూహింతురు కూడునే భువనముల్ పుట్టించి రక్షించి తు
ర్చి నటింపంగల కర్త వీవు గలుగన్ శ్రీసూర్యనారాయణా!

శా॥ లోకాలోకము దాఁటి చండకిరణాలోక్యస్వకాయప్రభా
నీకంబొప్ప ననేకలోకతిమిరోన్మేషంబు వారించి య
స్తోకాసక్తివిశేషజంతుతతి నెంతోఁ బోర్చు నిన్ జిత్తనా
ళీకాభ్యంతరసీమ నిల్పి కొలుతున్ శ్రీసూర్యనారాయణా!

శా॥ భారద్వాజపవిత్రగోత్రిజుఁడ విప్రశ్రేష్ఠవంశ్యుండ వి
ద్యాధిక్యుండ వరాహవేంకటనృసింహాఖ్యుండ సద్భక్తి నిం
పారం గొల్చుచు నీకు వృత్తశతకం బర్పింతు వాగ్దోషముల్
చేరంజూచి కృపన్ సహింపుమదిలో శ్రీసూర్యనారాయణా!

# కర్నూలు నరహరిరాజామణిశెట్టి

( క్రీ. శ. 1859 - 1910 )

ఈతడు విజయనగరసంస్థానాధీశ్వరుడై, ఆంధ్రభోజుఁడను ప్రఖ్యాతివహించిన ఆనందగజపతిమహారాజావారి ఆస్థానమున సామాజికుఁడై యుండెను. ఈతఁడు వ్యాయామఖేలనములను, కవిత్వరచనయందును నసమానప్రజ్ఞ చూపి, సమకాలీనులను మెప్పించెను. భల్లాణచరిత్రము, సొడ్డుకత, వనకుమారిచరిత్రము, లలితాలతావిలాసము మున్నగు ప్రబంధకావ్యములే కాక, రెండుశతకములను రచించెను.

1. అనుభవరసికశతకము- "అనుభవరసికుండెఱుంగు ననుటొప్పుగదా" అనుసమస్యకుఁ బూరణము - శతకము లభ్యముకాలేదు.

2. గోపాలకృష్ణమూర్తి శతకము- ఇందు నూఱు సీసపద్యములు గలవు. తన జనకుఁడును, గ్రంథరచయితయు, ప్రసిద్ధ రాజకీయోద్యోగియునైన కరూనాలు నరహరి గోపాలకృష్ణమ్మశెట్టిగారి జీవితచరిత్రయిందు గలదు. మచ్చునకు :—

సీ. శ్రీరమణీమణీ చిరకృపాంభోరాశి
లబ్ధశృంగార విలాసయుతుఁడు
హిమవన్నగాత్మజాకమనీయకుచకుంభ
మృగనాభికలిత శరీరధనుఁడు
వాణీకరద్వయాభాసితవీణా ని
నాదపీయూష పాన ప్రియుండు
మదరసానందితమత్తభృంగనికాయ
భూరిఝుంకార పరిమోదితుండు

గీ॥ వాసవాద్యభినుత వాయు వరసుతుండు
చెలఁగి మోక్షంబు నిచ్చి రక్షింతు రెలమి
సకలభూపాలరించ్ఛోళి చక్రవర్తి
క్షీరసత్కీర్తి గోపాలకృష్ణమూర్తి!

సీ॥ శ్రీలఁ జెలంగెడు చెన్నపురంబున భాసిల్లు నరహరి వంశమందు
ధీరుఁడై తనరిన తెన్నరంగయ్యకు వేంకటలక్ష్మమాంబకును బుట్టి
యేఁబది యైదేండ్లు నింపుగా నలరుచు తనపేరు నిల శాశ్వతముగఁ జేసి
వర సర్వధారి సంవత్సరమునను వైశాఖము శుక్లపక్షంబు నందు

గీ॥ షష్ఠి సౌమ్యవాసరమున సారసాప్తుఁ
డపరగిరి కేగి నపుడు నీ వరిగి తౌర
సకల.....

సీ॥ శ్రీతుంగభద్రానదీతీరమున కందనోలిపురంబున నుండువాడ
దేవీపదాబ్జ తుందిలమకరంద బిందు నికాయమాన కుతూహలుండ

గురు విపర్తి దేవ భక్తుండ నాంధ్రనిలింప భాషానురక్తుండ బంధుప్రియుడ
అఖిలపురాణేతిహాస ప్రమోదుండ త్యాగ భోగ వివేక ధర్మపరుఁడ

గీ॥ నీదు తనయుండ రాజామణి యనువాఁడ
సీసశతకంబుఁ జేసితి చిత్తగింపు
సకల.....

## కొండరామకవి

(క్రీ.శ. 1860 ప్రాంతము)

ఈతఁడు ''గవిరంగనాథశతకము'' అను నొక సీస పద్యశతకము రచించెను. ఇది క్రీ.శ. 1878 లో ముద్రిత మైనది. గజపురమనగా ''ఆనెగొంది'' (శత. స. 126 - 133) ఈ శతకము చాలవఱకు నరసింహశతకము ననుసరించినది.

సీ. నరసిజాపతి నీదు చరితంబు వర్ణింప నలినగర్భునకైన నలవికాదు
నరుఁడనే నిన్నెన్నఁ దరమౌనె నాకును పంచకావ్యశ్లోక పఠనలేదు
అమరనైషధముల నభ్యసింపఁగలేదు ఆంధ్రగీర్వాణంబు లరయలేదు
గణలక్షణప్రాసక్రమముఁ దెలియుఁగలేదు వేదపురాణము ల్వేదుకలేదు

గీ. గురుకృపాలబ్ధవరముచే గూఢభక్తి నిన్ను నుతిసేయఁ బూనితి నీరజాక్ష
గజపురంధామ! శృంగారకలితసోమ! మంగళోద్ధామ శ్రీగవిరంగధామ!

ఇది నరసింహశతకములోని,

''సీ. పద్మలోచన సీసపద్యముల్ నీమీఁద
చెప్పఁబూనితినయ్య చిత్తగింపు
గణయతిప్రాసలక్షణము చూడఁగలేదు
పంచకావ్యశ్లోకపఠనలేదు
అమరకాండత్రియం బమరఁ జూడఁగలేదు
శాస్త్రియగ్రంథముల్ చదువలేదు

నీకటాక్షంబున నే రచించెద గాని
పర్జి నాయదికాదు పర్స్తుతింప”

అను పదాన్యానుకరణము.

## అడిదము సన్న్యాసికవి

( క్రీ.శ. 1860 ప్రాంతము )

ఈతఁడు సుప్రసిద్ధుఁడగు నడిదముసూరకవి భిన్నోదర సోదరుఁ డగు రామకవి మనుమఁడు. నృసింహాకవి పుత్రుఁడు. ఈతని శతకకృతులు రెండుగలవు. రెండును నముద్రితములు.

1. కేశవశతకము - “కేశవా” అను మకుటము. ఉత్పల మాలికలతో రచితమైనది. 101 పద్యములు గలవు.

ఉ. శ్రీరమణీముఖాబ్జ సరసీరుహబాంధవ శకర్తిముఖ్యబ్ధిం
దారక వార్ధివార్ధిజ ముదంబున నిన్ను భజించెదన్ ననున్
గారవ మొప్పఁగన్ గరుణఁ గావుము భక్తసుఖప్రదాత యో
వారిరుహాయతేక్షణ కృపాయుతవీక్షణ! కృష్ణ కేశవా!

ఉ. మంగళ మబ్జిజారమణ మంగళమాతతవిస్ఫురద్దయా
మంగళ మవ్యయా పరమమంగళ దివ్యచరిత్ర శ్రీహరీ
మంగళ మార్యసేవ్య రవిమండలమండిత దివ్యభూషణా
మంగళ మాదిదేవ జయమంగళ మో పరమేశ కేశవా!

ఉ. దాసజనప్రమోద యడిదమ్ము కులమ్మునఁ జందురుండు నా
భాసిలు నారసింహకవివర్యుని పుత్రిఁడ నీ భటుండ స
న్న్యాసి సమాహ్వాయుండ వికచాంబుజనేత్రిభవత్పదాంబుజా
వాసిత మానసుండ నఘభంజన న న్నరుణింపు కేశవా!

2. రుద్రశతకము. రుద్రా యను మకుటము. కందపద్యములు.

క. శ్రీమద్గిరికన్యానన తామరససగోజమిత్ర ధరణీధర స
ద్ధామ శరజ్జలదార్జున వామాంగా భక్తదత్త భదాత్రి రుదాత్రి!

క. అక్షీణదయాసంయుత వీక్షణ నిజచరణకమల విన్యస్త మనః
పక్షీణ కలుషజనసంరక్షణ ననుఁ బ్రోవ వేగరమ్మా! రుదాత్రి!

క. సేవించితి నీ పదములు భావించితి దేవుఁడ వని పరమాత్మక సం
భావించితి నిను నామది వేవేగమ వచ్చి కావు కృప ననురుదాత్రి!

క. అడిదము నృసింహకవి తనయుఁడ సన్న్యాసి యను నాఖ్య యొప్పున్నీ భృ
త్యుఁడ నన్ను దయామతివై యెడపక కరుణించుచుండు మీశ్వర రుద్రా!

[ R-307 (b) (c) ]

## తిరువాయిపాటి వెంకటకవి

(క్రీ.శ. 1840 ప్రాంతము.)

ఈతఁడు తెలింగాణాలోని నల్లగొండ మండలమున కొలనుపాక నివాసి. సాతాని వైష్ణవుఁడు. పరాంకుశుని కుమారుఁడు. మణవాళజియ్యరు మనుమఁడు. ఈతఁడు యాదగిరీంద్ర శతకము అనుపేర యాదగిరిక్షేత్రాధిదైవత మగు నృసింహునిపై నొక శతకము రచించెను. యాదగిరినరసింహా యను కందపద్యశతకమును రచించెనట. అది లభ్యము కాలేదు. ఈశతకము "యాదగిరీంద్ర మ్రొక్కెద" అను మకుటము గలది. కవిత్వ మంత ప్రౌఢముగాదు.

శ్రీనరసింహ దోష గజసింహ రమేశ మహానుభావ యో
భానుసహస్రతేజ భవబంధవిమోచన భక్తరక్షణా
దీనదయాపరా సుగుణదీపిత తావక పాదపద్మముల్
ధ్యానముచేసి నిన్ను మదిఁదల్చెద యాదగికేందర్ర మ్రొక్కెదన్.

శతకములో దశావతారములు రామకథ యున్నది,

శ్రీతిరువాయిపాటి కుల శేఖరుఁడౌ మణవాళజియ్యరం
దాతని పుత్రిఁడౌ వరపరాంకుశసూనుఁడ వేంకటాఖ్యుఁడన్
శ్రీతరుణీశ! నీకథలఁజేసి ధరాతలమందు భూజనుల్
చేతమున వ్యథించు నెడఁ జేకొన యాదగికేందర్ర మ్రొక్కెదన్.

## దిట్టకవి రామయోగి

(క్రీ.శ. 1845 ప్రాంతము)

ఈతఁడు దిట్టకవివంశీయుఁడు. నారాయణకవికి వసు సకు మనుమఁడు. తండ్రి సుందరరామసూరి. తాత యాదవ రాయకవి. వీరి సంబంధమును మొదట నొసగిన వంశవృక్ష మున జూడనగును. ఇతఁడు రుక్మిణీపతిశతకము రచియించెను. ఈ కవి ప్రతిభావిశేషము లీ శతకపీఠిక యం దిటుల నుట్టం కింపఁబడినవి.

"రామయోగికవి సంస్కృతమున నసాధారణపండి తుఁడు, ఒకమా టీకవి తన ప్రభువర్యునితోఁ గాంచీనగరము నకేఁగి యటనున్న మహాపండితులతో వ్యాకరణశాస్త్రమునఁ జాలదినములు వినదించి విజయమందె, బ్రహ్మరథము, పీతాం

బరసత్కృతి. నూటపదియాఱురూపాయలు సభాసత్కారము సేలువులు బహూమతినంది గృహాభిముఖుఁడాయెనట. నాఁడు మొదలు నేఁటివఱకుఁ గాంచీనగరవాసులు, ఆంధ్రులు విద్వా

---

కాంచీనగరపండితుల నాంధ్రినియోగి జయించెననియుఁ

---

జెప్పుకొనుచుందురని కవివంశీయులు చెప్పుచున్నారు." వ్యాక రణశాస్త్రపారంగతుఁడును, పండితోత్తముఁడును నగు రామ యోగికవి రచించిన యీ శతకప్రసక్తినిఁ గూర్చి ప్రత్యేక ముగాఁ జెప్పవలసిన దేమియులేదు. ఇక్కవి సంస్కృతమునఁ బెక్కుగ్రంథములకు వ్యాఖ్యానములు, మతవిషయకఖండన గ్రంథములు రచియించెను. కవి తన యుత్తరవయస్సులోఁ దనగ్రంథసముదాయముతో మచిలీపట్టణమున నివాస మేర్ప ఱచుకొనెను. ఉప్పెన వచ్చుటచేఁ గవివ్రాసిన గ్రంథము లన్నియుఁ జరాస్థియంతయు సముద్రార్పితమైనదనియు నెటులో యీ రుక్మిణీపతిశతకము మాత్రము బైటపడిన దనియుఁ గవివంశీయు లెఱిఁగించిరి.

ఈతఁడు వ్రాసిన యీ శ్లోకములవలన నీతని సంస్కృత కవితానైపుణి తెలియఁగలదు.

శ్లో॥ మేఘుస్స్వనీరదఘనాఘనతాపహారీ
స్సంపస్యకేవలఘనం సరదాప్రసిద్ధి
శ్రీనారయప్రిభువరం సరదం ప్రసిద్ధిమే

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

సంపస్యకేవలఘనం ముఖవర్ణభేదీ
మోఘోభవత్యనుపమోహిసరాజవర్యః.

శ్లో॥ విరాజితేతోకవిరాజరాజతా
సభాకరే సంస్థితి మేతి హంసతా
సరాజహంసస్సమదీపిసర్వదా
సదాఖ్యయా నారయభూపవర్యః.

రుక్మిణీపతిశతకము తెనుఁగుకృతి గావున యంత ప్రౌఢ ముగ నుండదు. కవివంశీయుఁడగుటచే ధారాశుద్ధియున్నది. అనుప్రాసాభిశోభితము.

ఉ. శ్రీకర! సారవాగమృతశీకర! చారుకలాకరాస్వచా
మీకర! చేలభీకర సమీకరమాకరవారిజాత మై
త్రీకర! పాదపల్లవసుధీనుతమానితదీనమానవా
నీక రథాంగ బంధు రజనీకరలోచన రుక్మిణీపతీ!

ఉ. యోగము లెన్మిదింట నవయోగముఁ జెందఁగనీక చక్రిసం
యోగఫణీంద్రిమస్తకము నూర్ధ్వముఁజేసి ఫణాసుధీప్తిచే
నూఁగఁగనీని దేహములనొప్పు మునీంద్రిలచిత్తవీథులన్
రాగిలుపాదపద్మము శిరంబునఁ జేర్పుము రుక్మిణీపతీ!

అని వ్రాసి తన యోగి నామము సార్థకము గావించినాడు.

## కందుకూరి వీరేశలింగము పంతులుగారు

( క్రీ.శ. 1848 - 1919 )

ఆధ్యతనాంధ్రవాఙ్మయమున యుగపురుషులని చెప్పఁ దగిన వీరేశలింగముపంతులవారు, రెండుశతకములను రచి

యించినట్లును, అవి ఖిలమైనట్లును, పంతులుగారే తమస్వీయ చరిత్రము రెండవప్రకరణమున నిట్లు చెప్పుకొనియున్నారు.

"కవిత్వము చెప్పుటకారంభింపఁగానే మొట్టమొదట గోపాలస్వామివిూద నొకటియు, మార్కండేయస్వామివిూద నొకటియు, రెండు కందపద్యశతకములను జెప్పితిని. ఆరెండు శతకములును చిరకాలముకిందటనే యెట్లో నశించినవి. అవి యిప్పుడున్నను ప్రశస్తముగా నుండియుండవు. కాని చిన్న ప్పటి కవిత్వ మెట్లుండెనో తెలిసికొనుటకు మాత్ర మూహార ములై యుండును. వీనిలో మొదటిది మార్కండేయశతకము. దానిలో ప్రతిపద్యాంతము "మార్కండేయా" అని యుం డును. రెండవది గోపాలశతకము. దానిలోఁ బ్రతిపద్యాంత పాదమును "శ్రీరాజమహేంద్రివరపురీగోపాలా" అని యుం డును. ఈ కడపటిశతకములోని యీ కిందిపద్య మొకటి మాత్ర మభాగ్యోపాఖ్యానములో మొదట వేయుటచేత నిప్ప టికి నిలిచియున్నది.

క. శ్రీరమణీహృల్లోలా! కారుణ్యలతాలవాల! కాంచనచేలా!
ఘోరాహవజయశీలా! శ్రీరాజమహేంద్రివరపురీగోపాలా!

(స్వీయచరిత్ర పుట 62 - 63)

## సత్యవోలు సోమసుందరకవి
(క్రీ.శ. 1851 - 1936)

ఈ సత్కవి సంగీతసాహిత్యములలో నసమానప్రజ్ఞ గలిగినవాఁడు. బహుగ్రంథరచయిత. ఈయన నియోగి.

వేంకటరాయమంత్రిపుత్రుఁడు. "శాంకరీవరపరిలబ్ధసారమృదు వాక్కలితాతతగీతసాహితీపరిచయుఁడఁ" అని కవియే వ్రాసికొనియున్నాఁడు.

ఈతని శతకకృతులలో రాజశేఖరశతక మొకటియే లభించినది. కొలఁదిగ నీతిపద్యము లున్నను నీ శతకము భక్తి రసశతకములలో నొక్కటి. ఇందు తొలుతగలపద్యములు కొన్ని యంత్యనియమము తోడను, కొన్ని ముక్తపదగ్రస్తముగ వ్రాయఁబడియున్నవి. కవిత నిరర్గళధారాశోభితమై మనోహరముగా నున్నది.

కులశేఖరాళ్వారులు చెప్పిన ముకుందమాల యందలి యీ శ్లోకమే మీ శతకము 87 వ పద్యమున గలదు.

శ్లో. కృష్ణ త్వదీయపదపంకజ పంజరాంత
మద్యైవమే విశతు మానసరాజహంసః
ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః
కంఠావరోధనవిధా స్మరణం కుతస్తే.

ఉ. భాసుర తావకాంఘ్రి వరపంకజ పంజర మధ్యవర్తిగాఁ
జేసెద నిన్ను మామకవశీకృతమానసరాజకీరమున్
శ్వాసకఫాతిరోగములు వారక కుత్తుక నొత్తువేళ నా
యాసముచేత నీస్మరణ యాపెటు లీశ్వర రాజశేఖరా!

చ. నిటలతటాంజలిప్రణతనీరజగర్భశిరఃకిరీట సం
ఘటితమసారనీలరుచికాండమదాళిపరంపరాంచితో
ద్భటభవదీయపాదనవపంకజయుగ్మము సర్వసంపదల్
పటుతరలీలఁ గూర్చు నిజభక్తుల కిద్ధర రాజశేఖరా!

# గంగాధరుఁడు

( క్రీ.శ. 1860 ప్రాంతము. )

ఈతఁడు నియోగి. ఆపస్తంబసూత్రుఁడు. రాజమ్మకు పట్టాభిరామామాత్యునకుఁ గుమారుఁడు. ఈతఁడు రెండుశత కములను రచియించెను. 1. కీరవాణిశతకము 2. శ్రీరమణీ మనోహరశతకము. ఈ కవి పూర్వపుగోదావరీ మండలమున పిఠాపురప్రాంతములు నివాసముగాగలవాఁడు.

శ్రీరమణీమనోహరశతకము చంపకోత్పలమాలికలతో చెప్పఁబడినది. మధ్యమధ్య మత్తేభశార్దూలవృత్తములున్నవి మకుటము మాఱినది. ఇందులో 300 పద్యము లున్నవి. కావున "త్రిశతి" యనవచ్చును.

ఉ॥ శ్రీరమణీయ హృజ్జలజ సేవితము న్నిగమార్థపూరమున్
భూరితరంగమంగశినభోధుని కెల్లను నాలవాలమున్
సారమరందవిస్ఫురిత సారసమూ భవదంఘ్రియుగ్మమున్
గోరి భజింతు నెమ్మదిని గూరిమి శ్రీరమణీమనోహరా!

శా॥ మత్తేభంబులు చంపకంబులు మహామాధుర్యశార్దూలముల్
బొత్తుల్ గూర్చిన వృత్తముల్ వరుస మేల్బొందంగఁ బద్యంబు లే
నిత్తుఁ భక్తిని చిత్తజారిచెలికి న్నింపొందఁ బూదండగా
గొత్తుల్ జిత్తమునందు వెల్లివిరియఁ గోవర్ధనోద్ధారకా!

కవి తన స్వవిషయము నిందుఁ జెప్పికొన్నాఁడు. ఇట్టి వారు చాలకోలఁదిగా నుందురు.

ఉ. దార నశించె, నెక్క దగ దాయలు వృత్తిహరించి రంత నా
గారము నొక్కవిప్రునదిగాఁ దెగనమ్మితి మున్నె నా వయ
స్సారము దగ్గెఁ జేరినది సారవిహీనపుఁ జోటు నింక నా
కేరి మహాత్మ నీపయిని నెన్నగ శ్రీరమణీమనోహరా!

ఇందలి పద్యములు కడు సులభములై యాత్మ్రీయత నెఱుకపఱచును.

ఉ. కాయ మపాయమయ్య! నిను గన్గొన నేరుపు చాలదయ్య! యో
నాయన రాగదయ్య! రఘునందను దాసుఁడ గానటయ్య నీ
మాయలు నాయెడం దగదు మానగదయ్య! యనాథనయ్య నన్
బాయకుమయ్య భక్తజనపాలక శ్రీరమణీమనోహరా!

## తూముల్లారి వేంకటరంగకవి
(క్రీ.శ. 1860 ప్రాంతము)

ఈతఁడు మీనాక్షీశతకమును రచియించెను. ఇది సీసపద్యశతకము –

వేంకటేశుని చెల్లెలై వెలయు గౌరి
కరుణ గల యమ్మ మీనమ్మ వరము లిమ్మ!" అను మకుటము.

ఈతఁడు దక్షిణదేశీయుఁడగు తెలుఁగుకవి. పాండ్యదేశమున మధురవద్ద బందులకుడి యను గ్రామ మీతని కాపురము. ఈతని వృత్తాంత మీ క్రిందిపద్యమువలనఁ దెలియనగును.

సీ. క్షితిని బందులకుడి చెలఁగఁ బుణ్యాలయం
బుగను గాణాచికాపురముగలిగి

వెలనాఁటిలోఁ యజుర్వేదుండు హరితస
గోత్రుఁ డాపస్తంభసూత్రుఁ డలరుఁ
దూములూరి కులాబ్ధి సోముండు వేంకట
రంగయ్య పౌత్రుండు ప్రబలుఁడైన
వేంకట .....తసూజుండు
వేంకటరంగయ్య విమలుఁ డేను

గీ. శ్రీకరంబున నీపైని సీసపద్య
శతక మొనరించితిని కొమ్మ శాశ్వతముగ
వేంకటేశుని చెల్లెలై వెలయు గౌరి
కరుణగలయమ్మ మీనమ్మ వరము లిమ్మ.

ఈ శతకమున మధురమీనాక్షి వివాహాదివర్ణనములు సరసముగా సంసారిపక్షముగా వర్ణితములైనవి. నెల్లూరఁ బ్రసిద్ధులు, భాషాపోషకులు తూములూరి శివరామయ్యపంతులు గారు నేడు గలరు. ఈకవి వారివంశీయుఁడై యుండనగును. ఇది శతకసముచ్చయమున ముద్రితము.

## ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రి

(క్రీ.శ. 1860 - 1916)

మయూరమహాకవిరచిత సంస్కృతసూర్యశతకమునకు ఆకొండి వారొనర్చిన యనువాదము సరళమైనది. అది ముద్రితమై వ్యాప్తిలో నున్నది.

ఇది వసురాయని సూర్యశతకానువాదముతో సమకాలికముగా వెలసినది. ఆ కాలమున రాజమహేంద్రవరమున

ప్రకటితమగుచున్న చింతామణిపత్రికలో ముద్రితమై తిరిగి 1950 లో వావిళ్ళవారిచే ముద్రితమైనది. కాని వసురాయని శతకమునకున్నంత వ్యాప్తి దీనికి లేదు. మొదటి శ్లోకమునకు భాషాంతరీకరణము.

చ॥ తొలుదెస హత్తికుంభముల తోరపు చెందిరపున్ రజంబునన్
బలె నుదయాద్రి సానువుల భాసిలు జేగురుఁబేటి వెల్లువన్
బలె నపు డొప్పు నంబుజనిభన్ బలె నెట్టని డాలు మీఱు వే
వెలుఁగు వెలుంగు మీకు శుభవృద్ధి నిరామయసిద్ధిఁ జేయుతన్.

మ॥ సమయాకృష్ట విసృష్ట పుష్ప ల పయస్సంప్రీణితాత్మ్రప్రజి
మ్మమితాఘ ప్రభవద్భవాబ్ధికలముఁ బ్రాంచత్ప్రవితార్ధిరా
జము పాపాపహతిదిక్ప్రకీర్ణము పునస్సాయంనివృత్తము గో
సమజ మ్మర్కఁజ మిచ్చు మీ కమిత హగ్న శ్రీప్రకర్షమ్ములన్.

## అల్లమరాజు రంగశాయికవి

( క్రీ.శ. 1861 - 1936 )

ఈతఁడు రచించిన శతకములు (1) రఘురామశతకము (2) పరమాత్మశతకము (3) సర్వేశ్వరశతకము (4) గోవిందశతకము (5) లక్ష్మీశతకము (6) మాధవశతకము (7) కుక్కుటలింగశతకము (8) గోపాలస్వామిశతకము (9) మల్లికార్జునశతకము అనునవి. ఉపలబ్ధములైన శతకముల నుండి మచ్చు పద్యములు.

## లక్ష్మీ శతకము

శా॥ కాణాదర్షివరప్రణీతమగు తర్కం బే నెఱుంగం జుమీ
పాణిన్యారచితంబు వ్యాకరణ మొప్పం గొంచె మీక్షించితిన్
వాణీనైపుణి లేదు రాజసభలన్ వాదింపలే నమ్మ నే
వాణిజ్యంబును నే నెఱుంగ నిఁక నంబా! లక్ష్మీ రక్షింపుమా!

## రఘురామశతకము

ఉ. శ్రీలలితోక్తులం గృతి రచించు తటిన్ ఘనమా కవి శ్రీమన్
బాలిశుఁ డేమెఱుంగుఁ గవివర్యుఁడె గాక సుతాళిఁగన్న యి
ల్లాలె యెఱుంగుఁ గాక ప్రసవాగతగర్భవతీశ్రమంబు గొ
డ్డాలి యది యేమెఱుంగు రఘురామ దయాహృదయా! శుభోదయా!

## మాధవ శతకము

శా॥ శ్రీపీఠాపురమంచు భక్తులను రక్షింపం దలంపూని తత్
వ్యాపారంబుల చక్కఁజేయుచుఁ గిరీటాద్యుత్తమాలంకృయల్
దీపింపం జిఱునవ్వు మోము దగఁ గుంతీదేవిచేతం బ్రతి
ష్ఠాపూజల్ గని యున్న నిన్ గొలిచెదన్ స్వామీ హరీ! మాధవా!

# కొత్తపల్లి లచ్చయ్య

(క్రీ.శ. 1863 - 1898)

ఇతఁడు పిఠాపురము సమీపమున నున్న చెందుర్తి వాస్తవ్యుఁడు. తెలంగాణి వైదికబ్రాహ్మణుఁడు. ఆపస్తంబ సూత్రుఁడు. కౌండిన్యసగోత్రుఁడు. తండ్రి రామన్న, తల్లి సుబ్బమ్మ. ఎనమండ్రన్నదమ్ములలో నితఁడు నాల్గవవాఁడు. ఈకవి కుటుంబము చిరకాలము రావునారి సంస్థానమునే ఆశ్ర

యించుకొనియుండెను. ఇతఁడు దాశరథివిలాసమును, సూర్య శతకమును, చెల్లయ్యమ్మారావుశతకమును రచించెను. ఇతఁడు శరీరానారోగ్యముగల వాఁడగుటచే, ఆరోగ్యేచ్ఛతో మొదట దుష్కరపాత్రిససూర్యశతకమును రచించెను. పిదప తిరుపతి క్షేత్రమును దర్శించి వచ్చి శ్రీవేంకటేశ్వరుని కంకితముగా దాశరథీవిలాసమును రచించెను. ఇతఁడు ఆశుకవిత్వము చెప్పువాఁడు. సమస్యాపూరణమున నిపుణుఁడు. ఎవ్వఁడేకథ, నేరీతిని చెప్పుమన్న నారీతిని - బొబ్బిలిపాట - శారదకావ్యము - కోలాటపుపదములు మొదలగు రీతులలో ఆశుధారను గ్రామమధ్యముగ రాత్రులు వీధులలో నిలువబడి, పాడి, జనరంజనము సేయువాఁడు. అనారోగ్యవంతుఁడగుటచే వివాహము చేసికొనలేదు. ఇతఁడు నవ్వు పుట్టించునట్లు మాట్లాడువాఁడు.

1. సూర్యశతకము. సంయుక్తాక్షరపాత్రిసకందములు

క. శ్రీభ్రాజితకరవిమతౌఘూభ్రోద్ధూత ప్రభంజనాభీలమహా
ద భ్రాసుకంప మహిత సదాభ్రాగ్య విహార తోషితార్యా సూర్యా!

క. బ్రధ్నచతురాగమాగమ బుధ్నప్రభాకర దినేశ భూషణనామా
గృధ్ను నిరాకరణ యహిర్బుధ్నాచ్యుత విధిమయ స్వరూపా! సూర్యా!

క. ఈక్రమమున భనదంకితమై క్రీలఁగ వినెడువారి యఘములు గాలన్
గాక్రొత్తపల్లిలచ్చనచే క్రొత్తగనయ్యె సంతసింపుము సూర్యా!

2. చెల్లయ్యమ్మారావుశతకము - కవి తన పోషకురాలగు శ్రీ చెల్లాయ్యమ్మారావు బహద్దరు వారిపై చెప్పిన శతకము.

క॥ శ్రీవెలయ సార్వకాలము మీ విమలాన్వయ సమృద్ధి మీఱ సదయుఁడై
దీవన లాసఁగుచు వరలక్ష్మీ విభుఁడు దలంచునమ్మ చెల్లయ్యమ్మా!

ఈ శతకము నీతి విలసితమై మనోహరముగ నుండును.

క॥ ఎట్టి కులంబునఁ బుట్టిన నెట్టి గుణాగుణ విభేద మెటిఁగిన నరుదో
ల్వుట్టున దొట్టిన కర్మము సెట్టకుఁదుపకుండదమ్మ! చెల్లయ్యమ్మా!

క॥ భూసురకవి సుజన మనోల్లాసతకై క్రొత్తపల్లి లచ్చయ వేడ్కఁ
జేసి యొక శతకరత్నము జేసెం గదు మెచ్చవమ్మ చెల్లయ్యమ్మా!

## దశరథరామకవి

(క్రీ.శ. 1864 ప్రాంతము)

ఈకవి దాట్ల వేంకటపతిరాజుగారి ప్రేరణచే సీతా పతీశతకము రచించెను. 'రామ తీర్థగిరిధామా రామ! సీతాపతీ' అను మకుటము.

శా॥ దానక్షాత్రిములన్ భవత్పదయుగధ్యానంబులన్ స్వామికా
ర్యానూనస్పృహ నీడులేక మను దాట్లాఖ్యాన్వయోద్యత్కుమం
దా నీభాగ్యచిరాయురుజ్జ్వలులనొందఁ నీకృపాపాంగదృక్
స్థానుం జేయుము రామతీర్థగిరివాసా! రామ సీతాపతీ!

ఇట్లే రామతీర్థగిరి గేహా - అను మకుటములు గలవు.

ఆద్రిగోరససుధాకరశాకసమేఘు సంగతిని ప్రవాసినాఁడు.

(శా.శ. 1786)

## వెంకూరి అమరకవి

(క్రీ.శ. 1860 ప్రాంతము)

ఈతడు గోపబాలశతకము రచించెను. కందపద్యములు 'శ్రీగోపబాలకరుణాలోలా' అను మకుటము. ఈతఁడు గుర్వా ర్యునకుఁ బౌత్రుఁడు, జోగయ్య పుత్రుఁడు.

క. శ్రీసత్పండితనగర నివాసనతవ్యాసతప్త వసుమయవాసా!
భాసానర్ఘ్యకిరీట వికాసా శ్రీగోపబాల కరుణాలోలా!

## హరి అచ్యుతశర్మ

ఇతడు గోపబాలశతకమును రచియించెను. - చంప కోత్పలములు - 'గోపబాలకా' అను మకుటము - 104 పద్య ములు. శా.శ. 1789 క్రీ.శ. 1867 లో రచితము.

ఘనముగ శాలివాహన శకంబులు వేయిని నేడు నూఱులు
న్నెనుబది తొమ్మిదౌ ప్రభవ మిండుల చైత్రపు శ్వేతపక్షమం
దనువుగ సప్తమందు హరి యచ్యుతశర్మ రచించినాఁడ దీ
నిని విను వార్యు వారలను నెప్పుడుఁ బోర్వర గోపబాలకా!

## నతగాని మాధవకవి

(క్రీ.శ. 1870 ప్రాంతము)

"రామదైవాగ్రణీ" అను మకుటముతో రామస్తు త్యాత్మకమైన రాముక్తావళీశతకమును మాధవకవి రచిం

చెను. ఇందు 109 పద్యములు గలవు. ఈతఁడు పరాశర్య గోత్రుఁడు.

శ్రీమద్భూమిసుతాకుచస్తబక కాశ్మీరద్రవామేడితా
భామూల్యాంబుజ రాగరత్నరుచి బాలార్కపరిభామండల
శ్రీమోదావహ తారహార సుమనస్సింధుపరిదీప్తోరు బా
హామధ్యాంబరసీమ, రమ్యగుణధామా! రామదైవాగ్రిణీ!

శ్రీమద్భవ్యపరాశరాన్వయ సుధాసింధూజ్జ్వలత్పూర్ణిమా
సోముండౌ నతగాన మాధవకవీశుం డెవ్వఁడే జేసెన్ సదా
క్షేమం బిచ్చఁ ద్వదర్పణంబు గదురఁ శ్రీరామముక్తావళీ
నామగ్రింథము దీని నిల్పు కృపతోనన్ రామదైవాగ్రణీ!

ఈ మకుటముతోడనే యీతఁడు రామనవరత్నము లను రచించినాఁడు. అది యచ్చ టచ్చట క్రిమిదష్టమైనది.

ఉ. "శ్రీవైకుంఠపురాగ్రిణీ నిజసుభక్షీణాఖిలైశ్వర్యల
క్ష్మీవల్లూజ్జ్వల దివ్యరత్నభవన శ్రీస్వర్గదిక్కార్యయా
.....చితజాత్మజక్షితిపకాంతారత్నగర్భాఖ్యపా
రావారామృతధామ! భామనిధి రామా! రామదైవాగ్రిణీ"

## మా. శేషాచలనాయఁడు

(క్రీ.శ. 1876 ప్రాంతము)

ఈతఁడు 'శివమహేశ' అను మకుటముతో నొక ఆట వెలది పద్యశతకమును రచియించియున్నాఁడు. కవిని గూర్చి విశేషములు తెలియకపోవుటచే, ముద్రితశతకముఖపత్రము నిందు పొందుపఱచుచున్నాను.

"ఆంధ్రభాష నభ్యసింపఁగోరు బాలురకు సకలవివేకహృదయ
రంజకంబగునటుల, మా॥ శేషాచలనాయని
వారిచే రచియింపఁబడి
ఇది
రా॥ సుబ్రహ్మణ్యశాస్త్రులవారిచే పరిష్కృతముగావించి
మో. కృష్ణమరాజుగారి
స్వకీయమగు విబుధమనోహారిణీముద్రాక్షరశాలయం
దచ్చుగూర్పించి ప్రచురింపఁబడియె
1876 సంవత్సరం."

ఈ శతకము చెన్నపురిలోని కపాలీశ్వరశివున కంకితము. వీరశైవవేదాంతవిషయికము.

ఆ.వె. విఘ్నరాజు నాకు విఘ్నముల్ గాకుండ
శుభము లిచ్చు గాక సుస్థిరముగ
వేఁడుకొనెద మిమ్ము వేమారు మదిలోన
చెన్నపురినివాస! శివమహేశ!

ఆ.వె. బసవరాజసామి పాదారవిందముల్
మొక్కిక్కి గొల్చె దేను మోదమలర
మిమ్ము వేడుకొనెద మీదాసదాసుండ
చెన్నపురినివాస! శివమహేశ!

ఆ.వె. అల్లమయ్య నెప్ప డాత్మలో నుంచుక
భజనసేతు సతము భక్తితోడ
మీరు గానరామి మిమ్మెట్లు గందురో
చెన్నపురి నివాస.....

ఆ.వె. పరిమళగణములార పరిమళాధిపతులార
పరమపదనివాసభవ్యులార
మిమ్ము వేడుకొనెద మీదాసదాసుండ
చెన్నపురినివాస.....

ఇందు 130 పద్యములు గలవు.

## పెట్లి జగన్నాథాచార్యుడు

(క్రీ.శ. 1879 ప్రాంతము)

ఈతఁడు శ్రీకాకుళమండలమునకు (ఉత్తరవిశాఖమండలము) ముఖ్యస్థానమైన శ్రీకాకుళ వాస్తవ్యుఁడు. ఈతని గూర్చిన విషయములు తెలియుటకు ముఖపత్రము నిచ్చుచున్నాను.

"శ్రీకాకుళపురవిహారవర లాంగుళ్యానదీతీర నివాసులగు శ్రీరుద్రకోటీశ్వరచరణారవిందవందన కుతూహలుండును శ్రీవిశ్వబ్రహ్మకులజుండును, సుజనవిధేయుండును, నగు పెట్లి జగన్నాథాచార్య ప్రణీతంబైన రుద్రకోటీశశతకము.

ఇది

పండితుల సహాయముచే పరిష్కరింపఁబడి పిళ్ళారిసెట్టి రాఘవయ్యనాయనివారి శ్రీభారతీనిలయమను ముద్రాక్షరశాలయందు ముద్రింపించి ప్రకటింపఁబడియె.

1879 సం. నవంబరు 25 తేది.

మచ్చునకు :—

క. శ్రీలలనావల్లభ! హర! కాలాకి! కృత్తివాస! కామితఫలదా!
శూలాయుధపాణి! శ్రీకాకూశ పురవిహార రుద్ర కోటీశ శివా!

పై పద్యమును బట్టి కందపద్యములన్నియు ఏకయతి ఏకప్రాస నియమముతో నున్నట్లు తెలియగలదు. శతకము నందలి మఱియొకపద్యము వలన సీతఁడు చల్లమాంబా సాంబయల పుత్రుఁడని తెలియుచున్నది.

## జూలూరి లక్ష్మణకవి

(క్రీ.శ. 1880 ప్రాంతము.)

ఈతఁడు మధ్వబ్రాహ్మణుఁడు. బ్రౌనుదొరవారి వద్ద పండితుఁడుగా నుండి, మను వసుచరిత్రాది ప్రబంధములకు వ్యాఖ్యాతయైన అప్పయపండితుని మనుమఁడు. శేషమాసుబ్బనార్యుల పుత్రుఁడు. అప్పయపండితుఁడు క్రీ.శ. 1830 నాటి వాడు. ఆయన చరిత్ర మా శతకకవులచరిత్ర (524 పుట) లో గలదు.

లక్ష్మణకవి "ముకుందరాఘవశతకము" అను పేర 250 పద్యములలో రామాయణ కథను రచించినాడు. బాల కాండాది విభాగమిందుఁ గలదు. కవిత నిర్దుష్టమై ప్రౌఢమా యున్నది.

ఉ. శ్రీవసుధాత్మజా మృదులచిత్త సరోజమిళింద! నిత్య సం
భావిత విశ్వమంద! పరిభావితచంద్రముఖారవింద! భా
షావరశంక రేంద్రనుత సద్గుణబృంద! సుకీర్తికంద! సం
సేవకచాతకప్రికర మేచకకంద! ముకుందరాఘవా!

ఉ. రామకథామృతంబు రుచిదార్చి భవంబుఁ దొరంగి మానవ
స్తోమము ముక్తిఁ జెందఁ గృపతో నిటుచేసితిగాక వార్ధి ని
చ్చామతి దాఁటుటెంత! దనుజచ్చట దుర్గించుట యెంత నీదు లీ
లామహిమంబుఁ జిత్రిము దలంపఁ దలంప ముకుందరాఘవా!

## తన పితామహుఁడగు అప్పయార్య నిట్లు స్తుతించినాఁడు.

చ. స్థిరమతి వాణినెంచి, కవిశేఖరుల న్వినుతించి, యాంధ్ర వా
గ్గరిమకు నన్నపార్యుఁ డనఁగాఁజను జూలురి యప్పయార్య మ
ద్గురునిఁ బితామహుం గొలిచి కూర్చెద రామ భవత్కథావళిన్
వరుసగఁ జిత్తగింపుముఁ గృపామతితోడ ముకుందరాఘవా!

# ౫౬. చెంగల్వరాయకవి

( క్రీ.శ. 1880 ప్రాంతము )

ఈతఁడు రచించిన సాంబశివశతకము క్రీ.శ. 1880 లో కొ. అనంతాచార్యులవారిచేఁ బరిష్కృతమై, చెన్నపురి ఆది సరస్వతీనిలయ ముద్రాక్షరశాలలో ముద్రితమైనది. అం దీతఁడు రాజానగరనివాసి యని చెప్పఁబడియున్నది. హైద రాబాదుప్రాంతమువాడు కానోపును. కవిత్వశైలి సామాన్య మైనది. 110 పద్యములు.

క. పులుగంటి వంశపావనుఁ డల సుబ్రహ్మణ్యగురు పదాబ్జముల మదిన్
నిలిపి నిను స్తుతించెద నలఘుగుణా! చిత్తగింపు హరసాంబశివా!

క. క్షితివిశ్వకర్మ కులజుఁడ చతురుండగు సుబ్బయకును సావిత్రమకుఁ
సుతుఁడను చెంగయనామముఁడ కృతినిచ్చితి నీకుఁ గావు శ్రీసాంబశివా!

క. సంబళ మీలే కేల్ల చిదంబరమున గగనలింగమై దాగితివే
సంబళ మడుగను స్తుత్యముంబైతే దానికదియె సరి సాంబశివా!

పై పద్యముల వలన నీతని వృత్తాంతము తెలియ గలదు. చివరపద్యమున భావము మనోహరముగా నున్నది.

## కేశవదాసు
(క్రీ.శ. 1880 ప్రాంతము)

ఈతఁడు "సప్తగిరీశ్వరశతకము" అనుపేర వేంకటేశ్వరస్తుత్యాత్మకమగు నొక శతకము రచియించియున్నాఁడు. 108 చంపకోత్పలమాలికలు గలవు. "సప్తగిరి వేంకటేశ్వరా" యనియు "వెంకటేశ్వరా" అనియు మకుటములు గలవు.

ఉ॥ శ్రీగురుపాదపద్మములఁ జిత్తమునందు భజించి భక్తితో
నాగమవేత్తలం దలచి యార్యుల మెప్పిక్కి కవీశ్వరాళికిన్
రాగముమీఱ కేల్మ్రొగిచి రమ్యముగా శతకంబుఁ గూర్చెదన్
సాగరపుత్రికారమణ సప్తగిరీశ్వర వెంకటేశ్వరా!

ఉ. దంతము లూడి వీక్షణులు దప్పి శిరంబును కంపమొంది దు
శ్చింతపయోధిలో మునిఁగి చీపడి చావక మున్న మానవుం
డంతకుఁ జేరనీని కృమమారసి నీ మహనీయసత్కృపం
సొంతముఁ జేసికోవలయు సుస్థిరభక్తిని వేంకటేశ్వరా!

కవినిఁ గూర్చి శతకమున విశేషములు తెలియలేదు. కావున గ్రంథము ముఖపత్రమున గల విషయము నిచ్చుచున్నాఁడను.

"సప్తగిరీశ్వరుని శతక మను యీ గ్రంథము శ్రీకేశవాచ్యుతుని సభవారలలో నొక్కఁడైన తిరుకైకొండ్రిం నేటి వుడాక్టరు పొన్నుస్వామి మొదలారి గారి ప్రార్థనవల్ల కేశవదాసాఖ్యునిచే రచియింపంబడి శ్రీసరస్వతీభండార ముద్రాక్షరశాలయందు ముద్రింపంబడియె.

1889 సం॥ తిరువల్లి క్కేణి (మదరాసు)

## సారెపాక వేంకటకవి

(క్రీ.శ. 1880 ప్రాంతము)

ఈతఁడు రామశతకమును రచించెను. కందపద్యాత్మకము. 101 కందపద్యములు.

క. శ్రీమన్నామపయోదశ్యామ మహీపుత్రికాహృదంబుజతేజో
ధామ కృతిభక్తలోకక్షేమ ధరాధిపలలామ సీతారామా!

క. భూవిబుధుడ నభినందిత కోవిదుఁడను సారెపాక కులసంభవుఁడన్
శ్రీవేంకటాఖ్యుఁడను.....నిన్ను వినుతి చేసెద రామా!

క. ఈ శతకము నతి భక్తిన్ వ్రాసినఁ జదివినను వినిన వారికిఁ గోర్కెల్
వే సమకూరును.....వాసుఁడ వగు నీదు సత్కృపను రఘురామా!

ఈతఁడు బ్రాహ్మణుఁడని పైపద్యమువలన స్పష్టము. ఇతరవివరములు తెలియవు. (R 401)

# మతుకుమల్లి కృష్ణశాస్త్రులు

( క్రీ.శ. 1880 ప్రాంతము )

అజచరిత్రాది బహుమహాగ్రంథములను రచియించిన మతుకుమల్లి నృసింహకవి తనయుఁడగు కృష్ణశాస్త్రులు "వీరభద్రశతకము" అను నొక సీసపద్యశతకమును, రచించియున్నాఁడు. అది క్రీ.శ. 1880 ప్రాంతముల పోలవరమునకు జమీందారులైన శ్రీరాజా కొచ్చెర్లకోట వెంకటజగన్నాథరావుబహద్దరు వారి ప్రేరణచే రచితమైనది. అప్పటికి మైనర్లను నీతరువాత, భాషాపోషకాగ్రగణ్యులు, కీర్తిమూర్తులు మైన శ్రీరాజా కొచ్చర్లకోట రామచంద్రవేంకటకృష్ణారావుగారి కభ్యుదయముగా నిది వెలసినది. గోదావరీమండలమున పట్టిసమునందలి వీరభద్రునిపేర 109 పద్యములలో రచితమైనది. కవితాశైలి కమనీయమైనది. క్రీ.శ. 1884 లో విశాఖపట్టణమున ఆర్యముద్రాక్షరశాలలో ముద్రితమైనది.

సీ. శ్రీతపంకజహతంగ! కృతసూర్యసుతభంగ!
మానిసన్నుతశృంగ! మహిమతుంగ
నతకేతనపతంగ! హితకరస్థకురంగ!
హృతమదవదనంగ! భృతమతంగ
పతమూర్ధితతగంగ! భవ్యదృష్టితరంగ!
సప్తకంధినిషంగ! సమరభంగ!
నుతిమధురసభ్యంగ! వితతర్ష భతురంగ!
ధవళవిలసదంగ! ధనదసంగ

గీ॥ దక్షరూక్షాధ్వరధ్వంస దక్షకాదగి భదగ్రికాళీమనోనీరభవదినేందగ్రి
భవ్యగోదావరీ మధ్య పట్టసాఖ్య విపులగిరివర నిర్ణిదగ్రి వీరభదగ్రి.

ఈ శతకమున విశేషమేమనగా నెత్తుగీతియంతయు మకుటమే.

సీ. కాశ్యపగోత్రిపగ్రికాశశీలుఁడు మతు
కమల్యన్వయ మహాత్మ్ర డధిక
పండితవంశ్యుండు భాసురమాల్యశ్రై
లవరనివాసి విలసనశాలి
లక్ష్మీనృసింహసులలిత కృపాలబ్ధ
కవితాచమత్క్రియాకలితుఁడైన
కృష్ణశాస్త్రియు మీకు కృతి శతకం బను
పతకంబు నర్పించె పరమపురుష

గీ. దక్షరూక్షాధ్వరధ్వంసదక్షరౌద్ర భదగ్రికాళీమనోనీరభవదినేందగ్రి
భవ్యగోదావకీమధ్య పట్టసాఖ్య విపులగిరివర నిర్ణిదగ్రి! వీరభదగ్రి!

## పున్నేజు రామయ్యకవి

(క్రీ.శ. 1880 ప్రాంతము)

శ్రీశైలభ్రమరాంబావరప్రసాదుఁడైన యీ సత్కవి "శంభో దయాంబోనిధీ" అనుపేర శివస్తుత్యాత్మకమగు శతకమును రచించెను. ఇది ధారాశుద్ధికలిగి, శైవవేదాంతమును శివయోగసంప్రదాయములను వివరించుచు, అన్నమయ్య సర్వేశ్వరశతకముతో సమానముగ నున్నది.

శా. శ్రీరమ్యంబగు నీపదాబ్జయుగమున్ జేజూచి సద్భక్తితో
నారాధించెడి దాసకోటి పరిచర్యల్ చేసి విజ్ఞాన సు

తా॥రుణ్యంబు గ్రహించి మోక్షపద మాకాంక్షించి భావించి సం
సారాంబోధి తరింపఁజేతు వినతుల్ శంభో దయాంభోనిధీ!

కవి విశ్వబ్రహ్మకులజుఁడు. శేషయ వీరభద్రాంబల పుత్రుఁడు.

శా. విశ్వబ్రహ్మకులుండ శేషయసుసాధ్వీ వీరభద్రాంబ పు
త్రైశ్వర్యాకృతి రామసత్కవిని లింగారాధనార్థంబుగన్
విశ్వంబందు రచించి తీ శతకమున్ వేదాంతమార్గంబునన్
శశ్వత్ పార్శ్వులు సంతసింప శివ శ్రీశంభో దయాంభోనిధీ!

శా. అంభోరాశి జలంబు దోయిగొని యర్ఘ్యంబెత్తి సంభోధిలో
శుంభల్లీల నొసంగు భంగి శివసంస్తోత్రంబు గావింతు నీ
యంభోజాత భవాండ తాండవ కృతాద్యాధార నిన్నాత్మ నే
సంభావించుట హస్తిసన్మశకవత్ శంభో దయాంబోనిధీ!

ఈ శతకమే కాక లింగమూర్తిపాట, భ్రమరాంబా దండకము అను రెండు కృతు లీతఁడు రచించినాడు.

శ్రీగురుచరణంబు లింగమూర్తి - నాదు - చిత్తమంపున నిల్పు లింగమూర్తి

అని మకుటము, ఇది గేయరచన. 110 పంక్తులు గలవు. భ్రమరాంబాదండకము పౌరాణికశైలి గల దండకము. ఈ గ్రంథము లన్నియు శ్రీ పరిమి వీరాచార్యులవారి వలన క్రీ.శ. 1884 లో శైవసిద్ధాంతముద్రాక్షరశాలలో ముద్రిత ములై నవి.

## నిష్ఫలకామకవి

( క్రీ.శ. 1880 ప్రాంతము )

ఈతఁడు రామశతకము - కందపద్యములతో రచించెను.

ఇది నిష్ఫల కామ సుధీ గదితం బిందలి పదార్థ గత దోషములన్
మదమట్ట దిద్దుఁడని సమ్మదమునఁ గోరెదను గవుల మది నిడి రామా.

ఇందు 105 పద్యము లున్నవి.

## కస్తూరి శివరాజయ్య

( క్రీ.శ. 1886 ప్రాంతము )

ఈతఁడు ఉమామహేశ్వరశతకమును రచియించెను. గ్రంథకర్త ముద్రణకాలమునాటివాఁడనుటకు ముఖపత్రిమునిం దిచ్చుచున్నాను.

"హైదరాబాద్ యిలాకా జగిత్తాల కస్తూరిశివరాజయ్యగారిచే రచియింపఁబడినది. సదరు గ్రంథకర్తచేఁ బరిష్కరింపఁబడి సికింద్రాబాదు కంభంపాటి రంగనాయకులు, ముత్యం శరభయ్యగార్లచే శారదానిలయము ద్రాక్షరశాలయందు ముద్రింపించి ప్రచురింపఁబడియె. చెన్నపురి 1886.

"ఉమామహేశ్వరా" అను మకుటము. 108 పద్యములు. చంపకోత్పలములు. మచ్చనకు పద్యములు —

శ్రీకర భక్తమానసవశీకర రాప్యనగేంద్రవాస చా
మీకర శైలచాపపరమేశ్వరపూర్ణకృపాసముద్రశు
భ్రాకర కోమలాంగ శశిభాస్కరవహ్నివిశాలనేత్ర ర
త్నాకర రాణ్ణిషంగజగదాకర శ్రీయదుమామహేశ్వరా!

ముదమున వాసుదేవగురుమూర్తిపదాబ్జము లెల్ల ప్రొద్దు నా
హృదయసరోజపీఠమున నుంచియు.....

## భక్తికలుంగు మాత్రమున 18 వ పద్యము.

కుంభిని పద్మశాల వరకోనయ నెయ్యపు ధర్మపత్ని గం
గాంబ కుమారులిద్దరము కార్యధురంధరు లింగయార్యనే
రంబవిహీనుతన్ మృగమదాన్వయజాతుఁడ రాజయాఖ్యుఁడన్
అంబరకేశ నిన్ను గొనియాడితి శ్రీయదుమామహేశ్వరా.

అక్షయపద్యవర్గ మమలాత్మక మేకముఖాఖ్యముఖ్యరు
ద్రాక్షులు తద్రిహస్యవిదితార్థము సూత్రము మేరుదివ్యపం
చాక్షరి నస్మదీయకృతహార ముదారతఁ దాల్చి సత్కటా
క్షేక్షణ మమ్మ బోధివు భువనేశ్వర శ్రీయదుమామహేశ్వరా.

సరసకవీంద్రిలార ఘనసజ్జనులార కవీంద్రులార మ
ద్విరచితమైన పద్యవితతిన్ బహుదప్పులు గల్గినేని సా
దరమున దిద్దరయ్య పరిమదంబున హస్తయుగంబు మోడ్చి మీ
చరణసరోరుహంబు లనిశంబు దలంచి నుతించి మ్రొక్కెదన్

# శ్రీపతి పండితారాధ్యుల శరభసాళ్వం అయ్యవారు

( క్రీ.శ. 1886 - 1924 )

వీరు పూర్ణమల్లికార్జునయ్యవారి శిష్యులు. శ్రీపతి పండితారాధ్యుల లింగమూర్తి అయ్యవారికిని శ్యామలాంబ

కును పుత్రులు. కౌశికగోత్రులు. ఉభయభాషాకవులగు వీరు తెలుఁగున, మాతృరిరంసోపాఖ్యానము అను ప్రబంధమును అగస్త్యేశ్వరశతకమును క్రీ.శ. 1923 లో రచించిరి. ఈ శతక శైలినిఁ జూపుటకు రెండుపద్యము లుదాహరించుచున్నాను. ఈ యగస్త్యేశ్వరుఁడు ఈమని గ్రామమున నెలసినమూర్తియే!

మ॥ ఘనుఁడై శంకరపార్వతీనిలయముల్ గట్టించి, బంగారుచే
ననువౌ శృంగము లెత్తి కీర్తిగని నిత్యం బాప్తులన్ బంధులన్
తనియంజేయు సుసాహితీకవనతత్త్వజ్ఞానపారీణు మ
జ్జనకుం గొల్చెద లింగమూర్తి నెదలో సాంబా యగస్త్యేశ్వరా!

మ॥ కరులం గోరితినా విశేషధనముల్ గాంక్షించి తెమ్మంటినా
హరులన్ వేడితినా పురంబులను నాకై గూర్పవే మంటినా
వరసౌధంబుల నీయమంటిన మది న్యాయంగ లేనంటి నీ
చరణాబ్జంబుల భక్తి నాకొసఁగుమో శర్వా! యగస్త్యేశ్వరా!

## అన్నావధూత స్వామి

(క్రీ.శ. 1886 ప్రాంతము)

ఈతఁడు హైదరాబాదుప్రాంత వాస్తవ్యుఁడు. ఈతని వేములవాడరాజేశ్వరశతకమును గూర్చిన వివరము లిచ్చుచున్నాఁడను. ముఖపత్రమున నిట్లున్నది.

"శ్రీమత్ బృహద్వసిష్ఠసంప్రదాయకులైన శ్రీమత్పరమభూమానందస్వామి యను అన్నావధూతస్వామివారిచే రచియింపబడిన - వేములవాడరాజేశ్వరుని శతకము - ఇది

సికిందాబాద్ లష్కర్ ఆకులబజారులో నుండెడి ముత్యం శంభయ్యగారు, కంభంపాటి రంగనాయకులుగారు వీరలచే శారదానిలయముద్రాక్షరశాలయందు ముద్రింపించి ప్రచురింపఁబడియె - చన్నపురి 1886 జనవరినెల.

ఇది పదశతకము. వేదాంతవిషయికము. ఉదాహరణకు –

1. శ్రీరాజరాజేశ్వరా పార్వతీ చిత్తబిసరుహ (విషరుహ) భాస్కరా
కారణాచార్యవర్యా! మద్గురవే కఅకంత శ్రీరాజేశ్వరా!

2. వేములవాడవాసా - వేదాంతవేద్య హృత్పద్మభృంగా
స్వామినే నీవాఁడను నన్ను బ్రోవు - సర్వజ్ఞ రాజేశ్వరా!

## పరవస్తు మునినాథకవి

(క్రీ.శ. 1890 ప్రాంతము)

ఈతఁడు సాతానివైష్ణవుఁడు. "లక్ష్మీశతకము" అను కందపద్యశతకము రచియించెను. ఈ శతకము మిక్కిలి ప్రౌఢమైనది. కవి తన్నుఁగూర్చి శతకములో నిట్లు చెప్పుకొన్నాఁడు.

క. భువిశ్రీమచ్ఛేషమతపరనస్తు జియ్యరు శిరోఽగ్రరత్న కృపాపాం
గవిభావితాష్ట ఘంటాకవితాదర్పివిణాధ్యుఁడనుత గంగాలక్ష్మీ!

క. అనుపమ కవితా రచనా ఘన ప్రవీణుండ మదకుకవిమూర్ధన్యవిలుం
ఠన కుశలహస్త పల్లవుఁడను మునినాథాభిధానుఁడను శ్రీలక్ష్మీ!

క. మందార మంజరీ మకరందరుచీ మాధురీధురాభరణవచో
బృందంబులు నీపేరిట కందంబులు చెప్పువాఁడ గైకొను లక్ష్మీ!

క. కందంబులు కవి మధురస కుందంబులు సకల దీన కోకిలచయమా
కందంబులు భక్తజనానందంబులు శతకముగ నొనర్తును లక్ష్మీ!

క. ప్రణవాకారిణి విష్ణు పరిణయిని, ప్రణతప్రజార్తి భంజన నిపుణీ!
ప్రణుతజన మందిరప్రాంగణ విలసత్పారిజాతకద్రుమ లక్ష్మీ!

## ముదిగొండ చినమల్లనారాధ్యులు

(క్రీ.శ. 1890 ప్రాంతము)

వీ రుద్భటారాధ్యవంశోద్భవులు. భారద్వాజసగో త్రులు, తల్లి లింగాంబ. తండ్రి వీరేశలింగము. వీరు సంస్కృ తాంధ్రకవనదక్షులగుటయే గాక నాడీ విజ్ఞాన శాస్త్రమున నత్యంతనైపుణ్యమును సంపాదించినవారు. వీరు వేములవాడ రాజేశ్వరునిపై రాజలింగశతక మను సీసపద్య శతకము జెప్పిరి. అందుండి యొక పద్య ముదాహరించుచున్నాను.

సీ. జనని గర్భమునుండి ధనము తేడెవ్వండు
తర్లిపోయెడివేళ తగిలిరారు
కోటీశ్వరుండైన కూటికోసమె కాని
పూడ్చిపెట్టిన సొమ్ము పుచ్చుకోడు
ఘనధనంబార్జించి కనులఁ జూచుటె కాని
తనమేన నొక్కింత దాల్చఁ డెపుడు
మరుగైన స్థలమందు స్థిరముగా నుంచియు
దానధర్మము లేక దాచి దాచి

గీ. ఆఖరుకు చోరులకునౌనో, అగ్ని కానో
భూపతుల కానొ యొన్నంగ భూమి కానొ

తేనెటీఁగలు గూర్చిన తేనె పగిది
రమ్యవేములవాడ శ్రీరాజలింగ!

వీరు తే 4-9-1906 దీని శివసాయుజ్యము చెందిరి.

## పండితారాధ్యుల వీరేశలింగము

( క్రీ.శ. 1890 ప్రాంతము )

ఈతఁడు రెండుశతకములను రచియించెను. భవానీ శతకము ఇది భవానీస్తుతి. కందపద్యాత్మకము. రెండవది రాజరాజేశ్వరీశతకము. ఇది మత్తేభ శార్దూల వృత్తసహితము. మొదటిదానిలో నేఁబదిపద్యములు, రెండవది పూర్తిగను లభించినవి. ఇవి రెండు గాక శనైశ్చరనక్షత్రిమాలయను నిరువదేడు పద్యములు గల కృతిని రచించెను.

### రాజరాజేశ్వరీ శతకమున తొలిపద్యము.

శా. శ్రీమత్పద్మభవాదినిర్జరశిరశ్రేణీకిరీటాగ్రిభా
గామూల్యాఖిల రత్నకాంతి నికరవ్యాకీర్ణపాదద్వయీ
సామోదాద్భుత విరోధి రాజగమనా! శశ్వచ్చిదానందినీ
క్షేమారోగ్యసుఖప్రదాన నిపుణా! శ్రీరాజరాజేశ్వరీ!

### భవానీశతకము

క. శ్రీకరదివ్యపదాబ్జా పాకారి ప్రముఖదేవ పంక్తిస్తుత్యా
లోకేశ వినుత రాజ్ఞీ చేకొనుము మదీయకవిత క్షితిని భవానీ!

క. పలుమరు నీపాదంబులఁ గొలుతును నాకోర్కులిమ్ము గురుతరకరుణా
జలనిధివై వసియింపుము వెలయఁగ నాయెడఁద తమ్మివిరిని భవానీ!

క. ఎన్ని విధంబుల వేడినఁ గన్నడ సేసెదవుగాని కరుణింపవు నీ
కన్న మఱి వేల్పులేయెడ నున్నారా తెల్పు మందు నొకని భవానీ!

## ఇవటూరి సానందాధ్వ్యులవారు

(క్రీ.శ. 1896)

వీరు కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా పమిడిముక్కల వాస్తవ్యులు. మహాప్రసిద్ధమై శైవగురుపదారూఢమైన ఇవటూరివంశమున జన్మించినవారు. సుబ్బమాంబా చినమల్లికార్జున దంపతుల తనయులు. సంస్కృతాంధ్రాంగ్లభాషాకోవిదులు. వీరు నవీనకాలమం దపూర్వమని చెప్పదగిన బ్రహ్మచర్యదీక్ష నవలంబించిన మహనీయులు. వీరి షష్టిపూర్తి మహోత్సవము ఆంధ్రాస్థానకవి, ఆంధ్రవ్యాస, కళాప్రపూర్ణ, కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి అధ్యక్షతను 1956 డిసెంబరునెలలో జరిగినది. వీరు రచించిన రెండు శతకములు శాంకరీ, భ్రమరాంబాచెన్నమల్లేశ్వరశతకములు అద్యతన శతకవాఙ్మయమున ప్రత్యేకవిశిష్టతగలవి. ఒక్కొక్కశతకము నుండి రెండు పద్యము లుదాహరించుచున్నాను.

ఉ. కాంచనచేలుఁడైన సిరికాంతుఁడు శౌరి ఫలంబుఁగోరి నిన్
గాంచ సహస్రపద్మములు గాఢతపం బొనరించె నంచు మే
లెంచి పరాశరాత్మజుఁడు హెచ్చుగ వ్రాసిన వ్రాఁతనైన వీ
క్షించక తద్విరుద్ధముగఁ జెప్పెడువారికి లగ్గె శాంకరీ!

ఉ. వింటిని వేదధర్మముల విజ్ఞత శాస్త్రములందు మర్మముల్
గంటిని నీస్వరూపమును గానగసాధనమైన భక్తియం

దుంటిని చిత్తశుద్ధి చెలువొందగ నొందుచు నెట్టులైన నీ
యింటికిఁ జేర నేఁడు తపియించుచు నుంటిని కావు శాంకరీ!

భ్రమరాంబా చెన్నమల్లేశ్వరశతకము. ఇది ధూర్జటి శ్రీకాళహస్తీశ్వరశతకమును జ్ఞప్తికిఁ దెచ్చును.

మ. సిరిపైఁగోరిక, యాజవంజవముపై చిత్తంబు, హార్మ్యంబుపై
పరమానందము, భూమిపై మురువు, దివ్యారామవిత్తంబుపై
వరసమ్మోదము, కాంతపై మనసు నేభవ్యుండు వర్జించు నీ
పరధామంబును వాఁడె పొందు భ్రమరాంబా చెన్నమల్లేశ్వరా!

మ. తానే లోకము సంస్కరించు ననుచింతన్మాన్ని గర్వోన్నతిం
దానే యన్నిటఁ గర్తనంచు సతమున్ దర్పోన్నతిం బొంగుచున్
నీ నామంబును నీదు కర్తృతను దా నిందించు మూర్ఖుండు ఛీ
భ్రమనై పుట్టక మర్త్యుడయ్యె భ్రమరాంబా చెన్నమల్లేశ్వరా!

## పిన్నమరాజు బలరామకవి

ఈ సత్కవి పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా ఆలమూరు పెద్దకరణము. క్రీ.శ. 1912 నాటికి నీ దిగువ కృతులు రచించిరి. వానిలో శతకకృతులు —

1. శ్రీ కేశవశతకము — ముద్రితము
2. శ్రీరమారమణకృష్ణశతకము — ,,
   శ్రీమదంతర్వేదిలక్ష్మీనృసింహశతకము — ,,
4. శ్రీకమలాదేవ్యంకితశతకము. — అముద్రితము
5. శ్రీరంగనాథశతకము — ,,

6. శ్రీమత్సుబ్రహ్మణ్యశతకము అముద్రితము
7. శ్రీమానసశోధశతకము ,,
8. శ్రీఆపన్నివారణకృష్ణశతకము ముద్రితము
9. వేంకటశైలపతిశతకము అముద్రితము

వీనిలో నొక్క అంతర్వేది లక్ష్మీనృసింహ శతకము లభ్యమైనది. ఇది సీసపద్యశతకము. ధారాళమైన శైలి నున్నది.

సీ. జలజసంభవముఖ్య విలసితస్తుత దివ్యమంగళాకృతి కృపామహితమూర్తి
సకలవిశ్వాకీర్ణ సారసారసహీర శరదిందు శరకీర్తి సారవర్తి
నిశ్చలేంద్రియసక్త నిర్మలాత్మ భటాళి సర్వార్థ సంరక్షు చక్రివర్తి
సజ్జనాహితలోక చటులాంతకోద్వృత్త పూర్ణభీకరమూర్తి పుణ్యకీర్తి
గీ॥ అఖిలజగదేక శరణాగతానువర్తి సర్వకామిత ఘటనైక చక్రివర్తి
వేదసద్వర్ణితాంతర వేదివర్తి శ్రీతవినుతకీర్తి లక్ష్మీనృసింహమూర్తి!

ఈతఁడు యాజ్ఞవల్క్య శాఖీయుడు. భారద్వాజ గోత్రుఁడు. పిన్నమరాజు రాజన రామమాంబల తనయుడు. శైవ పివరించిన తొమ్మిది శతకములు కాక బంధురవృత్త రామాయణాది బహుగ్రంథములను(26)రచించిన కవి. ఈశత కము క్రీ.శ. 1915 లో దర్భా జగన్నాథశాస్త్రిగారిచే సరి చూడఁబడి నర్సాపురం సువర్ణముఖీ ముద్రాక్షరశాలలో ముద్రితమైనది.

# కంతేటి వీరయ్య

ఈతఁడు నూజివీడు పురవాసి. శ్రీ తిరుమణిసెట్టి కోటేశ్వర గురు శిష్యుఁడు. "రాజయోగి" అను మకుట ముతో నూఱు గీత పద్యములు గల వేదాంత విషయిక శత కము రచించెను.

శ్రీకరంబగు విజ్ఞాన సిద్ధి కొఱకు
సద్గురుస్వామి చరణాంబుజములఁ దలఁచి
హరిహర హిరణ్యగర్భుల కాత్మ మెచ్చికొ
రమ్యముగఁ దెల్పెదను వినుఁ రాజయోగి!

గురుపదంబున కర్థంబుఁ గోరి వినుము
ప్రథమవర్ణంబు ప్రకృతిగాఁ బరఁగుచుండు
దానిపై వర్ణ మజ్ఞాన ధ్వంసకారి
రమ్యముగఁ దెల్పెదను వినుఁ రాజయోగి!

విష్ణు పూజించి కొందఱు వేమ్యులైరి
శివుని పూజించి కొందఱు సిద్ధులైరి
అద్వయ బ్రహ్మ మెఱుఁగక యధములైరి
రమ్యముగ.....రాజయోగి!

మేటి తిరుమణిసెట్టి శ్రీ కోటయార్య
కరుణ కంతేటి వీరయ్య కవిత సూరి
జనుల కానందసుధ లొల్కఁగను రచించె
రమ్యముగ..... .....రాజయోగి!

గారీ ముద్రాక్షరశాల 1914.

# నాగపూడి కుప్పస్వామయ్య

(క్రీ.శ. 1863 - 1941)

సుప్రసిద్ధవిమర్శకులును, విద్వాంసులును నగు నాగపూడి కుప్పస్వామయ్యగారు క్రీ.శ. 1887 సంవత్సరమున శ్రీకాళహస్తీశ్వరుని పేర నొక శతకము రచియించి దానిని క్రీ.శ. 1918 లో ప్రకటించిరి. ఆ శతకమునకు పీఠికగా శ్రీకాళహస్తీక్షేత్రవర్ణనమును నిరువదియేడు పుటలలో రచియించిరి. కుప్పస్వామయ్యగారి వచనరచన నిర్దుష్టమై నిరవద్యమై వెలయుచుండును. శ్రీకాళహస్తీశ్వరశతకము నూఱు మత్తేభశార్దూల వృత్తములు గలిగి, ధారాశుద్ధి గలిగి, గ్రంథకర్త సంస్కృతాంధ్రభాషాపాండిత్యము, భక్తిపఱిత వెల్లడి సేయుచున్నది.

కా. నాళీకాసన వారిజోదర మరున్నాథాది గీర్వాణులున్
నీలీల ల్వాగడంగఁ జాలరనఁగా నేరంగ నా కేగతిం
బోలు నీ నిపయి భక్తి నన్నుఁ బురికొల్పుం గావున నిన్ను గొ
రీలోలు న్నుతియింపఁ బూనితి మదిన్ శ్రీకాళహస్తీశ్వరా!

కా. మోక్షద్వారకవాటకుంచికయనం హోమత్తశుండాలహ
ర్యక్షుం బెద్దడి యిర్లగ్రాహ్యు విషయోద్యద్బంధశూకావళీ
పక్షీంద్రం బురుగబ్ధవాతమశుభ పాగ్భారఘోరాటవీ
శిక్షావహ్నియు నీదు నామమె కదా! శ్రీకాళహస్తీశ్వరా!

# నిడుదవోలు సుందరము

( క్రీ.శ. 1864 - 1931 )

ఆంధ్రగంథాలయోద్యమమునకు పితామహులు నిడుదవోలు సుందరము పంతులుగారు. ప్రాచీనాంధ్రవిద్వల్లోకమునకుఁ జిరపరిచితులు. వీరు పార్థివలింగపూజాధురంధరులు. వీరి శతకకృతులు.

1. సత్యవ్రతిశతకము. సతతముసంతసమొసంగుసత్యవ్రతికిఁ అను సమస్యాపూరణము. క్రీ.శ. 1900 లో వాగ్వల్లి పత్రికలోఁ బ్రకటితము.

2. సింహాచలవిహారశతకము. "శ్రీసింహాచలవిహార శ్రిత మందారా!" అనుమకుటము. ఏకపాద్యము.

3. హరహరశంభో శివ శతకము. ఏకప్రాస హరహర శంభో మొదలు — శివా! సంబోధన.

4. సర్వేశ్వరసహస్రము - సర్వేశ్వరా అను మకుటము. ఇందు సార్వతీపరిణయాది కథలు గలవు.

5. విశ్వనాథప్రభూతిశతి.

1. సత్యవ్రతి శతకము. ( ముద్రితము )

క. కృతు లెసగును భూపతికిన్ చతుర వచోరస మెసంగు సరసోన్నతికిన్
నుతు లెసగు భృతజ్ఞాతికి సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్.

శతకాంతమందు :—

క. క్షితిశ్రీమహితానందనృపతి యాజ్ఞం జెప్పితిఁ స్తవమె వాస్తవమో
మతి నూరు గతులఁ దలచిన సతతము సంతస మెసంగు సత్యవ్రతికిఁ

2. సింహాచలవిహారశతకము. (అముద్రితము)

క. శ్రీసతి రొమ్మున కొమ్మున భూసతి మెఱయంగ నాది భూదారమవై
భాసిల్లి తీ నగంబున శ్రీ సింహాచలవిహార శ్రితమందారా!

శతకాంతమందు :—

నీ సదనంబును గని సంతోసంబున పద్యశతకమునుం గూర్చితి నే
నీ సుందర మనువాఁడను శ్రీసింహాచలవిహార శ్రితమందారా!

3. హరహరశంభో శతకము. (అముద్రితము)

క. హరహరశంభో శంకర గిరిజామానసవిహార కిల్బిషహర భా
స్వరదివ్యకాంతిధర నీ చరణంబులె శరణమయ్య సత్యంబు శివా!

క. హరహరశంభో హరియును పరమమునీంద్రులును పరమభాగవతులు నె
వ్వరు కనుగొనలేని మహోత్తర దివ్యాకృతివి నీవు ధర్మేశ శివా!

4. సర్వేశ్వరసహస్రము (అముద్రితము) ఇందు పార్వతీ పరిణయము, హాలాస్యక్షేత్రమహాత్మ్యము మున్నగు కథా వస్తువులు గలవు.

శ్రీలావణ్య రసాత్మసంతతులకున్ శృంగారధామంబ స
త్వాలాపాగ్రిజజన్మభూమి బహుశాస్త్రజ్ఞానసంపన్నభూ
పాలాధిష్ఠితసింహపీఠి బహుశవ్యాపారవిట్పూర్ణద్రమై
హాలాస్యమ్మను క్షేత్రి మొప్పెసగు బాండ్యక్షోణి సర్వేశ్వరా!
తన మైతావికి సొక్కి సోలి ఫణికాంతాలోక మత్యంత ర
క్తిని వెన్నాడగ చందనాగురు లసద్దేహుండునై వచ్చె గు
ప్పున కైలాసమునుండి యోషధిపురంబున్ జేరు మార్గంబు వా
సనల న్నింపుచు పెండ్లిజూడ మలయేశస్వామి! సర్వేశ్వరా!

చతుర్థభాగము సమాప్తము

# శతక కవుల చరిత్రము

## అతిత్వరలో ఐదవ భాగము

## వెలువడుచున్నది

★ సంస్కృత శతకములకు ఆంధ్రానువాదములు రచించిన కవులు.

★ సంస్కృతమున శతకములు రచించిన తెలుగుకవులు.

★ శ్రీ ఆదిభట్ల నారాయణదాసు
శ్రీ తిరుపతి వేంకటేశ్వర కవులు
శ్రీ వేంకటరామకృష్ణ కవులు
శ్రీ భోగరాజు నారాయణమూర్తి
శ్రీ దువ్వూరి రామిరెడ్డి
శ్రీ రెంటాల వేంకటసుబ్బారావు
శ్రీ కూచి నరసింహము
శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము
శ్రీ దాసు శ్రీరాములు
శ్రీ ఆదిభూడి సోమనాథరావు
శ్రీ పురాణం సూర్యనారాయణతీర్థులు

మొదలగు అనేక శతక కవుల దివ్యచరిత్రలతో -
పద్యరత్నములతో వెలువడుచున్నది.

ప్రకాశకులు:- **కమలకుటీర్** (ప్రెస్ & పబ్లికేషన్స్)
నరసాపురము (పశ్చిమ గోదావరి)

# అకారాద్యనుక్రమణిక

ఇందు

శతక కవుల నామములు అకారాదిగ నున్నవి.
వారు రచించిన శతకముల పేరులు వారి నామముల
కెదురుగా ముద్రింపఁబడినవి.

★

ఈ గ్రంథములో వివరించిన శతక కవుల నామముల చివర
యీ గ్రంథములోవారి చరిత్రముగల పుట సంఖ్య కూడ
చేర్చబడినది.

★

ప్రతి శతకము యొక్క పేరు మాత్రమే యిందు ముద్రించ
బడినది. పాఠకులు ప్రతి శతకము పేరు చివరను
'శతకము' అని చేర్చి చదువుకొనవలెను.
(ఉదా:— రామచంద్ర, శివ, = రామచంద్రశతకము,
శివశతకము.)

★

ఇంతవరకును తెలిసిన మొత్తము శతకముల సంఖ్య
రమారమి - 1200.
మొత్తము శతక కవుల సంఖ్య రమారమి — 900.

★

సంపాదకులు

శ్రీ నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ.,
శ్రీ వంగూరి నరసింహారావు.

# అకారాద్యనుక్రమణిక

అ

| కవిపేరు | శతకము |
|---|---|
| అచ్చయ్య కట్టా | చౌడీశ్వరీ |
| అచ్యుతరామశాస్త్రి మల్లాది | విశ్వేశ్వర |
| అచ్యుతశర్మ హరి 860 | గోపబాలకా |
| అన్నపూర్ణయ్య పులవర్తి | నభోమణి |
| అన్నమయ్య యథావాక్కుల 65, 724 | సర్వేశ్వర |
| అన్నయ్యశాస్త్రి ప | మల్లేశ్వర |
| అప్పన్న ఆర్యసోమయాజులు | రామచంద్ర |
| అప్పకవి కాకునూరి 308 | శ్రీనగాధీశ |
| అప్పయ్యకవి గుంటముక్కుల | హర |
| అప్పయ్య జూలూరి 524 | యదువంశభూషణ |
| అప్పయ్యకవి ఆకెళ్ళ | ఆంజనేయ |
| | రామలింగ |
| | జానకీరామ |
| అప్పయకవి వర్ధిపర్తి 807 | రామ |
| | మహాప్రభూ |
| అప్పయకవి వైదర్భి 335 | ఉపమాక వేంకటేశ్వర, |
| | బళిరకటి వేల్పు |
| అప్పలదాసు జి. | జగన్నాథేశ్వర |
| అప్పలదాసు కంటా | రేచర్లశ్రీరామా |
| అప్పల (నరుసు) నరసింహము ఫక్కి 637 | కుమారీ, కుమార |
| అప్పలాచార్యుడు గొడవర్తి 825 | చాంపేయ |
| అప్పారావు జి. | లోకబాంధవ |
| అప్పారావు సత్యవోలు | కోటిలింగ |

అప్పావుమొదలి మాత్తూరి 529
అనంతదాసు మేడూరి 814
అన్నమరాజు కాసుకోలను 737
అన్నమయ్య తాళ్ళపాక 179, 735
అన్నమాచార్యుడు తాళ్ళపాక 180
అన్నావధూతస్వామి 873
అమరకవి మోదుకూరి
అమ్మణ్ణిఅమ్మాళ్

ఆ

ఆదినారాయణ కొడాలి
ఆదిలక్ష్మమ్మ ముక్కామల
ఆదిశేషశర్మ ఇంకొల్లు
ఆదిశేషకవి గాదె 795
ఆనందరాజు షణ్ముఖం
ఆనందరావు డి.
ఆనన్
ఆళ్వానుకవి 673

ఇ

ఇందుమతీదేవి జి.

ఉ

ఉదయాచలం కా.
ఉపమాక వేంకటేశ్వరుఁడు నిష్ఠల 774

ఎ

ఎల్లయ్య 638
ఎఱ్ఱాప్రెగ్గడ 731

ఏ

ఏకామ్రరామకవి తఱ్ఱూరి

మాతృ
మత్స్యపురాధినాయకా
అమరుకము (తెలుగు)
తిరుపతివేంకటేశ్వర
వేంకటేశ్వర
వేములవాడరాజేశ్వర
గోపబాల
కృష్ణ

నరసమాంబా
సాక్షిలింగ
రామ
వేంకటేశ్వర
కొచ్చెర్లగ్రామ
రామ
హరి
రామతారక
శ్వేతకుభృన్నృకేసరీ

తరుణీ

నరహరి
మల్లికార్జున

బాలగోపాల
నీలకంఠేశ్వర

రాజశేఖర

క


కద్రికవి 672
కనకమ్మ కంచనపల్లి
కనకరాజు బుద్ధరాజు 577
కన్నయ ఎఱగుడి 773
కన్నయ్య కింకరు 640
కన్యాలింగము వెదురువాడ 811
కవిచౌడప్ప 206
కసవరాజు తేళ్ళపూడి 253
కస్తూరిరంగకవి వెచ్చ 704
కామకవి నిష్ఠల 871
కామకవి మండపాక 787
కామయ్య ఏ. ఎమ్. బి.
కామయ్య విశ్వనాథ 815
కామరాజు వాడ్రేపు 450
కామశాస్త్రి కొల్లూరి 801
కామశాస్త్రి జానపాటి
కామేశంపంతులు జె.
కామేశకవి
కామేశ్వరకవి కట్టమూరి 669, 799
కామేశ్వరకవి జయంతి 687
కామేశ్వరకవి పరియాగ 759
కామేశ్వరరావు హరిదేవర
కాశయ్య వీరమల్లు
కాశినాథశాస్త్రి పేరి
జగన్నాయక
రంగ
శివ
కన్నా
పార్థసారథి
కన్యాలింగ
చౌడప్ప
కళావతీ
సాంబనిఘంటువు
రామ
శ్రీరామచంద్రిప్రభూ
శ్రీసూర్యనారాయణ
జానకీరామ
నీలమణిదేవి
ఈమామహేశ్వర
కస్తూరిరంగ (చివరభాగము)
రఘునాయక
మానినీ
జానకీవర, రామ
శ్రీరామప్రిభు
రామప్రిభూ
జానకీవర
భద్రాచలధామ
జనార్దన
సుపుత్రి
దుర్గాసౌందర్య
పార్థసారథి

కాశీరాజు వేంకటి 629
కుప్పస్వామయ్య నాగపూడి 881
కుమారలింగమూర్తి
కుమారస్వామి విడియాల
కూర్మకవి జి.
కూర్మనాథకవి గోగులపాటి 340, 766

కృష్ణకవి కె.
కృష్ణకవి
కృష్ణకవి దిట్టకవి
కృష్ణకవి మంచెళ్ళ 598, 746

కృష్ణదాసు తిరుగిరి
కృష్ణదాసు తాండవ 678
" తిరుక్కడయూరి 482
" మేడుకొండూరి 704
" మేడూరి 815
కృష్ణమనాయుఁడు మిక్కిలినేని
కృష్ణమరాజు వడ్డాది 813
కృష్ణమూర్తిశాస్త్రి శ్రీపాద
" శిష్టు 764
కృష్ణయ్య చెరుకుపల్లి
" ఆదూరి 688
" వెలగపూఁడి 362
కృష్ణయాయ్యుఁడు శౌనక 687
కృష్ణరాజు ఎస్.
కృష్ణశాస్త్రి
" బి.

కేశవ
కాళహస్తీశ్వర
నరసింహ
వీరశైవ
వరలక్ష్మీనరసింహ
సింహాద్రినారసింహ
సుందరీమణి
కాంతాలలామ
నారాయణ
వేణుగోపాల
వేంకటనగాధిప,
పూరుషముఖ్య, రంగ,
రఘుపుంగవ, కృష్ణ
క్షురాక్షరవిలక్షణ
శ్రీరంగరంగేశ్వర
కృష్ణ
శ్రీహరి
రాఘవ
రాఘవేంద్ర
లసద్గుణా
చాణుక్య
వాయుపుత్ర
సిద్ధిజనార్దన
నారాయణ
చతుర్విధకంద
రాజరాజేశ్వరీ
మురదానవాంతక
వీరభద్ర
చంద్రగిరిపాల

| | | | |
|---|---|---|---|
| కృష్ణశాస్త్రిలు | మఱుకుమల్లి | 868 | వీరభద్ర |
| కృష్ణస్వామినాయుఁడు | ఎన్. | | దశరథరామ |
| కృష్ణారావు | వి. వి. | | హనుమంతుని |
| కేశవదాసు | | 866 | వేంకటేశ్వర |
| ,, | టి. | | పార్థసారథి |
| | | | సప్తగిరీశ్వరుని |
| కొండన్న | కొండెపూడి | | గోవింద |
| కొండయ్య | తటవర్తి | 668 | రామ, మల్లేశ్వర |
| ,, | బొడ్డపాటి | 250 | తిరుకాళహస్తిలింగ |
| కొండరాజామాత్య | వరాహగిరి | | జగన్నాయక |
| కొండలరాయుఁడు | యం. | | రామ, యతిరాజ, కృష్ణ |
| | రాయవరపు | | సీతాదేవి |
| ,, | | | దత్తయోగీంద్ర |
| కొండయ | వేగినాటి | 743 | జగన్నాయక |
| కొండార్జు | వరహగిరి | 471 | శివ |
| కోటయ | కొండవీటి | 776 | కంచివరదరాజ |
| ,, | గానుగపాటి | 805 | రామ |
| కోటంరాజు | కూరపాటి | | ఎల్లమందకోటీశ్వర |
| కోటిరెడ్డి | మద్దికర | | శివ |
| కోటీశ్వరశర్మ | పసిడిపాటి | | హనుమచ్ఛతకము |
| ,, | పిశుపాటి | | చంద్రమౌళీశ్వర |
| కోటీశ్వరదీక్షితుడు | | 609 | విఠలేశ్వర |
| కోదండపాణి | బి. | | రామ |
| కోదండయ్య | కొండపూడి | | ఆనందరామేశ్వర |
| కోదండరామకవి | పిళ్ళారిసెట్టి | 643 | రంగనాయక |
| ,, | కొటికలపూడి | 780 | జానకీవల్లభ, భారతీ శ్రీసతీ, మాధవ, రామప్రభు, మారుతి, రాజవతంస, దేవచూడామణి, వేణుగోపాల |

కోదండరామకవి యాముననచర్ల 803
కోదండరామదాసు పి.
కోనమరాజకవి వద్దిపర్తి 806

గంగాధరకవి 416, 737
గంగాధరపిల్లై కరణం
గంగాధరయోగి
గంగాధరుడు వేములు
,, 853
గరుడాచలం పి.
గురునాథము వెండిగంటము 556
గురురాజకవి 666
గురువాఖ్యకవి కొమ్ములపాటి
గురుస్వామయ్య టి
గురుస్వామి మద్దాల
గోపన్న కంచర్ల * 279
గోపాలకృష్ణయ్య త్రిపురనేని
,, గుంటుపల్లి

ఘటికాద్రికవి 610

చందర్తిమౌళి
చంద్రమౌళిశాస్త్రి ములుగు

చెంగల్వరాయ
రంగనాథాయ
రంగనాయక
జానకీరామ

చెన్నమల్లేశ్వర
గురుపాద
గంగాధర
అంబికేశ
కీరవాణి, శ్రీరమణీమనోహర
జగన్నాథస్వామి
సరస్వతీ
భర్తృహరి (తెలుగు)
సీతాకాంత
బాలగోపాల
నరసింహ
దాశరథీ
రామ, మానసబోధ
శివరామ, మరకతలింగ

శనైశ్వర

తత్త్వగీత
మీనాక్షీ


---

* కంచెర్ల గోపన్న - రంగశాయి, జానకీపతి, మహీజాధిపా, భావనారాయణ, రామతారక, ఆర్తరక్షామణీ, మానసభోధ మొదలగు శతకములుకూడ రచించినట్లు అనుమానింప వీలగుచున్నది.

చంద్రియ్య డేవరపల్లి దశరథకుమార
చలపతిశర్మ గార్లదిన్న జానకీపతి
చలమయ్య యస్. సింహగిరినాదర్
చిక్కరాజావధూత అంతరంగ
చిదంబరరామకవి పా. వీరభద్రచౌడేశ్వర
చిదంబరశాస్త్రి పిఠుపాటి దత్తాత్రేయ
రాజరాజేశ్వరీ
చినకోటయ్య వల్ల అనుభవ
చినమల్లనారాధ్యులు ముదిగొండ 875 రాజలింగ
చినయజ్ఞనారాయణశర్మ భమిడిపాటి పార్థసారథి
చినసుబ్రహ్మణ్యశాస్త్రి యన్. కృష్ణ
చినహనుమయ్య మునగపాటి హనుమచ్ఛతకము
చిన్నఅరుణాచలం పుంగడ్డ వనదుర్గ
చిన్నన్న తాళ్ళపాక 168 వేంకటేశ్వర
చెంగయకవి పూండ్ల 801 కోదండరామ
చెంగయ్యనాయుడు గండ్లూరి కోదండరామ
చెంగల్వరాయుఁడు మంగుంది మదనగోపాల
చెంగల్వరాయకవి నె. 865 సాంబశివ
,, విజయనగరపు 621 మదనగోపాల
చెన్నకృష్ణదాసు కంచెర్ల తాత్పర్యబోధ
చెన్నమల్లయచారి యన్. మార్తాండ
చెల్లయమ్మ చెలికాని 697 పార్థసారథి
జానకీపద్యములు

## జ

జగన్నాథకవి నండివాడ నందనందన, కపోతలింగ
జగన్నాథ కృష్ణానంద కవులు భక్తపాలన
జగన్నాథాచార్యులు పెట్ల 863 రుద్రకోటీశ
జగ్గకవి కూచిమంచి 764 భక్తమందార

జగ్గకవి సన్నిధిరాజు 700 రాజలింగ
జమలపురి యా. అచల
జన్నయకవి వెన్నెలకంటి 91 దేవకీనందన
జానకిరామశాస్త్రి ముప్పాళ్ల వేదాద్రినృసింహ, హనుమచ్ఛతకములు
జోగయ క్రొత్తపేటి 789 త్రిస్తుబకరామ

ట

టి. బి. సొసైటీ వేణుగోపాల, మల్లికార్జున

త

తమ్మన్న కె. లింగ
తమ్మన్నశాస్త్రి దేవులపల్లి 833 సకలేశ్వర, సత్యనారాయణ
తమ్మయ్యసెట్టి బి. కుమార
తాతయ్య వడ్డె కోనాలసోమలింగేశ్వర
తాయన్న కర్నూలు శ్రీగిరీశ
తిమ్మకవి కూచిమంచి 311, 764 చిరవిభవ, పార్వతీవల్లభ, కుక్కుటేశ్వర
తిరుమలప్ప పాణెం లక్ష్మీకంద
తిమ్మన్న కె. రంగ
తిమ్మనార్యుఁడు తాళ్ళపాక 186 నీతిసీసపద్య
తిమ్మకవి పుష్పగిరి 400 భర్తృహరినీతి
తిమ్మరాజకవి వడ్డాది 827 దాక్షారామభీమేశ్వర
తిరుపతివేంకటేశ్వర కవులు కామేశ్వరీ
తిరుమలాచారి దూపాటి 602 ముకుంద, రావిపాటిరామ
తిరుమలాచార్యుఁడు శాంతలూరి 826 రామానుజార్యాగ్రణీ
తిరువేంగళప్ప 177 అమరు
త్రిపురాంతకాచారి పోతులూరివీరబ్రహ్మ
త్రిపురాంతకుఁడు అయ్యలరాజు 141 రఘువీర

త్రిపురాంతకుఁడు రావిపాటి 83, 733 అంబికా
త్రిపురాంతకోదాహరణము
చంద్రతారావళి
తేరపకవి కర్ణాట 768 దశరథరామచంద్ర

ద

దశరథరామకవి 859 సీతాపతీ
దక్షిణామూర్తి నాదెండ్ల ముక్తిచింతామణి
" పొత్తూరి రామ
" సి. రాఘవేశ్వర
దక్షిణామూర్తిశాస్త్రి చింతలపాటి దీనమందార
దావీదు మల్లెల సుహిత
దాశరథి మక్కువ జగన్నాథసీస
దీక్షితకవి జి. భోగేశ్వర

ధూర్జటి 157 కాళహస్తీశ్వర

న

నమశ్శివయ్య తునికట్ల రామచంద్ర
నరసకవి డబ్బీరు 713 కలువాయి
" వంగూరి 516 పరిసన్నరాఘవ
నరసయోగి తువ్వపల్లె తువ్వపల్లెనరసయోగి
నరసయ్య టి. అలంకార
నరసింగకవి వెల్లాల 795 వేంకటాచలరమణా
నరసింగామాత్యుఁడు కె. నరసింహ
నరసింహము కూచి శ్రీరామచంద్రపరిభూ
నరసింహం సరికొండల వేంకటేశ్వర
నరసింహకవి మంత్రిల ద్వారకావేంకటేశ్వర
" కొండముది వత్సలనీతి

నరసింహకవి యస్.
నరసింహదాసు కందిమంత్రి
" బి.
నరసింహము గరిమెళ్ళ
నరసింహమూర్తి భాగవతుల
నరసింహరాయుఁడు కోసూటి
నరసింహశాస్త్రి వేమూరి
నరసింహశాస్త్రులు పాలపూడి
నరసింహాచారి యం. యల్.
నరసింహాచార్యులు జి. వి.
" సేనాధిపత్యం
నరసింహారావునాయుడు పి. వి.
నరసింహారావు ముత్తరాజు
నరసింహుఁడు
నరసింహులు సెట్టి
నరహరిరాజామణిశెట్టి కర్నూలు 843

నాగభూషణ లింగమనేని
నాగభూషణదాసు కె. ఎన్.
నాగభూషణదేవర యమ్.
నాగభూషణము ప్ర.
" పుట్రేవు
" పి.
నాగదాసు సందడి 682
నాగరాజు చెన్నాప్రగడ 429
నాగశాస్త్రి బృహత్తటాకము 767
నాగేంద్రికవి 836
నాయనప్ప కానుకొలను 641

రామచంద్ర
ఆత్మ
మానసబోధశంభు
భద్రగిరి శ్రీగిరి
కళ్యాణరామ
వేంకటరమణ
దత్తాత్రేయ
ఆపదుద్ధారక
కవిలింగన్న
చిరుతజూజీరావే
జానకీపతి
అచలగురుగీత
మళయాద్రినరసింహ
కృష్ణ
సుమతి
అనుభవరసిక,
గోపాలకృష్ణమూర్తి
మానసబోధ
రాఘవ
నాగేశ్వర
లక్ష్మీనరసింహ
దాసపోషక
గానలోల
శ్రీపతి, శ్రీలక్ష్మీనారాయణ
గణసౌజన్యాఖ్యాన
బాలసుబ్బరాయ
రమాధీశ్వర
చింతగుంటపాలెపురామ

| | |
|---|---|
| నాగలింగదాసు కె. | భక్తావన |
| నాగానందస్వామి ఎన్. | నాగానందచిద్విలాస |
| నారసింహదాసు చిత్తూరు | ప్రసన్నాంజనేయ |
| | మనసానంద |
| నార్లపేరయ్య గా. | వేంకటాచలరమణ |
| నారాయణ చిలకమర్తి | వేణుగోపాలబాల |
| నారాయణకవి అయ్యలరాజు 276 | ఆంజనేయ |
| ,, కైవరపు 685 | అమరనారాయణ |
| ,, వేదుల | నిగోష్ప్యదశరథతనయ, రామ |
| ,, తాళ్ళూరి | జగద్గురు |
| నారాయణదాసు ఆదిభట్ల | సీతారామ, మృత్యుంజయ, సత్యవ్రిత, సూర్యనారాయణ, (తెలుగు) కాశీ, రామచంద్రి, (సంస్కృతము) వేల్పువంద (అచ్చతెనుగు) |
| ,, వి. | శివ, ముకుంద |
| ,, ఎ. | సూర్యనారాయణ |
| నారాయణపిళ్ళై | రామచంద్రి |
| నారాయణమూర్తి సి. | సాంబ |
| ,, తరిగొప్పుల | దశరథరామ |
| ,, భోగరాజు | పార్థివలింగ, శివ |
| ,, ఎస్. | రామలింగేశ్వర |
| నారాయణయ్య పి. | చెన్నకేశవ |
| నారాయణరాజకవి ఎన్. | జగన్నాథయోగి |
| నారాయణరాజు యస్. | లోకనాథ |
| నారాయణశాస్త్రి చర్ల | మహిష |
| ,, ద్వివేది | మురారి |
| నారాయణాచార్యులు చిలకపట్టి 612 | వేణుగోపబాల |

| | |
|---|---|
| నారాయణయ్య 641 | నారాయణ |
| నిత్యానందయోగి | దత్తాత్రేయ |
| నిమ్మయ్య కిలారి | కామేశ్వరీ |
| నృసింహకవి 473 | కృష్ణ |
| నృసింహాచార్యస్వామి ముదుంబ 793 | రంగేశ |
| నృసింహాచారి వంగిపురము 631 | ఆంజనేయ |
| నృసింహదాసు పరశురామ 680 | భద్రాద్రిరామ |

ప

| | |
|---|---|
| పంచలార్యకవి | కృష్ణ |
| పట్టాభిరామయ్య కోవూరి | రామ |
| పట్టాభిరామకవి 255 | వజ్రిపంజర, మరున్నందన, గువ్వలచెన్న |
| పండితారాధ్యులు 1, 719 | శివతత్త్వసారము |
| పండితస్వామి శ్రీపతిపండితారాధ్యుల 808 | రాజలింగ, బసవ, మల్లికార్జున |
| పద్మనాభకవి దెందులూరి 817 | అల్లమప్రభూ |
| పంతయమంత్రి వక్కలంక 674 | దశరథరామచంద్ర |
| పరమయోగి అప్పల | అప్పలయోగి |
| పరమానందతీర్థులు (యతి) 224 | పరమానంద, దత్తాత్రేయ, సంపఁగిమన్న |
| పరాంకుశయ్య వైద్యము | గోవింద |
| పల్లమురాజు శృ. | విజయగోపాల |
| పానకాలరాయుఁడు తాడేపల్లి 458 | చిత్తబోధ, పార్థసారథి, రామ, మానసబోధ, తాడిమళ్ళరాజగోపాల, లక్ష్మీదేవి, రుక్మిణీపతి, దేవకీనందన, నృసింహస్వామి |

పాపయ్యకవి పచ్చమెట్ట 826
పాపరాజు బొగ్గవరపు
పాపారావు ఏ.
పార్థసారథి అయ్యనకోట 827
,, జె. జి.
పార్థసారథినాయుడు ఎం.
పార్వతిశర్మ పల్లి
పార్వతీశకవి మండపాక 651

,, పల్లి 614
పార్వతీశ్వరం మండపాక
పురుషోత్తము చౌదరి 779
పురుషోత్తమకవి కాసుల 487

,, నాదెండ్ల

పురుషోత్తమశర్మ తి.
,, తురగా
పుల్లయశెట్టి మామిళ్ళ
పుల్లకవి ద్విభాష్యం
పులియప్పరేడు ముగ్గిశెట్టి 659
పుండరీకోత్తుడు అల్లూరి 800
పూర్ణమల్లికార్జునయ్యగారు తాడికొండ
పూర్ణయాచారి ఎ.
పూర్ణయ్య చావలి
పెంటయ్య చెండూ
పెదతిరుమలయ్య తాళ్ళపాక 741

మగటపల్లికామ
వెంకటేశ
పంచముఖలింగ
కుమార
కోటేశ్వర
సీస
రామరాఘవ
గోపాలకృష్ణ, సీతారామ
ద్వ్యర్థి, హరిహరేశ్వర
రామరాఘవ
జగదర్చిక
సత్క్రైస్తవ
ఆంధ్రనాయక, హంసలదీవి
గోపాల, మానసబోధ,
భక్తకల్పద్రుమ
పూర్వకర్మ, ముక్తకాంతా
మణి, మనోహరసోమేశ్వర
జీవ
కేశవ, రామాయణ
కోదండరామ
నీతిగీత
మల్లెలరామలింగ
శ్రీపురుషోత్తమదేశికోత్తమా
సిద్ధేశ్వర, అగస్త్యలింగ
విశ్వకర్మ
నూతనశ్రీరామ
పెంట
వేంకటాద్రీశ్వర,
సీతిసీసపద్య

పెదమల్లమరాజు శ్రీరాజాత్యాడపూసపాటి దుర్గ
పెదవేంకటదాసు భావనర్షి ఖడ్గసీస
పెద్దన చిత్రకవి 742 మరున్నందన
పెద్దన్న దేవాదుల 699 ఉమామహేశ్వర
పెద్దయ్య ఎస్. లింగ
పెరుమాళ్ళయ్య దేవరాజు ముద్దుకృష్ణయ్య
పేరన్నశాస్త్రి మూలా రామపర్శిభు
పేరయకవి భల్లా 760 భద్రిగిరివాస
పేరకవి తిమ్మరాజు 663 శ్రీరఘురామ, ఆత్మారామ,
పేరయ బొడ్డపాటి 248 సూర్య, ఉమాపర్శిసంగ
(అను మల్లికార్జునలింగ)

పొంపయోగీందర్శి గురురామ
పోతన్న బి. గురుమూర్తి
పోతనామాత్యుడు బమ్మెర 114 నారాయణ
పోతయ్య పెర్శిగ్గడపల్లి 738 గోదావరీ

బ

బద్దెన 44 నీతిసారముక్తావళి
బలరామకవి పిన్నమరాజు 878 వేంకటశైలపతీ, ఆపన్నివా
రణ, మానసబోధ, సుబర్శి
హ్మణ్య, రంగనాథ, కేశవ,
కమలాదేవ్యంకిత, అంతర్వే
దిలక్ష్మీనృసింహ, రమారమ
ణకృష్ణ, కాంతా
బలరామపంతులు రాయచూరు కేవలాత్మ
బసవనాయుడు రామాష్టసమిధక
బసవన్న 816 ఫలప్రదాయినీ
బసవయ్యశాస్త్రి ముదిగొండ ముక్తీశ్వర
బసవయలింగకవి భృంగిరిటి 693 వీరభద్ర

బసవలింగేశ్వరశర్మ
బ్రిహ్మన్నకవి పంతుల 786
బ్రహ్మయ్య నాళం
బాపన్న మేకా 604

బాపనమ్మ బండి 555
బాపిరాజు తాడికడప
బాలకవి
" కొట్రి 757
బాలకృష్ణకవి 574
బాలకృష్ణదాసు బి.
బాలగురునాధయ్య జె.
బాలబ్రిహ్మాచారి పి.
బాలసరస్వతి ఎలకూచి 265

బాలసుబ్బయ్య కృష్టిపాటి
బుచ్చికవి మల్లంపల్లి 813
బుచ్చికామకవి మగటపల్లి

బుచ్చిరాజు పామర్తి

" గోళ్ళ
బుచ్చివేంకటరాయుఁడు అడిదము 575
బుచ్చిరాధావధూతస్వామి
బుచ్చిరామయ్య కొర్లానపురి 671
బుచ్చిసుందరరామశాస్త్రి మాధవపెద్ది

వీరభద్ర
ధనంజయమహారాజు
ఈశ్వర
ఆచంటగోపేశ్వర,
ఆచంటమదనగోపాల
మీనాక్షి
కమలానాధ, మానసబోధ
కారణశంకర
ఇల్లమనాయకేంద్ర
వరదరాజ
పార్వతీ
సుమతి
కలుషవిదూర
భర్తృహరి సుభాషితరత్న
వళి (తెలుగు)
హనుమత్ప్రిభావ
సుందరేశ్వరా
పల్లికార్జునలింగ
వేంకటాచలరమణ
జనార్ధన, నరపశువు,
దీనావన
పాపరాజయోగి
శంకర
అభినవవేంకటేశ్వర
నృసింహ
మృత్యుంజయస్తవము

## భ


భక్తవత్సలంనాయుడు గుట్టుంకొండ 627
భగవత్కవి సత్యవోలు 706

భగవంతరావు బేతపూడి
భగవచ్ఛాస్త్రి భుజబెళ్ళ 794
భాస్కరకవి పోకూరి
భాస్కరకవి శ్రీపతి 431
భద్రాద్రిరామశాస్త్రి కొంతి

భరద్వాజ దేవగుప్తపు

భవానీసింగు డి.
భాగవతయ్య
భావసింగు చి.
భీమశంకరకవి వడ్డాది
భుజంగరావు మంత్రిప్రెగడ

భూపతిదేవు
భోగరాజు
భోజరాజు కె.


## మ


మంగపతిరావు సక్కి
మంగయ్య వద్దిపర్తి

,, పి.
మల్లనయోగి 442
మల్లన పావులూరి 447


సుబుద్ధి (నూరు శతకములు రచించెనట)
నారాయణ
తిరుమలశ్రీ వేంకటేశ
భూర్జటి
చిత్త
శివరామ (రెండర్థములుగలది)
సూర్యనారాయణ
సకలేశ్వర
సంగమేశ్వర
నవీనకృష్ణ
శ్రీధర
భక్తరక్షణ
మార్కండేయ, సర్వమంగళా, దీనరక్షామణీ
ప్రాణిలింగ
రామపాదాశ్రిత
ముద్దుకృష్ణ

రామలింగేశ్వర
సాంబమూర్తి
చంద్రశేఖర, కుమార
తారకరామ
మల్లనయోగి
భద్రాద్రిరామ

| | | |
|---|---|---|
| మల్లనారాధ్యులు తాడికొండ 778 | | వీరాధిపగుండభూప, విభవదిలీపా |
| మల్లనార్యుఁడు ముమ్మడి 744 | | కృష్ణసచివునిమల్లా, ముక్తికాంతాప్రియ |
| మల్లయ్య ఏ. | | శంకర |
| మల్లికార్జునకవి | | సోమేశ్వర |
| మల్లికార్జునుఁడు | | మల్లికార్జున |
| మల్లికార్జునపండితారాధ్యులు మల్లంపల్లి 777 | | అగస్త్యేశ్వర, శ్యామలాంబా |
| మల్లికార్జునకవి మిక్కిలి 606 | | రాఘవ |
| మాణిక్యాంబ గ్రంథి | | గురుమూళి |
| మాధవకవి నతగాని 860 | | రామదైవాగ్నిశీ |
| మాధవశాస్త్రి మతుకుమల్లి | | మల్లికాచలరమణ |
| మారవికవి 231 | | భాస్కర |
| మునినాథకవి పరవస్తు 874 | | లక్ష్మీ |
| మునిస్వామి మీసరగండ 694 | | శ్రీరఘురామ |
| మునియోగి | | మునియోగి |
| మురుగేశంపిళ్ళ టి. ఎస్. | | త్రిశిరగిరీశ |
| మృత్యుంజయనిశ్శంకబహదుర్ | | మానసబోధశంభు |
| మృత్యుంజయవర్మ కె. | | హరి |
| **య** | | |
| యజ్ఞనారాయణ జి. | | జానకీపతి |
| యజ్ఞనారాయణశాస్త్రి గబ్బిట | | వేంకటేశ్వర |
| యోగానందకవి చిల్లరిగె | | బాల, బాలనీతి ద్విపద |
| యోగానందుఁడు ఉన్నవ 476 | | రాజగోపాల |
| **ర** | | |
| రంగదాసు | | కర్ణామృత |
| రంగనాథుఁడు చక్రిపాణి 729 | | గిరిజాధినాయక, చంద్రాభరణా |

రంగనాయకులయ్య ఎన్.
రంగనాయకులు
" కె.
రంగయ 660
రంగయ్య యం.
రంగయ్యదాసు కే.
రంగరాయకవి క.
రంగరాయకవి వడ్డాది
రంగశాయికవి అల్లంరాజు 856
రంగాచార్యులు విక్కిరాల 818
రఘుపతిరావు చావలి
రత్నమాంబ 645
రమణకవి గుంటుపల్లి
రమణప్ప(కవి) పత్రి 395
రాఘవకవి పొత్తూరి
రాఘవరావు సి.
రాచవేటికవి 443
రాజాజనార్దనరంగారావు 823
రాజేంద్రికవి తోట 670
రాధామాధవరావు
రామకవి పోతరాజు
రామకవి కొండ 845
నృసింహ
సుమతి
శ్రీమదుమామహేశ్వర,
వేములవాడరామేశ్వరుని
వసుదేవనందన
బాలకృష్ణ
మాధవ
మానసవైరాగ్య
కృష్ణ
సర్వేశ్వర, గోవింద, లక్ష్మీ,
మాధవ, రఘురామ, గోపా
లస్వామి, మల్లికార్జున, పర
మాత్మహరి, కుక్కుటలింగ
శార్దూల
వాలేశ్వర
వేంకటరమణ
మహాగణపతి
విష్ణుసరోత్తమ,
వేంకటరమణ
దశరథనందన
లక్ష్మీ
గుణికాగుణప్రవర్తన
తారావళి
వేణుగోపాలబాల
పరమరామ, గజేంద్ర
రామ
నృకేసరి, నీలకంఠ
గవిరంగధామ

రామకవి
,, చీదెళ్ళ 562
,, యస్.
రామకృష్ణకవి మందపాటి 635
,, చి.
,, అల్లమరాజు
,, బండరుపల్లి 653
రామకృష్ణమూర్తిశాస్త్రి సి.
రామకృష్ణమూర్తికవి 770
రామకృష్ణయ్య తంగెడ
,, కరవది
రామకోటయ్య వంకాయలపాటి
రామచంద్రకవి దిట్టకవి 838
,, దేవగుప్తపు
రామచంద్రియ్య ఎన్.
రామజోగయ్య తాతా
రామదాసు తోట
,, పోతుల
,, యెడ్ల
,, రేమెల 683
రామన్న సాహెబురాణ 552
రామబ్రహ్మం ఆర్
రామభద్రికవి 464
,, దేవగుప్తాపు 403
రామభద్రరాజు జి.

శంకర, మాధవ
కృష్ణగురు
రామతారకబ్రహ్మ
శ్రీరామ
విశ్వకర్మ
సీతారామ
షికింద్రానగశేశ్వర
సీతారామ
రామకృష్ణమూర్తి
పార్థివలింగ
పరిపూర్ణబోధానంద
రామాష్టోత్తర
రాజగోపాల, రఘుకులతిలక, మహిషాసురమర్దని, ఊద్దండరాయ, ఆనందరామ
మహాదేవ
వెంకటేశ్వర
రామ, శివరామ, గంగా
నూతనశ్రీకృష్ణ
కుక్కుటేశ్వర
దీనచింతామణి, దాసపోషక, స్వప్నప్రకాశ, అఖిలరూపాత్మక, హేమగిరిశ్రీరామ, మహిజామనోహర
సీతాపతి
వేంకటరమణ
జానకీపతి
మహాదేవ (భవానీభవ)
భద్రికాళీ

| | | | |
|---|---|---|---|
| రామమూర్తి | టంగుటూరి | | రామమూర్తి |
| ,, | పి. | | వేంకటేశ్వర |
| ,, | పరశురామపంతుల | 405 | ఈదులవాయిరామస్వామి, మనోహర, పరశురామ |
| ,, | భాగవతుల | | శతకద్వ్యయము |
| ,, | భమిడిమట్టి | | సత్యవ్రిత |
| ,, | ఆర్. | | శారదా |
| ,, | రఘుపతుల | 632 | అమరానంద |
| రామమూర్తియోగి రఘుపతుల | | | భావబోధరసాయన |
| రామయోగి యస్. | | | మనోన్మణీ |
| ,, | దిట్టకవి | 848 | పార్థసారథి |
| రామయ్య | పి. | | రుక్మిణీపతి |
| రామయ | పిట్టల | 633 | రఘువీర, మాధవ |
| ,, | ములుపూరి | | సనాధనాయక |
| ,, | పురాణం | | రామశతకము |
| ,, | చెళ్ళపిళ్ళ | | ,, |
| ,, | కె. యస్. | | సత్యహరి |
| ,, | పున్నోజు | 869 | భుజంగరాయమణి |
| ,, | పింగళి | | శంభోదయాంభోనిధి |
| రామయ్యకవి పొన్నూరు | | | సీతాపతి |
| రామయ్యపంతులు జయంతి | | | మహానందిలింగమూర్తి |
| రామరాజు యెలకుర్తి | | 252 | ముక్తీశ్వర |
| రామలింగయ్య మద్దిరాల | | | రామలింగ |
| రామలింగకవి గద్దె | | 299 | సీతాధిప |
| రామలింగకవిపుత్రిడు గద్దె | | | చోడలింగ |
| రామలింగకవి కొమట్లాజు | | 581 | నగరేశ |
| రామలింగరాజకవి రాళ్ళబండి | | | శ్రీగిరిమల్లేశ, వీరభద్ర |
| | | | సీతారామ |

రామలింగరాజమానసయోగి
రామలింగశాస్త్రి గొల్లపూడి

రామశాస్త్రి యన్.
" పి.
" సి.
రామస్వామి ఏ.
రామస్వామిఅయ్యర్
రామస్వామికవి మండ 642
రామస్వామిశాస్త్రి యం.
రామానుజసూరి ఆర్.
రామానుజయ్య తిరువాయిపాటి 599
రామాజెట్టి 715
రామేశ్వరకవి యం.

రామిరెడ్డి దువ్వూరి
రుద్రకవి కంసాలి 200

ల

లచ్చయ కొత్తపల్లి 857
లక్ష్మణకవి బి.
" ఏనుగు 326
" జూలూరి 864
లక్ష్మణదేశికుఁడు బృందావనము 644
లక్ష్మణార్యుఁడు నిమ్మల 426, 765
" పేరిచేప 820
లక్ష్మణదాసు దామరాజు 655

భీమలింగేశ్వర
రామమనోహర
ఏకాంప్రానాగేశ్వరకంద
సత్యనారాయణ
కరపరామలింగ
మేఘశ్యామసీతారామ
కస్తూరిరంగ
పార్థసారథి
రామజోగారాయ
రామజోగారాయ
వేంకటేశ్వర
చూడికుడుత
బాలచక్రినేమ
శ్రీశైలమల్లికార్జున
భద్రాద్రిసీతారామ
మాత్ర
బలవదరీ

సూర్య, చెల్లయమ్మారావు
రంగేశ
గీర్వాణసూర్య, భర్తృహరి
సుభాషితరత్నావళి(తెలుగు)
ముకుందరాఘవ
రాజకంఠీరవ
ఏకాంప్రలింగ
కురంగేశలింగ
సీతారామ

లక్ష్మణదాసు మద్దికేర ఆంజనేయ
లక్ష్మణస్వామి దాసరి దీనపోషక
లక్ష్మమ్మ కె. ఆదివిష్ణు
లక్ష్మయ్య కంచెర్ల మాచవరశ్రీరామ
లక్ష్మీకాంతం నారపరాజు హనుమచ్ఛతకము
,, దంత పార్థసారథి
లక్ష్మీనరసయ్య బి. సుబుద్ధి
లక్ష్మీనరసు చాటరాతి 409, 771 భండనారాతిభీమ
లక్ష్మీనరసింహం గుమ్మలూరి నరసింహ
లక్ష్మీనరసింహము చిలకమర్తి కృపాంబోనిధీ
లక్ష్మీనరసింహము సెట్టి శ్రీరామలీలాతరంగిణి
లక్ష్మీనారాయణకవి బొడ్డు 636 హేలాపురి
లక్ష్మీనారాయణశాస్త్రి స్వయంపాకుల సర్వశూన్య, భీమేశ్వర
లక్ష్మీనారాయణశాస్త్రి అచ్యుతునితనయ
,, సర్వమాన్య
,, గు. గోపాల
లక్ష్మీనరసింహశాస్త్రి సరికొండ గ్రహరాజ
లక్ష్మీనృసింహకవి పాటూరి 563 లక్ష్మీనృసింహ
లక్ష్మీనృసింహశాస్త్రి తాబేలుమేటి
లక్ష్మీబాయమ్మ కేకుమళ్ళ దేవ
లక్ష్మీరామదాసు రాచూరి 709 శ్యామలాంబా
లచ్చన్న కె. సూర్య
లింగమూర్తి పరశురామపంతుల 776 మనశ్శతకము
లింగయ్యకవి ఎ్ర. ఈశ్వర
లింగయ్య తోలేటి 658 కేశవ

వ

వకుళాభరణంపరదేశి ఎ. వేంకటశైలనాయక
వటమూలుఁడు 735 వటమూలమందిరా

| | |
|---|---|
| వరదమూర్తి | లక్ష్మీనరసరాజు |
| వరదరాజయోగి | సదానందయోగి |
| వరయుగస్వామి | ఘటికాద్రినారసింహ |
| వరాహనరసింహామూర్తి అనిపిండి | భక్తకల్పద్రుమము (రామశతకము) |
| వరాహవేంకటనృసింహకవి వరహగిరి 842 | సూర్యనారాయణ |
| వారపునారాయణప్ప | అమరనారాయణ |
| వాసుదేవన్ పి. | వాసుదేవ |
| వాసుదేవమొదలి పరణిపుత్తూరు | మోహిని, శంకర |
| వాసుదేవశాస్త్రి జి. | వాణీ |
| వ్యాసమూర్తి ఆకొండి 855 | సూర్య |
| విశ్వనాథశాస్త్రి ఎ. | విశ్వేశ్వర |
| విజయరామశాస్త్రి భువనగిరి | హరిహరనాథ |
| విజయరాఘవకవి తోట 578 | పార్థసారథి, నాయకీనాయక |
| విజయరాఘవాచారి 692 | కృష్ణ |
| విరూపాక్షకవి శ్రీగిరి 303, 739 | శ్రీకాళహస్తిలింగ |
| విస్సన్న వేలూరి 754 | విశ్వేశ్వర (ఇతని యిసుమ నుమడగు సాంబశివకవి 74వ పద్యము నుండి చివరవరకు రచించెను) |
| వీరన్న పోచిరాజు 402 | భర్తృహరిశతకత్రయము (తెలుగు) |
| వీరపరాజు త్యాడపూసపాటి | కలిమహారాజ |
| ,, పూసపాటి 608 | చిఱుతవజీరు |
| వీరభద్రికవి పిల్లలమఱ్ఱి | మల్లనయోగి |
| వీరభద్రిదాసు వంగల | యోగనిద్రి |
| వీరభద్రియ్య కోట | కూడలిసంగమేశ్వర |
| వీరయ్య వాసిరెడ్డి | సర్వసంబోధకేశవ |
| ,, కంతేటి 880 | రాజయోగి |

వీరయ్యదాసు పాటిబండ్ల
వీరరాఘవకవి రాయభట్టు 450
వీరశంకరకవి అయ్యగారి
వీరాస్వామి తాలు
వీరేశలింగం పం.
వీరశరభేంద్రుడు బాణాల 455

వీరేశలింగముపంతులు కందుకూరి 850

వీరేశలింగము పండితారాధ్యుల 876
వెంకమ్మ తరిగొండ 527

వేంకటకవి ఆకొండి 790

వేంకటకవి ఇందర్గికంటి 614
,, గణపవరపు 263
,, గోపీనాథము 788
,, తిరువాయిపాటి 847
,, వంకాయలపాటి 521
,, వేల్పూరి 593
,, సారెపాక 867
వేంకటకృష్ణకవి గడియారం
,, మోతా
వేంకటకృష్ణమాచార్యులు ముడుంబై 778
వేంకటకృష్ణారావు అన్నగిరి
వెంకటజోగయ్య బయపునేడి
వేంకటజోగేశ్వరుఁడు ఎన్.
వేంకటదాసుకవి మున్నంగి 657
వేంకటదాసు కాంచూరి 486

అష్టోత్తరశతనుమచ్చకము
కస్తూరిరంగ
వ్యాఘ్రేశ్వర
పార్వతీ
సూరేశ్వర
సాంబశివా,
గోరంట్లమాధవ
మార్కండేయ, గోపాల
(అలభ్యములు)
రాజరాజేశ్వరి, భవానీ
కృష్ణమంజరి,
నృసింహదయాపయోనిధి
రామ, శ్రీరమణ
రామప్రభూ
వేంకటాచలరమణ
యమక, కఠినపార్శ్వ
బ్రహ్మానంద
యాదగిరీంద్ర
మదనగోపాల
జానకీరామ
రామ
కనకదుర్గాంబ
సత్యనారాయణ
కృష్ణాదీనరక్షామణీ!
రామకథాప్రతిపాదకధైర్య
దీనరక్షక
భీమేశ్వర
వేణుగోపాల
దీనచింతామణి

| | | |
|---|---|---|
| వేంకటదాసు పసుపులేటి | 665 | చంబకూరిఫురిహరి |
| వెంకటనరసయ్య జి. | | కృష్ణ |
| ,, ఫక్కి | 541 | కుమారీ |
| వెంకటప్పయ్య కే. | | సంఘసంస్కరణ - |
| | | ప్రతికక్షకంద |
| ,, కలువకొలను | | విశ్వేశ్వర |
| ,, తా. | | బాలకోటేశ్వర |
| ,, నాగినేని | | చెన్నకేశవ |
| ,, కె. | | కంద |
| వెంకటప్పరెడ్డి ముప్పాళ | | సీతారామ |
| వెంకటరత్నకవి కొప్పరపు | | శాంభవీ |
| వెంకటరమణాచార్యులు మేడేపల్లి | | పార్థసారథి |
| వెంకటరమణదాసు కె. | | రాఘవ |
| వెంకటరమణయ్య సి. | | భక్తి |
| ,, వి. | | రంగనాథ |
| వేంకటరామకృష్ణకవులు | | ఉపాయనము |
| వేంకట్రామకవి కె. | | సర్వమంగళ |
| వెంకట్రిమదాసు బెల్లంకొండ | | కామాక్షమ్మ |
| వెంకట్రిమయ్య సి. | | గంగాభవానీ |
| వేంకట్రాయముని దామెర్ల | | జగద్రక్షక |
| వెంకట్రావు ఎస్. | | సీతారామ |
| వెంకట్రివుపంతులు లింగము | | చంద్రాభరణ |
| వెంకట్రివు నాగుపాటి | | భక్తజనానురంజన |
| వేంకటనృసింహకవి తోట | 670 | రామరామ |
| వేంకటమంత్రి తటవర్తి | 667 | రమామనోహర |
| వేంకటరత్నము కొక్కొండ | 817 | బిల్వనాథ, తనుమధ్యార్యా (సంస్కృతము) బిల్వేశ్వర (తెలుగు) |
| వేంకటరంగకవి తూములూరి | 702, 854 | మీనాక్షి |

వెంకటశివయ్య కె.
వెంకటశివుఁడు కె.
వేంకటశేషకవి నందివాడ
వెంకటసుబ్బయ్య కామర్షి
వెంకటసుబ్బారావు అమ్మనబ్రోలు
,, రెంటాల
,, కంచి
వేంకటసూర్యగోపాలం పి.
వేంకటాచలపతిరావు గోపరాజు
వేంకటాచలశాస్త్రి చివుకుల
వెంకటాద్రి సామినేని
వేంకటేశ్వరదాసు మాధవరాజు
వెంకన్న మారన
,, మాసాల
వెంకయ్య యం.
,, ధేనువుకొండ
,, సామర్లకోట
,, మండవేముల 649, 686
వెంకయ్యదాసు వి.
వెంకయ్యసెట్టి వేముల
వెంకటకవి తా.
వెంకటకవి కోడూరు
,, తాడిమళ్ళ
వేంకటకవి ఘక్కి
,, వేల్పూరి
,, వంకాయల
,, వి.
,, విట్టేల
వేంకటకృష్ణదాసు పాకా

నిమిసాంబా
కేఫాలరాజలింగ
రామ, శివ, బాల
సోమేశ్వర
దీనచింతామణి
సత్యవతీ
హరస్తుతికంద
శౌరినామాంకితకంద
మాధవ
మిత్ర
చీపురపుల్ల
గురుమంత్రిరాజ
భాస్కర
హంస
సీతారామ
సచ్చిదానంద
జగదీశ్వరీ
సచ్చిదానందరామ
సూర్యనారాయణాష్టోత్తర
సర్వజ్ఞమునియోగీశ్వర
వేంకట్రమణ
విజ్ఞాన
సోమేశ్వర, ముఖలింగేశ్వర
కుమార్రీ కుమార
జానకీరామ
కోలంకమదనగోపాల, శివ
వాణీ
విష్ణు
లక్ష్మీచెన్నకేశ, వాసుదేవ

| | |
|---|---|
| వేంకటకృష్ణయ్య గ. | చెన్నకేశవ |
| ,, భావరాజు | కోటిలింగ |
| వేంకటకృష్ణారావు ఎ. | రంగ, హనుమత్, లక్ష్మ్ర |
| వేంకటకృష్ణరాయశర్మ పాపరాజు | కోటిలింగ, జనార్దన |
| వేంకటకృష్ణశాస్త్రులు ములుకుట్ల | కోదండరామ |
| వేంకటకృష్ణారావు వి. | జీడికంటిరామ |
| వెంకటాచలం తురగా | భావనారాయణ, |
| | భక్తరక్షామణి |
| వెంకటదాసు యస్. | రామ |
| ,, జలదంకి | వేంకటేశ్వర |
| ,, కటకము | గొల్లపల్లిరఘునాథ |
| వెంకటనరసింహకవి | శ్రీరామరామ |
| వేంకటనరసింహము సరికొండ | రామ |
| వేంకటనరసింహశాస్త్రి జి. | సత్యనారాయణ |
| వేంకటనరసింహాచార్యులు సేనాధిపత్యం | జానకీపతి |
| వేంకటనృసింహకవి వైడిపాటి 269 | రామచంద్ర, మన్నారుకృష్ణ |
| వెంకటప్పయ్య కలవకొలను | రామచంద్ర |
| ,, బాపట్ల | హరి |
| వెంకటప్పయ్యశాస్త్రి వి. | తులసీ |
| వెంకటప్పారావు నందగిరి | విప్రపురిఆదికేశవసీస, రామ, |
| | శ్రుతశైలహనుమచ్ఛతక, |
| వేంకటరంగాచార్యులు పరవస్తు | మహాపర్భు |
| వేంకటరత్నము డి. | మాలేశ్వర |
| వేంకటరమణదాసు వరిగంటి | రామ |
| ,, ముసునూరి | ,, |
| ,, వి. | పార్థసారధి |
| వేంకటరమణమ్మ కళ్ళేపల్లి | వరలక్ష్మ్ర |
| వేంకటరమణయ్య ఘంటసాల | మురారి |
| వేంకటరమణరెడ్డి పి. | నారాయణ |

వేంకటరామకవి పోతుల 689
వేంకటరామకవి కె.
" కావూరి 634
" శ్రీకంభట్టు
వేంకట్రిమనాయుఁడు ఆర్.
వేంకట్రిమప్రధాని వెలిచేటి 712

వెంకటరామమూర్తి కళ్ళేపల్లి
వెంకటరామయ్య శృంగారకవి
వెంకటరామయ్య యస్.
వెంకటరామశర్మ
వెంకటరామశాస్త్రి కల్లూరి 834
వేంకటరామాచార్లు సి.
వేంకటరామనృసింహాచారి ముడుంబై 679
వేంకటరామానుజస్వామి పరవస్తు
వేంకటరామానుజులు మంగు
వేంకటరాముఁడు శృంగారకవి 656
వేంకటరాయకవి
" పోలిపెద్ది 675
వేంకటరావుపంతులు లింగం
వేంకటవరదకవి
వేంకటశాస్త్రి వేదుల
" చోడవరపు
" నరసింహదేవర 793
" సంసంపూడిపల్లి
వేంకటశివుఁడు కొమట్లాజు 691
వేంకటశివకవి తిప్పాభట్ల 819
" సీతాపతి గిడుగు
" సుదర్శనము యస్.
" సుబ్బకవి ఝుంఝూమారుతము 550

కుక్కుటేశ్వర
పార్థివలింగ
నిమిషాంబా
శివభక్తబోధ
లక్ష్మీనరసింహ
(25 శతకములు రచించెనట!
అలభ్యము)
భీమేశ
మాధవ
సోమేశ్వర
రామలింగేశ్వర
కోటిలింగేశ్వర
హరి
రంగేశకృష్ణ
పండితరాయ
రామ
మాధవ
కుమతి
లావణ్య
వేంకటరమణ
నిత్యానందకంద
రాఘవేశ్వర, గణేశ్వర
మాధవ
వేంకటేశ్వర గౌరీ
శేషాలరాజలింగ
సంతానగోపాల
భారతీ
వెంకటాచలనిలయ
సూర్యనారాయణ

| | |
|---|---|
| వేంకట సుబ్బయ్య శిష్టు | ఖాదరువలీ |
| ,, ,, వేమూరి | దత్తాత్రేయ |
| ,, సుబ్బదాసు తాతరాజు | చక్రిపాణి |
| ,, సుబ్బారాయకవి బి. | కొనేట్పురగోపాల |
| వేంకటసుబ్బాశాస్త్రి నేలటూరి | మంగళ |
| వేంకటసుబ్రహ్మణ్యము చింతపెంట | జనార్దన |
| ,, సుబ్రహ్మణ్యకవి యం. పి. | వైద్యేశ |
| ,, సూర్యగోపాలకవి పాలెపు 628 | శౌర్రి వల్లూరిగోపబాల |
| ,, సోమసుందరస్వామి చేవూరి | నిశ్చయానందబోధ |
| ,, రాజనాల | భూమానంద |
| ,, స్వామిగుప్త దోమా | దీనకల్పద్రుమ |
| వేంకటాచలకవి పరిమి 592 | సంగమేశ్వర |
| వేంకటాచలార్యుడు అద్దంకి 702 | నీరజాక్షీ విరహిణి |
| వేంకటాచార్యకవి మాడభూషి 796 | ఆనందగజపతీంద్ర |
| వేంకటాద్రి చూపరాల | తనయ |
| వేంకటేశకవి నిమిషకవి 690 | జగన్నాధయోగి |
| వేంకటేశ్వరరెడ్డి | జనార్దన, వేంకటేశ్వర |
| వేంకటార్యమయ్య సి. | గోనమడుగులవేంకటేశ్వర |
| వేంగనార్యుడు వెలగపూడి 198 | కృష్ణకర్ణామృతము (తెలుగు) |
| వెంగమాంబ తరిగొండ 798 | నృసింహదయాపయోనిధీ |
| వేమన్న 101 | వేమన |
| వేదమూర్తిశాస్త్రి పంతులు | గోవిందరాజ |
| వేదాంతనరసింహం మాచెర్ల | వేదాంతనారసింహ |
| వేలాయుధంపిళ్ళై | దేశమారెమ్మ |
| వ్యాసమూర్తిశాస్త్రి ఆకుండి | సూర్య |

శ

| | |
|---|---|
| శంకరయోగి | శంకరయోగి |
| శంకరరెడ్డి | నాగబ్రహ్మ |

శంకరకవి మోపుకూరి 565
" శంకర 398
శంకరారాధ్యులు ముదిగొండ 695
శంభుమూర్తి వెలివెల 812
శరభకవి
శరభసాళ్వంఅయ్యవారు
శ్రీపండితారాధ్యుల 872
శరభాంకుఁడు 730
శల్యరాజమొదలి
శాంతయ్య పాలూరి
శాంతానందయోగి 540
శారదాంబ వేమూరి
శివదేవమంత్రి 72, 727
శివకృష్ణదాసు కాదిరి
శివరాజయ్య కస్తూరి 871
శివరామకవి
" తుమ్మలపల్లి 772
శేషకవి ఊత్పల
శేషగిరి (రాయకవి) చామర్తి 616
శేషగిరిరావు కల్లూరి
శేషగిరిరాయకవి ఫుల్లకవి
శేషప్పకవి 769
శేషమాంబ
శేషమ్మనాయనివారు బి.
శేషయ్య వేమూరి
శేషశాస్త్రి యస్.

ధీరధీ
రాచబిడ్డడు
భావలింగ, మల్లికార్జునలింగ
వీరశంకరా
కాళహస్తి, మల్లికార్జున
అగస్తేశ్వర
శరభాంకలింగ
సుమతి
సర్వకామదా
శాంతానందయోగిరామ
మాధవ
శివధీమణీ
పరమేశ్వర
ఉమామహేశ్వర
లక్ష్మీనారాయణ
సోమేశ్వర
శృంగారనాథ
నమశ్శివాయ
మహేశ
లలితాంబ, మాండవ్యనారా
యణ, కవివిడంబన
నరసింహ
పాండురంగ
గణపతి
కారణత్రిపుటీ
త్రిపుటీమంత్రి
శివరాయ

శేషాచలంనాయుడు పోకల
శేషాచారి వేదాంత

శేషాచార్యులు తి.
శోభనాచలపతిరావు
శ్రీగిరికవి 731
శ్రీకృష్ణమూర్తి వేమూరి (శ్రీకృష్ణకాళీబాబా)
శ్రీగిరికవి తెనాలి 740
శ్రీనివాసకవి 547
శ్రీనివాసుడు తాళ్ళపాక 181
శ్రీనివాసదీక్షితులు
శ్రీనివాసరంగేశ్వరశర్మ
శ్రీనివాసులునాయుఁడు
శ్రీరాజామృత్యుంజయనిశ్శంకబహద్దరు 791
శ్రీరామదాసు కె.
,, ఖ.
శ్రీరామమూర్తి గోడె
శ్రీరామశర్మ బొగ్గవరపు
శ్రీరాములు దాసు

బసవ
రామరాఘవ
సూర్యనారాయణ
పట్టాభిరామచంద్ర
వాతాత్మజా
శ్రీగిరి
కాళీగీత (శతకపంచకము)
శ్రీగిరీశ
త్రిపురసుందరీ
లక్ష్మీవేంకటేశ్వర
పరిసన్నాంజనేయ
కోటీశ్వర
యువతీహిత
మానసబోధశ్రీశంభు
అమరనారాయణ
రుక్మిణీనాథుని
ముకుంద
రామభూపాల
సూర్య, చక్కట్లదండ, చిలు
కలకొలికి, ముద్దులగుమ్మ,
సోమలింగ, గొల్లపల్లిరఘు
నాథ, కృష్ణాభక్తకల్ప
ద్రిమా, కామాక్షి (సం.)
మానుషతత్త్వరామ
ముద్దుగుమ్మ
గణనాథుని
వేంకటాచలరమణ
నమశ్శివాయ

శ్రీరాములు రాయుడు
,, కే.
,, గుప్త
శ్రీరాములునాయుఁడు పి.
శేషగిరిరాయకవి చామర్తి

శేషాచలనాయుడు మా. 861
శేషప్పకవి 437

స

సంగయ్య
సంజీవకవి కొమరగిరి 475
సంజీవకవి రావూరి 373

సంజీవయ్య కె.

సత్యకవిదాసు అల్లక

సత్యనారాయణ విశ్వనాథ
సత్యనారాయణశర్మ, ఈశ్వర
సత్యారాయకవి దేవులపల్లి
సదానంద(వరదరాజ)యోగి 513, 739
సన్యాసదాసు వి.
" దానపల్లి
సర్వారాయకవి
సన్న్యాసికవి అడిదము 846
సన్యాసికవి అమలాపురపు 566, 749

సన్న్యాసిరాజు దేపగుప్త 835

సర్వశాస్త్రి శిష్ట 601, 802
సర్వారాయుడు శృంగారకవి
సర్వేశ్వరశాస్త్రి పారనంది 536

శివమహేశ
ధర్మపురినరసింహ,
ధర్మపురిన్యకేసరీ

దివ్యలింగ
శశాంకశేఖర
వీరనారాయణ,
వసుదేవనందన
చింతలవేంకటేశ్వర, గురువ
రేణ్య, రామలింగేశ
అంకయగురువరేణ్య, సత్యే
శ్వర, సత్యలింగేశ్వర,
మార్కండేయ
మాస్వామి
జానకీశ్వర
శివ, త్రిపురాంతకేశ్వరా
సదానందయోగి
విభవాచారి
సన్యాసదాసు
మల్లికార్జున
హరి, కేశవ, రుద్ర
కాశీవిశ్వనాథ, ముఖలింగ,
పంచముఖేశ్వర, గౌరీరమణ,
శివ, పంచముఖేశలింగదాస
త్రింశత్తు, యోగావళి
భక్తవత్సల, సతీమణీ
సర్వేశ్వర, సచ్చిదానంద
జ్ఞానపరిపూర్ణాంబికా
ముకుంద
బ్రహ్మపురివేంకటేశ్వర

సర్వేశ్వరశాస్త్రుల్లు పి.
సానందారాధ్యులు ఇవటూరి 887

సాంబయ్య జక్కన్న
సాంబశివకవి రేగులగడ్డ 824
సాంబశివరావు కె.
సాంబశివశాస్త్రి ముక్కవిల్లి
సాహేబురమణకవి
సిద్దన్న
సింగనామాత్యుఁడు కర్ణపాలెము 478
సింగరాచార్యులు మటింగంటి 393
సిద్ధయ చేకూరి 560
సిద్ధరామకవి 419, 742
సీతమ్మ కొటికలపూడి
సీతాపతిశర్మ మ.
సీతారామం కాకరపర్తి
సీతారాముఁడు ఆణివెళ్ల 433
సీతారామకవి కొల్లము 625

సీతారామమూర్తిచౌదరి తుమ్మల
సీతారామకవి పి.
సీతారామమూర్తి టి.
సీతారామయ్య తోలేటి
" వేలూరి
" పోచిరాజు
సీతారామరాజకవి బళ్ళ

సీతారామరాజు దాట్ల
సీతారామశర్మ ఆ.

తారోత్తారిణీ, రామేశ్వర
శాంకరీ, భ్రమరాంబాచెన్న
మల్లేశ్వర, నటరాజ
గుహేశలింగ
కందుల చిన్నవెంకన్నార్య
రామలింగేశ్వర
జానకీశ్వర
సీతాపతి
సిద్ధరామ
నరసింహ
సీతాపతి
వేణుగోపాల
సిద్ధరామ
సాధురక్షణ
అరుణేశ్వర
సత్య
జానకీపతి
ఘటికాద్రీశ,
రమాకాంతరంగ
శ్రీరామ
రామకాంతరంగ
రామలింగేశ్వర
పట్టాభిరామ
సీతారామ
శంకర
సత్యనారాయణ
కొంకుదురుసుబ్రహ్మణ్య
కేశవ
కపోతేశ్వర

సీతారామస్వామి జనమంచి
సీతారామాచార్లు బహుజనపల్లి 538
సీతారామాంజనేయకవి వడ్డాది

దంశ

సీతారామామాత్య
సుందరనారాయణ
సుందరము నిడుదవోలు 882

సుందరరాజభట్టాచార్యులు
సుందరరామయ్య కొత్తపల్లి

,,
సుబ్బకవి టంగుటూరి 677
,, జె.
,, నూతులపాటి 696
సుబ్బన్న అల్లక

రాఘవ
వినాయక, సుందరరాజ
శ్రీరామలింగేశ్వర, బిడారు లింగేశ్వర, కసిమికోటవేణు గోపాల (ముద్రితములు)
సోమేశ్వర, లోకనాథేశ్వర
సువర్చలాంజనేయ, మల్లికార్జున ('వసుంధర' పత్రికలో ప్రకటింపఁబడినవి)
సంజీవిపురాంజనేయ
ఆపన్నివారణ
సత్యవ్రతి, సింహాచలవిహార, హరహరశంభోశివ, సర్వేశ్వరసహస్రము, విశ్వనాథ ప్రభూ త్రిశతి
రామభద్రస్తుతి
భుజగభూపాల, శతకశతక స్మృతి, భుజగరాయమణి, భావనారాయణ, శైవ, పానకాలనృసింహ, సింహాద్రినృసింహ, బలిమిరామలింగ, పుత్రీ, పుత్రి, సింధురవక్త్ర, సనాకీపరిభు, తల్పులమ్మ, సత్యనారాయణ
సుందరరామ
కోదండరామ
సూర్యనారాయణ
భద్రాద్రిరామ
ఈశ్వర

సుబ్బయ్య మద్దాలి 624
" చింతా
సుబ్బయ్యపంతులు కాకర్ల 833
సుబ్బరామకవి వి.
సుబ్బాయకవి ఎ.
" అన్నమరాజు
" బొగ్గవరపు
సుబ్బరాయశాస్త్రి దంతుర్తి
" దేవులపల్లి 828
సుబ్బాయుఁడు ఎన్.

సుబ్బాయుఁడు వడ్డాది 829

సుబ్బాయకవి అనంతరాజు 790
సుబ్బారావు గార్లదిన్నె
సుబ్బారావు వావిలకొలను
సుబ్బుసెట్టి
సుబ్రహ్మణ్యం చింతపెంట
సుబ్రహ్మణ్యం ఆ.
సుబ్రహ్మణ్యకవి జంగం
సుబ్రహ్మణ్యకవి అల్లమరాజు

సుబ్రహ్మణ్యకవి మంగళపల్లి 800
" వేములపాటి

శ్రీహరి
వేంకటేశ్వర
సంజీవరాయ
సోమేశ్వర
కంద
కోదండరామ
సీతారామచంద్రప్రభో
భావ
మందేశ్వర, కుమార,
సనాతనగోపాల, సంతాన
గోపాల, వేంకటేశ్వర
నందనందన, శ్రీసూక్తివసు
ప్రకాశకము, సూర్య, భక్త
చింతామణి, ఆర్తరక్షామణి,
వసురాయచాటూక్తిముక్తా
వళి
సదాశివేశ్వర
కృష్ణ
తల్పగిరిరంగ
జయరామ
రామలింగేశ్వర
కందపద్యనీతి
చెన్నకేశవ
సింహాద్రిరామాధిప, పాప
యమంత్రి, కృష్ణభూపాల
అర్సవిల్లిపురమార్తాండా!
జగద్బాంధవా!
వల్లూరిపార్వతీ

సుబ్రహ్మణ్యకవి డి.
సుభద్రియ్యమ్మ మదిన 399

సుభద్రార్యుఁడు 822
సూగూరప్ప చింతనేని
సూరకవి అడిదము 364

,, విస్సాప్రగడ 674
సూరమాంబ బుర్ర
సూరయ్య డి.
సూరయ్య చింతమనేని
,, డి. వి.
సూరపరాజు ఉడిమూడి 558
సూర్యనారాయణ పొన్నలూరి
,, బొండాడ
,, బి.
,, ఇ.
,, వారణాశి
,, యమ్.
,, హరిదేవర
,, చి.
,, సూరాబత్తు
సూర్యనారాయణకవి
సూర్యనారాయణతీర్థులు పండిత పురాణం
సూర్యనారాయణపంతులు వి.
సూర్యనారాయణమూర్తి గన్నవరపు
సూర్యనారాయణమూర్తి ముత్తా

మూషకతురంగ
రఘునాయక, కేశవ, కృష్ణ
రాఘవరామ
కోరుకొండనరసింహ
పంపారమణ
రామలింగేశ!
పొణ్ణుపాటివేంకటమంత్రి
లక్ష్మీనారాయణ
భక్తవత్సల
ముకుంద, నగరేశ్వర
మనశ్శుద్ధి
వల్లూరిగోపాలబాల
వేంకటేశ్వర
సకలేశ్వర
శ్రీచెన్నకేశవ, శ్రీవేంకటేశ
గాయత్రీ
కేశవ
వేంకటేశ్వర
బిందుమాధవ
జగన్నాథ
రామచంద్ర, చెన్నకేశవ
ఆనంద
జనార్దన
కుమార, విశ్వనాథ, రామ
సీతారామ, రాధాకృష్ణ
ఆర్తరక్షామణి
రాఘవ

| | | |
|---|---|---|
| సూర్యనారాయణమూర్తి | కం. | భీమేశ్వర |
| ,, | మైలవరపు | జానకీజాని |
| ,, | ముత్య | ముక్కొల్లునేతారు |
| సూర్యనారాయణరావు | తల్లాప్రగడ | లోకానుభవము అను |
| | | ఈశ్వరశతకము |
| సూర్యనారాయణశర్మ | వరాహగిరి | సింహగిరి |
| సూర్యప్రకాశకవి | మంత్రిప్రెగడ 545 | భీమలింగ |
| ,, | యర్రమిల్లి 518 | హనుమచ్ఛతకము |
| సూర్యప్రకాశము(కవి) | చిట్టావఝుల 650 | దీనచింతామణి |
| సూర్యప్రకాశరావు | ఎమ్. | అగస్త్యేశ్వర |
| సూర్యారావు | బి. | రంగరంగ |
| సోమకవి | అల్లమరాజు | జనార్దన, రాధాకృష్ణ |
| ,, | వి. | ముకుంద |
| సోమనాధరావు | ఆదిపూడి | ప్రబోధ, లోకపావన, |
| | | సర్వమాన్య |
| సోమనాథాచారి | కె. | బాలశశాంకమౌళి |
| సోమనాథుఁడు | పాల్కురికి 22, 723 | వృషాధిప, బసవలింగ |
| సోమరాజకవి | పుసులూరి 384 | చంద్రిదూత(యిందు), బాల |
| | | గోపాల, నందనందన |
| సోమయ్య | | జాజి |
| సోమశేఖరకవి | | నరసభూపాలక |
| సోమశేఖరశాస్త్రి | ఓ. | నారాయణ |
| ,, | ఓరుగంటి | కొప్పులింగేశ్వర |
| సోమనారాయణకవి | సత్యవోలు 851 | కుమార, వరలక్ష్మీ, సర్వ |
| | | మంగళా, రాజశేఖర |
| సోమసుందరకవి | కూచిమంచి 572 | కొప్పులింగేశ్వర |
| | | భక్తచింతామణి |
| సోమిరెడ్డి | దేవరింటి 661 | చెన్నకేశవ |

| | |
|---|---|
| సోమేశ్వరయ్య పి. | వృషాధిప |
| సోమేశ్వరారాధ్యులు 423 | సోమనాథలింగ |

హ

| | |
|---|---|
| హనుమంతరావు మోచర్ల | దీనసంరక్షణ |
| ,, వై. | అభినవాంజనేయ |
| హనుమంతరాయశాస్త్రి గోపాలుని | భక్తసంరక్షణ |
| హనుమయ్య శనగల | ఈశ్వర |
| హరిదాసు ధర్మపురి | దుర్గామల్లేశ్వర |
| హుసేక్‌దాసు గంగనపల్లి 647 | హుసేన్‌దాసు |


సంపూర్ణము

924

BCI

AUVA105B102

BC

వేజ్జు ఎడిషన్

# ఆంధ్ర దేశపు చరిత్రము

రెండు భాగములు - ఒకే సంపుటము

గ్రంథకర్త

గౌ. రా. రా. పండిత వంగూరి సుబ్బారావు పంతులు

పీఠికకర్త

ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులుగ నుండిన

శ్రీ. రా. రా. కొమర్రాజు లక్ష్మణరావుగారు, ఎం. ఏ.,

పబ్లిషర్స్ ఎడిషన్ . పీఠిక - అనుబంధము

శ్రీ, నిడుదవోలు వేంకటరావుగారు, ఎం. ఏ.,

ఆంధ్రోపాధ్యాయులు; మదరాసు విశ్వవిద్యాలయము

మదరాసు గవర్నమెంటువారు, ఆంధ్రసాహిత్యపరిషత్తువారు, మదరాసు స్కూలు బుక్ అండ్ లిటరేచర్ సొసైటీవారు ప్రోత్సహించిన గ్రంథరాజము!

★ ఆంధ్రులందరును చదువదగినది, వినదగినది, వీరియంటివే కాకుండ పరదేశులైన గ్రంథకర్తలకు పఠనీయమైన గ్రంథరాజము!

★ చక్కని మధ్యమము పోలికలైన కాగితము

★ ఆకర్షకమైన చిత్రపటములు - బొమ్మలు

★ సుందరమైన బైండింగు - బొమ్మ

మూల్యము రూ.

పోస్టు

ముద్రణ కొండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| పుస్తకం సంఖ్య | AOUA105B102 |
|---|---|
| పుస్తకం పేరు | శతకములు చరిత్రము |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 1043 |
| పెద్ద సైజు పేజీలు | No |
| కూళ్ళ పేజీలు | 16. 716, 718 |
| లేని పేజీలు | No |
| తయారు చేసినది | Vithura |
| పేజీలు విడదీసినది | Vithura |
| స్కాన్ చేసినది | |
| పరీక్ష చేసినది | anusha |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పంపినది | yes |